పోలవరం పరిహారం జమ

చింతూరు, న్యూస్‌టుడే: గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు పోలవరం పరిహారం శుక్రవారం నుంచి నగదు జమ అవుతోందని గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సతీశ్‌చంద్ర పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలను సరిచేసినట్లు 'న్యూస్‌టుడే'కి తెలిపారు. బ్యాంకుల విలీనంతో పోలవరం పరిహారం జమ కాలేదని, ఈ సమస్యను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. వేలేరుపాడు మండలంలో కొందరికి నగదు జమ అయిందని చెప్పారు. ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన పని లేదని వివరించారు.

పోలిపాడ్యమి.. సదాస్మరామి!

కాశీపట్నం సమీపంలో గోస్తనీ నది వద్ద భక్తుల పుణ్యస్నానాలు

పోలి పాడ్యమి సందర్భంగా జిల్లాలోని శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. కాశీపట్నంలోని ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయానికి శుక్రవారం ఉదయం 3 గంటల నుంచి భక్తులు తరలివచ్చారు. క్యూలైన్లలో బారులు తీరారు. ముందుగా గోస్తనీ నదిలో పుణ్యస్నానాలు చేశారు. నదిలో దీపాలు వదిలారు.
– అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

ఈనాడు అల్లూరి సీతారామరాజు

శనివారం 22 నవంబరు 2025

తడారిన కళ్లు.. తల్లడిల్లిన గుండెలు

మావోయిస్టు కుటుంబ సభ్యుల వేదన
ఆసుపత్రిలో రోజంతా పడిగాపులు

ఈనాడు, రాజమహేంద్రవరం – రంపచోడవరం, దేవీపట్నం, న్యూస్‌టుడే

దశాబ్దాల క్రితం అడవిబాట పట్టారు.. కొందరు నాలుగైదేళ్ల క్రితం ఇంటికి వచ్చారు.. తల్లిదండ్రుల బాగోగులు చూసి.. రెండు, మూడు రోజులుండి మళ్లీ అడవిలోకి వెళ్లిపోయారు.. తమ బిడ్డ ఎక్కడున్నాడో... ఏం చేస్తున్నాడో తెలియక ఎదురుచూసి.. ఆ కళ్లు తడారిపోయాయి. పోలీసు తూటాలకు బలైన మావోయిస్టులను కడసారి చూసేందుకు వచ్చిన రక్తసంబంధీకులకు మాటలు కరవయ్యాయి. తమకు మృతదేహాలను ఇస్తే తీసుకెళ్లిపోతామంటూ ప్రాధేయపడుతున్నారు.

రంపచోడవరం మార్చురీలో తమ బంధువుల మృతదేహాలు చూసివస్తున్న బాధిత కుటుంబాల సభ్యులు

పోలీసులు చెబితేనే తెలిసింది..

మృతి చెందిన తన బిడ్డను కడసారి చూసేందుకు దాదాపు 190 కి.మీ. ప్రయాణం చేసి రంపచోడవరం ఆసుపత్రికి చేరుకున్నాం. 2007లో దళంలోకి వెళ్లి 2011లో నన్ను చూసేందుకు ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచీ బిడ్డ కోసం ఎదురుచూస్తూనే ఉన్నా. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు గురువారం స్థానిక పోలీసుల ద్వారా సమాచారం వచ్చింది. హుటాహుటిన అక్కడి నుంచి బయలుదేరి చింతూరు వచ్చేసరికి చీకటి పడింది. వాహనాలు లేకపోవడంతో రాత్రి అక్కడే తలదాచుకుని వేకువజామున 4 గంటలకు బస్సెక్కి రంపచోడవరం చేరుకున్నాం. **– పాండే, మావోయిస్టు కమ్లు అలియాస్ కమలేష్ తల్లి**

2013లో ఇంటిని విడిచారు..

మాది బీజాపూర్ జిల్లా తొడక గ్రామం. నా బిడ్డ 2013లో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. 2022లో నన్ను చూసేందుకు ఒకసారి వచ్చాడు. ఎన్‌కౌంటర్‌లో లోకేశ్ చనిపోయినట్లు మా ప్రాంత పోలీసులు చెబితే తెలిసింది. ఏం జరిగిందో.. ఎలా జరిగిందో తెలియదు. గ్రామం నుంచి ఆరుగురు బంధువులం కలిసి ఆసుపత్రికి వచ్చాం. డీఎన్ఏ పరీక్షకు రక్తనమూనాలు తీసుకున్నారు. శవపరీక్ష చేసిస్తే తీసుకెళ్లిపోతాం. **– లోకేశ్ తల్లి లక్మి**

అన్నయ్యను చూడడం ఇదే తొలిసారి..

అమ్మానాన్న లేరు. పెద్దన్నయ్య బుద్ధుడు వ్యవసాయం చేస్తూ మమ్మల్ని చూసుకుంటున్నారు. నేనూ వ్యవసాయ పనులు చేస్తున్నా. లక్మల్ అలియాస్ చైతు అన్నయ్యను ఇప్పటివరకు చూడలేదు. మార్చురీలోనే తొలిసారి, కడసారి చూడటం. బస్తర్‌పేట పోలీసులు సమాచారం ఇవ్వడంతో బీజాపూర్ జిల్లా ఇడిసిమెట్ట నుంచి గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి తెల్లవారుజామున ఆసుపత్రికి చేరాం. పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని ఇస్తే తీసుకెళ్దామని ఎదురుచూస్తున్నాం. **– మొటూ, మావోయిస్టు లక్మల్ సోదరుడు**

ఇక పర్యవేక్షణపైనే దృష్టి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యా సంవత్సరం ప్రారంభ దశలో జరగాల్సిన ప్రక్రియంతా పూర్తయినందున ఇకపై విద్యాశాఖ అధికారులంతా బడుల బాట పట్టాల్సిందేనని కమిషనరేట్ నుంచి ఆదేశాలు అందాయి. కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన వెబెక్స్ సమావేశంలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి, సిలబస్ పూర్తిచేయడం, పదో తరగతి పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పరిశీలన వంటి అంశాలపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

▼ఉపాధ్యాయుల పదోన్నతులు, డీఎస్సీ-2025 అభ్యర్థులకు పోస్టింగ్‌ల వంటి కీలకమైన ప్రక్రియలు ఇప్పటికే పూర్తి చేశారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలు దాదాపు పూర్తయ్యాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్ల పంపిణీ పూర్తయింది. ఇప్పటి నుంచే బోధన అంశాలు, సిలబస్ పూర్తి చేయడం, పరీక్షల నిర్వహణ, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల జారీ, విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయడం వంటి ప్రక్రియలు చేయాల్సిందేనని కమిషనరేట్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లా విద్యా శాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి.. ఎప్పటికప్పుడు నివేదికలు పాఠశాల కమిషనరేట్‌కు పంపాల్సి ఉంది.

త్వరలో ప్రవేశపెట్టనున్న కేపీఐ (కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లు) ద్వారా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పని తీరును మదింపు చేసేలా కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఆదేశాలు జిల్లా విద్యాశాఖాధికారులకు ఇప్పటికే చేరాయి.

▼ఉపాధ్యాయులు హాజరు సకాలంలో నమోదు అవుతుందో లేదో చూడాల్సి ఉంది. విద్యార్థుల హాజరు నమోదు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటలలోపు పూర్తి చేయాలి. ఇకపై ప్రతి రోజూ విద్యాశాఖ అధికారులు దీన్ని పర్యవేక్షించాల్సి ఉంటుంది. గైర్హాజరైన ఉపాధ్యాయులు, అన్ ఆథరైజ్డ్ ఉపాధ్యాయుల వివరాలు సేకరించి వారిపై తగు చర్యలు తీసుకుంటారు.

▼పదో తరగతి విద్యార్థులకు వచ్చే నెల ఐదో తేదీలోగా సిలబస్ పూర్తి చేసేలా ఉపాధ్యాయులు సమాయత్తం చేయాల్సి ఉంటుంది. డిసెంబరులో నిర్వహించనున్న మెగా 'పేరెంట్స్' మీటింగ్ నాటికి బడులను పూర్తి స్థాయిలో గాడిలో పెట్టేలా విద్యాశాఖ కసరత్తు మొదలు పెట్టింది.

అభివృద్ధికి 'అటవీ' అడ్డంకి

కుంబిడిసింగి పంచాయతీ గుర్రాయి గ్రామానికి ఇటీవల మంజూరైన సీసీ రోడ్డు పనులు అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయాయి. ఈ గ్రామంలో 600 మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయి. రహదారి పనులు కొంత జరిగిన తరువాత అటవీ అనుమతులు లేవని నిర్మాణం నిలిపివేయడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, వృద్ధులు, గర్భిణులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లారు. పనులు జరిగేలా చూడాలని గ్రామస్థులు నారాయణ తదితరులు కోరారు. **– జి.మాడుగుల, న్యూస్‌టుడే**

నిధుల పోటు.. సాయమొక్కటే లోటు

కూనవరం, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి సర్కారు పలు రకాల పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోంది. దీనిలో భాగంగా పీఎంఎఫ్‌ఎంఈ (ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్), పీఎంఈజీపీ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకాలకు 35 శాతం వరకు రాయితీ వర్తిస్తుంది. లబ్ధిదారు రూ.పది శాతం పెట్టుబడి పెడితే మిగిలిన 55 శాతం బ్యాంకుల నుంచి రుణంగా పొందవచ్చు. ఇంతటి సదవకాశం విలీన మండలాలకు అందకుండా పోతోంది. పోలవరం ముంపు మండలాలకు ఈ పథకాలు వర్తించడం లేదు. ఇక్కడ ఆసక్తి ఉన్నవారు ఉన్నప్పటికీ బ్యాంకులు ముందుకు రాకపోవడంతో అధికారులు మిన్నకుండిపోతున్నారు. నాలుగు మండలాల్లో 3208 స్వయం సహాయక సంఘాలు ఉన్నప్పటికీ ఒక్కటి ఈ పథకాలు తీసుకునే అవకాశం రావడం లేదు.

ఆహార ఉత్పత్తులకు అవకాశం: పీఎంఎఫ్‌ఎంఈలో ప్రధానంగా ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లు ఏర్పాటుకు రూ.లక్ష నుంచి రూ.25 లక్షల వరకు పెట్టుబడితో చిన్న పరిశ్రమ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇది వ్యక్తిగతంగానైనా, సంఘం ద్వారా అయినా తీసుకోవచ్చు. ఈ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటే ఆర్థికంగా ఆదాయ సంపాదన బలోపేతం అవుతాయి. మార్కెటింగ్ ఎంత చేసుకుంటే లాభదాయకంగా మారుతుంది. ఉన్నతాధికారులు ఏజెన్సీలో ఈ తరహా పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లతో చర్చించాల్సి ఉంది.

నిరుద్యోగులకు భరోసా..: పీఎంఈజీపీలో నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించే అవకాశం ఉంది. బహిరంగ విపణిలో మంచి ఫలితాలు వచ్చే వ్యాపార ఆలోచనతో ఉంటే ఇందులో రుణం పొందవచ్చు. పదో తరగతి చదివిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వారికి అవకాశం ఉంది. మంచి రంగాన్ని ఎన్నుకుని బ్యాంకర్ల భరోసా అందుకోగలిగితే పథకాన్ని పొందవచ్చు. ఇందులో రూ.లక్ష నుంచి వారికి అవసరమైనంత పెట్టుబడి అందుతోంది. ఇందుకు బ్యాంకర్ల సమ్మతి అవసరం ఉంటుంది. ప్రభుత్వం నుంచి 35 శాతం రాయితీ లభిస్తుంది.

సంఘాలకు రుణాల మంజూరు ఇలా (ఈ ఏడాది సెప్టెంబరు వరకు)

మండలం	సంఘాలు	రుణం రూ.కోట్లలో
చింతూరు	397	10.78
కూనవరం	262	6.50
వీఆర్‌పురం	318	5.92
ఎటపాక	76	17.64

బుడతల బడి.. బొమ్మలతో పాఠాలు

ప్రత్యేక కిట్లతో వినూత్నంగా బోధన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

పిల్లల్లో విద్యా నైపుణ్యాలు, సామాజిక, భావోద్వేగ, అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 'జాదూయి పిటారా (మాయా పెట్టె) కార్యక్రమాన్ని ప్రారంభించింది. చిన్నారులు సరదాగా అభ్యసించేందుకు, వారిని మరింత ప్రోత్సహించేందుకు రూపొందించిన ఆట ఆధారిత అభ్యసన సామగ్రి ఇది. ఈ పెట్టెలో 62 రకాల వస్తువులు ఉంటాయి. ఎన్‌సీఈఆర్‌టీ, రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు బొమ్మలతో బుడతలకు బోధన జరుగుతోంది.

కిట్‌లో ఏముంటాయి..: ప్రాథమిక దశలోని పిల్లలకు ఆటల ద్వారా అభ్యసన అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం అభ్యసన సామగ్రిని రూపొందించారు. కిట్‌లో 62 రకాల వస్తువులు ఉంటాయి. రంగురంగుల బొమ్మలు, బోధనోపకరణాలు, ఆట వస్తువులు, తోలు బొమ్మలు, పోస్టర్లు, ఫ్లాష్ కార్డులు, కథల పుస్తకాలు, అంకెలు, అక్షరాలు, రంగుల పెన్సిళ్లు, తెలుగు, ఆంగ్ల అక్షరాలు, గణిత సంబంధ అంశాలను సులువుగా గుర్తించేలా ఆయా వస్తువులున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు అనుబంధంగా ఉన్న ఒకటి, రెండు తరగతులున్న ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒకటి, రెండు కిట్లు అందజేస్తారు.

ప్రయోజనం ఇలా..

చిన్నారుల్లో జ్ఞాపక శక్తి, భాషాభివృద్ధి, సంఖ్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఉపకరిస్తాయి. అభ్యసన, బోధన వాతావరణాన్ని సుసంపన్నం చేసేందుకు, విద్యార్థి కేంద్రీకృత, ఆనందదాయకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

ఆసక్తికర అభ్యసనానికి అనుగుణంగా ఉండేలా బొమ్మలు, పజిల్స్ ఉపయోగపడతాయి. కథలు చెప్పడం ద్వారా పిల్లల ఊహాశక్తిని, భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు తోలు బొమ్మలు, కథల పుస్తకాలు దోహదం చేస్తాయి.

▸ జిల్లావ్యాప్తంగా 22 మండలాల్లో ప్రాథమిక పాఠశాలలకు ఒకటి చొప్పున 999 కిట్లు మంజూరయ్యాయి.

ఫ్లాష్ కార్డులు గుర్తింపునకు, నామకరణం వంటి ప్రాథమిక భావనలను నేర్పించడంలో సాయపడతాయి. పోస్టర్లు, వర్క్ షీట్లు వివిధ అభ్యసనా కార్యకలాపాలకు ఉపయోగపడతాయి.

కిట్‌తో బోధిస్తున్న ఉపాధ్యాయుడు

నైపుణ్యాల వృద్ధి

విద్యా నైపుణ్యాల వృద్ధితోపాటు సామాజిక, భావోద్వేగ అభిజ్ఞాన సామర్థ్యాలు, ఇంద్రియ గ్రహణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కిట్లు దోహదపడతాయి. చుట్టూ ఉండే గ్రామీణ వాతావరణం, కుటుంబ వ్యవస్థ, పండగలు, సంప్రదాయాలను తెలుసుకునేందుకు పిల్లలకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వం సరఫరా చేసిన జాబితాల ప్రకారం మండలాల వారీగా కిట్లను ఆయా పాఠశాలలకు అందజేస్తున్నాం.
– డాక్టర్ స్వామి నాయుడు, పీడీ ప్రాజెక్టు అధికారి, సమగ్రశిక్ష

బస్తరు.. గిరాకీ మోస్తరు!

మన్యంలో బస్తరు పిక్కలకు గిరాకీ నెలకొంది. ఏటా నవంబరు రెండో వారం నుంచి డిసెంబరు చివరివారం వరకు దిగుబడికి వచ్చేవీటిని గిరిజనులు, మైదాన ప్రాంతవాసులు కూరగా వండుకుని తింటారు. అరుకు సంతబయలులో శుక్రవారం జరిగిన సంతలో కేజీ బస్తరు పిక్కలు రూ. 250 నుంచి రూ. 300 వరకు ధర పలికింది. గ్లాసు పిక్కలు రూ. 50కు కొనుగోలు చేశారు. మంచి ధర పలకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. **– డుంబ్రిగుడ, న్యూస్‌టుడే**

నిరాడంబరంగా ఐఏఎస్ అధికారుల వివాహం

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: జీవితంలో ఒక్కసారి చేసుకునే వివాహ వేడుక.. కలకాలం గుర్తుండిపోవాలంటూ రూ.కోట్లు ఖర్చు చేస్తున్న నేటిరోజుల్లో ఐఏఎస్ అధికారులు నిరాడంబరంగా వివాహం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తిరుమణి శ్రీపూజ, మేఘాలయ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఆదిత్యవర్మ కుటుంబీకులు, అత్యంత సన్నిహితుల మధ్య వివాహం చేసుకున్నారు. శుక్రవారం విశాఖపట్నంలోని సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకున్నారు.

యువ ఐఏఎస్‌లు తిరుమణి శ్రీపూజ, ఆదిత్యవర్మ

ఆసుపత్రిలో ప్రసవంతో తల్లీబిడ్డ సురక్షితం

అరకులోయ, న్యూస్‌టుడే: శిశు మరణాల నివారణపై వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి కృష్ణమూర్తి నాయక్ ఆదేశించారు. గన్నెల, సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఇటీవల శిశు మరణం సంభవించిన ములియగలుంగు గ్రామాన్ని ఆయన సందర్శించారు. తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు ప్రసవ సమయానికి ముందుగా ఆసుపత్రిలో చేరాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో ప్రసవంతో తల్లీబిడ్డ సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది గర్భిణులను కాన్పు సమయానికి ముందుగా వైద్యకేంద్రాల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చలికాలంలో చిన్నారుల్లో న్యుమోనియా కేసులు అధికంగా నమోదవుతున్నాయని, వీటిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వైద్యులు ఉపేంద్ర, నాయుడు, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ములియగలుంగులో గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కృష్ణమూర్తినాయక్

జాతీయస్థాయి పరుగు పోటీలకు ఎంపిక

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి పరుగు పోటీలకు సచివాలయ ఉద్యోగి ఎంపికయ్యాడు. రొంపల్లి సచివాలయంలో సంక్షేమ సహాయకుడిగా పనిచేస్తున్న కొర్రా గోపి ఇటీవల గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి పరుగు పోటీల్లో పాల్గొని సత్తాచాటాడు. జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. ఇతడిని అనంతగిరి జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి అభినందించారు.

ఆచార్యా.. రూ.500 కోట్లు సాధ్యమేనా..?

★ ఇప్పటికి రూ.కోటి కూడా సేకరించలేదు
★ ముందుకు రాని పూర్వవిద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు మరో ఐదు నెలలు మాత్రమే ఉంది. 2026 ఏప్రిల్ 26న జరిగే ఆయా వేడుకలకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉండగా, ఆదిశగా కార్యక్రమాలు వేగవంతం కాలేదు. ఈ ఏడాది ఏప్రిల్ 26న ప్రారంభ వేడుకలు జరిగాయి. శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాలకు కనీసం రూ.500కోట్లు సేకరిస్తామని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ ప్రకటించారు. ఇప్పటి వరకు రూ.కోటి నిధులు కూడా సమీకరించలేదు.

స్పష్టతేది... » ఏటా డిసెంబరులో నిర్వహించే పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి దేశంలో పేరెన్నికగన్న పారిశ్రామిక దిగ్గజాలను తీసుకొచ్చేవారు. ఈ బాధ్యతను ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం (అలుమ్ని) వ్యవస్థాపకులు గ్రంధి మల్లికార్జునరావు తీసుకునేవారు. ఈ ఏడాది రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని తీసుకొస్తానని ఆయన చెప్పగా దానిపై స్పష్టత రాకపోవడంపైనా అనుమానాలు కలుగుతున్నాయి.

స్పందించని పూర్వ విద్యార్థులు.. "ఏయూకి మూల స్తంభాలుగా నిలుస్తున్న పూర్వవిద్యార్థులు ముఖం చాటేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈనెల 16న పూర్వ విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి చాలా తక్కువ మంది హాజరుకావడం చర్చనీయాంశమైంది.

ఈ నేపథ్యంలో వీసీ గతంలో ప్రకటించినట్లు పూర్వ విద్యార్థుల నుంచి రూ.500కోట్ల సేకరణ సాధ్యమేనా అనే సందేహం నెలకొంది.

ముందుకు పడని అడుగులు మూడేళ్ల ముందుగానే శతాబ్ది వేడుకల నిర్వహణ రూట్ మ్యాప్ తయారై ఉండాలని, తన కంటే ముందున్న వీసీలు దీని గురించి పట్టించుకోలేదని పలుమార్లు వీసీ పేర్కొన్నారు. ఇప్పటికైనా దానిపై సమగ్రత రావాల్సి ఉంది. అదీ కాలేదని సమాచారం. ఇప్పటికైనా వర్సిటీ పాలకులు శతాబ్ది ఉత్సవాల ముగింపును ఘనంగా నిర్వహించడానికి పూర్వ వీసీలు, పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలనే సూచనలు అందుతున్నాయి.

పేరు మార్పు

నా పేరు పాయం శివకృష్ణ S/o చిన్నబ్బాయి, గంగవరం మండలం, కుసుమరాయి గ్రామ వాస్తవ్యుడను. నా పేరు పాయం శివ కృష్ణ, తండ్రి చిన్నబ్బాయి. నేను ది.05-06-1995లో జన్మించినాను. నేను చదువుకున్న యస్.యస్.సి., ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్స్ నందు పాయం శివకృష్ణ, తండ్రి చిన్నారావుగా నమోదు కాబడియున్నది. నా తండ్రి గారి అసలు పేరు పాయం చిన్నబ్బాయి. నా తండ్రి గారి ఆధార్ కార్డు నందు మరియు డెత్ సర్టిఫికెట్ నందు మరియు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ నందు పాయం చిన్నబ్బాయి నమోదు కాబడియున్నది. కాని నా యొక్క ఆధార్ కార్డు మరియు స్టడీ సర్టిఫికెట్స్ నందు నా తండ్రి గారి పేరు పాయం చిన్నబ్బాయిగా నమోదు చేయుట కొరకు నేను డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్, ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారికి గెజిట్ పబ్లికేషన్ నందు నమోదు కొరకు దరఖాస్తు చేసుకొనియున్నాను.

కావున ఈ పత్రికా ప్రకటన ద్వారా పాయం శివకృష్ణ, S/o చిన్నబ్బాయిగా గుర్తించగలరని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా ప్రజలందరికి తెలియజేయుచున్నాను.

కొత్త పరిశ్రమలు.. ప్రగతి అడుగులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

ప్రగతి పరుగులో కీలకమైన పరిశ్రమలకు జిల్లా కేంద్రంగా మారుతోంది. సమీపంలో విశాఖ నగరం ఉండటం.. భూమి, రవాణా సహా అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉండటం జిల్లాకు అనుకూలంగా మారింది. యూరప్ ఉక్కుదిగ్గజం ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ సంయుక్తంగా నక్కపల్లిలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో కొత్తగా మరింత మంది జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో జిల్లాలో పారిశ్రామికీకరణ మరింత పరుగులు తీయనుంది. జిల్లాలో సముద్రతీర ప్రాంతం విస్తారంగా ఉంది. విశాఖ నగరానికి సమీపంలో ఉండటం.. అవసరమైన మౌలిక వసతులు విరివిగా కల్పిస్తుండటం పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకుంటోంది. అందుకే జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుతోపాటు ఉన్న పరిశ్రమల విస్తరణకు ప్రతిపాదనలు చేస్తున్నారు. ఇటీవల విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో జిల్లాలో అడుగు పెట్టేందుకు పలు కంపెనీలు మొగ్గు చూపాయి.

1 మెడ్‌టెక్ జోన్ 500 ఎకరాల్లో, క్లీన్ టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ సిటీ 2000 ఎకరాల్లో, గ్రీన్ హైడ్రోజన్ సిటీ 2000 ఎకరాల్లో రానున్నాయి. వీటికి జిల్లాలో భూములు కేటాయించాల్సి ఉంది.

2 మాకవరపాలెం మండలంలో ప్రైవేటు రంగంలో 'ఎర్త్ మూవర్స్' కంపెనీ యంత్రాలు, వాటి విడిభాగాలు తయారు చేయనుంది. వంద ఎకరాల విస్తీర్ణంలో రూ. 1,234 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఇటీవల శాసన సభాపతి అయ్యన్నపాత్రుడుతో డోజ్కో కంపెనీ ప్రతినిధులు కలిసి మాట్లాడారు.

3 రాంబిల్లిలో ముఖేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ.. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై దృష్టిసారించింది. రూ. 784 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో 30 ఎకరాలు దీనికి కేటాయించారు. బీక్యూ టెక్స్‌టైల్స్ సంస్థ రూ. 10 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

✦ **వీటితోపాటు మరికొన్ని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు జిల్లాకు రానున్నాయి.**

✦ ఇప్పటికే భారీ కంపెనీల ఏర్పాటు ప్రతిపాదనలతో వచ్చేవారి సంఖ్య పెరిగింది. వీరికి భూములు ఎక్కడ కేటాయిస్తారు? ఎంత ధర చెల్లించాలి? ఏఏ సదుపాయాలు కల్పిస్తారు? ఎప్పటిలోగా అనుమతులు ఇస్తారు? అనేదానిపై పారిశ్రామిక వేత్తలు ఎదురుచూస్తున్నారు. ఈ ప్రతిపాదనలు సాకారమైతే జిల్లాలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగై స్థానికులకు ప్రయోజనం కలగనుంది.

నాసిరకం సరకులు విక్రయిస్తే చర్యలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: వారపు సంతల్లో నాసిరకం సరకులు విక్రయిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు చేపడతామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్‌రాజ్ హెచ్చరించారు. చావడికోట పంచాయతీ పరిధిలోని ఆకుమామిడికోట వారపుసంతను శుక్రవారం ఆయన పరిశీలించారు. సరకుల నాణ్యత పరిశీలించారు. వాటి ధరలపై ఆరా తీశారు. గిరిజనులు దళారులను ఆశ్రయించవద్దని పేర్కొన్నారు. గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మారేడుమిల్లిలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి శుభ్రతపై సూచనలు చేశారు. ఆహార పదార్థాలను రుచి చూశారు. మెనూ కచ్చితంగా అమలు చేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గిరిజన సంక్షేమశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాసరావు, డీఈఈ చైతన్య, ఎంపీడీఓ రవికిశోర్, ఆర్.ఐ. ఏసుబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆకుమామిడికోట వారపుసంతలో సరకుల నాణ్యత పరిశీలిస్తున్న పీఓ స్మరణ్‌రాజ్

చోడవరంలో గంజాయి కారు బీభత్సం

చోడవరం పట్టణం: చోడవరంలో గంజాయి తరలిస్తున్న కారు బీభత్సం సృష్టించింది. పాడేరు నుంచి చోడవరం వైపు శుక్రవారం వస్తున్న కారులో గంజాయి ఉందనే ముందస్తు సమాచారంతో పోలీసులు స్టేషన్ సమీపాన కాపుకాశారు. ఈ విషయం పసిగట్టిన కారు డ్రైవర్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో చోడవరం కొత్తూరు శివారు పెట్రోల్ బంక్ సమీపాన దుడ్డుపాలెం గ్రామానికి చెందిన కూర్మదాసు గోవిందు, చిన్నమ్మలు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. అక్కడే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ఆగిపోయాడు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

డొక్కపాలెంలో వైద్య శిబిరం

అడ్డతీగల, న్యూస్‌టుడే: డొక్కపాలెంలో ఆంధ్ర వనవాసీ కల్యాణాశ్రమం ద్వారా స్థానిక ఆరోగ్య సిబ్బందితో కలిసి శుక్రవారం డాక్టర్ శ్రీనివాస్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 102 మందికి వైద్యసేవలు అందించారు. మందులు పంపిణీ చేశారు. ముర్ల సత్యవతి, ముర్ల జగదీశ్వరి పాల్గొన్నారు.

వైద్యాధికారుల నియామకం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యాధికారులను డిప్యుటేషన్‌పై నియమిస్తూ డీఎంహెచ్‌వో కృష్ణమూర్తినాయక్ ఆదేశాలు జారీచేశారు. ఇక్కడ గతంలో పనిచేసిన కె.సౌమ్య, ఎస్‌కే ఖాదర్ మస్తాన్‌వలీ బదిలీ అయిన తరువాత ఎవర్నీ నియమించలేదు. దీనిపై స్థానికులు డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన వి.అఖిల్, పి.నారాయణరావులను డిప్యుటేషన్‌పై నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

'స్థానిక' ఎన్నికల్లో విజయానికి కృషి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ వంతల బాబూరావు, శ్రీను బాబు, కిల్లో చిరంజీవి, మర్రి గురుమూర్తి, మొట్టడం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పై నుంచి చూస్తున్నారు!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

■ అనకాపల్లిలోని కొత్తూరు వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను ఢీకొట్టిన వ్యాను అక్కడి నుంచి ఆపకుండా పరారైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు చీకట్లో ఈ ప్రమాదం జరిగినా ఇందుకు కారణమైన వ్యానును పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి రెండు గంటల్లోనే పట్టుకున్నారు.

■ అనకాపల్లి మీదుగా క్వారీ లారీలు వెళ్తుంటాయి. రాత్రివేళల్లో పోలీసులు ఎవరూ పహారా లేరని గుర్తించి కొందరు డ్రైవర్లు వాహనాలు మితిమీరిన లోడుతో.. అధికవేగంతో నడుపుతున్నారు. సిబ్బంది లేకపోయినా ఈ విషయం సీసీ కెమెరాలో గుర్తించి అలాంటి లారీలకు భారీ జరిమానా విధిస్తున్నారు.

కేసులను ఛేదించడానికి, ట్రాఫిక్ సమస్య తీర్చడానికి అనకాపల్లిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతోంది. అనకాపల్లిలో నెహ్రూచౌక్, పెరుగు బజార్, జాతీయ రహదారి నూకాంబిక ఆర్చి వద్ద సీసీ కెమెరాలు, స్పీకర్‌లతో స్మార్ట్ ట్రాఫిక్ కంట్రోల్ ఏర్పాటు చేశారు. జిల్లాలో తొలిసారిగా పెట్టిన ఈ విధానం అనకాపల్లిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతోంది. ఇంతవరకు భోజన

చీకటిలోనూ పసిగట్టేలా స్మార్ట్ నిఘా

విరామం, ఇతర ప్రాంతాల్లో బందోబస్తుకు సిబ్బంది వెళ్లినప్పుడు ట్రాఫిక్ పర్యవేక్షణ ఇబ్బందిగా ఉండేది. ఇలాంటి సమయంలో పోలీసులు స్టేషన్ నుంచే పర్యవేక్షిస్తుండటంతోపాటు వాహనదారులకు స్పీకర్‌లో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నిబంధనలు పాటించని వాహనాల నంబర్లను మైక్‌లో చెబుతూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తే ముందుగా హెచ్చరించి.. ఖాతరు చేయకుంటే కేసులు నమోదు చేస్తున్నారు.

అనకాపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన స్పీకర్‌లు

■ కొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు చేసిన వాహనదారులు నిలపకుండా అక్కడి నుంచి పోనిస్తున్నారు. రాత్రి సమయంలో ఢీకొట్టిన వారు తమను ఎవరూ చూడలేదనుకుని భావించి సంఘటనా స్థలం నుంచి పరారవుతున్నారు. కానీ ఈ తరహా వాహనదారులను ప్రమాదం జరిగిన గంటల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. ఇందుకు కారణం చీకటిలోనూ స్పష్టంగా కనిపించేలా సరికొత్త సీసీ కెమెరాలను అనకాపల్లిలో ఏర్పాటు చేయడమే. దీంతోపాటు వాహనాల నంబరు ప్లేట్లను సులువుగా గుర్తించగలిగేలా ఏఎన్‌పీఎం కెమెరాలను జాతీయ రహదారితోపాటు పలు కూడళ్లలో ఏర్పాటు చేశారు.

■ అనకాపల్లిలో జనవరి నుంచి ఇప్పటివరకు 16 గుర్తుతెలియని వాహనాలు ఢీకొట్టి పరారయ్యాయి. మొత్తం అన్ని వాహనాలను గుర్తించి నిందితులపై కేసు నమోదు చేశారు.

అనకాపల్లి స్టేషన్ నుంచి సూచనలు ఇస్తున్న సీఐ వెంకట నారాయణ

హాస్టల్‌లో తేడా ఉందా.. ఏఐ చెప్పేస్తుంది!

నర్సీపట్నం, న్యూస్‌టుడే

హాస్టళ్లలోని వార్డెన్ల పనితీరు గాడిన పడనుంది. వసతిగృహాల్లో తరచూ జరుగుతున్న అవాంఛనీయ ఘటనలపై ప్రభుత్వం స్పందించింది. వార్డెన్లను దారికి తెచ్చేందుకు, హాస్టళ్లలో ఏచిన్న పొరపాట్లు, అవకతవకలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకోసం కృత్రిమమేధ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ప్రతి చిన్న పనిని దీని ద్వారా ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. గృహాల్లోని కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకతకు ఇది అందుబాటులోకి తెచ్చింది.

యాప్‌లో అప్‌లోడ్ చేయడం కోసం విద్యార్థుల ఫొటో తీస్తున్న వార్డెన్

→ అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన తెలిసిందే. దీనిపై రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని కోర్టు ప్రశ్నించింది. ఫలితంగా ఇప్పుడు హాస్టళ్ల పనితీరు ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. దీనిపై ఈ నెల 17న వివిధ శాఖల పనితీరుపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్లు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో హాస్టల్ పర్మినెంట్ ట్రాకింగ్ సిస్టం (హెచ్‌పీటీఎస్) పేరుతో అందుబాటులోకి తెచ్చిన యాప్‌ను అధికారులంతా డౌన్‌లోడ్ చేసుకొన్నారు.

→ హాస్టల్ ఉన్న ప్రతీచోటా ఈ యాప్‌ను వినియోగించి రోజువారీ కార్యకలాపాలు ఫొటో తీసి పంపేలా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. గృహాల్లోని ఆహార పళ్లాలు కడగడం నుంచి, పిల్లల హాజరు, భోజనాలు, వండిన పదార్థాలు, ఆవరణ, గదులు, తాగునీరు, మరుగుదొడ్ల శుభ్రత తదితర అన్నీ యాప్ ద్వారా ఉన్నతాధికారుల పరిశీలనకు ఎప్పటికప్పుడు చేరుతున్నాయి. దీంతో ఎక్కడ చిన్న పొరపాటు జరగకుండా వార్డెన్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవడానికి ఆరాటపడుతున్నారు.

→ ఏఐతో హాస్టళ్లలో అక్రమాలు ఇట్టే బయటపడనున్నాయి. భోజనాలకు ఫొటో తీస్తే అప్పటికే నమోదైన విద్యార్థుల సంఖ్యకు ఆ ఆహారం సరిపోతుందా లేదా అనే విషయాన్ని లెక్కగట్టి ఏఐ తెలియజేస్తుంది. పదార్థాల రాశి, నాణ్యత పక్కాగా ఉన్నదీ, లేనిది స్పష్టమవుతుంది. ఇలాగే అన్ని విషయాల్లోనూ ప్రమాణాలు గుర్తించనున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణతో వీటిల్లో ఏ అవకతవకలు గుర్తించినా సంబంధిత ఉద్యోగులపై వేటు తప్పదంటున్నారు. జిల్లాలోని 30 ఎస్సీ గృహాల్లోని 24 మంది వార్డెన్లు, ముగ్గురు ఏఎస్‌డబ్ల్యూఓలు యాప్‌ను డౌను లోడు చేసుకొని అన్నింటిని ఫొటోలు తీస్తున్నారని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి రామానందం తెలిపారు.

జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి రామానందం

అర్జీలకు సరైన పరిష్కారం

పాడేరు, న్యూస్‌టుడే: మీ కోసంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 151 ఫిర్యాదులు అందాయి. కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలన్నారు. రహదారులు, అంగన్‌వాడీ భవనాలు, ఆర్ఓఎఫ్ఆర్, పింఛన్ల సమస్యలపై వినతులు ఎక్కువగా వచ్చాయి. హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ కామయ్యపేట గ్రామానికి చెందిన పెసా కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు వి.చిరంజీవి, చిట్టిబాబు గ్రామంలో సామాజిక భవనం మంజూరు చేయాలని, జియో సెల్‌టవర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కృష్ణమూర్తినాయక్, రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ బాలసుందరబాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి.రమణరావు, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి పి.ఎస్.కుమార్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి చంద్రశేఖర్, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్.. చిత్రంలో ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు

మహిళలకు వడ్డీలేని రుణాలు

పాడేరు: ప్రతి ఒక్క మహిళ లక్షాధికారి కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేస్తోందని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో మంత్రిగుడ మండలంలోని 38 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.2.1 కోట్ల రుణాల చెక్కును అందించారు. ఈ మండలంలోని చెందిన మల్బరీ తోటల పెంపకందారులకు రూ.లక్ష చొప్పున వడ్డీలేని రుణం చెక్కును కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ, ఎల్‌డీఎం మాతునాయుడు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి కె.అప్పారావు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలపై దృష్టి

కూనవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల శ్రేయస్సు, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొఖ్వాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. నర్సింగపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు వీరభద్రమ్మకు కొన్ని సూచనలు చేశారు. పరిసరాలు, సిక్‌రూమ్, విద్యార్థుల గదులు ఇంకా శుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని అందించాలన్నారు. పాఠశాల, హాస్టల్ నిర్వహణ దస్త్రాలు, సరకులు పరిశీలించారు.

వంటశాల పరిసరాలు పరిశీలిస్తున్న పీవో



సర్పంచికి బదులు భర్త పేరు

అధికారుల నిర్వాకంతో పేరొకరిది.. ఊరొకరిది అన్న చందంగా తయారైంది పెదబయలు మండలం మారుమూల జామిగుడ పంచాయతీలో. ఈ పంచాయతీ సర్పంచి తెరవాడ అన్నమ్మ. కొత్తూరు గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం వివరాలతో అధికారులు ముద్రించిన బోర్డులో సర్పంచి పేరును తెరవాడ వెంకటరావుగా పేర్కొన్నారు. సూపర్ సర్పంచి అయినా.. ఇలా పాలకవర్గాన్ని అవమానపరిచేలా అధికారులు చేస్తే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

– పెదబయలు, న్యూస్‌టుడే

అండర్-23లో 'ఆంధ్ర' విజయం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-23 క్రికెట్ పోటీల్లో ఆంధ్ర జట్టు 58 పరుగుల తేడాతో ఒడిశా జట్టుపై విజయం సాధించింది. శుక్రవారం బరోడాలో జరిగిన మ్యాచ్‌లో తొలుత ఆంధ్ర జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ 103 (4×6, 6×6), ఎం.హేమంత్‌రెడ్డి 65, కె.ఎస్.ఎన్.రాజు 57 పరుగులతో సత్తా చాటారు. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఒడిశా జట్టు 47 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులో టి.ముండే 50 పరుగులు చేశాడు. ఆంధ్ర బౌలర్ టి.సాయిశ్రావణ్ 3 వికెట్లు తీశాడు.

ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ (103 పరుగులు)

గెలుపొందిన జట్టు క్రీడాకారులు, నిర్వాహకులు

శివయ్యకు ప్రత్యేక పూజలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు సందర్భంగా శుక్రవారం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. రాజవొమ్మంగి రామలింగేశ్వర స్వామి, జడ్డంగి స్వయంభూ భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి, అమ్మిరేకుల మల్లీశ్వరి సమేత దార రామలింగేశ్వర స్వామి, లబ్బర్తి, వాతంగి శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు చేశారు. వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. పోలి పాడ్యమి సందర్భంగా మహిళలు వాగులు, కాలువలు, ఇళ్ల వద్ద దీపాలు వదిలారు.

రాజవొమ్మంగిలో..

మెగా లోక్‌అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారం

అరకులోయ, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జరిగే మెగా లోక్ అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని అరకులోయ ప్రథమశ్రేణి న్యాయస్థానం ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రాము అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఇరువర్గాలతో మాట్లాడి కేసులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సీఐ హిమగిరి, ఎస్సైలు గోపాలరావు, పాపినాయుడు, న్యాయవాదులు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయలో మాట్లాడుతున్న న్యాయమూర్తి రాము

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి కోర్టు ఆవరణలో వచ్చే నెల 13న మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టు న్యాయమూర్తి శ్రీభరణి తెలిపారు. కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా.. భూ వివాదాలు, బైక్ ప్రమాదాలు, విద్యుత్తు అధిక బిల్లులు, భార్యాభర్తల తగాదాలు తదితర వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. పారా లీగల్ వాలంటీర్లు పనసల చిట్టిబాబు, కవడం కృష్ణలకు శుక్రవారం గుర్తింపుకార్డులు అందజేశారు.

పారా లీగల్ వాలంటీర్లకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న న్యాయమూర్తి శ్రీ భరణి

ధాన్యం కొనుగోలు కేంద్రాలతో ప్రయోజనం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాలతో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరుతుందని గుర్తేడు సర్పంచి గొర్లె దుష్యంతుడు పిలుపునిచ్చారు. గుర్తేడులోని గ్రామ సచివాలయంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులంతా తాము పండించిన ధాన్యాన్ని ఈ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూనవరం, న్యూస్‌టుడే: కోతులగుట్టలోని సొసైటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ధర్మేంద్ర, ఏవో వర్మ, సొసైటీ కార్యదర్శి శివ ప్రారంభించారు. రెండు రోజుల్లో సొమ్ములు కర్షకుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కూటమి నాయకులు రాంబాబు, నరేంద్ర, రవి పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: చీడిపాలెం పంచాయతీ సింగవరం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రమేష్ బాబు ప్రారంభించారు. ఇన్‌ఛార్జ్ ఏవో రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఏ గ్రేడ్ ధాన్యం 100 కిలోలు రూ.2389లు, సాధారణ రకం రూ.2,369లు చొప్పున కొనుగోలు చేస్తున్నామన్నారు. శరభన్నపాలెంలో కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ ఛైర్మన్ సాంబశివరావు, సర్పంచి నారాయణమూర్తి ప్రారంభించారు. సర్పంచులు సింహాచలం, సోమన్న దొర తదితరులు పాల్గొన్నారు.

గుర్తేడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి దుష్యంతుడు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అన్నదాతలు దళారులను నమ్మవద్దని, తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఏవో వీఎల్‌కే వర్మ పిలుపునిచ్చారు. రేఖపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. సర్పంచి సరోజిని, ఎంపీపీ కారం లక్ష్మి, తహసీల్దారు సరస్వతి, జడ్పీటీసీ సభ్యులు రంగారెడ్డి పాల్గొన్నారు.

సింగవరంలో..

25 కిలోల గంజాయి స్వాధీనం

కొయ్యూరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా చీడిపాలెం కూడలి వద్ద 25 కిలోల గంజాయిని కొయ్యూరు పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించామని ఎస్సై కిశోర్‌వర్మ తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ నుంచి కర్ణాటకకు తరలిస్తున్న గంజాయి పట్టుబడిందని చెప్పారు. వారి వద్ద నుంచి 2 బైక్‌లు, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. జీకే వీధి మండలం ఆర్‌వీనగర్‌కు చెందిన గొల్లూరి నాగు, గెమ్మెలి రాజేష్, కర్ణాటక రాష్ట్రం మాలూర్ పట్టణానికి చెందిన శరవణ్, శంకర్, ఒడిశాలోని మల్కాన్‌గిరికు చెందిన పబిత్ర ఖరా, సీఆర్ సురేష్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులతో కొయ్యూరు ఎస్సై కిశోర్‌వర్మ, పోలీసులు

పోషకాహారంతో ఆరోగ్యం

జి.మాడుగుల: విద్యార్థులు జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు సంచాలకులు సుబ్బారావు పేర్కొన్నారు. కొక్కిరాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు జీవన నైపుణ్యాలు, విద్య, ఆరోగ్యంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, వాసవ్య మహిళా మండలి సలహాదారులు సంధ్య, సంగీత, సమన్వయకర్తలు సన్యాసమ్మ, మంగ కుమారి, రాధ, చిన్నమ్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు సభ్యులు

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఏటీడబ్ల్యూవో నాగ శిరీష తెలిపారు. జి.మాడుగుల గురుకుల పాఠశాలలో వైద్య, విద్య, పోలీసు, సచివాలయ ఉద్యోగులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్యం ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వారి తల్లిదండ్రులతో వాట్సాప్ గ్రూపు పెట్టాలని నిర్ణయించారు. ఇంటికి వెళ్లిన విద్యార్థి తిరిగి రాకపోతే సచివాలయ సిబ్బంది సహాయంతో బడికి వచ్చేలా చేయాలన్నారు. ఎస్సై షణ్ముఖరావు, వైద్యాధికారిణి ఇందిరా, ప్రిన్సిపల్ వేణుప్రసాద్, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో నాగశిరీష

శీతాకాలంలో అప్రమత్తం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఏడాది లోపు వయస్సు ఉన్న పిల్లలను చలి నుంచి కాపాడాలని, పసిపిల్లల సంరక్షణపై బాలింతలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని చిన్నపిల్లల వైద్యులు నిఖిల్ అన్నారు. దారెల గ్రామ సచివాలయంలో శుక్రవారం వైద్యశిబిరం ఏర్పాటు చేసి పిల్లలకు వైద్యం అందించారు. శీతాకాలంలో తల్లులు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కోడాపుట్టు, పాతునిపుట్టు, వరండాపుట్టు, పెదపేట గ్రామాలకు చెందిన చిన్నారులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. కిలగాడ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు వైద్యం అందిస్తున్న వైద్యాధికారి నిఖిల్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు కళింగ వైశ్య అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

★ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కళింగ వైశ్య అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, నవంబరు 22న), రేపు (ఆదివారం, నవంబరు 23న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – **న్యూస్‌టుడే, విశాఖపట్నం**

పెంచిన నిధులు చెల్లించాలి

పాడేరు: పీఎం జన్‌మన్ గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.లక్ష తక్షణమే చెల్లించాలని కోరుతూ వంట్లమామిడి, మోదపల్లి, సలుగు పంచాయతీలకు చెందిన లబ్ధిదారులు ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు పాలికి లక్కు మాట్లాడుతూ.. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు విడుదలైతే వెంటనే రూ.లక్ష చెల్లిస్తామని పేర్కొన్నారు. సంఘ మండల కార్యదర్శి సోమెలి చిట్టిబాబు, బుజ్జన్న, మోహన్‌బాబు, సుబ్బారావు, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ కార్యాలయంలో లబ్ధిదారుల నిరసన

పసికందు హత్యపై దర్యాప్తు ముమ్మరం

మాధవధార, న్యూస్‌టుడే: పసికందు శరీర భాగాలు ముక్కలు ముక్కలుగా నరికేసి కాలువలో పడేసిన కేసులో విశాఖపట్నంలోని కంచరపాలెం పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపడుతున్నారు. సంఘటన జరిగిన ప్రాంతం కొండవాలు కావడంతో కొండపై ఎవరైనా అనుమానితులు సంచరిస్తున్నారా, కొండ వెనుక నుంచి బయట వ్యక్తులు వస్తున్నారా తెలుసుకోవడానికి శుక్రవారం డ్రోన్ కెమెరా ద్వారా ఆ ప్రాంతాన్ని పోలీసులు పరిశీలించారు.

సందడిగా వనసమారాధన

రంపచోడవరం, న్యూస్‌టుడే: ముసురుమిల్లి ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం కార్తిక వనసమారాధన సందడిగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బాలరాజు, వార్డెన్ విజయరాజారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు నృత్యాలు చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న ఉపాధ్యాయులు

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్తిక వనభోజనాలు నిర్వహించారు. ధారకొండ, గుమ్మిరేవుల, దుప్పిలవాడ పంచాయతీల పరిధిలోని సుమారు 100 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు ఫోర్‌బే పవర్ కెనాల్ వద్ద బుధవారం గల్లంతైన గనిశెట్టి జగదీశ్వరరావు (25)మృతదేహం శుక్రవారం సాయంత్రం జలాశయంలో లభ్యమైందని ఎస్సై ఎస్కే. సాదిక్ తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు విహార యాత్రకు ఫోర్‌బే జలాశయానికి వచ్చారు. వారిలో ముగ్గురు యువకులు ఈత కొట్టేందుకు కెనాల్‌లో దిగారు. ఇద్దరు క్షేమంగా బయటకు రాగా.. ప్రవాహ వేగానికి జగదీశ్వరరావు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. పోలీసులు స్థానిక వ్యక్తులు, స్నేహితులతో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం మృతదేహాన్ని గుర్తించారు. పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అందించారు. మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

JOBS

SECURITY GUARDS

కాకినాడ ఏరియాలో ఒంటిమామిడి ప్రాంతం ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం భోజనం+ వసతి కలదు. డ్యూటీ: 8 గం॥ జీతం: 18,500/- 26 రో॥ ✆ 8374164245, 7893197794.

రోడ్డు పనులు ప్రారంభం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జి.అద్దరవీధిలో రోడ్డు పనులను సర్పంచి కొర్ర సుభద్ర శుక్రవారం ప్రారంభించారు. గుమ్మిరేవుల సర్పంచి కమల, గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు, కోఆప్షన్ సభ్యుడు దావీదు పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మారుమూల గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెదేపా చింతపల్లి పట్టణ అధ్యక్షుడు రీమల ఆనంద్ తెలిపారు. మంజూరు పత్రాలను కూటమి నాయకులకు పంచాయతీరాజ్ జేఈ బాల కిషోర్ శుక్రవారం అందజేశారు.

జి.అద్దరవీధిలో పనులు ప్రారంభిస్తున్న నేతలు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	105	103
లైవ్	132	123
డ్రెస్డ్	191	216
స్కిన్‌లెస్	218	226

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: అద్దరివలస నుంచి పుల్లంగి వరకు రహదారి అధ్వానంగా ఉంది. దీనిపై ప్రయాణానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – జార్జిబాబు, సర్పంచి, పుల్లంగి

✓: అద్దరివలస నుంచి పుల్లంగి వరకు రహదారి నిర్మాణం పూర్తి చేస్తాం. – చైతన్య, డీఈఈ, గి.సం.శాఖ ఇంజినీరింగ్ విభాగం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కొత్తసుజనకోట నుంచి కుమ్మరిపుట్టు గ్రామానికి వెళ్లే రహదారి మత్స్యగెడ్డ ఒడ్డు వరకు రాళ్లుతేలి ప్రమాదకరంగా ఉంది. మరమ్మతులు చేయించాలి. – రమేష్, స్థానికుడు.

✓: తారురోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు పట్టణంలోని పాతబస్టాండు నుంచి మైదాన ప్రాంతంలోని తాటిపర్తి, చోడవరం వరకు ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – రామ్‌జీ, దుకాణదారుడు

✓: పాడేరు పట్టణంలో ప్రధాన రహదారిలో గుంతలను పూడ్పిస్తున్నాం. త్వరలో మైదాన ప్రాంతానికి వెళ్లే రహదారి పనులు చేపడతాం. – బాలసుందర్‌బాబు, రహదారుల భవనాల శాఖ ఈఈ

అంగన్‌వాడీల్లో.. అవస్థలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

ఆరేళ్లలోపు చిన్నారులకు మానసిక, శారీరక వికాసం కల్పించేందుకు.. పోషకాహారంతోపాటు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే లక్ష్యంతో మహిళాశిశు సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు వసతులు కరవయ్యాయి. పరాయిపంచన ఇవి కొనసాగుతున్నాయి. 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ముంచంగిపుట్టు మండలంలోని 23 పంచాయతీల్లో 237 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 107 అంగన్‌వాడీ, మిగతా 130 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఏడు గ్రామాల్లోని మినీ కేంద్రాలు మినహా మిగతావాటికి భవనాలు లేవు. వనబసింగి, తడ్డాపల్లి, కుమడ, సారథి, సరియాపల్లి, బూసీపుట్టు, చంపాపుట్టు, రంగబయలు, పాతసింధిపుట్టు, లంగ్బాపాదోర్, పెదతమింగుల, జర్జుల, కులబీరు గ్రామాల్లో ప్రధాన కేంద్రాలకు భవన నిర్మాణాలు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. ఈ పనులు పూర్తి చేయక నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. కుమ్మరిపుట్టులో పాఠశాల వంటషెడ్డులో నిర్వహిస్తున్నారు. తలింబాలో పెంకుటింట్లో ఈ కేంద్రాన్ని నిర్వహించాల్సి వస్తోంది.

కుమడలో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

ప్రమాదకరంగా భవనాలు

దశాబ్దాల క్రితం నిర్మించిన అంగన్‌వాడీ భవనాల గోడలు బీటలు వారి, స్లాబులు పెచ్చులూడి నేలరాలుతున్నాయి. ఏనుగురాయి, కించాయిపుట్టు, మాకవరం, దోడిపుట్టు, జోలాపుట్టు, వనుగుమ్మ, బుంగాపుట్టు, బరడ, జర్జుల, జర్రెల, కరిముఖిపుట్టు, బాబుసాల, కుమడ పంచాయతీల్లోని భవనాలు శిథిలమై ఏ క్షణంలో కూలుతాయోనని చిన్నారులు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. కార్యకర్తలు తమ ఇళ్ల వద్ద, షెడ్లలో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. శిథిల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని, పూర్తిస్థాయిలో పాడైన వాటిని తొలగించి.. కొత్త భవనాలు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మోతుగూడెంలో సినిమా చిత్రీకరణకు ఏర్పాట్లు

మోతుగూడెం, న్యూస్‌టుడే: మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో రవితేజ, ఆషికా రంగనాథ్ నటీనటులుగా రూపొందిస్తున్న కొత్త సినిమాలో పలు సన్నివేశాల చిత్రీకరణకు మోతుగూడెం పర్యాటక ప్రాంతాల్లో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఇప్పటికే ఎంపిక చేసుకున్న లొకేషన్లో సెట్టింగులు వేస్తున్నారు. ఈనెల 30 నుంచి డిసెంబర్ 20 వరకు షూటింగ్ చేయనున్నట్లు తెలిసింది. ముందుగా ఎగువ సీలేరులో పదిరోజులపాటు చిత్రీకరించిన అనంతరం మోతుగూడెం పర్యాటక ప్రాంతాల్లో షూటింగ్ కొనసాగనుంది. ఇప్పటికే మోతుగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లోని రిసార్ట్‌లను యూనిట్ బుక్ చేసుకుంది. పొల్లూరు శివాలయం, క్రికెట్ మైదానం, ధారాలమ్మ పిక్నిక్ స్పాట్, పొల్లూరు ఎగువ, దిగువ జలపాతాలు, జలాశయాలు, పుష్ప వంతెన, సీలేరులో ప్రాంతాల్లో పలు సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.

మారుమూల పల్లెలకు రహదారి సౌకర్యం

మారుమూల మావోయిస్టు ప్రభావిత ఇంజరి పంచాయతీలోని పలు ఆదిమజాతి గిరిజనుల పల్లెలకు రహదారి సౌకర్యం సమకూరుతోంది. గబుడుపుట్టు గ్రామానికి తారురోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతుండడంతో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రుణపడి ఉంటామని ఎంపీటీసీ సభ్యురాలు సత్యవతి, స్థానిక నాయకులు వి.సుభాష్, నూకరాజు, భూపతి పేర్కొన్నారు. రత్నం, కిరణ్, మాజీ సర్పంచి వి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పెదబయలు

గబుడుపుట్టులో జరుగుతున్న పనులు

చీకట్లో తాగునీటికి ఇక్కట్లు

సత్యసాయి పథకం నుంచి నీటిని పట్టుకునేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. నీటిని శుద్ధి చేసేందుకు వినియోగించే ఆలమ్ నిల్వలు నిండుకోవడంతో 20 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. మన్యంతోపాటు మైదాన ప్రాంతాల పరిధిలోని 80 గ్రామాల ప్రజలకు ఈ పథకం నుంచే తాగునీరు అందాలి. రాత్రి సమయాల్లో వచ్చే కొద్దిపాటి నీటిని పట్టుకునేందుకు ఫజుల్లాబాద్, ఇందుకూరుపేటలో ట్యాంకుల వద్ద బారులుదీరాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీపట్నం

ఇందుకూరుపేటలో నీరు పట్టుకుంటున్న స్థానికులు

ముంపు గ్రామాల్లో మొక్కజొన్న సాగు

గోదావరిలో నీటిమట్టం తగ్గడంతో పోలవరం ముంపు గ్రామాల్లో రైతులు మొక్కజొన్న నాట్లు వేస్తున్నారు. నాలుగు నెలలపాటు వరదలు పోలవరం ముంపు గ్రామాలను ముంచెత్తిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పి.గొందూరు, నాగలపల్లి, డి.రావిలంక, గంగంపాలెం, సీతారం పరిసర ప్రాంతాల్లో మొక్కజొన్న నాట్లు వేస్తున్నారు. గంగంపాలెం వద్ద మొక్కజొన్న నాట్లను కోతులు పాడుచేయకుండా సోలార్‌తో జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. దండంగి- చినరమణయ్యపేట మధ్య సీతపల్లి వాగులో ప్రవాహం తగ్గడంతో దేవీపట్నం, తొయ్యేరు, ఎ.వీరవరం పరిసర ప్రాంతాల్లో మొక్కజొన్న నాట్లు వేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీపట్నం

గంగంపాలెం సమీపంలో మొక్కజొన్న నాట్లు

సంతలో సదుపాయాలేవీ?

మన్యంలో ప్రధానమార్కెట్లుగా పేరొందిన వారపు సంతల్లో సదుపాయాలు కరవయ్యాయి. గిరిజనులు సేకరించిన అటవీ, సాగు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను, కూరగాయలను వారపు సంతల్లోనే విక్రయించి.. వారికి అవసరమయ్యే సరకులను కొనుగోలు చేసుకుంటుంటారు. ప్రధాన సంతల్లో రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు క్రయవిక్రయాలు సాగుతుంటాయి. ప్రతి సంతకు ఐదు వేల నుంచి పది వేల మంది వరకు వచ్చి వెళ్తుంటారు. ముంచంగిపుట్టు మండలంలో ముంచంగిపుట్టు, బూసీపుట్టు, బంగారుమెట్ట, లక్ష్మీపురం గ్రామాల్లో వారంలో నాలుగు రోజులు సంతలు జరుగుతున్నాయి.

బూసీపుట్టు వారపుసంత ఇలా..

ఆయా ప్రదేశాల్లో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బూసీపుట్టులో షెడ్లు లేవు. తాగునీటి సదుపాయం లేదు. కట్టెలతో షెడ్లు వేసుకుని, కవర్లు కట్టుకుని రైతులు, వ్యాపారులు క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. చెట్ల కింద సేదతీరుతున్నారు. సంత ప్రదేశాల్లో తాగునీటి బోరు, షెడ్లు, వైద్య సదుపాయం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

తెదేపాలో కార్యకర్తలకు గుర్తింపు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడిగా పదవీ బాధ్యతలు చేపట్టి మన్యానికి విచ్చేసిన కిల్లో సాయిరాంను కించుమండలో తెదేపా అరకు పార్లమెంటు కోశాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సత్కరించారు. తెదేపాలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. జీసీసీ మాజీ ఛైర్మన్ లక్ష్మణుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అర్జున్, నాయకులు గోవింద, హుస్సేన్, భూషణం, నర్సయ్య పాల్గొన్నారు.

నీటిఎద్దడి నివారణకు చర్యలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బొండాపుట్టులో జలజీవన్ మిషన్ కింద రూ.10 లక్షలు మంజూరైనప్పటికీ పనులు చేపట్టలేదు. గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ రాజేష్ సూచనలతో సర్పంచి నర్సింగరావు బొరడమాపి గ్రామంలో రక్షిత నీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. సర్పంచి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం బోరుకు మోటారు అమర్చారు. నీటిసరఫరా విభాగం క్షేత్ర సహాయకులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఏర్పాటుకు వినతి

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ పంచాయతీ రోలుగుంటలో మినీ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేసి, నిర్వాహకురాలిని నియమించాలని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడు పాంగి నాగేష్ శుక్రవారం కోరారు. ఇక్కడ సుమారు 20 మంది చిన్నారులు ఉన్నారని, వీరు అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లాలంటే చిన గంగవరం వాగు దాటి కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ మేరకు కలెక్టర్ దినేష్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు.

ఆదివాసీల కోసం పోరాటం

ఎటపాక: చింతూరులో ఈనెల 24న జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు. ఎర్రబోరు గ్రామంలో జిల్లా కమిటీ నాయకులు ఐవీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇరపా శ్రీరాములు స్థూపం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. కిరణ్ మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఆదివాసీల కోసం పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. భద్రయ్య, రాము, హుస్సేన్, అర్జున్, శ్రీను, సుధాకర్, భీష్మారావులు, తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల నియంత్రణకు చర్యలు

అడ్డతీగల, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడకుండా గిరిజనులకు అవగాహన కల్పించేందుకు షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సెలింగ్ సొసైటీ ముందుకు రావడం అభినందనీయమని అడ్డతీగల ఎంపీడీవో ఏవీవీ కుమార్ అన్నారు. షేరిన్ సంస్థ సభ్యులు శుక్రవారం ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిశారు. సంస్థ డివిజన్ బోర్డు సభ్యుడు నరసింహారెడ్డి, సభ్యులు రాజబాబు, శోభన్‌బాబు, ఎం.దుర్గాప్రసాదు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ నుంచి తరలిస్తున్న సరకుల పట్టివేత

కొయ్యూరు: రాజేంద్రపాలెం కస్తూర్బా విద్యాలయం నుంచి బయటకు తీసుకెళ్తున్న ఆరు సాల్ట్ ప్యాకెట్‌లు, పది చోడి పిండి, పది రవ్వ ప్యాకెట్‌లను పట్టుకున్నామని గ్రామానికి చెందిన గోకిరి చిన్నారావు తెలిపారు. వీటిని ఎంపీడీఓకార్యాలయంలో పెట్టామని చెప్పారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలంటూ సామాజిక మాధ్యమాల్లో పలువురు కోరారు. దీనిపై కస్తూర్బా విద్యాలయం ప్రత్యేకాధికారి పరిమళను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. తుపాను సమయంలో సరకులు రాకపోవడంతో బయట కిరాణా దుకాణం నుంచి సరకులు అప్పుగా తెచ్చామని, వాటిని తిరిగి ఇచ్చామని పేర్కొన్నారు.

పట్టుకున్న సరకులు

పరిసరాల శుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

పెదబయలులో శిక్షణకు హాజరైన పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు

గంగవరం, వై.రామవరం, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని గంగవరం ఎంపీడీవో వై.లక్ష్మణరావు పేర్కొన్నారు. లక్కొండ, ఉమ్మడిలంక, మొల్లేరు పంచాయతీల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వై.రామవరంలో ఎంపీడీవో బాపన్నదొర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో ప్రసాదరావు ఆదేశించారు. రావణాపల్లిలో ప్రజలు, క్లాప్‌మిత్రలకు అవగాహన కల్పించారు. సర్పంచి లక్ష్మి పాల్గొన్నారు.

మారేడుమిల్లి, అడ్డతీగల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో పరిసరాల శుభ్రత పాటించాలని ఎంపీడీవో రవికిశోర్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రత్నకుమారి, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆధ్వర్యంలో కోనలోవ గ్రామంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి అర్జమ్మ, డిప్యూటీ ఎంపీడీవో గణేష్‌బాబు పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందని ఎంపీడీవో ఇమ్మానుయేలు, జడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి వివరించారు. వడ్డిగూడెం పంచాయతీలోని వీధులను శుక్రవారం ఉదయం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేశారు. గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వడ్డిగూడెం సర్పంచి నర్సమ్మ, కూటమి నాయకులు బొర్రా నరేశ్, సాయికృష్ణ, ముత్యాల రామారావు, ప్రజాకార్యదర్శులు పాల్గొన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌గా ఎంపికైన కొండపల్లిలో శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణలో సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. చెత్తకుప్పలను తొలగించారు. సర్పంచి జగన్నాథం, ఎంపీసీ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

పెదబయలు, హుకుంపేట, న్యూస్‌టుడే: పెదబయలు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు పచ్చదనం- పరిశుభ్రతపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్యామసుందర్, పరిపాలనాధికారి పూర్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో సన్యాసిరావు ఆధ్వర్యంలో గడికించుమండ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్‌పై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.

వడ్డిగూడెంలో చెత్త తొలగిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు, అధికారులు

కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రసాదరావు

స్ఫూర్తిప్రదాత వల్లభ్‌భాయ్ పటేల్

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: రాజకీయ చతురతతో దేశ ఐక్యతకు కృషి చేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని మై భారత్ డిప్యూటీ డైరెక్టరు జి.మహేశ్వరరావు అన్నారు. పటేల్ జయంత్యుత్సవాల్లో భాగంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ మైభారత్, అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథం ఆధ్వర్యంలో జిల్లాలో ఐక్యత యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరకులోయ వచ్చిన ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథం ప్రోగ్రాం అధికారులతో కలిసి ఐక్యత యాత్రపై మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు పాక వెంకటసత్యనారాయణ, జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులతో నిర్వహించే ఈ యాత్రలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీఓలు నాగబాబు, విజయలక్ష్మి

'సూర్యఘర్'తో విద్యుత్తు బిల్లుల ఆదా

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఇంటిపై సోలార్ పరికరాలు ఏర్పాటు చేసుకునేవారికి రుణ సదుపాయం కల్పించనున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఏపీఈపీడీసీఎల్ అధికారులతో కలసి పీవో గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనతో విద్యుత్తు బిల్లులు ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఇండ్లకు సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకున్నవారు మూడు విభాగాలుగా రాయితీలు పొందవచ్చన్నారు. ఈ పథకంపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యుత్తు సంస్థ ఈఈ రమణ, డీఈ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న పీవో తదితరులు

గిరిజనులకు వితరణ

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రొంపల్లి పంచాయతీ పరిధిలోని గూడెం గ్రామంలో విద్యార్థులకు తెనాలికి చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభిమానులు పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి పంపిణీ చేశారు. పాఠశాలకు కుర్చీలు అందించారు. ఈ గ్రామానికి కాలినడకన చేరుకుని సేవా కార్యక్రమాలు చేపట్టారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెదేపా నాయకులు లక్ష్మి, జనసేన అభిమానులు పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా గదబపాలెం గ్రామంలో నర్సీపట్నం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నగర సంకీర్తన చేశారు. ముగ్గురు గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. 50 మంది పేదలకు సేవా సమితి కన్వీనర్లు సాయిరాం, రామకృష్ణ దుస్తులు పంపిణీ చేశారు. సత్యసాయిబాబా భక్తులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వస్తువులు అందించిన పవన్‌కల్యాణ్ అభిమానులు

రేఖపల్లిలో మాట్లాడుతున్న సీఐ కన్నప్పరాజు

పర్యాటకుల భద్రత ముఖ్యం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పర్యాటకుల భద్రత ముఖ్యమని బోట్ల నిర్వాహకులు గుర్తుంచుకోవాలని ఎటపాక సీఐ కన్నప్పరాజు సూచించారు. రేఖపల్లి తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం పాపికొండల పర్యాటక బోట్ల నిర్వాహకులతో ఆయన సమావేశమయ్యారు. ప్రతి బోటుకు సరైన ధ్రువపత్రాలు, సిబ్బంది ఉండాలన్నారు. పరిమితి మించి పర్యాటకులను ఎక్కించరాదని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దారు సరస్వతి, ఎస్సై సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

అన్నదాతల ఆందోళన

పెదబయలు, న్యూస్‌టుడే: తుపాను హెచ్చరికలతో మన్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెదబయలు మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గంపరాయి, గలగం, తురకలవలస, ఈదులపుట్టు, సిరసపల్లి తదితర గ్రామాల్లో వరి కుప్పలకు టార్పాలిన్‌లు కప్పారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: గత వారం రోజులుగా అరకులోయలో కనిష్ఠ ఉష్ణోగ్రతలతో చలితీవ్రత పెరగ్గా.. శుక్రవారం వాతావరణ మార్పులు చోటుచేసుకున్నాయి. ఉదయం నుంచి మబ్బు వాతావరణం కనిపించడంతో రైతులను ఆందోళనకు గురిచేశాయి. ఫలితంగా మండలవ్యాప్తంగా వరిచేను కోతలు వేగవంతం చేశారు. కోతలు పూర్తిచేసుకున్న రైతులు నూర్పుడు పనులు చేపట్టారు.

చినలబుడులో వరి కోతల్లో రైతులు

డిజిటల్ బోర్డులపై పాఠాలు బోధిస్తున్న విద్యార్థిని

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

ఎటపాక, న్యూస్‌టుడే: గౌరిదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలనతో సందడి వాతావరణం నెలకొంది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెల్ఫ్ టీచింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి. మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు వివిధ పాఠ్యాంశాలు బోధించారు. ఉపాధ్యాయులుగా బోధించిన వారంతా ప్రత్యేక వస్త్రధారణతో పాఠశాలకు వచ్చారు. ఒక్కరోజు విధులు నిర్వర్తించడం వల్ల గురువులు ఎంత కష్టపడుతున్నారో తమకు తెలిసిందని విద్యార్థులు పేర్కొన్నారు. స్వరాజ్యలక్ష్మి, లక్ష్మి, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ, అర్జున్, అనిత, సీతమ్మ పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతులతో నాణ్యమైన దిగుబడులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి ప్రాంతం రబ్బరు తోటల సాగుకు ఎంతో అనుకూలమని రబ్బరు బోర్డు అభివృద్ధి అధికారి సుశాంత్‌కుమార్ నాయక్ పేర్కొన్నారు. చింతలపూడి పంచాయతీ పరిధిలోని బొడ్డగుంట గ్రామంలో గిరిజన రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రబ్బరు చెట్ల నుంచి పాలు తీసే విధానాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా నాణ్యమైన దిగుమతులను సాధించవచ్చన్నారు. ఇటువంటి ఉత్పత్తులకు అధిక ధరలు లభించడంతోపాటు డిమాండ్ ఉంటుందన్నారు. రైతులకు అవసరమైన పరికరాలు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. రబ్బరుబోర్డు ఫీల్డు అధికారి సాయిమౌళి, ఫార్మ్ అధికారి సాల్మన్‌రాజు, విస్తరణాధికారి బాలమహేశ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బొడ్డగుంటలో గిరిజన యువకులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

ఔషధ మొక్కలతో ప్రయోజనాలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజనులు ఔషధ మొక్కలను సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడంతోపాటు ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని ఎన్ఎంపీబీ సంస్థ ప్రతినిధి చిరంజీవి పేర్కొన్నారు. గుజ్జుమామిడివలస పంచాయతీ పరిధిలోని గొందివాడలో 'వనవాసీ' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఔషధ మొక్కల సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఔషధ మొక్కలకు విపరీతమైన గిరాకీ ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మెడిసినల్ ప్లాంట్సు బోర్డు ప్రతినిధి విజయ్‌కుమార్, వనవాసీ సంస్థ డైరెక్టర్ అనుదీప్‌కుమార్, ఎఫ్ఎస్‌వో వెంకటరమణ, గ్రామ ఉద్యాన శాఖ సహాయకుడు గాంధీబాబు, బోటనిస్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో పోలిపాడ్యమిని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నెలరోజులుగా నిర్వహించిన కార్తిక మాసోత్సవాలు పోలిపాడ్యమి పూజతో ముగిశాయి. మహిళలు సీలేరు నదిలో స్నానాలు ఆచరించి, నది ఒడ్డున పూజలు చేశారు. అరటిడొప్పలపై దీపాలు పెట్టి నదిలో విడిచిపెట్టారు. అనంతరం శివాలయానికి వెళ్లి ధ్వజస్తంభాల వద్ద పూజలు చేశారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేటలోని రాళ్ల గెడ్డ, నడిమివీధి, సూకూరు, అడ్డమండ, మత్స్యగుండంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గెడ్డల్లో దీపాలు విడిచిపెట్టారు. మత్స్యగుండంలో భక్తుల కోలాహలం నెలకొంది.

మోతుగూడెం, న్యూస్‌టుడే: మోతుగూడెం, పొల్లూరు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజస్తంభాల వద్ద దీపాలు వెలిగించారు. శివునికి ప్రత్యేక పూజలు చేశారు.

మోతుగూడెంలో..

సీలేరు నది ఒడ్డున దీపాలు వెలిగిస్తున్న మహిళలు

హుకుంపేట రాళ్ల గెడ్డ వద్ద..

నీటి వృథాకు అడ్డుకట్ట

స్పందనకు వందనం

సత్యసాయి పథకం పైపులు ఎక్కడికక్కడ పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. ఇటీవల మారేడుమిల్లిలోని శివాలయం సమీపంలో పైపులు పగిలిపోయి తాగునీరు భారీగా వృథా అయింది. దీనిపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. శుక్రవారం పగిలిపోయిన పైపులైన్లు పొక్లెయిన్ సహాయంతో తొలగించి కొత్తవి అమర్చారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

వారంలో అమృత్ 2.0 పనులకు టెండర్లు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: అమృత్ 2.0లో భాగంగా రాష్ట్రంలో 75 తాగునీటి ప్రాజెక్టులకు రూ.8వేల కోట్లు ఖర్చుతో చేపట్టనున్న పనులకు వారంలో టెండర్లు పిలుస్తామని పురపాలక శాఖ ఇంజినీరింగ్ చీఫ్ ప్రభాకర్ తెలిపారు. నర్సీపట్నంలో రూ.185.59 కోట్ల ఖర్చుతో తలపెట్టిన సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం ప్రతిపాదిత పనులను పరిశీలించేందుకు శుక్రవారం నర్సీపట్నం విచ్చేశారు. కోటవురట్ల మండలం యండపల్లి వద్ద ఏలేరు కాలువ నుంచి నీటిని తీసుకునే ప్రదేశం, నర్సీపట్నంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదించిన పెద్దచెరువును పరిశీలించిన అనంతరం మాట్లాడారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధుల నుంచి 17 ప్రాజెక్టులకు రూ. 1500 కోట్లు ఖర్చు కాగల పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచామని వివరించారు. మురుగునీటి శుద్ధీకరణకు 25 ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు. ఇందుకు రూ. 2,575 కోట్లు వెచ్చిస్తామన్నారు. నర్సీపట్నం పెద్దచెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా అభివృద్ధి చేయడానికి జలవనరుల శాఖ నుంచి ఇప్పటికే అనుమతి పొందామని వెల్లడించారు. డిసెంబరు నుంచి పనులు మొదలవుతాయని తెలిపారు.

(c) eenadu

రైతు మోములో ఆనందం

24గంటల లోపే ధాన్యం నగదు జమ

చరవాణికి వచ్చిన సంక్షిప్త సందేశం

కొల్లిపర: కూటమి ప్రభుత్వం రైతుల పట్ల విశ్వసనీయత చాటుకుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో తొలిసారిగా దావులూరు గ్రామం నుంచి ఎగుమతి చేసిన ధాన్యానికి 24 గంటల్లోపే రైతు ఖాతాలో సొమ్ము జమపడింది. 'మాది తూములూరు గ్రామం. నాలుగు ఎకరాల్లో వరిసాగు చేశా. 91 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. దావులూరు కొనుగోలు కేంద్రంలో గురువారం సాయంత్రం 60 క్వింటాళ్ల ధాన్యం విక్రయించా. ఇందుకు గాను శుక్రవారం రూ.1,43,340లు నా బ్యాంకు ఖాతాలో జమైనట్లు చరవాణికి సంక్షిప్త సందేశం వచ్చింది. తేమ శాతం ఆధారంగా ఎటువంటి కోత విధించలేదు. దిగుమతుల్లోనూ ఇబ్బందులు ఎదురు కాలేదు' అని రైతు ముద్దెడి శివసాంబిరెడ్డి తెలిపారు.



భక్తుల కోలాహలం

మహిళల పూజలు

కృష్ణమ్మ ఒడిలో దీపాల ఝరి

కార్తిక మాసం ముగింపు సందర్భంగా శుక్రవారం భక్తులు సీతానగరం వద్ద కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి పూజలు చేశారు. అరటి డొప్పల్లో ఆవు నేతి దీపాలు వెలిగించి కృష్ణమ్మ ఒడిలో వదిలారు. వేలాది మందితో ఆ ప్రాంతం కిటకిటలాడింది. రేవు వద్ద విద్యుద్దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో చరవాణి లైట్ల సాయంతో పూజలు చేసుకున్నారు. **-న్యూస్‌టుడే, తాడేపల్లి**

హాయ్ అంటే చాలు..

అమ్మేయొచ్చు

వాట్సప్‌తో ధాన్యం రైతు చెంతకు సేవలు

న్యూస్‌టుడే - కలెక్టరేట్

రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన ధాన్యం అమ్ముకోవాలంటే రైతు పడే కష్టాలు వర్ణనాతీతం. ఇకపై ఆ ఇబ్బందులకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది. వాట్సప్ ద్వారా హాయ్ అంటే చాలు... వారే స్లాట్ బుక్ చేస్తారు. రైతు చేయాల్సిందల్లా కేంద్రానికి వెళ్లడమే. ... సూచించిన తేదీన కేంద్రానికి ధాన్యాన్ని తీసుకెళ్తే సరిపోతుంది. దీంతో రైతుకు సమయం ఆదా అవడం తోపాటు ఖర్చు తగ్గనుంది.

ఎలా అంటే... ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలను కున్న రైతులు వాట్సప్ నంబరుకు హాయ్ అని సందేశం పంపించాలి. ఆ తర్వాత రైతు వద్ద ఎన్ని బస్తాల ధాన్యం ఉంది? అది ఏ రకం? ఎప్పటిలోగా ఎన్ని రోజులు పడుతుంది? తదితర ప్రశ్నలకు జవాబిచ్చిన రూపంలో రైతులు బదులివ్వాలి. ఆ తర్వాత... సమీపంలోని కొనుగోలు కేంద్రంతోపాటు సేకరించే రైస్ మిల్లు ఊరు పేరుతో సహా స్లాట్ బుక్ అవుతుంది. తద్వారా రైతు ధాన్యాన్ని ఎక్కడికి... ఎప్పుడు తీసుకెళ్లాలో స్పష్టత వస్తుంది. అక్కడ కోసిన మద్దతు ధరకు అమ్ముకోవచ్చు.

ధాన్యం రైతు హాయ్ చెప్పాల్సిన వాట్సప్ నంబరు: **73373 59375**

జిల్లాలో ఏర్పాటు చేసిన కస్టర్లు: **47**

జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ నంబరు: **94913 92717**

ధాన్యం దిగుబడి అంచనా: **3.38 లక్షల టన్నులు**

ఇప్పటివరకు స్లాట్ బుక్ చేసుకున్న రైతులు: **8 మంది**

కొనుగోలు లక్ష్యం: **50 వేల ఎంటీలు**

బోగస్ రుణాలపై చర్యలు మొదలు

ఇద్దరు జీఎంలను సస్పెండ్ చేసిన డీసీసీబీ పాలకవర్గం

కలెక్టరేట్, న్యూస్‌టుడే

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నల్లపాడు శాఖ పరిధిలోని అక్రమాలపై చర్యలకు రంగం సిద్ధమైంది. 51 విచారణను పరిశీలించిన పాలనాధికారి సెక్షన్ 59 కింద అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించడంతో పాటు సర్‌ఛార్జి విచారణకు ఆదేశించారు. దీంతో శుక్రవారం బ్యాంకు పాలకవర్గం అత్యవసరంగా సమావేశమైంది. నల్లపాడు బ్రాంచి పరిధిలో జరిగిన అక్రమాల నేపథ్యంలో బ్రాంచి చీఫ్ మేనేజర్ అరుణను గతంలోనే సస్పెండ్ చేయగా.. తాజాగా బ్యాంకు జీఎంలు టి.కృష్ణవేణి, సీహెచ్ అజయ్‌కిశోర్‌కుమార్‌లను సస్పెండ్ చేస్తూ పాలకవర్గ సమావేశంలో తీర్మానించారు. వీరితో పాటుగా 796 మందిపై సివిల్, 186 మందిపై క్రిమినల్, 27 మందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు. ఆ 27 మందిలో బ్యాంకు సిబ్బంది 10 మంది, డీఆర్‌డీఏ ఉద్యోగులు ఆరుగురు, మెప్మా సిబ్బంది 11 మంది ఉన్నారు. నల్లపాడు బ్రాంచిలో 51 విచారణలో మొత్తం రూ.22.25 కోట్లు దుర్వినియోగమైనట్లు నివేదించారు. నివేదిక ఆధారంగా బ్యాంకు పాలకవర్గం చర్యలకు ఉపక్రమించింది.

దుర్వినియోగమైన నిధుల వివరాలిలా..

- మిర్చి నిల్వలపై ప్లెడ్జ్ రుణాలు: రూ.13.15 కోట్లు (బాధ్యులు 191 మంది)
- మెప్మా పరిధిలో బోగస్ ఎస్‌హెచ్‌జీలకు రుణాలు: రూ.6.05 కోట్లు (బాధ్యులు 212 మంది)
- డీఆర్‌డీఏ పరిధిలో బోగస్ ఎస్‌హెచ్‌జీలకు రుణాలు: రూ.1.41 కోట్లు (బాధ్యులు 60 మంది)
- బోగస్ ఎస్‌హెచ్‌జీ సభ్యులకు జగనన్న మహిళా ధీమా పథకం కింద రుణాలు: రూ.1.2 కోట్లు (బాధ్యులు 320 మంది)
- నిబంధనలకు విరుద్ధంగా ఎల్‌టీ మంజూరు చేసిన రుణాలు: రూ.37 లక్షలు (బాధ్యులు 13 మంది)

నవయువ రాకెట్టు.. గగనాన మెరిసేట్టు..

అంతరిక్ష ప్రయోగాలపై విద్యాలయాల్లో ఆసక్తి పెంపు

ఈనాడు, అమరావతి

అంతరిక్షం... అంతుపట్టని బ్రహ్మ పదార్థం.. ఎన్నో ఆసక్తుల సమ్మేళనం.. పిల్లలకైతే ఎంతో తెలుసుకోవాలన్న ఉత్సుకత. సరైన అవగాహన లేకపోవడం, మార్గనిర్దేశకత్వం చేసేవారు లేక ఈ రంగాన్ని ఎంచుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు అమరావతిలోని విద్యాలయాలు ముందడుగేస్తున్నాయి. విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై దృష్టి పెట్టాయి. ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు సహా ఇస్రో సహకారంతో విద్యార్థుల్లో అంతరిక్షంపై ఆసక్తి పెంచుతున్నాయి.

వారే స్ఫూర్తి

నాలుగేళ్ల క్రితం వర్జిన్ గెలాక్టిక్ యూనిటీ వ్యోమనౌక ద్వారా అంతరిక్షంలోకి వెళ్లిన భారత సంతతి మహిళగా చరిత్ర సృష్టించారు మన గుంటూరు బిడ్డ శిరీష బండ్ల. తెనాలికి చెందిన దివ్య సూక్ష్మ ఉపగ్రహాల తయారీలో ప్రతిభ చూపి భళా అనిపించారు. గుంటూరులో స్థిరపడిన కడపవాసి హర్షవర్ధన్ నాసాలో కొలువు సాధించి ప్రశంసలందుకున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకున్న విద్యార్థులను విద్యాలయాలు ప్రోత్సహిస్తున్నాయి. అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎగ్జిబిషన్స్‌తోపాటు విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తోంది. వాతావరణంలో వస్తున్న మార్పులు, అంతరిక్ష పరిశోధనలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ర్యాలీలు చేయిస్తోంది.

❖ కేఎల్ యులో 11 ఫెమ్టో శాటిలైట్స్‌ను సిద్ధం చేశారు. లాంచ్ చేయడానికి ఇస్రో, ప్రైవేటు అంతరిక్ష పరిశోధనా సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఎన్ఈసీ కళాశాల విద్యార్థులు గతంలో మినీ రాకెట్ ప్రయోగించారు.

సూక్ష్మ ఉపగ్రహాలతో రూపకర్తలు

ఉపగ్రహ ప్రయోగాల్లో...

కేఎల్ యూనివర్సిటీ రెండేళ్ల క్రితం కేఎల్ శాట్ ప్రయోగం చేపట్టగా.. ఈ ఏడాది ఒకే రోజు కేఎల్‌శాట్-2, క్యాన్‌శాట్, కేఎల్ జాక్.. ఉపగ్రహాలను నింగిలోకి ప్రయోగించింది. ఫెమ్టో శాటిలైట్స్ తయారీపై దృష్టి పెట్టింది. కిలో కంటే తక్కువ బరువున్న అతి చిన్న ఉపగ్రహాలే ఈ ఫెమ్టోస్. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్ని పొందే ఉద్దేశంతో వీటి తయారీపై ఆసక్తి చూపుతున్నారు.

ఇస్రో కార్యక్రమాలివే..

స్పేస్ ఆన్ వీల్స్ పేరుతో ప్రత్యేక వాహనాన్ని విద్యార్థుల వద్దకే తీసుకొస్తోంది ఇస్రో. ఏటా యువ విజ్ఞాన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను దత్తత తీసుకుని ప్రోత్సహిస్తోంది. ఆర్‌వీఆర్ జేసీ, విజ్ఞాన్, విట్ ఏపీ, ఎన్ఈసీ.. ఇలా అనేక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు.. విశ్వవిద్యాలయాల్లో ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.


ఆర్వీఆర్ జేసీలో అంతరిక్ష వారోత్సవాలు (పాతచిత్రం)

నీటి పన్నంటే... నిర్లక్ష్యమంట

వసూళ్లలో వెనుకంజ

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-నగరపాలక సంస్థ (గుంటూరు)

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నీటి పన్ను వసూళ్లు నిరాశాజనకంగా ఉన్నాయి. అధికారులు లక్ష్యాలు నిర్దేశించినా... అమల్లో సిబ్బంది చొరవ చూపకపోవడం.. ప్రణాళిక లోపం కారణంగా నూరుశాతం కాదుకదా... కనీస స్థాయిలోనూ బిల్లులు జమ కావడం లేదు. ప్రభుత్వ శాఖల నుంచి మొండి బకాయిలు పెరిగిపోతుండడంతో జీఎంసీపై ఆర్థిక భారం పడుతోంది. నగర పరిధిలో నిత్యం 150 మిలియన్ లీటర్ల అవసరం. ప్రస్తుతం 135 మిలియన్ లీటర్లు సరఫరా చేస్తున్నారు. నీటి శుద్ధి కోసం రూ.కోట్లలో వ్యయమవుతోంది.

తక్కెళ్లపాడులోని నీటి శుద్ధి కేంద్రం

ప్రభుత్వ కార్యాలయాలు సైతం... గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి రూ.1.26కోట్ల నీటి పన్ను చెల్లించాల్సి ఉంది. నాలుగు కార్యాలయాలు రూ.20 లక్షల చొప్పున, మూడు కార్యాలయాలు రూ.19 లక్షల చొప్పున బకాయి పడ్డాయి. 35 కార్యాలయాలు రూ.10 లక్షల చొప్పున చెల్లించాల్సి ఉంది.

జీజీహెచ్ బకాయి రూ.1.26 కోట్లు

ప్రత్యేక డ్రైవ్.. సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి ఒక్కో బృందానికి రెండు నుంచి మూడు డివిజన్ల బాధ్యతలు అప్పగించనున్నారు. డిసెంబరు 31నాటికి అన్ని పన్నుల వసూళ్లలో నూరుశాతం లక్ష్యాలు సాధించాలని అధికారులు నిర్ణయించారు.

దాదాపు 50 ప్రభుత్వ విభాగాల నుంచి రావాల్సిన బకాయి : **రూ. 7 కోట్లు**

గుంటూరు నగర పరిధిలో కుళాయి కనెక్షన్లు	ఈ ఆర్థిక సంవత్సరంలో వసూలు చేయాల్సిన నీటి పన్ను	ఇప్పటికి వచ్చింది కేవలం	వాణిజ్య కుళాయి కనెక్షన్లు	వసూలు కావాల్సిన పన్ను
1,12,407	రూ.29.25 కోట్లు	20 శాతం	4,308	రూ.49.37 కోట్లు

రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించండి

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం జరిగింది. రైతులు, రైతు కూలీలు, స్థానికులు హాజరై అర్జీలు అందజేశారు. ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని సీఆర్డీఏ అధికారులను కోరారు. సీఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ రైతుల సమస్యలను తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. జాప్యం చేయకుండా అర్జీలను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. అమరావతిలో భూమి వ్యవహారాలు 23, సామాజిక అభివృద్ధి 2, మొత్తం గ్రీవెన్స్‌కు 25 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ల్యాండ్, సర్వే, సామాజిక అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అందం... ఆహ్లాదం..

గుంటూరు నగరంలో వాహన కాలుష్యంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దుమ్ము, ధూళితోపాటు బొగ్గుపులుసు సహా కాలుష్యకారక వాయువులు ఆయువును తగ్గించేస్తున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు నగర సుందరీకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ సలహా మేరకు గాలిని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకమైన స్పైడర్ లిల్లీ మొక్కలను నాటుతున్నారు. ఇవి కార్బన్ డైఆక్సైడ్‌ను పీల్చుకుంటాయి. నగర పరిధిలోని డివైడర్లలో 45 వేలకుపైగా మొక్కలు నాటుతున్నామని ఉద్యానవన విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ శాంతి తెలిపారు. **- ఈనాడు గుంటూరు**

వెలుగుల ఖిల్లా.. విలవిల్లా!

"**కొం**డపల్లి ఖిల్లాపై గత తెదేపా జమానాలో రూ.6 కోట్లతో లేజర్‌షో, త్రీడీ ప్రొజక్షన్ మ్యాపింగ్ సమకూర్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన యంత్ర పరికరాలను వైకాపా ఏలుబడిలో గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రొజెక్టర్లు, యంత్రాలను రూ.6 లక్షలతో బాగుచేయించింది."

"**లే**జర్‌షో బాగానే సాగుతున్నా.. మొంథా తుఫాను దెబ్బకు మళ్లీ ఆగింది. మూడు ప్రొజెక్టర్లలో రెండు పని చేస్తుండగా, ఒకటి పాడైంది. పర్యాటకులకు అద్వితీయ అనుభూతినిచ్చే ప్రదర్శనను దరిచేర్చేలా.. త్వరగా మరమ్మతులు చేయించాలనే విజ్ఞప్తులు వస్తున్నాయి."

చక్కదిద్దితే పూర్వవైభవమే...!

ఈనాడు, అమరావతి: కొండపల్లి ఖిల్లాకు.. రూ.10.90 కోట్లతో గత తెదేపా ప్రభుత్వంలో అధునాతన సౌకర్యాలను కల్పించారు. కోటను పాలించిన రాజులే.. స్వయంగా వచ్చి.. తమ చరిత తెలిపేలా.. ఆగ్‌మెంటెడ్ రియాలిటీతో ఏర్పాట్లు చేశారు. కోట గోడలపై నిత్యం ప్రదర్శించే.. లేజర్ షో, త్రీడీ ప్రొజక్షన్ మ్యాపింగ్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని సమకూర్చారు. శిథిలమైన కోట గోడలు, గదులను.. పూర్వం ఏ పదార్థాలను వాడి కట్టారో వాటితోనే బాగుచేశారు. గానుగ సున్నం, బెల్లం, కరక్కాయ నీళ్లను కలిపి నానబెట్టగా వచ్చిన మెటీరియల్‌తో బాగుచేశారు. బెల్లం ఊట, కలబంద, గోగునారలతో కలిపిన మిశ్రమంతో.. అలనాటి రూపాన్ని తెచ్చారు.

సాంకేతిక నిపుణుల కొరత...

జర్మనీ.. అధునాతన, సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన ప్రదర్శన ఇది. దీనికి మరమ్మతులు చేసే నిపుణులు ఇక్కడ లేరు. వారిని దిల్లీ, హైదరాబాద్ నుంచి తేవాలి. అందుకే చిన్న మరమ్మతులొచ్చినా.. నెలలుగా ప్రదర్శన ఆగిపోతోంది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో నిపుణులను తెచ్చి మరమ్మతులు చేయిస్తామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

అధునాతన సౌకర్యాలు.. కోటను రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తామని 2019లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పురావస్తు, పర్యాటక శాఖ, కలెక్టర్ నేతృత్వంలో కొండపల్లి ఫోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ పెడతామన్నారు. ఇప్పటికే లేజర్‌షోను 500 మంది కూర్చుని తిలకించేలా తీర్చిదిద్దారు. రాజుల జ్ఞాపకాలు, నాటి గుర్తులు, పెయింటింగ్స్‌ను.. గ్యాలరీల్లో భద్రపరిచారు. దర్బార్‌హాల్ గ్యాలరీని సెంట్రల్ ఏసీ, వైఫైతో అనుసంధానించారు. ఖిల్లాకు ప్రత్యేక యాప్ తయారుచేసి.. గూగుల్ ప్లేస్టోర్‌లో పెట్టారు. యాప్ డౌన్‌లోడ్ చేసి పెయింటింగ్స్ స్కాన్ చేస్తే.. నాటి రాజులే చరితను చెప్పే ఏర్పాట్లు చేశారు.

---

11 గ్రాముల హెరాయిన్ పట్టివేత.. ఇద్దరి అరెస్ట్

గుంటూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బెంగళూరులో కొనుగోలు చేసి గుంటూరు పరిసరాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని సౌత్ డివిజన్ డీఎస్పీ భానోదయ తెలిపారు. నల్లపాడు పోలీసు స్టేషన్‌లో శుక్రవారం విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈగల్ టీం ఇచ్చిన సమాచారంతో నిఘా వేసిన నల్లపాడు పోలీసులు.. బత్తుల శ్రీనివాస్, విశాల్‌లు బెంగళూరుకు చెందిన సంజయ్ నుంచి హెరాయిన్ కొనుగోలు చేసి గుంటూరుకు చెందిన ఖాజా అనే వ్యక్తికి సరఫరా చేస్తున్నారని గుర్తించారు. శుక్రవారం ఖాజాకు డ్రగ్స్ ఇచ్చేందుకు వెళుతుండగా విశాల్, శ్రీనివాస్‌లను అరెస్టు చేసి 11 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. ఖాజా, విజయ్ సాగర్‌లను త్వరలో పట్టుకుంటామని డీఎస్పీ చెప్పారు. సీఐ వంశీధర్, సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

BAPATLA COLLEGE OF PHARMACY
Affiliated to JNTU, Kakinada, Sponsored by Bapatla Education Society,
Bapatla-522101, A.P., Ph : 08643-224144, 9948671811, Email : bcp.principal@gmail.com

NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR B.PHARMACY & PHARM D CATEGORY- B & SPOT ADMISSION SEATS

Applications are invited for 'B' CATEGORY & SPOT Admission seats from the eligible candidates as per APSCHE norms for admission into 1st Year B.PHARMACY & PHARM D Courses. The interested candidates can appear in person with all original certificates for CAT-B and SPOT admissions on 24-11-2025 at 11 am in the college office.

Place: BAPATLA
Date: 22-11-2025
Sd/- MANAM NAGESWARA RAO, SECRETARY
Sd/- MUPPALANENI SRINIVASA RAO, PRESIDENT

ఫోన్ హ్యాక్ చేసి.. రూ.6 లక్షలు దోచేసి..

వాట్సప్ సందేశాలతో దుండగుల ఎత్తుగడ

'నా యూపీఐ పనిచేయడం లేదు.. చాలా అత్యవసరం రూ.65 వేలు పంపించరూ..' అని ఎవరైనా దగ్గర బంధువో, ప్రాణ స్నేహితుడో వాట్సప్ సందేశం పంపిస్తే వెంటనే స్పందిస్తాం. ఏం అవసరమో ఏంటోనని ఒక్క క్షణం ఆలోచించకుండా నగదు పంపించేస్తాం. దీన్నే ఆసరాగా చేసుకున్న దుండగులు సుమారు రూ.6 లక్షలు దోచేశారు. మంగళగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మంగళగిరి పట్టణంలో ఓ వైద్యుని భార్య సమీపంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్నారు. ఆమె చరవాణిని గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేసి ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం ఆమె స్నేహితులు, బంధువులకు తనకు రూ.65 వేలు నగదు పంపమని వాట్సప్ ద్వారా సంక్షిప్త సందేశాలు పంపారు. అందులో తన ఫోన్ యూపీఐ పనిచేయడంలేదని అర్జెంటుగా తాను తెలిపిన నంబర్లకు నగదు పంపాలని ఉంది. దీంతో కొంత మంది స్పందించి డబ్బు పంపించారు. వారిలో పలువురు వైద్యురాలికి ఫోన్ చేసి నగదు పంపించామని చెప్పడంతో అసలు విషయం తెలిసింది. ఈలోగానే సుమారు రూ.6 లక్షలు దుండగులు దండుకున్నారు. వైద్యురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. ఎవరెవరు ఎంతెంత నగదు పంపారో, అందుకు సంబంధించిన పత్రాలను అందించాలని బాధితులకు సూచించినట్లు పోలీసులు తెలిపారు. **- న్యూస్‌టుడే, మంగళగిరి**

---

124 ఫైళ్లు.. రూ.30 కోట్లు

యుద్ధప్రాతిపదికన నిధి పోర్టల్‌లో బిల్లుల అప్‌లోడ్

ఈనాడు కథనానికి స్పందన

ఈనాడు - అమరావతి

గుంటూరు నగరపాలక సంస్థలో బిల్లుల వ్యవహారాలపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. శుక్రవారం 'ఈనాడు'లో 'కమీషన్ కొట్టు.. బిల్లు పట్టు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన వారు యుద్ధప్రాతిపదికన బిల్లులు అప్‌లోడ్ చేయిస్తున్నారు. శుక్రవారం రాత్రికి 124 ఫైళ్లకు సంబంధించి రూ.30 కోట్ల విలువైన బిల్లులను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసినట్టు జీఎంసీ వర్గాలు తెలిపాయి.

జీఎంసీ పరిధిలో గుత్తేదారులను బిల్లుల కష్టాలు వెంటాడిన సంగతి తెలిసిందే. అన్నీ పక్కాగా ఉన్నా.. నిధి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలతో కొన్ని.. బోగస్, అసంపూర్తి పనులకు ప్రతిపాదించిన కారణంగా మరికొన్ని.. ఇలా అనేక బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈ అంశంపై గత నెల రోజులుగా జీఎంసీలో తీవ్ర చర్చ నడుస్తోంది. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామంటూ కొంతమంది గుత్తేదారులు బాహాటంగానే ప్రస్తావించడం, నిరసన తెలపడం వంటివి చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రతీ గుత్తేదారుకు కనీసం ఒక్క బిల్లైనా.. వారు చేసిన పనుల్లోని అత్యధిక మొత్తాన్ని కచ్చితంగా మంజూరు చేసేలా కృషి చేస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొంతమంది దళారులు రంగంలోకి దిగారు. అధికారులతో మాట్లాడి బిల్లులు ఇప్పిస్తామంటూ మధ్యపెట్టే ప్రయత్నం చేస్తుండడం సమస్యగా మారింది. ఈ వ్యవహారాన్ని శుక్రవారం 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది.

బిల్లుల అప్‌లోడింగ్ కోసం కీలక విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మరీ కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటివరకు రూ.70 కోట్లకు పైగా బిల్లులు బకాయి ఉండగా.. ఈ లెక్కన సగం ప్రక్రియ పూర్తయింది. మిగిలిన వాటినీ నిబంధనల మేరకు ఉన్నాయా.. లేదా.. పరిశీలించి త్వరితగతిన అప్‌లోడ్ చేసేలా కమిషనర్, మేయర్ చొరవ చూపుతున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

ప్రత్తిపాడు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం రద్దు

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు ఎంపీపీ పదవికి వైకాపాలో వర్గ పోరు రచ్చకెక్కింది. ఒప్పందం అమలు చేయకపోవడంతో తమకు అన్యాయం జరుగుతోందంటూ తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు తిరుగుబావుటా ఎగరవేశారు. ఎంపీపీ అన్నమ్మపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో ఆర్డీవో శ్రీనివాసరావు తీర్మానం ప్రవేశ పెట్టేందుకు ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఆ తొమ్మిది మంది రాలేదు. దీంతో తీర్మానాన్ని రద్దు చేస్తున్నట్లు ఆర్డీవో ప్రకటించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

ఇదీ నేపథ్యం.. మండల పరిషత్తులో 11 మంది వైకాపా, ఇద్దరు తెదేపా, ఒకరు జనసేన పార్టీకి చెందిన వారు. గత ఒప్పందం ప్రకారం దాసరి అన్నమ్మను ఎంపీపీగా ఎన్నుకున్నారు. రెండున్నరేళ్ల తరువాత మరొకరికి ఆ పదవి ఇవ్వాలన్నది ఒప్పందం. గడువు ముగిసినా అన్నమ్మ రాజీనామా చేయకపోవడంతో 9 మంది వైకాపా సభ్యులు ఆ పార్టీ జిల్లా, రాష్ట్ర స్థాయిల నేతల వద్ద పంచాయితీ పెట్టారు. పార్టీకి, పదవులకు రాజీనామా వరకు చేరింది.

పుంజుల ద్వారం.. యజమాని అభిమానం!

సహజంగా ప్రధాన ద్వారానికి ఇరువైపులా ఆ కుటుంబ యజమానికి ఇష్టమైన దేవుళ్ల బొమ్మలు లేదా విగ్రహాలు ఏర్పాటు చేయడం సంప్రదాయంగా వస్తోంది. పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన రైతు తాడిశెట్టి ప్రసాద్‌కు డేగ, నెమిలి తదితర కోడి పుంజులంటే చాలా ఇష్టం. దీంతో గృహం ఎదురుగా ఉన్న ప్రధాన ద్వారానికి ఇరువైపులా ఆయా పుంజుల విగ్రహాలను ఏర్పాటు చేయించి, వాటిపై తనకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. అటువైపు వెళ్లిన వారు వాటిని ఆసక్తిగా చూస్తున్నారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**



పీజీ పరీక్షలో ఒకే ప్రశ్న మూడుసార్లు

అప్రమత్తమై మరో ప్రశ్నపత్రం ఇచ్చిన అధికారులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలో ప్రశ్నపత్రం సెట్టర్ చేసిన తప్పిదంతో విద్యార్థులు కాసేపు గందరగోళానికి గురయ్యారు. ఎంకామ్ మూడో సెమిస్టర్ కామర్స్‌లో ఇన్‌కంటాక్స్ లాస్ అండ్ ప్రాక్టీస్ ప్రశ్నపత్రంలో సెక్షన్ బీలో 2బీ, 3ఏ, 4ఏలో 'ఎక్స్‌ప్లెయిన్ హౌ అగ్రికల్చరల్ ఇన్‌కం ఈజ్ సపరేటెడ్ ఫ్రం అదర్ ఇన్‌కం ఫర్ కంప్యూటేషన్ పర్పస్' అనే ప్రశ్న మూడుసార్లు వచ్చింది. ఈ విషయాన్ని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే రెండో సెట్ పేపర్ ఇచ్చారు. పేపర్ సెట్టర్ చేసిన తప్పుగా అధికారులు గుర్తించారు. రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, పీజీ పరీక్షల సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దారు. విద్యార్థులకు అదనంగా సుమారు పది నిమిషాల సమయమిచ్చినట్లు పీజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు తెలిపారు. ఈ వ్యవహారంపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు ఫిజిక్స్ ప్రశ్నపత్రంలో ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులు అనేది సక్రమంగా పడలేదని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్., తెనాలి
GDCC BANK
కేంద్ర కార్యాలయము : తెనాలి
పరిపాలనా కార్యాలయము : గుంటూరు.

మహాజన సభ సమావేశపు నోటీసు

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లి., తెనాలి నెం. 530 యొక్క మహాజన సభ సమావేశము

తేది : 15-12-2025 సోమవారం
సమయము : మధ్యాహ్నం 12 గం॥లకు
స్థలము : బ్యాంకు పరిపాలనా కార్యాలయము, యన్.టి.ఆర్. సహకార భవన్, 2/13 బ్రాడీపేట, గుంటూరు.

నందు జరుగును కావున బ్యాంకు మహాజన సభ సభ్యులందరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది. ఎజెండా అంశములు సభ్యులకు విడిగా పంపించబడును. మహాజన సభ అనంతరం లంచ్ ఏర్పాటు చేయడమైనది.

ప్రదేశం : గుంటూరు
తేది : 21-11-2025
అన్ని సభ్య సంఘములకు
సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

WALK-IN-INTERVIEW
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT CUM RECOVERIES, ACT ASST., COMPUTER OPERATOR, BID PAYABLE ASST. & OFFICE BOY FOR OUR PROPOSED NEW BRANCH AT JAGGAIAHPET

BUSINESS DEVELOPMENT CUM RECOVERIES ASSISTANTS & BID PAYABLE ASST:
Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience in relevant fields. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/ financial institutions will be given preference.

Act Asst. & Computer Operator:
The Candidate should be graduate and below 30 years of age with either B.Com. (General) or (Computers) and should have thorough knowledge of accounts, computers and good communication skills.

OFFICE BOY -1 POSITION:
SSC Passed male candidate with pleasing personality below 30 years of age.

Note: The selected candidates will have to undergo training at our Vijayawada branch for about 1 to 2 months in all areas of operations of chit fund transactions and thereafter will be posted at our proposed new branch at Jaggaiahpet.

Please attend **WALK-IN-INTERVIEW ON 23rd November, 2025 (SUNDAY) AT OUR VIJAYAWADA BRANCH from 10.30 A.M. to 2.00 P.M.** alongwith latest Resume, xerox copies of certificates/ testimonials, recent colour passport size photographs and copy of Pan Card, Aadhaar card & Bank passbook first page at the following address:

The Senior Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED.
1st Floor, Ammanna Estates, Museum Road, Governorpet, VIJAYAWADA - 520002, A.P
Phone No. 0866-2433270 / 2432870 / 2435280.

(c) eenadu

విజ్ఞాన్స్ వర్సిటీని సందర్శించిన అమెరికా బృంద సభ్యులు

అమెరికా బృంద సభ్యులతో విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య

పొన్నూరు, న్యూస్‌టుడే: అమెరికాలోని యూఎస్‌ఏ-ఓహియోలోని బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందం సభ్యులు రోడ్నే కె.రోజర్స్, సాండ్రా బి.ఎర్లే, రవిక్రోవి.. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీని శుక్రవారం సందర్శించారు. విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్యను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఉపకులపతి పి.నాగభూషణ్ మాట్లాడుతూ.. రెండు యూనివర్సిటీల అధ్యాపకులు బోధనలో ఒకరికొకరు సహకరించుకుంటారన్నారు. అంతేకాకుండా గ్లోబల్ టీచింగ్ ఎక్స్‌పోజర్, బోధనలో నాణ్యత, నూతన సిలబస్ రూపకల్పనకు సహకారం ఉంటుందని వెల్లడించారు. సంయుక్త ఇన్నోవేషన్ కేంద్రాలు, ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లు, ఐవోటీ సెన్సర్లు, స్మార్ట్ ఇరిగేషన్ వంటి టెక్నాలజీల అభివృద్ధిపై రెండు వర్సిటీలు కలిసిపనిచేస్తాయని ప్రకటించారు. కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించండి

అంగన్‌వాడీ కేంద్రంలో బాలుడితో మాట్లాడుతున్న మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

తాడేపల్లి, న్యూస్‌టుడే: పెనుమాక 3, 7 నంబర్లు కలిగిన అంగన్‌వాడీ కేంద్రాలను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బాలబాలికలతో పాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీపై ఆరా తీశారు. అనంతరం శైలజ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, పూర్వ ప్రాథమిక పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు చిన్నారుల బరువు, ఎత్తును పరిశీలించాలన్నారు. తక్కువ బరువున్న పిల్లలను గుర్తించి ఎన్నార్సీ కేంద్రాల్లో 15 రోజులపాటు ఉంచి పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు 'హెచ్‌బీ టెస్ట్' చేయించి రక్తహీనతను పరీక్షించాలని ఆదేశించారు. కాసేపు చిన్నారులతో సరదాగా ముచ్చటించారు. వారు చదువుకున్న కథల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్ సహాయకురాలు రావూరి సియాజ్, మంగళగిరి సీడీపీవో సరిత, ఏసీడీపీవో సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

జనవరి 4న షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్

మాట్లాడుతున్న దిలీప్ రాజా

గుంటూరు, సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా తెనాలిలో వచ్చే జనవరి 4న ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు, చలనచిత్ర దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. గుంటూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా-ఏపీ' నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఉంటున్నవారికే అర్హత ఉందన్నారు. ప్రవేశ రుసుము లేదని, 15 నిమిషాల నిడివి మించకుండా, ఏమాత్రం, అసభ్యత, రాజకీయ పార్టీలను విమర్శించకుండా షార్ట్ ఫిల్మ్‌లు రూపొందించాలన్నారు. విజేతలకు సూపర్‌స్టార్ కృష్ణ స్మారక ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, మహానటి సావిత్రి స్మారక ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, కొంగర జగ్గయ్య స్మారక తృతీయ బహుమతిగా రూ.20 వేల నగదు, షీల్డు, ప్రశంసాపత్రం అందించనున్నట్లు పేర్కొన్నారు. గుమ్మడి, జమునల పేరుతో ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. వ్యక్తిగత బహుమతులు గోవిందరాజుల సుబ్బారావు, కాంచనమాల, సూర్యకాంతం, ఏవీఎస్, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, కన్నెగంటి నాసరయ్య, ఆకుల వెంకయ్య, వక్కపాటి, బొల్లిముంత శివరామకృష్ణ, మోదుకూరి జాన్సన్ పేరిట అందిస్తామన్నారు. ఎంట్రీలను డిసెంబరు 20 లోగా మా-ఏపీ కార్యాలయం, అంబాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి 522 202, గుంటూరు జిల్లా చిరునామాకు పంపాలన్నారు. పూర్తి చేసిన ఎంట్రీ ఫారంతో ఆధార్ కార్డు నకలు జతపర్చి, షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పంపాలన్నారు. సమావేశంలో పోలీస్ కో-కన్వీనర్, సినీదర్శకుడు అచ్చిన శ్రీనివాస్ యాదవ్, నటుడు మిలటరీ ప్రసాద్, మేకప్ ఉమెన్ శోభ, మాటూరి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

విద్యార్థులతో సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ తదితరులు

గుంటూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రముఖ అంతర్జాతీయ సంస్థ జియోనెక్స్ట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల ఎంబీఏ విద్యార్థులు 13 మంది ఉద్యోగాలు సాధించారని ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాదు, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

వసతిగృహాల శుభ్రతకు పెద్దపీట

పెదనందిపాడు ఎస్సీ వసతిగృహంలో ట్యాంకును శుభ్రం చేస్తున్న ఉద్యోగి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వసతిగృహాలు.. ఈ పేరు చెబితే చాలు.. ప్రధానంగా శుభ్రత లేకపోవడం, కనీస మౌలిక సదుపాయాలు కొరవడడం, మరుగుదొడ్లు, మంచినీటి వసతి వంటి సమస్యలు వినిపిస్తుంటాయి. అయితే జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో శుభ్రతకు పెద్దపీట వేస్తూ.. కార్యక్రమాలు నిర్వహణకు కార్యాచరణ చేపట్టారు. ఈనేపథ్యంలో ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నారు. హాస్టళ్లలో గదులను సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు. తాగునీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ చల్లించి శుభ్రపరుస్తున్నారు. విద్యుత్తు మోటార్లను బాగు చేయించారు. నగరంతో పాటు పెదనందిపాడు, మంగళగిరి, తెనాలి తదితర ప్రాంతాల్లోని వసతి గృహాల్లో సంక్షేమాధికారులు.. సిబ్బందితో పనులు చేయిస్తూ పర్యవేక్షిస్తున్నారు. హాస్టళ్లలో చేసిన పనులను జిల్లా కార్యాలయానికి వాట్సప్‌లో పంపిన తర్వాత జిల్లా ఉప సంచాలకుడు యు.చెన్నయ్య, కార్యాలయ పర్యవేక్షకులు మధుసూదనరావు, పవన్‌కుమార్‌లు పరిశీలించి రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. ప్రతి శుక్రవారం వసతి గృహాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేయడంతో గదులు, పరిసరాలు బాగుంటున్నాయి. విద్యార్థులు పరిశుభ్ర వాతావరణంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడమే డ్రైడే లక్ష్యమని ఉప సంచాలకుడు చెన్నయ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ఏమేం చేస్తున్నారంటే..

★ గతంలో నీటి ట్యాంకులను నెలలుగా శుభ్రం చేయకుండా వదిలేసేవారు. దీంతో విద్యార్థులు చర్మ వ్యాధులు, ఇతర రోగాలా బారిన పడేవారు. ప్రస్తుతం ప్రతి శుక్రవారం నీటి ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ చల్లిస్తున్నారు. పెదనందిపాడులో ట్యాంకులు శుభ్రపర్చారు.

★ విద్యార్థులు నిద్రపోయే గదులను సైతం ఊడ్చి దుమ్ము, ధూళి లేకుండా చూస్తున్నారు. ★ గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని బాలుర వసతిగృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి ఆహ్లాదంగా తీర్చిదిద్దారు. ఇక్కడ విద్యుత్తు మోటార్లు మరమ్మతులకు గురైన వాటిని బాగు చేయించారు. గదులను శుభ్రం చేయించారు.

★ మంగళగిరి, దుగ్గిరాల వసతిగృహాలను సైతం మెరుగుపర్చారు.

సెలూన్లకు ఉచిత విద్యుత్తు పథకంతో ఎంతో మేలు

సెలూన్ నిర్వాహకులతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణంలోని పలు సెలూన్లను మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం సందర్శించారు. వాటి నిర్వాహకులతో మాట్లాడి.. యోగ క్షేమాలు తెలుసుకున్నారు. దుకాణాల నిర్వహణ తీరు, ఆదాయం-ఖర్చు తదితర వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా కూటమి ప్రభుత్వం నాయీబ్రాహ్మణ నిర్వహణలోని సెలూన్లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న విషయాన్ని వారికి తెలియజేశారు. ఈ పథకం తమకు ఎంతో మేలు చేస్తుందని సెలూన్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. తెనాలి డివిజన్ విద్యుత్తు విభాగం ఈఈ సత్యనారాయణ, డీఈ అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో 211 సెలూన్లకు ఉచిత విద్యుత్తు పథకం పరిధిలో ఉన్నాయని, డిసెంబరు నుంచి పథకం అమల్లోకి వస్తుందని చెప్పారు. రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కురగంటి రమణారావు పాల్గొన్నారు.

'అమరావతికి భూములిచ్చిన రైతులెవ్వరికీ అన్యాయం జరగనివ్వం'

వెంకటపాలెంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

తుళ్లూరు, న్యూస్‌టుడే: 'అమరావతికి భూములు ఇచ్చిన రైతులెవరికీ అన్యాయం జరగనివ్వం. రాజధాని రైతులకు సమస్యలన్నీ పరిష్కరిస్తాం. సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాం.' అని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన వెంకటపాలెం, ఉద్దండరాయునిపాలెం గ్రామాల్లో 'సెటిప్ ప్రాజెక్ట్' కింద చేపట్టిన ఈ-హెల్త్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమరావతిలో చేపట్టిన 15 అంగన్‌వాడీ కేంద్రాలు, 14 ఈ-హెల్త్ సెంటర్‌లు, 14 స్మార్ట్ స్కూల్స్, ఒక మల్టీపర్పస్ శ్మశానవాటిక నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. లంక భూములకు సంబంధించిన ఎన్‌జీటీలో ఉన్న కేసులు కొలిక్కి వచ్చిన తర్వాత పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామకంతాలు, జరీబు భూముల సమస్యలపై కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా రైతులు కోరుకున్న చోట రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చే అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు.

వేగంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్లు..

రాజధాని రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఇప్పటి వరకు 29,421 మంది రైతులకు సంబంధించి 61,433 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేశామన్నారు. రోజుకు 30 నుంచి 40 ప్లాట్లు రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నామన్నారు. మొత్తం 30,635 మంది రైతుల్లో 29,644 మందికి ప్లాట్లు కేటాయింపు పూర్తయిందన్నారు. ఇంకా కేవలం 991 మందికి మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని, కోర్టు కేసులు, కుటుంబ తగాదాల కారణంగా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. మూడేళ్లలో అమరావతిని పూర్తి చేసి తీరుతామని మరోసారి ఆయన స్పష్టం చేశారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి కాపు/ నాయుడు/ తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (22 & 23 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఆయేషామీరా హత్య కేసు విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: సంచలనం సృష్టించిన ఆయేషామీరా హత్య కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. విజయవాడలోని సీబీఐ కేసుల విచారణ ప్రత్యేక కోర్టులో శుక్రవారం విచారణకు వచ్చింది. కోర్టు ఆదేశం మేరకు పునర్విచారణ నివేదికను సీబీఐ అధికారులు సమర్పించినట్లు ఆయేషామీరా తరఫు న్యాయవాది గోపినాథ్ చెప్పారు. కేసు హైకోర్టు పరిధిలో ఉన్నందున, అక్కడి నుంచి ఆదేశాలు రావాల్సి ఉందని, అందుకు విచారణ వాయిదా వేయాలని కోరారు. దీంతో సీబీఐ కోర్టు న్యాయాధికారి అన్నపూర్ణ.. తదుపరి విచారణను వచ్చే నెల 19కి వాయిదా వేశారు.

జిల్లా కోర్టు ఎదుట న్యాయదేవత విగ్రహం ఆవిష్కరణ

న్యాయదేవత విగ్రహం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ చక్రవర్తి, అధికారులు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా న్యాయస్థానం ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహాన్ని శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణచక్రవర్తి జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇతర న్యాయమూర్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా నగర సుందరీకరణ, పచ్చదనం వృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సీజన్లో 5 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. రహదారుల సుందరీకరణలో భాగంగా న్యాయదేవత విగ్రహాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి సీహెచ్‌వీఎస్ సత్యవతి, 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి సీహెచ్‌ఎవీ శ్రీనివాసరావు, 4వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఆర్.శరత్‌బాబు, పోక్సో కోర్టు జడ్జి పర్వీన్ సుల్తానాబేగం, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.శివసూర్యనారాయణ, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సెలవులో ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎస్పీ వకుల్ జిందాల్ వారంరోజుల పాటు వ్యక్తిగత సెలవు పెట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వస్థలం పంజాబ్‌కు వెళ్లినట్లు సమాచారం. ఈ నెల 27న తిరిగి విధుల్లో చేరతారు. అప్పటి వరకు పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావుకు గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీగా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు.

మత్స్య సంపద పెంపునకు ప్రభుత్వం చర్యలు

కృష్ణానదిలో చేప పిల్లలను విడుదల చేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, సబ్ కలెక్టర్ సంజనాసింహ

తాడేపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలోని 202 గ్రామాల్లోని మంచినీటి చెరువుల్లో మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తాడేపల్లి పరిధిలోని సీతానగరం వద్ద ప్రకాశం బ్యారేజీ ఎగువ భాగాన కృష్ణానదిలో శుక్రవారం సాయంత్రం 23.50 లక్షల చేప పిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యాన ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందన్నారు. దానికి తగినట్లుగా నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని సూచించారు. ఏపీ ఎస్ఏడీఏలో మత్స్యకారులందరూ నమోదు కావాలని కోరారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా వారికి మార్కెటింగ్ సౌకర్యం కోసం ఫిష్ వెండింగ్ యూనిట్లను అందిస్తామన్నారు. అనంతరం జిల్లాలోని ఆరు మత్స్యకార సహకార సంఘాలకు పూర్తి రాయితీతో మంజూరైన రూ.10,11,978 విలువైన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. సబ్‌కలెక్టర్ సంజనాసిన్హా, తెదేపా పట్టణ, మండలాల అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, దాసరి కృష్ణ, తహసీల్దార్ సీతారామయ్య, జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు భూశంకర్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు వెన్‌లాక్ మార్కెట్‌లోని చేపలు విక్రయించే దుకాణదారులు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మార్కెట్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

పంటల రక్షణకు జాగ్రత్తలు తీసుకోండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27, 28 తేదీల్లో వర్షాలు పడతాయని, రైతులు పంటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల మేరకు పంటలు సురక్షితంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు సహకరించాలని, తగు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

స్వరసమస్యలకు ఉచిత వైద్య శిబిరం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి శతవర్ష జన్మదినోత్సవ సందర్భముగ బ్రాడిపేట్ 4వ లైన్ 2వ అడ్డరోడ్‌లో శ్రీ సత్యసాయి ENT & మెలోడీ వాయిస్ క్లినిక్ 23-11-2025 (ఆదివారం) ఉ II గం నుండి మ I గం వరకు స్వర సమస్యలున్న వారికి ప్రముఖ వాయిస్ సర్జన్ డా॥ ఫణీంద్రకుమార్ గారు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి సలహాలు ఇస్తారు ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుచున్నాము.

వివరములకు 0863 - 2232885 98851 77125 కు ఫోన్ చేయవచ్చు www.melodyvoicecareclinic.org

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9154085588, 9154935588.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

5Floors, 5Flats, 5Family's W/F 3bhk (2387Sft) ఫ్లాట్స్ అమ్మబడును. మల్లారెడ్డి నగర్, ఇస్కాన్ ఆలయం దగ్గర Gnt. 97011 62258.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥-40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

TO LET

గుంటూరు సిద్ధార్థ నగర్ 2 లైన్ నందు ఉత్తరం ఫేసింగ్ డూప్లెక్స్ 4BHK ఫుల్లీ ఫర్నీచర్, 3 కార్ పార్కింగ్ ఇల్లు అద్దెకు కలదు. అద్దె రూ. 60,000/-. ✆ 9849719999.

JOBS

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆9398621767.

Jayalakshmi Nexa Hiring for Autonagar, Guntur. Good Opertunity for Freshers/ Experienced Whatsapp: 91007 87054.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

Wanted Female Receptionist Q: Graduation, Age 21-25, Good Communication Skills, Pleasant Personality & Customer-friendly attitude, Data Entry Skills. ✆ 96189 64744.

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 7019326579, 9392182210.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

జై గణేష్ గ్రూప్ గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (ఆడ/మగ) 34 మెంబర్స్ కావలెను. జీతం: 15000+ PF+ESI. ✆ 96525 42277.

గుంటూరులో మిర్చి వ్యాపారం కోసం గుమస్తా కావాలి. Contact: 9032431999.

గుంటూరులో ఎలక్ట్రిక్ స్కూటర్స్ ట్రాన్స్‌పోర్ట్ చేయుటకు అశోక్ లేలాండ్ దోస్తు డ్రైవరు కావలెను. ✆: 99496 46703.

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరులో 1-3 సం॥ అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ (ఫీమేల్) కావలెను. జీ: 10,000/-. 93908 96165.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర: ఫోన్: 8978480429.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

ప్రముఖ అకౌంటింగ్ సంస్థ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ & అకౌంటెంట్స్ (కామర్స్ గ్రాడ్యుయేట్స్), HR అసిస్టెంట్స్, టెలీకాలర్స్ మరియు మార్కెటింగ్/ సేల్స్ స్టాఫ్ కావలెను. Loc: Gnt, Tenali. ✆ 93929 01048, hrbookxpert@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మిర్చి యార్డు సమాచారం

(నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు	38,257
అమ్మకాలు	42,133
నిల్వలు	6,334

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-18,500
నంబర్ 5	11,500-16,000
341	10,000-17,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-16,000
బాడిగ	11,000-18,300
దేవనూరు డీలక్స్	11,000-17,500
ఆర్మూర్	11,500-14,300

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-18,000
నంబర్ 5	12,000-16,400
341	11,500-18,000
4884	11,000-14,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-16,000
బాడిగ	10,000-18,500
దేవనూరు డీలక్స్	10,500-17,700
తాలు	5,300-9,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

పది విద్యార్థులకు 6 నుంచి ప్రత్యేక తరగతులు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన నేపథ్యంలో.. ఫలితాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు జిల్లా అధికారులు సన్నద్ధమవుతున్నారు. జిల్లాలో మొత్తం 150 కేంద్రాల్లో 27,300 మంది పరీక్షలు రాయనున్నారు. విద్యాశాఖ వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తోంది. డిసెంబరు 6 నుంచి ప్రత్యేక తరగతులను నిర్వహించనుంది. సమ్మేటివ్, అసెస్మెంట్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడ్‌లుగా విభజించారు. వెనుకబడినవారిని సబ్జెక్టు ఉపాధ్యాయులు దత్తత తీసుకుని ఆయా అంశాల్లో మంచి మార్కులు సాధించేలా సాధన చేయించనున్నారు. వీరికి అల్పాహారంతోపాటు స్టడీ మెటీరియల్ అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష ఫీజును ఈ నెల 30 లోగా అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చని అధికారులు తెలిపారు.

పాఠశాల సముదాయ సమావేశాల్లో మార్పు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాల సముదాయాల్లో శనివారం ఉపాధ్యాయుల సమావేశాలు జరుగనున్నాయి. ఈసారి ఉన్నత పాఠశాలలో బోధించే స్కూల్ అసిస్టెంట్లు క్లస్టర్ వారీగా కాకుండా మండల కేంద్రంలో ఒక చోట సమావేశానికి హాజరుకానున్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఎప్పటి మాదిరిగానే వారి క్లస్టర్ కేంద్రంలో సమావేశానికి వస్తారని ఎంఈవో కాజ శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి నెలా మూడు లేదా నాల్గవ శనివారాల్లో ఈ సమావేశాలు జరుగుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక సమావేశాల్ని మధ్యాహ్నం ఒక పూట మాత్రమే నిర్వహిస్తున్నారు. క్లస్టర్ పరిధిలో టీచర్లు సబ్జెక్టుల వారీగా వేర్వేరు గదుల్లో కూర్చున్నప్పుడు ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే ఉంటున్నారు. దీనివల్ల వారి మధ్య ఎక్కువ చర్చ జరగడం లేదు. దీంతో ఈ నెల నుంచి మార్పు చేశారు.

పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో బాధిత జనాలు అందజేస్తున్న అర్జీల పరిష్కారానికి కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ప్రత్యేక అధికారులను నియమించారు. రెవెన్యూ శాఖకు చెందిన డిప్యూటీ కలెక్టర్లను అసెంబ్లీ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులుగా నియమించడంతో వారు ప్రభుత్వ శాఖల మండలాల అధికారులను సమన్వయం చేసుకుని నిర్దేశిత కాలంలో పరిష్కరించేలా చూడనున్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు, నోడల్ అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో పీజీఆర్ఎస్ అర్జీలను పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు మార్గదర్శకం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నోడల్ అధికారులు మండలం, గ్రామ, వార్డు సచివాలయాలను వారంలో ఓసారి సందర్శించి సమీక్షించి పీజీఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదులను పరిష్కరించాల్సి ఉంటుంది. మండలాల తహసీల్దార్లు ప్రొఫార్మ-1, వీఆర్వోలు ప్రొఫార్మ-2, నోడల్ అధికారులు ప్రొఫార్మ-3, 4, 4ఎ, బి, 5, 6ఎ, బి పత్రాలను నిర్వహించాలి. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడంతో పాటు ఐవీఆర్ఎస్‌లో వ్యక్తం చేసిన అభిప్రాయాలను నమోదు చేయాల్సి ఉంటుంది.

అధికారి పేరు	నియోజకవర్గం
వి.సంజన సింహ, తెనాలి సబ్ కలెక్టరు	తెనాలి
కె.శ్రీనివాసరావు, గుంటూరు ఆర్డీవో	ప్రత్తిపాడు
ఎ.లక్ష్మీకుమారి, మేనేజర్, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ	మంగళగిరి
ఐ.పద్మావతి, జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ	తాడికొండ
సుధారాణి, జీజీహెచ్ పరిపాలన అధికారి	గుంటూరు తూర్పు, పశ్చిమ
కె.శ్రీనివాస్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ	పొన్నూరు

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.100/-.

మహిళపై వీధి కుక్క దాడి

బయటకొచ్చిన కాలు కండభాగం

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రశాంతినగర్ 2వ లైన్‌లో గురువారం రాత్రి వీధి కుక్క బీభత్సం సృష్టించింది. స్థానికులపై దాడి చేసింది. ఓ మహిళ మోకాలి కింద భాగాన్ని కరవడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో శునకాల కట్టడికి జీఎంసీ సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి
•తెనాలి •పొన్నూరు

రుణ యాప్‌లకు దూరంగా ఉండండి

మాట్లాడుతున్న డీఎస్పీ జనార్దనరావు

చేబ్రోలు, న్యూస్‌టుడే: రుణ యాప్‌లకు దూరంగా ఉండా లని తెనాలి డీఎస్పీ జనార్దనరావు అన్నారు. మండలంలోని గొడవర్రు గ్రామంలో శుక్రవారం రాత్రి 'పల్లెనిద్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. డిజిటల్ అరెస్టు పేరుతో ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి జానకి దేవి, పొన్నూరు గ్రామీణ సీఐ కృష్ణయ్య, చేబ్రోలు ఎస్సై వీరనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల కేంద్రం పరిశీలన

చేబ్రోలు, న్యూస్‌టుడే: ప్రతి గ్రామాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ అన్నారు. వడ్లమూడి గ్రామంలోని ఘన వ్యర్థాల కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఇంకుడు గుంతలపై స్థానికులకు అవగాహన కల్పించి ఏర్పాటు చేసుకునేలా చైతన్య పరచాలన్నారు. గృహాల నుంచి చెత్త సేకరించే సమయంలో తడి, పొడి, హానికర చెత్తను వేర్వేరుగా సేకరించాలని సిబ్బందికి సూచించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం:	800
అత్యల్పం:	600
సగటు:	700

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

స్పందనకు వందనం

★ 'మేమున్నాం...మీకు తోడుగా' శీర్షికన ప్రచురిత మైన సమస్యలపై అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో పేరుకుపోయిన వ్యర్థా లను కార్మికులు తొలగించారు. ★ 21వ వార్డు శివా రులో పాడైపోయిన వీధి దీపానికి మరమ్మతులు చేయించారు.

– పొన్నూరు, న్యూస్‌టుడే

★ తెనాలి పట్టణ నాజరు పేటలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. మున్సి పల్ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు.

★ తెనాలి పట్టణ నెహ్రూ రోడ్డులో వ్యర్థాలు పేరుకుపోయాయని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

– తెనాలి టౌన్, న్యూస్‌టుడే

? పొన్నూరు పట్టణ పరిధిలోని ఏడో వార్డులో రహదారి పగుళ్లు ఏర్పడ్డాయి. - పి.నాగరాజు, ఏడో వార్డు ✔ మరమ్మతులు చేయిస్తాం. - షేక్ హసీనా,పురపాలక సంఘం సహాయ ఇంజినీరు

? పొన్నూరు పట్టణ పరిధిలోని వైష్ణవీనగర్‌లో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - కె.సాంబశివరావు, వైష్ణవీనగర్ ✔ వ్యర్థాలను తొలగిస్తాం. - పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి.

– పొన్నూరు, న్యూస్‌టుడే

? తెనాలి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ మార్గంలోని పొలాల్లో కాలువలో పూడిక పేరుకుపోయింది. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - పల్లవి, గంగానమ్మపేట ✔ పూడిక తొలగిస్తాం. ? పట్టణంలోని గాంధీనగర్ శివారులో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. - మోహనరావు, గాంధీనగర్ ✔ మరమ్మతులు చేయిస్తాం. - పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు. – తెనాలి టౌన్, న్యూస్‌టుడే

మూడు నెలలే గడువు!

కొత్త గ్రూపుల ఏర్పాటు.. రూ.100 కోట్ల రుణ లక్ష్యం చేరుకునేందుకు..

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి పురపాలక సంఘం పరిధిలో 600 మంది సభ్యులతో కూడిన స్వయం సహాయక సంఘాల కొత్త గ్రూపుల ఏర్పాటు, రూ.100 కోట్ల రుణం మంజూరు లక్ష్యానికి మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే 2,600 గ్రూపుల సభ్యులు లక్ష్యం మేరకు రుణాలు తీసుకుని చెల్లిస్తు న్నారు. వీరిలో అవసరమైన వారికి సీసీ రుణాలు కూడా అందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏర్ప డిన 253 గ్రూపులకు మెప్మా అధికారులు రూ.54 కోట్ల రుణం మంజూరు చేయించారు. ఈ క్రమంలో లక్ష్యం చేరుకునేందుకు కసరత్తు చేస్తున్నారు.

★ స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపు సభ్యులకు నిబంధనల మేరకు రూ.20లక్షల రుణం మంజూరు చేశారు. వీరు చెల్లించాల్సిన రుణం ఇంకా ఉంది. దీంతో వారు కొత్త రుణం తీసుకునేందుకు ముందుకు రావట్లేదు. కొత్త గ్రూపుల ఏర్పాటు చేసి రుణం ఇప్పించే బాధ్యత మెప్మా అధికారులు, ఉద్యోగులది. తీసుకున్న రుణం తిరిగి చెల్లించగల సభ్యులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఏదైనా ఉత్పత్తులు తయారు చేసి విక్రయించే వారికి రుణం ఇప్పిస్తే చెల్లింపుల్లో ఒడుదొడుకులు ఉండవని భావిస్తు న్నారు. ప్రభుత్వ లక్ష్యం కూడా అదే. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని యువతులు, మహిళలకు స్వయం ఉపాధి కల్పించే వృత్తుల్లో శిక్షణ ఇప్పించి, భరోసా ఇవ్వాలనేది మంత్రి నాదెండ్ల మనోహర్ సంకల్పించారు. ఆ మేరకు కొత్తపేటలోని మహిళా మండలి భవనంలో శిక్షణ ఇప్పించాలని పుర పాలక సంఘ కమిష నర్, మెప్మా అధికారు లకు సూచించారు. మహిళలకు శిక్షణ కార్య క్రమాలతో పాటు స్వయం ఉపాధి కల్పించ డంలో అనుభవజ్ఞులైన ఆదిలాబాద్‌కు చెందిన సంధ్యారాణిని ఈ నెల 25న తెనాలికి ఆహ్వానించారు. ఆమె స్వయం సహాయక సంఘాల సభ్యులతో మమేకం కానున్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న మెప్మా అధికారులు

అర్హులకు సంక్షేమ పథకాలు

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వారి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. తెదేపా తెనాలి కార్యా లయంలో ఆయన శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. వివిధ అంశాలపై 25 అర్జీలు వచ్చాయి. తెదేపా పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యసించారు.. బహుమతి పొందారు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చరవాణు లను సద్వినియోగం చేసుకుంటే మేలు జరుగుతుందని, లేకుంటే నష్టం తప్పదని విద్యార్థులు విశ్లేషించారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్ర వారం తెనాలి డాక్టర్ కేకేఆర్ గౌతమ్ ఉన్నత పాఠశాలలో 'విద్యార్థుల జీవితా లపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తాడి పర్తి బాంధవి (9వ తరగతి), షేక్ హుజైఫ (8వ తరగతి), బండారు భవ్యశ్రీ (8వ తరగతి) వరు సగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. పాఠశాల ఇన్‌ఛార్జి ఎ.సుధాకరరెడ్డి, హెచ్‌వోడీ యు.శ్రీనివా సరావు విజేతలను అభినందించి బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఇన్‌ఛార్జి సుధాకరరెడ్డి, హెచ్‌వోడీ శ్రీనివాసరావు

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

నూతన షెడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మనోహర్, జేడీ శ్రీనివాసరావు, ఏడీ సత్యనారాయణ తదితరులు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: చెంచుపేట రైతు బజారును వ్యవ సాయ మార్కెట్ యార్డు ప్రాంగణా నికి తరలించి, దుకాణాల సంఖ్యను 35కు పెంచనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పట్టణ ఎల్‌ఐసీ కార్యాలయం రోడ్డులోని రైతుబజా ర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.15 లక్షలతో రైతుల సౌకర్యార్థం పది దుకాణా లతో నిర్మించనున్న షెడ్డుకు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విని యోగదారులకు పారదర్శక సేవలు అందించ డంతో పాటు నాణ్యమైన ఉత్పత్తులు విక్రయించాలని దుకాణదారులకు సూచిం చారు. అనంతరం కూరగాయలకు నిర్ణయించిన ధరలతోనే విక్రయించాలని రైతుబజారు కొనుగోలు సమయంలో కూరగాయలకు చెల్లించారు. మార్కెటింగ్ శాఖ జేడీ కాకుమాను శ్రీనివాసరావు, ఏడీ సత్యనారా యణ చౌదరి, తహసీల్దార్ కేవీ గోపాల కృష్ణ, మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్ప లనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంగంజాగర్లమూడి అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చారిత్రక ప్రాంతమైన తెనాలి మండలం సంగంజాగర్ల మూడి గ్రామ సమగ్ర అభివృద్ధికి తగిన ప్రణాళిక రూపొందించి, అమలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్రామంలో శుక్రవారం చేపట్టిన ప్రత్యేక పారి శుద్ధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించి, స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం తన కార్యాలయంలో 22 మంది లబ్ధిదారులకు రూ.18.48 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు.

ఉపాధ్యాయులకు అభినందన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోటీల్లో తొలి స్థానం సాధించిన నాటికలో తమ నటనతో మెప్పించిన తెనాలి పురపా లక పాఠశాలల ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, సోమరౌతు శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీనివాసరావు, వెలగా సుబ్రహ్మణ్యేశ్వరరావు లను మంత్రి మనోహర్ తన కార్యాలయంలో శుక్రవారం అభినందించారు. ఏపీటీఎఫ్ నాయకులు చాంద్‌బాషా, జనార్దనరావు తది తరులు ఉన్నారు.

రామలింగేశ్వరునికి అన్నాభిషేకం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా స్థానిక రామలింగేశ్వర పేటలోని దుర్గా పార్వతీ సమేత రామ లింగేశ్వరస్వామికి శుక్ర వారం అన్నాభిషేకం, ఏకాదశ హారతులు ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. కార్యక్ర మంలో ఈవో హరిప్ర సాద్ పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి అవకాశాలు

ఉద్యోగ మేళా గోడ ప్రతులు ఆవిష్కరించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: యువత నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చింతలపూడిలోని ఆయన స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వ ర్యంలో వచ్చే నెల 13న నిర్వహించే మెగా ఉద్యోగ మేళాకు సంబం ధించిన గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ మేళా గుంటూరు కొరిటపాడు రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు జరుగుతుందని చెప్పారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారు పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో కొనూరు సతీష్ శర్మ, పులిపాక ప్రసాద్, లలిత శాస్త్రి, మామిళ్ల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహక నిధుల మంజూరు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి జిల్లా ఆసుపత్రికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి కాయకల్ప అవార్డు కింద ప్రోత్సాహక నిధులు రూ.5 లక్షలు మంజూరైనట్లు సూపరింటెండెంట్ టి.సౌభాగ్యవాణి శుక్రవారం తెలిపారు. నీరు, పారిశుద్ధ్య నిర్వహణ, అంటువ్యాధుల నియంత్రణ తదితర అంశాల్లో సిబ్బంది కనబరిచిన పనితీరును.. వైద్య బృందం నమోదు చేసి, ఉన్నతాధి కారులకు నివేదించగా.. అవార్డు వచ్చినట్లు ఆమె వివరించారు.

తెనాలి(కొత్తపేట): కాయకల్ప అవార్డుకు ఎంపికైన కొల్లి పర, తెనాలి, దుగ్గిరాల మండలాల పరిధిలోని వల్లభాపురం పట్టణ ఉపకేంద్రానికి రూ.50వేలు, కొలకలూరు కేంద్రానికి రూ.35వేలు, శృంగారపురం కేంద్రానికి రూ.20వేలు, కొలక లూరు వైద్యశాలకు రూ.లక్ష, సంగంజాగర్లమూడి పీహెచ్ సీకి రూ.50వేలు చొప్పున ప్రోత్సాహక నిధులు మంజూరై నట్లు తెనాలి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో ఈరుగుల అన్నపూర్ణ శుక్రవారం తెనాలిలో తెలిపారు.

ఆదర్శంగా చెరువు నిర్వహణ

వేమూరు (పెదకాకాని), న్యూస్‌టుడే: పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని చెరువును సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ.. గ్రామ ఉప సర్పంచి కొండముడుల వెంకటరెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం చెరువు అధ్వానంగా ఉండేదన్నారు. చుట్టూ గట్లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు నీరు శుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. శుద్ధి చేసిన నీటిని గ్రామస్థు లకు సరఫరా చేస్తుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పంప్‌హౌస్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు రాజా రమేష్, బొంతు శివారెడ్డి, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సిబ్బందితో పారిశుద్ధ్య పనులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: మంచాల గ్రామంలో పారిశు ద్ధ్యం అధ్వానంగా ఉంది. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి దోమల వ్యాప్తి పెరుగు తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు జ్వరాలు ప్రబలి ఓ వ్యక్తికి డెంగీ లక్షణాలు కనిపించడంతో గుంటూరుకు తర లించారు. దీంతో సమస్యను స్థానికులు ప్రజా ప్రతిని ధులు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేక సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

సేవల నిమిత్తం నిధుల ఖర్చుకు అనుమతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి జామియా మసీదు ఆదాయం నుంచి ప్రతి నెలా పేద విద్యార్థుల చదువుల కోసం రూ.20 వేలు, వృద్ధులు, వితంతువుల కోసం మరో రూ.20 వేల వెచ్చించేందుకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సర్వసభ్య సమావేశంలో తీర్మానించినట్లు బోర్డు డైరెక్టర్, తెనాలికి చెందిన ఇస్మాయిల్ బేగ్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ నుంచి తీర్మాన కాపీని అందుకున్నట్లు వివరించారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

కొల్లిపర, న్యూస్‌టుడే: కుంచవరం అద్దరోడ్డులో శుక్ర వారం నిర్వహించిన తనిఖీలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వ రరావు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి జీఆర్‌పీ పరిధిలో రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని సుమారు 55 సంవత్స రాల వ్యక్తి మృతిచెందినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైన్ల నిర్వ హణ పనుల నిమిత్తం శనివారం తెనాలి సుల్తానాబాద్, ఆలపాటినగర్, సరళన గర్, సుందరయ్యకాలనీ, మండిపాలెం రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ అశోక్‌కుమార్ తెలిపారు.

నాణ్యమైన న్యాయవిద్యకు నూతన కోర్సులు

సర్టిఫికెట్ కోర్సు బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లీగల్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించే డ్రాఫ్టింగ్ అండ్ ప్లీడింగ్ సర్టిఫి కెట్ కోర్సు బ్రోచర్‌ను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ గోపీనాథన్ పాల్గొన్నారు. న్యాయవిద్య పూర్తి చేసిన వారు ఈ కోర్సుల్లో చేరవచ్చని విభాగాధిపతి ఆచార్య విజయలక్ష్మి చెప్పారు. నాన్ జ్యుడీషియల్ సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు, టైపి స్టులు, విద్యార్థులకు ఉపయోగపడేలా రూపకల్పన చేశామన్నారు. ఈ ఏడది డిసెంబరు 29 నుంచి వచ్చే ఏడది మార్చి 31 వరకు కోర్సు కొనసాగుతుందని పేర్కొ న్నారు. ఆసక్తి ఉన్న వారు డిసెంబరు 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని విజయలక్ష్మి వెల్లడించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగా ధర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన న్యాయవిద్య అందించేందుకు నూతన కోర్సు లను ప్రవేశపెడుతున్నామన్నారు. కార్యక్ర మంలో రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, ఓ.ఎస్.డి ఆచార్య రవికుమార్, అధ్యాపకులు చంద్రశేఖర్, సురేష్, శివరామ్, అభిలాష్,

ముగిసిన ఫార్మసీ వారోత్సవాలు

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శుక్రవారంతో ముగి శాయి. ముగింపు వేడుకలకు రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఎయిమ్స్ మంగళగిరి డీన్ డాక్టర్ మాధవరావు ముఖ్యఅతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజి స్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఫార్మసీ విద్యార్థులకు మంచి భవి ష్యత్తు ఉందన్నారు. డీన్ మాధవరావు మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మసీ సేవలు చాలా అమూల్యమైనవన్నారు. వారోత్సవాల్లో పోటీల్లో విజేతలకు రిజి స్ట్రార్ ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ ఆచార్య దివ్యతేజోమూర్తి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

తెనాలి టౌన్: తెదేపా నాయ కుడు, దివంగత కొడాలి సాగర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక స్వధార్ హోంలో నివాసితులకు అన్నదానం చేశారు.

23 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

పొన్నూరు, న్యూస్‌టుడే: ప ట్టణ, మండల పరిధిలో 23 రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొను గోళ్లు ప్రారంభించినట్లు తహసీ ల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలును ఆయన ప్రారంభించారు.

చెరువు పూడ్చివేత!



పెదకాకాని, న్యూస్‌టుడే: మండలం లోని వెనిగండ్లలో మైత్రి కల్యాణ మండపం సమీపంలోని చెరువును కొందరు ఆక్రమించి మట్టితో పూడ్చివేస్తున్నారు. చెరువులో నుంచి రాకపోకలు సాగించే దుకు దారి ఏర్పాటు చేస్తు న్నారని స్థానికులు కొందరు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామ స్థులు కోరుతున్నారు. ఈ విషయమై తహ సీల్దార్ కృష్ణకాంత్ మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మురుగు కదలదు.. దోమల బెడద తొలగదు!

పొన్నూరు, న్యూస్‌టుడే: మండల పరి ధిలోని ములుకుదురు, మామిళ్లపల్లి, డొప్పలపూడి, మన్నవ, గాయంవారిపాలెం, ఆరె మండ, మామిళ్లపల్లి, బ్రాహ్మణ కోడూరు తది తర గ్రామాల్లో కచ్చా మురుగు కాలువలు ఏర్పాటు చేయలేదు. దీంతో మురుగు ముందుకు కదలడం లేదు. ఎక్కడికక్కడే నిల్వ ఉండటంతో దుర్వాసనతో స్థానికులు ఇబ్బం దులు పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఈ కారణంగా విష జ్వరాలు బారిన పడతామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు పల్లపు రహదారులు జలమయంగా మారుతు న్నాయి. అటుగా రాకపోకలకు వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. చింతలపూడి, వల్లభరావు పాలెం, మామిళ్లపల్లి, దండమూడి తదితర గ్రామాల్లో రూ. లక్షలతో సిమెంటు రహదారులను నిర్మించారు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు కదలడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై పొన్నూరు ఈవోపీఆర్డీ వేమూరి శ్రీనివాసరావు 'న్యూస్‌టుడే'తో మాట్లా డుతూ గ్రామాల్లో కచ్చా కాలువలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ములుకుదురులో రహదారిపై నిలిచిన నీరు

మండలం : పొన్నూరు	
గ్రామాల సంఖ్య :	29
కుటుంబాలు:	21,930
జనాభా:	63,504

వేలం ప్రకటన

మహరాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.13/2018
ఇన్ ఓ.ఎస్.నెం.73/2007
కొంతి శ్రీనివాసు ... డి.హెచ్.ఆర్
ఎదిరి
1. మోపర్తి కామేశ్వరి, 2. మోపర్తి కోటేశ్వరరావు, 3. మోపర్తి బాలరాజు, 4. మోపర్తి సుజాతలు, 5. మోపర్తి బుజ్జిబాబు, 6. ఈమని ఏసుమణెమ్మ అలియాస్ తిరుమణి ... జె.డి.ఆర్లు
డి.హెచ్.ఆర్.కు జె.డి.ఆర్లు చెల్లించవలసిన పై నెంబరు డిక్రీ బాకీ చెల్లించవలసిన ఈ క్రింది షెడ్యూలు దాఖలు ఆస్తిని పై కోర్టులో బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు షెడ్యూలు దాఖలు ఆస్తిని ది.08-12-2025న పై కోర్టునందు ఉదయం 10.30 గం॥లకు తదుపరి బహిరంగ వేలం జరుపుటకు నిర్ణయించియున్నారు. కావున బహిరంగ వేలంలో పాల్గొనదలచినవారు వ్యక్తిగతంగా చెల్లించవలసిన సొమ్ముతో వచ్చి పాల్గొనవచ్చును.
షెడ్యూలు: గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ డిస్ట్రిక్ట్, ములుకుదురు గ్రామ పంచాయితీ పరిధిలో డి.నెం.26/3లో య.1.98 సెంట్లు మాగాణి భూమిలోగల య.0.63 సెంట్లు విస్తీర్ణము మాగాణి భూమికి హద్దులు తూర్పు: రావిపాటి లక్ష్మీనారాయణ భూమి హద్దు. దక్షిణం: ఆకుల సీతారామయ్య వగైరాల భూమి హద్దు. పడమర: షేక్ హుస్సేన్ వగైరాల భూమి హద్దు. ఉత్తరం: పాతూరి సత్యనారాయణగారి భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య య.1.69 సెంట్లు
డి.హెచ్.ఆర్ విలువ : రూ.8,000,000/-
మార్కెట్ విలువ : రూ.8,50,000/-
వేలం తేదీ : 08-12-2025
పరిధరా హియరింగ్ : 15-12-2025
(శ్రీ కొర్లపాటి ప్రసాదరావు ద్వారా)
మాడభూషి రామప్రభు, అడ్వకేట్, పొన్నూరు – 522 124.
సెల్ : 98495 43562

వేలం ప్రకటన

మహరాజశ్రీ తెనాలి 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఈ.పి.నెం.198/2024 ఇన్ ఓ.ఎస్.నెం.561/2022
విక్రేత ... డి.హెచ్.ఆర్
ఈమని సుబ్బారెడ్డి ... వర్సెస్
మరియు లక్ష్మీనారాయణ ... జెడియార్
పై నెంబరు దావాలో జడ్జి కాపీని ఈ.పి.లో యిస్తియాన్ని జారీచేసిన ఉత్తర్వులను జారీ చేయబడి ఉన్నది. షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలం వేయబడును శ్రీయుత కోర్టువారు ది.08-12-2025న ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో వారి ఎదుట బహిరంగ వేలంలో పాల్గొని పాడవచ్చును.
షెడ్యూల్: గుంటూరు జిల్లా, కొల్లిపర సబ్‌డిస్ట్రిక్ట్, కొల్లిపర మండలం, ... గ్రామ పరిధిలో ... భూమి హద్దులు ...
(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డిహెచ్ఆర్ విలువ: రూ.9,00,000/-లు,
ఎస్.ఆర్.వో విలువ: రూ.10,40,000/-లు,
వేలం తేదీ : 08-12-2025
పరిధరా హియరింగ్ : 15-12-2025
మందలపు వేణుగోపాలరావు, డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్
తెనాలి
తేదీ:21-11-2025 తెనాలి, సెల్: 9849251624

Indian Bank ఇండియన్ బ్యాంక్ అలహాబాద్

తెనాలి బ్రాంచి
బొడ్డుపల్లివారి వీధి, మారిస్‌పేట, తెనాలి - 522201, గుంటూరు జిల్లా.
ఫోన్: 9912223806. ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See proviso to rule 6(2) / 8(6)]

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/6(2) తో చదవబడిన నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ... అస్తులు "ఎక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" ప్రాతిపదికన ... అమ్మబడతాయి ...

ఆస్తి వివరణలు

ఆస్తి నెం.1: ఐటమ్ నెం.1: (దస్తావేజు నెం.4282/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ జిల్లా, తెనాలి టౌన్, 2వ వార్డు, 125 బ్లాక్, టి.ఎస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.ఎస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్లు ... 115.90 చ.గజాల విస్తీర్ణముగల భూమిలోను అన్ని అనుబంధ హక్కులతో సహా.
ఐటమ్ నెం.2: (దస్తావేజు నెం.4283/2001 ప్రకారం) ... 115.00 చ.గజాల విస్తీర్ణముగల భూమిలోను అన్ని అనుబంధ హక్కులతో సహా.

ఆస్తి పైన ఎన్‌కంబరెన్సు	బ్యాంకుకు తెలిసినంత వరకు ఏమీ లేవు
రిజర్వు ధర	రూ.1,19,68,000/-
ధరావత్తు సొమ్ము	రూ.11,96,800/-
బిడ్ పెంపుదల విలువ	రూ.10,000/-
ఇ-వేలం మొక్క తేదీ మరియు సమయం	10-12-2025 ఉ॥10.00 గంటల నుండి సా॥04.00 గంటల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6695987397A

బిడ్లను ఆన్‌లైన్ ద్వారా ... PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ... support.baanknet@psballiance.com ... 8291220220 ... https://baanknet.com ...
స్థలం: తెనాలి, తేదీ: 21-11-2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి, గుంటూరు జిల్లా.

శ్రద్ధాంజలి

జననం: 03-08-1939 మరణం: 12-11-2025

కీ॥శే॥ కొడాలి వీరప్రకాశరావు (KVP) గారు
Rtd., Lecturer, VSR & NVR College, తెనాలి

ఉన్నతమైన విలువలతో కూడిన మీ జీవన ప్రస్థానం మా అందరికీ ఆదర్శం..
అందరి శ్రేయస్సును కోరుకొనే మహా మనిషి మీరు.
దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: కొడాలి విజయలక్ష్మి
కుమార్తె - అల్లుడు: నల్లూరి భువన - భానుసుచంద్ర
మనుమరాలు: భూమి మరియు కుటుంబసభ్యులు

పెద్దకర్మ: ది.22-11-2025 శనివారం తెనాలి నాజరుపేటలోని NVR కన్వెన్షన్‌హాల్ నందు జరుగును. కావున తెలియజేయుచున్నాము.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

పటేల్ సేవలు నిరుపమానం

జాతీయ జెండాలతో భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, నాయకులు

కాకుమాను: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు నిరుపమానమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆయన చిత్ర పటంతో పాటు జాతీయ జెండాలను చేబూని విద్యార్థులు, నేతలు ర్యాలీ నిర్వహించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, సమన్వయకర్త పొందు రంగవిఠల్, నాయకులు స్వరూపరాణి, శ్రీనివాస్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

● **మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** బేతపూడి గ్రామ ప్రధాన రహదారిలో చెట్టు రోడ్డుపైకి వచ్చి ఎదురువచ్చే వాహనాలు కనిపించడం లేదు. స్థానికులు సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శాంతిభద్రతల ఇన్‌స్పెక్టర్ ఐందు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చెట్టును క్రేన్ సహాయంతో తొలగించేశారు.

● **మంగళగిరి, న్యూస్‌టుడే:** ఆత్మకూరు దళిత కాలనీలో కాలువలో ఏర్పడిన పూడికపై 'ఈనాడు'లో ఇలాగైతే పనిదేలేనా? పూడిక తీయరా? అని శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన నగరపాలక కమిషనర్ అలీంబాషా కార్మికులతో పూడిక తీయించారు.

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ? మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం సమీపంలో సర్వీసు రోడ్డు కల్వర్టు దగ్గర సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. దీంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై చెత్త పేరుకుపోయింది. **- దేవిద్ రాజు, మంగళగిరి** ✓ ఆ ప్రాంతంలో వ్యర్థాలు డంప్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తాం. **- అబ్బూజీ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్**

ఉచిత కంటి వైద్యశిబిరం నేడు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో శనివారం ఉదయం 8 గంటల నుంచి ఒంటి గంట వరకు స్థానిక ఆశోక ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరుతున్నారు.

ఇలాగైతే ఆరోగ్యం 'ఖాళీ'

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

మంగళగిరి మండలం నవులూరు, యర్రబాలెం, ఆత్మకూరు గ్రామాల్లో ఖాళీ స్థలాలను ప్రక్షాళన చేసేందుకు స్థలాల యజమానులు ముందుకు రావడం లేదు. దీంతో పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. మూడు గ్రామాల్లో సుమారు 65 వేల జనాభా ఉన్నారు. విష పురుగులు సంచరిస్తుండటంతో రాత్రి సమయంలో రాకపోకలు సాగించాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు. వర్షపునీరు నెలల తరబడి నిల్వ ఉండి దోమలకు ఆవాసంగా మారాయి. తీవ్రమైన దుర్వాసన వ్యాపించి నిత్యం నరకం చూస్తున్నామని ఇక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుబయట కాసేపు సేద తీరేందుకు వీలుపడటం లేదని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే విష జ్వరాల బారిన పడతామని వాపోతున్నారు.

యర్రబాలెం గ్రామంలో..

నవులూరులో ఓ స్థలంలో నిలిచిన మురుగు

నవులూరు గ్రామంలో మక్కెవారిపేట, గోలివారిపేట, సాయిబాబా రోడ్డు, మారుతి నగర్, పుట్ట రోడ్డు, ఎస్సీ కాలనీ యర్రబాలెం శివాలయం వెనుక వీధి, 60 అడుగుల రోడ్డు, దర్గా రోడ్డు, ఆత్మకూరు గ్రామంలో శ్రీనివాస కాలనీ, దీపక్ వెంచర్, నూతన బజార్ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఖాళీ స్థలాలను ఇలా వదిలేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు సంబంధిత యజమానులకు నోటీసులు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

కొలువుదీరిన కార్యవర్గం

ప్రమాణస్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా పేరి పల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ హిదాయతుల్లా, కోశాధికారిగా వేమూరి వెంకటసాయి కృష్ణ నియమితులైనట్లు రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్ పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులతో శుక్రవారం ఆయన ప్రమాణం స్వీకారం చేయించారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధితుడికి చేయూత

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణం 29 వార్డు టిప్పర్ల బజారుకు చెందిన యూసఫ్ బేగ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.25,000 వేల విలువైన చెక్కును తెదేపా నాయకులు శుక్రవారం అందించారు. మంగళగిరి పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మైనార్టీ సెల్ సెక్రటరీ షేక్ ఫిరోజ్, 29 వార్డు నాయకులు బేతాళ కాంతారావు, ఈసుబ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

వట్టిచెరుకూరు: విద్యార్థులతో హెచ్‌ఎం జ్యోస్‌మేరి తదితరులు

ముట్లూరు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు నలుగురు ముట్లూరు జడ్పీ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 19న కొర్రపాడులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చూపి వీరు ఎంపిక అయ్యారని హెచ్‌ఎం జ్యోస్‌మేరి తెలిపారు.

పత్తి కొనుగోళ్లకు పటిష్ఠ చర్యలు

పత్తి నాణ్యత పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

మేడికొండూరు, న్యూస్‌టుడే: జిల్లాలో పత్తి కొనుగోలు సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. పేరేచర్ల శివారు ఏర్పాటు చేసిన కాటన్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సూచించిన పూర్తి మద్దతు ధర దక్కాలంటే 8 నుంచి 12 తేమ శాతం ఉండేలా చూడాలన్నారు. కపాస్, కిసాన్ యాప్‌ల ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఇబ్బందుల్లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల సంఖ్యను త్వరలో పెంచుతామన్నారు. మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ చౌదరి, ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం కార్యదర్శి శివశంకర్ రెడ్డి, ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల ఘర్షణ

గుంటూరు, న్యూస్‌టుడే: ఓ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు కొంత మంది పేరేచర్లలో శుక్రవారం సాయంత్రం పబ్‌జీ ఆట ఆడుకుంటున్నారు. ఈ వివాదం చెలరేగడంతో ఇద్దరికి బీరు సీసాలతో కొట్టుకున్నారు. ఇద్దరికీ గాయాలు అయ్యాయి. మేడికొండూరు ఎస్సై ఖాజీబాబు, సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నాలుగు రోజులు కిందట ఒక విషయంలో అదే కళాశాలకు చెందిన కొంత మంది విద్యార్థులు, మరో ప్రాంతానికి చెందిన విద్యార్థుల మధ్య గొడవ జరిగింది. ఒకరిపై ఒకరు ఖాళీ బీరుసీసాలతో దాడి చేసుకోవడంతో ఒకరికి రక్త గాయమైంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ఈమనిలో కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ జబీన్, సాయిచైతన్య తదితరులు

ఈమని(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఈమని ఆర్ఎస్‌కేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం ఎంపీపీ షేక్ జబీన్, వైస్ ఎంపీపీ పసుపులేటి సాయిచైతన్య, తెదేపా మండల అధ్యక్షుడు కేసనేని శ్రీఅనిత ప్రారంభించారు. సాధారణ రకం 75 కిలోల రూ.1777, 'ఏ' గ్రేడ్ రకం రూ.1792కు కొనుగోలు చేస్తారని అధికారులు ప్రకటించారు. మండలానికి 3 వేల గోతాలు వచ్చాయని ఏవో, ఇన్‌ఛార్జ్ ఏడీఏ విజయబాబు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బుల్లెబ్బాయి, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, డీసీ ఛైర్మన్ గొర్నేని అనిల్‌కుమార్, కాబోతు దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు మండలం పమిడివారిపాలెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హేనాప్రియ శుక్రవారం ప్రారంభించారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు, ముట్లూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దారు క్షమారాణి శుక్రవారం ప్రారంభించారు.

దుమ్ము.. దుమ్ము

అమరావతి నిర్మాణ పనుల కోసం వస్తున్న వాహనాల కారణంగా రాజధాని ప్రాంతంలో రహదారులపై విపరీతంగా దుమ్ము పడుతుంది. కంకర, గ్రావెల్, ఇసుక సరఫరా చేస్తున్న లారీలు రాకపోకలు అధికం కావడంతో తుళ్లూరు-పెదపరిమితో పాటు రాజధాని రహదారులపై దుమ్ము వస్తుంది. అనంతరం, తాడికొండ మండలం నుంచి గ్రావెల్, కంకర లారీలు తిరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులతో పాటు రాజధాని గ్రామాల్లో రహదారుల వెంట ఉన్న స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బయటకు వచ్చినప్పుడు మాస్కులు పెట్టుకొని తిరుగుతున్నారు. వాహనాల కారణంగా రహదారులపై దుమ్ము పడకుండా గుత్తేదారు సంస్థలు తరచూ నీరు చల్లాల్సి ఉన్నా.. వారు ఆ పని చేయటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఆర్డీఏ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తుళ్లూరు**

గుంత.. దారిలో చింత

పెదవడ్లపూడి గ్రామ పరిధిలోని కొత్తపాలెం ప్రాంతానికి వెళ్లేటప్పుడు వంతెనపై మూలమలుపులో పెద్దగుంత ఏర్పడింది. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు దాన్ని గమనించక ప్రమాదాల బారిన పడిన సంఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. కనీసం ఇక్కడ వేగ పరిమితి బోర్డులు లేవని, వాహనదారులు ఇష్టారాజ్యంగా ప్రయాణాలు సాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, మంగళగిరి గ్రామీణం**

నిర్వహణ మరిచారే!

తాడికొండలో చేతిపంపుల వద్ద మురుగు నిల్వ ఉంటోంది. గడ్డి, పాచి పెరిగి వాడేందుకు వీలు లేకుండా ఉన్నాయి. గ్రామంలో పలుచోట్ల పంపులకు రంధ్రాలు పడి మురుగు మొత్తం బోరులోకి చేరుతోంది. దీంతో నీరు కలుషితమై దుర్వాసన వస్తున్నాయి. పంపులు పని చేయక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంపుల మరమ్మతులు చేపట్టి.. వాటి వద్ద పారిశుద్ధ్య పనులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **-తాడికొండ, న్యూస్‌టుడే**

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని గండాలయపేట, కొత్తపేట, ఆర్అండ్‌బీ బంగ్లారోడ్డు, హాస్పటల్స్ బజార్, మెయిన్‌బజార్, ఎయిమ్స్‌గేట్, పెదకోనేరు, హుస్సేన్‌కట్ట, గౌతమబుద్ధా రోడ్డు ప్రాంతాల్లో శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ డీఈఈ సురేష్‌బాబు శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు.

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల విద్యుత్తు ఉపకేంద్రంలో పరికరాల నిర్వహణ కారణంగా శనివారం ఉదయం దుగ్గిరాల, చింతలపూడి, పెనుమూలి, మంచికలపూడి, కంఠంరాజుకొండూరు, మోరంపూడి గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఆ శాఖ ఏఈ గోపి శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Danda Veera Reddy S/o Seshi Reddy, aged about 46 years, resident of Flat No.107, B-Block River Oak Apartment, Opp. HP Petroleum Bunk, Tadepalli, I here with issue this legal notice and do hereby inform the general public that the following property documents have been lost on 10.11.2025 while proceeding to a xerox center at Tadepalli, travelling on bike and despite through search, could not be traced.

Item 1: The property purchased in the name of my client Danda Veera Reddy S/o Seshi Reddy, purchased through his vender Tumati Krishnaveni and the same was registered at Joint Sub Registrar, Mangalagiri vide document No: 4915/2022 dated 11.05.2022 situated at D.No. 112 of Tadepalli Village, to an extent of 307 Sq.yards of vacant house site within the following boundaries. **East:** Land belongs to Kallam Rami Reddy 39-6 ft **South:** Property of Anne Venkata Subrahmanyam 70.0 ft **West:** 33feet width joint road 39-6 ft **North:** Land belongs to Bhimireddy Ranga Reddy 70-0 ft

Item 2: The property stands in the name of the wife of my client by name Danda Bindhu Madhavi which was gifted by my client and the same was registered at Joint Sub Registrar, Gannavaram vide document number 9116/2022 dated 13.09.2022, situated at D.No 112 of Tadepalli Village, to an extent of 100 sq. yards of vacant house site within the following boundaries. **East:** Property of Maruthi Enclave Apartment, **South:** Remaining property of Danda Veera Reddy, **West:** 33feet width joint road, **North:** property of others

I hereby caution the general public not to deal with the said documents if found to anyone. If any person finds or has knowledge about these documents, they are requested to contact me at the above address or phone number. Any persons dealing with these documents will do so at their own risk and responsibility

GOTTAM SIVA PRASAD REDDY
Advocate
Habib Legal Services, Opp. District Court Main Gate, Kannavarithota, Guntur.
Mobile: 9849862088.

ప్రభుత్వ పదవులకు వన్నె తేవాలి

పిచ్చియ్య, శ్రీనివాసరావును సత్కరిస్తున్న కాపు జేఏసీ ప్రతినిధులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నియమించిన పదవులకు వన్నె తీసుకురావాలని కాపు జేఏసీ ప్రతినిధులు కోరారు. తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామానికి చెందిన పల్లపు పిచ్చియ్య మంత్రి లోకేశ్ సహకారంతో శ్రీశైలం దేవస్థానం పాలకవర్గ సభ్యుడిగా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా విన్నకోట శ్రీనివాసరావు నియమితులయ్యారు. వారిని శుక్రవారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో కాపు జేఏసీ నాయకులు సత్కరించారు. ఈ నెల 23న వడ్డేశ్వరంలో నిర్వహించే వనసమారాధనకు తరలిరావాలని జొన్నా రాజేష్ కోరారు. జనసేన నాయకులు చిట్టెం అవినాష్, తెదేపా నాయకులు తోటా సాంబశివరావు సంయుక్తంగా కాపు వనసమారాధన ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ★ ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను కాపు నాయకులు అందించారు.

వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

పంచగవ్య తయారీని పరిశీలిస్తున్న శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరాజు తదితరులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పెనుమాకలోని పంచగవ్య తయారీ కేంద్రాన్ని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు నాగేశ్వరరాజు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్లం రాజశేఖర్‌రెడ్డితో కలసి శుక్రవారం ఉదయం ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న సంకల్పంతో పనిచేస్తోందన్నారు. రైతులు సాగులో రసాయన పురుగు మందుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్గానిక్, సెమీ ఆర్గానిక్ విధానంలో ఉద్యాన పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందన్నారు. పంచగవ్య తయారీ విధానాన్ని రైతు సురేంద్ర ఆయనకు వివరించారు.

దేదీప్యం..కార్తిక దీపం

వట్టిచెరుకూరు మల్లేశ్వరస్వామి..

దుగ్గిరాల, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగిసిన నేపథ్యంలో శుక్రవారం భక్తులు కార్తిక దీపాలను కాలువల్లో వదిలారు. వేకువ జామున 4 గంటల నుంచే పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

దుగ్గిరాలలో దీపాలతో మహిళలు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు, ముట్లూరు, లేమల్లెపాడు, అనంతవరప్పాడు, కాట్రపాడు, పల్లపాడు తదితర గ్రామాల్లో కార్తిక పూజలు ఆచరించారు.

పాఠశాల అభివృద్ధే లక్ష్యం

భూమిపూజ చేస్తున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెదనందిపాడు, న్యూస్‌టడే: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధే తమ లక్ష్యమని అప్న జడ్పీహెచ్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ (పూర్వ విద్యార్థుల సంఘం) కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. 1934 లో నిర్మించిన ఈ పాఠశాల ప్రధాన భవనం శిథిలమైనందున దాన్ని పూర్తి స్థాయిలో రూ. 40లక్షల ఖర్చు అంచనాతో మరమ్మతులు నిర్వహించేందుకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సీకే రామయ్య, కార్యవర్గ ప్రతినిధులు శివరామకృష్ణయ్య, అప్పారావు, జవహర్‌రాణి, వి. ప్రసాద్, సభ్యుడు ఆళ్ల భాస్కరరావు, ఎస్ఎంసీ కమిటీ కోఆప్షన్ సభ్యుడు డి. నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామలింగయ్య సత్రం వద్ద ఉద్రిక్తత

తుళ్లూరు: తుళ్లూరు లైబ్రరీ సెంటర్‌లో రామలింగయ్య సత్రం వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఉద్రిక్తత నెలకొంది. సత్రంలో షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులకు.. రామలింగయ్య మనవడు రావెల శ్రీనివాసరావుకు మధ్య అద్దె విషయంలో వివాదం ఏర్పడింది. దీంతో ఆయా దుకాణాల నిర్వాహకులు సత్రం ప్రభుత్వ స్థలంలో ఉందని హైకోర్టును ఆశ్రయించారు. కాగా, ఇటీవల శ్రీనివాసరావుకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ నేపథ్యంలో కొంతమంది వ్యక్తులు సత్రం ఎదుట గ్రామానికి చెందిన వ్యక్తి ఏర్పాటు చేస్తున్న టీ స్టాల్‌ను శుక్రవారం పగలగొట్టి, సామగ్రి బయటకు విసిరేశారు. పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. రౌడీలను తీసుకొచ్చి శ్రీనివాసరావు తమపై దౌర్జన్యానికి పాల్పడి దూషించారని దుకాణదారులు నిరసన తెలిపారు. ఈ ఘటనపై ఇరువర్గాలు ఫిర్యాదు చేయగా.. సమస్యను పరిష్కరించాలని ఎంఆర్‌వోకు లేఖ రాసినట్లు సీఐ కె. శ్రీనివాసరావు తెలిపారు.

CHANGE OF NAME

I Guntupalli Vijaya Lakshmi (Old Name), W/o. Sivarama Krishna, Resident of D.No. 7-22/A, Gottipadu Village, Prathipadu Mandal, Guntur District. 522 019., A.P. I have Changed my name as **Guntupalli Venkata Vijaya Lakshmi (New Name),** W/o. Sivaramakrishna. Here after my name is known as **Guntupalli Venkata Vijaya Lakshmi (New Name),** W/o. Sivaramakrishna.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

రిటైల్ అస్సెట్ సెంట్రల్ ప్రోసెస్సింగ్ సెంటర్ (64127), సిఎ-5, సియఫ్‌సి ఏరియా, ఆటో నగర్, మంగళగిరి-522503, ఆంధ్రప్రదేశ్

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, ఉప్పలపాడు బ్రాంచి, ఆర్ఏసిపిసి మంగళగిరి, గుంటూరు జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **డి.01-09-2025వ** తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.94,75,759/- (అక్షరాల తొంభైనాలుగులక్షల డెబ్బైఐదువేల ఏడువందల యాభైతొమ్మిది రూపాయిలు మాత్రమే) (రూ.90,57,107 + రూ.4,18,652/-)** (ఏవైనా చెల్లింపులు ఉంటే తగ్గించగా) మరియు డి:01-09-2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా చెల్లించవలసినదిగా ఋణగ్రహీత: శ్రీ వనమా హరికృష్ణ, తండ్రి: వీర రాఘవరావు, ఫ్లాట్ నెం.302, సాయి శ్రీనివాసమ్, అశోక్ నగర్ 3వ లైను, గుంటూరు, గుంటూరు జిల్లా-522007, శ్రీ వనమా హరికృష్ణ, తండ్రి: వీర రాఘవరావు, డోర్ నెం.26-38-113, 14వ లైను ఎ.టి అగ్రహారం, గుంటూరు, గుంటూరు జిల్లా-522004 **(లోన్ అకౌంట్ నెం: 43204448974, 43204623232)** వీరిని కోరుతూ **డి:03-09-2025న** డిమాండ్ నోటీసు జారీచేయటమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **డి:16-11-2025 న** స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఏసిపిసి మంగళగిరి, గుంటూరు జిల్లా, లోన్స్ **డి.01-09-2025వ** తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.94,75,759/- (అక్షరాల తొంభైనాలుగులక్షల డెబ్బైఐదువేల ఏడువందల యాభైతొమ్మిది రూపాయిలు మాత్రమే) (రూ.90,57,107 + రూ.4,18,652/-)** (ఏవైనా చెల్లింపులు ఉంటే తగ్గించగా) మరియు డి:01-09-2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు / తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత & హామీదారు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరము

బ్యాంక్‌కు తనఖాపెట్టిన డాక్యుమెంట్ నెం.13863/2024, తేది:29-08-2024

గుంటూరు జిల్లా, నల్లపాడు యస్ఆర్ఓ, గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, ఎ.టి అగ్రహారం, 14వ లైను, హనుమాన్ నగర్ ఏరియా, యుయల్‌సి సబ్‌డివిజన్ డి నెం.140/1, నల్లపాడు గ్రామ డి నెం.140, 141, అసెస్‌మెంట్ నెం.1021117861, కొత్త మునిసిపల్ డోర్ నెం.26-38-113, పాత మునిసిపల్ డోర్ నెం.26-38-70, 84/4, మొత్తం విస్తీర్ణం ఎ॥16.56 సెంట్లలోని 470.00 చ॥గ॥లలోని 138.87 చ॥మీ॥లు లేక 160.1/9 చ॥గ॥లలో నిర్మించిన గ్రౌండు, మొదటి, రెండవ అంతస్తులు కలిగిన ఆర్‌సిసి రూఫ్ నివాస భవనమునకు హద్దులు: తూర్పు: సూరబత్తిని రామయ్య యొక్క ఆస్తి-30.8 అడుగులు, దక్షిణం: బందారు శ్రీరామకృష్ణ పరమహంస యొక్క ఆస్తి-47.0 అడుగులు, పడమర: మునిసిపల్ రోడ్డు-30.8 అడుగులు, ఉత్తరం: ఇతరుల ఆస్తి-47.0 అడుగులు.

తేది : 16-11-2025
ప్రదేశం: మంగళగిరి

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మత్స్యకారులకు అండగా నిలవాలి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలవాలని సంఘ గ్రామ అధ్యక్షుడు నడకుదుటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా స్థానిక బల్లకట్టు వంతెన వద్ద జెండా ఆవిష్కరించారు. సాంబయ్య, యోగేశ్వరరావు, పలువురు సంఘీయులు పాల్గొన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచండి

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని డీసీహెచ్ఎస్ డా.బీవీ రంగారావు చెప్పారు. ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డా.ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ప్రత్తిపాడు, గొట్టిపాడు, పెదనందిపాడు పీహెచ్‌సీల సిబ్బందితో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆధునిక సదుపాయాలతో వైద్యశాలను నిర్మించారని అన్నారు. డీఎంహెచ్‌వో డా.విజయలక్ష్మి, డీఐవో డా.శ్రావణ్ కుమార్, సీహెచ్‌సీ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: మండలంలోని వింజనంపాడులో కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలను గ్రామ కార్యదర్శి లక్ష్మీశారద శుక్రవారం ప్రారంభించారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. కళాశాల సంచాలకులు హరిబాబు, ఉప సర్పంచి నార్నె సాంబశివరావు పాల్గొన్నారు.

అవీ ఇవీ

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏపీఎం సుబ్బారావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం సహాయ సంఘాల సభ్యులకు గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న విజన్ శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

బలవంతపు విక్రయాలు వద్దు

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: యూరియా, డీఏపీతో ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని బలవంతంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) ఎన్. మోహన్‌రావు చెప్పారు. ప్రత్తిపాడులోని అగ్రిల్యాబ్‌లో శుక్రవారం ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, పెదనందిపాడు మండలాల ఎరువుల డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఏడీఏ మాట్లాడారు. ఏవోలు షేక్.సుగుణ బేగం, సుబ్రహ్మణ్యం, సుజాత పాల్గొన్నారు.

పశు వైద్య సేవలు అభినందనీయం

చింతపల్లిపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: చింతపల్లిపాడు గ్రామంలో పశువైద్య అధికారిగా సేవలు అందిస్తున్న బి.నాగేశ్వరరావును పశుసంవర్ధకశాఖ జేడీ కేవీ సత్యనారాయణ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల నాగేశ్వరరావు హైదరాబాద్‌లో రైతునేస్తం పురస్కారం అందుకున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి గుమ్మడి శ్రీనివాసరావు, తెదేపా గ్రామాధ్యక్షుడు కుర్రా ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే భవిష్యత్తు

పెదనందిపాడు: విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పెదనందిపాడు కళాశాల ప్రిన్సిపల్ వీరరాఘవయ్య అన్నారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం పెదనందిపాడు, కాకుమాను మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్ష రాసేందుకు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు సౌజన్యంతో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ సహకారంతో ఏర్పాటు చేసిన శిక్షణ ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఈవోలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అపహరణ

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఎన్నారై వైద్యశాల వద్ద ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి అపహరించినట్లు మంగళగిరి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు అందింది. తాడేపల్లిలో టైలరింగ్ పనిచేస్తూ జీవనం సాగించే గంజి శ్రీనివాసరావు తమ బంధువులు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వారి వద్దకు వచ్చిన ఆయన పార్కింగ్‌లో తన వాహనాన్ని నిలుపుదల చేసి లోపలికి వెళ్లి వచ్చేసరికి కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి

మాటల కందని మంచితనంతో మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం. ప్రేమానురాగాలతో మా హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది విశ్రమించిన మా ఇంటి దీపం శ్రీ కూరపాటి గోపిరెడ్డి (లేటు) గారి ధర్మపత్ని శ్రీమతి **కూరపాటి శేషారత్నం** గారు ఆత్మ శాంతికి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కూరపాటి శేషారత్నం గారు
మరణం: 08-11-2025

అశ్రునయనాలతో.. సదా మీ జ్ఞాపకాలతో...

కుమారులు - కోడళ్లు	మనుమళ్లు - మనుమరాళ్లు
కూరపాటి బాపిరెడ్డి - మల్లేశ్వరి	మాకిరెడ్డి సంధ్య, కలకోట సుధ
కూరపాటి సుబ్బారెడ్డి - విజయలక్ష్మీ	భరత్‌రెడ్డి, జోత్స్న
కూరపాటి సుదర్శన్ రెడ్డి (లేటు) - నాగమణి	శ్రీరమ్య, చాగంరెడ్డి

కుమార్తెలు - అల్లుళ్లు	మనుమరాళ్లు, మనుమళ్లు
కొమ్మారెడ్డి శివమ్మ - సాంబిరెడ్డి	జయరామిరెడ్డి, రాజశేఖరరెడ్డి
ఆళ్ళ రాజేశ్వరి - సాంబిరెడ్డి	మల్లిఖార్జున్‌రెడ్డి, మణికంఠరెడ్డి
బూతుకూరి సీత - నారాయణరెడ్డి	రమాకాంత్‌రెడ్డి, ఇంద్రాణి
బొమ్మారెడ్డి భారతి - నరసారెడ్డి	శ్రీకాంత్‌రెడ్డి, ప్రియాంకరెడ్డి
సుంకర రమాదేవి - శంకరరెడ్డి	నాగార్జునరెడ్డి, శ్రావణి లక్ష్మీ

తమ్ముళ్లు - చెల్లెళ్లు	
కొమ్మారెడ్డి వేమారెడ్డి	ఆరుమళ్ళ వెంకట రత్తమ్మ
కొమ్మారెడ్డి శేషిరెడ్డి	తమ్మా కోటేశ్వరి
కొమ్మారెడ్డి సాంబిరెడ్డి	ఈదా జయలక్ష్మీ
కొమ్మారెడ్డి సంజీవరెడ్డి	మున్నంగి శివమ్మ
	ఆళ్ళ కమల కుమారి

మునిమనుమరాళ్ళు, మునిమనుమళ్ళు, మేనల్లుళ్ళు, మేనకోడళ్ళు, మరదళ్ళు, మరుదులు, తోడికోడళ్ళు

కూరపాటి సాంబిరెడ్డి, కోటిరెడ్డి, బక్కిరెడ్డి, నాగబుల్లెమ్మ, తులశమ్మ, సీతారావమ్మ

పెద్దకర్మ: ది. 22-11-2025 శనివారం తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచటమైనది.

గుంటూరు తూర్పు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 41, వంగ 38, బెండ 39, పచ్చిమిర్చి 49, కాకర 30, క్యారెట్ 62, క్యాబేజీ 29, బీర 40, దొండ 64, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 63, దోస 30, పొట్ల 44, చామదుంప 22, మునగ 8, గోంగూర 12, తోటకూర 20, చుక్కకూర 20, కొత్తిమీర 30, బీట్‌రూట్ 41, కీర 29, క్యాప్సికం 79, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 49, సొర 28, అరటి 7. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

రహదారి ఛిద్రం

కొత్తపేట చినమహాలక్ష్మమ్మ ఆలయం వద్ద రహదారి పాడైపోవడంతో ఇబ్బందిగా ఉందని వాహన చోదకులు వాపోతున్నారు. రోడ్డుపై గుంతలు పడటంతోపాటు అక్కడ ఉన్న మ్యాన్‌హోల్ లీకై మురుగు నీరు బయటకొస్తోంది.

- న్యూస్‌టుడే, నెహ్రూనగర్

ఉద్యానవనాల అభివృద్ధికి ప్రణాళిక

పట్టాభిపురం, నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

అయిదేళ్ల వైకాపా పాలనలో ఉద్యానవనాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. నిర్వహణ కూడా లేకపోవడంతో నగర ప్రజలకు ఆహ్లాదం లేకుండాపోయింది. అప్పటి నుంచి ఎదురుచూస్తున్న పలు పార్కుల అభివృద్ధికి కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీపార్కును అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక వివిధ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఉద్యానాలను అభివృద్ధి చేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆహ్లాదభరితంగా తీర్చిదిద్దేందుకు జీఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రాధాన్య క్రమంలో పార్కులకు నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నారు.

కొనసాగుతున్న పనులు

కృష్ణనగర్ పార్కులో ప్రహరీ నిర్మాణ పనులు

కృష్ణనగర్‌లోని చంద్ర రాజేశ్వరరావు పార్కు

ప్రహరీ ఎత్తు తక్కువగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 15 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. రెండు వైపులా ప్రహరీ నిర్మాణం, బోర్డు ఏర్పాటుతో పాటు ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురాబోతున్నారు. ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం, గేట్లు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయ్యాక పచ్చదనం పనులు చేపట్టనున్నారు.

శ్యామలానగర్ పార్కు

ఇక్కడ వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, రిజర్వాయర్ల పైకి పిల్లలు ఎక్కకుండా ఉండేందుకు గ్రిల్స్ గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం రూ.7 లక్షలు వరకు వెచ్చిస్తున్నారు.

ఉద్యోగనగర్‌లో..

ఈ ప్రాంతంలోని ఉద్యానవనం అభివృద్ధికి ఇప్పటికే రూ.40 లక్షలు వరకు ఖర్చు పెట్టారు. పార్కు ప్రహరీ నిర్మాణం పూర్తి చేశారు. తాజాగా పార్కు కమిటీ సభ్యుల వినతి మేరకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు పచ్చదనంతో తీర్చిదిద్దడంతో పాటు వాకింగ్‌ట్రాక్ వెడల్పు చేయాలని నిర్ణయించారు. పార్కులో వాచ్‌మెన్ ఏర్పాటు, గది నిర్మాణం, వేదిక ఏర్పాటు చేయనున్నారు. దీనికిగాను మొత్తం రూ.75 లక్షల వరకు వెచ్చించనున్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభించనున్నట్లు ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

◆ గతంలో ఇదే పార్కులో వైకాపా ప్రభుత్వం హయాంలో రూ.40 లక్షలు ఖర్చు చేసి ఓపెన్‌జిమ్, క్రీడా పరికరాల వరకు ఏర్పాటు చేసి వదిలేశారు. కనీసం పార్కులో మెరక సక్రమంగా చేయించకపోవడంతో వాకర్లు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో పిచ్చి మొక్కలు పెరిగి పాముల సంచారంతో పార్కులోకి రావాలంటేనే భయం వేసేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ద్వాక్రా యూనిట్ల స్థాపనలో ఇబ్బందులా? పింఛన్ల పంపిణీలో సమస్యలా?

నగర పరిధిలో డ్వాక్రా సంఘాలకు సమస్యలు ఎదురవుతున్నాయా? యూనిట్ల స్థాపనకు ఇబ్బందులేమైనా ఉన్నాయా?

జీవనోపాధుల సెల్ అందిస్తున్న కార్యక్రమాల అమలు క్షేత్రస్థాయిలో ఎలా ఉంది? ఎస్‌హెచ్‌జీ సభ్యులు, వారి కుటుంబాల కోసం ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై సందేహాలున్నాయా? పొదుపు సంఘాలకు సంబంధించి ఏ సమస్యలున్నా ఉపాసెల్ పీవో సింహాచలానికి ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. పింఛన్లకు అర్హత ఉండీ.. రానివారు తమ సమస్యలు తెలియజేయవచ్చు. చేయాల్సిందల్లా సమస్యను క్లుప్తంగా చెప్పడమే.

ఈనాడు మీతోడు

ఉపాసెల్ పీవో సింహాచలంతో 'ఈనాడు' ఫోన్ ఇన్ నేడు

98499 07024 | తేదీ: శనివారం (22.11.2025) | సమయం: ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంట వరకు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ రవీంద్రబాబు, హెచ్‌ఎం మీనాక్షి

ఉపన్యాసాలతో మెప్పించారు..

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బత్తుల మనస్వి (8వ తరగతి) ప్రథమ, కె.జయ శ్రీహర్ష (9వ తరగతి) ద్వితీయ, షేక్ ఖాసింబి ఫిర్దోస్ (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల డైరెక్టర్ ఎం.రవీంద్రబాబు, హెచ్‌ఎం కె.మీనాక్షి బహుమతులు అందించారు.

స్వర్ణభారతి నగర్ నుంచి అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలోని శిల్పారామం పక్కగా ఉన్న చెరువుకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని కమిషనర్ శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన శిల్పారామం, పట్టాభిపురం ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణభారతినగర్ నుంచి అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. పట్టాభిపురంలో ఆక్సిజన్ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీ శిల్పారామం ఛైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి, కార్పొరేటర్ బి.స్వతప్రియ, డీఈఈ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామం వద్ద చెరువు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

☛ ఆర్టీవో కార్యాలయం వద్ద అన్నక్యాంటీన్‌ను కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు.

అడ్డంగా పెడితే రాకపోకలు ఎలా

సీతానగర్ ప్రధాన రహదారిపై పాత గాబు అడ్డంగా వేయడంతో ప్రమాదకరంగా మారింది. పాత రోడ్డు విభాగిని కొంతభాగం పగిలిపోవడంతో అక్కడివాళ్లు సిమెంట్‌తో మరమ్మతులు చేశారు. దాని మీదుగా వాహనాలు వెళ్లకుండా పెద్ద గాబు, పాత సామగ్రిని అడ్డంగా పెట్టారు. వాటికి తగిలి ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

తొలగించండి.. లేదంటే తొక్కించేస్తాం

✦ రెడ్డిపాలెం వద్ద పేదలపై జులుం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలంలో ఉంటున్నారు.. వెంటనే ఖాళీ చేసి నివాసాలను తొలగించండి.. లేకుంటే తొక్కించేస్తాం అంటూ కొంతమంది వ్యక్తులు పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందితో వచ్చి రెడ్డిపాలెంలో పేదల నివాసాల వద్ద జులుం ప్రదర్శించారు. తాము ఖాళీ చేసేది లేదని ఇక్కడే గత 40 ఏళ్లుగా ఉంటున్నామని స్థానికులు వారిని అడ్డుకున్నారు. విషయం తెలిసి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జేసీబీలను నిలువరించి, స్థానికులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల నివాసాలను ఎవరు తొలగించమన్నారంటూ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం బాధితులను వెంట బెట్టుకుని కమిషనర్ పులి శ్రీనివాసులును జీఎంసీ కార్యాలయంలో కలిశారు. పట్టణ ప్రణాళిక విభాగం సీపీ రాంబాబు, ఏసీపీ రెహ్మాన్‌లను పిలిచి పేదలు ఏళ్లుగా నివసిస్తుంటే ప్రైవేటు అనధికార వెంచర్ కోసం ఇళ్లను ఎలా తొలగిస్తారని నిలదీశారు. వాగుపోరంబోకు స్థలంలో స్థానికులు 40 ఏళ్లుగా నివాసాలు కట్టుకుని ఉంటుంటే... దీని పక్కగా మార్గం లేకుండా కొందరు ప్రైవేటు వ్యక్తులు అనధికారికంగా లేఔట్ వేశారన్నారు. దానికి మార్గం లేనందున పేదల ఇళ్లు తొలగించాలని న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇచ్చి ఉత్తర్వులు పొందారన్నారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తాను క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించి పేదలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

నివాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

చిరువ్యాపారులకు అండగా అర్బన్ బ్యాంక్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: శారదాకాలనీ ప్రధాన రహదారి వసంతరాయపురంలో ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖను శుక్రవారం బ్యాంక్ ఛైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అర్బన్ బ్యాంక్ సేవ, మధ్యతరగతి, చిరువ్యాపారులకు అండగా నిలబడుతోందని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిరాల మ్యాని పాల్గొన్నారు.

బ్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నసీర్, ప్రభాకర్, శ్రీనివాసయాదవ్

ఎండీఎం డ్రగ్స్ వెనుక ఎవరున్నారో నిగ్గు తేలుస్తాం

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: ఎండీఎం డ్రగ్స్ వెనుక ఎవరున్నారో నిగ్గు తేలుస్తామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ చెప్పారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గంజాయి, ఎండీఎం వంటి మాదక ద్రవ్యాల వల్ల పిల్లలు పెడదోవ పడుతున్నారని, వీటికి అడ్డుకట్ట వేయాలని పలువురు మహిళలు వినతిపత్రం అందజేశారు. ఎండీఎం డ్రగ్స్ వెనుక కొంతమంది వైకాపా నాయకుల మూలా ఉందని వాపోయారు. ఆయన స్పందిస్తూ గత వైకాపా ప్రభుత్వంలో కొంతమంది నేతలు స్వార్థంతో యువతకు డ్రగ్స్ అలవాటు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈగల్ టీమ్ ద్వారా ముఠాలను జల్లెడ పడుతున్నామన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలపై సమాచారం ఉంటే తన కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై ప్రజలు విన్నవించారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయండి

గుంటూరు నేరవార్తలు: వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. శుక్రవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా తేమ శాతం అధికంగా ఉంటోందని తిరస్కరించడం సరికాదన్నారు. తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ, నాయకులు కృష్ణ, నాగేశ్వరరావు, నీలాంబరం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగమల్లేశ్వరరావు, రామకృష్ణ, పాశం రామారావు, కృష్ణ

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

నెహ్రూనగర్: రైలుపేటలోని దేవాదాయశాఖకు చెందిన పాదర్తి వెంకన్నగారి సత్రంలో శుక్రవారం వెంకన్న సంస్మరణ సభ నిర్వహించారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పొరేటర్ పోతురాజు సమత చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉపకార వేతనాలు అందించారు. రూ. 5 వేల చొప్పున 30 మందికి రూ. 1.50 లక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్రం ఈవో రామ్‌శెట్టి కృష్ణారావు, వెంకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు అందిస్తున్న కార్పొరేటర్ సమత చంద్రశేఖర్, ఈవో కృష్ణారావు

ఉద్యోగుల గ్రీవెన్స్‌పై ప్రత్యేక దృష్టి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల నుంచి అందే గ్రీవెన్స్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అదనపు కమిషనర్ సీహెచ్ ఓబులేసు సూచించారు. శుక్రవారం కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కౌన్సిల్ హాల్‌లో కార్మికులు, ఉద్యోగుల నుంచి సమస్యలు, అర్జీలు స్వీకరించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ... జీతాలు, ఇతర అలవెన్స్‌ల సమస్యలపై కార్మికులు గ్రీవెన్స్‌లో నేరుగా తమ దృష్టికి తేవాలని చెప్పారు. యూనియన్ నాయకుడు మధుబాబు మాట్లాడుతూ.. జీఎంసీ ఆప్కాస్ కార్మికులకు యాక్సిస్ బ్యాంకులో ఖాతాలను వేగంగా తెరిచి జీతాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఐటీయూసీ నాయకుడు మాల్యాద్రి మాట్లాడుతూ చనిపోయిన ఆప్కాస్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రీవెన్స్ ఉదయం 11 గంటలకు నిర్వహించాలని కోరారు. డీసీ సీహెచ్. శ్రీనివాస్, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజరు బాలాజీబాష, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

కార్మికుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఓబులేసు

తవ్వేశారు.. వదిలేశారు

కార్పొరేషన్ అధికారుల తీరు పాతగుంటూరు మణిహోటల్ సెంటర్‌వాసులకు కొత్త చిక్కుల్ని తెచ్చి పెడుతోంది. కొద్దిరోజుల కిందట అధికారులు ఈ ప్రాంతంలో అభివృద్ధి పనుల్లో భాగంగా ఇళ్లు, దుకాణాల ఎదుట తవ్వించారు. అప్పటి నుంచి స్థానికులు ఇళ్లల్లోకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది చెక్కలతో బల్లకట్టలు ఏర్పాటు చేసుకొని రాకపోకలు కొనసాగిస్తున్నారు.

-న్యూస్‌టుడే, పట్నంబజారు

26న వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య కల్యాణోత్సవం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాత గుంటూరు మెయిన్‌రోడ్డులోని శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 26న కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు పాదర్తి శివన్నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటలకు గణపతి పూజలు, ప్రత్యేక అభిషేకాలు ఉంటాయన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC గుంటూరు బ్రాంచ్, 28-1-52, కన్నవారితోట, గుంటూరు-522004.

చర / స్థిరాస్తి ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

ఇ.ఎమ్.డి (ధరావత్తు) & ఆన్‌లైన్ డాక్యుమెంట్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 26.12.2025, సాయంత్రం గం. 04-00 లకు

[illegible]

రిజర్వు ధర : రూ.15,44,400/- ధరావత్తు : రూ.1,54,440/-

బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఇ-వేలం తేది సమయం: 26.12.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపులతో)

[illegible]

తేది : 19.11.2025, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఓటర్ల జాబితా సవరణ నిలిపేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేటలోని కార్యాలయంలో మాట్లాడారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా సవరణ చేయడం చట్టవిరుద్ధమన్నారు. ఈ మేరకు వినతిపత్రాన్ని రాష్ట్ర ఎన్నికల అధికారికి అందజేశామని చెప్పారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. మావోయిస్టు నాయకుడు హిడ్మాను పట్టుకుని ఎన్‌కౌంటర్ పేరుతో చంపడం దుర్మార్గమన్నారు. నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ నగరంలో యువతలో గంజాయి వినియోగం ఆందోళనకర స్థాయికి చేరిందని చెప్పారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నవంబరు 26న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న అజయ్‌కుమార్, అరుణ్‌కుమార్, హనుమంతరావు

24న రాజ్యాంగ అవగాహనపై సెమినార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యార్థులు, మహిళలకు రాజ్యాంగంపై అవగాహన సెమినార్ ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలో ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జాషువా, పూలే, పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో 24న బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగే సెమినార్‌లో బాలల కోసం రాజ్యాంగ ప్రవేశిక పుస్తక ఆవిష్కరణ జరుగుతుందని లక్ష్మణరావు చెప్పారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, వివిధ సంఘాల నాయకులు జయసుధ, చిష్టి పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి, విల్సన్, జయసుధ, చిష్టి

ఘనంగా పోలేరమ్మ తిరునాళ్లు

పట్నంబజారు: పాత గుంటూరు మాచిరాజువారి వీధిలోని పోలేరమ్మ దేవస్థానం వద్ద శుక్రవారం ద్వితీయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మవారి దేవస్థానం వద్ద పొంగళ్లు పొంగించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమపూజలు చేశారు.

ముగిసిన కార్తీక పూజలు

పట్నంబజారు: పాతగుంటూరులోని అగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం కార్తికమాస ముగింపు పూజలు జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామికి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరులో అరటిబొత్తులతో దీపారాధన చేసి పోలిమ్మను నీటిలో వదిలారు.

నిర్వాహకులు ఏర్పాటు చేసిన కోనేరు

విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు పరిశ్రమ కార్మికుల వల్ల నష్టాలబాట పట్టిందనడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి సొంత గనులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలను కొనసాగించాలన్నారు. నగర కన్వీనర్‌గా బి.ముత్యాలరావు, కో కన్వీనర్‌గా కట్లగుంట శ్రీనివాసరావు సహా మొత్తం 17 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సత్యనారాయణ, రాధ, నళినీకాంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

శ్రద్ధాంజలి

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి ఆరాధ్య దైవం, ఆదర్శ గృహిణిగా, బంధుమిత్రులకు అభిమాన పాత్రురాలిగా మెలిగిన శ్రీమతి ఆరె రాములమ్మ గారి మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : ఆరె రాములు

కుమారులు - కోడళ్ళు: ఆరె నాగ ప్రసాద్ - వీరమ్మ, ఆరె గణచంద్ర - ఈశ్వరమ్మ

కుమార్తెలు-అల్లుళ్ళు: పోసా నాగమల్లేశ్వరి - రామారావు, కటికని రామలక్ష్మమ్మ - రామాంజనేయులు (లేటు), చింతం నారాయణమ్మ - శ్రీనివాసరావు మరియు మనుమలు & మనుమరాళ్ళు

కీ॥శే॥ శ్రీమతి ఆరె రాములమ్మ గారు మరణం: 12-11-2025

పెద్దకర్మ: ది.22-11-2025 శనివారం మా స్వగృహము 7/2 చంద్రమౌళినగర్, గుంటూరు నందు జరుగును. సెల్: 70326 30843 & 97046 62688

ప్రథమ వర్ధంతి నివాళులు

కీ॥శే॥ శ్రీ కర్నాటి నాగేశ్వరరావు గారు

మమతానురాగాలను, ఆప్యాయతను మా అందరికి పంచి మా ఉన్నతికి నిరంతరం పాటుపడ్డారు. మీరు లేని లోటు ఎన్నటికి తీరనిది. భౌతికంగా మీరు మా మధ్య లేకున్నా మీ జ్ఞాపకాలు మా హృదయాలలో సదా పవిత్రంగా ఉంటాయి. మీ పవిత్రాత్మకు శాంతికలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ.. ప్రథమ వర్ధంతి నివాళులర్పిస్తున్నాం.

జననం: ది.10-07-1965 మరణం: ది.02-12-2024

కీ॥శే॥ శ్రీ కర్నాటి నాగేశ్వరరావు గారు

శ్రీనాథ్ గ్రూపు సంస్థల మేనేజింగ్ డైరెక్టర్

భార్య : కర్నాటి పద్మ

కుమారుడు-కోడలు: కర్నాటి శ్రీకర్-మౌనిక	కుమారుడు : కర్నాటి శ్రీనాథ్
శ్రీనాథ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్నాటక	కారంపూడి కోల్డ్ స్టోరేజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కారంపూడి, పల్నాడు జిల్లా
ENNESS REALTY Andhra Pradesh Telangana Karnataka	శ్రీ వెంకటరమణ స్టోన్ క్రషర్స్ వంకాయలపాడు, పల్నాడు జిల్లా

ప్రథమ వర్ధంతి : ది.22-11-2025 శనివారం ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం లోని కె.ఎన్.ఆర్. ఎస్టేట్ నందు జరుగును. కావున తెలియపర్చటమైనది.

KALYANI ADS

గుంటూరు పశ్చిమ

డ్వాక్రా యూనిట్ల స్థాపనలో ఇబ్బందులా? పింఛన్ల పంపిణీలో సమస్యలా?

నగర పరిధిలో డ్వాక్రా సంఘాలకు సమస్యలు ఎదురవుతున్నాయా? యూనిట్ల స్థాపనకు ఇబ్బందులేమైనా ఉన్నాయా?

జీవనోపాధి సెల్ అందిస్తున్న కార్యక్రమాల అమలు క్షేత్రస్థాయిలో ఎలా ఉంది. ఎస్‌హెచ్‌జీ సభ్యుల, వారి కుటుంబాల కోసం ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై సందేహాలున్నాయా? పొదుపు సంఘాలకు సంబంధించి ఏ సమస్యలున్నా ఉపాసెల్ పీవో సింహాచలానికి ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. పింఛన్ల అర్హత ఉండీ రానివారు తమ సమస్యలు తెలియజేయవచ్చు. చేయూత లబ్ధిదారులు సమస్యను క్లుప్తంగా చెప్పవచ్చు.

ఈనాడు మీతోడు

ఉపాసెల్ పీవో సింహాచలంతో 'ఈనాడు' ఫోన్ ఇన్ నేడు

98499 07024 | తేదీ: శనివారం (22.11.2025) | సమయం: ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంట వరకు

పార్కుల అభివృద్ధికి ప్రణాళిక

పట్టాభిపురం, నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

అయిదేళ్ల వైకాపా పాలనలో ఉద్యానవనాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. నిర్వహణ కూడా లేకపోవడంతో నగర ప్రజలకు ఆహ్లాదం లేకుండాపోయింది. అప్పటి నుంచి ఎదురుచూస్తున్న పలు పార్కుల అభివృద్ధికి కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీపార్కును అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక వివిధ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఉద్యానాలను అభివృద్ధి చేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆహ్లాదభరితంగా తీర్చిదిద్దేందుకు జీఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రాధాన్య క్రమంలో పార్కులకు నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నారు.

కృష్ణనగర్‌లోని చంద్ర రాజేశ్వరరావు పార్కు: ప్రహరీ ఎత్తు తక్కువగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.15 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. రెండు వైపులా ప్రహరీ నిర్మాణం, బోర్డు ఏర్పాటుతో పాటు ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురాబోతున్నారు.

కొనసాగుతున్న పనులు

ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం, గేట్లు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయ్యాక పచ్చదనం పనులు చేపట్టనున్నారు.

శ్యామలానగర్ పార్కు: ఇక్కడ వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, రిజర్వాయర్ల పైకి పిల్లలు ఎక్కకుండా ఉండేందుకు గ్రిల్స్ గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం రూ.7 లక్షలు వరకు వెచ్చిస్తున్నారు. ఈ పనులు పూర్తయితే వాకర్స్‌కు ఎంతో ఉపయోగకరం.

కృష్ణనగర్ పార్కులో ప్రహరీ నిర్మాణ పనులు

ఉద్యోగనగర్ ఉద్యానవనం: ఈ ప్రాంతంలోని ఉద్యానవనం అభివృద్ధికి ఇప్పటికే రూ.40 లక్షలు వరకు ఖర్చు పెట్టారు. పార్కు ప్రహరీ నిర్మాణం పూర్తి చేశారు. తాజాగా పార్కు కమిటీ సభ్యుల వినతి మేరకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు పచ్చదనంతో తీర్చిదిద్దడంతో పాటు వాకింగ్ ట్రాక్ వెడల్పు చేయాలని నిర్ణయించారు. పార్కులో వాచ్‌మెన్ ఏర్పాటు, గది నిర్మాణం, వేదిక ఏర్పాటు చేయనున్నారు. దీనికిగాను మొత్తం రూ.75 లక్షల వరకు వెచ్చించనున్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభించనున్నట్లు ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

◆ గతంలో ఇదే పార్కులో వైకాపా ప్రభుత్వం హయాంలో రూ.40 లక్షలు ఖర్చు చేసి ఓపెన్‌జిమ్, క్రీడా పరికరాల వరకు ఏర్పాటు చేసి వదిలేశారు. కనీసం పార్కులో మెరక సక్రమంగా చేయించకపోవడంతో వాకర్లు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో పిచ్చి మొక్కలు పెరిగి పాముల సంచారంతో పార్కులోకి రావాలంటేనే భయం వేసేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 48, వంగ (సన్నాలు) 48, బెండ 40, పచ్చిమిర్చి 38, కాకర 44, బీర 46, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 30, క్యారెట్ 60, దొండ 63, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 63, దోస 32, సొర 28, పొట్ల 40, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 85, చామదుంప 24, మునగ 12, బీట్‌రూట్ 43, కీరదోసకాయ 29, బీన్స్ 50, క్యాప్సికమ్ 79, కొత్తిమీర 25, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయండి

గుంటూరు నేరవార్తలు: వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముప్పన వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా తేమ శాతం అధికంగా ఉంటోందని తిరస్కరించడం సరికాదన్నారు. తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ, నాయకులు కృష్ణ, నాగేశ్వరరావు, నీలాంబరం పాల్గొన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్‌పై ప్రత్యేక దృష్టి



కార్మికుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఓబులేసు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల నుంచి అందే గ్రీవెన్స్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అదనపు కమిషనర్ సీహెచ్.ఓబులేసు సూచించారు. శుక్రవారం కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కౌన్సిల్ హాల్‌లో కార్మికులు, ఉద్యోగుల నుంచి సమస్యలు, అర్జీలు స్వీకరించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ... జీతాలు, ఇతర అలవెన్స్‌ల సమస్యలపై కార్మికులు గ్రీవెన్స్‌లో నేరుగా తమ దృష్టికి తేవాలని చెప్పారు. యూనియన్ నాయకుడు మధుబాబు మాట్లాడుతూ.. జీఎంసీ ఆప్కాస్ కార్మికులకు యాక్సిస్ బ్యాంకులో ఖాతాలను వేగంగా తెరిచి జీతాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఐటీయూసీ నాయకుడు మాల్యాద్రి మాట్లాడుతూ చనిపోయిన ఆప్కాస్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రీవెన్స్ ఉదయం 11 గంటలకు నిర్వహించాలని కోరారు. డిప్యూటీ సీహెచ్.శ్రీనివాస్, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ సుందరరామిరెడ్డి, మేనేజరు బాలాజీబాషా, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పద్య నాటకోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీసరేశ్వర నాట్యమండలి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన పద్య నాటకోత్సవాలు శుక్రవారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర పౌరాణిక పద్య నాటక ఘట్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిట్టాల సతీష్‌పాల్, బి.అప్పారావు తదితరులు పాత్రోచితంగా నటించి ప్రశంసలందుకున్నారు. ఆదివేదికపై జరిగిన సభకు సంస్థ అధ్యక్షుడు బి.రాజారావు అధ్యక్షత వహించారు. ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు నాగేశ్వరరావు, తిరుపతయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం పలు సాంస్కృతిక సంస్థల నిర్వాహకుడు జి.మల్లికార్జునరావును నిర్వాహకులు సత్కరించారు.

మల్లికార్జునరావును సత్కరిస్తున్న తిరుపతయ్య, మస్తానయ్య తదితరులు

కార్డుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

మాట్లాడుతున్న డీఎస్‌వో పద్మ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: చౌక ధరల దుణాలకు సరకుల కోసం వచ్చిన కార్డుదారులతో డీలర్లు మర్యాదగా ప్రవర్తించాలని, దురుసుగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని డీఎస్‌వో కోమలి పద్మ అన్నారు. బ్రాడీపేటలోని రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో గుంటూరు పశ్చిమ మండలం చౌక ధరల దుకాణాల డీలర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పద్మ మాట్లాడుతూ చౌక ధరల దుకాణాల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎవరైనా కార్డుదారు దుకాణం మూసి ఉందని ఫిర్యాదు చేస్తే వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో నగర ఇన్‌ఛార్జి సీఎస్‌డీటీ వెంకట్రావు, డీలర్లు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు అండగా అర్బన్ బ్యాంక్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: శారదాకాలనీ ప్రధాన రహదారి వసంతరాయపురంలో ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖను శుక్రవారం బ్యాంక్ ఛైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అర్బన్ బ్యాంక్ పేద, మధ్యతరగతి, చిరువ్యాపారులకు అండగా నిలబడుతోందని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు మద్దిరాల మ్యానీ పాల్గొన్నారు.

కొమ్మలు నరికి.. రోడ్డుపై వదిలేస్తే ఎలా..?

కలెక్టరేట్ ఎదుట పోస్టాఫీస్ కార్యాలయం పక్క నుంచి జేసీ, ఎస్పీ బంగ్లాల వైపు వెళ్లే రోడ్డు పక్కనున్న చెట్ల కొమ్మలు పెరిగి విద్యుత్తు తీగలపై పడడంతో ఆ శాఖ అధికారులు కొట్టివేయించారు. అయితే వాటిని అక్కడే వదిలేయడంతో కలెక్టర్ బంగ్లా వైపు నుంచి పోస్టాఫీసు వైపు వచ్చే వాహనాలు, కలెక్టరేట్ ఎదుట నుంచి వచ్చేవారు.. ఎదురెదురుగా వచ్చినప్పుడు కొమ్మలను తప్పించుకుని వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దక్షిణ డివిజన్ డీఎస్పీ, సాంఘిక సంక్షేమ శాఖ సమన్వయకర్త కార్యాలయం, ఐటీఏ కార్యాలయాలతో పాటు అధికారుల క్వార్టర్లు ఉండడంతో ఉద్యోగులు, సందర్శకులు వాహనాలపై వస్తున్నప్పుడు కొమ్మలను దాటుకుని వెళ్లేందుకు దారి లేని పరిస్థితి నెలకొంది. రోడ్డుపై చెట్ల కొమ్మలను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు(గుంటూరు)

అడుగుకో గుంత.. రాకపోకలకు చింత

లాడ్జికూడలి నుంచి అమరావతి రోడ్డు మార్గంలో అడుగుకో గుంత అన్న తీరుగా మారింది. దీంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రద్దీ సమయంలో గుంతల్లో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురికావాల్సి వస్తోందని చోదకులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గోరంట్ల

నడిరోడ్డుపైకి నీటి వాల్వ్ సంపు

గోరంట్ల ప్రధాన కూడలి వద్ద ప్రధాన రోడ్డుపైకి నీటి సరఫరా వాల్వ్ సంపు ఉంది. అమరావతి రోడ్డు గోరంట్ల కూడలిలో విశాలంగా ఉన్నా.. వాల్వ్ సంపు రోడ్డుపైకి ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు అంటున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటికైనా సంపును రోడ్డు పక్కకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గోరంట్ల

అభిషేకాలు.. యాగ పూర్ణాహుతి

గుంటూరు సాంస్కృతికం: మారుతి నగర్‌లోని కంచి కామకోటి పీఠ భారతి దేవాలయ ప్రాంగణంలో గత నెల 21వ తేదీ నుంచి నిర్వహించిన కార్తిక మాస మహోత్సవాలు శుక్రవారం నాటి పూర్ణాహుతితో ముగిశాయి. నిత్యం గంగా గౌరీ సమేత గౌరీశంకర్ స్వామికి అభిషేకాలు, సహస్ర లింగార్చనలు, దీపాలంకరణలు, కల్యాణం తదితర కార్యక్రమాలు జరిగాయి. మహారుద్ర హవనం, పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిశాయి. ఆలయ పాలకమండలి సభ్యులు కొర్రపాటి రామారావు తదితరులు రుద్ర హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

చిమ్మచీకట్లు.. భయంభయంగా రాకపోకలు

నగరంపాలెం, న్యూస్‌టుడే: శంకర్ విలాస్ పైవంతెన నిర్మాణం నేపథ్యంలో పాత వంతెనను కూల్చివేసిన సంగతి తెలిసిందే. జీజీహెచ్ అత్యవసర వైద్యసేవల విభాగం సమీపంలోనూ పనులు జరుగుతున్న తరుణంలో ప్రధాన రహదారిలోని స్తంభాలపై దీపాలకు విద్యుత్తును తొలగించడంతో చిమ్మచీకటి అలుముకొంది. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు ఆసుపత్రిలోకి వెళ్లేందుకు రాత్రి సమయంలో భయాందోళనలకు గురవుతున్నారు. అర్ధరాత్రి ఏ అవసరమున్నా బయటకు రావల్సిందే. దీంతో మందుబాబులు, దొంగలు, గంజాయి బ్యాచ్‌తో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని రోగుల సహాయకులు వాపోతున్నారు. పైవంతెన కూల్చివేసి పనులు ప్రారంభించిన దగ్గర నుంచి రాత్రి వేళల్లో కనుచూపు మేర వీధి లైట్లు లేకపోవడం.. పోలీసు పెట్రోలింగ్ వాహనాలు కూడా తిరగకపోవడంతో రోగుల సహాయకులు భీతిల్లుతున్నారు. అధికారులు స్పందించి వీధి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుని, రాత్రి వేళల్లో పోలీసు రక్షక్ వాహనాలు తిరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జీజీహెచ్ అత్యవసర వైద్యసేవల విభాగం సమీపంలో అంధకారంగా ప్రధాన రహదారి

ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి తదితరులు

24న రాజ్యాంగ అవగాహనపై సెమినార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యార్థులు, మహిళలకు రాజ్యాంగంపై అవగాహన సెమినార్ ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలో ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జాషువా, పూలే, పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో 24న బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగే సెమినార్‌లో బాలల కోసం రాజ్యాంగ ప్రవేశిక పుస్తక ఆవిష్కరణ జరుగుతుందని లక్ష్మణరావు చెప్పారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, వివిధ సంఘాల నాయకులు జయసుధ, చిష్టి పాల్గొన్నారు.

తొలగించండి.. లేదంటే తొక్కించేస్తాం

రెడ్డిపాలెం వద్ద పేదలపై ప్రణాళిక సిబ్బంది జులుం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలంలో ఉంటున్నారు.. వెంటనే ఖాళీ చేసి నివాసాలను తొలగించండి.. లేకుంటే తొక్కించేస్తాం అంటూ కొంతమంది వ్యక్తులు పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందితో వచ్చి రెడ్డిపాలెంలో పేదల నివాసాల వద్ద జులుం ప్రదర్శించారు. తాము ఖాళీ చేసేది లేదని ఇక్కడే గత 40 ఏళ్లుగా ఉంటున్నామని స్థానికులు వారిని అడ్డుకున్నారు. విషయం తెలిసి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జేసీబీలను నిలువరించి, స్థానికులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల నివాసాలను ఎవరు తొలగించమన్నారంటూ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం బాధితులను వెంటబెట్టుకుని కమిషనర్ పులి శ్రీనివాసులును జీఎంసీ కార్యాలయంలో కలిశారు. పట్టణ ప్రణాళిక విభాగం సీపీ రాంబాబు, ఏసీపీ రెహ్మాన్‌లను పిలిచి స్థలం పరిస్థితి ఏమిటని, పేదలు ఏళ్లుగా నివసిస్తుంటే ప్రైవేటు అనధికార వెంచర్ కోసం ఇళ్లను ఎలా తొలగిస్తారని నిలదీశారు. అనధికార ప్రైవేటు లేఅవుట్ కోసం ఎందుకు అత్యుత్సాహమని అధికారుల తీరును ఆక్షేపించారు. వాగుపోరంబోకు స్థలంలో స్థానికులు 40 ఏళ్లుగా నివాసాలు కట్టుకుని ఉంటుంటే... దీని పక్కగా మార్గం లేకుండా కొందరు ప్రైవేటు వ్యక్తులు అనధికారికంగా లేఔట్ వేశారన్నారు. దానికి మార్గం లేనందున పేదల ఇళ్లు తొలగించాలని న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇచ్చి ఉత్తర్వులు పొందారన్నారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తాను క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించి పేదలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

నివాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? నవభారత్‌నగర్ 2వ లైన్‌లో జీపీ హార్మోనీ అపార్ట్‌మెంట్ వద్దకు వారం రోజుల నుంచి ఇంటింటి చెత్త తీసుకువెళ్లేవారు రావడం లేదు. దీంతో చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. -స్థానికులు

✔ పారిశుద్ధ్య సిబ్బంది రోజూ చెత్త తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. -ఎన్‌వీఎస్ ప్రసాద్, శానిటరీ సూపర్‌వైజర్

చెత్త నిల్వల తొలగింపు: కన్నవారితోట వైద్య కళాశాల రోడ్డులో ట్యాంకుల దగ్గర రహదారిపై చెత్త నిల్వలు పేరుకుపోయాయి. దుర్వాసన, దోమల బెడద అధికమైంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ సూపర్‌వైజర్ అంగడి రాజేష్ దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి రహదారిపై చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

స్పందనకు వందనం

24న అథ్లెటిక్స్ లీగ్ పోటీలు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో జిల్లా స్థాయి అస్మిత అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. పోటీలకు సంబంధించి అండర్-14, అండర్-16 బాలికలు పాల్గొనే క్రీడాంశాల వివరాలతో కూడిన పోస్టర్లను అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాలలో డైరెక్టర్ పీఎం ప్రసాద్, ప్రిన్సిపల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ నర్సిరెడ్డిలతో కలిసి జీవీఎస్ ప్రసాద్ ఆవిష్కరించారు. అస్మిత లీగ్ దేశ వ్యాప్తంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ యూత్ స్పోర్ట్స్ సౌజన్యంతో లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని దేశ వ్యాప్తంగా ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో జరిగే పోటీలకు పంపుతామన్నారు. జిల్లా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌వోడీలు సుస్మితా చౌదరి, నాగాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరించిన ప్రసాద్, సుబ్బారావు తదితరులు

ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సూచించారు. రహదారి భద్రత కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగింది. అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించాలన్నారు. సంబంధిత ప్రాంతాల్లో ఎందుకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో ఆరా తీసి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ద్విచక్ర వాహనచోదకులు విధిగా శిరస్త్రాణం ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మితిమీరిన వేగంతో ప్రయాణించే వాహనచోదకులపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై నిఘా ఉంచాలని చెప్పారు. తరచుగా తనిఖీలు నిర్వహిస్తుండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవిన్యు అధికారి ఖాజావలి, రవాణా శాఖ ఉపకమిషనర్ సీతారామిరెడ్డి, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

స్వర్ణభారతి నగర్ నుంచి అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలోని శిల్పారామం పక్కగా ఉన్న చెరువుకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని కమిషనర్ శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన శిల్పారామం, పట్టాభిపురం ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణ భారతినగర్ నుంచి అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. పట్టాభిపురంలో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీ శిల్పారామం ఛైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి, కార్పొరేటర్ బి.స్మితపద్మజ, డీఈఈ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ☛ ఆర్టీవో కార్యాలయం వద్ద అన్నక్యాంటీన్‌ను కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు.



శిల్పారామం వద్ద చెరువు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

ఉపన్యాసాలతో మెప్పించారు..

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బత్తుల మనస్వి (8వ తరగతి) ప్రథమ, కె.జయ శ్రీహర్ష (9వ తరగతి) ద్వితీయ, షేక్ ఖాసింబి ఫిర్‌దోస్ (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల డైరెక్టర్ ఎం.రవీంద్రబాబు, హెచ్ఎం కె.మీనాక్షి బహుమతులు అందించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ రవీంద్రబాబు, హెచ్ఎం మీనాక్షి

ఓటర్ల జాబితా సవరణ నిలిపేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేటలోని కార్యాలయంలో మాట్లాడారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా సవరణ చేయడం చట్టవిరుద్ధమన్నారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ నగరంలో యువతలో గంజాయి వినియోగం ఆందోళనకర స్థాయికి చేరిందని చెప్పారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నవంబరు 26న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



(c) eenadu

కాణిస్తే సరి.. కాదంటే కొర్రీ

కుటుంబ సభ్యత్వ ధ్రువపత్రం జారీకి వసూళ్లు

ఇబ్రహీంపట్నం మండలంలో తెదేపా గ్రామ స్థాయి నాయకుడు ఒకరు ఇటీవల ఫ్యామిలీ నంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసేందుకు వీఆర్వో దగ్గరకు వెళ్లారు. ఆయన మరో రెవెన్యూ అధికారితో మంతనాలు చేసి రూ.10 వేలు ఇస్తేనే ధ్రువపత్రమన్నారు. మీకెందుకు సొమ్ము ఇవ్వాలని సదరు నాయకుడు ప్రశ్నించగా ఇక్కడ ఇంతేనండి అని బదులిచ్చారు. నాయకుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వ్యవహారం బయటపెట్టడంతో వారికి పత్రం ఇచ్చారు.

మొవ్వ మండలంలో ఓ రెవెన్యూ అధికారి కుటుంబ సభ్యుల ధ్రువపత్రం జారీలో అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఆయన పరిధిలో ఏ దరఖాస్తు వచ్చినా కనీస పరిశీలన లేదు. రూ.10 వేల వరకు వసూలు చేసి విచారణ లేకుండా ఒక్క రోజులో పత్రం ఇస్తున్నారు. లొసుగులు ఉంటే రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారు. నెలలో పదుల సంఖ్యలో పత్రాలు జారీ చేస్తున్నారంటే దందా ఏపాటిదో తెలుస్తోంది.

ఈనాడు, అమరావతి

ఫ్యామిలీ నంబర్ సర్టిఫికెట్ జారీ.. ముడుపులిస్తేనే ఆమోద ముద్ర అన్నట్లు సాగుతోంది. కనీస పరిశీలన, విచారణ లేకుండా మామూళ్లు ఇవ్వడమే అర్హతగా వ్యవహారం సాగుతోంది. చాలా మంది తహసీల్దార్లు వెనకుండి.. వీఆర్వోలు, ఆర్‌ఐల ద్వారా కథ నడిపిస్తున్నారు. అడ్డగోలుగా జారీ చేస్తున్న పత్రాలతో ఆయా కుటుంబ సభ్యుల మధ్య అనేక వివాదాలు తలెత్తుతున్నాయి.

చాలా కీలకం...

మరణించిన వ్యక్తికి చెందిన ఆస్తులు, బీమా పొందడానికి మిగిలిన కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ నంబర్ సర్టిఫికెట్ చాలా కీలకం. దరఖాస్తు చేశాక స్థానిక రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చుట్టుపక్కల వారిని, కుటుంబ సభ్యులను విచారణ చేయాలి. చనిపోయిన వారికి వీరు కాకుండా ఇతర వారసులు, ఉన్నారా లేదా అని పరిశీలించాలి.

★ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ★ కృష్ణా కలెక్టర్‌ను చరవాణి ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

వీరికి కాసులే ముఖ్యం..

ఇవేవి లేకుండానే ఆమ్యామ్యాలు తీసుకుని ఒక్క రోజులోనే ఇచ్చేస్తున్నారు. ఒక్కో పత్రానికి సవ్యంగా ఉంటే రూ.10 వేలు.. అవకతవకలు ఉంటే రూ.50 వేల వరకు దండుకుంటున్నారు. ఇందులో వీఆర్వోలు పాత్రధారులు కాగా తహసీల్దార్లు సూత్రధారులుగా కథ నడిపిస్తున్నారు. సొమ్ములో వాటాలు వేసుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమితోనే దందా నడుస్తోందని ప్రజల వాపోతున్నారు.

ఆయేషామీరా హత్య కేసు విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: సంచలనం సృష్టించిన ఆయేషామీరా హత్య కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. విజయవాడలో సీబీఐ కేసులు విచారించే ప్రత్యేక కోర్టులో శుక్రవారం విచారణకు వచ్చింది. కోర్టు ఆదేశం మేరకు పునర్విచారణ నివేదికను మృతురాలి తల్లిదండ్రులకు అందజేశామని సీబీఐ తరఫు న్యాయవాది గోపీనాథ్ చెప్పారు. కేసు హైకోర్టు పరిధిలో ఉన్నందున.. అక్కడి నుంచి ఆదేశాలు రావాల్సి ఉందనీ, ఇందుకు విచారణ వాయిదా వేయాలని కోరారు. దీంతో సీబీఐ కోర్టు న్యాయాధికారి అన్నపూర్ణ.. తదుపరి విచారణను వచ్చే నెల 19కి వాయిదా వేశారు.

నిర్మాణ నిపుణత.. తరగని నాణ్యత

కంకిపాడు-గన్నవరం రహదారిపై రైవస్ కాలువపై వంతెనను 1939 అక్టోబరు 30న అప్పటి కృష్ణాజిల్లా బోర్డు అధ్యక్షుడు వై.శివరామప్రసాద్ బహదూర్ జమీందార్ ప్రారంభించారు. ఒక్కో వాహన గరిష్ఠ బరువు(సామర్థ్యం) 10 టన్నులు, రోజుకి 200 వాహనాల రాకపోకలు అంచనాతో నిర్మించారు. విజయవాడ నగరానికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం.. త్వరితగతిన అభివృద్ధి చెందడంతో ప్రస్తుతం రోజుకు 5వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. సుమారు 50 టన్నుల బరువున్న రబ్బీష్, కంకర, ఇసుక టిప్పర్లు నిత్యం వందల సంఖ్యలో నడుస్తున్నాయి. అంటే నిర్ధారిత సామర్థ్యానికి ఐదు రెట్లు, వాహనాల సంఖ్య 25 రెట్లు పెరిగింది. వంతెన మనుగడ 50 ఏళ్లుగా అంచనా వేశారు. ఇప్పటి వరకు దాదాపు 5 కోట్ల వాహనాలు రాకపోకలు సాగించవచ్చని అంచనా. శిథిలావస్థకు చేరడంతో గత 20 ఏళ్లుగా ప్రత్యామ్నాయ వంతెన నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. నాటి ఇంజినీరింగ్ నిపుణత, నిర్మాణంలో నాణ్యతతోనే ఇంతకాలం నిలిచిందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. - న్యూస్‌టుడే, కంకిపాడు

నమోనమామి.. సదాస్మరామి

ప్రధాన కూడళ్లు, రహదారుల పక్కన స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకులు, రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండడంతో ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న నేపథ్యంలో నూతన ఆలోచనతో నందిగామలోని గాంధీసెంటర్లో అన్ని విగ్రహాలను ఒకే చోటకు చేర్చారు. ఈ కూడలిలో ఒక ప్రత్యేక వేదిక నిర్మించి రాకపోకలు సాగించే వారందరికీ కనిపించేలా ఎన్టీఆర్, అబ్దుల్ కలాం, ఇందిరా గాంధీ, డా.బి.ఆర్.అంబేడ్కర్, భగత్‌సింగ్ తదితర పదిమందికి పైగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. - ఈనాడు, అమరావతి

నవయువ రాకెట్టు.. గగనాన మెరిసేట్టు..

❖ అంతరిక్ష ప్రయోగాలపై విద్యాలయాల్లో ఆసక్తి పెంపు

ఈనాడు, అమరావతి: అంతరిక్షం... అంతుపట్టని బ్రహ్మ పదార్థం.. ఎన్నో ఆసక్తుల సమ్మేళనం.. పిల్లలకైతే ఎంతో తెలుసుకోవాలన్న ఉత్సుకత. సరైన అవగాహన లేకపోవడం, మార్గనిర్దేశకత్వం చేసేవారు లేక ఈ రంగాన్ని ఎంచుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు అమరావతిలోని విద్యాలయాలు ముందడుగేస్తున్నాయి. విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై దృష్టి పెట్టాయి. ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు సహా ఇస్రో సహకారంతో విద్యార్థుల్లో అంతరిక్షంపై ఆసక్తి పెంచుతున్నాయి.

వారే స్ఫూర్తి

సూక్ష్మ ఉపగ్రహాలతో రూపకర్తలు

నాలుగేళ్ల క్రితం వర్జిన్ గెలాక్టిక్ యూనిటీ వ్యోమ నౌక ద్వారా అంతరిక్షంలోకి వెళ్లిన భారత సంతతి మహిళగా చరిత్ర సృష్టించారు గుంటూరు బిడ్డ శిరీష బండ్ల. తెనాలికి చెందిన దివ్య సూక్ష్మ ఉపగ్రహాల తయారీలో ప్రతిభ చూపి భళా అనిపించారు. గుంటూరులో స్థిరపడిన కడప వాసి హర్షవర్ధన్ నాసాలో కొలువు సాధించి ప్రశంసలందుకున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకున్న విద్యార్థులను విద్యాలయాలు ప్రోత్సహిస్తున్నాయి. అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎగ్జిబిషన్స్‌తోపాటు విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తోంది. వాతావరణంలో వస్తున్న మార్పులు, అంతరిక్ష పరిశోధనలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ర్యాలీలు చేయిస్తోంది.

❖ కేఎల్‌యులో ఇప్పటికి 11 ఫెమ్టో శాటిలైట్స్‌ను సిద్ధం చేశారు. లాంచ్ చేయడానికి ఇస్రో, కొన్ని ప్రైవేటు అంతరిక్ష పరిశోధనా సంస్థలతోనూ సంప్రదింపులు జరుపుతున్నారు. సౌండింగ్ రాకెట్స్ స్లాట్స్ కోసం వేచి ఉన్నారు. ఎన్ఈసీ కళాశాల విద్యార్థులు గతంలో మినీ రాకెట్ చేసి ప్రయోగించారు.

ఉపగ్రహ ప్రయోగాల్లో...

కేఎల్ యూనివర్సిటీ రెండేళ్ల క్రితం కేఎల్ శాట్ ప్రయోగం చేపట్టగా.. ఈ ఏడాది ఒకేరోజు కేఎల్‌శాట్-2, క్యాన్‌శాట్, కేఎల్ జాక్.. ఉపగ్రహాలను నింగిలోకి ప్రయోగించింది. ఫెమ్టో శాటిలైట్స్ తయారీపై దృష్టి పెట్టింది. కిలోకంటే తక్కువ బరువున్న అతి చిన్న ఉపగ్రహాలే ఈ ఫెమ్టోస్. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్ని పొందే ఉద్దేశంతో వీటి తయారీపై ఆసక్తి చూపుతున్నారు.

ఇస్రో కార్యక్రమాలివే..

స్పేస్ ఆన్ వీల్స్ పేరుతో ప్రత్యేక వాహనాన్ని విద్యార్థుల వద్దకే తీసుకొస్తోంది ఇస్రో. ఏటా యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను దత్తత తీసుకుని ప్రోత్సహిస్తోంది. అమరావతి పరిధిలో ఆర్‌వీఆర్‌జేసీ, విజ్ఞాన్, విట్ ఏపీ, ఎన్ఈసీ.. ఇలా అనేక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు.. విశ్వవిద్యాలయాల్లో ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

ఆర్వీఆర్ జేసీలో అంతరిక్ష వారోత్సవాలు

ఇన్నోవేషన్ హబ్‌తో పారిశ్రామిక నైపుణ్యాలు

ఒప్పంద పత్రం చూపుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా, ఆర్‌టీఐహెచ్ సీఈవో కృష్ణన్, ప్రిన్సిపల్ నాగభాస్కర్ తదితరులు

రామవరప్పాడు: విద్యార్థుల్లో పారిశ్రామిక నైపుణ్యాలు, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్)తో ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, ఆర్‌టీఐహెచ్ సీఈవో జి.కృష్ణన్ సమక్షంలో కళాశాల ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలను ప్రయోగాత్మక పరిష్కారాలుగా మార్చేందుకు ఇన్నోవేషన్ హబ్ తోడ్పడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సి.నాగభాస్కర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల్లో ఆవిష్కరణలు, సమస్యల పరిష్కారం, స్టార్టప్ స్ఫూర్తి, పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించే దిశగా పరస్పర సహకారాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, ఆర్‌టీఐహెచ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

వైకాపా సోషల్ మీడియా కార్యకర్త విజయ్‌భాస్కర్‌రెడ్డి రిమాండ్ పొడిగింపు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: మహిళలు, న్యాయమూర్తులు, కూటమి నేతల కుటుంబాలే లక్ష్యంగా సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డికి డిసెంబరు 5 వరకు రిమాండ్ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన కేసులో ఈ నెల 7న భాస్కర్‌రెడ్డి అరెస్టు కావడంతో కోర్టు 21 వరకు తొలుత రిమాండ్ విధించింది. దీంతో నెల్లూరు కారాగారంలో ఉన్న నిందితుడిని శుక్రవారం వర్చువల్ విధానంలో న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయాధికారి రిమాండ్‌ను పొడిగించారు. కాగా విజయ్‌భాస్కర్‌రెడ్డిని నెల్లూరు జైలుకు సమీపంలోని ఠాణాలో ఈ నెల 22, 23 తేదీల్లో పోలీసులు కస్టడీలోకి తీసుకొని విచారించనున్నారు. మరోవైపు నిందితుడి అరెస్టు సమయంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన కేసులో పీటీ వారంట్ జారీ చేయడంతో వచ్చే నెల 2 తేదీలోపు విజయ్‌భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేసి కోర్టు ఎదుట హాజరుపర్చాలని ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే.

గాజుల ప్రసాదం పంపిణీ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు సందర్భంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనం చేసుకున్న మహిళలకు గాజుల ప్రసాదాన్ని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పర్యవేక్షణలో సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు.

WALK-IN-INTERVIEW

MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT CUM RECOVERIES, ACT ASST., COMPUTER OPERATOR, BID PAYABLE ASST. & OFFICE BOY FOR OUR PROPOSED NEW BRANCH AT JAGGAIAHPET

BUSINESS DEVELOPMENT CUM RECOVERIES ASSISTANTS & BID PAYABLE ASST:

Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience in relevant fields. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/ financial institutions will be given preference.

Act Asst. & Computer Operator:

The Candidate should be graduate and below 30 years of age with either B.Com. (General) or (Computers) and should have thorough knowledge of accounts, computers and good communication skills.

OFFICE BOY -1 POSITION:

SSC Passed male candidate with pleasing personality below 30 years of age.

Note: The selected candidates will have to undergo training at our Vijayawada branch for about 1 to 2 months in all areas of operations of chit fund transactions and thereafter will be posted at our proposed new branch at Jaggaiahpet.

Please attend **WALK-IN-INTERVIEW ON 23rd November, 2025 (SUNDAY) AT OUR VIJAYAWADA BRANCH from 10.30 A.M. to 2.00 P.M.** alongwith latest Resume, xerox copies of certificates/ testimonials, recent colour passport size photographs and copy of Pan Card, Aadhaar card & Bank passbook first page at the following address:

The Senior Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED.
1st Floor, Ammanna Estates, Museum Road, Governorpet, VIJAYAWADA - 520002, A.P
☎ Phone No. 0866-2433270 / 2432870 / 2435280.

వెలుగుల ఖిల్లా.. విలవిల్లా!

"కొండపల్లి ఖిల్లాపై గత తెదేపా జమానాలో రూ.6 కోట్లతో లేజర్‌షో, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ సమకూర్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన యంత్ర పరికరాలను వైకాపా ఏలుబడిలో గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రొజెక్టర్లు, యంత్రాలను రూ.6 లక్షలతో బాగుచేయించింది."

"లేజర్‌షో బాగానే సాగుతున్నా.. మొంథా తుపాను దెబ్బకు మళ్లీ ఆగింది. మూడు ప్రొజెక్టర్లలో రెండు పని చేస్తుండగా, ఒకటి పాడైంది. పర్యాటకులకు అద్వితీయ అనుభూతినిచ్చే ప్రదర్శనను దరిచేర్చేలా.. త్వరగా మరమ్మతులు చేయించాలనే విజ్ఞప్తులు వస్తున్నాయి."

చక్కదిద్దితే పూర్వవైభవమే...!

ఈనాడు, అమరావతి: కొండపల్లి ఖిల్లాకు.. రూ.10.90 కోట్లతో గత తెదేపా ప్రభుత్వంలో అధునాతన సౌకర్యాలను కల్పించారు. కోటను పాలించిన రాజులే.. స్వయంగా వచ్చి.. తమ చరిత తెలిపేలా.. ఆగ్‌మెంటెడ్ రియాలిటీతో ఏర్పాట్లు చేశారు. కోట గోడలపై నిత్యం ప్రదర్శించే.. లేజర్ షో, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని సమకూర్చారు. శిథిలమైన కోట గోడలు, గదులను.. పూర్వం ఏ పదార్థాలను వాడి కట్టారో వాటితోనే బాగుచేశారు. గానుగ సున్నం, బెల్లం, కరక్కాయ నీళ్లను కలిపి నానబెట్టగా వచ్చిన మెటీరియల్‌తో బాగుచేశారు. బెల్లం ఊట, కలబంద, గోగునారలతో కలిపిన మిశ్రమంతో.. అలనాటి రూపాన్ని తెచ్చారు.

సాంకేతిక నిపుణుల కొరత...

జర్మనీ.. అధునాతన, సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన ప్రదర్శన ఇది. దీనికి మరమ్మతులు చేసే నిపుణులు ఇక్కడ లేరు. వారిని దిల్లీ, హైదరాబాద్ నుంచి తేవాలి. అందుకే చిన్న మరమ్మతులొచ్చినా.. నెలలుగా ప్రదర్శన ఆగిపోతోంది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో నిపుణులను తెచ్చి మరమ్మతులు చేయిస్తామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

అధునాతన సొకర్యాలు.. కోటను రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తామని 2019లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పురావస్తు, పర్యాటక శాఖ, కలెక్టర్ నేతృత్వంలో కొండపల్లి ఫోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ పెడతామన్నారు. ఇప్పటికే లేజర్‌షోను 500 మంది కూర్చుని తిలకించేలా తీర్చిదిద్దారు. రాజుల జ్ఞాపకాలు, నాటి గుర్తులు, పెయింటింగ్స్‌ను.. గ్యాలరీల్లో భద్రపరిచారు. దర్బార్‌హాల్ గ్యాలరీని సెంట్రల్ ఏసీ, వైఫైతో అనుసంధానించారు. ఖిల్లాకు ప్రత్యేక యాప్ తయారుచేసి.. గూగుల్ ప్లేస్టోర్‌లో పెట్టారు. యాప్ డౌన్‌లోడ్ చేసి పెయింటింగ్స్ స్కాన్ చేస్తే.. నాటి రాజులే చరితను చెప్పే ఏర్పాట్లు చేశారు.

బంకుల్లో సౌకర్యాలు ఉచితం గురూ..!

ఇవ్వకుంటే ఫిర్యాదు చేయచ్చు

మీకోసం

ఈనాడు, అమరావతి: బంకుల్లో పెట్రోలు కొట్టించుకునే వారిలో చాలా మందికి అక్కడ నిర్వాహకులు కల్పించాల్సిన సౌకర్యాలపై అవగాహన ఉండదు. దీన్ని ఆసరాగా చేసుకుని నిర్వాహకులు వాటికి ఎగనామం పెట్టేస్తుంటారు. అడిగినా పట్టించుకోరు.. ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియక.. ఏం చేయలేక చాలా మంది మదన పడుతుంటారు. ఇంకెందుకు ఆలస్యం తెలుసుకుందాం పదండి..

బంకుల్లో ఎలక్ట్రానిక్ ఎయిర్ ఫిల్ యంత్రం ఉండాలి. దాని ద్వారా ఉచితంగా వాహనాల్లో గాలి నింపాలి. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ ఉద్యోగి విధుల్లో ఉండాలి. ఇంధనం పోయించుకున్న వారికే ఉచితంగా గాలి పెడతారని చాలా మందికి అపోహ ఉంది. ఏ వాహనానికైనా నింపాల్సిందే. ఈ నిబంధనల తెలియక చాలా మంది మెకానిక్‌ల వద్ద గాలి నింపినందుకు రూ.20-30 ఖర్చు చేస్తున్నారు.

వినియోగదారులకు తాగునీటి సౌకర్యం కల్పించాలి. చాలా దుకాణాల్లో ఉదయం ఒక బాటిల్ పెట్టి నీరు అయిపోయాక మళ్లీ పెట్టకుండా వదిలేస్తున్నారు. పెట్రోల్ బంకు పనిచేస్తున్నంత సేపు తాగునీరు అందుబాటులో ఉంచాలి.

అత్యవసర సమయం, లేదా ప్రమాదాలు సంభవించినప్పుడు బంధువులు, అవసరమైన వ్యక్తులకు ఫోన్ చేసుకునేందుకు బంకుల్లో ఫోన్ సదుపాయం ఉండాలి.

వినియోగదారులకు ఉచిత మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి. వాటిని శుభ్రంగా ఉంచాలి.

ప్రమాదాలు, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో బంకుల్లో తప్పనిసరిగా ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలి.

ఇంధనం నింపే వేళ లేదా ఇతర సమయాల్లో మంటలు రేగితే అదుపునకు అగ్నిమాపక పరికరాలు ఉండాలి. నిర్వాహకులు, ఏజెన్సీ వివరాలు, ఫోన్‌నంబర్లు ప్రదర్శించాలి.

ఇలా చేయవచ్చు.. ఉమ్మడి జిల్లాలో 340 పెట్రోల్ బంకులున్నా 70 శాతం పైగా నిబంధనల ఊసేలేదు. ఇబ్బందులను జీవీ పోర్టల్.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో లేదా మండల, జిల్లా స్థాయి గ్రీవెన్స్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు. నేరుగా తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి, సదరు ఏజెన్సీకైనా ఫిర్యాదు చేయవచ్చు.

ఉద్యోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఉద్యోగులకు సంబంధించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించారు. గతంలో ఇచ్చిన అర్జీల పరిష్కారంపై ఆరా తీశారు. ఉద్యోగులు ఇచ్చిన ప్రతి అర్జీని స్వయంగా పరిశీలించి పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారికి బదలాయించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

మావోల... ఉనికిపాట్లు!

ఇరుగుపొరుగుతో మాటల్లేవ్ / నెలలుగా ఇళ్లకే పరిమితం..

"అడవుల నుంచి జనారణ్యంలోకి వచ్చిన మావోయిస్టులు.. ఎక్కడా తమ ఉనికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కనీసం ఇరుగుపొరుగుతో మాటలైనా కలపకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. రాకపోకల వేళ అప్రమత్తంగా ఉండేవారు. పక్కఇళ్ల వారు.. వీరితో మాట్లాడబోయినా ఆసక్తి చూపేవారు కాదు." - ఇదీ.. ఇటీవల విజయవాడ, చుట్టుపక్కల ప్రాంతాల్లో అరెస్టయిన మావోల వ్యవహార శైలి. వీరు మావోయిస్టులని తెలుసుకుని హడలిన స్థానికులు.. పోలీసులొచ్చి వారిని అదుపులోకి తీసుకునే దాకా తమకు విషయం తెలియదని 'ఈనాడు'కు వివరించారు.

ఈనాడు, అమరావతి

రామవరప్పాడు రైల్వేస్టేషన్ ఆనుకుని ఉన్న వీధిలో.. రైవస్ కాలువ ఒడ్డున ఓ రేకుల ఇంటిని రెంగు, మంగి అద్దెకు తీసుకున్నారు. విద్యుత్తు శాఖలో లైన్‌మెన్‌గా పని చేసి రిటైరైన మధుసూదన్ రావు ఇంట్లో ఆగస్టులో చేరారు. ఇద్దరికీ తెలుగు రాదనీ.. హిందీలోనే మాట్లాడేవారని తెలిసింది. ఈ ఇంటికి తరచూ మరో ఇద్దరు వచ్చేవారు. తెలుగు మాట్లాడే వ్యక్తి.. ఇంటికి కూరగాయలు, నీటి క్యాన్లను తెచ్చిచ్చేవాడు. దుస్తులు ఉతకడానికే మంగి బయటకు వచ్చేది. మిగిలినవేళ ఇంట్లోనే ఉండేది. కిటికీ తలుపు మాత్రమే తీసి బయటకు చూసేదని తెలిసింది.

ప్రసాదంపాడులో రైలు పట్టాల పక్కన ఇల్లు

భర్త చనిపోయాడని నమ్మించి..

ప్రసాదంపాడులో రైలు పట్టాల పక్కన ఇంట్లో మొదటి అంతస్తులో మూడు నెలల కిందట మావోలు చేరారు. నెలకు రూ.5,500 అద్దెకు మాట్లాడి.. నెల అడ్వాన్సు ఇచ్చారు. ఈ ఇంట్లో చిన్మయ్ అలియాస్ మనీలా ఉండేది. ఇద్దరు మావోయిస్టులు వచ్చి.. ఆమె తమ చెల్లెలనీ.. భర్త చనిపోయాడని.. చాలా కష్టాల్లో ఉందని యజమానిని నమ్మించారు. తాము బదిలీపై వెళ్తున్నామని.. తమతో తీసుకెళ్లడానికి అత్తమామలు అంగీకరించలేదని.. అందుకే ఇల్లు తీసుకుని ఉంచుతున్నామని చెప్పారు.

రామవరప్పాడులోని ఇంటి లోపల భాగం

ఇంట్లోనే ఉన్నా.. బయట తాళం .. తొలుత.. ఇంటి అద్దె ఫోన్‌పే చేశారనీ, తర్వాత నగదుగా ఇచ్చేవారని చెబుతున్నారు. ఇంటి యజమాని వచ్చినా లోపలకు పిలిచేవారు కాదు. మావోయిస్టు రెంగు బయటకు వెళ్లేటప్పుడు మంగిని ఇంట్లోనే ఉంచి బయట తాళం వేసేవాడు. ద్విచక్ర వాహనం ఇంటి వద్ద కాకుండా దూరంగా ఆపేవారు. స్థానికులు గుచ్చిగుచ్చి అడిగితే.. తాము రోడ్డు పనుల కాంట్రాక్టు తీసుకున్నామనీ.. పర్యవేక్షణకు వచ్చామని చెప్పేవారు. మంగి గురించి అడిగితే.. ఆమె తమ యజమాని భార్య అనీ.. ఆయన రాత్రుళ్లు వస్తుంటాడని చెప్పేవారు.

కొండలరావు కస్టడీకి ఏసీబీ పిటిషన్

ఈనాడు, అమరావతి: వైకాపా హయాంలో అగ్నిమాపక శాఖలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో అరెస్టు అయిన కొండలరావు (ఏ4) కస్టడీ కోరుతూ ఏసీబీ అధికారులు శుక్రవారం అనిశా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో తమకు వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని ఆ పిటిషన్‌లో అభ్యర్థించారు. దీనిపై విచారణ జరిపిన అనిశా కోర్టు.. ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.



(c) eenadu

మృత్యుఘంటికలు

- 216 జాతీయ రహదారిపై ఆగని ప్రమాదాలు
- ఏడాదిలో 50 మందికి పైగా దుర్మరణం

న్యూస్‌టుడే, పెడన

ప్రమాదాలకు కేంద్రంగా 216 జాతీయ రహదారి మారింది. ఒంగోలు-కత్తిపూడి మధ్య విస్తరించిన ఈ రహదారిపై పెడన పరిధిలో ప్రమాదాలు ఏటా పెరుగుతున్నాయి. రహదారి డిజైన్‌లో లోపాలు, రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దీనికి ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాది పెడన నుంచి కృత్తివెన్ను వరకు 50 మంది దుర్మరణం పొందారు. నమోదవుతోన్న పెడన పోలీసు స్టేషన్ పరిధిలో నలుగురు మృత్యువాతపడ్డారు. హైవే పెట్రోలింగ్ ఉన్నా ప్రమాదాలు ఆగడం లేదు. ఈ రహదారి అందుబాటులోకి వచ్చిన తర్వాత విజయవాడ నుంచి కోనసీమకు వెళ్లడం సులువైంది. నరసాపురం, పాలకొల్లు, భీమవరం ప్రాంతాల రోజూ వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి కోనసీమకు వెళ్లేవారు ఈ మార్గాన్నే ఎంచుకుంటున్నారు. రెండు వరుసల రోడ్డు పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా లేక ప్రమాదాలకు దారి తీస్తోంది. ఇక గ్రామీణ ప్రాంతాల మీదుగా వెళ్తున్న ఈ రహదారిపైకి పశువులు, బైకులు ఇతర వాహనాలు ఒక్కసారిగా రావడం ప్రమాదాలకు దారి తీస్తోంది.

ప్రమాదంలో ధ్వంసమైన కారు (పాతచిత్రం)

ఇనుప గడ్డర్లు లేక..

☛ రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామాల్లో పైవంతెనలు నిర్మించలేదు. కనీసం అండర్ పాస్‌లు ఏర్పాటు చేయలేదు. మలుపుల వద్ద ప్రమాద సూచికలు లేవు. ☛ కృత్తివెన్ను వద్ద గతేడాది జరిగిన ప్రమాదంలో పెళ్లి కుమార్తె తల్లి మృతి చెందారు. ☛ కృత్తివెన్ను మండలంలో తమిళనాడుకు చెందిన లారీ ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొట్టగా ఇద్దరు చనిపోయారు.

☛ పెడన బైపాస్‌లో రాత్రి 7గం ల సమయంలో లారీ, రెండు బైకులను ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. ☛ బల్లిపర్రుకాలువ వద్ద 15 రోజుల కిందట బైక్ మరో బైక్‌ను ఢీకొట్టి కుమార్తె పెళ్లి పత్రికలు పంచేందుకు వెళ్తున్న తండ్రి దుర్మరణం చెందారు. ☛ గురువారం కారు ఢీకొట్టిన ఘటనలో అంకులకుండావగునిం వాసి మృతి చెందారు.

నాలుగు లేన్లే పరిష్కారం..

ఈ రహదారిపై రోజుకు దాదాపు 20 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పెరిగిన ట్రాఫిక్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించింది. దీనికి సంబంధించి ఇప్పటివరకు ముందడుగు పడలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాజెక్ట్ రూపకల్పనకు కూడా నిధులు కేటాయించలేదు. నాలుగు లేన్ల, పైవంతెనల నిర్మాణంతోనే ప్రమాదాల నియంత్రణ సాధ్యపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కాంతులీనిన కృష్ణమ్మ

కార్తికమాసం ముగింపు సందర్భంగా శుక్రవారం శ్రీరామపాద క్షేత్రం పుష్కర్ ఘాట్ వద్ద మహిళలు పెద్దఎత్తున పుణ్య స్నానాలు చేశారు. ప్రమిదలను అరటి దొప్పల్లో ఉంచి నీటిలోకి వదిలారు. పోలి దీపాలతో నది కాంతులీనింది. అదే ఈ దృశ్యాలు - నాగాయలంక, న్యూస్‌టుడే

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, దూదేకుల/ నూర్ భాషా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (22 & 23 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ పోర్టల్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

రొయ్యల సాగులో గుడివాడ బ్రాండ్‌గా ఎదగాలి

ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ నియోజకవర్గంలో నాణ్యమైన రొయ్యల సాగు జరుగుతోందని, వివరాలు తక్షణం ఆన్‌లైన్‌లో నమోదు చేసి, గుడివాడను అంతర్జాతీయ బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రొయ్యల సాగు డిజిటలైజేషన్ పైలట్ ప్రాజెక్టును నిర్వహిస్తున్న ఆక్వా ఎక్స్ఛేంజ్ శాస్త్రవేత్తలు, మత్స్య శాఖ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆక్వా రంగంలో మన ప్రాంతం ముందుండటానికి నందివాడ మండలంలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. దీనివల్ల ప్రత్యక్షంగా ఆన్‌లైన్ ద్వారా రొయ్యల సాగును పరిశీలించి కొనుక్కునే వీలు ఉంటుందన్నారు. 7700 ఎకరాలలో 727 చెరువులను నందివాడ మండలంలోని అరిపిరాల, వెంకటరాఘవాపురం, వెన్ననపూడి, తుమ్మలపల్లి, నందివాడ, పుట్టగుంట గ్రామాలలో ఎంపిక చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో జి.బాల సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు కిరణ్, లోకరాజు, గురుమూర్తి, ఫిషరీస్ ఏడీ ప్రసాద్, ఎఫ్‌డీవో జమాయమ్మ, కూలమి నేతలు పాల్గొన్నారు.

పోటీలతో వెలుగులోకి ప్రతిభ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు అవసరమని రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక స్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో 22 నుంచి 24 వరకు ఆంధ్రా చెస్ సంఘం, స్టెల్లా కళాశాల వ్యాయామ విద్యా విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఏకోరెన్ ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే చెస్ టోర్నీ'ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తలపడే అవకాశాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. అనంతరం కాసేపు చెస్ ఆడారు. కార్యక్రమంలో ఆంధ్ర చెస్ సంఘం సీఈవో కేవీవీ శర్మ, స్టెల్లా కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్యాసమ్మ పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాల్లో అక్రమాలపై ఫిర్యాదు

ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న ద్వాక్రా మహిళలు

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు వెలుగు కార్యాలయ పరిధిలో స్త్రీనిధి రుణాల గోల్‌మాల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రూ.25 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు ద్వాక్రా సంఘాల మహిళలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. పెనమలూరు వెలుగు కార్యాలయంలో బుక్‌కీపర్‌గా పనిచేస్తున్న మొత్తం సునీతారాణి పరిధిలో 42 ద్వాక్రా సంఘాలు, 420 మంది సభ్యులున్నారు. నాలుగేళ్లుగా వారికి స్త్రీనిధి రుణాలు మంజూరు చేయిస్తానంటూ సునీతారాణి నమ్మ బలుకుతూ వస్తోంది. రూ.3 లక్షల రుణం మంజూరైతే రూ.2 లక్షలు చేతిలో పెట్టి రూ.లక్ష నొక్కేసింది. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని చెప్పి.. చెల్లించలేదని బాధితులు చెప్పారు. నెలవారీ వాయిదాలను కొందరు బ్యాంకులో జమచేస్తున్నా.. మరికొందరు ఆమెకు ఇవ్వడంతో సొంతానికి వాడుకుంటున్నారు. బ్యాంకులో తమ పేరిట బాకాయి చూపుతుండటం, చెల్లించకపోతే చర్యలు తీసుకుంటామంటూ నోటీసులివ్వడంతో స్త్రీనిధి ఉన్నతాధికారులు గ్రామానికి రావడంతో మహిళలంతా ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేశారు. సునీతారాణి తమను తప్పుదారి పట్టించిందని వాపోయారు. రాత్రి 9 గంటల వరకు ఆమె ఇంట్లో సంఘ సమావేశాలు నిర్వహించి, తమతో వేలిముద్రలు వేయించుకుందని ఫిర్యాదు చేశారు. ఆమె చేసిన అక్రమాలు బయటపడటంతో తాను ప్రామిసరీ నోట్లు రాసిస్తానని, గడువు పెట్టి చెల్లిస్తానని చెప్పిందని శ్రీరమ్య, అచ్చేశ్వరి, ప్రియాంక, పార్వతి, నళిని, స్పందన, కుమారి అనే మహిళలు ఎమ్మెల్యే ప్రసాద్‌కు వివరించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి న్యాయం చేయాలని ఆదేశించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో/ రూ.లలో)

నిన్నటి ధర: బ్రాయిలర్ ఫారం లైవ్ ధర -106 లైవ్ ధర 138 రిటైల్ స్కిన్ - 193, విత్ స్కిన్లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాయిలర్ ఫారం లైవ్ ధర - 125, 134, 145 రిటైల్ స్కిన్ - 240 రిటైల్ స్కిన్లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.100/-.

APS RTC
టెండరు ప్రకటన పల్లె వెలుగు

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలవడమైనది. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada. (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గం॥లకు మెయిన్ కాన్ఫరెన్స్ హాలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

Government of Andhra Pradesh
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
TADIGADAPA MUNICIPALITY
E-Procurement Tender Notice

Roc No.1299/E1/2023 Dt.21-11-2025

Sl. No.	Name of Grant	No. of Works	Estimate Amount (in Lakhs)	Bid Downloading date and time	Bid Closing date and time
1.	General funds	5	119.65	22-11-2025 03:30 PM	06-12-2025 04.00 PM

Note : All rights are reserved to the Commissioner to cancel or reject the tenders without any reasons (As per G.O. Ms No.94, Dt.01-07-2003 I & CAD). Further details can be seen @ 'e' procurement market place @ https://tender.apeprocurement.gov.in

Contact No: 91546 90514 91546 90506, 91546 90419. Sd/- Commissioner Tadigadapa Municipality

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, చిరునామా: 27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్: 0866-2573165

స్వాధీనతా ప్రకటన
రూల్-8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత: M/s.నూజెన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున **శ్రీ తోటకూర శ్రీనివాస రాజశేఖర్ & శ్రీమతి తోటకూర సుస్మిత**, డి.నెం. 54-16-1/7C, వెటర్నరీ కాలనీ, రోడ్డు నెం.01, గుణదల ఏరియా, విజయవాడ-520008 వారిని బకాయిసొమ్ము **రూ.34,73,786.53 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు యాభై మూడు పైసలు మాత్రమే)** (అసలు మంజూరు పరిమితి **రూ.1,00,00,000/- తరువాత 07.07.2025 నుండి రూ.30,00,000/-లకు తగ్గించబడింది)+ 21-08-2025 నుండి జమకూడని వడ్డీ మరియు ఛార్జీలు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.11.09.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **21 నవంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **చెల్లించవలసిన బకాయి రూ.6,23,97,082.06 (అక్షరాల ఆరు కోట్ల ఇరవై మూడు లక్షల తొంభై ఏడు వేల ఎనభై రెండు రూపాయలు మరియు ఆరు పైసలు) + జమకూడని వడ్డీ + అనుషంగిక ఛార్జీలు** కోసం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను, మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

బ్యాంకు నుండి పొందిన ఇతర రుణ బాధ్యతలకు ఈ ఆస్తిని పొడిగించబడింది. వివరాలు ఈ దిగువన:

పేరు	సదుపాయం యొక్క స్వభావం	మంజూరైన లిమిట్ (రూ.)	బకాయిసొమ్ము (రూ.)	13(2) జారీచేసిన తేది	13(4) జారీచేసిన తేది
M/s. నూజెన్ ఎంటర్‌ప్రైజెస్	ఓవర్ డ్రాఫ్ట్	రూ. 1,90,00,000/-	రూ.1,96,37,544.71 + 22-08-2025 తేదీ నుండి జమకూడని వడ్డీ + ఛార్జీలు ఏవైనా	11-09-2025	17-11-2025
శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ & శ్రీమతి టి.సుస్మిత	హౌసింగ్ లోన్	రూ. 3,87,00,000/-	రూ.3,92,85,750.82 + 30-07-2025 తేదీ నుండి జమకూడని వడ్డీ + ఛార్జీలు ఏవైనా	29-08-2025	03-11-2025

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

విజయవాడ-520008, గుణదల ఏరియా, రోడ్డు నెం.01, వెటర్నరీ కాలనీ, డి.నెం.54-16-1/7C, మునిసిపల్ వార్డు నెం.33, ఆర్.యస్.నెం.396/3A నందు **శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ మరియు శ్రీమతి టి.సుస్మితలకు ఉమ్మడిగా సొంతమైన** 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ జి+2 ఫ్లోర్ ట్రిప్లెక్స్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **భవనము యొక్క సరిహద్దులు: తూర్పు:** వెంకటేశ్వర ఐకాన్ అపార్ట్‌మెంట్స్ ప్లాట్ నెం.26; **దక్షిణం:** 60 అ॥ వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; **పడమర:** సబ్బినేని భవానీ యొక్క ఆస్తి; **ఉత్తరం:** పెద్ది వెంకట రత్నం యొక్క ఆస్తి ప్లాట్ నెం.53.

తేది: 21.11.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

రహదారులను సంరక్షించుకోవటం గ్రామస్థుల బాధ్యత

భోగిరెడ్డిపల్లె (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: రహదారులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులపై ఉందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శుక్రవారం మచిలీపట్నం దక్షిణ మండలంలోని భోగిరెడ్డిపల్లెలో రూ.1.6కోట్ల నాబార్డు నిధులతో 2.6 కి.మీ మేర నూతనంగా నిర్మించిన రహదారి నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల్లో రోడ్లు త్వరగా దెబ్బతినడానికి కారణాలపై పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావును అడిగారు. దమ్ము చక్రాల ట్రాక్టర్ల కారణంగా గ్రామాల్లో రహదారులు దెబ్బతింటున్నాయని ఎస్ఈ తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంలో కి.మీ రూ.4కోట్లు వెచ్చిస్తారని, గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి రూ.60 లక్షలు వెచ్చిస్తారని పేర్కొన్నారు. జాతీయ రహదారుల్లో ఎక్కువ మందంతో రోడ్డు నిర్మాణం కారణంగా అధిక బరువును తట్టుకుంటాయన్నారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ రహదారిని సంరక్షించే విషయంలో గ్రామస్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. దమ్ము చక్రాల ట్రాక్టర్ల యజమానులు వాటికి సేఫ్టీ గార్డులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ★ భోగిరెడ్డిపల్లెలోని రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ బాలాజీ సందర్శించి గోనెసంచుల నాణ్యతను పరిశీలించారు. రైతులకు గోనెసంచులు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో సీహెచ్.వెంకటేష్, పంచాయతీ రాజ్ ఏఈ హరిబాబు, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ దేశాలకు నేరుగా విమాన సర్వీసులు నడపాలి


లేఖలు చూపుతున్న ఎమ్మెల్యే బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి దుబాయ్, దోహాలకు నేరుగా అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభించాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడికి లేఖలు రాశారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు గన్నవరం విమానాశ్రయం నుంచి 1.39 కోట్ల ప్రయాణాలు నమోదైనట్లు తెలిపారు. గల్ఫ్ దేశాలకు నేరుగా విమానాలు లేకపోవడంతో హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందన్నారు. హైదరాబాద్‌లో రాత్రి సమయంలో దిగడం వల్ల అదనపు ప్రయాణం, రాత్రి బసకు.. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలకు గన్నవరం విమానాశ్రయం అత్యంత సౌకర్యమని చెప్పారు. విజయవాడ నుంచి దుబాయ్, దోహాలకు నేరుగా వెళ్లేలా సర్వీసులు పరిశీలించాలని కోరారు. హైదరాబాద్ మార్గం ద్వారా వెళ్తున్న అంతర్జాతీయ ప్రయాణికుల డేటాను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఎమిరేట్స్, ఫ్లైదుబాయ్, ఖతార్, ఎయిర్‌వేస్, ఇండిగో, ఎయిర్ఇండియా ఎక్స్‌ప్రెస్ వంటి ఎయిర్‌లైన్స్‌తో చర్చలు జరపాలని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల ప్రయాణాలు అందుబాటులోకి వస్తే రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణం మరింత సులభతరమవుతుందని, టూరిజం అభివృద్ధి చెందుతుందని ఉమా వివరించారు.

అదనపు వసూళ్లపై ఫిర్యాదు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో సుమారు వెయ్యికి పైగా రేషన్ దుకాణాలు ఉండగా.. వాటిలోని ఎలక్ట్రానిక్ కాటాల నిర్వహణను ప్రభుత్వం విజన్ టెక్ ఏజెన్సీకి అప్పగించింది. సంబంధిత ఏజెన్సీ సిబ్బంది ఆయా కాటాలను పరిశీలించి అవసరమైన వాటికి మరమ్మతులు చేశాక.. తూనికలు, కొలతల శాఖ సిబ్బంది తనిఖీ అనంతరం స్టాంపింగ్ వేస్తారు. దీనికి గాను ఒక్కో డిపో నిర్వాహకుడు రూ.400 చెల్లించాలి. అయితే ఏజెన్సీలతో సంబంధం లేకుండానే తూనికలు, కొలతల శాఖ అధికారులు.. మచిలీపట్నం, గుడివాడ, మొవ్వ, ఘంటసాల మరికొన్ని మండలాల్లోని డీలర్లను డిమాండ్ చేసి మరీ రూ.1000 వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా డీలర్లు.. సంఘ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా వారంతా శుక్రవారం సమావేశమై విషయాన్ని జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కృష్ణా జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఎంసీహెచ్ ఖాసిం మాట్లాడుతూ ఓ వైపు చాలీచాలని కమీషన్లతో రేషన్ డిపోల నిర్వహణ ఇబ్బందికరంగా ఉంటే.. తమను బెదిరించి వసూళ్లకు పాల్పడటం సరికాదన్నారు. చేసేదిలేక తొలుత అసిస్టెంట్ కంట్రోలర్‌కు, అనంతరం జేసీ దృష్టికి సమస్యను తీసుకెళ్లామని చెప్పారు. ప్రభుత్వ రుసుం మాత్రమే తీసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పక్వానికి రాని పంటను కోసి నష్టపోవద్దు

గోనె సంచుల నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

కపిలేశ్వరపురం (పమిడిముక్కల), న్యూస్‌టుడే: ఎట్టి పరిస్థితుల్లోనూ పక్వానికి రాని పంటను కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు పంపొద్దని, అలా పంపితే రైతు తీవ్రంగా నష్టపోతాడని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. కపిలేశ్వరపురం రైతు సహాయక కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ధాన్యాన్ని బాగా ఆరబెట్టి తీసుకువస్తేనే మంచి ధర పడుతుందన్నారు. ధాన్యం ఆరబెట్టడానికి తగిన ప్రదేశం లేకపోవటం, కూలీల కొరతను ఓ రైతు తెలుపగా అవకాశం ఉన్నంతవరకు ఆరబెట్టడమే మంచిదని అన్నారు. గోనెసంచుల నాణ్యతను పరిశీలించారు. తహసిల్దారు ఎన్.నవీన్‌కుమార్, ఆర్.ఐ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి అనేక పథకాలు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న అధికారులు, అతిథులు, శాస్త్రవేత్తలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని అప్సడా డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్ అన్నారు. నగరంలోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ మత్స్య దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. ఆక్వాజోన్ల విస్తరణ, వేటనిషేధ పరిహారం పెంపుతో పాటు అనేక పథకాలు, వివిధ రాయితీలు అందిస్తూ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తోందన్నారు. మత్స్య సహకార సంఘాల చెరువుల లీజుల విషయంలో తలెత్తున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మత్స్య సహకార సంఘ జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగరమేష్ మాట్లాడుతూ వైకాపా హయాంలో పడవల రిజిస్ట్రేషన్లు చేయక అనేక మంది ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత మంత్రి కొల్లు రవీంద్ర చొరవతో వందల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేసి ప్రభుత్వ పరంగా రాయితీలు అందించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఘంటసాల కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుధారాణి, యశ్వంత్‌కుమార్‌లు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఇటీవల తుపాను సమయంలో నాగాయలంక పరిధిలోని లంకల్లో ఉన్నవారిని ఒడ్డుకు చేర్చేందుకు సాహసోపేతంగా వ్యవహరించిన పీతా సుబ్బారావును సత్కరించారు. మత్స్యశాఖ ఏడీ సీహెచ్ రమేష్, ఎఫ్‌డీవో ఎండీ సాలేహా వివిధ ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు. వివిధ పథకాలకు చెందిన గోడపత్రికలను ఆవిష్కరించారు.

బీఎస్ఎన్ఎల్ 'వాయిస్ ఓవర్ వైఫై' సేవలు ప్రారంభం

సేవలు ప్రారంభిస్తున్న సీఎండీ రాబర్ట్ జెరార్డ్ రవి, సీజీఎంటీ శేషాచలం

విజయవాడ (చుట్టుగుంట), న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆ సంస్థ సీఎండీ ఎ.రాబర్ట్ జెరార్డ్ రవి సూచించారు. విజయవాడ చుట్టుగుంటలోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రంలోని పలువురు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ సంస్థ 'వాయిస్ ఓవర్ వైఫై' సేవలను లాంఛనంగా ప్రారంభించారు. దీనిద్వారా వినియోగదారులు ఏదేని ప్రదేశంలో టవర్ నెట్‌వర్క్ లేనప్పటికీ, అక్కడ ఉన్న వై-ఫై జోన్ ఆధారంగా వాయిస్ కాల్స్ చేసుకోవచ్చని చెప్పారు. స్వదేశీ 4జీ సేవలు ప్రారంభమైన తర్వాత తీసుకోవాల్సిన చర్యలు తెలిపారు. ఆకర్షణీయమైన టారిఫ్‌లతో మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఫైబర్ సేవలు పొందుతున్న కార్పొరేట్ సంస్థలను కలిసి.. వారికి టెలికామ్ సేవలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం విజయవాడ నుంచి అమరావతి రోడ్డు మార్గంలో నెట్‌వర్క్‌ను పరిశీలించి... పలు సూచనలు చేశారు. సర్కిల్ సీజీఎంటీ ఎం.శేషాచలం, అధికారులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 km is for Sale. ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96401 76677, 95537 86677

REAL ESTATE

FLAT FOR SALE

3BHK సెమీ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ IMMEDIATE OCCUPATION పోరంకి - నిడమానూరు రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999.

3BHK 1930 Sft. N/F 13Y. old Flat at Patamata, Nr. Benz Circle, Lift, Car Park, Generator. ✆ 97011 12559, 98404 27849, 88262 93015.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

Kothapet- Near Jain Mandir, 3 BHK, 1160 Sft, E/F, 4th Floor, Car park, 10 yrs old, 68-L. ✆ 98491 93899

విజయవాడ గురునానక్‌కాలనీ దగ్గర CTO కాలనీలో 1940Sft గల 5th ఫ్లోర్ 3BHK ఫ్లాట్ 2 కార్ల పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 94408 57075

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం 30+15 కలిపి లేక విడివిడిగా 45 ఎకరాల మంచి వ్యవసాయ పొలం NSP మేజర్ కాల్వ ఆనుకొని మొత్తం పైపులైన్లతో అమ్మబడును. ✆ 78425 99975

PLOT FOR SALE

బందరురోడ్డు 6లైన్ హైవేకి దగ్గరలో 100Ft.ప్రా. రోడ్డుని ఆనుకొని CRDAప్లాట్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. గజం: కేవలం 18K మాత్రమే. 94905 14626

విజయవాడ సిటీ, బెంజ్‌సర్కిల్‌కి 5 మినిట్స్ జర్నీలో ★ మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్&వెస్ట్ ఫేస్ రెడీటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133 గజాలు ప్లాట్లు కేవలం 30 లక్షలు ఫైనల్‌రేటుతో అమ్మకం. 77320 51576

చతుర్భుజ ప్రాపర్టీస్ గేటెడ్ కమ్యూనిటీలో CRDA అప్రూవ్డ్ ఓపెన్ Plots కంచికచర్ల, పామర్రు, పరిటాల, పెనమలూరులో కలవు. ✆ 99481 10645.

AP రాజధాని అమరావతిలో MLA క్వార్టర్స్ రాయపూడి E-11 రోడ్‌కి దగ్గరగా 780గ॥ & AP సెక్రటేరియట్ ఎదురు 180,360 గ॥ కమర్షియల్ LPS ప్లాట్లు అమ్మకం. ✆ 92907 63488

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడి కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ పక్క రోడ్డులో 200, 400గ॥ ఉడా లేఔట్ ప్లాట్లు గజం:25000/-లకే ✆ 92907 63488

LEASE/ RENT

లీజు/ అద్దెకు
విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలని, NH ఆనుకొని Hotel Novotel సర్వీస్ రోడ్‌లో ICICI బ్యాంక్ ప్రక్కన D.No: 54-15-9 సత్యరాజ్ కాంప్లెక్స్ నందు 1800 చ॥అ॥ అన్ని సౌకర్యాలతో వ్యాపార సంస్థలకు, ప్రత్యేకంగా హాస్పిటల్స్‌కు అనువుగా ఉన్నది.
✆ 98482 78888 90520 22862

PROPERTY FOR SALE

విజయవాడ భవానీపురంలో HYD-VJA బైపాస్‌రోడ్డుకి దగ్గర్లో 585గ॥ కమర్షియల్ G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 92913 23563.

TO LET

1 BHK Semi Furnished. Families / Employees Only, Near SVR Neuro Hospital, Labbipet, VJA ✆ 95024 38911, 94936 85811

COMMERCIAL

VJA ఆటోనగర్ 100 ఫీట్‌రోడ్డు కనకదుర్గ ఫైనాన్స్‌ఎదురుగా (G+1) బిల్డింగ్ 13,000 Sft. లోడింగు, అన్‌లోడింగ్ వీలుగా గోడౌన్ అద్దెకు ✆84312 51822.

విజయవాడ గురునానక్ కాలనీలో స్టార్‌బక్స్‌కి ఎదురుగా SBH కాలనీలో (ప్లాట్ నెం. 22) 3,000 చ.అ.లు విస్తీర్ణం ఉన్న బిల్డింగ్ ఆఫీసులకు/ బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి ✆ 98481 21859.

JOBS

Wanted Male Floor/ Campus Incharges, Data Entry Operators & Hostel Wardens to work in Sri Medha Jr. College, Labbipet, Exp. Min 3 Years. Age: 30-40 Yrs. Qual: Any Degree/ B.Tech. 91542 10069.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్) వచ్చిన టైపిస్ట్ (M) 10th/ ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆70320 60786

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 77309 58410.

విజయవాడలో ప్రముఖ 3 స్టార్ హోటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మార్కెటింగ్ మేనేజర్ మరియు యువతి యువకులు కావలెను. ✆ 91001 17227.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A:25-30Y, Sal:18-25k, Qul: డిగ్రీ. ✆ 99495 58181,81215 58181.

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ విజయవాడనందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను.జీ: 15k+ Incentive. ✆ 95021 07544

ACCOUNTING

Accountants & Store Keepers with 5 years experience to work in Jharkhand construction sites. WhatsApp resume to: 95023 93999.

ENGINEERING

CIVIL ENGINEERS with 5 yrs exp. to work in Jharkhand Thermal Power Plant. CISCONS Pvt. Ltd, . WhatsApp resume to: 95023 93999.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ఆక్రమణ కూల్చివేత

కట్టడాన్ని తొలగిస్తూ..

పెడన, న్యూస్‌టుడే: స్థానిక మచిలీపట్నం రోడ్డులో ఆర్‌అండ్‌బీ రోడ్డును ఆక్రమించి రాత్రికి రాత్రి వెలిసిన ఒక కట్టడాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చి వేయించారు. మత్స్య మార్కెట్ ఎదురుగా ఉన్న ఒక ప్రార్థనాలయానికి అనుబంధంగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు నిర్వాహకుడికి నోటీసు జారీ చేసి అనంతరం మినీ జేసీబీతో కూల్చివేయించారు. ఇన్‌ఛార్జి టీపీవో బండి కిరణ్, ప్లానింగ్ కార్యదర్శులు పామర్తి జితేంద్ర, రవితేజ, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.55 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: పేదవర్గాల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల వారికి వైద్య అవసరాల కోసం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. మూడో వార్డుకు చెందిన వెంకటేశ్వరరావుకు రూ.79,687, 46వ వార్డుకు చెందిన రాధికకు రూ.55,884, అంజయ్యకు రూ.20వేలు చెక్కులు పంపిణీ చేశారు.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న గోపీచంద్ తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

• నగరంలోని జవ్వారుపేటలో రోడ్డు పక్కన వేసిన చెత్తను తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. • నగరంలో బైపాస్‌రోడ్డులో ప్రధాన రహదారి పక్కన పబ్లిక్ కుళాయి ట్యాప్ పాడైపోవడంతో స్థానికులు తాత్కాలికంగా కర్రపుల్ల అడ్డుపెట్టారు. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి కొత్తట్యాప్ అమర్చేలా చర్యలు తీసుకున్నారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌కే సాధ్యం

మచిలీపట్నం (కోనేరుసెంటరు): దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ అబ్దుల్‌మతీన్ అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిహార్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించి ప్రజాస్వామ్యానికి పాతర వేసిందని ఆరోపించారు. తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు త్వరితగతిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లలో మృతులకు నివాళులర్పించారు. పీసీసీ డెలిగేట్ కోకా ఫణిభూషణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్, చిలుకోటి ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అబ్దుల్‌మతీన్

స్థలాలు ఇచ్చారు.. అభివృద్ధి మరిచారు!

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

నగరంలోని మెకానిక్‌లకు బందరు మండలంలోని పోతేపల్లిలో స్థలాలు కేటాయించి ఆటోనగర్ ఏర్పాటు చేశారు. ఇది జరిగి దాదాపు 39 ఏళ్లు కావస్తోంది. ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. దశాబ్దాలు గడిచిపోతున్నా ఆటోనగర్ మాత్రం అభివృద్ధి చెందడం లేదు. చాలా మంది వసతులు లేని కారణంగా స్థలాలను ఖాళీగా వదిలేశారు.

1986లో 246 మందికి..

నగరంలోని వివిధ ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న 246 మంది మోటారు వాహనాల మెకానిక్‌లకు 1986లో స్థలాలు పంపిణీ చేశారు. ఇప్పటివరకు అక్కడికి వెళ్లింది పదుల సంఖ్యలోనే ఉన్నారు. స్థలం

ఆటోనగర్ లబ్ధిదారుల ఆవేదన

ఇచ్చిన రెండేళ్లలో యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి. వివిధ కారణాలతో చాలామంది ఆ గడువును పొడిగించాలని అడగడంతో ఆ దిశగా అధికారులు అనుమతులు ఇచ్చారు. అయినా యూనిట్లు ఏర్పాటు చేయకపోవడంతో వివరణ

షెడ్లు నిర్మించకపోవడంతో ఖాళీగా స్థలం

కోరుతూ ఏపీఐఐసీ నుంచి విడతల వారీగా నోటీసులు జారీ అవుతూనే ఉన్నాయి. స్థలాలు పొందినవారిలో ఇంకా 110 మందికిపైగా షెడ్లు ఏర్పాటు చేయలేదని అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. కేటాయించిన స్థలంలో 75శాతం విస్తీర్ణంలో షెడ్డు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఇప్పటివరకు షెడ్డు నిర్మించుకోనందున జరిమానా రుసుం కూడా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని లేదంటే స్వాధీనం చేసుకుంటామని అధికారుల నుంచి హెచ్చరికలు జారీ కావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కనీస వసతులు లేక..

నగరంలో ఆక్రమణలు తొలగించడంతో చాలామంది రోడ్డుపక్కన ఉన్న షెడ్లు ఖాళీ చేశారు. వారంతా ప్రస్తుతం ఆటోనగర్‌వైపు చూస్తున్నారు. కానీ కనీస వసతులు లేక అక్కడకు వెళ్లేందుకు ఆలోచిస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా చుట్టూ నీరు నిలిచిపోతుంది. ఇంకొన్ని ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు మొలిచి చిట్టడవిలా తయారై అసంపూర్తిగా ఉన్న షెడ్లను కమ్మేశాయి. అధికారుల నోటీసులకు భయపడి కొందరు షెడ్లు ఏర్పాటు చేసినా మోకాలిలోతు నీళ్లు నిలబడిపోవడంతో వాటిని వదిలేశారు.

ఆటోనగర్ తరవాత ఏర్పాటు చేసిన జ్యూయలరీ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టారు. దీని గురించి మాత్రం ఎవరూ పట్టించుకోలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. అంతర్గత రోడ్లు, పూర్తి స్థాయిలో విద్యుత్తు సౌకర్యం కల్పించినా షెడ్లు ఏర్పాటు చేసుకుంటామని, ఆ దిశగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

ధాన్యం సేకరణలో వెనుకంజ

పెడన, న్యూస్‌టుడే: మండలంలోని గురివిందగుంట ధాన్యం కొనుగోలు కేంద్రం రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించటంలో వెనుకంజలో ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ కేంద్రం పరిధిలోని గురివిందగుంట, కవిపురం, కొంగంచెర్ల, మద్దిగుంట గ్రామాల్లో 1270 ఎకరాల విస్తీర్ణంలో వరి పండించారు. ఇప్పటివరకు 500 ఎంటీ ధాన్యాన్ని అధికారులు సేకరించారు. నమూనాలను తీసుకువెళ్లి స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. ఫలితంగా ధాన్యపు బస్తాలను రహదార్లపై ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై వ్యవసాయ కార్యదర్శి దాసి మధుబాబు స్పందిస్తూ.. ధాన్యంలో తేమ శాతం ప్రమాణాలకు మించి ఉందని, ఆరబెట్టుకుని రావాలని రైతులకు సూచించామన్నారు. కొంతమంది రైతులు గింజ పరిపక్వతకు రాకముందే కోయడం కూడా మరో కారణమన్నారు. ధాన్యం సేకరణ వేగవంతం చేస్తున్నామని, దీనిపై అధికారులు కూడా నిరంతరం సమీక్షిస్తున్నారని తెలిపారు.

వడ్లమన్నాడు-చెన్నూరు రహదారిపై బస్తాలు

నాగేశ్వరరావు జీవితం.. ప్రజాసేవకు అంకితం

పెడన, న్యూస్‌టుడే: జడ్పీ మాజీ ఛైర్మన్ దివంగత నాగేశ్వరరావు జీవితం ప్రజాసేవకు అంకితమైందని ఏపీ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణప్రసాద్ అన్నారు. దివంగత మాజీ ఛైర్మన్ 12వ వర్ధంతి సందర్భంగా యాదవ సామాజిక వర్గం ఆధ్వర్యంలో పెడనలో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక బ్రహ్మపురంలోని అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో పేదలకు అన్నదానం చేశారు. జొన్నలగడ్డ ఆంజనేయులు, దండుబోయిన గణేశ్, పల్లపోతు మోహన్, బోయిన బాలాజీ పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న యాదవులు

తడి పొడి చెత్త సేకరణపై అవగాహన

పెడన గ్రామీణం: గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని ఎంపీడీవో అరుణకుమారి తెలిపారు. నడుపూరులో శుక్రవారం క్లాప్ మిత్ర, సీఆర్పీలు, షెఫ్ మిత్ర, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నడుపూరులో 8 వార్డుల్లో ప్రయోగాత్మకంగా చెత్త సేకరించి తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విధానాన్ని సిబ్బందికి వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి, సర్పంచి బీరం అనూష పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గూడూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల్లో భాగంగా శనివారం సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఈఈ జి.గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. కప్పలదొడ్డి, ఆకులమన్నాడు, లెళ్లగరువు, కంకటవ, ఆర్తిపల్లి, గుండ్రం, నాగారం, కందాకోలు, మద్దిపట్ల, తరకటూరు, తరకటూరుపాలెం, పర్ణశాల గ్రామాల్లో ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

గతుకుల రోడ్డుతో గగ్గోలు

గూడూరు మండలం ముక్కొల్లుతో పాటు వివిధ గ్రామాల మీదుగా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల నుంచి డోకిపర్రు వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు ఎక్కువ మంది ఈ రోడ్డు వెంటే రాకపోకలు సాగిస్తారు. అలాంటి రోడ్డును పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. - గూడూరు, న్యూస్‌టుడే

కూలిన చెట్టు..తొలగిస్తే ఒట్టు..

నగరంలోని డచ్ సమాధుల ప్రాంగణంలో తుపాను కారణంగా ఇటీవల వీచిన గాలులకు నేలవాలిన చెట్టు ఇప్పటికీ అలాగే ఉండిపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమాధులను సందర్శించడానికి వచ్చిన వారు నేలవాలిన చెట్టును అలా వదిలేయడం చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులు అయినా స్పందించి చెట్టును తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

మరుగుదొడ్డి నిర్మించి... తాళం వేసి..

నగరంలోని చిలకలపూడి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన తాత్కాలిక మరుగుదొడ్లు పాడైపోయాయి. దీంతో ఇటీవల స్టేషన్ ప్రాంగణంలో కొత్తగా మరుగుదొడ్డి నిర్మించారు. కొంతకాలం తెరచి ఉంచినా తరువాత తాళం వేసేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు స్టేషన్ ముఖద్వారం వద్ద ఉన్న పొదల్లో మల, మూత్ర విసర్జన చేయాల్సి వస్తోంది. - మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

తవ్వి వదిలేస్తే ఎలా?

నగరంలోని నోబుల్ కళాశాల ప్రాంతం నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి పక్కన డ్రెయిన్‌లో పూడిక తొలగింపు పనుల్లో భాగంగా తవ్విన మట్టి రోడ్డుపై వేసి వదిలేశారు. నెలలు గడిచిపోతున్నా తొలగించకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మట్టి తొలగించకపోవడంతో మేట వేసుకుపోయి పిచ్చిమొక్కలు మొలిచాయి. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

స్టడీ మెటీరియల్ అందజేత

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, హైస్కూల్ ప్లస్‌ల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ చదువుతున్న ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు జేఈఈ, నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలకు ఉపయోగపడే బోధన సామగ్రి పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, నిమ్మకూరు గురుకులం, 38 హైస్కూల్ ప్లస్‌లకు ఇక్కడ నుంచి బోధన సామగ్రి వెళ్తోంది. మంత్రి లోకేశ్ ఆదేశాల నేపథ్యంలో విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రతి శనివారం వారికి పరీక్ష పెడుతున్నారు. దీనికి సంబంధించిన ప్రశ్నపత్రం బోర్డు నేరుగా ఆన్‌లైన్లో పంపుతుంది. అన్ని కళాశాలల్లో అధ్యాపకులు ఉన్నారని, ఆబ్జెక్టివ్ పరీక్షలకు బోధన చేయాలని డీఐఈవో సరళకుమారి తెలిపారు.

వరి పొలాల పరిశీలన

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ డి.సుధారాణి, వెంకటలక్ష్మీ తదితరుల బృందం శుక్రవారం మండలంలో పర్యటించి వరి చిరు సంచిక క్షేత్రాలను పరిశీలించారు. దిగుబడులు అంచనా వేశారు. ఏడీ రమాదేవి, ఏవో అజేయ్, తదితరులు పాల్గొన్నారు.

ముంజులూరులో గ్రీన్ అంబాసిడర్స్‌కు శిక్షణ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ముంజులూరులో శుక్రవారం గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డులకు చెత్త సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో నీరజాక్షి, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయిమార్గం అనుసరణీయం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపకులపతి, డీఈవో, డీవైఈవో తదితరులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: సత్యసాయి మార్గం అనుసరణీయమని కృష్ణావిశ్వవిద్యాలయ ఉపకులపతి కె.రాంజీ అన్నారు. సత్యసాయి శతవర్ష జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ విభాగాల వారీగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు శుక్రవారం నగరంలోని ఈడేపల్లి సత్యసాయి మందిరంలో బహుమతుల ప్రదానం కార్యక్రమంలో డీఈవో పీవీజే రామారావు, డీవైఈవో శేఖర్‌సింగ్‌లు ప్రసంగించారు. విద్యార్థి దశనుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. సామాజిక, ఆధ్యాత్మిక అంశాలపై పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేలా సత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేసి అభినందించారు. పోతుకూచి ఆంజనేయకుమార్‌తో పాటు పలువురు సత్యసాయి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సత్యసాయి మందిరంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు, సేవా కార్యక్రమాలు జరిగాయి. పోతుకూచి ఆంజనేయకుమార్‌తో పాటు పలువురు ప్రతినిదులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్ ఎదుట ధర్నాపై కేసు

పెడన, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై మడక వద్ద గురువారం కారు బైక్‌ను ఢీకొన్న ఘటనలో లంకలకలవగుంట వాసి మువ్వల చిన వెంకటేశ్వరరావు దుర్మరణం చెందిన విషయం విదితమే. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం ఆ గ్రామస్థులు పెడన పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చి తమకు న్యాయం చేయాలని ధర్నా చేశారు. దాదాపు గంటకు పైగా ఈ ఆందోళన కొనసాగింది. దీనిపై సెంట్రీ కానిస్టేబుల్ గుమ్మడి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా స్థానిక పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్యం

స్వచ్ఛ పోతేపల్లిలో నాయకులు, అధికారులు, ప్రజలు

పోతేపల్లి (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: గ్రామాలు స్వచ్ఛంగా ఉంటేనే గ్రామీణులు ఆరోగ్యంగా ఉంటారని తెదేపా మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పోతేపల్లి గ్రామంలో క్లీన్ విలేజ్ పేరుతో శ్రమదానం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న 60 మంది క్లాప్‌మిత్రలు పోతేపల్లిలోని ప్రతి వీధిని శుభ్రం చేశారు. రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించారు. తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ ఒకే రోజు ఇంతమంది క్లాప్‌మిత్రలు పని చేయడం వల్ల గ్రామం మొత్తం పరిశుభ్రంగా మారిందన్నారు. ఎంపీడీవో వెంకటేష్, కూటమి నాయకులు కాటం మధుసూదనరావు, తోట రాజేష్, కమ్మిలి మధు తదితరులు పాల్గొన్నారు.

సీతనపల్లిలో పచ్చదనం, పరిశుభ్రత

పంచాయతీలో అధికారులు, గ్రామస్థుల ప్రదర్శన

సీతనపల్లి (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని మొదటగా సీతనపల్లి ఎంపీడీవో నూతులపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. శుక్రవారం సీతనపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. గ్రామంలో తడిచెత్త పొడిచెత్తపై ప్రజలకు వివరించారు. చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రం చేయడం, ఊరిలో పేరుకు పోయిన చెత్తకుప్పలు తొలగించారు. గ్రామాన్ని నమూనాగా తీసుకుని అన్ని గ్రామాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. సర్పంచి కూనసాని సునీత, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గిలకలదిండిలో డీఎంహెచ్‌వో పర్యటన

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి యుగంధర్ అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నగరంలోని గిలకలదిండిలో పర్యటించారు. పలువురు అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. పలు ఇళ్లల్లో డ్రమ్ముల్లో, తొట్టెల్లో నీరు నిల్వ ఉంచడం గమనించిన ఆయన ఎక్కువకాలం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని, దోమతెరలు వినియోగించాలని సూచించారు. ఎలాంటి జ్వర లక్షణాలు కనిపించినా వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలన్నారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. డీఎంవో రామారావు, ఏఎంవో మురళి తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు



టమాట 49, వంగ 50, బెండ 50, పచ్చిమిర్చి 38, కాకర 48, క్యాబేజీ 28, క్యారెట్ 66, దొండ 57, బంగాళదుంప 33, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 60, దోస 34, సొర 25, అరటికాయ 7,6, చిక్కుళ్లు 80, బీర 38, చామదుంప 28, మునగ 10/08, కంద 44, బీట్‌రూట్ 48, కీరదోస 35, బీన్స్ 65, క్యాప్సికం 75, అలసందలు 60, చిలకడదుంప 40, కొత్తిమీర 22/11, పుదీనా 20/5. శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.

- మచిలీపట్నం (గొడుగుపేట)

సిబ్బందిని కలిసేదెలా.. సేవలు పొందేదెలా..

బోసిపోతున్న గ్రామ సచివాలయాలు

న్యూస్‌టుడే, పెడన

గ్రామ సచివాలయాలు ఉద్యోగులు లేక వెలవెలబోతున్నాయి. ప్రజలకు సకాలంలో సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు 17 సచివాలయాలు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో వివిధ కేటగిరీలకు చెందిన 139 మంది ఉద్యోగులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగులపై పర్యవేక్షణ లేమితో తరచూ విధులకు గైర్హాజరవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సెలవులు పెట్టకుండానే..

మండలంలోని సచివాలయాల్లో ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నా సమస్యకు పరిష్కారం లభించడం లేదు. ఈ నెల 13 నుంచి 15 వరకు సచివాలయాల్లో ఉద్యోగుల హాజరును ఆన్‌లైన్‌లో పరిశీలించగా విధులకు ఉద్యోగుల గైర్హాజరు వెలుగుచూసింది. మొత్తం 139 మంది ఉద్యోగులకు ఈ నెల 13న 95 మంది ఇన్ టైంలో హాజరువేశారు. సాయంత్రం ఔట్ టైం 53 మంది ఎఫ్ఆర్ఎస్ ద్వారా వేసినట్లు నిర్ధారణైంది. 139 మంది ఉద్యోగుల్లో 44 మంది అనధికారికంగా గైర్హాజరయ్యారు. విధులకు వచ్చిన 95 మందిలో 42 మంది ఔట్ టైం హాజరు వేయకుండానే వెళ్లిపోయారు. 14న ఇన్ టైంలో 90 మంది, ఔట్ టైం 53 మంది హాజరువేశారు. 15న 86 మంది ఉద్యోగులు ఇన్‌టైంలో, 38 మంది ఔట్ టైం హాజరు వేశారు. ఐదుగురు మాత్రం సెలవులు పెట్టారు. గత శనివారం అత్యధికంగా 48 మంది ఉద్యోగులు విధులకు హాజరుకాలేదు. సచివాలయాలకు వచ్చిన ఉద్యోగులు కూడా అధిక శాతం ముందుగానే వెళ్లిపోయారు.

ఆదేశాలు బేఖాతర్.. : సచివాలయాల్లో రోజూ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల మధ్య వివిధ విభాగాల ఉద్యోగులు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. అంతకుముందు క్షేత్రస్థాయికి వెళ్లినా ఈ సమయంలో మాత్రం సచివాలయాల్లో ఉండాలని ప్రభుత్వ ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి. మండలంలోని ఏ ఒక్క సచివాలయంలోనూ ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదు. ప్రధానంగా సచివాలయ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు గైర్హాజరవుతున్న వారిలో ముందంజలో ఉన్నారు.

చర్యలు తీసుకుంటాం: సచివాలయాల్లో ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వేయాలి. దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే షోకాజ్ నోటీసులు జారీచేస్తాం. సచివాలయ పరిధిలో పర్యటనకు వెళితే మూమెంట్ రిజిస్టర్‌లో రాయాల్సి ఉంటుంది. రోజూ 3-5గంటల మధ్య తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. - నాగిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

ఎమ్మెల్యేకు సొసైటీ వివరాలు తెలియజేస్తున్న డైరెక్టర్

పెడన, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన బ్రాహ్మణుల్ని ఆర్థికంగా ప్రగతి దిశగా నడిపించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణికుమార్ శుక్రవారం పెడనలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను కలిశారు. నియోజకవర్గంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. బ్రాహణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని ఆర్థికంగా పటిష్ఠ పర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని పేర్కొన్నారు. సొసైటీలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ సభ్యత్వం కల్పించి అర్చకమిత్ర, అరుంధతి, పురోహిత మిత్ర పథకాల కింద రుణాలను అందజేస్తున్నామని డైరెక్టర్ ఫణికుమార్ చెప్పారు. పెడన బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు మల్లంపల్లి శ్రీనివాస్, శింగరాజు బాలసుబ్రమణ్యం, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

అరటిదొప్పల్లో ప్రమిదలు వెలిగించి నాగులేరులో వదులుతూ..

రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివుడి ఎదుట భక్తుల పూజలు

ఘనంగా పోలిస్వర్గ పూజలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగియడంతో భక్తులు శుక్రవారం తెల్లవారుజామున పోలి స్వర్గ పూజలు చేశారు. నాగులేరు కాలువ వద్ద మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అరటి డొప్పల్లో ప్రమిదలు వెలిగించి పోలిని స్వర్గానికి సాగనింపారు. తెల్లవారుజామున ఆ ప్రాంతం దీపకాంతులతో ప్రత్యేక శోభ సంతరించుకుంది. కాలువ ఒడ్డున ఉన్న రసలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పూజాక్రతువులు చేపట్టారు. నగరంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో విరాట్ స్వరూపుడైన శివుడి విగ్రహం వద్ద పోలి స్వర్గపూజలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా కొలను ఏర్పాటు చేశారు. మహిళలు కొలనులో దీపాలు వెలిగించి విశేష పూజాక్రతువులు చేపట్టారు.

పెడన, న్యూస్‌టుడే: కార్తిక అమావాస్య తదుపరి వచ్చే పాడ్యమిని పెడనలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పంట కాలువల వద్దకు మహిళలు వెళ్లి అరటి దొప్పల్లో దీపాలను వేకువజామున నీటిలో వదిలారు. స్థానిక మచిలీపట్నం రోడ్డులోని రామరాజుపాలెం కాలువ వద్ద భక్తుల రద్దీ కనిపించింది.

ముగిసిన కార్తికమాస ఉత్సవాలు

మచిలీపట్నంరూరల్, న్యూస్‌టుడే: అత్యంత వైభవంగా నెల రోజుల పాటు జరిగిన కార్తికమాస ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఎస్.ఎన్.గొల్లపాలెంలోని శ్రీఉమా సమేత సోమేశ్వరస్వామికి శుక్రవారం తెల్లవారుజామునే మహాన్యాస పూర్వక ఏకరుద్ర అభిషేకం, అర్చనలు నిర్వహించారు. గురువారం రాత్రి స్వామివారి శాంతికల్యాణం కనులపండువగా జరిగింది. శుక్రవారం మంగినపూడిలో నగరేశ్వరస్వామికి, పోతేపల్లిలో విజయకనకదుర్గ మల్లేశ్వరస్వామికి, తపసిపూడిలో శ్రీపార్వతి సమేత నాగేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు.

బీఎల్వోల పనితీరుపై జేసీ ఆగ్రహం

ఓటర్ల మ్యాపింగ్‌లో వెనుకంజపై అసంతృప్తి

మాట్లాడుతున్న జేసీ నవీన్

పెడన, న్యూస్‌టుడే: నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నవీన్ బీఎల్వోల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తోటమూల ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన బీఎల్వోల సమావేశంలో మ్యాపింగ్‌లో ఇప్పటి వరకు పురోగతిపై పోలింగ్ కేంద్రాల స్థాయిలో సమీక్షించారు. పెడన పట్టణంలో ఈ ప్రక్రియ వెనుకంజలో ఉండడంపై ఇన్‌ఛార్జి కమిషనర్ రామాంజనేయులు, మేనేజర్ మట్టా రాజాలను వివరణ అడిగారు. పనితీరు బాగోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా ఆధారంగా ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్‌స్టేషన్‌లో ఉండేలా చేయడం మ్యాపింగ్ ప్రధాన లక్ష్యం కాగా ఇక్కడి నుంచి వలసలు వెళ్లిన వారికి నోటీసులు ఇచ్చి జాబితా నుంచి తొలగించాల్సి ఉంటుంది. స్పెషల్ సమ్మరీ రివిజన్ పేరిట జరుగుతున్న ఈ సర్వేలో నియోజకవర్గంలోని 217 పోలింగ్ కేంద్రాల్లో పురోగతిని జేసీ సమీక్షించారు. వెనుకంజలో ఉన్న బీఎల్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ఈ సమావేశానికి 217 మంది బీఎల్వోలకు 193 మంది హాజరయ్యారు. గైర్హాజరైన 24 మందిపై చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. ఎన్నికల సంఘం విధుల్ని నిర్లక్ష్యం చేసే ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్లు అనిల్‌కుమార్, రాజ్యలక్ష్మీ, కాగిత పూర్ణచంద్రరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

(c) eenadu

గుడివాడ
• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

మాక్ అసెంబ్లీకి ఏజీకే విద్యార్థి ఎంపిక

సింహాద్రి

గుడివాడ, న్యూస్‌టుడే: అసెంబ్లీ కార్యకలాపాలపై ప్రత్యక్ష అనుభవం కలిగించడానికి 26న అమరావతిలో విద్యార్థులతో నిర్వహించే మాక్ అసెంబ్లీకి గుడివాడ నియోజకవర్గం నుంచి ఏజీకే పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి కొల్లా సింహాద్రి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు టి.నరేంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్యంలో విలువలు, రాజకీయాలపై విద్యార్థులకు కనీస అవగాహన కల్పించేందుకు.. న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలపై జ్ఞానం అందించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.

వాతావరణాన్ని గమనించి వరి కోతలు కోయాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సూచనల నేపథ్యంలో వరి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రోడ్లపై, ఖాళీ స్థలాల్లో ఆరబెట్టుకుంటున్న ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రభుత్వం మొత్తం 540 టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ధాన్యం విక్రయం చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ నెంబర్ 73373 59375ను వినియోగించుకోవాలన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, కోడూరు మండలాల్లో ఇప్పటికే రూ.8.98 కోట్ల విలువైన 3,798.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.8.15 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? పేరుకే రైతు బజారు.. కానీ అన్నీ అధిక ధరకు అమ్ముతున్నారు. క్యాలీఫ్లవర్ రూ.22 బోర్డులో ఉంటే 30 రూపాయలకు అమ్ముతున్నారు. అదేమని ప్రశ్నిస్తే ఇష్టమైతే కొనండి లేకుంటే వెళ్లిపొమ్మని అంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి. -కె.వెంకట్ చౌదరి, రాజేంద్రనగర్.
✔ వెంటనే రైతుబజారు ఈవోకు చర్యలు తీసుకోవాలని చెబుతా. బోర్డు రేటుకే కూరగాయలు అమ్మేలా చూడాలని సూచిస్తా. -కిరణ్, తహసీల్దారు. - న్యూస్‌టుడే, గుడివాడ

94 అర్జీల స్వీకరణ

గుడివాడ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బారు నిర్వహిస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక మరియు వారి వీధిలోని సర్దార్ గౌత్ర అచ్చన్న విగ్రహం వద్ద 16,17,18 వార్డుల ప్రజాదర్బార్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా 94 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. వీటిలో గృహనిర్మాణ, రేషన్ కార్డుల, తదితర సమస్యలను ప్రజలు తెలిపారు.

రక్తదానం చేసిన కానిస్టేబుల్

గుడివాడ : గుడివాడ పట్టణంలోని మగాని పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పసి పాపకు అత్యవసరంగా రక్తం అవసరం కాగా గుడివాడ టూ టౌన్ పోలీసు కానిస్టేబుల్ కెంగం నాగబాబు వెంటనే స్పందించారు. శుక్రవారం రక్తాన్ని దానం చేశారు. ఆయనను సీఐ జేఆర్‌కే. హనీష్, సిబ్బంది అభినందించారు.

రక్తదానం చేస్తున్న నాగబాబు

అస్తవ్యస్త దారిలో అవస్థల ప్రయాణం

చల్లపల్లి, న్యూస్‌టుడే

కేఈబీ కెనాల్‌పై నిర్మించిన వంతెన అప్రోచ్ రహదారి అస్తవ్యస్తంగా ఉండటంతో చల్లపల్లి మండలం వెలివోలు గ్రామస్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. తమ వ్యవసాయ అవసరాల కోసం కృష్ణానది లంక పొలాల్లోకి ఈ వంతెన ద్వారానే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అయితే దీనిపై వెళ్లాలంటే గ్రామంలోని రహదారి నుంచి శిథిలమైన గోతులు పడి చిటాలుగా ప్రమాదకరంగా ఉన్న అప్రోచ్ రహదారి ద్వారానే రాకపోకలు సాగించాల్సి ఉంది. ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు చేరవేసుకోవడానికి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేఈబీ కెనాల్ పైవంతెన నిర్మాణం జరిగి పదిహేను ఏళ్లకుపైగా అయినా అప్రోచ్ రహదారి అత్యంత ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక చొరవ చూపి రహదారిని మరింతగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ తానేటి ప్రసాద్‌ను వివరణ కోరగా విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అప్రోచ్ రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

గుంతలు పడిన వంతెన అప్రోచ్ రహదారి

పేరు కొనుగోలు కేంద్రంలో.. ధాన్యం దళారుల చేతిలో..

పెదపారుపూడి, న్యూస్‌టుడే

రైతులు ఆరుగాలం పండించిన పంటను అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా రైతులు దళారుల చేతిలో మోసపోక తప్పడం లేదు. రైతులు ధాన్యం నూర్పిడి చేసిన తరువాత పేర్లు, వివరాలు కొనుగోలు కేంద్రాలలో నమోదు చేసుకుంటున్నారు. కానీ ధాన్యం మాత్రం దళారులే కొంటున్నారు. రైతులు అదేమిటని ప్రశ్నిస్తే మిషన్ యంత్రంతో నూర్పిడి చేశారు కాబట్టి తేమశాతం ఎక్కువ వస్తుందంటున్నారు. దానివల్ల రైతుకు రేటు రాదని చెబుతున్నారని, కానీ ధాన్యాన్ని దళారులు ఎలా కొనుగోలు చేసి.. కొనుగోలు కేంద్రం ద్వారా మిల్లర్లకు ఎలా అమ్ముతున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. పెదపారుపూడి మండలంలో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ప్రభుత్వం ఏర్పాటు చేయగా శుక్రవారం నాటికి 4094.94 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావు తెలిపారు. మొత్తం ధాన్యాన్ని దళారులే మండలంలో కొనుగోలు చేశారు. బస్తా ధాన్యం 75 కేజీలకు ప్రభుత్వం ధర 1777 రూపాయలు ఉండగా దళారులు మాత్రం రూ. 1400కి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కేంద్రాలలో గోనె సంచులు, లారీల కొరత ఉందని రైతులు అంటున్నారు. మేజర్ గ్రామాలైన కేంద్రాలలో సిబ్బంది తేమ శాతం చూడకుండానే రైతు పండించిన పంటకు రేటు నిర్ధారించడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యాన్ని బస్తాల్లోకి ఎత్తుతున్న కూలీలు

తీర ప్రాంతంలో మెరైన్ పోలీసుల మాక్‌డ్రిల్

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: పాలకాయతిప్ప మెరైన్ సీఐ ఆర్.సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తీర ప్రాంతంలో సాగర్ కవచ్ మాక్ డ్రిల్ నిర్వహించారు. పాలకాయతిప్ప బీచ్, హంసలదీవి, గుల్లలమోద లైట్ హౌస్, తదితర ప్రాంతాలలో దీన్ని నిర్వహించారు. తీర ప్రాంతం నుంచి ఉగ్రవాదులు ఎవరూ చొరబడకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం మాక్ డ్రిల్ నిర్వహిస్తామని సురేష్‌రెడ్డి చెప్పారు. మెరైన్ ఎస్సైలు ఉజ్వల్ కుమార్, పూర్ణమాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న మెరైన్ పోలీసులు

పార్టీని బలోపేతం చేయాలి

చల్లపల్లి, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వారు పార్టీని మరింత బలోపేతం చేయాలని కృష్ణా జిల్లా బీజేపీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ అన్నారు. శుక్రవారం చల్లపల్లిలో చల్లపల్లి, ఘంటసాల మండల అధ్యక్షుల ఎన్నిక జరిగింది. చల్లపల్లికి అడపా రవి, ఘంటసాలకు తాళ్లూరి హరిప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నేతలు తుంగల మురళీకృష్ణ, నందూరి రాజేంద్రప్రసాద్, మొవ్వ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య, వేములపల్లి శ్రీహరి, పండి రేవతి, శివ, మంచిగంటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్

అవనిగడ్డ, కోడూరు: అవనిగడ్డ, కోడూరు మండలాల భాజపా నూతన అధ్యక్షులుగా శోబిల ఏడుకొండలు, వంగిపురపు జోషిని నియమిస్తూ భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ నియామక పత్రాలు అందించారు. మండల కేంద్రాలలో ఈమేరకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నాయకులు తుంగల మురళీకృష్ణ పాల్గొన్నారు.

చరవాణి అధిక వినియోగం.. జ్ఞాపకశక్తిపై ప్రభావం

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు చరవాణి అధికంగా వినియోగించడం వలన వారి జ్ఞాపక శక్తి నశిస్తుందని, పలు మానసిక అనారోగ్యాలు వస్తాయని సిద్ధార్థ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపల్ చోడవరపు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సత్యనారాయణపురంలోని పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాసం పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు టి.లాస్య ప్రథమ, కె.నైన కుమారి ద్వితీయ, పి.కార్తీక తృతీయ స్థానాలను కైవశం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ చోడవరపు విజయ్ కుమార్ తదితరులు

ప్రతిభా పాటవ పోటీకి విశేష స్పందన

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీలో విద్యార్థులు మాట్లాడుతూ సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ పోటీలో వై.యాగ్నిక ప్రథమ, ఎం.మనస్విని ద్వితీయ, డి.అక్షర తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు కరస్పాండెంటు పంద్రాజు లంకమ్మప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు బి.లంకేశ్వరరావు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని పి.బాలకృష్ణ పర్యవేక్షించారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కరస్పాండెంట్ లంకమ్మప్రసాద్, హెచ్‌ఎం

'చెరువుతో సాగు నీరు కలుషితం'

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం చింతలమడలో వివాదాస్పద చెరువును తహసీల్దార్ డి.వనజాక్షి, డ్రైనేజీశాఖ డీఈ బాబూనాయక్, ఏఈ చిరంజీవి శుక్రవారం పరిశీలించారు. చింతలమడ పరిధిలో డ్రైనేజీ పోరంబోకు భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని చెరువు తవ్విన విషయంపై రైతులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. వందలాది మంది రైతులు ఈ డ్రైనేజీపై ఆధారపడి వరిసాగు చేసుకొంటున్నారని, చెరువు సాగుకు అనుమతిస్తే ఈ ప్రాంతం ఉప్పునీటిగా మారుతుందని రైతు ప్రముఖులు వీరమాచనేని భవానీప్రసాద్ అధికారులకు చెప్పారు. తహసీల్దార్ వనజాక్షి మాట్లాడుతూ వివాదాస్పద చెరువు కట్టల తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. వీఆర్వో తూము శ్రీనివాసరావు, రైతులు గొల్లపూడి పూర్ణచంద్రరావు, గొర్రెపాటి సురేష్, సూదాని వెంకటేశ్వరరావు, కుటుంబరావు పాల్గొన్నారు.

తహసీల్దార్ వనజాక్షి, డ్రైనేజీ డీఈ బాబూనాయక్‌లతో మాట్లాడుతున్న రైతులు

తడి, పొడి చెత్తపై అవగాహన

గుడ్లవల్లేరు,: మండడల కేంద్రమైన గుడ్లవల్లేరులో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల హరిత రాయబారులకు తడి, పొడి చెత్త సేకరణ, నిర్వహణలపై శిక్షణ నిర్వహించారు. వారందర్నీ 12 జట్లుగా విభజించి గ్రామంలోని 12 వార్డులలో చెత్తసేకరణ చేపట్టారు. జిల్లాకోఆర్డినేటర్ అన్నపూర్ణదేవి పర్యవేక్షించారు.

చల్లపల్లి మండలం లక్ష్మీపురంలోని శ్రీ దుర్గాపార్వతీ సమేత శ్రీసోమేశ్వర స్వామికి అన్నాభిషేకం

దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరిగితే జరిమానా

చోరగుడి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: కోట్లాది రూపాయలతో నిర్మించే రోడ్డు ప్రజల ఆస్తి అని, వాటిపై విధ్వంసకర రీతిలో తిరిగే దమ్ముచక్రాల ట్రాక్టర్లకు జరిమానా విధించాలని జిల్లా కలెక్టరు డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. రూ.2.05 కోట్ల నాబార్డు నిధులతో చోరగుడి నుంచి గోపాలకృష్ణాపురం మీదుగా గూడపాడు వరకు నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను కలెక్టరు శుక్రవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో అడ్డం వచ్చే ఆక్రమణలను తన ఉత్తర్వులుగా వెంటనే తొలగించాలని పంచాయతీ శాఖ అధికారులకు సూచించారు. సర్పంచి కందిమళ్ల పూర్ణకుమారి, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, డీఈ మోజెస్, ఏఈ భరద్వాజ్, కందిమళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్‌తో ఎస్ఈ, డీఈ, సర్పంచి

ప్రమాదకరంగా గుంత

మండలంలోని ఎలకుర్రులో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. కౌతవరం నుంచి ఐలూరు వెళ్లే ఆర్అండ్‌బీ ప్రధాన రోడ్డుపై ఎలకుర్రు ఎస్సీ కాలనీ దాటిన తరువాత మురుగు నీరు పారేందుకు రోడ్డు మధ్యగా వేసిన తూములు పగిలి రోడ్డు కుంగడంతో పెద్ద గుంత ఏర్పడింది. రాత్రి సమయంలో అటుగా ప్రయాణించే కొత్తవాళ్లు ప్రమాదానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు కల్పించుకుని గుంతను పూడ్చించాలని ప్రజలు కోరుతున్నారు. - పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే

సామర్థ్యం లేని బస్సులతో ఇక్కట్లు

అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుంచి కండీషన్‌లో ఉన్న బస్సులను దూర ప్రాంతాలకు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. మచిలీపట్నం నుంచి ఉదయం 11.30 గంటలకు నాగాయలంకకు రావాల్సిన అవనిగడ్డ డిపో బస్సు బుధవారం మధ్యలో చెడిపోయి నిలిచిపోయింది. ఆ సమయంలో దూర ప్రాంతాలకు వెళ్లటానికి సెంటరుకి వచ్చిన ప్రయాణికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. నాగాయలంక నుంచి పాత ఉపకాలి, సొర్లగొంది, గుల్లలమోద, పంటు ప్రాంతాలకు వెళ్లే బస్సులలో పారిశుద్ధ్యం లోపిస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులో కొన్ని సీట్లు ఊడిపోయినా బాగు చేయకుండా అలాగే నడుపుతున్నారు. దాంతో సీట్లలో కూర్చోలేని పరిస్థితి. ఆర్టీసీ అధికారులు స్పందించి కండీషన్ ఉన్న బస్సులను నడపాలని అధికారులను కోరుతున్నారు. - నాగాయలంక, న్యూస్‌టుడే

సీటు ఊడిపోయి ఇలా..

తెదేపా నేత లకనంకి మాతృవియోగం

నాగాయలంక, న్యూస్‌టుడే: తెదేపా నేత, మత్స్యకార సంఘం రాష్ట్ర నేత లకనం నాగాంజనేయులు తల్లి, మాజీ ఎంపీటీసీ శారదాంబ (94) గురువారం రాత్రి నాగాయలంకలోని స్వగృహంలో మృతి చెందారు. శుక్రవారం ఆమె భౌతిక కాయానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండవ బాలవర్ధిరావు, తలశిల స్వర్ణలత, మెండు లక్ష్మణరావు, చిట్టా అన్నపూర్ణయ్య, కన్నా నాగరాజు, తదితరులు నివాళులర్పించారు.

శారదాంబ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

26 నుంచి కేవీకేలో శిక్షణ

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు ఆసక్తి ఉన్న ఎస్సీ మహిళలు, యువతకు 'పువ్వులతో విలువ ఆధారిత ఉత్పత్తులు' తయారీపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు కేవీకే సమన్వయకర్త డి.సుధారాణి తెలిపారు. ఈనెల 24వ తేదీలోపు ఆసక్తి ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సెల్‌ఫోన్ నెంబరు 9603752840ను సంప్రదించాలన్నారు.

శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం

మోపిదేవి, న్యూస్‌టుడే: మిర్యాలగూడ వాస్తవ్యులు వంగపల్లి పుల్లయ్య-చంద్రకళ దంపతులు, పుజ్జిని శ్రీనివాసరావు-సౌజన్య దంపతులు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి చెరొక రూ.1,00,001లను శుక్రవారం వితరణగా అందించారు. దాతలకు ఆలయ సిబ్బంది స్వామి దర్శనం కల్పించారు. సత్కరించి ప్రసాదాలు అందించారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గుడివాడ విద్యుత్తు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి 10.30గంటల వరకు నాగవరప్పాడు, టీచర్స్ కాలనీ, పాటిమీద, ధనియాలపేట, ఏలూరురోడ్డు, రైలుపేట, బేతవోలు, నిమ్మతోట, వాంబేకాలనీ, కార్మిక నగర్ ప్రాంతాలలో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు సహకరించాలని విద్యుత్తు ఏఈ బి.శ్రీనివాసరావు తెలిపారు.

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: మండలంలోని గుడ్లవల్లేరు, చంద్రాలలో శనివారం విద్యుత్తు లైన్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి 12 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. వినియోగదారులు దీన్ని గమనించాలని ఏఈఈ శ్యామల వెల్లడించారు.

చట్టబద్ధంగా దత్తత స్వీకరణ

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సీడీపీఓ ప్రసన్న విశ్వనాథ్ తెలిపారు. మొవ్వ సీడీపీవో కార్యాలయంలో శుక్రవారం మొవ్వ, ఘంటశాల, చల్లపల్లి అంగన్వాడీ కార్యకర్తలకు దత్తత స్వీకారంపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొంటే ప్రాధాన్యతా క్రమంలో బాలసదన్, శిశువిహార్‌ల నుంచి దత్తత ఇస్తారన్నారు. సెక్టార్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ప్రతీ రైతు ధాన్యం సకాలంలో కొంటాం

గుడివాడ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రతీ రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. మండలంలోని లింగవరం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈక్రమంలో రైతులు తమకు ధాన్యం సంచులు అందుబాటులో లేవని, ట్రాన్స్‌పోర్టు వాహనాల కోసం రోజుల తరబడి ఆగాల్సి వస్తుందన్నారు. వెంటనే తహసీల్దారు కిరణ్, ఆర్డీవో శ్రీనివాస్‌లతో మాట్లాడి ధాన్యం మిల్లులకు తరలించే వాహనాలను అందుబాటులో ఉంచాలని కోరారు. సంచులు ఆర్ఎస్‌కేలలో అందరికీ లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి నేతలు బూరగడ్డ శ్రీకాంత్, మురళీ, జగన్ మోహన్ రావు, పంద్రాజు సాంబయ్య, చిరంజీవి రెడ్డి, గోపాల స్వామి, కలపాల మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

లింగవరం గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్డీఓ

కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టవద్దు

మొవ్వ(కూచిపూడి)న్యూస్‌టుడే: ఈ ఖరీఫ్‌లో పండించిన ధాన్యంకొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కొనుగోలు కేంద్రం సిబ్బందికి ఉయ్యూరు ఆర్డీఓ హేలాషారోన్ అన్నారు. మొవ్వ, భట్లపెనుమర్రు కొనుగోలు కేంద్రాలను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు తమ ధాన్యం రవాణాకు వాహనాలు కొరతగా ఉందని ఫిర్యాదు చేయగా త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు. తహసిల్దారు కె మస్తాన్, మండల వ్యవసాయాధికారి బిసురేష్‌బాబునాయక్, డెప్యూటీ తహసిల్దార్ సిహెచ్ రఘురాం పాల్గొన్నారు.

యానాదులకు ఆధార్ నమోదు

తోట్లవల్లూరు : కృష్ణానది పక్కన ఖాళీ స్థలంలో యానాదులు గుడారాలు వేసుకుని కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వారికి ఎటువంటి గుర్తింపు కార్డు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకాలు అందడం లేదు. వారిని గుర్తించిన తహసీల్దార్ ఎం.కుసుమకుమారి శుక్రవారం 13 మంది యానాదులను తీసుకుని వచ్చి ఆధార్ సెంటర్‌లో నమోదు చేయించారు.

యానాదులకు ఆధార్ నమోదులో పాల్గొన్న తహసీల్దార్ ఎం.కుసుకుమారి

విద్యావనరుల కేంద్రం వద్ద నిరసన తెలియజేస్తున్న దృశ్యం

కనీస వేతనాలకు నోచుకోవడం లేదు

పామర్రు, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నప్పటికీ కనీస వేతనాలకు నోచుకోలేదని సంఘ అధ్యక్షురాలు యూవీఎన్ఎన్ దేవి అన్నారు. శుక్రవారం స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. సమస్యలపై అనేక పర్యాయాలు వినతి పత్రాలు సమర్పించినా, సమ్మె చేసినప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. ఈమేరకు ఎంఈవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. జి.శామ్యూల్, ఎం.నాగార్జున, ప్రశాంతి, శ్యామ్, భవానీ, రోజా, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని పూడ్చే విషయమై వివాదం

తహసీల్దారు, పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వైనం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ బేతవోలు నిమ్మతోట వద్ద గల దళితుల శ్మశాన వాటికలో ఓ వృద్ధురాలిని పూడ్చడానికి వీల్లేదని ఓ వర్గం నేతలు కొందరు శుక్రవారం హడావిడి చేశారు. దీంతో వేరొక వర్గానికి చెందిన మృతురాలి బంధువులు ఆందోళన చేశారు. వాంబే కాలనీకి చెందిన ఓ వృద్ధురాలు మృతి చెందగా ఆమె కుటుంబీకులు ఎప్పటిలానే నిమ్మతోట వద్ద గల శ్మశాన వాటికకు వెళ్లి పూడ్చడానికి గుంత తవ్వే పనులు చేస్తుండగా ఓ నాయకుడు కొంత మందితో వచ్చి అడ్డుకున్నాడు. దీంతో మృతురాలి వర్గానికి చెందిన ఓ తెదేపా నాయకుడు తహసీల్దారు కిరణ్, పురపాలక అధికారులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే తహసీల్దారు సూచనలతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సదరు స్థానిక నేతలతో మాట్లాడడంతో వివాదం సద్దుమణిగింది. తరచూ ఇటువంటి వివాదాలు ఇక్కడ చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయంపై అధికారులు తక్షణం చర్యలు తీసుకుని భవిష్యత్‌లో సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసుకోవాలి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేయడంలో హరిత రాయబారులు, హరిత రక్షకుల పాత్ర కీలకమని ఎంపీడీవో విమాదేవి అన్నారు. జమీదింటకుర్రు గ్రామంలో గ్రీన్ అంబాసిడర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛ గ్రామ అవార్డు అందుకున్న సర్పంచ్ పునుకొల్లు శివరామప్రసాద్, కార్యదర్శి నక్కా కృష్ణవేణిలను ఘనంగా సత్కరించారు. డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జమీదింటకుర్రులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణకు కృషి

మొవ్వ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: సిబ్బంది పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని గుడివాడ డీఎల్‌పీఓ జి.సంపత్‌కుమారి కోరారు. మొవ్వ మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం శిక్షణలో సిబ్బందికి సూచనలిచ్చారు. ఎంపీపీ కొండేటి ఇందిర, డిప్యూటీ ఎంపీపీ త్రినాథ్, కార్యదర్శులు వీరహనుమాన్‌గౌడ్, సోమేశ్వరరావు పాల్గొన్నారు. సంపత్ కుమారి మొవ్వ పంచాయతీ కార్యాలయం పరిశీలించారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డీఎల్‌పీఓ సంపత్‌కుమారి

చతుర్థ వర్ధంతి
మీ రూపం మా కళ్ళ ఎదుటనే ఉంది..
మీ మాటలు మాకు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి..
మీ చిరునవ్వు మాకు కనిపిస్తూనే ఉంది..
మీరు లేరనే మాట మా శ్వాసకు అడ్డుపడుతూనే ఉంది..
మీ రూపం మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం.
మీరు మా నుండి దూరమై నేటికి 4 సం॥లు గడిచినను మీతో గడిపిన మధుర స్మృతులు మరువలేకున్నాం.
మా అందరి మనస్సులు మీ హృదయాన్ని పలకరించగలవని ఆశిస్తూ.. మీ...
కీ॥శే॥ శ్రీమతి మునగాల (బట్టు) రమాదేవి గారు
B.A., B.Ed., LFL H.M.
మరణం ది. 22-11-2021
గుడివాడ
కుటుంబ సభ్యులు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

తేలప్రోలులో వైకాపా వర్గపోరు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉంగుటూరు మండలం తేలప్రోలులో వైకాపా సంతకాల సేకరణను శుక్రవారం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షుడు వింతా శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు.. ఉపసర్పంచి వింతా ఆదినారాయణరెడ్డి మధ్య జనసమీకరణపై వివాదం తలెత్తింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి తోపులాటకు దారితీసింది. ఆ సమయంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వల్లభనేని వంశీ మోహన్ కూడా సమీపంలోనే ఉన్నారు. చుట్టుపక్కల నాయకులు సర్ది చెప్పడంతో వివాదం సమసిపోయింది. కార్యక్రమంలో ఎంపీపీ సరోజిని, వైకాపా మండలాధ్యక్షుడు వింతా శంకరరెడ్డి, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

★ గంగూరులోని పలు ప్రాంతాల్లో తాగునీటిలో నలకలు వస్తున్నాయంటూ గ్రామస్థులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామకార్యదర్శి ప్రకాష్‌నాథ్ స్పందించి.. ఏఆర్‌నగర్ ట్యాంకు, హిందుస్థాన్ ట్యాంకులను శుభ్రం చేయించారు. ★ గంగూరు ఉర్దూ పాఠశాల ప్రాంతంలో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి ప్రకాష్‌నాథ్ స్పందించి.. ఏడు కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. ★ గంగూరు ఏఆర్‌నగర్‌లో తాగునీటి పైపులైన్ లీకై నీరు వృథాగా పోతోందని ఆ ప్రాంత నివాసితులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి ప్రకాష్‌నాథ్ స్పందించి.. పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. ★ చోడవరంలోని కొన్ని ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొందని గ్రామస్థులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. కార్యదర్శి నరసింహారావు, ఎంపీడీవో ప్రణవి స్పందించారు. పారిశుద్ధ్య పనులు చేయించారు. ★ పెనమలూరు పల్లెపేట, పొట్టి శ్రీరాములు రహదారి ప్రాంతాల్లో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి అహ్మద్ స్పందించి ఏడు కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. ★ పెనమలూరు అంబేడ్కర్‌నగర్‌లో ఓ డ్రెయిన్ పొంగి మురుగు నివాసాల ముందు చేరుతోందని కాలనీవాసులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామకార్యదర్శి అహ్మద్ స్పందించి సమస్య పరిష్కరించారు. **-పెనమలూరు, న్యూస్‌టుడే**

అన్నదాతకు కొండంత భరోసా

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

న్యూస్‌టుడే గన్నవరం గ్రామీణం

ఉంగుటూరు కేంద్రంలో తేమశాతం పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

ఆరుగాలం కష్టించి పండించిన పంటకు మెరుగైన మద్దతు ధర ఇస్తుండడంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. నవంబరు రెండోవారం నుంచే ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లలో గన్నవరం పరిసర ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల ఎకరాల్లో ఖరీఫ్ సాగుగా వరి పంటను రైతులు సాగు చేస్తారు. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో కొంత దిగుబడి తగ్గినప్పటికీ మద్దతు ధర కాస్త ఉపశమనం కలిగించిందని కర్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేలవాలిన వరిని ఆరబెట్టేందుకు మాత్రమే ఇబ్బందులు పడుతున్నామని పలువురు చెబుతున్నారు. ఉంగుటూరు మండలం నందమూరు, చికినాల, వేంపాడు, గన్నవరం, బుద్ధవరం పరిసర ప్రాంతాల్లో రోడ్లు, ఖాళీ స్థలాలు, ఇళ్లు ఎటుచూసినా ధాన్యం ఆరబెట్టిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం ధాన్యం విక్రయ నగదు చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు. 17 శాతం తేమ ఉంటే రూ.1,777 మద్దతు ధర రైతుకు అందుతుందని, తేమ శాతం పెరిగితే పాయింట్‌కు రూ. 23.69 చొప్పున తగ్గించనున్నట్లు ఆ శాఖ అధికారులు వెల్లడించారు.

నియోజకవర్గ పీపీసీ వివరాలిలా..

మండలం	కేంద్రాల సంఖ్య	ఇప్పటివరకు కొనుగోళ్లు
ఉంగుటూరు	13	3,500 టన్నులు
బాపులపాడు	15	500 "
గన్నవరం	13	70 "

ప్రతిభ చాటారు.. విజేతలయ్యారు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం పట్టణంలో స్రవంతి హైస్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలను శుక్రవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఆర్.శ్రవణ్, జి. యామినిమధురీష, ఎన్.రాగిణిప్రసన్న నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులతో కలిసి ప్రిన్సిపల్ కొమ్మినేని రామకృష్ణ బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ కొమ్మినేని రామకృష్ణ, ఉపాధ్యాయులు

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు కూడలిలోని వికాస్ ఇంగ్లిషు మీడియం హైస్కూలులో శుక్రవారం నిర్వహించిన 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. 'విద్యార్థుల భవిష్యత్తుపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై జరిగిన ఉపన్యాస పోటీలో 8, 9, 10 తరగతుల విద్యార్థులు తమకున్న అవగాహనను చాటడానికి పోటీపడ్డారు. వీరిలో ఎం.ఆకాంక్ష, ఎం.దివ్యసాయి ప్రీతి, ఎస్.తనూషలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ చిగురుపాటి వివేకానంద, ఉపాధ్యాయులు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలేనని కరస్పాండెంట్ వివేకానంద అన్నారు.

పెనమలూరులో బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో కీలకమైన చరవాణి వినియోగంలో అనుకూలతలు, ప్రతికూలతలను ప్రతిభావంతంగా వివరించిన విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో శుక్రవారం పోరంకి విజ్ఞాన్ భారత్ ఇంగ్లిషు మీడియం హైస్కూలులో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల భవిష్యత్తుపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో పాఠశాలకు చెందిన 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో పి.రోహిణి, సీహెచ్ రుగ్వేద్, జి.గౌతమ్‌లు నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ కె.రామశేషాద్రిరావు, ఉపాధ్యాయులు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.

పోరంకిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రామశేషాద్రిరావు, ఉపాధ్యాయులు

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. స్థానిక సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులతో చర్చించారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని, జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి షాహిద్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, సూర్యం, నాలుగు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

అన్నసమారాధన

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి ఆంజనేయభవానీ శంకర సూర్యనారాయణస్వామి ఆలయంలో కార్తిక మాసం చివరిరోజు పురస్కరించుకుని అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

ఎంఎల్ఎస్ పాయింట్ పరిశీలన

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం తూకాల్లో భారీగా వ్యత్యాసాలున్నాయి. బస్తాకు 2 నుంచి 5 కేజీల వ్యత్యాసం ఉండటంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఈ నెల 18న 'నచ్చినట్లు తూచెయ్.. అడగొద్దు' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జిల్లా పౌర సరఫరాల శాఖాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు లీగల్ మెట్రాలజీ సహాయ కంట్రోలర్ ఎన్‌వీ భానుప్రసాద్ శుక్రవారం ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను పరిశీలించారు. రేషన్ డీలర్ల సమక్షంలోనే వారు తీసుకొచ్చిన రాళ్లు, అక్కడ ఉన్న కాటాను తనిఖీ చేశారు. డీలర్లకు సరఫరా చేసే బియ్యం తూకం కచ్చితంగా ఉండాలని, లేకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపోస్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు కాగిత కొండ, ఉయ్యూరు పట్టణ డీలర్ల సంఘం అధ్యక్షుడు పటమట వెంకటేశ్వరరావు, రూరల్ సంఘ అధ్యక్షుడు ముక్కు ప్రసాద్, జిల్లా కార్యదర్శి మెరుగుమాల ఏసుబాబు, అబ్దుల్ గఫూర్, వీరప్ప, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

లీగల్ మెట్రాలజీ అధికారి భానుప్రసాద్‌తో మాట్లాడుతున్న కాగిత కొండ

ఈనాడు స్పందన

ఇబ్బందులుంటే తెలియజేయండి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు ఎప్పటికప్పుడు సత్వర పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని, ఏలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావచ్చని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు పురపాలక సంఘం కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటైన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పరిష్కారం కాకుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. దర్బార్‌లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు తదితరాలపై పలువురు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలివ్వండి

ప్రజాదర్బార్‌లో పలువురు లబ్ధిదారులు తమకు కేటాయించిన టిడ్కో గృహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే బోడేను వేడుకున్నారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ పట్టణంలోని టిడ్కో గృహాల పనులు వేగంగా జరుగుతున్నాయని, వచ్చే జూన్ నాటికి అందిస్తామని తెలిపారు. దర్బారు అనంతరం ఎమ్మెల్యే జెమిని వద్ద నిర్మించే టిడ్కో గృహాలను పరిశీలించారు. అధికారులతో చర్చించి పనులు వేగవంతం చేయాలని కోరారు.

అధికారుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే బోడే

దేశానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలి

కానూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు తమలోని సృజనకు పదును పెట్టి దేశానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. శుక్రవారం కానూరు స్మార్ట్‌స్ప్రెన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో సింపోజియం 2025-26, ఇస్రో స్పేస్ ఆన్ వీల్స్ సంయుక్తంగా నిర్వహించిన అకడమిక్ సైన్స్‌ఫెయిర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు రేకెత్తించేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయన్నారు. రవీంద్ర భారతి విద్యా సంస్థల ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరెక్టర్ వీరమాచనేని శాంతి, సీఈవో కొడాలి జాహ్నవి, ప్రిన్సిపల్ చలసాని ప్రతిమ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

పేద విద్యార్థులకు సాయం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకంగా ఉయ్యూరు రోటరీ క్లబ్ ద్వారా దాత వి.బసివిరెడ్డి రూ.20 వేలు అందజేశారు. శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులకు సొమ్ము అందించారు. రోటరీ అధ్యక్ష కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, మీర్జా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రహదారి

నున్న(అంబాపురం): అంబాపురం పంచాయతీ పరిధిలోని మొదటి వార్డులో పైపుల్ రోడ్డు సమీపంలోని జగన్నాథ ఇంటీరియర్స్ వెనుక అన్నం వెంకట్రామయ్య వీధిలో మట్టి రోడ్డు అధ్వానంగా తయారైంది. ఓ కంపెనీ లారీలు ఈ మార్గంలో ఎక్కువగా వెళ్తుండడంతో పెద్ద గుంతలు పడ్డాయి. మలుపు వద్ద గుంతల్లో పడి వాహనదారులు పడిపోతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి సీసీ రోడ్డు వేయించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అన్నం వెంకట్రామయ్య వీధికి వెళ్లే మలుపు వద్ద ఇలా..

ప్రకటన

మా క్లయింటు కృష్ణా జిల్లా, గంగూరు గ్రామ కాపురస్తులు సయ్యద్ మహబూబ్ గారి కుమారుడు సయ్యద్ కరీముల్ల గారి సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా.. తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి అర్బన్, హనుమాన్‌నగర్ కాపురస్తులు పేరిచెర్ల వెంకట రామరాజు గారి కుమారుడు పేరిచెర్ల మురళీకృష్ణ వర్మ గారు ది.16-03-2013వ తేదీన వారు మరియు వారి సోదరుడు కలిసి జాయింటు కుటుంబ ఆస్తులను శ్రీ రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు 1వ పుస్తకం, నెం. 2185/2013రుగా రిజిస్టరు కాబడిన పారీఖత్తు దస్తావేజు రీత్యా వారికి బి-షెడ్యూలు సంక్రమించిన దరిమిలా సదరు పారీఖత్తు దస్తావేజులో పొరబాట్లునకు ఒక సవరణ దస్తావేజు వ్రాయించి శ్రీ రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు 1వ పుస్తకం, నెం. 13409/2022 రుగా రిజిస్టరు కాబడిన సవరణ దస్తావేజుగా రిజిస్టరు కాబడి నేటి వరకు వారికి మాత్రమే సర్వ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులను మా క్లయింటు క్రయమును పొందుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించి త్వరలో మా క్లయింటు పేరగాని, వారు కోరిన వారి పేరున గాని రిజిస్టరు దస్తావేజును వ్రాసుకొనబోవుచున్నారు. కావున యీ దిగువ షెడ్యూలు దాఖలాస్తిపై ఎవ్వరికి ఎట్టి ఆక్షేపణలు, తనఖాలు, కోర్టు దావాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు, క్రయములు, మైనరు హక్కులు, వారసత్వపు హక్కులు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు 10 రోజుల లోపల చేరునట్లుగా ఎక్నాలెడ్జిమెంట్ గల రిజిస్టరు పోస్టుద్వారా మా చిరునామాకు తెలియపరచవలసినది. అట్లు గడువు తేదీలోపు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు రానియెడల దిగువ షెడ్యూలు దాఖలాస్తి నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి మా క్లయింటు క్రయమును పొందుదురు. గడువు తేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిములు, చార్జీలు, అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు మా క్లయింటును బద్ధులను చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు

కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో పెనమలూరు మండలం, గంగూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన గంగూరు గ్రామ రీ. సర్వే నెం. 137/1రు య. 0.47ట్లున్నూ, రీ.సర్వే నెం. 137/2రు య. 0.84ట్లున్నూ, రీ సర్వే నెం: 136/3రు య. 0.38ట్లున్నూ రీ.సర్వే నెం. 136/4రు య. 0.35 ట్లున్నూ, రీ సర్వే నెం. 136/5రు య. 0.24 ట్లున్నూ. రీ.సర్వే నెం. 136/6రు సర్వే చేయగా రాబడిన రీ.సర్వే నెం. 136/6బి రు య.0.29 ట్లున్నూ వెరశి య.1.26ట్లులో య.0.76ట్లున్నూ, వెరశి య. 2.07ట్లు లో రీ. సర్వే నెం. 136/3రు య. 0.38 ట్లులో మీకు విక్రయించిన విజయవాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారి లే-అవుట్ నెం. సి5/3493/98 రుగా అప్రూవల్ కాబడిన డ్రాఫ్ట్ లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం. 28రు దాఖలా చ.గ. 400.44లు ఖాళీ నివేశన స్థలము హద్దులు: **తూర్పు:** అ. 33లు వెడల్పు గల రోడ్డు అ.68.0లు, **దక్షిణం:** అ. 33లు వెడల్పు గల రోడ్డు అ.53.0లు, **పడమర:** ప్లాటు నెం. 12 అ.68.0లు, **ఉత్తరం:** ప్లాటు నెం. 27 అ.53.0లు.

ఇట్లు: **యలమంచిలి రామకృష్ణ, యలమంచిలి యశస్విని పద్మావతి,**
న్యాయవాదులు, షాపు నెం. 10, రాధాకృష్ణ రెసిడెన్సీ, న్యూ ఆర్.టి.సి. కాలనీ, పటమట, విజయవాడ-7.
ఫోన్ నెం: 94946 23679, 99594 54322
విజయవాడ, 21-11-2025

మురుగు వీడదు.. దోమలు వదలవు..

రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరులో మురుగు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రెయినేజీలు పూర్తి స్థాయిలో నిర్మించకపోవడంతో మురుగు నీరు ఎక్కడిదక్కడే నిలిచిపోతుంది. కచ్చా కాలువల్లో పూడిక సక్రమంగా తీయకపోవడంతో మురుగు ముందుకు సాగడంలేదు. ప్రధాన కాలువల్లో పూడిక పేరుకుపోయి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు అడ్డుపడుతూ డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. వర్షం పడిన సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది.

రామవరప్పాడులోని జడ్పీ పాఠశాల వెనుక రోడ్డులో కాలువలో వ్యర్థాలు

మూలకు చేరి.. తుక్కుగా మారి..!

బాపులపాడు గ్రామ పంచాయతీలో చెత్త సేకరణకు వీలుగా గతంలో కేటాయించిన రిక్షాలు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. అధునాతన వాహనాలు రావడంతో వీటి నిర్వహణ, మరమ్మతులను పంచాయతీ అధికారులు పట్టించుకోలేదు. దీంతో రిక్షాలన్నీ నిరుపయోగంగా మారి శిథిలమైపోతున్నాయి. వీటి మరమ్మతులకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. **-హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే**

ఘనంగా అయ్యప్ప పడిపూజ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వీరవల్లిలో శుక్రవారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. గూడవల్లి శ్రీనివాసరావు, వీరవెంకట సీతామహాలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో అయ్యప్ప దీక్షాధారులు తరలి వచ్చారు. అయ్యప్ప స్వామి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారిని ప్రతిష్ఠించి వైభవంగా పూజలు చేశారు. తోట శివశంకర్ గురుస్వామి నేతృత్వంలో కేరళ సంప్రదాయంలో ఈ క్రతువు నిర్వహించారు.

రామవరప్పాడు, న్యూస్‌టుడే: రామవరప్పాడులోని రాఘవేంద్ర కాలనీలో వనచర్ల అనిల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. గురుస్వామి రాజా స్వామి గణపతి, కుమారస్వామి, మెట్ల పూజలు జరిపించారు. అనంతరం విగ్రహానికి అభిషేకాలు చేశారు. మహా మంగళహారతితో పూజా క్రతువు ముగించారు.

వైభవంగా రథోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంత్యుత్సవాల్లో భాగంగా హనుమాన్‌జంక్షన్ సాయి మందిరంలో శుక్రవారం ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. పల్లకీసేవ, రథోత్సవం తదితర కార్యక్రమాలు చేశారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బెక్కం వెంకటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బాపులపాడులో రథోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున పలుచోట్ల పోలి పాడ్యమి వేడుకలు నిర్వహించారు. కాలువలు, చెరువులు, కొలనుల్లో భక్తులు దీపాలు విడిచిపెట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పెరికీడులో ఏలూరు కాలువ వద్ద భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో సందడి నెలకొంది.

వ్యవసాయ సామగ్రి పంపిణీ

హనుమాన్‌జంక్షన్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఫౌండేషన్ కార్యదర్శి, వీరవల్లి వాసి కసుకుర్తి రాజా సహకారంతో ఉమామహేశ్వరపురం, అంపాపురం గ్రామాల్లో రైతులకు టార్పాలిన్లు, పవర్ స్ప్రేయర్లు శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్, రాష్ట్ర మహిళా నాయకురాలు మూల్పూరి కల్యాణి, తానా అధికార ప్రతినిధి కలపాల శ్రీధర్ (రాజ బాబు), ఏఎంసీ డైరెక్టర్ ఆర్నేపల్లి రామలక్ష్మి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లు, గార్డులకు శిక్షణ

కాటూరు (ఉయ్యూరు గ్రామీణం): ఉయ్యూరు మండలం కాటూరులో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై గ్రీన్ అంబాసిడర్లు, గార్డులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు, గ్రామ సర్పంచి ఆశాజ్యోతి, ఎంపీటీసీ సభ్యులు సజ్జా అనూష, తోట లక్ష్మి పాల్గొన్నారు. సిబ్బందితో కలిసి వారు రహదార్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేశారు. గ్రామాలు స్వచ్ఛంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

రహదారుల పనులు పూర్తయ్యేలా కృషి

హనుమాన్‌జంక్షన్: గత ప్రభుత్వ హయాంలో దయనీయంగా తయారైన రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్యాచరణ చేపట్టిందని, సంబంధిత పనులు సత్వరమే పూర్తయ్యేలా కృషి చేస్తానని రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ(ఆర్డీసీ) డైరెక్టర్ గరికపాటి శివశంకర్ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా గుంతల దారుల నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని, దశల వారీగా మిగతా రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. శుక్రవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని కానుమోలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సర్పంచి ఎనికేపల్లి సీతమ్మ, తెలుగు మహిళా నాయకురాలు చిన్నం శ్రీదేవి, ప్రధానోపాధ్యాయిని రత్నకుమారి పాల్గొన్నారు.

నాటేందుకు మొక్కలు తీసుకెళ్తున్న శివశంకర్

వైద్య శిబిరానికి విశేష స్పందన

నున్న, న్యూస్‌టుడే: నున్న పేరంటాలమ్మ ఆలయ ప్రాంగణంలో నవజీవన్ బాలభవన్, పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. సుమారు 650 మంది గ్రామస్థులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

కుష్ఠు రహిత సమాజానికి కృషి చేయాలి

కాటూరు (ఉయ్యూరు గ్రామీణం): కుష్ఠు వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు అన్నారు. కాటూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుడు కొలుసు శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగానే వ్యాధిని గుర్తిస్తే ఆధునిక వైద్యసేవలతో నివారించవచ్చన్నారు.

రైతుబజార్ల ఏర్పాటుకు అడ్డుపడొద్దు

పెనమలూరు: పేదలకు ఉపాధి, ప్రజలకు అవసరమయ్యే రైతుబజార్ల ఏర్పాటుకు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవభక్తుని చక్రవర్తి అడ్డుపడుతున్నారని తాడిగడప రైతుబజారులోని దుకాణదారులైన మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న ప్రభుత్వ స్థలంలో వారు శుక్రవారం మాట్లాడారు. పేదలమైన తాము రైతుబజారులో దుకాణాలు ఏర్పాటు చేసుకొని కుటుంబాల్ని పోషించుకుంటున్నామన్నారు. తాడిగడప పురపాలక సంఘం, పెనమలూరు మండల ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. మోతి, నర్సమ్మ, అమ్మాజీ, జహీరున్నీసా, మేరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

చిరు వ్యాపారులపై దౌర్జన్యం తగదు

హనుమాన్‌జంక్షన్: ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా చిరు వ్యాపారాలు సాగించుకుంటున్న పలువురి దుకాణాలు తొలగించడం సమంజసం కాదని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ పేర్కొన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో పలు తాత్కాలిక దుకాణాలను ఏపీఐఐసీ అధికారులు తొలగించిన నేపథ్యంలో శుక్రవారం ఆయన బాధితులను పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఏపీఐఐసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. జీవనోపాధి కోసం రహదారి పక్కన దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారిని ఈ విధంగా చేయడం తగదన్నారు. శనివారం తానే దగ్గరుండి దుకాణాలు ఏర్పాటు చేయిస్తానన్నారు. అయినంపూడి ఆశీర్వాదం, రామినేని రామకృష్ణ పాల్గొన్నారు.

కాలువలో మృతదేహం గుర్తింపు

ఉయ్యూరు: ఉయ్యూరులోని ఈశ్వరసాయి కమ్యూనికేషన్స్ మీసేవ కేంద్రం యజమాని కె.రవికుమార్ మృతదేహాన్ని పుల్లేరు కాలువలో గుర్తించారు. ప్రమాదంలో ఏర్పడిన గాయంతో మతిస్థిమితం సరిగ్గా లేని పరిస్థితిలో రవికుమార్ అర్ధరాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఆయన ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు పట్టణ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఆయన కోసం గాలిస్తున్నారు. శుక్రవారం ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ఉయ్యూరులోని పుల్లేరు కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం అమ్మనకాలనీ ప్రాంతంలో రవికుమార్ మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన కంచర్ల లలితేంద్రనాథ్ S/o. కంచర్ల మాధవరావు గారు, ప్లాట్ నెం. 15, డోర్ నెం. 2-125/4 సాయి చలపతి అవెన్యూ, కాటన్ సర్కిల్ దగ్గర, కంకిపాడు మండలం, పునాదిపాడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 521 151 కాపురస్తులై ఉన్నారు. నా క్లయింటు 'M/s. లలితేంద్రనాథ్ కన్‌స్ట్రక్షన్స్' అను వ్యాపారం నిర్వహిస్తుండేవారు. వ్యాపారంలో నష్టం జరిగినందున ది. 26-09-2025 ప్రిన్సిపల్ సెకండ్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ నందు నా క్లయింటు ఆశ్రయించి ఇన్సాల్వెన్సీ పిటిషన్ IP. నెం. 72/2025 In IA నెం: 1131/2025 దాఖలు చేసుకున్నారు. కావున ఈ దావాలో వాదిగా నా క్లయింట్ అయిన కంచర్ల లలితేంద్రనాథ్ State Bank of India (S.B.I.) Kankipadu Branch A/c. No. 10494484936 బ్యాంకు చెక్కులు, Karur Vysya Bank (KVB) Kankipadu Branch A/c. No. 1462135000002413 బ్యాంక్ చెక్కులు గలవి ప్రతివాదులకు ఇచ్చియున్నారు. ఈ దిగువ పేర్కొనబడిన ప్రతివాదులు, వారి పేర్లు, వారికి ఇవ్వబడిన చెక్కులు, ప్రామిసరీ నోట్ల వివరములు:

1) వి.సుబ్బారావు - రెండు ఖాళీ ప్రామిసరీ నోట్లు, రెండు ఖాళీ S.B.I బ్యాంక్ చెక్కు నెంబర్లు: 324614, 324615 2) బి. వెంకటరత్నం రెండు ఖాళీ ప్రామిసరీ నోట్లు, రెండు ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు నెంబర్లు 000157, 000158 3) జి. కలవ్ హాసిని - రెండు ఖాళీ ప్రామిసరీ నోట్లు, రెండు ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కులు 4) ఎమ్. హనుమంతరావు- రెండు ఖాళీ ప్రామిసరీ నోట్లు, రెండు ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు నెంబర్లు 000187, 000188 5) కె. హనుమంతరావు - రెండు ఖాళీ ప్రామిసరీ నోట్లు, మూడు ఖాళీ S.B.I బ్యాంక్ చెక్కు నెంబర్లు: 324633, 324634, 324635 6) కె.ఉమారాణి - రెండు ఖాళీ ప్రామిసరీ నోట్లు, రెండు ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు నెంబర్లు 000165, 000166 7) పి. పిడికిటి భరత్ - 1 ఖాళీ ప్రామిసరీ నోటు, 1 ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు నెంబరు: 000150 8) ఎమ్. ప్రసాద్ - 1 ఖాళీ ప్రామిసరీ నోటు, 1 ఖాళీ S.B.I. బ్యాంక్ చెక్కు, 1 ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు 9) ఏ. అంబుల వెంకట సుబ్బారావు- 1 ఖాళీ ప్రామిసరీ నోటు, 1 ఖాళీ S.B.I. బ్యాంక్ చెక్కు, 1 ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు 10) టి. సుబ్బారాయుడు - 1 ఖాళీ ప్రామిసరీ నోటు, 1 ఖాళీ S.B.I. బ్యాంక్ చెక్కు, 1 ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు 11) టి. నాగేంద్రమ్మ - 1 ఖాళీ ప్రామిసరీ నోటు, 1 ఖాళీ S.B.I. బ్యాంక్ చెక్కు, 1 ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు 12) ఎస్. శ్రీనివాసరావు - 3 ఖాళీ ప్రామిసరీ నోట్లు 13) ఎమ్. వెంకటేశ్వరరావు 8 ఖాళీ ప్రామిసరీ నోట్లు 14) సాంబయ్య - 2 ఖాళీ ప్రామిసరీ నోట్లు, 2 K.V.B. బ్యాంక్ ఖాళీ చెక్కు నెంబర్లు: 000148, 000149 15) జి.శిరీష -2 ఖాళీ ప్రామిసరీ నోట్లు 16) జి. విజయ్ భరత్ - 2 ఖాళీ ప్రామిసరీ నోట్లు, 1 ఖాళీ K.V.B. బ్యాంక్ చెక్కు నెంబరు 000161 17) వై. రేణుకా ప్రసాద్ - 2 ఖాళీ ప్రామిసరీ నోట్లు, 1 ఖాళీ S.B.I. బ్యాంక్ చెక్కు నెంబరు: 162807 18) ఇ.కొండలరావు - 2 ఖాళీ ప్రామిసరీ నోట్లు 19) టి. శ్రీనివాసులు - 5 ఖాళీ ప్రామిసరీ నోట్లు, 5 ఖాళీ S.B.I బ్యాంక్ చెక్కు నెంబర్లు: 162801, 162802, 162803, 162804, 162805

కావున పైన ఉదహరించినటువంటి సిరీస్ గల ఖాళీ చెక్కులు గానీ, ఖాళీ ప్రామిసరీ నోట్లు గానీ, నా క్లయింట్ యొక్క ప్రతివాదులు తప్పించి మరి ఏ ఇతర వ్యక్తులు వినియోగించిన, దుర్వినియోగపరచిన నా క్లయింటు తీసుకోబోవు చట్టపరమైన సివిల్ / క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఈ ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయడమైనది.

ఇట్లు: **ఎమ్.హెచ్.వి.డి. కుమార్,** న్యాయవాది
డోరు నెం. 6-10-22, ఎమ్.ఎ.ఎమ్. వీధి,
కొత్తపేట, విజయవాడ - 520 001, సెల్: 63054 06215

ఇండియన్ బ్యాంక్, వణుకూరు బ్రాంచి

శివాలయం వీధి, వణుకూరు. ఫోన్: 0866-2822240

బంగారు ఆభరణాల బహిరంగ వేలము ప్రకటన

ఈ దిగువ తెలిపిన పార్టీల ఆభరణాలు / బంగారంపై ఋణాలు వినియోగించుకుని నోటీసులు పంపినప్పటికీ నిర్ణీత గడువులోగా వాటిని విడిపించుకోవడంలో విఫలమైతే అవి 27-11-2025 గురువారం మధ్యాహ్నం 3-00 గంటలకు మా బ్యాంకు ఆవరణలో బహిరంగ వేలములో విక్రయించబడతాయి. మరణించిన ఋణ గ్రహీతలు ఎవరైనా ఉంటే వారి న్యాయ వారసులకు కూడా ఈ బహిరంగ ప్రకటన వర్తిస్తుంది. ఏ కారణం తెలుపకుండా వేలం ప్రక్రియను అంగీకరించుటకు, తిరస్కరించుటకు రద్దు చేయు లేదా వాయిదా వేయు అధికారం బ్యాంకు మేనేజరుకు కలదు. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు బయానా నిమిత్తము రూ. 5000/-లు ది. 27-11-2025 గురువారం మధ్యాహ్నం 2-00 గంటలకు చెల్లించవలెను. గెలుపొందిన బిడ్డర్లు తక్షణం పూర్తి మొత్తాన్ని చెల్లించాలి. బయానా ఆదేరోజు వాపసు ఇవ్వబడుతుంది. ఆభరణాలు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అదే" స్థితిలో బిడ్డరు ఏకైక పూచీ బాధ్యతపై విక్రయించబడతాయి. ఆభరణాలు వేలము సమయంలో మాత్రమే తనిఖీకి లభిస్తాయి. తదుపరి వివరాల కోసం పై చిరునామాలోని బ్రాంచి మేనేజరును సంప్రదించగలరు.

క్రమ సంఖ్య	లోన్ ఖాతా నెం.	పేరు, చిరునామా	మొత్తం బరువు గ్రా॥ గ్రాస్	నెట్
1)	7438472386	మోపిదేవి నాగలక్ష్మి, W/o. గోపాలకృష్ణ, డోర్ నెం. 2-71/ఎ, మద్దూరు	6.500	5.500

తేది: 21-11-2025, వణుకూరు. సం/- బ్రాంచి మేనేజర్, వణుకూరు, ఇండియన్ బ్యాంక్

సంవత్సరీకము

మా తల్లిగారైన గంగాభాగీరథీ సమానురాలైన కీ॥శే॥ గబ్బిట వనజాక్షి గారి (మారేడుమాక పెద్ద పంతులుగారి ధర్మపత్ని)



కీ॥శే॥ గబ్బిట వనజాక్షి

సంవత్సరీకం

ది.22-11-2025 శనివారము - ఊన ఆబ్దికము
ది.23-11-2025 ఆదివారము - సాంవత్సర విమోకము
ది.24-11-2025 - సోమవారము - ప్రత్యాబ్దికము

విజయవాడలోని అయోధ్యా నగరంలోని వై కన్వెన్షన్ (రాఘవేంద్ర థియేటర్) ఎదురుగా గల కర్మల సత్రం లో జరుపబడును. కావున తెలియపరచటమైనది.

ఇట్లు కుమారులు
గబ్బిట బాలానంద ప్రసాదు, దుర్గా ప్రసాదు, సత్యప్రసాదు (మారేడుమాక)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మృత్యుఘంటికలు

- 216 జాతీయ రహదారిపై ఆగని ప్రమాదాలు
- ఏడాదిలో 50 మందికి పైగా దుర్మరణం

న్యూస్‌టుడే, పెడన

ప్రమాదాలకు కేంద్రంగా 216 జాతీయ రహదారి మారింది. ఒంగోలు-కత్తిపూడి మధ్య విస్తరించిన ఈ రహదారిపై పెడన పరిధిలో ప్రమాదాలు ఏటా పెరుగుతున్నాయి. రహదారి డిజైన్‌లో లోపాలు, రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దీనికి ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాది పెడన నుంచి కృత్తివెన్ను వరకు 50 మంది దుర్మరణం పొందారు. నవంబరులోనే పెడన పోలీసు స్టేషన్ పరిధిలో నలుగురు మృత్యువాతపడ్డారు. హైవే పెట్రోలింగ్ ఉన్నా ప్రమాదాలు ఆగడం లేదు. ఈ రహదారి అందుబాటులోకి వచ్చిన తర్వాత విజయవాడ నుంచి కోనసీమకు వెళ్లడం సులువైంది. నరసాపురం, పాలకొల్లు, భీమవరం ప్రాంతాలకు రోజూ వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి కోనసీమకు వెళ్లేవారు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. రెండు వరుసల రోడ్డు పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా లేక ప్రమాదాలకు దారి తీస్తోంది. ఇక గ్రామీణ ప్రాంతాల మీదుగా వెళ్తున్న ఈ రహదారిపైకి పశువులు, బైక్‌లు ఇతర వాహనాలు ఒక్కసారిగా రావడం ప్రమాదాలకు దారి తీస్తోంది.

ప్రమాదంలో ధ్వంసమైన కారు (పాతచిత్రం)

ఇనుప గడ్డర్లు లేక..

- రహదారికి ఇరు వైపులా ఉన్న గ్రామాల్లో ఫ్లైఓవర్లను నిర్మించలేదు. కనీసంగా ఐరన్ గడ్డర్లనూ ఏర్పాటు చేయలేదు. మలుపుల వద్ద ప్రమాద సూచికలూ లేవు
- కృత్తివెన్ను వద్ద గతేడాది జరిగిన ప్రమాదంలో పెళ్లి కుమార్తె తల్లి మృతి చెందారు.
- కృత్తివెన్ను మండలంలో తమిళనాడుకు చెందిన లారీ ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొట్టగా ఇద్దరు చనిపోయారు.
- పెడన బైపాస్‌లో రాత్రి 7గంటల సమయంలో లారీ, రెండు బైక్‌లను ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు పెయింటర్లు దుర్మరణం చెందారు.
- బల్లిపర్రుకాలనీ వద్ద 15 రోజుల కిందట బైక్ మరో బైక్‌ను ఢీకొట్టి కుమార్తె పెళ్లి పత్రికలు పంచేందుకు వెళ్తున్న తండ్రి దుర్మరణం చెందారు.
- గురువారం కారు ఢీకొట్టిన ఘటనలో లంకలకలవగుంట వాసి మృతి చెందారు.

నాలుగు లేన్లు పరిష్కారమా..

ఈ రహదారిపై రోజుకు దాదాపు 20 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పెరిగిన ట్రాఫిక్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించింది. దీనికి సంబంధించి ఇప్పటివరకు ముందడుగు పడలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాజెక్ట్ రూపకల్పనకు కూడా నిధులు కేటాయించలేదు. నాలుగు లేన్లు, ఫ్లైఓవర్ల నిర్మాణంతోనే ప్రమాదాల నియంత్రణ సాధ్యపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఆదర్శ జీవన విధానం అలవర్చుకోవాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జమాఅతె ఇస్లామి హింద్ పెద్దలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సమాజంలో తోటివారికి ఇబ్బంది లేకుండా ఆదర్శనీయంగా జీవించే విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని జమాఅతె ఇస్లామి హింద్ పెద్దలు సూచించారు. 'ఆదర్శ పొరుగువారు-ఆదర్శ సమాజం' పేరుతో రూపొందించిన కర దీపికను హనుమాన్‌జంక్షన్ జమాఅతె కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి వీటిని పంపిణీ చేశారు. పొరుగు వారి హక్కులకు భంగం కలిగించకుండా జీవించడం, మంచి ప్రవర్తనకలిగి, ఉత్తమ స్నేహితుడిగా ఎలా ఉండాలనేది ఈ పుస్తకంలో వివరిస్తూ పలు సూచనలు చేశారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ఈ తరహా నడవడిక అత్యవసరమని జమాఅతె ప్రతినిధి షేక్ నసీర్ పేర్కొన్నారు.

పరిశుభ్రతకు పెద్దపీట

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ప్రతి గ్రామ పంచాయతీలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ, ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఎంపీడీవో జోగేశ్వరరావు పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా థీమ్-5 పేరుతో అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శుక్రవారం శేరీనరసన్నపాలెంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, దూదేకుల/ నూర్ భాషా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (22 & 23 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

స్త్రీనిధి రుణాల్లో అక్రమాలపై ఫిర్యాదు

ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న డ్వాక్రా మహిళలు

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు వెలుగు కార్యాలయ పరిధిలో స్త్రీనిధి రుణాల్లో మాల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రూ. 25 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు డ్వాక్రా సంఘాల మహిళలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. పెనమలూరు వెలుగు కార్యాలయంలో బుక్‌కీపర్‌గా పనిచేస్తున్న మొక్షర సునీతారాణి పరిధిలో 42 డ్వాక్రా సంఘాలు, 420 మంది సభ్యులున్నారు. నాలుగేళ్లుగా వారికి స్త్రీనిధి రుణాలు మంజూరు చేయిస్తుంటూ సునీతారాణి నమ్మ బలుకుతూ వచ్చారు. రూ.3 లక్షల రుణం మంజూరైతే రూ.2 లక్షలు చేతిలో పెట్టి రూ.లక్ష నొక్కేసిందని, ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని చెప్పి.. చెల్లించలేదని బాధితులు చెప్పారు. నెలవారీ వాయిదాలను కొందరు బ్యాంకులో జమచేయగా.. మరికొందరు ఆమెకు ఇవ్వడంతో సొంతానికి వాడుకుంటున్నారు. బ్యాంకులో తమ పేరిట బకాయి చూపుతుండటం, చెల్లించకపోతే చర్యలు తీసుకుంటామంటూ నోటీసులిచ్చేందుకు స్త్రీనిధి ఉన్నతాధికారులు గ్రామానికి రావడంతో మహిళలంతా ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేశారు. సునీతారాణి తమను తప్పుదారి పట్టించిందని వాపోయారు. రాత్రి 9 గంటలకు ఆమె ఇంట్లో సంఘ సమావేశాలు నిర్వహించి, తమతో వేలిముద్రలు వేయించుకునేదని ఫిర్యాదు చేశారు. ఆమె చేసిన అక్రమాలు బయటపడుతుంటే తమకు ప్రాణహాని కలుగుతుందని, నగదు చెల్లించాలని కోరగా స్పందన లేదని శ్రీరమ్య, అచ్చేశ్వరి, ప్రియాంక, పార్వతి, నళిని, స్పందన, కుమారి అనే మహిళలు ఎమ్మెల్యే ప్రసాద్‌కు వివరించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి న్యాయం చేయాలని ఆదేశించారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో రూ.లలో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 లెగ్గర్ ధర 183 లైవ్ స్కిన్ లెస్ -193, స్కిన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లెగ్గర్ ధర - 125, 134, 145 లైవ్ స్కిన్ -240 లైవ్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.100/-.

రహదారులను సంరక్షించుకోవటం గ్రామస్థుల బాధ్యత

భోగిరెడ్డిపల్లె (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: రహదారులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులపై ఉందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శుక్రవారం మచిలీపట్నం దక్షిణ మండలంలోని భోగిరెడ్డిపల్లెలో రూ.1.60కోట్ల నాబార్డు నిధులతో 2.6 కి.మీ మేర నూతనంగా నిర్మించిన రహదారి నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో రోడ్లు త్వరగా దెబ్బతినడానికి కారణాలపై పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావును అడిగారు. దమ్ము చక్రాల ట్రాక్టర్ల కారణంగా గ్రామంలో రహదారులు దెబ్బతింటున్నాయని ఎస్ఈ తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంలో కి.మీ.కు రూ.4కోట్లు వెచ్చిస్తారని, గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి రూ.60 లక్షలు వెచ్చిస్తారని పేర్కొన్నారు. జాతీయ రహదార్లలో ఎక్కువ మందంతో రోడ్డు నిర్మాణం కారణంగా అధిక బరువును తట్టుకుంటాయన్నారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ రహదారిని సంరక్షించే విషయంలో గ్రామస్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. దమ్ము చక్రాల ట్రాక్టర్ల యజమానులు వాటికి సేఫ్టీ గార్డులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ★ భోగిరెడ్డిపల్లెలోని రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ బాలాజీ సందర్శించి గోనెసంచుల నాణ్యతను పరిశీలించారు. రైతులకు గోనెసంచులు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో సి.హెచ్.వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ హరిబాబు, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ దేశాలకు నేరుగా విమాన సర్వీసులు నడపాలి

లేఖలు చూపుతున్న ఎమ్మెల్యే బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి దుబాయ్, దోహాలకు నేరుగా అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభించాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడికి లేఖలు రాశారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు గన్నవరం విమానాశ్రయం నుంచి 1.39 కోట్ల ప్రయాణాలు నమోదైనట్లు తెలిపారు. గల్ఫ్ దేశాలకు నేరుగా విమానాలు లేకపోవడంతో హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందన్నారు. హైదరాబాద్‌లో రాత్రి సమయంలో దిగడం వల్ల అదనపు ప్రయాణం, రాత్రి బసకు.. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి దుబాయ్, గుంటూరు, అమరావతి, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారన్నారు. విమానాశ్రయం అత్యంత సౌకర్యంగా ఉందని చెప్పారు. విజయవాడ నుంచి దుబాయ్, దోహాలకు నేరుగా వెళ్లేలా సర్వీసులు పరిశీలించాలని కోరారు. హైదరాబాద్ మార్గం ద్వారా వెళ్తున్న అంతర్జాతీయ ప్రయాణికులకు దోహద పడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమిరేట్స్, ఫ్లైదుబాయ్, ఖతార్, ఎయిర్‌వేస్, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ వంటి ఎయిర్‌లైన్స్‌తో చర్చలు జరపాలని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల ప్రయాణాలు అందుబాటులోకి వస్తే రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణం మరింత సులభతరమవుతుందని, టూరిజం అభివృద్ధి చెందుతుందని ఉమా వివరించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి 11.30 మధ్య నిడమానూరు ఫీడర్ పరిధిలో నిడమానూరు పంచాయతీ కార్యాలయం ప్రాంతం, ఎస్సీ వాడ, రైస్‌మిల్లు బజార్, మసీద్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పరమేశ్వర్ తెలిపారు.

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: సాధారణ నిర్వహణ, మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఆరుగొలను, ఓగిరాల, కురిపిరాల, సిరివాడ, తిప్పనగుంట, కానుమోలు, రంగయ్య అప్పారావుపేట, కాకులపాడు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సీపీడీసీఎల్ ఈఈ జి.బి.శ్రీనివాసరావు తెలిపారు.

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి సర్కిల్ పరిధిలోని బీజేఆర్ నగర్, నిడమానూరు రోడ్డు, మహాలక్ష్మి నగర్, వసంత్‌నగర్, విష్ణుపురం కాలనీ, బందరురోడ్డు, లక్ష్మీపురం కాలనీ, బ్రహ్మంగారి గుడిరోడ్డు, ఏవీఎం గార్డెన్స్, సాలిపేట పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

సమాజ సేవలో యువత భాగస్వాములవ్వాలి



మధుసూదనరావును జ్ఞాపికతో సత్కరిస్తున్న డాక్టర్ రామోజీరావు, వైద్య బృందం

చినఅవుటపల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలని ప్రముఖ వైద్య నిపుణుడు, ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు సూచించారు. గన్నవరం మండలం చినఅవుటపల్లి డాక్టర్ సుధా, నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. దశాబ్దాల క్రితమే సిద్ధార్థ అకాడమీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఏర్పాటుకు కృషి చేసి.. బందరు మండలం గోపన్నపాలెం, ఇతర గ్రామాలకు విద్యుత్తు సదుపాయం ఏర్పాటు, దివిసీమ ఉప్పెనలో మరణించిన వారికి అంత్యక్రియలు నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించిన ఏవో వై.మధుసూదనరావు సేవలను కొనియాడారు. నాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతుల మీదుగా ఎన్ఎస్ఎస్ పురస్కారం అందుకున్న ఏకైక వ్యక్తి అని చెప్పారు. ఉంగుటూరు మండలం మానికొండకు చెందిన మధుసూదనరావు నేటి యువతకు ఆదర్శనీయుడని తెలిపారు. అనంతరం హెచ్‌వోడీలు డాక్టర్ రవిచంద్ర, సునీల్‌చంద్ర, జీఎం నాయుడు, కిరణ్, ప్రభాత్, కోటేశ్వరరావులతో కలిసి మధుసూదనరావును సత్కరించారు.

బీఎస్ఎన్ఎల్ 'వాయిస్ ఓవర్ వైఫై' సేవలు ప్రారంభం

సేవలు ప్రారంభిస్తున్న సీఎండీ రాబర్ట్ జెరార్డ్ రవి, సీజీఎంటీ శేషాచలం

విజయవాడ (చుట్టుగుంట), న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆ సంస్థ సీఎండీ ఎ.రాబర్ట్ జెరార్డ్ రవి సూచించారు. విజయవాడ చుట్టుగుంటలోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రంలోని పలువురు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ సంస్థ 'వాయిస్ ఓవర్ వైఫై' సేవలను లాంఛనంగా ప్రారంభించారు. దీనిద్వారా వినియోగదారులు ఏదేని ప్రదేశంలో టవర్ నెట్‌వర్క్ లేనప్పటికీ, అక్కడ ఉన్న వై-ఫై జోన్ ఆధారంగా వాయిస్ కాల్స్ చేసుకోవచ్చని చెప్పారు. స్వదేశీ 4జీ సేవలు ప్రారంభమైన తర్వాత తీసుకోవాల్సిన చర్యలు తెలిపారు. ఆకర్షణీయమైన టారిఫ్‌లతో మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఫైబర్ సేవలు పొందుతున్న కార్పొరేట్ సంస్థలను కలిసి.. వారికి టెలికామ్ సేవలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం విజయవాడ నుంచి అమరావతి రోడ్డు మార్గంలో నెట్‌వర్క్‌ను పరిశీలించి... పలు సూచనలు చేశారు. సర్కిల్ సీజీఎంటీ ఎం. శేషాచలం, అధికారులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

స్వామిత్వ సర్వేపై దృష్టి పెట్టాలి: డీపీవో

పంచాయతీ కార్యదర్శులకు సూచిస్తున్న అరుణ

కంకిపాడు, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వేపై దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారిణి జె.అరుణ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ నెలాఖరులోగా గ్రామ పంచాయతీలకు రావల్సిన పన్నులు, బకాయిలు వసూలు చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు వసూళ్లపై ఫిర్యాదు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో సుమారు వెయ్యికి పైగా రేషన్ దుకాణాలు ఉన్నాయి. వాటిలోని ఎలక్ట్రానిక్ కాటాల నిర్వహణను ప్రభుత్వం విజన్ టెక్ ఏజెన్సీకి అప్పగించింది. సంబంధిత ఏజెన్సీ సిబ్బంది ఆయా కాటాలను పరిశీలించి అవసరమైన వాటికి మరమ్మతులు చేశారు. తూనికలు, కొలతల శాఖ సిబ్బంది తనిఖీ అనంతరం స్టాంపింగ్ వేస్తారు. దీనికి గాను ఒక్కో డీలర్ నిర్వాహకుడు రూ.400 చెల్లించాలి. అయితే ఏజెన్సీలతో సంబంధం లేకుండానే తూనికలు, కొలతల శాఖ అధికారులు.. మచిలీపట్నం, గుడివాడ, మొవ్వ, మంటసాల మరికొన్ని మండలాల్లోని డీలర్లను డిమాండ్ చేసి మరీ రూ.1000 వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా డీలర్ల సంఘం నాయకుల దృష్టికి తీసుకెళ్లగా వారంతా శుక్రవారం సమావేశమై విషయాన్ని జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కృష్ణా జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఎంవీ హెచ్ కాశీం మాట్లాడుతూ ఓ పక్క చాలీచాలని కమిషన్లతో రేషన్ డిపోల నిర్వహణ ఇబ్బందికరంగా ఉంటే.. తమను బెదిరించి వసూళ్లకు పాల్పడటం సరికాదన్నారు. చేసేదిలేక తూనికల అసిస్టెంట్ కంట్రోలర్‌కు, అనంతరం జేసీ దృష్టికి సమస్యను తీసుకెళ్లామని చెప్పారు. ప్రభుత్వ రుసుం మాత్రమే తీసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విజేతలకు బహుమతుల అందజేత

పెనమలూరు, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా పెనమలూరు సత్యసాయి సేవా సమితి మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నిర్వాహకులు శుక్రవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ వి.మోహనరావు మాట్లాడుతూ గత సెప్టెంబరులో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో పెనమలూరు నియోజకవర్గంలోని 26 పాఠశాలలు, కళాశాలలకు చెందిన 2,415 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 72 మంది విజేతలుగా నిలిచారన్నారు. దాసరి ఆశ్రయ అనే డిగ్రీ విద్యార్థి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచినట్లు వివరించారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వేలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. వారం రోజుల పాటు విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించడంతో పాటు, వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ యదునందనరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే పుస్తకాలను అందుబాటులో ఉంచామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

APSRTC

టెండరు ప్రకటన

పల్లె వెలుగు

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలవడమైనది. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada. (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గం॥లకు మెయిన్ కాన్ఫరెన్స్ హాలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

Government of Andhra Pradesh

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

TADIGADAPA MUNICIPALITY

E-Procurement Tender Notice

Roc No.1299/E1/2023 Dt.21-11-2025

Sl. No.	Name of Grant	No. of Works	Estimate Amount (in Lakhs)	Bid Downloading date and time	Bid Closing date and time
1.	General funds	5	119.65	22-11-2025 03:30 PM	06-12-2025 04.00 PM

Note : All rights are reserved to the Commissioner to cancel or reject the tenders without any reasons (As per G.O. Ms No.94, Dt.01-07-2003 I & CAD). Further details can be seen @ 'e' procurement market place @ https://tender.apeprocurement.gov.in

Contact No: 91546 90514 91546 90506, 91546 90419.

Sd/- Commissioner Tadigadapa Municipality

Bank of India Relationship beyond banking

బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయవాడ (బ్రాంచి, చిరునామా: 27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్: 0866-2573165

స్వాధీనతా ప్రకటన

రూల్-8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత: M/s.నూజెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున శ్రీ తోటకూర శ్రీనివాస రాజశేఖర్ & శ్రీమతి తోటకూర సుష్మిత, డి.నెం. 54-16-1/7C, వెటర్నరీ కాలనీ, రోడ్డు నెం.01, గుణదల ఏరియా, విజయవాడ-520008 వారిని బకాయిసొమ్ము రూ.34,73,786.53 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు యాభై మూడు పైసలు మాత్రమే) (అసలు మంజూరు పరిమితి రూ.1,00,00,000/- తరువాత 07.07.2025 నుండి రూ.30,00,000/-లకు తగ్గించబడింది)+ 21-08-2025 నుండి జమకూడని వడ్డీ మరియు ఛార్జీలు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.11.09.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు 21 నవంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా చెల్లించవలసిన బకాయి రూ.6,23,97,082.06 (అక్షరాల ఆరు కోట్ల ఇరవై మూడు లక్షల తొంభై ఏడు వేల ఎనభై రెండు రూపాయలు మరియు ఆరు పైసలు) + జమకూడని వడ్డీ + అనుషంగిక ఛార్జీలు కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను, మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

బ్యాంకు నుండి పొందిన ఇతర రుణ బాధ్యతలకు ఈ ఆస్తిని పొడిగించబడింది. వివరాలు ఈ దిగువన:

పేరు	సదుపాయం యొక్క స్వభావం	మంజూరైన లిమిట్ (రూ.)	బకాయిసొమ్ము (రూ.)	13(2) జారీచేసిన తేది	13(4) జారీచేసిన తేది
M/s. నూజెన్ ఎంటర్‌ప్రైజెస్	ఓవర్ డ్రాఫ్ట్	రూ. 1,90,00,000/-	రూ.1,96,37,544.71 + 22-08-2025 తేదీ నుండి జమకూడని వడ్డీ + ఛార్జీలు ఏమైనా	11-09-2025	17-11-2025
శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ & శ్రీమతి టి.సుష్మిత	హౌసింగ్ లోన్	రూ. 3,87,00,000/-	రూ.3,92,85,750.82 + 30-07-2025 తేదీ నుండి జమకూడని వడ్డీ + ఛార్జీలు ఏమైనా	29-08-2025	03-11-2025

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

విజయవాడ-520008, గుణదల ఏరియా, రోడ్డు నెం.01, వెటర్నరీ కాలనీ, డి.నెం.54-16-1/7C, మునిసిపల్ వార్డు నెం.33, ఆర్.యస్.నెం.396/3A నందు శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ మరియు శ్రీమతి టి.సుష్మితలకు ఉమ్మడిగా సొంతమైన 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ జి+2 ఫ్లోర్ ట్రిప్లెక్స్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. భవనము యొక్క సరిహద్దులు: తూర్పు: వెంకటేశ్వర ఐకాన్ అపార్ట్‌మెంట్స్ ప్లాట్ నెం.26; దక్షిణం: 60 అ॥ వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; పడమర: సబ్బినేని భవానీ యొక్క ఆస్తి; ఉత్తరం: పెద్ది వెంకట రత్నం యొక్క ఆస్తి ప్లాట్ నెం.53.

తేది: 21.11.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 km is for Sale. ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96401 76677, 95537 86677

REAL ESTATE

FLAT FOR SALE

3BHK సెమీ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ IMMEDIATE OCCUPATION పోరంకి - నిడమానూరు రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999.

3BHK 1930 Sft. N/F 13Y. old Flat at Patamata, Nr. Benz Circle, Lift, Car Park, Generator. ✆ 97011 12559, 98404 27849, 88262 93015.

Kothapet- Near Jain Mandir, 3 BHK, 1160 Sft, E/F, 4th Floor, Car park, 10 yrs old, 68-L. ✆ 98491 93899

విజయవాడ గురునానక్‌కాలనీ దగ్గర CTO కాలనీలో 1940Sft గల 5th ఫ్లోర్ 3BHK ఫ్లాట్ 2 కార్ల పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 94408 57075

LAND FOR SALE

మెగా అవకాశం ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం 30+15 కలిపి లేక విడివిడిగా 45 ఎకరాల మంచి వ్యవసాయ పొలం NSP మేజర్ కాల్వ ఆనుకొని మొత్తం పైపులైన్లతో అమ్మబడును. ✆ 78425 99975

PLOT FOR SALE

బందరురోడ్డు 6లైన్ హైవేకి దగ్గరలో 100Ft.ప్రా. రోడ్డుని ఆనుకొని CRDAప్లాట్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. గజం: కేవలం 18K మాత్రమే. 94905 14626

విజయవాడ సిటీ, బెంజ్‌సర్కిల్‌కి 5 మినిట్స్ జర్నీలో ★ మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్&వెస్ట్ ఫేస్ రెడీటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133 గజాలు ప్లాట్లు కేవలం 30 లక్షలు ఫైనల్‌రేటుతో అమ్మకం. 77320 51576

చతుర్భుజ ప్రాపర్టీస్ గేటెడ్ కమ్యూనిటీలో CRDA అప్రూవ్డ్ ఓపెన్ Plots కంచికచర్ల, పామర్రు, పరిటాల, పెనమలూరులో కలవు. ✆ 99481 10645.

AP రాజధాని అమరావతిలో MLA క్వార్టర్స్ రాయపూడి E-11 రోడ్‌కి దగ్గరగా 780గ॥ & AP సెక్రటేరియట్ ఎదురు 180,360 గ॥ కమర్షియల్ LPS ప్లాట్లు అమ్మకం. ✆ 92907 63488

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడి కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ పక్క రోడ్డులో 200, 400గ॥ ఉడా లేఔట్ ప్లాట్లు గజం:25000/-లకే ✆ 92907 63488

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

LEASE/ RENT

లీజు/ అద్దెకు

విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలని, NH ఆనుకొని Hotel Novotel సర్వీస్ రోడ్‌లో ICICI బ్యాంక్ ప్రక్కన D.No: 54-15-9 సత్యరాజ్ కాంప్లెక్స్ నందు 1800 చ॥అ॥ అన్ని సౌకర్యాలతో వ్యాపార సంస్థలకు, ప్రత్యేకంగా హాస్పిటల్స్‌కు అనువుగా ఉన్నది. ✆ 98482 78888 90520 22862

PROPERTY FOR SALE

విజయవాడ భవానీపురంలో HYD-VJA బైపాస్‌రోడ్డుకి దగ్గర్లో 585గ॥ కమర్షియల్ G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 92913 23563.

TO LET

1 BHK Semi Furnished. Families / Employees Only, Near SVR Neuro Hospital, Labbipet, VJA ✆ 95024 38911, 94936 85811

COMMERCIAL

VJA ఆటోనగర్ 100 ఫీట్‌రోడ్డు కనకదుర్గ ఫైనాన్స్‌ఎదురుగా (G+1) బిల్డింగ్ 13,000 Sft. లోడింగు, అన్‌లోడింగ్ వీలుగా గోడౌన్ అద్దెకు ✆ 84312 51822.

విజయవాడ గురునానక్ కాలనీలో స్టార్‌బక్స్‌కి ఎదురుగా SBH కాలనీలో (ప్లాట్ నెం. 22) 3,000 చ.అ.లు విస్తీర్ణం ఉన్న బిల్డింగ్ ఆఫీసులకు/ బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి ✆ 98481 21859.

JOBS

Wanted Male Floor/ Campus Incharges, Data Entry Operators & Hostel Wardens to work in Sri Medha Jr. College, Labbipet, Exp. Min 3 Years. Age: 30-40 Yrs. Qual: Any Degree/ B.Tech. 91542 10069.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్) వచ్చిన టైపిస్ట్ (M) 10th/ ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆70320 60786

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 77309 58410.

విజయవాడలో ప్రముఖ 3 స్టార్ హోటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మార్కెటింగ్ మేనేజర్ మరియు యువతి యువకులు కావలెను. ✆ 91001 17227.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A:25-30Y, Sal:18-25k, Qul: డిగ్రీ. ✆ 99495 58181,81215 58181.

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ విజయవాడనందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను.జీ: 15k+ Incentive. ✆ 95021 07544

ACCOUNTING

Accountants & Store Keepers with 5 years experience to work in Jharkhand construction sites. WhatsApp resume to: 95023 93999.

ENGINEERING

CIVIL ENGINEERS with 5 yrs exp. to work in Jharkhand Thermal Power Plant. CISCONS Pvt. Ltd, . WhatsApp resume to: 95023 93999.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కానిస్తే సరి.. కాదంటే కొర్రీ

ఇబ్రహీంపట్నం మండలంలో తెదేపా గ్రామ స్థాయి నాయకుడు ఒకరు ఇటీవల ఫ్యామిలీ నంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసేందుకు వీఆర్వో దగ్గరకు వెళ్లారు. ఆయన మరో రెవెన్యూ అధికారితో మంతనాలు చేసి రూ.10 వేలు ఇస్తేనే ధ్రువపత్రమన్నారు. మీకెందుకు సొమ్ము ఇవ్వాలని సదరు నాయకుడు ప్రశ్నించగా ఇక్కడ ఇంతేనండి అని బదులిచ్చారు. నాయకుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వ్యవహారం బయటపెట్టడంతో వారికి పత్రం ఇచ్చారు.

మొవ్వ మండలంలో ఓ రెవెన్యూ అధికారి కుటుంబ సభ్యుల ధ్రువపత్రం జారీలో అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఆయన పరిధిలో ఏ దరఖాస్తు వచ్చినా కనీస పరిశీలన లేదు. రూ.10 వేల వరకు వసూలు చేసి విచారణ లేకుండా ఒక్క రోజులో పత్రం ఇస్తున్నారు. లొసుగులు ఉంటే రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారు. నెలలో పదుల సంఖ్యలో పత్రాలు జారీ చేస్తున్నారంటే దందా ఏపాటిదో తెలుస్తోంది.

ఈనాడు, అమరావతి

కుటుంబ సభ్యత్వ ధ్రువపత్రం జారీకి వసూళ్లు

ఫ్యామిలీ నంబర్ సర్టిఫికెట్ జారీ.. ముడుపులిస్తేనే ఆమోద ముద్ర అన్నట్లు సాగుతోంది. కనీస పరిశీలన, విచారణ లేకుండా మామూళ్లు ఇవ్వడమే అర్హతగా వ్యవహారం సాగుతోంది. చాలా మంది తహసీల్దార్లు వెనకుండి.. వీఆర్వోలు, ఆర్ఐల ద్వారా కథ నడిపిస్తున్నారు. అడ్డగోలుగా జారీ చేస్తున్న పత్రాలతో ఆయా కుటుంబ సభ్యుల మధ్య అనేక వివాదాలు తలెత్తుతున్నాయి.

చాలా కీలకం...

మరణించిన వ్యక్తికి చెందిన ఆస్తులు, బీమా పొందడానికి మిగిలిన కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ నంబర్ సర్టిఫికెట్ చాలా కీలకం. దరఖాస్తు చేశాక స్థానిక రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చుట్టుపక్కల వారిని, కుటుంబ సభ్యులను విచారణ చేయాలి. చనిపోయిన వారికి వీరు కాకుండా ఇతర వారసులు, ఉన్నారా లేదా అని పరిశీలించాలి.

★ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ★ కృష్ణా కలెక్టర్‌ను చరవాణి ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

వీరికి కాసులే ముఖ్యం..

ఇవేవి లేకుండానే ఆమ్యామ్యాలు తీసుకుని ఒక్క రోజులోనే ఇచ్చేస్తున్నారు. ఒక్కో పత్రానికి సవ్యంగా ఉంటే రూ.10 వేలు.. అవకతవకలు ఉంటే రూ.50 వేల వరకు దండుకుంటున్నారు. ఇందులో వీఆర్వోలు పాత్రధారులు కాగా తహసీల్దార్లు సూత్రధారులుగా కథ నడిపిస్తున్నారు. సొమ్ములో వాటాలు వేసుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమితోనే దందా నడుస్తోందని ప్రజలు వాపోతున్నారు.

ఆయేషామీరా హత్య కేసు విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: సంచలనం సృష్టించిన ఆయేషామీరా హత్య కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. విజయవాడలో సీబీఐ కేసులు విచారించే ప్రత్యేక కోర్టులో శుక్రవారం విచారణకు వచ్చింది. కోర్టు ఆదేశం మేరకు పునర్విచారణ నివేదికను మృతురాలి తల్లిదండ్రులకు అందజేశామని సీబీఐ తరఫు న్యాయవాది గోపీనాథ్ చెప్పారు. కేసు హైకోర్టు పరిధిలో ఉన్నందున.. అక్కడి నుంచి ఆదేశాలు రావాల్సి ఉందనీ, ఇందుకు విచారణ వాయిదా వేయాలని కోరారు. దీంతో సీబీఐ కోర్టు న్యాయాధికారి అన్నపూర్ణ.. తదుపరి విచారణను వచ్చే నెల 19కి వాయిదా వేశారు.

నిర్మాణ నిపుణత.. తరగని నాణ్యత

కంకిపాడు-గన్నవరం రహదారిపై రైవస్ కాలువపై వంతెనను 1939 అక్టోబరు 30న అప్పటి కృష్ణాజిల్లా బోర్డు అధ్యక్షుడు వై.శివరామప్రసాద్ బహదూర్ జమిందార్ ప్రారంభించారు. ఒక్కో వాహన గరిష్ఠ బరువు(సామర్థ్యం) 10 టన్నులు, రోజుకి 200 వాహనాల రాకపోకలు అంచనాతో నిర్మించారు. విజయవాడ నగరానికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం.. త్వరితగతిన అభివృద్ధి చెందడంతో ప్రస్తుతం రోజుకు 5వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. సుమారు 50 టన్నుల బరువున్న రబ్బీష్, కంకర, ఇసుక టిప్పర్లు నిత్యం వందల సంఖ్యలో నడుస్తున్నాయి. అంటే నిర్ధారిత సామర్థ్యానికి ఐదు రెట్లు, వాహనాల సంఖ్య 25 రెట్లు పెరిగింది. వంతెన మనుగడ 50 ఏళ్లుగా అంచనా వేశారు. ఇప్పటి వరకు దాదాపు 5 కోట్ల వాహనాలు రాకపోకలు సాగించాయని అంచనా. శిథిలావస్థకు చేరడంతో గత 20 ఏళ్లుగా ప్రత్యామ్నాయ వంతెన నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. నాటి ఇంజినీరింగ్ నిపుణత, నిర్మాణంలో నాణ్యతతోనే ఇంతకాలం నిలిచిందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది.

- న్యూస్‌టుడే, కంకిపాడు

నమోనమామి.. సదాస్మరామి

ప్రధాన కూడళ్లు, రహదారుల పక్కన స్వాతంత్య్ర సమరయోధులు, దేశ నాయకులు, రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండడంతో ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న నేపథ్యంలో నూతన ఆలోచనతో నందిగామలోని గాంధీ సెంటర్లో అన్ని విగ్రహాలను ఒకే చోటకు చేర్చారు. ఈ కూడలిలో ఒక ప్రత్యేక వేదిక నిర్మించి రాకపోకలు సాగించే వారందరికీ కనిపించేలా ఎన్టీఆర్, అబ్దుల్ కలాం, ఇందిరా గాంధీ, డా.బి.ఆర్.అంబేడ్కర్, భగత్‌సింగ్ తదితర పదిమందికి పైగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. - ఈనాడు, అమరావతి

నవయువ రాకెట్లు.. గగనాన మెరిసేట్లు..

❖ అంతరిక్ష ప్రయోగాలపై విద్యాలయాల్లో ఆసక్తి పెంపు

ఈనాడు, అమరావతి: అంతరిక్షం... అంతుపట్టని బ్రహ్మ పదార్థం.. ఎన్నో ఆసక్తుల సమ్మేళనం.. పిల్లలకైతే ఎంతో తెలుసుకోవాలన్న ఉత్సుకత. సరైన అవగాహన లేకపోవడం, మార్గనిర్దేశకత్వం చేసేవారు లేక ఈ రంగాన్ని ఎంచుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు అమరావతిలోని విద్యాలయాలు ముందడుగేస్తున్నాయి. విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై దృష్టి పెట్టాయి. ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు సహా ఇస్రో సహకారంతో విద్యార్థుల్లో అంతరిక్షంపై ఆసక్తి పెంచుతున్నాయి.

వారే స్ఫూర్తి

సూక్ష్మ ఉపగ్రహాలతో రూపకర్తలు

నాలుగేళ్ల క్రితం వర్జిన్ గెలాక్టిక్ యూనిటీ వ్యోమనౌక ద్వారా అంతరిక్షంలోకి వెళ్లిన భారత సంతతి మహిళగా చరిత్ర సృష్టించారు గుంటూరు బిడ్డ శిరీష బండ్ల. తెనాలికి చెందిన దివ్య సూక్ష్మ ఉపగ్రహాల తయారీలో ప్రతిభ చూపి భళా అనిపించారు. గుంటూరులో స్థిరపడిన కడపవాసి హర్షవర్ధన్ నాసాలో కొలువు సాధించి ప్రశంసలందుకున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకున్న విద్యార్థులను విద్యాలయాలు ప్రోత్సహిస్తున్నాయి. అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎగ్జిబిషన్స్‌తోపాటు విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తోంది. వాతావరణంలో వస్తున్న మార్పులు, అంతరిక్ష పరిశోధనలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ర్యాలీలు చేయిస్తోంది.

❖ కేఎల్‌యులో ఇప్పటికి 11 ఫెమ్టో శాటిలైట్స్‌ను సిద్ధం చేశారు. లాంచ్ చేయడానికి ఇస్రో, కొన్ని ప్రైవేటు అంతరిక్ష పరిశోధనా సంస్థలతోనూ సంప్రదింపులు జరుపుతున్నారు. సౌండింగ్ రాకెట్స్ స్లాట్స్ కోసం వేచి ఉన్నారు. ఎన్ఈసీ కళాశాల విద్యార్థులు గతంలో మినీ రాకెట్ చేసి ప్రయోగించారు.

ఉపగ్రహ ప్రయోగాల్లో...

కేఎల్ యూనివర్సిటీ రెండేళ్ల క్రితం కేఎల్ శాట్ ప్రయోగం చేపట్టగా.. ఈ ఏడాది ఒకేరోజు కేఎల్‌శాట్-2, క్యాన్‌శాట్, కేఎల్ జాక్.. ఉపగ్రహాలను నింగిలోకి ప్రయోగించింది. ఫెమ్టో శాటిలైట్స్ తయారీపై దృష్టి పెట్టింది. కిలోకంటే తక్కువ బరువున్న అతి చిన్న ఉపగ్రహాలే ఈ ఫెమ్టోస్. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్ని పొందే ఉద్దేశంతో వీటి తయారీపై ఆసక్తి చూపుతున్నారు.

ఇస్రో కార్యక్రమాలివే..

స్పేస్ ఆన్ వీల్స్ పేరుతో ప్రత్యేక వాహనాన్ని విద్యార్థుల వద్దకే తీసుకొస్తోంది ఇస్రో. ఏటా యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను దత్తత తీసుకుని ప్రోత్సహిస్తోంది. అమరావతి పరిధిలో ఆర్వీఆర్‌జేసీ, విజ్ఞాన్, విట్ ఏపీ, ఎన్ఈసీ.. ఇలా అనేక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు.. విశ్వవిద్యాలయాల్లో ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

ఆర్వీఆర్ జేసీలో అంతరిక్ష వారోత్సవాలు

ఇంట్లో పత్తి.. కంట్లో కత్తి

యార్డుల్లో కొనుగోళ్లు బంద్

"వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో సీసీఐ.. పత్తి కొనుగోలు చేయడం లేదు. పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాల్సిన సీసీఐ మొహం చాటేస్తుంది. ఈ పరిస్థితుల్లో బయట మార్కెట్‌లో అమ్మితే కూలీల ఖర్చులూ రావని పత్తి తీయకుండానే పొలంలోనే దున్నేస్తున్నారు. ధరపై ఆశతో ఇళ్లల్లో నిల్వ చేసిన వారికి దిక్కుతోచకుంది. మంత్రి అచ్చెన్నాయుడు నిబంధనలు సడలించి పత్తి కొనాలని కేంద్రానికి నివేదించారు. నిబంధనలు మారిస్తేనే కొంటామనీ. లేకుంటే కుదరదని బయ్యర్లు స్పష్టం చేస్తున్నారు."

న్యూస్‌టుడే, నందిగామ, పెనుగంచిప్రోలు

జిల్లాలో ఖరీఫ్‌లో 77 వేల ఎకరాల్లో సాగుచేశారు. నందిగామ, జగ్గయ్యపేటల్లోనే 45 వేల ఎకరాలు ఉంది. అధిక వర్షాలతో దిగుబడి బాగా తగ్గింది. మొంథా తుపానుతో చేతికొచ్చిన పత్తి పొలంలోనే తడిసి నాణ్యత దెబ్బతింది. ఈతరుణంలో నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, మైలవరం, గంపలగూడెం ఏఎంసీల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. నందిగామ యార్డులో కేవలం 400 క్వింటాళ్లు కొన్నారు. జగ్గయ్యపేట, కంచికచర్ల, మైలవరం యార్డుల్లోనూ కొనుగోళ్లు అంతంతే.

నందిగామలో గడప దాటని నిల్వలు

యార్డులో కొనం.. గుంటూరు రండి.. నందిగామ యార్డులో పత్తి కొనమని సీసీఐ బయ్యర్ తేల్చిచెప్పారు. సీసీఐ నిబంధనలకు విరుద్ధంగా నాణ్యత లేని పత్తి తీసుకోమన్నారు. గుంటూరులో జిన్నింగ్ మిల్లుకు తెస్తే తీసుకుంటామని అదే బయ్యర్ చెప్పడం విశేషం. అక్కడి వరకు వెళ్లాలంటే బోరానికి రూ.450 భరించాల్సిందే. అంతేనా.. నాణ్యత లేదని క్వింటాకు 5, 6 కిలోల తరుగు తీసి.. ధరలోనూ కోత విధిస్తున్నారు. క్వింటా మద్దతు ధర రూ.8,110 ఉంటే రైతుకు దక్కేది రూ.6,500 మాత్రమే. ఇలా నందిగామ బయ్యర్ గుంటూరులో 3,200 క్వింటాళ్లు కొన్నారు. బయ్యర్ తిరస్కరిస్తే గుంటూరు దాకా వెళ్లినా.. వెనక్కి తెచ్చుకోలేక.. అక్కడే క్వింటా రూ.5-6 వేలకు అమ్ముకోవాల్సిన దుస్థితి.

స్లాట్లు బయ్యర్ల చేతుల్లోనే..

సీసీఐకి పత్తి అమ్మాలంటే 'కిసాన్ కపాస్' యాప్‌లో స్లాట్ బుక్ చేయాలి. ఆ తేదీల్లోనే పత్తి తీసుకెళ్లాలి. ఇవన్నీ బయ్యర్ల చేతుల్లో ఉండటంతో స్లాట్‌లు ఓపెన్ చేయట్లేదు. వారి ఇష్టారీతితో అన్నదాతలు దిక్కుతోచక విపణిలో తక్కువ ధరకు అమ్మేస్తున్నారు. క్వింటా పత్తితీతకు కూలీలకు రూ.3 వేలవుతుంది. అమ్మితే కూలీ ఖర్చులూ రాక పత్తి దున్నేస్తున్నారు.

23న జిల్లా అండర్- 12 క్రికెట్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో 23న స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో జిల్లా అండర్- 12 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఆ సంఘ కార్యదర్శి ఎం.రవీంద్ర చౌదరి తెలిపారు. సెప్టెంబరు ఒకటి, 2013 తర్వాత ఆగస్టు 31, 2015 లోపు పుట్టిన వారు ఎంపిక పోటీలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పుట్టిన తేదీ ధ్రువపత్రంతో పాటు సొంత కిట్‌తో అదే రోజు ఉదయం 8 గంటలకు స్టేడియంలోని జిల్లా క్రికెట్ సంఘ కార్యాలయం వద్ద హాజరవ్వాలని ఆయన సూచించారు.

వెలుగుల ఖిల్లా.. విలవిల్లా!

"కొండపల్లి ఖిల్లాపై గత తెదేపా జమానాలో రూ.6 కోట్లతో లేజర్‌షో, త్రీడీ ప్రొజక్షన్ మ్యాపింగ్ సమకూర్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన యంత్ర పరికరాలను వైకాపా ఏలుబడిలో గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రొజెక్టర్లు, యంత్రాలను రూ.6 లక్షలతో బాగుచేయించింది."

"లేజర్‌షో బాగానే సాగుతున్నా.. మొంథా తుఫాను దెబ్బకు మళ్లీ ఆగింది. మూడు ప్రొజెక్టర్లలో రెండు పని చేస్తుండగా, ఒకటి పాడైంది. పర్యాటకులకు అద్వితీయ అనుభూతినిచ్చే ప్రదర్శనను దరిచేర్చేలా.. త్వరగా మరమ్మతులు చేయించాలనే విజ్ఞప్తులు వస్తున్నాయి."

చక్కదిద్దితే పూర్వవైభవమే...!

ఈనాడు, అమరావతి: కొండపల్లి ఖిల్లాకు.. రూ.10.90 కోట్లతో గత తెదేపా ప్రభుత్వంలో అధునాతన సౌకర్యాలను కల్పించారు. కోటను పాలించిన రాజులే.. స్వయంగా వచ్చి.. తమ చరిత తెలిపేలా.. ఆగ్మెంటెడ్ రియాలిటీతో ఏర్పాట్లు చేశారు. కోట గోడలపై నిత్యం ప్రదర్శించే.. లేజర్ షో, త్రీడీ ప్రొజక్షన్ మ్యాపింగ్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని సమకూర్చారు. శిథిలమైన కోట గోడలు, గదులను.. పూర్వం ఏ పదార్థాలను వాడి కట్టారో వాటితోనే బాగుచేశారు. గానుగ సున్నం, బెల్లం, కరక్కాయ నీళ్లను కలిపి నానబెట్టగా వచ్చిన మెటీరియల్‌తో బాగుచేశారు. బెల్లం ఊట, కలబంద, గోగునారలతో కలిపిన మిశ్రమంతో.. అలనాటి రూపాన్ని తెచ్చారు.

సాంకేతిక నిపుణుల కొరత...

జర్మనీ.. అధునాతన, సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన ప్రదర్శన ఇది. దీనికి మరమ్మతులు చేసే నిపుణులు ఇక్కడ లేరు. వారిని దిల్లీ, హైదరాబాద్ నుంచి తేవాలి. అందుకే చిన్న మరమ్మతులొచ్చినా.. నెలలుగా ప్రదర్శన ఆగిపోతోంది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో నిపుణులను తెచ్చి మరమ్మతులు చేయిస్తామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

అధునాతన సౌకర్యాలు.. కోటను రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తామని 2019లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పురావస్తు, పర్యాటక శాఖ, కలెక్టర్ నేతృత్వంలో కొండపల్లి ఫోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ పెడతామన్నారు. ఇప్పటికే లేజర్‌షోను 500 మంది కూర్చుని తిలకించేలా తీర్చిదిద్దారు. రాజుల జ్ఞాపకాలు, నాటి గుర్తులు, పెయింటింగ్స్‌ను.. గ్యాలరీల్లో భద్రపరిచారు. దర్బార్‌హాల్ గ్యాలరీని సెంట్రల్ ఏసీ, వైఫైతో అనుసంధానించారు. ఖిల్లాకు ప్రత్యేక యాప్ తయారుచేసి.. గూగుల్ ప్లేస్టోర్‌లో పెట్టారు. యాప్ డౌన్‌లోడ్ చేసి పెయింటింగ్స్ స్కాన్ చేస్తే.. నాటి రాజులే చరితను చెప్పే ఏర్పాట్లు చేశారు.

బీఎస్ఎన్ఎల్ 'వాయిస్ ఓవర్ వైఫై' సేవలు ప్రారంభం

విజయవాడ (చుట్టుగుంట), న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆ సంస్థ సీఎండీ ఎ.రాబర్ట్ జెరార్డ్ రవి సూచించారు. విజయవాడ చుట్టుగుంటలోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రంలోని పలువురు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ సంస్థ 'వాయిస్ ఓవర్ వైఫై' సేవలను లాంఛనంగా ప్రారంభించారు. దీనిద్వారా వినియోగదారులు ఏదేని ప్రదేశంలో టవర్ నెట్‌వర్క్ లేనప్పటికీ, అక్కడ ఉన్న వై-ఫై జోన్ ఆధారంగా వాయిస్ కాల్స్ చేసుకోవచ్చని చెప్పారు. స్వదేశీ 4జీ సేవలు ప్రారంభమైన తర్వాత తీసుకోవాల్సిన చర్యలు తెలిపారు. ఆకర్షణీయమైన టారిఫ్‌లతో మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఫైబర్ సేవలు పొందుతున్న కార్పొరేట్ సంస్థలను కలిసి.. వారికి టెలికామ్ సేవలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం విజయవాడ నుంచి అమరావతి రోడ్డు మార్గంలో నెట్‌వర్క్‌ను పరిశీలించి... పలు సూచనలు చేశారు. సర్కిల్ సీజీఎంటీ ఎం.శేషాచలం, అధికారులు పాల్గొన్నారు.

WALK-IN-INTERVIEW

MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS IN BUSINESS DEVELOPMENT CUM RECOVERIES, ACT ASST., COMPUTER OPERATOR, BID PAYABLE ASST. & OFFICE BOY FOR OUR PROPOSED NEW BRANCH AT JAGGAIAHPET

BUSINESS DEVELOPMENT CUM RECOVERIES ASSISTANTS & BID PAYABLE ASST:

Male graduates with pleasing personality below 30 years with 2/3 years of experience in relevant fields. Candidates having valid two wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/ financial institutions will be given preference.

Act Asst. & Computer Operator:

The Candidate should be graduate and below 30 years of age with either B.Com. (General) or (Computers) and should have thorough knowledge of accounts, computers and good communication skills.

OFFICE BOY -1 POSITION:

SSC Passed male candidate with pleasing personality below 30 years of age.

Note: The selected candidates will have to undergo training at our Vijayawada branch for about 1 to 2 months in all areas of operations of chit fund transactions and thereafter will be posted at our proposed new branch at Jaggaiahpet.

Please attend **WALK-IN-INTERVIEW ON 23rd November, 2025 (SUNDAY) AT OUR VIJAYAWADA BRANCH from 10.30 A.M. to 2.00 P.M.** alongwith latest Resume, xerox copies of certificates/ testimonials, recent colour passport size photographs and copy of Pan Card, Aadhaar card & Bank passbook first page at the following address:

The Senior Branch Manager,
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED.
1st Floor, Ammanna Estates, Museum Road, Governorpet, VIJAYAWADA - 520002, A.P
☎ Phone No. 0866-2433270 / 2432870 / 2435280.

బంకుల్లో సౌకర్యాలు ఉచితం గురూ..!

ఇవ్వకుంటే ఫిర్యాదు చేయచ్చు

ముకోసం

ఈనాడు, అమరావతి: బంకుల్లో పెంట్రోలు కొట్టించుకునే వారిలో చాలా మందికి అక్కడ నిర్వాహకులు కల్పించాల్సిన సౌకర్యాలపై అవగాహన ఉండదు. దీన్ని ఆసరాగా చేసుకుని నిర్వాహకులు వాటికి ఎగనామం పెట్టేస్తుంటారు. అడిగినా పట్టించుకోరు.. ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియక.. ఏం చేయలేక చాలా మంది మదన పడుతుంటారు. ఇంకెందుకు ఆలస్యం తెలుసుకుందాం పదండి..

- బంకుల్లో ఎలక్ట్రానిక్ ఎయిర్ ఫిల్ యంత్రం ఉండాలి. దాని ద్వారా ఉచితంగా వాహనాల్లో గాలి నింపాలి. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ ఉద్యోగి విధుల్లో ఉండాలి. ఇంధనం పోయించుకున్న వారికే ఉచితంగా గాలి పెడతారని చాలా మందికి అపోహ ఉంది. ఏ వాహనానికైనా నింపాల్సిందే. ఈ నిబంధనల తెలియక చాలా మంది మెకానిక్‌ల వద్ద గాలి నింపినందుకు రూ.20-30 ఖర్చు చేస్తున్నారు.



- వినియోగదారులకు తాగునీటి సౌకర్యం కల్పించాలి. చాలా దుకాణాల్లో ఉదయం ఒక బాటిల్ పెట్టి నీరు అయిపోయాక మళ్లీ పెట్టకుండా వదిలేస్తున్నారు. పెట్రోల్ బంకు పనిచేస్తున్నంత సేపు తాగునీరు అందుబాటులో ఉంచాలి.



- అత్యవసర సమయం, లేదా ప్రమాదాలు సంభవించినప్పుడు బంధువులు, అవసరమైన వ్యక్తులకు ఫోన్ చేసుకునేందుకు బంకుల్లో ఫోన్ సదుపాయం ఉండాలి.
- వినియోగదారులకు ఉచిత మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి. వాటిని శుభ్రంగా ఉంచాలి.
- ప్రమాదాలు, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో బంకుల్లో తప్పనిసరిగా ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలి.



- ఇంధనం నింపే వేళ లేదా ఇతర సమయాల్లో మంటలు రేగితే అదుపునకు అగ్నిమాపక పరికరాలు ఉండాలి. నిర్వాహకులు, ఏజెన్సీ వివరాలు, ఫోన్‌నంబర్లు ప్రదర్శించాలి.

ఇలా చేయవచ్చు.. ఉమ్మడి జిల్లాలో 340 పెట్రోల్ బంకులున్నా 70శాతం పైగా నిబంధనల ఊసేలేదు. ఇబ్బందులను జీవీ పోర్టల్.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో లేదా మండల, జిల్లా స్థాయి గ్రీవెన్స్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు. నేరుగా తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి, సదరు ఏజెన్సీకైనా ఫిర్యాదు చేయవచ్చు.

ఇన్నోవేషన్ హబ్‌తో పారిశ్రామిక నైపుణ్యాలు

ఒప్పంద పత్రం చూపుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా, ఆర్‌టీఐహెచ్ సీఈవో కృష్ణన్, ప్రిన్సిపల్ నాగభాస్కర్ తదితరులు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పారిశ్రామిక నైపుణ్యాలు, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్)తో ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, ఆర్‌టీఐహెచ్ సీఈవో జి.కృష్ణన్ సమక్షంలో కళాశాల ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలను ప్రయోగాత్మక పరిష్కారాలుగా మార్చేందుకు ఇన్నోవేషన్ హబ్ తోడ్పడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సి.నాగభాస్కర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల్లో ఆవిష్కరణలు, సమస్యల పరిష్కారం, స్టార్టప్ స్ఫూర్తి, పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించే దిశగా పరస్పర సహకారాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, ఆర్‌టీఐహెచ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

మావోల... ఉనికిపాట్లు!

ఇరుగుపొరుగుతో మాటల్లేవ్ నెలలుగా ఇళ్లకే పరిమితం..

"అడవుల నుంచి జనారణ్యంలోకి వచ్చిన మావోయిస్టులు.. ఎక్కడా తమ ఉనికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కనీసం ఇరుగుపొరుగుతో మాటలైనా కలపకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. రాకపోకల వేళ అప్రమత్తంగా ఉండేవారు. పక్కఇళ్ల వారు.. వీరితో మాట్లాడబోయినా ఆసక్తి చూపేవారు కాదు."

- ఇదీ.. ఇటీవల విజయవాడ, చుట్టుపక్కల ప్రాంతాల్లో అరెస్టయిన మావోల వ్యవహారశైలి. వీరు మావోయిస్టులని తెలుసుకుని హడలిన స్థానికులు.. పోలీసులొచ్చి వారిని అదుపులోకి తీసుకునే దాకా తమకు విషయం తెలియదని 'ఈనాడు'కు వివరించారు.

ఈనాడు, అమరావతి

రామవరప్పాడు రైల్వేస్టేషన్ ఆనుకుని ఉన్న వీధిలో.. రైవస్ కాలువ ఒడ్డున ఓ రేకుల ఇంటిని రెంగు, మంగి అద్దెకు తీసుకున్నారు. విద్యుత్తు శాఖలో లైన్‌మెన్‌గా పనిచేసి రిటైరైన మధుసూదన్‌రావు ఇంట్లో ఆగస్టులో చేరారు. ఇద్దరికీ తెలుగు రాదనీ.. హిందీలోనే మాట్లాడేవారని తెలిసింది. ఈ ఇంటికి తరచూ మరో ఇద్దరు వచ్చేవారు. తెలుగు మాట్లాడే వ్యక్తి.. ఇంటికి కూరగాయలు, నీటి క్యాన్లను తెచ్చిచ్చేవాడు. దుస్తులు ఉతకడానికే మంగి బయటకు వచ్చేది. మిగిలినవేళ ఇంట్లోనే ఉండేది. కిటికీ తలుపు మాత్రమే తీసి బయటకు చూసేదని తెలిసింది.

రామవరప్పాడులోని ఇంటి లోపల భాగం

ఇంట్లోనే ఉన్నా.. బయట తాళం .. తొలుత.. ఇంటి అద్దె ఫోన్‌పే చేశారనీ, తర్వాత నగదుగా ఇచ్చేవారని చెబుతున్నారు. ఇంటి యజమాని వచ్చినా లోపలకు పిలిచేవారు కాదు. మావోయిస్టు రెంగు బయటకు వెళ్లేటప్పుడు మంగిని ఇంట్లోనే ఉంచి బయట తాళం వేసేవాడు. ద్విచక్ర వాహనం ఇంటి వద్ద కాకుండా దూరంగా ఆపేవారు. స్థానికులు గుచ్చిగుచ్చి అడిగితే.. తాము రోడ్డు పనుల కాంట్రాక్టు తీసుకున్నామనీ.. పర్యవేక్షణకు వచ్చామని చెప్పేవారు. మంగి గురించి అడిగితే.. ఆమె తమ యజమాని భార్య అనీ.. ఆయన రాత్రుళ్లు వస్తుంటాడని చెప్పేవారు.

ప్రసాదంపాడులో రైలు పట్టాల పక్కన ఇల్లు

భర్త చనిపోయాడని నమ్మించి..

ప్రసాదంపాడులో రైలు పట్టాల పక్కన ఇంట్లో మొదటి అంతస్తులో మూడు నెలల కిందట మావోలు చేరారు. నెలకు రూ.5,500 అద్దెకు మాట్లాడి.. నెల అడ్వాన్సు ఇచ్చారు. ఈ ఇంట్లో చిన్మయ్ అలియాస్ మనీలా ఉండేది. ఇద్దరు మావోయిస్టులు వచ్చి.. ఆమె తమ చెల్లెలనీ.. భర్త చనిపోయాడని.. చాలా కష్టాల్లో ఉందని యజమానిని నమ్మించారు. తాము బదిలీపై వెళ్తున్నామని.. తమతో తీసుకెళ్లడానికి అత్తమామలు అంగీకరించలేదని. అందుకే ఇల్లు తీసుకుని ఉంచుతున్నామని చెప్పారు.



(c) eenadu

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, కమిటీ సభ్యులు

పాయకాపురం, న్యూస్‌టుడే : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-సీఎన్‌డీటీ) చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ జి.లక్ష్మీశ హెచ్చరించారు. సమన్వయ శాఖల అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ- సరోగసీ చట్టాల అమలుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... జిల్లాలో లింగ నిర్ధారణలపై ఫిర్యాదులు వస్తే, త్వరితగతిన విచారించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. కొత్తగా స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్‌లకు 12, రెన్యూవల్ 13, మార్పుల చేర్పులకు 19 చొప్పున దరఖాస్తులు రాగా.. కమిటీ పరిశీలించిందని చెప్పారు. వాటిపై చర్చించి ఆమోదించినట్లు తెలిపారు. సరోగసీకి సంబంధించి నాలుగు దరఖాస్తులకు ఆమోదం తెలిపామని వివరించారు. సుఖ ప్రసవానికి యోగాసనాలు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. యోగాసనాల ప్రచార పత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆడ పిల్లలను రక్షించాలని తెలిపే గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ జిల్లా జడ్జి కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎ.సత్యానంద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మి, డాక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

దివ్యదీపం.. భవ్య తేజం

నదిలో దీపాలు వదులుతున్న మహిళలు, యువతులు



దుర్గాఘాట్‌లో జల్లు స్నాన మాచరిస్తున్న భక్తులు

దుర్గాఘాట్ వద్ద కృష్ణానదిలో అరటి దొప్పల్లో దీపాలను వదిలిన మహిళలు అనంతరం దుర్గమ్మను దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఏసీపీ దుర్గారావు, వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.
- ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, దూదేకుల/ నూర్ భాషా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (22 & 23 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

పోటీలతో వెలుగులోకి ప్రతిభ

పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు అవసరమని రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక స్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో 22 నుంచి 24 వరకు ఆంధ్రా చెస్ సంఘం, స్టెల్లా కళాశాల వ్యాయామ విద్యా విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఎకోరేట్ ఇంటర్నేషనల్ ఓపెన్ 1800 ఫిడే చెస్ టోర్నీ'ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తలపడే అవకాశాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. అనంతరం చెస్ ఆడారు. కార్యక్రమంలో ఆంధ్ర చెస్ సంఘం సీఈవో కేవీ శర్మ, స్టెల్లా కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్నాసమ్మ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పోరుబాట

పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నిరసనకారులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : దేశంలో ఓటర్ల జాబితా అవకతవకలు, భాజపా, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ చేపట్టిన చలో ఎన్నికల సంఘం కార్యాలయం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఆంధ్రరత్న భవన్ నుంచి నాయకులు ఎన్నికల సంఘం కార్యాలయానికి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. ప్రదర్శనకు అనుమతి లేదని నిలువరించారు. నాయకులు ముందుకు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించగా.. బారికేడ్లతో అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలీసులకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కొద్ది సేపటి తర్వాత వేరే మార్గం ద్వారా ఏలూరు మహాత్మా గాంధీ రోడ్డులోని హెచ్‌ఓడీ భవన సముదాయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బైఠాయించి నినాదాలు చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి.. కార్యాలయంలోకి వెళ్లనీయలేదు. యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, కార్యదర్శి మమతా నాగిరెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడారు. మోదీ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. భాజపా దుర్మార్గమైన పాలన కొనసాగిస్తోందని, కేంద్ర ఎన్నికల సంఘం నరేంద్ర మోదీ ఏజెంట్‌లా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించి వినతిపత్రం ఇస్తామంటే పోలీసులు అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటలు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు, జిల్లా అధ్యక్షుడు పీటర్ జోసెఫ్, ఇతర జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ దేశాలకు నేరుగా విమాన సర్వీసులు నడపాలి

లేఖలు చూపుతున్న బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: గన్నవరం విమానాశ్రయం నుంచి దుబాయ్, దోహాలకు నేరుగా అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభించాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడికి లేఖలు రాశారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు గన్నవరం విమానాశ్రయం నుంచి 1.39 కోట్ల ప్రయాణాలు నమోదైనట్లు తెలిపారు. గల్ఫ్ దేశాలకు నేరుగా విమానాలు లేకపోవడంతో హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందన్నారు. హైదరాబాద్‌లో రాత్రి సమయంలో దిగడం వల్ల అదనపు ప్రయాణం, రాత్రి బసకు.. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలకు గన్నవరం విమానాశ్రయం అత్యంత సౌకర్యవంతమని చెప్పారు. విజయవాడ నుంచి దుబాయ్, దోహాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రవేశపెట్టాలని కోరారు. హైదరాబాద్ మార్గం ద్వారా వెళ్తున్న అంతర్జాతీయ ప్రయాణికుల డేటాను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఎమిరేట్స్, ఫ్లై దుబాయ్, ఖతార్, ఎయిర్‌వేస్, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ వంటి ఎయిర్‌లైన్స్‌తో చర్చలు జరపాలని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల ప్రయాణాలు అందుబాటులోకి వస్తే రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణం సులభతరమవుతుందని, టూరిజం అభివృద్ధి చెందుతుందని ఉమ వివరించారు.

భక్తులకు గాజుల ప్రసాదం పంపిణీ

గాజులు పంపిణీ చేస్తున్న సిబ్బంది. పక్కన ఛైర్మన్ రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తికమాసం ముగింపు సందర్భంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనం చేసుకున్న మహిళలకు గాజుల ప్రసాదాన్ని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ పర్యవేక్షణలో సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు.

కార్తిక మాస వేడుకలు ముగింపు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై పూర్ణాహుతి క్రతువుతో నెల రోజులుగా నిర్వహిస్తున్న కార్తికమాస వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. నెల రోజుల పాటు శివయ్య మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, దీపార్చన, ఆదిదంపతులకు ఊంజల్ సేవలను అర్చకులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, మాల ధరించిన భక్తులు దుర్గామల్లేశ్వరులను దర్శించుకున్నారు. యాగశాల ప్రాంగణంలో దుర్గగుడి ఛైర్మన్ బుర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ దంపతులతో స్థానాచార్య ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం కలశ ఉద్వాసన చేశారు. పాలకమండలి సభ్యులు ధర్మారావు, రాఘవరాజు, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకరబాబు పాల్గొన్నారు.

నలుగురు సెక్యూరిటీ సిబ్బంది తొలగింపు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నలుగురు సెక్యూరిటీ సిబ్బందిని దేవస్థానం అధికారుల ఆదేశాల మేరకు ఏజెన్సీ నిర్వాహకులు శుక్రవారం తొలగించారు. సెక్యూరిటీ సిబ్బంది రాజేష్ నాయక్, రమేష్ నాయక్, శ్రీధర్, సాయి కుమార్‌లపై చర్యలు తీసుకున్నారు. గత విధులను దేవస్థానం ప్రతిష్ఠ దెబ్బతినకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఈవో శీనానాయక్ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించడంతో చర్యలు తీసుకున్నారు. వారిని విధి నిర్వహణకు దూరం పెట్టినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. విచారణ పూర్తి అయిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని ఈవో పేర్కొన్నారు.

ఆర్టీసీ ఖాళీ స్థలాలకు టెండర్లు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలలోని 27 ఖాళీ స్థలాలకు 15 ఏళ్ల కాల వ్యవధితో ఓఎస్-15 స్కీం ద్వారా వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు ఏపీఎస్‌ఆర్టీసీ వెబ్‌సైట్ www.apsrtc.ap.gov.inను చూడాలన్నారు.

టెండర్లను ఆహ్వానించిన ప్రాంతాలు : ★ తూర్పు గోదావరి జిల్లాలో అనపర్తి, కొవ్వూరు-2, రాజమహేంద్రవరం ★ ఏలూరులో కలిదిండి-2 ★ పశ్చిమ గోదావరి ఆకివీడు, తాడేపల్లిగూడెం, ★ కాకినాడలో కాకినాడ-4 పెద్దాపురం, తుని, నార్త్ సైడ్ ★ కోనసీమలో మండపేట, అంబాజీపేట ★ కృష్ణాజిల్లాలో పామర్రు, నాగాయలంక, ఉంగుటూరు, ఉయ్యూరు ★ ఎన్టీఆర్ జిల్లాలో జగ్గయ్యపేట-3, నందిగామ, తిరువూరు-3, విస్సన్నపేటలో టెండర్లను ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు.

25న ఆర్బీఐ పూర్వ గవర్నర్ దువ్వూరి రాక

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవాల్లో భాగంగా ప్రముఖ ఆర్థికవేత్త, భారత రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ఈ నెల 25న సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించే ప్రత్యేక ప్రసంగానికి హాజరవుతారని పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ మేజర్ రమేష్ అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25న జరిగే కార్యక్రమంలో నాయకత్వ పాఠాలపై దువ్వూరి ఉపన్యాసం చేస్తారని, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛాన్సలర్, భారత మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి అధ్యక్షత వహిస్తారని వెల్లడించారు. పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఆటూరి ప్రశాంత్, కన్వీనర్ బోడేపూడి ఉమాశంకర్, కోశాధికారి దాసరి మురళీమోహన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21, 22 తేదీల్లో కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ పాల్గొని సమ్మేళనం విజయవంతం చేయాలని, మరిన్ని వివరాలకు 94941 33447, 98482 44552 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

నెక్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.100/-.

రైల్వే సొత్తు చోరీ కేసులో ఏడాది జైలు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రైల్వే సొత్తు చోరీ చేసిన కేసులో ఆరుగురు నిందితులకు జైలు శిక్ష విధించారు. ఈ కేసులో ఒక రైల్వే ఇంజనీరు కూడా ఉండడం గమనార్హం. 2022 డిసెంబరు 9న రాజమహేంద్రవరంలో రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి వద్ద రైల్వేకు సంబంధించి 20 పాత ఐరన్ ఛానల్స్ తీసి కొత్త వాటిని వేశారు. అయితే పాత వాటిని చోరీ చేశారు. రూ.37 వేల విలువ చేసే రైల్వే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులు కర్రి మోహన్‌బాబు, కుంపట్ల లక్ష్మణరావు, ఎన్.నాగేశ్వరరావు, కంచశెట్టి మణిసాయి, చిలకలపూడి కోటేశ్వరరావుతో పాటు రైల్వే జూనియర్ ఇంజినీర్ ఎం.చిన్న మల్లయ్యలపై రాజమహేంద్రవరం ఆర్పీఎఫ్‌లో సీఐ సైదయ్య కేసు నమోదు చేశారు. మొత్తం 12 మంది సాక్ష్యులు, పత్రాలను పరిశీలించి రైల్వే ఆస్తిని స్వాధీనం చేసుకొని కోర్టు ముందు హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో నిందితులకు ఏడాది జైలు శిక్షణ విధిస్తూ శుక్రవారం రైల్వే కోర్టు న్యాయమూర్తి ఆర్.వి.శర్మ తీర్పు చెప్పారు. కోర్టు కోరినప్పుడు వారిని ప్రొబేషనరీ అధికారి పర్యవేక్షణలో ఉంచాలని తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ఆర్పీఎఫ్ పీపీ టి.మురళి వాదనలు వినిపించారు.

APSRTC
టెండరు ప్రకటన పల్లె వెలుగు

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలవడమైనది. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada, (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గం॥లకు మెయిన్ కాన్ఫరెన్స్ హాలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India — Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, చిరునామా: 27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్: 0866-2573165

స్వాధీనతా ప్రకటన
రూల్-8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: M/s.నూజెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున శ్రీ తోటకూర శ్రీనివాస రాజశేఖర్ & శ్రీమతి తోటకూర సుష్మిత,** డి.నెం. 54-16-1/7C, వెటర్నరీ కాలనీ, రోడ్డు నెం.01, గుణదల ఏరియా, విజయవాడ-520008 వారిని బకాయిసొమ్ము **రూ.34,73,786.53 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు యాభై మూడు పైసలు మాత్రమే) (అసలు మంజూరు పరిమితి రూ.1,00,00,000/- తరువాత 07.07.2025 నుండి రూ.30,00,000/-లకు తగ్గించబడింది)+ 21-08-2025 నుండి జమకూడని వడ్డీ మరియు ఛార్జీలు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.11.09.2025 న డిమాండ్ నోటీసు** జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **21 నవంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **చెల్లించవలసిన బకాయి రూ.6,23,97,082.06 (అక్షరాల ఆరు కోట్ల ఇరవై మూడు లక్షల తొంభై ఏడు వేల ఎనభై రెండు రూపాయలు మరియు ఆరు పైసలు) + జమకూడని వడ్డీ + అనుషంగిక ఛార్జీలు** కోసం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను, మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

బ్యాంకు నుండి పొందిన ఇతర రుణ బాధ్యతలకు ఈ ఆస్తిని పొడిగించబడింది. వివరాలు ఈ దిగువన:

పేరు	సదుపాయం యొక్క స్వభావం	మంజూరైన లిమిట్ (రూ.)	బకాయిసొమ్ము (రూ.)	13(2) జారీచేసిన తేది	13(4) జారీచేసిన తేది
M/s. నూజెన్ ఎంటర్‌ప్రైజెస్	ఓవర్ డ్రాఫ్ట్	రూ. 1,90,00,000/-	రూ.1,96,37,544.71 + 22-08-2025 తేదీ నుండి జమకూడని వడ్డీ + ఛార్జీలు ఏవైనా	11-09-2025	17-11-2025
శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ & శ్రీమతి టి.సుష్మిత	హౌసింగ్ లోన్	రూ. 3,87,00,000/-	రూ.3,92,85,750.82 + 30-07-2025 తేదీ నుండి జమకూడని వడ్డీ + ఛార్జీలు ఏవైనా	29-08-2025	03-11-2025

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు
విజయవాడ-520008, గుణదల ఏరియా, రోడ్డు నెం.01, వెటర్నరీ కాలనీ, డి.నెం.54-16-1/7C, మునిసిపల్ వార్డు నెం.33, ఆర్.యస్.నెం.396/3A నందు **శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ మరియు శ్రీమతి టి.సుష్మితలకు ఉమ్మడిగా సొంతమైన** 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ జి+2 ఫ్లోర్ ట్రిప్లెక్స్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **భవనము యొక్క సరిహద్దులు: తూర్పు:** వెంకటేశ్వర ఐకాన్ అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్ నెం.26; **దక్షిణం:** 60 అ॥ వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; **పడమర:** సబ్బినేని భవానీ యొక్క ఆస్తి; **ఉత్తరం:** పెద్ది వెంకట రత్నం యొక్క ఆస్తి ఫ్లాట్ నెం.53.

తేది: 21.11.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

మితిమీరిన వేగానికి ఐటీ ఉద్యోగి బలి

వరప్రసాద్ (పాత చిత్రం)

హైదరాబాద్, న్యూస్‌టుడే: నిబంధనల ఉల్లంఘన, అతివేగానికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడు. పోచారం ఐటీకారిడార్ సీఐ రాజు వర్మ వివరాల ప్రకారం.. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన బోసుకొండ వరప్రసాద్(29) రెండేళ్లుగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మల్కాజిగిరిలో స్నేహితుడు రూపేశ్‌తో కలిసి ఇంటిని అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. శుక్రవారం విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై మల్కాజిగిరికి వెళ్తుండగా వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి జోడిమెట్ల వద్దకు రాగానే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన గ్యాస్ ట్యాంక్ లారీ ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు ఘటనా స్థలికి వచ్చి.. అతని వద్ద ఉన్న స్నేహితుడి ఫోన్ నంబరుకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య, ఏడాదిన్నర వయసున్న పాప ఉన్నారు. భార్య ప్రస్తుతం గర్భవతి కావడంతో విజయవాడలోని అత్తామామ వద్ద ఉంటుంది. వారు విజయవాడ నుంచి నగరానికి బయల్దేరారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపిక

పావనిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని రేగండ్ల పావని మాక్ అసెంబ్లీకి ఎంపికైంది. అసెంబ్లీలో ప్రత్యేకంగా నిర్వహించనున్న మాక్ అసెంబ్లీల్లో ఈమె పాల్గొననుంది. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు వచ్చిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య విద్యార్థినికి శాలువా కప్పి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను మాక్ అసెంబ్లీలో ప్రస్తావించాలని సూచించారు. విద్యార్థులకు అసెంబ్లీలో కార్యక్రమాల గురించి తెలియజేయాలనే ఉద్దేశంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా మాక్ అసెంబ్లీ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జలజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'న్యాయవ్యవస్థను బెదిరించేలా జగన్ ప్రవర్తన'


మాట్లాడుతున్న నాగుల్ మీరా

పటమట, న్యూస్‌టుడే : మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి నాంపల్లిలోని సీబీఐ కోర్టు వెలుపల ప్రవర్తించిన తీరుపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయని.. న్యాయవ్యవస్థను బెదిరించేలా ఆయన తీరు ఉందని నూర్‌బాషా సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్ మీరా విమర్శించారు. శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ జగన్ కోర్టుకు హాజరైన తీరుపై న్యాయస్థానాలు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని కోరారు. వైకాపా నేతలకు జైలు నుంచి వచ్చే సమయంలో.. కోర్టులకు హాజరయ్యే సమయంలో పెయిడ్ బ్యాచ్‌లతో ఊరేగింపులు నిర్వహించడం అలవాటుగా మారిందన్నారు. హైదరాబాద్‌లో ఊరేగింపునకు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి డబ్బులు ఇచ్చి ప్రజలను తరలించారంటూ ఆరోపించారు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రజలు మెచ్చేలా వ్యవహరించాలని.. ప్రజలు అసహ్యించుకునేలా ప్రవర్తించకూడదని పేర్కొన్నారు. మైనార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నూర్‌బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్ల ప్రకటించినందుకు సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కొండలరావు కస్టడీకి ఏసీబీ పిటిషన్

ఈనాడు - అమరావతి: వైకాపా హయాంలో అగ్నిమాపక శాఖలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో అరెస్టు అయిన కొండలరావు (ఏ4) కస్టడీ కోరుతూ ఏసీబీ అధికారులు శుక్రవారం అనిశా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో తమకు వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని ఆ పిటిషన్‌లో అభ్యర్థించారు. దీనిపై విచారణ జరిపిన అనిశా కోర్టు.. ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఇదే కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు కొండలరావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కోర్టు విచారణ నిర్వహించింది. కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీని ఆదేశిస్తూ.. విచారణను ఈనెల 25వ తేదీకి వాయిదా వేశారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 km is for Sale. ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96401 76677, 95537 86677

REAL ESTATE

FLAT FOR SALE

3BHK సెమీ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ IMMEDIATE OCCUPATION పోరంకి - నిడమానూరు రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999.

3BHK 1930 Sft. N/F 13Y. old Flat at Patamata, Nr. Benz Circle, Lift, Car Park, Generator. ✆ 97011 12559, 98404 27849, 88262 93015.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

Kothapet- Near Jain Mandir, 3 BHK, 1160 Sft, E/F, 4th Floor, Car park, 10 yrs old, 68-L. ✆ 98491 93899

విజయవాడ గురునానక్‌కాలనీ దగ్గర CTO కాలనీలో 1940Sft గల 5th ఫ్లోర్ 3BHK ఫ్లాట్ 2 కార్ల పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆94408 57075

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం 30+15 కలిపి లేక విడివిడిగా 45 ఎకరాల మంచి వ్యవసాయ పొలం NSP మేజర్ కాల్వ ఆనుకొని మొత్తం పైపులైన్లతో అమ్మబడును. ✆ 78425 99975

PLOT FOR SALE

బందరురోడ్డు 6లైన్ హైవేకి దగ్గరలో 100Ft.ప్రొ. రోడ్డుని ఆనుకొని CRDAప్లాట్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. గజం: కేవలం 18K మాత్రమే. 94905 14626

విజయవాడ సిటీ, బెంజ్‌సర్కిల్‌కి 5 మినిట్స్ జర్నీలో ★ మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్&వెస్ట్ ఫేస్ రెడీటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133 గజాలు ప్లాట్లు కేవలం 30 లక్షలు ఫైనల్‌రేటుతో అమ్మకం. 77320 51576

చతుర్భుజ ప్రాపర్టీస్ గేటెడ్ కమ్యూనిటీలో CRDA అప్రూవ్ ఓపెన్ Plots కంచికచర్ల, పామర్రు, పరిటాల, పెనమలూరులో కలవు. ✆ 99481 10645.

AP రాజధాని అమరావతిలో MLA క్వార్టర్స్ రాయపూడి E-11 రోడ్‌కి దగ్గరగా 780గ॥ & AP సెక్రటేరియట్ ఎదురు 180,360 గ॥ కమర్షియల్ LPS ప్లాట్లు అమ్మకం. ✆ 92907 63488

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడి కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ పక్క రోడ్డులో 200, 400గ॥ ఉడా లేఔట్ ప్లాట్లు గజం:25000/-లకే ✆ 92907 63488

LEASE/ RENT

లీజు/ అద్దెకు
విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలని, NH ఆనుకొని Hotel Novotel సర్వీస్ రోడ్‌లో ICICI బ్యాంక్ ప్రక్కన D.No: 54-15-9 సత్యరాజ్ కాంప్లెక్స్ నందు 1800 చ॥అ॥ అన్ని సౌకర్యాలతో వ్యాపార సంస్థలకు, ప్రత్యేకంగా హాస్పిటల్స్‌కు అనువుగా ఉన్నది.
✆98482 78888 90520 22862

PROPERTY FOR SALE

విజయవాడ భవానీపురంలో HYD-VJA బైపాస్‌రోడ్డుకి దగ్గర్లో 585గ॥ కమర్షియల్ G+1 బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 92913 23563.

TO LET

1 BHK Semi Furnished. Families / Employees Only, Near SVR Neuro Hospital, Labbipet, VJA ✆ 95024 38911, 94936 85811

COMMERCIAL

VJA ఆటోనగర్ 100 ఫీట్‌రోడ్డు కనకదుర్గ ఫైనాన్స్‌ఎదురుగా (G+1) బిల్డింగ్ 13,000 Sft. లోడింగ్, అన్‌లోడింగ్ వీలుగా గోడౌన్ అద్దెకు ✆84312 51822.

విజయవాడ గురునానక్ కాలనీలో స్టార్‌బక్స్‌కి ఎదురుగా SBH కాలనీలో (ప్లాట్ నెం. 22) 3,000 చ.అ.లు విస్తీర్ణం ఉన్న బిల్డింగ్ ఆఫీసులకు/ బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి ✆ 98481 21859.

JOBS

Wanted Male Floor/ Campus Incharges, Data Entry Operators & Hostel Wardens to work in Sri Medha Jr. College, Labbipet, Exp. Min 3 Years. Age: 30-40 Yrs. Qual: Any Degree/ B.Tech. 91542 10069.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

VJAలో డాక్యుమెంట్ రైటర్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ అను కీబోర్డు (పేజ్‌మేకర్) వచ్చిన టైపిస్ట్ (M) 10th/ ఇంటర్ ఆఫీస్‌బాయ్ కావలెను ✆70320 60786

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 77309 58410.

విజయవాడలో ప్రముఖ 3 స్టార్ హోటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మార్కెటింగ్ మేనేజర్ మరియు యువతీ యువకులు కావలెను. ✆ 91001 17227.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A:25-30Y, Sal:18-25k, Qul: డిగ్రీ. ✆ 99495 58181,81215 58181.

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ విజయవాడనందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను.జీ: 15k+ Incentive. ✆ 95021 07544

ACCOUNTING

Accountants & Store Keepers with 5 years experience to work in Jharkhand construction sites. WhatsApp resume to: 95023 93999.

ENGINEERING

CIVIL ENGINEERS with 5 yrs exp. to work in Jharkhand Thermal Power Plant. CISCONS Pvt. Ltd, WhatsApp resume to: 95023 93999.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

'రానున్న ఎన్నికల్లో వైకాపా ఒక్క సీటుకే పరిమితం'

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

గొల్లపూడి, న్యూస్‌టుడే : గత ఎన్నికల్లో జగన్ సిద్ధం..సిద్ధం అంటే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని, ఇప్పుడు రప్పా..రప్పా అంటున్న వారిని ఒక్క సీటుకే పరిమితం చేస్తారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పారు. గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ వేల కోట్లు దోచేసి సాక్షి, భారతి సిమెంట్స్‌లో పెట్టుబడులు పెట్టారని ఆరోపించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూములను దోచుకున్న వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. తండ్రి వైఎస్సార్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ. వేల కోట్లు దోచుకున్నారని, జగన్ అక్రమ నేరాలపై సీబీఐ 11, ఈడీ 9 ఛార్జిషీట్లు దాఖలు చేసిందన్నారు.

బాధిత కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

కంభంపాడు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే : మండలంలోని కంభంపాడు పీఏసీఎస్ సభ్యుడైన చిమట మురళీకృష్ణ ఇటీవల మృతి చెందారు. జనతా బీమా కింద మంజూరైన రూ.2 లక్షల నగదును శుక్రవారం అతని కుటుంబానికి అందజేసినట్లు సహకార సంఘం అధ్యక్షుడు చిట్టిపల్లి కృష్ణ తెలిపారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

నాగకల్యాణికి బీమా సొమ్ము అందిస్తున్న అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

◆ స్థానిక బీసీ కాలనీ శివారు జంగాల బజారులో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై నీటి కోసం స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా 'న్యూస్‌టుడే' అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వరరావు సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, ఎ.కొండూరు** ◆ కొండపల్లి 28వ డివిజన్‌లోని కాలువల్లో పూడిక పేరుకుని మురుగు ప్రవహించడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై పురపాలిక సిబ్బంది స్పందించి జేసీబీతో కాలువల్లోని పూడికను శుక్రవారం తొలగించారు. - **న్యూస్‌టుడే, కొండపల్లి** ◆ స్థానిక మూడో వార్డులోని డ్రెయినేజీలో పూడిక పేరుకుని మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని స్థానికులు అధికారులకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు స్పందించి కార్మికులను పంపించి పూడిక తీయించారు. - **న్యూస్‌టుడే, రెడ్డిగూడెం** ◆ తాటకుంట్ల యాదవుల బజారులో డ్రెయినేజీ సౌకర్యం లేక మురుగు రహదారిపై నిలుస్తుందని స్థానికులు అధికారులకు తెలిపారు. ఎంపీడీవో చిన్నరాజులు, ఏవో స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి కచ్చా కాల్వలు తవ్వించారు. - **న్యూస్‌టుడే, విస్సన్నపేట** ◆ తిరువూరు 5వ వార్డులోని డ్రెయిన్‌లో మట్టి, చెత్త, పేరుకుందని స్థానికుడు మాధవరావు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ తమ సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. - **న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి

గొల్లపూడి, న్యూస్‌టుడే : గొల్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బిల్లు కలెక్టర్‌గా పని చేస్తున్న చిట్టినేని సుబ్బారావుకు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. పదోన్నతి ఉత్తర్వులను కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా ఆయన శుక్రవారం అందుకున్నారు. ఈ మేరకు సుబ్బారావును పలువురు నాయకులు, ఉద్యోగులు అభినందించారు.

ఉపాధి హామీ పథకం పనులపై తీర్మానం

తిరువూరు టౌన్, గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల పరిధి ఆంజనేయపురంలో సర్పంచి ఎం.కుటుంబరావు అధ్యక్షతన శుక్రవారం ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. 2025-26 ఆర్థిక ఏడాదిలో గ్రామంలో చేయనున్న ఉపాధి పనులపై అధికారులు చర్చించారు. గ్రామాభివృద్ధికి ఉపయుక్తంగా ఉండే పనులు చేసేందుకు తీర్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శి లావణ్య, టీఏ భాస్కర్, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అపార్‌మైన కష్టాలు!

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

మైలవరం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలతో పాటు విజయవాడ రూరల్ మండల పరిధిలోని గొల్లపూడి, రాయనపాడు, షైదారుపాడు, జక్కంపూడి కాలనీలో పదో తరగతి విద్యార్థులు 1640 మంది ఉండగా వారిలో 107 మందికి అపార్ ఐడీ జారీ కాలేదు. రెండు వేలకు పైగా ఉన్న ఇంటర్ విద్యార్థుల్లో 236 మందికి కూడా ఐడీలు జారీ కాలేదని విద్యా శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఫీజులు చెల్లించే వెసులుబాటు..

నూతన జాతీయ విద్యా విధానంలో విద్యార్థులకు తప్పని సరి చేసిన అపార్ గుర్తింపు సంఖ్య కేటాయించడానికి నియోజకవర్గ వ్యాప్తంగా సరైన వివరాలు అందించలేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రతి విద్యార్థికి 12 అంకెలతో కూడిన ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్) ఐడీ కేటాయించాలి. ఇది ఉంటేనే విద్యార్థులు పది, ఇంటర్ పరీక్షలకు ఫీజులు చెల్లించే వెసులుబాటు ఉంటుంది. దీంతో ఈ మేరకు విద్యా శాఖ ఇప్పటికే చర్యలు చేపట్టింది. గుంటుపల్లిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది విద్యార్థులంద

ఆధార్‌లో వివరాల మార్పునకు ఇబ్బందులు

రికి సామూహికంగా అపార్ నమోదు చేపట్టారు. దీనికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు తప్పనిసరి. కానీ ఇక్కడే సమస్య తలెత్తుతోంది. పాఠశాల దస్త్రాల వివరాలకు ఆధార్ వివరాలు సరిపోక వాటిని సరి చేయించుకోవడానికి పాఠశాల స్థాయిలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయినా అత్యధిక తల్లిదండ్రులకు వీటిపై అవగాహన లేకపోవడంతో వాటి సేవలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. మరికొద్ది రోజుల్లో పది, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల రుసుము చెల్లించే తేదీ దగ్గర పడటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

గుంటుపల్లిలో సామూహికంగా అపార్ వివరాలు నమోదు చేస్తున్న విద్యా శాఖ సిబ్బంది

అక్షర దోషాలతో...

పాఠశాల దస్త్రాలు యూడైస్ ప్లస్ వివరాలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డుల్లోని వివరాల్లో తేడా లేకుంటేనే అపార్ ఐడీ వస్తుంది. చాలా మంది విద్యార్థి పుట్టిన తేదీ, ఇంటి పేరు, విద్యార్థి, తల్లిదండ్రుల పేర్లలో అక్షర దోషాల కారణంగా పాఠశాల దస్త్రాల వివరాలతో సరిపోక చాలా మందికి కార్డులు జారీ చేయడం లేదు. పుట్టిన తేదీ ధ్రువపత్రం లేక వాటిని పొందడం సులభం కాక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు ఇబ్బందులు పడుతున్నారు.

తప్పులు సరి చేసుకోవాల్సిందే

మండల విద్యాశాఖాధికారి లాగిన్‌లో విద్యార్థులు తమ పేర్లు తదితరాలను సరి చేయించుకోవచ్చు. ఆధార్‌లో తప్పు ఉంటే సరి చేయించుకోవాల్సిందే. అపార్ వివరాల నమోదు కోసం గ్రామ స్థాయిలోని పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నారు. వాటిలో ఆధార్ కార్డుల్లోని తప్పులను సవరణ చేయించుకుంటే మేలు.

- **పుష్పలత, ఎంఈవో, ఇబ్రహీంపట్నం**

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

సభలో ప్రసంగిస్తున్న చక్రాణి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : మత్స్యకారులు, ఆక్వా రైతులకు ప్రభుత్వం అనేక రకాల పథకాలను ప్రవేశ పెట్టి లబ్ధి చేకూరుస్తుందని జిల్లా మత్స్య శాఖ అధికారిణి చక్రాణి తెలిపారు. ఆ శాఖ ఆధ్వర్యంలో మత్స్యకార దినోత్సవాన్ని ఇబ్రహీంపట్నం ఫెర్రీలో శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల కోసం ఏటా ఆయా సమయాల్లో నదుల్లో లక్షల చేప పిల్లలను వదులుతున్నామని చెప్పారు. అనంతరం కొందరు మత్స్యకారులను సన్మానించారు. మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను, కూటమి నాయకులు ఫణి, సైదులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళల సహాయ డెస్క్‌పై గ్రామాల్లో ప్రచారం

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే : మహిళల సహాయ డెస్క్‌పై తిరువూరు మండలంలోని మహిళలు, బాలికలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టినట్లు ఎస్సై కె. సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. మహిళలు, ఆడపిల్లల భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ అమలు చేస్తున్న భద్రతా కార్యక్రమాలపై మైక్ ప్రచారం ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు.

ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన

గంపలగూడెం, న్యూస్‌టుడే : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో ఏర్పాటు చేస్తున్న ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు అన్నారు. జనాలు అందించే ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని అధికారులు పరిష్కరించేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో 245 మంది పలు సమస్యలపై వినతిపత్రాలు అందించారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారుల వద్దకు దరఖాస్తుదారులను పంపించారు. ప్రజాదర్బార్ వద్ద వైద్య శిబిరం, అర్జీదారులకు భోజన సదుపాయం కల్పించారు. తహసీల్దార్ వి.రాజకుమారి, ఎంపీడీవో టి.సరస్వతి, ఎస్సై జి.అనిల్, హౌసింగ్ ఈఈ విజయభాస్కరరాజు, జడ్పీటీసీ సభ్యుడు కె. శామ్యూల్, గంపలగూడెం ఉప సర్పంచి కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన వారికి అసౌకర్యం లేకుండా అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గంపలగూడెం, న్యూస్‌టుడే : గంపలగూడెం మార్కెట్ యార్డులో ప్లాట్‌ఫారాలపై ఆరబెట్టిన ధాన్యాన్ని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం విక్రయాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తూకం వేసేందుకు ధాన్యాన్ని రైతులతో కలిసి గోనె సంచుల్లో నింపారు.

లక్ష్యాన్ని చేరుకునే దిశగా కృషి

గొల్లపూడి, న్యూస్‌టుడే : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, ఆ దిశగా కృషి చేయాలని డీసీపీ కె.జి.వి.సరిత పేర్కొన్నారు. గొల్లపూడిలోని రవీంద్ర భారతి నెక్స్‌జెన్ పాఠశాలలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనకు సరిత హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, అప్పుడే ఉన్నత స్థానానికి చేరవచ్చని తెలిపారు. చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సబ్ కలెక్టర్ కె.కృష్ణచైతన్య, పాఠశాల ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరెక్టర్ శాంతి, సీఈవో గౌతమికృష్ణ, ప్రిన్సిపల్ జి.సరిత పాల్గొన్నారు.

చిన్నారులతో సంభాషిస్తున్న డీసీపీ సరిత

విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు

ఎమ్మెల్యే చొరవతోనే రహదారి అభివృద్ధి

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ కృషితోనే మైలవరం- నూజివీడు మార్గంలో అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెదేపా సీనియర్ నాయకులు లీలాప్రసాద్, శోభన్ బాబు పేర్కొన్నారు. కానీ కొంతమంది పనిగట్టుకొని ఎమ్మెల్యేపై విమర్శలు, ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అనేక అవాంతరాలు, ర.భ. అధికారుల ఇబ్బందులను తొలగించుకుంటూ, పనుల ప్రారంభానికి ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారని వివరించారు. మైలవరంలో రూ.కోట్లు వెచ్చించి, రహదారుల అభివృద్ధి పనులు చేయించిన ఘనత ఆయనదే అన్నారు. నాయకులు లితీష్, కరీం, బాలకృష్ణ, అంకరాజు, వెంకట నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మైలవరం : మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ఉపకార వేతనాలకు దరఖాస్తులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కోపా ట్రస్ట్ విస్సన్నపేట వారిచే 2025-26కు సంబంధించి ఇంటర్ నుంచి పీజీ వరకు విస్సన్నపేట, నూజివీడు, మైలవరం, ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం, చాట్రాయి, రెడ్డిగూడెం పరిధిలోని పేద కాపు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడం జరుగుతుందని కోపా డైరెక్టర్ తుంగల నరేంద్ర బాబు తెలిపారు. శుక్రవారం విస్సన్నపేటలో జరిగిన కాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఎయిడ్ ఫర్ పూర్ ఛారిటబుల్ ట్రస్ట్ (కోపా) సమావేశం పురస్కరించుకొని ఉపకార వేతనాల గురించి సంఘం బ్రోచర్‌ని విడుదల చేశారు. డిసెంబరు 15వ తేదీలోగా విద్యార్థులు తమ దరఖాస్తులను విస్సన్నపేటలోని సంఘ కార్యాలయానికి పంపించాలని కోరారు.

కొనుగోళ్లు ప్రారంభం.. రైతులకు అవకాశం

గంపలగూడెం, న్యూస్‌టుడే

భారత పత్తి సంస్థ ఆధ్వర్యంలో గంపలగూడెం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు 400 క్వింటాళ్ల దూదిని విక్రయించారు. సీసీఐ బయ్యర్ బాలనరసింహ నాయక్ పత్తిలో తేమ శాతాన్ని యంత్రం ద్వారా పరీక్షించారు. 12 శాతం తేమ ఉండటంతో క్వింటాకు గరిష్ఠంగా రూ.7,785 ధర నిర్ణయించారు. కొనుగోలు చేసిన పత్తిని వెంటనే కాటా వేసి లారీల్లో జిన్నింగ్ మిల్లులకు ఎగుమతి చేశారు. ఏఎంసీ కార్యదర్శి బి.రాజబాబు మాట్లాడుతూ ఇకపై రైతులు కేంద్రానికి గోనె సంచుల్లోనే పత్తి తీసుకురావాలని సూచించారు. సీసీఐలో పత్తి విక్రయించేందుకు సచివాలయాలు, మార్కెట్ కమిటీ కార్యాలయంలోని సిబ్బంది రైతులకు స్లాట్ బుక్ చేస్తారన్నారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు ఆర్.వీరారెడ్డి, ఏఎంసీ సూపర్‌వైజర్ నాగేంద్ర పాల్గొన్నారు. తదుపరి తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.

గంపలగూడెం : పత్తిలో తేమ శాతం పరిశీలిస్తున్న అధికారులు

నెలన్నర ఆలస్యంగా..

ఈ ఏడాదికి తొలిసారిగా సీసీఐ ఆధ్వర్యంలో శుక్రవారం పత్తి కొనుగోలు చేశారు. రైతులు తెచ్చిన పత్తిలో తేమ ఎక్కువగా ఉండటంతో కనీస మద్దతు ధర కంటే క్వింటాకు రూ.325 తక్కువ కొనుగోలు చేశారు. 8 శాతం వరకు తేమ ఉంటే గరిష్ఠ ధర రూ.8,110 లభిస్తోంది. ఇప్పటికే రైతులు ప్రైవేటు వ్యాపారులకు దూదిని విక్రయించారు. సీసీఐ కేంద్రం నెలన్నర ఆలస్యంగా తెరిచారు. అక్టోబరులో తెరిస్తే చాలా వరకు పత్తిని అన్నదాతలు సీసీఐ కేంద్రానికి తెచ్చేవారు. సాగుదారులు కూడా నాణ్యత, తేమ శాతం పరిశీలించుకుని గోనె సంచుల్లో తీసుకొస్తే కనీస మద్దతు ధర పొందేందుకు అవకాశం ఉంది. సీసీఐ కేంద్రానికి హమాలీల సమస్య కూడా తలెత్తింది. గతంలో అవసరం మేరకు పత్తి కాటా వేసి లారీలకు లోడు చేసేందుకు వీరు అందుబాటులో ఉన్నారు. ఐదేళ్లుగా ఇక్కడి కేంద్రంలో పత్తి కొనుగోళ్లు లేకపోవడంతో హమాలీలు రావడం లేదు. ప్రస్తుతం ముఠా కూలీలంతా ధాన్యం కాటాలు, లారీల్లో లోడు చేయడంలో నిమగ్నమయ్యారు.

మౌలిక వసతులు లేక.. వెతలు తీరక

కేతనకొండలో బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన మోడల్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత ప్రభుత్వం కాలనీని అభివృద్ధి చేయడంలో విఫలమైంది. దీంతో కాలనీవాసులు రహదారులు, తాగునీరు తదితర వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ నుంచి జాతీయ రహదారి వరకు సరైన రోడ్డు లేక అవస్థలకు గురవుతున్నారు. రాష్ట్ర విభజన అనంతరం బలహీన వర్గాల వారికి తక్కువ వ్యయంతో ఎక్కువ మౌలిక వసతులతో పక్కా గృహాలు నిర్మించాలన్న ఉద్దేశంతో తెదేపా హయాంలో వివిధ స్వచ్ఛంద సంస్థలతో దాదాపు 25కు పైగా గృహాలను నిర్మించింది. అనంతరం నిరుపయోగంగా ఉన్న వాటిని నిబంధనల మేరకు బలహీన వర్గాలకు కేటాయించింది. తర్వాత ప్రభుత్వాలు మారడం, కాలనీ గ్రామానికి దూరంగా ఉండటంతో పాలక వర్గాలు కాలనీలో మౌలిక వసతులు కల్పించలేదు. - **ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే**

పర్యవేక్షణ లోపంతో నిరుపయోగం

చెత్త నుంచి సంపద కాదు. వ్యర్థాల మాటున సంపద తయారీ కేంద్రాలు చందంగా తయారైంది. రూ.లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్లు, అధికారుల పర్యవేక్షణ లోపంతో పలు గ్రామాల్లో నిరుపయోగంగా మారాయి. మండలంలోని పుల్లూరు పంచాయతీకి సంబంధించి బుడమేరు వాగు ఒడ్డున కొత్తగూడెంలో ఒకటి, బాడవ చెరువు వద్ద జాతీయ రహదారి పక్కన మరొకటి దాదాపు పదేళ్ల కిందటే నిర్మించారు. అప్పటి నుంచి కనీసం రూపాయి ఆదాయం రాలేదు సరికదా, కనీసం ఆయా షెడ్లు ఉన్నాయన్న సంగతిని అధికారులు విస్మరించారు. కొత్తగూడెం వద్ద కేంద్రం పైకప్పు రేకులు గాలికి ఎగిరిపోయి మూడేళ్లయినా నేటికీ ఎవరికీ పట్టడం లేదు. కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. - **న్యూస్‌టుడే, మైలవరం**

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి

సందడిగా మారిన పవిత్ర సంగమం

కొండపల్లి, న్యూస్‌టుడే : పోలి పాడ్యమిని పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున నియోజకవర్గంలోని మహిళా భక్తులు పవిత్ర సంగమం ప్రాంతానికి చేరుకొని పూజలు నిర్వహించారు. పుణ్యస్నానాల అనంతరం కార్తిక దీపాలు వెలిగించి నదిలో వదిలారు. కొండపల్లి పురపాలిక సంఘం ఆధ్వర్యంలో ఘాట్ల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. సీఐ చంద్రశేఖర్, మహిళా ఎస్సై బృందాలు పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డ్రోన్ల సాయంతో భక్తులకు సేవలందించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : కార్తిక మాసం చివరి రోజు సందర్భంగా శుక్రవారం తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లోని శివ, వైష్ణవాలయాల్లో అర్చకులు పూజలు నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు. వైష్ణవాలయాల్లో మూలవిరాట్‌లకు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించారు.

వైభవంగా అష్టోత్తర శత దీపాలంకరణ సేవ

నెమలి కృష్ణాలయంలో ఉత్సవమూర్తులకు పూజలు

నెమలి (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి గుడిలో శుక్రవారం రాత్రి అష్టోత్తర శత దీపాలంకరణ సేవను నిర్వహించారు. అర్చకుడు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు. ఉత్సవమూర్తులకు అద్దాల మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

పార్కింగ్ ద్వారా ఆదాయం

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి గుడిలో శుక్రవారం వాహనాల పార్కింగ్‌కు నిర్వహించిన వేలం పాట ద్వారా రూ.1.10 లక్షలు ఆదాయం లభించినట్లు సహాయ కమిషనర్ ఎన్.సంధ్య తెలిపారు. డిసెంబరు 1 నుంచి వచ్చే ఏడాది నవంబరు 30 వరకు కాలపరిమితితో నిర్వహించగా గ్రామస్థుడైన పి.సత్యనారాయణ హెచ్చుపాటతో దక్కించుకున్నాడు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

జూద శిబిరంపై దాడి

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరు మండలం చిట్యాలలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి వాహనాలు, నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధం

మైలవరం, న్యూస్‌టుడే : మండల వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఆర్‌ఎస్‌కేల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో కొనుగోలు చేస్తుండగా చంద్రగూడెం, చంద్రాల, మొర్సుమిల్లి, పుల్లూరు, తోలుకోడు, వెల్వడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కేంద్రాలను ప్రారంభించారు. వరి కోతలు ఇప్పుడిప్పుడే మొదలవగా తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దాంతో వరి కోత యంత్రాలకు గిరాకీ ఏర్పడింది.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : శ్రీరాంపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ జె.సుశీలాదేవి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. అన్నదాతలు రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొంది లబ్ధి పొందాలని సూచించారు. సర్పంచి అట్లూరి శ్రీనివాసరావు, ఆర్‌ఐ జి.పుల్లయ్య, వీఆర్‌వో రాజేష్, వీఏఏ సంపత్, రైతులు పాల్గొన్నారు.

శ్రీరాంపురం: కొబ్బరికాయ కొడుతున్న తహసీల్దార్ సుశీలాదేవి, పక్కన అధికారులు

డిసెంబరు 9 నుంచి అమరావతి బాలోత్సవ్

కొండపల్లి: ఉరుకులు పరుగుల జీవితంలో నిత్యం చదువులే కాకుండా కళలు, సంప్రదాయాలకు విద్యార్థులు సమయం కేటాయించాల్సిన అవసరం ఉందని అమరావతి బాలోత్సవ్ కమిటీ సభ్యుడు కామేశ్వరరావు అన్నారు. అమరావతి బాలోత్సవ్- 8 సందర్భంగా బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కొండపల్లిలో శుక్రవారం నిర్వహించారు. డిసెంబరు 9 నుంచి 11 వరకు విజయవాడ మొగల్‌రాజ్‌పురం సిద్ధార్థ కళాశాలలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యులు సీతారామారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు మురళీ మోహన్, సర్దార్ సాహేబ్, యలమందయ్య పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహం

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : ఈ ఏడాది మార్చిలో జరిగిన పది, ఇంటర్ తుది పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం(తోసా) ఆధ్వర్యంలో శుక్రవారం దాతల ఆర్థిక సౌజన్యంతో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పట్టణంలోని బాలికోన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్ చదివిన విద్యార్థులకు ప్రథమ స్థానానికి రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేలు చొప్పున బోళ్ల బేబమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు రాంబాబు రూ.70 వేలు ఇచ్చారు. బీటెక్ చదువుతున్న ఒక విద్యార్థినికి తిప్పిశెట్టి చెల్లాయమ్మ జ్ఞాపకార్థం కుమారులు రామ్ గోపాల్, నరసింహారావు ల్యాప్‌టాప్ అందించారు. తోసా ఆధ్వర్యంలో చిట్టేలకు చెందిన అక్షయ అనే విద్యార్థినికి కళాశాల రుసుం కోసం రూ.40 వేలు సాయం చేశారు.

తిరువూరు : విద్యార్థులతో తోసా సభ్యులు

థియేటర్లలో నిబంధనలు పాటించాలి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : సినిమా థియేటర్లలో ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తిరువూరు ఆర్డీవో మాధురి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సినిమా థియేటర్లను తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్‌ఐ సుజాత, పంచాయతీ కార్యదర్శి కేశవ హరికృష్ణ కుమార్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు తనిఖీ చేస్తున్న మాధురి తదితరులు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : థీమ్-5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం గుంటుపల్లి గ్రామంలో శుక్రవారం సామూహిక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పచ్చదనం- పరిశుభ్రతపై అవగాహన ప్రదర్శన చేపట్టారు. ఎంపీడీవో శకుంతల, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మురళీ తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే : పినపాక గ్రామంలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్ పాల్గొని మాట్లాడారు. డిప్యూటీ ఎంపీడీవో కృపా కుమార్, కార్యదర్శి నారాయణరావు, సర్పంచి వేములకొండ వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని కుదప గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకరరావు, మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే : తిరువూరు మండలం అక్కపాలెంలో జరిగిన కార్యక్రమంలో డీఎల్‌డీవో ఏవి.రమణ, ఎంపీడీవో రవిబాబు, శ్రీనివాస్, సర్పంచి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లైన 5 నెలలకే వేధింపులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : పెళ్లైన అయిదు నెలలకే అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్న భర్త, ఇతర బంధువులపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్‌స్టేషన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం భీమరాజుగుట్టకు చెందిన యువతికి.. అఖిల్ అనే యువకుడితో ఈ ఏడాది జూన్ 5న వివాహమైంది. ఆ సమయంలో రూ.లక్ష కట్నం, ఒక బంగారు ఉంగరం ఇచ్చారు. కొద్ది రోజులు బాగానే చూసుకున్న అఖిల్.. తన తల్లి, తోబుట్టువుల మాటలు విని భార్యను శారీరకంగా, మానసికంగా వేధించడం ప్రారంభించాడు. అతడి మేనమామ చెవిటి విజయ్‌కుమార్.. మరో రూ.3 లక్షలు కట్నం తీసుకురావాలంటూ యువతిపై ఒత్తిడి తెచ్చాడు. దీనికి అత్త నిర్మల కుమారి, ఆడపడుచులు సౌజన్య, హెప్సిబా వత్తాసు పలుకుతున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు. దీనిపై మహిళా పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దౌర్జన్యం కేసులో ఇద్దరు అరెస్ట్

మైలవరం: వెల్వడంలో అప్పు విషయమై ఇంటికెళ్లి దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ నమోదు అయిన కేసులో ఇద్దరు వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై కె.సుధాకర్ తెలిపారు. వెల్వడానికి చెందిన రవీంద్ర, భరత్ స్నేహితులు. తన వద్ద రవీంద్ర రూ.2 లక్షలు అప్పుగా తీసుకుని ఇవ్వడం లేదంటూ భరత్ బుధవారం వెల్వడంలోని అతని ఇంటికి కొందరు వ్యక్తులను తీసుకెళ్లాడు. ఈ నేపథ్యంలో తన ఇంటికొచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ రవీంద్ర ఫిర్యాదు మేరకు భరత్, మరో ఆరుగురిపై కేసు నమోదు చేశామన్నారు. భరత్, అతనికి తోడుగా వచ్చిన అమర్‌చంద్‌ను అరెస్ట్ చేశామని ఎస్సై వివరించారు.

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో డైరెక్టర్ రాము, ప్రిన్సిపల్ చిన్నజోష్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ శ్రీవిద్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పది తరగతుల విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఎస్‌కే ఆసిఫ్ (ఏడో తరగతి), ఎ.మేఘన (ఎనిమిదో తరగతి), ఎన్.జ్ఞాన సాత్విక (ఆరో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను పాఠశాల డైరెక్టర్ మేకల రాము, ప్రిన్సిపల్ ఐ.చిన్నజోష్ అందజేశారు.

మౌలిక వసతులు కల్పించడానికి కృషి

అర్జీలు స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం లింగాలపాడు గ్రామ సచివాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ఆమె వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. లింగాలపాడు- తక్కెళ్లపాడు గ్రామాల నడుమ నల్లవాగుపై వంతెన నిర్మించాలని, గ్రామంలో తాగునీటి ట్యాంకు నిర్మించాలని స్థానికులు కోరారు. ఎస్సీ కాలనీలో ఎస్సీ శ్మశానవాటిక స్థలంలో నివసిస్తున్న పేదలు తమకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో మార్కపూడి శాంతమ్మకు పక్కా గృహం మంజూరు పత్రం అందజేశారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డ్వాక్రా మహిళలు కోరగా హామీ ఇచ్చారు. డ్వాక్రా మహిళలు ఆమెను సన్మానించారు. తహసీల్దారు సురేష్ బాబు, ఎంపీడీవో ప్రసాదరావు, ఏవో నాగేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, నాయకులు ఉమ్మనేని విక్రం, వడ్లమూడి శ్రీనివాసరావు, గర్మిడి సురేష్, పంచాయతీ కార్యదర్శి సీతారామిరెడ్డి, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో వన భోజనాలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని తక్కెళ్లపాడులో శుక్రవారం వన భోజనాలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో భోగామల్లేశ్వర స్వామిని ప్రభుత్వ విప్ సౌమ్య దర్శించుకుని పూజలు చేశారు. గ్రామస్థులకు భోజనాలు వడ్డించారు. సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షణకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. కూటమి నాయకులు వీరంకి వీరాస్వామి, గర్మిడి సురేష్, రామచంద్రరావు పాల్గొన్నారు.

రైతు సేవలో పెనుగంచిప్రోలు సొసైటీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు సహకార సంఘం రైతులకు అన్ని విధాలా చేయూతనిస్తుందని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం తెలిపారు. శుక్రవారం పెనుగంచిప్రోలు సహకార సంఘం ద్వారా రూ. 58 లక్షల డివిడెండ్‌లను ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. అనంతరం సంఘ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో రఘురాం మాట్లాడుతూ.. సహకార సంఘం లాభాల్లో డివిడెండ్ రైతులకు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ.. సహకార వ్యవస్థతో రైతులకు ప్రయోజనం ఉందని తెలిపారు. కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ పారుపల్లి దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, సంఘ మాజీ అధ్యక్షుడు కొల్లా రఘురామయ్య, సీఈవో కొండలు శర్మ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కాకాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే మెరుగైన ఉపాధి అవకాశాలు

జగ్గయ్యపేట : యువత నైపుణ్య శిక్షణపై కూడా దృష్టి సారించాలని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాల మెరుగుదల కోసం కృషి చేస్తుందని అన్నారు. జగ్గయ్యపేట జేఆర్‌సీ వేదికగా శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆయా సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ రాజీవ్, ఈశ్వరయ్య శెట్టి, జూటూరి అబ్బులు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ నిర్ధారణ శిబిరం నేడు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలోని జడ్పీ స్కూల్ ఆవరణలో శనివారం నియోజకవర్గ స్థాయి దివ్యాంగ నిర్ధారణ శిబిరం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఈవో ఎల్.చిట్టిబాబు తెలిపారు.

ఆగుతూ.. ముందుకు సాగుతూ..

> నేటితో పురపాలక సంఘ కౌన్సిల్ పాలనకు నాలుగేళ్లు > అభివృద్ధి.. ఆ వెనుకే వెంటాడుతున్న వైఫల్యాలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే

ప్రధాన కూడలిలో చేపట్టిన సుందరీకరణ

జగ్గయ్యపేట పురపాలక సంఘం పాలకవర్గం పగ్గాలు చేపట్టి శనివారానికి నాలుగేళ్లు పూర్తికానున్న నేపథ్యంలో కొనసాగిన ప్రస్థానంలో వెలుగు నీడలను ప్రజలు సమీక్షించుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల కన్నా ఆలస్యంగా 2021 నవంబర్‌లో ఎన్నికలు జరిగిన జగ్గయ్యపేట పురపాలక సంఘంలో రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ ఛైర్మన్‌గా నవంబర్ 22న పరిపాలన మొదలుపెట్టారు. అనేక రాజకీయ సమీకరణాలతో మున్సిపల్ పాలకపక్షం వైకాపా చేతుల్లో నుంచి తెదేపా చేతుల్లోకి మారింది. తర్వాత జరిగిన పరిణామాల్లో ఇద్దరు మినహా మిగిలిన సభ్యులంతా కూటమి భాగస్వాములు కావడంతో ప్రతిపక్షం నామమాత్రమైంది. నాలుగేళ్లలో రూ.40 కోట్ల మేర టెండర్లను పిలిచి ఏటా సగటున రూ.10 కోట్ల అభివృద్ధిని చేపడుతున్నారు.

◆ పాలకవర్గం పగ్గాలు చేపట్టగానే అప్పటికే వినియోగంలో లేని కృష్ణా జలాల రక్షిత మంచినీటి పథకాన్ని వినియోగంలోకి తెచ్చారు. పూర్తిస్థాయిలో పని చేయని పథకాన్ని తిరిగి ఇటీవలే మరమ్మతులు చేసే పనికి పూనుకున్నారు.

◆ గవర్నర్ చేతుల మీదుగా 150 అడుగుల ఎత్తు జాతీయ జెండా ఆవిష్కరించడం, గత సార్వత్రిక ఎన్నికల ముందు ఊరచెరువు పార్క్ అభివృద్ధిని ప్రారంభించడం, సెంటర్ డివైడర్ లైటింగ్ పూర్తి చేయడం, పట్టణంలో పలు చోట్ల సుందరీకరణ చేపట్టడం, మున్సిపల్ కార్యాలయంలో అనేక అంతర్గత సంస్కరణలు, నిర్మాణాల్లో మార్పులు చేపట్టడం, మరుగుదొడ్లు నిర్మించారు.

◆ కానీ ఊరచెరువు అభివృద్ధి మధ్యలో ఆగిపోవడం, డంపింగ్ యార్డ్ సమస్య తీరక పోవడం, తాగునీటికి మంజూరైన రూ.65 కోట్ల ఏఐబీ నిధులను వినియోగించుకోలేక పోయారు. చేసిన సుందరీకరణ విఫలం కావడం వంటి అనేక వైఫల్యాలను మూటకట్టుకున్నారు. రాబోయే సంవత్సర ప్రణాళికపై ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ అమృత్ 2.0 కింద పలు అభివృద్ధి పనులు చేపట్టడం, ఊర చెరువు అభివృద్ధి పూర్తి చేయడం, పాత మున్సిపల్ కార్యాలయం భవనం స్థానంలో బీవోటీ విధానంలో వాణిజ్య సముదాయం నిర్మించడం, జీఎస్ఆర్ గ్రాంట్లతో పలు నిర్మాణాలు పూర్తి చేస్తామని చెప్పారు.

ఎత్తిపోతల పథకం మరమ్మతులకు నిధులివ్వాలి

ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు వినతిపత్రం ఇస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకం మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని జడ్పీటీసీ సభ్యురాలు ఊట్ల నాగమణి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను కోరారు. పెనుగంచిప్రోలు సొసైటీలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌లో ప్రజాసమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగమణి.. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మునేరుపై ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం ద్వారా వెయ్యి ఎకరాలకు సాగునీరందుతుందని చెప్పారు. గత ఏడాది అకాల వర్షాలు వల్ల వరద ముంపునకు గురై పని చేయట్లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడారు. జాతీయ రహదారి నుంచి ముళ్లపాడు మీదుగా పెనుగంచిప్రోలు, మక్కపేట గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతులకు అంచనాలు తయారు చేసి పంపించారని తెలిపారు. ముచ్చింతాల- తాళ్లూరు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నామని చెప్పారు. తెదేపా మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచి సుధీర్‌బాబు, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణమూర్తి. పార్టీ పట్టణ అధ్యక్షుడు కె.సతీష్, నాయకులు రమేష్, కాకాని బ్రహ్మం పాల్గొన్నారు.

సూర్యఘర్ అమలులో రాష్ట్రం ముందంజ

జగ్గయ్యపేట : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న సూర్యఘర్ కార్యక్రమం రాష్ట్రంలో ముందంజలో ఉండే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం పేర్కొన్నారు. గౌరవరం సొసైటీ అధ్యక్షుడు కట్టా నరసింహారావు, కరణం శ్రీనివాసరావు, కట్ట గోపి తదితరుల నివాసాలపై ఏర్పాటు చేసిన సౌర ఫలకాలను వారు ప్రారంభించారు. ప్రతినిధులు కట్టా బుజ్జిబాబు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, సర్పంచి ముత్తవరపు పావని వెంకటేష్, కేడీసీసీబీ జనరల్ మేనేజర్ సన్నపనేని రంగబాబు, మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపం.. వెలుగు నిరంతరం

పగలే వెలుగుతున్న వీధి దీపం

తుర్లపాడు పంచాయతీలో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. విద్యుత్తు, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. విద్యుత్తు వృథా అరికట్టాలని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. గ్రామంలోని చాలా ప్రాంతాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండటంతో వందలాది యూనిట్ల విద్యుత్తు వృథా అవుతోంది. రాత్రి పూట ఆన్ చేసి ఉదయం ఆఫ్ చేయాలి. కానీ అలా జరగటం లేదు. పంచాయతీకి విద్యుత్తు బిల్లు భారంగా మారుతోంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి వీధి దీపాలు రాత్రి వేళ వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -చందర్లపాడు, న్యూస్‌టుడే

పట్టని పారిశుద్ధ్యం.. వీధులు చెత్తమయం

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర అంటూ ఉన్నతాధికారులు కార్యక్రమాలు నిర్వహించడం మినహా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. కంచికచర్లలోని పలు వార్డుల్లో చెత్త సేకరణ సక్రమంగా చేయక వీధులు మురికి కూపాన్ని తలపిస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకు పక్క వీధిలో వారానికి ఒకసారి కూడా చెత్త తొలగించడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. -కంచికచర్ల, న్యూస్‌టుడే

అసలే అధ్వానం.. ఆపై ఆక్రమణలు

రహదారిపై బారులు తీరిన ట్యాంకర్లు

కీసర నుంచి గండేపల్లి మీదుగా బోడవాడ- జమ్మవరం వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి మొత్తం భారీ గుంతలతో వాహనదారుల పాలిట నరక ప్రాయంలా మారింది. ఐదేళ్ల వైకాపా పాలనలో రహదారి నిర్వహణ పట్టించుకోకక వాహనాల రాకపోకలకు అనువుగా లేదు. దీనికి తోడు గండేపల్లి సమీపంలోని ప్రైవేటు కర్మాగారానికి వచ్చే భారీ ట్యాంకర్లు రహదారికి ఒక వైపు పూర్తిగా ఆక్రమించి నిలిపి ఉంచుతున్నారు. దీంతో అధ్వాన రహదారిలో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. -గండేపల్లి (కంచికచర్ల), న్యూస్‌టుడే

సాంకేతికత సాయంతో నేరాలు అదుపు

మాట్లాడుతున్న గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ

కంచికచర్ల, న్యూస్‌టుడే : సాంకేతికతను అండగా చేసుకుని సైబర్ నేరస్థులు నేరాలకు పాల్పడుతున్నారని గ్రామీణ డీసీపీ బి.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై బ్యాంకర్లకు, విద్యార్థులకు శుక్రవారం సైబర్ సురక్ష అవగాహన సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి.. నియంత్రణకు ఆధునిక సాంకేతికత వినియోగిస్తున్నామని అన్నారు. బ్యాంకర్లు తమ వినియోగదారులకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత ఖాతాల రక్షణపై ప్రతి వినియోగదారుడికి అవగాహన ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాలు జరిగే తీరును ప్రతి ఒక్కరికీ వివరించి, వాటి నియంత్రణకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో నందిగామ డివిజన్ ఏసీపీ బాల గంగాధర్ తిలక్, సీఐలు డి.చవాన్, వైవీఎల్ నాయుడు, వెంకటేశ్వరరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లగిరిపై కుంకుమార్చన చేస్తున్న మహిళలు

అన్నాభిషేకం

అలంకరణలో శివుడు

సాయి అయ్యప్ప ఆలయంలో జ్యోతులు

వైభవంగా సామూహిక కుంకుమార్చన

నందిగామ గ్రామీణం, జగ్గయ్యపేట, వత్సవాయి: గౌరీ పాడ్యమి పురస్కరించుకుని శుక్రవారం ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. నందిగామ, జగ్గయ్యపేటలో ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు నిర్వహించారు. శివలింగాలకు అభిషేకాలు చేశారు. జగ్గయ్యపేటలో నగరోత్సవంలో కళాకారులు సందడి చేశారు. మఠం శివాలయంలో 1008 కిలోల నువ్వులతో అర్చన చేశారు. వత్సవాయి మండలం పోలంపల్లిలో శివార్చన నిర్వహించారు.

జగ్గయ్యపేట : వేషధారణల్లో కళాకారులు

ఉపకరణాల ఉచిత పంపిణీకి శిబిరం

నందిగామ గ్రామీణం: సమగ్ర శిక్షా సహిత విద్యా విభాగం ద్వారా ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేస్తామని సహిత విద్య జిల్లా కో-ఆర్డినేటర్ కె.నారాయణ తెలిపారు. శుక్రవారం నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఉచిత ఉపకరణాల పంపిణీకి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. అలెంకో సంస్థ డాక్టర్లు ప్రియావర్మ, రత్నాకర్ చిన్నారుల్లో వైకల్యాన్ని పరీక్షించి వారికి అవసరమైన ఉపకరణాలను నిర్ధారించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ రైతుపేట భగవాన్ సత్యసాయి మందిరంలో బాబా శత జయంతి కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మందిరంలో వంద మంది పేదలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు వంద దుప్పట్లు పంపిణీ చేశారు. స్వామి పాదుకలకు అభిషేకం, ఓంకారం, నగర సంకీర్తన, వేద పఠనం, భజనలు చేశారు. కాకతీయ అపోలో పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భగవాన్ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ యు.వాసుదేవరావు, సభ్యులు కొత్త సంగమేశ్వరరావు, సుశీల, చిట్టెమ్మ పాల్గొన్నారు.

పచ్చదనం.. పరిశుభ్రతపై హరిత రాయబారులకు శిక్షణ

జుజ్జూరు (వీరులపాడు), పరిటాల (కంచికచర్ల), నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రపంచ పారిశుద్ధ్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జుజ్జూరులో ఎంపీడీవో ఎస్ రూపవతి హరిత రాయబారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిటాలలో ఎంపీడీవో దేవరపల్లి వెంకటేశ్వరరావు గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలు వివరించారు. నందిగామ మండలంలోని పెద్దవరం సంపద తయారీ కేంద్రం వద్ద శుక్రవారం మండలంలోని 23 పంచాయతీల గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్‌మిత్రలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తీసుకువచ్చి ఎలా ఎరువుగా మార్చాలో ఎంపీడీవో ఆర్వీ ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి జనార్దన కుమార్, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళపై దాడి.. కేసు

పొన్నవరం (వీరులపాడు), న్యూస్‌టుడే : తన ఇంటికి రావొద్దు అన్నందుకు పొన్నవరం గ్రామానికి చెందిన కొండా వెంకట్రావమ్మపై వెల్లంకి గ్రామానికి చెందిన పచ్చిగోళ్ల కిరణ్ కుమార్ గురువారం రాత్రి దాడి చేశాడు. దీంతో ఆమె తలకు గాయమైంది. బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి అభిమన్యు తెలిపారు.

ఫెన్సింగ్ దిమ్మెలు ధ్వంసం : జుజ్జూరు (వీరులపాడు) : జుజ్జూరు గ్రామానికి చెందిన యరగర్ల మస్తాన్‌రావుకు చెందిన జుజ్జూరు రెవెన్యూ పరిధిలో ఉన్న 1.40 ఎకరాల పొలంలో ఫెన్సింగ్ దిమ్మెలను చట్టన్నవరం గ్రామానికి చెందిన చలమాల శ్రీనివాసరావు 19న ధ్వంసం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభిమన్యు తెలిపారు.

హుండీ సొత్తు చోరీ దొంగల అరెస్టు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ముళ్లపాడు అడ్డరోడ్డు వద్ద కాలభైరవ స్వామి ఆలయంలో హుండీ కానుకలు చోరీ చేసిన దొంగలను ఎస్సై అర్జున్ అరెస్టు చేశారు. ఈనెల 13న ఆలయంలో హుండీ తాళాలు పగలగొట్టి కానుకలు చోరీ చేసిన ఘటన తెలిసిందే. పోలీసులు ఆలయం వద్ద సీసీ కెమెరాలను పరిశీలించి నిందితులను గుర్తించారు. ఖమ్మం జిల్లాలోని వెంకటగిరి అడ్డరోడ్డు వద్ద ఉన్న ఇందిరమ్మ కాలనీకి చెందిన గోకర్ల లాలయ్య, షేక్ ఖాజాలను శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం జగ్గయ్యపేట కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

సమాజానికి యువత మార్గదర్శకంగా నిలవాలి

మాసపత్రికలు ఆవిష్కరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తదితరులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నైతిక విలువలు, సామాజిక సేవ చేస్తూ యువత సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రచురించిన యువజన మాసపత్రికను శుక్రవారం నందమూరి రోడ్డులోని విడిది కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక యుగంలో యువతను దారి తప్పించే ఎన్నో ప్రలోభాలు ఉన్న నేపథ్యంలో వారికి సరైన దిశను చూపించే మాధ్యమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. మాసపత్రిక యువత వ్యక్తిత్వ వికాసం, విద్య, క్రీడలు, ఉద్యోగ అవకాశాలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని అందిస్తుందని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఈ పుస్తకం నిరుద్యోగ యువతకు ఉపయోగపడుతుందని చెప్పారు.

వచ్చేనెల 10న కౌన్సిల్ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం వచ్చేనెల 10న నిర్వహించనున్నట్లు మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రకటించారు. దీంతో అధికారులు సమావేశ నిర్వహణకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యుల నుంచి వివిధ ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు. ప్రశ్నావళి కింద సభ్యులు అడిగే వివిధ ప్రశ్నలను లిఖితపూర్వకంగా తీసుకుంటున్నారు. కౌన్సిల్ నిర్వహణ తేదీని ప్రస్తుతం ప్రకటించడంతో ఆ వివరాలను అధికార, విపక్షాల సభ్యులకు పంపుతున్నారు. పాలకపక్షం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కౌన్సిల్ సమావేశాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తుండగా, ఈసారి మాత్రం రెండు నెలల్లోనే నిర్వహించేందుకు నిర్ణయించుకుంది.

అర్హులకు ఇంటి స్థలం కేటాయిస్తాం

పటమట, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 2029 లోపు ఇంటి స్థలం లేదా ఇల్లు నిర్మించి అందజేసేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్ పరిధిలోని విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గద్దె ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి సుమారు 300కు పైగా ఫిర్యాదులను తీసుకుని, వాటిని అధికారులకు అందజేసి పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజాదర్బార్‌లో ఎక్కువ మంది ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందిగా దరఖాస్తు చేసుకుంటున్నట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు చూపించలేదని విమర్శించారు. అనంతరం ఆయన సొంత నిధుల నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం 7వ డివిజన్‌కు చెందిన వాసంశెట్టి లిఖితకు రూ.15 వేలు, 19వ డివిజన్‌కు చెందిన మహ్మద్ సికిందర్‌కు రూ.15 వేలు అందజేశారు. వీఎంసీ సర్కిల్- 3 జోనల్ కమిషనర్ షమ్మీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ఎట్టకేలకు చెత్త తరలింపు

చెత్త తొలగిస్తున్న సిబ్బంది

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మూడో డివిజన్ గుణదల మైత్రేయనగర్‌లో చెత్త కుప్పలు పెరుగుతున్నాయని, దుర్గంధం వ్యాపిస్తోందని స్థానికులు ఫిర్యాదు చేయగా శుక్రవారం ఈనాడులో 'చెత్త తొలగించరూ..' శీర్షికన ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపి ప్రత్యేక వాహనంలో చెత్త తరలించారు.

గీతాసారం.. మెరుగైన జీవితం

- క్రమశిక్షణ.. నైతిక విలువలు పెంపు
- శ్లోకాల పోటీల్లో చిన్నారుల ప్రతిభ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

చిన్నారులకు కేవలం చదువే లోకం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తే వారిలో క్రమశిక్షణ, నీతి, నిబద్ధత, నైతిక విలువలు పెంపొందుతాయి. అందులో భాగంగా పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు భగవద్గీత పఠనంపై శిక్షణ ఇప్పిస్తున్నారు. పిల్లలు వాటిలో శ్లోకాలను కంఠస్థం చేసి పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. గీతాసారాన్ని అవపోసన పడుతూ ప్రాథమిక స్థాయిలో పట్టు సాధిస్తున్నారు. దీని వల్ల ఆధ్యాత్మిక భావనతో పాటు మంచి నడవడిక అలవడుతుందని గురువులు పేర్కొంటున్నారు. ఇటీవల చిన్మయమిషన్ నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో నగరంలోని నలంద విద్యానికేతన్, వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎక్కువ మంది ఆంగ్ల మాధ్యమం విద్యార్థులే విజేతలుగా నిలవడం విశేషం.

జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగింది

భగవద్గీత శ్లోకాలపై ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నాను. నేర్చుకోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగింది. ఏదైనా నిర్ణయాన్ని సొంతంగా తీసుకునే శక్తి కలిగింది. గతంలో కంటే అత్యధిక మార్కులు సాధిస్తున్నా. ఇటీవల చిన్మయ మిషన్ నిర్వహించిన పోటీల్లో కేటగిరి-డీలో ప్రథమ స్థానంలో నిలిచాను. గతేడాది కూడా ఈ పోటీల్లో విజేతగా నిలిచాను. **- ఎన్.లహరి, ఐదో తరగతి**

ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది

భగవద్గీత.. వ్యక్తిత్వ, ఆత్మవిశ్వాసాన్ని కలుగజేస్తోంది. కొత్త ఆశలు, ఆశయాలు చిగురించేలా చేస్తూ జీవితానికి మార్గ నిర్దేశం చేస్తోంది. సన్మార్గంలో నడిపిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి దోహద పడుతోంది. చిన్మయ మిషన్ జిల్లా స్థాయిలో నిర్వహించిన గ్రేడ్- 10లో ఎఫ్. కేటగిరిలో ప్రథమ స్థానంలో నిలిచాను. గతంలో కూడా చిన్మయ, తితిదే నిర్వహించిన పోటీల్లో బహుమతులు సాధించాను. **- ఎ.దేవిశ్రీ, పదో తరగతి**

కర్తవ్యాన్ని బోధిస్తోంది

భగవద్గీత కర్తవ్యాన్ని బోధిస్తుంటే.. గీత శ్లోకాల ఉచ్చారణ వల్ల ధారణశక్తి పెరుగుతోంది. గీత ద్వారా ఎన్నో అంశాలు తెలుసుకున్నా. క్రమశిక్షణ, నైతిక విలువలు అలవడ్డాయి. కఠినమైన పదాలను స్పష్టంగా చెప్పగలిగేంత పట్టు సాధించా. భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచాను. **-టి.మేధ**

ద్విచక్ర వాహనం చోరీపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: గొల్లపూడిలో షేక్ ఖాజా కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల భవానీపురంలోని ప్రియదర్శిని కాలనీలోని అతని స్నేహితుడు ప్రమోద్ ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని నిలిపాడు. తర్వాత రోజు ఉదయం వచ్చి చూడగా ద్విచక్ర వాహనం కనిపించలేదు. చుట్టుపక్కల గాలించినా ఆచూకీ లేకపోవడంతో ఖాజా భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

నదిలో ఈతకు దిగకుండా బాలురను అడ్డుకున్న పోలీసులు

కృష్ణలంక, న్యూస్‌టుడే : ఈత నిమిత్తం కృష్ణా నది వద్దకు వచ్చిన ఇద్దరు బాలురను కృష్ణలంక పోలీసులు అడ్డుకుని.. కాపాడారు. పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం మొగల్రాజపురానికి చెందిన 12, 10 ఏళ్ల బాలురు పాఠశాలకు వెళుతున్నట్లుగా కుటుంబ సభ్యులకు చెప్పి ఇళ్ల నుంచి బయలుదేరారు. అయితే నదిలో ఈత కొడదామన్న సరదాతో వారు పాఠశాలకు వెళ్లకుండా కృష్ణవేణి ఘాట్ పరిసరాలకు చేరుకుని చొక్కాలు విప్పి నదిలోకి వెళ్లేందుకు సన్నద్ధమయ్యారు. అదే సమయంలో ఘాట్ పరిసరాల్లో బీటు విధులు నిర్వహిస్తున్న కృష్ణలంక హెడ్ కానిస్టేబుల్ జమేషు, కానిస్టేబుల్ ఎస్కే జానీ ఇసుక తిన్నెల్లో నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరిని గమనించి వారి వద్దకు వెళ్లి వివరాలు అడిగారు. ఈత కొట్టేందుకు వెళుతున్నట్లు వారు బదులిచ్చారు. ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం సీఐ నాగరాజు వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో మైనర్లను కాపాడిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు అభినందించారు.

చిత్రకారుడికి అవార్డు

భవానీపురం, న్యూస్‌టుడే : గిరిజన చిత్రకారుడు బొండా జగన్మోహనరావుకు దిల్లీకి చెందిన ది క్రేజీ టేల్స్ సంస్థ ఉత్తమ చిత్రకారుడు అవార్డును అందించింది. భవానీపురంలోని నివాసంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన పోటీల్లో గిరిజనుల జీవన విధానం, శ్రమ జీవుల జీవన సౌందర్యం తదితర సామాజిక అంశాలపై వందల చిత్రాలు గీశానని చెప్పారు. వీటికి గుర్తింపు దక్కిందన్నారు.

వ్యర్థాల కుప్పలు.. తొలగించక అవస్థలు

లబ్బీపేటలోని మదర్ థెరిస్సా నగరపాలక సంస్థ పాఠశాల ముందు వ్యర్థాల కుప్పలు వేస్తున్నారు. దీని వల్ల ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. దుర్వాసన వస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. మరోవైపు అక్కడ పలు విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేయడం వల్ల రహదారి ఇరుకుగా మారింది. చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)**

పాఠశాల ముందు చెత్త

ఇలా ఉంటే రాకపోకలెలా..?

మూడో డివిజన్ గుణదల పుల్లేటికట్ట డ్రైయిన్ నిర్మాణం ప్రారంభించక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ముందస్తుగా డ్రైయిన్ వెంబడి ఇళ్లను తొలగించి దాని నిర్మాణం తలపెట్టారు. రాకపోకలను నిలిపివేసిన అధికారులు పనులు మొదలు పెట్టలేదు. దీంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఆక్రమణల నుంచి తొలగించిన భవన నిర్మాణ సామగ్రిని అక్కడే వదిలేయడంతో నడిచేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

తొలగించని ఆక్రమణల వ్యర్థాలు

ప్రమాదం... పట్టించుకోరేం?

నాలుగో డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో ప్రధాన రహదారి మలుపు వద్ద డ్రైనేజీ మ్యాన్‌హోల్ వద్ద పైమూత లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రివేళ వాహన చోదకులు కిందపడి గాయపడుతున్నారు. మూత ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదు. సర్కిల్ -3 ఇంజినీర్లు దీనిపై దృష్టి పెట్టి కొత్త పై మూత ఏర్పాటే చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

ఖాళీ స్థలం.. దోమలకు ఆవాసం

నాలుగో డివిజన్ శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీ మహానాడు రోడ్డుకు వెళ్లే మార్గంలోని ఖాళీ స్థలంలో నీరు నిలిచి దోమలకు ఆవాసంగా మారింది. రంగు మారిన నీటితో దుర్వాసన వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలాలను మెరక చేయించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కాలనీ అభివృద్ధి కమిటీ దృష్టి సారించి మెరక చేయించే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్,

దోమల నివారణకు సహకరించాలి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు పిలుపునిచ్చారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలతో పాటు, మధ్యలోని సింగ్‌నగర్, శివాలయం వీధి ప్రాంతాల్లో శుక్రవారం దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ దోమల వల్ల కలిగే వ్యాధులపై నగర ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సిబ్బంది నిత్యం లార్వాల్ ఆపరేషన్ నిర్వహించాలని తెలిపారు. దోమల నివారణకు క్రిమి సంహారక మందులు చల్లాలని, ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. దోమల నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించి.. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బయోలజిస్టు కామేశ్వరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శరత్‌కుమార్, వైద్య అధికారి యూసెఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో అధికారులు, సిబ్బంది

ఒరిగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

నిత్యం వేలమంది రాకపోకలు సాగించే జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో విరిగిన విద్యుత్తు స్తంభంతో ప్రమాదం పొంచి ఉంది. స్తంభం ఒరిగి కింద కొంత ధ్వంసమైంది. ఇది ఎప్పుడు పడుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పైగా దీని స్తంభంపై ఉన్న విద్యుత్తు దీపం పైకి ఉండటంతో వెలుగు రోడ్డు మీద పడటం లేదు. దీంతో రాత్రివేళ వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

సమస్యలు సృష్టిస్తే అపరాధ రుసుం తప్పదు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని రహదారులపై చెత్త, చెదారం వేసి సమస్యలు సృష్టిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామని నగరపాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ ఆదేశాలతో మధ్యలోని సర్కిల్- 2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ న్యాయస్థానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారిపై అధికారులు 14 కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. విచారించిన జడ్జి లెనిన్ బాబు వారికి రూ.4,520 అపరాధ రుసుముగా విధించి వసూలు చేయించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు ప్రభుదాస్, బాబూ శ్రీనివాస్, సలీం మహమ్మద్, శివరామ ప్రసాద్, జమలయ్య, హేమంత్, బుడ్డిబాబు, జనమాల శ్రీనివాస్, శివకుమార్, గోపిరోజు, రాజేష్ పాల్గొన్నారు.

వ్యక్తిని విచారిస్తున్న జడ్జి లెనిన్‌బాబు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

✦ 3వ డివిజన్ కరెన్సీనగర్ దాసాంజనేయ ఆలయం వీధి గడేటి వీధి మలుపు వద్ద తాగు నీటి పైపు లీకేజీ అవుతోందని స్థానిక నివాసి వెచ్చా కోటేశ్వరరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా డీఈ రామారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ✦ 3వ డివిజన్ గుణదల ఎస్సీ కాలనీలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి విజయ మేరీ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు పిచికారీ చేయించారు. ✦ 2వ డివిజన్ మాచవరం, బెత్లెహాంనగర్ కొండ ప్రాంతాల్లో 2-35/16, 2-25/59 విద్యుత్తు స్తంభాలకున్న దీపాలు వెలగడం లేదని స్థానిక నివాసి అంబేడ్కర్ ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.– న్యూస్‌టుడే, కరెన్సీనగర్

డిసెంబర్ 9 నుంచి అమరావతి బాలోత్సవ్

కొండపల్లి, న్యూస్‌టుడే : జీవితంలో నిత్యం చదువులే కాకుండా కళలు, సంప్రదాయాలకు విద్యార్థులు సమయం కేటాయించాల్సి ఉందని అమరావతి బాలోత్సవ్ కమిటీ సభ్యుడు కామేశ్వరరావు అన్నారు. అమరావతి బాలోత్సవ్- 8 సందర్భంగా బ్రోచర్ ఆవిష్కరణ కొండపల్లిలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాలు, కుటుంబ బాంధవ్యాలపై నేటి తరం విద్యార్థులు పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. వీటిని గుర్తు చేసేందుకు అమరావతి బాలోత్సవ్ కొనేళ్లుగా కృషి చేస్తోందని చెప్పారు. డిసెంబర్ 9 నుంచి 11 వరకు విజయవాడ మొగల్‌రాజ్‌పురం సిద్ధార్థ కళాశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఉత్సాహంగా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల రాష్ట్ర క్రీడా జట్ల ఎంపికలు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. మూడో రోజైన శుక్రవారం వాలీబాల్‌లో 75, ఖోఖోలో 65, టేబుల్ టెన్నిస్‌లో 57, యోగాలో 66 మంది స్త్రీ, పురుషులు తలపడ్డారు. ఫుట్‌బాల్ పురుషుల జట్టు ఎంపికలో 45 మంది పాల్గొన్నారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేశారని చెప్పారు. ఎంపికైనవారు త్వరలో జరిగే ఆలిండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో తలపడతారని పేర్కొన్నారు.

పురుషుల వాలీబాల్ జట్టు ఎంపిక పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

మహిళల ఖోఖో జట్టు ఎంపిక పోటీలో..

రాష్ట్ర టీటీ ఛాంపియన్‌షిప్‌లో సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పటమటలోని ఫన్‌టైమ్స్ 'ఆర్‌వైజేటీటీఏ'కి చెందిన పలువురు క్రీడాకారులు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటి పలు పతకాలు, ట్రోఫీలు కైవసం చేసుకున్నారని అకాడమీ చీఫ్ కోచ్ కె.రిత్విక్ తెలిపారు. 17 నుంచి మూడు రోజులు విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి టీటీ పోటీల్లో అకాడమీకి చెందిన అండర్- 11 బాలుర విభాగంలో వైభవ్ పసిడి, అక్షయ్ కాంస్యం, బాలికల విభాగంలో దివ్య పసిడి, అండర్- 13 బాలుర విభాగంలో వేదాన్ష్ పసిడి, తరుణ్‌తేజ్ రజత, వైభవ్ కాంస్య, బాలికల విభాగంలో మోక్ష రజత, అనన్య, లాస్య సంయుక్త కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. అండర్- 15 బాలుర విభాగంలో వైభవ్ కాంస్యం, బాలికల విభాగంలో ధ్రుతి, మోక్ష సంయుక్తంగా కాంస్యం, అండర్- 17 బాలుర విభాగంలో సంవేద్ పసిడి, వేదాన్ష్ రజత, చేతన్ కాంస్యం దక్కించుకున్నారని పేర్కొన్నారు. అండర్- 19 బాలుర విభాగంలో చేతన్ రజత, సత్య, సంవేద్ సంయుక్తంగా కాంస్యం, బాలికల విభాగంలో లాస్య రజత పతకాన్ని సొంతం చేసుకున్నట్లు చెప్పారు. పురుషుల టీమ్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన చేతన్, తరుణ్ తేజ్, భువన్, మహిళల విభాగంలో హెత్విక, మోక్ష కాంస్య పతకాలు కైవసం చేసుకోగా.. అండర్- 15 బాలుర విభాగంలో వైభవ్, వేదాన్ష్, కపిల్‌లతో కూడిన జట్టు పసిడి పతకాలు గెలిచారని తెలిపారు. బాలికల విభాగంలో మనస్వి, ఛార్వి, లాస్య, అనన్యలతో కూడిన జట్టు పసిడి పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. క్రీడాకారులను, శిక్షకులు ఎస్‌డీ యాకూబ్, పి.రూపేష్‌ను శుక్రవారం ఫన్‌టైమ్స్‌లో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి కె.శివాజీ, ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, ఎం.సుమ, కోశాధికారి ఎం.సతీష్‌బాబు, కార్య నిర్వాహక కార్యదర్శి కె.విజయ్‌బాబు, స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి కె.అరుణ్‌కుమార్ అభినందించారు.

విజేతలు, శిక్షకులతో ఫన్‌టైమ్స్ ప్రతినిధులు

ప్రభుత్వ ఆసుపత్రిలో థైరోప్లాస్టీ శస్త్రచికిత్స

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన థైరోప్లాస్టీ శస్త్రచికిత్సను ఈఎన్‌టీ విభాగాధిపతి కొణిదే రవి సారథ్యంలోని బృందం విజయవంతం చేసింది. వివరాలను విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలరావు శనివారం వెల్లడించారు. ఏలూరు జిల్లాకు చెందిన 19 ఏళ్ల నర్సింగ్ విద్యార్థి తేజ వికాస్ చాలాకాలంగా గొంతు సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. 2న ప్రభుత్వ ఆసుపత్రికి రాగా పరీక్షించిన ఈఎన్‌టీ వైద్య బృందం అతనికి అరుదైన థైరోప్లాస్టీ శస్త్ర చికిత్స అవసరమని భావించారు. 6న శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. వైద్యులను సూపరింటెండెంట్ డా.ఏవీ రావు, ఇతర అధికారులు అభినందించారు.

తేజ వికాస్‌తో ఈఎన్‌టీ విభాగాధిపతి రవి, సూపరింటెండెంట్ తదితరులు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పటమట: విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల మధ్యాహ్నం 12 గంటల వరకు ఎన్ఎస్ఎం స్కూల్ ఏరియా, ఎన్ఎస్ఆర్ నగర్, కిసాన్ రోడ్డు, శాంతి నగర్, ఆయిల్ మిల్లు రోడ్, చిన్న వంతెన రోడ్డు, టవర్ లైన్ రోడ్డు, భాగయ్య బజార్, అచ్చమ్మ వీధి, పంటకాలువ రోడ్డు, బందర్ రోడ్డు, వీరపనేని ప్లాజా తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ హరిబాబు తెలిపారు.

కరెన్సీనగర్ : మొగల్రాజపురం సెక్షన్ పరిధిలో 33 కేవీ బృందావన్ కాలనీ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని 11 కేవీ లబ్బీపేట ఫీడర్‌లో విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు, మసీదు రోడ్డు, దుర్గా రైస్ మిల్ ఏరియా, పైడయ్య వీధి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని మొగల్రాజపురం కార్య నిర్వాహక ఇంజినీరు పి.రవీంద్ర బాబు తెలిపారు.

కృష్ణలంక : ఆర్టీసీ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో చేపట్టిన మరమ్మతుల్లో భాగంగా సిటీ బస్టాండు, కృష్ణలంక రైతు బజారు, అయితా రాములు కొట్టు ప్రాంతం, నిమ్మకాయల లక్ష్మణరావు వీధి, మసీదు, సతీష్ కుమార్, కోత మిషన్, ఆనంద భవన్, గంగానమ్మ గుడి, పాత పోస్టాఫీసు తదితర వీధుల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 వరకు సరఫరా ఆపుతున్నట్లు కార్య నిర్వాహక ఇంజినీరు పి.రవీంద్రబాబు పేర్కొన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

'రానున్న ఎన్నికల్లో వైకాపా ఒక్క సీటుకే పరిమితం'

గొల్లపూడి, న్యూస్‌టుడే : గత ఎన్నికల్లో జగన్ సిద్ధం..సిద్ధం అంటే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని, ఇప్పుడు రప్పా.. రప్పా అంటున్న వారిని ఒక్క సీటుకే పరిమితం చేస్తారని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు చెప్పారు. గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ .. జగన్ రూ.వేల కోట్లు దోచేసి సాక్షి భారతి సిమెంట్స్‌లో పెట్టుబడులు పెట్టారని ఆరోపించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూములను దోచుకున్న వ్యక్తి అని పేర్కొన్నారు. తండ్రి వైఎస్సార్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.వేల కోట్లు దోచుకున్నారని, జగన్ ఆర్థిక నేరాలపై సీబీఐ 11, ఈడీ 9 ఛార్జిషీట్లు దాఖలు చేసిందన్నారు. అక్రమ ఆస్తుల కేసులో జగన్ కోర్టుకు హాజరయ్యారని చెప్పే దమ్ము, ధైర్యం బులుగు మీడియాకు లేదన్నారు. ఆరేళ్ల పాటు ఢిల్లీకి పిటిషన్లు, వాయిదాలతో కోర్టుకు హాజరుకాకుండా జగన్ కాలం గడిపారన్నారు.

మాట్లాడుతున్న దేవినేని ఉమా మహేశ్వరరావు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠము విజయవాడ
ఈ రోజు సా॥ గం॥6.30ని॥లకు
స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్, విశాఖపట్నం బృందంచే
"వివిధ రాష్ట్రాల జానపద నృత్య ప్రదర్శనలు"
సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగును. అందరూ ఆహ్వానితులే

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని సాయి అరుణా హైస్కూల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాసం పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పోటీల్లో ప్రథమ స్థానంలో జి.ఫణిసాయి ప్రణీత్(9వ తరగతి), ద్వితీయ స్థానం జె.చరణ్‌తేజ(10వ తరగతి), తృతీయ స్థానం బి.జయచరణి(8వ తరగతి) బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల ఉపాధ్యాయులు దుర్గారావు, దమయంతి, విద్యుల్లత బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు

బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్న వారితో ఉపాధ్యాయులు దుర్గారావు, దమయంతి తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

➠ సామారంగంచౌకే చిత్తూరి కాంప్లెక్స్ ఆవరణలో చెత్త పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ➠ రథంసెంటర్ కూడలిలో రథం ఆవరణలో చెత్త తరలించడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? చిట్టినగర్ బస్టాప్ ఆవరణ అంతా చెత్తతో దర్శనమిస్తూ తీవ్ర దుర్వాసన వస్తోంది. **-భువనేశ్వరి, స్థానికుడు.** ✔ పరిశీలించి చెత్త తరలిస్తాం. **- కృష్ణ, స్థానిక శానిటరీ అధికారి.** ? పంజాసెంటర్ ముసాఫిర్ ఖానా ఎదురు రైల్వే క్వార్టర్స్ వద్ద కాలువలో పూడిక తీయడం లేదు. **- రవిచంద్ర, స్థానికుడు.** ✔ పూడిక తీయిస్తాం. **- దుర్గారావు, స్థానిక శానిటరీ అధికారి**

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

వచ్చేనెల 10న కౌన్సిల్ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం వచ్చేనెల 10న నిర్వహించనున్నట్లు మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రకటించారు. దీంతో అధికారులు సమావేశ నిర్వహణకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యుల నుంచి వివిధ ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు. ప్రశ్నావళి కింద సభ్యులు అడిగే వివిధ ప్రశ్నలను లిఖితపూర్వకంగా తీసుకుంటున్నారు. కౌన్సిల్ నిర్వహణ తేదీని ప్రస్తుతం ప్రకటించడంతో ఆ వివరాలను అధికార, విపక్షాల సభ్యులకు పంపుతున్నారు. పాలకపక్షం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కౌన్సిల్ సమావేశాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తుండగా, ఈసారి మాత్రం రెండు నెలల్లోనే నిర్వహించేందుకు నిర్ణయించుకుంది.

ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల రాష్ట్ర క్రీడా జట్ల ఎంపికలు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. మూడో రోజైన శుక్రవారం వాలీబాల్‌లో 75, ఖోఖోలో 65, టేబుల్ టెన్నిస్‌లో 57, యోగాలో 66 మంది స్త్రీ, పురుషులు తలపడ్డారు. ఫుట్‌బాల్ పురుషుల జట్టు ఎంపికలో 45 మంది పాల్గొన్నారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేశారని చెప్పారు. ఎంపికైన వారు త్వరలో జరిగే ఆలిండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో తలపడతారని పేర్కొన్నారు.

కదిలారు.. ఇనుప మెష్ వేశారు

లంబాడీపేట వాటర్ ట్యాంకు వీధి, అడ్డరోడ్డులో పైపు లైను ఇంటర్ లింకు వద్ద సంపు మాదిరిగా తొట్టి నిర్మించి వదిలేయడంతో పిల్లలు దానిలో పడిపోయే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ఈనెల 3న 'ఈనాడు' పశ్చిమ పేజీలో 'అధికారుల నిర్లక్ష్యం.. చిన్నారులకు ప్రాణ సంకటం' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. దానిపై ఇనుప మెష్ తయారు చేయించి ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

స్పందనకు వందనం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

చిట్టినగర్: చిట్టినగర్ సెక్షన్ 33/11 కె.వి. విద్యుత్తు తీగల మరమ్మతుల నిమిత్తం న్యూరాజరాజేశ్వరీపేట విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీ సీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ రవీంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు కంసాలిపేట ఫీడర్, జనప్రియ ఫీడర్ పరిధిలోని 35 గజాల రోడ్డు, పాత మసీదు, ఎస్ఎస్ఆర్ పాఠశాల, మెట్లు 1 నుంచి 6వ లైన్లు, కొత్త మసీదు, కేబుల్ ఆఫీసు, రెడ్డి కొట్టు, మహంకాళిగుడిరోడ్డు, కంసాలిపేట, మల్లేశ్వరరావు హోటల్, సాయిబాబాగుడి, బీరువాల కంపెనీ, కళావతి కొట్టు, జేపీ అపార్టుమెంట్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

అతి వేగం.. అజాగ్రత్త

హడలెత్తిస్తున్న టిప్పర్లు

భవానీపురం, న్యూస్‌టుడే

భవానీపురం స్టేషన్ పరిధిలోని రహదారులపై టిప్పర్లు ప్రమాదకరంగా దూసుకెళ్తున్నాయి. దీంతో వాహనచోదకులు, పాదచారులు హడలిపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా అడ్డు అదుపు లేకుండా రహదారులపై టిప్పర్లు వెళ్తుండడంతో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. ఈ నేపథ్యంలో వాహనచోదకులు, పాదచారులు రహదారుల మీదకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ◆ విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి, బైపాస్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు తదితర రహదారులపై నిత్యం వందలాది టిప్పర్లు పరుగులు తీస్తున్నాయి. రాత్రి సమయంలో వాటి వేగానికి నియంత్రణ కూడా ఉండట్లేదు. ట్రాఫిక్ పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం క్వారీల నుంచి..

ప్రధానంగా ఇబ్రహీంపట్నం, కేతనకొండ, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో ఇసుక, కంకర, రబ్బీసు క్వారీలున్నాయి. వాటి వద్ద నుంచి నిత్యం వందలాది టిప్పర్లు నిర్మాణ సామగ్రితో విజయవాడ నగరం, చుట్టు పక్కల ప్రాంతాలకు వెళ్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో సామగ్రి దిగుమతి చేయడం తిరిగి క్వారీల వద్దకు వచ్చి సామగ్రిని ఎగుమతి చేసుకుని వస్తున్నాయి. వీటికి తోడు ఎన్టీపీఎస్ నుంచి విడుదలయ్యే బూడిద టిప్పర్లలో తీసుకుని వెళ్తున్నారు. ◆ భవానీపురం, గొల్లపూడి, విద్యాధరపురం, వైఎస్ఆర్‌కాలనీ, చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ తెన తదితర ప్రాంతాల మీదుగా ఎక్కువగా వెళ్తున్నాయి. రాత్రి పూట పోలీసుల నిఘా ఉండడం లేదు. దీంతో అడ్డు అదుపు లేకుండా వెళ్తుండడంతో ఆయా మార్గాల్లో వెళ్లే వారు హడలి పోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. టిప్పర్ల సామర్థ్యం కంటే అధికంగా నిర్మాణ సామగ్రితో వెళ్తున్నాయి. ◆ నిర్మాణ సామగ్రితో వెళ్లే వాహనాలు పట్టాలు కప్పకుండా వెళ్తుండడంతో టిప్పర్ల వెనుక వచ్చే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిప్పర్ల వేగాన్ని నియంత్రించాలంటూ ప్రజాసంఘాల నాయకులు నిరసనలు తెలిపినా ఫలితం ఉండట్లేదు. ఈ విషయమై ట్రాఫిక్ సీఐ సురేష్‌ను వివరణ కోరగా.. టిప్పర్లు వేగంగా వెళ్లకుండా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తామని, అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తామన్నారు.

జాతీయ రహదారి పక్కన చెట్టును ఢీకొట్టిన టిప్పర్

నదిలో దిగకుండా అడ్డగింత

కృష్ణలంక, న్యూస్‌టుడే : ఈత నిమిత్తం కృష్ణానది వద్దకు వచ్చిన ఇద్దరు బాలురను కృష్ణలంక పోలీసులు అడ్డుకుని.. కాపాడారు. పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం మొగల్రాజపురానికి చెందిన 12, 10 ఏళ్ల బాలురు పాఠశాలకు వెళుతున్నట్లుగా కుటుంబ సభ్యులకు చెప్పి ఇళ్ల నుంచి బయలుదేరారు. అయితే నదిలో ఈత కొడదామన్న సరదాతో వారు పాఠశాలకు వెళ్లకుండా కృష్ణవేణి ఘాట్ పరిసరాలకు చేరుకుని చొక్కాలు విప్పి నదిలోకి వెళ్లేందుకు సన్నద్ధమయ్యారు. అదే సమయంలో ఘాట్ పరిసరాల్లో బీటు విధులు నిర్వహిస్తున్న కృష్ణలంక హెడ్ కానిస్టేబుల్ జమేషు, కానిస్టేబుల్ ఎస్కే జానీ ఇసుక తిన్నెల్లో నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరిని గమనించి వారి వద్దకు వెళ్లి వివరాలు అడిగారు. ఈత కొట్టేందుకు వెళుతున్నట్లు వారు బదులిచ్చారు. ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

స్నానఘాట్‌ల వద్ద భక్తుల పూజలు

భవానీపురం, న్యూస్‌టుడే: పోలిపాడ్యమిని పురస్కరించుకుని భవానీ, పున్నమి స్నాన ఘాట్‌ల వద్ద భక్తులు పూజలు చేశారు. దీపాలను వెలిగించి కృష్ణానదిలో వదిలిపెట్టారు. భక్తుల రాకతో నదీతీరం కోలాహలంగా మారింది. భవానీపురం స్టేషన్ సీఐ ఉమామహేశ్వరరావు, సిబ్బంది తదితరులు పర్యవేక్షించారు.

భవానీఘాట్ వద్ద పర్యవేక్షిస్తున్న పోలీసులు

దుర్గాఘాట్‌లో ఏసీపీ దుర్గారావు, సీఐ గురుప్రకాష్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు సందర్భంగా కృష్ణానది వద్ద భక్తులు దీపాలు వెలిగించి నదిలో వదిలారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవస్థానం అధికారులతో కలిసి ఏసీపీ దుర్గారావు, వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. వారు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

ఘాట్ రోడ్డులో భక్తులకు మెరుగైన సౌకర్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఘాట్ రోడ్డులో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని దుర్గగుడి ఈవో శీనానాయక్ అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దుర్గగుడి ఘాట్ రోడ్డులోని శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం వారికి పలు పలు సూచనలు చేశారు. ఘాట్ రోడ్డు మార్గంలో భక్తులకు ఇబ్బందికరంగా ఉన్న కూల్ డ్రింక్ షాపు, క్లోక్ రూమ్‌లను వేర్వేరు ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. కార్ల పార్కింగ్ బోర్డులు పెట్టాలని అధికారులకు సూచించారు. భక్తులు వేచి ఉండేందుకు డోనార్ సెల్ సమీపంలో 40 కుర్చీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈవోలు రమేష్, వెంకటరెడ్డి, డీఈ అశోక్ పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఈవో శీనానాయక్

ఎల్‌వోసీ పత్రాలు అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికీ ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను భవానీపురంలోని కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న విద్యాధరపురం చెరువు సెంటర్‌కు చెందిన పుల్లేశ్వరప్రసాద్‌కు మెరుగైన వైద్యం నిమిత్తం రూ.5.10 లక్షలు, క్యాన్సర్‌తో బాధపడుతున్న గొల్లపాలెం గట్టుకు చెందిన సరగడ గౌరీకి రూ.10 లక్షల ఎల్‌వోసీ పత్రాలు మంజూరయ్యాయి. వాటిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు లబ్ధిదారులకు అందించారు.

లబ్ధిదారులకు పత్రాలు అందిస్తున్న ఎం.ఎస్.బేగ్, నాయకులు

చదరంగం పోటీలు నేడు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేట కేబీఎన్ కళాశాల వజ్రోత్సవాలను పురస్కరించుకుని పాఠశాలల విద్యార్థులకు శనివారం నగర స్థాయిలో చదరంగం పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్ తెలిపారు. కళాశాల కార్యాలయంలో చదరంగం పోటీలకు సంబంధించిన గోడ ప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పోటీల్లో 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పేర్లు నమోదు చేసుకోని విద్యార్థులు అదే రోజు ఉదయం 8 గంటలకు కళాశాల ప్రాంగణంలో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. పోటీలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతాయని వివరించారు. బాలికలు, బాలురులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి, వేర్వేరుగా నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9395395988 చరవాణిలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, ఏవో వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, కె.రామకృష్ణ, క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావు పాల్గొన్నారు.

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు

వ్యాపారుల నిర్లక్ష్యం.. ప్రజలకు ప్రాణసంకటం

పట్టించుకోని అధికారులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే:

పాతబస్తీ ఐరన్ సెంటరులో గజం స్థలం లభిస్తే రూ.లక్షల్లో వ్యాపారం చేస్తారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో విద్యుత్తు నియంత్రికను అడ్డాగా చేసుకొని కొందరు వ్యాపారులు ప్రమాదకర స్థితిలో వ్యాపారం చేస్తున్నారు. వీరి కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారన్న ఆలోచన ట్రాన్స్‌కో అధికారుల, ట్రాఫిక్ పోలీసులకు కనిపించడం లేదనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయని ట్రాన్స్ అధికారులు కనీసం చుట్టు పక్కల ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడాన్ని కూడా విస్మరించారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న విలువైన ప్రాణాలు విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆక్రమించి ప్రమాదకర స్థితిలో వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పాదచారులు కోరుతున్నారు.

ఐరన్ సెంటరులో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఆక్రమించిన వ్యాపారులు

కాలువల్లో పేరుకున్న వ్యర్థాలు

భవానీపురం పరిధిలో జాతీయ రహదారి వెంట డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి నీరు ముందుకు కదలకుండా నిలిచిపోతుంది. పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణకు సక్రమంగా రావడం లేదు. దీంతో స్థానిక ప్రజలు చెత్త కాలువల్లో పడేస్తున్నారు. దీంతో మురుగునీరు రహదారుల మీదకు చేరుతోంది. సంబంధిత అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేసి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, భవానీపురం

దారంతా గుంతలమయం

పాతరాజరాజేశ్వరీపేట ర్యాంపునకు సమీపంలోని రోడ్డు మార్గం గుంతలమయంగా మారింది. దీంతో రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ రోడ్డును బాగు చేయాలని, నూతన రోడ్డును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. గతుకుల రోడ్డులో ప్రయాణించాలంటే అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ఇరుకు రోడ్లు.. ప్రమాదాలకు ప్రతిరూపాలు

పాతబస్తీ పాతరాజరాజేశ్వరీపేట నుంచి కొత్త రాజరాజేశ్వరీపేటకు వెళ్లే ప్రధాన రహదారి మార్గం చాలా ఇరుకుగా ఉంది. ఒక వైపు వాహనాలు వెళ్లేందుకు మాత్రమే అవకాశం ఉంది. కాని ఈ మార్గంలో రెండువైపులా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పైగా ప్రమాదకర మలుపులు ఉన్నాయి. దీంతో ప్రతి రోజు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రజలు చిన్న గాయాలతో బయటపడుతున్నారని, రోడ్డు వెడల్పు చేసేందుకు అధికారులు చొరవ చూపాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

సైక్లిస్టుకు గాయాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం ఢీకొని సైక్లిస్టు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫ్రైజర్‌పేటకు చెందిన ఏనుగుల నాగమల్లేశ్వరరావు గాంధీనగర్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దరఖాస్తు ఫారాలు రాస్తూ ఉంటాడు. ఈనెల 12న ఎర్రకట్ట వద్ద ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందిన అనంతరం కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

యువకుడిపై కేసు నమోదు

భవానీపురం, న్యూస్‌టుడే: అసభ్య పదజాలంతో యువకుడు దూషిస్తున్నాడని యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీపురం కోళ్లఫారం రోడ్డులో డి.దుర్గాభవానీ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె స్థానికంగా ఉన్న ఆయిల్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఆ కంపెనీలో దావత్ వీరబాబు కొన్నాళ్ల పాటు పని చేశాడు. ఆ సమయంలో దుర్గాభవానీ వద్ద నుంచి కొంత డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వాలని వీరబాబును దుర్గాభవానీ కోరగా దూషిస్తూ ఫోన్ చేసి వేధిస్తున్నాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం చోరీపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: గొల్లపూడిలో షేక్ ఖాజా కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల భవానీపురంలోని ప్రియదర్శిని కాలనీలోని అతని స్నేహితుడు ప్రమోద్ ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని నిలిపి తర్వాత రోజు ఉదయం చూడగా ద్విచక్ర వాహనం కనిపించలేదు. గాలించినా ఆచూకీ లేకపోవడంతో ఖాజా భవానీపురం పోలీసులను ఆశ్రయించగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాపీ కార్మికుడి అదృశ్యం

చిట్టినగర్: తాపీ కార్మికుడు అదృశ్యమైన ఘటనపై కొత్తపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. సాయిరాం సెంటర్ శంకరనారాయణ వీధిలో దండుగుల సుబ్బారావు(55) నివాసం ఉంటున్నారు. ఆయన తాపీ కార్మికుడు. రెండు నెలల బయట పని ఉందని చెప్పి వెళ్లారు. గతంలో కూడా ఇంట్లో నుంచి వెళ్లి కొన్ని రోజుల తర్వాత వచ్చారు. ఇప్పుడు అదే విధంగా వస్తాడనుకొని భావించారు. ఇప్పటి వరకు రాకపోవడంతో అన్ని చోట్ల వెతికినా ఆచూకీ తెలియలేదు. సుబ్బారావు కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై పద్మారావు తెలిపారు.

సమస్యలు సృష్టిస్తే అపరాధ రుసుం తప్పదు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని రహదారులపై చెత్త, చెదారం వేసి సమస్యలు సృష్టిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామని నగరపాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ ఆదేశాలతో మధ్యలోని సర్కిల్- 2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ న్యాయస్థానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారిపై అధికారులు 14 కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. విచారించిన జడ్జి లెనిన్ బాబు వారికి రూ.4,520 అపరాధ రుసుముగా విధించి వసూలు చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు ప్రభుదాస్, బాబూ శ్రీనివాస్, సలీం మహమ్మద్, శివరామ ప్రసాద్, జమలయ్య, హేమంత్, బుడ్డిబాబు, జనమాల శ్రీనివాస్, శివకుమార్, గోపి రోజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిని విచారిస్తున్న జడ్జి లెనిన్‌బాబు

సినిమాలు

★ **ప్రేమంటే, 12ఏ రైల్వే కాలనీ, కాంత:** జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ★ **రాజు వెడ్స్ రాంబాయి:** జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు)

★ **పాంచ్‌మినార్:** మిరాజ్, జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), పీవీపీ, పీవీఆర్ మాల్(బందరురోడ్డు)

★ **మఫ్టీపోలీస్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), పీవీపీ, పీవీఆర్ మాల్(బందరురోడ్డు) ★ **ఇట్లు మీ ఎదవ:** లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు) ★ **ప్రేమలో రెండోసారి:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్) ★ **కలివి వనం:** పీవీఆర్ మాల్(బందరు రోడ్డు) ★ **కాంత:** అలంకార్ ★ **సంతాన ప్రాప్తిరస్తు:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల) లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

దోమల నివారణకు సహకరించాలి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు పిలుపునిచ్చారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలతో పాటు, మధ్యలోని సింగ్‌నగర్, శివాలయం వీధి ప్రాంతాల్లో శుక్రవారం దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ దోమల వల్ల కలిగే వ్యాధులపై నగర ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సిబ్బంది నిత్యం లార్వాల్ ఆపరేషన్ నిర్వహించాలని తెలిపారు. దోమల నివారణకు క్రిమి సంహారక మందులు చల్లాలని, ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. దోమల నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించి.. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బయోలజిస్టు కామేశ్వరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శరత్‌కుమార్, వైద్య అధికారి యూసెఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో అధికారులు, సిబ్బంది

రాష్ట్ర టీటీ ఛాంపియన్‌షిప్‌లో సత్తా

విజయవాడ క్రీడలు: పటమటలోని ఫన్‌టైమ్స్ 'ఆర్‌వైజేటీటీఏ'కి చెందిన పలువురు క్రీడాకారులు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటి పలు పతకాలు, ట్రోఫీలు కైవసం చేసుకున్నారని అకాడమీ చీఫ్ కోచ్ కె.రిత్విక్ తెలిపారు. 17 నుంచి మూడు రోజులు విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి టీటీ పోటీల్లో అకాడమీకి చెందిన అండర్- 11 బాలుర విభాగంలో వైభవ్ పసిడి, అక్షయ్ కాంస్యం, బాలికల విభాగంలో దివ్య పసిడి, అండర్- 13 బాలుర విభాగంలో వేదాన్ష్ పసిడి, తరుణ్‌తేజ్ రజత, వైభవ్ కాంస్య, బాలికల విభాగంలో మోక్ష రజత, అనన్య, లాస్య సంయుక్త కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. అండర్- 15 బాలుర విభాగంలో వైభవ్ కాంస్యం, బాలికల విభాగంలో ధ్రుతి, మోక్ష సంయుక్తంగా కాంస్యం, అండర్- 17 బాలుర విభాగంలో సంవేద్ పసిడి, వేదాన్ష్ రజత, చేతన్ కాంస్యం దక్కించుకున్నారని పేర్కొన్నారు.

రాకెట్ పట్టి.. పతకాలు కొట్టి

జిల్లా, రాష్ట్ర స్థాయిలో షట్లర్ల సత్తా

నగరానికి చెందిన పలువురు షట్లర్లు జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మెరుగైన ప్రతిభతో రాష్ట్రానికి, దేశానికి పతకాలు అందించే దిశగా శ్రమిస్తున్నారు. పటమటలోని సీహెచ్ ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో శాప్ కోచ్ కె.భాస్కర్ పర్యవేక్షణలో సాధన కొనసాగిస్తున్నారు. వీరి ప్రవేశం, సాధన, విజయాలు, లక్ష్యం వంటి అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం. **- విజయవాడ క్రీడలు, భవానీపురం, న్యూస్‌టుడే**

అంతర్జాతీయ స్థాయిలో..

భవానీపురం ఊర్మిళానగర్‌కు చెందిన డీవీ మదన్ కిషోర్, లీలా భవాని దంపతుల కుమార్తె తేజస్విని అంతర్జాతీయ వేదికపై సత్తా చాటే దిశగా సాధన చేస్తోంది. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇటీవల తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బ్యాడ్మింటన్ పోటీల్లో వ్యక్తిగత, టీమ్ విభాగాల్లో విన్నర్ ట్రోఫీలు గెలుపొందింది. ఎనిమిదేళ్ల వయసులో రాకెట్ చేతబట్టింది. తల్లి లీలా భవాని కొవిడ్‌లో దూరమైనప్పటికీ.. అమ్మమ్మ కె.బి.పద్మావతి ప్రోత్సహిస్తోంది. జిల్లా స్థాయి అండర్-11, 13, 15, 17 కేటగిరీల్లో పలు ట్రోఫీలు సొంతం చేసుకుంది. రాష్ట్ర స్థాయిలో ఒక పసిడి, రెండు రజత, నాలుగు కాంస్య పతకాలు గెలిచింది. ఓ వైపు బ్యాడ్మింటన్ సాధన చేస్తూనే.. పదో తరగతిలో 550 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. లక్ష్యం చేరుకోవడానికి రోజూ అయిదు గంటల పాటు సాధన చేస్తోంది..

ఒలింపిక్స్ వేదికే లక్ష్యం

నగరంలోని మహాత్మాగాంధీ రోడ్డులో మురళీ ఫార్చ్యూన్ ప్రాంతంలో నివసించే ఐ.ఎ.రాజు, నీలిమాదేవి దంపతుల కుమార్తె తన్వి ఒలింపిక్స్ వేదికపై సత్తా చాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. వన్‌టౌన్‌లో పదో తరగతి చదువుతోంది. తొమ్మిదేళ్ల వయసులో బ్యాడ్మింటన్ సాధన ఆరంభించింది. జిల్లా స్థాయి అండర్-13, 15 కేటగిరీల్లో సింగిల్స్‌లో విన్నర్ ట్రోఫీలు కైవసం చేసుకుంది. గత ఏడాది దిల్లీలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-14 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో టీమ్ రన్నరప్ ట్రోఫీ సొంతం చేసుకోవడానికి దోహదపడింది. చదువుకుంటూనే మరో వైపు రోజూ ఆరు గంటల పాటు సాధన చేస్తోంది. తాజాగా తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో తలపడింది. వ్యక్తిగత విభాగంలో రన్నరప్ ట్రోఫీ కైవసం చేసుకుంది.

(c) eenadu

విజయవాడ మధ్య

బహుమతులు పొందిన వారితో ప్రిన్సిపల్ మూర్తి, పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

వ్యాస రచన పోటీల్లో ప్రతిభ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక కృష్ణా హోటల్ సెంటర్‌లోని వివేకానంద సెంటినరీ తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఆసక్తిగా పాల్గొని చక్కటి ఉపన్యాసాలు ఇచ్చారు. కె.శ్రీసాగర్ (8వ తరగతి) ప్రథమ, కె.నందిని (9వ తరగతి) ద్వితీయ, ఎస్.కె.సఫీయా (7వ తరగతి) తృతీయ స్థానాల్లో గెలుపొందారు. ప్రిన్సిపల్ వి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు బి.నాగరాజు, టి.బాలజ్యోతిలు విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

డిసెంబరులో కౌన్సిల్ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ : నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం వచ్చేనెల 10న నిర్వహించనున్నట్లు మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రకటించారు. దీంతో అధికారులు సమావేశ నిర్వహణకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యుల నుంచి వివిధ ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు. ప్రశ్నోత్తరాల కింద సభ్యులు అడిగే వివిధ ప్రశ్నలను లిఖితపూర్వకంగా తీసుకుంటున్నారు. కౌన్సిల్ నిర్వహణ తేదీని ప్రస్తుతం ప్రకటించడంతో ఆ వివరాలను అధికారు, విపక్ష సభ్యులకు పంపుతున్నారు. ఈసారి రెండు నెలల్లోనే సమావేశాలు నిర్వహించేందుకు నిర్ణయించారు.

రాకెట్ పట్టారు.. కప్పు కొట్టారు..

జిల్లా, రాష్ట్ర స్థాయిలో షట్లర్ల సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : నగరానికి చెందిన పలువురు షట్లర్లు జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మెరుగైన ప్రతిభతో రాష్ట్రానికి, దేశానికి పతకాలు అందించే దిశగా శ్రమిస్తున్నారు. పటమటలోని సీహెచ్ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో ఛీఫ్ కోచ్ కె.బస్వరాజ్ పర్యవేక్షణలో సాధన కొనసాగిస్తున్నారు. వీరి ప్రవేశం, సాధన, విజయాలు, లక్ష్యం వంటి అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం.

అంతర్జాతీయ స్థాయిలో..

భవానీపురం ఊర్మిళానగర్‌కు చెందిన టీవీ మదన్ కిషోర్, లీలా భవానీ దంపతుల కుమార్తె తేజస్విని అంతర్జాతీయ వేదికపై సత్తా చాటే దిశగా సాధన చేస్తోంది. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇటీవల తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బ్యాడ్మింటన్ పోటీల్లో వ్యక్తిగత, టీమ్ విభాగాల్లో విన్నర్ ట్రోఫీలు గెలుపొందింది. ఏడేళ్ల వయసులో రాకెట్ చేతబట్టింది. తల్లి లీలా భవాని కొవిడ్‌లో దూరమైనప్పటికీ.. అమ్మమ్మ కె.బి.పద్మావతి ప్రోత్సహిస్తోంది. జిల్లా స్థాయి అండర్-11, 13, 15, 17 కేటగిరీల్లో పలు ట్రోఫీలు సొంతం చేసుకుంది. రాష్ట్ర స్థాయిలో ఒక పసిడి, రెండు రజత, నాలుగు కాంస్య పతకాలు గెలిచింది. ఓ వైపు బ్యాడ్మింటన్ సాధన చేస్తూనే.. పదో తరగతిలో 550 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. లక్ష్యం చేరుకోవడానికి రోజూ అయిదు గంటల పాటు సాధన చేస్తోంది..

ఒలింపిక్స్ వేదికే లక్ష్యం

నగరంలోని మహాత్మాగాంధీ రోడ్డులో మురళీ ఫార్చ్యూన్ ప్రాంతంలో నివసించే [illegible] దంపతుల కుమార్తె అన్య ఒలింపిక్స్ వేదికపై సత్తా చాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. పటమటలోని పదో తరగతి చదువుతోంది. తొమ్మిదేళ్ల వయసులో బ్యాడ్మింటన్ సాధన ఆరంభించింది. జిల్లా స్థాయి అండర్-13, 15 కేటగిరీల్లో సింగిల్స్‌లో విన్నర్ ట్రోఫీలు కైవసం చేసుకుంది. గత ఏడాది ఢిల్లీలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-14 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో టీమ్ రన్నరప్ ట్రోఫీ సొంతం చేసుకోవడానికి దోహదపడింది. చదువుకుంటూనే మరో వైపు రోజూ ఆరు గంటల పాటు సాధన చేస్తోంది. తాజాగా తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో తలపడింది. వ్యక్తిగత విభాగంలో రన్నరప్ ట్రోఫీ కైవసం చేసుకుంది.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

గాంధీనగర్, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి 10 వరకు ముత్యాలంపాడు సెక్షన్ పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. మాచవరం వారి వీధి, ఆడిద శేషగిరిరావు వీధి, జగ్గయ్య వీధి, దండమూడి రామ్మోహనరావు వీధి, భగత్‌సింగ్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు.
● గాంధీనగర్ సెక్షన్ పరిధిలోని రాయకోటి మైదానం, శారద కళాశాల, నోరి ఆస్పత్రి, పీవీ రాజు వీధి ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వెల్లడించారు.

రైల్వే కాలనీ ఫీడర్‌లో

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : న్యూరాజరాజేశ్వరిపేట రైల్వే కాలనీ ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ పి.రవీంద్ర బాబు తెలిపారు. న్యూరాజరాజేశ్వరిపేట అపార్టుమెంట్సు, సుబ్బరాజు నగర్, సుందరమ్మ దిబ్బ, సుందరమ్మ దిబ్బ వెనక రోడ్డు పరిసర ప్రాంతాల్లో సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : అల్లూరి సీతారామరాజు స్మారక గ్రంథాలయం, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మాజీ డిప్యూటీ మేయర్ సామంతపూడి నరసరాజు అన్నారు. శుక్రవారం ముత్యాలంపాడులోని గ్రంథాలయంలో కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ప్రతి ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 7వరకు నిర్వహించే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

★ పాయకాపురం బ్రహ్మంగారి ఆలయం ఎదురు వీధిలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. **- వేణు, స్థానికుడు**

★ సిబ్బందిని పంపించి చెత్తను సేకరించేలా చర్యలు చేపడతాం. **- బాబూ శ్రీనివాసన్, సర్కిల్-2 ఏఎంవోహెచ్**

★ పాయకాపురం నుంచి రాజీవ్‌నగర్ రోడ్డుమార్గంలో గుంతలు ఏర్పడ్డాయి. **- చంద్రిక, స్థానికురాలు**

★ పరిశీలించి గుంతలను పూడ్చివేస్తాం. **- మాధవ్, ఏఈ, సర్కిల్-2 –** పాయకాపురం, న్యూస్‌టుడే

? గవర్నరుపేట ప్రకాశం రోడ్డులో వ్యాపారాల భవంతులకు సరైన పార్కింగ్ లేదు. రోడ్డుపైనే వాహనాలు నిలుపుతుంటారు. ఇతరులు ఎవరైనా వాహనం పార్క్ చేస్తే గొడవకు దిగుతున్నారు. **- వాహన చోదకులు** ✔ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. **- ఎన్.గిరి, టౌన్ ప్లానింగ్ అధికారి, వీఎంసీ –** సీతారాంపురం, న్యూస్‌టుడే

ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల రాష్ట్ర క్రీడా జట్ల ఎంపికలు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. మూడో రోజైన శుక్రవారం వాలీబాల్‌లో 75, ఖోఖోలో 65, టేబుల్ టెన్నిస్‌లో 57, యోగాలో 66 మంది స్త్రీ, పురుషులు తలపడ్డారు. ఫుట్‌బాల్ పురుషుల జట్టు ఎంపికలో 45 మంది పాల్గొన్నారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేశారని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ

మాట్లాడుతున్న ఈశ్వరయ్య. వేదికపై శంకర్ తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీపీఐ సిద్ధంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం దాసరి భవన్‌లో నిర్వహించిన నగర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత కమ్యూనిస్టులదేనని చెప్పారు. గతంలో మేయర్‌తో పాటు పలు డివిజన్ల కార్పొరేటర్ స్థానాల్లో గెలిచి నగరపాలక సంస్థను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజారంజక పాలన అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తోందని, అన్ని డివిజన్లలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని నాయకులకు సూచించారు. ఆ పార్టీ శత దినోత్సవాల ముగింపు కార్యక్రమం డిసెంబరు 26న ఖమ్మంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది పాల్గొంటారని తెలిపారు. నగరం నుంచి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా, నగర కార్యదర్శులు దోనెపూడి శంకర్, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానం.. నైపుణ్యం ఎంతో అవసరం

మాట్లాడుతున్న శ్రీకొండ రమేష్

మాచవరం, న్యూస్‌టుడే : విద్యార్థులు పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో ఆగిపోకుండా నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం వంటి రంగాల్లో తమను తాము తీర్చిదిద్దుకోవాలని స్పా (స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్) డైరెక్టర్ శ్రీకొండ రమేష్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 88వ వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. 50 ఏళ్ల క్రితం నాటి విశేషాలు వివరించారు. దేశం వికసించాలంటే యువత నైపుణ్యవంతులై ముందుకు రావాలని సూచించారు. వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబు మాట్లాడుతూ.. విద్య, క్రీడలు రెండింటినీ సమతుల్యంగా కొనసాగించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థితికి చేరవచ్చని చెప్పారు. మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇల్లా రవి మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి కళాశాల చేస్తున్న ప్రయత్నాలు వివరించారు. భవిష్యత్తులో విద్య-ఉద్యోగావకాశాలపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి కళాశాల వార్షిక నివేదిక సమర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులపై దృష్టి

మధురానగర్, న్యూస్‌టుడే : స్థానిక 30వ డివిజన్, దావుబుచ్చయ్యకాలనీలోని కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు వేయాల్సి ఉంది. వర్షం వచ్చినపుడు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఓపెన్ డ్రెయిన్ల నిర్మాణం సరిగా లేకపోవడంతో వర్షపు నీరు పోవడం లేదు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయటంతో కార్పొరేటర్ బి.జానారెడ్డి శుక్రవారం ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఏఈ నాగరాజుతో మాట్లాడి, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

మహిళ సమస్య వింటున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విజయవాడ మధ్య నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పలువురికి తోపుడు బండి, టిఫిన్ బండి, అంగవైకల్యంతో ఉన్న వారికి బ్యాటరీ ట్రై సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి, ప్రాంగణంలోనే పరిష్కారాలు చూపుతున్నామని పేర్కొన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు వంటి వాటిని కలెక్టర్, కమిషనర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని, ప్రజలకు జవాబుదారీతనంతో సేవ చేయడం శాసన సభ్యుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు భారం ఉపసంహరించుకోవాలి

బిల్లులతో బాబూరావు తదితరులు

పాయకాపురం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్తు భారాలను అధికంగా మోపుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు ఆరోపించారు. శుక్రవారం ఆయన ప్రకాష్‌నగర్‌లో పర్యటించారు. దుకాణాలు, నివాసాల వద్దకు వెళ్లి ప్రజల విద్యుత్తు బిల్లులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో ఒక నెలలోనే 300 మందికి పైగా రూ.300 చొప్పున అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. ఇలా అభివృద్ధి ఛార్జీల పేరిట రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని, ఇది దారుణమని పేర్కొన్నారు. తక్షణమే రూ.12771 కోట్ల భారాన్ని ఉపసంహరించుకుంటూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటరెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్త.. చూసుకుని వెళ్లండి

కుంగిన మ్యాన్‌హోల్ మూత

గవర్నర్‌పేట మల్లాదివారి వీధిలో ఆప్కో మెగా షోరూం సమీపంలో మ్యాన్‌హోల్ వాహన చోదకులను భయపెడుతోంది. ఇక్కడ మ్యాన్‌హోల్ మూత కుంగిపోయింది. దాదాపు 5 అంగుళాల కిందకు దిగిపోవడంతో ద్విచక్రవాహన చోదకులు భయపడిపోతున్నారు. రాత్రి వేళ వేగంగా వెళ్లే ఏ వాహనమైనా ఈ గుంతలో దిగితే అదుపు తప్పి పడిపోతుందని స్థానికులు అంటున్నారు. దీనికి యుద్ధప్రాతిపదికపై మరమ్మతులు చేసి మూతను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. **-గవర్నర్‌పేట, న్యూస్‌టుడే**

వీధిలోకి వెళ్లేదెలా?

ముద్దా సుబ్బయ్యవీధిలో వాహనాలు ఇలా..

గవర్నర్‌పేట ముద్దా సుబ్బయ్యవీధిలో అడ్డదిడ్డంగా నిలుపుతున్న ద్విచక్రవాహనాలతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. జేడీ ఆసుపత్రి రోడ్డులో నుంచి ముద్దా సుబ్బయ్య వీధిలోకి వెళ్లాలంటే పెద్ద కసరత్తు చేయాల్సిందే. 6 అడుగులు వెడల్పు కూడా లేని ఈ రోడ్డులో ఇరువైపులా ద్విచక్రవాహనాలు నిలుపుతున్నారు. దీంతో ఒక ద్విచక్ర వాహనం మాత్రమే వెళ్లేందుకు వీలవుతుంది. ఎదురుగా ఏదైనా వాహనం వస్తే తప్పుకునే వీలు కూడా లేకుండా పోతోంది. స్థానిక దుకాణదారులు దీనిపై అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. దీంతో ఈ వీధిలో ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడం లేదు. **- గవర్నర్‌పేట, న్యూస్‌టుడే**

చెత్త తరలించరూ..!

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీ శ్రీవిద్య సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల సమీప రహదారిపై చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. స్థానికంగా పారిశుద్ధ్యం వారు రాకపోగా వచ్చిన వారు అక్కడి చెత్త తరలించకుండా చెత్తకుప్పకు నిప్పంటిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. చెత్త నిల్వలు పెరుగుతున్నాయి తప్ప పారిశుద్ధ్యం వారు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అటుగా రాకపోకలు సాగించాలన్నా దుర్వాసన వెదజల్లుతోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెత్తను అక్కడ కాల్చకుండా తరలించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

'సీఐ రమేష్‌బాబుపై చర్యలు తీసుకోండి'

విజయవాడ(గాంధీనగర్): తన భూమిని ఒక ఆర్ఎంపీ వైద్యుడు కబ్జా చేసి, అక్రమ కేసులు బనాయించారని నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన వంకదార చిన్నప్ప వాపోయారు. ఈ విషయంలో సీఐ రమేష్‌బాబు కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. శుక్రవారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. వారసత్వంగా వస్తున్న భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నానని.. ఆర్ఎంపీ కుమ్మరి దస్తగిరి తన భూమిపై కన్ను వేశారని, రాజకీయ నాయకుల అండదండలతో కబ్జా చేశారని ఆరోపించారు. న్యాయం కోరుతూ కోర్టును ఆశ్రయించగా తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందని చెప్పారు. ఆ భూమిని అప్పగించాలని స్థానిక పోలీసులను కోరగా.. సీఐ మద్దినేని రమేష్‌బాబు తనను కులం పేరుతో దూషిస్తూ.. తప్పుడు కేసులు బనాయించారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమస్యలు సృష్టిస్తే అపరాధ రుసుం తప్పదు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని రహదారులపై చెత్త, చెదారం వేసి సమస్యలు సృష్టిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని నగరపాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ డి.చంద్రశేఖర్ ఆదేశాలతో మధ్యలోని సర్కిల్- 2 కార్యాలయంలో శుక్రవారం మొబైల్ న్యాయస్థానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారిపై అధికారులు 14 కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. విచారించిన జడ్జి లెనిన్ బాబు వారికి రూ.4,520 అపరాధ రుసుముగా విధించి వసూలు చేయించారు.

మూడు వంతెనలపై వెలుగులు

మధురానగర్, న్యూస్‌టుడే : గుణదల మూడు వంతెనలపై శుక్రవారం సాయంత్రం ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశారు. మూడు వంతెనలు శిథిలావస్థలకు చేరడంతో వాటిపై స్తంభాలు ఏర్పాటు చేయటం కుదరడం లేదు. దీంతో లైట్లు లేక చీకటిగా ఉంటోంది. స్థానికులు ఈ సమస్యను కార్పొరేటర్ ఉద్దంటి సునీత దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందించి స్థానికుల సహకారంతో పైపులైన్లు సమకూర్చగా.. అధికారులు ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం

రామ్మోహనరావు, సురేష్, నవీన్ తదితరుల ప్రదర్శన

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహనరావు సూచించారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అయోధ్యనగర్‌లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన డంబర్ బిన్లలోనే వేయాలని సూచించారు. కుక్కల సమస్యతో పాటు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విజయకృష్ణా సూపర్‌బజార్ ఛైర్మన్ వెలగా సురేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, శ్రీనివాసరావు, జి.వీరారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర టీటీ ఛాంపియన్‌షిప్‌లో సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : పటమటలోని ఫన్ టైమ్స్ 'ఆర్‌వైజేటీటీఏ'కి చెందిన పలువురు క్రీడాకారులు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటి పలు పతకాలు, ట్రోఫీలు కైవసం చేసుకున్నారని అకాడమీ చీఫ్ కోచ్ కె.రిత్విక్ తెలిపారు. 17 నుంచి మూడు రోజులు విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి టీటీ పోటీల్లో అకాడమీకి చెందిన అండర్- 11 బాలుర విభాగంలో వైభవ్ పసిడి, అక్షయ్ కాంస్యం, బాలికల విభాగంలో దివ్య పసిడి, అండర్- 13 బాలుర విభాగంలో వేదాన్ష్ పసిడి, తరుణ్‌తేజ్ రజత, వైభవ్ కాంస్య, బాలికల విభాగంలో మోక్ష రజత, అనన్య, లాస్య సంయుక్త కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. అండర్- 15 బాలుర విభాగంలో వైభవ్ కాంస్యం, బాలికల విభాగంలో ధ్రుతి, మోక్ష సంయుక్తంగా కాంస్యం, అండర్- 17 బాలుర విభాగంలో సంవేద్ పసిడి, వేదాన్ష్ రజత, చేతన్ కాంస్యం దక్కించుకున్నారని పేర్కొన్నారు.

నాగమానసాదేవి మందిరంలో పూజలు

పూజాదికాలు నిర్వహిస్తున్న సుధాస్వామి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : లక్ష్మీ నారాయణులకు అత్యంత ప్రీతికరమైన మార్గశిర మాసం ఆధ్యాత్మిక సాధనకు అత్యంత అనుకూలమైనదని శిర్డీ నాగసాయిబాబా నాగమానసాదేవి మందిరం అధ్యక్షుడు కె.సుధాస్వామి పేర్కొన్నారు. మార్గశిర మాసం ప్రారంభమైన సందర్భంగా అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సకల శుభాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ మహిళలు కుంకుమ పూజలు చేశారు. అమ్మవారికి నూతన వస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు సమర్పించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

చదువుతోపాటు ఆటలూ అవసరం

గాంధీనగర్, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక అంశాలు నేర్పించాలని ఆధ్యాత్మికవేత్త యాబలూరి లోక్‌నాథశర్మ సూచించారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం శారద ప్రీ స్కూల్, నర్సరీ స్కూల్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్లే స్కూల్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ, లుక్కా శ్రీధర్, మల్లిక, ఎస్.ఎన్.వి.ప్రసాద్, ఎ.ఎల్.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర హోర్డింగ్‌ల తరలింపు

స్పందనకు వందనం

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్ పైవంతెన సర్వీస్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్‌లను దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తొలగించారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వేడుకలు ముగిసినా.. ఇనుప హోర్డింగ్‌లను సర్వీసు రోడ్డులో ఉంచారు. రాకపోకలకు అవి ఇబ్బందికరంగా ఉన్నాయి. దీనిపై ఈ నెల 20న 'ప్రమాదకరంగా హోర్డింగ్‌లు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఉత్సవ కమిటీ సభ్యులు బర్మా శ్రీనివాస్ స్పందించి వాటిని అక్కడి నుంచి తరలించారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం

మొక్కలు నాటుతున్న క్లబ్ సభ్యులు

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే : సమాజ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని లయన్స్ జిల్లా గవర్నర్ వీవీపీఎస్ ఆంజనేయులు కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ చేపట్టిన సేవా యజ్ఞాన్ని శుక్రవారం కేదారేశ్వరపేట వెలగపూడి లక్ష్మణ్‌దత్ పాఠశాలలో మొక్కలు నాటి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, బధిరులకు వినికిడి యంత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. వాసవీ క్లబ్‌ల అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల వారికి శాశ్వత ప్రయోజనం చేకూరేలా క్లబ్‌లు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు దుర్గామల్లేశ్వరరావు, శోభన్‌కుమార్, రవీంద్ర, ముత్యప్రసాద్, టి.వి.గుప్తా, రామలింగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవ వధువుకు వేధింపులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : పెళ్లైన అయిదు నెలలకే అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్న భర్త, ఇతర బంధువులపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్‌స్టేషన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం భీమరాజుగుట్టకు చెందిన యువతికి. అఖిల్ అనే యువకుడితో ఈ ఏడాది జూన్ 5న వివాహమైంది. ఆ సమయంలో రూ.లక్ష కట్నం, ఒక బంగారు ఉంగరం ఇచ్చారు. కొద్ది రోజులు బాగానే చూసుకున్న అఖిల్. తన తల్లి, తోబుట్టువుల మాటలు విని భార్యను శారీరకంగా, మానసికంగా వేధించడం ప్రారంభించాడు. అతడి మేనమామ చెవిటి విజయ్‌కుమార్.. మరో రూ.3 లక్షలు కట్నం తీసుకురావాలంటూ యువతిపై ఒత్తిడి తెచ్చాడు. దీనికి అత్త నిర్మల కుమారి, ఆడపడుచులు సౌజన్య, హెప్పిబాలు వత్తాసు పలుకుతున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు. దీనిపై మహిళా పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓపెన్ డ్రెయిన్ కడదామంటే దాడి చేశారు

మధురానగర్, న్యూస్‌టుడే : ఇంటికి ఉపయోగపడేలా ఓపెన్ డ్రెయిన్, గేటు పెట్టుకుందామని అడిగిన యువతిపై దాడికి పాల్పడిన వారిపై గుణదల పోలీసులు గురువారం రాత్రి కేసు నమోదు చేశారు. గుణదల లెనిన్‌నగర్ కట్టపై 5 పోర్షన్ల ఇంట్లో ఒక దానిలో తామరపు నిర్మల (38) నివసిస్తున్నారు. మిగిలిన నాలుగు పోర్షన్లను మరో నాలుగు కుటుంబాలు కొనుక్కున్నాయి. అందరికీ ఉపయోగపడేలా ఉమ్మడిగా ఓపెన్ డ్రెయిన్ కట్టుకుని గేటు పెట్టుకుందామని 5 కుటుంబాల వారు చర్చించుకున్నారు. దీనికి నాలుగు కుటుంబాలు ఒప్పుకోగా.. ఒక పోర్షన్‌లోని జ్యోతి, నాగరాజు దంపతులు ఒప్పుకోలేదు. ఈ నెల 13వ తేదీన వారి కుమారులు ధీరజ్, దీపక్‌లతో కలిసి మూకుమ్మడిగా నిర్మల ఇంటిపై దాడి చేశారు. పూల కుండీలను ధ్వంసం చేసి, ఆమెను కొట్టారు. మరోసారి డ్రెయిన్ గురించి మాట్లాడితే చంపుతామని బెదిరించారు. భయపడిన నిర్మల.. గుణదల పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోంగార్డు దంపతులకు గాయాలు

మధురానగర్, న్యూస్‌టుడే : విధులకు వెళుతున్న హోంగార్డు దంపతులను ఆటో ఢీ కొనడంతో గాయాలైనట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. రామకృష్ణాపురానికి చెందిన గోకా లత, ప్రకాశంలు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో హోంగార్డులుగా పనిచేస్తున్నారు. ఈ నెల 20న ఉదయం విధులకు బయలుదేరారు. రామకృష్ణాపురం వద్దకు రాగానే.. వెనుక నుంచి వచ్చిన ఆటో వేగంగా ఢీ కొట్టి వెళ్లిపోయింది. లతకు బలమైన గాయాలు కాగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠము విజయవాడ
ఈ రోజు సా॥ గం॥6.30ని॥లకు
స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్, విశాఖపట్నం బృందంచే
"వివిధ రాష్ట్రాల జానపద నృత్య ప్రదర్శనలు"
సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగును. అందరూ ఆహ్వానితులే

(c) eenadu

కమ్ముకొస్తున్న మేఘాలతో కలవరం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందనే హెచ్చరికల నేపథ్యంలో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మొంథా తుపాను వచ్చి 20 రోజులు దాటుతోంది. తాజాగా మరో రెండు రోజుల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంటుంది. దీనికితోడు పాయకరావుపేట, నక్కపల్లి మండలాల పరిధిలో మేఘాలు ఆకాశంలో దర్శనమిచ్చాయి. వర్షం పడుతుందనే అంతా భావించారు. అయితే పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని నక్కపల్లి, కోటవురట్ల, పాయకరావుపేట, నాతవరం, మాకవరపాలెం తదితర మండలాల్లో సుమారు 15 వేల హెక్టార్లలో వరి సాగు చేశారు. ఖరీఫ్‌లో వర్షాలు ఆలస్యం కావడంతో నాట్లు సకాలంలో పడలేదు. ప్రస్తుతం అన్నిచోట్ల గింజ పాలు పోసుకునే దశలో ఉంది. కొన్నిచోట్ల పంట కోత దశకు చేరుకుంటోంది. ఈ తరుణంలో వరుణుడు ఆగ్రహిస్తే నష్టం తప్పదని ఆందోళన చెందుతున్నారు.

పాల్తేరులో సాగులో ఉన్న వరి

ఒంపుల సుందరి.. తికమక దారిది!

అనకాపల్లి-ఆనందపురం ఎక్స్‌ప్రెస్ హైవే జాతీయ రహదారిపై నిర్మించిన వంపులతో కూడిన ఇంటర్‌ఛేంజ్ వాహనదారులను తికమక పెడుతుంది. ఇక్కడ వంతెనపైకి ఎక్కే ముందు బోర్డుపై విశాఖపట్నం 25 కిలోమీటర్లు అని రాసి ఉంటుంది దీంతో అందరూ బ్రిడ్జిపైకి ఎక్కేస్తారు. కానీ అలా నేరుగా వెళ్లారా సబ్బవరం చేరాల్సిందే. ఎడమ వైపున్న రోడ్డులోకి వెళ్తే విశాఖపట్నం వెళ్తారు. ఈ తికమక పోవాలంటే ఇక్కడ సరైన బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. చూసేందుకు కనువిందుగా ఉన్న అనకాపల్లి జాతీయ రహదారి రింగురోడ్డు ఇంటర్‌ఛేంజ్ డ్రోన్ చిత్రమిదీ. – ఈనాడు, అనకాపల్లి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు కళింగ వైశ్య అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

★ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కళింగ వైశ్య అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, నవంబరు 22న), రేపు (ఆదివారం, నవంబరు 23న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– విశాఖపట్నం, న్యూస్‌టుడే

పై నుంచి చూస్తున్నారు!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

చీకటిలోనూ పసిగట్టేలా స్మార్ట్ నిఘా

■ అనకాపల్లిలోని కొత్తూరు వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను ఢీకొట్టిన వ్యాను అక్కడి నుంచి ఆపకుండా పరారైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు చీకట్లో ఈ ప్రమాదం జరిగినా ఇందుకు కారణమైన వ్యానును పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి రెండు గంటల్లోనే పట్టుకున్నారు.

■ అనకాపల్లి మీదుగా క్వారీ లారీలు వెళ్తుంటాయి. రాత్రివేళల్లో పోలీసులు ఎవరూ పహారా లేరని గుర్తించి కొందరు డ్రైవర్లు వాహనాలు మితిమీరిన లోడుతో.. అధికవేగంతో నడుపుతున్నారు. సిబ్బంది లేకపోయినా ఈ విషయం సీసీ కెమెరాలో గుర్తించి అలాంటి లారీలకు భారీ జరిమానా విధిస్తున్నారు.

కేసులను ఛేదించడానికి, ట్రాఫిక్ సమస్య తీర్చడానికి అనకాపల్లిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతోంది. అనకాపల్లిలో నెహ్రూచౌక్, పెరుగు బజార్, జాతీయ రహదారి నూకాంబిక ఆర్చి వద్ద సీసీ కెమెరాలు, స్పీకర్లతో స్మార్ట్ ట్రాఫిక్ కంట్రోల్ ఏర్పాటు చేశారు. జిల్లాలో తొలిసారిగా పెట్టిన ఈ విధానం అనకాపల్లిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతోంది. ఇంతవరకు భోజన విరామం, ఇతర ప్రాంతాల్లో బందోబస్తుకు సిబ్బంది వెళ్లినప్పుడు ట్రాఫిక్ పర్యవేక్షణ ఇబ్బందిగా ఉండేది. ఇలాంటి సమయంలో పోలీసులు స్టేషన్ నుంచే పర్యవేక్షిస్తుండటంతోపాటు వాహనదారులకు స్పీకర్‌లో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నిబంధనలు పాటించని వాహనాల నంబర్లను మైక్‌లో చెబుతూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తే ముందుగా హెచ్చరించి.. ఖాతరు చేయకుంటే కేసులు నమోదు చేస్తున్నారు.

అనకాపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన స్పీకర్లు

■ కొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు చేసిన వాహనదారులు నిలపకుండా అక్కడి నుంచి పోనిస్తున్నారు. రాత్రి సమయంలో ఢీకొట్టిన వారు తమను ఎవరూ చూడలేదనుకుని భావించి సంఘటనా స్థలం నుంచి పరారవుతున్నారు. కానీ ఈ తరహా వాహనదారులను ప్రమాదం జరిగిన గంటల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. ఇందుకు కారణం చీకటిలోనూ స్పష్టంగా కనిపించేలా సరికొత్త సీసీ కెమెరాలను అనకాపల్లిలో ఏర్పాటు చేయడమే. దీంతోపాటు వాహనాల నంబరు ప్లేట్లను సులువుగా గుర్తించగలిగేలా ఏఎన్‌పీఎం కెమెరాలను జాతీయ రహదారితోపాటు పలు కూడళ్లలో ఏర్పాటు చేశారు.

■ అనకాపల్లిలో జనవరి నుంచి ఇప్పటివరకు 16 గుర్తుతెలియని వాహనాలు ఢీకొట్టి పరారయ్యాయి. మొత్తం అన్ని వాహనాలను గుర్తించి నిందితులపై కేసు నమోదు చేశారు.

అనకాపల్లి స్టేషన్ నుంచి సూచనలు ఇస్తున్న సీఐ వెంకట నారాయణ

హాస్టల్‌లో తేడా ఉందా.. ఏఐ చెప్పేస్తుంది!

నర్సీపట్నం, న్యూస్‌టుడే

హాస్టళ్లలోని వార్డెన్ల పనితీరు గాడిన పడనుంది. వసతిగృహాల్లో తరచూ జరుగుతున్న అవాంఛనీయ ఘటనలపై ప్రభుత్వం స్పందించింది. వార్డెన్లను దారికి తెచ్చేందుకు, హాస్టళ్లలో ఏచిన్న పొరపాట్లు, అవకతవకలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకోసం కృత్రిమమేధ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ప్రతిచిన్న పనిని దీని ద్వారా ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. గృహాల్లోని కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకతకు ఇది అందుబాటులోకి తెచ్చింది.

యాప్‌లో అప్‌లోడ్ చేయడం కోసం విద్యార్థుల ఫొటో తీస్తున్న వార్డెన్

→ అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన తెలిసిందే. దీనిపై రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని కోర్టు ప్రశ్నించింది. ఫలితంగా ఇప్పుడు హాస్టళ్ల పనితీరు ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. దీనిపై ఈ నెల 17న వివిధ శాఖల పనితీరుపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్లు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో హాస్టల్ పర్మినెంట్ ట్రాకింగ్ సిస్టం (హెచ్‌పీటీఎస్) పేరుతో అందుబాటులోకి తెచ్చిన యాప్‌ను అధికారులంతా డౌన్‌లోడ్ చేసుకొన్నారు.

→ హాస్టల్ ఉన్న ప్రతీచోటా ఈ యాప్‌ను వినియోగించి రోజువారీ కార్యకలాపాలు ఫొటో తీసి పంపేలా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. గృహాల్లోని ఆహార పళ్లాలు కడగడం నుంచి, పిల్లల హాజరు, భోజనాలు, వండిన పదార్థాలు, ఆవరణ, గదులు, తాగునీరు, మరుగుదొడ్ల శుభ్రత తదితర అన్నీ యాప్ ద్వారా ఉన్నతాధికారుల పరిశీలనకు ఎప్పటికప్పుడు చేరుతున్నాయి. దీంతో ఎక్కడ చిన్న పొరపాటు జరగకుండా వార్డెన్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవడానికి ఆరాటపడుతున్నారు.

→ ఏఐతో హాస్టళ్లలో అక్రమాలు ఇట్టే బయటపడనున్నాయి. భోజనాలకు ఫొటో తీస్తే అప్పటికే నమోదైన విద్యార్థుల సంఖ్యకు ఆ ఆహారం సరిపోతుందా లేదా అనే విషయాన్ని లెక్కగట్టి ఏఐ తెలియజేస్తుంది. పదార్థాల రాశి, నాణ్యత పక్కాగా ఉన్నదీ, లేనిది స్పష్టమవుతుంది. ఇలాగే అన్ని విషయాల్లోనూ ప్రమాణాలు గుర్తించనున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణతో వీటిల్లో ఏ అవకతవకలు గుర్తించినా సంబంధిత ఉద్యోగులపై వేటు తప్పదంటున్నారు. జిల్లాలోని 30 ఎస్సీ గృహాల్లోని 24 మంది వార్డెన్లు, ముగ్గురు ఏఎస్‌డబ్ల్యూఓలు యాప్‌ను డౌనులోడు చేసుకొని అన్నింటిని ఫొటోలు తీస్తున్నారని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి రామానందం తెలిపారు.

జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి రామానందం

కొత్త పరిశ్రమలు.. ప్రగతి అడుగులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

ప్రగతి పరుగులో కీలకమైన పరిశ్రమలకు జిల్లా కేంద్రంగా మారుతోంది. సమీపంలో విశాఖ నగరం ఉండటం.. భూమి, రవాణా సహా అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉండటం జిల్లాకు అనుకూలంగా మారింది. యూరప్ ఉక్కుదిగ్గజం ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ సంయుక్తంగా నక్కపల్లిలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో కొత్తగా మరింత మంది జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో జిల్లాలో పారిశ్రామికీకరణ మరింత పరుగులు తీయనుంది. జిల్లాలో సముద్రతీర ప్రాంతం విస్తారంగా ఉంది. విశాఖ నగరానికి సమీపంలో ఉండటం.. అవసరమైన మౌలిక వసతులు విరివిగా కల్పిస్తుండటం పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకుంటోంది. అందుకే జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుతోపాటు ఉన్న పరిశ్రమల విస్తరణకు ప్రతిపాదనలు చేస్తున్నారు. ఇటీవల విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో జిల్లాలో అడుగు పెట్టేందుకు పలు కంపెనీలు మొగ్గు చూపాయి.

1 మెడ్‌టెక్ జోన్ 500 ఎకరాల్లో, క్లీన్ టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ సిటీ 2000 ఎకరాల్లో, గ్రీన్ హైడ్రోజన్ సిటీ 2000 ఎకరాల్లో రానున్నాయి. వీటికి జిల్లాలో భూములు కేటాయించాల్సి ఉంది.

2 మాకవరపాలెం మండలంలో ప్రైవేటు రంగంలో 'ఎర్త్ మూవర్స్' కంపెనీ యంత్రాలు, వాటి విడిభాగాలు తయారు చేయనుంది. వంద ఎకరాల విస్తీర్ణంలో రూ. 1,234 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఇటీవల శాసన సభాపతి అయ్యన్నపాత్రుడుతో డోజ్కో కంపెనీ ప్రతినిధులు కలిసి మాట్లాడారు.

3 రాంబిల్లిలో ముఖేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ.. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై దృష్టిసారించింది. రూ. 784 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో 30 ఎకరాలు దీనికి కేటాయించారు. బీక్యూ టెక్స్‌టైల్స్ సంస్థ రూ. 10 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

✦ **వీటితోపాటు మరికొన్ని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు జిల్లాకు రానున్నాయి.**

✦ ఇప్పటికే భారీ కంపెనీల ఏర్పాటు ప్రతిపాదనలతో వచ్చేవారి సంఖ్య పెరిగింది. వీరికి భూములు ఎక్కడ కేటాయిస్తారు? ఎంత ధర చెల్లించాలి? ఏఏ సదుపాయాలు కల్పిస్తారు? ఎప్పటిలోగా అనుమతులు ఇస్తారు? అనేదానిపై పారిశ్రామికవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఈ ప్రతిపాదనలు సాకారమైతే జిల్లాలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగై స్థానికులకు ప్రయోజనం కలగనుంది.

అర్ధాంతరంగా ముగిసిన పాఠం

✦ కళ్లముందే బడిలో కుప్పకూలిన గురువు
✦ నిర్లక్ష్యం.. తీసింది నిండుప్రాణం

పాయకరావుపేట/గ్రామీణం, న్యూస్‌టుడే

భవన నిర్మాణ సమయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా జన సంచారం ఎక్కువగా ఉన్నచోట, అప్రమత్తంగా ఉండాల్సిందే. మరీ ముఖ్యంగా పాఠశాలల్లో పనులు చేపట్టే సమయంలో ఒకటికి పదిసార్లు భద్రతపై దృష్టి సారించాలి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా హడావుడిగా పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతో చేసిన ఏర్పాట్లు ఒక ఉపాధ్యాయిని నిండు ప్రాణాన్ని బలిగొంది. పాయకరావుపేట వెంకటనగరం శివారు రాజానగరం ఉన్నత పాఠశాలలో ఈ విషాదం నెలకొంది.

రాజానగరం పాఠశాలలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో భోజనశాల సహా ఆడిటోరియం (కళావేదిక) నిర్మిస్తున్నారు. కళావేదికకు శుక్రవారం ఉదయం స్లాబు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కళావేదిక ఎత్తు, పొడవు, వెడల్పు సుమారు 20 నుంచి 25 అడుగుల లోపే. ఇలాంటిచోట కూలీలతో స్లాబుకు సంబంధించిన మెటీరియల్ కింద నుంచి పైకి పంపిస్తుంటారు. కానీ గుత్తేదారు స్లాబు వేసేందుకు క్రేను ఏర్పాటు చేశారు. పైభాగంలో తక్కువ ఖాళీలోనే సిమెంట్, పిక్క తీసుకువెళ్లేందుకు ఇనుప బకెట్ ఏర్పాటు చేశారు. మొదటి బకెట్‌ను పైకి పంపించారు. పైన ఉన్న కార్మికులు ముందుకు జరపగా, వేగాన్ని అదుపు చేయలేకపోయారు. అమాంతం పై నుంచి కిందకు పడిపోయింది. ఇదే సమయంలో పాఠశాలలోని ఆఫీసులో హాజరు వేసేందుకు వచ్చిన జ్యోత్స్నబాయ్‌పై బకెట్, సిమెంట్ ముద్ద పడిపోయింది. దీంతో తీవ్రగాయాల పాలైన ఆమెను తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోగానే ప్రాణాలు విడిచారు.

ప్రమాదానికి కారణమైన బకెట్‌ను పరిశీలిస్తున్న డీఈవో అప్పారావు నాయుడు

★ సంఘటన స్థలాన్ని తహసీల్దారు మహేశ్వరరావు, ఎంఈఓ-2 రమేష్‌బాబు సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తెదేపా మండల కార్యదర్శి బి. కాశీవిశ్వనాథ్, సర్పంచి వంకా రమణ, తెదేపా పట్టణ శాఖ మాజీ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కట్టా శ్రీను పాఠశాలకు వెళ్లి ప్రమాదంపై ఆరా తీశారు.

అనాథలైన పిల్లలు...

జ్యోత్స్నబాయ్ స్వస్థలం విశాఖ నగరంలోని సూర్యబాగ్ ప్రాంతం. ఈమె భర్త విల్సన్ దాదాపు రెండేళ్ల క్రితం చనిపోయారు. అత్త, ఇద్దరు పిల్లలతో కలిసి తుని బ్యాంకు కాలనీలో ఉంటున్నారు. పెద్ద అబ్బాయి ఇంటర్ రెండో సంవత్సరం చదువుతుండగా, చిన్న అబ్బాయి మూడో తరగతి చదువుతున్నాడు. తల్లీ తండ్రి మృతిచెందడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలారు.

త్రుటిలో తప్పించుకున్న హెచ్ఎం

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ రహీం ఇదే ప్రమాదంలో త్రుటిలో తప్పించుకున్నారు. ఉపాధ్యాయిని జ్యోత్స్నబాయ్ కంటే ముందు ఆయన తరగతి గదికి వెళ్లారు. ఆయన దాటిన వెంటనే క్రేన్ బకెట్ కూలిపోయిందని తోటి ఉపాధ్యాయులు తెలిపారు.

రెండేళ్లక్రితం విద్యార్థి దుర్మరణం

రెండేళ్ల క్రితం పట్టణంలోని దుర్గానగర్‌లో మరుగుదొడ్డి కోసం పైన ఉంచిన సిమెంట్ పలకపడి ఓ విద్యార్థి మృతిచెందాడు. ఇప్పుడు అదేవిధంగా పాఠశాలలో ఉపాధ్యాయిని మృత్యువాత పడటం ఉపాధ్యాయులను కలిచివేచింది.

పాఠశాలలో నిర్మాణంలో ఉన్న కళావేదిక

శారదాకు దీపశోభ

శారదానదిలో దీపాలను వదులుతున్న భక్తులు

పూజల్లో మహిళలు

అనకాపల్లి పట్టణాన్ని ఆనుకొని ఉన్న పరశురామ్‌పేట శారదానది ఒడ్డున ఉన్న వినాయక, శివ ఘాట్‌లకు శుక్రవారం తెల్లవారుజామున పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. పోలి పాడ్యమి పర్వదినం సందర్భంగా నదిలో స్నానాలు, ఘాట్‌లలో దీపాలను వెలిగించారు. నదిలో అరటి దొప్పెల్లో దీపాలను విడిచిపెట్టారు. పుష్కర నదులను తలపించే విధంగా శారదానది దీపాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

– కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే

చోడవరంలో గంజాయి కారు బీభత్సం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చోడవరంలో గంజాయి తరలిస్తున్న కారు బీభత్సం సృష్టించింది. పాడేరు నుంచి చోడవరం వైపు శుక్రవారం వస్తున్న కారులో గంజాయి ఉందనే ముందస్తు సమాచారంతో పోలీసులు స్టేషన్ సమీపాన కాపుకాశారు. ఈ విషయం పసిగట్టిన కారు డ్రైవర్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో చోడవరం కొత్తూరు శివారు పెట్రోల్ బంక్ సమీపాన దుద్దుపాలెం గ్రామానికి చెందిన కూర్మదాసు గోవింద, చిన్నమ్ములు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. వెంటనే అక్కడే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్నాడు. కారు డ్రైవర్‌పాటు మరో నిందితుడు తప్పించుకొని పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి వారిని పట్టుకున్నారు. సీఐ అప్పలరాజు, ఎస్సై నాగకార్తిక్ కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న సరకు సుమారు 200 కేజీలకుపైగా ఉంటుందని తెలిపారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న గోవింద, అతని భార్యకు గాయాలయ్యాయి. వారికి చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమచికిత్స అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి ఆగిన కారు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

కశింకోట, న్యూస్‌టుడే: బయ్యవరం రెవెన్యూ పరిధి రామన్నపాలెం సమీపాన సర్వే నం. 244లో గెడ్డ పోరంబోకు స్థలంలో తహసీల్దార్ తిరుమలరావు ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. 'కప్పేస్తున్నారు.... కట్టేస్తున్నారు'! అనే శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ స్పందించారు. ఆయన స్థలాన్ని సందర్శించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. ఆర్. ఐ. రమేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయిస్తున్న తహసీల్దారు తిరుమలరావు

ఆచార్యా.. రూ.500 కోట్లు సాధ్యమేనా..?

★ ఇప్పటికి రూ.కోటి కూడా సేకరించలేదు
★ ముందుకు రాని పూర్వవిద్యార్థులు

ఏయూ ప్రాంగణం, నూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు మరో ఐదు నెలలు మాత్రమే ఉంది. 2026 ఏప్రిల్ 26న జరిగే ఆయా వేడుకలకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉండగా, ఆదిశగా కార్యక్రమాలు వేగవంతం కాలేదు. ఈ ఏడాది ఏప్రిల్ 26న ప్రారంభ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శతాబ్ది ఉత్సవాల పైలాన్ నిర్మాణానికి, మిగిలిన కార్యక్రమాలకు కనీసం రూ.500కోట్లు సేకరిస్తామని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ ప్రకటించారు. ఈ ఏడాదిలో కొత్త భవనాలు నిర్మిస్తామని చెప్పారు. అయితే ఇప్పటి వరకు రూ.కోటి నిధులు కూడా సమీకరించలేదు.

స్పష్టతేది... » ఏటా డిసెంబరులో నిర్వహించే పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి దేశంలో పేరెన్నికగన్న పారిశ్రామిక దిగ్గజాలను తీసుకొచ్చేవారు. ఈ బాధ్యతను ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం (అలుమ్ని) వ్యవస్థాపకులు గ్రంధి మల్లికార్జునరావు తీసుకునేవారు. ఈ ఏడాది రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని తీసుకొస్తానని ఆయన చెప్పగా దానిపై స్పష్టత రాకపోవడంపైనా అనుమానాలు కలుగుతున్నాయి.

స్పందించని పూర్వ విద్యార్థులు.. ఏయూకి మూల స్తంభాలుగా నిలుస్తున్న పూర్వవిద్యార్థులు ముఖం చాటేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈనెల 16న పూర్వ విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి చాలా తక్కువ మంది హాజరుకావడం చర్చనీయాంశమైంది.

ఈ నేపథ్యంలో వీసీ గతంలో ప్రకటించినట్లు పూర్వ విద్యార్థుల నుంచి రూ.500కోట్ల సేకరణ సాధ్యమేనా అనే సందేహం నెలకొంది.

ముందుకు పడని అడుగులు మూడేళ్ల ముందుగానే శతాబ్ది వేడుకల నిర్వహణ రూట్ మ్యాప్ తయారై ఉండాలని, తన కంటే ముందున్న వీసీలు దీని గురించి పట్టించుకోలేదని పలుమార్లు వీసీ పేర్కొన్నారు. ఇప్పటికైనా దానిపై సమగ్రత రావాల్సి ఉంది. అదీ కాలేదని సమాచారం. ఇప్పటికైనా వర్సిటీ పాలకులు శతాబ్ది ఉత్సవాల ముగింపును ఘనంగా నిర్వహించడానికి పూర్వ వీసీలు, పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలనే సూచనలు అందుతున్నాయి.

వారంలో అమృత్ 2.0 పనులకు టెండర్లు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: అమృత్ 2.0లో భాగంగా రాష్ట్రంలో 75 తాగునీటి ప్రాజెక్టులకు రూ.8వేల కోట్లు ఖర్చుతో చేపట్టనున్న పనులకు వారంలో టెండర్లు పిలుస్తామని పురపాలక శాఖ ఇంజినీరింగ్ చీఫ్ ప్రభాకర్ తెలిపారు. నర్సీపట్నంలో రూ.185.59 కోట్ల ఖర్చుతో తలపెట్టిన సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం ప్రతిపాదిత పనులను పరిశీలించేందుకు శుక్రవారం నర్సీపట్నం విచ్చేశారు. కోటవురట్ల మండలం యండపల్లి వద్ద ఏలేరు కాలువ నుంచి నీటిని తీసుకునే ప్రదేశం, నర్సీపట్నంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదించిన పెద్ద చెరువును పరిశీలించిన అనంతరం మాట్లాడారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధుల నుంచి 17 ప్రాజెక్టులకు రూ. 1500 కోట్లు ఖర్చు కాగల పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచామని వివరించారు. మురుగునీటి శుద్ధీకరణకు 25 ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు. ఇందుకు రూ. 2,575 కోట్లు వెచ్చిస్తామన్నారు. నర్సీపట్నం పెద్దచెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా అభివృద్ధి చేయడానికి జలవనరులశాఖ నుంచి ఇప్పటికే అనుమతి పొందామని వెల్లడించారు. డిసెంబరు నుంచి పనులు మొదలవుతాయని తెలిపారు. పట్టణంలో ప్రతి ఒక్కరికి ఈ ప్రాజెక్టు నుంచి 135 లీటర్ల చొప్పున శుద్ధజలం అందుతుందన్నారు. ఆయన వెంట సీఈ సుధాకర్, పర్యవేక్షక ఇంజినీర్లు కామేశ్వరరావు, నగేష్‌బాబు, ఈఈ దక్షిణామూర్తి, ప్రజారోగ్య డీఈఈ మహేష్, కమిషనర్ సురేంద్ర పాల్గొన్నారు.

డీఈఈ మహేష్‌కు సూచనలు ఇస్తున్న ఈఎన్‌సీ ప్రభాకర్

(c) eenadu

నేటి నుంచి రాష్ట్రస్థాయి అండర్-19 హాకీ పోటీలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నక్కపల్లిలో శనివారం నుంచి మూడు రోజులపాటు అండర్ 19 బాల బాలికల హాకీ పోటీలు నిర్వహించనున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత ఈ పోటీలు ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి అధికారులు పెదబొడ్డేపల్లి మార్గంలోని హాకీ మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. పోటీలు సోమవారంతో ముగియనున్నాయి. నక్కపల్లిలో వసతి ఏర్పాట్లను ఎస్‌.జీ.ఎఫ్‌. జిల్లా కార్యదర్శి పుష్పలత శుక్రవారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వసతి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కార్యదర్శి పుష్పలత తదితరులు

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి

ఋణగ్రహీత / హామీదారుల వివరములు:

1) నీలికుండి శ్రీనివాసరావు, తండ్రి: నాగేశ్వరరావు, వైష్ణవి ఎలక్ట్రికల్ & శానిటరీ బిజినెస్, డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.
2) M/s.వైష్ణవి ఎలక్ట్రికల్ & శానిటరీ తరపున యజమాని: నీలికుండి శ్రీనివాసరావు, తండ్రి: నాగేశ్వరరావు, బిజినెస్ చిరునామా: డి.నెం.1-143/08-26, యన్‌హెచ్-16 ప్రక్కన, పెదగుమ్మలూరు-531083, యస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా. నివాస చిరునామా: డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.
3) నీలికుండి అశ్వని, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.
4) నీలికుండి నాగేశ్వరరావు, తండ్రి: కొండయ్య, కన్‌స్ట్రక్షన్ బిజినెస్, డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్. రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.

సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద యన్.నాగేశ్వరరావు (హామీదారు) గారికి చెందిన ఆస్తుల విక్రయం గురించి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు

Ref : Loan Ageement No.TUNIBTF2205310001

1) ఇది మీకు తెలియజేయడానికి, మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు), గౌరవనీయులైన NLCT, చెన్నై యొక్క 09-11-2022న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో ఇచ్చిన ఆదేశం ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనం చేయబడినది. తదనంతరం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన "పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్" ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. మా రిజిస్టర్డ్ ఆఫీస్ శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ 6వ అంతస్తులో (లెవల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఔరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710 మరియు దాని శాఖలో ఒకటి తుని డి.నెం. 6-7-21/8, బాలాజీ రోడ్డు, తుని-533401, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.

2) సెక్యూర్డ్ క్రెడిటార్- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 19.08.2024 తేదీన డిమాండు నోటీసును అందించింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద 19.08.2024 తేదీనాటికి, రూ.43,70,779/- (అక్షరాల నలభై మూడు లక్షల డెభ్బై వేల ఏడు వందల డెభ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ / ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8తో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరమైన సురక్షిత ఆస్తులను తేది.23.04.2023 న స్వాధీనం చేసుకుంది మరియు చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం కార్యనిర్వాహక సహాయంతో ఆస్తులను తేది. 25.09.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీ లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
మీరు ఈ నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

షెడ్యూల్ ఆస్తి వివరములు

TUNIBTF2205310001 - నక్కపల్లి సబ్-రిజిస్టర్, డాక్యుమెంట్ నెం.3584/2022 ప్రకారం యన్.నాగేశ్వరరావు గారికి చెందిన స్థిరాస్తి వివరములు:
అనకాపల్లి జిల్లా, నక్కపల్లి సబ్-జిల్లా, యస్.రాయవరం మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయతీ మరియు గ్రామము, 3వ వార్డు, రేవు పోలవరం నుండి ఎడమవైపు పోవు రోడ్డు, పాత యస్.నెం.115, సమీప డి.నెం.3-45, న్యూ యస్.నెం.115/13 సందు య॥ 0.10 సెంట్లులో య॥ 0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్స్ లేదా 193.6 చ॥గ॥ లేదా 161.462 చ॥మీ॥ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోర్జ, దక్షిణం: రేవుపోలవరం నుండి పోవు రోడ్డు, పడమర: యస్.రాజు యొక్క స్థలము, ఉత్తరం : గోర్జ.

తేది: 17.11.2025 ప్రదేశం: కాకినాడ
సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు గురుకుల విద్యార్థినులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఉషారాణి శుక్రవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికల్లో అండర్-14 జట్టుకు పి.ప్రసన్నకుమారి, కె.అస్మిత, అండర్-17లో ఎస్.లాస్యకుమారి, కె.శాంతిభవాని, జె.విద్యాసాగరి, రాణి, అండర్-19లో పి. మేఘనాంజలి, బి.కృప ఎంపికయ్యారన్నారు. వీరంతా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగే పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారన్నారు. ఇదే పాఠశాలకు చెందిన పి.దుర్గాభవాని అండర్-19 కబడ్డీ జట్టులోకి జిల్లా తరఫున ఎంపికవడంతోపాటు పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన పోటీల్లో పాల్గొంది. వీరి జట్టు రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం సాధించిందని వివరించారు. విద్యార్థులను ప్రిన్సిపల్, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT CHODAVARAM.
S.O.P.5/2025

Between:-
Marisa Sai Laxmi @ Laxmi and others. ....Petitioners.
And
PMJJBY (SBI LIFE) and others. ... Respondents.

To,
1) PMJJBY (SBI LIFE Insurance Company Ltd., Central Processing Tower, 7th level, Seawood Grand Central, Mumbai-400706. email id: pmjjbyclaims@sbilife.co.in.
2) Andhra Pradesh Grameena Vikas Bank represented by its Branch Manager, Ravikamatham Village, Anakapalli District.
3) Marisa Appala Naidu son of Late Maharaju, aged about 30 years, residing at H.No.1, Gollalapalem Village, Ravikamatham Mandal, Marupaka, Anakapalli.

CLAIM / SUCCESSION NOTICE

The Petitioners filed the above petition to pass decree and judgment as to declare them as class-1 legal heirs of deceased Marisa Srinu, and order to grant the death benefits of Marisa Vara Lakshmi to the petitioners from the respondents 1 and 2.

That the above matter stands posted to dt.01-12-2025. Hence if any one are having objections regarding the disbursal of death benefits of Marisa Vara Lakshmi from the respondents 1 and 2 are hereby directed to appear either personally or through your counsel on that day, if you fail to appear on or before 10.30 are on DT. 01-12-2025 the matter will be proceeded in your absence. Chodavaram court.

OMMI V. GANGADHARA RAO
MBA, B.Tech., LLB.,
Advocate - AP / 2781/2022
Anakapalle. Cell: 7794944795
Chodavaram
Dt.15-11-2025.

బహిరంగ ప్రకటన

అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, సబ్బవరం గ్రామ కాపురస్తులు అయిన నా క్లయింట్ శ్రీ బాదిరెడ్డి సత్యనారాయణ గారి భార్య శ్రీమతి కనకలక్ష్మి గారి భోగట్టాపై ఈ దిగువ ప్రచురించబడిన బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది.

అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, సబ్బవరం శివారు గొర్లెవానిపాలెం గ్రామ కాపురస్తులు, గండి (లేటు) రామునాయుడు గారి కుమారులు 1) గండి దేముడుబాబు, ఇతని తమ్ముడు 2) గండి పైడంనాయుడు సదరు 1వ వారి కుమార్తెలు 3) గండి సంధ్య 4) గండి రాజేశ్వరి 5) గండి శ్రావణి మరియు 6) గండి హిందు జన ఆరుగురుపై నా క్లయింటు మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో ఓ.యస్. నెం. 376/2025 అను దావాను వేసివున్నారు. సదరు ఓ.యస్. నెం.376/2025, నా క్లయింట్ పైన తెలిపిన వారిలో 1వ వారు 3టు6 వ్యక్తులు పేరున తే.01-11-2023న సబ్బవరం జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 4719 టు 4722/2025గా రిజిష్ట్రీ కాబడిన స్థిరాస్తి గిఫ్టు డీడ్ సబ్బవరం టు చోడవరం రోడ్డుకు దక్షిణం నుండి ఉత్తర దిశగా తూర్పు నుండి పడమరకు 20 అడుగుల వెడల్పు గల రివాజు రహదారి వున్నదని, ఆ రివాజు రహదారి పైన తెలిపిన ఆరుగురు వ్యక్తులకు గల సర్వే నెం. 279/5,6,8,9 & 10లో వున్నదని రివాజు రహదారికై నా క్లయింటు పైన తెలిపిన 6గురిపై ఈ సూట్ ఓ.ఎస్ 376/2025 దావా చేసి వున్నారు.

కావున సదరు పైన తెలిపిన వారిపై ప్రస్తుతం ఓ.ఎస్ నెం.376/2025 వున్నందున సదరు దావా షెడ్యూలు స్థిరాస్తిని అమ్మచూపుతూ వున్నట్లుగా తెలిసినది. కావున ఎవ్వరేని సదరు దావా షెడ్యూలు ఆస్తి అనగా పైన తెలుపబడిన 4 గిఫ్ట దస్తావేజు ఆస్తి కొనిన యెడల, అటువంటి అమ్మకములు నా క్లయింటును బాధించవని అటువంటి అమ్మకాలు కోర్టు కేసుకు లోబడి వుండును అని ఇందుమూలముగా జనయావన్మందికి తెలియజేయడమైనది.

ఎ.వి.యస్. భవాని ప్రసాద్, అడ్వకేట్
డోర్ నెం: 12-5, గాంధీనగరం, అనకాపల్లి-531001
Cell: 9989328366

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు: కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. సమస్యలపై వివిధ శాఖల ఉద్యోగుల నుంచి 13 అర్జీలు స్వీకరించారు. న్యాయమైన, అవకాశం ఉన్న వాటిని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.సుబ్బలక్ష్మి, పర్యవేక్షకులు సురేశ్ నాయుడు, ఏఓ విజయ మార్, సిబ్బంది పాల్గొన్నారు. ★ వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల వినియోగంపై గ్రామీణ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవ గోడపత్రికలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో డిసెంబరు 10 వరకు మరుగుదొడ్ల దినోత్సవం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈఈ అనిల్ కుమార్, డీఈఈ సావిత్రి పాల్గొన్నారు.

ఉద్యోగి సమస్య వింటున్న కలెక్టర్ విజయకృష్ణన్

కొబ్బరి చెట్టుపై నుంచి పడి దింపు కార్మికుడి మృతి

కాశీంకోట: ప్రమాదవశాత్తు కొబ్బరి చెట్టుపై నుంచి జారిపడి దింపు కార్మికుడు మృతిచెందిన సంఘటన కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం దొంతికుర్రులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పాయకరావుపేట మండలానికి చెందిన కర్రి అప్పలరాజు(31) కొంతకాలంగా దొంతికుర్రులో సోదరుని వద్ద ఉంటూ కొబ్బరి దింపు పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం గ్రామంలో సమీపాన కొబ్బరి బొండాలు తీసేందుకు చెట్టు ఎక్కాడు. అదుపుతప్పి కిందపడటంతో తలకు బలమైన గాయమైంది. అంబులెన్సు సిబ్బంది వచ్చి పరీక్షించి మృతి చెందినట్లు గుర్తించారు. న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు మృతదేహంతో ఆందోళనకు దిగారు. ఎస్సై జ్యోతి వారితో చర్చించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కాట్రేనికోన ఎస్సై అవినాష్ తెలిపారు.


అప్పలరాజు (పాత చిత్రం)

ముగిసిన సాగర్ కవచ్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సముద్ర తీరం మీదుగా బాహ్యశక్తులు ప్రవేశించి అలజడులు సృష్టించే ఉగ్రవాదులను పట్టి చేయడానికి నిర్వహించిన సాగర్ కవచ్ శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. జిల్లాలోని తీర మండలాల్లో ఉన్న పోలీసులు పరవాడ ఎన్‌టీపీసీ, విశాఖలోని పోర్టు ప్రాంతాల్లో పట్టుబడ్డారు. సాగర్ కవచ్ విజయవంతమైందని పూడిమడక మెరైన్ సీఐ సింహాద్రినాయుడు తెలిపారు. మత్స్యకారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అనుమానిత సమాచారం అందివ్వాలని ఆయన కోరారు.

పూడిమడక తీరంలో విధుల్లో మెరైన్ సీఐ సింహాద్రినాయుడు, సిబ్బంది

అండర్-23లో 'ఆంధ్ర' విజయం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-23 క్రికెట్ పోటీల్లో ఆంధ్ర జట్టు 58 పరుగుల తేడాతో ఒడిశా జట్టుపై విజయం సాధించింది. శుక్రవారం బరోడాలో జరిగిన మ్యాచ్‌లో తొలుత ఆంధ్ర జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఎస్‌డీఎన్‌వీ ప్రసాద్ 103 (4×6, 6×6), ఎం. హేమంత్‌రెడ్డి 65, కె.ఎస్.ఎన్.రాజు 57 పరుగులతో సత్తా చాటారు. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఒడిశా జట్టు 47 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులో టి.ముండే 50 పరుగులు చేశారు. ఆంధ్ర బౌలర్ టి.సాయిగ్రాహత్ 3 వికెట్లు తీశాడు.

గెలుపొందిన జట్టు క్రీడాకారులు, నిర్వాహకులు

ఎస్‌డీఎన్‌వీ ప్రసాద్ (103 పరుగులు)

కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

కశింకోట: అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయులంతా కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని జిల్లా సైన్స్ అధికారి డి.కాళిదాసు సూచించారు. తాళ్లపాలెంలో మూడు రోజుల శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు, అటల్ టింకరింగ్ ఇన్‌ఛార్జిలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. కార్యశాలలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు వివరించాలన్నారు. వీరందరికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ జె.మెర్సీ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన విద్యార్థి తల్లిదండ్రులకు అప్పగింత

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట బీసీ బాలుర వసతి గృహం నుంచి అదృశ్యమైన విద్యార్థిని 48 గంటల్లో సీఐ అల్లు స్వామినాయుడు తల్లిదండ్రులకు అప్పగించారు. సీఐ అందించిన వివరాల ప్రకారం... స్థానిక డీపీఎన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి ఎజ్జల నరేంద్ర రెండు రోజుల క్రితం కనపడకుండా పోయాడు. వసతిగృహ అధికారులు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు సీఐ, ఎస్సైలు పి.మనోజ్ కుమార్, కె.లక్ష్మణరావు, కానిస్టేబుళ్లు రాజశేఖర్, గోపి మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. పద్మనాభగోదారి జిల్లా భీమవరం సమీపాన నీలకంఠపురంలో గ్రామస్థుల బాలుడిని గుర్తించి సమాచారం అందించగా సీఐ సిబ్బందితో వెళ్లి బాలుడిని స్టేషన్‌కు తీసుకువచ్చారు. సామాజిక సంక్షేమ శాఖ సహాయ అధికారి సుజాత సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు.

విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న సీఐ

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

రాంబిల్లి, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి శాఖ పరంగా కృషి చేస్తానని జిల్లా మత్స్యశాఖ అధికారిణి జి.విజయ హామీ ఇచ్చారు. మండలంలోని వాడనర్సాపురంలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. సార్సు ఎన్జీవో జిల్లా ప్రాజెక్టు మేనేజరు బందారు మంగమ్మ మాట్లాడుతూ మహిళా కార్మికుల జీవన పరిస్థితులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సముద్రం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మత్స్యకార నాయకులు వినతిపత్రం అందజేశారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి రవితేజ, పీఏసీఎస్ ఛైర్మన్ ఎరిపల్లి చిట్టిబాబు, మాజీ సర్పంచి చింతకాయల ఎర్రయ్య, మత్స్యకార నాయకులు చెల్లూరి నూకరాజు, నూకరాజు పాల్గొన్నారు.

గ్రావెల్ లారీ స్వాధీనం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అనకాపల్లి నుంచి గ్రావెల్‌తో అచ్యుతాపురం వచ్చిన లారీని రవాణా అధికారి శుక్రవారం కూడలిలో తనిఖీ నిర్వహించారు. నిబంధనల ప్రకారం 18 టన్నులే ఉండాల్సిన గ్రావెల్ 24 టన్నులు ఉండడంతో లారీని స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్ ఆవరణలో ఉంచారు. ఇదిలా ఉండగా అన్ని రికార్డులు, అనుమతులతో అచ్యుతాపురానికి గ్రావెల్ తీసుకొచ్చినా కొందరు రాజకీయ నాయకుల పేర్లు చెప్పి అడ్డుకుంటున్నారని లారీ యజమాని ఆరోపించారు.

ప్రియురాలి కోసం వివాహితుడి ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రికి తీసుకెళ్లిన భార్య

కశింకోట, న్యూస్‌టుడే: ప్రియురాలిని తీసుకుపోయారని, ఆమె తనను వదిలి వెళ్లిపోతుందని మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి, భార్య కళ్లెదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం కశింకోటలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు... విష్ణువర్ధన్ పెళ్లి తర్వాత ధనలక్ష్మితో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం సరితకు తెలియడంతో కొన్ని నెలలుగా ఏపినాపిలో అత్తామామల దగ్గరే ఉంటుంది. ఇటీవల విష్ణువర్ధన్ ధనలక్ష్మిని అక్కడి నుంచి తీసుకువచ్చాడు. ఆమె తల్లిదండ్రులు ఈనెల 16న అనకాపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. మిస్సింగ్ కేసు నమోదైంది. వీరిద్దరూ ప్రకారం జిల్లా పాయురావురంలో ఉంటున్నట్లు తెలుసుకొని పోలీసులు, ధనలక్ష్మి కుటుంబసభ్యులు వారి వద్దకు వెళ్లి ధనలక్ష్మిని తీసుకెళ్లిపోయారు. దీంతో విష్ణువర్ధన్ ఆటోలో ఎక్కించుకుని తీసుకెళ్లడంతో విష్ణువర్ధన్ సమీపంలోని దుకాణంలోకి వెళ్లి పురుగుల మందు డబ్బాను కొనుగోలు చేసి తాగేశాడు. భార్య సరిత, బంధువులు వెంటనే ఆటోలో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నాడు.

చికిత్స కోసం భర్తను ఆసుపత్రికి తీసుకెళ్తున్న భార్య సరిత, బంధువులు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయర్ సీలేరు ప్రాజెక్టు పోర్బే పవర్ కెనాల్ వద్ద బుధవారం గల్లంతైన గరిశెట్టి జగదీశ్వరరావు (25) మృతదేహం శుక్రవారం సాయంత్రం పోర్బే జలాశయంలో లభ్యమైందని ఎస్సై సాదిక్ తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు పోర్బే జలాశయం చూసేందుకు వచ్చారు. వారిలో ముగ్గురు ఈత కొట్టేందుకు కెనాల్‌లో దిగారు. ఇద్దరు క్షేమంగా బయటకు రాగా.. ప్రవాహ వేగానికి జగదీశ్వరరావు కొట్టుకుపోయారు. బుధవారం నుంచి గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం మృతదేహాన్ని గుర్తించారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	105	103
లైవ్	132	123
డ్రెస్డ్	191	216
స్కిన్‌లెస్	218	226

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Caravan Sales: Suitable for Farm House, Resorts & Staying Purpose. Price: 13 Lacs. ✆ 7675950509, 9885884213.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

BOYS HOSTEL FOR LEASE IMMEDIATELY
FULLY FURNISHED 5FLOORS with STRENGTH
Near GITAM University
Opp: Silver OAK School
YENDADA VIZAG
✆ 9010396396, 9390461426

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SELL
LAXMAN
✆ 9989908899 9030178636

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

గోల్డేజ్ హోమ్ & హస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సీ వ్యూ, ఏ.సి, గార్డెన్, టీజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086.

REAL ESTATE

GENERAL

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కువైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911.

మీ ప్లాట్స్‌ను అమ్మాలనుకుంటున్నారా అయితే ఈ రోజే సంప్రదించండి. DTCP & VUDA అప్రూవల్ ప్లాట్స్ మాత్రమే. డైరెక్ట్ కస్టమర్స్ మాత్రమే. ✆ 9885848582.

FLAT FOR SALE

GAJUWAKA

Gajuwaka & Aganampudi Flat for Sale 2BHK East & West Facings Contact Phone Number: 9392478947, 9100682263.

MVP COLONY

2300 SFt. Flat for Sale 3BHK East Facing @ Lawsonsbay Colony Visakhapatnam Contact Phone Number: 7382836588, 7396583399.

FLATS FOR SALE
READY TO OCCUPY
MVP COLONY
3 BHK each Flr. single Flat
2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG
9000922731 9866122731

MADDILAPALEM

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

PENDURTHI

1080 Sft. with Car Park, 2 B/R Luxury Flat, Sarada Peetam Back side, Pendurthy Police Station Down. 9866811112, 9642211112.

పెందుర్తి శారదాపీఠం దగ్గరలో 1080 Sft, W/F, 4th ఫ్లోర్, 2 BHK Flat & పెందుర్తి మెయిన్‌రోడ్, 5th ఫ్లోర్, 930 Sft, S/F, 2 BHK Flat (సింగిల్ ఫ్లాట్ 32 లక్షలు) అమ్మకానికి కలవు. ✆ 70755 53377.

SEETHAMMADHARA

East Facing 3BHK 5th floor fully furnished 2000 Sft, car parking & all amenities. Near Alluri Statue. Contact Ph: 8639774647

SUJATHANAGAR

3 BHK, 6yrs Old E/F 1350 sft. wood work, 100ft Road, 2 BHK, 1060 Sft. Grills 2Y old Sujathanagar ✆ 7997274447, 8639168165.

Just Pay 5L Own your Flat 2BHK 1000Sft. E/N facing 2yrs old F-Ceiling Lift CarPark Nr DAV School Sujathanagar.7075566399

GENERAL

2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.

A brand new 2 BHK flat in Endada for sale. Ready to Occupy. Owner Contact: Phone Number 7893503632.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121Sq.Yds. Cellar+G+1 Building for sale. North-East Facing. Exclnt Vastu - Prime Location Assured Rental. A.G.M.T. ✆ 9885824528.

GAJUWAKA

Gajuwaka B.C.Road 2 BHK &3 BHK Best Rental Income Property 300 Sq.Yd. 4 Cr, S+G+2 House for Sale. ✆ 9392478947, 9100682263.

GENERAL

పెందుర్తి- దొగ్గవానిపాలెం E/F 147చ॥గ॥ గ్రౌండ్ 2 BHK+ పైన ఓపెన్ సెల్లార్, 2 ఫ్లోర్స్ GVMC ప్లాన్ అప్రూవల్‌తో ఇల్లు అమ్మకం. ✆ 8125222119.

PLOT FOR SALE

ANANDAPURAM

Google Data Center @Tarluvada (IT-HUB) Premium Plots 40&60 Ft Roads Meni-Rest & Swimming pool, Bank Loan. ✆ 8309646918.

ANAKAPALLI

Google Data సెంటర్‌కి దగ్గర నీలకుండీలు కొండ్యాంలో VMRDA/ RERA అప్రూవ్డ్ Open Plots సేల్. బ్యాంకు లోన్ సౌకర్యం. Contact Ph: 9949375838.

ATCHYUTAPURAM

Vizag Economical Zone Atchutapuram - Yelamanchili 200 Ft Approching Rd. Commercial Plots Sale. VMRDA. ✆ 8639765271.

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact Phone Number: 9923879631.

BEACH ROAD

VUDA Approved 167 Sq.Yds. Near INS Kalinga Beach Road to 500 Mts. 30/50 Developed Area. ✆ 9949717045.

BHOGAPURAM

Highway Facing Thalluri Township & CMR Gold- Field N/E Corner & N/F, E/F 200, 267, 400, 533 Sq.yds Bank Loan Avl. ✆ 8309646918.

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ ఐనాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంక్‌లోన్ ఫెసిలిటీతో సేల్ Contact Phone Number: 7995105369.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.

KOTHAVALASA

కోహినూర్ హిల్స్ లేఅవుట్ కొత్తవలసలో 1200 గ॥ ప్లాటు (90x120) అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కొరకు డెవలప్మెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తిగల బిల్డర్స్ సంప్ర॥ 8885611779.

NAD కి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని ఆనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.

కొత్తవలసకి అతిచేరువలో ప్లాంటేషన్ సదుపాయంతో, రాయపూర్ హైవేకి దగ్గరలో ప్లాట్ అమ్మకమునకు కలవు. సంప్రదించండి. ✆ 9951611123.

KURMANNAPALEM

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్‌కి 1KM దూరంలో ఉన్న దేశపాత్రునిపాలెంలో 900గ. స్థలం మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్ అమ్మకం. 9849551282, 9963632244.

PENDURTHI

వేపగుంటకి 5KM, పెందుర్తికి 3KM పినగాడి పంచాయతీలో నార్త్, ఈస్ట్, సౌత్ ఫేసింగ్ బిట్లు 40ft,100ft రోడ్స్. Contact: 9704441006, 7661061837.

TAGARAPUVALASA

Thagarapuvalasa Y Jn, NH facing plots Ready to construct useful for duplex, hostel, commercial etc. ✆ 9992273747.

GENERAL

VMRDA Approved Plots for Sale. Spot Registration Nr. Bhogapuram, Anandapuram, Bheemili, Kothavalasa. Contact Ph: 8333747577.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

VMRDA ప్లాట్లు. తగరపువలస, దాకమర్రి, అచ్యుతాపురం. Google డేటా సెంటర్ చేరువలో. Please Contact Phone Number: 9246657272.

రుషికొండ మెయిన్‌రోడ్‌లో విజయలక్ష్మినగర్ లేఅవుట్‌లో 239 చ॥గ॥, 40 అ॥ రోడ్డు, 2 రోడ్ల కార్నర్, ప్లాట్ నెంబర్-69 (గజం 9,000) అమ్మకానికి కలదు. Contact Cell: 70755 53377.

81 చ॥గజాలు ఉడా అప్రూవ్డ్, ఇంటి స్థలము 11 లక్షలు అమ్మకంనకు కలదు. సింహాచలంకి 6KM దూరంలో దబ్బంద గ్రామం Cont: 8759199999.

TO LET

COMMERCIAL

BEACH ROAD

TO-LET
COMMERCIAL SPACE 3500SFT
1st & 5th Floor
Near Sai Baba Park
East Point Colony-Vizag
9848193359

MADHURAWADA

TO-LET
COMMERCIAL BUILDING
Banks, Clinics and Schools any purpose. Ready to Occupy
3Road Corner
P.M. Palem Last Bus Stop
Sai Priya Double Road
7569615383 9848147534

JOBS

WANTED
MARKETING MANAGER for an HOSPITAL at MADHURAWADA, Visakhapatnam.
Qualification: Any Degree with min. exp. of 2 years in Hospital.
CHANDRA MOULI
✆ 9492452491

Wanted *Project Manager *Accountant (F) *Logistics Faculty *IT Faculty *English & Soft Skills Faculty @ Srikalash Rushikonda. ✆ 8464848488.

Need Teaching Staff and Principal for ITI Anakapalli and Atchuthapuram. Salary: 15K/ 25K. Contact: 7032015042.

3S Solutions: Required Marketing Executives for Solar Company. Please Contact Phone Number: 70754 41639.

Wanted Female Telecallers Qualification any Degree, Age Limit: 25 to 45 years (Must be Married) Salary upto: 14000/-. Working Location: Master Minds College, Gajuwaka Vizag. Contact Phone Number: 92487 13330.

A well STD 34 yrs Company Requires MRKT Personnel M/F Age above 30 years. Fully/ Part time. 10th, Inter, Degree, PG & Retired EMP, Housewives. Earn 40K, 60K, 80K, per Unit sale. Gajuwaka(O). Cont Phone: 9346516388.

Wanted Telecallers and Managers for Reputed Company, M/F, Work at Anakapalli & Vizag. Salary 10 to 15 K. Ph: 7893465656.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 8309738469.

WALK-IN-INTERVIEW
A multi crore org. No.1 position in AP & TG as per job calender Fin. Year 2025-26 , 2nd Half appoint below positions in Vizag Region & Branches.
❖REGIONAL MANAGERS: 5 POSTS
Qlf: Retd. Grade-1 officers for State / Central in any Dept.
Yearly Package: 20 Lakhs (Salary + Allowances)
❖CHIEF ADMINISTRATIVE OFFICERS: 15 POSTS
Qlf: Working / Retd. in any Public / Pvt. Co's
Yearly Package: 12 Lakhs (Salary + Allowances)
NOTE: (1) Appoint immediately after selections (2) Training period: 1 Month (3) Attend with full Bio-Data (4) Interviews @ Office Premises
Interviews on 22nd & 23rd Nov. 2025
Con: M.B.N. SATYANARAYANA
DOCTORS COLONY, VSP
PH:9573222999

అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ సేల్ చేయుటకు డిజిటల్ మార్కెటింగ్ అనుభవం కలవారు (M/F) ఎగ్జిక్యూటివ్స్ మరియు టెలికాలర్ (F) కావలెను. మంచి జీతం. ఫోన్: 7075566399.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.

Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు,ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. Contact: 9989765615, 9912208283.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు కస్టమర్ రిలేషన్ మేనేజర్స్ కావలెను. VRS, LIC, Bankers, HouseWives ప్రాధాన్యత. నెలకు 50K to 90K వరకు సంపాదన. Contact Phone Number: 8333811444, 7093346128.

ప్రముఖ వాటర్ బోటిల్ ఇండస్ట్రీ యొక్క వాటర్ బోటిల్స్‌ను మార్కెటింగ్ చేయుటకు 2 వీలర్ కలిగిన స్త్రీ / పురుషులు కావలెను. Cont: 9849123546.

షర్ట్స్, జీన్స్ & T. షర్ట్స్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను 2 వీలర్ ఉన్నవారికి ప్రాధాన్యం కలదు. జీతం + కమీషన్ ఇవ్వబడును. Contact: 7386521199.

FACULTY/ TEACHERS

Wanted Pre-Primary, Primary Teachers, Ayas, Scavengers (Contract Basis) Sri Raghavendra School, Srinagar, GWK. ✆ 7095646444.

స్కూల్ టీచర్స్ & హెల్పింగ్ టీచర్స్ 20 నుండి 45 వయసున్న స్త్రీలు అర్జెంటుగా సంప్రదించండి. జీతం 15వేలు-25వేలు గాజువాక/ కూర్మన్నపాలెం. ✆8096767935.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ (Male) కావలెను. అచ్యుతాపురం, APIIC ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేయడానికి డ్యూటీ 12 గంటలు. Contact Phone Number: 9100988771.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

అనకాపల్లి
• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **రాజు వెడ్స్ రాంబాయి**, సత్య నారాయణ స్క్రీన్2: **రోడ్డు టు రివెన్స్**, పర్తిసాయి: **ప్రేమంటే**, షిర్డిసాయి: **గర్ల్‌ఫ్రెండ్**, రామచంద్ర: **12ఎ రైల్వేకాలనీ**, సత్య నారాయణ స్క్రీన్1: **పాంచ్‌మినార్**, వెంకటేశ్వర: **మఫ్టీ పోలీస్**, అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 **12ఎ రైల్వేకాలనీ**, స్క్రీన్-2: **ప్రేమంటే**

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గ ఎంపిక

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ఎలమంచిలిలో నిర్వహించారు. అధ్యక్షులుగా ఎ.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.భూషణం, కార్యదర్శులుగా ఎం.సత్యనారాయణ, కె. రామలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వస్త్ర సంచి వినియోగిస్తున్న మహిళను అభినందిస్తున్న జోనల్ కమిషనర్

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి

అనకాపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు వస్త్ర, నార సంచులు వినియోగించాలని జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి తెలిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. వస్త్ర, నార సంచులు వినియోగిస్తున్న వారిని ప్రత్యేకంగా పిలిచి అభినందించారు. ప్లాస్టిక్ నిషేధానికి అందరూ సహకరించాలని కోరారు. కాలువలు, రహదారులపై చెత్త, చెదారం వేయరాదన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టరు పరదేశినాయుడు, పారిశుద్ధ్య విభాగం ఇన్‌స్పెక్టరు అప్పారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో శుభ్రతపై క్లాప్‌మిత్రలకు శిక్షణ

ఎస్.రాయవరం: గ్రామాలు శుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ మీనా కుమారి తెలిపారు. గుడివాడలోని సంపద కేంద్రం వద్ద మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. సర్పంచి ధూళి శ్రీనుబాబు, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

పాయకరావుపేట గ్రామీణం: పీఎల్‌పురంలో పారిశుద్ధ్య కార్మికులకు పచ్చదనం - పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులను ఎంపీడీవో విజయలక్ష్మి ప్రారంభించారు. కార్యదర్శులు డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్, శివరామ్, వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: బాపిరాజు కొత్తపల్లిలో స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి పెట్ల లింగన్ననాయుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీఓ కూర్మారావు, గ్రామస్థులతో కలిసి వీధుల్లో చెత్తను, మురుగును తొలగించి శుభ్రం చేశారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎలమంచిలి గ్రామీణం: రేగుపాలెంలో శనివారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు.

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా గోపి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర సంయుక్తగా కార్యదర్శిగా అచ్యుతాపురానికి చెందిన కాయకూరి గోపి నియమితులయ్యారు. ఆర్య వైశ్య సంఘం ప్రతినిధుల సమావేశం శుక్రవారం విజయవాడలో జరిగింది. రాష్ట్ర కమిటీని ప్రకటించారు. మండలానికి చెందిన గోపికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కడంపై మండలానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆత్మకూరి రవి, శివకుమార్, కస్పబాబు, చందు తదితరులు గోపిని అభినందించారు.

ఆయుర్వేద వైద్యంతో శాశ్వత పరిష్కారం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని మళ్ల జగన్నాథ కల్యాణ మండపంలో రోటరీ క్లబ్, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. వైద్య శిబిరాన్ని ప్రముఖ వర్తకులు బీవీస్ గుప్తా, కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రామసత్యనారాయణ ప్రారంభించారు. ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. వైద్యులు చింతల జగదీష్, శ్రీనాథ్, స్వాతి వైద్యం చేసి, మందులు అందించారు. రోటరీక్లబ్ అధ్యక్షులు బుద్ద శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రకాశరావు పాల్గొన్నారు.

జీవీఎంసీ రెవెన్యూ అధికారిగా రమణ

అనకాపల్లి, న్యూస్‌టుడే: జీవీఎంసీ అనకాపల్లి జోన్ రెవెన్యూ అధికారిగా కొండ్రపు రమణ నియమితులయ్యారు. ప్రస్తుతం ఇదే కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఈయన్ను పదోన్నతిపై ఇక్కడ నియమించారు. ఇంతవరకు రెవెన్యూ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. రమణకు శుక్రవారం ఉద్యోగ సంఘ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: చట్టాలపై ప్రజలు విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ కోరారు. భాష్యం పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై ఆధ్వర్యాన శుక్రవారం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ ఎస్సై సావిత్రి, ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పడకేసిన ప్లాంట్లు
తాగునీటికి తీరని కష్టాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తాగునీటి కష్టాలు వేధిస్తున్నాయి. విద్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు గురవడంతో నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు.

» నక్కపల్లి మండలంలో 75 ప్రభుత్వ పాఠశాలున్నాయి. ఇందులో 40కి పైగా పాఠశాలల్లో సీఎస్‌ఆర్‌తో, ప్రభుత్వం ద్వారా శుద్ధజల తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేశారు. తర్వాత కాలంలో వీటి నిర్వహణపై అధికార యంత్రాంగం శీతకన్ను వేసింది. ఫలితంగా మరమ్మతుల బారిన పడ్డాయి. ఈ క్రమంలో కొందరు ఉపాధ్యాయులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అరకొరగా బాగు చేయించి వదిలేశారు.

ఇంటినుంచి సీసాలతో నీటిని తెచ్చుకున్న విద్యార్థినులు

» కొన్నాళ్లకే ఈ సమస్య మళ్లీ మొదటికి చేరింది. దీంతో చేసేదేమీ లేక చాలా చోట్ల విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాలతో నీటిని తెచ్చుకుని తాగుతున్నారు. ప్రధానంగా నక్కపల్లి బాలికోన్నత, ఉన్నత పాఠశాలలు, గొడిచెర్ల, చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలలు, దేవవరం, వేంపాడు, సీహెచ్‌ఎల్‌పురం, సీతంపాలెం, ఒడ్డిమెట్ట, ఉద్దండపురం తదితర ప్రాథమిక పాఠశాలలు ఇలా 25 చోట్ల ప్లాంట్లు మూలకు చేరాయి.

» కొన్ని పాఠశాలల్లో నెలల తరబడి ఇళ్లనుంచి తెచ్చుకుంటుండగా, మరి కొన్ని చోట్ల దాతల సాయంతో నిధులు వెచ్చించి డబ్బా నీటిని కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతున్నారు.

త్వరలోనే పరిష్కారం

పాఠశాలల్లో ఆర్వోప్లాంట్లు పనిచేయని వివరాలను సేకరించాం. అంత వరకు ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయమని ఆదేశించాం. కొన్ని ప్లాంట్లు సీఎస్‌ఆర్ కింద హెటిరో ఏర్పాటు చేసింది. ఈ సమస్యను సంబంధిత ప్రతినిధుల దృష్టికి తీసుకెళితే బాగు చేస్తామన్నారు. మిగిలిన వాటి వివరాలను ఉన్నతాధికారులకు పంపించాం. వీటికి త్వరలోనే తగు పరిష్కారం చూపుతామన్నారు.

– కె.నరేష్, ఎఈంఒ, నక్కపల్లి

ప్రసంగం అదిరింది.. బహుమతి దక్కింది

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ప్రసంగంతో అదరగొట్టారు. బహుమతులు దక్కించుకున్నారు. పాయకరావుపేటలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్ (సీబీఎస్ఈ)లో శుక్రవారం 'ఈనాడు, ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ల ప్రభావం' అనే అంశంపై విద్యార్థులు చక్కటి ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. దీనిలో కె.సిద్ధార్థవర్మ, సియా కుమారి, ఎస్.దీన బహుమతులు గెలుచుకున్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత సీహెచ్.వి.కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎంవీవీఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ఎ.అపర్ణ, ఎస్.ఎ.శైలజ తదితరులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న విద్యార్థిని

బహుమతులు అందుకున్న విద్యార్థులు

పేదలందరికీ పింఛన్లు

అనకాపల్లి: అర్హత ఉన్న ప్రతి పేదవానికి పింఛను మంజూరు చేస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం వినతులు స్వీకరించారు. గతంలో డీడీలు చెల్లించిన వారికి టిడ్కో ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కాశీనాయుడు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న పీలా

రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలు

అచ్యుతాపురం: రైతుల సంక్షేమం కోసం దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ ఆలోచన చేయడంలేదని, వ్యక్తిగత ఎదుగుదల కోసం వారిని వాడుకుంటున్నారని భారతీయ కిసాన్ సంఘం అఖిలభారత అధ్యక్షుడు జలగం కుమారస్వామి విచారం వ్యక్తంచేశారు. అచ్యుతాపురంలో శుక్రవారం కిసాన్ మహిళా మిత్ర రైతు సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. దీనికి హాజరైన ఆయన రైతులు పడుతున్న ఇబ్బందులను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు సైతం నిర్లిప్తంగా ఉన్నారన్నారు. 30 రకాలైన హానికరమైన మందులు, రసాయనాలు వినియోగించడంతో పంటలను సాగుచేయాలని సంఘ ప్రతినిధులు తీర్మానం చేశారు. ఆర్గానిక్ ఉత్పత్తులను పెంచాలని నిర్ణయించుకున్నారు. ఆడారి రెడ్డినాయుడు, శాస్త్రవేత్తలు శైలజా కొర్రా, భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి శంకర్‌గోవింద్, యల్లపు తులసీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన తాగునీటి సరఫరా

పైపులైన్లపై నిర్మించిన సిమెంట్ దిమ్మ

పెదరామభద్రపురం శివారు చిన్నరామభద్రపురం గ్రామానికి రెండు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి నీటి సరఫరా చేసే పైపులైన్లపై విద్యుత్తు సంస్థ సిబ్బంది నిర్లక్ష్యంగా గుంతలు తవ్వి నియంత్రిక ఏర్పాటుకు సిమెంట్ దిమ్మె నిర్మించారు. దీంతో పైపులు పగిలిపోయి నీరు సరఫరా నిలిచిపోయింది. సుమారు రెండు వందల మంది గ్రామంలో నివాసం ఉంటున్నారు. తాగునీటికి సమీపంలోని నేలబావులు, చేతి బోర్లను ఆశ్రయిస్తున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పాయకరావుపేట గ్రామీణం

కాలనీకి చేరే దారేది?

వైకాపా హయాంలో పాయకరావుపేట, అరట్లకోట తదితర గ్రామాలకు చెందిన వారికి మండలంలోని పి.ఎల్.పురం గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో కొండ పక్కన ఇళ్ల స్థలాలు కేటాయించారు. కాలనీకి చేరుకునేందుకు గ్రామం నుంచి గ్రావెల్ రహదారి ఏర్పాటు చేశారు. కొండవాలు ప్రాంతానికి వెళ్లేదారిని చదును చేసి రోడ్డుగా మార్చేశారు. ప్రస్తుతం రోడ్డుపై రాళ్లు తేలాయి. వర్షంతో రోడ్డు కోతకు గురైంది. రాత్రిపూట చీకటిలో వెళ్లేందుకు నానా పాట్లు పడుతున్నారు. సీతారాంపురం, నామవరం, గోపాలపట్నం, ఎస్.నర్సాపురం గ్రామాల్లో [illegible] వీరి రోడ్డుపై దృష్టి సారించలేదు. దీంతో కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

పి.ఎల్.పురంలో జగనన్న కాలనీకి వెళ్లే రోడ్డు దుస్థితి

రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభం



పట్టణంలోని చేపల బజారు వీధిలో స్థానిక తాగునీటి పథకం సమీపాన రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. స్థానికులు, వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్తు స్తంభం కనిపించక ఒక్కోసారి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు, మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్తంభాన్ని రహదారి పక్కకు మార్చి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, లక్ష్మీదేవిపేట(అనకాపల్లి)

సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిపెట్టాలి

రాంబిల్లి: సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గొట్టుముక్కల శిరీష ఆదేశించారు. ఆమె అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. పలు శాఖల అధికారులు తమ నివేదికలను సభలో చదివి వినిపించారు. తాగునీరు, విద్యుత్తు సరఫరాలో నెలకొంటున్న సమస్యలను కొందరు ప్రస్తావించారు. ఉపాధి పథకం నిధుల వివరాలు వెల్లడించాలని సభ్యులు కోరారు. జడ్పీటీసీ సభ్యుడు దూళి నాగరాజు, ఎంపీడీఓ జయమాధవి పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరకుల పంపిణీ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఉన్న కాలనీలో సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి కుటుంబానికి మంచం, చీర, దుప్పటి, కంచాలు, గ్లాసులు, గిన్నెలు, మిఠాయిలను అందజేశారు. భజన మండలి కన్వీనర్ రమేష్ బాబు, యాజ్ఞవల్క్యశర్మ, రమణరాజు, సూరపు రాజు, లక్ష్మీపతిరాజు, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా నక్కపల్లి ప్రభుత్వాసుపత్రిలో స్థానిక సత్యసాయి భజన మండలి ప్రతినిధులు శుక్రవారం రోగులకు రొట్టె, పాలు పంపిణీ చేశారు. ఉదయం గ్రామంలో నగర సంకీర్తన చేపట్టారు.

పాయకరావుపేటలో...

భక్తిశ్రద్ధలతో గౌరీపరమేశ్వరుల ఊంజల్‌సేవ

నెహ్రూచౌక్ (అనకాపల్లి): పట్టణంలోని గవరపాలెం గౌరీ పంచాయతన దేవాలయంలో శుక్రవారం రాత్రి గౌరీపరమేశ్వరుల ఊంజల్‌సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ, సూర్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఊంజల్‌సేవలో మళ్ల అప్పలనాయుడు, ఇందిర దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. గౌరీ సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామసత్యనారాయణ, గౌరీ గీతా మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి

కార్తిక మాసం చివరి రోజు శుక్రవారం పోలి పాడ్యమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలువలు, చెరువులు తెల్లవారుజాము మూడు గంటల నుంచే దీపాలు వదిలారు. స్థానిక శివాలయాలకు చేరుకుని దీపారాధన నిర్వహించారు. దీపాల వెలుగులో తాండవ బంగారుశోభను సంతరించుకుంది. నక్కపల్లి మండలం ఉపమాక బంధుర సరస్సు దీపకాంతుల్లో మెరిసిపోయింది. గవరపాలెం భోగలింగేశ్వరస్వామి ఆలయంలో అభిషేకం నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమాన్ని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రాంకీ ప్రారంభించారు. అచ్యుతాపురం మండలం పూడమాంబిక ఆలయం వద్ద నెల రోజులుగా జరుగుతున్న అన్నసమారాధన ముగిసింది. ఆలయం వద్ద అయ్యప్ప స్వామి అంబలంపూజ నిర్వహించారు. మునగపాక అయ్యప్పస్వామి ఆలయం వద్ద కృష్ణంరాజుచానల్‌లోను, సంతబయల అనకాపల్లి ఆవకాలువలో, ఉమ్మలాడ వద్ద శారదానదిలో దీపారాధన చేశారు. అనకాపల్లి పరశురామ్‌పేటలోని ఉమా రామలింగేశ్వరాలయం ఆలయాన్ని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

– న్యూస్‌టుడే బృందం

తాండవ నదిలో కట్రాళ్లకొండ వద్ద..

మునగపాకలో..

దీపకాంతుల్లో ఉపమాక చెరువు

మార్గశిర మాసోత్సవాల ప్రారంభం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ ఛైర్మన్ కొఠారు సాంబశివరావు ఆధ్వర్యంలో కొఠారు కుటుంబీకులు తొలి పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ వ్యవస్థాపకులు వర్రే నూకినాయుడు, సావిత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1008 మంది మహిళలతో అమ్మవారికి జలాభిషేకం చేశారు. అర్చకులు కోటేశ్వర శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కొఠారు కొండబాబు, పిల్లా రాము, సూర్యప్రకాశరావు, కొసిరెడ్డి నాగు, పుల్లా నాని పాల్గొన్నారు.

EP No. 28/2019 OS No. 172 of 2013
D.Hr. and J.Dr.
వేలం ప్రకటన
D.Hr. Rs. 4,00,000/-
Rs. 11,70,000/-
Rs. 35,10,000/-
(By Order of the Court)
PSRC పట్నాయక్,
సెల్: 9491997309

ప్రతి వినతి పరిష్కరిస్తాం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిష్కరిస్తామని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. ఎలమంచిలి తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అర్జీదారులు తరలి వచ్చి వినతులు అందించారు. ఎలమంచిలి పైవంతెన వద్ద నుంచి ప్రత్యేకంగా రోడ్డు నిర్మించాలని ఆడారి రమణబాబు వినతి అందించారు. పట్టణ పార్టీ శాఖ అధ్యక్షులు గొర్లె నానాజీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి దూళి రంగనాయకులు, కరణం రవికుమార్, సర్పంచి ఇత్తంశెట్టి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఛైర్మన్ నాగేశ్వరరావు

పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

రాంబిల్లి: పీఏసీఎస్ ఛైర్మన్, డైరెక్టర్లు రైతులకు మెరుగైన సేవలు అందించాని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు కోరారు. స్థానిక పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛైర్మన్‌గా ఎరిపల్లి చిట్టిబాబు, డైరెక్టర్‌లుగా ఉరిటి నానాజీ, దూళి రమణ బాధ్యతల స్వీకరించారు. తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు లాలం శ్రీభరత్, రాష్ట్ర లైవ్‌స్టాక్ డైరెక్టర్ భూపతిరాజు వర్మరాజు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపేట పైవంతెన నిర్మాణంపై సర్వే

అనకాపల్లి, న్యూస్‌టుడే: లక్ష్మీదేవిపేట రైల్వే పైవంతెన నిర్మాణానికి అవసరమైన స్థలాలపై సర్వే చేపట్టాలని రెవిన్యూ, జీవీఎంసీ అధికారులను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశించారు. స్థానిక గుండాల కూడలిలోని జీవీఎంసీ భవనంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఎక్కువ మంది నష్టపోకుండా మూడు ప్లాన్‌లు సిద్ధం చేయాలన్నారు. జీవీఎంసీ ఆవరణలోని కంపోస్టు యార్డు తరలింపునకు అవసరమైన స్థలాలు పరిశీలించాలని సూచించారు. జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు మంజూరైనా రహదారులు, కాలువల నిర్మాణంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆర్డీవో ఆయిషా, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఈఈ ఎస్.శేఖర్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలా మారిందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) పేర్కొన్నారు. పట్టణంలోని రింగురోడ్డు జనసేన కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనకాపల్లి పట్టణ, నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మందికి రూ. 3,41,619 సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెహ్రూచౌక్ (అనకాపల్లి): తుమ్మపాలలో శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. గ్రామంలో బుద్ద ఆదిలక్ష్మికి రూ 1.20 లక్షలు, సిరసపల్లి గోవిందమ్మకు రూ.20 వేలు చెక్కులను ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరరావు, మాజీ సర్పంచి కర్రి బాబీ అందజేశారు. జనసేన నాయకులు బొడ్డపాటి రామ్‌కుమార్, గంగుపాం జగదీష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722
ఎలమంచిలి- 80085 74726
పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: చదువుల వారివీధిలో మురుగు కాలువలో నీరు పారడం లేదు. శుభ్రత పనులు చేపట్టక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. – సుబ్రహ్మణ్యం, అనకాపల్లి, ✓: శుభ్రత పనులు చేసి సమస్యను పరిష్కరిస్తాం. – రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: నూకాలమ్మ ఆలయం సమీపంలోని చాకలిపేటలో కుళాయి నీరు సరిపడా రావడం లేదు. – బి.రమణమ్మ, అనకాపల్లి, ✓: పరిశీలించి సమస్య పరిష్కారంపై దృష్టిసారిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని స్టేషన్ రోడ్డులో ఆక్రమణలు పెరిగిపోయాయి. రోడ్డుకి రెండువైపు ఖాళీ స్థలాలు ఆక్రమించడం వల్ల వాహనాలు రోడ్డుపై నిలపాల్సి వస్తోంది. – ఎం.రామారావు, ✓: పోలీసుల సహకారంతో ఆక్రమణలు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. వాహన చోదకులు ఇబ్బంది లేకుండా చేస్తాం. – ప్రసాదరాజు కమిషనర్ ఎలమంచిలి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని తాండవ వంతెనపై దీపాలు ఏర్పాటు చేయాలి. చీకటిగా ఉంటోంది. రాత్రి తొమ్మిది దాటిన తర్వాత ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. – ఐ.తేజ, స్థానికుడు, ✓: వంతెనపై కొత్తగా దీపాల ఏర్పాటుకు చర్యలు చేపటడతాం. – కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: ప్రశాంతినగర్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీనిలో విషసర్పాలు తిరుగుతున్నాయి. రోడ్లపై నడవలేకపోతున్నారు. – పి.కృష్ణ, స్థానికుడు, ✓: స్థలాల యజమానులకు తాఖీదులు జారీ చేస్తాం. పిచ్చిమొక్కలు తొలగించేలా చర్యలు చేపడతాం. – కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పీఎల్ పురంలో జగనన్న కాలనీకి వెళ్లే దారి అభివృద్ధి చేయాలి. చినుకు పడితే ఈ మార్గం చిత్తడిగా మారుతోంది. ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించాలంటే అవస్థలు తప్పడం లేదు. – రాంబాబు, కాలనీ వాసి, ✓: ప్రజాప్రతినిధులతో చర్చించి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శివరాం, కార్యదర్శి

?: పట్టణంలోని చెత్త తరలించే వాహనాలు మరమ్మతుకు గురై మూలకు చేరాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో చెత్త తరలింపులో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాహనాలు బాగు చేయించి అందుబాటులోకి తెవాలి. – నూకరాజు, పాయకరావుపేట, ✓: జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాహనాలు బాగు చేయించి సమస్య తీర్చుతాం. – డేవిడ్, పంచాయతీ ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాల్తేరులో దశాబ్దాల క్రితం వేసిన రోడ్లన్నీ రూపుకోల్పోయాయి. ముఖ్యంగా ఆంజనేయస్వామి విగ్రహం ఎదురుగా ఉన్న వీధుల్లో రోడ్లపై రాకపోకలు గగనంలా మారాయి. వర్షం వచ్చిందంటే చెరువులనే తలపిస్తున్నాయి. డ్రైనేజీల్లో మురుగు బయటకు పోవడం లేదు. – శ్రీనివాసరావు, వ్యాపారి, పాల్తేరు, ✓: గ్రామీణ ప్రాంతాల్లో దశలవారీగా రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. – డేవిడ్, డిప్యూటీ ఎంపీడీఓ

ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వాలు మారుతున్నా ప్రజా సమస్యలకు మోక్షం కలగనందున, ప్రజా సమస్యలు పరిష్కరించే వరకు వివిధ రూపాల్లో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. అనకాపల్లిలో ఇటీవల మరణించిన జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు సంస్మరణ సభ జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై 26న నిరసన

కొత్తూరు (అనకాపల్లి): రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు రైతు సంఘాలు సిద్ధం కావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. దిల్లీలో రైతు ఉద్యమానికి అయిదేళ్లు అవుతున్న సందర్భంగా 26న నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని ప్రకటించారు.

(c) eenadu

నాతవరంలో ఆక్రమణలు తొలగిస్తున్న జలాశయం అధికారులు

కాలువల ఆక్రమణలపై కొరడా

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరంలో తాండవ ఎడమ ప్రధాన కాలువ వెంబడి పలువురు ఆక్రమణలకు పాల్పడుతున్నారు. రాత్రి వేళల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు ఏఈ, శ్యామ్ బృందం శుక్రవారం ఆక్రమణలు గుర్తించేందుకు సర్వే చేపట్టారు. గుర్తించిన ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. కాలువగట్లు ఆక్రమణలపై ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించినట్లు డీఈ అనూరాధ తెలిపారు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

సందడిగా ముత్యాలమ్మ పండగ

కె.కోటపాడు, న్యూస్‌టుడే: పోడుగుపాలెంలో ముత్యాలమ్మ తల్లి పండగ శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం కార్యక్రమం ఆకట్టుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** గోపికల గోవా ట్రిప్, అట్టా కాదరా శివ, సీతా ప్రయాణం కృష్ణతో, లవ్ ఓటీపీ, మా ఊరి వెంకన్న **ఆడి 2:** ది గర్ల ఫ్రెండ్, సంతాన ప్రాప్తిరస్తు **ఆడి 3:** కాంత, **ఆడి 4:** శివ, రోలుగుంట సూరి, జిగిరిస్ **బంగార్రాజు:** ప్రీ వెడ్డింగ్‌షో **రాజు:** జింగిరి **చోడవరం:** **శ్రీసాయిలక్ష్మి:** కాంత **సాయిలక్ష్మి:** శివ, **పూర్ణ:** 12ఎ రైల్వే

శ్రుతిమించితే అనర్థాలు

ఉపన్యాసం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: చరవాణి వాడకం హద్దులో ఉంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందని శృతిమించితే పలు అనర్థాలతో జీవితాలు నాశనమవుతాయని విద్యార్థులు తమ ప్రసంగాల్లో వివరించారు. ఇక్కడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల (మున్సిపల్)లో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం 6వ నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు ఏర్పాటయ్యాయి. 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీలో చరవాణి వినియోగించాలని మంచి చెడులను విద్యార్థులు చక్కగా విశ్లేషించారు. న్యాయనిర్ణేతగా ఉపాధ్యాయుడు అల్లు అప్పారావు వ్యవహరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వి.శరణ్య, కె.మురళిస్వామి, ఆర్.ఎల్లేశ్వరిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లు అప్పారావు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు అల్లు అప్పారావు

కొత్త చట్టాలపై కేజీబీవీలో అవగాహన

రావికమతం, న్యూస్‌టుడే: గర్నికం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రావికమతం పోలీసులు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. కేజీబీవీ బాలికలకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన న్యాయ చట్టాలు, బాల్య వివాహాలు, మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు వంటి అంశాలపై రావికమతం ఎస్సై రఘు వర్మ అవగాహన కల్పించారు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కొత్తకోట సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై రఘు వర్మ తెలిపారు.

కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రఘు వర్మ

ఏంటీ దారుణం?

బ్యాంకు నోటీసులపై గిరిజనుల ఆవేదన

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అవురువాడ పంచాయతీ పరిధిలో సుమారుగా 14పైగా గిరిజన గ్రామాలు ఉన్నాయి. ఇక్కడి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వెలుగు సిబ్బందిగా పనిచేస్తున్న ఇద్దరు దంపతులు ఆర్థికమోసానికి పాల్పడ్డారు. గిరిజనుల పేరుమీద డ్వాక్రా రుణాలు తీసుకొని అక్కడి నుంచి ఉడాయించారు. ప్రస్తుతం ఆ డబ్బును చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి నోటీసులు అందుతుండటంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

★ కింతలి గ్రామానికి చెందిన అవురువాడ పంచాయతీ పరిధిలో పలు గ్రామాలకు రావాడ కొండబాబు, దేవదమ్మ వెలుగుశాఖలో వీవోఏలుగా పని చేసేవారు. గిరిజనులకు రుణాలు మంజూరైన ప్రతిసారి వారి నుంచి తలో రూ.2000 చొప్పున తీసుకునేవారు. అమాయక గిరిజనులు ఎందుకు, ఏమిటనే కారణాలు అడకుండానే ఆ మొత్తాన్ని ఇచ్చేవారు.

★ 2023లో సీతబందల, దేవరాడ, కాగిత, చిన్నగొర్రిగెడ్డ పెదశారద పలు గ్రామాల్లో శ్రీనిధి, బ్యాంక్ లింకేజీ లోన్లు, సీఎఎస్, ఉన్నతి, పట్టాలపై రుణాలు, గృహనిర్మాణాలపై లోన్లు ఇప్పించుకుంటా సంతకాలు చేయించుకొని వారికి తెలియకుండానే సుమారుగా రూ.60లక్షల వరకు దోచుకున్నారు. ఏళ్ల గడుస్తున్నా ఈ రుణం చెల్లించకపోవడంతో బ్యాంక్ యాజమాన్యం తాఖీదులు జారీ చేసింది. దీంతో వీవోఏను పలుమార్లు బ్యాంకుకు తీసుకెళ్లి ఈ విషయమై నిలదీస్తే చెల్లిస్తానని చెప్పుకుని అప్పగించి తప్పించుకున్నారు. ఇటీవల మళ్లీ నోటీసులు రావడంతో మోసానికి పాల్పడిన దంపతుల కోసం వెతికినా వారి ఆచూకీ ఎక్కడా లభించలేదు.

సొమ్ము కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఎదుట నిరసన

కాజేసిన సొమ్ము వివరాలు..

పెద శారాడ గ్రామంలో వసుందర గ్రూప్ నుంచి సుమారుగా రూ.10 లక్షలు, కాగిత గ్రామంలో ఎత్తుల అప్పరావు నుంచి హౌసింగ్‌లోను రూ.3 లక్షలు, సీతలబందల గ్రామంలో నాలుగు డ్వాక్రా గ్రూపులకు సీఎఫ్ఐ, ఉన్నతి, శ్రీనిధి, బ్యాంక్ లింకేజ్ పథకాల నుంచి రూ.20 లక్షలు, బాలమ్మ, ఉల్లి గున్నమ్మ, హౌసింగ్ లోను కింద సుమారుగా రూ.5లక్షలు, భూపట్టాలపై లోన్లు రూ.2.30 లక్షలు, చిన గొర్రిగెడ్డ గ్రామాల్లో రెండు డ్రాక్వా సంఘాల వద్ద నుంచి రూ.3 లక్షలు ఇంకా ఇలాంటివి ఉన్నా పలువురు బయటకు రాలేదు.

లావాదేవీలు నిలిపివేశారు.. డ్వాక్రా, ఉన్నతి, సీఎఫ్ఐ, బ్యాంక్ లింకేజీ లోన్లు, భూపట్టాలు, గృహాలపై రుణాలకు తీసుకున్న సంగతికూడా ఆ గిరిజనులకు తెలియదు. ముఖ్యంగా డ్వాక్రా సంఘాల ఖాతాల నుంచి డబ్బు కాజేసి గుట్టుచప్పుడు కాకుండా ఉన్నారు. బ్యాంకు లెక్కల ప్రకారం తీసుకున్న రుణాన్ని తిరిగిచెల్లించాలంటూ ఖాతాదారులకు సమాచారం అందించారు. తీసుకోని రుణాన్ని చెల్లించడానికి గిరిజనులు నిరాకరించడంతో ఆయా ఖాతాలను నిలిపివేశారు. దీంతో ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన సొమ్ము రావట్లేదు. ఇంకొందరికైతే ఉపాధిహామీ వేతనాలు కూడా తీసుకోలేక అయోమయంలో పడ్డారు.

నిరాడంబరంగా ఐఏఎస్ అధికారుల వివాహం

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: జీవితంలో ఒక్కసారి చేసుకునే వివాహ వేడుక.. కలకాలం గుర్తుండిపోవాలంటూ రూ.కోట్లు ఖర్చు చేస్తున్న నేటిరోజుల్లో ఐఏఎస్ అధికారులు నిరాడంబరంగా వివాహం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తిరుమణి శ్రీపూజ, మేఘాలయ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఆదిత్యవర్మ కుటుంబీకులు, అత్యంత సన్నిహితుల మధ్య వివాహం చేసుకున్నారు. శుక్రవారం విశాఖపట్నంలోని సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకున్నారు.

యువ ఐఏఎస్‌లు తిరుమణి శ్రీపూజ, ఆదిత్యవర్మ

పిల్లలకు సామగ్రి వితరణ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా సత్యసాయి భక్తులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సింహాచలంకు చెందిన సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధి సాయి భావనారావు మండలంలోని గరిశింగి శివారు రేగుల బంద ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంచాలు, గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కిల్లి సన్యాసినాయుడు, ఉపాధ్యాయుడు చికిరి సింహాచలంనాయుడు, ఆదిరెడ్డి దిన కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

కంచాలు, గ్లాసులు చూపిస్తున్న విద్యార్థులు

అయ్యన్న చొరవతో బాలికకు శస్త్రచికిత్స

చికిత్స పొందిన బాలిక వహిదాబేగం

గొలుగొండ, న్యూస్‌టుడే: శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు చొరవతో ఓ బాలిక ప్రాణం నిలబడింది. గొలుగొండ మండలం బీడిగుమ్మలకు చెందిన 11ఏళ్ల షేక్ వహిదాబేగమ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. మైనార్టీ వర్గానికి చెందిన తల్లిదండ్రులు తమ బిడ్డను విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా గుండెకు రంధ్రం ఉందని పరీక్షల్లో నిర్ధారించారు. ఇందుకు సుమారు రూ.5లక్షలు ఖర్చవుతుందని చెప్పారు. పేదకుటుంబానికి చెందిన వారికి అంతసొమ్ము ఖర్చుచేసే సామర్థ్యం లేక సమస్యను స్థానిక తెదేపా నాయకులు కామిరెడ్డి గోవింద, షేక్ అజీజ్‌కు చెప్పారు. వారు వెంటనే అయ్యన్న సతీమణి పద్మావతికి విషయం తెలపగా వియయాన్ని ఆమె సభాపతి దృష్టికి తీసుకెళ్లారు. బాలికను తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు పంపించి శస్త్రచికిత్స చేయించారు. ప్రస్తుతం వహిదాబేగమ్ ఆరోగ్యం నిలకడగా ఉండడంతో అయ్యన్నకు బాలిక తల్లిదండ్రులు బషీర్, భాషా ధన్యవాదాలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజావేదిక ద్వారా సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో నియోజకవర్గ స్థాయి ప్రజావేదిక నిర్వహించారు. ముందుగా గ్రామాలకు సంబంధించి పెద్దలు మాట్లాడుతూ ఎం.కోటపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో రామాలయం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఏడు సెంట్లు స్థలం ఉంటే రామాలయానికి రూ.25 లక్షలు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో మాడుగులకు నర్సీపట్నం, విజయనగరం, బస్సులు వచ్చేవని, పాడేరు బస్సులు మాడుగుల మీదుగా నడపకపోవడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు, కార్యదర్శి పుప్పాల రమేష్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు శివాజీ, మండల భాజపా అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకొని, వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

పడకేసిన శిక్షణ

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత కుట్టు శిక్షణ ముణ్నాళ్ల ముచ్చటగా మారింది. మూడు నెలల కిందట బీసీ రోడ్డులోని నూకాంబిక కల్యాణ మండపంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు కుట్టు శిక్షణ ఏర్పాటుచేశారు. అప్పట్లో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అట్టహాసంగా ప్రారంభించారు. తొలి విడతలో కుట్టు శిక్షణ ముగిసింది. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో మహిళలు ఎవరూ ఆసక్తి కనబరచడంలేదు. ఎంపీడీఓ ఆంజనేయులు వద్ద ప్రస్తావించగా తొలివిడత శిక్షణ కార్యక్రమం పూర్తయిందని త్వరలోనే రెండో విడత శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు.

చోడవరం నూకాంబిక కల్యాణ మండపంలో నిరుపయోగంగా ఉన్న కుట్టుమిషన్లు

మరమ్మతులకు నిధులు మంజూరు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పెదబొడ్డేపల్లి మార్కెట్‌యార్డులో శిథిలమైన దుకాణాలు, గోదాముల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. టెండర్లు ఖరారు కావడంతో శుక్రవారం పనులకు శ్రీకారం చుట్టారు. 24 దుకాణాల షట్టర్లు, పైకప్పులు, ఫ్లోరింగ్ మరమ్మతుకు రూ.14.63 లక్షలు, అగ్నిప్రమాదానికి గురైన 360 మెట్రిక్‌టన్నుల సామర్థ్యం కలిగిన గోదాముల పునరుద్ధరణకు రూ.14 లక్షలు, కార్యాలయ భవనానికి రంగులు వేసేందుకు రూ.3 లక్షలు, ఐదు గోదాముల మరమ్మతులకు రూ.8 లక్షలు మంజూరయ్యాయని కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ తెలిపారు. వైస్‌ఛైర్మన్ చిటికెల కన్నయ్యానాయుడు, కార్యదర్శి ఎన్.భువనేశ్వరి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక నేడు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నర్సీపట్నం తాలూకా యూనిట్ కార్యవర్గ ఎన్నిక ఈనెల 22న నర్సీపట్నం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో జరగనుంది. ఈ విషయాన్ని ఎన్నికల అధికారి జి.గంగాధర్ తెలిపారు. నాతవరం, నర్సీపట్నం మండలాల్లోని పంచాయతీరాజ్, గ్రామీణనీటి సరఫరా విభాగం, మండల పరిషత్తు, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులంతా పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రత్యేక మెగా గ్రామసభలు నేడు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కమిషన్ పీఆర్, ఆర్డీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా శనివారం ప్రత్యేక మెగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో మురళీకృష్ణ తెలిపారు. ఈ గ్రామసభలో ఈకేవైసీ పూర్తికాని జాబ్‌కార్డుపైన, ఇప్పటి వరకు తొలగించిన జాబ్‌కార్డు వివరాలు ఇప్పటికే ఈకేవైసీ పూర్తయిన కార్డుల వివరాలు ప్రజలకు తెలియజేయజేస్తామన్నారు. జాబ్‌కార్డు తొలగిన వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పాలకేంద్రం భవనానికి శంకుస్థాపన

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని కొండెంపూడిలో నూతన పాల కేంద్రం భవన నిర్మాణం పనులకు విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. విశాఖ డెయిరీ ఛైర్మెన్ ఆడారి ఆనందకుమార్ తీసుకొచ్చిన జపాన్ జికా ప్రాజెక్టు కింద రూ.5 లక్షలతో కొండెంపూడిలో నూతనంగా పాల సొసైటీ భవనంను నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక పాల సంఘం అధ్యక్షుడు, సర్పంచి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న గేదెల సత్యనారాయణ

భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : పోలి పాడ్యమి పర్వదినం సందర్భంగా శారదానదీ తీరం కార్తిక దీపాలతో శుక్రవారం వేకువజాము దేదీప్యమానంగా కనిపించింది నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం నది ఒడ్డున ప్రత్యేక పూజలు చేశారు.

వేచలంలో గంగాహారతి : కోడూరు వెంకటరావు భవాని పిలుపు మేరకు మండలంలోని వేచలంలో తొలిసారిగా గంగాహారతి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామంలో మహిళా భక్తులు పసుపు, కుంకుమ వేసిన జలంతో కలశాలను తీసుకుని శారదానది ఒడ్డుకి చేరుకున్నారు.

చోడవరం గౌరీశ్వరాలయం వద్ద అన్నసమారాధన..

అనంతరం శారదానదికి గంగాహారతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో భవాని భక్తులతో పాటు ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డి శ్రీలక్ష్మి, బోయిలకింతాడ సర్పంచి బూరె బాబూరావు, రెడ్డి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో దీపాల వెలుగులు

దేవరాపల్లిలో కలశాలతో వెళుతున్న భక్తులు

కక్షిదారుల మధ్య రాజీకి యత్నించండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: కక్షిదారుల మధ్య సయోధ్య ద్వారా పెండింగ్‌లోని కోర్టు కేసుల పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు ప్రయత్నించాలని స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిత్ కోరారు. ఇక్కడి కోర్టుల సముదాయంలో శుక్రవారం ఆరు మండలాల్లోని ఎస్సై, సీఐలతో ఏర్పాటైన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. వచ్చే నెల 13న, జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో ఎక్కువ కేసుల్లో రాజీ కుదిర్చేందుకు చూడాలన్నారు. కేసులు పరిష్కారమై విలువైన సమయం, డబ్బు ఆదా కావడానికి లోక్‌అదాలత్ దోహదపడుతుందన్నారు. ఈ విషయాన్ని కక్షిదారులకు వివరించాలని కోరారు. ఇందులో నర్సీపట్నం గ్రామీణ, టౌన్ సీఐలు రేవతమ్మ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న న్యాయమూర్తి రోహిత్

బస్తరు..గిరాకీ మోస్తరు!

మన్యంలో బస్తరు పిక్కలకు గిరాకీ నెలకొంది. ఏటా నవంబరు రెండో వారం నుంచి డిసెంబరు చివరివారం వరకు దిగుబడికి వచ్చేవీటిని గిరిజనులు, మైదాన ప్రాంతవాసులు కూరగా వండుకుని తింటారు. అరుకు సంతబయలులో శుక్రవారం జరిగిన సంతలో కేజీ బస్తరు పిక్కలు రూ. 250 నుంచి రూ. 300 వరకు ధర పలికింది. గ్లాసు పిక్కలు రూ. 50కు కొనుగోలు చేశారు. మంచి ధర పలకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

కార్డు కష్టాలకు చరమగీతం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: కొత్తరేషన్ కార్డులకు కష్టాలు తీరాయి. వీటిలో కావల్సిన సవరణలకు ఇబ్బందులు తొలగాయి. గతంలో ఇవి కావాలంటే కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేంది. మండల కార్యాలయాలు, అధికారులు చుట్టూ ప్రదక్షిణలు తప్పని సరి అయ్యేది. ప్రభుత్వ చొరవతో ఇప్పుడు ఈ ఇబ్బందులకు తెరపడింది. సచివాలయాల్లో కొత్త వ్యవస్థతో దరఖాస్తు చేసుకొన్న వారికి సులువుగా జారీ అవుతున్నాయి. దీంతో ఇన్నాళ్ల అవస్థల నుంచి విముక్తి లభించడంతో జనం ఊపిరి పీల్చుకుంటున్నారు.

★ వైకాపా హయాంలో కొత్తరేషన్ కార్డు కావాలన్నా.. పిల్లల పేర్లు జత చేయాలన్నా వీలు పడేది కాదు. వీటికి ఆప్షన్ ఇవ్వలేదంటూ ప్రభుత్వ ఉద్యోగుల నుంచి వచ్చే సమాధానంతో వినియోగదారులు చాలా కాలంగా అసహనానికి గురవుతూ వచ్చారు. ఎన్నికల అనంతరం దీనికి ప్రత్యేక వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చినా సాంకేతిక సమస్యలతో ఇది వినియోగంలోకి రాలేదు. ఆగస్టు నుంచి మాత్రం ఇది పక్కాగా పనిచేయడంతో జనం కష్టాలు తొలగాయి. సచివాలయాల్లోని డిజిటల్ సహాయకులకు దీని బాధ్యతలు అప్పగించారు. ఎవరైనా ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా వెసులుబాటు కల్పించారు. ఫలితంగా కొత్త కార్డులు జారీకి తోడు చేర్పులు, మార్పుల చేయించుకునేందుకు వీలు ఏర్పడింది.

★ గతంలో కొత్తగా వివాహమైన వారికి రేషన్‌కార్డు పొందడానికి పెద్ద ప్రక్రియ అవసరమయ్యేది. ఇప్పుడు ఇది సులభతరం అయింది. భార్యభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాతరేషన్ కార్డు, పెళ్లి ధ్రువపత్రం తీసుకుని వస్తే ప్రభుత్వ వెబ్‌సైట్‌లోని మ్యారేజి స్ప్లిట్ ఆప్షన్ నమోదు చేస్తున్నారు. వీరికి ఒక నంబరు కేటాయించి దానితో ఈకేవైసీ పూర్తిచేసి వీర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. తరువాత అనుమతి పొందిన వీటికి కార్డులు మంజూరై రేషన్ సైతం పంపిణీ అవుతుంది.

కొత్తరేషన్ కార్డుకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేస్తున్న సచివాలయం ఉద్యోగి

★ పిల్లల పేర్లు జత చేయడానికి వారి ఆధార్ కార్డులు, జనన ధ్రువపత్రాలు, తల్లిదండ్రుల రేషన్ కార్డు ఉండాలి. ఇవి పరిశీలన అనంతరం అధికారుల అనుమతితో కార్డుల్లో పేర్లు కలుస్తాయి. కొత్త కార్డులకు ఆరు నెలల వ్యవధి, సవరణలకు ఇరవై ఒక రోజులు సమయం పడుతుంది. చిరునామాల మార్పునకు ఉన్న అవకాశాన్ని వినియోగించుకోవచ్చని నర్సీపట్నం పౌర సరఫరాల డీటీ చందన రేఖ సూచించారు. మరిన్ని వివరాలకు గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

కొవ్వూరులో సిబ్బంది అవగాహన ర్యాలీ

న్యూస్‌టుడే, బృందం : 'పరిశుభ్రత పచ్చదనం' కార్యక్రమం గ్రామాల్లో ప్రారంభమైంది. అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పల్లెల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచి వ్యాధులకు దూరంగా ఉండాలని కోరారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో క్లాప్‌మిత్రలను ఘనంగా సత్కరించి, వారి సేవలను ప్రశంసించారు.

నాతవరం, న్యూస్‌టుడే : గ్రామాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మర్రిపాలెం గ్రామంలో క్లాప్‌సభ్యుల శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మండలంలో చెత్తను సేకరించే కేంద్రాలను పూర్తివినియోగంలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.

క్లాప్ మిత్రలను సత్కరిస్తున్న డీడీవో, ఎంపీడీవో తదితరులు

జోగుంపేటలో చెత్తను తరలిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

జి.కొత్తపల్లిలో సూచనలిస్తున్న అధికారులు

పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

బుచ్చెయ్యపేట: వడ్డాదిలో పిచ్చికుక్క దాడిలో శుక్రవారం ముగ్గురికి గాయాలయ్యాయి. వారంరోజుల కిందట వడ్డాదిలో సుమారు 30 మంది వ్యక్తులు, 10 పశువులను గాయపరిచింది. పంచాయతీ సిబ్బంది వారం రోజులుగా పిచ్చి కుక్క కోసం గాలిస్తున్నా ఆచూకీ దొరకలేదు. బంగారుమెట్ట కూడలిలో మరో ముగ్గురిని శుక్రవారం ఉదయం కరిచింది. దీంతో పలువురు ఆత్మరక్షణలో భాగంగా పిచ్చికుక్కను హతమార్చారు.

విద్యుత్తు సరఫరా నిలుపుదల రేపు

నర్సీపట్నం గ్రామీణం: మాకవరపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 23న ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎవీఎన్ఎమ్ అప్పారావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రావికమతం, న్యూస్‌టుడే: నర్సీపట్నం నుంచి చోడవరం వెళ్లే బి.ఎన్ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా ఉంది. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు వేళకు గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వెళ్లేటప్పుడు గోతులతో ఒళ్లు హూనమవుతోంది. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కారించాలి. **– సతీష్, విస్తరాకుల వ్యాపారి, కొత్తకోట, ✓:** బి.ఎన్ రోడ్డులో మేడివాడ, గర్నికం తదితర చోట్ల ఇప్పటికే మట్టివేసి గోతులు పూడ్చడం, సిమెంటు రోడ్డు నిర్మాణం తదితర పనులు జరిగాయి. వర్షాల కారణంగా కొన్నిచోట్ల గోతులు పూడ్పించడం కుదరలేదు. త్వరలో బి.ఎన్ రోడ్డు అభివృద్ధి పనులు చేపతాం. **– సాయి శ్రీనివాస్, జేఈ, ఆర్.అండ్‌బి, వి.మాడుగుల సెక్షన్.**

రోలుగుంట, న్యూస్‌టుడే: రోలుగుంట నుంచి శరభవరం, బుచ్చెంపేట గ్రామాల మీదుగా నర్సీపట్నం వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది. వాహనాల రాపోకలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. **– రమేష్, వ్యవసాయదారుడు, బుచ్చెంపేట, ✓:** ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులతో చర్చించాం. నిధులు విడుదలైన వెంటనే మరమ్మతులు చేపడతాం. **– యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీపీ, కొవ్వూరు**

చోడవరం, న్యూస్‌టుడే: బీమునిపట్నం- నర్సీపట్నం రోడ్డు చోడవరం సమీపంలోని కొత్తూరు కూడలిలో ఏర్పడిన గుంతలు పూడ్చి ప్రయాణానికి ఇబ్బందులు తొలగించాలి. **– వి.ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు, కోటవీధి, చోడవరం, ✓:** చోడవరం పట్టణంలో రహదారిని అభివృద్ధి చేసేందుకు రూ.55 లక్షలకు అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపాం. నిధులు వచ్చే అవకాశాలున్నాయి. **– సత్యప్రసాదు, ఏఈఈ, ఆర్ అండ్‌బీ, చోడవరం**

గొలుగొండ, న్యూస్‌టుడే: కొత్తజోగంపేట దరి ప్రధాన రహదారిలో ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. రాత్రి పూట ద్విచక్రవాహన చోదకులు ఇందులో పడి గాయాలపాలవుతున్నారు. **– రామారావు, జోగుంపేట, ✓:** ఇక్కడ జరగుతున్న ప్రమాదాలపై పలువురు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే గుంతల పూడ్చివేత పనులు చేపడుతున్న నేపథ్యంలో తక్షణమే కొత్తజోగుంపేట వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. **– ప్రసాదరావు, జేఈ, ర.భ.శా.**

స్పందనకు వందనం

కల్వర్టుకు మరమ్మతు

చీడికాడ మండలం కోనాం-బీఎన్ రోడ్డులోని ఖండివరం వద్ద కల్వర్టుకు మరమ్మతులు చేశారు. ఇక్కడి కల్వర్టుకు రంధ్రం పడి ప్రమాదకరంగా ఉంది. దీనిపై రోడ్డు మధ్యలో గండం శీర్షికన అక్టోబరు 25న ఈనాడులో వార్త ప్రచురితమైంది. తక్షణమే స్పందించిన ఆర్అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు కల్వర్టును పరిశీలించారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా.. మరమ్మతులు చేయించారు. – చీడికాడ, న్యూస్‌టుడే

వైభవంగా షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం

కె.కోటపాడు, న్యూస్‌టుడే : చౌడువాడ శివారు గరుగుబిల్లి షిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బాబాకు భక్తులు పూజలు నిర్వహించారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, గోవాడ పంచదార పరిశ్రమ మాజీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావు, రాజి అప్పలనాయుడు, రాజి మెదినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే : సత్యసాయి బాబా జయంతి వేడుకలు కూండ్రపువానిపాలెంలో ఆదివారం జరుగుతాయని జిల్లా సత్యసాయిబాబా సేవా సంస్థల అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు తెలిపారు. సత్యసాయిబాబా భజనలు, నిరుపేదలకు నిర్వాహకులు సమకూర్చిన వస్త్రాల పంపిణీ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

LOSS OF DOCUMENT
I, CHAVALA NOOKARATNAM W/o MOHANRAO Residing of K Naidupalem (vi), Rolugunta (md), Anakapalli (Dist), I have lost original Documentes, Bearing NO.5050/2017, While I was Travelling from K Naidupalem to Rolugunta MRO Office by auto on 02-11-2025. if anyone found kindly return to the above address or contact Ph. 9949953407

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 **ప్రేమంటే** (మార్నింగ్, ఫస్ట్ షో), **12ఎ రైల్వేకాలనీ** (మ్యాట్నీ, సెకండ్ షో) స్క్రీన్-2 - **రాజు వెడ్స్ రాంబాయి**

అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీసాలు స్వాధీనం

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి రాతిచెరువు జేఎన్ఎన్ యూఆర్ఎం కాలనీలో శుక్రవారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సీఐ కె.వి. సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై స్వామినాయుడు, సిబ్బంది కాలనీలో తనిఖీలు చేపట్టారు. ముగ్గురు రౌడీషీటర్ల ఇళ్లతో పాటు దుకాణాల్లో సోదాలు చేశారు. ఆ మేరకు అక్రమంగా మద్యం సీసాలు నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అతడి వద్ద నుంచి 21 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎలాంటి ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిళ్లు, ఒక కారు సీజ్ చేసినట్లు సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు.

23న సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలు

సబ్బవరం, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలు ఈనెల 23న సబ్బవరం సాయినగర్ కాలనీలో జరుగుతాయని సబ్బవరం సత్యసాయి భక్తబృందం సభ్యులు తెలిపారు. జిల్లా సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు ముఖ్యాతిథిగా హాజరవుతారన్నారు. ఉదయం 5 గంటల నుంచి సత్యసాయి బృందం ఆధ్వర్యంలో సుప్రభాతం, నగర సంకీర్తన, భజనలు జరుగుతాయన్నారు. ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరై అఖండ జ్యోతి వెలిగిస్తారన్నారు. అనంతరం సత్యసాయి వ్రతాలు, అన్న సమారాధన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6గంటల నుంచి పల్లకి ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: ప్రహ్లాదపురం సింహాద్రినగర్‌లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - **సూర్యారావు** ✓: వీధి దీపాలకు మరమ్మతులు చేస్తాం. - **హరిబహదూర్, ఏఈ, జోన్-8.**

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం గొర్లెవానిపాలెంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా తిరుగుతూ దాడి చేస్తుండటంతో భయాందోళన తప్పడం లేదు. - **శ్రీను, స్థానికులు.** ✓: వాహనాన్ని పంపించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - **మురళీధర్ పట్నాయక్, ఈవోపీఆర్డీ, పరవాడ**

?: సబ్బవరం మండలం నారపాడు శివారు బల్జిపాలెంలో వ్యర్థాలను రోడ్డుపక్కన పారబోస్తున్నారు. ఈగలు, దోమలు వృద్ధి చెంది కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. - **జి. శ్రీను, బల్జిపాలెం.** ✓: పరిశీలించి వ్యర్థాలను తొలగించేలా చూస్తాం. - **వై.రాజేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, సబ్బవరం**

?: సబ్బవరం జోడుగుళ్ల సమీపంలో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వ్యాపిస్తోంది. - **ఎస్.గంగునాయుడు, పెదనాయుడుపాలెం.** ✓: వెంటనే సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. - **డి.ప్రసాదరావు, సబ్బవరం సర్పంచి**

పేరుకే పెద్ద కాలనీ.. సౌకర్యాలు శూన్యం..!

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో సాయినగర్ అతి పెద్ద కాలనీ. ఇక్కడ సుమారు 6వేల జనాభా, 3వేల ఇళ్లు ఉన్నాయి. ఇంత పెద్ద కాలనీలో సరైన సౌకర్యాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కాలువలు లేకపోవడంతో స్థానికులు ఇళ్ల ముందు గుంతలు తవ్వుకుని వాటిల్లోకి వాడుక నీటిని పంపుతున్నారు. రహదార్లు రాళ్లు తేలి ఉండటంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ సుమారు 1000మంది విద్యార్థులు ఉన్నా ప్రాథమిక పాఠశాల లేదు. సబ్బవరంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ దాటుకుంటూ సుమారు 2కి.మీ. నడవాల్సి ఉంటుంది. దీంతో తల్లిదండ్రులు పిల్లలను సమీప ప్రైవేటు విద్యా సంస్థల్లో రూ.వేలల్లో ఫీజులు చెల్లించి చదివిస్తున్నారు. తాగునీటి సదుపాయం కూడా అంతంత మాత్రమే. ఒకరోజు నీరు ఇస్తే మరునాడు రావడం లేదు. వచ్చిన నీరు కూడా రంగుమారి ఉండటంతో తాగడానికి పనికి రావడం లేదు. దీంతో కాలనీవాసులు బోర్లు తీయించుకోవడమో లేదా శుద్ధి జలం కొనుక్కోవడమో చేస్తున్నారు. వీరికి అందుబాటులో మార్కెట్ కూడా లేదు. ఏ వస్తువు కావలసి వచ్చినా సబ్బవరం మెయిన్ రోడ్డుపైకి రావాల్సి వస్తోంది. గతంలో ఇక్కడ మార్కెట్ యార్డ్ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించారు. ఆ స్థలం ఆక్రమణల పాలైపోయింది. శ్మశానం కూడా లేకపోవడంతో ఎవరైనా చనిపోతే సుమారు 2కి.మీ. మోసుకుని సబ్బవరం శ్మశానానికి తీసుకు వెళ్లాల్సి వస్తోంది. సమస్యలను పరిష్కరించాలని అధికారులు, నేతలకు పలుమార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీ ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా స్పందించి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

అగ్రిల్యాబ్‌కు వెళ్లే మార్గం ఇలా..

ప్రధాన వీధిలో నిలిచిన మురుగు

రూ.16లక్షలు వెచ్చించి..మూలన పెట్టి..!

దర్పణం

పరవాడ, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ పరవాడ సంతబయలు సమీపంలో నిర్మించిన సామాజిక మరుగుదొడ్లు ఏడాదికాలంగా మూతపడి ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.16.50లక్షలు వెచ్చించి 2021లో వీటిని నిర్మించారు. నిర్వహణను మూడేళ్లపాటు ఎన్టీపీసీ సంస్థ చూసుకుంది. 2024 సెప్టెంబరులో నిర్వహణ బాధ్యతలను గ్రామపంచాయతీకి అప్పగించారు. వీటి నిర్వహణకు పంచాయతీలో నిధులు లేవని చెప్పి మూసివేశారు. దీంతో ఏడాది కాలంగా నిరుపయోగంగా మారాయని, పట్టించుకునేవారు కరవయ్యారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పరవాడ పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇక్కడ రోజువారీ, అదే విధంగా ప్రతి మంగళవారం వారపు సంత జరుగుతుంది. సంతకు వచ్చేవారితో పాటు పరిసరగ్రామాల ప్రజలు అత్యవసరమైతే అవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు ఇకనైనా స్పందించి సామాజిక మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

పరవాడలోని సామాజిక మరుగుదొడ్లు

యువతకు ఉపాధి.. కాలుష్య నివారణే లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పన, కాలుష్యం నివారణే లక్ష్యంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పని చేస్తున్నారని కూటమి నాయకులు పంచకర్ల ప్రసాద్, పైలా జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ, చింతకాయల ముత్యాలు, బొద్దపు శ్రీనివాసరావు అన్నారు. పరవాడ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 'మన పల్లెకు ...మన ఎమ్మెల్యే' కార్యమంలో భాగంగా ఇటీవల ఎమ్మెల్యే పంచకర్ల 7 పంచాయతీల్లో పర్యటించి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారన్నారు. ఫార్మాసిటీ, ఎన్టీపీసీ, హిందుజా పవర్‌ప్లాంట్‌ల కాలుష్య సమస్యను పరిష్కరించాలని, పరిశ్రమల్లో ఉపాధి కల్పించాలని పెద్దఎత్తున వినతిపత్రాలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఫార్మాసిటీ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారన్నారు. ఉపాధి, ఫార్మా కాలుష్య సమస్యపై చర్చించడానికి వచ్చే నెల 6న ఎమ్మెల్యే పంచకర్ల, ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్‌తో ఫార్మాసిటీలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మోటూరు సన్యాసినాయుడు, నగిరెడ్డి చిన్నారావు, వియ్యపు చిన్న, కూండ్రపు సోమునాయుడు, శివకృష్ణ, నర్సింగరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు రమేశ్‌బాబు, జగన్నాథరావు తదితరులు

పుస్తెలతాడు చోరీ కేసులో నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ మల్లికార్జునరావు

పరవాడ, న్యూస్‌టుడే: మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడును తెంచుకుని పరారైన ఇద్దరు నిందితుల్లో ఒకరిని పరవాడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ మల్లికార్జునరావు కేసు వివరాలను వెల్లడించారు. ఈఏడాది ఆగస్టు 16వ తేదీ రాత్రి 10గంటల సమయంలో లంకెలపాలెం గ్రామానికి చెందిన విరోతి కన్నమ్మ ఆమె భర్త గంగరాజు ఇంటికి నిడిచి వెళ్తుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి కన్నమ్మ మెడలో ఉన్న 2.5తులాల బంగారు పుస్తెలతాడును తెంచుకుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పరవాడ పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు నిందితులను గుర్తించారు. ఈ కేసులో ఒక నిందితుడు బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేటకు చెందిన గొర్లె అప్పారావు(21)ని శుక్రవారం మధ్యాహ్నం గొర్లెవానిపాలెం వద్ద అరెస్టు చేసి బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించడంతో అనకాపల్లి సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో మరో నిందితుడు మంత్రిపాలెం గ్రామానికి చెందిన పాత నేరస్థుడు మిరిరెడ్డి శ్రీను అలియాస్ దుబాయి శ్రీను కోసం గాలిస్తున్నామని సీఐ తెలిపారు. కేసును ఛేదించిన హెచ్‌సీ సాయి, పీసీలు జీవీవీఎస్ నాయుడు, కిషోర్‌లను అభినందించారు.

విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మూడు చక్రాల మోటారు వాహనాలు అవసరమైన విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత తెలిపారు. 18-45ఏళ్లలోపు వయసు, 70 శాతం దివ్యాంగత్వం, వార్షిక ఆదాయం రూ.3 లక్షలలోపు ఉండాలన్నారు. ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎట్టకేలకు రహదారి నిర్మాణం

స్పందనకు వందనం

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి నిర్మాణం ఎట్టకేలకు పూర్తి చేశారు. నిర్మాణంలో జాప్యం నేపథ్యంలో ఈ నెల 8న 'ఈనాడు'లో 'కంకర దారులు.. అడుగేయలేక అవస్థలు..!' శీర్షికతో ప్రచురితమైన కథనానికి వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత స్పందించారు. అధికారులు, గుత్తేదారులతో చర్చించి రహదారి నిర్మాణాన్ని ఎట్టకేలకు పూర్తి చేశారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపన్యాసం ఇచ్చి.. బహుమతి తెచ్చుకొని..

ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ప్రసంగిస్తున్న ఎస్.వి.వి.పి పాఠశాల విద్యార్థిని, విజేతలతో ప్రిన్సిపల్ బి.హేమచంద్రరావు, ఉపాధ్యాయులు ఏ.శ్రీదేవి, కన్నబాబు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట సమీప ఆర్ఆర్ వెంకటాపురంలోని ఎస్.వి.వి.పి ఆంగ్ల మాధ్యమం, వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాలలోని శుక్రవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఎస్.వి.వి.పి. పాఠశాలలో జరిగిన పోటీల్లో పి.గాయత్రి గ్రీష్మ(8వ తరగతి), సింధు(10వ తరగతి), ఎం.సూర్యప్రకాశ్(9వ తరగతి) విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ బి.హేమచంద్రరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, కన్నబాబు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. వేపగుంట జెడ్పీ పాఠశాలలో జరిపిన పోటీల్లో టి.రాధాకుమారి(9వ తరగతి), కె.భార్గవ(10వ తరగతి), వై.జ్యోతి(9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సింహాచలం నాయుడు, ఉపాధ్యాయులు వెంకటరావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

వేపగుంట జెడ్పీ పాఠశాలలో ప్రసంగిస్తున్న విద్యార్థి, విజేతలతో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సింహాచలం నాయుడు, ఉపాధ్యాయుడు వెంకటరావు

చెత్త సేకరణపై క్లాప్ మిత్రలకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని క్లాప్‌మిత్రలకు శుక్రవారం గుల్లేపల్లిలో క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు శిక్షణ కొనసాగింది. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, మురుగుతో నిండిన కాలువల్లో పూడిక తీయడం నేర్పించారు. గ్రామ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు తదితర 90మందికి రిసోర్సు పర్సన్లు శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ బోకం సూర్యకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో క్లాప్ మిత్రల పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలన్నారు. కార్యదర్శులు గ్రామాలను శుభ్రంగా ఉంచేలా బాధ్యతలు తీసుకోవాలన్నారు. సేకరించిన తడి, పొడి చెత్తను వేరుచేసి క్లాప్‌మిత్రలకు అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో పి.పద్మజ, సర్పంచి బండారు మంగ, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు

దేవస్థానం కమిటీ సభ్యులకు అభినందన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని లింగాలతిరుగుడు దేవస్థానం నూతన కమిటీ నియామకం ఇటీవల జరిగింది. కమిటీ ఛైర్మన్ దొడ్డి రామ వెంకట సత్యనారాయణ, సభ్యులు దాడి శివ సత్యనారాయణ, రాపేటి శ్రీనివాసరావు, నాగిరెడ్డి సన్యాసినాయుడు, వల్లభజోస్యుల సీతారామమూర్తి, గ్రామ సర్పంచి దాడి కన్నమనాయుడు, తదితరులు శుక్రవారం పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీని మొగలిపురంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గండి బాబ్జీ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

గండి బాబ్జీతో లింగాలతిరుగుడు దేవస్థానం కమిటీ సభ్యులు

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

పాపయ్యరాజుపాలెం(పెందుర్తి), న్యూస్‌టుడే: స్వచ్ఛతను ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని ఎన్ఎస్ఎస్ పీవో జి.మంజుల పేర్కొన్నారు. పెందుర్తికి చెందిన ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పాపయ్యరాజుపాలెంలో శుక్రవారం నిర్వహించిన శిబిరంలో విద్యార్థులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. కాలనీవాసులకు శుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు.

మాజీ సర్పంచి మృతి



దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: 79వ వార్డు దేశపాత్రునిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి **అమరపిన్ని జోగినాయుడు** (76) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, తదితరులు జోగినాయుడి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సంప్రదాయబద్ధంగా పోలి పాడ్యమి పూజలు

ఆధ్యాత్మికం

పినగాడి చోడేశ్వర స్వామి ఆలయంలో దీపారాధన

శ్రమశక్తినగర్ పోర్టు కల్యాణ మండపంలో అన్నసమారాధన

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు నేపథ్యంలో శుక్రవారం పోలి పాడ్యమి పర్వదినాన్ని భక్త జనం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్తిక దామోదరుడిని స్మరించుకుంటూ తటాకాల్లో దీపాలు విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పెందుర్తి మండలంలోని పినగాడి చోడేశ్వర స్వామి, సరిపల్లి స్వయంభూ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాల్లోని చెరువుల వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబాలతో సహ తరలివచ్చారు. వేకువజాము నుంచే పరమేశ్వరుడికి పూజలు చేసి ధ్వజస్తంభాల వద్ద దీపారాధన చేశారు. అరటి డొప్పల్లో దీపాలు వెలిగించి చెరువులో విడిచిపెట్టి కార్తిక మాస వ్రతాన్ని ముగించారు. పురోహితులకు దీప, సాలగ్రామ, స్వయంపాక దానాలు చేశారు. జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కొలనులో భక్తులు దీపాలు విడిచిపెట్టారు.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట సమీప వరలక్ష్మీనగర్ కొండపైగల శిర్డీసాయి మందిరంలో భక్తులు దీపారాధన చేశారు. ఓంకారం, స్వస్తిక్, శివలింగాకారాల్లో దీపాలు వెలిగించి పూజలు చేశారు. మందిరం ఛైర్మన్ శివరాం ప్రసాద్, కార్యదర్శి వి.నారాయణరావు, కోశాధికారి కె.రామకోటేశ్వరరావు పర్యవేక్షణలో భక్తులు దీపాలు వెలిగించారు.

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన చేశారు. కాలనీ అసోసియేషన్ కల్యాణ మండపం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తొలుత కమిటీ సభ్యులు పార్వతీ పరమేశ్వరులకు పూజలు చేశారు. కాలనీ మహిళలు పాల్గొని అన్నప్రసాదం వడ్డించారు. పెందుర్తిలోని నూకాంబిక ఆలయ ప్రాంగణంలో నెల రోజుల పాటు జరిపిన అన్నదానం ముగిసింది.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట శివాలయం మెట్టపైగల భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ధర్మకర్త గంట్ల దేముడు, అర్చకులు అందుకూరి సోమేశ్వరశర్మ సారథ్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని కమిటీ సభ్యులు అందజేశారు. మహిళలే అన్నప్రసాద వితరణలో పాల్గొని సేవలందించారు.

పరవాడ, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి సందర్భంగా పరవాడ మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకటలాడాయి. అప్పికొండ సోమేశ్వరస్వామి, తాడి, దేశపాత్రునిపాలెం, ఫార్మాసిటీ, భరణికం తదితర శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీపారాధన చేశారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఉదయాన్నే చెరువులకు చేరుకుని అరటి దొప్పలపై దీపాలను వెలిగించి నీటిలో విడిచిపెట్టారు. కలపాకలో తీర్చిదిద్దిన శివలింగం ఆకట్టుకుంది.

కలపాకలో తీర్చిదిద్దిన శివలింగం

శ్రీనివాసుడికి వైభవంగా తిరుమంజన సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో కలియుగ దైవానికి అభిషేకం చేశారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూప దీప సేవల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చక స్వామి

కమనీయం.. దుర్గామల్లేశ్వరుల పరిణయోత్సవం

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురంలో కొలువైన కనకదుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం దుర్గామల్లేశ్వరుల కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపారు. అర్చకులు ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ పరిణయ వేడుకను జరిపించారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ అర్ధనారీశ్వర అలంకరణలో భక్తులను అనుగ్రహించారు.

దుర్గామల్లేశ్వరులు

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

వేపగుంట, న్యూస్‌టుడే: అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రయోజనాలు కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ఎన్.ప్రేమకుమార్ సూచించారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్షా విభాగాల ఆధ్వర్యంలో వేపగుంట జెడ్పీ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో డీఈవో పాల్గొన్నారు. మూడు రోజులపాటు ఏయే ప్రాజెక్టులపై ప్రయోగాలు చేశారనే విషయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సైన్స్ అధికారి పి.రాజారావు మాట్లాడుతూ మూడు రోజులు ఏడు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొని పలు ప్రాజెక్టులపై శిక్షణ పొందారన్నారు. శిక్షకులుగా ఎన్ఆర్ టెక్నాలజీ ప్రతినిధి ఎన్.రాజేశ్, ఎన్.రమేశ్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల వివరాలను తెలుసుకుంటున్న డీఈవో ఎన్.ప్రేమకుమార్

భయపెడుతున్న గుంతలు

ఫోకస్

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి రత్నగిరినగర్‌లోని థీమ్ పార్కుకు వెళ్లే మార్గంలోని గుంతలు కాలనీవాసులను భయపెడుతున్నాయి. ఇక్కడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పార్కుకు వెళ్లే రహదారిలో గతంలో యూజీడీ పనుల కోసం గోతులు తవ్వారు. వాటిని సక్రమంగా పూడ్చకపోవడంతో గుంతలుగా మారాయి. పార్కుకు నిత్యం పిల్లలు, పెద్దలు, వృద్ధులు వస్తుంటారు. గోతుల్లో పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు.

రత్నగిరినగర్ పార్కు ఎదురుగా రహదారిపై భారీ గుంత

మహిళ అదృశ్యం

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళ అదృశ్యమైన సంఘటన హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అవినాష్ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నంలో నివాసం ఉండే **మువ్వ శిల్ప** (34) సీతారాంనగర్‌లోని బంధువుల ఇంటికి ఈనెల 19న తండ్రితో కలిసి వచ్చింది. ఆమె 15ఏళ్లుగా బైపోలార్ డిప్రెషన్ అనే మానసిక వ్యాధితో బాధపడుతుంది. శుక్రవారం ఉదయం ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలి

మాట్లాడుతున్న విశాఖ జిల్లా డీఎల్‌డీవో ఉషారాణి

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని విశాఖ జిల్లా పంచాయతీ రాజ్ డివిజినల్ అభివృద్ధి అధికారిణి ఉషారాణి సిబ్బందిని ఆదేశించారు. పెందుర్తి మండలం పినగాడిలో శుక్రవారం ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రీన్ అంబాసిడర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఘన వ్యర్థాల నిర్వహణలో పాటిస్తున్న అంశాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం అమలు చేయాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, మండల పరిధిలోని గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

వేపగుంట, న్యూస్‌టుడే: జీవీఎంసీ 94వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో నివాసితులకు మంచినీటి సరఫరా సక్రమంగా లేదని, రోడ్లు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటరు బల్ల శ్రీనివాసరావు కౌన్సిల్‌లో సమస్యలను లేవనెత్తారు. దీనికి కమిషనర్, మేయర్ సమ్మతించారని కార్పొరేటరు తెలిపారు. దీనిపై వెంటనే ఓ లేఖను కమిషనర్‌కు అందజేయగా ఆమోదం తెలిపారన్నారు. సుమారు రూ.4 కోట్లతో వార్డులో పలు పనులకు ఆమోదం లభించిందని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విశాఖ సత్తా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలుర ఫుట్‌బాల్ పోటీల విజేతగా విశాఖపట్నం జట్టు నిలిచింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడ్డాయి. విశాఖపట్నం జట్టు 2 - 0 తేడాతో ఘన విజయం సాధించింది. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈఓ లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు.

బాలుర విభాగంలో విజేతగా నిలిచిన విశాఖపట్నం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నిర్వాహకులు

శ్రీ భవాని షాపింగ్ మాల్ | శ్రీ భవాని జ్యూయలరీ SBJ

WE ARE HIRING!

FOR SHOPPING MALL
SALES EXECUTIVES -20 (10 MALE + 10 FEMALE) with 2 Years Experience
CASHIER - 4 with Min.2 years Experience
HOUSE KEEPING - 4
DRIVER - 1 with Min 5 Years Experience

FOR JEWELLERY
SALES EXECUTIVES -8 with 2-5 Years Experience in Jewellery
MARKETING EXECUTIVES - 5 with 2-3 Years Exp. in any Field
APPRAISER -1 with Min. 5 Years Experience
ACCOUNTANT - 2 with Tally and Min. 2 Years Exp. of Accounting

FRESHERS CAN ALSO APPLY

Walk in Interview on 22-11-2025 from 10:00 AM onwards
RK FUNCTION HALL, SUJATHA NAGAR VISAKHAPATNAM
CHANDU: 8555058575 ASHOK: 9441921562

(c) eenadu

వీనులవిందుగా సంగీత కచేరీ

కచేరీ నిర్వహిస్తున్న రాహుల్‌దేవ్‌పాండే బృందం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని అంతర్జాతీయ యువజన సదస్సు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా సాయి సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ కోశారు. ప్రముఖ సంగీత గాయకులు రాహుల్‌దేవ్‌పాండే బృందం సంగీత కచేరీ నిర్వహించారు. సత్యసాయి భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం రాహుల్‌దేవ్‌పాండే బృందాన్ని ఆర్‌జే రత్నాకర్ ఘనంగా సత్కరించారు.

- జీవితం చిన్నది.. నిలకడ లేనిది.
- జ్ఞానం.. సముద్ర సమానం
- తెలివిగలవాడు వర్తమానంలోనే ఉంటాడు.



నేటి ఈనాడు సంచికతో ప్రకటనల ప్రత్యేక అనుబంధం ఉచితంగా అందుకోగలరు

నేడు సత్యసాయి సన్నిధిలో కార్యక్రమాలు

శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా శనివారం ప్రశాంతినిలయం వేదికగా వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి. సాయి కుల్వంత్ మందిరంలో శనివారం ఉదయం 8 గంటలకు వేదపఠనం, 8.10 గంటలకు సాయి కథ సంగీత విభావరి ఉంటుంది.

గంటలకు: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు.. సాయిసన్నిధిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు.

సాయంత్రం స్నాతకోత్సవం: పూర్వచంద్ర ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు శ్రీసత్యసాయి విశ్వవిద్యాలయం 44వ స్నాతకోత్సవం నిర్వహించనున్నారు.

● 20 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 18 మందికి డాక్టరేట్లు, 546 మంది పట్టాలను ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రదానం చేయనున్నారు.

- న్యూస్‌టుడే, పుట్టపర్తి

ప్రశాంతి నిలయం సౌత్‌గేట్ పక్కన ఏర్పాటు చేసిన వసతి కేంద్రం

వసతి ఎక్కడంటే..

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు విద్యుత్తు సబ్‌స్టేషన్, ఆర్టీసీ బస్ డిపో, ప్రశాంతి నిలయం సాయి హీరాహాల్, చైతన్యజ్యోతి మ్యూజియం, ప్రశాంతి నిలయం వెస్ట్‌నార్త్ పక్కన సుందరం ఎన్‌క్లేవ్, వెస్ట్ సౌత్ పక్కన శివం ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో తాత్కాలిక గుడారాలు, షెడ్లు నిర్మించారు.

18 చోట్ల అగ్నిమాపక దళం

పట్టణంలో 18 చోట్ల అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేశారు. చిత్రావతి నదిలో ఏమైనా వంటి ప్రమాదాలు జరగకుండా ఒక స్పీడ్ బోట్, ఆరుగురు గజఈత గాళ్లను నియమించారు.

భోజన సౌకర్యం

ఉత్సవాల ముగింపు వరకు 6 చోట్ల ఉచిత భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహాప్రసాద క్షేత్రం, వెస్ట్ గేట్, చైతన్యజ్యోతి మ్యూజియం, గ్రామ సేవ, చిత్రావతి రోడ్డు, బృందావన ఎన్‌క్లేవ్, విద్యుత్తు సబ్‌స్టేషన్, ఆర్టీసీ డిపో వెనుక ఉచిత భోజన వసతి కల్పించారు.

కోట్ల మనసులు దోచిన పరోపకార మంత్రం

■ సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు భారీగా భక్తుల రాక

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం: సర్వమానవ సౌభ్రాతృత్వం కోసం సత్యసాయి చూపిన పరోపకార మంత్రానికి భక్తులు ముగ్ధులయ్యారు. అందుకే ఆయన శతజయంత్యుత్సవాల్లో తామూ భాగస్వాములు కావాలని పుట్టపర్తికి తరలివస్తున్నారు. భక్తులకు జిల్లా అధికారులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులు సహకరిస్తే అందరికీ సులువుగా సాయి దర్శనం అవుతుందని చెబుతున్నారు.

సమాచారానికి 'సాయి 100' యాప్

తొమ్మిది ప్రాంతాల్లో సమాచార సేవా కేంద్రాలను అందుబాటులో ఉంచారు. కర్ణాటకనాగేపల్లి, చిత్రావతి బ్రిడ్జి, చిత్రావతి హారతి హౌస్, సత్యసాయి పార్క్, గణేష్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, రమేష్ విల్లాస్, పెద్ద కమ్మవారిపల్లి కూడలి, రైల్వేస్టేషన్ వద్ద సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. యాత్రికులు అవసరమైతే 'సాయి100' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే పూర్తి వివరాలు తెలుస్తాయి.

యాత్రికులకు ఉచిత రవాణా

రైల్వేస్టేషన్ నుంచి గణేశ్ సర్కిల్ మీదుగా కర్ణాటకనాగేపల్లి వరకు, అక్కడి నుంచి మళ్లీ రైల్వేస్టేషన్ దాకా యాత్రికులు ఉచితంగా ప్రయాణించేందుకు 25 బస్సులు ఏర్పాటు చేశారు.

వైద్య శిబిరాలు

పుట్టపర్తిలో మొత్తంగా 25 చోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిత్రావతి వంతెన, ఆర్టీసీ బస్టాండ్, గోకులం కలెక్టరేట్, విమానాశ్రయం వద్ద, పంచాయతీ కార్యాలయం, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాలున్నాయి. వీటితో పాటు 108 వాహనాలు 25 సిద్ధంగా ఉంచారు.

పోలీసు మైదానం వద్ద పార్కింగ్ ప్రదేశం

12 పార్కింగ్ ప్రదేశాలు..

★ కదిరి, పులివెందుల, చెన్నై నుంచి వచ్చే భక్తులకు కర్ణాటకనాగేపల్లి కింగ్స్ చర్చి, టీకూడలి, సాయినగర్ క్రికెట్ గ్రౌండ్ వద్ద..

★ కర్ణాటక, అనంతపురం నుంచి వచ్చే భక్తులకు బ్రాహ్మణపల్లి శిల్పారామం, కమ్మవారిపల్లి రోడ్డులోని ఎస్ఎస్ఎస్ పాఠశాల, కమ్మవారిపల్లి పోతులయ్యస్వామి గుడి, సత్యసాయి సర్కిల్‌లో బాలవికాస్ పాఠశాల, పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆనంద విల్లాస్, విమానాశ్రయం రోడ్‌లో సందీప్ బెల్లీవ్యూ, వైకాంలలో అమూల్య లేఅవుట్, సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద వాహనాల పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. వీటిపక్కనే తాత్కాలిక మరుగుదొడ్లను అందుబాటులో ఉంచారు.

ఏం చూస్తున్నాడు.. ఎక్కడ నడుపుతున్నాడు?

అనంతపురం నగరం గుత్తి రోడ్డులో మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆటోపై పొడవాటి పైపులను వేసుకుని ప్రమాదకర రీతిలో ప్రయాణం చేయడం పలువురికి ఆందోళన కలిగించింది. పైపులు ముందు వైపు భాగంలో కిందకి వేలాడటంతో ఆటో చోదకునికి రహదారి కనబడటం లేదు. చోదకుని పక్కన కూర్చున్న రైతు పక్కకు వంగి రోడ్డు వైపు చూస్తూ ఆతడికి సలహాలు ఇస్తూ పోనిచ్చారు. ఇలాంటి ప్రయాణం వారికే కాదు.. రోడ్డుపై ప్రయాణించే అందరికీ ప్రమాదకరమే.

- ఈనాడు అనంతపురం

చెత్త వేయండి.. సరకులు అందుకోండి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శశికళ

యాడికి, న్యూస్‌టుడే: ఎక్కడంటే అక్కడ చెత్త వేయకుండా స్వచ్ఛ వాహనానికి అందించి.. ఉచితంగా సరకులను అందుకోవాలని యాడికి పంచాయతీ అధికారులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా శుక్రవారం యాడికిలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ స్వచ్ఛ రథంపై ప్రజలకు అవగాహన కల్పించారు. యాడికి స్వచ్ఛ మేజర్ పంచాయతీగా ఎంపికైందన్నారు. ఇంటి దగ్గరకు వచ్చే స్వచ్ఛ రథంలోకి అట్టలు, ఇనుము, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేయాలన్నారు. దీనికి బదులుగా అక్కడే వివిధ రకాల కిరాణా సరకులను ఉచితంగా ఇస్తామని వివరించారు.

మట్టి.. కొల్లగొట్టి..

అక్రమార్కుల ఇష్టారాజ్యం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరులోని కొండ ప్రాంతం, నెలగొండరాయుడి మాన్యంలో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారు. భారీ యంత్రాల సాయంతో మట్టి తవ్వకాలు చేపట్టి.. టిప్పర్లు, ట్రాక్టర్లలో తరలిస్తూ రూ.లక్షలు వెనకేసుకుంటున్నారు. ఇదంతా అధికార పార్టీకి చెందిన కొందరు చేస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ పథకాల పేరుతో దోపిడీ

ప్రభుత్వ పథకాలు, ఇతర పనులకు అత్యవసరమైతే తప్పా ఎక్కడ ఎలాంటి తవ్వకాలు.. మట్టి, ఇసుక తరలింపు చేయకూడదని ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు. ధనార్జనే ధ్యేయంగా రెండు చోట్ల జేసీబీలను ఏర్పాటు చేసుకుని అనుమతుల పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామంలో శివాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయాలను నూతనంగా నిర్మిస్తుండగా ఆయా పనుల కోసమని చెబుతూ ఎర్రమట్టిని వక్కడికి పట్టిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఎర్రమట్టి దోపిడీ కొనసాగుతున్నా దేవాదాయ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. విలువైన మట్టిని వెంచర్లు, ఇతరత్రా ప్రైవేట్ పనులకు తరలించగా కొండ రూపు మారిపోయింది.

● గ్రామ సమీపంలో నెలగొండరాయుడికి సంబంధించిన ఆలయ భూమి 21 ఎకరాలు ఉంది. అందులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అక్రమార్కులు మట్టిని తవ్వి తరలిస్తున్నారు. దీంతో మాన్యం భూమిలో మట్టి పోయి గుంతలుపడ్డాయి. ఆ వరకు సదరు భూమిని కొందరు రైతులు కౌలుకు తీసుకుని పంటలు పండించేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. మట్టి తవ్వకాలకు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని, నిబంధనలు అతిక్రమించి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఉషారాణి, ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.

నెలగొండరాయుడిలో తవ్వకాలు

రైల్వే సీఐ మృతి ఘటనపై ఆరా

తాడిపత్రి, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన తిరిదే మాజీ ఏపీఎస్‌పీ, రైల్వే సీఐ సతీష్‌కుమార్ మృతి కేసుకు సంబంధించి శుక్రవారం తాడిపత్రి పోలీసులు క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. సదరు కేసును రైల్వే పోలీసులు తాడిపత్రి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఐ శివగంగాధర్‌రెడ్డి.. సతీష్‌కుమార్ మృతదేహం లభ్యమైన కోమలి గ్రామం పరిధిలోని రైల్వే పట్టాలున్న ప్రాంతాన్ని పరిశీలించారు. హత్య జరిగిన సమయంలో చుట్టుపక్కల ఎవరైనా ఉన్నారా.. చూశారా? అనే విషయంపై ఆరా తీశారు. కేసును వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అశాస్త్రీయం.. ఆందోళనకరం!

హైదరాబాద్-బెంగళూరు రహదారిలో రాప్తాడు కూడలి వద్ద ఇలా..

- నిబంధనలకు విరుద్ధంగా వేగ నియంత్రికలు
- అదుపుతప్పి ప్రమాదాల బారిన వాహనదారులు

ఈనాడు, అనంతపురం: రహదారులపై అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన వేగ నియంత్రికల (స్పీడ్ బ్రేకర్లు) కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడం వల్ల వాహనాలు అదుపుతప్పుతున్నాయి. జిల్లాలో స్పీడ్ బ్రేకర్ల కారణంగా జరిగే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇంజినీరింగ్ ప్రమాణాలకు విరుద్ధంగా నిర్మించడంతో వాటిపై నుంచి వెళ్లే వాహనాలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు ప్రయాణికులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

ప్రమాణాలు ఏం చెబుతున్నాయి..

సుప్రీంకోర్టు ఆదేశాలు, రోడ్డు భద్రత ప్రమాణాల మేరకు యాక్సిడెంట్ జోన్, రెండు జాతీయ రహదారులు కలిసేచోట, పురపాలిక పరిధిలో నిర్దేశిత ప్రమాణాల మేరకు మాత్రమే ఏర్పాటు చేయాలి. ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ నిబంధనల ప్రకారం స్పీడ్ బ్రేకర్ ఎత్తు 10 సెం.మీ(4 అంగుళాలు) ఉండాలి. 3.7 మీటర్ల వెడల్పుతో బంప్ 17 మీటర్ల వ్యాసార్థం ఉండాలి.

ప్రభావం ఏమిటి?

- జిల్లా పరిధిలోని ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544డీ రహదారుల్లో చాలా చోట్ల ఎలాంటి అనుమతులు లేకుండా వందల సంఖ్యలో వేగ నియంత్రికలను ఏర్పాటు చేశారు.
- ప్రయాణ సమయం పెరగడంతో పాటు ఆకస్మిక కుదుపులకు వాహనాలు దెబ్బతింటున్నాయి.
- కొన్ని కంపెనీల వాహనాల అడుగుభాగం డీకొని దెబ్బతింటున్నాయి.
- ఇంజిన్‌పై అధిక ఒత్తిడి కారణంగా దాని జీవితకాలం తగ్గిపోతోంది. టైర్లు సైతం దెబ్బతింటాయి.

● 40 మీటర్ల ముందే సూచిక బోర్డుతో పాటు తెలుపు, పసుపు రంగుల్లో బ్యాండ్స్ ఏర్పాటు చేయాలి. రాత్రి సమయాల్లో స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లతో పాటు సరైన లైటింగ్ ఉండాలి.

యువకుల్లోనూ వెన్నెముక సమస్యలు

- ఆత్మారాం, ఆర్థోపెడిక్ విభాగాధిపతి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల

అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన స్పీడ్‌బ్రేకర్ల కారణంగా వృద్ధులతో పాటు యువకుల్లోనూ వెన్నెముక సమస్యలు వస్తున్నాయి. ఇటీవల ఈ తరహా కేసులు పెరిగాయి. 50 ఏళ్లు పైబడిన వారిలో డిస్క్ సమస్యలు, 60 ఏళ్లు దాటిన వారిలో వెన్నెముక ఫ్యాక్చర్ వస్తున్నాయి. ద్విచక్రవాహనాల్లో వెళ్లేవారు స్పీడ్ బ్రేకర్ల వద్ద కాళ్లు కిందపెట్టి వేగాన్ని నియంత్రిస్తున్నారు. దీనివల్ల లిగమెంట్ దెబ్బతింటోంది. కుర్రాళ్లలో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు

పూర్తి వివరములకు:
8008709784

పారిశుద్ధ్యం.. నిర్వహణ అస్తవ్యస్తం!

గుత్తిలో మూలకు చేరిన చెత్త తరలింపు వాహనాలు

ప్రధాన పురపాలికల్లో ఇదీ పరిస్థితి

గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, న్యూస్‌టుడే: పురపాలికల్లో పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణకు పడరాని పాట్లు పడుతున్నారు. వీధుల్లోకి వెళ్లడానికి చెత్త తరలింపు వాహనాల కొరత తీవ్రంగా ఉంది. కార్మికుల సంఖ్య కూడా తక్కువగా ఉండటం గమనార్హం. పరిమితంగా పారిశుద్ధ్య నిర్వహణ ఆశించినంత స్థాయిలో జరగడం లేదన్న విమర్శలున్నాయి.

● గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పట్టణాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్, మన పరిశుభ్ర-మన ఆరోగ్యం కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోంది. క్షేత్రస్థాయిలో వీటి అమలు పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రధానంగా గుత్తి పురపాలికలోని చెట్నేపల్లి, గుత్తిఆర్ఎస్, సూరశింగనపల్లి, గుత్తిలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. చెత్తసేకరణకు మూడు ఆటోలు, నాలుగు ట్రాక్టర్లు, మరో రెండు భారీ వాహనాలు ఉన్నాయి. దీనికి తోడు తగినంత మంది కార్మికులు లేరు. కోట, బండగేరి, చెర్లోపల్లికాలనీ, గాంధీనగర్, చెట్నేపల్లి, సూరశింగనపల్లి, గుత్తిలోని బీసీకాలనీ, దాసరిగేరిలలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది.

● పుష్‌కార్టులు, వీల్‌బార్‌లు 35 చొప్పున ఉన్నాయి. చెత్తకుండీలు 50 ఉన్నాయి. వీల్‌బార్లు, పుష్‌కార్టులు చాలా వరకు తుప్పుపట్టిపోయాయి. సగానికి సగం పనిచేయడం లేదు.

● * గుంతకల్లు పురపాలికలోనూ ఇదే పరిస్థితి. కార్మికులకు సరిపడ పరికరాలు లేక ఇబ్బంది పడుతున్నారు. తాడిపత్రిలో చెత్త కుండీలు లేవు. కుండీలులేని పట్టణంగా మార్చాలని ఇక్కడ ప్లాస్టిక్ బుట్టలు ఇచ్చారు. వీటిల్లో చెత్త వేసి వీధుల్లో వాహనాల్లో వేయాల్సి ఉంటుంది. ఈప్రక్రియ సక్రమంగా సాగడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పురపాలిక	జనాభా	వాహనాలు	కార్మికులు
గుంతకల్లు	1.80 లక్షలు	10	180
తాడిపత్రి	1.30 లక్షలు	24	180
గుత్తి	58 వేలు	09	81

త్వరలో సామగ్రి తెప్పిస్తాం..

-జబ్బార్‌మియా, కమిషనర్, గుత్తి

పాతబడి మూలకు చేరిన పుష్‌కార్టులు, వీల్‌బార్ల స్థానంలో కొత్తవి తెప్పిస్తాం. ఇందుకు రూ.2 లక్షలు వెచ్చించాలని నిర్ణయించాం. ఇప్పటికే టెండర్లు పూర్తి చేశాం. గుంటూరుకు చెందిన గుత్తేదారులకు సామగ్రి కోసం ఆదేశిస్తాం. పారిశుద్ధ్యం పనుల విషయంలో లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటాం.

క్లెయిమ్ చేసుకోని ఖాతాల్లో రూ.107 కోట్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకోని డబ్బు నిర్దేశిత హక్కుదారులకే చెందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలకు ఉపక్రమించిందని జేసీ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. 'మీ డబ్బు.. మీ హక్కు' అన్న నినాదాన్ని విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఎవరి డబ్బు వారికే ఇవ్వాలి. లేదా హక్కుదారుల కుటుంబ సభ్యులకు చెందేలా చొరవ చూపాలని బ్యాంకర్లకు జేసీ సూచించారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరికి చేరేలా అవగాహన ప్రచారం కల్పించాలన్నారు. ఈ తర్వాత ఎల్‌డీఎం నరేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా క్లెయిమ్ చేసుకోని ఖాతాలు 4.87 లక్షలు ఉన్నాయన్నారు. ఇందులో రూ.107.65 కోట్ల నిల్వ ఉందన్నారు. వ్యక్తిగత ఖాతాల్లో రూ.86.74 కోట్లు, సంస్థాగత ఖాతాల్లో రూ.8.8 కోట్లు, ప్రభుత్వ ఖాతాల్లో రూ.12.1 కోట్లు మేర ఉన్నాయన్నారు. క్లెయిమ్ కాని డిపాజిట్లు తిరిగి పొందడానికి బ్యాంకులు సులభమైన విధానాలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన చెప్పారు.

పబ్లిక్ నోటీసు

ACME క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 152, సెక్టార్ 44, గురుగ్రామ్, హర్యానా, 122002లో రిజిస్టర్డ్ కార్యాలయాన్ని కలిగి ఉంది, విద్యుత్ ప్రసారం కోసం లేదా టెలిఫోనిక్ లేదా టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్ల ప్రయోజనం కోసం విద్యుత్ లైన్లు లేదా ఎలక్ట్రికల్ ప్లాంటును ఏర్పాటు చేయడానికి, ప్రభుత్వం స్థాపించిన లేదా నిర్వహించబడిన టెలిగ్రాఫ్ ప్రయోజనం కోసం టెలిగ్రాఫ్ లైన్లు మరియు పోస్టులను ఉంచడం గురించి ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం, 1885 కింద టెలిగ్రాఫ్ అధికారం కలిగి ఉన్న పనులు యొక్క సరైన సమన్వయానికి అవసరమైన విద్యుత్ లైన్లు లేదా ఎలక్ట్రికల్ ప్లాంటును ఏర్పాటు చేయడానికి విద్యుత్ చట్టం, 2003లోని సెక్షన్ 164 కింద అన్ని అధికారాలను తనకు అప్పగించాలని భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది మరియు క్రింది ప్రసార పథకం కోసం సర్వే నిర్మాణం, సంస్థాపన, తనిఖీ, నిర్మాణం మరియు ఇతర పనులను చేపడుతుంది.

ప్రసార పథకం పేరు: M/s ACME క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు దాని 400 MW పవన/సౌర విద్యుత్ ప్రాజెక్టు నిల్వ సామర్థ్యంతో కూడిన (పవన/సౌర: 400 MW, ఇనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (ESS): 380 MWh) కనెక్టివిటీని అందించడానికి ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ.

ఈ పథకం కింద కవర్ చేయబడిన పనులు: ACME క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, వజ్రకరూర్ తహసీల్, గులపాలెం గ్రామంలో ఉన్న జనరేషన్ స్విచ్‌యార్డ్) - అనంతపురం PS (ISTS S/s) D/C టవర్లపై 220 kV S/c లైన్ (D/c టవర్ యొక్క రెండు సర్క్యూట్ల స్ట్రింగ్ మరియు రెండు చివర్లలో రెండు సర్క్యూట్ల బంచింగ్‌తో మరియు S/c లైన్ నుండి రెండు చివర్లలో ఒకే బేపై ముగుస్తుంది)

ఈ పథకం కింద కవర్ చేయబడిన ట్రాన్స్‌మిషన్ లైన్లు ఈ క్రింది గ్రామాలు, పట్టణాలు మరియు నగరాల గుండా, మీదుగా, చుట్టూ మరియు మధ్య వెళతాయి.

గ్రామాల పేరు	తహసీల్	జిల్లా	రాష్ట్రం
గూళ్యపాలెం, కొనకండ్ల, గులపాలెం, కమలపాడు	వజ్రకరూర్	అనంతపురం	ఆంధ్రప్రదేశ్
దోనిముక్కల, తిమ్మాపురం	గుంతకల్	అనంతపురం	ఆంధ్రప్రదేశ్

రూట్ అలైన్‌మెంట్ కాపీ కింద సంతకం చేసిన వారి కార్యాలయంలో అందుబాటులో ఉంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి రెండు నెలల్లోపు ప్రతిపాదిత ట్రాన్స్‌మిషన్ వ్యవస్థపై పరిశీలన/ ప్రాతినిధ్యం వహించాలని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. మరిన్ని వివరాలు మరియు స్పష్టీకరణల కోసం.

దయచేసి సంప్రదించండి: పేరు: సంజయ్‌కుమార్, హోదా: సీనియర్ వైస్ ప్రెసిడెంట్
ఆఫీస్ చిరునామా: ప్లాట్ నెం. 152, సెక్టార్-44, గురుగ్రామ్, హర్యానా-122002.
ఇమెయిల్ చిరునామా: sanjay.kumar@acme.in, మొబైల్ నంబర్: +91 9999410471

(c) eenadu

రాష్ట్రస్థాయి బాలికల ఫుట్‌బాల్ పోటీల విజేత 'అనంత'

విజేతగా నిలిచిన అనంతపురం జట్టుకు జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తదితరులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతలుగా విశాఖపట్నం, అనంతపురం జిల్లా జట్లు నిలిచాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడ్డాయి. విశాఖపట్నం జట్టు 2 - 0 తేడాతో ఘన విజయం సాధించి విజేతగా నిలిచింది. చిత్తూరు జట్టు రన్నర్స్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. బాలికల విభాగంలో అనంతపురం జట్టు కడప జట్టుపై 2 - 0 గోల్స్‌తో విజయం సాధించి విన్నర్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. రన్నర్స్‌గా కడప జట్టు నిలిచింది. బాల బాలికల విభాగంలో మూడో స్థానంలో పశ్చిమగోదావరి జట్లు నిలిచాయి. విజేతలకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈఓ లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

అడిక్‌మెట్ శాఖ

ఇంటి నెం.2-1-520 నుండి 526, విజయ శ్రీ సాయి సెలెక్షియా, వెజిటబుల్ మార్కెట్ ఎదురుగా, శంకర్‌మఠ్ రోడ్, నల్లకుంట, హైదరాబాద్- 500044.

ఫోన్: 040-27618066, 27618077, ఇమెయిల్ ఐడి: adikmet.telangana@bankofindia.co.in

SARFAESI చట్టం, 2002 మరియు దీని క్రింద పొందుపర్చబడిన రూల్స్ క్రింద ఈ-వేలం అమ్మకం ప్రకటన

అమ్మకం తేది మరియు సమయం: 24-12-2025 సమయం: ఉ.11.00 గం. నుండి సా.5.00 గం.ల. (అమ్మకం ముగిసేంతవరకు బహుళ పొడిగింపులతో)

రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లు: మేసర్స్ ఫ్యూచర్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్...

స్థిరాస్తి వివరం: ఏ. కేశవరెడ్డి పేరిట, అనంతపూర్ జిల్లా, నారాయణపురం పంచాయతీ...

రిజర్వు ధర: రూ.14,93,40,000/-, ధరావతు (ఇఎండి): రూ.1,49,34,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.15,00,000/-

నియమనిబంధనలు: 1) ఇ-వేలం https://baanknet.com. 2) ... https://baanknet.com/eauction-psb/x-login ... 24.12.2025 ... https://baanknet.com/eauction-psb/bidder-registration ... baanknetWallet ... https://www.bankofindia.co.in ...

తేది: 21-11-2025 ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉత్తమ ఫలితాల సాధనకు విజయపథం

- శత శాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక తరగతులు
- కేజీబీవీల్లో మార్పులకు సర్కారు శ్రీకారం

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

ఉమ్మడి జిల్లాలోని 62 కేజీబీవీల్లో చదివే విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేక తరగతులు, పరీక్షలు నిర్వహిస్తూ ప్రతిరోజు తర్ఫీదు ఇస్తున్నారు. ముఖ్యంగా పది, ఇంటర్‌లో వందశాతం ఫలితాల సాధనకు ఉన్నతాధికారులు 'విజయపథం' పేరిట కూటమి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించి.. నిత్యం అమలు చేస్తున్నారు. పది, ఇంటర్ విద్యార్థినులకు నిత్యం ఉదయం 7.20 గంటల నుంచి 8.20 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఏరోజుకారోజు పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు. రోజూ రాత్రి ఒక సబ్జెక్టును ఎన్నుకుని తర్ఫీలు ఇస్తున్నారు. 6, 7, 8, 9 తరగతులకు 'విద్యాశక్తి' పేరిట ఆంగ్లం, సైన్సు, సాంఘిక శాస్త్రంపై ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్నారు. వీరికి రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 9వ తరగతి విద్యార్థినులకు నిత్యంగంటపాటు పదో తరగతి పాఠాలపై కూడా బోధిస్తున్నారు.


రాయదుర్గం కేజీబీవీలో పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

ఉమ్మడి జిల్లాలో కేజీబీవీలు, వాటిల్లో చదువుతున్న విద్యార్థినుల వివరాలు

జిల్లా	కేజీబీవీలు	పదో తరగతి పిల్లలు	6, 7, 8, 9 తరగతులు	ఇంటర్
అనంతపురం	32	1280	5120	2560
సత్యసాయి	30	1200	4800	2400

పరీక్షలంటే భయం పోయేలా..

విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేజీబీవీల్లో కొత్త పథకాలను ప్రవేశపెట్టింది. ఇప్పటికే పదో తరగతిలో అనుకున్న స్థాయిలో ఫలితాలు వస్తుండగా.. ఇంటర్‌లోనూ అదే ఒరవడిలో ఉత్తీర్ణతకు తర్ఫీదు ఇస్తున్నారు. విద్యార్థినుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచడం, వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తరగతులు చెప్పడం, పరీక్షలంటే భయం పోగొట్టి ఆత్మవిశ్వాసం పెంచేలా కృషి చేస్తున్నారు.

పక్కాగా అమలు చేస్తున్నాం

విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే విజయపథం, విద్యాశక్తి కార్యక్రమాల అమలును పక్కాగా నిర్వహిస్తున్నాం. కార్యక్రమం నిర్వహణ తీరుపై ప్రతిరోజూ ఎస్‌వోలతో సమీక్షిస్తున్నాం. ఈ ఏడాదిలో పది, ఇంటర్‌లో వంద శాతం ఫలితాల సాధనకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నాం.

- కె.కవిత, బాలికల జిల్లా అభివృద్ధి అధికారిణి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబరు 22న), రేపు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫోటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

గంజాయి కేసులో నిందితులకు పదేళ్ల జైలు

ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా

అనంతపురం (లీగల్), న్యూస్‌టుడే: గంజాయి విక్రేతలకు పదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ.లక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి శుక్రవారం తీర్పును వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో 2020 జులై 18న నాలుగో పట్టణ సీఐ కత్తి శ్రీనివాసులు, సెబ్ పోలీసు అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నగరంలోని రుద్రంపేటకు చెందిన నిందితులు జాగిరెడ్డి గంగాధర్ (ఏ1), స్వాతి (ఏ2) నివాసంలో 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంగాధర్, స్వాతి భార్యభర్తలు ఇద్దరు కలిసి గంజాయి అక్రమ రవాణాకు కీలక పాత్ర పోషించారు. గతంలోనూ వీరిపై కేసులు ఉన్నాయి. వీరిని విచారించగా మిగతా నిందితులు వెలుగులోకి వచ్చారు. తాటిచెర్ల గ్రామానికి చెందిన మేకల ప్రసాద్ (ఏ3) వద్ద 10 కిలోలు, పొట్టి శ్రీరాముల కాలనీకి చెందిన గౌషియా (ఏ4) నివాసంలో 10 కిలోలు, భైరవనగర్‌కు చెందిన హాజీవలి (ఏ5) వద్ద 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆరో నిందితుడు చంద్రశేఖర్ కేసు విచారణలో ఉండగా మృతి చెందాడు. దర్యాప్తు నివేదికను కోర్టుకు అందజేశారు. కోర్టు ఇరువర్గాల వాదనలను పరిశీలించింది. నిందితులపై నేరారోపణ రుజువు కావడంతో పదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ కోర్టు తీర్పును వెలువరించింది. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సీఐ విజయభాస్కర్ గౌడ్, నాలుగో పట్టణ ప్రస్తుత సీఐ జగదీష్, కోర్టు లైజనింగ్ అధికారి శ్రీనివాసులును ఎస్పీ జగదీష్ అభినందించారు.

ఏఓలుగా సీనియర్ సహాయకులకు పదోన్నతులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లా ప్రజాపరిషత్తు యాజమాన్యం కింద పనిచేస్తున్న తొమ్మిది సీనియర్ సహాయకులకు ఏఓలుగా పదోన్నతులు కల్పించారు. శుక్రవారం వారికి పదోన్నతుల ఉత్తర్వులను జడ్పీ ఛైర్‌పర్సన్ బి.గిరిజమ్మ, సీఈఓ శివశంకర్, ఉప సీఈఓ వెంకటసుబ్బయ్యల చేతుల మీదుగా అందజేశారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న సీనియర్ సహాయకులకు ఏఓలుగా పదోన్నతులు కల్పించారు. సి.రవి, ఎల్.శ్రీనివాసులు, డి.పూర్ణకళాధర్, కేటీ శ్రీధర్‌శర్మ, కె.భీమలింగస్వామి, టి.అశోక్‌కుమార్‌రెడ్డి, ఏకాంబరేశ్వరయ్య, అబ్దుల్‌రహీం, పి.సురేష్‌రెడ్డిలకు పదోన్నతులు కల్పించి మండలాలకు బదిలీలు చేశారు. గిరిజమ్మ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి జడ్పీకి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

హామీలొద్దు.. అరటి రైతులను ఆదుకోండి

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: గిట్టుబాటు ధరలు లేక అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం హిందూపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. మల్లికార్జున మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో వేలాది ఎకరాల్లో రైతులు అరటి సాగు చేశారనీ, కోత దశకు వచ్చేసరికి ధర పూర్తిగా పడిపోయిందన్నారు. అప్పు చేసి పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికందక అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతామని చెప్పడం కాదని, ఆచరణలో చూపాలన్నారు. ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పంటలను రోడ్లపై పారబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యాపారులు కుమ్మక్కై మార్కెట్ ధరను రూ.15 వేల నుంచి రూ.వెయ్యికి దిగొచ్చేలా దెబ్బతీశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అరటి టన్నుకు రూ.20 వేలతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హార్టికల్చర్ శాఖ ద్వారా అధికారిక ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎంపీని కలిసిన వారిలో పండ్ల తోటల రైతు సంఘం జిల్లా నాయకుడు కృష్ణుడు ఉన్నారు.

ఇండస్ ఇండ్ బ్యాంక్ తప్పిదం.. ఖాతాదారుకు పరిహారం

ఈనాడు, హైదరాబాద్: బ్యాంకు సేవల్లో లోపాలు ఖాతాదారులను మరింత ఇబ్బందుల్లో నెడుతున్నాయి. తాజాగా ఇండస్ ఇండ్ బ్యాంకు హైదరాబాద్‌లోని మాదాపూర్ బ్రాంచిలో జరిగిన ఓవర్ డ్రాఫ్ట్ మ్యాపింగ్ తప్పిదంతో జి.వాసుదేవరెడ్డి అనే ఖాతాదారు సిబిల్ స్కోర్ పడిపోయి, రుణాలు రాకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. బ్యాంక్ నిర్లక్ష్యంతో ఖాతాదారు నష్టపోయారని ఇందుకు పరిహారంగా రూ.2 లక్షలు, కోర్టు ఖర్చులు రూ.10 వేలు చెల్లించడంతో పాటు సిబిల్ స్కోర్‌ను సవరించాలని రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. అనంతపురం జిల్లా రామ్‌నగర్‌కు చెందిన జి.వాసుదేవరెడ్డి మాదాపూర్‌లోని శ్రీధర్స్ బిజినెస్ కల్యాణ నిలయంలో ఉంటున్నారు. 2021లో ఇండస్ ఇండ్ బ్యాంక్‌లో సేవింగ్స్ ఖాతా తెరిచారు. 2022 జూన్‌లో జుపిటర్ యాప్‌లో సిబిల్ స్కోర్ చూసినప్పుడు స్కోర్ తగ్గడం చూసి అవాక్కయ్యారు. వివరాలు ఆరా తీస్తే ఉత్తరాఖండ్‌లోని 'ఆదర్శ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ' పేరిట రూ.30 లక్షలు ఓవర్ డ్రాఫ్ట్‌లోన్ ఆయన ఖాతాకు తప్పుగా లింక్ అయ్యింది. ఆ రుణానికి తనకు సంబంధం లేదని ఆధారాలు సమర్పించినప్పటికీ బ్యాంక్ సంస్థలు రాలేదని ఫిర్యాది కమిషన్ ఎదుట వాపోయారు. సిబిల్ స్కోర్ తగ్గడంతో గృహరుణ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని, ఎక్కువ వడ్డీకి ప్రైవేటు వ్యక్తుల నుంచి రూ.8 లక్షలు అప్పు తీసుకోవాల్సి వచ్చిందని, కలల సౌధం చెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన కమిషన్ బ్యాంకు సేవా లోపాలను ఎత్తి చూపుతూ తీర్పు వెలువరించింది.

నాలుగేళ్ల నాటి మృతి కేసుపై విచారణ

- నాటి డీఎస్పీ, ఎస్సైలే కొట్టి చంపారని ఆరోపణ
- విచారణాధికారి ఎదుట మృతుడి కుమారుడి వాంగ్మూలం

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, పెద్దపప్పూరు : పొలం వివాదం నేపథ్యంలో తన తండ్రిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అప్పటి తాడిపత్రి డీఎస్పీ చైతన్య, పెద్దపప్పూరు ఎస్సై గౌస్ మహమ్మద్ బాషాలే కొట్టి చంపారని పెద్దపప్పూరు మండలం సోమనపల్లికి చెందిన నారాయణ కుమారుడు నాగేంద్ర విచారణాధికారి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. సోమనపల్లికి చెందిన నారాయణ 2021 ఆగస్టు 2న అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. గ్రామంలో పొలం రస్తా విషయంలో నారాయణకు, కుళ్లాయప్పకు మధ్య అప్పట్లోనే వివాదం నడిచింది. కుళ్లాయప్ప పోలీసులను ఆశ్రయించడంతో విచారణ పేరుతో నారాయణను ఎస్సై మహమ్మద్‌బాషా డీఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లాడు. అయితే ఆ రోజు రాత్రి నారాయణ ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కంగారుపడ్డారు. కొద్దిసేపటికి ఆశా కార్యకర్త ఫోన్ చేసి నారాయణ ఆసుపత్రిలో ఉన్నాడని చెప్పింది. అక్కడికెళ్లి చూడగా నారాయణ ఒంటిపై తీవ్ర గాయాలున్నాయి. చికిత్స పొందుతూ అదే రోజు ప్రాణాలు విడిచాడు. మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లే క్రమంలో ఎస్సై గౌస్‌మహమ్మద్‌బాషా అడ్డుకొని నారాయణను ఎవరో కొట్టారని విచారించాల్సి ఉందని చెప్పి శవాన్ని పోస్టుమార్టం గదికి తరలించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తర్వాత తమతో బలవంతంగా ఫిర్యాదు రాయించి సంతకాలు తీసుకున్నట్లు చెబుతున్నారు. అప్పట్లో ఈవిషయాన్ని వదిలిస్తే 5 ఎకరాల పొలం, రూ.5 లక్షల నగదుతో పాటు ఒక ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పడంతో గత్యంతరం లేక ఒప్పుకొన్నామన్నారు. దీనిపై బాధిత కుటుంబం కోర్టులో ప్రైవేట్ కేసు దాఖలు చేశారు. నారాయణ కుటుంబానికి జరిగిన అన్యాయంపై తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం సోమనపల్లికి వచ్చి నారాయణ కుమారుడిని విచారించారు. విచారణ కొనసాగుతుందని.. పూర్తయిన తర్వాత నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని డీఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు.

సోమనపల్లిలో విచారిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

సతీష్‌కుమార్ మృతిపై సమగ్ర విచారణకు డిమాండ్

డీఎస్పీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న శాలివాహనులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు రైల్వే రిజర్వుడు సీఐగా పనిచేస్తున్న సతీష్‌కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గుతేల్చాలని శాలివాహన (కుమ్మర) సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఇతని మృతికి నిరసనగా కుమ్మర్లు శుక్రవారం సాయంత్రం పట్టణంలో ర్యాలీ నిర్వహించి డీఎస్పీ శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని అందజేశారు. విధినిర్వహణలో మంచి పేరు సంపాదించిన ఇతని మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. లోతైన విచారణ చేసి దోషులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సంఘం నాయకులు చంద్రశేఖర్, ఓబుళపతి, గోవిందు, కృష్ణప్ప పాల్గొన్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(శనివారం) ఉదయం ఆరు గంటలకు సాధారణ దర్శనం ఉంటుంది. ఏడుగంటల నుంచి తొమ్మిది గంటల మధ్య అభిషేకం, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు, తిగిరి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

తెదేపా కార్యకర్తపై దాడి

బాధితుడు కొండారెడ్డి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: సిద్ధరాంపురం గ్రామంలో ఉపాధిహామీ అక్రమాలపై ప్రశ్నించిన తెదేపా కార్యకర్త కొండారెడ్డిని క్షేత్రసహాయకుడు విశ్వనాథ్, అతని తండ్రి సూరి దాడి చేశారు. బాధితుడు కొండారెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో వ్యవసాయ పనులు, పశువులు పెంచుకుని జీవనం సాగిస్తున్నాడు. నెల రోజుల కిందట సిద్ధరాంపురంలో ఉపాధిహామీ పనుల్లో యంత్రాలు వినియోగించడంపై కొండారెడ్డి క్షేత్రసహాయకుడు విశ్వనాథ్‌ను ప్రశ్నించడంతో పాటు, ఉపాధిహామీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అప్పట్లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. శుక్రవారం ఉదయం కొండారెడ్డి పొలం వద్ద నుంచి పశువుల గడ్డితో ద్విచక్రవాహనంలో వస్తుండగా విశ్వనాథ్, అతని తండ్రి సూరి అడ్డగించి దాడి చేశారు. దీనిపై బుక్కరాయసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితుడు ఆరోపించారు. సీఐ పుల్లయ్యను వివరణ కోరగా ఇరువురిని పిలిపించి విచారణ చేసిన తర్వాత కేసు నమోదు చేస్తామన్నారు.

పందుల్లో క్లాసికల్ స్వైన్ ఫీవర్

ఉమ్మడి జిల్లాలో రక్తనమూనాల సేకరణ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: పందుల్లో క్లాసికల్ స్వైన్ ఫీవర్ సోకడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. పందుల కలరా అని పిలిచే అత్యంత అంటు వ్యాధి ఇది. అధిక జ్వరం, నీరసం, రక్తస్రావం, చర్మం ఊదారంగు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో పందుల పెంపకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. ర్యాండమ్‌గా గ్రామాలను ఎంపిక చేసి, జిల్లా పశుసంవర్ధక శాఖకు పంపారు. పది గ్రామాలు ఎంపిక చేసి, 208 పందుల్లో 208 రక్తనమూనాలు తీసి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో రక్తనమూనాలు సేకరణలో పశుసంవర్ధకశాఖ నిమగ్నమైంది. వ్యాధి నివారణకు కేంద్ర ప్రభుత్వం టీకాలు సరఫరా చేసింది. పందుల పెంపకందార్లు టీకాలు వేయించాలని పశువైద్యులు సూచిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14,600 పందులున్నట్లు పశు సంవర్ధకశాఖ గణాంకాలు చెబుతున్నాయి.

టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

వ్యాధి నివారణ కోసం అనంతపురం జిల్లాకు 5,500, శ్రీ సత్యసాయి జిల్లాకు 4650 చొప్పున డోసులు సరఫరా చేశారు. రక్తనమూనాలను సేకరణ పూర్తి అయింది. విజయవాడ ల్యాబ్‌కు పంపుతున్నాం. ఎంపిక చేసిన గ్రామాల్లోని పశు వైద్యుల సహకారంతో పందులకు ఉచితంగా టీకాలు వేస్తున్నాం. పెంపకందార్లు టీకాలు విధిగా పందులకు వేయించాలి. **- డాక్టర్ రవిబాబు, పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం (ఉమ్మడి అనంతపురం జిల్లా)**

ఉద్యోగావకాశాలు రావడం లేదని యువకుడి ఆత్మహత్య

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: డిగ్రీ వరకు చదివినా ఉద్యోగ అవకాశాలు రావడంలేదనే అసంతృప్తితో జీవితంపై విరక్తి చెందిన బ్రహ్మసముద్రం మండలం యనకల్లులోని వెంకటేశులు- వరలక్ష్మీల కుమారుడు ఆనంద్(21) పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. క్షణికావేశంలో పురుగుమందు తాగిన ఆనంద్ తదుపరి ఆ బాధను తట్టుకోలేక కుటుంబ సభ్యులు, బంధువులకు చరవాణి దారా ఏడుస్తూ సమాచారం ఇచ్చాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆనంద్ కోసం పలుచోట్ల వెతికి.. చివరకు కళ్యాణదుర్గం పట్టణంలోని బళ్లారి మార్గంలో అపస్మారకస్థితిలో పడి ఉన్న ఆతడిని గుర్తించి.. స్థానిక ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీటెక్ విద్యార్థి బలవన్మరణం

వంశీకృష్ణ

పెద్దపప్పూరు: చదువుకోవడం ఇష్టం లేక బీటెక్ విద్యార్థి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని జూటూరు సమీపంలో శుక్రవారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దపప్పూరు మండలం తబ్జుల గ్రామానికి చెందిన రామాంజినేయులు కుమారుడు వంశీకృష్ణ (21) చిత్తూరులోని ఓ కళాశాలలో గతేడాది బీటెక్‌లో చేరాడు. చదువు ఇష్టం లేక ఆరు నెలల కిందట స్వగ్రామానికి తిరిగి వచ్చేశాడు. ప్రస్తుతం ఇంటే వద్దే ఉంటున్నాడు. తల్లిదండ్రులు సైతం చదువుకోమని చెప్పినా పట్టించుకోలేదు. భవిష్యత్తుపై బెంగతో మనోవేదనకు గురవుతూ వచ్చాడు. ఈక్రమంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి జూటూరు సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

EENADU Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

KLD రోడ్డుకు Ahuda, RERA అనుమతి కలిగి, అన్ని సౌకర్యాల Venture నందు Double, Duplex హౌస్‌లు 90%లోన్‌తో కలవు. 9866011539, 9963484888.

JOBS

కావలెను: మా సంస్థ యందు పని చేయుటకు 150 మంది (10th to డిగ్రీ) యువకులు అర్జెంటుగా కావలెను. జీతం రూ.18 వేలుసంప్రదించండి. 8500242049.

తెలుగు మ్యారేజ్ బ్యూరో అనంతపూర్ బ్రాంచి నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర: Cell: 9885141567, 9885141199.

హాస్టల్ ఫుడ్ మేనేజర్ కావలెను. అనంతపురంలోని ఒక ప్రముఖ కళాశాలలో హాస్టల్స్ కోసం ఫుడ్ క్వాలిటి వంటశాల హైజిన్ రోజువారి భోజన తయారి మరియు సరఫరా పర్యవేక్షణ కోసం అనుభవం ఉన్న హాస్టల్ ఫుడ్ మేనేజర్ కావాలి. హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన వారు లేదా ఫుడ్‌సూపర్ వైజింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. వసతి కల్పించబడును. సంప్ర: 9133399861.

ఫామ్‌మేనేజర్ కావలెను. అనంతపురం రుద్రంపేట సమీపంలో ఉన్న మా గొర్రెల ఫామ్ కోసం గొర్రెల సంరక్షణ వాటి ఆహార నిర్వహణ డీ-వార్మింగ్/ వ్యాక్సినేషన్ మొదలైన వాటిపై మంచి అనుభవం కలిగి ఉన్నవారు కావలెను. వసతి కల్పించబడును. ఆసక్తిగలవారు సంప్ర: 9133399861

హైదరాబాద్‌లో పనికి వంటమాస్టర్ ఫ్యామిలీ (బార్యభర్త) జీ: 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (బార్యభర్త) జీ: 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

అనంతపురం టౌన్‌లోని ఆఫీస్ నందు పనిచేయడానికి ఆసక్తి కల్గిన మహిళలు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.జీతం 15K to2 5K ✆ 7981086239

అనంతపురం టౌన్లో పనిచేయడానికి ఇడ్లీ-వడ, పూరి, దోసెలు రుచికరముగా చేయడంలో అనుభవం కలిగిన వంటమాస్టర్స్ కావలెను. ✆ 83097 18300.

MARKETING/ SALES

ప్రముఖ ఆయిల్ మరియు మసాలాల కంపెనీకి Sales Executive కావలెను. సంప్రదించండి: ✆ 9032963185.

SECURITY GUARDS

క్రింది ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. అనంతపూర్, హిందూపూర్, కదిరి, పామిడి, తాడిపత్రి, పుట్టపర్తి, గుత్తి, ధర్మవరం. ✆ 8008800542, 9000492993.

TOURS AND TRAVELS

వేదవిద్యా సాధనా పరిషత్ వారిచే బద్రి, కేదార్ మొ॥ ఛార్‌ధామ్ యాత్ర-2026 బుకింగ్ 1000/- మాత్రమే 2) కాశీ-ప్రయాగ యాత్ర, ప్రతి నెల 3)జమ్ము, వైష్ణోదేవి, కురుక్షేత్ర. పూజాభిషేకం, పిండదాన సహితముగా కాల్: 9394142516, వాట్సాప్ 9873790017.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

'న్యాయవాదుల రక్షణ చట్టానికి కృషి'

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది బాలాజీ

కళ్యాణదుర్గం గ్రామీణం: న్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం కృషి చేస్తానని హైకోర్టు న్యాయవాది యలమంజుల బాలాజీ పేర్కొన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం నిమిత్తం శుక్రవారం కళ్యాణదుర్గం వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హైకోర్టు న్యాయవాది రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రభుత్వ న్యాయవాది తిరుపతినాయుడు, సీనియర్ న్యాయవాదులు లోకేశ్వరనాయుడు, వెంకటసుబ్బయ్య, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు పార్థసారధిచౌదరి, ఉపాధ్యక్షుడు రామాంజనేయులుతో కలిసి మాట్లాడారు. సీనియర్ న్యాయవాదులు దేవేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

పోరంబోకులో హెచ్చరిక బోర్డు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: ఉప్పరహాళ్‌లోని వివాదాస్పద సర్వే నంబర్ 51 రస్తా పోరంబోకు భూమిని శుక్రవారం తహసీల్దారు మునివేలు, ఎస్సై నబిరసూల్ వీఆర్వో నరసింహమూర్తి పరిశీలించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రైతులను పిలిపించి పంట వేయరాదు హెచ్చరించారు. సచివాలయ సర్వేయర్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

రస్తా పోరంబోకు భూమిని పరిశీలిస్తున్న తహసీల్దారు మునివేలు, ఎస్సై నబిరసూల్

వంతెన నిర్మించే ప్రాంతం పరిశీలన

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని కన్నేపల్లి సమీపంలో వేదవతి హగరిలో వంతెన నిర్మాణం చేపట్టే ప్రదేశాన్ని శుక్రవారం పీఆర్ డీఈ నాగేంద్రకుమార్, ఎస్ఆర్‌సీ నిర్మాణ సంస్థ ప్రతినిధి దేవినేని అవినాష్, తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు పరిశీలించారు. కన్నేపల్లి- భూపసముద్రం మధ్యలో వంతెన నిర్మాణానికి నాబార్డు ద్వారా రూ.30 కోట్ల నిధులు మంజూరైనట్లు డీఈ తెలిపారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

'సమస్యలు పరిష్కరించే వరకు విరమించేది లేదు'

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరామిరెడ్డి నీటి పథకంలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా... సమస్యలు పరిష్కరించకుండా వేదిపులను గురిచేయడం తగదని, రిలేదీక్షలు విరమించేది లేదని కార్మికులు పేర్కొన్నారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన రిలేదీక్ష శుక్రవారం ఐదోరోజుకు చేరుకున్న సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రంగనాథ్, కార్మికులు అల్లాబకాష్, గంగాధర, తిమ్మప్ప, లింగమయ్య పాల్గొన్నారు.

పరిమితికి మించి ఔషధాల వాడకం తగదు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య పాలైనప్పుడు పరిమితికి మించి ఔషధాలు వాడితే సమస్యలు ఎదురవుతాయని వైద్యాధికారిణి ప్రసన్నభారతి పేర్కొన్నారు. వైద్యులను సంప్రదించి చికిత్సలు, పరీక్షలు చేయించుకోవాలని రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు అమిలా, చరణ్, హర్షద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిందుసేద్యం పరికరాల ధ్వంసంపై ఫిర్యాదు

కుందుర్పి, న్యూస్‌టుడే: కౌలు రైతు ఎలుకల నాగేంద్ర పొలంలో పంట పొలానికి నీరు అందించేందుకు ఏర్పాటు చేసుకున్న సూక్ష్మబిందు పరికరాల పైపులను గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. దీంతో తనకు ఆర్థిక నష్టం జరిగిందని, న్యాయం చేయాలని సదరు రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంతర్రాష్ట్ర రహదారిపై.. అడుగడుగునా గుంతలే

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బళ్లారి బొమ్మనహాళ్ మీదుగా గుండ్లపల్లి అంతర్రాష్ట్ర రహదారికి గుంతలు పడి ప్రమాదం పొంచి ఉంది. బొమ్మనహాళ్ హెచ్చెల్సీ కార్యాలయం ఎదుట కాలనీల్లోని మురుగు నీరు రోడ్డు పైకి వదలడంతో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. దీంతో ప్రయాణికులు రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పలుమార్లు అధికారులకు విన్నవించినా.. కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో కొన్ని నెలలుగా నీరు రోడ్డుమీదే నిలుస్తోంది. అలాగే అంతరాష్ట్ర రహదారిపై బొమ్మనహాళ్‌లో చెక్‌పోస్టు వద్ద, శ్రీనివాస్‌నగర్ క్యాంపు, ఉన్నత పాఠశాల ఎదుట, ఉద్దేహాళ్ వేదవతి హగరి వద్ద గుంతలు ప్రమాదకరంగా మారాయి. శ్రీనివాస్‌నగర్ క్యాంపు వద్ద తాగునీటి పైపు లైన్ లీకేజీ వల్ల గుంతలు ఏర్పడ్డాయి. ఏమరుపాటుగా వచ్చే చోదకులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని వెంటనే కనీస మరమ్మతులైనా చేపట్టి గుంతలు పూడ్చాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

బళ్లారి- గుండ్లపల్లి అంతర్రాష్ట్ర దారిపై బొమ్మనహాళ్ హెచ్చెల్సీ క్యాంపు సమీపంలో ప్రమాదకర గుంతలు

పరిశీలించి తగు చర్యలు: రవిశంకర్ రెడ్డి, డీఈఈ

వెంటనే వేర్వేరు ప్రాంతాల్లోని రోడ్డు తీరును పరిశీలిస్తాం. గుంతల తీవ్రతను బట్టి ఉన్నతాధికారులకు నివేదిక పంపి. తాత్కాలికంగా ప్యాచ్‌వర్కులు చేయించే ప్రయత్నం చేస్తా.

సిమెంట్ దారి నిర్మించాలి...

ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలోని రాయంపల్లి దారిలోని జగనన్న కాలనీకి వెళ్లే ప్రధాన దారిని పక్కాగా నిర్మించకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది నల్లమట్టి దారే కావడంతో ఎక్కడికక్కడే గుంతలు ప్రమాదకరంగా మారాయి. చిన్నపాటి వర్షం కురిసినా దారి బురదగా మారి రాకపోకలకు అవకాశం లేకుండా పోతుంది. దీనికితోడు దారికి ఇరువైపులా కంప పెరిగింది. దీంతో రాకపోకలకు మరింత ఇబ్బందిగా మారుతున్నాయి. రాత్రిపూట విద్యుత్తు లేనప్పుడు కాలనీవాసులు ఈ దారిలో తిరగడానికి పడే ఇక్కట్లు వర్ణనాతీతంగా మారాయి. ప్రజలు చాలాకాలంగా ఈ సమస్య ఎదుర్కొంటున్నారు. దీనిని అధికార యంత్రాంగం గుర్తించి పక్కా దారిని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సిమెంట్‌కు నోచుకోని రాయంపల్లి దారి

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: మాకొడికి లక్ష్మంపల్లి రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న కంపచెట్లు, పొదలు తొలగించాలి. **- మహదేవ్, లక్ష్మంపల్లి**

సమాధానం: కంపచెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- రఘురామ్‌రావు, ఈవోఆర్డీ**

సమస్య: ముచ్చర్లపల్లి వీధుల్లో అపరిశుభ్రతను తొలగించాలి. **- ఈరన్న, ముచ్చర్లపల్లి**

సమాధానం: అపరిశుభ్రత తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- పక్రుద్దీన్, కార్యదర్శి**

– న్యూస్‌టుడే, శెట్టూరు

సమస్య: డి.హీరేహాళ్‌మండలంలోని జాతీయ రోడ్డు నుంచి మడెనహాళ్లి, లక్ష్మీపురం గ్రామాలకు వెళ్లే దారిలో రాళ్లు తేలి, గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- గంగన్న, మడెనహాళ్లి**

సమాధానం: ప్రభుత్వానికి నివేదిక పంపి.. నిధులు రాగానే రోడ్డు పనులను చేయిస్తాం. **-సురేస్ రెడ్డి, ఏఈ**

సమస్య: హెచ్.సిద్ధాపురం గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా, మలుపులలో కంపచెట్లు పెరిగి ప్రమాదకరంగా మారాయి. **-గవిసిద్ధ, హెచ్.సిద్ధాపురం**

సమాధానం: కంపచెట్లు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-నాగేంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, డి.హీరేహాళ్**

సమస్య: కల్యం ప్రధాన రోడ్డుపై పారిశుద్ధ్యం పేరుకుపోయి, దుర్వాసన వెదజల్లుతోంది. **-కల్యం గ్రామస్థులు**

సమాధానం: చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **-రాజు, కార్యదర్శి**

– న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

పరీక్షలు మేధస్సు పెంపునకు మెట్లు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీల్లో పలువురు విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఉపన్యసించి విజేతలుగా నిలిచారు. శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో శ్రీవివేకానంద పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉపన్యసించారు. పోటీల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఇంద్రేష్ ప్రథమ, పదో తరగతి చదువుతున్న దేవిప్రియా ద్వితీయ, తొమ్మిదో తరగతి విద్యార్థి పృథ్వీ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, గంగాధర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయదుర్గం పట్టణం: ప్రతిభాపాటవ పోటీలు మేధస్సును పెంచుతాయని ప్రధానోపాధ్యాయిని తాజున్‌బీ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కళ్లీమఠం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వం పోటీలు నిర్వహించగా పలువురు విద్యార్థులు తమ ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నారు. 7, 8, 9 తరగతులకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా ప్రథమ స్థానంలో ఎన్.నవీన్‌కుమార్ (8వ తరగతి) 9వ తరగతికి చెందిన విద్యార్థులు ఎస్. మోసిన్ ద్వితీయ స్థానం, తృతీయ స్థానంలో కె.మనుదీప్ నిలవగా విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం, రాము, శివయ్య, చంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులతో విజేతలు, హెచ్ఎం తాజున్‌బీ, ఉపాధ్యాయులు

దుర్గంను అభివృద్ధికి చిరునామాగా మారుస్తా: కాలవ

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణంలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. వైఎస్ఆర్ పార్కు వద్ద పలు అభివృద్ధి పనులకు శుక్రవారం భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ప్రజల అవసరాలను గుర్తించి అత్యవసరమైన పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రిని కలిసి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దివాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, పట్టణ కార్యదర్శి కృష్ణ, తెదేపా నాయకులు శ్రీరామరెడ్డి, పూజారిశివప్రసాద్, కొండాపురం శ్రీనివాసులు, బండి కపిల్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు విప్ కాలవ తెలిపారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గుమ్మఘట్టలో మత్స్యకారులతో కలసి కేక్ కోసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల మత్స్యకారులు, నాయకులు పాల్గొన్నారు. ● ఎంపీడీఓ కార్యాలయంలో కాలవ అధ్యక్షతన ప్రజాదర్బార్ నిర్వహించారు. పలువురు హాజరై సుమారు 160 వినతులు ఆయనకు సమర్పించారు. క్షేత్రస్థాయిలోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

డిసెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్

రాయదుర్గం పట్టణం: వచ్చే నెల 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్‌పర్సన్, జడ్జి రమ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్న లోక్‌అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవచ్చని సూచించారు. న్యాయవాది, పోలీసుల ద్వారా, కక్షిదారులు నేరుగా కోర్టులో సంప్రదించవచ్చని తెలిపారు.

ఇళ్లకు దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి: ఇప్పటి వరకు ఇళ్లులేని పేదలు సొంత స్థలం కలిగి ఉన్నవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపట్టే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం(పీఎంఏవై) ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల తెదేపా అధ్యక్షుడు ధనుంజయ పేర్కొన్నారు. ఈనెల 30లోగా సంబంధిత గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకుల వద్ద దరఖాస్తులు అందజేయాలని ఆయన కోరారు.

ప్రకటన

కొలిమి నాగరత్నమ్మ W/o లేట్ కె.హనుమంతప్ప, D.No. 8-1-132, మేదారు వీధి, రాయదుర్గం, అనంతపురం జిల్లా. Doct. No. 397/2018, సర్వే నం. 264-A2 Open Site చెక్కుబంది **తూర్పు:** జయప్రతాప్ గౌడ్ గారి ఇల్లు, **పడమర:** రస్తా, **ఉత్తరం:** ఇల్లు, **దక్షిణం:** బి.క్రిష్ణమూర్తి వగైరాల స్థలం పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

పి.మహమ్మద్ ఖాలిద్ S/o పి.ఖాజాపీరా, కణేకల్లు మం॥, రాయదుర్గం (తా), అనంతపురం జిల్లా. Doct. No. 272/1988, సర్వే నం. 512-A1 Open Site చెక్కుబంది **తూర్పు:** 12వ ప్లాటు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** చిక్కమ్మ ఇల్లు, **దక్షిణం:** పి.రసూల్ గారి స్థలం పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

చల్లా వెంకటనాయుడు S/o చల్లా నరసింహులు, D.No. 3-45, బ్రహ్మసముద్రం గ్రా॥, కణేకల్లు మం॥, అనంతపురం జిల్లా. Doct. No. 643/2024, సర్వే నం. 138-A, Open Site చెక్కుబంది **తూర్పు:** బండి రస్తా, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** బి.హనుమంతప్ప వగైరాల స్థలం, **దక్షిణం:** డి.మాబున్ని స్థలం పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

ఎం.అంకమ్మ W/o మూడుముళ్ళ వెంకటేశులు, మెచ్చిరి గ్రా॥, రాయదుర్గం మం॥, అనంతపురం జిల్లా. Doct. No. 864/2013, సర్వే నం. 197-2 Open Site చెక్కుబంది **తూర్పు:** ఇదే సర్వే నం.లో ఉండు మిగులు స్థలం, **పడమర:** జాలివంక నాగరాజు స్థలం, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** కూనా తిప్పేస్వామి వగైరాల స్థలం పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

నిర్మించారు.. నీటి సౌకర్యం మరిచారు

కుందుర్పి రైతు సేవాకేంద్రం 1 కార్యాలయం వద్ద సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం వచ్చే లబ్ధిదారుల సౌకర్యార్థం గతంలో మరుగుదొడ్లు నిర్మించారు. కానీ ఇప్పటి వరకూ నీటి సౌకర్యం మాత్రం కల్పించకుండా నిరుపయోగంగా వదిలేశారు. దీంతో కార్యాలయ సిబ్బంది కాలకృత్యాలు తీర్చుకోవడానికి అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా మరుగుదొడ్లకు నీటి సౌకర్యం ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కుందుర్పి

ఇది ట్యాంకా.. ధోబీఘాటా?

డి.హీరేహాళ్ మండలంలోని దొడగట్ట గ్రామ నడిబొడ్డున ఉన్న తాగునీటి ట్యాంకు వద్ద నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామస్థులు దుస్తులు ఉతుకుతూ ట్యాంకు పరిసరాలను ధోబిఘాట్‌లా వాడుకుంటున్నారు. దీంతో ఇతరులు నీటిని పట్టుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో మురుగు చేరి పారిశుద్ధ్య సమస్యకు దారితీస్తుంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి తక్షణమే సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

బస్సులు నడపాలని ఆందోళన

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ నుంచి బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు, బొల్లనగుడ్డం, గోవిందవాడ తదితర గ్రామాల మీదుగా విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడవకపోవడంతో ఇబ్బందికి గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హరూన్‌రషీద్ పేర్కొన్నారు. కొన్నాళ్లుగా విడపనకల్లు మండలం పాల్తూరు మీదుగా ఆర్టీసీ బస్సులను నడుపక పోవడంతో వారు మరింత కష్టాలకు గురవుతున్నారని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉరవకొండ ఆర్టీసీ డిపో ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీఐ మహానంది వారికి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు రాజేశ్, కిరణ్‌కుమార్, సురేశ్, అనిల్ పాల్గొన్నారు. ఇదే అంశంపై ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రాజు, ప్రతినిధులు లాలుస్వామి, రఘు, మన్సూర్‌వలీ, సిద్దిక్ డిపో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు.

ధర్నాలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

వైద్య శిబిరానికి స్పందన

ఉరవకొండ: ఉరవకొండ ఎస్‌బీఐ ప్రధాన శాఖ ప్రాంగణంలో ఓ కార్పొరేటు ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. స్థానికులకు వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజరు సుధాకర్, బ్యాంకు క్షేత్రాధికారులు పాల్గొన్నారు.

దారి అంచున ఆక్రమణల తొలగింపు

ఉరవకొండ: పట్టణంలో ప్రభుత్వ విశ్రాంత భవనం సమీపం నుంచి గుంతకల్లు రహదారి వరకు నాలుగు వరుసల రహదారికి ఇరువైపుల వ్యాపారాల పేరుతో ఏర్పాటు చేసుకున్న ఆక్రమణలను శుక్రవారం ఎంపీడీవో రవిప్రసాద్ పర్యవేక్షణలో పంచాయతీ అధికార యంత్రాంగం తొలగింపు చేసింది. దీనితోపాటుగా అధికారులు పట్టణ సుందరీకరణ దిశగా చర్యలు ప్రారంభించారు. తదుపరి ప్రధాన రహదారి విశాలంగా కనిపించింది. కార్యక్రమంలో ఉప ఎంపీడీవో సతీశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ పాల్గొన్నారు.

ఎరువుల అమ్మకం నిలుపుదల

ఉరవకొండ, విడపనకల్లు: ఉరవకొండలోని ఎరువుల దుకాణాల్లో కళ్యాణదుర్గం వ్యవసాయ ఏడీ ఎల్లప్ప ఆధ్వర్యంలో అధికారులు విస్తృత తనిఖీలను చేపట్టారు. పట్టణంలోని కొన్ని ఎరువుల దుకాణాల్లో అనుమతుల్లేకండా ఉన్న రూ.9.87 లక్షల ఎరువుల విక్రయాలు నిలుపుదల చేసినట్లు చెప్పారు. తనిఖీల్లో ఉరవకొండ, విడపనకల్లు ఏవోలు రామకృష్ణుడు, పెన్నయ్య, ఏఈవోలు పాల్గొన్నారు. * విడపనకల్లులో ఎరువుల దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. కొన్ని దుఖాల్లో కాంప్లెక్స్, ఆర్గానిక్, పటాస్ ఎరువుల విక్రయాలు నిలుపుదల చేశారు. ఉరవకొండ ఏఓ రామకృష్ణుడు, ఏఈఓ కైలాష్, డీలర్ ప్రకాష్ పాల్గొన్నారు.

దుకాణంలో దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

గొర్రెల మందపై కుక్కల దాడి

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం హావళిగిలో రవి, గురుస్వామిలకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన ఘటనలో 18 జీవాలు మృతిచెందాయి. సుమారు రూ.80 వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

తెదేపాలో చేరిక

బెళుగుప్ప, న్యూస్‌టుడే: విరుపాపపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు మారుతీప్రసాద్ శుక్రవారం అనంతపురంలోని పయ్యావుల శ్రీనివాసుల సమక్షంలో తెదేపాలో చేరారు. కార్యక్రమంలో పవన్, గంగాధర్, సురేష్, వన్నూరుస్వామి, తదితరులుపాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వజ్రకరూరు: వజ్రకరూరు మండలం చిన్నహోతూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు ఖోఖో పోటీలలకు ఎంపికయ్యారు. అనిత, వీణ, మనీషా, సుమిత్ర, తిరుమలేష్, గంగాధర్, మురారి, సుధీప్, చరణ్, భార్గవి లను హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, పీడీ ప్రభాకర్ అభినందించారు.

ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

భక్తిమార్గం చూపారు

కళ్యాణదుర్గం: సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రబోధాలతో భక్తిమార్గాన్ని చూపారని శ్రీవివేకానంద పాఠశాల కరస్పాండెంట్ సునీతసంగప్ప పేర్కొన్నారు. శుక్రవారం 'బత్రాజు హెల్పింగ్ హ్యాండ్' ఆధ్వర్యంలో సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీనారాయణ స్వామి యజ్ఞం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మల్లాపురం సమీపంలోని విప్రమలైలో చేపట్టిన లక్ష్మీ నారాయణ స్వామి మహాయజ్ఞం క్రతువు ఆలయ గౌరవ అధ్యక్షులు రామమూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బీఎన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్ర, కోశాధికారి సత్యనారాయణపాల్గొన్నారు.

పాల్గొన్న రుత్వికులు, రామమూర్తి స్వామి

వేర్వేరు ఘటనల్లో పలువురి మృతి

జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన పలు ఘటనలు, రోడ్డు ప్రమాదాల్లో వృక్తులు మృతిచెందారు. క్షణికావేశంలో కళ్యాణదుర్గంకు చెందిన ఓ యువకుడు, బ్రహ్మసముద్రం పాలవెంకటాపురానికి చెందిన ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్‌లో కళ్యాణదుర్గంకు చెందిన క్యాబ్ డ్రైవర్, గుమ్మఘట్ట మండలంలోని గలగలకు చెందిన యువకుడు కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం పాలయ్యారు.

క్రైమ్.. కార్నర్

హైదరాబాద్ ప్రమాదంలో కళ్యాణదుర్గంవాసి..

చేవెళ్ల, చేవెళ్ల గ్రామీణం, న్యూస్‌టుడే: హైదరాబాద్ శివారు బీజాపూర్ జాతీయ రహదారిలో శుక్రవారం రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతిచెందగా... వారిలో ఒకరు కళ్యాణదుర్గం వాసి. ఈ ప్రమాదంలో మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బంజారాహిల్స్‌కు చెందిన ఓ స్టూడియోలో ఫొటోగ్రాఫర్ పనిచేస్తున్న లోకేష్(24) ప్రోగ్రాం కవరేజి నిమిత్తం తోటి స్నేహితులు కలిసి కారు అద్దెకు మాట్లాడుకుని బయలుదేరారు. మొయినాబాద్ దాటిన తర్వాత కనకమామిడి సమీపంలో ముందు వెళ్తున్న కళాశాల బస్సును ఓవర్ టేక్ చేసేక్రమంలో వీరి కారు ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఉపాధి నిమిత్తం హైదరాబాద్ వెళ్లి క్యాబ్ నడుపుకుంటున్న కళ్యాణదుర్గం ఇందిరమ్మ కాలనీకి చెందిన డ్రైవర్ షేక్ కరీమ్ ముందు కాళ్లు, హుదరభాగం నుజ్జునుజ్జు అయి.. అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. లోకేష్, అఖిల్, బాబూరావు గాయపడ్డారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న మరో కారు డ్రైవర్ వెంకట్‌తోపాటు యజమాని వంశీధర్‌రెడ్డి, సుజాత, రోజాలకు కూడా గాయాలయ్యాయి. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్ వెంకట్ పరిస్థితి విషమంగా ఉంది.

కర్ణాటకలో గలగల వ్యక్తి...

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలోని గలగలకు చెందిన చాకలి వీరేష్ కర్ణాటక ప్రాంతం కొండ్లపల్లి సమీపంలో ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు... శుక్రవారం ఉదయం గలగల నుంచి కొండ్లపల్లికి వెళ్తున్న సమయంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిన వీరేష్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరివేసుకుని వివాహిత...

బ్రహ్మసముద్రం: బ్రహ్మసముద్రం మండలంలోని పాలవెంకటాపురం గ్రామానికి చెందిన వడ్డే పద్మక్క(38) అస్మా కారణంతో తరచుగా అనారోగ్యానికి గురయ్యేది. అనేకచోట్ల వైద్యం చేయించినా నయంకాలేదని మనస్తాపం చెందిన ఆమె శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె భర్త తిమ్మప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పల్లె విద్యార్థులు... ఖోఖోలో అదుర్స్

న్యూస్‌టుడే, ఉరవకొండ

ఉరవకొండ జడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలకు చెందిన పిల్లలు క్రీడల్లో రాణిస్తున్నారు. పాఠశాలలో పూర్తిస్థాయిలో క్రీడా సదుపాయాలు లేకపోయినా.. పీఈటీలు ఇచ్చే శిక్షణతో ప్రతిభ చాటుతున్నారు. ఉత్తమ క్రీడాకారులుగా నిలుస్తూ రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు పేరు తెస్తున్నారు. క్రీడల్లో మెలకువలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు.

రైల్వే ఉద్యోగ సాధనకు కృషి - చరణ్, పదో తరగతి

మాది మధ్య తరగతి కుటుంబం. తల్లిదండ్రులు అరుణ- గోవర్ధన్ చిన్నపాటి పనులు చేస్తూ నన్ను చదివిస్తున్నారు. ఎస్ఏపీఈ మారుతీప్రసాద్ ఇస్తున్న ప్రత్యేక శిక్షణతో ఖోఖోలో సాధన చేస్తున్నా. ఇప్పటివరకు నాలుగు సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇటీవల విజయనగరంలో జరిగిన పోటీల్లో ఉత్తమ స్థానంలో నిలిచా. భవిష్యత్తులో రైల్వేలో ఉద్యోగం సాధించాలనే ఆలోచనతో ముందుకెళ్తున్నా.

జాతీయ స్థాయికి ఎంపికే లక్ష్యం: వినయ్‌కుమార్, తొమ్మిదో తరగతి

మాది సాధారణ కుటుంబం. తల్లిదండ్రులు శివమ్మ- ఆంజనేయులు భవన నిర్మాణ కార్మికులు. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. ఖోఖోను ఎంచుకుని సాధన చేస్తున్నాం. ఇప్పటి వరకు మూడుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు పొందా. తాజాగా ఈనెల 21 నుంచి అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్కడ ఖోఖోలో ప్రతిభచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వాలనేదే లక్ష్యం.

రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని - సందీప్, పదో తరగతి

తల్లిదండ్రులు కవిత- రాజేశ్‌లు పడుతున్న కష్టాన్ని చూసి చదువుకోవడానికి వచ్చా. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అర్థమైంది. వ్యాయామ ఉపాధ్యాయుడు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకున్నా. రాష్ట్రస్థాయి మూడు టోర్నీల్లో పాల్గొన్నా. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలన్నదే లక్ష్యం.

(c) eenadu

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

సాగునీటి సరఫరాకు ఆటంకాలు

కాలువలో ఏపుగా పెరిగిన ముళ్లపొదలు

పుట్లూరు : మండలంలోని సుబ్బరాయసాగర్ నుంచి చెరువులకు నీరు వదిలినా అరకొరగానే పారుతోంది. 29వ డిస్ట్రిబ్యూటరీ ద్వారా యల్లనూరు మండలంలోని బొప్పేపల్లి చెరువుకు నీరు వదలాల్సి ఉంది. కాలువలో కొంతవరకు పనులు జరిగినా మరికొంత భాగం ముళ్లపొదలతో, పిచ్చిమొక్కలతో మూసుకుపోయింది. కాలువ ద్వారా నీటి సరఫరా జరిగితే సంజీవపురం, కదరకుర్రు, ఓబులాపురం, చెర్లోపల్లి, మద్దిపల్లి, రంగరాజుకుంట, తదితర గ్రామాల్లోని బోరుబావుల్లో భూగర్భజలాలు పెరుగుతాయి. కాలువలు బాగుంటే నీటి సరఫరా త్వరగా జరుగుతుందని, తద్వారా బొప్పేపల్లి చెరువుకు నీరందుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఈసారైనా నీరందితే మేలని వారు ఎదురుచూస్తున్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులో డిసెంబర్ 14వ తేదీన శంకరానందగిరిస్వామి జూనియర్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అడ్వకేట్ రమేశ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంఈవోలు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు చేతుల మీదుగా గోడపత్రికలు విడుదల చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు ప్రతి పాఠశాల నుంచి మూడు జట్లు, జట్టుకు ఇద్దరు చొప్పున పోటీల్లో పాల్గొనాలని సూచించారు. డిసెంబరు 21న ఫైనల్ ఉంటుందన్నారు. విజేతలకు నగదు బహుమతి ఉంటుందని తెలిపారు.

గోడపత్రికలు విడుదల చేస్తున్న ఎంఈవోలు, నిర్వాహకులు

దుస్తుల తయారీ కేంద్రాన్ని పునరుద్ధరించరూ!

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో ఎందరికో స్వయం ఉపాధి కల్పించిన కుట్టుశిక్షణ కేంద్రంలోని దుస్తుల తయారీ కేంద్రం మూతపడటంతో మహిళలు తీవ్ర నిరసన తెలియజేస్తున్నారు. ఐదేళ్ల కిందట పట్టణంలో జీన్స్ దుస్తులు కుట్టే శిక్షణ కేంద్రాన్ని మెప్మా అధికారులు ఏర్పాటు చేయగా తరువాత మూసేశారు. 50 కుట్టు మిషన్లతో కేంద్రం సుమారు ఏడాది పాటు నడిచింది. కేంద్రంతోపాటు కర్నూలురోడ్డులో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కేంద్రం మూతపడింది. ఇప్పటికైనా కేంద్రాన్ని పునరుద్ధరించాలని మహిళలు కోరుతున్నారు.

మూతపడిన దుస్తుల తయారీకేంద్రం

అరటి రైతులను ఆదుకోవాలి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: అరటి పంటకు మద్దతు ధరలు లేక దగా పడిన అన్నదాతలను కూటమి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండు చేశారు. శుక్రవారం సీపీఎం నాయకుల బృందం రెడ్డిపల్లి గ్రామంలో అరటి రైతులను కలిసి పంటలను పరిశీలించారు. జిల్లాలో 15 వేల హెక్టార్లలో రూ.700 కోట్ల పంటను రైతులు కోల్పోయారన్నారు. సీపీఎం నాయకులు నల్లప్ప, చిన్నాంజనేయులు, హనుమంతు, నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

ఎత్తుకు పైఎత్తు.. ప్రత్యర్థి చిత్తు

చదరంగంలో తాడిపత్రి విద్యార్థుల హవా

తాడిపత్రి, న్యూస్‌టుడే: నిత్యం మెదడుకు పదును పెడుతూ చదరంగంలో తర్ఫీదు పొందుతూ పలువురు విద్యార్థులు రాణిస్తున్నారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి చదరంగం పోటీల్లో సత్తా చాటుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మూడేళ్లుగా శిక్షణ తీసుకుని అనేక పతకాలు సాధించారు.

ఆటలో రాష్ట్రస్థాయిలో రాణింపు

చదరంగం పోటీల్లో విద్యార్థి చేతన్‌రెడ్డి ఎదుటివారి ఎత్తుకు పైఎత్తు వేయడంలో దిట్ట. పట్టణంలోని కడపరోడ్డులో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, శోభారాణి దంపతుల కుమారుడు అతడు. ఐదేళ్లుగా చదరంగంలో తర్ఫీదు పొందుతున్నాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సుమారు 40 పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. అండర్-14 విభాగంలో 2023, 2024లో రాష్ట్రస్థాయిలో పాల్గొని ప్రతిభ చాటాడు. ఈ ఏడాది ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. గ్రాండ్‌మాస్టర్‌గా రాణించాలనేది తన లక్ష్యం అని తెలిపాడు.

- చేతన్‌రెడ్డి, 8వ తరగతి

పతకాల పంట

తాడిపత్రిలోని జయనగర్‌కాలనీ 8వ రోడ్డులో ఉంటున్న కంబగిరిస్వామి, మాధవి దంపతుల కుమార్తె అనిమి అస్మిత. ఐదేళ్లుగా చదరంగంలో సాధన చేస్తోంది. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో 12 పతకాలు సాధించింది. అలాగే 2023లో 67వ జాతీయ ఎస్‌జీఎఫ్ జాతీయ అండర్-14 బాలికల విభాగంలో తమిళనాడులో ఏలూరులో పాల్గొని మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది. ప్రస్తుతం అంతర్జాతీయ రేటింగ్ విభాగంలో 1496, ర్యాపిడ్‌లో 1497, బ్లిట్జ్‌లో 1588 స్థానంలో నిలిచింది. - అనిమి అస్మిత, పదో తరగతి

అక్క బాటలోనే..

అక్క బాటలోనే నడుస్తోంది అస్మిత. గతేడాది అండర్- 11 చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి పతకాలు సాధించింది. అనంతరం సికింద్రాబాద్‌లో నిర్వహించి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది.
- అనిమి యశస్విని, 7వ తరగతి

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులోని మోమీనాబాదులో గుంత బావి వీధి రైల్వే మోరీకి వెళ్లే రహదారిలో గుంత ఉంది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. - బాషా
సమాధానం: పరిశీలించి గుంతను పూడ్చుటకు చర్యలు తీసుకుంటాం.
- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం
-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ప్రతిభకు సానపెట్టారు!

తాడిపత్రిలో.. విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని కస్తూర్బా మైనార్టీ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. పోటీల్లో మొదటి, రెండు, మూడు స్థానాల్లో షకీరా, షర్మిల, వైష్ణవిలు నిలిచారు. వీరికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని భాగ్యనగర్‌లో ఉన్న ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం' అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఇందులో విద్యార్థినులు తస్లీంబేగం, సురేంద్ర, అమృత వర్షిణిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రంగస్వామి వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్, చంద్రశేఖర్, ప్రమీనారాణి, రమణ పాల్గొన్నారు.

గుంతకల్లు.. బహుమతులను అందుకుంటున్న విద్యార్థులు

సకాలంలో చెరువులన్నింటికీ నీరు

పుట్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని అన్ని చెరువులకు సకాలంలో నీరందేలా చూస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. సుబ్బరాయసాగర్ వద్ద నీటి సరఫరాను శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ నీరు పూర్తిస్థాయిలో సరఫరా జరిగేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. షట్టర్ల వద్ద మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కర్ణాటకలోని హొసపేట నుంచి వచ్చిన నిపుణులతో పనులు పూర్తయ్యేలా చేస్తామన్నారు. అంతేగాక కాలువ గట్లపై పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి నీటి చౌర్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హెచ్చెల్సీ ఎస్‌ఈ సుధాకర్, ఈఈ పార్థసారథి, డీఈ సూర్యనారాయణ, జేఈ శ్రీనివాసులు, సిబ్బందితో బాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, తదితరులు

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నార్పల, న్యూస్‌టుడే : గర్భిణులు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆమెతో పాటు పుట్టబోయే బిడ్డ క్షేమంగా ఉంటారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె నార్పల వెలుగు కార్యాలయంలో, ఐసీడీఎస్ అధికారులతో కలిసి గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. బండారు నారాయణస్వామి ట్రస్టు ద్వారా మహిళలకు పండ్లు, చీరలు, పసుపు, కుంకుమ మిఠాయిలు అందజేశారు. ఐసీడీఎస్ అధికారులు శ్రీదేవి, భారతి, ఎంపీడీవో మమత, తెదేపా నాయకులు కుళ్లాయప్ప, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే కేసులు తప్పవు

యల్లనూరు (పుట్లూరు), న్యూస్‌టుడే : గ్రామాల్లో కొందరు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై కేసులు తప్పవని ఎస్ఐ రామాంజనేయరెడ్డి హెచ్చరించారు. ప్రధానంగా మట్కా, జూదం, అక్రమంగా మద్యం రవాణా చేయడం, బెల్టు దుకాణాల నిర్వహణకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం బొప్పేపల్లి గ్రామ పరిసరాల్లో జూద స్థావరంపై పోలీసులు దాడులు చేశామన్నారు. దాడుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో ఆరుగురు తప్పించుకున్నారన్నారు. జూద స్థావరంలో రూ.12,080 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పశువుల గర్భకోశ వ్యాధులపై అవగాహన సదస్సు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో పశువులకు వచ్చే గర్భకోశవ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు మాట్లాడుతూ ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే పాడి పసువు ఈనిన 45రోజుల లోపు ఎద సూది వేయించాలని సూచించారు. పెయ్యదూడలు కావాలన్నా ప్రభుత్వం ఉచితంగా మందులు సరఫరా చేస్తోందన్నారు.

నేటి నుంచి పిల్లలకు చిత్రలేఖనంలో శిక్షణ

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వేలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో చిత్రలేఖనంలో శిక్షణ తరగతులను ఈనెల 22 నుంచి నిర్వహిస్తున్నట్లు ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి ఎల్లప్ప, సహాయ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి నథానియల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి నుంచి 8వ తరగతి చదువుతున్న బాలబాలికలు శిక్షణలో పాల్గొనడానికి అర్హులన్నారు. తరగతులు ప్రతి శని, ఆదివారాల్లో సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు జరుగుతాయని, చిత్రకారుడు శ్రీధరణ్ శిక్షణ ఇస్తారన్నారు.

అర్చకుడి మృతికి సంతాపం

పుట్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని చింతకుంట గ్రామంలో వెలసిన శ్రీ కాళభైరవస్వామి దేవాలయంలో అర్చకులు విధులు నిర్వహిస్తున్న చంద్రమౌళి (80) శుక్రవారం మృతి చెందాడు. జిల్లా అర్చక సమాఖ్యలో సభ్యుడిగా ఉంటూ ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఈయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

30న గ్యాస్ వినియోగదారుల సదస్సు

గుంతకల్లు, న్యూస్‌టుడే : రేషన్‌కార్డు ఉంటే ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని , కొందరికి మాత్రం అందడం లేదని తహసీల్దారు రమాదేవి అన్నారు. గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులకు ఆమె శుక్రవారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సిలిండర్లు అందని తీరుపై పట్టణ తెదేపా మాజీ అధ్యక్షుడు రామాంజనేయులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో తహసీల్దారు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సిలిండర్లను వినియోగిస్తున్న వారికోసం తహసీల్దారు కార్యాలయంలో ఈనెల 30న సదస్సును నిర్వహిద్దామని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాణించాలి

విశ్రాంత న్యాయమూర్తిని సత్కరిస్తున్న అధ్యాపకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని విశ్రాంత న్యాయమూర్తి గోవిందరాజులు అన్నారు. స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పీఎం ఉషా పథకం కింద చేపట్టిన 'స్వీయగౌరవం, ఆత్మవిశ్వాస నిర్మాణం' అంశంపై సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవిశంకర్‌శర్మ, వాణిశ్రీ, జమీలాబీబీ, అల్తాఫ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రూ.6 లక్షల చోరీపై విచారణ

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తికి చెందిన ఓ వ్యక్తి అయ్యప్పస్వామి ఆలయం వద్ద స్కూటర్‌లో ఉంచిన రూ.6లక్షలు చోరీకి గురైంది. దీనిపై శుక్రవారం పోలీసులు విచారణ చేపట్టారు. వారం కిందట ఓ వ్యక్తి తన పొలం అమ్మగా వచ్చిన సొమ్మును ద్విచక్రవాహన డిక్కీలో ఉంచగా, మార్గమధ్యలో అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లాడు. ఈక్రమంలో సొమ్మును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బాధితుడు వాపోయారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయలేదు. దీంతో కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చాడు. ఆ ఉత్తర్వుల మేరకు కేసు నమోదుకు పోలీసులు తాజాగా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

నవజాత శిశు సంరక్షణ యూనిట్ ప్రారంభం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నవజాత శిశు సంరక్షణ యూనిట్ రావడం పేద కుటుంబాలకు ఎంతో ఊరట అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్‌ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తెదేపా మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లులో అభివృద్ధి చేయాలని.. మంచి వైద్యం కోసం పేద కుటుంబాలు హైదరాబాద్, బెంగళూరుకు వెళ్తున్నారని సీఎం చంద్రబాబునాయుడు, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సమస్యను వివరించినట్లు చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ జయవర్ధన్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, రామాంజినేయులు, రామ్మూర్తి, వైద్యులు పాల్గొన్నారు.

యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజాసమస్యలు పరిష్కరిస్తాం

గుత్తి, న్యూస్‌టుడే : ప్రజాసమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. శుక్రవారం గుత్తిలోని తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తితోపాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గుత్తి పాతహైవే నుంచి తారురోడ్డు శిథిలమైందని మాజీ సర్పంచి శ్రీనివాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

పత్తికొనుగోలు కేంద్రం...

గుత్తి వ్యవసాయ మార్కెట్‌యార్డులో శుక్రవారం భారతీయ కాటన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. గుత్తి, పెద్దవడుగూరు, యాడికి, పామిడి మండలాల రైతుల కోసం కేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెట్‌యార్డు పాలక వర్గంతోపాటు సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

తాడిపత్రిలోని శ్రీనివాసపురంలోని ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంత పడింది. నాగేళ్ల కిందట మున్సిపల్ అధికారులు దారిమధ్యలో ఉన్న మ్యాన్‌హోల్‌ను తవ్వి భూగర్భ మురుగునీటి పైపులను సరిచేశారు. అప్పటి నుంచి అక్కడ సీసీరోడ్డు వేయడాన్ని మరిచారు. దీంతో దారిమధ్యలో ప్రమాదకరంగా గుంత ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై మున్సిపల్ ఏఈ నాగేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా వెంటనే పరిశీలించి సీసీరోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, తాడిపత్రి

ఆరోగ్య ఉపకేంద్రం మూత

రాజాపురం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం అధ్వానంగా తయారైంది. కేంద్ర సిబ్బంది తలుపులు తెరవడం లేదు. రాత్రిళ్లు పరిసరాల్లో అక్కడే మద్యం తాగుతున్నారు. పర్యవేక్షణ లేక కేంద్రం వద్ద పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. విష పురుగులకు అడ్డాగా మారింది. రజాపురం గ్రామం తురకపల్లి సచివాలయం పరిధిలోకి వస్తుండటంతో ఆరోగ్య సిబ్బంది అక్కడే ఉంటున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. -న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

రహదారి కోత.. నిత్యం అవస్థ

గుంతకల్లు - కర్నూలు రోడ్డుకు అనుబంధంగా చేనేత కాలనీ, రాఘవరెడ్డి హౌసింగ్ కాలనీలతో పాటు ఆలయాలకు వెళ్లే మట్టిరోడ్డు వర్షం నీటి దెబ్బకు పలుచోట్ల కోతలకు గురైంది. ఈమార్గంలో ఎక్కువగా గుంతలు ఉన్నాయి. రోడ్డు కోతలకు గురైన చోట్ల ద్విచక్ర వాహనాల్లో వెళ్లేవారు, సైకిళ్లలో వెళ్లే విద్యార్థులు పట్టుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.
-న్యూస్‌టుడే, గుంతకల్లు

నెత్తిన విద్యుత్తు లైన్

విద్యుత్తు లైన్ల కింద ఎలాంటి నిర్మాణాలు, ఆవాసాలు ఉండకూడదన్న ప్రభుత్వ నిబంధన ఉంది. మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా రాఘవరెడ్డి హౌసింగ్ ప్లాట్‌లోని రిజర్వుడు స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. ప్లాట్‌ల మీదుగా 220 కె.వి. సామర్థ్యం ఉన్న విద్యుత్తు లైన్ వెళుతోంది. ఇక్కడే ఓపెన్ జిమ్ ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, గుంతకల్లు

కుష్ఠువ్యాధి సర్వేపై ఆరా

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న కుష్ఠ వ్యాధి ఇంటింటి సర్వేపై జిల్లా అదనపు వైద్యాధికారిణి డాక్టర్ జయలక్ష్మి ఆరా తీశారు. మండల కేంద్రం గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె సందర్శించి పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంతమందిని సర్వే చేశారన్న విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండల వైద్యులు ఉదయ్, సీహెచ్‌వో లోకనాథ్, పీఎంవో నాగన్న, హెల్త్ సూపర్‌వైజర్లు నరసమ్మ, కృష్ణమోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా అదనపు వైద్యాధికారిణి డాక్టర్ జయలక్ష్మి

మౌలిక వసతులు మృగ్యం

గుంతకల్లులోని దోనిముక్కల గ్రామం దగ్గర ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతుల లేక కాలనీ వాసులు అవస్థ పడుతున్నారు. మట్టిరోడ్లు ఉండటంతో ప్రజలు కష్టంగా రాకపోకలు సాగిస్తున్నారు. దీనికి తోడు తాగునీటి సమస్య ఉంది. అధికారులు స్పందించి సీసీ రహదారులు, కాలువలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

పర్యావరణ పరిరక్షణపై శిక్షణ

పామిడి, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణ - పచ్చదనాన్ని పెంపొందించడంపై ఎంఆర్సీ గ్రీన్ అంబాసిడర్‌లకు, గ్రీన్‌గార్డులకు మండలంలోని ఎద్దులపల్లి ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డు వద్ద మండల ఎంపీడీవో తేజోత్స్న ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పొడి చెత్తను ఇచ్చి వాటి విలువ ఆధారంగా కావాల్సిన వస్తువులను స్వచ్ఛ రథ వాహనాల్లో తీసుకోవచ్చని అవగాహన కల్పించారు. చెత్తరహిత గ్రామాలు, పరిసరాల పరిశుభ్రత, ఓపెన్ డెఫెకేషన్ పూర్తిగా నిర్మూలన వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డీపీఆర్సీ వరలక్ష్మి, జిల్లా కో-ఆర్డినేటర్ సౌజన్య కుమారి, డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్థమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, Nagaratna (Existing Name of Spouse in Service Records) Spouse of Burgala Nagendra Reddy, Ex.Sgt, SER No. 659577G, Resident of D.No. 18/319/C, Amar Nivas, 60 Feet Road, Guntakal Town, Anantapur Dist. A.P. I have changed my name from NAGARATNA (Old Name) to **BURGALA NAGARATNA** (New Name) Vide affidavit Dt. 21-11-2025 at Guntakal.

పంచాయతీ కార్మికుల వేతన వెతలు

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు నెలలు కావస్తున్నా ఒక నెల జీతం కూడా ఇవ్వడం లేదని వాపోతున్నారు. ఇక్కడ 34 మంది ఒప్పంద కార్మికులుగా పారిశుద్ధ్యం, వాటర్‌మెన్లు, ఎలక్ట్రీషియన్ విభాగాల్లో చేస్తున్నారు. వీరికి ప్రతి నెల వేతనాల కింద రూ. 3.57లక్షలు అందించాలి. ప్రస్తుతం కొండెక్కిన నిత్యావసర ధరలతో అష్టకష్టాల నడుమ కార్మికులు జీవనాన్ని నెట్టుకొస్తున్నారు. క్రిస్మస్ పండగ సమీపిస్తుండటంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా పంచాయతీకి రెగ్యులర్ ఈవో లేకపోవడంతో సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

సకాలంలో జీతాలు ఇవ్వండి



నెలనెలా వేతనం అందడం లేదు. పని చేసినా ఎదురు చూడాల్సిన అగత్యం ఏర్పడింది. ఎందుకో మాపై అధికారులు కనికరం చూపడం లేదు. సకాలంలో వేతనాలు అందించాలని కోరుతున్నాం. - ఈశ్వరమ్మ, పారిశుద్ధ్య కార్మికురాలు

ఇబ్బందుల్లో ఉంటున్నాం..

నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యంగా ఉన్నారు. ఇంట్లో పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. తక్కువ కూలితో ప్రతి రోజు పనులు చేస్తున్నా నెల చివరలో డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది.
- ప్రసాద్, పారిశుద్ధ్య కార్మికుడు

రెండు లారీలు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

గుత్తి, గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని కరిడికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి రెండు లారీలు ఢీకొన్నాయి. కర్నూలు నుంచి వస్తున్న ఓ లారీ అనంతపురం వెళ్తున్న మరో లారీని ఢీకొంది. దీంతో ఓ లారీ ముందు భాగం ధ్వంసమైంది. అందులోని డ్రైవర్ ఆరీఫ్ ఇరుక్కుపోయాడు. స్థానికులు, పోలీసులు ఢీకొన్న లారీకి తాళ్లు కట్టి వేరుచేశారు. దీంతో డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. పోలీసులు డ్రైవరును గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నుజ్జునుజ్జు అయిన లారీ ముందు భాగం

రోడ్డు ప్రమాదంలో మరొకరికి...

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మేజర్ పంచాయతీలో క్రాసింగ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పవన్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. కొండాపురం గ్రామానికి చెందిన అతడు వ్యక్తిగత పనిపై నార్పల వచ్చాడు. నార్పల క్రాసింగ్ వద్ద ఐచర్ వాహనం ఢీకొంది. స్థానికులు 108కు సమాచారం అందించి మెరుగైన చికిత్సకోసం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు.



(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

వైద్యులు, సిబ్బంది వివరాలను నమోదు చేయండి

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ప్రైవేట్ నర్సింగ్ హోమ్, హాస్పిటల్ క్లినిక్స్‌లో పనిచేసే వైద్యులు, స్టాఫ్‌నర్సు వంటి వారి వివరాలను సంబంధిత నిర్వాహకులు నిబంధనల ప్రకారం హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ రిజిస్ట్రీ కోసం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం), హెల్త్ ఫెసిలిటి పోర్టల్‌లలో నమోదు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. ఇప్పటికే నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు కొత్తగా ఏర్పాటు చేసే వాటికి సంబంధించి కూడా 15 రోజులల్లోపు వైద్యులు, సిబ్బంది వివరాలను సంబంధిత పోర్టల్‌లలో నమోదు చేయాలని పేర్కొన్నారు. తనిఖీలు చేసే సమయంలో పోర్టల్‌లలో పనిచేసే వైద్యులు, సిబ్బంది వివరాలు లేకపోతే సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రి లైసెన్స్ రద్దు చేస్తామని వెల్లడించారు.

‘దాడులు చేసేందుకు ఇది జగన్ పాలన కాదు’

అనంతపురం (వైద్యం): వైకాపా నాయకులు ఇప్పటికీ జగన్‌రెడ్డి పాలన సాగుతోందని అరాచకాలకు పాల్పడుతూ దాడులకు పాల్పడుతున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం మూడో డివిజన్‌లో బూత్ ఇన్‌ఛార్జి గోపాల్‌పై కొంతమంది వైకాపా నాయకులు దాడి చేయటాన్ని ఖండించారు. వైకాపా నేతల దాడిలో గాయపడి ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న బూత్ ఇన్‌ఛార్జి గోపాల్‌ను ఆయన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్‌తోపాటు నగర తెదేపా నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గాయపడిన గోపాల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గోపాల్‌పై దాడికి పాల్పడిన కార్పొరేటర్ కుమారమ్మ భర్త కృష్ణమూర్తితోపాటు రాణినగర్ షామీర్, హోటల్ సురేష్‌రెడ్డి, బాబా, దూదేకుల దస్తగిరి, శవిలపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేరుకే నగరం.. అంతా సమస్యలమయం

అనంతపురం (అశోక్‌నగర్): అనంతపురం నగరంగా రూపాంతరం చెంది 15 సంవత్సరాలు అవుతోంది. పలు ప్రాంతాల్లో సమస్యలకు మాత్రం కేంద్రంగా మారాయి. నగరం విస్తరించే కొద్దీ నివాస సముదాయాలు, జనాభా పెరుగుతోంది. నగరంలో 80 వేల నివాసాలతో పాటు 3.46 లక్షల జనాభాకు చేరువ అయింది. ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధి కోసం యువత, వసల వచ్చిన వారు జిల్లా కేంద్రంలో ఉంటున్నారు. శివారుతోపాటు నగరం నడిబొడ్డున ఉన్న పలు ప్రాంతాల్లో ప్రజలకు అవసరం అయిన మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు.

మట్టి రోడ్లే దిక్కు

ఆదర్శనగర్ రోజు రోజుకు విస్తరిస్తోంది. శివారులో ఉన్న ప్రసన్నాయపల్లి పంచాయతీ, అనంతపురం గ్రామీణ పంచాయతీ రెండు ఈ ప్రాంతంలోకి కలుస్తున్నాయి. నగరంలోని విద్యుత్తునగర్ కూడలి దాటిన అనంతరం ఓబుళదేవరనగర్, సెవెన్ హిల్స్ కాలనీలు ఇదే ప్రాంతంలోకి వస్తాయి. ఆదర్శనగర్‌లోని పలు ప్రాంతాల్లో మట్టి రోడ్లే దిక్కు అయ్యాయి. వర్షం వస్తే ద్విచక్ర వాహనంలో వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. శివాలయం నుంచి మారెమ్మ గుడి చివర వరకు అధ్వానంగా రోడ్డు ఉంది. పిచ్చి మొక్కలు పెరిగాయి. రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణానికి టెండరు పిలిచినా పనులు రద్దు అయ్యాయి. పలు ప్రాంతాల్లో నివాసాలు ఉన్నా ఇంకా రోడ్లు ఏర్పాటు చేయలేదు. నాయక్‌నగర్ నుంచి ఆదర్శనగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు, అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతానికి చెందిన నాగభూషణం, రాజేంద్రరెడ్డి తదితరులు కోరారు.

మురుగు అలాగే వదిలేసి

సాయినగర్ పలు వ్యాపార సముదాయాలకు కేంద్రం. ఇక్కడే ఎక్కువగా ఆసుపత్రులు, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాలు ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. మూడో క్రాస్‌లో సిమెంటు రోడ్డు వేసి మురుగు కాలువ వదిలేశారు. పలు ప్రాంతాల్లోని మురుగు ముందుకు వెళ్లకుండా ఆగుతుండటంతో దోమలు, దుర్వాసనకు నిలయంగా మారింది. పుర యాప్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పైగా సమస్య తీరిందని సమాచారం ఇవ్వడం ఏంటని స్థానిక మహిళ సావిత్రి ప్రశ్నించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం విద్య: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశం శుక్రవారం ఉపాధ్యాయ భవన్‌లో జరిగింది. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల పునర్వ్యవస్థతో పాఠశాల సహాయకులు 20 నుంచి 30 కి.మీ దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. సెలవు రోజుల్లో 100 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని మినహాయించాలన్నారు.

వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు

అతిగా మొబైల్ వాడితే అనర్థాలే

అనంతపురం విద్య: విద్యార్థులు అతిగా మొబైల్ ఫోన్ వాడితే అనర్థాలు తప్పవని నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ శశిభూషణ్ పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం కళ్యాణదుర్గం రోడ్డులోని నవభారత్ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఇందులో 9వ తరగతి విద్యార్థిని మైత్రి ప్రథమ, 7వ తరగతి విద్యార్థి రాజ్ కిరణ్ ద్వితీయ, 9వ తరగతి విద్యార్థి ప్రవీణ్ కుమార్ తృతీయ బహుమతి దక్కించుకున్నారు. విజేతలకు కరస్పాండెంట్ బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ శశిభూషణ్

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE ANANTHAPURAMU
O.S No: 20/2024

Between:
Bathala Ramaiah, S/o B.Narayanappa, D.No: 6-2-724, Back side of Yellamma Temple, Ram Nagar, Anantapuramu. ... Plaintiffs
And
G.V.Somayajulu ... Defendant

NOTICE TO THE DEFENDANT
To,
G.V.Somayajulu, S/o G.Madhava Rao, C/o Asha Hospital, Court Road, Anantapuram.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 05-01-2026వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By order of the Court)
N.R.K.MOHAN, Advocate, Ananthapuram. Cell: 9440787100

IN THE COURT OF THE Hon'ble DISTRICT JUDGE, ANANTHAPURAMU
I.A.No:: 847/2025 in A.S No: /2025

Between:
K.Ramu ... Petitioner/Appellant
And
Midathala Veeranarappa and Others ...Respondents/ Respondants

Notice to the Respondent No: 8, 9 and 10
R8. P.Nagendra S/o Pedda Pallappa, Sheep Merchant, R/o Peddakotla Village, Tadimarri (M).
R9. G.Sreenivasulu S/o G.Hanumanthappa, Sheep Merchant, R/o R.Kithapalli Village, Ramagiri (M)
R10. M.Somasekhar S/o Mallela Muthyalappa, Sheep Merchant, R/o Vepakunta Village, Kanaganapalli (M)

పై నెంబరు కేసులో Respondents అయిన మీ హాజరు నిమిత్తము 16-12-2025వ తేది ఉదయం 10.30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By order of the Court)
D.Shyam Sunder, K.Mohan Rao, Advocates, Anantapur. Cell:9440258700

విద్యుత్తు సమస్యలు తీర్చడంలో జాప్యం: సునీత

తపోవనం: గ్రామాల్లో విద్యుత్తు సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం అనంతపురం గ్రామీణ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ, విద్యుత్తు, హౌసింగ్ సమస్యలపై అర్జీలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గం పరిధిలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కోర్టుల పరిధిలో ఉన్నందున సమస్యలు పరిష్కరించలేకపోతున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు మంజూరు చేయించడానికి కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ మండలంలో రూ.7 కోట్ల అంచనాతో సిమెంటు రహదారులు, కాలువలు నిర్మించామన్నారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్‌నగర్, సోమలదొడ్డి, సదాశివకాలనీలో 600 మంది పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు అర్జీలు సమర్పించారు. పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

విగ్రహాల ఏర్పాటుకు..

రాప్తాడు: రాప్తాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రీకారం చుట్టారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాల ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో శుక్రవారం తెదేపా నాయకులతో కలిసి విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.

మార్చికల్లా టిడ్కో ఇళ్లు అందిస్తాం: ఎమ్మెల్యే

రాంనగర్: ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం తెదేపా అర్బన్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. అర్జీదారుల సమస్యలపై ఎమ్మెల్యే ఓపిగ్గా మాట్లాడారు. 48 అర్జీలు వచ్చాయి. ప్రధానంగా టిడ్కో ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు వినతులు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా లోటు ఉన్నప్పటికీ టిడ్కో ఇళ్లు వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.

సోలార్ పలకలపై అవగాహన కల్పించండి

సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని దగ్గుపాటిప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో మెప్మా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యంగా సోలార్ పలకలు ఏర్పాటుకు రాయితీల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై సోలార్ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటే బిల్లులు కట్టడం తగ్గిపోతాయన్నారు. అదనపు వాట్ల సామర్థ్యంతో పలకలు ఏర్పాటు చేసుకుంటే కలిగే లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు.

అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్

కనీస వేతనాలు ఇవ్వాలని వినతి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న మినిమం స్కేల్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతకు ఆ సంఘం నాయకులు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. 24 సంవత్సరాలుగా పనిచేస్తున్నా కనీస వేతనాలు అందడం లేదన్నారు. ఉద్యోగులు సమయానికి జీతాలందక దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని మానవతా దృక్పథంతో ఆలోచించాలని ఆవేదన వ్యక్తం చేశారు. టైంస్కేల్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. శ్రీనివాసులు, వెంకటస్వామి, మహేష్, తిప్పయ్య, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరగాలి : సీపీఐ

ఆర్కేనగర్ : ఇటీవల జరిగిన మావోయిస్టుల ఎన్‌కౌంటర్లపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఈ ఎన్‌కౌంటర్లకు నిరసనగా నేడు (శనివారం) నగరంలోని గడియార స్తంభం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. శుక్రవారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడారు. మారేడుమిల్లి, మరిన్ని ప్రాంతాల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా, రాష్ట్ర మావోయిస్టు నాయకుల ఎన్‌కౌంటర్లన్నీ బూటకమే అన్నారు. ఓ వైపు చర్చలకు ఆహ్వానిస్తూ మరోవైపు చంపడమేంటని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు గిరిజన, దళితుల హక్కుల కోసం వారు ఎంచుకున్న పోరాట పంథా అన్నారు. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

నాణ్యమైన పరిశోధనలకు శ్రీకారం

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూలో నాణ్యమైన పరిశోధనలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ చెందిన ఐఐటీ ప్రిన్సిపల్ ఆచార్య చంద్రశేఖర్‌శర్మ శుక్రవారం జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శన రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఇతర ఆచార్యులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. పార్టనర్‌షిప్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ అనే అంశంపై చర్చించారు. జేఎన్‌టీయూ, ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా పరిశోధన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. పరిశోధక విద్యార్థుల్లో నైపుణ్యం మెరుగుపరచడానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పరిశోధనలపై అవగాహన కల్పించారు. ఉపకులపతి మాట్లాడుతూ.. బోధనతోపాటు, పరిశోధనలపై దృష్టి పెట్టాలని అధ్యాపకులను సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఛాంపియన్‌గా నిలవాలి

అనంతపురం క్రీడలు: పాఠశాల క్రీడల రాష్ట్రస్థాయి అండర్-14 బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి జిల్లాకు ట్రోఫీ తీసుకురావాలని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాస్కెట్‌బాల్ క్రీడలో జిల్లా పేరు నిలపడానికి ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలన్నారు. శుక్రవారం బాస్కెట్‌బాల్ అండర్-14 జట్టుకు నిర్వహించిన శిక్షణ శిబిరం ముగిసింది. ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం నెలరోజులపాటు కొనసాగింది.

జట్టును అభినందిస్తున్న జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

గ్రామ, వార్డు సచివాలయ మండల అధికారులుగా పదోన్నతి

తపోవనం : పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతుల జాతరకు తెరలేపారు. కొత్త పోస్టులు సృష్టించడంతో వందల మందికి పదోన్నతులు కల్పిస్తున్నారు. తాజాగా అనంతపురం జిల్లాకు 31 మందిని గ్రామ, వార్డు సచివాలయ మండల అధికారులుగా నియమిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్‌లో సీనియర్ సహాయకుడు, గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు రాష్ట్ర వ్యాప్తంగా 660 మందికి కల్పించారు. అనంతపురం జిల్లాకు 31 మందిని కేటాయించారు. వీరికి త్వరలో మండలాలు కేటాయిస్తామని డీపీఓ తెలిపారు.

గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులకూ

గ్రామ పంచాయతీల్లో గ్రేడ్-6 కార్యదర్శులుగా పని చేస్తున్న వారికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 120 మంది కార్యదర్శులకు గ్రేడ్-5 కార్యదర్శులుగా పదోన్నతి కల్పించారు. వీరికి త్వరలో పంచాయతీలు కేటాయిస్తామని డీపీఓ నాగరాజు నాయుడు తెలిపారు.

పదోన్నతుల్లో డబుల్ ధమాకా పంచాయతీరాజ్‌లో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న వారికి కొందరికి రెండు పదోన్నతులు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మొత్తం 31 మంది సీనియర్ సహాయకులకు గ్రామ, వార్డు సచివాలయ మండల అధికారులుగా పదోన్నతులు కల్పించారు. అందులో ముగ్గురికి జిల్లా ప్రజాపరిషత్తులో ఏఓలుగా పదోన్నతులు కల్పిస్తూ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారులయిన 1) డి.రామమోహన్‌రెడ్డి తండ్రి డి.రామిరెడ్డి, 2) డి.లోకనాథ్‌రెడ్డి తండ్రి డి.రామిరెడ్డి, 3) డి.సావిత్రమ్మ భర్త డి.రామిరెడ్డి, అందరి నివాసం: డోర్‌నెం.3-65, ఓ.సి కాలనీ, కందుకూరు గ్రామం, అనంతపురం రూరల్ మండలం అనువారు 1) డి.రామిరెడ్డి తండ్రి డి.చెన్నారెడ్డి, రాజీవ్‌గాంధి కాలని, ఆకుతోటపల్లి గ్రామం, అనంతపురం రూరల్, 2) డి.రామమోహన్ రెడ్డి తండ్రి డి.చెన్నారెడ్డి, కందుకూరు గ్రామం అనంతపురం రూరల్, 3) డి.రఘునాథరెడ్డి తండ్రి డి.చెన్నారెడ్డి, కందుకూరు గ్రామం, అనంతపురం రూరల్, 4) సి.వెంకటరమణమ్మ భర్త సి.చెన్నారెడ్డి, జంగాలపల్లి గ్రామం, అనంతపురం రూరల్, 5) ఎం.కాంతమ్మ భర్త ఎం.నారాయణరెడ్డి, ఎం.అగ్రహారం గ్రామం, తాడిమర్రి మం॥, 6) సి.వెంకటలక్ష్మమ్మ భర్త సి.విశ్వనాథరెడ్డి జంగాలపల్లి గ్రామం, అనంతపురం రూరల్, 7) డి.నరేంద్రరెడ్డి తండ్రి డి.నారాయణరెడ్డి, కందుకూరు గ్రామం, అనంతపురం రూరల్ మండలం, 8) డి.రవిశంకర్‌రెడ్డి తండ్రి డి.నారాయణరెడ్డి కందుకూరు గ్రామం, అనంతపురం రూరల్, 9) టి.రాధమ్మ భర్త టి.వెంకటరెడ్డి, తాడిమర్రి గ్రామం మరియు మండలం, శ్రీసత్యసాయి జిల్లా గార్లపై మహారాజశ్రీ అనంతపురం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (Excise Court) గారి కోర్టులో 1/3వ భాగపరిష్కారం కొరకు O.S.No.1436/2023 దావా వేసియున్నారు. అందులకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి హైకోర్టులో పెండింగులో ఉన్నది. కాబట్టి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు కానీ, ఏ ఇతరత్రా జరిపిన అవి చట్టరీత్య చెల్లనేరవు. ఒకవేళ ఎవరైన అతిక్రమించినచో అటువంటి వారిపైన మా కక్షిదారులు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెల్పడమైనది.

షెడ్యూలు

Property Situated within R.D. of Anantapuramu and S.R.D. of Anantapuramu Rural within the Village Limits of Kandukur Village.

Govt Dry S.No: 408, A.C: 15.34 Cents out of it A.C: 5.00. **Bounded by: East:** Land of Obulesu **West:** Land in the Same S.No., **North:** Kalva and Vanka, **South:** Road leading to Mannila Village.

N.R.K.Mohan, Advocate
Anantapuramu Cell: 9440787100

దుర్వాసన.. దోమలు

నగరంలోని గుల్జార్‌పేటకాలనీలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కాలువల్లో చెత్తాచెదారం పెద్దఎత్తున పేరుకుపోయింది. తీవ్ర దుర్వాసన వస్తోంది. ఇళ్ల మధ్య ఉండటంతో ముక్కుమూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. రాత్రిళ్లు దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, గుల్జార్‌పేట

చెట్టు కొమ్మలు తరలించరూ..

నగరంలోని ఆది మూర్తినగర్‌లో మూడు రోజుల క్రితం విద్యుత్తు తీగలకు చెట్టు కొమ్మలు అడ్డుగా ఉన్నాయని అధికారులు తొలగించారు. వాటిని రోడ్డుపైనే పడేయటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాలినడన పుట్‌పాత్‌పై వెళ్లే పాదచారులు చెట్టు కొమ్మల వల్ల రోడ్డుపైకి వస్తుండటంతో వాహనాలు తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు.

- న్యూస్‌టుడే, కమలానగర్

రోడ్డు మధ్యలో విద్యుత్తు నియంత్రిక

ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కేర్‌అండ్ క్యూర్ ఆసుపత్రి నుంచి వేణుగోపాల్ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఓ వైపు విద్యుత్తు నియంత్రిక రోడ్డు మధ్యలో ఉంది. అధికారులు స్పందించి రోడ్డు విద్యుత్తు నియంత్రి పక్కకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

తాగునీరు కలుషితం

రుద్రంపేట పంచాయతీ పరిధి మాయావతి కాలనీలో తాగునీటికి ఏర్పాటు చేసిన పైప్‌లైన్ ద్వారా నీరు కలుషితమవుతోంది. ఈ నీరు వినియోగిస్తున్నందున అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు తెలిపారు.

-న్యూస్‌టుడే, రుద్రంపేట

మాట్లాడుతున్న బీసీ, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి ఖుష్బు కొఠారి

వసతి గృహ నిర్వహణపై ఏఐ అధ్యయనం

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: వసతి గృహాల నిర్వహణపై కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలిస్తారని బీసీ, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి ఖుష్బు కొఠారి స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం జిల్లాలోని సాంఘిక, బీసీ సంక్షేమ వసతి గృహాల అధికారులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. విధులను పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలన్నారు. అనంతపురం జిల్లాలోని 106 బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని 12,555 విద్యార్థులకు సంబంధించిన వివరాలను ప్రతి రోజు హెచ్‌పీటీఎస్ ప్రత్యేక యాప్‌లో అనుసంధానం చేస్తారన్నారు. యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న వివరాలు స్పష్టతపై ఏఐ ద్వారా చూసే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల సంక్షేమం, ఆహారం, హాజరు, పారిశుద్ధ్యం, రికార్డుల నిర్వహణ అంశాల్లో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని హెచ్చరించారు. సంక్షేమ వసతి గృహాల సహాయ అధికారులు సుభాషిణి, రాము నాయక్ పాల్గొన్నారు.

క్రైమ్.. కార్నర్

నీటిలో పడి ఒకరి మృతి

అనంత నేరవార్తలు: అనంతపురం నగర శివారు ఆలమూరు రోడ్డులోని పీవీకేకే కళాశాల సమీపంలో ఉన్న చెరువులోకి వ్యక్తి పడి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రుద్రంపేట పంచాయతీ అజయ్‌ఘోష్ కాలనీకి చెందిన ఓబులేసు (58) మద్యం మత్తులో చెరువులో చేపలు పట్టాలని వెళ్లాడు. నీటిలో దిగి చేపలు కోసం వెతుకుతూ మునిగి గల్లంతయ్యాడు. అక్కడే ఉన్న కొందరు డయల్-100కు సమాచారమిచ్చారు. రూరల్ పోలీస్‌స్టేషన్ బ్లూకోల్ట్స్ ఘటనా స్థలికి చేరుకుని గల్లంతైన వ్యక్తి కోసం గాలించారు. ఆచూకీ కనబడక పోవడంతో అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది గంటకు పైగా నీటిలో గాలించి, ఎట్టకేలకు మృతదేహాన్ని వెలికితీశారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

పదో తరగతి విద్యార్థి అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. అరవిందనగర్‌కు చెందిన రామాంజనేయులు కుమారుడు శ్యామ్‌చరణ్ స్థానికంగా ఎస్ఎస్‌బీఎన్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఇతడు శుక్రవారం ఉదయం రోజులాగే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాల వదిలాక ఇంటికి వెళ్లలేదు. విద్యార్థి ప్రస్తుతం తలనీలాలు తీయించుకున్నాడు, రెండు చెవులకు కమ్మలు ధరించాడు. కుమారుడు ఇంటికి వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అనంత నేరవార్తలు: నగరంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. రాణీనగర్‌కు చెందిన బాషా, ఆజాద్‌నగర్‌కు చెందిన ఇబ్రహీంలు రుద్రంపేట వైపు నుంచి సప్తగిరి కూడలి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తూ అంబేడ్కర్ ఉపరితల వంతెనపై ఎదురుగా తెదేపా నాయకులు రాయల్ మురళి, వెంకటప్ప, లక్ష్మీ నరసింహ ప్రయాణిస్తున్న జీపును వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న బాషా, వెనుక కూర్చున్న అతని బావమరిది ఇబ్రహీంలకు గాయాలై రోడ్డుపై పడిపోయారు. పోలీసులు ట్రాఫిక్ సీఐ వెంకటేశ్ ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా వారు మద్యం తాగినట్లు వెల్లడైంది.

పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలి



భిక్షాటన చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

అనంతపురం(వైద్యం): సర్వజన వైద్యశాల పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్లకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.వి.నాయుడు, నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. వైద్యశాల ఎదుట కార్మికులతో నిరాహార దీక్షలు శుక్రవారం 15వ రోజుకు చేరాయి. కార్మికులు నగరంలో భిక్షాటన చేశారు. కాంట్రాక్టును దక్కించుకున్న పద్మావతి ఏజెన్సీ ఎండీ భాస్కర్ తాను సీఎం బంధువునంటూ చెప్పుకొంటూ.. 50 ఏళ్లు నిండిన కార్మికులను తొలగిస్తామంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

NOTICE OF LOSS OF SHARE CERTIFICATES

Notice is hereby given that the follwing share certificate(s) issued by ICICI Bank Ltd ("The Company") are stated to have been lost or misplaced and the registered share holder(s) applied for issue of duplicate share certificate(s).

FOLIO No	REGISTERED SHARE HOLDER(S)	CERT No	DIST FROM	DIST TO	EQUITY SHARES
1030308	HR CHANDRASHEKAR	27021	11966356	11966730	375

Any person who has/have a claim in respect of the said certificate(s) should lodge his/her/their claim with all supporting documents with the Company or Kfin Technologies Ltd, Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District, Hyderabad-500032. If no valid and legitimate claim is received within 15 days from the date of publication of this notice, the company will proceed to issue duplicate share certificate(s) to the share holder(s) listed above and no further claim would be entertained from any other person(s).

Date: 22-11-2025
Place: Anantapur
HR CHANDRASHEKAR

వైకుంఠ సమారాధన

ఆప్యాయత అనురాగాలతో మమ్మల్ని తీర్చిదిద్ది మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దేవత కీ॥ శే॥ Prof. ఎం.సి.ఎస్.శుభ గారు 13 నవంబరు 2025న మా నుంచి దూరమయ్యారని తెలియజేయుటకు చింతిస్తూ... వీరి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో..

కీ॥ శే॥ Prof. ఎం.సి.ఎస్.శుభ గారు
Rtd Professor, Ex VC, SKU
జననం: 16-06-1957 మరణం: 13-11-2025

భర్త: Prof. కె.చౌడోజీ రావు

కుమారులు - కోడళ్లు
డా॥ కె.సి.శ్రీకాంత్ (NIMS, Hyd) డా॥ ఉష (Hyd)
కె.సి.నాగరాజు (USA) దీప్తి (USA)
కె.సి.విశ్వనాథ్ (Pune) అపర్ణ (Pune)

మనుమళ్లు మరియు మనుమరాళ్లు:
విహాన్, అయాన్ష్, ఆర్ణ, అనిక, సాన్వి, రాజ్విక
మరియు బంధుమిత్రులు

వైకుంఠ సమారాధన: 23-11-2025 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు శుభ నిలయం, 4వ క్రాస్, శారదానగర్, అనంతపురం నందు జరుగును.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా మా కక్షిదారులయిన **1. డి.రామమోహన్ రెడ్డి, తండ్రి: డి.రామిరెడ్డి, 2. డి.లోకనాథ రెడ్డి, తండ్రి: డి.రామిరెడ్డి 3. డి.సావిత్రమ్మ, భర్త: డి.రామిరెడ్డి** అందరి నివాసం డోర్ నెం: 3-65, ఓ.సి. కాలనీ, కందుకూరు గ్రామం, అనంతపురం రూరల్ మండలం అనువారు **1. డి.రామిరెడ్డి, తండ్రి: డి.చెన్నారెడ్డి,** రాజీవ్‌గాంధీ కాలనీ, ఆకుతోటపల్లి గ్రామం, అనంతపురం రూరల్, **2. డి.రామమోహన్‌రెడ్డి, తండ్రి: డి.చెన్నారెడ్డి,** కందుకూరు గ్రామం, అనంతపురం రూరల్, **3. డి.రఘునాథ రెడ్డి, తండ్రి: డి.చెన్నారెడ్డి,** కందుకూరు గ్రామం, అనంతపురం రూరల్ గార్లపై మహారాజశ్రీ అనంతపురం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో O.S.No: 134/2023 డిక్లరేషన్ దావా వేసినారు. అందులకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి హైకోర్టులో పెండింగులో వున్నది. కాబట్టి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు కానీ ఏ ఇతరత్రా జరిపిన అవి చట్టరీత్య చెల్లనేరవు. ఒకవేళ ఎవరైన అతిక్రమించినచో అటువంటి వారి పైన మా కక్షిదారులు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెల్పడమైనది.

షెడ్యూలు

Property situated within R.D.of Anantapuramu and S.R.D. of Anantapuramu Rural Within the Village limits of Kandukur Village .

Govt. Dry: Sy.No: 408, A.C : 15.34 Cents out of it A.C: 10.34. **Bounded By : East:** Land in the Same Sy.No., **West:** Land of Mulla Chinna Fakruddin, **North:** Akuthotapalli Nala, **South:** Road leading to Mannila Village.

N.R.K. Mohan, Advocate,
Anantapur. Cell: 9440787100

ఈనాడు
అన్నమయ్య
శనివారం నవంబరు 22, 2025 7

ముక్కంటి పుత్రులు.. ఆధ్యాత్మిక కాంతులు

రథంలో ఊరేగుతున్న దేవదేవుళ్లు

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం బలిజపల్లెలోని కోదండ రామాలయం నుంచి రథంపై శివ పుత్రులు అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య స్వాముల విగ్రహాలను అలంకరించి కొలువుదీర్చారు. భజన పాటలు, కోలాటాలతో ఆనందంగా సాగిపోగా, దీపాలతో దారిపొడవునా స్వాగతం పలికారు. భక్తులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు.

చిట్టెమ్మ విజయం.. కోటకు జీవం



ఇదేంటి ఇక్కడేదో రాజకోట నిర్మిస్తున్నారు.. అనుకుంటున్నారా.. ఇది వాల్మీకిపురం మండలంలోని కూరపర్తిలో నిర్మిస్తున్న కోట. సుమారు 500 ఏళ్ల క్రితం ఈ ప్రాంతాన్ని పాలించే రాజులు కోట నిర్మించారు. అప్పట్లో ఏ పని మొదలు పెట్టినా కోటలోకి వెళ్లి పూజలు చేసి ప్రారంభించడం ఆనవాయితీ. అనంతర కాలంలో అది శిథిలమైంది. గత పంచాయతీ ఎన్నికల్లో తన భార్య చిట్టెమ్మను గెలిపిస్తే కోట పునర్నిర్మాణం చేయిస్తానని ఆమె భర్త పులి శివారెడ్డి వాగ్దానం చేశారు. అనుకున్నట్లే రూ.20 లక్షలు పోగు చేసుకుని పనులు చేపట్టారు. కోటలోని ఆలయంలో ఈ నెల 29న విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు. **- న్యూస్‌టుడే, వాల్మీకిపురం**

ఇంజినీర్లతో మాట్లాడుతున్న కలెక్టరు నిశాంత్ కుమార్

వెలిగల్లు జలాశయం భద్రతపై కలెక్టరు ఆరా

గాలివీడు, న్యూస్‌టుడే: రాబోయే వర్షాలను దృష్టిలో పెట్టుకుని వెలిగల్లు జలాశయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని కలెక్టరు నిశాంత్‌కుమార్ సూచించారు. శుక్రవారం జలాశయాలన్ని కలెక్టరు పరిశీలించారు. జలాశయం గరిష్ఠ నీటి సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.16 టీఎంసీల నీటి మట్టం ఉందని, 24 వేల ఎకరాలకు సాగు నీరు సరఫరా లక్ష్యంగా కుడి, ఎడమ కాలువలు నిర్మించారని ఈఈ భరత్‌కుమార్ కలెక్టరుకు వివరించారు. రాయచోటి, గాలివీడుకు ప్రతి రోజు ఆరు క్యూసెక్కుల నీటిని రక్షిత మంచినీటి పథకాలకు సరఫరా చేస్తున్నామన్నారు. ఆయకట్టు భూముల కోసం నీటిని విడుదల చేస్తున్నామన్నారు. రాత్రి పగలు సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేశామన్నారు. జలాశయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టరు సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలన్నారు. రైతుల సమస్యలపై నేరుగా నిశాంత్‌కుమార్ మాట్లాడారు. అనంతరం బండివాండ్లపల్లె వద్ద హంద్రీ-నీవా ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. తహసీల్దారు భాగ్యలత, చిన్న నీటి పారుదలశాఖ ఎస్ఈ వెంకట్రామయ్య, జలాశయం డీఈఈ భాస్కర్‌బాబు, ఏఈ సాంబశివుడు పాల్గొన్నారు.

అనధికారిక నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలి

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామ పంచాయతీల అనుమతి లేకుండా నిర్మించిన అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్‌పర్సన్, వైఎస్సార్ కడప జిల్లా జేసీ అదితి సింగ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 12న జీవో జారీ చేసిందన్నారు. 120 రోజుల లోగా www.bps.ap.gov.in లో లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో అనధికారికంగా వేసిన లేఅవుట్లు, నిర్మించిన భవన నిర్మాణదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

భూచోళ్లకు రెవెన్యూ

బ్రాహ్మణపల్లిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలం

20 ఏళ్లుగా రైతుల ప్రదక్షిణలు

యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జా

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నిరుపేదలకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం భూ పంపిణీ చేపట్టగా అవి భూచోళ్ల చేతికి చేరాయి. . పట్టాలిచ్చిన వారు స్థలాలు చూపడం లేదని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తుండగా, అక్రమార్కులు ఓ అడుగు ముందుకేసి రెవెన్యూ అధికారులకు ముడుపులిచ్చి ఆ భూములను ఆక్రమించి ఆన్‌లైన్‌లోకి తమ పేర్లను ఎక్కించారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతుండగా కబ్జాదారులు మాత్రం దర్జాగా తిరుగుతున్నారు. రాజంపేట మండలం బ్రాహ్మణపల్లెలో రూ.కోట్లు విలువైన భూముల పందేరం ఉదంతం ఇది.

● రాజంపేట మండలం బ్రాహ్మణపల్లెలో 2004లో నిరుపేదలకు ఉపాధి కల్పించడానికి భూ పంపిణీ కార్యక్రమాన్ని అప్పటి మంత్రి చేతుల మీద చేపట్టారు. నోషనల్ సర్వే నంబర్లతో పట్టాలు, పాసు పుస్తకాలు మంజూరు చేశారు. స్థలాలు, సరిహద్దులు చూపకపోవడంతో సమస్యలు పెరిగి, ఆక్రమణలకు అనువుగా మారింది. వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి తప్పుడు పత్రాలతో రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. ఈ వ్యవహారంలో రూ.లక్షలు చేతులు మారగా లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

● ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీ ద్వారా రైతుల పేర్లతో ఇచ్చిన భూములకు సబ్ డివిజన్ చేయలేకపోవడంతో, ఆక్రమణదారుల కన్ను పడింది. ఆ భూమిలను ఆక్రమించి నకిలీ పట్టాలు, దొంగ పాస్ పుస్తకాలు సృష్టించి కబ్జా చేశారు. రెవెన్యూ రికార్డుల్లోకి తమ పేర్ల బదిలీ చేయించి ఆన్‌లైన్ చేయించుకున్నారు.

చేతులు మారిందిలా...

● రూ.లక్షలు చేతులు మారడంతో ఆక్రమాలు అధికారికమయ్యాయి. ఆయా స్థలాలను సమీపంలోని కొండలు, గుట్టలను పెకిలించి ఆ మట్టిని అమ్ముకున్నారు. చదును చేసిన ప్రాంతాలను వ్యవసాయ భూములుగా మార్చుకున్నారు.

● సర్వే నంబరు 285లో 5 ఎకరాలు, 286-2లో 4.52, 287-1లో 3.50, 287-2లో 1.50, 288-1లో 2.52, 288-2లో 3.93 ఎకరాలు ఇలా 32 మంది రైతులకు 122.70 ఎకరాలను పంపిణీ చేశారు. అవన్నీ ఇప్పుడు ఆక్రమణదారుల చెరలో చిక్కాయి.

రీ సర్వేలో బయటకు వస్తాయి

రైతులకు భూములిచ్చి 20 ఏళ్లు అయింది. అప్పటి నుంచి సబ్ డివిజన్ జరగలేదు. గతంలో ఏం జరిగిందో నాకు తెలియదు. ప్రభుత్వం ప్రస్తుతం రీ-సర్వే చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. రెండో విడత రీ-సర్వేలో బ్రాహ్మణపల్లి కూడా ఉంది. ఆ సర్వే చేసే సమయంలో పట్టాలు పొందిన రైతులకు మేలు జరుగుతుంది. ఇక్కడ అవినీతి జరిగినట్లు మా దృష్టికి వచ్చింది. కొద్ది రోజుల్లో సమస్య లేకుండా చేస్తాం.
- పీరుమున్ని, తహసీల్దారు, రాజంపేట

సమస్యకు ప్రధాన కారణం

బ్రాహ్మణపల్లి గ్రామంలోని సర్వే నంబరు 204-2లో 282.62 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ సర్వే నంబర్‌ను సబ్-డివిజన్ చేసి పట్టాలివ్వాలి. కొత్త సర్వే సంఖ్యలతో దాదాపు 32 మంది రైతులకు 112.70 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. అదే విధంగా ఈద్గా, జగనన్న లేఅవుట్, పురపాలికకు మాలో 14.72 ఎకరాలు ఇచ్చారు. విభజించిన ఆ భూమిలో సర్వే సంఖ్య 218 నుంచి 229 సర్వే నంబర్ల పరిధిలోని 143.56 ఎకరాలకు మాత్రం సబ్ డివిజన్ చేశారు.

డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. రహదారి ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో డ్రైవింగ్ శిక్షణ విధానాన్ని ఎక్కువ శిక్షణ కేంద్రాలు ఏర్పాటుకు రవాణాశాఖ అనుమతులు ఇస్తోందన్నారు. శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రాయితీలు, ఆర్థిక సాయం కూడా ఇస్తుందన్నారు. పది లక్షల జనాభాకు ఒక డ్రైవింగ్ శిక్షణ కేంద్రం చొప్పున జిల్లాలో రెండు కేంద్రాలు మంజూరుకు చర్యలు చేపట్టనున్నామన్నారు. చట్టపరమైన సంస్థ, కోఆపరేటివ్ సొసైటీలు, ట్రస్టు, వాహనాల తయారీదారులు, ఎన్జీవోలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఎంపిక చేసిన ఏజెన్సీకి ప్రాజెక్టు ఖర్చులో 85 శాతం సహాయం అందుతుందన్నారు. ప్రతి డ్రైవింగ్ కేంద్రానికి గరిష్ఠంగా రూ.2.50 కోట్ల వరకు పొందడానికి సుమారు 2 ఎకరాల సొంత భూమి లేదా లీజుకు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. పూర్తి వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

నాకు దారి చూపే దాకా.. మీకు తప్పదు మునక

పీలేరు బస్టాండు చిన్నపాటి వర్షానికే జలమయమవుతోంది. పైప్రాంతాల నుంచి వచ్చే వర్షం నీరు వెళ్లే దారి లేక బస్టాండును చుట్టుముడుతోంది. దీంతో అటు ప్రయాణికులకు ఇటు డిపో ఉద్యోగులకు ముప్పుతిప్పలు తప్పడం లేదు. శుక్రవారం సాయంత్రం కురిసిన చిన్న వర్షానికే ఆర్టీసీ బస్టాండు చెరువులా తయారైంది. తిరుపతి, రాయచోటి, చిత్తూరు బస్సులు నిలిచే ప్లాట్ ఫారాల వద్దకు బస్సు వచ్చే పరిస్థితి లేనందున ఎక్కేందుకు ఇబ్బంది పడ్డారు. వర్షం నిలిచిన తరవాత డీఎం రోహన్ కార్మికులతో పనులు చేయించి బస్టాండు వెలుపల చిన్న కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంతో నీరు కొద్దికొద్దిగా వెళ్లిపోయాయి. **- న్యూస్‌టుడే, పీలేరు**

శిల్పం చెప్పే సీతా కల్యాణం

పక్క చిత్రంలోని శిల్పం చూశారా.. ఎత్తైన పీటపై నిలబడి వరుడి నెత్తిన తలంబ్రాలు పోస్తున్న వధువు, అనంతరం వరుడు తలంబ్రాలు పోసి, తాళి కట్టే ఘట్టం ఏం చెబుతోందో తెలుసా.. జగదానంద కారకుడు, జానకీ ప్రాణ నాయకుడైన శ్రీరాముడి పెళ్లితంతును తెలిపే సీతా కల్యాణ ఘట్టాలివి. ఒంటిమిట్ట కోదండ రామయ్య కోవెలలో భక్తులకు కనువిందు చేసే ఇలాంటి గాథలు అనేకం ఆలయంలో ఉన్నాయి. వచ్చామా.. స్వామిని దర్శించుకున్నామా..? వెళ్లిపోయామా? అన్నట్లు కాకుండా కొందరు ఆ శిల్ప సౌందర్యాన్ని తిలకిస్తూ, నాటి రామాయణ గాథలను కనులారా వీక్షించి ఆధ్యాత్మిక దివ్యానుభూతిని పొందుతున్నారు. తరాలు మారినా, కాలం కరిగినా వారి పరిణయ క్రతువును కళ్లకు కట్టే ఆ శిల్పం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

రామాలయం సరిహద్దుల గుర్తింపు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయం దర్శనానికి వస్తున్న భక్తులకు విడిది వసతి కల్పించాలని తితిదే వంద గదులను చేపట్టాలని గత నెల 28న రూ.37 కోట్లకు పరిపాలన అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలో సివిల్ విభాగం అధికారి ఎం.నాగరాజు, ఏఈ కె.అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు ప్రదేశాల్లో పదడుగుల లోతు గుంతలు తవ్వించారు. సేకరించిన మట్టిని చెన్నై ఐఐటీ ప్రయోగశాలకు పంపుతున్నట్లు ఏఈ తెలిపారు. కల్యాణ వేదికకు ఎదురుగా సర్వే సంఖ్య 1519లో 1.45 ఎకరాల స్థలం ఖాళీగా ఉండటంతో అక్కడ యాత్రికులు బస చేయడానికి అనువుగా ఉంటుందని సర్వేయర్లతో కొలతలు తీయించారు. కొంత ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. తితిదే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ నిర్మాణాలను త్వరలో తొలగిస్తామని వివరించారు.

అల్లంత ఎత్తున.. ఆకాశ హర్మ్యాన



సముద్రమట్టానికి 4,312 అడుగుల ఎత్తు.. మేఘాలను తాకుతున్నట్లున్న గిరి సొగసులు... దుప్పటిలా కప్పేసిన మంచు.. వణికించే చలి.. మాటలకందని ఇలాంటి అనుభూతులను వింటుంటే కశ్మీరం కళ్లముందు కన్పిస్తుంది. ఏ ఊటీలోనో ఉన్నామనిపిస్తుంది. కానీ ఈ ప్రకృతి అందాలన్నీ ఆంధ్రా ఊటీగా పేరొందిన హార్సిలీహిల్స్‌వి. తిరుమల కొండ 3,600 అడుగుల ఎత్తులో ఉందన్న విషయాన్ని గుర్తుచేసేలా ఘాట్ రోడ్‌లో శ్రీవారి పాదాలు, గరుడ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి మరింత ఎత్తుకు వెళ్తేగానీ ఇక్కడి అందాలను ఆస్వాదించలేం.
- న్యూస్‌టుడే, బి.కొత్తకోట

రెక్కలు ముక్కలు.. బిల్లులకు చుక్కలు

ఉపాధి బకాయిలు రూ.21.50 కోట్లు

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు అందలేదు. జిల్లా వ్యాప్తంగా రూ.21.50 కోట్లు అందాల్సి ఉంది. ఈ ఏడాది జులై చివరి వారం నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. పనులు చేసిన వారికి రెండు వారాల్లోపు అందాల్సిన బిల్లులు నెలల తరబడి అందకపోవడంతో కూలీలు క్షేత్రస్థాయి సిబ్బందిని ఎప్పుడు తమ ఖాతాలకు జమ అవుతాయని అడుగుతున్నారు. ఖరీఫ్ సీజను పనులు ఉండడంతో కూలీల సంఖ్య కూడా జిల్లాలో పది వేలకు లోపే ఉండేది. కలెక్టరు ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని రెండు వారాలుగా చెబుతుండడంతో నేడు ఆ సంఖ్య 25 వేలకు చేరుకొంది. ● గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు ఉపాధి పనులకు రోజువారీగా వెళుతుంటారు. ఉదయాన్నే పనికెళ్లి వచ్చి తర్వాత వేరే పనులకు వెళ్తారు. సకాలంలో అందాల్సిన బిల్లులు నెలల తరబడి అందడం లేదని ఆందోళన చెందుతున్నారు.

అత్యధికంగా లక్కిరెడ్డిపల్లెలో... : జిల్లాలోని 30 మండలాల్లో 21.50 కోట్ల పెండింగ్ వేతనాలు కూలీలకు రావాల్సి ఉంది. ఇందులో లక్కిరెడ్డిపల్లె మండలానికి రూ.1.86 కోట్లు, గాలివీడు రూ.1.61 కోట్లు, టి.సుండుపల్లి రూ.1.46, వాల్మీకిపురం రూ.1.35, రామాపురం రూ.1.03 కోట్లు, తక్కువగా పెద్దమండ్యం మండలానికి రూ.32 లక్షలు రావాల్సి ఉంది. మిగతా మండలాలకు రూ.34 లక్షల నుంచి రూ.81 లక్షల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం : జిల్లాలో రూ.21.50 కోట్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉంది. నిధులు విడుదల చేసిన వెంటనే వారి ఖాతాల్లో జమ అవుతాయి.
- వెంకటరత్నం, డ్వామా పీడీ, అన్నమయ్య జిల్లా

దారి చూపే నేస్తం.. స్కాన్ చేస్తే దిశానిర్దేశం


కంభంవారిపల్లెలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొచ్చింది. విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సులువుగా వెళ్లడానికి చర్యలు చేపట్టింది. పదో తరగతి విద్యార్థుల సౌకర్యార్థం హాల్ టికెట్టుపై క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తోంది. ఇప్పటి వరకు విద్యార్థులు ఇంటి నుంచి బయలుదేరి, పట్టణానికి చేరుకొని అక్కడి పరీక్షా కేంద్రాన్ని గుర్తించడం కష్టంగా ఉండేది. విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. హాల్ టికెట్టుపై క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల విద్యార్థుల ఇబ్బందులకు తెరపడనుంది. ఎలాంటి అడ్డంకులు, జాప్యం లేకుండా కేంద్రానికి చేరుకోవచ్చు.

● పరీక్ష కేంద్రాల కేటాయింపులో జంబ్లింగ్ పద్ధతి ఎప్పటి నుంచో అమల్లో ఉంది. ఈ పద్ధతి వల్ల పట్టణ ప్రాంతాల్లో పరీక్షలు రాయాల్సిన విద్యార్థులు కేంద్రాన్ని గుర్తించి, వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. కాపీయింగ్ నిరోధానికి ఇది మంచి పద్ధతి అయినప్పటికీ సమీప ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణ ప్రాంతంలో చాలా పరీక్ష కేంద్రాలు ఉంటాయి. తమకు కేటాయించిన కేంద్రం ఏదో తెలియక ఇబ్బందులు పడేవారు. మదనపల్లె పట్టణంలో 18 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. ఏ కేంద్రానికి కేటాయించారో తెలియక ఇబ్బందులు పడుతుంటారు. ● పదో తరగతి పరీక్షలంటే విద్యార్థులకు తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. వారి తల్లిదండ్రులు సైతం ఆందోళన చెందుతారు. పరీక్షల మొదటి రోజున కేంద్రానికి చేరుకోవడం చాలామందికి సవాలుగా మారుతోంది. పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి విద్యార్థులు పడే కష్టాలు వర్ణనాతీతం. ఇబ్బందులను నివారించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని జిల్లా విద్యాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు.

జిల్లాలో ఇలా..	
మండలాలు	30
ఉన్నత పాఠశాలలు	337
పదో తరగతి విద్యార్థులు	14,900
పరీక్ష కేంద్రాలు	121

శుభస్వీకరణ

మంచితనానికి మారుపేరుగా నిలిచి
అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ
ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను
భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది మా
కుటుంబ ఉన్నతికై అహర్నిశలు
శ్రమించిన మీ మరణం మాకు తీరని
లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : యస్.సుబ్రమణ్యం
రిటైర్డ్ టీచర్, గాలివీడు.

కుమార్తెలు : అల్లుళ్ళు :
నీలిమ రాజశేఖర్
హరిత రాజేష్

కీ॥శే॥ జి.వెంకట రమణమ్మ గారు
రిటైర్డ్ టీచర్, గాలివీడు

జననం : 25.10.1962
మరణం : 15.11.2025

మనుమడు : సేహిత్
మరియు కుటుంబ సభ్యులు

గమనిక : 23.11.2025వ తేదీ ఆదివారం ఉదయం 11.00 గం॥లకు మదనపల్లి పట్టణం, నక్కలదిన్నె, పాన్నేటిపాలెం రోడ్డు, శ్రీవారి నగర్ మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగును.

అధ్యక్షా! అంటారు.. వాణి వినిపిస్తారు!

మాక్ అసెంబ్లీకి జిల్లా విద్యార్థులు

రాయచోటి, న్యూస్‌టుడే: ఈ నెల 26న అమరావతిలో విద్యార్థుల కోసం నిర్వహించే మాక్ అసెంబ్లీ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని డీఈవో సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం డైట్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే మాక్ అసెంబ్లీలో పాల్గొనేందుకు ఎంపికైన విద్యార్థుల్లో నిమ్మనపల్లి మండలం రాచవీటివాండ్లపల్లి పార్థసారథి, పీలేరు ఎంజేపీ పాఠశాల విద్యార్థి కె.తేజశ్రీ, వీరబల్లికి చెందిన కొల్లి వీక్షిత, పెనగలూరు నుంచి ఎస్.నూర్ అయేషా, రాజంపేట మండలం బోయనపల్లికి చెందిన పట్నంరెడ్డి సాయిలు, బి.కొత్తకోటకు చెందిన జె.అనీల్‌కుమార్, మాసాపేట విద్యార్థి ఎం.సుష్మాతాజ్‌లు ఉన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులతో డీఈవో సుబ్రహ్మణ్యం

ధరను గెలవలేక.. పంట వదల్లేక!

వ్యాపారి కొనేది కిలో రూ.4కు

బహిరంగ విపణిలో విక్రయం రూ.40

● ఉమ్మడి జిల్లా పరిధిలో 20 వేల హెక్టార్లలో అరటి సాగు చేస్తుండగా రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలో ప్రతి ఏటా 10,500 నుంచి 12 వేల ఎకరాల్లో సాగుబడి ఉంటుంది. ఎక్కువగా సాగు చేసే జీ9 టిష్యూ కల్చర్ రకం ప్రస్తుతం ధరలు పతనం కావడంతో రైతులకు నష్టాలను మిగుల్చుతోంది. మిగతా రకాలకు మోస్తరు ధర.

● జీ9 రకం ధరలు పూర్తిగా పతనమవగా సుగంధాలు టన్ను రూ.8 వేలు, అమృతపాణి రకం రూ.16 వేల నుంచి రూ.20 వేల మధ్య పలుకుతున్నాయి. అవి తక్కువ విస్తీర్ణంలో సాగవడం, ప్రస్తుతం ఎక్కడా దిగుబడి లేకపోవడంతో ఓ మాదిరి ధరలు పలుకుతున్నాయని రైతులు చెబుతున్నారు.

● మార్కెట్లో ఏ రకం అరటి పండ్లైనా డజను రూ.50 నుంచి నాణ్యతను బట్టి రూ.70 వరకు పలుకుతున్నాయి. రైతు వద్ద మాత్రం కిలో రూ.4 నుంచి రూ.6కే కొంటున్నారు. వినియోగదారుల పైనా భారం పడుతోంది.

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో మామిడి తరువాత ప్రధాన ఉద్యాన పంట అరటి. ఏడాది మొత్తం పండించే పంట ప్రస్తుతం ధరలు లేక డీలా పడుతోంది. శ్రావణ మాసంలో టన్ను రూ.16 నుంచి రూ.20 వేల వరకు ధరలు పలికిన జీ9 రకం (పచ్చ అరటి) - కార్తిక మాసం చివరికి రూ.4 నుంచి రూ.6 వేల మధ్యకు చేరింది. దీంతో ప్రస్తుతం పంట ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని చెబుతున్నారు.

విపణిలో డజను పండ్లు రూ. 50 నుంచి రూ.70

తోటల వద్ద కొనే అరటి కిలో రూ.4 నుంచి రూ.6 మాత్రమే

పెరిగిన సాగు విస్తీర్ణం

జిల్లా, మండలాల పరిధిలో ఈ ఏడాది అరటి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. కొందరు మామిడి తోటలు కొట్టివేసి అరటిని సాగు చేయడం ప్రారంభించారు. అంతేగాక కోడూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, అనంతపురం వంటి ప్రాంతాల నుంచి ఒకేసారి దిగుబడులు మార్కెట్లకు చేరుతున్నాయి. సరఫరా పెరిగితే డిమాండ్ తగ్గుతుంది. దానికి అనుగుణంగా ధరలు పతనమవుతాయి. చలి, తేమ వాతావరణం వల్ల కాయలు త్వరగా ముదరడం, పక్వానికి రావడం జరుగుతుంది. వర్షాలు కురుస్తుండడంతో అరటి నాణ్యత కొంతమేర తగ్గుతుంది. ఈ కారణాల వల్ల ప్రస్తుతం అరటి ధరలు దిగజారుతున్నాయి. జనవరి తరువాత మళ్లీ పుంజుకునే అవకాశం ఉంటుంది.
- ఎం.వెంకట భాస్కర్, ఉద్యాన శాఖ అధికారి, రైల్వేకోడూరు

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : 99899 97626
మదనపల్లి : 80080 01768

(c) eenadu

ప్రభుత్వ కార్యాలయాలకు భద్రత కరవు

గాలివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాలకు రాత్రి వేళల్లో భద్రత కరవవుతోంది. విలువైన దస్త్రాలు, పరికరాలు కార్యాలయాల్లో ఉంటాయి. పలు కార్యాలయాల ఆవరణలు అసాంఘీక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. మందు బాబులు కాగితాలు, గ్లాసులు, సీసాలు చెత్త పడేయడంతో ఉదయం విధులకు వచ్చే సమయానికి పరిసర ప్రాంతాలు అధ్వానంగా కనిపిస్తున్నాయి. అక్కడే మద్యం తాగి, సిగరెట్లు కాల్చి పడేస్తున్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినా అడ్డుకునే వారుండరు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకుండా వదిలేస్తున్నారు.

ప్రహరీ లేని తహసీల్దారు కార్యాలయం

● గాలివీడు ఎంపీడీవో కార్యాలయానికి ప్రహరీ ఉండగా మిగిలిన కార్యాలయాలకు రక్షణ లేదు. తహసీల్దారు కార్యాలయంలో రాత్రిళ్లు వీఆర్వోలను గస్తీ విధుల్లో నియమిస్తున్నారు. మండల పరిషత్తు కార్యాలయ వాచ్‌మెన్ పోస్టు ఖాళీగా ఉంది. అటెండర్లకు తనిఖీ బాధ్యతలను అప్పజెప్పారు. వ్యవసాయ, హౌసింగు, ఎమ్మార్సీ, గ్రామ సచివాలయాలకు రాత్రిళ్లు భద్రతను గాలికి వదిలేశారు. సీసీ కెమెరాలే కాపలాదారుగా భావిస్తున్నారు. ఈ వ్యవహారంపై మండల పరిషత్తు కార్యాలయం ఏవో జబీర్ అహమ్మద్ మాట్లాడుతూ.. వాచ్‌మెన్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. తాత్కాలిక ఏర్పాట్లు చేశామని, ఇటీవల సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జేడీ శివనారాయణ

రాయవరం(సుండుపల్లి), న్యూస్‌టుడే: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని పాఠశాల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ జిల్లా జేడీ శివనారాయణ అన్నారు. రాయవరం ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ ఏడాది కూడా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అమ్మూనాయక్ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబర్ 22న), రేపు (ఆదివారం, నవంబర్ 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మిశ్రమ పంటలతో అధిక దిగుబడి

వేరుసెనగ దిగుబడిని చూపుతున్న డీపీఎం వెంకట మోహన్, రైతులు

రాయచోటి, న్యూస్‌టుడే: రైతులు మిశ్రమ పంటలు సాగు చేయడంతో అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారి బి.వెంకటమోహన్ తెలిపారు. మండలంలోని యండపల్లిలో రైతు జయమ్మ సాగు చేసిన వేరుసెనగ పంటను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆమె తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడంతో ఆమెను అభినందించారు. అనంతరం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి హామీ గ్రామసభలు

రాయచోట్లి, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామపంచాతీలలో ఈ నెల 22 నుంచి ఉపాధిహామీ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ వెంకటరత్నం శుక్రవారం తెలిపారు. సంబంధిత అధికారులు గ్రామ సభల ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పరిధిలోని ఉపాధి శ్రామికులు గ్రామ సభలో పాల్గొని పథకంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సభలలో కొత్త జాబ్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ, పని కొరకు దరఖాస్తు నమోదు, ఈకేవైసీ కారణంగా డిలీట్ అయిన జాబ్‌కార్డులను పరిశీలించి అర్హులైతే పునరుద్ధరిస్తామని ఆయన వివరించారు.

రోగ రహిత సమాజాన్ని సాధిద్దాం

సంబేపల్లె, న్యూస్‌టుడే: వ్యాధి రహిత సమాజాన్ని సాధించడానికి అందరు ముందుకు రావాలని జిల్లా పంచాయితీ అధికారి రాధమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవపట్ల గ్రామ కేంద్రంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పొడిచెత్త, తడిచెత్తను వేరువేరుగా సేకరించాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త సేకరణను పరిశీలిస్తున్న జిల్లా పంచాయితీ అధికారి రాధమ్మ

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీ విజేతలు విశాఖ, అనంత జట్లు

ఉమ్మడి చిత్తూరు బాలుర జట్టుతో నిర్వాహకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతలుగా విశాఖపట్నం, అనంతపురం జిల్లా జట్లు నిలిచాయి. మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడ్డాయి. విశాఖపట్నం జట్టు 2 - 0 తేడాతో మన విజయం సాధించి విజేతగా నిలిచింది. చిత్తూరు జట్టు రన్నర్స్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. బాలిక విభాగంలో అనంతపురం జట్టు కడప జట్టుపై 2 - 0 గోల్స్‌తో విజయం సాధించి విన్నర్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. రన్నర్స్‌గా కడప జట్టు నిలిచింది. బాల బాలికల విభాగంలో మూడో స్థానంలో పశ్చిమగోదావరి జట్టు నిలిచాయి. విజేతలకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈఓ లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు. విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తి చాటాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల పరిశీలకుడు పాల్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజు, శారద, రూస్వీరాణి, కార్య నిర్వాహక కార్యదర్శి మురళీధర్, క్రీడా భారతి జిల్లా కార్యదర్శి నరేష్‌బాబు, గ్రీన్ వ్యాలీ పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రన్నర్స్‌గా నిలిచిన కడప బాలికల జట్టు

క్రికెట్ పోటీలకు మదనపల్లె విద్యార్థి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు మదనపల్లెలోని శ్రీవేద పాఠశాల ఏడో తరగతి విద్యార్థి జి. భువన్ సాయిచంద్రకుమార్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణరెడ్డి, డైరెక్టర్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లాల చిత్తూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జట్టులో స్థానం సంపాదించాడు. ఈ నెల 29న గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్, వైస్ ప్రిన్సిపల్ మురళి, ఏవో కిశోర్, నాగరాజు, డెంట్, చైర్మన్‌తో పాటు ప్రిన్సిపల్ ఉపేంద్రరెడ్డి, కోచ్ రామచంద్ర అభినందించారు.


విద్యార్థి భువన్ సాయిచంద్రకుమార్‌తో శ్రీవేద పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు

జాతీయ బాల్‌బాడ్మింటన్‌కు సూర్యానాయక్

సుండుపల్లి: స్థానిక మండల పరిషత్తులో పీఆర్‌జేఈగా పనిచేస్తున్న సూర్యానాయక్ ఆల్‌ఇండియా సివిల్ సర్వీసెస్ బాల్‌బాడ్మింటన్ జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థి దశ నుంచి క్రీడల్లో ఆసక్తి ఉండటంతో ఉద్యోగం అనంతరం కూడా మక్కువను కొనసాగిస్తూ సాధన చేస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపడంతో ఎంపిక చేశారని సహచర ఉద్యోగులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సూర్యానాయక్‌ను మిత్రులు సహచర ఉద్యోగులు అభినందించారు.

అండర్-14 రాష్ట్ర బాలికల జట్టు ఎంపిక

క్రీడావని

రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె గ్రీన్‌వ్యాలీ పాఠశాలలో అండర్-14 బాలికల ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టును శుక్రవారం ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజు, శారద, ఫుట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల పరిశీలకుడు పాల్, కార్యనిర్వాహక కార్యదర్శి మురళీధర్ ఎంపిక చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి మదనపల్లెకు విచ్చేసిన ఫుట్‌బాల్ క్రీడాకారుల్లో నైపుణ్యం కలిగిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. వీరు త్వరలో జరిగే జాతీయ స్థాయి అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు... లోహిత, చందన, విష్ణుప్రియ, షర్మిల, అమృత (అనంతపురం), గాయని, నిఖిల, మెర్లిన్‌రెడ్డి (చిత్తూరు), మైథిలి, శ్రీలత, ఈశ్వర్యమ్మ (కడప), నైనా, రిషిత (పశ్చిమ గోదావరి), మహేశ్వరి (నెల్లూరు), అశ్విని (తూర్పుగోదావరి), లాస్య (విశాఖపట్నం), రోషిణి (శ్రీకాకుళం), పల్లవి రెడ్డి (కడప), స్టాండ్ బైలుగా జ్ఞానపరమేశ్వరి (విజయనగరం), లోకేశ్వరి (అనంతపురం), దుర్గా (గుంటూరు), అవంతి (కడప), తనుశ్రీ (అనంతపురం), అమీమా (చిత్తూరు) ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు అన్వర్, కిరణ్, దిలీప్, మహేంద్ర, రమేశ్‌బాబు, ఉమాదేవి, వరలక్ష్మీ, భారతి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టీ20 క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక రేపు

పీలేరు గ్రామీణ: గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం అండర్-17 జిల్లా టీ20 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా టీ20 అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అద్నాన్ తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు చరవాణి నం:97015 15415, 79897 51162ను సంప్రదించాలన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గున్నికుంట్ల ఆరోగ్య ఉపకేంద్రాన్ని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాధిక శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కుష్ఠు సర్వే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

సర్వేను పరిశీలిస్తున్న రాధిక

ఆర్.ఓ.సి. నెం: 1146/A1/2011

మదనపల్లె పురపాలక సంఘము
తేదీ : 21.11.2025

5 వ టెండర్ కమ్ ఆక్షన్ నోటీసు

మదనపల్లె పురపాలక సంఘమునకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ నందు క్రింద తెలిపిన ఖాళీగా ఉన్న షాపు రూములను G.O.MS.No.68 (MA&UD) ది : 31.05.2024, నందలి ఆదేశములు ప్రకారం నెలసరి అద్దెపై లీజుకు ఇచ్చుటకు ది: 28-11-2025 తేదీన TENDER CUM AUCTION కార్యక్రమములో భాగంగా టెండరు నిర్వహించబడును. కావున సదరు TENDER CUM AUCTION నందు పాల్గొనదలచిన వారు ది:28-11-2025 లోగ టెండరు రుసుము రూ.100/-లను మున్సిపల్ ఖజానాలో చెల్లించి, మదనపల్లె పురపాలక సంఘంచే జారీ చేయబడిన టెండరు షెడ్యూలును ది: 28.11.2025వ తేదీ మధ్యాహ్నం 3:00 గం॥లు లోగా దాఖలు చేయవలెను. టెండరు దాఖలు పరిచిన తదుపరి, టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరచి అదే రోజు బహిరంగ వేలము నిర్వహించబడును. ఒకటికన్న ఎక్కువ షాపు రూములు కావలసిన వారు ఒక్కొక్క షాపుకు ఒక్కొక్కటి విడివిడిగా టెండరు దాఖలు చేయవలెను.

వ. సం	ఏరియా/ కాంప్లెక్స్	ఖాళీగా ఉన్న షాపురూముల నెంబర్లు							
		జనరల్		షెడ్యూల్ కులాలు		షెడ్యూల్ తెగలు		వికలాంగులు	
		దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు	దిగువ షాపు రూములు	మొదటి అంతస్తు షాపు రూములు
1	జే. కె. వీధి	-	27, 27A, 28A, 29, 29A, 30, 34, 35, 39	-	33, 33A	-	-	-	-
2	ముగ్గురాళ్ళ వంక	30,31,32	34,37,38, 44,45, 51, 53,63,64						
3	చిత్తూరు బస్టాండు	10,11, 15, 17, Toilet room	18,19,20, 24, 26, 28, 29,30	16	22, 27	08	-	9	33
4	బెంగళూరు బస్టాండు	-	35A,36A, 38A	-	40	-	-	-	-
5	కోఆఫ్‌కాలనీ	5,6,8,10	-	11	-	9	-	-	-
6	సుబాష్ రోడ్డు	1	-	-	-	-	-	-	-
7	కొత్తగా నిర్మించిన చిత్తూరు బస్టాండ్	3	-	-	-	-	-	-	-

షరతులు: 1. దిగువ షాపు రూములు సాల్వెన్సీ రూ॥ 100000/-లు మరియు రూ॥ 50000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరు పై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడువు) సమర్పించవలెను.
2. మొదటి అంతస్తు షాపు రూములు సాల్వెన్సి రూ॥ 50000/- లు మరియు రూ॥ 25000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరు పై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడువు) సమర్పించవలెను.
3. టెండరు ఫారము పై నెలసరి అద్దెను స్పష్టముగా అంకెలులోను మరియు అక్షరములోను తప్పనిసరిగా వ్రాయవలెను.
4. నెలసరి అద్దెపై ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 18% శాతం GST అదనముగా చెల్లించవలసియుండును.
ఇతర వివరములు, షరతులు కార్యాలయ పనివేళయందు A1 వారిని సంప్రదించవచ్చును.

సం/- **కమీషనరు,** మదనపల్లె పురపాలక సంఘము

తల్లి మందలించిందని కుమారుడి ఆత్మహత్య

మదనపల్లె నేరవార్తలు, రామసముద్రం, న్యూస్‌టుడే: కుమారుడు చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలనేది ఆ తల్లి ఆకాంక్ష.. కుమారుడు కళాశాలకు వెళ్లకపోవడంతో ఎక్కడ పెడదోవ పడతాడోనని ఆందోళన చెందిన ఆ తల్లి మందలించింది. ఆ ఆవేదనను అర్థం చేసుకోని ఆ బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ మాతృమూర్తికి తీరని శోకాన్ని మిగిల్చాడు. రామసముద్రం మండలం చెందిన బాలుడు (17) ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బాలుడి తండ్రి 8 ఏళ్ల కిందట మృతి చెందాడు. భర్త అకాల మరణం చెందడంతో తల్లి అన్నీ తానై కుమారుడికి విద్యాబుద్ధులు చెప్పించింది. కళాశాలకు వెళ్లకపోవడంతో తల్లి మందలించిందని మనస్తాపంతో బాలుడు ఈ నెల 13న పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గుర్తించిన కుటుంబ సభ్యులు బాలుడిని మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. కుమారుడి మృతదేహాన్ని పట్టుకుని తల్లి కన్నీరుమున్నీరై విలపించడం చూసిన వారి హృదయాలు ద్రవించాయి.

వైకాపా నాయకులు ఆక్రమించుకున్న స్థలాలు ఇప్పించండి

● డీఎస్పీని ఆశ్రయించిన బాధితులు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వైకాపా నాయకులు ఆక్రమించుకున్న తమ స్థలాలు ఇప్పించాలని మదనపల్లెకు చెందిన పలువురు బాధితులు శుక్రవారం మదనపల్లె డీఎస్పీ మహేంద్రకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మదనపల్లె మండలం పోతబోలు పంచాయతీలోని సర్వే నం:153లో భాగ్యనగర్ పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్‌లో 20 ఏళ్ల క్రితం డబ్బు కట్టి ఇంటి స్థలాలు కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. ఈ మార్గంలో జాతీయ రహదారి వెళ్లడంతో ప్రభుత్వం నుంచి కూడా పరిహారం అందుకున్నామన్నారు. అయితే గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు బాబ్‌జాన్, నిజామొద్దీన్, కృష్ణప్ప, నాగరాజులు ఆక్రమించుకుని రాళ్లను తొలగించి కంచె ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ వెంచర్‌లో 192 మంది బాధితులు ఉన్నారని ఇప్పుడు భూమికి ధరలు రావడంతో తమను స్థలాల్లోకి రానివ్వకుండా బెదిరిస్తున్నారని వాపోయారు. విచారించి న్యాయం చేయాలని వారు డీఎస్పీకి విన్నవించారు. దీనిపై రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని డీఎస్పీ తెలిపారు. డీఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో నారాయణస్వామి, వరప్రసాద్, మల్లికార్జునశెట్టి, రెడ్డెప్ప, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

డీఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

భర్త వేధింపులపై ఫిర్యాదు.. కేసు నమోదు

చిన్నమండెం: భర్త చెడు వ్యసనాలకు బానిసై నిత్యం వేధిస్తున్నాడని ఓ మహిళ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. మండలంలోని మున్నవారిపల్లెకు చెందిన సాయి దివ్య 11 ఏళ్ల కిందట రాయచోటి మండలానికి చెందిన కిరణ్ కుమార్‌ను వివాహం చేసుకున్నారు. భర్త చెడు వ్యసనాలకు బానిసై కొన్ని రోజులుగా వేధింపులకు గురి చేస్తున్నాడు. ఆ బాధలు తాళలేక తనకు న్యాయం చేయాలని ఆమె పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

గొలుసు దొంగల అరెస్ట్

ములకలచెరువు : చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తంబళ్లపల్లె ఎస్‌ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ కేసు నమోదైంది. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం ఇరువూరి గ్రామానికి చెందిన కాసిరెడ్డి (27), కడప జిల్లా, సీకేదిన్నె మండలం, గురుగుపూడుతండాకు చెందిన సతీశ్ నాయర్ (25)లు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. వారిని అరెస్ట్ చేసి వారి నుంచి 36 గ్రాములు బంగారు చైను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నిందితులను చూపుతున్న తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి

కుటుంబ కలహాలతో వివాహిత బలవన్మరణం

లావణ్య

మదనపల్లె నేరవార్తలు: పెళ్లైన రెండున్నర నెలకే వివాహిత అత్తగారింట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారకర ఘటన మదనపల్లె మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె మండలం బండకాడపల్లెకు చెందిన భానుప్రకాశ్, నాగేశ్వరిల కుమార్తె లావణ్య (18)కు మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీకి చెందిన ప్రమీల, వెంకటరమణల కుమారుడు వెంకటేశ్‌తో వివాహమైంది. వెంకటేశ్ ప్రైవేటు ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఆమె అత్తగారింట్లోనే చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు గుర్తించి స్థానికుల సాయంతో ఆమెను కిందకు దించారు. అప్పటికే ఆమె చనిపోవడంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ కళా వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. లావణ్య అత్తగారింట్లో ఇమడలేక కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలిసిందని, పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని సీఐ తెలిపారు. మృతురాలి తల్లి నాగేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేస్తున్నామన్నారు. శనివారం తహసీల్దారు సమక్షంలో పంచనామా నిర్వహించనున్నట్లు సీఐ తెలిపారు.

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

యాత్రికుల ఆత్మశాంతికి ప్రత్యేక ప్రార్థనలు



బి.కొత్తకోట దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : సౌదీఅరేబియాలో ఈ నెల17న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉమ్రా యాత్రికుల ఆత్మశాంతి కోసం శుక్రవారం బి.కొత్తకోటలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక ఇమాంషావలీ దర్గాతో పాటు మసీదుల్లో ప్రార్థనలు చేసి మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చౌక్ మసీదు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మక్కా నుంచి మదీనాకు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురై 45 మంది సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమ నిర్మాణదారులకు మరోసారి నోటీసులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోటలోని బీసీ కాలనీలో అనుమతి లేకుండా షెడ్ల నిర్మాణాన్ని కొనసాగిస్తున్న ఏడుగురికి రెండోసారి నోటీసులను జారీ చేసినట్లు నగర పంచాయతీ కమిషనరు జీవీ పల్లవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రైవేటు భూమిలో షెడ్లను నిర్మిస్తున్న విషయంపై అందిన సమాచారం మేరకు గతంలో నోటీసులు జారీ చేసి పురపాలకశాఖ అనుమతి తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అయితే వీరు ఇప్పటివరకు సరైన భూరికార్డులతో పాటు ఇతర వివరాలను అందజేయకుండా పనులు కొనసాగిస్తున్నందువల్ల మరోసారి నోటీసులు జారీ చేశామని తెలిపారు. అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఏ విధంగా ముందుకెళ్లాలన్న అంశంపై మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అభిప్రాయాన్ని కోరామని తెలిపారు. ఇదే విషయంపై మున్సిపల్ ఆర్డీకి నివేదికను పంపామని, అక్కడ్నుంచి వచ్చే ఆదేశాలకనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

?: అంకిశెట్టిపల్లె పంచాయతీ రామాపురంలో చెత్తదిబ్బలు పేరుకుపోయాయి. చెంబుకూరురోడ్డులో కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. **- రమణ, చెంబుకూరురోడ్డు**

✓: పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె**

?: బసినికొండ పంచాయతీ నక్కలదిన్నెలో చెత్త, మట్టి వేస్తున్నారు. దీంతో నీరు కలుషితమవుతున్నాయి. పరిసరాలు దుర్వాసన వస్తున్నాయి. **- కరీముల్లా, పుంగనూరు రోడ్డు**

✓: చెత్త, మట్టి వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- నవాజ్, కార్యదర్శి, బసినికొండ, మదనపల్లె**

?: మదనపల్లె నుంచి మేకలవారిపల్లె రోడ్డులో చెత్త దిబ్బలు పేరుకుపోయాయి. **- రమేశ్, కోళ్లబైలు**

✓: రహదారిపై చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- భారతి, డిప్యూటీ ఎంపీడీవో, మదనపల్లె**

?: నీరుగట్టువారిపల్లెలోని కాట్లాబైలు మార్గంలో చెత్త వేస్తున్నారు. చెరువుకు వెళ్లే వంకలో వ్యర్థాలు వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. **- శివకుమార్, కాట్లాబైలు**

✓: పారిశుద్ధ్య పనులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. **- ప్రమీల, కమిషనర్, పురపాలక సంఘం, మదనపల్లె**

?: పెంచుపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపాన చెత్తదిబ్బలు పేరుకుపోయాయి. **- సుబ్రహ్మణ్యం, పెంచుపాడు**

✓: చెత్తదిబ్బలను తొలగిస్తాం. **- పవన్‌కుమార్, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, మదనపల్లె. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ**

పేదోడి సొంతింటి కల.. నెరవేరే వేళాయె!

ఈ నెలాఖరు వరకు అర్హులకు అవకాశం

వచ్చిన దరఖాస్తులు 11,989.. పరిశీలించినవి 3,112

పీలేరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలకు ఇళ్ల మంజూరు విషయంలో పారదర్శకంగా వ్యవహరించనుంది. గత వైకాపా ప్రభుత్వం వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారించకుండా ప్రభుత్వ భూముల్లో ఇబ్బడిముబ్బడిగా ఇళ్లు మంజూరు చేయడంతో చాలా మంది అనర్హులు పట్టాలు పొందారు. వీరు ఎక్కువగా అధికార పార్టీ వారు కావడంతో ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. వీటిని పరిగణలోకి తీసుకుని కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండేలా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు శ్రీకారం చుట్టింది.

పీలేరులో క్షేత్రస్థాయిలో విచారిస్తున్న డీఈ రమణయ్య

నియోజవర్గంలో మండలాల వారీగా దరఖాస్తుల పరిస్థితి

మండలం	వచ్చినవి	విచారించినవి
గుర్రంకొండ	1,730	690
కలకడ	1,554	529
కలికిరి	1,520	336
కంభంవారిపల్లె	1,091	459
పీలేరు	4,191	462
వాల్మీకిపురం	1,903	636
మొత్తం	11,989	3,112

అర్హుల ఎంపికకు సర్వే : పీలేరు నియోజకవర్గంలో కొత్తగా 11,989 మంది గృహం కావాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుతోపాటు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా జత చేయాలి. ప్రాథమికంగా ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డు సంఖ్యను నమోదు చేయగానే దరఖాస్తుదారుడికి గతంలో ఇల్లు మంజూరైనదా.. లేదా అనే విషయం తెలిసిపోతుంది. నమోదు చేసిన తరువాత.. క్షేత్రస్థాయిలో గృహనిర్మాణ, సచివాలయ సిబ్బంది దరఖాస్తుదారు గురించి విచారిస్తున్నారు. దరఖాస్తుదారుని ఆదాయం, అద్దె ఇంట్లో ఉన్నారా..? కారుతో పాటు ఎక్కువ వ్యవసాయభూమి ఉన్నదా..? అని విచారిస్తున్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటికే కొన్నిటిని అనర్హులుగా గుర్తించారు. వచ్చిన దరఖాస్తుల్లో 3112 వాటిని 25.96 శాతం విచారించారు. ఇంకా 8,877 దరఖాస్తులను విచారించాల్సిఉంది. ఈ నెల చివరి వరకు గృహం కోసం దరఖాస్తుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇంకా దరఖాస్తులు పెరిగే అవకాశం ఉంది.

● గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి రూ. 1.50 లక్షలు మంజూరు చేసింది. కూటమి ప్రభుత్వం ఏ మేరకు మొత్తం మంజూరు చేస్తుందనేది స్పష్టత లేదు. ఇప్పటికే మున్సిపాలిటీల్లో లబ్ధిదారునికి రూ. 2.50 లక్షలు ఇస్తామని ప్రకటించారు.

నిబంధనలు పాటిస్తున్నాం

ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి అర్హతను క్షేత్రస్థాయిలో విచారిస్తున్నాం. విచారించే సమయంలో ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను తప్పకుండా పాటిస్తున్నాం. సర్వే పూర్తయిన తరువాత అర్హులను ప్రకటిస్తాం. ఈ నెల చివరి వరకు కొత్తగా గృహం దరఖాస్తుకు అవకాశం ఉంది. వచ్చిన 11,989 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 3,112 వాటిని క్షేత్రస్థాయిలో విచారించాం.

- రమణయ్య డీఈ, గృహనిర్మాణశాఖ, పీలేరు

జీవనోపాధుల పెంపుపై దృష్టి

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు

ములకలచెరువు, న్యూస్‌టుడే : మహిళా సంఘాలలోని సభ్యులు జీవనోపాధి అవకాశాలు పెంపొందించుకోవడానికి కృషి చేయాలని జిల్లా డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం తంబళ్లపల్లె ఐకేపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి వ్యవసాయం, వ్యవసాయేతర ఆదాయ వనరులు ఎంచుకోవాలన్నారు. మహిళలు పరిశ్రమల వైపు దృష్టి సారించాలన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల రూపకల్పనకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మహిళా సభ్యులు బ్యాంకుల ద్వారా రుణాలను పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీడీ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏపీఎంలు గంగాధర్, శ్రీలక్ష్మి, నాగార్జున, శ్రీనిధి మేనేజర్ అమరావతి, సీసీలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలను మ్యాపింగ్ చేయండి

సూచనలిస్తున్న తహసీల్దారు శివకుమార్

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరు మండల వ్యాప్తంగా పీఎంఏవై ఎన్టీఆర్ కాలనీల్లో ఖాళీ స్థలాలను లబ్ధిదారులతో మ్యాపింగ్ చేపట్టాలని పీలేరు తహసీల్దారు శివకుమార్ అన్నారు. శుక్రవారం పీలేరు తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీలేరు మండల వ్యాప్తంగా 40 లేఅవుట్‌లు వేసి 12 వేల ఇళ్లు మంజూరు చేశారన్నారు. లబ్ధిదారులు స్థలాలు పొంది ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా వదిలేశారని పేర్కొన్నారు. లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు చేపడితే బిల్లుల మంజూరుకు అవకాశం ఉంటుందన్నారు. హౌసింగ్ డీఈ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

మాట్లాడుతున్న పోర్డు డైరెక్టర్ లలితమ్మ

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయంలో తంబళ్లపల్లె మండలం, గుండ్లపల్లి పంచాయతీలోని రైతులు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని పోర్డు డైరెక్టర్ లలితమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు రసాయన ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్నాయన్నారు. పర్యావరణం కాలుష్యం పెరుగుతోందని, దీని నివారణకు ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కోసం గుండ్లపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని వారికి ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇచ్చామని, ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఏవో థామస్‌రాజా, ఏపీవో అంజనప్ప, పోర్డు సిబ్బంది రమణ, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలీ పాడ్యమి పూజలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : స్థానిక కోర్టులో గంగమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి పోలీ పాడ్యమి పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మ వారిని దుర్గాదేవిగా అలంకరించిన అనంతరం పూజలు చేశారు. భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. మహిళలు జ్యోతులు వెలిగించి దీపారాధన చేశారు.

23న రేగడగొల్లపల్లెలో వన భోజనాలు

మదనపల్లె గ్రామీణ : సీటీఎం గ్రామం రేగడగొల్లపల్లెలోని మల్లేశ్వరదేవాలం ప్రాంగణంలో కార్తిక మాసం వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీటీఎం గ్రామ బలిజ సేవాసమితి నాయకులు వీరప్రతాప్, మురళీమోహన్, కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో వారు మాట్లాడారు. ఆదివారం ఉదయం 10 గంటలకు శివుడికి పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. మదనపల్లె బలిజ సేవాసమితి అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు రాజా, శ్రీనివాసులు, సూరి, మదన్‌మోహన్, వేణుగోపాల్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీ సమీపంలోని తిరుపతి - అనంతపురం పాత జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలంలో ఈ నెల 23వ తేదీ ఆదివారం ఉదయం నూతన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు రామచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, స్వాముల సమక్షంలో వైభవంగా భూమి పూజ నిర్వహిస్తామన్నారు.

బస్సుల యజమానులతో సమావేశం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : రవాణా శాఖ జేటీసీ శివరామ్‌ప్రసాద్ బస్సు యజమానులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఆయన మదనపల్లె రవాణా శాఖ కార్యాలయానికి విచ్చేసి తనిఖీ చేసిన అనంతరం అంతరాష్ట్ర బస్సు సర్వీసు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఇందులో అంతరాష్ట్ర బస్సు సర్వీసులు సమయంపై ఆయన చర్చించారు. నిర్ణయించిన సమయాల్లో వెళ్లాల్సి ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో మదనపల్లె ఆర్టీవో ప్రతాప్‌రావ్, ఎంవీఐ దినేశ్‌చంద్ర, శివలింగయ్య పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టు తయారీతో ఆదాయం

మదనపల్లె గ్రామీణ : చెత్త నుంచి సంపద సృష్టించి పంచాయతీలకు ఆదాయాన్ని చేకూర్చాలని ఎంపీడీవో తాజ్‌మస్రూర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బసినికొండ సంపద కేంద్రం వద్ద కార్యదర్శులకు, గ్రీన్‌అంబాసిడర్, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.

కుక్కల సంతతి నియంత్రణకు శస్త్ర చికిత్సలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని కుక్కలకు శస్త్ర చికిత్సలు చేయించడానికి చర్యలు తీసుకుంటామని పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పశుసంవర్ధకశాఖ వైద్యులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, కుక్కల ప్రేమికులతో కమిషనర్ సమావేశమై కుక్కలకు ఆపరేషన్లు చేసే అంశంపై చర్చించారు. దీనిపై పలు సూచనలు సలహాలు చేశారు. కుక్కలను వలతో మాత్రమే పట్టుకుని జంతు జనన నియంత్రణ కేంద్రానికి తరలించాలని తెలిపారు. వీధి కుక్కలను ఎక్కడ పట్టుకుంటారో ఆపరేషన్ పూర్తయిన తర్వాత వాటిని అదే ప్రాంతంలో వదిలి పెట్టాలన్నారు. శస్త్ర చికిత్సలకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లను కమిషనర్ ప్రమీల వారికి వివరించారు. త్వరలోనే కుక్కలకు శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీలోని సభ్యులు యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎ.సి. కీర్తిప్రియ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, వెటర్నటీ అసిస్టెంట్ సర్జన్ కె.రోహిణి, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ ప్రమీలతో సమావేశమైన వైద్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

పరిశుభ్రమైనా గ్రామాలుగా తీర్చిదిద్దాలి

సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌డీవో లక్ష్మీపతి

కలకడ, న్యూస్‌టుడే : పల్లెలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి సిబ్బందికి సూచించారు. మండలంలోని కలకడ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. అక్కడ తయారవుతున్న వర్మీ కంపోస్టును, అక్కడే పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తడిచెత్త - పొడిచెత్తను వేరువేరుగా సేకరించాలని కార్మికులకు సూచించారు. మండంలోని ప్రతి సంపద కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కలకడలోని కొత్తపల్లెకాలనీ, ఇందిరమ్మకాలనీలను మోడల్ కాలనీలుగా ఎంపిక చేసి పరిసరాలు శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానుప్రసాద్, ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవో శైలజ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతపై అవగాహన అవసరం

ప్రసంగిస్తున్న జోహో కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ ఆనంద్ పళనిస్వామి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : సైబర్ సెక్యూరిటీలో కృత్రిమ మేధస్సు పాత్ర గురించి విద్యార్థులు తెలుసుకోవాలని చెన్నైలోని జోహో కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ ఆనంద్ పళనిస్వామి అన్నారు. శుక్రవారం స్థానిక మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ రంగంలో కృత్రిమ మేధస్సు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ డాక్టర్ చంద్రప్రకాశ్‌గుప్త, విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి, సమన్వయకర్తలు కె.పి.మణికందన్, ఎం.ముత్తరసు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినిని నిలదీసిన తల్లిదండ్రులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పాఠశాలలో పిల్లలకు విద్యా బుద్ధులు చెప్పాల్సింది పోయి అసభ్యకర పాఠాలు చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయినిని నిలదీశారు. ఈ ఘటన శుక్రవారం పీలేరులోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో చోటు చేసుకుంది. గణిత ఉపాధ్యాయిని పరిమిళ విద్యార్థినులపై చులకన భావం ప్రదర్శిస్తున్నారని విద్యార్థినులు, తల్లిదండ్రులు వాపోయారు. విద్యార్థులకు పాఠాలకు బదులు అసభ్యకర అంశాలను పాఠాల రూపంలో చెబుతున్నారని వారు ఆరోపించారు. పెళ్లికాని యువతులు ఎలా ఉండాలి.. వివాహమైన అనంతరం భర్తతో ఎలా మెలగాలో చెబుతున్న తీరును విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపారు. ఈ విషయాన్ని పేపర్‌లో రాసి పాఠశాల ఆవరణంలోని ఫిర్యాదుల బాక్సులో వేశారు. నాలుగు రోజులుగా సెలవులో ఉన్న పరిమిళ శుక్రవారం విధులకు హాజరు కావడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు నిలదీశారు. ఈ టీచర్ మా పిల్లలకు వద్దంటూ ఆందోళన చేశారు. గురుకుల ప్రిన్సిపల్ బేబీ కరుణ మాట్లాడుతూ టీచర్ పరిమిళకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, ఆమె ఇచ్చే సమాధానాన్ని ఉన్నతాధికారులకు పంపి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయినిని ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు

విజేతలకు బహుమతులు

విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపిక అందజేస్తున్న బీటీ కళాశాల అధ్యాపకులు

మదనపల్లె విద్య : విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు అధ్యాపకులు శ్రీనివాసులు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డులో ప్రమాదం.. పర్యాటకులు క్షేమం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలం హార్సిలీహిల్స్ ఘాట్ రోడ్డులో శుక్రవారం ఓ కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనగా.. అదృష్టవశాత్తు అందులో ఉన్న ఇద్దరు పర్యాటకులు సురక్షితంగా బయటపడ్డారు. కర్ణాటక రిజిస్ట్రేషన్ నంబరుతో ఉన్న కారు ఇద్దరు పర్యాటకులతో కొండ దిగుతోంది. ఘాట్‌రోడ్డు మూడో మలుపును కారు అదుపుతప్పి రోడ్డు అంచుల్లోని రాళ్లను దాటుకుని చెట్టును ఢీకొని ఆగిపోయింది. దీంతో ఒక్కసారిగా పర్యాటకులు భయాందోళనలకు గురైనప్పటికీ క్షేమంగా ప్రమాదం నుంచి బయటపడటంతో ఊరట చెందారు. ఘాట్ రోడ్డులో గత కొన్నిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించకపోవడంతో ప్రమాదాలు పునరావృతమవుతున్నాయి.

మదనపల్లెలో పది మంది అరెస్ట్

మదనపల్లె నేరవార్తలు : జూదం ఆడుతున్న పది మందిని శుక్రవారం అరెస్టు చేసినట్లు మదనపల్లె రెండో పట్టణ స్టేషన్ సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహిముల్లా తెలిపారు. పట్టణంలోని బీకేపల్లె కాలనీ సమీపంలో జూదం ఆడుతున్నపది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 24,640 నగదు, పది చరవాణిలు, రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఆటో సీజ్ చేశామన్నారు.

రీసర్వేలో తప్పులు.. రైతులకు చిక్కులు

రైతులను విచారిస్తున్న భూ సర్వే దస్త్రాల డిప్యూటీ డైరెక్టర్ గౌస్‌బాషా, జిల్లా ల్యాండ్ సర్వేఅధికారి భరత్‌కుమార్‌లు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : గత వైకాపా హయాంలో తేనీగలవారిపల్లె రెవెన్యూ గ్రామంలో జరిగిన రీసర్వేలో భూమి కొలతలను తప్పుగా నమోదు చేశారని ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ గౌస్‌బాషాకు రైతులు ఫిర్యాదు చేశారు. మండలంలోని పెంచుపాడు రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న మూడో విడత రీ సర్వేను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ దస్త్రాలను, శాటిలైట్ సర్వే దస్త్రాలను పరిశీలించారు. గతంలో జరిగిన తప్పులు జరగకుండా రెవెన్యూ దస్త్రాలతోపాటు, రైతుల వద్ద ఉన్న దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించి రీ సర్వేను ఎటువంటి ఆరోపణలు రాకుండా పూర్తి చేయాలన్నారు. రైతులను క్షేత్రస్థాయిలో పిలిపించి వారి సమక్షంలో రీ సర్వే చేపట్టాలన్నారు. తేనీగిలవారిపల్లె రెవెన్యూ గ్రామంలో రెండో విడత కింద చేసిన రీసర్వేపై వచ్చిన ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వేఅధికారి భరత్‌కుమార్, డివిజనల్ డిప్యూటీ సర్వేయర్ వెంకటరమణానాయుడు, రీసర్వే డీటీ మౌలాలి, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

అరగంట వానొస్తే దారులన్నీ మునకే

మదనపల్లె పట్టణం, పీలేరు, న్యూస్‌టుడే : ఉదయం నుంచి చల్లటి గాలులు, మేఘాలు కమ్ముకుని ఉన్న వాతావరణం సాయంత్రానికి చల్లపడి భారీ వర్షం కురిసింది. అరగంట పాటు వాన దంచి కొట్టింది. కాలువలు, రోడ్లు పొంగి పొర్లాయి. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణంలో వర్షం నీరు నిలిచిపోయింది. శుక్రవారం సాయంత్రం మదనపల్లె పట్టణంలో భారీ వర్షం కురిసింది. స్థానిక ఎన్వీఆర్ వీధిలో కాలువలు పొంగి మురుగు, వర్షం నీరు రోడ్డుపైకి చేరింది. ఎంఎల్ఎల్ ఆసుపత్రి రోడ్డు, పుంగనూరు రోడ్డుపై వర్షం నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు కొంచెం అంతరాయం ఏర్పడింది. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో నీరు నిలిచిపోయింది. అలాగే అంబేడ్కర్ కూడలి, సీటీఎం రోడ్డు విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద మురుగు, వర్షం నీరు నిలిచి పోయింది. ఆ నీటిలోనే వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగించారు.

పట్టణంలోని ఎన్వీఆర్ వీధిలో నిలిచిన వర్షం నీరు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

కేసు నమోదు చేయాలని ఆందోళన

రామసముద్రం : దళిత నాయకుడు భాస్కర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్ ఆధ్వర్యంలో శుక్రవారం రామసముద్రం పోలీసు స్టేషన్ ఎదుట సంఘ నాయకులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రవి, మోహన్, మనోహర్ పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్, నాయకులు.

(c) eenadu

ఉపాధి పనుల పరిశీలన

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మండల అధికారులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వెంకటరాజుపేట సమీపంలో చేపట్టిన ఉపాధిహామీ పనులను రాజంపేట ఏపీవో సాయిప్రసాద్, జిరిగేషన్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా పనులు చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

ప్రకృతి సేద్యం.. లాభాలు అధికం

సుండుపల్లి, న్యూస్‌టుడే: రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసి మంచి దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ జేడీ శివనారాయణ అన్నారు. పెద్దినేనికాలవ రైతు సేవాకేంద్రంలో శుక్రవారం రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంపిక చేసిన రైతులకు మినుము విత్తనాలను పంపిణీ చేశారు. రసాయన ఎరువులు వాడకుండా సాగుచేయాలని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో ఎం.వెంకటరమణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ఏవో మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

రైతుకు విత్తనాలు అందజేస్తున్న వ్యవసాయ శాఖ జేడీ శివనారాయణ

ప్రతిభకు పురస్కారం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ గోకులం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 8వ తరగతికి చెందిన ఎం.హారిక, 7వ తరగతి చదువుతున్న ఎం.అఖిల, 10వ తరగతికి చెందిన కె.వినయ్ మణికంఠ విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ గోపీనాథ్ వారికి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం మాధవి, పాఠశాల డైరెక్టర్ పుష్పలత పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ గోపీనాథ్, ఉపాధ్యాయులు

విజయపథం.. శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

వీరబల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకం కావడంతో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. గణితం, సైన్సు, ఆంగ్లం సబ్జెక్టులపై సంసిద్ధం చేయడంతో మరింత శ్రద్ధ తీసుకుంటున్నారు. చదువుపై ఒత్తిడి లేకుండా రోజూ 10 నిమిషాల పాటు మానసిక ప్రశాంతతకు చేకూరే అంశాలు, యోగా, ధ్యానం, క్రీడలు, వంటి అంశాలను ప్రణాళికలో పొందుపరిచారు. దీనికి అనుగుణంగా వీరబల్లి మండలం మట్లి జడ్పీ పాఠశాలలో ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. వివిధ మోడల్ పేపర్లతో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. దీనిపై ఓ ప్రత్యేక కథనం..

మట్లి జడ్పీ పాఠశాలలో ఏకాగ్రతతో చదువుతున్న విద్యార్థులు

ప్రత్యేక తరగతులతో ప్రయోజనం

పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నాం. ఈ సారి తరగతుల్లో బిలో ఆవరేజ్, మీడియం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి తర్ఫీదు ఇస్తున్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టుపై పట్టు సాధించేలా ఉదాహరణలతో బోధన చేయిస్తున్నారు. **- వి.జయన్న, ప్రధానోపాధ్యాయుడు**

అధిక మార్కులు సాధిస్తా

సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయులు నేర్పించే మెలకువలు మంచి మార్కులు రావడానికి దోహదం అవుతాయి. భయపడితే నేర్చుకున్న అంశాలు మర్చిపోయే అవకాశం ఉంటుంది. అందుకే ఏభయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరవుతా. **- పి.పవన్**

ప్రణాళికతో చదువుతున్నాం

పాఠశాలలో పది పరీక్షల కోసం ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల్లోని సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవడానికి స్టడీ క్లాసులు జరుపుతున్నారు. అత్యధిక మార్కులు సాధించడానికి ప్రణాళిక ప్రకారం చదువుతున్నా. **- వి.హర్ష వర్ధన్**

అందరి సహకారంతో...

ఏకాగ్రతతో చదివితే మనసులో నిక్షిప్తమై ఉంటాయన్న ఉద్దేశంతో తెల్లవారుజామున లేచి చదువుతున్నా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో మంచి మార్కులు సాధించాలనే తపన పెరుగుతోంది. **- కొండూరు పద్మజ**

సందేహాల నివృత్తికి అవకాశం

ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నాం. ఉపాధ్యాయులు సబ్జెక్టుల్లోని సందేహాలను వెంటనే నివృత్తి చేస్తున్నారు. అర్థం కాని వాటిపై పదే పదే అడిగి తెలుసుకుంటున్నాం. పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలను అనే నమ్మకం కలిగింది. **- యు.మహాలక్ష్మి**

సీఐ బాధ్యతల స్వీకరణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు నూతన సీఐగా **డి.శ్రీనివాసులు** శుక్రవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయన కడప జిల్లా పోరుమామిళ్లలో సీఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వర్లు అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచికి బదిలీ అయ్యారు. శాంతి, భద్రతల పరిరక్షణలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని సీఐ వివరించారు. అనంతరం భాజపా నాయకులు ఆయన్ని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం నియామకం

గాలివీడు, న్యూస్‌టుడే: నూతన ఎస్టీయూ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు శుక్రవారం తెలిపారు. మండలశాఖ అధ్యక్షుడుగా చిన్నకోట్ల శ్రీనివాసులు, అసోషియేట్ ప్రసిడెంట్‌గా కె.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.నాగరాజునాయక్, ఆర్థిక కార్యదర్శి జి.నాగరాజు, మైనార్టీ కన్వీనర్ ఇమ్రాన్, సభ్యులు కె.లక్ష్మీ ప్రసన్నకమారి, టి.కుసుమకుమారి, ఎస్పీ సునిత, సుధాకర్‌నాయక్, శశందర్‌రెడ్డి, ఎస్.సాకిబ్, ఎస్. కైజర్ నియమితులయ్యారు.

వర్షం కురిసింది... మురుగు పొంగింది

రాజంపేటలో శుక్రవారం కురిసిన చిన్నపాటి వర్షానికే మురుగు కాలువలు పొంగాయి. దీంతో దుకాణాల్లోకి మురుగంతా వస్తోందని చిరువ్యాపారులు వాపోతున్నారు. అంతేగాక పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద, మసీదు వీధి ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొద్దిపాటి వర్షానికే ఇలా అయితే పెద్ద వర్షం కురిస్తే పరిస్థితి దారుణంగా ఉంటోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొందని, వర్షం తగ్గాక మురుగును తొలగించడం తప్ప శాశ్వత పరిష్కారంపై ఆలోచించడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పురపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాజంపేట**

24 నుంచి భగవద్గీత ప్రవచనాలు

నందలూరు, న్యూస్‌టుడే: మండలం పరిధి నాగిరెడ్డి పల్లెలోని అరవపల్లె శ్రీకృష్ణ గీతా మందిరంలో డిసెంబర్ 1వ తేదీన గీతా జయంతి సందర్భంగా ఈ నెల 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకు శ్రీమత్ భగవద్గీత ఏడవ ఆధ్యాయం జ్ఞాన విజ్ఞాన యోగం ప్రవచనాలు చెపుతున్నట్లు కడప చిన్మయ మిషన్ మాజీ సెక్రటరీ నాయనపల్లి జయన్న శుక్రవారం తెలిపారు. నందలూరులో ఆయన మాట్లాడుతూ.. .. సాయత్రం 6గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రవచనాలు ఉంటాయన్నారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పల్లె శుభ్రత.. ప్రత్యేకత

✧ క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పేరుతో కార్యక్రమాలు

రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజక వర్గాల్లోని పలు అధికారులు శుక్రవారం పాల్గొని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. రైల్వేకోడూరులోని వీవీఆర్ కండ్రిక గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎల్‌డీవో నరసింహమూర్తి పాల్గొని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. రాయచోటిలో ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి కాటిమాయకుంట గ్రామంలో పర్యటించి చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో చెత్త నిల్వలు, పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చేస్తామని ఎంపీడీవో వరప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బృందం**

రాజంపేట: పారిశుద్ధ్య పనులు చేస్తున్న సిబ్బంది

రాయచోటి: పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీవో, అధికారులు

రైల్వేకోడూరు: పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న డీఎల్‌డీవో నరసింహమూర్తి, ఎంపీడీవో నాగిరెడ్డి, సిబ్బంది

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

రాజంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను శుక్రవారం ఉండవల్లిలోని సీఎం నివాసంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆంగ్ల నిఘంటువులను ఆయనకు అందజేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని బలోపేతం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించినట్లు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు.

మంత్రికి పుస్తకాలను అందజేస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని కుడా ఛైర్మన్, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాఘవరాజపురం వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలు స్వీకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, తాగునీరు, రేషన్, పింఛన్లకు సంబంధించిన అంశాలపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ అధ్యక్షుడు ఎర్రగుండ్ల జయప్రకాష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహారాజరాజశ్రీ రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 312/2024

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, మేనేజర్ ఎ.అంజిరెడ్డి, తండ్రి హనుమంతురెడ్డి, వయస్సు 40 సం॥లు - వాది

Vs

పి.ఖాదర్ ఖాన్, తండ్రి జాఫర్‌ఖాన్, ముస్లిం, బ్రాంచి పోస్టుమాస్టర్, డి.నెం.11/29, మహబూబ్ నగర్, రాయచోటి మున్సిపాలిటీ, అన్నమయ్య జిల్లా. - ప్రతివాది

పై వాది, ప్రతివాదియైన మీపైన రూ.3,93,083/-లు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. మీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ : 22.01.2026న పైకోర్టు వారికి తెలుపుకోవలయును. లేనంతట మీ పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు : బి.శ్రీనివాసరెడ్డి
వకీలు, రాయచోటి.

పోరాట దీక్షను విజయవంతం చేయాలని వినతి

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: రాష్ట్ర సమగ్ర శిక్ష ఒప్పంద, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ ఫెడరేషన్ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 24న రాయచోటిలోని జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట పోరాట దీక్ష చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు మురళీమోహనరాజు శుక్రవారం తెలిపారు. తమ న్యాయమైన హక్కుల సాధనకు దశలవారీగా చేస్తున్న ఆందోళనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని వివరించారు. అనంతరం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో2 ఆంజనేయులు నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పిడుగుపాటు.. త్రుటిలో తప్పిన ప్రమాదం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పిడుగుపాటుతో ఓ మహిళ గాయపడిన ఘటన శుక్రవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక అరుంధతివాడ గ్రామానికి చెందిన గౌరమ్మ మేకలను తోలుకొని వెళ్లారు. ఈ క్రమంలో సమీప ప్రాంతంలో పిడుగు పడటంతో ఆమె స్పృహ కోల్పోయి కిందపడటంతో గాయపడ్డారు. స్థానికులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

బహిరంగ ప్రకటన

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL), సర్వే నెంబర్ 462/1 (LP No.4219) చిట్లూరు గ్రామము, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో 1225 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రీటైల్ అవుట్‌లెట్‌ను స్థాపించుటకు ప్రతిపాదిస్తోంది. ఈ స్థలం ఉత్తరం వైపు వంక, దక్షిణం వైపు కాసుల ఖాదర్ వలి స్థలం, తూర్పు వైపు కాసుల ఖాదర్ వలి స్థలం, పడమర వైపు కర్నూల్-రాణిపేట రోడ్డు NH-40. ఈ భూమి - కాసుల వాహీద, భర్త కాసుల ఖాదర్ వలి, R/o రాజులకాలనీ, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా నుండి లీజు పద్ధతిలో తీసుకోబడుతోంది. ఎవరి వ్యక్తి లేదా సంస్థ (సంఘటిత లేదా అసంఘటిత) ఈ భూమిపై ఏవైనా హక్కులు లేదా హక్కు వాదనలు కలిగి ఉంటే, సంబంధిత మరియు అవసరమైన హక్కు పత్రాలు/రుజువులు సమర్పించి నేటి తేదీ నుండి 7 రోజులలోపు క్రింద ఇవ్వబడిన చిరునామాకు తెలియజేయవలసిందిగా కోరబడుచున్నది. తేదీ : 22-11-2025.

సంప్రదించవలసిన వారు

టెరిటరీ మేనేజర్ (రిటైల్), నెల్లూరు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, 26-3-171/1, బి.వి.నగర్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, SPSR నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524004.

సంబేపల్లె వాసికి డాక్టరేట్ ప్రదానం

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గాండ్లపల్లెకు చెందిన **వి.సురేంద్ర రెడ్డి** రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పొందినట్లు ఆయన శుక్రవారం తెలిపారు. అనంతపురం జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం నుంచి రసాయన శాస్త్రంలో మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ జీనో టాక్సిక్ ఇంప్యూరిటీస్ ఇన్ సెలెక్టివ్ డ్రగ్స్ బై యూజింగ్ ఎల్‌సి-ఎమ్‌ఎస్/ఎమ్‌ఎస్ టెక్నిక్ అనే అంశంపై ప్రొఫెసర్ ఎన్.దేవయ్య పర్యవేక్షణలో పరిశోధన సమర్పించడంతో డాక్టరేట్ వచ్చిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన్ని బంధువులు, స్థానికులు అభినందించారు.

బాధితుడికి ఆర్థిక సాయం

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సద్దలగుట్టపల్లెకు చెందిన శేఖర్‌కు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం మండల తెదేపా అధ్యక్షుడు ఎం.రెడ్డెప్ప అందజేశారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బాధితుడు గాయపడిన విషయాన్ని తెలుసుకొని వెంటనే ఆర్థిక సాయాన్ని పంపారని ఆయన వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈనాడు
బాపట్ల
శనివారం నవంబరు 22, 2025

పోలి పాడ్యమి పూజలు

చినగంజాం పరిధి కొత్తపాలెం శ్రీబాలకోటేశ్వరస్వామి (శివాలయం) గుడి ప్రాంగణంలోని కోనేరులో శుక్రవారం వేకువజామున మహిళా భక్తులు పోలిని స్వర్గానికి వదిలారు. పాడ్యమి పూజలు చేశారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో దేదీప్యమానంగా తీర్చిదిద్దారు.

- న్యూస్‌టుడే, చినగంజాం

అదుపు తప్పితే అధోగతే!

బాపట్ల మండలం వెదుళ్లపల్లి నుంచి అడవిపల్లెపాలెం వెళ్లే మార్గంలో కుందేరు వాగుపై వంతెన కొంత భాగం పడిపోయింది. రక్షణగా ఏర్పాటు చేసిన కాంక్రీటు స్తంభాలు వాగులో పడ్డాయి. రాత్రివేళ వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనం నడిపినా వాగులో పడిపోయి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. తీర ప్రాంతంలో బీచ్‌లకు వెళ్లే కీలక రోడ్డు ఇది. కొత్త వంతెన నిర్మాణానికి రూ.1.74 కోట్లతో ఏడాది క్రితమే ప్రతిపాదనలు

సగం కూలి ప్రమాదకరంగా ఉన్న వంతెన

పంపించారు. ప్రమాదాలు జరగకుండా రాత్రివేళ వాహనదారులకు కనిపించేలా రేడియం స్టిక్కర్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

- న్యూస్‌టుడే, బేతపూడి (బాపట్ల)

హాయ్ అంటే చాలు.. అమ్మేయొచ్చు

వాట్సప్‌తో ధాన్యం రైతు చెంతకు సేవలు

కొనుగోలు కేంద్రానికి ట్రాక్టర్‌లో వచ్చిన ధాన్యం

న్యూస్‌టుడే, బాపట్ల

వాట్సప్‌లో ఏఐ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీనికోసం పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా 73373 59375 నంబరుతో సేవలు అందుబాటులోకి తెచ్చింది. ధాన్యం అమ్మదలచిన అన్నదాతలు ఈ వాట్సప్ నంబరుకు హాయ్ అని మెసేజ్ పంపగానే ఏఐ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుంది. రైతు తన ఆధార్ నంబరు నమోదు చేశాక పేరు ధ్రువీకరించాలి. తర్వాత ధాన్యం విక్రయించడానికి సిద్ధమైన తేదీకి మూడు ఆప్షన్లు ఇస్తుంది. తేదీ, సమయాన్ని నిర్ణయించి, ధాన్యం రకం, ఎన్ని బస్తాలు విక్రయిస్తారో నమోదుచేయాలి. తర్వాత ఓ మెసేజ్ ద్వారా రైతులకు ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు కూపన్ కోడ్ వస్తుంది. దీని తర్వాత సాగుదారు ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులువుగా అమ్ముకోవచ్చు.

హాయ్ చెప్పాల్సిన వాట్సప్ నంబరు 73373 59375

ఖరీఫ్ ధాన్యం సేకరణ లక్ష్యం: 2 లక్షల మెట్రిక్ టన్నులు

- జిల్లాలో 123 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో ధాన్యం సేకరణ ప్రారంభించారు. బాపట్ల నియోజవర్గంలోని రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేశారు.
- యంత్రాలతో నూర్పిడి చేసిన ధాన్యంలో 21 నుంచి 24 శాతం తేమ ఉంటోంది. రైతులు ఆరబెట్టి తేమ తగ్గిన తర్వాత ధాన్యం నమూనాలను ఆర్ఎస్‌కేలకు తీసుకెళ్తున్నారు. ఆరబెట్టే అవకాశం లేనివారు ప్రైవేటు వ్యాపారులకు రూ.1420కు విక్రయిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వాయుగుండం, తుపానుగా మారి భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని కనీస మద్దతు ధర కన్నా బస్తా రూ.350కు తక్కువకు విక్రయిస్తున్నారు.

రంగు మారిన నీళ్లు.. దుర్వాసనతో ఊళ్లు

ఆక్వా ప్రాసెసింగ్ వ్యర్థ జలాలతో అవస్థ ● పంటలపైనా ప్రభావం

నీళ్లు రంగు మారుతున్నాయి.. దుర్వాసనతో ఊళ్లు అవస్థలు పడుతున్నాయి.. జిల్లాలో తీర ప్రాంతంలోని అనేక గ్రామాలు ఆక్వా ప్రాసెసింగ్ వ్యర్థ జలాలతో సతమతమవుతున్నాయి. కర్లపాలెం, నిజాంపట్నం మండలాల్లో ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటం సమస్యకు అద్దం పడుతోంది.

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, బాపట్ల, కర్లపాలెం

ఆక్వా సాగుకు పెట్టింది పేరు బాపట్ల జిల్లా. ఇక్కడ మొత్తం ఎనిమిది సముద్ర తీర ప్రాంత మండలాలు ఉండగా, సుమారు 27 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. సుమారు 8 వేల మంది రైతులు దీనిపై ఆధారపడగా.. ఏటా రూ.800 కోట్ల టర్నోవర్‌తో ఎగుమతులు జరుగుతున్నాయి. మొత్తం తొమ్మిది ప్రాసెసింగ్ ప్లాంట్లు ఉన్నట్లు అధికారులు చెబుతుండగా.. వీటిలో కొన్ని వ్యర్థ జలాల శుద్ధిలో కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పాటించకపోవడం సమస్యగా మారింది. గతంలో నిజాంపట్నంలో కలుషిత జలాలు, దుర్వాసనతో

కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం పంట పొలాల్లో కలుషిత జలం (విహంగ వీక్షణం)

అవస్థలు పడుతున్నామంటూ జనం రోడ్డెక్కారు. అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తగా.. కాలుష్య నియంత్రణ మండలి అధికారుల ద్వారా తనిఖీలు చేయించారు. శాశ్వత పరిష్కారం లభించలేదు.

కర్లపాలెంలోనూ సమస్య.. ప్రస్తుతం కర్లపాలెం మండలంలోనూ సమస్య ఉత్పన్నమైంది. దమ్మనవారిపాలెం, తిమ్మారెడ్డిపాలెం, బిడారిదిబ్బ, శ్రీరామ్‌నగర్.. ఇలా అనేక గ్రామాల్లో పర్యావరణంపై ప్రభావం చూపుతోంది. వ్యర్థ జలాలను సాగు, మురుగునీటి కాలువల్లోకి శుద్ధి చేయకుండా వదిలేస్తుండటంతో పొలాల్లోకి చేరుతున్నాయి. ఫలితంగా దిగుబడి తగ్గుతోందని రైతులు చెబుతున్నారు. భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని.. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు న్యాయపోరాటానికీ దిగినట్లు స్పష్టం చేస్తున్నారు. రొయ్యల వ్యర్థాల నీరు మా పొలాల్లోకి వస్తుండటంతో దిగుబడి రావడం లేదని, ఎప్పుడూ మురుగు వాసన వస్తోందని మోటుపాలెం గ్రామానికి చెందిన లక్ష్మి వాపోయారు. దుర్వాసనతో రాత్రి, పగలు తేడా లేకుండా తలుపులేసుకుని ఇంట్లో ఉండాల్సి వస్తోందని తెలిపారు.



వ్యర్థ జలాలు కలుస్తున్నాయి.. 'మా ఊరి చుట్టూ ఉన్న పంట కాలువల్లోకి రొయ్యల వ్యర్థాల నీళ్లు వస్తున్నాయి. ఆ నీటిని పంటలకు వాడటం ఇబ్బందిగా ఉంది. రోజంతా దుర్వాసనతో అవస్థలు పడుతున్నాం. రెండు నెలల నుంచి సమస్య ఎక్కువైంది. అధికారుల చెప్పిన పరిష్కారం దొరకడం లేదు' అని కర్లపాలెం మండలం దమ్మనవారిపాలేనికి చెందిన వెంకటేశ్వరరావు తెలిపారు.



ఇబ్బంది పడుతున్నాం.. 'నేను ఎకరంలో పంట వేశా. చుట్టూ ఉన్న పంట కాలువల్లోకి రొయ్యల వ్యర్థాల నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా ఆ నీటిని పంటకు వాడలేని పరిస్థితి. గతేడాది దిగుబడి కొంతమేర తగ్గింది. ఈసారి పంట వేయాలంటే ఆలోచించాల్సి వస్తోంది. ఆ నీరు, ఆ వాసన మావైపు రాకుండా ఉంటే చాలు' అని కర్లపాలెం మండలం మోటుపాలేనికి చెందిన ధర్మారావు అన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందుతుందా?

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా సరఫరా తీరు, సిబ్బంది పనితీరుపై ఐవీఆర్ సర్వే ఇటీవల నిర్వహించింది. వినియోగ దారుల నుంచి వచ్చిన సమాధానాల ఆధారంగా చర్యలు చేపట్టనుంది. జిల్లాలో జరిగిన సర్వే వివరాల్ని సీఎండీ వీక్షణ సమావేశం నిర్వహించి వివరించారు.

లోపాలు సరిదిద్దుతాం.. 'ఐవీఆర్ సర్వేలో వచ్చిన అభిప్రాయాల మేరకు లోపాలను సరిదిద్దుకుని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచిస్తున్నాం. వారి ప్రవర్తనలో మార్పు లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవు' అని బాపట్ల విద్యుత్తు ఎస్ఈ గువ్వా ఆంజనేయులు తెలిపారు.

అడిగిన ప్రశ్నలు ఇవీ	కాదు	అవును
● నిరంతరం సరఫరా జరుగుతుందా?	29	71
● సరైన ఓల్టేజి విద్యుత్తు ఇస్తున్నారా?	38	62
● సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా?	24	76

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్. అధికారులు

బాల్య వివాహాల రహిత జిల్లాగా బాపట్ల

బాపట్ల, న్యూస్‌టుడే: బాల్య వివాహాల రహితంగా బాపట్ల జిల్లాను తీర్చిదిద్దుతామని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని అక్బర్‌పేట అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సామాజిక ఎదుగుదల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. బాగా చదివి సమాజంలో పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రగతికి బాల్య వివాహాలు సమస్యాత్మకంగా మారాయన్నారు. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. తాను వసతి గృహంలో ఉంటూ ప్రభుత్వ కళాశాలలో చదివానన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకుని మంచి స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినుల నృత్యం ఆకట్టుకుంది. ఐసీడీఎస్ పీడీ రాధామాధవి, డీఈవో పురుషోత్తం, డీఎంహెచ్‌వో విజయమ్మ, డీఎస్‌డబ్ల్యూవో రాజాదిబోరా పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారి పాలన ఆరు నెలలు పొడిగింపు

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ప్రత్యేకాధికారి పాలనను మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్వర్తులు జారీ చేసింది. ప్రత్యేకాధికారిగా డీఆర్వో గంగాధర్ గౌడ్ వ్యవహరిస్తున్నారు. పట్టణంలో శివారు గ్రామాల విలీనంపై వివాదం ఏర్పడి హైకోర్టు స్టే విధించడంతో 2021 మార్చిలో పురపాలక ఎన్నికలు జరగలేదు. 2019 జులై నుంచి ప్రత్యేకాధికారి పాలన సాగుతోంది.

యువతకు ఉచిత శిక్షణ

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్, ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటర్‌లో ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్, పెరిపెరల్స్ (పి.ఎం.కె.వి.వై 4.0) కోర్సుకు మూడునెలల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి మాధవి తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువత ఈ నెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

24న అథ్లెటిక్స్ లీగ్ పోటీలు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో జిల్లా స్థాయి అస్మిత అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. పోటీలకు సంబంధించి అండర్-14, అండర్-16 బాలికలు పాల్గొనే క్రీడాంశాల వివరాలతో కూడిన పోస్టర్లను అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాలలో డైరెక్టర్ పీఎం ప్రసాద్, ప్రిన్సిపల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ నర్సిరెడ్డిలతో కలిసి జీవీఎస్ ప్రసాద్ ఆవిష్కరించారు. అస్మిత లీగ్ దేశ వ్యాప్తంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ యూత్ స్పోర్ట్స్ సౌజన్యంతో లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని దేశ వ్యాప్తంగా ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో జరిగే పోటీలకు పంపుతామన్నారు. జిల్లా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గృహ యోగం.. ఇదే తరుణం!

బాపట్ల, న్యూస్‌టుడే

సొంత స్థలం ఉండి.. ఎంతోకొంత నగదు చేతిలో ఉన్నవారు వెంటనే ప్రభుత్వ సాయంతో పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0లో వారు వివరాలు నమోదు చేయించుకుంటున్నారు. చాలామంది ఇప్పుడు ఇల్లు నిర్మించుకోవట్లేదు కదా.. వచ్చే ఏడాదో.. ఆ తరువాతో వివరాలు ఇద్దామంటూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి గత కొన్ని రోజులుగా చేపడుతున్న ఆవాస్ ప్లస్ సర్వే ఈ సంవత్సరం, వచ్చే ఏడాది పక్కా ఇళ్ల మంజూరు కోసమే కాదు వచ్చే రెండు, మూడేళ్లకూ ఇప్పుడు నమోదు చేసే వివరాలే ప్రామాణికం. ఇలాంటి తరుణంలో సొంత స్థలం ఉన్నా.. లేకున్నా సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే ఆలోచన ఉన్నవారు సర్వేలో వివరాలు నమోదు చేయించుకోవాల్సిన అవసరముంది.

ఆవాస్ ప్లస్ సర్వేలో వివరాలు నమోదు చేస్తున్న గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు

30 వరకు అవకాశం

పీఎంఏజేవై 2.0 కింద గృహ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2.50 లక్షల సాయం అందిస్తాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల అవసరమైన వారిని గుర్తించే ప్రక్రియ జిల్లాలో చురుగ్గా కొనసాగుతోంది. ఈ నెల 30 వరకే వివరాల నమోదుకు అవకాశం ఉంది.

జిల్లావ్యాప్తంగా ఆవాస్ ప్లస్ సర్వే చేస్తున్న గ్రామాలు 459

గృహ నిర్మాణ సంస్థ, సచివాలయ ఉద్యోగులు 530 మంది

జిల్లాలో ఇప్పటివరకు ఐదు వేల కుటుంబాలవారు ఇంటి నిర్మాణానికి సాయం కావాలంటూ పేర్లు నమోదు చేయించుకున్నారు. చినగంజాం, అద్దంకి, సంతమాగులూరు, కొరిశపాడు మండలాల్లో ఎక్కువ మంది ముందుకువచ్చారు. ఈ నెలాఖరు వరకు నమోదుకు అవకాశం ఉందని.. రానున్న రెండు, మూడేళ్లలో పక్కా గృహాలు నిర్మించుకోవాలన్న ఆలోచనలో ఉన్నవారూ ఆవాస్ ప్లస్ సర్వేలో పేర్లు నమోదు చేయించుకోవాలని గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు తెలిపారు.

భోజనం.. మరింత రుచికరం

పెరిగిన వంట ఛార్జీలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం తయారు చేస్తున్న వంట నిర్వాహకులకు ఇప్పటి వరకు ఇచ్చే ఛార్జీలను సర్కారు పెంచింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పథకానికి సన్న బియ్యం అందిస్తోంది. బియ్యంలో నాణ్యత ఉండటంతో భోజనం తినే వారి విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భోజనాన్ని మరింత రుచికరంగా తయారు చేసి పిల్లలకు అందించేందుకు వీలుగా ఒక్కో విద్యార్థికి ప్రస్తుతం అందజేసే ఛార్జీలను పెంచడంపై తయారీదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

పెంచిన ఛార్జీలు ఇలా (రూ.)		
తరగతులు	ప్రస్తుతం	పెంపు తరువాత
1-5	5.45	6.19
6 నుంచి ఇంటర్ వరకు	8.17	9.29

జిల్లాలోని 1382 ప్రభుత్వ పాఠశాలల్లో పథకం అమలవుతోంది. వీటిల్లో 78,500 మంది విద్యార్థులు ఉండగా శుక్రవారం 65,018 మంది హాజరయ్యారు. వీరిలో 62,986 మంది భోజనం చేశారు. ఇక జూనియర్ కళాశాలల్లో 2772 మంది విద్యార్థులకు 2500 మంది పథకాన్ని వినియోగించుకున్నట్లు విద్యాశాఖ నివేదిక బట్టి తెలుస్తోంది.

తూకంలో తేడాలొస్తే చర్యలు

చీరాల, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా కాటాలు ఏర్పాటు చేసినా, తూకంలో తేడాలు వచ్చినా చర్యలు తప్పవని తూనికలు, కొలతల శాఖ జాయింట్ కంట్రోలర్ మాధురి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు బంగారు దుకాణాలు, గ్యాస్ గోదాములు, ఏజెన్సీల్లో తనిఖీలు నిర్వహించారు. ఒక బంగారు దుకాణంలో తూకం తేడాల్ని గుర్తించి కేసు నమోదు చేశారు. అదేవిధంగా గ్యాస్ ఏజెన్సీపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు నిబంధనల మేరకు కాటాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

సహాయ కంట్రోలర్ లిల్లి, బాపట్ల, చీరాల ఇన్‌స్పెక్టర్లు రాందాసు, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ కుడి కాలువ గండి పూడ్చివేత

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ కుడి కాలువకు పడిన గండిని అధికారులు శ్రీచక్ర సిమెంట్స్ సౌజన్యంతో శుక్రవారం పూడ్చివేశారు. సమీప గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గురువారం అర్ధరాత్రి తర్వాత గండి పడింది. స్థానికుల సమాచారంతో ఆ ప్రాంతానికి చేరుకున్న ఎన్నెస్పీ అధికారులు గండిని పూడ్చేందుకు ప్రయత్నించినా చీకటిలో ఫలించలేదు. శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో మాట్లాడి పెద్ద యంత్రాలు, ట్రాక్టర్లు, టిప్పర్లను తెప్పించారు. శుక్రవారం ఉదయం వరకు దాదాపు పది గంటలు శ్రమించి మట్టి, రాళ్లను తీసుకొచ్చి గండిని పూడ్చారు. విషయం తెలుసుకున్న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలతో లింగంగుంట్ల ఎస్ఈ కృష్ణమోహన్ సంఘటన స్థలానికి చేరుకొని పనులను పర్యవేక్షించారు. ఎస్ఈ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు వాగులోకి నీటిని మళ్లించేందుకు కాలువ కట్టను తవ్వారని, అది పెద్దది అయ్యిందన్నారు. ఎస్కేప్ ఛానల్ షట్టర్లు పనిచేయకపోవడం వల్లే వాగులోకి నీరు పెద్ద మొత్తంలో ప్రవహించిందన్నారు. త్వరలో షట్టర్లకు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

10 గంటలు శ్రమించిన అధికారులు, సిబ్బంది

స్కూల్ కాంప్లెక్సు పాఠశాలలకు కంప్యూటర్లు

జమ్ములపాలెం (బాపట్ల), న్యూస్‌టుడే

విద్యా సంబంధ కార్యకలాపాల నిర్వహణ, ఎప్పటికప్పుడు పకడ్బందీగా జిల్లా, రాష్ట్రస్థాయికి నివేదికలు పంపేలా స్కూల్ కాంప్లెక్సు పాఠశాలలకు ప్రభుత్వం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నూతన కంప్యూటర్లు సమకూర్చింది. మొన్నటి వరకు ఏవైనా రిపోర్టులు పంపించాలంటే ఇంటర్నెట్ కేంద్రాల వద్దకెళ్లి సొంత డబ్బులు వెచ్చించాల్సి వస్తోంది.

స్కూల్ కాంప్లెక్సు కేంద్రంగా ఉండే పాఠశాలలకు కంప్యూటర్లు సమకూర్చి వాటి ద్వారా మిగిలిన బడుల వివరాలు సేకరించేలా చర్యలు చేపట్టారు. కంప్యూటర్‌తోపాటు సామగ్రి, 5జీ జియో రూటర్లు అందించారు. మారుమూల గ్రామాలకూ అంతర్జాల సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో స్కూల్ కాంప్లెక్సు ఉన్నత పాఠశాలలు 79

ఒక్కో కాంప్లెక్సు పరిధిలోని బడులు 8 నుంచి 15

ఉపాధ్యాయుల సంఖ్య 42 నుంచి 58

విద్యార్థులు సగటున 1800 మంది



జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలకు వచ్చిన కంప్యూటర్లు

స్కూల్ కాంప్లెక్సు పాఠశాలలకు కంప్యూటర్లు అందించినట్లు అధికారులు తెలిపారు. వాటితో పాఠశాలలకు సంబంధించి రిపోర్టుల రూపకల్పన, ఉన్నతస్థాయికి నివేదికలు పంపుకోవచ్చన్నారు. పాఠశాలల అవసరాలకు కూడా వాటిని వినియోగించుకునే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు.

మందపోరు.. మంత్రముగ్ధం

చాపకూడులో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు

చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద గ్రామోత్సవంలో కొణతాలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి వీరుల ఆరాధనోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం మందపోరు ఘట్టం మంత్రముగ్ధులను చేసింది. ఉదయం వీర్ల దేవాలయంలోని కొణతాలకు (వీరుల ఆయుధాలను) నాగులేటి గంగదారి మడుగులో పవిత్ర స్నానాలు చేయించి వీరగంధం పూసి ప్రత్యేకంగా అలంకరించారు. పీఠాధిపతి ఇంటికి వెళ్లి బ్రహ్మన్న వేషంలో ఉన్న పీఠాధిపతి ముందు కత్తిసేవ చేశారు. సాయంత్రం కథా మండపంలో అరణ్య వాసంలోని మలిదేవ, బ్రహ్మన్నల పరివారానికి అన్నపానీయాలు అందించే ఆవులను అంతమొందించేందుకు అడవి చెంచుల దాడి ఘట్టాలు, దాడిలో వీరుడైన లంకన్న అసువులు బాసిన క్రమాన్ని గానం చేస్తుండగా ఆచారవంతులు వీరావేశంతో కత్తి సేవ చేశారు.

పల్నాటి చరిత్ర గుర్తింపుకు గురిచేసింది: కలెక్టర్

చాపకూడు కోసం వండిన అన్నం రాశికి కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, అరవిందబాబు, పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవలు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అందరూ చాపకూడు మండపంలో సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పల్నాటి వీరారాధనలను ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పండగగా నిర్వహించాలని నిర్దేశించారన్నారు. పల్నాడు చరిత్ర తనను గగుర్పాటుకు గురిచేసిందన్నారు. భారతానికి తీసిపోని విధంగా పల్నాడు చరిత్ర ఉందన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే ప్రజల్లో నెలకొన్న కులమత విద్వేషాలను అణచివేసేందుకు బ్రహ్మనాయుడు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారన్నారు. దాన్ని శతాబ్దాలుగా నిరాటంకంగా కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు.

BAPATLA COLLEGE OF PHARMACY
Affiliated to JNTU, Kakinada, Sponsored by Bapatla Education Society,
Bapatla-522101, A.P., Ph : 08643-224144, 9948671811, Email : bcp.principal@gmail.com

NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR B.PHARMACY & PHARM D CATEGORY- B & SPOT ADMISSION SEATS

Applications are invited for 'B' CATEGORY & SPOT Admission seats from the eligible candidates as per APSCHE norms for admission into 1st Year B.PHARMACY & PHARM D Courses. The interested candidates can appear in person with all original certificates for CAT-B and SPOT admissions on 24-11-2025 at 11 am in the college office.

Place: BAPATLA
Date: 22-11-2025
Sd/- MANAM NAGESWARA RAO, SECRETARY
Sd/- MUPPALANENI SRINIVASA RAO, PRESIDENT

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్., తెనాలి
GDCC BANK
కేంద్ర కార్యాలయము : తెనాలి
పరిపాలనా కార్యాలయము : గుంటూరు.

మహాజన సభ సమావేశపు నోటీసు

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లి., తెనాలి నెం. 530 యొక్క మహాజన సభ సమావేశము

తేది : 15-12-2025 సోమవారం
సమయము : మధ్యాహ్నం 12 గం॥లకు
స్థలము : బ్యాంకు పరిపాలనా కార్యాలయము, యన్.టి.ఆర్. సహకార భవన్, 2/13 బ్రాడీపేట, గుంటూరు.

నందు జరుగును కావున బ్యాంకు మహాజన సభ సభ్యులందరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది. ఎజెండా అంశములు సభ్యులకు విడిగా పంపించబడును. మహాజన సభ అనంతరం లంచ్ ఏర్పాటు చేయడమైనది.

ప్రదేశం : గుంటూరు
తేది : 21-11-2025
అన్ని సభ్య సంఘములకు
సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

(c) eenadu

భర్త బస్సు ఎక్కలేదని దూకేసిన భార్య

వెనక టైర్ల కిందపడి కాలు ఛిద్రం

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే:

వృద్ధాప్యంలో ఒకరికొకరు తోడు ఇంటి పనిలోనూ చేరోచేయి వేస్తుంటారు కాలు బయటకు కదిపితే ఆయన వెంటే ఆమె ముదిమిలోనూ ఆ అనురాగమే వృద్ధురాలిని ప్రమాదానికి గురి చేసింది కంగారులో నడుస్తున్న బస్సు దిగబోయి పడిపోగా టైరు ఎక్కడంతో కాలు ఛిద్రమైంది

గాయపడిన వృద్ధురాలు నర్సమ్మ

అమృతలూరు మండలం గోవాడకు చెందిన వృద్ధులైన దావులూరి నర్సమ్మ భర్త సుబ్బారావు పనిమీద శుక్రవారం చెరుకుపల్లి వచ్చారు. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం ఐలాండ్ కూడలి వద్ద నర్సమ్మ తెనాలి డిపో ఆర్టీసీ బస్సు ఎక్కింది. వెనుక ఉన్న సుబ్బారావు ఇంకా బస్సు ఎక్కకపోవడం, డ్రైవర్ బస్సును ముందుకు కదిలించడంతో ఆమె ఆందోళన చెందింది. మా ఆయన బస్సు ఎక్కలేదు..ఆపండంటూ డ్రైవర్‌ను కోరింది. వెనుక వాహనాలు వస్తుండటంతో ఆయన పక్కకు తీసి నిలిపే ప్రయత్నం చేశాడు. బస్సు ఆగకుండా వెళ్లిపోతోందని భావించినా ఆమె దిగేందుకు ప్రయత్నించి కిందపడింది. బస్సు వెనుక టైర్లు ఆమె ఎడమ కాలుపై ఎక్కడంతో నుజ్జునుజ్జు అయింది. ఆమె పెద్దగా కేకలు వేయడంతో డ్రైవర్ బస్సును నిలిపేశాడు. అప్పటికే కాలు ఛిద్రమై తీవ్ర రక్తస్రావమైంది. అనంతరం అక్కడి వారు 108 సాయంతో ఆమెను తెనాలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలిని పోలీసులు పరిశీలించి వివరాలను నమోదు చేశారు.

హాల్‌టికెట్‌పై కోడ్.. పరీక్ష కేంద్రానికి తోవ

న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం, రేపల్లె అర్బన్

పదో తరగతి విద్యార్థులు ఇక పరీక్ష కేంద్రాలను సులువుగా గుర్తించి సకాలంలో చేరుకోవచ్చు. విద్యా సంస్కరణలకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం వీరి సౌకర్యార్థం హాల్‌టికెట్‌పై క్యూఆర్‌కోడ్ అందుబాటులోకి తెచ్చింది. దీంతో పరీక్షల ముందు కేంద్రాలు ఎక్కడున్నాయో వెతుక్కునే ఇబ్బందులు ఉండవు. జాప్యం లేకుండా కేంద్రానికి చేరుకోవచ్చు.

✤ పదో తరగతి పరీక్షలంటేనే విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. పరీక్షల రోజున కేంద్రాలకు చేరుకోవడం చాలామందికి సవాలుగా మారుతోంది. జంబ్లింగ్ విధానంతో ఎవరికి ఎక్కడ పరీక్ష కేంద్రం కేటాయిస్తారో తెలియని పరిస్థితి. ఇవి ఎక్కడ ఉన్నాయో గుర్తించడానికి తంటాలు పడుతుంటారు. దీనికితోడు ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్యలు ఉంటున్నాయి.

✤ కేంద్రాల కేటాయింపులో జంబ్లింగ్ పద్ధతి ఎప్పటి నుంచో అమలవుతోంది. బాపట్ల, రేపల్లె, చీరాలలో వివిధ ప్రాంతాల్లో ఉన్న స్కూళ్లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పొరుగు ప్రాంతాల విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉదాహరణకు రేపల్లె మున్సిపాలిటీలోని వార్డు నంబరుతో జడ్పీ హైస్కూల్ అని హాల్‌టికెట్‌పై చిరునామా పేర్కొంటే.. ఇతర ప్రాంతాల వారు ఇక్కడ చేరుకునే సరికి మూడు హైస్కూళ్లు కనిపించేవి. దీంతో తమకు కేటాయించింది ఏదో తెలియక

క్యూ ఆర్ కోడ్

✤ పదో తరగతి విద్యార్థులకు మేలు

మూడింటి చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి.

✤ ప్రభుత్వం ఈ సమస్యపై ఇప్పుడు సానుకూలంగా స్పందించింది. సాంకేతికత సాయంతో ఈ ఇబ్బందులను నివారించేందుకు చర్యలు తీసుకుంది. విద్యార్థుల హాల్‌టికెట్లపై పరీక్ష కేంద్రం లొకేషన్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ముద్రించి తద్వారా సమయం వృథా కాకుండా చర్యలు తీసుకుంది. జిల్లాలో 103 కేంద్రాల్లో 16,199 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. వీరందరికీ ఈ కోడ్‌తో ఏ ఇబ్బంది లేకుండా అందులోని మ్యాప్ ఆధారంగా కేంద్రానికి ఎలా చేరుకోవాలో స్పష్టమవుతుందని పీవీపాలెం మండల విద్యాశాఖాధికారి రాజారత్నం తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి కాపు/ నాయుడు/ తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (22 & 23 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైలెను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ప్లేస్టోర్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలిచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

స్వగ్రామానికి రాజ్యలక్ష్మి మృతదేహం

రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడు గ్రామానికి 14 రోజుల నిరీక్షణ తర్వాత శుక్రవారం యార్లగడ్డ రాజ్యలక్ష్మి(23) భౌతికకాయం చేరుకుంది. ఉన్నత విద్యనభ్యసించి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఎన్నో ఆశలతో ఉన్న యార్లగడ్డ రామకృష్ణ, నాగమణి దంపతుల కుమార్తె రాజ్యలక్ష్మి ఈనెల 7న అమెరికాలో అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. చివరిచూపు కోసం తల్లిదండ్రులతో పాటు బంధువులు, గ్రామస్థులు ఎంతగానో ఎదురుచూశారు. ఉదయం ఉదయం 10 గంటలకు తీసుకురావడంతో పెద్దఎత్తున మహిళలు, గ్రామస్థులు చేరుకున్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రత్యేక పెట్టెలో నుంచి రాజ్యలక్ష్మి భౌతిక కాయాన్ని బయటకు తీసే క్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు రోదనలతో ఆ ప్రాంతం మిన్నంటింది. మంచి ఉద్యోగం సంపాదిస్తానని నాన్న, అమ్మ అంటూ ఈ ఏడాది జనవరిలో ఇంటికి వచ్చి తిరిగి అమెరికా వెళ్లి విగతజీవిగా వచ్చావా అంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు చుట్టు పక్కలవారిని కంటతడి పెట్టించింది. వైద్యుల సలహా మేరకు గంట వ్యవధిలోనే అంత్యక్రియలు పూర్తి చేశారు.

28న రేపల్లెలో మెగా జాబ్‌మేళా

మేళా పోస్టరు ఆవిష్కరిస్తున్న తెదేపా నేత అనగాని శివప్రసాద్ తదితరులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 28న జరిగే మెగా జాబ్‌మేళా పోస్టరును శుక్రవారం తెదేపా నేత శివప్రసాద్ ఆవిష్కరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి మాధవి మాట్లాడుతూ 17 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు జాబ్‌మేళాలో పాల్గొని 890 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తారన్నారు. 18 నుంచి 35 ఏళ్ల వయసు ఉండి పదో తరగతి, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ చదివిన నిరుద్యోగులు అర్హులు. రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 28 ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 90323 84374.

కాలువ కట్టలు దెబ్బతింటున్నాయ్.. మరమ్మతులు చేయండి

మట్టి తరలించే టిప్పర్లు నిలిపివేత

వెంపరాల(అద్దంకి), న్యూస్‌టుడే: మట్టి టిప్పర్లు తిరిగిన కారణంగా వెంపరాల మేజరు కాలువ ఉపరితలం ధ్వంసమైంది. మరమ్మతులు చేయిస్తామంటూ కాలక్షేపం చేస్తున్నారు. మరమ్మతులు జరిపించిన తరువాతనే మట్టి తీసుకెళ్లండి.. అప్పటి వరకు తవ్వకాలు ఆపాలంటూ వెంపరాల వాసులు ఆందోళన చేశారు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెంపరాల కొండ వద్ద చోటు చేసుకుంది. బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణానికి కొండమట్టిని టిప్పర్‌లతో తరలిస్తున్నారు. మేజరు కాలువపై మట్టి టిప్పర్‌లు వెళుతుండటంతో అది కాస్తా ధ్వంసమైంది. కట్టపై మట్టి చదును చేసి, కొండ మట్టి తరలించుకోవాలని గ్రామస్థులు అనేకసార్లు సూచించారు. అయినా వారి మాట పెడచెవిన పెట్టిన గ్రీన్‌ఫీల్డ్ ఏజెన్సీ నిర్వాహకులతో శుక్రవారం గ్రామస్థులు గట్టిగా మాట్లాడారు. మరమ్మతులు చేపట్టకుండా మట్టి తరలింపును అంగీకరించమని తేల్చడంతో మట్టి రవాణా నిలిచిపోయింది.

నాయకత్వ బాధ్యతల సక్రమ నిర్వహణతోనే విజయాలు

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తేనే జీవితంలో విజయాలు సాధిస్తారని కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ఏజీ కళాశాలలో నిర్వహిస్తున్న దీక్షారంభ్ కార్యక్రమంలో ఏజీ బీఎస్సీ ప్రథమ సంవత్సర విద్యార్థులనుద్దేశించి శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రజలకు సేవలు అందించడానికి ఐఏఎస్ అధికారిగా పని చేయడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నానన్నారు. తన జీవితంలో ఇది ఉత్తమ ఘట్టమన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో తీసుకునే నిర్ణయాలపై విజయం ఆధారపడి ఉంటుందన్నారు. చక్కని ప్రణాళిక, వ్యవహార శైలితో ముందుకెళ్తే మంచి నాయకులుగా ఎదుగుతారన్నారు. కలెక్టర్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. గంట పాటు విద్యార్థులతో ప్రశ్నోత్తరాల్లో ముచ్చటించారు. తాను మొదట శాస్త్రవేత్తను కావాలని అనుకున్నా. వైద్యుడిగా పట్టభద్రుడినైన తర్వాత సివిల్స్‌లో విజయం సాధించి ఐఏఎస్ అధికారి అయినట్లు తెలిపారు. జిల్లా మొత్తాన్ని తన కుటుంబంగా భావించి ఉత్తమ సేవలందించడానికి అంకితభావంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏడీ ప్రసూనరాణి, ఆచార్యులు పాల్గొన్నారు.

పంటల రక్షణకు చర్యలు చేపట్టాలి

గుంటూరు: వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27, 28 తేదీల్లో వర్షాలు పడతాయని, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల మేరకు పంటలు సురక్షితంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

ప్రతి బస్సుకు సమయపాలన పాటించాలి

బస్సులో ప్రయాణికులతో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రతి బస్సుకు సమయ పాలన పాటించే విధంగా సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం నెల్లూరు నుంచి హైదరాబాద్ వెళుతూ మార్గమధ్యలో అద్దంకి ఆర్టీసీ డిపోను, బస్టాండ్‌ను పరిశీలించారు. పొదిలి బస్సులో ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీశక్తి పథకం అమలు తీరు తెన్నుల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తనా విషయాల గురించి ప్రయాణికులను అడిగారు. అక్కడే ఉన్న కండక్టర్, డ్రైవర్‌తో మాట్లాడారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు. డిపో మేనేజరు షేక్ మహబూబీ, సిబ్బంది పాల్గొన్నారు.

30న చీరాలలో రాష్ట్రస్థాయి చేనేత సదస్సు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

చీరాల, న్యూస్‌టుడే: పవర్‌లూమ్ దెబ్బకు కునారిల్లుతున్న చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం గోళి సదాశివరావు కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో దామర్ల శ్రీకృష్ణ, పరంజ్యోతి, గోసాల ఆశీర్వాదం, మేడా వెంకటరావు తదితరులు మాట్లాడుతూ చేనేత రంగానికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేనేత రక్షణ చట్టాలు అమలు చేయాలని, సొసైటీలకు సహకారం అందజేయాలన్నారు. చేనేత రంగం ఎదుర్కొంటున్న ఒడుదొడుకులు వాటి పరిష్కారాల కోసం ఈ నెల 30న చీరాలలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం దీనికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. డి.భాస్కరరావు, లక్ష్మీనారాయణ, రవికుమార్, మార్కు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై నిశిత పరిశీలన

బాపట్ల, న్యూస్‌టుడే: భూ సమస్యలపై ప్రజల నుంచి ప్రతి అర్జీని రెవెన్యూ అధికారులు నిశితంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన పూర్తి వివరాలు, దస్త్రాలు భద్రంగా ఉంచాలని సూచించారు. జేసీ భావన, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించటానికి ప్రణాళికాబద్ధంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 2.16 లక్షల ఎకరాల్లో వరి సాగైందన్నారు. ధాన్యం సేకరణపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. 117 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. 60 తేమ యంత్రాలు, 13 లక్షల గోనె సంచులు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. డీఎస్‌వో జమీర్‌బాషా, డీఎం శివపార్వతి, డీడీ అన్నపూర్ణ, సమన్వయకర్త యశ్వంత్ పాల్గొన్నారు.

ఈవీఎం యంత్రాలు భద్రం

బాపట్ల, న్యూస్‌టుడే: ఏఎంసీ గోదాములో ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఈవీఎం గోదాములను ఆయన శుక్రవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ పటిష్ఠ పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షఫీ పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

స్వరసమస్యలకు ఉచిత వైద్య శిబిరం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి శతవర్ష జన్మదినోత్సవ సందర్భముగా బ్రాడిపేట్ 4వ లైన్ 2వ అడ్డరోడ్‌లో శ్రీ సత్యసాయి ENT & మెలోడీ వాయిస్ క్లినిక్ 23-11-2025 (ఆదివారం) ఉ॥ 11 గం నుండి మ ॥ 1 గం వరకు స్వర సమస్యలున్న వారికి ప్రముఖ వాయిస్ సర్జన్ డా॥ ఫణీంద్రకుమార్ గారు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి సలహాలు ఇస్తారు ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుచున్నాము.

వివరములకు 0863 - 2232885 98851 77125 కు ఫోన్ చేయవచ్చు www.melodyvoicecareclinic.org

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT. వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9154085588, 9154935588.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

5Floors, 5Flats, 5Family's W/F 3bhk (2387Sft) ఫ్లాట్స్ అమ్మబడును. మల్లారెడ్డి నగర్, ఇస్కాన్ ఆలయం దగ్గర Gnt. 97011 62258.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

TO LET

గుంటూరు సిద్ధార్థ నగర్ 2 లైన్ నందు ఉత్తరం ఫేసింగ్ డూప్లెక్స్ 4BHK ఫుల్లీ ఫర్నీచర్, 3 కార్ పార్కింగ్ ఇల్లు అద్దెకు కలదు. అద్దె రూ. 60,000/-. ✆ 9849719999.

JOBS

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆9398621767.

Jayalakshmi Nexa Hiring for Autonagar, Guntur. Good Opertunity for Freshers/ Experienced Whatsapp: 91007 87054.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

Wanted Female Receptionist Q: Graduation, Age 21-25, Good Communication Skills, Pleasant Personality & Customer-friendly attitude, Data Entry Skills. ✆ 96189 64744.

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 7019326579, 9392182210.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

జై గణేష్ గ్రూప్ గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (ఆడ/మగ) 34 మెంబర్స్ కావలెను. జీతం: 15000+ PF+ESI. ✆ 96525 42277.

గుంటూరులో మిర్చి వ్యాపారం కోసం గుమస్తా కావాలి. Contact: 9032431999.

గుంటూరులో ఎలక్ట్రిక్ స్కూటర్స్ ట్రాన్స్‌పోర్ట్ చేయుటకు అశోక్ లేలాండ్ దోస్త్ డ్రైవరు కావలెను. ✆: 99496 46703.

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరులో 1-3 సం॥ అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ (ఫీమేల్) కావలెను. జీ: 10,000/-. 93908 96165.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర: ఫోన్: 8978480429.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

ప్రముఖ అకౌంటింగ్ సంస్థ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ & అకౌంటెంట్స్ (కామర్స్ గ్రాడ్యుయేట్స్), HR అసిస్టెంట్స్, టెలీకాలర్స్ మరియు మార్కెటింగ్/ సేల్స్ స్టాఫ్ కావలెను. Loc: Gnt, Tenali. ✆ 93929 01048, hrbookxpert@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

23 నుంచి యోగాసన పోటీలు

వివరాలు వెల్లడిస్తున్న పీడీ ప్రతిమ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) 69వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు మండలంలోని చందలూరు జడ్పీ పాఠశాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ చందలూరి గిరిజ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కొండా ప్రతిమ తెలిపారు. పాఠశాలలో శుక్రవారం పోటీల వివరాలను విలేకర్లకు వెల్లడించారు. పోటీలు ఈ నెల 23వ తేదీ నుంచి 25 వరకు జరుగుతాయని చెప్పారు. అండర్ 14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా నిర్వహించనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాల నుంచి 450 మంది క్రీడాకారులు, 50 మంది కోచ్‌లు, మేనేజర్లు, ఎన్ఎస్ఐ శిక్షణ పొందిన 20 మంది క్వాలిఫైడ్ అంపైర్లు పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామస్థులు, ఉపాధ్యాయులతో వివిధ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. బాలురకు పాఠశాలలోనే వసతి ఏర్పాట్లు చేశామని, బాలికలకు గ్రామస్థుల సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీలను శాప్ సహకారంతో గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో కొనసాగుతాయని వివరించారు. విద్యా దాత వడ్డవల్లి వీరనారాయణ, గ్రామ పెద్దలు రామలింగస్వామి, అడ్డగడ్డ సుబ్బయ్య, రావి శ్రీనివాసరావు, పీడీలు అరుణ, వసంత రఘు, హరితోటి కొండలరావు పాల్గొన్నారు.

టీటీ విజేత మహిళా ఇంజినీరింగ్ కళాశాల

విజేతలను అభినందిస్తున్న బీఈఎస్ ఛైర్మన్ శ్రీనివాసరావు

బాపట్ల, న్యూస్‌టుడే: ఏఎన్‌యూ అంతర కళాశాలల టీటీ పోటీల్లో బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో పాల్గొనటం ద్వారా మానసిక ఒత్తిడి దూరమై నాయకత్వ లక్షణాలు, మనో వికాసం పెంపొందుతాయన్నారు. క్రీడాకారులు కీర్తి, జ్యోతి సౌత్ జోన్ పోటీల్లో పాల్గొనే విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపిక కావటం అభినందనీయమన్నారు. సొసైటీ ఉపాధ్యక్షుడు పారేపల్లి చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి దొప్పలపూడి వెంకయ్య చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ హరిత, పీడీ రాంబాబు పాల్గొన్నారు.

డబ్బులు పడిపోయాయని చెప్పి.. రైతు బైక్‌లోని నగదు చోరీ

పొన్నపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: పల్లె ప్రజలను ఏమార్చి దొంగతనాలు చేయడం తీరప్రాంతంలోనూ మొదలైంది. రోడ్డుపైన మీ డబ్బులు పడిపోయాయి అంటూ రైతును బురిడీ కొట్టించి బైక్‌లో ఉన్న నగదును ఎత్తుకు పోయారు. బాధితుని కథనం ప్రకారం.. మండలంలోని తూర్పుపాలేనికి చెందిన పుషడపు నారాయణరావు శుక్రవారం పొన్నపల్లి వద్ద యూనియన్ బ్యాంకు నుంచి మధ్యాహ్నం పంట రుణంగా రూ. 1.64 లక్ష నగదు పొందాడు. బైక్ ట్యాంకు కవర్‌లో నగదు ఉంచి ఇంటికి బయలు దేరాడు. ఆరేపల్లి మార్గంలో డిల్లీ పబ్లిక్ స్కూల్ దాటిన తరువాత ఇద్దరు యువకులు బైక్‌పై వెనుక నుంచి వచ్చి 'అంకుల్ మీ డబ్బులు పడిపోయాయి' అనడంతో ఆయన బైక్ ఆపి వెనక్కు వెళ్లాడు. ఆ సమయంలో బైక్ కవర్లో ఉన్న నగదును సదరు యువకులు తీసుకుని వేగంగా వెళ్లిపోయారు. బాధిత రైతు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. వారు సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించి సదరు యువకులు బ్యాంకు వద్ద నుంచి రైతును అనుసరిస్తున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

ముగిసిన ఖోఖో జట్టు శిక్షణ శిబిరం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్ -17 ప్రకాశం జిల్లా ఖోఖో జట్టు ఎంపిక సింగరాయకొండ మండలంలోని పాకాల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 18న నిర్వహించారు. ఈ జట్టుకు స్థానిక పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో ఈనెల 19 నుంచి మూడు రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించినట్లు అకాడమీ ఛైర్మన్ మేకల సీతారామిరెడ్డి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకొని కాకినాడలో ఈ నెల 22,23,24 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు శుక్రవారం బయలుదేరి వెళ్లినట్లు చెప్పారు. జట్టుకు కోచ్‌గా రాచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల పీడీ శివారెడ్డి, మేనేజర్‌గా షేక్ అలీఖాన్ వ్యవహరించనున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ॥కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.100/-.

'స్వర్ణాంధ్ర' కార్యాలయ ఏర్పాటుకు సన్నాహాలు

కొల్లావారిపాలెం (పర్చూరు), న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్-2047 కింద నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. పర్చూరు మండలం కొల్లావారిపాలెంలోని పంచాయతీ భవనం పై అంతస్తును దీని నిమిత్తం ఎంపిక చేశారు. ఈ భవనంలో స్థానిక ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. గతంలో ఎమ్మెల్యేలకు ప్రత్యేక క్యాంపు కార్యాలయాలు ఉండగా ప్రస్తుతం ప్రభుత్వమే వారికి కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ప్రజలు తమ సమస్యను నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేయడంతో పాటు ఆయా సమస్యలపై నేరుగా సీఎంవోకు అంతర్జాలంలో పంపేలా ఎమ్మెల్యేలకు ప్రత్యేక లాగిన్ ఐడీలను కేటాయించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేలా ఏర్పాటు చేయనుంది. వీటి ఏర్పాటుతో ప్రజల వద్దకే పాలన అనే సంకేతాలను ప్రభుత్వం పంపనుంది. దీనిలో మొత్తం ఆరుగురు సిబ్బంది పనిచేస్తారు. వారిలో గ్రామ సచివాలయాల నుంచి ఆయా విభాగాల ఉద్యోగులను నియమించారు. ఈ కేంద్రానికి సమన్వయకర్తగా ఒక ఉద్యోగిని కేటాయించారు. ప్రజలు అందజేసే అర్జీలను ఎప్పటికప్పుడు ఈ సిబ్బంది పరిశీలించి తీవ్రతను ఎమ్మెల్యే, నియోజకవర్గ అధికారులకు తెలియజేస్తుంటారు.

91.9FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

తీర ప్రాంత భద్రతకు కసరత్తు

తనిఖీలు చేస్తున్న మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది

బాపట్ల, న్యూస్‌టుడే: తీర ప్రాంత భద్రతకు ఏటా సాగర్ కవచ్ పేరుతో మెరైన్, సివిల్ పోలీసులు కలిసి ప్రత్యేక కసరత్తు చేస్తున్నట్లు మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు. కసరత్తులో భాగంగా సూర్యలంక వాయుసేన కేంద్రం, పాత బస్టాండ్ వద్ద తనిఖీలు చేసి తీవ్రవాదుల వేషంలో వచ్చిన వారిని పట్టుకున్నారు. గ్రామీణ సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు నాగశివారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల • రేపల్లె • వేమూరు

కంటి వైద్య ఉచిత శిబిరం 23న

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పింఛనుదారులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఈనెల 23న కంటి వైద్య ఉచిత శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శి అల్లపర్తి ఆంజనేయులు, ఉల్లంగుంట శ్రీరామ్మూర్తి శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి చెరుకుపల్లి తహసీల్దార్ కార్యాలయం వెనుక పింఛనుదారుల భవనం వద్ద నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరుకు చెందిన డాక్టర్ రామలింగారెడ్డి కంటి వైద్యశాల వారు కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు అందిస్తామన్నారు. ప్రభుత్వ పింఛను పొందుతున్న వారు, వారి కుటుంబ సభ్యులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె విద్యుత్తు ఉపకేంద్రానికి వచ్చే 132 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా ఈనెల 22 నుంచి 24 వరకు రేపల్లె పట్టణం, రేపల్లె మండలంలో ఏ సమయంలోనైనా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ శ్యాంసుధాకరబాబు తెలిపారు. దీన్ని విద్యుత్తు వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

'ఈనాడు' ఆధ్వర్యంలో కమిషనర్ వార్డు పర్యటన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 25వ వార్డులో శనివారం ఉదయం 8 గంటల నుంచి కమిషనర్ కాకర్ల సాంబశివరావు పర్యటించనున్నారు. వార్డులో నెలకొన్న తాగునీరు, మురుగుకాలువలు, అధ్వాన పారిశుద్ధ్యం, వీధి దీపాలు వెలగకపోవడం తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చే అవకాశం ఈనాడు కల్పిస్తోంది. ప్రజలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం కోరవచ్చు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ? విఠలేశ్వరనగర్‌లో కొద్దిరోజులుగా వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయమేస్తోంది. - **బాజీ, భట్టిప్రోలు.** ✔ పంచాయతీ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. - **నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు**

నగరం, న్యూస్‌టుడే: ? కారంకివారిపాలెం శివారు పేటావారిపాలెంలో వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నాం. **-గ్రామస్థుడు.** ✔ వెలగని దీపాలను గుర్తించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయిస్తాం.
-వెంకటేశ్వరరావు, కార్యదర్శి, కారంకివారిపాలెం

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: ? భవనంవారిపాలెం పంచాయతీ పరిధి కొత్తకాలనీలో నిర్మించిన సీసీ రహదారి చివరి భాగం అధ్వానంగా ఉంది. **-గోవిందు, కొత్తకాలనీ, భవనంవారిపాలెం** ✔ పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **-శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, భవనంవారిపాలెం**

చేతిపంపులకు మరమ్మతులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 16, 17 వార్డుల్లో గూడవల్లివారి వీధి, నాయీబ్రాహ్మణ వీధిలో రెండు చొప్పున చేతి పంపులు పనిచేయడం లేదు. సమస్యను ఈ నెల 21న మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ శుక్రవారం కార్మికులను పంపి నాలుగు చేతిపంపులకు మరమ్మతులు చేయించారు.

స్పందనకు వందనం

వీధి దీపాల ఏర్పాటు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం రావిఅనంతవరంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ఈనెల 21న ఈనాడు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పెనుమూడి పంచాయతీ కార్యదర్శి అబీద్‌హుస్సేన్ శుక్రవారం కార్మికులను పంపి 10 వీధిదీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు.

చెరువులపై కన్ను.. అక్రమార్కులే దన్ను!

న్యూస్‌టుడే, అంకమ్మచెట్టు(రేపల్లె అర్బన్)

రేపల్లెలో కుంచించుకుపోతున్న నీటి వనరులు

రేపల్లె మున్సిపాలిటీలో చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయి. కొందరు జలవనరులను పూడ్చి పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. ఆక్రమిత స్థలాలను మరికొందరు మెరక చేసి, పశువుల పాకలేసి హస్తగతం చేసుకుంటున్నారు. దశాబ్దాల క్రితం పురవాసుల అవసరాలకు అనుగుణంగా చెరువులు తవ్వించారు. వాటి చుట్టూ రెండుమీటర్ల వెడల్పు కట్ట ఏర్పాటు చేయించారు. అప్పట్లో వేసవిలో గృహావసరాలకు, పశువుల దాహార్తి తీర్చేందుకు వినియోగించేవారు. కాలక్రమేణా తటాకాల ప్రాధాన్యం తగ్గింది. దీంతో ఆ చెరువులపై అక్రమార్కులు కన్నేశారు. యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. రేపల్లె విస్తీర్ణం పెరగడంతో పట్టణం మధ్యలో ఉన్న చెరువుల పక్కన నిర్మాణాలు పెరిగాయి. ఈ క్రమంలో స్థలాలకు డిమాండ్ పెరగడంతో చెరువులను కబ్జా చేస్తున్నారు. క్రమంగా అవి కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. కాసుల కక్కుర్తితో కొందరు అధికారులు ఆక్రమిత స్థలాల్లో నిర్మించిన ఇళ్లకు ఇంటి పన్ను, విద్యుత్తు, తాగునీటి కొళాయి సదుపాయం కల్పించారు. మేమేమీ తక్కువకాదంటూ సర్వే నంబర్లు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేసేశారు మరికొందరు. పుర అధికారులు స్పందించి అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే భవిష్యత్తులో చెరువులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అన్యాక్రాంతమైన తటాకాలను సంరక్షించి మొక్కలు నాటి పచ్చదనం పెంచేలా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బండిచెరువు ఆక్రమించి మెరక చేశారిలా..

చెరువు	విస్తీర్ణం (చ.మీ)	ఆక్రమణ (చ.మీ)
రజక	15290	6920
ఊర	48612	20822
పిల్లికాని	28807	3910
నక్కవాని	12227	3250
బండిచెరువు	8120	6110
వేపాళమ్మ	10800	2300

ఆక్రమణదారులపై చర్యలు

చెరువులను ఆక్రమించుకుని 116 నిర్మాణాలు చేసినట్లు గుర్తించాం. అందులో 46 మందికి ఇంటి పట్టాలేదు. 70 గృహాలకు ఉన్న పట్టాలను పరిశీలించాలని తహసీల్దారును కోరాం. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై ఉన్నతాధికారుల సూచన మేరకు తగు చర్యలు తీసుకుంటాం.
-కాకర్ల సాంబశివరావు, కమిషనర్, రేపల్లె

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి

నడింపల్లి వద్ద రైతులతో మాట్లాడుతున్న జమీర్ బాషా, తహసీల్దార్ పద్మావతి తదితరులు

నడింపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి రోషన్ జమీర్ బాషా సూచించారు. శుక్రవారం ఆయన మండలంలో పర్యటించారు. నడింపల్లి వద్ద యంత్ర సాయంతో నూర్పిడి చేసి ఆరబోసిన ధాన్యం కల్లాలను పరిశీలించారు. అనంతరం గూడవల్లి రైతు సేవా కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు ధాన్యం అమ్మేందుకు వారికి దగ్గర్లోని కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అక్కడ వివరాలు ముందుగా నమోదు చేయించుకోవాలని చెప్పారు. తద్వారా ధాన్యాన్ని కేంద్రానికి తెచ్చినప్పుడు తక్కువ సమయంలోనే తూకం వేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారన్నారు. పేర్లు నమోదు చేసుకుంటే సిబ్బంది వచ్చి తేమశాతాన్ని పరిశీలించే వీలుంటుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పద్మావతి, ఏవో ఫరూక్, నీటి సంఘ అధ్యక్షుడు గోగినేని రామాంజనేయులు, పీఏసీఎస్ ఛైర్మన్ ఆలపాటి నరేంద్ర, రైతులు, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి పథకం పనుల ప్రారంభం

నగరం, న్యూస్‌టుడే: నగరం గ్రామప్రజల దాహార్తి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. సుమారు రూ.70 లక్షల వ్యయంతో రక్షిత మంచి నీటి పథకం పనులు ప్రారంభించింది. ఎస్టీ కాలనీ సమీపంలో నీటి ట్యాంకు పనులు చురుగ్గా నిర్వహిస్తున్నారు. నగరంలో కొత్తగా ఐదారు కాలనీలు ఏర్పడ్డాయి. గతంలో ఉన్న రక్షిత మంచినీటి పథకాల నుంచి నీరు శివారు కాలనీలకు పూర్తిస్థాయిలో అందడం లేదు. ఈ క్రమంలో అధికారులు రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు.

నిర్మాణ దశలో ఉన్న నీటి ట్యాంకు

ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమాలు

నిజాంపట్నం (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నిజాంపట్నం-3 తుపాను షెల్టర్ వద్ద శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలను ఆశాఖ నిర్వహించింది. మత్స్యకార సంఘాల బలోపేతానికై పీఎంఎంఎస్‌వై పథకం ద్వారా యాజమాన్య ఖర్చుల నిమిత్తం రూ.20.32 లక్షల చెక్కును డీఆర్వో గంగాధర్ మత్స్యకార కుటుంబాలకు అందించారు. సంప్రదాయ వేట విధానమైన ఇసురు వల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. మత్స్యశాఖ జిల్లా డీడీ గాలిదేముడు, అధికారులు శ్రీనివాస్‌నాయక్, కృష్ణకిషోర్, హార్బర్ ఎఫ్‌డీవో కిషోర్‌రెడ్డి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాపారావు, డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, కన్నా భూశంకర్, ఎంపీపీ హరినాథ్, యూనియన్ అధక్షుడు ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీవో నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబాలకు చెక్ అందిస్తున్న డీఆర్వో గంగాధర్, చిత్రంలో గాలిదేముడు తదితరులు

పరికరం అమర్చరు.. శుద్ధజలం అందించరు

న్యూస్‌టుడే, అమృతలూరు

ప్రధాన మంత్రి స్కూల్స్ రేసింగ్ ఇండియా పథకంలో ఎంపికైన అమృతలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం రూ.6 లక్షల విలువైన శుద్ధజల పరికరాన్ని పాఠశాలకు కేటాయించింది. నాటి నుంచి ఈ పరికరం అలంకారప్రాయంగానే పడి ఉంది. దానిని రేకుల షెడ్డులో ఉంచారు. ప్లాంటుకు కనెక్షను ఇచ్చేందుకు జరుగుతున్న పనులు రెండు నెలలుగా నిలిచిపోయాయి. ప్రస్తుతం పర్యవేక్షించాల్సిన అధికారుల అలసత్వమే దీనికి కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులు చేతిపంపు నీటినే తాగుతున్నారు. అవసరమైన మరమ్మతులు జరిపించి పరికరం పనిచేసేలా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

అలంకారప్రాయంగా శుద్ధజల పరికరం

మూడు రోజుల్లో అందిస్తాం

ప్లాంటుకు అవసరమైన మరమ్మతులు జరిపించి పూర్తిస్థాయిలో కనెక్షన్ ఇప్పించి మూడు రోజుల్లో విద్యార్థులకు శుద్ధజలం అందిస్తామని ఇండియా మౌలిక వసరుల సంస్థ(బాపట్ల) ఏఈ నాగార్జున తెలిపారు. సాంకేతిక సహాయకులతో పనులను త్వరితగతిన పూర్తి చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. పాదచారులకు ప్రాణసంకటం

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణ నడిబొడ్డున పురపాలక కార్యాలయానికి ఎదురుగా తవ్వ కాలువ వంతెన వద్ద మురుగుకాలువపైన వేసిన సిమెంటు మూత పాదచారులకు ప్రాణసంకటంగా మారింది. కాలువలో పూడిక తీయటానికి సిమెంటు మూత తొలగించి తర్వాత సరిగా మూయలేదు. రోడ్డు మూలన ఉన్న కాలువ ప్లాట్‌ఫాంపై నడుస్తూ వస్తున్న ఓ వృద్ధుడు శుక్రవారం రాత్రి సరిగా గమనించక కింద పడి గాయాలపాలయ్యాడు.

కాలువలో పడిపోయిన వృద్ధుడు

మట్టి నమూనాలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లోకేశ్వరి, లక్ష్మి తదితరులు

గుళ్లపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: వ్యవసాయం లాభసాటిగా సాగాలంటే మట్టి నమూనాల విశ్లేషణల ఆధారంగా ఎరువులు, పురుగుమందుల వినియోగం ఉండాలని బాపట్ల వ్యవసాయ సంచార భూసార పరీక్ష కేంద్ర అధికారిణి లోకేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని గుళ్లపలి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టినమూనాలపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, వాటి విశ్లేషణపై అవగాహన కల్పించారు. తెలుసుకున్న అంశాలను ఇంటి వద్ద మీ తల్లిదండ్రులకు వివరంగా చెప్పాలని ఆమె విద్యార్థులను కోరారు. రేపల్లె ఏడీఏ ఎ.లక్ష్మి, ఏవో ఫరూక్, హెచ్ఎం కవిత, ఏఈవోలు బీడీ రామకృష్ణ, ప్రియాంక, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మురుగు కాలువ అంటే నమ్మాలి!

కాలువలో మొలిచిన జమ్ము

పట్టణంలోని మురుగును వెలుపలకు తీసుకెళ్లే త్రవ్వ కాలువలో చెట్లు మొలిచి అధ్వానంగా ఉంది. మురుగు వెలుపలకు వెళ్లే పరిస్థితి లేదు. ఉప్పరపాలెం సమీపంలో త్రవ్వ కాలువ రూపం లేకుండా పిచ్చి చెట్లతో నిండి ఉంది. దీంతో పట్టణం మధ్యగా వెళ్లే త్రవ్వ కాలువలో మురుగు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. మున్సిపాలిటీ అధికారులు స్పందించి కాలువలో ఉన్న పూడిక, పిచ్చి చెట్లు తొలగించాలని పుర ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బాపట్లటౌన్**

చూసే నవ్వు'తారు'

అలకాపురం వద్ద రాళ్లు లేచిన రహదారి

ఖాజీపాలెం-పిట్టలవానిపాలెం ప్రధాన రహదారి నుంచి అలకాపురం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. ఆరునెలల క్రితం రోడ్డు బాగు చేసేందుకు గుత్తేదారు తవ్వి గ్రావెల్ వేసి వదిలేశాడు. దీంతో కంకర లేచి రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాదచారులు నడవాలంటే రాళ్లు పైకి లేచి ఉండటంతో నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం)**

పైరుకు వల రక్ష

బాపట్ల మండల పరిధిలోని అడవి పంచాయతీ పొంద రంగాపురంలో కొండలరెడ్డి అనే రైతు తన పంటను అడవి పందులు, ఎలుకలు, గొర్రెల బారి నుంచి కాపాడుకునేందుకు చేను చుట్టూ వల కట్టి పంటను రక్షించే ప్రయత్నం చేస్తున్నాడు. గత ఏడాది పందులు చేలోకి వచ్చి పైరును తొక్కేశాయని తెలిపారు. కొంతైనా పంటకు వల రక్షణగా ఉంటుందని పొలం చుట్టూ కట్టినట్టు చెప్పారు.
-న్యూస్‌టుడే, బాపట్లటౌన్

చెరువులో వ్యర్థాలు.. రోగాలు రావా!

నక్కవాని చెరువులో వ్యర్థాలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 14వ వార్డు నక్కవాని చెరువు శివారులో మురుగు తిష్ట వేయడంతో పరిసరాలు కంపుకొడుతున్నాయి. నీటిలో వ్యర్థాలు పడేయడంతో కుల్లి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. వాటికాటుకు గురైన స్థానికులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయించాలని కోరుతున్నారు.

సామూహికంగా కుంకుమ పూజ

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: వేణుగోపాలస్వామి దేవస్థానంలోని శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీరాజ్యలక్ష్మి భజన మండలి, మహిళలు ఆధ్వర్యంలో జ్యోతులతో అమ్మవారికి ఆలయ ఉత్సవం, దీపోత్సవం నిర్వహించారు.

రాజ్యలక్ష్మి అమ్మవారు

పొగాకు రైతులకు నగదు చెల్లించాలి

చెరుకూరు(పర్చూరు), న్యూస్‌టుడే: మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు వెంటనే నగదు చెల్లించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం ఏపీ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మండల పరిధి చెరుకూరులో సచివాలయం ఎదుట ధర్నా చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి కొండయ్య మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు గడిచినప్పటికీ కొనుగోలు చేసిన పొగాకుకు సంబంధించి నగదు రైతుల ఖాతాల్లో జమచేయలేదన్నారు. కె.పేరయ్య, ఐ.శ్రీనివాసరావు, సాదిక్, బాజీ, వెంకట్రావు, వై.సాంబయ్య పాల్గొన్నారు.

పగుళ్లిచ్చింది.. పడిపోతే ప్రమాదమే

కొల్లూరు, న్యూస్‌టుడే: ఆంగ్లేయుల కాలంలో కొల్లూరు లాకుల్లోని పడవల వంతెనకు అనుబంధంగా రహదారి పక్కన నిర్మించిన రక్షణ గోడ నెర్రెలిచ్చి ఏ క్షణంలోనైనా పడిపోయేలా ఉంది. నిత్యం వివిధ రకాల వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రహదారి పక్కన గోడ పడిపోతే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఐదేళ్ల కిందట పగుళ్లిచ్చిన గోడ క్రమంగా కాలవలోకి ఒరిగిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

రహదారి పక్కన ఒరిగిన గోడ ఇలా..

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు నరేంద్రవర్మ, ఆనందబాబు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: భట్టిప్రోలు మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు సమస్యలపై మండల ప్రజానీకం విన్నవించారు. దరఖాస్తు రూపంలో అర్జీలను అందించారు. ఎక్కువగా తాగునీరు, రెవెన్యూ సమస్యలు, నూతన పింఛన్లు, నివేశన స్థలాలకు సంబంధించి 200కుపైగా దరఖాస్తులు వచ్చాయి. ప్రతిదాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలపై అధికారులు అలసత్వం వహించవద్దన్నారు. మరోసారి నిర్వహించే ఈ కార్యక్రమంలోపు అన్నింటినీ పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ భూములకు సంబంధించిన దరఖాస్తులు రావడంతో అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బాధ్యతతో పనిచేయాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ యర్రంశెట్టి కర్ణశ్రీనివాసరావు, తదితరులున్నారు.

బాపట్ల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పురపాలక కార్యాలయ ఆవరణలోని విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో ప్రజాదర్బార్ శుక్రవారం నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వేగేశన మాట్లాడుతూ భూ వివాదాలు పెరిగిపోతున్నాయన్నారు. నకిలీ దస్త్రాలు, ఫోర్జరీ పత్రాలు, ఆర్థిక, సైబర్ నేరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అల్పపీడనంతో అన్నదాతల్లో ఆందోళన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మొన్న వచ్చిన మొంథా తుపాను ప్రభావం రైతులపై తీవ్రంగా పడింది. ఆరుగాలం పడించి పొట్ట, పాలు పోసుకునే దశకు చేరిన పంట నేలవాలింది. తుపానుతో కురిసిన భారీ వర్షాలకు సగం వరకు తాలు కంకులొస్తాయని లబోదిబోమన్నారు. ఆ ముప్పు నుంచి తేరుకుని కోతలకు సిద్ధం అవుతున్న తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. శుక్రవారం కారుమబ్బులు కమ్మేయడంతో కలవరపడుతున్నారు. కృష్ణా పశ్చిమడెల్టాలో గుంటూరు, బాపట్ల జిల్లాలో 5.71 లక్షల ఎకరాల్లో వరిపంట సాగు చేశారు. గత నెలలో వచ్చిన తుపానుతో 33,717 ఎకరాల్లో వరిపంట దెబ్బతింది. విపత్తు నుంచి బయపడ్డామని అనుకుంటున్న సమయంలో అల్పపీడనం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటి వరకు 20 శాతం కూడా వరి కోతలు పూర్తి కాలేదు.

★ వేమూరు, కొల్లూరు, అమర్తలూరు, చుండూరు మండలాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కోతకోసిన పంట ఓదెలపై ది. రేపల్లె, చెరుకుపల్లి, నగరం, బాపట్ల, కర్లపాలెం, చందోలు, పిట్టలవానిపాలెం, భట్టిప్రోలు మండలాల్లో వరిపంట కోతకు సిద్ధంగా ఉంది. ఈ తరుణంలో భారీ వర్షాలు కురిస్తే పంట నేలవాలి, నీటమునిగితే ఎందుకూ పనికిరాదని భయపడుతున్నారు. ఎకరాకు రూ.35 వేల వరకు పెట్టిన పెట్టుబడితోపాటు పడిన కష్టం వృథా అవుతుందని రైతులు మదన పడుతున్నారు. ఏటాపంట చేతికొచ్చే తరుణంలో తుపాన్ల తాకిడి అధికంగా ఉంటోవది. అక్టోబరు రెండో వారం నుంచి డిసెంబరు వరకు పంటలకు వరుణ గండం తప్పడం లేదు.

తీరంలో కోతకు సిద్ధంగా ఉన్న వరిపంట చేలు

సృజనతో ప్రతిభ వెలుగు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బరామయ్య

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా ప్రసంగించారు. పోటీల్లో ప్రతిభ చూపి విద్యార్థులు గుల్షన్ ప్రథమ, లాస్య ఏంజల్ ద్వితీయ, శ్రీరామ్ శశాంక వర్ధన్ తృతీయ స్థానం సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ పి.సుబ్బరామయ్య బహుమతులు ప్రదానం చేశారు.

తేమశాతం 17 కంటే ఎక్కువ ఉండకూడదు

వేమూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను అమ్ముకోవాలనుకున్న రైతులు తేమశాతం 17లోపు ఉండేలా చూడాలని తహసీల్దార్ సుశీల తెలిపారు. వేమూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి గన్నీసంచులు, తేమశాతం పరీక్షించే పరికరం తదితర విషయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఏవో ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గన్నీ సంచులు పరిశీలిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : భట్టిప్రోలులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని సీపీఎం నేతలు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కృష్ణానదికి వరదలు, తుపాన్లతో కౌలు రైతులు నష్టపోయారని, వరదలు వచ్చి నెల దాటినా నేటికీ పరిహారం అందలేదన్నారు. ఇప్పటికే రైతులు మొక్కజొన్న, మినుము పంటలను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు టి.కృష్ణమోహన్, నాయకులు మురుగుడు సత్యనారాయణ, పప్పుల మనోజ్, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమశంకరరావుకు నివాళి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రసాలయ కళా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, పట్టణ తెదేపా ఉపాధ్యక్షుడు అడుసుమల్లి భీమశంకరరావు సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కళా సమితి కార్యదర్శి గౌరీశంకర్, రామచంద్రరావు, బాబావలిరావు, జగన్‌మోహన్‌రావు, రామకృష్ణ, సాంబశివరావు, నటరాజ్ పాల్గొన్నారు.

కార్యశాల ప్రారంభం

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని బాపట్ల ఫార్మసీ కళాశాలలో కాంపిటేషనల్ టూల్స్ ఇన్ విజిలెన్స్ అంశంపై కార్యశాల ప్రారంభమైంది. ఇన్ఫోసిస్ లిమిటెడ్ నుంచి వచ్చిన రాజేష్ విద్యార్థులకు ఏఐ పాత్ర, డాక్టర్ రాసే మందుల చీటీల గురించి వివరించారు. నేటి సమాజంలో డ్రగ్ సురక్షితం ఎంతో అవసరం అన్నారు. బీఈఎస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణమూర్తి తదితరులు హాజరయ్యారు.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కొల్లావారిపాలెంలో చెత్తసంపద కేంద్రం వద్ద చెత్తాచెదారం బయట పడేస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతోంది. వెంటనే తొలగించాలి. - స్థానికుడు ✔ రెండ్రోజుల్లో చెత్తాచెదారం తొలగించి, బ్లీచింగ్ చల్లిస్తాం. - కె.అనూష, పంచాయతీ కార్యదర్శి, కొల్లావారిపాలెం -న్యూస్‌టుడే, పర్చూరు

శుభ్రం చేశారు

స్పందనకు వందనం

తిమ్మరాజుపాలెం (పర్చూరు), న్యూస్‌టుడే: మండల పరిధి తిమ్మరాజుపాలెం గ్రామ శివారులో చెత్తాచెదారం పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని వాహనదారులు, ప్రజలు ఈనెల 21న 'మేమున్నాం.. మీకుతోడుగా' ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై వార్డు స్పందించిన పంచాయతీ కార్యదర్శి అనిల్ శుక్రవారం ఆ ప్రాంతంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టి, చెత్తాచెదారం తొలగించి బ్లీచింగ్ చల్లించారు.

చెత్తాచెదారం తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడు-పర్చూరు రహదారిలో వైఎస్ ఉన్నత పాఠశాల ఎదురు పర్చూరు వాగు వెంబడి చెత్త చెదారం పడేస్తుండటంతో దుర్గంధం వెదజల్లి విద్యార్థులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 3న 'ఈనాడు'లో 'ముక్కు మూసుకోవాల్సిందే' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. శుక్రవారం గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, చెత్తాచెదారం అక్కడి నుంచి తొలగించి దుర్గంధం వెదజల్లకుండా బ్లీచింగ్ చల్లించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అద్దంకి, న్యూస్‌టుడే: విద్యుత్తు టవర్లకు కొత్త తీగలు బిగిస్తున్న కారణంగా అద్దంకి పట్టణంలో సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ దామోదరం తెలిపారు. శింగరకొండలోని విద్యుత్తు కార్యాలయం నుంచి భవానీ కూడలి వరకు రోడ్డుకు తూర్పువైపు, దామావారిపాలెం పరిసరాల్లో, ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలుపుదలచేస్తున్నారు. రవిబార్ అండ్ రెస్టారెంట్ నుంచి భవానీ కూడలి వరకు, బాగ్యనగర్ పరిసరాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని వెల్లడించారు.

గొర్రెపాడులో స్వామిత్వ గ్రామసభ

బల్లికురవ: మండలంలోని గొర్రెపాడులో శనివారం ఉదయం స్వామిత్వ గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ప్రజలంతా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

భూసార పరీక్షలపై అవగాహన

వలపర్ల(మార్టూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచుకోవాలని ఏవో ఆర్.లావణ్య కోరారు. మండలంలోని వలపర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు భూ ఆరోగ్యంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మట్టి నమూనాలు సేకరించి, సాగు పద్ధతులను అవలంబించే విధానాన్ని తెలిపారు. ఉపాధ్యాయులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

కారంచేడు, న్యూస్‌టుడే: చౌకడిపో దుకాణదారులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ జి.నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సీఎస్ డీటీ గఫూర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీటీ అనిత, డీలర్లు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు నగదు చెల్లించాలి

చెరుకూరు(పర్చూరు), న్యూస్‌టుడే: మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు వెంటనే నగదు చెల్లించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం ఏపీ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మండల పరిధి చెరుకూరులో సచివాలయం ఎదుట ధర్నా చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి కొండయ్య మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు గడిచినప్పటికీ కొనుగోలు చేసిన పొగాకుకు సంబంధించి నగదు రైతుల ఖాతాల్లో జమచేయలేదన్నారు. కె.పేరయ్య, ఏ.శ్రీనివాసరావు, సాదిక్, బాజీ, వెంకట్రావు, వై.సాంబయ్య పాల్గొన్నారు.

కోడిగుడ్లు, మరుగుదొడ్లు లేవు

తిమ్మాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: తిమ్మాయపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు కోడిగుడ్లు ఇవ్వలేదని, మరుగుదొడ్లు, స్నానపు గదులు అందుబాటులో లేవని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్ దివి శ్రీనివాసరావు అన్నారు. ఎంపీడీవో బి.వరాదిని, పంచాయతీ సిబ్బందితో కలిసి శుక్రవారం గ్రామంలో పర్యటించారు. ఎస్సీ కాలనీ శ్మశానం పక్కన చెత్త డంపింగ్‌ను, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. హరిత రాయబారులతో శుభ్రం చేయించారు.

ఇంకొల్లులో అయ్యప్ప పడిపూజ

ఇంకొల్లు: ఇంకొల్లు మిట్టపాలెం రామమందిరం వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. రామమందిరం ఎదుట వేదిక వద్ద 18 మెట్లు ఏర్పాటు చేశారు. వీటిని పూలతో అలంకరించి పూజలు చేశారు. అయ్యప్ప సంకీర్తన నిర్వహించారు. మండలంలోని అయ్యప్పలు గోవింద, శివ మాలధారులు పాల్గొన్నారు.

విత్తు నాటేటప్పుడు రూ.2600 | పంట చేతికందేటప్పుడు రూ.1700

మార్టూరు, యద్దనపూడి, అద్దంకి, పర్చూరు, న్యూస్‌టుడే

మొక్కజొన్న విత్తు నాటే సమయంలో ఓ ధర ఉండగా.. పంట చేతికందే దశలో పతనమైన ధరలు సాగుదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గతేడాది రబీలో ఎకరాకు 35-40 క్వింటాళ్ల దిగుబడి సాధించిన రైతులు లాభాలు గడించగా నల్లబర్లీ సాగును నిషేధించడంతో చాలా మంది ఖరీఫ్‌లో ఈ పంటకు మరలారు. మండలాల్లో కౌలు చెల్లించి సాగు చేపట్టగా మొంథా తుపాను తాకిడికి నష్టం చవి చూడాల్సి వచ్చింది. తేరుకున్న కొందరు పంట నూర్పిడిలు ముమ్మరం చేసే దిగుబడులు ఇంటికి చేర్చారు. కొందరు కల్లాల్లో ఆరబోశారు. ఈ పరిస్థితుల్లో వ్యాపారులు, దళారులు తక్కువ ధరకే మొక్కజొన్నల కొనుగోలుకు గ్రామాల్లోకి దిగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని రైతులు ఖరీఫ్‌లో సుమారు మూడు వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. కర్షకులు సాగర్ జలాలను నమ్ముకుని దీన్ని విస్తారంగా విత్తారు. ఒడిదొడుకులను తట్టుకుని, అప్పులతో సాగు చేసిన పంట ఇంటికి వస్తోంది. ప్రస్తుతం క్వింటా రూ.1700-1750కి మాత్రమే కొనుగోలు చేస్తామని వ్యాపారులు, దళారులు ఇళ్లకు రావడంతో రైతులు అయోమయం చెందుతున్నారు. విత్తనం నాటే సమయంలో క్వింటా రూ.2600- 2750 ధర ఉంది.

ఇదీ మొక్కజొన్న రైతు పరిస్థితి

పూనూరులో కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న పంట

మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలి

ఈ ఏడాది మూడెకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. ఎకరాకు రూ.25 వేల చొప్పున రూ.75 వేలు ముందుగా కౌలు చెల్లించి సాగు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందు, కూలీలకు మరో రూ.36 వేలు పెట్టుబడి పెట్టాను. దిగుబడి ఎకరాకు 15 నుంచి 22 క్వింటాళ్లు మాత్రమే వస్తోంది. ఈ పరిస్థితుల్లో కొందరు వ్యాపారులు క్వింటా రూ.1700 ధరకు కొనుగోలు చేస్తామని రావడంతో భారీ నష్టం వాటిల్లక తప్పడం లేదు. ప్రభుత్వం మద్దతు ధర కల్పించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి. - బత్తుల చిన్న, పూనూరు

తీగల ఏర్పాటు పేరుతో సరఫరాకు అంతరాయం

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలో నామ్ రహదారి వెంబడి 84 విద్యుత్తు టవర్లు ఏర్పాటు చేశారు. వాటికి తీగలు బిగించేందుకు రెండు నెలల నుంచి విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు లేక చిరు వ్యాపారులు, డెయిరీలు, కుట్టుమిషన్లు, జిరాక్సుశాలలు, ఆల్ఫాటోశాలలు, ఇంజినీరింగ్ పనులు నిర్వహించే వారు ఇబ్బంది పడుతున్నారు. అదేమంటే మెరుగైన విద్యుత్తు సరఫరా అందించేందుకు ఇలాంటి నూతన విధానాలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. నూతన తీగలు బిగించే విషయంలో ఎక్కువ మందితో పనులు జరిపిస్తే ఇన్ని రోజులు అంతరాయం లేకుండా ఉండేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఈవిషయమై డీఈఈ దామోదరంను వివరణ కోరగా మొత్తం 84 టవర్లలో 81 టవర్లకు తీగలు బిగించామన్నారు. శనివారంతో అంతరాయాలు నిలిపివేస్తున్నామని, తిరిగి డిసెంబరులో మిగిలిన పనులు జరిపిస్తామని వివరించారు.

పనులు చేస్తున్న సిబ్బంది

వెంపరాలలో లోపించిన పారిశుద్ధ్యం

మండలంలోని వెంపరాలలో పారిశుద్ధ్య లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. నెల రోజుల క్రితం గ్రామంలో సుమారు 200 మంది విషజ్వరాల బారిన పడ్డారు. మెడికల్‌లో పీహెచ్‌సీ వైద్యాధికారులు శిబిరాలు నిర్వహించి, వైద్యం అందించారు. ఇంత జరిగినా.. ఇంకా గ్రామస్థుల్లో చైతన్యం కనిపించడం లేదు. మొంథా తుపాను ప్రభావంతో తిరిగి నీటి కుంటల్లో మురుగునీటి నిల్వలు ఉండగా ఉన్నాయి. రోడ్డు పక్కనే ఇవి దర్శనమిస్తున్నాయి. పంచాయతీ, వైద్యఆరోగ్యశాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాల్సి ఉంది. - న్యూస్‌టుడే, వెంపరాల (అద్దంకి)

బాగా మాట్లాడి.. బహుమతి సాధించి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం ఏకే అండ్ కే ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'విద్యార్థి జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. శాల కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల చంద్రశేఖరరావు, కార్యదర్శి అచ్యుత కిరణ్ కుమార్, కోశాధికారి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను క్రాంజ్ కుమార్, జస్వంత్‌రెడ్డి, ఎస్.కె.హుస్సేన్ ఫెట్టు, అక్కిరాజు శ్రీనివాసరావు, ఎడ్యుకేషన్ ఇన్‌ఛార్జి కైవసం చేసుకున్నారు. వీరికి ప్రిన్సిపల్ ఎస్.యాస్మిన్లక్ష్మి, నేరెళ్ల భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ఉషాకిరణ్, 'ఈనాడు' తరఫున జ్ఞాపికలు అందజేశారు. పాఠ గణేష్ కుమార్ పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో పాఠశాల ప్రతినిధులు

రూ.4.8 కోట్లతో రహదారుల నిర్మాణం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.4.8 కోట్లతో మండలంలోని చందలూరు-గంగవరం, రేణింగవరం-అలవలపాడు గ్రామాల మధ్య రహదారులు నిర్మించనున్నట్లు అధికార గద్దం హనుమంతరావు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం కొలతలు నమోదు చేసుకున్నారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు.

విద్యోన్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపండి

అనంతవరం, నూతనపుపాలెం (యద్దనపూడి), న్యూస్‌టుడే: గ్రామీణ విద్యోన్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మెరుగైన ఫలితాలు సాధించేలా బోధన సాగించాలని జిల్లా ఉప విద్యాధికారి గంగాధర్ కోరారు. మండలంలోని సూరవరపుపల్లె, అనంతవరం గ్రామాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి దస్త్రాలు పరిశీలించారు.

అవీ.. ఇవీ

ద్విచక్ర వాహన చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని ఎస్సై వినోద్‌బాబు అన్నారు. మండలంలోని రేణింగవరం కూడలిలో శిరస్త్రాణం ఆవశ్యకత వివరించేందుకు బైకు ర్యాలీ నిర్వహించారు.

అంగన్‌వాడీ ప్రాంగణంలో బోరు ఏర్పాటు

కొప్పరం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: కొప్పరం బీసీ అంగన్‌వాడీ కేంద్రంలో నీటి సౌకర్యం కల్పించేందుకు గ్రామ పంచాయతీ సహకారంతో ప్రజాప్రతినిధులు శుక్రవారం బోరు వేయించారు. సూపర్‌వైజర్ సుష్మ, స్థానిక గ్రాసులు బహూకరించారు. తెదేపా నేత గుంజి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు హనుమాయమ్మ, తిరుమల పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు 155 అర్జీలు

చీరాల, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో 155 అర్జీలు వచ్చినట్లు నాయకులు తెలిపారు. దీనిలో ఇళ్ల స్థలాల కోసం 110, పింఛన్లకు 25 అర్జీలు, ఇతర సమస్యల కోసం 20 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. పార్టీ మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, కౌన్సిలర్ గోలి జగదీష్, గూడూరి శివరామప్రసాద్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు, చినగంజాం, జె.పంగులూరు, బల్లికురవ, వేటపాలెం, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజలు సమన్వయంతో గ్రామాల్లో పచ్చదనం- పరిశుభ్రతను పెంపొందించేలా చర్యలు చేపట్టాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉన్నచోట ఆరోగ్యం ఉంటుందని మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు, చినగంజాం, జె.పంగులూరు, బల్లికురవ, వేటపాలెం ఎంపీడీవోలు వై.శ్రీనివాసరావు, అబిద్ జావెద్, శ్రీనివాసరావు, కె.ధనలక్ష్మి, కె.స్వరూపరాణి, కుసుమకుమారి, రాజేష్‌బాబు, డీఎల్‌డీవో పద్మావతి, పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. ఆయా మండలాల్లోని నాగరాజుపల్లి, గన్నవరం, పావులూరు, గొనసపూడి, పంగులూరు, జె.పంగులూరు, సాధుపాలెం, పోపాయపాలెం గ్రామాల్లో స్వర్ణ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అభియాన్‌పై కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్మికులకు థీమ్-5 శిక్షణ తరగతులు నిర్వహించారు. హరిత రాయబారులతో పరిసరాల శుభ్రత కార్యక్రమాలు చేశారు. తడి, పొడి చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రదర్శనలు నిర్వహించారు. అధికారులు, సర్పంచులు, నేతలు పాల్గొన్నారు.

మార్టూరు: నాగరాజుపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యాన్ని కల్పించి పచ్చదనాన్ని నెలకొల్పాలని పర్చూరు, కారంచేడు ఎంపీడీవోలు వి.ప్రద్యుమ్నకుమార్, నేతాజీలు సూచించారు. శుక్రవారం పర్చూరు మండలం నూతలపాడు, కారంచేడులో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

పంగులూరులో పరిసరాలు పరిశుభ్రం చేస్తున్న హరిత రాయబారులు

క్రీడా వికాస కేంద్రం.. నిరుపయోగం

న్యూస్‌టుడే, పందిళ్లపల్లి (వేటపాలెం)

గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు 2017లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి ఒక క్రీడా వికాస కేంద్రాన్ని మంజూరు చేశారు. నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారు. దీన్ని పందిళ్లపల్లిలోని ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో అదే ఏడాది మార్చి 23న పనుల కోసం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎట్టకేలకు గత ప్రభుత్వ హయాంలో దీన్ని గుత్తేదారు పూర్తి చేశారు. ఇందులో ఉడెన్ కోర్టు, శిక్షకులు ఉండేందుకు ప్రత్యేక గదులతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు ఉండేలా తీర్చిదిద్ది రంగులు వేసి, ప్రారంభానికి సిద్ధం చేశారు. కొన్నాళ్లుగా దీని గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఫలితంగా కేంద్రానికి వచ్చి ఏర్పాటు చేసిన తలుపులు, కిటికీల అద్దాలను సైతం గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారు. పంకాలు ఉన్నప్పటికీ ఉన్నాయి. మరుగుదొడ్లను ధ్వంసం చేశారు. దీన్ని ఇలాగే వదిలేస్తే ప్రభుత్వ ఆశయం నెరవేరని పరిస్థితి. అధికారులు దీన్ని బాగుచేసేందుకు చర్యలు చేపట్టాలని క్రీడాకారులు కోరుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా ఇటీవల శాప్ అధికారులు స్టేడియాన్ని పరిశీలించారు, మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

పందిళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన ఇండోర్ స్టేడియం

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

పర్చూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ తాలూకా యూనిట్ పర్చూరుకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేశారు. స్థానిక గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఉప కార్యపాలక ఇంజినీరింగ్ కార్యాలయంలో వివరాలను ఏపీఎన్జీవోస్ జిల్లా ఛైర్మన్ పి.నాగేశ్వరరావు, జిల్లా కన్వీనర్ బి.ప్రసాద్ ప్రకటించారు. ఈ యూనిట్ సంబంధించి 16 పదవులకు డిసెంబరు 11న ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల అధికారి జి.ఇస్మాయిల్ తెలిపారు. తాలూకా అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి ప్రేమ్‌చంద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేరాల అదుపునకు ప్రత్యేక శ్రద్ధ అవసరం

మార్టూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో నేరాల అదుపునకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన చోదకులకు అవగాహన కల్పించాలని చీరాల డీఎస్పీ బాపట్ల గోగినేని రామాంజనేయులు సూచించారు. మార్టూరు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నేరాల అదుపుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టేషన్ పరిధిలో నేరాలు, ట్రాఫిక్ నియమాలు, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ట్రాఫిక్ నియమాలపై వాహన చోదకులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం దస్త్రాలు పరిశీలించారు. మార్టూరు, సంతమాగులూరు సీఐలు మద్దినేని శేషగిరిరావు, వెంకట్రావు, పర్చూరు, సంతమాగులూరు, యద్దనపూడి, బల్లికురవ, మార్టూరు ఎస్సైలు జీవీ చౌదరి, పట్టాభి రామారావు, డి.రత్నకుమార్, కె.అమర్నాథ్, షేక్ సైదా, ఎస్సై బాషా పాల్గొన్నారు.

సమావేశంలో సీఐ, ఎస్సైలకు సూచనలిస్తున్న డీఎస్పీ గోగినేని

కార్యాలయాలకు వితరణ

కారంచేడు,న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల్లోని సిబ్బంది, కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం స్వర్లు గ్రామానికి చెందిన నల్లమల్లి నరసింహారావు కుర్చీలు, బీరువా, రిఫ్రిజిరేటర్లు భద్రపరుచుకునే ఇనుప ర్యాకులను శుక్రవారం వితరణగా ఇచ్చారు. సుమారు రూ.50 వేల విలువైన సామగ్రిని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేసినట్లు నరసింహారావు తెలిపారు. దాతను ఎంపీడీవో కె.నేతాజీ, డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహనరావు సన్మానించారు.

ప్రతిభ చూపి.. అర్హత సాధించి

క్రీడాకారులతో పాఠశాల ప్రతినిధులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

వేటపాలెం, న్యూస్‌టుడే: స్థానిక బీసీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కాటమరాజు రాష్ట్రస్థాయి కుస్తీ, చండు బోలో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మహ్మద్ నజీరా తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరఫున కర్నూలులో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపారని వ్యాయామోపాధ్యాయిని మమత చెప్పారు.

పందిళ్లపల్లి(వేటపాలెం), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తమ పాఠశాలకు చెందిన ఎన్.సందీప్ హైజంప్, ఎ.పూజిత 'హేమర్‌త్రో'కి ఎంపికైనట్లు స్థానిక జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని తల్లమ దీప్తి తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం ఒంగోలులో జరగ్గా తమ క్రీడాకారులు ప్రథమస్థానాన్ని సాధించారని చెప్పారు. ఈనెల 24న విసుకొండలో జరిగే పోటీలకు వీరు హాజరవుతారని వ్యాయామోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు, కర్ల నాగేశ్వరరావు తెలిపారు.

త్రైక్వాండోలో సత్తా

వేటపాలెం: రాష్ట్రస్థాయి త్రైక్వాండో పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన 41వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్ క్యొరుగి త్రైక్వాండో ఛాంపియన్ షిప్‌లో పండరబోయిన భానుతేజ 57 కిలోల విభాగంలో బంగారు, ఎస్‌కే షాహిద్ ఓవర్ 87 కిలోల్లో కాంస్యం, సి.హెచ్ అభిరాం రజత పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.జగదీష్‌బాబు చెప్పారు. వీరిని వివిధ విభాగాధిపతులు అభినందించారు.

విజేతలతో కళాశాల ప్రతినిధులు

తెదేపా కార్యకర్తల మృతికి నివాళి

దగ్గుబాడు (కారంచేడు), న్యూస్‌టుడే: దగ్గుబాడు గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త వరాన్ సుబ్బారాయుడు(60) గురువారం అర్ధరాత్రి మృతిచెందారు. ఆయన మృతికి తెదేపా నాయకులు నివాళులర్పించారు. గంగవరం గ్రామానికి చెందిన కౌతవరపు గిరిబాబు(50) అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, నేతలు హనుమంతురావు, వీరగంధం, శ్రీనివాసరావు, శివయ్య, బి.సుబ్బారావు, వీరాంజనేయులు, మార్కు, సారధి తదితరులు చిట్టిబాబు మృతదేహానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. వాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గంగవరం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: చిట్టిబాబు మృతి తెదేపాకు తీరనిలోటని మండల

దీపాలు వెలిగించి.. పోలిని పంపించి

తిమ్మసముద్రం (ఇంకొల్లు), బల్లికురవ, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు సందర్భంగా ఇంకొల్లు పరిసర గ్రామాల్లో శుక్రవారం పోలి పాడ్యమిని ఘనంగా నిర్వహించారు. మహిళలు అరటి దొప్పలలో ఏర్పాటు చేసిన దీపారాధనలతో పూజలు చేశారు. చెరువులు, కృష్ణమ్మ నీరు ప్రవహించే కాలువల్లో దీపాలు వదిలిపెట్టారు. తిమ్మసముద్రంలో భస్మంతో శివలింగార్చన చేశారు. బల్లికురవ మండలం కొణిదెన సమీపంలోని బ్రహ్మగుండం వద్ద గంగాపార్వతీ సమేత నాగలింగేశ్వరస్వామికి మహారుద్రాభిషేకం, బిల్వార్చన నిర్వహించారు. భక్తులు బ్రహ్మగుండంలో దీపాలు వదిలారు.

ఇంకొల్లు: భస్మంతో శివలింగార్చన

కొణిదెన నాగలింగేశ్వరస్వామికి ప్రత్యేక అలంకరణ

60 మంది కార్మికులకు సత్కారం

చినగంజాం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్రలో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గొనసపూడిలో సేవలందించిన 60 మంది పంచాయతీ ఒప్పంద కార్మికులకు గ్రామానికి చెందిన బీపీ పి-4 మార్గదర్శి, లాయిడ్ హెల్త్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ విక్రం నారాయణరావు, ఆయన సతీమణి, సర్పంచి లక్ష్మీ దీప్తి నిత్యావసరాలు సమకూర్చారు. వాటిని నారాయణరావు తండ్రి వెంకట్రావు అందజేశారు. 60 మందిని శాలువాలతో సత్కరించారు. నేతలు కొండ్రగుంట శ్రీహరిరావు, మండవి వెంకట్రావు, రాయపాటి అనుప్రసాద్, పొద సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.



ఒప్పంద కార్మికులతో విక్రం వెంకట్రావు, అధికారులు

రోడ్డు ప్రమాదంలో ఏఈకి తీవ్ర గాయాలు

అద్దంకి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో విద్యుత్తు ఏఈ(సాంకేతిక) వి.వి.కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు.. కొబ్బరి బొండాలు కొనుగోలు చేసిన కోటేశ్వరరావు ద్విచక్ర వాహనం వైపు వెళ్తున్నారు. ఇదే సమయంలో పట్టణంలోని భవానీ కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ గేటు ఎదురుగా గల మండలి దుకాణం వైపు వెళ్తున్నారు. ఇదే సమయంలో పట్టణంలోకి ప్రవేశిస్తున్న లారీని గమనించక వెనుకభాగంలో ఢీకొట్టారు. కిందపడిన ఆయన తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడ్ని ఆటోలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

కారంచేడులో ఇద్దరికి..

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడు పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని చీరాల వైపు వెళుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులు చీరాలలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై భాదరిషరావు తెలిపారు.

యువకుడిపై దాడి

ఎన్టీఆర్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ నగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఘర్షణలో యువకుడు బి.శ్రీనుకు గాయాలయ్యాయి. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు.. కాలనీలో నివసిస్తున్న బి.శ్రీనుపై అదే కాలనీకి చెందిన లోకేష్ పాత గొడవలను దృష్టిలో ఉంచుకుని కర్రతో దాడి చేశాడు. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో నివసించే 20 ఏళ్ల యువతి అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదైంది. ఇంటర్ వరకు చదువుకున్న ఆమె గడిచిన రెండు రోజులుగా ఇంటివద్దనే ఉంటోంది. పనులు చేయాలని ఆలోచనలో తల్లిదండ్రులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళా ఎస్సై జి.రాజ్యలక్ష్మి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

PUBLIC NOTICE
Under the instructions of my client M/s Shriram Finance Ltd., Chirala Branch, Bapatla District issue the following notice to the general public.
My client intends to grant loan to the applicant Janga Vajralu, W/o Yadla John Varakumar, R/o. 9-15-14/2, Church Compound Area, Perala, Chirala, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have verified my client the legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, agreements, court attachments, court disputes etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objections will not bind my client in this regard.
SCHEDULE: Present Bapatla District Registration, Old Prakasam District, Chirala Sub Registration, Chirala Municipality, Perala Village, in Sy.No. 326/16, Ward No. 9, Block No.7, T.S.No. 327, L.P.M.No. 1112, an extent of 54.3 sq.yards or 70.47 sq.meters of site in an extent of 620 sq.feet of RCC building, 100 sq.feet of ACC building constructed there in with Door No. 9-15-14/2, Assessment No. 1032019169, bounded by East: Property of Guddanti Ramesh - 67.06 feet, South: Municipal Road - 11.03 feet, West: Property settled to Janga Vijayamma Anandayolli - 67.06 feet, North: Property of Bikki Munivaramma - 11.04 feet
Sd/- M.S.S.PRASAD,
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole. Cell: 98856 29535

(c) eenadu

ఈ-నారీ.. లెక్కల్లో ఆరితేరి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది.. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఇతర రుణాలు మంజూరు చేసి ఆర్థిక తోడ్పాటునందిస్తోంది.. ఈ క్రమంలో సంఘాల లెక్కలను సరి చూసేందుకు ఈ-నారీ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది.. ఎంపికైన మహిళలకు బ్యాంకింగ్, రికార్డుల నిర్వహణ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు. గ్రామాల్లో వెలుగు సంఘాలను ఐక్యపై ఈ-నారీగా ఎంపికైన వారు పర్యవేక్షిస్తారు. ● పది సంఘాలకు ఒకరిని ఎంపిక చేసి గౌరవ వేతనం ఇవ్వనున్నారు. పది సంఘాల బాధ్యతలు నిర్వర్తిస్తారు. ● సభ్యులు పొదుపు చేసేలా, రుణ వాయిదాలు సక్రమంగా చెల్లించడం, రికార్డుల నిర్వహిస్తారు. ఈ నారీగా ఎంపిక కావాలంటే పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

జిల్లాలో మండలాలు	31
గ్రామైక్య సంఘాలు	1,247
పొదుపు సంఘాలు	35,643
సభ్యులు	3,70,419
ఈ నారీల నియామక లక్ష్యం	3564

శ్రీవారి సన్నిధిలో రాష్ట్రపతి ముర్ము

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అధికారులు, అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు రాష్ట్రపతి శ్రీవారి చిత్రపటాన్ని అందించారు. - ఈనాడు, తిరుపతి

అభయంకరి

తిరుచానూరు, న్యూస్‌టుడే: అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి గజవాహన సేవ వైభవంగా జరిగింది. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన గజవాహనంపై ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తీసుకొచ్చిన లక్ష్మీ కాసులహారాన్ని ధరించిన అమ్మవారు తిరువీధుల్లో ధగధగలాడారు. ఉదయం పల్లకీ వాహనంపై అమ్మవారు మోహినీ రూపంలో దర్శనమిచ్చారు. మధ్యాహ్నం అమ్మవారికి స్నపన తిరుమంజనం జరిగింది. వసంతోత్సవం నేత్రపర్వంగా సాగింది.

నేటి వాహనసేవలు
శనివారం ఉదయం 8.00 గంటలకు: సర్వభూపాల వాహనం
సాయంత్రం 4.20: స్వర్ణ రథోత్సవం
రాత్రి 7.00: గరుడ వాహనసేవ

కమలమ్మ మైసూర్‌పాకా.. మజాకా

కమలమ్మ మైసూరుపాకు పేరు వినగానే నోరూరిపోతుంది. రాజుల కాలం నుంచి ఈ మైసూరుపాకుకు ఎనలేని ఖ్యాతి. కమలమ్మ అనే మహిళ తొలుత ఈ మైసూరుపాకును తయారు చేయడంతో నేటికీ ఆమె పేరుతోనే విక్రయాలు సాగుతున్నాయి. వెంకటగిరి పోలేరమ్మ ఆలయం సమీపంలో వందల సంవత్సరాల కిందట ఆమె ఈ తీపి పదార్థం తయారు చేసి విక్రయించేవారు. ప్రముఖులు మొదలు కొని, విదేశాల్లోని వారు సైతం ప్రత్యేకంగా తయారు చేయించుకొని తీసుకెళ్తుంటారు. ప్రధానంగా జీడిపప్పు, చక్కెరను మెత్తగా చేసి, నెయ్యి పోసి సన్నటి మంటపై ఈ ప్రక్రియ చేస్తారు. జీడిపప్పుతో తయారు చేయడం వల్ల అద్భుతమైన రుచి వస్తోంది. - న్యూస్‌టుడే, వెంకటగిరి

కృతికా.. క్షమించమ్మా..!

● అనారోగ్య సమస్యల బారిన బిడ్డ ● తట్టుకోలేక చిన్నారి సహా తల్లి ఆత్మహత్య

ఆ పాపకేం తెలుసు..
ఆ ఆరోగ్య రక్కసి తనని ఆవహించిందని.. ఎంతో కాలం బతకనని.. అన్నీ తెలిసిన తల్లి బాధతో కుంగిపోతోందని.. చిట్టి తల్లిని తలచుకొని.. కొన్ని రోజులుగా తిండీ.. నిద్రకు దూరమైందని..

ఎప్పటిలాగే
తల్లి భుజాన ఎత్తుకుంటే.. ఆ బిడ్డ బోసినవ్వులు చిందించింది. అర్ధరాత్రి చీకట్లో వెళ్తుంటే అయోమయంగా చూసింది.. గుండెల నిండా బాధతో అమ్మ అడుగులు వేస్తుంటే.. చిన్నారి మాత్రం గర్వంగా చూస్తూ ముందుకెళ్లింది..

కానీ ఒక్కసారిగా..
కృతికా క్షమించమ్మా అంటూ తల్లి మాట వినిపించింది.. చల్లని నీటిలో మునిగి వణికిపోయింది.. క్షణాల్లోనే ఊపిరాడక ఉక్కిరిబిక్కిరైంది.. అమ్మా.. అమ్మా అంటూ.. తల్లితో పాటు ప్రాణాలు వదిలేసింది..

ఆదిలక్ష్మి

ఈ హృదయ విదారక ఘటన చౌడేపల్లి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి. వెంగళపల్లెకు చెందిన నరసింహులు కుమార్తె ఆదిలక్ష్మి(37) సోమల మండలం ఆవులపల్లె సచివాలయంలో ఏఎన్ఎంగా చేసేవారు. మూడేళ్ల క్రితం మదనపల్లె ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గాజులవారిపల్లె గ్రామస్థుడు గంగాధర్‌తో వివాహమైంది. వీరికి తొమ్మిది నెలల క్రితం కృతిక జన్మించింది. పుట్టుకతోనే చిన్నారికి అనారోగ్య సమస్యలు తలెత్తాయి. నరాల బలహీనత, బరువు పెరగకపోవడంతో పలు ఆసుపత్రులకు తల్లిదండ్రులు తీసుకెళ్లారు. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో తల్లి ఆదిలక్ష్మి నిత్యం మదనపడుతూ మనస్తాపానికి గురైంది. గురువారం రాత్రి బిడ్డతో కలిసి గ్రామ సమీపంలోని చెక్‌డ్యామ్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆదిలక్ష్మి మూడ్రోజులుగా చెక్‌డ్యామ్ వైపు వెళ్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఎందుకు వెళ్తుందో తెలియక ఎవరూ పట్టించుకోలేదు.

- న్యూస్‌టుడే, చౌడేపల్లి

జిల్లాలో సిట్ ప్రకంపనలు

వైకాపా హయాంలోని కుంభకోణాలతో దెబ్బతిన్న ప్రతిష్ఠ

ఈనాడు-తిరుపతి: ఆధ్యాత్మిక క్షేత్రాలతో ప్రశాంతంగా కనిపించే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక పలు వివాదాలు తలెత్తాయి. జగన్ బాబాయి వైవీ సుబ్బారెడ్డి తితిదే ఛైర్మన్‌గా ఉన్న సమయంలో తిరుమల లడ్డూ, ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరా అయింది. పరకామణిలో చోరీ చేసిన రవికుమార్ అనే వ్యక్తిని దాతగా చూపి అతని ఆస్తులు తితిదేకు రాయించి కేసు రాజీ చేసిన వ్యవహారం వివాదాస్పదమైంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణంలోనూ వైకాపా నేతలు మిథున్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మోహిత్‌రెడ్డి ప్రమేయం ఉందని తేలడంతో జిల్లా ప్రతిష్ఠ మంటగలిసింది.

తిరుమలలోని సీసీ కెమెరా కేంద్రాన్ని పరిశీలించడానికి వస్తున్న సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యనార్ (పాత చిత్రం)

పరకామణిలో దొంగ దొరికినా వదిలేసి..

భక్తులు స్వామికి సమర్పించే కానుకలను పరకామణిలో లెక్కిస్తుంటారు. ఈ విధులు నిర్వర్తించే ఉద్యోగి రవికుమార్ రూ.72 వేల విలువైన విదేశీ కరెన్సీని 2023 ఏప్రిల్ 29న దొంగిలించారు. నాటి ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సెప్టెంబరు 9న అనూహ్యంగా ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తే కేసు ఉపసంహరించుకోవడం చర్చనీయాంశమైంది. దొంగను వదిలేసి రూ.14 కోట్ల విలువైన అతని ఆస్తులను తితిదేకు రాసిచ్చారని బోర్డులో తీర్మానం చేశారు. సిట్ విచారిస్తున్న ఈ కేసులో ఈ నెల 6న అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మాజీ ఏవీఎస్వో 13న హత్యకు గురయ్యారని ప్రాథమికంగా నిర్ధారించారు.

కల్తీ నెయ్యితో తలవంపులు

వైకాపా చేతికి పాలనా పగ్గాలు వచ్చిన తర్వాత వైవీ సుబ్బారెడ్డిని తితిదే ఛైర్మన్‌గా నియమించారు. 2019కు ముందు కఠినతరంగా ఉన్న నెయ్యి టెండర్ నిబంధనలను సరళతరం చేశారు. దీంతో అనామక కంపెనీలూ తిరుమలకు నెయ్యి సరఫరా చేయవచ్చని భావించాయి. ఉత్తరాఖండ్‌లోని భోలేబాబా ఓర్గానిక్ డెయిరీ ఇలానే ప్రవేశించింది. 2022 ఆగస్టులోనే మూడు డెయిరీలు కల్తీ నెయ్యి తితిదేకు పంపిస్తున్నాయని తేలినా వాటిని వైవీ సుబ్బారెడ్డి పక్కన పెట్టలేదు. ఐదేళ్లలో రూ.251.53 కోట్ల విలువైన 68 లక్షల కిలోల నకిలీ నెయ్యి భోలేబాబా సంస్థ తిరుమలకు సరఫరా చేసింది. ఇందులో ఇద్దరు తితిదే ఉద్యోగులకూ ప్రమేయం ఉందని విచారణలో తేలింది. ఈ అంశంతో రాష్ట్రానికి తలవంపులు వచ్చినట్టయింది.

మద్యం విధానానికి రూపకల్పన ఇక్కడే..

జగన్ హయాంలో మద్యం పాలసీని జిల్లాకే చెందిన వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి, ఆ పార్టీలోని మరో కీలక నేత విజయసాయిరెడ్డి, మరికొందరు రూపొందించినట్లు సిట్ విచారణలో స్పష్టమైంది. అడిగిన కమీషన్ చెల్లించేందుకు అంగీకరించిన కంపెనీలకే ఎంపీ మిథున్‌రెడ్డి ఆర్డర్లు ఇచ్చారని నిగ్గు తేల్చారు. నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ఆయన తన గుప్పిట్లోకి తీసుకున్నారని విచారణలో వెల్లడైంది. మద్యం ముడుపులతో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన కుటుంబసభ్యులు కొనుగోలు చేసిన రూ.63.72 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేశారు. వైకాపా హయాంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకే చెందిన నారాయణస్వామి ఉండటం గమనార్హం.

రెవెన్యూ తప్పిదం.. రైతులకు శాపం

16,500 మందికి అన్నదాత సుఖీభవ దూరం

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖ తప్పిదంతో జిల్లాలో 16,500 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి దూరమయ్యారు. గత వైకాపా ప్రభుత్వం లోపాలమయంగా చేపట్టిన రీసర్వే వారికి చిక్కులను తెచ్చి పెట్టింది. రీసర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని కూటమి ప్రభుత్వం ఆదేశించినా.. అధికార యంత్రాంగం దృష్టిసారించకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు.

● సాగు పెట్టుబడి సాయంగా రాష్ట్ర ప్రభుత్వం ఏటా అన్నదాత సుఖీభవ పథకం పేరుతో రూ.14 వేల చొప్పున రైతులకు అందజేస్తోంది. ఖరీఫ్, రబీ సీజన్లకు ముందు రూ.5 వేల చొప్పున, జనవరిలో రూ.4 వేల చొప్పున జమ చేస్తోంది. ఈ క్రమంలో రబీకి సంబంధించి ఈ నెల 19న రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 2,05,753 మంది రైతులకు రూ.102.88 కోట్లు జమ చేసింది. రీసర్వే తప్పిదాలతో పట్టాదారు పాసుపుస్తకానికి ఆధార్ తప్పుగా నమోదు, ఒక ఆధార్‌కు రెండు మూడు పట్టాదారు పుస్తకాల అనుసంధానం, ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతరుల ఆధార్ నంబరు నమోదు, సంయుక్త ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్) తదితర సమస్యలు రైతులను వెంటాడుతూనే ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

పురాతన బావికి పూర్వకళ

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి శుక్రవారపు తోటలో ఉన్న వందల ఏళ్ల నాటి బావి ఇది. ఆ రోజుల్లో అమ్మవారి అభిషేకానికి, భక్తులకు ఇచ్చే తీర్థంగా ఈ నీటినే ఉపయోగించే వారు. తరువాత బావి ఎండిపోవడంతో.. కొన్నాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. పునర్నిర్మాణం చేపట్టి పూర్వ వైభవం తీసుకొచ్చారు. ఇప్పుడు 365 రోజులూ నిండుకుండలా ఉంటుంది. అమ్మవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో బావికి రంగులు వేయడంతో కొత్త కళ సంతరించుకుంది. శుక్రవారపు తోటలో మొక్కలకు ఈ నీటినే వినియోగిస్తున్నారు.

- ఈనాడు, తిరుపతి

కాంబోడియాలో శిక్షణ.. ఇక్కడ భక్షణ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పంథాలు ఎంచుకుంటూ అమాయకులను మోసం చేస్తూనే ఉన్నారు. రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. కాంబోడియాలో శిక్షణ తీసుకొని.. ఇక్కడ వల విసురుతున్నారు. మ్యూల్ ఖాతాలోకి దోచిన సొమ్ము మళ్లించి తప్పించుకుంటున్నారు.

అలాంటి వారిపైనే దృష్టి

విశ్రాంత ఉద్యోగులు, పిల్లలు విదేశాల్లో ఉన్న వారిపైనే సైబర్ నేరగాళ్లు దృష్టి పెడుతున్నారు. కాంబోడియాలో శిక్షణ పొంది వచ్చిన వారు దేశంలోని వివిధ శాఖల నుంచి ఇలాంటి వారి వివరాలు, ఆర్థిక స్థితిని తెలుసుకొని వల విసురుతున్నారు. వారి ఖాతాల నుంచి మ్యూల్ ఖాతాలకు జమ చేసి.. అక్కడ నుంచి ఆన్‌లైన్ గేమింగ్ ఆటలో గెలిచిన వారికి ఈ డబ్బును జమ చేస్తున్నారు. ఆన్‌లైన్ గేమింగ్ డిపాజిట్ సొమ్మును సైబర్ నేరగాళ్లు చైనా నుంచి దర్జాగా తీసుకుంటున్నారు.



ఉద్యోగం పేరుతో వల

కాల్ సెంటర్‌లో ఉద్యోగం, మంచి జీతం అని తెలుగు యువతకు ఎర వేసి కాంబోడియా దేశానికి రప్పిస్తున్నారు. వారితోనే తెలుగు ప్రజలను బుట్టలో వేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన కోటిబాబు ఇలాగే శిక్షణ తీసుకొని తిరిగొచ్చారు. గుర్తు తెలియని, చనిపోయిన వారి (మ్యూల్ ఖాతాలు) పేరిట కరెంటు ఖాతాలు తెరిచి.. ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కాంబోడియాలో నేరగాళ్లకు కొట్టేసిన సొమ్మును పంపిస్తున్నారు. ప్రతీ లావాదేవీపై కమీషన్ తీసుకుంటున్నట్లు ఇటీవల తిరుపతి పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆరు నెలల కిందట విశాఖకు చెందిన ఓ వ్యక్తి కాంబోడియా నుంచి విజయవాడకు వచ్చి.. తమ్ముడు, వారి స్నేహితులతో కలసి తిరుపతికి చెందిన ఓ ఉపాధ్యాయుడిని డిజిటల్ అరెస్టు పేరిట బెదిరించి రూ.కోట్లు కాజేశారు. తరువాత కీలక నిందితుడు మినహా అతడి సోదరులు అరెస్టయ్యారు.

శబరిమల యాత్రకు 74 ట్రిప్పులు



'న్యూస్‌టుడే'తో చిత్తూరు డీపీటీవో రాము



చిత్తూరు జిల్లాలో ఆర్టీసీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం.. సీజన్ ఆధారంగా ముందుకు సాగుతూ ఆర్టీసీ ఆదాయమే లక్ష్యంగా శ్రమిస్తున్నామని చిత్తూరు డీపీటీవో రాము తెలిపారు.. ఏటా ఉమ్మడి జిల్లా నుంచి శబరిమలకు పెద్దఎత్తున భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్తున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లు.. తీసుకున్న చర్యలపై ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

శబరిమల యాత్ర ప్రారంభం కావడంతో జిల్లాలో 27 సూపర్ లగ్జరీ బస్సులు కేటాయించాం. అక్కడికి వెళ్లే ఆర్టీసీ బస్సులకు పన్ను మినహాయింపు, పార్కింగ్, డ్రైవర్లు, సిబ్బందికి వసతి సదుపాయాలు, ఇతర సాయం కోసం కేరళ ఆర్టీసీ ఛైర్మన్, ఎండీ ప్రమోజ్ శంకర్‌తో పాటు కమిషనరు నాగరాజు, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు ప్రశాంత్‌ను సంప్రదించాం. వారు సానుకూలంగా స్పందించారు.

ముందస్తు బుకింగ్..

శబరిమల యాత్రకు గతేడాది ఆర్టీసీ బస్సులు 45 ట్రిప్పులు తిరిగితే.. ఈ ఏడాది 74 ట్రిప్పులు లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇప్పటికే 37 ట్రిప్పులు ముందస్తుగా బుక్ చేయగా వాటిలో 14 ట్రిప్పులు పూర్తయ్యాయి. మిగిలినవి తేదీల ఆధారంగా శబరిమలకు పంపనున్నాం. జనవరి 14 వరకు యాత్ర కొనసాగనుంది.

మేల్‌మరువత్తూర్‌కు సైతం..

తమిళనాడులోని మేల్‌మరువత్తూరుకు డిసెంబరు 15 నుంచి యాత్ర మొదలుపెట్టనున్నారు. ఈ యాత్ర కోసం ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇక్కడకు 92 ట్రిప్పులు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేశాం.

- న్యూస్‌టుడే, చిత్తూరు(కొంగారెడ్డిపల్లి)

చూసొద్దాం చంద్రగిరి కోట

విజయనగర రాజుల పరిపాలనలో నాలుగో రాజధానిగా చంద్రగిరి రాయలవారికోట విరాజిల్లింది. అప్పట్లో శ్రీకృష్ణదేవరాయలు తిరుమల శ్రీవారి సందర్శనార్థం రాయలవారి కోటను విడిది చేసుకుంటూ శ్రీవారి మెట్టుమార్గంలో ఏడు పర్యాయాలు నడచివెళ్లి మొక్కులు తీర్చుకున్నారని చరిత్ర చెబుతోంది. ఈ కోటను 1640లో నిర్మించారు. అర్ధ చంద్రాకారంలో కొండ అడుగు భాగంలో దీన్ని నిర్మించడంతో చంద్రగిరి దుర్గం అని పిలిచేవారు. దీన్ని మరింత అభివృద్ధి చేస్తే తిరుమలకు వచ్చే భక్తులకు మరో సందర్శన ప్రాంతంగా మిగులుతుంది. 2018 జూన్‌లో రాజమహల్ దర్బార్ హాల్‌పై పిడుగుపడటంతో అద్భుత రూపవాణి మూగబోయింది. దీనికి మరమ్మతులు చేయాలి. - న్యూస్‌టుడే, చంద్రగిరి

సంకల్ప్ దీక్షబూనుదాం

ఇంటర్‌లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రతివిద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యంగా.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 'సంకల్ప్' దీక్ష చేపట్టారు. అందుకు తగ్గట్లుగా అధ్యాపకులు అధిక సమయం వెచ్చించి శ్రమిస్తున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. అన్ని కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వందరోజుల కార్యాచరణను పక్కాగా అమలుచేస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే సిలబస్ దాదాపుగా పూర్తిచేశారు. ప్రైవేట్ కళాశాలల్లోనూ వందశాతం ఉత్తీర్ణత సాధించేలా సూచనలు చేస్తున్నామని, సంకల్ప్‌తో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఆర్ఐవో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

ప్రత్యేక తరగతుల్లో చంద్రగిరి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు

● అధ్యాపకులు ప్రతి రోజూ సాయంత్రం కళాశాల ముగిసిన తర్వాత గంట నుంచి రెండుగంటల పాటు విద్యార్థులకు పునశ్చరణ, సందేహాల నివృత్తి, మంచి మార్కులు సాధించేందుకు ఎలా చదవాలో అవగాహన కల్పిస్తున్నారు.

● నిత్యం స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులు ఎందులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ప్రగతి సాధించేలా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు.
● విద్యార్థులను ఏ, బీ, సీ, డీ విభాగాలుగా విభజించి చివరి రెండు గ్రేడుల్లో ఉన్నవారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

● జిల్లాలోని కళాశాలలు: ప్రభుత్వ 31, ప్రైవేటు 136 ● విద్యార్థులు ప్రథమ 14,737, ద్వితీయ 14,590

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అప్లికేషన్ డెవలపర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ కేంద్రంలో అప్లికేషన్ డెవలపర్ శిక్షణకు ఈ నెల 28వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ చంద్రమౌళి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. వివరాలకు 63009 54441 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సర్వదర్శనానికి 10 గంటలు



తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. గురువారం శ్రీవారిని 66,839 మంది దర్శించుకున్నారు. రూ.4.61 కోట్ల హుండీ కానుకలు లభించాయి. ● తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 18 వేల టోకెన్లు జారీ చేశారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

నాడార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబర్ 2025, శనివారం) రేపు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

శ్రమజీవుల కుటుంబాల్లో వెలుగులు

ఆర్థిక భరోసా కల్పిస్తూ చర్యలు

పుత్తూరులో వ్యర్థాలు తొలగిస్తున్న కార్మికుడు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల చిరుద్యోగుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపింది.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చాలీచాలని వేతనాలతో కార్మికులు చాలా ఇబ్బందులు పడ్డారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని పలుమార్లు రోడ్డెక్కారు.. అయినా ప్రయోజనం లేకపోయింది.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వీరి సేవలు గుర్తించి వేతనాల పెంపుతో పాటు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేలా చర్యలు చేపట్టడం గమనార్హం.

వినతులు బుట్టదాఖలు..

2019లో అప్పటి వైకాపా ప్రభుత్వం కార్మికులను ఆప్కాస్ పరిధిలోకి చేర్చింది. వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరం చేసింది. పలు నిబంధనల కారణంగా ప్రభుత్వాలు అందించే ఆర్థిక ప్రయోజనాలు వీరి దూరమయ్యాయి.

ఒక్కో ఉద్యోగికి గతంలో రూ.15 వేలు జీతం ఇచ్చేవారు. ఇందులో మినహాయింపులు పోను రూ.13,074 మాత్రమే వచ్చేది. కొవిడ్ సమయంలో ప్రజారోగ్య కార్మికులకు అదనంగా రూ.6వేలు పెంచి ఇచ్చారు. తమకు వేతనాలు పెంచాలని సాంకేతిక, సాంకేతికేతర ఉద్యోగులు కోరినా నాటి ప్రభుత్వం వారి వినతులు బుట్టదాఖలు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక సాంకేతిక ఉద్యోగులకు ఈ ఏడాది ఆగస్టు నుంచి రూ.3 వేలు, సాంకేతికేతర ఉద్యోగులకు రూ.3500 వేతనం పెంచింది. యాక్సిస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకుని శూన్య ఖాతాలు ప్రారంభించింది. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకుంది. ఫలితంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 4,500 మందికి ప్రయోజనం చేకూరనుంది.

ఇవీ ప్రయోజనాలు..

- కార్మికులు, చిరుద్యోగులు దురదృష్టవశాత్తూ చనిపోతే రూ.2 లక్షల సాయం అందుతుంది.
- వారి పిల్లలు చదువుకునేందుకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఇద్దరికి రూ.8 లక్షలు ఇవ్వనుంది.
- ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.20 లక్షల పరిహారం ఇస్తుంది.
- రూ.4లక్షల వరకు రుణ సాయం అందేలా చర్యలు తీసుకుంటారు.

మహిళాశక్తిని చాటి చెప్పాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: మహిళలు స్వయం శక్తితో ప్రగతి సాధించాలని సీఎం చంద్రబాబు సతీమణి ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం శాంతిపురం మండలం నడింపల్లిలో ఏర్పాటు చేసిన మహిళలతో ముఖాముఖి సభలో ఆమె ప్రసంగించారు. కుప్పం నియోజకవర్గంలో మహిళల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వంతో పాటు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చేయూత అందిస్తున్నామని తెలిపారు.

ఆర్టీసీ బస్సులో మహిళలతో ముచ్చటిస్తూ..

శివపురంలోని స్వగృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరణ అనంతరం.. ఆర్టీసీ బస్సులో [illegible] పెద్ద చెరువు వరకు ప్రయాణించిన భువనేశ్వరి మహిళలతో ముచ్చటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కుటుంబాల ఆర్థికాభివృద్ధి అడిగి తెలుసుకున్నారు. [illegible] ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, పీఎంకే ఉడా చైర్మన్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'న్యాయస్థానాలపై జగన్‌కు గౌరవం లేదు'

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు న్యాయస్థానాలపై గౌరవం లేదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. చట్టాల్లోని లొసుగులను తనకు అనుకూలంగా చేసుకుని తనపై ఉన్న కేసులను సాగదీయడంలో ఆయన సిద్ధహస్తుడని విమర్శించారు. న్యాయస్థానానికి చేరుకుని బల నిరూపణ చేయడం ఆయన అహంభావానికి నిదర్శనమన్నారు. ఇలాంటి ఘటనలను కోర్టులు ప్రత్యేకంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆలస్యమైనా అక్రమాస్తుల కేసులో జగన్ జైలుకెళ్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

ఈ అవ్వను పట్టించుకోరా..!

తమిళనాడులోని పాండియంబాకానికి చెందిన చందామరైను పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆటోలో తీసుకొచ్చి వదిలేశారు. ఆమె కాలికి పెద్ద గాయమై ఉండటంతో నడవలేని స్థితిలో ఉంది. ఆర్టీసీ డిపో మేనేజరు మహేంద్ర మానవతా దృక్పథంతో 108లో ఆమెను వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో చలి తీవ్రత అధికంగా ఉందది. ఆమెను అనాథ ఆశ్రమాల నిర్వాహకులు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

–న్యూస్‌టుడే, పుత్తూరు

అమ్మే దారి 'చూపు'

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం పల్లకీ సేవ జరిగింది. మోహిని అవతారంలో ఉన్న అమ్మవారిని నవజీవన్ అంధుల పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు దర్శించుకున్నారు. వీరిలో కొందరికి పాక్షికంగా, మరికొందరికి పూర్తిగా చూపులేదు. **-ఈనాడు, తిరుపతి**

వాహనాల మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి పథకం ద్వారా సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ వాహనాల మంజూరుకు ఎస్సీ నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విక్రమ్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మూడు వాహనాలు మంజూరు చేస్తామని, ఒక్కో యూనిట్ విలువ రూ.31,67,326 కాగా అందులో రాయితీ రూ.14,16,831, రుణం రూ.17,50,494 అని వివరించారు. సఫాయి కర్మచారీ వృత్తిలో ఉన్న షెడ్యూల్డు కులాలకు చెందిన వారు అర్హులని, ఐదుగురు గ్రూపు సభ్యులకు ఈ వాహనాలు మంజూరు చేస్తారని, అందులో ఒకరు ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని స్పష్టం చేశారు. ఆసక్తిగల వారు ఈ నెల 27 లోగా నేరుగా గానీ, పోస్టు ద్వారా గానీ కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ భవనంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు 91007 56863 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

పేద బిడ్డలకు.. శుద్ధ జలం

సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు యంత్రాలు ● మొదటి విడతగా జిల్లాలో ఏడు ఎంపిక

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. శుద్ధజల యంత్రాలను ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే సంక్షేమ వసతి గృహాల్లో రూ.8.63 కోట్లు, సీఎం ప్రత్యేక నిధి నుంచి రూ.3 కోట్లు మొత్తం రూ.11.63 కోట్లతో వసతులు కల్పించారు.

గత ఐదేళ్ల వైకాపా పాలనలో వసతిగృహాల్లో కనీసం చిన్నపాటి మరమ్మతులు చేయలేదు. నాడు-నేడు ద్వారా మరమ్మతులు చేస్తామని చెబుతూనే ఐదేళ్లు గడిపేశారు. నిర్వహణ ఖర్చులు కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టారు. చిత్తూరు జిల్లాలో 57 సాంఘిక సంక్షేమ వసతిగృహాలు ఉన్నాయి. విద్యార్థులకు శుద్ధజలం లేక.. క్యాన్ల ద్వారా తెచ్చుకోవాల్సిన పరిస్థితి. గతంలో అప్పుడెప్పుడో ఎంపీ నిధులతో ఇచ్చిన ఫిల్టర్లు మూలనపడ్డాయి. కుప్పం, పలమనేరు, చిత్తూరులో కొన్నింటిలో దాతలు ఇచ్చిన ఆర్వో నీటిశుద్ధి యంత్రాలు పనిచేస్తున్నాయి. కొన్నిచోట్ల బోరు నీటినే తాగి పాఠశాల, కళాశాలకు వెళ్తున్నారు. వసతిగృహ వార్డెన్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి శుద్ధ నీరు తాగే పరిస్థితి. జిల్లాలోని ఆరు వసతిగృహాల్లో మాత్రమే శుద్ధజల యంత్రాలు ఉండగా. . 51 వసతిగృహాల్లో విద్యార్థులు ఇక్కట్లు పడాల్సి వస్తోంది.

శుద్ధజల యంత్రం

ఎంపికైనవి ఇవే..

మొదటి విడతగా రాష్ట్రంలో 311 వసతి గృహాల్లో ఒక్కో యంత్రాన్ని రూ.2 లక్షలతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో జిల్లాలో ఏడు వసతిగృహాలు ఎంపిక కాగా, వాటిలో చిత్తూరు బాలికల వసతిగృహాలు 1, 2, కొనమాసనపల్లి బాలుర వసతిగృహం, వీకోట బాలుర, చిత్తూరు బాలుర, బాలికల కళాశాల వసతిగృహాలు, పుంగనూరు బాలికల వసతిగృహాలు ఉన్నాయి.

జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతిగృహాలు: 57 | ప్రీమెట్రిక్: 41 | పోస్టు మెట్రిక్: 16 | విద్యార్థులు: 3,500 మంది

'క్యూఎస్'లో వీఐటీకి 7వ ర్యాంకు

చెన్నై(వడపళని), న్యూస్‌టుడే: 'క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్'లో 2026 సంవత్సరానికి వేలూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీఐటీ)కి దేశవ్యాప్తంగా 7వ ర్యాంకు, అంతర్జాతీయంగా 352వ ర్యాంకు లభించింది. పర్యావరణ ప్రభావ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా 194వ స్థానంలో నిలిచి ప్రత్యేకత చాటుకుందని వర్సిటీ ప్రకటన విడుదల చేసింది. సస్టెయినబిలిటీని పరిగణనలోకి తీసుకుని ర్యాంకులను విడుదల చేసిందని వీఐటీ కులపతి డాక్టర్ జి.విశ్వనాథన్ పేర్కొన్నారు. సోషల్ ఇంపాక్ట్, గవర్నెన్స్, పర్యావరణ ప్రభావంలో వర్సిటీ అత్యంత ప్రతిభను కనబరుస్తోందని ఆయన అన్నారు. 2025లో అంతర్జాతీయ స్థాయిలో 396వ స్థానంలో ఉండగా 2026లో 352వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో రన్నరప్‌గా చిత్తూరు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతలుగా విశాఖపట్నం, అనంతపురం జిల్లా జట్లు నిలిచాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడగా చిత్తూరు జట్టు రన్నర్స్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. విజేతలకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈఓ లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు.

రాష్ట్ర జట్టు ఎంపిక: ఈ సందర్భంగా అండర్-14 బాలికల ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు. వీరిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి గానవి, నిఖిల, మోక్షరెడ్డి, స్టాండ్‌బై అమీమా ఉన్నారు.

బాలుర విభాగంలో రన్నర్స్‌గా నిలిచిన ఉమ్మడి చిత్తూరు జట్టు

EENADU Classifieds

BUILDING CONSTRUCTION

Hotel Building Plans Statutory Approvals Consultant Required for a high raise in 50 cents. Cont: 92824 05555

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఖాళీసైట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర:9703050098,7893233230.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి-కరకంబాడి-కడప NH సమీపం,తుడా అప్రూవ్ ఓపెన్‌ప్లాట్ సేల్. శ్రీకర గార్డెన్స్, ప్లాట్ నెం. 54 (55x31 అ॥) తూర్పుముఖం, 40 Ftరోడ్. 97014 63029.

LEASE/ RENT

GENERAL

తిరుపతి, చెర్లోపల్లి వద్ద HP పెట్రోల్ బంక్ ఎదురుగా 45x55 కొలతలు గల గోడౌన్ అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 94400 78441, 97097 97972.

CONSULTANCY

GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

తిరుపతి- జైనగర్‌లో బ్లిస్ హోటల్ వెనుక 60 అంకణముల 36x60 వేణి విశ్వవిహార్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ రెండు 2BHK బెడ్‌రూమ్స్ మిగిలిన 3 ఫ్లోర్‌లో విశాలమైన 23 అటాచ్ బాత్రూమ్స్‌తో రూమ్స్, పార్కింగ్‌తో హోమ్ స్టే, ఉమెన్స్ హాస్టల్‌కు తదితర వాటికి అద్దెకు కలదు. Cont: 99895 68666.

JOBS

SLN MARKETING Pvt. Ltd. Nagari Branch. Require Marketing Managers (6) (M/F) 15,000/- to 20,000/-. Cont: ✆ 95152 02700.

Gkey IT సొల్యూషన్ PVT Ltdలో పనిచేయుటకు Tele callers: 2No's కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ బేసిక్ కంప్యూటర్‌నాలెడ్జ్. లీలామహల్ సర్కిల్, తిరుపతి ✆9963830776

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ, తిరుపతి బ్రాంచ్ కొరకు. ✆ 98666 33988.

MGB బజాజ్ షోరూం తిరుపతి నందు టీంలీడర్స్ (M), వరదయపాళెం, పుత్తూరు, నగరి నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M)-6, టెలికాలర్ (F)-3 కావలెను జీతం: 12K-15K. ✆ 9154993869, 9246777877.

ACCOUNTING

Wanted Showroom incharge/Accounts incharge, Retired Person for store Incharge for Harsha Car Accessories Tirupati, more then 4years Exp in managing team. send resume to: harshaaccessorieshr@gmail.com, WhatsApp: 7330775454.

EENADU THE ee WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలి

చిత్తూరు (వ్యవసాయం): కష్టించి జీవిస్తున్న మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా సహకార శాఖ అధికారి లక్ష్మి కోరారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాత కలెక్టరేట్ ప్రాంగణంలో మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో 21 మత్స్య సహకార సంఘాలు ఉండగా.. సభ్యులు 1,200 మంది ఉన్నారన్నారు. ఈ సంఘాల బలోపేతంతోనే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు జి.వి.రత్నం మాట్లాడుతూ అర్హులందరికీ మత్స్య భరోసా ఇవ్వాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి రవికుమార్, లీడ్ బ్యాంకు మేనేజరు హరీష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్‌రెడ్డి, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ అమరావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సహకార శాఖ అధికారిణి లక్ష్మి

పల్స్‌పోలియోకు సన్నద్ధం కండి

చిత్తూరు(వైద్యవిభాగం): జిల్లాలో డిసెంబరు 21న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమానికి వైద్యాధికారులు సన్నద్ధంగా ఉండాలని డీఎంహెచ్‌వో సుధారాణి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె జూమ్ సమావేశంలో మాట్లాడారు.

ఈజీమార్టుపై దృష్టి సారించాలి

చిత్తూరు (జిల్లా పంచాయతీ): స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాదులు పెరిగేందుకు క్షేత్ర స్థాయి సిబ్బంది కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి ఆదేశించారు. డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో శుక్రవారం డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, ఇతర సిబ్బందితో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షలో ఆమె మాట్లాడారు.

నేషనల్ లైబ్రరీతో ద్రవిడ వర్సిటీ ఒప్పందం

కుప్పం గ్రామీణ: కోల్‌కతాలోని నేషనల్ లైబ్రరీతో ద్రవిడ విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు పరిశోధన, అభివృద్ధిలో సంయుక్త భాగస్వామ్యంతో ముందుకెళ్లవచ్చని వీసీ దొరస్వామి పేర్కొన్నారు.

బకాయిల చెల్లింపునకు చర్యలు చేపట్టాలి

చిత్తూరు కలెక్టరేట్: పింఛనర్లకు పీఆర్సీ, డీఏ బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ అన్నారు. చిత్తూరులోని పింఛనర్ల భవనంలో శుక్రవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు.

పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 2025 ఓటరు జాబితాను.. 2002 జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియలో బీఎల్‌వోలు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని డీఆర్‌వో మోహన్‌కుమార్ ఆదేశించారు.

పుట్టినరోజు వేడుకలకు వెళ్లొస్తూ..

● డివైడర్‌ను ఢీకొన్న కారు: యువకుడి దుర్మరణం

పవన్‌కుమార్ (పాత చిత్రం)

గుడిపాల, న్యూస్‌టుడే: చిత్తూరు-వేలూరు మార్గంలో ముట్టుకూరుపల్లె మలుపు వద్ద శుక్రవారం తెల్లవారుజామున కారు.. డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో పవన్‌కుమార్(28) దుర్మరణం పాలయ్యాడు. ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు.. తుమ్మిందపాళ్యం పంచాయతీ పెద్దిశెట్టిపల్లె గ్రామానికి చెందిన మాజీ సైనికుడు వరదరాజులు చిత్తూరు నగరంలో పెయింటింగ్ దుకాణం నిర్వహిస్తూ అక్కడే నివసిస్తున్నాడు. అతడి కుమారుడు పవన్‌కుమార్.. తమ గ్రామంలో స్నేహితుడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని మళ్లీ కారులో చిత్తూరుకు బయల్దేరాడు. ముట్టుకూరుపల్లె మలుపు వద్ద కారును అదుపు చేయలేక డివైడర్‌ను ఢీకొనడంతో అతడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

దహనక్రియలకు వచ్చివెళ్తూ.. కానరాని లోకాలకు..

ప్రమాదంలో తమిళనాడు వాసి దుర్మరణం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: దహనక్రియలకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో కుక్క అడ్డురావడంతో వ్యక్తి ప్రమాదానికి గురై తీవ్రగాయాలతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు. తమిళనాడు రాష్ట్రం కాట్పాడి జిల్లా పెరిమిట్టూరు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యంరెడ్డి(62).. మండలంలోని కుమ్మరపల్లెలో తన బంధువు దహనక్రియలకు గురువారం వచ్చాడు. అంత్యక్రియల అనంతరం తిరిగి సాయంత్రం స్వగ్రామానికి బయల్దేరాడు. ద్విచక్ర వాహనంలో వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తిని లిఫ్టు అడిగి ఆ వాహనం ఎక్కాడు. మార్గమధ్యలో నల్లసిద్ధనపల్లె వద్ద కుక్క అడ్డు రావడంతో కిందపడిపోగా అతడికి తీవ్రగాయాలయ్యాయి. అతడు చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని, వాహనం నడుపుతున్న గుర్తుతెలియని వ్యక్తి పరారయ్యాడని, మృతుడి కుమారుడు లోకేశ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

పాఠశాల పైకప్పు పెచ్చులూడి విద్యార్థులకు గాయాలు

చిన్నగొల్లపల్లె,(గుడుపల్లె), న్యూస్‌టుడే: పాఠశాల భవనం పైకప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడటంతో ఏడుగురు గాయపడ్డారు. ఈ ఘటన గుడుపల్లె మండలం కోడిగానిపల్లెలో శుక్రవారం చోటు చేసుకుంది. కోడిగానిపల్లె ప్రాథమిక పాఠశాల పలువురు విద్యార్థులు వరండాలో చదువుకుంటుండగా ఆ సమయంలో పైకప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడింది. ప్రమాదంలో ఆరుగురు స్వల్పంగా గాయపడగా.. మూడో తరగతి చదువుతున్న శాందినీ తలకు రక్తగాయమైంది. చికిత్స అందించినట్లు ఎంఈవో శ్రీదేవి తెలిపారు.

బెంగళూరు దోపిడీలో చిత్తపార అన్నదమ్ముళ్లు

● నగదుతో స్వగ్రామానికి వచ్చి పరారీ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: బెంగళూరు సౌత్ ఎండ్ కూడలిలో బుధవారం నగదు తీసుకెళ్తున్న ఓ బ్యాంకు వ్యాను నుంచి జరిగిన రూ.7.11 కోట్ల దోపిడీలో గుడిపాల మండలంలోని చిత్తపార గ్రామానికి చెందిన అన్నదమ్ముళ్ల పాత్ర వెలుగుచూసింది. ఈ ఘటనలో ఉన్న ఆరుగురిలో ఇద్దరిని ఈ గ్రామస్థులుగా నిర్ధరించి బెంగళూరు పోలీసులు శుక్రవారం సాయంత్రం చిత్తపారలో విచారించారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి రామదాసుకు రవి, రాకేష్ కుమారులు. వారు బెంగళూరులో స్థిరపడ్డారు. కొద్దికాలం క్రితం రామదాసు భార్య మృతి చెందడంతో స్వగ్రామానికి వచ్చేశారు. రవి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, అక్కడే విధుల నుంచి తొలగించిన ఓ కానిస్టేబుల్‌తో పరిచయం ఏర్పడింది. బ్యాంకు నగదు దోపిడీకి సలహా ఇవ్వడంతో రవి, అతడి తమ్ముడు రాకేష్.. దోపిడీకి పాల్పడినట్లు సమాచారం. కాజేసిన నగదు పెట్టెలను యూపీ రిజిస్ట్రేషన్ వాహనంలో స్వగ్రామానికి తెచ్చినట్లు కర్ణాటక పోలీసులు గుర్తించి ఇక్కడకు వచ్చారు. ఈ విషయం తెలియడంతో నిందితులు వాహనాన్ని వదిలేసి ఉడాయించినట్లు సమాచారం. తెచ్చిన నాలుగు నగదు పెట్టెల్లో రెండింటిని పగలగొట్టి నగదు తీసుకుని చిత్తపార నుంచి పల్లూరు వెళ్లే అటవీ మార్గంలోని కల్వర్టు వద్ద ఖాళీ పెట్టెలు పడేసి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి తండ్రి రామదాసును సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. చిత్తూరు వేలిముద్రల నిపుణులు, పోలీసు జాగిలం కార్లు వెళ్లిన మార్గాల్లో సోదాలు చేశారు.

సిగ్నల్ ఉండదనే..

భారీ దోపిడీకి పాల్పడిన నిందితులు చిత్తపార అటవీ ప్రాంతంలో సిగ్నళ్లు రావనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. చిత్తపార నుంచి వేలూరు, గుడియాత్తం, పలమనేరు, చిత్తూరుకు వెళ్లే మార్గాలు కలవడంతో పారిపోయేందుకు వీలుగా ఉంటుందని ఈ గ్రామాన్ని ఎంచుకున్నట్లు తెలిసింది. నిందితులు మరో వాహనంలో ఈ గ్రామం నుంచి వేలూరు వైపు వెళ్లినట్లు పోలీసులు సీసీపుటేజీ ఆధారంగా గుర్తించారు.

కూర్మానిపల్లిలో రూ.5 కోట్లు స్వాధీనం!

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: బెంగళూరు చోరీ కేసులో భాగంగా కర్ణాటక పోలీసులు కుప్పం మండలం కూర్మానిపల్లిలో శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన విశ్రాంత సైనికోద్యోగి నాగరాజు కుమారుడు నవీన్ ఇంట్లో భద్రపరిచిన రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

కాలమానపట్టిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, ఆలయ ఛైర్మన్ మణినాయుడు

కాణిపాకం ఆలయ దైనందిని ఆవిష్కరణ

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ కాలమానపట్టిక, దైనందినిని ఎమ్మెల్యే మురళీమోహన్, ఆలయ ఛైర్మన్ మణినాయుడు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఆవిష్కరించారు. స్వామి వారిని దర్శించుకుని అనంతరం వాటిని విడుదల చేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు పాల్గొన్నారు.

23న ఉచిత నేత్ర వైద్య శిబిరం

చిత్తూరు(సంతపేట): ఈ నెల 23న రాములవారిగుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జైన్ సంఘం కార్యదర్శి సుభాష్‌జైన్ శుక్రవారం కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు(గ్రామీణ): సమస్య: తుమ్మింద దళితవాడలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది.
- హరిప్రసాద్, గ్రామస్థుడు

సమాధానం: కాలువల్లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయిస్తాం. **-శ్రీనివాసులు, ఎంపీడీవో చిత్తూరు**

సమస్య: అనంతాపురం దళితవాడలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్డుపైనే దర్శనమిస్తున్నాయి.
-నితీన్‌రాజ్, గ్రామస్థుడు

సమాధానం: చెత్తాచెదారం తొలగించి పరిసరాలు శుభ్రం చేయిస్తాం. **-శ్రీనివాసులు, ఎంపీడీవో, చిత్తూరు**

న్యూస్‌టుడే, నింద్ర: సమస్య: నెట్టేరి ఎస్టీ కాలనీలోని ప్రధాన వీధిలో వర్షపు నీరు నిత్యం నిలిచి పారిశుద్ధ్యం లోపించి దోమలకు నిలయంగా మారింది. **-స్థానికులు**

సమాధానం: సిమెంటు రోడ్డు వేశాక పక్కన ఎత్తు పెంచడంతో ఆ పరిస్థితి నెలకొంది. సర్పంచి ద్వారా ఎంపీపీ నిధులను అడిగి రోడ్డు ఎత్తు పెంచుతాం.
-సతీష్, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: కట్టమంచి మైదా కర్మాగారం వీధిలో దోమల బెడద ఎక్కువగా ఉంది.
- స్థానికులు

సమాధానం: దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం.
- లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ

దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఐరాల: దివ్యాంగులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్

ఐరాల, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సామాజిక న్యాయం-సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు అందజేసేందుకు సహాయ పరికరాల గుర్తింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3,600 మందికి రూ. 4.5 కోట్ల విలువజేసే పరికరాలు వంద శాతం రాయితీతో అందిస్తారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైకల్యం కలిగిన వారిలో మనోధైర్యం నింపడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. డీఆర్‌డీఏ పీడీ బి.శ్రీదేవి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ విక్రమ్‌కుమార్‌రెడ్డి, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఆర్డీవో శ్రీనివాసులు, తెదేపా మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు పాల్గొన్నారు. **పూతలపట్టు:** ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తాను ఎప్పుడు ముందుంటానని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. భూ సమస్యలు, శ్మశానానికి దారి తదితర సమస్యలపై వినతులు వచ్చాయి. సమస్యలు తెలియజేసేందుకు వెళ్తే మండలాల్లో అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు.. ఎమ్మెల్యేకు విన్నవించారు. తెదేపా ఆయా మండలాల అధ్యక్షులు దొరబాబు చౌదరి, హరిబాబు నాయుడు, వెంకటేశ్వరచౌదరి, ధరణిప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు.

ఇంటి ముంగిట సేవలెన్నడో..?

● హోమ్ ట్రయాంగిల్ యాప్ అమలులో జాప్యం ● నేటికీ ప్రారంభం కాని సేవలు ● ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలం

చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

ఇంట్లోని ఎలక్ట్రానిక్, ప్లంబరింగ్ సంబంధిత వస్తువులు పాడైతే మరమ్మతుల కోసం ఇంటి ముంగిటే వృత్తిదారుల్ని తీసుకురావడానికి మెప్మా నిర్దేశించిన హోమ్ ట్రయాంగిల్ యాప్ కార్యక్రమం పూర్తిస్థాయి అమలులో జాప్యం చోటుచేసుకుంటోంది.. ఈ ప్రాజెక్టు జనవరిలో ప్రారంభమైనా అమలులో మాత్రం వెనకబడింది.. చేతివృత్తిదారుల సేవలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి ఉద్దేశించిన ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో అవగాహన కల్పించకపోవడంతో సేవలు ఇప్పటికీ ప్రారంభం కాలేదు.. మెప్మా అధికారుల చిత్తశుద్ధి, పర్యవేక్షణ లోపం కారణంగా నిర్లక్ష్యం చోటుచేసుకుంది.

సేవలు ఇలా..

పట్టణాల్లో ఇళ్లలోని పలు వస్తువుల మరమ్మతుల కోసం మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ రూపొందించి చేతి వృత్తిదారులతో ప్రజలకు సేవల్ని అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సర్వీస్ ప్రొవైడర్స్ పేరుతో వృత్తిదారుల గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి వివరాలను దరఖాస్తుల రూపంలో తీసుకుని యాప్‌లో పొందుపరిచి ఒక్క ఫోన్ కాల్ చేసిన వెంటనే ఇంటి వద్దకే పంపడమే ప్రాజెక్టు ముఖ్యోద్దేశం. పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ తరహా సేవల్ని పట్టణాలకూ విస్తరించడానికి చర్యలు చేపట్టారు. ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఏసీ, గీజర్, టీవీ, ఫ్రిజ్, వాషింగ్‌మెషీన్, బ్యూటీషియన్ తదితర వృత్తి నిపుణుల్ని గుర్తించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చారు. ఎన్ఎస్‌డీసీ, ఎస్‌డీసీ, ఎన్ఏసీ శిక్షణ సంస్థల ద్వారా అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను సైతం అందజేశారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన హోం ట్రయాంగిల్ సంస్థ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్‌లో సేవలకు శ్రీకారం చుట్టారు. హోం ట్రయాంగిల్ యాప్ సిద్ధం చేశారు. ఇక అంతే. అది అక్కడే నిలిచిపోయి ఒక్క అడుగు ముందుకు పడలేదు.

ప్రజలకు చేరక..

ప్రజలకు సకాలంలో వృత్తి నిపుణుల్ని ఇంటి ముంగిటకే పంపడమే కాక ఇటు వృత్తిదారులకు ఉపాధి అవకాశాలకు మెరుగు పరచడమే ముఖ్యోద్దేశంగా ఈ ప్రాజెక్టు చేపట్టారు. వృత్తిదారులకు నెలకు రూ. 15 వేల నుంచి రూ. 20 వేలు తగ్గకుండా ఆదాయాన్ని కల్పించడమే లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు చిత్తూరు నగరంలో 500 మందిని గుర్తించడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నా. 250 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చారు. వీరిని హోం ట్రయాంగిల్ యాప్‌లో రిజిస్టర్ చేయగా.. సంబంధిత యాప్ ద్వారా ఇప్పటివరకు ఒక్క ఫోన్ కాల్ సైతం రాకపోవడం కొసమెరుపు. ఈ యాప్‌పై ప్రజల్లో అవగాహన కల్పించలేదు. దీనిగురించి విస్తృత ప్రచారం చేపట్టకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింది. ఉన్నచోట నుంచే వృత్తిదారులను ఆన్‌లైన్ విధానంలో ఎంపిక చేసుకునే విధానంపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

అవగాహన కల్పిస్తాం..

చేతి వృత్తిదారుల సేవల కోసం ఏర్పాటు చేసిన హోం ట్రయాంగిల్ యాప్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు చేపడతాం.
- గోపి, సీఎంఎం, మెప్మా

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

పెనుమూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన సంఘ నాయకులతో కలిసి మండలంలో పర్యటించి సంతకాల సేకరణ, సంఘ సభ్యత్వ నమోదు చేపట్టారు. 2009 విద్యాహక్కు చట్టానికి సవరణ చేసి అంతకు ముందు వివిధ డీఎస్సీల ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. సంఘ నాయకులు జానకిరామ్, మణి, కుమారస్వామిరెడ్డి, గణపతి పాల్గొన్నారు.

రాచపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం మంగపతి

వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేసిన కరస్పాండెంట్ సదాశివం

ఉపన్యసించి.. బహుమతులు సాధించి

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా రాచపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల, గేటుపుత్తూరులోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'విద్యార్థులపై చరవాణి ప్రభావం' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో.. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పరిమళ, యశ్వంత్‌వర్మ, యువశ్రీ, హేమ్‌తేజస్, సంధ్య, ప్రసన్న విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్ఎం మంగపతి, కరస్పాండెంట్ సదాశివం బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వేలు, శ్రీలత, హమీద్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

విజేతలతో నగరపాలకోన్నత పాఠశాల హెచ్ఎం మోహన్, ఉపాధ్యాయులు

విజేతలతో కణ్ణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోమల, ఉపాధ్యాయులు

ప్రసంగించి.. విజేతగా నిలిచి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నగరపాలకోన్నత పాఠశాల హెచ్ఎం మోహన్ తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గిరింపేట నగరపాలకోన్నత పాఠశాలలో శుక్రవారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కావ్య, సహనా, లాశ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్ఎం ప్రశంసా పత్రం, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● కణ్ణన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపన్యాస పోటీలో ఫర్హానా, అయిషా, సుమియా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్ఎం కోమల బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పేదల సొంతింటి కల నిజం చేస్తున్నాం'

గృహనిర్మాణ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల నిజం చేయడానికి సీఎం చంద్రబాబు మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన గృహ మంజూరు పత్రాలు, రుణాల చెక్కులు, అంగన్‌వాడీ కేంద్రాల స్థాయి పెంపు పత్రాలు అందజేశారు. మెప్మా ద్వారా 1,996 మంది వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి రుణాలు రూ. 3,56,46,000 చెక్కు పంపిణీ చేశారు. కమిషనర్ కృష్ణారెడ్డి, హౌసింగ్ డీఈఈ భాస్కర్, సీడీపీవో ఇందిరా ప్రియదర్శిని, మెప్మా మేనేజర్ ఎన్.ప్రసాద్, బ్యాంకు ప్రతినిధులు, తెదేపా పట్టణ కార్యదర్శి శ్రీనివాసన్, టీఎన్‌టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతినాయుడు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణ పాల్గొన్నారు.

'నేను డబ్బులు తీసుకోను..'

'ప్రజా సమస్యల పరిష్కారంలో.. తన పేరు చెప్పి ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వకండి.. అలా ఇచ్చి ఎవరూ మోసపోవద్ద'ని ఎమ్మెల్యే భానుప్రకాష్ పేర్కొన్నారు. 'నేనూ డబ్బులు తీసుకోనని మీ ఎదుట చెబుతున్నా'అని అన్నారు. నగరి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ. 2 కోట్లు ప్రభుత్వం ఇస్తే, వాటిని ఖర్చు చేయకుండా ప్రస్తుత పాలకవర్గ సభ్యులు అడ్డుకుంటున్నారని, ప్రజలు గుర్తించాలని కోరారు.

ఇలా ఉంటే రోగాలు రావా..?

బసవాపల్లె గ్రామంలో తాగునీటి పైపు చుట్టూ మురుగు నీరు నిలిచి ఉంది. అక్కడే ఉన్న గ్రామ సచివాలయంలో అధికారులు పనిచేస్తున్నారు. ఎస్సీ కాలనీ నుంచి వచ్చే మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఇలా తాగునీటి పైపుల చుట్టూ కలుషిత నీరు నిలిచినా సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ముున్ముందు ఆ మురుగు పైప్‌లైన్‌లోకి ప్రవేశించి నీరు కలుషితం కాకముందే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుడిపాల**

వాలుతున్నా పట్టించుకోరా..?

స్థానిక ప్రాథమిక పాఠశాల పడమర వైపున్న ప్రహరీ కొంత భాగం బాగా దెబ్బతిని బాగా వాలిపోయింది. ఇది ఎప్పుడు పడిపోతుందో తెలియదు. నిత్యం ఇటుగా పాదచారులు, వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. ఫలితంగా అందరూ బిక్కుబిక్కుమని గడుపుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వడమాలపేట**

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

తాగునీటి పైపునకు మరమ్మతు

ఈనాడు స్పందన

బంగారుపాళ్యం-అరగొండ రహదారిలోని బాలుర ఎస్సీ వసతి గృహం ముందున్న తాగునీటి పైపు దెబ్బతిన్న సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సేతుమాధవ్ స్పందించారు. తగ్గువారిపల్లె పంచాయతీ కార్యదర్శిచే మరమ్మతు చేయించి నీటి వృథా అరికట్టారు. **-న్యూస్‌టుడే, బంగారుపాళ్యం**

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

సీసీరోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జగన్మోహన్, నాయకులు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యఇ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే జగన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఏడో డివిజన్ బాపూజీనగర్, 46వ డివిజన్ విజయలక్ష్మి కాలనీలో రూ. 28.9 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, కాలువలను ఎమ్మెల్యే ప్రారంభించారు. నగరాన్ని స్మార్ట్‌సిటీగా మార్చేందుకు రోడ్లు, కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తున్నట్లు స్పష్టం చేశారు. విలీన ప్రాంతాల అభివృద్ధికి శీతాకాల సమావేశాల్లో సీఎం, మున్సిపల్‌శాఖా మంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరనున్నామన్నారు. మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, టౌన్‌బ్యాంకు ఛైర్మన్ రమేష్‌నాయుడు పాల్గొన్నారు. ● లక్ష్మీనగర్ కాలనీలోని కార్యాలయంలో ప్రజా వినతులు స్వీకరించారు. అక్కడికి వచ్చిన వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. 74 వినతులు అందాయి. ● చిత్తూరు గ్రామీణ మండలం పెద్దశెట్టిపల్లికి చెందిన పార్టీ కార్యకర్త దేవరాల కల్యాణ్ మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలిపారు. **గుడిపాల:** వాగులు, కాలువలు, శిథిలావస్థకు చేరుకున్న వంతెనల స్థానాల్లో కొత్తవాటిని నిర్మించాలని ఎమ్మెల్యే జగన్మోహన్ కోరారు. బసవాపల్లె పంచాయతీ పరిధి కోలావూరు-సికె.పల్లె రోడ్డు, కల్వర్టు పరిశీలించారు. ● **చిత్తూరు విద్య:** ఉర్దూ మెటీరియల్‌ను ఎమ్మెల్యే జగన్మోహన్ ఆవిష్కరించారు. అంజుమన్ కమిటీ సభ్యులు అబ్దుల్ గని, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ రియాజ్, మైనార్టీ నాయకులు ముస్తాక్, గఫార్‌ఖాన్, మోహసిన్, అత్తార్, రూటా నాయకుడు మునీర్, ఏపీటీఎఫ్ నాయకుడు ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం

వినతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే థామస్

పెనుమూరు: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ ఉద్దేశమని ఎమ్మెల్యే థామస్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. మండల తెదేపా అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, తెలుగు మహిళ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు అరుణ, మాజీ సర్పంచి కృష్ణమూర్తి, ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి, తహసీల్దారు శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. **కార్వేటినగరం:** వడ్డిండ్ల గ్రామానికి సీసీరోడ్డు నిర్మాణానికి స్థల విషయమై మూడేళ్లుగా వివాదం నెలకొనడంతో సమస్య పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను.. ఎమ్మెల్యే థామస్ ఆదేశించారు. అధికారులు గ్రామస్థులు, రైతులతో శుక్రవారం చర్చించి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి రక్ష..
పెనుమూరు, న్యూస్‌టుడే, ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి రక్ష అని జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ వాసు అన్నారు. శుక్రవారం ఆయన చిత్తూరు డివిజన్‌లోని రైతు సేవాకేంద్రాల సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు కవిత, అంబిక, హరికృష్ణారెడ్డి, హనుమంతు, లక్ష్మి పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతతోనే అభివృద్ధి.. గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: సంపూర్ణ అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు మహ్మద్‌అజాద్ అన్నారు. శుక్రవారం ఆయన అక్కనగారిపల్లె, ఎట్టేరి కాలనీల్లోని వయోజన విద్యాకేంద్రాలను సందర్శించి అభ్యాసకులతో మాట్లాడారు. పర్యవేక్షకులు ఒబేద్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

పుత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లకండ్రిగకు చెందిన శతాధిక వృద్ధురాలు నల్లకుక్కల రాజమ్మ(102) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలాజీ, వెంకటేష్ నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సనాతన ధర్మాన్ని పాటించండి

ఆలయంలో ఉడిపి పీఠాధిపతి ఈషాప్రియ తీర్థస్వామి

నగరి, న్యూస్‌టుడే: ధర్మ పరిరక్షణలో భాగంగా గో సంరక్షణ, రైతుల సంక్షేమం, జానపద కళల అభివృద్ధితో పాటు సనాతన ధర్మాన్ని పాటించాలని ఉడిపి పీఠాధిపతి ఈషాప్రియ తీర్థ స్వామీజీ పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఆయన నగరిలోని శ్రీకన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం, శ్రీకామాక్షీ సమేత కరకంఠేశ్వర స్వామి ఆలయాలను శుక్రవారం సందర్శించి మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు. తమిళనాడులోని షోలింగర్ శ్రీనరసింహస్వామి ఆలయం నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రిపైనున్న కనకదుర్గమ్మ ఆలయం వరకు ఈ ఆధ్యాత్మిక యాత్ర సాగుతుందన్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి మర్యాదలు చేశారు. **అర్ధగిరి(తవణంపల్లె):** అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామిని ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి, దిగువమాఘం సమీప శివగిరి ఆశ్రమ నిర్వాహకులు అప్రమేయానంద స్వామి దర్శించుకున్నారు. అర్చకులు స్వాగతం పలికారు. దర్శనానంతరం శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మాజీ ఛైర్మన్ సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ద్విచక్ర వాహన చోరులకు ఆరు నెలల జైలు

నిందితులు జయకుమార్, లోకనాథన్

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల దొంగతనాల కేసులో ఇద్దరు నిందితులకు ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ శుక్రవారం స్థానిక నాలుగో అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి షేక్ బాబాజాన్ తీర్పు చెప్పారు. ఏపీపీ ఉమాదేవి కథనం మేరకు.. చిత్తూరు నగరంలోని గిరింపేట, బాలాజీ కాలనీ, దుర్గానగర్ కాలనీ, కొంగారెడ్డిపల్లె, మురుగానిపల్లె ప్రాంతాల్లో ఈ ఏడాది ఆగస్టులో ఆరు ద్విచక్ర వాహనాలు చోరీ అయ్యాయి. బాధితులు స్థానిక ఒకటో, రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఏడాది సెప్టెంబరు 12న కలెక్టరేట్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంతో తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన జయకుమార్, లోకనాథన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా ఈ దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా పూర్వపరాలు పరిశీలించిన పిదప నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

తవణంపల్లె, న్యూస్‌టుడే: చిత్తూరు-కాణిపాకం ప్రధాన రహదారిలో కాణిపాకం సమీప బాహుదా నది వంతెన సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై చిరంజీవి కథనం మేరకు.. మండలంలోని ఎల్‌బీపురం గ్రామానికి చెందిన వెంకటేష్(54) ట్రాక్టర్‌లో వ్యర్థాలను వరాహాలకు మేతగా తీసుకెళ్తున్నాడు. బాహుదా నది వంతెన సమీపంలో అవి ఉన్నాయి. వంతెన నుంచి కిందకు దిగే సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడటంతో వెంకటేష్ కిందపడి అక్కడికక్కడే మరణించాడు. మృతుడి భార్య చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

చిత్తూరు(నేరవార్తలు) : చిత్తూరు గ్రామీణ మండలంలోని తిమ్మసముద్రం హరిజనవాడకు చెందిన గౌరీశంకర్(18) ప్రైవేటు ఉద్యోగి. కుటుంబ సమస్యలతో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంటువ్యాధులు ప్రబలితే చర్యలు.. గంగాధరనెల్లూరు: పారిశుద్ధ్య లోపంతో అంటువ్యాధులు ప్రబలితే గ్రామ సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన ముక్కళత్తూరులో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. డీడీవో రవికుమార్, జిల్లా సమన్వయకర్త హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో మనోహర్‌గౌడ్, డిప్యూటీ ఎంపీడీవో శివయ్య, డీఆర్‌పీ గజేంద్ర, ఎంసీవో మనోహర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని కాపాడుకోవచ్చు

పుత్తూరు : ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని కాపాడుకోవచ్చని తిరుపతి జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్ పేర్కొన్నారు. పుత్తూరులోని విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో పుత్తూరు డివిజన్‌లోని రైతు శిక్షణ కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారిస్తున్నాయని, తద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఏడీఏ ధనంజయరెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం షణ్ముగం, ఏడీఏ లక్ష్మీదేవి, పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలి.. నగరి: మండలంలో గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్ చేశారు. ఎంపీడీవో వాణికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రన్, దేశప్పన్, మురళికుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నింద్ర, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో దుర్గసముద్రంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో స్థానిక జడ్పీ హైస్కూల్ ప్లస్



యశ్వంత్

వసంత్

తొమ్మిదో తరగతి విద్యార్థి యశ్వంత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని హెచ్ఎం శ్రీనివాసులు, పీఈటీ జ్ఞానకుమార్ తెలిపారు. బుచ్చినాయుడు కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు వసంత్ ఎంపికయ్యాడన్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

వడమాలపేటలో జూడో పోటీలకు..

ప్రణతితో హెచ్ఎం కరుణా నవనీతం, ఉపాధ్యాయులు

వడమాలపేట, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీనివాస సముదాయంలో జరిగిన అండర్-14 జూడో బాలబాలికల ఎంపిక పోటీల్లో జడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని ప్రణతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 28 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు శ్రీ సత్యసాయి జిల్లా చిగిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్ర జూడో పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. హెచ్ఎం కరుణా నవనీతం, పీడీ చంద్రశేఖర్‌రాజు.. మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రణతిని అభినందించారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

దశాబ్దాల కల నెరవేరింది

నారా భువనేశ్వరికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

రామకుప్పం, న్యూస్‌టుడే: కుప్పం ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం రామకుప్పం మండలంలోని విజిలాపురం చెరువు మొరవకు జలహారతులు ఇచ్చారు. దశాబ్దాల కాలంగా రైతులు, ప్రజలు ఎదురు చూస్తున్న కృష్ణాజలాలను కుప్పానికి తీసుకువచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. ● కుప్పం పర్యటనలో భాగంగా భువనేశ్వరి మొదటి రోజు చెల్దిగానిపల్లెకు వెళ్లిన సమయంలో లక్ష్మమ్మ అనే మహిళ తన ఇంటికి రావాలని ఆహ్వానించారు. తప్పకుండా వస్తానని హామీ ఇచ్చిన భువనేశ్వరి శుక్రవారం లక్ష్మమ్మ ఇంటికి వెళ్లడంతో కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ● ఏనుగుల దాడుల్లో పంట నష్టం జరిగిన 61 మంది రైతులకు రూ.4.68లక్షల చెక్కులను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు.

పంచాయతీకి ఆదాయం

సోమల: ఇరికిపెంటలోని చెరువులు, కుంటలకు ఎంపీడీవో ప్రసాద్ శుక్రవారం వేలం నిర్వహించారు. వేలం ద్వారా రూ.1.96లక్షల ఆదాయం పంచాయతీకి సమకూరినట్లు ఎంపీడీవో తెలిపారు. సర్పంచి రెడ్డెప్ప, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, నీటి సంఘం ఛైర్మన్ బోస్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు గ్రామీణ: సమస్య: బసివినాయనపల్లెలో కాలువలు, వీధులను శుభ్రం చేయాలి. – వెంకటరమణ
సమాధానం: మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం. – సుబ్రహ్మణ్యం, కార్యదర్శి
పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి.
సమాధానం: కాలువలు శుభ్రం చేయిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్
గుడుపల్లె: సమస్య: మిట్టూరులో శుద్ధజల కేంద్రం వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. – ఎర్రప్ప
సమాధానం: వెంటనే శుభ్రత పనులు చేపడతాం. – రవిచంద్ర, డిప్యూటీ ఎంపీడీవో

కాలనీలో పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పలమనేరు: పట్టణంలోని వినాయకనగర్‌లో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువలు అపరిశుభ్రంగా ఉండటంతో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త రావడంతో అధికారులు ఆ మేరకు స్పందించారు. **పుంగనూరు గ్రామీణ:** మొరుంపల్లెలో తాగునీటి గొట్టాలకు కార్యదర్శి సురేంద్రరెడ్డి మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించారు.

యంత్రాలకు మరమ్మతు

ఈనాడు స్పందన

సదుం: స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలోని శుద్ధనీటి కేంద్రం మూతపడటంతో సమస్యపై 'ఈనాడు'లో చిత్రవార్త రావడంతో సర్పంచి ఉషారాణి స్పందించి శుద్ధనీటి కేంద్రంలోని యంత్రాలకు మరమ్మతు పనులు చేయించారు.

ప్రమాద నివారణకు చర్యలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం-పలమనేరు జాతీయ రహదారిలోని కుప్పం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి కూడలి వద్ద స్వర్ణ కుప్పం స్వాగత ఆర్చిని నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో గుంతలు తీసి నామమాత్రంగా బ్యారికేడ్లను ఏర్పాటు చేయడంతో ఈ విషయమై 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

ప్రతిభతో బహుమతులు సొంతం

బహుమతులు పొందిన విద్యార్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రతిభతో విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు చేపట్టారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై 30 మంది విద్యార్థులు వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. శుక్రవారం నిర్వహించిన పోటీలో 9వ తరగతి విద్యార్థులు మోనిష్, సిద్ధి గణేష్, 7వ తరగతి విద్యార్థి పవన్‌కుమార్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షంషీర్ బహుమతులు ప్రదానం చేశారు.

సదరం స్లాట్లు.. బుకింగ్‌కు ఇక్కట్లు

✦ సర్వర్ పనిచేయక తిప్పలు ✦ వెనుతిరుగుతున్న దివ్యాంగులు

పలమనేరు, న్యూస్‌టుడే: దివ్యాంగులు సదరం ధ్రువపత్రాల కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిత్తూరు జిల్లాతో సహా రాష్ట్రం మొత్తం ఈ నెల 14 నుంచి స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అధికారుల సూచనలతో దరఖాస్తు చేసుకోడానికి దివ్యాంగులు సిద్ధమయ్యారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్తే సర్వర్ల సమస్య తలెత్తడంతో నిరాశే ఎదురవుతోంది. ఈ నెల 14 నుంచి 17 వరకు సర్వర్లు పని చేయలేదు. కనీసం తర్వాతైనా పని చేస్తాయని వెళ్తే సోమవారంతో బుకింగ్ ఆపేసినట్లు సిబ్బంది చెప్పడంతో చేసేదేమీ లేక వెనుదిరుగుతున్నారు.

జిల్లాలో ఈ సమస్య ఉన్న సచివాలయాలు	
మున్సిపాలిటీల పరిధిలో	108
రూరల్ ప్రాంతంలో	504

ప్రతినెలా ఇచ్చే ఆలోచన

ప్రతినెలా స్లాట్ బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించడానికి ప్రభుత్వం యత్నిస్తోంది. ఇప్పుడు స్లాట్ బుక్ కాని వారికి మళ్లీ అవకాశం కల్పిస్తాం. - రవి, డీఆర్‌డీఏ, పీడీ, చిత్తూరు

వెంకటేష్

ఇతని పేరు వెంకటేష్. బైరెడ్డిపల్లె మండలం మిట్టకురపల్లె. రెండు కాళ్లు సహకరించడం లేదు. దివ్యాంగుల పింఛను కోసం సదరం పరీక్షలకు వెళ్లడానికి స్లాట్ బుకింగ్‌కు వెళ్లి నిస్సహాయంగా వెనుతిరిగారు.

కరిష్మా

ఈమె పేరు కరిష్మా. పలమనేరులోని గంటావూరు గ్రామం. ఈమెకు చిన్నతనం నుంచి ఒక చేయి సహకరించడం లేదు. సదరం స్లాటు బుకింగ్‌కు వెళ్తే సర్వర్ పని చేయడం లేదని వెనక్కు పంపారు. మరోమారు ప్రభుత్వ అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

సోడిగానిపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రజారోగ్యమే లక్ష్యంగా పని చేద్దాం

సోడిగానిపల్లె(గుడుపల్లె), న్యూస్‌టుడే: ప్రజారోగ్యమే లక్ష్యంగా పారిశుద్ధ్య పనులు చేద్దామని మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ కార్యదర్శులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం సోడిగానిపల్లె పంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధానంగా మురుగు నిల్వలు లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు కార్మికులు తక్షణం పనులు చేపట్టాలని ఎంపీడీవో సూచించారు.

రోడ్డుపై దుకాణాలు పెడితే చర్యలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన రోడ్లపై దుకాణాలు పెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని సీఐ సుబ్బరాయుడు అన్నారు. రోడ్లపై దుకాణాలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో పోలీసులు శుక్రవారం దుకాణాలను తొలగించారు.

వెంకటరమణస్వామి ఆలయంలో అన్నదానం

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక కల్యాణ వెంకటరమణస్వామి ఆలయంలో శుక్రవారం దాతలు సాయిసంతోష్‌రెడ్డి, శ్రీపూజిత్ అన్నదాన కార్యక్రమం చేశారని ఆలయ ఇన్‌స్పెక్టరు కృష్ణమూర్తి తెలిపారు.

పీహెచ్‌డీ ప్రదానం

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని గట్టువారిపల్లెకు చెందిన పల్లవి బెంగళూరు జైన్ విశ్వవిద్యాలయంలో బయో టెక్నాలజీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. కళాశాలలో శుక్రవారం భారత క్రికెటర్ బీకే వెంకటప్రసాద్, కల్యాణ్ జువెలర్స్ అధినేత సీతారామన్‌ల చేతుల మీదుగా పల్లవి పీహెచ్‌డీ పట్టా అందుకుంది.

చెక్కును అందజేస్తున్న దాతలు

విద్యతోనే బంగారు భవిష్యత్తు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమని డీఈఈ చోక్లా నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చంద్రమాకుపల్లె, ఈడిగపల్లె, పూజగానిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష రుసుంను 'హార్ట్ టూ హెల్ప్ ఛారిటబుల్ ట్రస్టు' సభ్యులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఎస్టీయూ నాయకులు మోహన్, బుడ్డన్న, తులసీదాస్, హెచ్ఎంలు రెడ్డెమ్మ, వెంకటరమణ, హేమలత పాల్గొన్నారు.

ఏఎంసీ ఆవరణలో స్తంభాల మార్పు

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక ఏఎంసీ ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి శుక్రవారం కొత్తవి ఏర్పాటు చేశారు. ఈ పనులను ఏఎంసీ ఛైర్మన్ సమీపతి యాదవ్, కార్యదర్శి గోపి పరిశీలించారు. ఏఈ ఉమామహేశ్వరరావు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని మాంచాల, పీడీ చిరంజీవి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కడపనత్తం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని మాంచాల తెలిపారు. ఇటీవల చిత్తూరులో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు పునీత్‌రెడ్డి, సాయితేజ, ప్రత్యూష ప్రతిభ కనబరచి కడప జిల్లా పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. పీడీ చిరంజీవి శిక్షణలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి కరాటే పోటీల్లో మదర్‌థెరిసా సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డేవిడ్, కరాటే మాస్టర్ సదాశివ తెలిపారు. మదనపల్లెలో జరిగిన అండర్-14 45కిలోల విభాగంలో మోక్షజ్ఞరాయల్, 55కిలోల విభాగంలో జ్ఞానదీప్, అండర్-17 58 కిలోల విభాగంలో హేమేష్ గెలుపొందారని చెప్పారు. ఈ నెల 23 నుంచి రాజమహేంద్రవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని వివరించారు. వీరిని కరస్పాండెంట్ రవీంద్రబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

వెన్నెల, తనూష

చౌడేపల్లె: మండలంలోని కాటిపేరి ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న తనూష, ఏ.కొత్తకోట ఉన్నత పాఠశాలలో చదువుతున్న వెన్నెల తిరుపతి మండలం దుర్గసముద్రం ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా జట్టు ఎంపికలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థనారాయణ, నాగమల్లిక పేర్కొన్నారు.

విజేతలకు బహుమతులు

బహుమతులు అందుకున్న విద్యార్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చేపట్టిన చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన ప్రభుత్వ నార్త్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థులు నిష్విన్, విజయ్‌చంద్ర, హాసిని, నిషిత, జయదేవ్, తనుశ్రీ, ధనుష్ కుమార్, మోక్షిత, పూజ, జాహ్నవి, డింపుల్, భావన బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హేమకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదుం ఎంజేపీ కళాశాల ప్రిన్సిపల్‌గా జయసింహనాయుడు

సదుం, న్యూస్‌టుడే: సదుం మహాత్మా జ్యోతిభాపులే గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్‌గా జయసింహనాయుడు బాధ్యతలు చేపట్టారు. శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ఈయన బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి వెంకటగిరి గురుకుల పాఠశాలకు బదిలీ అయ్యారు.

విధులు సక్రమంగా నిర్వహించండి

సోమల, న్యూస్‌టుడే: శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని విధులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ప్రసాద్ పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడంపై కార్యదర్శులు, అధికారులకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు.

గుంతలు.. ప్రయాణికులకు చిక్కులు

చౌడేపల్లె నుంచి పరికిదొన మీదుగా తిరుపతికి వెళ్లే మార్గం ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయమైంది. అడుగుకొక గుంత ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు దారి ఇరుకుగా ఉండటం మరో సమస్య. అధికారులు స్పందించి గుంతలు పూడ్చి ప్రమాదాలు నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చౌడేపల్లె

గలగలా కృష్ణమ్మ పరుగులు..!

కుప్పం నియోజకవర్గంలోని 'హంద్రీ-నీవా' కాలువలో కృష్ణమ్మ గలగలా పరుగులు పెడుతోంది. శాంతిపురం, రామకుప్పం, గుడుపల్లె, కుప్పం మండలాలతో పాటు పలమనేరు పరిధిలోని 110 చెరువులను మొదటి విడతలోనే కృష్ణా జలాలతో నింపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు 30 చెరువులకు నీటి వసతి సాకారమైంది. అతిపెద్ద విస్తీర్ణం కలిగిన డీకేపల్లె, వీరమనాయినిపల్లె, పరమసముద్రం, తుమ్మిశి, విజలాపురం, దండికుప్పం, మఠం తదితర చెరువులకు కృష్ణా జలాలు చేరాయి. - న్యూస్‌టుడే, శాంతిపురం

నిర్లక్ష్యం.. పెనుప్రమాదం

కుప్పం డిపో నుంచి శుక్రవారం సాయంత్రం వేపనపల్లెకు బయల్దేరిన ఆర్టీసీ బస్సు కిక్కిరిసి ఉండటంతో ఓ విద్యార్థి ఇలా ప్రమాదకరంగా ప్రయాణించారు. బస్సుల్లో చోటు లేకపోవడంతో ఫుట్‌బోర్డుపై ఒంటి కాలిపై నిలబడి ప్రయాణించాల్సి వచ్చింది. చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా పెను ప్రమాదం తప్పదంటూ ప్రజలు వాపోయారు. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

శిథిలావస్థలో ఆరోగ్య ఉపకేంద్రం

ఏటవాకిలి పంచాయతీలోని ఆరోగ్య ఉపకేంద్రం నిరుపయోగంగా మారింది. నాలుగు దశాబ్దాలుగా నర్సింగ్ కోర్టర్స్, ఆరోగ్య ఉపకేంద్రం రెండూ కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం నేడు నిరుపయోగంగా మారడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని కార్యదర్శి మంజుశ్రీ తెలిపారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

స్వచ్ఛ గ్రామాలతో ఆరోగ్యకర జీవనం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: స్వచ్ఛ గ్రామాలతో ఆరోగ్యకర జీవనం సాగించవచ్చని ఎంపీడీవో బాలాజీ అన్నారు. శుక్రవారం రాయలపేటలో హరిత రాయబారులు, గ్రీన్‌గార్డ్స్, ఎమ్మెల్సీ, సీఆర్పీ, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. గ్రామాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాల్లో భాగంగా ఎల్‌ఎస్‌డీజీ-5పై శిక్షణ తరగతులు జరిగాయి. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి, ఎంఎస్‌వో సుధాకర్, పంచాయతీ సర్పంచి అరుణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాయలపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో బాలాజీ

ఏపీఎన్జీవో తాలూకా అధ్యక్షుడిగా రహ్మత్ అలీఖాన్

పుంగనూరు: స్థానిక ఏపీఎన్జీవో సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని పలమనేరు ఏపీఎన్జీవో అధ్యక్షుడు ఆనందబాబు ప్రకటించారు. పుంగనూరు తాలూకా అధ్యక్షుడిగా రహ్మత్ అలీఖాన్, కార్యదర్శిగా శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. అలాగే అసోసియేట్ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా మురళీబాబు, వసంత, వర సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శులుగా సుబ్రహ్మణ్యం, సహదేవుడు, ముబారక్‌బాషా, జ్యోతమ్మ, కోశాధికారిగా రమణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. మూడేళ్ల పాటు ఈ కమిటీ కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఎరువుల తయారీపై అవగాహన

కల్లూరు, న్యూస్‌టుడే: తడి చెత్త -పొడి చెత్తతో ఎరువులు తయారు చేసి గ్రామ పంచాయతీలు అధిక ఆదాయాన్ని పొందవచ్చని ఎంపీడీవో రాజశేఖర్‌బాబు తెలిపారు. శుక్రవారం దిగువ పోకలవారిపల్లె డంపింగ్ యార్డులో హరిత రాయబారులు, గ్రీన్‌గార్డులకు శిక్షణ ఇచ్చారు. స్థానిక సచివాలయం నుంచి దిగువ పోకలవారిపల్లె వరకు ప్రదర్శన నిర్వహించారు. శిక్షకులు ప్రవీణ్, రమేష్, మండల కో-ఆర్డినేటరు దామోదర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా తెదేపా సంస్థాగత ఎన్నికలు

రొంపిచెర్ల: మండలంలో గురువారం ఏనిమిది గ్రామ కమిటీలకు సంస్థాగత ఎన్నికలు నిర్వహించినట్లు మండల పరిశీలకులు ... తెలిపారు. కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు అమర్నాథ్‌రెడ్డి, రమేష్ తెలిపారు.

కష్టపడ్డ వారికే గుర్తింపు

కల్లూరు: కష్టపడ్డ కార్యకర్తలకే తెదేపాలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని మండల సంస్థాగత ఎన్నికల పరిశీలకులు రామకృష్ణమాచారి పేర్కొన్నారు. శుక్రవారం పులిచెర్ల మండలంలో తెదేపా సంస్థాగత ఎన్నికల్లో భాగంగా 11 పంచాయతీల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు మల్లంగి వెంకటరమణ, ధనంజయనాయుడు, కుమార్‌రెడ్డి, రమేష్, మహేష్ పాల్గొన్నారు. **చౌడేపల్లె:** పుంగనూరు నియోజకవర్గంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని పాల ఏకిరి సంఘం కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వరనాయుడు తెలిపారు. శెట్టిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ కమిటీలను నియమించినట్లు వివరించారు.

మాట్లాడుతున్న రామకృష్ణమాచారి

శెట్టిపేటలో మాట్లాడుతున్న నాగేశ్వరనాయుడు

సమష్టి కృషితో శుభ్రత

చౌడేపల్లె, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజల సమష్టి కృషితో గ్రామాల్లో స్వచ్ఛత సాధించవచ్చని డీఎల్‌డీవో రామచంద్ర సూచించారు. మండలంలోని దిగువపల్లె పంచాయతీలో శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో చెత్త నిర్వహణ చేపడితే పరిసరాలు శుభ్రంగా ఉంటాయన్నారు. అనంతరం చెత్త సంపద కేంద్రం వద్ద మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఎంపీడీవో లీలామాధవి, ఈవోపీఆర్డీ కృష్ణవేణి పాల్గొన్నారు.

మొక్క నాటి నీళ్లు పోస్తున్న డీఎల్‌డీవో రామచంద్ర

చెత్త పెరుగుతోంది.. ఆదాయం తగ్గుతోంది..!

✦ నామమాత్రంగా ఎరువు తయారీ

పుంగనూరు, న్యూస్‌టుడే: పల్లెలు, పట్టణాలను శుభ్రంగా ఉంచడానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. స్వచ్ఛాంధ్ర మిషన్ కింద పంచాయతీల్లో ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను సేకరించాలని సంకల్పించారు. ఆ చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు చేసి, రైతులకు విక్రయించి సంపద సృష్టించాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త సంపద సృష్టి కేంద్రాలు నిరుపయోగంగా మిగిలాయి. పంచాయతీలకు ఆదాయం తెస్తాయనుకున్న ఈ కేంద్రాలు చాలా వరకు వినియోగంలోకి రాలేదు.

మండలం	జనాభా	సంపద కేంద్రాలు	రిక్షాలు	ఆటోలు
పుంగనూరు	53,479	22	47	2
చౌడేపల్లె	49,550	17	30	5
సోమల	43,528	14	28	2
సదుం	34,394	18	16	2
రొంపిచెర్ల	27,500	10	11	-
పులిచెర్ల	38000	24	10	2

చదళ్ల వద్ద నిరుపయోగంగా సంపద కేంద్రం

పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల్లో 105 చెత్త సంపద సృష్టి కేంద్రాలు ఉన్నాయి. వాటిలో ఎరువు తయారీ అంతంత మాత్రమే. ఖాళీగా ఉన్న ఈ కేంద్రాల్లో పశువులను కట్టేసుకోవడం, పలుచోట్ల ముళ్లపొదల మధ్య దర్శనమిస్తున్నాయి.

ప్రత్యేక దృష్టి సారించాం

ప్రతి పంచాయతీలో ఇంటింటా చెత్తసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాం. పనిచేయని చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకొస్తాం. ప్రతి పంచాయతీలో విధిగా చెత్తసేకరణ, వర్మీకంపోస్టు తయారీపై దృష్టిసారిస్తాం. - నారాయణ, ఈవోపీఆర్డీ, పుంగనూరు

ఒంటరి ఏనుగు బీభత్సం

కల్లూరు, న్యూస్‌టుడే: పాతపేట పంచాయతీలోని పాతపేట, పూరేడివారిపల్లె పొలాల్లో ఒంటరి ఏనుగు గురువారం రాత్రి బీభత్సం సృష్టించింది. పూరేడివారిపల్లెకు చెందిన వెంకటేషు మామిడి చెట్లు, గ్రామంలోని నూతన ఆలయ గోడను పడగొట్టింది. ఇదే గ్రామానికి చెందిన మునిరామయ్య మామిడి చెట్లు, పశుగ్రాసం, కుమార్ పశుగ్రాసం, మంగళంపేటకు చెందిన రామకృష్ణయ్య మామిడి చెట్లు, కల్లూరు గ్రామానికి చెందిన రైతులు సాధిక్ మామిడి చెట్లు, ఎస్.బాషు మామిడి చెట్లను విరిచింది. **కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే:** ఊరినాయనిపల్లె గ్రామ పరిసర పంటలపై గురువారం రాత్రి ఏనుగుల గుంపు సంచరించింది. ఆంధ్రా-తమిళనాడు సరిహద్దు ప్రాంతం నడుమూరు అటవీప్రాంతంలో మకాం వేసిన ఐదు ఏనుగులు పొలాల్లోకి రావడంతో అటవీశాఖ సిబ్బంది అటవీ ప్రాంతంలోకి మళ్లించారు. పలువురి రైతుల పంటలను ధ్వంసం చేశాయి.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

సోమల: ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ముగ్గురు గాయపడిన ఘటన మండలంలో శుక్రవారం జరిగింది. నెల్లిమంద కమ్మపల్లెకు చెందిన రహంతుల్లా, నజీర్‌సాబు, రసూల్‌ఖాన్‌లు ద్విచక్ర వాహనంలో సోమలకు వెళ్తూ.. నెల్లిమంద పాలేటమ్మ ఆలయం సమీపంలో బస్సును ఢీకొన్నారు. ప్రమాదంలో ముగ్గురూ గాయపడ్డారు.

పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు

సచివాలయంలో దస్త్రాలు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి ముత్యాలు

కల్లూరు, న్యూస్‌టుడే: వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డిప్యూటీ కేన్ కమిషనర్ ముత్యాలు సూచించారు. శుక్రవారం ఎర్రపాపిరెడ్డిగారిపల్లె సచివాలయం, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, తాగునీటి ట్యాంకులను పరిశీలించారు. సచివాలయంలో దస్త్రాలు తనిఖీ చేశారు. ముందుగా పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజశేఖర్‌బాబుతో మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో వసతులపై చర్చించారు. కార్యక్రమంలో ఏవో మునిరాజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భుజంగం, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

హైలెస్సో.. హైలెస్సా

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మామిడికుదురు మండలం గోగన్నమఠం వైనతేయ నదిలో పడవ పోటీలు శుక్రవారం ఆసక్తిదాయకంగా జరిగాయి. నాలుగు కిలోమీటర్ల మేర సాగిన పోటీల్లో 80 పడవలకు సంబంధించిన మత్స్యకారులు పోటీ పడ్డారు. పలు గ్రామాలకు చెందిన అనేకమంది ఉత్సాహంగా పోటీలను తిలకించారు. పెసంగి భైరవస్వామి రూ.5 వేలు, కాలాడి పెదమీరాసాహెబ్ రూ.3 వేలు, కాలాడి సత్యనారాయణ రూ.2 వేలు చొప్పున వరుస బహుమతులు గెలుపొందారు. **- న్యూస్‌టుడే, మామిడికుదురు**

రుధిర.. అదర

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల వార్షిక క్రీడా దినోత్సవాన్ని 'రుధిర' పేరిట క్రీడా మైదానంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థులు ఆట పాటలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. సినీ గీతాలకు స్టెప్పులతో అదరగొట్టారు. విద్యార్థుల కేరింతల మధ్య ఆద్యంతం ఉల్లాసభరితంగా కార్యక్రమం సాగింది.

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

వైద్య విద్యార్థుల సినీ, సాంస్కృతిక నృత్యాలు

కార్తిక దీప కాంతులు

పోలిపాడ్యమి సందర్భంగా యానాం ప్రాంతంలోని రాజీవ్ బీచ్ శుక్రవారం రద్దీగా మారింది. వేకువ జాము నుంచే గోదావరి నదీ తీరానికి పెద్దఎత్తున మహిళలు చేరుకుని దీపాలు వెలిగించారు. దీంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పిల్లలు, పెద్దలు తరలిరావడంతో బీచ్ ప్రాంతం వాహనాలతో రద్దీగా మారింది. అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. **- న్యూస్‌టుడే, యానాం**

ఈనాడు పరిశీలన

గద్దల్లా వాలారు.. గుల్ల చేశారు

తీర గ్రామాల్లో ఇసుక లూటీ

న్యూస్‌టుడే, అల్లవరం

అది వాగైనా.. వంకైనా.. నదైనా.. సముద్ర తీరమైనా అక్రమార్కుల కన్ను పడితే కరిగిపోవాల్సిందే. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం గ్రామాల పరిధి తీర ప్రాంతాల్లో చీకటి పడగానే ఇసుకను తోడేస్తున్నారు. అనధికారికంగా రహదారులు, బాటలు ఏర్పాటుచేసి దందా సాగిస్తున్నారు.

కాసుల కక్కుర్తితో..

డి.పట్టా భూముల్లో ఉన్న ఇసుకను కాసుల కక్కుర్తితో తవ్వి సొమ్ములు చేసుకుంటున్నారు. సీఆర్‌జడ్ పరిధిలో ఉన్న ఈ భూముల్లో ఎటువంటి తవ్వకాలు జరపకూడదని నిబంధనలు ఉన్నా పట్టలేదు. పైగా ఇక్కడ అధిక ఒత్తిడితో సరఫరా అయ్యే గ్యాస్ పైపులైన్ ఉంది. తవ్వకాల సమయంలో ప్రమాదం జరిగితే నష్టం ఊహించలేం. గతంలో ఓడలరేవు, కొమరగిరిపట్నం గ్రామాల పరిధిలో కులవృత్తులు చేసుకుని జీవనం సాగించేవారికి, ప్రమాదాల్లో సర్వస్వం కోల్పోయిన వారికి భూములు కేటాయించి పట్టాలిచ్చారు. వివిధ పంటలు సాగు చేసుకుని జీవనోపాధి పొందాలని నిబంధన విధించారు. ఎవరైనా భూ స్వరూపం మారిస్తే పట్టాను రద్దు చేసి అధికారులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఇదెక్కడా అమలు కావడం లేదు.

1032, 1031 సర్వే నంబర్లలోని పట్టా భూముల నుంచి తరలించేందుకు సిద్ధంగా ఇసుక గుట్టలు

ఎక్కడెక్కడంటే..

- ఓడలరేవు రెవెన్యూ పరిధిలోని 1036, 136/1 సర్వే నంబర్లలో ఓఎన్జీసీ సైట్‌కు ఆనుకుని తవ్వకాలు సాగుతున్నాయి. ఈ ప్రాంతంలోనే గ్యాస్ పైపులైన్లు ఉన్నాయి.
- ఓడలరేవు రెవెన్యూ 1032, 1031 సర్వే నంబర్ల పరిధిలో తీరానికి అత్యంత సమీపంలో రాత్రి 11 గంటలకు మొదలుపెట్టి ఉదయం 5 వరకు అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్నారు.
- 944, 945, 946, 939 సర్వే నంబర్లలో ఇసుక తరలిపోతోంది. ఈ భూములన్నీ సీఆర్‌జడ్ పరిధిలో కొమరగిరిపట్నం-ఓడలరేవు మధ్యలో ఉన్నాయి.

కఠిన చర్యలు తప్పవు

సముద్ర తీరం వెంబడి సీఆర్‌జడ్ పరిధి, డి.పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. పట్టా భూముల్లో ఇసుకను తరలిస్తే పట్టాలు రద్దు చేస్తాం. **- కె.మాధవి, ఆర్డీవో అమలాపురం**

నీలకంఠుడికి నిండైన అలంకరణ

గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ శివాలయంలో శుక్రవారం రామలింగేశ్వరస్వామికి విశేష అలంకరణ చేశారు. కార్తికమాసం ముగింపును పురస్కరించుకుని పోలిపాడ్యమి సందర్భంగా భక్తులకు దర్శనం కల్పించారు. **-న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

చిన్నారులు ఉక్కిరిబిక్కిరి

చలి తీవ్రతతో శ్వాస సంబంధిత వ్యాధులు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరిగి శ్వాస సంబంధిత వ్యాధులు తీవ్రమవుతున్నాయి. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో చిన్నారులు బ్రాంకియో లైటిస్ వైరల్ (బీవీఎల్) ఇన్‌ఫెక్షన్, రెస్పిరేటరీ సెన్సిటియల్ వైరస్(ఆర్ఎస్‌వీ)ల బారిన పడుతున్నారు. వీటి కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఆసుపత్రులు ఉన్నా..

అమలాపురం, రామచంద్రపురం ప్రాంతీయ, మరో 7 సామాజిక ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో కొత్తపేట, రాజోలు, పి.గన్నవరం సీహెచ్‌సీల్లో చిన్న పిల్లల వైద్యులు లేరు. మిగిలిన ఆసుపత్రుల్లో వైద్యులు ఉన్నా.. అక్కడ ఆవిరిపట్టే యంత్రాలు మినహా ఆక్సిజన్ ఏర్పాట్లు అంతంతమాత్రమే. ఏదైనా చిన్న పాటి సమస్య వచ్చినా కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో కొందరు ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లి రూ.వేలల్లో డబ్బులు ఖర్చు చేసి వైద్య సేవలు పొందుతున్నారు.

చికిత్స పొందుతున్న చిన్నారి

సిబ్బంది సర్వే

చలికాలంలో చిన్నారుల్లో శ్వాస సంబంధిత వ్యాధుల గుర్తింపునకు జిల్లాలో ఈ నెల 12 నుంచి న్యుమోనియా సర్వేను వైద్య ఆరోగ్య శాఖ చేపట్టింది. ఇది ఫిబ్రవరి 28 వరకు కొనసాగనుంది. ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్తలు తమ వద్ద ఉన్న వివరాల ఆధారంగా పరీక్షలు నిర్వహించి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 15వేల మందిని సర్వే చేయగా 9,200 మంది శ్వాస సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు.

జిల్లాలో వివరాలు ఇలా..

- ఓపీ: 9,500
- ఐపీ పేషెంట్లు: 1200
- 5 ఏళ్ల లోపు చిన్నారులు: 1,52,000 మంది
- ప్రాంతీయ ఆసుపత్రులు: 2
- రోజూ చిన్నారుల ఓపీ: 860
- సీహెచ్‌సీలు: 9
- ఐపీ పేషెంట్లు: 18 (సుమారు)
- ప్రైవేటు ఆసుపత్రులు: 65

ఆసుపత్రికి తీసుకు రావాలి..

చిన్నారుల్లో మూడు రోజులకు దాటి జ్వరం, దగ్గు లక్షణాలు ఉంటే అప్రమత్తమవ్వాలి. శ్వాస తీసుకునే సమయంలో డొక్కలు ఎగరేసినా, ఆయాసం లక్షణాలు కనిపించినా ఆసుపత్రికి తీసుకురావాలి. **-కార్తీక్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త**

ఉగ్రవాదులు చొరబడితే..

గెయిల్ టెర్మినల్‌లో ఆక్టోపస్ మాక్ డ్రిల్

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఆయుధాలతో ఉగ్రవాదులు గెయిల్ టెర్మినల్‌లోకి చొరబడి కాల్పులు జరిపితే వ్యూహాత్మకంగా లోపలికి వెళ్లి వారి చేతుల్లో బందీలుగా ఉన్న వారిని రక్షించడం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడంలో ఏవిధంగా వ్యవహరించాలో ఆక్టోపస్ ఆధ్వర్యంలో జరిగిన మాక్‌డ్రిల్‌లో కనిపించింది. ఆపరేషన్ డ్రాగన్ పేరుతో శుక్రవారం మామిడికుదురు మండలం నగరంలో ఉన్న తాటిపాక గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ టెర్మినల్‌లో దీనిని సమగ్రంగా నిర్వహించారు. ఇందులో భాగంగా.. అయిదుగురు ఉగ్రవాదులు లోపలికి ప్రవేశించినట్లు సమాచారం రాగానే ఆక్టోపస్ బృందం ఆపరేషన్‌ను వేగవంతంగా చేపట్టింది. బలగాలు తుపాకులతో టెర్మినల్‌ను చుట్టుముట్టారు.

పలు విభాగాలు సంయుక్తంగా..

ఏఆర్ విభాగానికి చెందిన పోలీసులు బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఇతర రక్షణ బలగాలతో వ్యూహాత్మకంగా దూసుకువెళ్లారు. ఉగ్రవాదులను పట్టుకుని బందీలను రక్షించారు. పారిపోతున్న మరో ఉగ్రవాదిపై జాగిలంతో దాడి చేసి పట్టుకున్నారు. అక్కడ రేగిన మంటలను అగ్నిమాపక దళం అదుపు చేసింది. వెంటనే వైద్య సిబ్బంది లోపలికి వెళ్లి గాయపడ్డ వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించింది. దీనిని సజావుగా నిర్వహించుకుందుకు

ఉగ్రవాదిని మట్టుపెట్టిన రక్షణ బలగాలు

సమన్వయ సమావేశం

ముందుగా ప్రత్యేక సమన్వయ సమావేశం జరిగింది. గెయిల్ జీఎం కేబీ నారాయణ, ఓఎన్‌జీసీ ఎన్వీ మూర్తి, ప్రభాకర్, రక్షణ అధికారి సాగర్‌కుమార్, ఆక్టోపస్ డీఎస్పీ రాంబాబు, ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, తహసీల్దారు సునీల్‌కుమార్, నగరం ఎస్సై చైతన్యకుమార్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నారు.

ఈ-నారీ.. వెలుగు దారి

మహిళా స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తుండగా ఇప్పుడు ఈ-నారీ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. ఆయా సంఘాల్లో కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన యువతులను ఈ-నారీలుగా ఎంపిక చేస్తారు. బ్యాంకింగ్, రికార్డుల నిర్వహణ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చి పది సంఘాలకు ఒకరు చొప్పున నియమిస్తారు. ప్రస్తుతం వెలుగు సిబ్బంది గ్రామాల్లో సంఘాల సభ్యురాళ్లతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ-నారీల ఎంపికలో నిమగ్నమయ్యారు.

న్యూస్‌టుడే - ఆలమూరు, రావులపాలెం పట్టణం

జిల్లా వివరాలివీ..

మండలాలు, సమాఖ్యలు	22
గ్రామ సంఘాలు	1,085
మహిళా సంఘాలు	38,178
ఈ-నారీల ఎంపిక	4,075

సంఘాలకు మార్గదర్శులుగా..

గ్రామాల్లో వెలుగు గ్రూపులను ఇప్పటివరకు సీఏలు పర్యవేక్షించేవారు. ఇకపై ఈ బాధ్యతలను ఈ-నారీలుగా ఎంపికైన వారికి అప్పగిస్తారు. సంఘాల్లో సభ్యురాళ్లు పొదుపు చేయడం, రుణాలు సకాలంలో చెల్లించడం, రికార్డులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వర్తించేలా చూస్తారు. మన డబ్బులు-మన లెక్కలు అనే యాప్ ద్వారా సంఘాల ఆర్థిక లావాదేవీలను ప్రతి నెలా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంటుంది.

సమర్థ నిర్వహణకు..

వెలుగు సంఘాలను సమర్థంగా నిర్వహించడానికి ఈ-నారీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశం ఉంది. నెలలో పనినిబట్టి గౌరవ వేతనం లభిస్తుంది. **- ధనరాజు, ఏపీఎం, కొత్తపేట**

మాటలతో భయపెట్టి.. ఉన్నదంతా లాగేసి..

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మోసపోతున్న జనం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం, అమలాపురం పట్టణం

మీరు కేసులో ఇరుక్కున్నారు.. దీని నుంచి బయటపడాలంటే మేము అడిగిన నగదు పంపండి.. లేకుంటే అరెస్టు తప్పదు.. అంటూ సైబర్ నేరగాళ్లు పోలీసుల యూనిఫారాల్లో వాట్సాప్ కాల్స్ చేస్తున్నారు. మాటలతో భయపెట్టి డిజిటల్ అరెస్టు పేరుతో రూ.లక్షల్లో దోచేస్తున్నారు. వీటిపై అవగాహన లేక చాలామంది మోసపోతున్నారు. జిల్లాలో ఇటీవల తరచూ చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఇవీ మోసాలు

- డీఆర్‌డీఏలో పనిచేసిన విశ్రాంత అధికారిని డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరించి సైబర్ మోసగాళ్లు రూ.30 లక్షలు దోచేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణ పొందిన ఆయనపై కేసు నమోదైందని, సీబీఐ నుంచి ఫోన్ చేస్తున్నామని నమ్మబలికారు. బయటపడటానికి డబ్బులు తమ బ్యాంకు ఖాతాలో జమ చేయించుకున్నారు. తర్వాత సదరు ఉద్యోగి తేరుకుని పోలీసులను ఆశ్రయించడంతో ఆ నగదు హోల్డ్ చేశారు.
- ఇటీవల ముమ్మిడివరంలో ఓ విశ్రాంత ఎంఈవోకు ఫోన్ చేసి కెనరాబ్యాంకు ఏటీఎంలో కేసుకు సంబంధించి రూ.75 లక్షలు మీ ఖాతాలో జమయ్యాయని బెదిరించారు. నిజ నిర్ధారణ కోసమని చెప్పి రూ.34.60 లక్షలు మూడు దఫాలుగా సైబర్ నేరగాళ్లు తమ ఖాతాలో వేయించుకున్నారు. దీనిపై కేసు నమోదైంది.

జిల్లాలో వివరాలు

- ఈ ఏడాది నమోదైన సైబర్ క్రైమ్ కేసులు: 03
- బదిలీ అయిన నగదు: రూ.72.50 లక్షలు
- హోల్డ్ చేసిన నగదు: రూ.33 లక్షలు

అవగాహన పెంచుకోవాలి

మీ బ్యాంకు ఖాతా బ్లాక్ అవుతుంది. ఈకేవైసీ అప్‌డేట్ చేయండి అంటూ వచ్చే ఫోన్‌కాల్స్‌కు స్పందించొద్దు. బ్యాంకు వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ ఎవరికీ చెప్పకూడదు. వీడియో కాల్‌లో ఏఐ ఆధారిత ముఖాలతో మోసం చేసే అవకాశం ఉంది. వాటిపై జాగ్రత్త వహించాలి. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే ఏపీకే ఫైళ్లు ఇన్‌స్టాల్ చేయొద్దు. అనుమానం వస్తే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలి. తెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లను నమ్మకూడదు. **- రాహుల్ మీనా, ఎస్పీ**

మీ బోధనా పద్ధతులు భేష్

చింతలూరు ఉపాధ్యాయుడికి మంత్రి ప్రశంసలు

ఈనాడు, అమరావతి; న్యూస్‌టుడే, ఆలమూరు: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వుడతా వెంకటేశ్వరరావు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రశంసలందుకున్నారు. ఆయన అమలుచేస్తున్న బోధనా పద్ధతులు బాగున్నాయంటూ 'ఎక్స్' వేదికగా మంత్రి కొనియాడారు.

చదువుపై ఆసక్తి పెంచేలా..

- బోధన అంటే విద్యార్థులతో పాఠాలు వల్లె వేయించడమే కాదు.. వారిలో చదువుపై ఆసక్తి, నేర్చుకోవడం పట్ల అనురక్తి రేకెత్తించడమే అనేది వెంకటేశ్వరరావు ఆలోచన.
- అభినయింపచేస్తూ పాఠాలు నేర్పుతారు.
- గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై రూపొందించిన వీడియో ప్రశంసలు అందుకుంది.
- ఆగస్టు 30న సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్టు సంచాలకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన వర్క్‌షాప్, సమీక్షా సమావేశంలో పురస్కారం అందుకున్నారు.
- సెప్టెంబరు 5న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించారు.

చిన్నారులకు ప్రయోగాత్మక బోధన అందిస్తున్న వెంకటేశ్వరరావు

లోకేశ్ ఏమన్నారంటే..

ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావును అభినందిస్తూ మంత్రి లోకేశ్ ఓ సందేశాన్ని, వీడియోను పోస్టుచేశారు. "పిల్లలకు క్షేత్ర పర్యటనలు, ప్రయోగాల ద్వారా బోధిస్తున్న తీరు ఆకట్టుకునేలా ఉంది. మీ పాప వుడతా వైష్ణవిని ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తూ ప్రజలకు నమ్మకం పెంచిన మీకు అభినందనలు. బడి ఆవరణలో కిచెన్ గార్డెన్‌తో కూరగాయలు.. న్యూట్రీ గార్డెన్ ద్వారా పండ్లు పండిస్తూ సేంద్రియ వ్యవసాయం, పోషకాహారం, పర్యావరణం గురించి బోధిస్తున్న తీరు స్ఫూర్తిగా నిలుస్తోంది. చైతన్యం నింపే వీడియోలూ బాగున్నాయి" అని పేర్కొన్నారు.

'పది' పరీక్షల షెడ్యూలు వచ్చేసింది..

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలు మార్చి 16 నుంచి 30 వరకు నిర్వహణకు పాఠశాల విద్యా శాఖ షెడ్యూలు విడుదల చేసింది. జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల నుంచి 12,716, ప్రైవేటు నుంచి 6888 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉత్తీర్ణతలో గత ఏడాది రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలవగా.. ఈ ఏడాది ప్రథమ స్థానం సాధించాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు డీఈవో షేక్ సలీంబాషా తెలిపారు. ఇప్పటికే వంద రోజుల ప్రణాళిక ప్రారంభించారు. ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. ప్రస్తుతం పరీక్షల షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో రెట్టింపు లక్ష్యంతో ముందుకు సాగుతామన్నారు.

జిల్లా వివరాలు ఇలా..

యాజమాన్యం	పాఠశాలలు	బాలురు	బాలికలు
ప్రభుత్వ	08	275	134
జడ్పీ ఉన్నత	210	5204	5753
మున్సిపల్	10	356	365
సోషల్‌వెల్ఫేర్	06	193	229
బీసీ వెల్ఫేర్	02	64	31
ఎయిడెడ్	04	43	69
ప్రైవేటు	157	3688	3200
మొత్తం	397	9823	9781

రైలు వస్తుండగా పట్టాలపై నిలిచిన వాహనాలు

చాకచక్యంగా వ్యవహరించిన లోకోపైలట్

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రైలు లోకోపైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో కేశవరం రైల్వేగేటు వద్ద శుక్రవారం ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్తున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం 9 గంటలకు కేశవరం రైల్వేగేటు సమీపంలోకి వచ్చింది. కొంతమంది ప్రయాణికులు గేటు దాటుతుండగా ట్రాఫిక్ కారణంగా పట్టాల మధ్య వాహనాలు ఉన్నాయి. రైలు సమీపిస్తుండడంతో ప్రయాణికుల్లో కొందరు గేటుకు అటు, ఇటు చేరుకున్నారు. కొందరు పట్టాలపైనే ఉన్నారు. గమనించిన లోకోపైలట్ బ్రేక్ వేసి రైలును ఆపివేయడంతో ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం ఆర్పీఎఫ్ సీఐ బి.రాజు వద్ద ప్రస్తావించగా ఇంటర్ లాకింగ్ సిస్టమ్‌తో ఒక గేటు నుంచి ఒక రైలు వెళ్లిన తరువాత వేరొక రైలు వెళ్లేందుకు సిగ్నల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాలపై జనం దాటుతుండగా రైలు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. కేశవరం రైల్వే గేటు దగ్గర ప్రతిరోజు ట్రాఫిక్ సమస్య ఎక్కువగానే ఉంటుందని, అయినా జనం ఉండగా రైలు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. కేశవరంలో ఎటువంటి ఇబ్బంది రాలేదని.. సామాజిక మాధ్యమాల్లో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

కేశవరం రైల్వేగేట్ పట్టాల మధ్య వాహనదారులు

సముద్రపు నాచు.. లాభాలు మెండు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: తీర గ్రామాల్లో మత్స్యకారులు సముద్రపు నాచు, పీతలు, అలంకరణ చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టిసారించి అధిక ఆదాయాన్ని ఆర్జించాలని కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కాట్రేనికోన మండలం చిర్రయానంలో సముద్రపు నాచు యూనిట్లను వారు ప్రారంభించారు. భవిష్యత్తులో పీతల పెంపకానికి చర్యలు తీసుకుంటామని, ఏడు యూనిట్ల రంగుచేపల పెంపకానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. ముందుగా మత్స్యకార డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. సముద్రపు నాచు పర్యావరణానికి, వ్యవసాయానికి దీర్ఘకాలిక లాభాలను ఇస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో కేవలం 45 రోజుల్లో ఆదాయం ఆర్జించవచ్చన్నారు. శాస్త్రవేత్తల అధ్యయనం తర్వాత అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి సాగు చేపట్టినట్లు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆర్డీవో కె.మాధవి, జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ జయచంద్రగాంధి, లక్ష్మీనారాయణ, వి.బుజ్జి, మంగాదేవి, చలపతి పాల్గొన్నారు.

నాచును నీటిలో వేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే సుబ్బరాజు

68,706 మంది ఎక్కడ?

● 36,245 జాబ్ కార్డుల తొలగింపు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన వేతనదారులు మృతి చెందినా, ఏళ్లతరబడి పనులకు రాకపోయినా క్షేత్రస్థాయి సిబ్బంది గుర్తించి వాటిని తొలగించాలి. వారి అలసత్వంతో ఏళ్లతరబడి సదరు కార్డులు పోర్టల్‌లో కొనసాగుతున్నాయి. కేంద్రం దీనిపై ప్రత్యేక దృష్టిసారించి ఈ-కేవైసీ ప్రక్రియకు ఆదేశాలివ్వడంతో సిబ్బంది కార్యాచరణ చేపట్టారు. మృతిచెందిన, గ్రామాంతరం వెళ్లిన, పనులకు రాని వారిని గుర్తించి జాబ్‌కార్డులను తొలగిస్తున్నారు.

జిల్లాలో మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం, కాట్రేనికోన, ఆలమూరు, పి.గన్నవరం, కొత్తపేట, రావులపాలెం, రామచంద్రపురం, కె.గంగవరం మండలాల్లో ఈకేవైసీ 68-80 శాతానికి మించకపోవడంతో వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు. గృహాలు, మరుగుదొడ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరు చేయడంతో వారు జాబ్ కార్డులను పొందారు. వీరిలో కొంతమంది పనులకు రాకపోవడం.. ఇతర ప్రాంతాల్లో ఉపాధి పొందడం వంటి పరిణామాలతో సిబ్బందికి క్షేత్ర స్థాయిలో దొరకడం లేదు.

నేడు ప్రత్యేక గ్రామ సభలు..

ఉపాధిహామీ పథకంలో వేతనదారులకు ఈ-కేవైసీ ప్రక్రియ వేగవంతం చేయడానికి.. వేతనదారులకు నష్టం కలగకుండా ఉండేందుకు ఈనెల 22న (నేడు) ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని కమిషనరేట్ నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయి.

జిల్లాలో ఇలా..

- మండలాలు: 22
- వేతనదారులు: 3,69,510
- తొలగించిన జాబ్ కార్డులు: 36,245
- ఈ-కేవైసీ పూర్తయినవారు: 2,64,559 (79.41 శాతం)
- ఇంకా మిగిలిన వారు: 68,706

బాలికలకు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీంబాషా అధ్యక్షతన శుక్రవారం రాణి లక్ష్మీబాయి ఆత్మనిర్భర్ ప్రశిక్షణ కార్యక్రమం జరిగింది. 6 నుంచి 12వ తరగతి బాలికలకు వారి ఆత్మరక్షణ, మానసిక, శారీరక మనోబలాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. డిప్యూటీ కలెక్టర్, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మమ్మీ, విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు. ● డి.ఎన్.శెట్టి, అన్నపూర్ణ ఆర్థికసాయంతో సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను డీఈవో షేక్ సలీంబాషా పదో తరగతి విద్యార్థులకు అందజేశారు.

(c) eenadu

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబర్ 2025, శనివారం), రేపు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● జడ్పీ స్థాయీసంఘాల సమావేశంలో ప్రజాప్రతినిధులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు చక్కని వేదికలని జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఉమ్మడి జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, ఉప సీఈవో రామ్‌గోపాల్, జడ్పీ వైస్ ఛైర్మన్ మేరుగు పద్మలత తదితరులు పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ సభ్యులందరూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి..

జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఒక్కో రైతుకు ఎరువులు, ఇతర సదుపాయాల రూపేణా ప్రభుత్వం ఏటా రూ.38 వేలు రాయితీలు కల్పిస్తున్నప్పటికీ పెట్టుబడులు అధికమై నష్టాల పాలవుతున్నారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులకు ఖర్చులు తగ్గటంతో పాటు, ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడతాయని రామకృష్ణారెడ్డి వివరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, చిత్రంలో జడ్పీ ఛైర్మన్ వేణుగోపాలరావు, వైస్ ఛైర్మన్ పద్మలత, ఎమ్మెల్యేలు బలరామకృష్ణ, నానాజీ తదితరులు

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో పట్టాలు ఇవ్వడమే తప్ప ఒక్క ఇల్లును కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను పూర్తిచేసి, లబ్ధిదారులకు అందజేసిందని, ప్రస్తుతం పీఎంఏవై 2.0 కింద సొంత స్థలాలు కలిగిన గ్రామీణ పేదలకు ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని చెప్పారు.

ఇళ్లను అందించిన ప్రభుత్వం

● గత ప్రభుత్వంలోనే ఇళ్లు నిర్మించారని, కొత్తగా కూటమి పాలనలో నిర్మాణాలు జరగలేదని రావులపాలెం జడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శ్రీనివాస్ విమర్శించగా, ఎమ్మెల్యేలు బలరామకృష్ణ, రామకృష్ణారెడ్డి ఖండించారు.

● జిల్లాలో జడ్పీ ఆస్తులను పరిరక్షించాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. బిక్కవోలు మండలం ఆర్ఎస్ పేటలో ఒక మాజీ ప్రజాప్రతినిధి జడ్పీ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేశారన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద వాటర్ గ్రిడ్ నిర్మాణానికి అనపర్తిలో ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరగా జడ్పీ నుంచి స్పందన లేదన్నారు. దీనిపై జడ్పీటీసీ సభ్యుడు కసిరెడ్డి అంజిబాబు స్పందిస్తూ జడ్పీ స్థలాలను ఇతర అవసరాలకు వినియోగించటం సరికాదన్నారు.

ఆర్టీసీ ఖాళీ స్థలాలకు టెండర్లు

విజయవాడ: ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాల్లోని 27 ఖాళీ స్థలాలను పదిహేనేళ్ల కాలవ్యవధితో ఓపెన్-15 పథకం ద్వారా వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించనున్నారు. త్వరలో టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.apsrtc.ap.gov.in చూడాలన్నారు.

ఉమ్మడి తూర్పులో టెండర్లు ఆహ్వానించే ప్రాంతాలు..: ▲ తూర్పు గోదావరి జిల్లా: అనపర్తి, కొవ్వూరు-2, రాజమహేంద్రవరం. ▲ కాకినాడ: కాకినాడ-4 పెద్దాపురం, తుని, నార్త్ సైడ్. ▲ కోనసీమ: మండపేట, అంబాజీపేట.

గణనీయంగా పెరిగిన వెంకన్న ఆదాయం

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తికమాస ఆదాయం గణనీయంగా పెరిగింది. ప్రత్యేక దర్శనం, లడ్డూ విక్రయం తదితరాల ద్వారా 2024లో రూ.4,75,63,429 ఆదాయంరాగా ప్రస్తుతం రూ.5,51,55,734 సమకూరిందని ఈవో నల్లం సూర్యచక్రధరరావు వెల్లడించారు. గతఏడాదికన్నా రూ.75,92,305 అధిక ఆదాయం వచ్చిందని తెలిపారు. పార్కింగ్ ప్రదేశంలో తూర్పువైపు రూ.6.25 కోట్లతో కొత్తగా చేపట్టిన వకుళమాత నిత్యాన్నదాన భవన నిర్మాణ పనులు డిసెంబరు నెలాఖరునాటికి పూర్తవుతాయని తెలిపారు.

డిసెంబరు 13న నవోదయ ప్రవేశ పరీక్ష

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తెలిపారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో 32 కేంద్రాల్లో 7,170 మంది పరీక్ష రాస్తారన్నారు. హాల్ టిక్కెట్లను నవోదయ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఏ ఇంటర్నెట్ సెంటర్‌నుంచైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

APS RTC

టెండరు ప్రకటన

పల్లె వెలుగు

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలువబడినవి. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada, (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గం॥లకు మెయిన్ కాన్ఫరెన్స్ హాలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

వారధి నిర్మాణంలో కీలక ప్రక్రియ

● పునాదిపైకి లాంఛింగ్ గడ్డర్

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గోదావరి నదికి మధ్యలోని జి.పెదపూడిలంక, ఊడుమూడిలంక, బూరుగులంక, అరిగెలవారిపేట గ్రామాల కోసం రూ.71.43 కోట్లతో చేపట్టిన రెండు వరుసల వంతెన నిర్మాణానికి సంబంధించి కీలకప్రక్రియ శుక్రవారం విజయవంతంగా చేపట్టారు. వంతెన పునాదులపై ఏర్పాటు చేసే 160 టన్నుల బరువుగల పీయస్సీ గడ్డర్లను తీసుకెళ్లే 200 టన్నుల లాంఛింగ్ గడ్డర్‌ను ప్లాట్‌ఫాం నుంచి ఒకటో నంబరు పునాదిపైకి ప్రవేశపెట్టారు. వంతెన నిర్మాణంలో ఇది కీలకమైన పని. గాలిలో తేలియాడుతున్నట్టుగా లాంఛింగ్ గడ్డర్ పునాదిపైకి చేరుకుంది. మరోవైపు పీయస్సీ గడ్డర్ల నిర్మాణ పనులు వేగంగా చేస్తున్నారు. ఇప్పటికే ఒక గడ్డర్ నిర్మాణం పూర్తయి క్యూరింగ్ జరుగుతోంది. మరో గడ్డర్‌ను కాంక్రీటు పనుల కోసం సిద్ధం చేస్తున్నారు. మొత్తం 30 పీయస్సీ గడ్డర్లను ఏర్పాటు చేస్తారు. గుత్తేదారు సంస్థ ఎ.ఇ.ఇ. అధినేత పి.పి.రాజు పర్యవేక్షణలో లాంఛింగ్ గడ్డర్‌ను ఒకటో నంబరు పునాదిపై విజయవంతంగా ఉంచారు.

గాలిలో తేలియాడుతూ ఒకటో నంబరు పునాది వైపు వెళ్తున్న లాంఛింగ్ గడ్డర్

పంచాయతీరాజ్ శాఖ ఇ.ఇ. పి.రామకృష్ణారెడ్డి, డి.ఇ.ఇ. అన్యం రాంబాబు పరిశీలించారు.

వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి..

వంతెన నిర్మాణం 2027 మార్చి మాసాంతానికి పూర్తిచేసేందుకు గడువు ఇచ్చినప్పటికీ దానికన్నా ముందే 2026 డిసెంబరు నాటికే పూర్తిచేయాలని గుత్తేదారు సంస్థ పనులు చేస్తోంది. ఇంతవరకు రూ.30 కోట్ల విలువైన పనులు పూర్తిచేయగా, రెండు నెలల క్రితం గుత్తేదారు సంస్థకు ప్రభుత్వం రూ.20.66 కోట్లు చెల్లించింది. వంతెన నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రూ.2.40 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది.

మాక్ అసెంబ్లీకి విద్యార్థిని

కాజులూరు: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 26న అమరావతి శాసనసభలో పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మాక్ అసెంబ్లీకి రామచంద్రపురం నియోజకవర్గం నుంచి కాజులూరు జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని యాళ్ల సహస్ర ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మార్ని విష్ణుమూర్తి తెలిపారు. వ్యక్తిత్వ వికాసం, సహపాఠ్య కార్యక్రమాలు, విద్యాప్రగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఈమెను ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు భారతదేశ రాజ్యాంగ గొప్పదనం తెలియజేయడం కోసం ప్రతీ నియోజకవర్గం నుంచి ఒక విద్యార్థిని ఎంపిక చేశారన్నారు.

ఉపాధి కల్పిస్తున్న ట్రాక్టరే ఉసురు తీసింది

రావులపాలెం గ్రామీణం: తన కుటుంబానికి ఉపాధి కల్పిస్తున్న ట్రాక్టరే మృత్యు శకటమై అతడిని బలి తీసుకుంది. రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడుకు చెందిన అడపా శ్రీనివాస్(50) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శుక్రవారం గడ్డిలోడు కోసం వెళ్తూ ముమ్మిడివరప్పాడు నుంచి పల్లిపాలెం వెళ్లే రోడ్డులో ట్రాక్టర్‌ను నిలిపి హోటల్‌లో భోజనం చేసేందుకు వెళ్తుండగా.. అక్కడ వాలుగా ఉండటంతో ట్రాక్టర్ కిందికి కదులుతుండటం గమనించి శ్రీనివాస్ వెంటనే స్టీరింగ్ పట్టుకుని పైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో ఇంజిన్ స్టార్ట్ అయి ట్రాక్టర్ వేగంగా ముందుకు వెళ్లడంతో చెయ్యిజారి కింద పడిపోయారు. అతడిపై ట్రాక్టర్, ట్రక్కు టైర్లు ఎక్కడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. రావులపాలెం ఎస్.ఐ చంటి సంఘటనా ప్రాంతానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్‌కు భార్య, ఇంజినీరింగ్, 8వ తరగతి చదువుతున్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన శ్రీనివాస్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగిపోయారు.

కొబ్బరి చెట్టుపై నుంచి పడి దింపు కార్మికుడి మృతి

కాట్రేనికోన: ప్రమాదవశాత్తు కొబ్బరి చెట్టుపై నుంచి జారిపడి దింపు కార్మికుడు మృతిచెందిన సంఘటన కాట్రేనికోన మండలం దొంతికుర్రులో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాయకరావుపేటకు చెందిన కర్రి అప్పలరాజు(31) గత కొంతకాలంగా దొంతికుర్రులో సోదరుడు వరుసయ్యే శ్రీనుతో కలిసి ఉంటూ దింపులు తీస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం గ్రామంలోని సాయిబాబా గుడి సమీపంలో కొబ్బరిబొండాలు తీసేందుకు చెట్టు ఎక్కాడు. మోకు అదుపుతప్పి కిందపడటంతో తలకు బలమైన గాయమైంది. అంబులెన్సు సిబ్బంది వచ్చి పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులు చేరుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు మృతదేహం వద్దే బైఠాయించారు. ఎస్సై జ్యోతి చేరుకుని వారితో చర్చించారు. అప్పలరాజు తల్లిదండ్రులు గతంలోనే మృతిచెందారు. కుటుంబానికి అండగా ఉన్న అతను దుర్మరణం చెందడంతో తమకు దిక్కెవరని బంధువులు రోదించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కాట్రేనికోన ఎస్సై అవినాష్ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	21,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి

ఋణగ్రహీత / హామీదారుల వివరములు:

1) యావనమంద వెంకట రమాదేవి, భర్త: లక్ష్మీ భాస్కరరాజు, కోకోనట్ బిజినెస్, డి.నెం. 3-215, దుర్గమ్మ టెంపుల్ దగ్గర, గుడిమూల ఖండ్రిక-533251, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) యావనమంద లక్ష్మీ భాస్కరరాజు, తండ్రి: వెంకటరాజు, కోకోనట్ బిజినెస్, డి.నెం. 3-215, దుర్గమ్మ టెంపుల్ దగ్గర, గుడిమూల ఖండ్రిక-533251, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) కలిదిండి వెంకట రామరాజు, తండ్రి: సూర్యనారాయణ రాజు, కోకోనట్ బిజినెస్, డి.నెం. 5-76, రాజుల రామాలయం దగ్గర, శృంగవృక్షం-534243, పాలకొండేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
4) కలిదిండి అనసూయ, భర్త: సూర్యనారాయణరాజు, గృహిణి, డి.నెం. 5-76, రాజుల రామాలయం దగ్గర, శృంగవృక్షం-534243, పాలకొండేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
5) సాగి హరి వెంకట వేణు గోపాలకృష్ణ రాజు, తండ్రి: అప్పల నరసింహరాజు, కన్‌స్ట్రక్షన్ బిజినెస్, డి.నెం. 1-1-25, సూర్యనారాయణపురం, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా.

సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద కలిదిండి వెంకట రామరాజు (హామీదారు) గారికి చెందిన ఆస్తుల విక్రయం గురించి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు

Ref : Loan Ageement No.RAZOLTF1903210003

1) ఇది మీకు తెలియజేయడానికి, మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు), గౌరవనీయులైన NLCT, చెన్నై యొక్క 09-11-2022న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో ఇచ్చిన ఆదేశం ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనం చేయబడినది. తదనంతరం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన "పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్" ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. మా రిజిస్టర్డ్ ఆఫీస్ శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ 6వ అంతస్తులో (లెవల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఔరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710 మరియు దాని శాఖలో ఒకటి రాజోలు డి.నెం.2-51, 1వ ఫ్లోర్, న్యూ యల్ఐసి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, రాజోలు-533252, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.
2) సెక్యూర్డ్ క్రెడిటార్- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 29.11.2022 తేదీన డిమాండు నోటీసును అందించింది. సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద 29.11.2022 తేదీనాటికి, రూ.39,07,483/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఏడు వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ / ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8తో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరమైన సురక్షిత ఆస్తులను తేదీ.15.11.2023 న స్వాధీనం చేసుకుంది మరియు చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం కార్యనిర్వాహక సహాయంతో ఆస్తులను తేదీ. 20.01.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.
3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీ లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
మీరు ఈ నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

షెడ్యూల్ ఆస్తి వివరములు

RAZOLTF1903210003 - వీరవాసరం సబ్-రిజిస్టర్, డాక్యుమెంట్ నెం. 1029/2019 ప్రకారం కలిదిండి వెంకట రామరాజు గారికి చెందిన స్థిరాస్తి వివరములు: (డాక్యుమెంట్ నెం.251/2019 ప్రకారము 'బి' షెడ్యూల్ క్రింద కవర్ చేయబడిన కెవి రామరాజు గారి ఆస్తి)

పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం సబ్-జిల్లా, పాలకోడూరు మండలం, శృంగవృక్షం గ్రామపంచాయతీ మరియు గ్రామఖాతాలు, ఆర్.యస్.నెం.389/9, డి.నెం.5-76 నందు 321 చ॥గ॥ లేదా 268 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని పెంకుటింటికి సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పి.శివరామరాజుకు చెందిన గోడ ...58.5 అ॥, దక్షిణం: వెంద్ర రోడ్డు ...47.8 అ॥, పడమర: ఉమ్మడి మార్గము ...57.4 అ॥, ఉత్తరం: 'ఎ' షెడ్యూలులో కవర్ చేయబడిన ఆస్తి కొంత విస్తీర్ణము మరియు యస్.అప్పలరాజు మరియు సిహెచ్.రాధాకృష్ణ యొక్క స్థలము కొంత విస్తీర్ణము ...52.3 అ॥.

తేది: 18.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కాకినాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓదిగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి

ఋణగ్రహీత / హామీదారుల వివరములు:

Ref : Loan Ageement No.MNDP1TF2109300001

... 2) సెక్యూర్డ్ క్రెడిటార్- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 30.08.2024 తేదీన డిమాండు నోటీసును అందించింది. ... 30.08.2024 తేదీనాటికి, రూ.58,86,932/- ... 29.04.2025 ... 22.10.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

షెడ్యూల్ ఆస్తి వివరములు

MNDP1TF2109300001 - మండపేట సబ్-రిజిస్టర్ (MOD), డాక్యుమెంట్ నెం. 2749/2021 ...

తేది: 20.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమండ్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓదిగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి

ఋణగ్రహీత / హామీదారుల వివరములు:

Ref : Loan Ageement No.MNDP1TF2109290002

... 2) సెక్యూర్డ్ క్రెడిటార్- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 27.11.2024 తేదీన డిమాండు నోటీసును అందించింది. ... 27.11.2024 తేదీనాటికి, రూ.57,68,358/- ... 29.04.2025 ... 22.10.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

షెడ్యూల్ ఆస్తి వివరములు

MNDP1TF2109290002 - మండపేట సబ్-రిజిస్టర్, (MOD) డాక్యుమెంట్ నెం. 2750/2021 ...

తేది: 20.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమండ్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

GENERAL

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911.

FLAT FOR SALE

GENERAL

1485 sq.ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. Contact Cell: 73378 33123.

EENADU for Advertisement Contact: 8008597607

HOUSE FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి కొంతమూరు రాజరాజేశ్వరి లేఅవుట్-3, మనీష్ ఫంక్షన్ హాల్ దగ్గర 159 చ॥గ॥లో గల వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకమునకు కలదు. Cont. Cell: 996622 4777.

LAND FOR SALE

GENERAL

స్థలం అమ్మకం

కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును. Cont: 98491 22371 96031 10500

PLOT FOR SALE

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road. Contact Cell: 93917 11101.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవాని చెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్, ✆ 73969 44459.

JOBS

Wanted Female Tele-callers and male counselors qualification any degree, age limit: 25 to 45 Years (Must be Married) Salary upto: 16000/-, working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

WANTED Qualified & Exp. Candidate to teach Maths & Social Studies for Higher Classes. Walk-in: 22-11-25 & 24-11-25 from 10am to 6pm. ✆ 98491 36605.

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384.

సేల్స్ మేనేజర్‌గా రాజమండ్రి మరియు కాకినాడ Livspace ఫ్రాంఛైజ్‌లో పని చేయుటకు కావలెను. 2-5 సంవత్సరాల సేల్స్ (ఇంటీరియర్) అనుభవం కలిగి ఉండాలి. మీ రెజ్యూమ్ పంపండి: vyshnosrigroup@gmail.com, Cell: 96146 56789.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్ మేన్ కావలెను. సంప్రదించవలసిన టైం: 9 am to 6 pm. Contact Cell: 95507 32122.

లక్ష్మీ మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. ✆ 96667 14613.

కావలెను

రాజమండ్రిలో సోలార్ సిటీ నందు పనిచేయుటకు సోలార్ సేల్స్‌లో అనుభవం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & ఫీల్డ్ వర్క్ ఆసక్తి ఉన్న సేల్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను.

SOLAR CITI D.No.18-25-5 కృష్ణనగర్, రాజమండ్రి, 70130 74167

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ రాజమండ్రినందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను. జీ: 15K+ Incentive. ✆ 9502107544.

రాజమండ్రిలో తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే, జీతం: 8,000/- to 10 వేలు, అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. Cont Cell: 93848 06665.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥ అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్, మలికిపురం: రాజోలు నియోజకవర్గ పరిధిలో 26న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. 26న ఉదయం పవన్‌కల్యాణ్ రాజమహేంద్రవరం నుంచి హెలికాప్టర్‌లో శివకోడులో దిగుతారు. అక్కడి నుంచి శంకరగుప్తం డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న 12 గ్రామాల్లో పర్యటించి చనిపోయిన కొబ్బరి చెట్లకు సంబంధించిన రైతులతో మాట్లాడతారు. అనంతరం శివకోడు చేరుకుని బహిరంగ సభలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, డీఆర్వో కె.మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు. పవన్‌కల్యాణ్ పర్యటనపై ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శుక్రవారం రాత్రి విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో అధికారులు, కూటమి నాయకులతో సమీక్షించారు.

మాక్ అసెంబ్లీకి ఆలమూరు విద్యార్థి ఎంపిక

ఆలమూరు, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 26న అమరావతిలో జరగనున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీకి కొత్తపేట నియోజకవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి **అనసూరి లోకేష్‌కుమార్** ఎంపికయ్యాడు. లోకేష్ తండ్రి సత్యనారాయణమూర్తి వ్యవసాయకూలీ కాగా తల్లి అనంతలక్ష్మి గృహిణి. కొత్తపేట నియోజకవర్గానికి స్టూడెంట్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించనున్న లోకేష్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించి సత్కరించారు. లోకేష్‌ను డీఈవో సలీంబాషా, డీవైఈవో రామలక్ష్మణమూర్తి, ఎంపీడీవో రాజు, ఎంఈవో బి.అప్పాజీ తదితరులు అభినందించారు.

పంటల సాగులో సందేహాలా?

మామిడికుదురు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో మామిడికుదురు మండల వ్యవసాయాధికారి ఎన్వీవీ సత్యనారాయణతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం జరగనుంది. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఇతర పథకాల అమలు పరంగా సందేహాలు, వచ్చే దాళ్వా సాగుకు సంబంధించి విత్తనాల ఎంపిక, సాగుకు సమాయత్తం, మెలకువలు, సస్యరక్షణ, ప్రస్తుత పరిస్థితులు, యాంత్రీకరణ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను రైతులు వివరించాలి.

నేడు (శనివారం) | సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884
ఉ. 10 - మ. 1

డ్రెయిన్‌లో పూడికతీత

రావులపాలెం గ్రామీణం: గోపాలపురంలోని డ్రెయిన్‌లో పూడిక పేరుకుపోవడంతో మురుగు నిలిచిపోయి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి సాయిపట్టాభిరామయ్య దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

చెత్త తొలగింపు

రావులపాలెం పట్టణం: రావులపాలెం మండలం కొమరాజులంకలో అగ్రహారం వద్ద చెత్త పేరుకుపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

సుబ్రహ్మణ్య షష్ఠి చూసొద్దాం రండి

26న ఉత్సవాలకు ఏర్పాట్లు

న్యూస్‌టుడే - రాజోలు, అంబాజీపేట, ఆత్రేయపురం

రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లో 26న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పలు ఆలయాలను రంగులు వేసి, విద్యుద్దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు.

● కడలిలోని కపోతేశ్వరస్వామి ఆలయంలో స్వామివారు స్వయంభువుగా విరాజిల్లుతున్నారు. ఇక్కడ షష్ఠి ఉత్సవాలను ఏటా ఘనంగా నిర్వహిస్తారు. 26న శిరోమహోత్సవానికి 50 వేల మంది భక్తులు వస్తారని అంచనాతో దర్శనానికి ఇబ్బంది లేకుండా బారికేడ్ల నిర్మాణం చేపట్టారు. 25 రాత్రి 7.01 గంటలకు స్వామి వారి కల్యాణం, 26న మధ్యాహ్నం గ్రామోత్సవం, 27న పవళింపుసేవ నిర్వహిస్తామని ఈవో టి.నాగవిష్ణు తెలిపారు. ఆలయం వద్ద పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీఐ నరేష్‌కుమార్ చెప్పారు.

● రాజోలు నియోజకవర్గంలో కడలితోపాటు రాజోలు, తాటిపాక, శంకరగుప్తం, బట్టేలంక, టేకిశెట్టిపాలెం, అంతర్వేది, కేశవదాసుపాలెం, సఖినేటిపల్లి, మోరి, పాశర్లపూడి గ్రామాల్లో షష్ఠి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.

● అంబాజీపేట మండలం మాచవరంలోని వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మహోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. స్థానిక రామ్‌ఘాట్ చెంతన ఉన్న స్వామివారి ఆలయంలో మంగళవారం రాత్రి 7.30 గంటలకు వైభవంగా కల్యాణం నిర్వహించనున్నారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం వద్ద షష్ఠి రోజున వేలాదిగా భక్తులు తరలివస్తారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త గోకవరపు వెంకటసత్యనారాయణమూర్తి కుమారులు ఏర్పాట్లు చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

● ఆత్రేయపురం శ్రీవల్లీదేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. 26న ఉదయం అభిషేకం, విశేష పూజలు, గ్రామోత్సవం, సాయంత్రం స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు. పేరవరం, వాడపల్లి సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాల్లోనూ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 25వ తేదీ రాత్రి కల్యాణం, 26న తీర్థమహోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు.

సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

మన తీరం భద్రమే

సఖినేటిపల్లి: మన తీరం భద్రంగానే ఉంటుందని సివిల్, మెరైన్ సీఐలు నరేష్ కుమార్, నవీన్ నరసింహమూర్తి అన్నారు. ముష్కరులు మన తీరం వెంబడి చొరబడకుండా మెరైన్, సివిల్ కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో రిహార్సల్‌గా నిర్వహించే 'సాగర కవచ్'లో భాగంగా రెండో రోజు శుక్రవారం అంతర్వేది తీరంలో భద్రత ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మత్స్యకారులను విచారించి తనిఖీ చేశారు. ఎస్సై దుర్గాశ్రీనివాస్ పాల్గొన్నారు.

పుస్తక పఠనానికి ప్రాధాన్యమివ్వాలి

కొత్తపేట: నేటి తరం చదవాలి, టీవీ వాడకాన్ని తగ్గించి పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డీవో పి.శ్రీకర్ అన్నారు. శుక్రవారం కొత్తపేట శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు కుంచె సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన, పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఆర్డీవోను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. తహసీల్దార్ రాంబాబు, వీఆర్వో వీరేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా మత్స్యకార దినోత్సవం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ప్రపంచ మత్స్యకార దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పి.గన్నవరం అక్విడక్టు వద్ద అంతర్వేది ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ, అగ్నికుల క్షత్రియసంఘ నాయకుడు దివంగత పెమ్మాడి సుబ్బరాజు విగ్రహాలకు నియోజకవర్గ అగ్నికులక్షత్రియ సంఘ అధ్యక్షుడు శేరు శ్రీనుబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎస్సై బి.శివకృష్ణ, అగ్నికుల క్షత్రియసంఘ నాయకులు కొపనాతి సీతారామస్వామి, పెమ్మాడి మారుతి, కామాడి రామకృష్ణ, అరదాని ఏడుకొండలు, కొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పశుదాణా విక్రయాలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ అధ్యక్షుడు అరిగెల సూర్యనారాయణమూర్తి శుక్రవారం పశుదాణా విక్రయాలు ప్రారంభించారు.

ఏవోగా పట్టాభిరామయ్య

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండల వ్యవసాయాధికారిగా జె.వెంకటపట్టాభిరామయ్య నియమితులయ్యారు. ఈయన రెండు సంవత్సరాలపాటు ఇన్‌సర్వీస్ కోటాలో పీజీ చేసేందుకు బాపట్ల ప్రభుత్వ వ్యవసాయ కళాశాలకు వెళ్లారు. కోర్సు పూర్తికావడంతో శుక్రవారం యథాస్థానంలో నియమితులయ్యారు.

సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు పూతరేకులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పుట్టపర్తి శ్రీసత్యసాయి శతజయంతి మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 23న మహాప్రసాదంగా అందజేసేందుకు సత్యసాయి సేవా సంస్థల సౌజన్యంతో శుక్రవారం ఆత్రేయపురం ఫికానా ఫుడ్స్ వారు తయారుచేసిన 50 వేల పూతరేకుల్ని పంపారు. దీనికి సంబంధించిన వాహనాన్ని వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు జెండా ఊపి ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు గంటా హనుమంతురావు, సాయిరాం, కాటికనేని రామకృష్ణారావు, ముదునూరి శ్రీనివాసరాజు, దండు బాబు, గొల్లెంక సుబ్బారావు, గుంటూరు ఆంజనేయరాజు పాల్గొన్నారు.

నీటి పారుదలకు ఇక్కట్లే

మానేపల్లి ఛానల్ నుంచి మామిడికుదురు మీదుగా మాకనపాలెం, లూటుకుర్రు వరకు ఉన్న పంటకాలువపై సుమారు 950 ఎకరాల వరి ఆయకట్టు ఆధారపడి ఉంది. పలుచోట్ల తుప్పలు, తుంగజాతి మొక్కలు పెరిగిపోవడంతో నీటిపారుదలకు అడ్డంకిగా మారాయి. దీనికితోడు కొన్నిచోట్ల అనధికారికంగా నిర్మించిన కాలిబాట వంతెనల వద్ద ఇవి మరింత దట్టంగా పెరిగిపోవడంతో రైతులు సతమతమవుతున్నారు. అవసరమైన చర్యలు చేపడతామని ఏఈఈ రమేష్‌బాబు తెలిపారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

వ్యర్థాలు తొలగిస్తేనే మురుగు పారేది

ర్యాలి వెంకటేశ్వరనగర్ వద్ద ఉన్న కాలువలో గ్రామంలోని చెత్త తీసుకొచ్చి వేస్తున్నారు. దీంతో మురుగు పారడం లేదు. ఈ కారణంగా దోమలు విజృంభించడంతో పాటు దుర్గంధం వ్యాపిస్తోంది. కుండీలు ఏర్పాటు చేస్తే చెత్త సమస్య ఉండదని స్థానికులు అంటున్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి సాయిరాంరెడ్డి వద్ద ప్రస్తావించగా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

తాగునీటి ట్యాంకు చుట్టూ అపరిశుభ్రం

శౌనపల్లిలంక గ్రామంలో ప్రధాన రహదారి కూడలిలో తాగునీటి కుళాయి ట్యాంకు, మెట్ల చుట్టూ పిచ్చిపాదులు, డొంకలు అల్లుకుని ఆ ప్రాంతం అధ్వానంగా తయారయింది. నూతనంగా నిర్మించిన ట్యాంకు విద్యుత్తు సరఫరా లేని కారణంగా నిరుపయోగంగా మారింది. పరిశీలించి తాగునీటి ట్యాంకు చుట్టూ శుభ్రం చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి మంగన్న తెలిపారు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

కాలిబాట వంతెన.. దాటాలంటే యాతన

కొమరాడలోని పంట కాలువపై ఉన్న కాలిబాట వంతెనకు రెండు వైపులా రక్షణ గోడలు విరిగి పడిపోవడంతో రాకపోకలకు స్థానికులు, వాహన చోదకులు యాతన పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను తీసుకువెళ్లేందుకు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీనిని పరిశీలించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ చేస్తామని సర్పంచి వలవల సత్యవేణి తెలిపారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

కాలువ గట్టును కమ్మేసిన పిచ్చిమొక్కలు

వెలిచేరు వంతెన వద్ద రాజవరం వెళ్లే దారిలో పంట కాలువ గట్టును పిచ్చిమొక్కలు కమ్మేశాయి. నడిచేందుకు కూడా వీల్లేకపోవడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట ఉత్పత్తులు బయటకు తెచ్చుకోవాలన్నా, వ్యవసాయ పనులకు వెళ్లాలన్నా అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ ఏఈ సాయిమాధవ ప్రసన్న్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

మలికిపురం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. విశ్వేశ్వరాయపురం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉద్యోగోన్నతి ధ్రువపత్రాలను ఆయన అందజేశారు. ఐసీడీఎస్ రాజోలు, పి.గన్నవరం ప్రాజెక్టుల పరిధిలోని 9 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. ఎమ్మెల్యేని అంగన్‌వాడీ కార్యకర్తలు సత్కరించారు. ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి, ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ ఇందిర, సూపర్‌వైజర్లు కె.హైమవతి, కె.సరోజిని, వై.విజయభారతి, వీపీఎంఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ● ఉపాధి నిధులు రూ. 15 లక్షలతో విశ్వేశ్వరాయపురంలో నిర్మించిన సీసీ రహదారిని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. సర్పంచి చెల్లుబోయిన హెలీనా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరప్రసాద్‌ను సన్మానిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రాజోలు: శివకోటిలోని మట్లగ్రూపులో ఓఎన్జీసీ నిధులు రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ శ్రీదుర్గ, సర్పంచి నక్కా రామారావు, నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అన్నివర్గాల వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కార్యకర్తలను టీచర్లుగా ఉన్నతి కల్పిస్తూ ఇచ్చిన నియామక పత్రాలను వారికి అందజేశారు. రావులపాలెం మండలంలో 10, కొత్తపేట మండలంలో 8, ఆత్రేయపురం మండలంలో ఇద్దరికి మొత్తం 20 మంది ఎమ్మెల్యే నియామక పత్రాలు అందించారు. ● స్థానిక తెదేపా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో 312 మంది అర్జీలు అందజేశారు. ఆయా సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారు కోరారు.

కార్యకర్తలకు నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

రావులపాలెం పట్టణం: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ ప్రతిష్ఠకేకాక, అభివృద్ధి దిశగా కీలకంగా ఉంటాయన్నారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, నాయకుడు గుత్తుల రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి

అంబాజీపేట: రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గంగలకుర్రు సొసైటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైతులంతా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్రిసభ్య కమిటీ ఛైర్మన్ అల్లాడ రవి, సభ్యులు కాగితాపల్లి పద్మావతి, నెల్లి వరలక్ష్మి, సీఈవో జి.నాగమణిశంకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

ఘనంగా ప్రపంచ టెలివిజన్ దినోత్సవం

మామిడికుదురు, న్యూస్‌టుడే: మొగలికుదురులో సాయిగణేశ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు డి.ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రదర్శన జరిపారు. గౌరవ అధ్యక్షుడు ఎల్.నాగేంద్రశర్మ, ఎ.ప్రసాద్, సీహెచ్ రామగోపాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన పొన్నపల్లి ఆదిత్యశంకర్ దంపతులు రూ.1,00,000 విరాళాన్ని శుక్రవారం సమర్పించారు. దాతలకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని ఆలయ సూపరింటెండెంట్ విజయసారథి అందజేసి అభినందించారు.

అయినవిల్లి: సిద్ధివినాయకస్వామి ఆలయంలో అన్నదానట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన జొన్నలగడ్డ జగన్నాథరావు రూ. 20,232 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఆలయ అర్చకుడు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేసి అభినందించారు.

భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి పూజలు

ఆత్రేయపురం, రావులపాలెం గ్రామీణం, మామిడికుదురు, రాజోలు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: కార్తికమాసం ముగింపు చివరిరోజు పోలిపాడ్యమి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున నదిలో స్నానమాచరించి పోలామ్మా.. పోయిరావమ్మా అంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఆవునేతితో తయారు చేసిన ఒత్తులను అరటి దొప్పల్లో ఉంచి గోదావరి కాలువల్లో వదిలారు. బ్రాహ్మణులకు స్వయంపాకం సమర్పించారు. శివారాధన చేశారు. శైవక్షేత్రాలన్నీ భక్తులతో అలరారాయి. ● రావులపాలెం మండలం రావులపాడులో ఆదిలక్ష్మి, పాటమ్మవార్ల ఆలయాల వద్ద శివలింగం ఆకారంలో దీపాలను వెలిగించారు. ● మామిడికుదురు మండలం పెదపట్నంలంక, అప్పనపల్లి, పెదపట్నం, పాశర్లపూడి తదితర గ్రామాల్లో మహిళలు దీపాలు వెలిగించి నదీమతల్లికి ప్రణామాలు చేశారు. ● రాజోలు వశిష్ఠ గోదావరిలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పోలి పాడ్యమి దీపాలను వదిలారు. ● పి.గన్నవరం వైనతేయ గోదావరి నదిలో భక్తులు స్నానాలు చేసి పోలాంబను స్వర్గానికి సాగనంపుతూ పోలిపాడ్యమి దీపాలు విడిచిపెట్టారు.

పెదపట్నం లంకలో..

రావులపాడులో గ్రామదేవత ఆలయం వద్ద శివలింగం ఆకారంలో దీపాలు

పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరినదిలో దీపాలు వదులుతున్న యువతులు

సమస్యల పరిష్కారానికి కృషి

రాజోలు: పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెదేపా రాజోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. తాటిపాకలోని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'కేడర్ విత్ లీడర్' కార్యక్రమంలో ఆమె కార్యకర్తల నుంచి వినతులను స్వీకరించారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు, పార్టీ పరిశీలకుడు రామ్మోహన్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు భూపతిరాజు సాయిబాబారాజు, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల నుంచి వినతులు స్వీకరిస్తున్న అమూల్య

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పి.గన్నవరం: స్థానిక డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జిపై శుక్రవారం ఉదయం వ్యాన్ ఢీకొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తాడాలవారిపాలేనికి చెందిన తాడాల మాసేరావుకు తీవ్ర, తాడాల వెంకటేశ్వరరావుకు స్వల్ప గాయాలయ్యాయి. అప్పనపల్లి వెళ్తుండగా వెనుక నుంచి వ్యాన్ ఢీకొట్టిందని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రైవేటు బస్సు బోల్తా.. మలికిపురంవాసికి గాయాలు

పెళ్లకూరు: విజయవాడ నుంచి బెంగుళూరుకు 21 మంది ప్రయాణికులతో అతివేగంగా వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దొడ్లవారిమిట్ట సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున బోల్తాపడిన ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. వీరిలో మలికిపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఉన్నారు. క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్సై నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాలలో ఆధునికీకరించిన గదుల ప్రారంభం

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఆధునికీకరించిన ప్రిన్సిపల్ గది, స్టాఫ్‌రూమ్‌లను శుక్రవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, కొత్తపేట రైసుమిల్లర్స్ సంఘం అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు ప్రారంభించారు. ఈ రెండు గదుల ఆధునికీకరణకు ఆయన రూ.2 లక్షలు విరాళంగా అందించారు. ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్‌రెడ్డి, గారపాటి త్రిమూర్తులు, గుణ్ణం వీర్రాజు, కాలా సాయిబాబు, గన్ని విష్ణు, చల్లా వేంకటేశ్వర్రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న దాత పాపారావు

స్తూపం పునర్నిర్మాణానికి శ్రీకారం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి తూర్పువైపు మాడ వీధిలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల స్తూపం వేరొక చోట నిర్మించడానికి సంబంధించిన పునర్నిర్మాణ పనులను దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు శుక్రవారం ప్రారంభించారు. వచ్చిన భక్తులు ప్రతి ఒక్కరూ స్థూపాన్ని వీక్షించేలా అధికారులు చర్యలు చేపట్టారు. సుందరంగా ఒక సెల్ఫీ పాయింట్‌గా తీర్చిదిద్దనున్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్యం.. శిక్షణ

మలికిపురం, రావులపాలెం గ్రామీణం, మామిడికుదురు, పి.గన్నవరం, ఆత్రేయపురం: కొత్తపేట, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య నిర్వహణపై కార్మికులు, హరిత రాయబారులు, హరిత రక్షకులు, క్లాప్ మిత్రలకు శిక్షణ ఇచ్చారు. మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో జి.మిల్టన్, సర్పంచి చెల్లుబోయిన హెలీనా, రావులపాలెం మండలం రావులపాడులో డీఎల్‌డీవో రాజేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో వీరేష్, మామిడికుదురు మండలం పాశర్లపూడిలో సర్పంచి కొనుకు ప్రేమజ్యోతి, డీఎల్‌డీవో జె.వేణుగోపాల్, ఎంపీడీవో జి.భవాని, డిప్యూటీ ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆత్రేయపురంలో సర్పంచి కాయల జగన్నాథం, డిప్యూటీ ఎంపీడీవో వీవీఆర్‌కే రాజు, పరిపాలనాధికారి రామ్‌స్వరూప్, పి.గన్నవరం మండలం నాగుల్లంకలో ఎంపీడీవో జి.మల్లికార్జునరావు, సర్పంచి యల్లమెల్లి కృష్ణవేణి, పంచాయతీ విస్తరణాధికారి జి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో శిక్షణలో సర్పంచి, అధికారులు


శ్రద్ధాంజలి
మంచిమనిషి, అందరి మనస్సులలో సుస్థిరస్థానం సంపాదించిన మీరు లేని లోటు తీరనిది.
కీ.శే. రుద్రరాజు రమేష్‌రాజు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
కీ.శే. శ్రీ రుద్రరాజు రమేష్‌రాజు గారు
వాడపల్లి దేవస్థానం మాజీ ఛైర్మన్, వెదిరేశ్వరం
గ్రామ పంచాయతీ, వెదిరేశ్వరం
సర్పంచ్: బొక్కా కరుణాకరం, పాలకవర్గసభ్యులు
MPTCలు, గ్రామ ప్రజలు


అశ్రునివాళి
అందరినీ చిరునవ్వుతో పలకరించే వ్యక్తి, మాకు అత్యంత ఆప్తులు, మిత్రులు, వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం Ex. ఛైర్మన్
శ్రీ రుద్రరాజు రమేష్‌రాజు గారి
అకాల మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..
శ్రీ రుద్రరాజు రమేష్‌రాజు గారు
Ex. ఛైర్మన్: వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం, వెదిరేశ్వరం
సయ్యపరాజు కాశీవిశ్వనాథరాజు - ల్యాండ్‌లార్డ్, వెదిరేశ్వరం
సయ్యపరాజు రామకృష్ణంరాజు - రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు, వెదిరేశ్వరం
సయ్యపరాజు నరసింహరాజు (సింహా) - TDP నాయకులు, వెదిరేశ్వరం
సాధనాల శ్రీను - MLA క్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జి
K.S.R. డెకరేషన్స్, కోనసీమ టెంట్‌హౌస్ యూనియన్ ప్రెసిడెంట్: వెలగల కాశీవిశ్వేశ్వరరెడ్డి
రావులపాలెం, సెల్: 96189 46999, గోపాలపురం, సెల్: 99897 28555
సరిపెల్ల వెంకట శ్రీనివాసరాజు (శ్రీనురాజు)
గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వెదిరేశ్వరం

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి: డీఈవో

అమలాపురం గ్రామీణం: విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సలీంబాషా సూచించారు. పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లపై శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అటల్ ల్యాబ్‌లను అర్థవంతంగా మార్చడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మమ్మి, జిల్లా సైన్సు అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, సమగ్రశిక్షా అకడమిక్ మానటరింగ్ అధికారి పి.రాంబాబు, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.విజయకుమారి, సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలో రూ.లలో)

అమలాపురం పట్టణం: టమాటా: 38, వంగ(నలుపు/తెలుపు): 65/50, బెండ: 60, పచ్చిమిర్చి: 45, కాకర: 42, బీర: 58, క్యాలీఫ్లవర్: 28, క్యాబేజీ: 38, క్యారెట్: 60, దొండ: 60, బంగాళదుంప: 25, ఉల్లి: 25, గోరుచిక్కుళ్లు: 45, దోస: 35, చిక్కుడు: 115, చామదుంప: 43, కంద: 55, బీట్‌రూట్: 52, కీరదోస: 35, అల్లం: 82, క్యాప్సికం: 90, చిలకడదుంప: 50, గుమ్మడి: 30, ముల్లంగి: 45, ఉసిరి: 80, నిమ్మ: 30, ఆనప: 30, పొట్ల: 25, అరటి: 6, మునగ: 12.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: కె.అగ్రహారం భోగరాజువీధిలో రోడ్డు అపరిశుభ్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. – కుమార్, స్థానికుడు

సమస్య: కాలేజీరోడ్డులో పిచ్చిమొక్కలను పడేశారు. అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – .శ్రీనివాస్, స్థానికుడు.

సమస్య: సీతాపతిరావుపేట ప్రధాన రహదారిపై చుట్టుపక్కల ప్రాంతాలవారు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేస్తున్నారు. పశువులు చిందరవందర చేయడంతో దుర్వాసన వస్తోంది. – త్రినాథ్, వ్యాపారి

సమస్య: అమలాపురం చిన్నవంతెన మురుగు కాలువలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. – సూరి, వ్యాపారి

పరిష్కారం: భోగరాజువీధి, కాలేజీరోడ్డులో పిచ్చిమొక్కలు, సీతాపతిరావుపేట, చిన్నవంతెన సమస్యలపై ఆయా సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. చెత్త వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

వాల్టా.. కాసులిస్తే ఉల్టా..!

– న్యూస్‌టుడే, అల్లవరం

ఓడలరేవు తీరంలో తరలించేందుకు సిద్ధంగా కలప

పచ్చని చెట్లు గొడ్డలి వేటుకు నేలవాలుతున్నాయి. ప్రభుత్వం మొక్కల పెంపకానికి రూ.కోట్లు ఖర్చు చేస్తుంటే కొంతమంది అక్రమార్కులు కాసుల కోసం వాటిని యథేచ్ఛగా నరికేస్తున్నారు. ఆ ప్రభావం పర్యావరణంపై పడుతోంది. వీటిని అరికట్టాల్సిన అధికారుల తమకు పట్టనట్లు వ్యవహరిస్తుండటం పలు విమర్శలకు తావిస్తోంది.

ఈ ప్రాంతాల నుంచి

అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల పరిధిలో తీర ప్రాంతాల నుంచి కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలో తీరప్రాంత గ్రామాల వెంబడి అటవీ భూములు ఉన్నాయి. వీటిల్లో ఉన్న విలువైన చెట్లను కొంతమంది అక్రమార్కులు నరికి సొమ్ము చేసుకుంటున్నారు. సొంత స్థలాల్లో ఉన్న వాటిని కూడా అడ్డుగా ఉన్నాయని, డబ్బులు వస్తున్నాయనే కారణాలతో అమ్మకాలు చేస్తున్నారు.

నిబంధనల మాటేది? తీరం వెంబడి ఇసుక నేలల్లో వేప, నేరేడు, గుగ్గిలం, కాడమల్లి, టేకు చెట్లు ఏపుగా పెరుగుతున్నాయి. వీటికి బహిరంగ మార్కెట్లో మంచి ధర ఉంది. ఈ కలపను గృహనిర్మాణాలకు వినియోగిస్తుండటంతో మంచి డిమాండ్ ఉంది. కలప వ్యాపారులు అయిన కాడికి కొనుగోలు చేసి అమ్మకాలు చేస్తున్నారు. వీరు ముందుగా అధికారులను ప్రసన్నం చేసుకుని తమ వ్యాపారానికి అడ్డు లేకుండా చూసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని రకాల చెట్లను నరికి తరలించేందుకు కచ్చితంగా అనుమతులు పొందాల్సి ఉంటుంది. వీటిని దేనికి వినియోగిస్తున్నారు.. ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారు.. ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలను అధికారులకు అందించిన తరువాత వారు పరిశీలించి అవసరమైన మేరకు అనుమతులు ఇస్తారు. ఇవేమీ ఎక్కడా అమలు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

నిఘా ఉంచుతాం రైతులైనా, వ్యాపారులైనా చెట్లను నరికే సమయంలో కచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. అనుమతులు లేకుండా తొలగిస్తే నిబంధనలు ఉల్లంఘన కిందకు వస్తుంది. తీర ప్రాంతాల్లో నిఘా పెంచుతాం. అనుమతులు లేకుండా చెట్లను తొలగిస్తే జరిమానా విధించడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తాం.
- సత్యనారాయణ, అటవీశాఖ రేంజర్, అమలాపురం

బీచ్ వేడుకలకు నిధులివ్వండి

బాలాజీకి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్.యానాంలో నిర్వహించే సంక్రాంతి బీచ్ ఫెస్టివల్‌కు, రివర్, బీచ్ టూరిజం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు. ఈ మేరకు విజయవాడలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పర్యాటకానికి కోనసీమ ఆయువు పట్టు అని వివరించారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీడీవో డి.కృష్ణ అన్నారు. ఇటీవల విలసవిల్లి సచివాలయం నుంచి బదిలీ అయిన, ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉద్యోగులను సర్పంచి సలాది ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, ఏవో తులసీకృష్ణ, సలాది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పనుల పరిశీలన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన మండల కేంద్రంలో చేపట్టిన అన్న క్యాంటీన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి త్వరలోనే పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆ పనులను పరిశీలించిన ఆయన పురోగతిపై అధికారులతో మాట్లాడారు. నడింపల్లి సుబ్బరాజు, పీఎస్ఎన్ రాజు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

స్తూప పునర్నిర్మాణ పనులకు శ్రీకారం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి తూర్పువైపు మాడవీధిలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల స్తూపం వేరొక చోట నిర్మించడానికి సంబంధించిన పునర్నిర్మాణ పనులను దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు శుక్రవారం ప్రారంభించారు. వచ్చిన భక్తులు ప్రతి ఒక్కరూ స్తూపాన్ని వీక్షించేలా అధికారులు చర్యలు చేపట్టారు. సుందరంగా ఒక సెల్ఫీ పాయింట్‌గా తీర్చిదిద్దనున్నారు.

ప్రమాణస్వీకార మహోత్సవం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం బంగారు, వెండి వర్తకుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రేకపల్లి సూరిబాబు, కార్యదర్శి ... ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారికి ముఖ్య సలహాదారుడు ... పూలమాలలు వేసి అభినందించారు.

కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న వర్తకులు

పోలిపాడ్యమి పూజలు

అమలాపురం ఎన్టీఆర్ మార్గ్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

యానాం రాజీవ్ బీచ్‌లో ..

అమలాపురం పట్టణం, యానాం, అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పోలిపాడ్యమి సందర్భంగా అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో శుక్రవారం తెల్లవారు జామున మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప కాలువలు, నదుల్లో దీపాలు వదిలారు. బండారులంకలో వేంచేసి యున్న భువనేశ్వరీ సమేత త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

త్రయంబకేశ్వరస్వామి

కబడ్డీలో తలపడుతున్న గాడిమొగ, లక్ష్మీపతిపురం జట్లు

విద్యార్థులకు క్రీడా పోటీలు

తాళ్ల రేవు, న్యూస్‌టుడే: గాడిమొగ పంచాయతీ లక్ష్మీపతిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రిలయన్స్ చిల్డ్రన్ ఉత్సవం-2025 కార్యక్రమాన్ని సర్పంచి కామాడి గోవిందు, విద్యాకమిటీ ఛైర్మన్ ... ప్రధానోపాధ్యాయుడు ... శుక్రవారం ప్రారంభించారు. చినబొడ్డు, లక్ష్మీపతిపురం, పేదపలవ, గాడిమొగ, భైరవపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫోక్ డ్యాన్సుల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు గాడిమొగ రిలయన్స్ కంపెనీ సీఎస్ఆర్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం, ఉపసర్పంచి కొక్కిలిగడ్డ లోకేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లాడి వరదరాజు, అంగాడి తాతారావు బహుమతులు అందజేశారు.

సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటా..

అర్జీ స్వీకరించి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. మురమళ్లలోని క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తీసుకువచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా.. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు పంపి తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మండలంలోని పల్లంకుర్రులో నూతనంగా నిర్మిస్తున్న ఉపవిద్యుత్తు కేంద్రం పనుల నిమిత్తం శనివారం కాట్రేనికోన ఉపవిద్యుత్తు కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని అమలాపురం ఈఈ రాంబాబు తెలిపారు.

నిబంధనల ప్రకారం వ్యాపారం చేయాలి

యానాం, న్యూస్‌టుడే: యానాంలో పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులు విక్రయించే వ్యాపారులంతా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రతి బంకు వద్ద అగ్నిమాపక యంత్రాలు, ప్రయాణికులకు మంచినీరు, వాహనాలకు గాలి కొట్టే సదుపాయం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. 12 పెట్రోలు, డీజిల్ బంకుల నిర్వాహకులు, యజమానులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలని ఎస్సై అవినాష్ అన్నారు. చెయ్యేరులో ఆటోయూనియన్ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సమావేశం ఏర్పాటుచేశారు.

ట్యాంకు నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..!

అమలాపురం మండలం రంగాపురం స్మశానవాటిక సమీపంలోని తాగునీటి ట్యాంకు నిర్మాణం నిలిచిపోయింది. ఏడాదిన్నర క్రితం ఈ పనులకు శంకుస్థాపన చేయగా.. ఇప్పటికీ పూర్తికాని పరిస్థితి నెలకొంది. పనులు చివరి దశలో ఉన్నప్పటికీ అర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదు. వేసవి సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ప్రమాదకరంగా పాదులు

విలసవిల్లి గ్రామంలో రహదారి పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభానికి పాదుల అల్లుకుని ప్రమాదకరంగా మారింది. రహదారి చెంతనే ఈ పరిస్థితులు ఉన్నా సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముందుజాగ్రత్తగా అధికారులు వీటిని తొలగింపజేసి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు పూతరేకులు

ఆత్రేయపురం: పుట్టపర్తి శ్రీసత్యసాయి శతజయంతి మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 23న మహాప్రసాదంగా అందజేసేందుకు సత్యసాయి సేవా సంస్థల సౌజన్యంతో శుక్రవారం ఆత్రేయపురం ఫికానా ఫుడ్స్ వారు తయారుచేసిన 50 వేల పూతరేకుల్ని పంపారు. దీనికి సంబంధించిన వాహనాన్ని వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు జెండా ఊపి ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు గంటా హనుమంతురావు, సాయిరాం, కాటికనేని రామకృష్ణారావు, ముదునూరి శ్రీనివాసరాజు, దండు బాబు, గోల్లెంక సుబ్బాబు, పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

యానాంలో కేకు కోస్తున్న మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: మత్స్యకారులంతా అభివృద్ధి దిశగా పయనించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కోరారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా స్థానిక బెజవాడ గార్డెన్లోని అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మల్లాడి మాట్లాడుతూ ఓఎన్జీసీ సంస్థ గ్యాస్ పైప్‌లైన్ ప్రమాదానికి సంబంధించి పరిహారం సాధించడం కోసం కృషి చేస్తామన్నారు. కేకును కోశారు. సంఘ అధ్యక్షుడు శేరు కృష్ణ, ఎన్నార్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్, రక్షా ఆంజనేయులు, మల్లాడి సత్తిబాబు, రాజు, చింతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మత్స్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ లబ్ధిదారులకు ఐస్ పెట్టెలను పంపిణీ చేశారు.

మానవ వికాసానికి బుద్ధుని బోధనలే శరణ్యం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: మానవ నైతిక వికాసానికి బుద్ధుని బోధనలే శరణ్యమని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(బీఎస్ఐ) పేర్కొంది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని బుద్ధపార్కు ఆవరణలో బీఎస్ఐ మండలశాఖ అధ్యక్షుడు సింహాద్రివర్మ అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. మానవతా విలువలతో పాటు జ్ఞానతృష్ణ సాధనకు బౌద్ధం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ నెల 23న నిర్వహించనున్న బౌద్ధ దమ్మ ప్రచార యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేవీవీ సత్యనారాయణ, బుడితి బాబూరాజేంద్రప్రసాద్, మట్టా వెంకట్రావు, కవి దత్తు తదితరులు పాల్గొన్నారు.

షష్ఠి మహోత్సవాలకు ఏర్పాట్లు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో 25 నుంచి 30 వరకు స్వామి కల్యాణం, షష్ఠి మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఈవో ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. అమలాపురం కాలేజీ రోడ్డులోని ఆలయంలో శుక్రవారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పేరూరి విజయలక్ష్మి మాట్లాడుతూ 25న రథోత్సవం, రాత్రి స్వామివారి కల్యాణం, 26న తీర్థం, పల్లకి సేవ నిర్వహిస్తామన్నారు. పలువురు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

అలంకరణ చేపల సాగుకు సహకరిస్తాం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: అలంకరణ చేపల సాగుకు అన్ని విధాలా సహకరిస్తామని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ హామీ ఇచ్చారు. ఐ.పోలవరం మండలం పెదమడి గ్రామంలో రైతు డీఎస్వీ వర్మ చేపట్టిన సాగును ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. 22 రకాల చేపలను పెంచుతున్నట్లు రైతు వివరించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు, కె.చలపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గ్రామంలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఎన్.కొత్తపల్లి సర్పంచి కుంచే చిట్టికుమారి కోరారు. ఎంపీడీవో డి.కృష్ణ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా ఎన్.కొత్తపల్లి గ్రామాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన కల్పించారు.

అక్రమ రవాణా అడ్డుకుంటాం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: డీజిల్, పెట్రోల్ అక్రమ రవాణా అడ్డుకుంటామని ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. జవ్వాది తాతబాబు ఆధ్వర్యంలో కోనసీమ పెట్రోల్ బంకుల సంఘ నాయకులు శుక్రవారం అమలాపురంలో ఆయన్ను కలిశారు. యానాం నుంచి అధిక మొత్తంలో అక్రమ రవాణా చేస్తున్నారని వివరించారు. ఇటీవల ఐ.పోలవరంలో 8 వేల లీటర్ల డీజిల్‌ను పట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండిపడేలా వ్యవహరిస్తే ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రత్నాకర్, రంబాల చిట్టిబాబు, విశ్వేశ్వరరావు, వెంకటరత్నం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీతో పెట్రోల్ బంకు సంఘ నాయకులు

ఏపీఎన్జీజీవో నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సంఘ సమస్యలపై పోరాడతానని అమలాపురం సమితి తాలుకా యూనిట్ అధ్యక్షునిగా ఎన్నికైన నిమ్మకాయల శ్రీను తెలిపారు. అమలాపురం కాటన్ అతిథిగృహంలో సుబ్రహ్మణ్యం, ప్రతాప్‌రాజ్ ఆధ్వర్యంలో ఏపీఎన్జీజీవో నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అంబాజీపేట, అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల సంఘ కార్యదర్శిగా పి.కోదండరామయ్య, కోశాధికారిగా పృధ్వీరాజ్, ఉపాధ్యక్షులుగా డి.రామకృష్ణ, డి.శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారికి సభ్యులు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పీఆర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి అన్యం రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గా కొండలరావు, పంచాయతీరాజ్ ఈఈ పి.రామకృష్ణారెడ్డి అభినందించారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాజోలు నియోజకవర్గ పరిధిలో ఈ నెల 26న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. 26న ఉదయం పవన్‌కల్యాణ్ రాజమహేంద్రవరం నుంచి హెలికాప్టర్‌లో శివకోడులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగుతారు. అక్కడి నుంచి శంకరగుప్తం డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న 12 గ్రామాల్లో పర్యటించి దారి పొడవునా చనిపోయిన కొబ్బరి చెట్లకు సంబంధించిన రైతులతో మాట్లాడతారు. అనంతరం శివకోడు చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారు. మొత్తం పర్యటన 3 గంటల పాటు కొనసాగే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, డీఆర్వో కె.మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలోని నిత్యాన్నదాన ట్రస్టుకు ఖమ్మం జిల్లాకు చెందిన గొట్టుముక్కల సాయిప్రతాప్ దంపతులు రూ.75 వేలు విరాళాన్ని శుక్రవారం అందించారు. దాతను ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ అభినందించారు.

బాధిత కుటుంబానికి సాయం

యానాం, న్యూస్‌టుడే: గుండె శస్త్రచికిత్స చేయించుకున్న ఫొటోగ్రాఫర్ లంక రమేష్‌కు వైద్య సహాయం నిమిత్తం రూ.40 వేలు యానాం ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శుక్రవారం అందజేసింది. సంఘం అధ్యక్షుడు జెమినీ అహ్మద్, దుర్గబాబు, మురళీకృష్ణ, లోవరాజు, రహీం, కరీం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పి.గన్నవరం: స్థానిక డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డుబ్రిడ్జిపై శుక్రవారం ఉదయం వ్యాన్ ఢీకొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తాడాలవారిపాలేనికి చెందిన తాడాల మాసేరావుకు తీవ్ర, తాడాల వెంకటేశ్వరరావుకు స్వల్ప గాయాలయ్యాయి. అప్పనపల్లి వెళ్తుండగా వెనుక నుంచి వ్యాన్ ఢీకొట్టిందని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆటపాటల్లో మెరిశారు..

యానాం, ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: జీఎంసీ బాలయోగి స్టేడియంలో అస్మిత అథ్లెటిక్స్ లీగ్-2025 పోటీలను శుక్రవారం నిర్వహించారు. విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణప్రవీణ్ వీటిని ప్రారంభించారు. విజేతలకు లక్ష్మణప్రవీణ్‌తో పాటు శాయ్ సెంటర్ ఇన్‌ఛార్జి ఉదయ్ కుమార్, విశాఖపట్నం శాయ్ అథ్లెటిక్స్ కోచ్ జి.వెంకటరెడ్డి, కాకినాడ ఎస్‌జీఎఫ్ఐ కోచ్ ప్రసాదరెడ్డి బహుమతులు అందజేశారు. యానాం అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి చింతా వెంకన్న, పాము సత్యనారాయణ, నక్కల సుబ్బన్న, పబ్బినీడి శేఖర్, సన్యాసిరావు బృందం ఈ పోటీల్ని నిర్వహించారు.

✦ ఇటీవల జరిగిన జిల్లాస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో భీమనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అమలాపురంలో జరిగిన పోటీల్లో వాసంశెట్టి మేఘనశ్రీ, కాటంరెడ్డి లక్ష్మీకీర్తన, ధర్నాల అనిల్ బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. వీరిని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం నడింపల్లి పద్మనాభం అభినందించారు.

పతకాలు సాధించిన భీమనపల్లి విద్యార్థులతో ఉపాధ్యాయులు

✦ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అమలాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గొల్లవిల్లి పీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని నేతల జెస్సిక ప్రత్యేక ప్రతిభ కనబరిచింది. అమరావతి అసెంబ్లీలో జరిగే వేడుకల్లో ప్రజా సమస్యలపై తన వాణి వినిపించనుందని హెచ్‌ఎం జి.కనకదుర్గ తెలిపారు. రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన మరో విద్యార్థిని యనమదల ఇందిరను, జెస్సికాలను ఉపాధ్యాయులు అభినందించారు.

యానాం: విజేతలతో నిర్వాహకులు

గొల్లవిల్లి విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

(c) eenadu

మండపేట

• మండపేట • రామచంద్రపురం

క్లాప్‌మిత్రలకు ఒక రోజు శిక్షణ

అంగర, న్యూస్‌టుడే: మండల కేంద్రం కపిలేశ్వరపురంలో శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్లాప్‌మిత్రలకు మండల పరిషత్తు కార్యాలయంలో ఒక రోజు శిక్షణ ఏర్పాటుచేశారు. ఎంపీడీవో హెచ్.భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, తడి, పొడి చెత్తలను వేరు చేసే పద్ధతులను వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్‌కు ఉపయోగించడం, తడిచెత్తను సేంద్రియ ఎరువుగా తయారుచేసి పంచాయతీలకు ఆదాయ మార్గాలను సృష్టించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సర్పంచి సాకా శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్, పరిపాలనాధికారి రామచంద్రప్రసాద్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ ఆక్వారైతుగా సత్యనారాయణ

కాజులూరు, న్యూస్‌టుడే: మండల ఉత్తమ ఆక్వారైతుగా కాజులూరు గ్రామానికి చెందిన వట్టూరి వీరవెంకట సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం కాకినాడ మత్స్యశాఖ కార్యాలయంలో ఈ అవార్డును కలెక్టర్ షాన్‌మోహన్, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతులమీదుగా సత్యనారాయణ ఈ అవార్డును అందుకున్నారు. ఆయనని మండల ఆక్వా రైతులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183
రామచంద్రపురం: 80085 74191
ఉ. 10 - మ. 1

మురుగు పారుదలకు చర్యలు..

సమస్య: మండపేట మండలం తాపేశ్వరం గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల వీధిలోని డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడంలేదు. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. - మాణిక్యాలరావు, తాపేశ్వరం

పరిష్కారం: ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎస్వీ సుబ్బారావుకు తెలియజేయగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి మురుగు పారుదలకు చర్యలు తీసుకున్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

ఈనాడు మీ తోడు

● ఈనాడు ఫోన్‌ఇన్‌లో మండపేట మున్సిపల్ కమిషనర్ రంగారావు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మండపేట మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన 'ఈనాడు ఫోన్‌ఇన్' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. అనేక సమస్యలకు పరిష్కారమార్గాలను కమిషనర్ వారికి వివరించారు.

? **సమస్య:** మాకు సొంత ఇల్లు లేదు. అద్దెకు ఉంటున్నాం. టిడ్కో రెండో విడతలో ఇల్లు మంజూరయ్యింది. ఎప్పుడు ఇస్తారు? - కె.రమాదేవి, మండపేట

✔ **సమాధానం:** డిసెంబరు నాటికి అందరికీ టిడ్కో ఇళ్లు ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. చిన్న చిన్న పెండింగ్ పనులు మినహా పూర్తయ్యాయి.

? టిడ్కోలో నివాసాల మధ్య తుప్పలు పెరిగిపోయాయి. డ్రైనేజీలు శుభ్రం చేసే వారు లేక అస్తవ్యస్తంగా మారాయి. - పి.సుబ్రహ్మణ్యం, టిడ్కో

✔ మూడు నెలల కాలానికి 20 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించేందుకు టెండర్లు పిలవాల్సి ఉంది. సిబ్బంది నియామకం జరిగితే మొత్తం శుభ్రం చేయించి తరువాత మున్సిపాలిటీ సిబ్బంది నిర్వహణ చేపడతారు.

? టిడ్కోలో రెండో విడతలో ఇల్లు మంజూరైనా సమాచారం ఉత్తర్వులు ఇవ్వలేదు. వయసు సరిపోదు, జాతీయ బ్యాంకు రుణాలు ఇవ్వడంలేదన్నారు. - పి.రాఘవ, మండపేట

✔ ఇటువంటి వారికి ప్రయివేటు బ్యాంకుల్లో ష్యూరిటీతో రుణాలు మంజూరు చేస్తారు. ఆ ప్రకారంగా ఇల్లు మంజూరు చేస్తాం.

? ద్వారపూడి రోడ్డు వైఎస్సార్ ఉద్యానంలో తోటమాలి లేక వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. సందర్శకులు ఇబ్బంది పడుతున్నారు. - కోన సత్యనారాయణ, మండపేట

✔ సిబ్బంది తక్కువ ఉన్నారు. త్వరలో ఇద్దరు తోటమాలిలను నియమించేందుకు చర్యలు తీసుకుంటాం.

? వర్షాకాలం పూర్తయిన నేపథ్యంలో పట్టణంలో దోమలు పెరిగిపోయాయి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. - రమాదేవి, గాంధీనగర్

✔ రెండు యంత్రాల ద్వారా సాయంత్రం సమయాల్లో ఫాగింగ్ చేస్తున్నాం. మలేరియా శాఖ సిబ్బందితో కలిసి దోమల నిర్మూలనకు క్రిమిసంహారక మందు పిచికారీ చేయిస్తున్నాం.

? గాంధీనగర్, సంగం పుంత కాలనీ, రాజీవ్ గృహకల్ప, గొల్లపుంత రోడ్డు, సైదులుపేట తదితర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రి సమయంలో పూర్తి అంధకారంగా ఉండటంతో [illegible] - రామారావు, వెంకటేష్, సూరిబాబు, సుందరమ్మ, స్థానికులు

✔ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చి సమస్య వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం..

మండపేట గ్రామీణం: మండపేట మండలం తాపేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. సాధారణ మరమ్మతులు, చెట్టు కొమ్మల తొలగింపులో భాగంగా పేకేరుపాలెం, పాలతోడు, వెలగతోడు, తాపేశ్వరం, ఇప్పనపాడు, అర్తమూరు, మెర్నిపాడు గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

కవితల పోటీలో విజేత ద్వారపూడి వాసి..

మండపేట గ్రామీణం: గురజాడ సాంస్కృతిక సమాఖ్య సంస్థ విజయనగరం శాఖ నిర్వహించిన కవితల పోటీలో మండపేట మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన అప్సరవలీషా విజేతగా నిలిచారు. ఈ మేరకు నవంబర్ 30న విజయనగరంలో జరిగే సభలో గురజాడ ఉత్తమ కవిత పురస్కారం అందుకోనున్నారని శుక్రవారం ఆమె తెలిపారు. న్యాయమూర్తి మానవేంద్రరాయ్ చేతులమీదుగా రెండువేల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకోనున్నారు.

అప్సరవలీషా

వినియోగదారులకు సత్వరమే విద్యుత్తు కనెక్షన్లు

మండపేట, న్యూస్‌టుడే: విద్యుత్ సరఫరా కావాలని వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేసే విధంగా ఏపీఈపీడీసీఎల్ కొత్త విధానాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్తు కనెక్షన్ కావాలని వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నల్లమిల్లి వీర్రెడ్డి, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 5 నాటికి టిడ్కో ఇళ్లు పూర్తిచేయాలి : వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక గొల్లపుంత రోడ్డులో రెండో విడతలో నిర్మిస్తున్న టిడ్కో గృహాలను డిసెంబరు 5 నాటికి లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 300 గజాల ప్లాట్లకు సంబంధించి 43 బ్లాకుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు, టిడ్కో ఏఈ వివేక్, టీపీవో కడియాల శ్రీరమ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ

రాయవరం: నివాసిత ప్రాంతాలు, సమీప వీధులు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ అన్నారు. శుక్రవారం రాయవరం పంచాయతీ పరిధిలో ఎంపీడీవో శ్రీనివాస్, హరితరాయబారులు ఇంటింటికి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే విధానంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహితంగా గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు గ్రామస్థులంతా సహకరించాలన్నారు. సర్పంచి చంద్రమళ్ల రామకృష్ణ, రాయవరం గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ పుండలిల్లి రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పి.వెంకటరత్నం, ఎ.గోవిందరాజులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎమ్మెల్యేను కలిసిన మైనారిటీ సెల్ కార్యవర్గం

మండపేట: పట్టణ తెదేపా మైనార్టీ సెల్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీంబాబు, ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్, షేక్ నిసార్, అహ్మద్ బిలాల్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ జబీమియా, సందాని తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

రాయవరం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచి విజ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మాచవరం సర్పంచి కత్తుల సీతామహాలక్ష్మి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మాచవరం శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఏడిదలో కోటి సంతకాల సేకరణ

మండపేట గ్రామీణం: మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు ఆధ్వర్యంలో ఏడిద గ్రామంలో శుక్రవారం సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో నాయకులు పలివెల సుధాకర్, రామిశెట్టి శ్రీహరి, వాసిరెడ్డి అర్జున్, పట్నాల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

కేశవరంలో ఎమ్మెల్యే పర్యటన

మండపేట గ్రామీణం: మండపేట మండలం కేశవరం గ్రామంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, రాష్ట్ర సివిల్‌సప్లయిస్ సంస్థ ఉపాధ్యక్షుడు వేగుళ్ల లీలాకృష్ణ, కూటమి నాయకులతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఎస్సీ ఏరియాకు సంబంధించిన రహదారుల నిర్మాణం చేపట్టాలని ఈమేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.1.45 కోట్లతో అంచనాలు తయారు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎంపీపీ వుండమట్ల వాసు, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు కర్రి తాతారావు, నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి, ఆళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత కార్యక్రమాలపై శిక్షణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం వారి ఆదేశాల మేరకు పంచాయతీలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం రామచంద్రపురం మండలం వేగాయమ్మపేట గ్రామంలో నిర్వహించారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు, స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు, జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు శిక్షణలో అవగాహన కల్పించారు. ఎంపీడీవో కె.పద్మజ్యోతి, డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్, 25 మంది కార్యదర్శులు, 42 మంది పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్

పీడీఎస్‌యూ సభలు జయప్రదం చేయండి

ద్రాక్షారామ: రాజమహేంద్రవరంలో నవంబరు 28, 29 తేదీల్లో జరుగుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర 24వ మహాసభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి ద్రాక్షారామ శ్రీనివాసశైల ఐటీఐలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. అరుణోదయం రాష్ట్ర కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం, నాయకులు వి. నాగరాజు, చింతా రాజారెడ్డి, లోవ మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలం వెలగతోడు గ్రామంలో థీమ్-5లో భాగంగా పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా డీఎల్‌డీవో విజయలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల హరిత రాయబారులు గ్రామంలోని రహదారులు, మురుగుకాలువలు శుభ్రపరచి తడి-పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనివాస్, సర్పంచి పిల్లా వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మండల అధికారులకు సూచనలు ఇస్తున్న డీఎల్‌డీవో విజయలక్ష్మి

బడికెళ్లి రావాలంటే ప్రయాసే

రామచంద్రపురం పట్టణానికి ప్రతీ రోజు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కేవలం బస్సుపాస్‌లపై సుమారు 3,200 మంది విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. వీరంతా సాయంత్రం సమయాల్లో బస్సులు ఎక్కాలంటే ప్రాణాలతో చెలగాటం ఆడి ప్రయాణిస్తున్నారు. యానం, పేకేరు, సామర్లకోట, అనపర్తి, వాకతిప్ప, సుందరపల్లి వెళ్లే బస్సు సర్వీసులు సాయంత్రం సమయంలో విద్యార్థులు ఎక్కలేనంతగా సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కుతున్నారు. దీంతో ఫుట్‌పాత్‌పైనే ప్రమాదకరంగా విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని పలువురు వేడుకుంటున్నారు. – న్యూస్‌టుడే, రామచంద్రపురం

గుర్తింపుకార్డులు అందజేత

అంగర: కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు గుర్తింపుకార్డులు అందజేశారు. సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామానికి చెందిన సత్యసాయి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు గుర్తింపుకార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ డీవీ సిద్ధాంతి, సీహెచ్ రాఘవరావు, ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు, ఉమాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రామలక్ష్మి, శిరోమణి, పద్మావతి, వీరబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు జశ్వంత్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం చింతపల్లి సూరన్ననగర్ ఉన్నత పాఠశాలకు చెందిన మేడిశెట్టి జస్వంత్ ఇటీవల సెప్టెంబరు 25న పిఠాపురంలో జరిగిన రగ్బీ పోటీల్లో ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 23, 24 తేదీలలో ఆదర్శ విద్యా మందిర్ స్కూల్ కర్నూలు సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వి.సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా జస్వంత్‌ను, పీఈటీ నాగార్జునను ప్రధానోపాధ్యాయులు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

జశ్వంత్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు తదితరులు

కూటమి ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేకనే విమర్శలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాలను చేపడుతున్నారని కూటమి నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో వైద్య కళాశాలలు నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య విద్య అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వైకాపా నాయకులకు అవగాహన లేకుండా విష ప్రచారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 750 సీట్లుకుగాను కేవలం 375 సీట్లు మాత్రమే ఇచ్చారని మిగిలిన సీట్లు అమ్మేసుకున్నారని ఆరోపించారు. పీపీపీ విధానానికి చట్టబద్ధత ఉందని పేర్కొంటూ లేదని నిరూపించగలరా అంటూ ప్రశ్నించారు. మంత్రి సుభాష్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విమర్శించడం తగదన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, పట్టణ తెదేపా అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఎస్‌కేపీ ట్రస్టు ఛైర్మన్ సలాది నాయుడు మాస్టారు, కంచుమర్తి బాబూరావు, గరిగిపాటి సూర్యనారాయణమూర్తి కాటే సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ అంకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కూటమి పార్టీల నాయకులు

'ఓటు హక్కు ఉన్న విద్యార్థులతోనే సంతకాలు సేకరించాం'

రామచంద్రపురం: రామచంద్రపురంలో వైకాపా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, ఎంపీ బోస్ సమక్షంలో ఓటు హక్కు ఉన్న వి.ఎస్.ఎం కళాశాల విద్యార్థుల నుంచే సంతకాలు స్వీకరించామని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ బాబి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ పేర్కొన్నారు. ప్రతిపక్షంగా తాము ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సంతకాల ఉద్యమం చేస్తున్నామన్నారు. దీనిపై కూటమి పార్టీ నాయకులు విమర్శించడం రాజ్యసభ సభ్యులు పిల్లిబోస్‌ను స్థాయిని మరచి విమర్శించడం తగదని వారు హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో వైకాపా నాయకులు

భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి

ద్రాక్షారామ, రామచంద్రపురం, అంగర, న్యూస్‌టుడే: నెలరోజులుగా ఆచరిస్తున్న కార్తిక మాస పుణ్య స్నానాలకు సోమవారం పాడ్యమి దీపాలు వదిలిపెట్టి ముగింపు పలికారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే మహిళలు భీమేశ్వరాలయ ప్రాంగణంలో ఉన్న సప్తగోదావరి నదికి చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. దామోదరుడికి పూజలు నిర్వహించి అరటి డొప్పల్లో నేతి దీపాలు వెలిగించి నదిలో వదిలిపెట్టారు. పురోహితులకు దానాలు సమర్పించి పూజలు చేయించుకున్నారు. అనంతరం భీమేశ్వరస్వామి, మాణిక్యాంబను భక్తులు దర్శించుకున్నారు. ● రామచంద్రపురం పెద్ద వంతెన వద్ద గల పంటకాలువలో మహిళలు కార్తిక దీపాలు పెట్టేందుకు కిక్కిరిశారు. దీపాలు అరటి డొప్పలలో వెలిగించి కార్తిక దామోదరానికి అర్పించారు. ● కపిలేశ్వరపురం మండలంలోని అంగర, తాతపూడి, కోరుమిల్లి, కపిలేశ్వరపురం పుష్కరఘాట్ల వద్ద శుక్రవారం ఉదయం స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలు నిర్వహించారు. వేకువ జాము నుంచే దర్శనాల కోసం బారులుదీరారు.

ద్రాక్షారామ సప్తగోదావరి నదిలో నేతి దీపాలు వదిలిపెడుతున్న భక్తులు

కార్తిక దీపం పెడుతున్న బాలిక

కపిలేశ్వరపురం పుష్కరాల రేవులో పూజలు చేస్తున్న మహిళలు

పాపవినాసేశ్వర స్వామి ఆలయంలో దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

రామచంద్రపురంలోని కాలువలో దీపాలు వదులుతున్న మహిళలు

పారిశుద్ధ్య కార్మికుల నిజాయితీ

ద్రాక్షారామ: ద్రాక్షారామలోని ప్రసన్నాంజనేయస్వామి వారి దీపారాధన మహోత్సవంలో మంగళవారం తోటపేటకు చెందిన పారిశ్రామికవేత్త సత్తిసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు సామూహిక లక్షపత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజ అనంతరం వెండిపళ్లెం మర్చిపోయి వెళ్లిపోయారు. దానిని పత్రితో పాటుగా తుడిచి బయట వేశారు. మరుసటి రోజు చెత్త ఎత్తేందుకు వెళ్లిన పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఇది కనిపించింది. దానిని వారు పోలీసులకు అప్పగించి వారి నిజాయితీని చాటుకున్నారు. ఎస్సై ఎం.లక్ష్మణ్ విచారించి పళ్లాన్ని సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు శుక్రవారం సాయంత్రం స్టేషనులో అప్పగించారు. ఈ సందర్భంగా నిజాయితీగా వ్యవహరించిన పారిశుద్ధ్య కార్మికులను ఎస్సై అభినందించారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్: రాజోలు నియోజకవర్గ పరిధిలో ఈ నెల 26న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. 26న ఉదయం పవన్‌కల్యాణ్ రాజమహేంద్రవరం నుంచి హెలికాప్టర్‌లో శివకోడులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగుతారు. అక్కడి నుంచి శంకరగుప్తం డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న 12 గ్రామాల్లో పర్యటించి దారి పొడవునా చనిపోయిన కొబ్బరి చెట్ల రైతులతో మాట్లాడతారు. అనంతరం శివకోడు చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారు.

ద్రాక్షారామలో చెత్తతో ఇక్కట్లు

సాక్షివారి వీధిలో పేరుకున్న చెత్త

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: గత కొన్నేళ్లుగా ద్రాక్షారామలో చెత్త సమస్య ఇటు ప్రజలను, అటు అధికారులను వేధిస్తోంది. గతంలో డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉండేది. గ్రామంలో సేకరించిన చెత్తను శ్మశానం పక్కన ఉండే డంపింగు యార్డులో వేసేవారు. అయితే ఏళ్లతరబడి అదే యార్డును ఉపయోగిస్తుండటంతో అది నిండింది. దీంతో గ్రామంలో సేకరించిన చెత్తను యార్డు బయట రహదారిపై డంప్ చేసేవారు. ఈ దుర్వాసనతో ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యంగా ఉండేది. ఇదిలా ఉంటే ప్రస్తుతం వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. గతంలో ప్రతిరోజూ ఇంటింటికి వచ్చి ఇళ్లలో చెత్తను సేకరించేవారు. ప్రస్తుతం జనాభా పెరిగిపోవడం, ఇళ్లలో చెత్త కూడా పెరిగిపోతుండటంతో వారంలో రెండు సార్లు కూడా చెత్త బండి రావట్లేదని పలువురు ఆరోపిస్తున్నారు. చెత్త బండి రాకపోవడంతో చేసేదిలేక వీధి కూడళ్లలో వేసేస్తున్నారు. ఇలా వేస్తున్న చెత్త వల్ల పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది.

వారానికి రెండుసార్లే సేకరిస్తున్నాం

ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసుకోవాలి. తడిచెత్తను వారంలో రెండు సార్లు సేకరించేలా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. పొడి చెత్తను గోనెసంచుల్లో నిల్వ చేసుకుంటే దానిని వారానికి ఒకసారి మాత్రమే సేకరిస్తాం. దీనిపై డ్వాక్రా యానిమేటర్ల ద్వారా మహిళలకు సమావేశాలు పెట్టి అవగాహన కల్పిస్తున్నాం. - పి.సత్యనారాయణ, గ్రామ పంచాయతీ అధికారి

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Rajamahendravaram-1 Branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **PILLEDA HARI NAGA BHUSHANA CHARI, S/o Kurma Chariyulu, mallayyapeta, Rajahmundry Rural** on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY

East Godavari District, Rayavaram Mandal, merged in Ramachandrapuram Sub-Registry, Venturu Gram Panchayathi area, Venturu village taluk, in 6th Block, tiled house bearing Door No.6-57 to its on eastern side share bounded and measured by;
Item No. 1 **EAST:** Site of Nanduri Soma Sundaram - 29.06 ft; **WEST:** Item No.1 of tiled house portion belongs to Vasabattula Nagacharyulu - 29.06 ft; **NORTH:** In this Item No.2 - 28.00 ft.; **SOUTH:** Sandi Gummam With Rajaveedhi - 31.08 ft.
Within the above boundaries site consisting of 97.10 square yards of site along with Mangalore tiled house, with doors, doorways, roof, current meter, service, deposit with electrical equipment and along with all usual and easumentary rights etc.
ItemNo.2 **EAST:** In this Item No.4 20.03 ft.; **WEST:** Item No.3 of Vasabattula Nagacharyulu 20.03 ft.; **NORTH:** In this Item No.3 13.06 ft.; **SOUTH:** In this Item No.1 13.06 ft.
Within the above boundaries site consisting of 31 square yards
Item No.3 **EAST:** Site of Nanduri Soma Sundaram 48.00 ft; **WEST:** Site of Valluri Satyanarayana 48.00ft; **NORTH:** Item No.4 of Vasabattula Nagacharyulu 42.00ft; **SOUTH:** In this Item Nos. 2 and 4 38.03ft.
Within the above boundaries site consisting of 214 square yards
Item No.4 **EAST:** Site of Nanduri Soma Sundaram 18.03 ft; **WEST:** In this Item No.2 18.03 ft; **NORTH:** In this Item No.3 16.06 ft, **SOUTH:** In this Item No.1 14.06 ft.
Within the above boundaries site consisting of 31.43 square yards
The total site covered by the above FOUR items come to 373.53 square yards of site and tiled house in Item No.1 and along with all usual and easumentary rights etc.

K.S.Laxmi Narayana, B.Com., B.L., Advocate
D.No: 68-13-1, State Bank Colony, Lalacheruvu
Rajahmundry, RAJAMAHENDRAVARAM-533105,
Dt. 21-11-2025. Cell. 98480 33710

(c) eenadu

దీపం.. ప్రణవ స్వరూపం

పవిత్రమైన కార్తిక మాసం ముగిసిన సందర్భంగా శుక్రవారం పోలి పాడ్యమి (పోలి స్వర్గం) నేపథ్యంలో నగరంలోని గోదావరి తీరాన స్నానాల రేవుల వద్ద వేకువజాము నుంచే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, నదీలో దీపాలు వదిలారు. పట్టణంలోని శివాలయాలు అన్ని శివనామస్మరణతో మార్మోగాయి. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

'రుధిర'.. అదర

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల వార్షిక క్రీడా దినోత్సవాన్ని 'రుధిర' పేరిట అక్కడి క్రీడా మైదానంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థులు ఆట పాటలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. సినీ గీతాలకు స్టెప్పులతో అదరగొట్టారు. విద్యార్థుల కేరింతల మధ్య ఆద్యంతం ఉల్లాసభరితంగా కార్యక్రమం సాగింది. –న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

మనకూ ఓ రింగ్ రోడ్డు

నగరానికి బాహ్య వలయ రహదారి ప్రతిపాదన

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే: చారిత్రక రాజమహేంద్రవరం నగరం చుట్టూ బాహ్య వలయ రహదారి (అవుటర్ రింగ్ రోడ్డు) నిర్మాణానికి రుడా ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించారు. తాజాగా పురపాలక శాఖ మంత్రి నారాయణ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. త్వరలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సూచించారు.

భూసేకరణపై దృష్టి

తొలుత భూసేకరణపై దృష్టిసారించనున్నారు. ఎకరం రూ. 40 లక్షలు దాటి ఉంటుందని అంచనా వేస్తున్నారు. వాస్తవానికి గతంలో కడియం మీదుగా ధవళేశ్వరం విజ్జేశ్వరం, కొవ్వూరు మీదుగా గామన్ బ్రిడ్జిని ఆనుకొని కలిపే విధంగా ప్రణాళికలు ఉన్నాయి. అయితే వాటిని ఏ మేరకు పరిగణనలోకి తీసుకొంటారనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. తొలుత మధురపూడి మీదుగా కడియం వరకూ మాత్రమే పూర్తి చేయాలని నిర్ణయించారు.

"రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. మొదటి దశలో మధురపూడి నుంచి రాజానగరం మీదుగా కడియం వరకూ చేపట్టేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నాం." – రుడా ముఖ్య ప్రణాళికాధికారి మూర్తి

ఏయే ప్రాంతాల మీదుగా అంటే

మధురపూడి ఎయిర్ పోర్టు రోడ్డు కలిపి, రాజానగరం, దివాన్‌చెరువు, శ్రీరాంపురం, సంపత్ నగర్, పుణ్యక్షేత్రం, నామవరం మీదుగా కడియం వరకు.

● పరిధి : 35 కి.మీ రెండు వైపుల వంద అడుగుల రోడ్డు నిర్మాణం చేయనున్నారు.

● 1500 ఎకరాలు : చేయాల్సిన భూసేకరణ (ప్రాథమిక అంచనా)

ఎక్కడి నుంచి ఎక్కడి వరకు

మధురపూడి ఎయిర్ పోర్టు నుంచి కడియం

ప్రయోజనాలు ఇలా..

ట్రాఫిక్ కష్టాల నుంచి మోక్షం..

మహా రాజమహేంద్రవరం దిశగా చారిత్రక నగరం విస్తరణ చేయనున్నారు. నగర శివారు ప్రాంతాలతో మూడు జాతీయ రహదారులు ఉండటంతో ట్రాఫిక్ సమస్య జటిలమవుతోంది. రింగ్ రోడ్డు ద్వారా నగర ముఖ చిత్రం మారుతుంది. ప్రధాన ట్రాఫిక్ మొత్తం రింగ్ రోడ్డు మీదుగా సాగుతుంది. జాతీయ రహదారులను కలుపుతూ వెళ్లే వాహనాలు నగరానికి 5 కి.మీ ముందుగానే దాటేస్తాయి.

పర్యాటక చోదకంగా..

రాష్ట్ర విభజన తర్వాత అటు విజయవాడ ఇటు విశాఖ మధ్య ప్రధానంగా ఉన్న రాజమహేంద్రవరం పర్యాటకంగా విస్తరించేందుకు అనుకూలంగా ఉంది. గోదావరి అందాలు, పాపికొండలు, పోలవరం ప్రాజెక్టుతో పాటు పిచ్చుకలంక, ధవళేశ్వరం బ్యారేజి, కడియం పూల పరిశ్రమ, ఏజెన్సీ అందాలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని రింగ్ రోడ్డుకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు.

లెక్క తేల్చారు..

32,760 బోగస్ ఉపాధి కార్డుల రద్దు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఈకేవైసీ నిర్వహిస్తున్న డ్వామా అధికారులు, సిబ్బంది

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పారదర్శకత, బోగస్ మస్తర్ల కట్టడికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉపాధి శ్రామికులకు ఈకేవైసీ తప్పనిసరి చేసి వేలిముద్రలు, ముఖ ఆధారిత హాజరు నమోదు ప్రక్రియ చేపట్టడంతో బోగస్ జాబ్ కార్డుల గుట్టు బయటపడింది. జిల్లాలోని 18 మండలాల్లో 32,760 ఉపాధి జాబ్ కార్డులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) అధికారులు తొలగించారు.

అవకతవకలకు అడ్డుకట్ట

గతంలో మస్తర్ల విషయంలో కొందరు క్షేత్రసహాయకులు అవకతవకలకు పాల్పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఉపాధి పనికి రాకపోయినా కొందరికి మస్తర్లు వేయడం.. ఒకరి బదులు మరొకరి ఫొటో అప్‌లోడ్ చేసి పని చేసినట్లు చూపించడం.. వంటి అవకతవకలు చోటు చేసుకున్నాయి. బోగస్ మస్తర్లకు అడ్డుకట్ట వేసి ఉపాధి పనులకు హాజరయ్యే వారికే వేతనం అందేలా ప్రభుత్వం ఈకేవైసీ విధానాన్ని తెరపైకి తెచ్చింది. దీనివల్ల ఉపాధి పనుల్లో అక్రమాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడనుంది.

ప్రస్తుతం ఇలా...

- ఉపాధి శ్రామికులు 2,11,390
- క్రియాశీలకంగా ఉన్నవారు 1,64,534
- ఈకేవైసీ పూర్తయింది 1,70,237
- నమోదు కానివారు 41,153

నేడు గ్రామసభలు

జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకానికి సంబంధించి శనివారం గ్రామసభలు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.నాగమహేశ్వరరావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా ఉపాధి జాబ్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించడంతోపాటు అర్హులందరికీ జాబ్‌కార్డులు మంజూరు చేయాలని, ఇటీవల ఈకేవైసీ సమస్యల కారణంగా రద్దు అయిన లేదా తొలగించిన జాబ్ కార్డులను మళ్లీ పరిశీలించి అర్హులైన వారికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు.

రైలు వస్తుండగా పట్టాలపై నిలిచిన వాహనాలు

చాకచక్యంగా వ్యవహరించిన లోకోపైలట్

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రైలు లోకోపైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో కేశవరం రైల్వేగేటు వద్ద శుక్రవారం ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్తున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం 9 గంటలకు కేశవరం రైల్వేగేటు సమీపంలోకి వచ్చింది. కొంతమంది ప్రయాణికులు గేటు దాటుతుండగా ట్రాఫిక్ కారణంగా పట్టాల మధ్య వాహనాలు ఉన్నాయి. రైలు సమీపిస్తుండడంతో ప్రయాణికుల్లో కొందరు గేటుకు అటు, ఇటు చేరుకున్నారు. కొందరు పట్టాలపైనే ఉన్నారు. గమనించిన లోకోపైలట్ బ్రేక్ వేసి రైలును ఆపివేయడంతో ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం ఆర్‌పీఎఫ్ సీఐ బి.రాజు వద్ద ప్రస్తావించగా ఇంటర్ లాకింగ్ సిస్టమ్ ఆ గేటు నుంచి ఒక రైలు వెళ్లిన తరువాత వేరొక రైలు వెళ్లేందుకు సిగ్నల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాలపై జనం దాటుతుండగా రైలు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. కేశవరం రైల్వే గేటు దగ్గర ప్రతిరోజు ట్రాఫిక్ సమస్య ఎక్కువగానే ఉంటుందని, అయినా జనం ఉండగా రైలు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. కేశవరంలో ఎటువంటి ఇబ్బంది రాలేదని.. సామాజిక మాధ్యమాల్లో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

కేశవరం రైల్వేగేట్ పట్టాల మధ్య వాహనదారులు

కౌశలం.. విఫలం..!

లక్ష్యం చేరని సర్వే

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నిరుద్యోగులు, వివిధ కోర్సులు చేసిన యువత నైపుణ్యాలను గుర్తించి వారికి ఇంటి నుంచే పనికి (వర్క్‌ఫ్రంహోమ్) అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కౌశలం సర్వే జిల్లాలో [illegible] చేరలేదు. వర్క్‌ఫ్రంహోమ్ సర్వేలో భాగంగా ఐటీఐ, డిప్లొమా, ఇతర సాంకేతిక విద్య, బీటెక్, డిగ్రీ, ఆపై విద్యార్హతలున్న 94,450 మంది పేర్లను ఆన్‌లైన్ చేయగా.. 75,264 మంది ధ్రువపత్రాలను సిబ్బంది పరిశీలించి కౌశలం మొబైల్ యాప్‌లో నమోదు చేశారు. మిగిలిన వారంతా ఇంటి నుంచి పనికి విముఖత చూపడం వల్లే ధ్రువపత్రాలు పరిశీలన చేయలేదని సచివాలయం సిబ్బంది చెబుతున్నారు.

డివిజన్	అభ్యర్థులు	పరిశీలన పూర్తయింది	అప్‌లోడ్ కాని ధ్రువపత్రాలు
రాజమహేంద్రవరం	57,815	46,365	11,450
కొవ్వూరు	36,635	28,899	7,736

కారణాలనేకం

● కొంతమంది సచివాలయం సిబ్బంది అభ్యర్థుల ఇళ్లకు వెళ్లకుండానే ఫోన్ చేసి అభ్యర్థులను కార్యాలయానికి పిలుస్తున్నారు. ఫోన్‌లో అందుబాటులోకి రానివారిని వదిలేస్తున్నారు. ● మరికొన్ని చోట్ల సిబ్బంది వెళ్లిన సమయంలో అభ్యర్థులు ఇళ్ల వద్ద లేకపోవడం.. కొందరి ధ్రువపత్రాలు కళాశాలల్లో ఉండిపోవడం.. తర్వాత మళ్లీ వారిని సచివాలయ సిబ్బంది సంప్రదించిన పరిస్థితి లేదు. వారంతా ఇంటి నుంచి పనికి విముఖత చూపినట్లు కౌశలం యాప్‌లో నమోదు చేస్తున్న ఘటనలున్నాయి.

పోర్టురోడ్డు కొస్తే.. దుమ్ము కొట్టుకుపోవడమే!

కాకినాడ బీచ్ నుంచి పోర్టులకు వెళ్లే రోడ్డు పరిస్థితి ఇది.. ఈ మార్గంలో [illegible] విస్తరణ పనులు జరుగుతూనే ఉన్నాయి. కొంతమేర పనులు పూర్తయినా మరికొన్ని చోట్ల అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో దుమ్ము విపరీతంగా రేగుతోంది. కళ్లల్లో పడి ద్విచక్రవాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. కొంత మంది ప్రమాదాల పాలవుతున్నారు. - ఈనాడు, కాకినాడ

జాగ్రత్తలు చెబుతారు భయాన్ని తొలగిస్తారు..!

న్యూస్‌టుడే, కంబాలచెరువు, కోటగుమ్మం (రాజమహేంద్రవరం): కుష్ఠు నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అవగాహన సదస్సులు నిర్వహించడం, సర్వేలు చేపట్టడం, బాధితులను గుర్తించడం, వారికి సకాలంలో చికిత్సలు అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లాలో బాధితులను గుర్తించడానికి ఈ నెల 17 నుంచి 30 వరకు ఇంటింటి సర్వే చేపట్టి కుష్ఠు బాధితులను గుర్తిస్తున్నారు. ఇప్పటికే బృందాలను నియమించి వైద్యులు, ఆశా కార్యకర్తలతోపాటు ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చారు. ఈ ప్రత్యేక బృందాలు గ్రామాల్లో పర్యటించి వ్యాధి లక్షణాలున్న వారి వివరాలు కుష్ఠు నివారణ విభాగానికి అందిస్తారు. వారిలో భయాన్ని తొలగించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ముందుగా అవగాహన కల్పిస్తారు. క్రమం తప్పకుండా వారికి చికిత్స అందిస్తారు.

వివరాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

- 19 : మండలాలు
- 19,41,660 : జనాభా
- 31 : పీహెచ్‌సీలు,
- 5 యూపీహెచ్‌సీలు
- 1,310 : బృందాలు
- 570 : కుష్ఠు బాధితులు
- 60 : చికిత్స పొందుతోంది

సిబ్బందికి సహకరించాలి

ఆయా పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో జరిగే సర్వే కోసం వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలి. వారు అడిగిన సమాచారం ఇవ్వాలి. కుష్ఠు ప్రాణాంతకం కాదు. ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే నయం అవుతుంది. వ్యాధి లక్షణాలుంటే ఉచితంగా చికిత్స అందిస్తారు.
- డాక్టర్ వసుంధర, డీఎల్ఏటీవో, తూర్పుగోదావరి జిల్లా

అండర్-19లో గోదావరి కెరటం

బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: అమ్మాయిలంటే చదువు, ఉద్యోగం, వివాహం.. అంతేనా. ఆశల ఊహలకు రెక్కలు తొడిగితే ఎక్కడికైనా వెళ్లగలరు. ఏదైనా సాధించగలరు. ఇటీవలే దేశ మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ సాధించి, బాలికల్లో బలమైన స్ఫూర్తి నింపింది. అదే బాటలో పయనిస్తోంది.. బొమ్మూరుకు చెందిన **కిలిమి వర్షామాలిని దేవి**. తాజాగా జాతీయస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికైంది.

నాన్న ప్రోత్సాహంతో..

రాజమహేంద్రవరం కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ మొదటి ఏడాది చదువుతోంది. తల్లి జయలక్ష్మి గృహిణి. తండ్రి మధుసూదన్‌రెడ్డి ఆర్మీలో పనిచేశారు. ప్రస్తుతం పేపర్ మిల్లులో పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఆమెను క్రీడల్లో ప్రోత్సహించారు. ఆ క్రమంలో క్రికెట్‌పై ఆసక్తిని పెంచుకుని, 8వ తరగతి నుంచి అదే లక్ష్యంగా సాధన చేస్తోంది. మూడేళ్లుగా ఓ అకాడమీలో శిక్షణ పొందుతోంది.

కొన్ని ప్రధాన విజయాలు..

✤ 2023లో పల్నాడు జిల్లాలో స్కూల్ గేమ్స్‌లో అండర్-17 మ్యాచ్‌లో బంగారు పతకం సాధించింది. ✤ 2024లో విశాఖపట్నంలో జిల్లాస్థాయిలో మ్యాచ్‌లో 44 రన్స్‌తో ఎక్కువ స్కోర్ సాధించింది. ✤ 2025లో శ్రీకాకుళం అండర్-19 విభాగంలో స్కూల్ గేమ్స్‌లో 22 బంతుల్లో 51 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచింది.

ఎండైనా, వర్షమైనా సాధన ఆపను..

ఉదయం 5.30 నుంచి 7.30 వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 వరకు క్రికెట్ కోసమే వెచ్చిస్తాను. ఎండైనా, వర్షమైనా సాధన మాత్రం ఆపను. ఏమాత్రం నిరాశ ఆవరించినా అమ్మానాన్నలు వెన్నంటే ప్రోత్సహిస్తారు. ఖాళీ దొరికితే యూట్యూబ్‌లో చూసి మెలకువలు నేర్చుకుంటాను. కోహ్లి, గిల్, జెమిమా రోడ్రిగ్స్ అంటే ఎంతో ఇష్టం. అంతర్జాతీయ స్థాయిలో ఆడాలనేదే నా లక్ష్యం. - వర్షామాలిని దేవి

కొలువులు అంటారు.. కొలుకోలేకుండా చేస్తారు..!

ముంచేస్తున్న మాయగాళ్లు

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు నిరుద్యోగులే లక్ష్యంగా దోపిడీ చేస్తున్నారు. రూ.లక్షల్లో దండుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు.

● గోకవరం మండలానికి చెందిన ఒకేషనల్ ఎంఎల్‌టీ విద్యార్థి రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు శిక్షణ నిమిత్తం వచ్చారు. జీజీహెచ్ ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్నానని నమ్మించిన ఓ మహిళ ఇతనితో పరిచయం పెంచుకుంది. జీజీహెచ్‌లో రూ.30 వేలు వేతనంతో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 4.50 లక్షలు వసూలు చేసింది. ఎంతకీ ఉద్యోగం రాకపోవడం.. ఆమె స్పందించకపోవడంతో బాధితుడు మూడో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. దీనిపై ఈ ఏడాది జూన్‌లో కేసు నమోదైంది.

● అటవీశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఇద్దరు వ్యక్తులు నిరుద్యోగుల నుంచి రూ.10 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు నియామక ఉత్తర్వులు ఇస్తామని చెప్పి కొంత డబ్బు తీసుకుని రాజమహేంద్రవరం రావాలని సూచించారు. ఈ వ్యవహారం అటవీశాఖ అధికారులకు తెలిసి.. ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 17న కేసు నమోదైంది.

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

జిల్లాలో ఇదీ పరిస్థితి..

● జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసగించిన కేసులు పది వరకు నమోదయ్యాయి.

● ఇటీవల అటవీశాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సహాయ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు రాత పరీక్ష పూర్తయింది. జిల్లా పరిధిలోని వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మాసిస్టు పోస్టులకు ప్రకటన వెలువడింది. తక్కువ మార్కులతో త్రుటిలో ఉద్యోగం చేజార్చుకున్న వారిని లక్ష్యంగా ఫోన్లు చేసి వారికి కలిసి బేరాలు కుదుర్చుకుంటున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి 2023 డిసెంబరులో విడుదలైన నోటిఫికేషన్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది దళారులు ఒక్కో అభ్యర్థి నుంచి రూ.3 లక్షలు వసూలు చేశారన్న ఆరోపణలున్నాయి.

అటు నరసాపురం.. ఇటు సఖినేటిపల్లి

ఉభయగోదావరి జిల్లా వాసులకు సఖినేటిపల్లి-నరసాపురం మధ్య పంటు ప్రయాణం సుపరిచితమే. ఇక్కడ నది 70 మీటర్లు మాత్రమే వెడల్పు ఉంటుంది. కేవలం 10 నుంచి 15 నిమిషాల ప్రయాణం ఉంటుంది. రోజుకు పదివేల మందికి పైగానే రాకపోకలు సాగిస్తుండటం విశేషం. ఆయా గ్రామాలకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే 30 కిలోమీటర్లు తిరిగి ప్రయాణించాల్సి వస్తుంది. అతి తక్కువ ధరకు, అత్యంత తక్కువ సమయంలో వెళ్లేందుకు వీలున్న పంటు ప్రయాణం చాలా అనువుగా మారింది. దీనిద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.3 కోట్ల పైగా ఆదాయం సమకూరుతుంది. - న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

'పది' పరీక్షలకు వేళాయే..

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే : పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయి. ఫిజికల్ సైన్స్ 50, బయోలాజికల్ సైన్స్ 50 మార్కులకు చొప్పున నిర్వహించనున్నారు. జిల్లాలో 26619 విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. 13,162 ప్రభుత్వ, 13,457మంది ప్రైవేటు పాఠశాలల నుంచి హాజరుకానున్నారని డీఎస్ఈవో వాసుదేవరావు తెలిపారు.

ఉగ్రవాదులు చొరబడితే..

మామిడికుదురు మండలం నగరంలో ఉన్న తాటిపాక గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ టెర్మినల్‌లో ఆక్టోపస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మాక్‌డ్రిల్ ఆకట్టుకుంది. ఉగ్రవాదులు చొరబడితే.. వ్యూహాత్మకంగా లోపలికి వెళ్లి బందీలుగా ఉన్న వారిని రక్షించడం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడడంలో ఏవిధంగా వ్యవహరించాలో ఆపరేషన్ డ్రాగన్ పేరుతో బలగాలు సమగ్రంగా ప్రదర్శన చేశాయి. -న్యూస్‌టుడే, మామిడికుదురు

అంకురాల వేదిక 'రతన్‌టాటా హబ్'

బొమ్మూరు: నూతన అంకురాలకు బొమ్మూరులోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఓ మంచి వేదిక అని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. జేసీ మేఘస్వరూప్‌తో కలిసి శుక్రవారం ఆమె హబ్‌ను పరిశీలించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రారంభ దశలో ఉన్న ఉత్పత్తులు, ఇన్నోవేషన్ నమూనాలను పరిశీలించారు. యువ అంకురాలకు విలువ జోడింపు ఆధారంగా కొత్త అవకాశాలు లభించేలా ప్రయత్నించాలన్నారు. కడియం నర్సరీలో పూల వ్యర్థాలను సమర్థంగా వినియోగించాలన్నారు. 199 స్టార్టప్‌లలో సుమారు 100 సంస్థలు సఫలీకృతం దిశగా అడుగులు వేయడం గొప్ప విషయమన్నారు.

దాహార్తి తీరుస్తున్నారు..!

న్యూస్‌టుడే, గోపాలపురం

వేసవిలో చుక్క నీటి కోసం మెట్ట ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కాలువలు, వాగులు, ఊట బావులు, కొన్ని చోట్ల అడుగంటిన బోర్ల నుంచి వచ్చే నీటితో దాహార్తి తీర్చుకోవాల్సి వచ్చేది. చెంతనే గోదావరి ఉన్నా తాగునీటి కోసం మెట్ట ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన రోజులు అనేకం. ఆ సమయంలో నేనున్నానంటూ సత్యసాయి బాబా ప్రజల దాహార్తి తీర్చాలని తలచుకున్నారు. ఏజెన్సీ, మెట్ట ప్రాంతం ప్రజలకు శుద్ధి చేసిన గోదావరి జలాలు అందించేందుకు రూ.160 కోట్ల వ్యయంతో 2003-04లో శ్రీ సత్యసాయి మంచి నీటి పథకానికి శ్రీకారం చుట్టి 2006లో ప్రారంభించారు.

హుకుంపేట వద్ద గోదావరి జలాలు శుద్ధి చేసే యంత్రం

అప్పటి ఉమ్మడి పశ్చిమలో పథకం...

అప్పటి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని పోలవరం మండలం పట్టిసీమ సమీపంలో గోదావరిపై సత్యసాయి మంచినీటి పథకం ఏర్పాటు చేశారు. ఎత్తిపోతల పథకం ద్వారా తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం హుకుంపేట వద్ద నిర్మించిన ఫిల్టర్‌బెడ్‌లలోకి నీటిని పంపుతారు. అక్కడ శుద్ధి చేసి పెద్దపెద్ద పైపులైన్ ద్వారా రెండు వేరువేరు మార్గాల్లో సుమారు 150 కిలోమీటర్ల పైబడి మెట్ట, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు.

ముందుకొచ్చిన దాతలు

ఈ పథక ప్రారంభ సమయంలో పలు గ్రామాల్లో మినీ మంచినీటి నిల్వ ట్యాంకులు ఏర్పాటు చేసి ప్రజలకు నీరు అందించేవారు. ఆ సమయంలో అక్కడక్కడ మాత్రమే సత్యసాయి పథకంలో భాగంగా నిర్మించారు. అవి సరిపోకపోవడంతో పలు గ్రామాల్లో దాతల సహకారంతో కనీసం ఒక ట్యాంకు నిర్మించి దాని ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు.

పథకం పేరు	ప్రారంభం 2006	లబ్ధి పొందే నియోజకవర్గాలు	మండలాలు 17	పంపిణీ లక్ష్యం	దాహార్తి తీర్చుకునేవారు 7.50 లక్షలు
సత్యసాయి మంచినీటి పథకం	నిర్మాణ వ్యయం రూ.160 కోట్లు	గోపాలపురం, కొవ్వూరు, చింతలపూడి	గ్రామాలు 250	రోజుకు 2 కోట్ల లీటర్లు	పని చేస్తున్నసిబ్బంది 110

మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం

ధవళేశ్వరం: మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్స్యశాఖ ఆధ్వర్యంలో ధవళేశ్వరం కంచరలైన్ వద్ద గోదావరిలో చేపపిల్లలు వదిలారు. దీనికి రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలసి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. 50లక్షల చేపపిల్లలు, 5లక్షల రొయ్యపిల్లలు విడుదల చేశారు. కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 4వేల మంది ఈ వృత్తిలో ఉన్నారన్నారు. చాలామందికి లైసెన్సులు లేవన్నారు. ఈనెలాఖరులోగా ప్రతి మత్స్యకార కుటుంబం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ ఈ రంగంపై దృష్టి సారించడం ద్వారా రాష్ట్ర జీడీపీ పెరగడంతో పాటు ప్రజల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో వేటపై ఆధారపడి ఉన్న 2వేల కుటుంబాల జీవనాధారాన్ని కాపాడేందుకు చేపలు పెరిగే కాలంలో వేట నిషేధం అమలు చేస్తున్నామన్నారు.

గోదావరిలో చేపపిల్లలు విడుదల చేస్తున్న కలెక్టర్ కీర్తి, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

(c) eenadu

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబర్ 2025, శనివారం), రేపు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

డిసెంబరు 13న నవోదయ ప్రవేశ పరీక్ష

పెద్దాపురం: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తెలిపారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో 32 కేంద్రాల్లో 7,170 మంది పరీక్ష రాస్తారన్నారు. హాల్ టిక్కెట్లను నవోదయ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఏ ఇంటర్నెట్ సెంటర్‌నుంచైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

23న ప్రధానోపాధ్యాయ సంఘం ప్లాటినం జూబ్లీ వేడుకలు

రాజానగరం: ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధానోపాధ్యాయులు ప్లాటినం జూబ్లీ ప్రారంభోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించనున్నట్లు సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు కోలా సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణారావు, ప్రధాన కార్యదర్శి మంగిన రామారావు, గౌరవ అధ్యక్షుడు టి.ఎస్.రామానుజన్ మాట్లాడారు. కాకినాడ కలెక్టరేట్ ఎదురుగా రెవెన్యూ భవన్‌లో వేడుకలు జరుగుతాయన్నారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొనాలని కోరారు. ఎస్.ఎల్.వి.రమేష్, ఫణిశేఖర్, గణపతిరావు, సూర్జన్ తదితరులు పాల్గొన్నారు.

APSRTC
టెండరు ప్రకటన పల్లె వెలుగు

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధిలో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలువబడినవి. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గం॥లకు మెయిన్ కాన్ఫరెన్స్ హాలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి
ఋణగ్రహీత / హామీదారుల వివరములు:
1) గుణ్ణం బ్రహ్మాజీరావు, తండ్రి: లక్ష్మణరావు, రెడీమేడ్స్ బిజినెస్, డి.నెం. 4-58, రామాలయం స్ట్రీట్, రాజపోలు-533124, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
2) గుణ్ణం వీరలక్ష్మి, భర్త: బ్రహ్మాజీరావు, గృహిణి, డి.నెం. 4-58, రామాలయం స్ట్రీట్, రాజపోలు-533124, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
3) గంటా కృష్ణ, తండ్రి: లోవరాజు, ఉషోదయ ఫుడ్స్ రైస్‌మిల్ బిజినెస్, డి.నెం. 11-69, భావనా ఋషి గుడి దగ్గర, ఏడిద-533234, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా.
4) నల్లమిల్లి వెంకటరామరెడ్డి, తండ్రి: చిన సత్యనారాయణ రెడ్డి, రైస్‌మిల్ బిజినెస్, డి.నెం. 78-4-32/1, ఆర్‌టిసి కాంప్లెక్స్ ప్రక్కన, గాంధీపురం-2, రాజమహేంద్రవరం-533103, తూర్పు గోదావరి జిల్లా.
సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద గుణ్ణం బ్రహ్మాజీరావు (ఋణగ్రహీత) మరియు గంటా కృష్ణ (హామీదారు) గారికి చెందిన ఆస్తుల విక్రయం గురించి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు
Ref : Loan Ageement No.MNDP1TF2109300001
1) ఇది మీకు తెలియజేయడానికి, మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు) మా రిజిస్టర్డ్ ఆఫీస్ శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ 6వ అంతస్తులో (లెవల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఔరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై- 400710 మరియు దాని శాఖలో ఒకటి మండపేట డి.నెం. 31-9-7, HDFC బ్యాంక్ పై అంతస్తు, ఏడిద రోడ్డు, మండపేట-533308, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.
2) సెక్యూర్డ్ క్రెడిటార్- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 30.08.2024 తేదీన డిమాండు నోటీసును అందించింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద 30.08.2024 తేదీనాటికి, రూ.58,86,932/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ / ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8తో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరమైన సురక్షిత ఆస్తులను తేది.29.04.2025 న స్వాధీనం చేసుకుంది మరియు ఆస్తులను తేది. 22.10.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.
3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీ లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
మీరు ఈ నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.
ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.
మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

షెడ్యూల్ ఆస్తి వివరములు
MNDP1TF2109300001 - మండపేట సబ్-రిజిస్టర్ (MOD), డాక్యుమెంట్ నెం. 2749/2021 ప్రకారం గుణ్ణం బ్రహ్మాజీరావు మరియు గంటా కృష్ణ గారికి చెందిన స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం.1: (దస్తావేజు నెం. 2003/2020 ప్రకారం శ్రీ గుణ్ణం లక్ష్మణరావు గారి కుమారుడు శ్రీ గుణ్ణం బ్రహ్మాజీ రావు గారి పేరునగల ఆస్తి).
తూర్పు గోదావరి జిల్లా, మండపేట సబ్-జిల్లా, మండపేట మండలం, మండపేట టౌన్, 13వ వార్డు, 31వ బ్లాక్, సమీప డి.నెం.31-8-4, అసెస్‌మెంట్ నెం. 1061013391, ఆర్.యస్.నెం.603/2 నందు ఎ॥ 1.00 సెంట్లలో ఉత్తరదిశలో ఎ॥ 0.81 సెంట్లులో పడమర దిశలో ఎ॥ 0.20 సెంట్లులో దక్షిణదిశలో ఎ॥ 0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥ లేదా 202.34 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తికి హద్దులు: తూర్పు: కంచర్ల సరోజినీ యొక్క స్థలము మొ॥; దక్షిణం: బిక్కిన విజయ యొక్క స్థలము మొ॥; పడమర: పాలచర్ల అబ్బాయి యొక్క స్థలము; ఉత్తరం: 10 అ॥ వెడల్పు మరియు ఇతరుల యొక్క స్థలము.
ఐటమ్ నెం.2: (దస్తావేజు నెం. 2090/2009 ప్రకారం శ్రీ గంటా లోవరాజు గారి కుమారుడు శ్రీ గంటా కృష్ణ గారి పేరునగల ఆస్తి).
తూర్పు గోదావరి జిల్లా, మండపేట సబ్-జిల్లా, మండపేట మండలం, మండపేట టౌన్, 18వ వార్డు, 12వ వార్డు పాతది, 17వ బ్లాక్, సమీప డి.నెం. 17-7-8/4, యస్.నెం.562/8 నందు మొత్తం విస్తీర్ణం ఎ॥ 2.36 సెంట్లలో తూర్పుదిశలో ఎ॥ 1.18 సెంట్లులో ఉత్తర దిశలో ఎ॥ 0.30 సెంట్లులో మధ్యలో ఎ॥ 0.08 సెంట్లు పశ్చిమం వైపు రోడ్లకు వదిలిన తర్వాత 144.6 చ॥గ॥ లేదా 120.87 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తికి హద్దులు: తూర్పు: ప్రగడ సూర్యారావు యొక్క స్థలము - 38.06 అ॥; దక్షిణం: పెద్దిరెడ్డి జానకిరత్నం యొక్క సరిహద్దు గోడ - 34.06 అ॥; పడమర: రోడ్డు - 38.06 అ॥; ఉత్తరం: దూనె వీరమణి యొక్క ఇల్లు - 33.00 అ॥.

తేది: 20.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమండ్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కందపువ్వు.. కనువిందు

ఉండ్రాజవరం మండలంలో అడపాదడపా పెండ్యాల రైతు మెట్ట వంటి ఉద్యాన పొలంలో కంద పువ్వు పూసింది. సాధారణంగా కంద నుంచి మొక్క పెరుగుతుంది. అక్కడ మాత్రం అందమైన పువ్వు పూయటంతో పలువురు ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు. దీనిపై ఉద్యాన అధికారిణి యాళ్ల దీప్తి మాట్లాడుతూ పంట వేసిన ఏడాదికి కంద దుంప తయారు అవుతుందన్నారు. ఆ తయారైన దుంపను తవ్వకుండా అలాగే రెండు, మూడు ఏళ్ల వరకు ఉంచేస్తే ఇలా పువ్వు వస్తుందని వివరించారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

సైన్స్ రంగోలి..

జీఎస్ఎల్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఇండియన్ ఫార్మాస్యూటికల్ సంఘం సంయుక్తంగా జాతీయ ఫార్మసీ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం రంగోలి పోటీలు నిర్వహించారు. 19 విద్యార్థి బృందాలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ డా.ఎం.డి.ధనరాజు, తదితరులు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, రాజానగరం

వరుస కట్టిన ప్రమాదం

కడియపులంక జాతీయ రహదారి కూడలిలో పలు వాహనాలు నిలిపేయడంతో ప్రమాదాలు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులతోపాటు పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై కడియం సీఐ వెంకటేశ్వరరావును వివరణ కోరగా వాహనాల పార్కింగ్‌నకు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని మార్కెట్ నిర్వాహకులకు తెలియజేశామన్నారు. ఆదేశాలు పాటించని వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కడియం

నీటి గంట.. బడిలో మోగేదెన్నడంట..?

● బృహత్తర విధానం.. ఆచరిస్తే ఆరోగ్యం

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, నిడదవోలు

క్షేత్రస్థాయి వెతలు.. పర్యవేక్షణ లోపాలతో సర్కారు పాఠశాలల్లో నీటి గంట మోగడం లేదు. విద్యార్థి దశ నుంచి పిల్లలతో తగినంత నీరు తాగించి పలు రుగ్మతలను దూరం చేయాలన్నది ఈ కార్యక్రమ సంకల్పం. అయిదేళ్ల కిందట అమలైంది. కరోనా సమయంలో మరుగున పడింది. ఎన్ని పథకాలు పెట్టినా.. మార్గదర్శకాలు జారీ చేసినా సర్కారు విద్యాలయాల్లో శుద్ధ జల కష్టాలు తీరడం లేదు. ప్రభుత్వంతోపాటు దాతలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా చాలా పాఠశాలల్లో నీటి శుద్ధ యంత్రాలు అమర్చారు. వాటిలో చాలా వరకు పనిచేయక పోవడం, బయటి నుంచి నీరు తెచ్చి పెట్టాల్సి రావడం వంటి అంశాలు నీటి గంటను మోగనీయడం లేదు. బడుల్లోనే కాకుండా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఇతర పని ప్రదేశాల్లో నీటిని తాగే విధానం అమలైతే అందరి ఆరోగ్యానికి మేలు కలగనుంది.

జిల్లా	ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత పాఠశాలలు	విద్యార్థులు
తూర్పు గోదావరి	704	32	213	89,091
కాకినాడ	895	103	168	98,416
కోనసీమ	1,266	45	252	10,7812

ఇంటి నుంచి సీసాలతో మంచినీరు తెచ్చుకున్న విద్యార్థినులు

ఉమ్మడి జిల్లాలో...: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 3,678 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు 2,95,319 మంది చదువుతున్నారు. సుమారు 1,450 పాఠశాలల్లోనే కొళాయిలు ఉన్నాయి. 530 పాఠశాలల్లో చేతి పంపులు ఉండగా బయటి నుంచి ఆర్వో నీటిని తెచ్చి పెడుతున్నారు. అవి చాలని నేపథ్యంలో ఇంటి నుంచి సీసాల్లో నీరు తెచ్చుకుని తాగే పరిస్థితి ఉంది.

ఇలా నీరు తాగిస్తే..

ప్రతి పాఠశాలలోనూ ఉదయం, మధ్యాహ్నం స్వల్ప విరామంలో తప్పకుండా నీరు తాగేలా చర్యలు చేపట్టాలి. దీంతోపాటు ఉదయం 10, ఆ తర్వాత 11.15, మధ్యాహ్నం 2, చివరిగా 3 గంటలకు నీటి గంట విధానాన్ని అమలు చేయాలి. ఇది కచ్చితంగా సాగేలా ప్రణాళిక అవసరం.

ప్రయోజనాలిలా..

▲ మనిషి నిత్యం కనీసం 3 నుంచి 3.5 లీటర్ల నీరు తాగాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

▲ జీర్ణక్రియ అనంతరం వ్యర్థ పదార్థాలను తొలగించడానికి మలబద్ధకం నివారణకు తోడ్పడుతుంది.

▲ డీహైడ్రేషన్ కాకుండా అలసట, తలనొప్పి, మెదడు మొద్దుబారకుండా ఉండటం, కండరాలు పట్టేయడం వంటి సమస్యలను నిరోధిస్తుంది.

▲ మూత్రాశయ ఇన్ఫెక్షన్, మూత్రపిండాల్లో రాళ్లు రాకుండా వాటి పనితీరును మెరుగుపరుస్తుంది.

▲ చర్మ సౌందర్యాన్ని పెంపొందిస్తుంది.

తగిన మోతాదులో..

పిల్లలకు నిర్ణీత సమయం ప్రకారం నీటిని తాగడం క్రమశిక్షణలా అలవాటు చేయాలి. తద్వారా మూత్రపిండాల సంబంధిత వ్యాధులతో పాటు అనేక రుగ్మతలను దూరం చేయవచ్చు. శరీరానికి తగినంత నీరందకపోతే రక్తం చిక్కబడుతుంది. తద్వారా తలనొప్పి, అలసట, కడుపునొప్పి, మూత్రం రంగు మారడం, ఒక్కోసారి రక్తం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. **- డాక్టర్ ఎం.పద్మ, ఆసుపత్రుల సమన్వయ అధికారిణి, తూర్పు గోదావరి జిల్లా**

వాడని సిమ్ కార్డులను తొలగించుకున్నారా..?

న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

మీ కోసం

సైబర్ నేరాల్లో సిమ్‌కార్డు మోసాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మనకు తెలియకుండానే మనపేరు మీద సిమ్ పుట్టుకొస్తోంది. సైబర్ నేరగాళ్లు మన పేరుతో సిమ్‌ను యాక్టివేట్ చేసి అనేక మోసాలకు పాల్పడుతున్నారు. ఆధార్ కార్డుతో మన పేరు మీద ఎన్ని సిమ్‌కార్డులు ఉన్నాయో, సులువుగా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 'సంచార్ సాథీ మొబైల్' యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

మోసం ఎలా చేస్తారంటే..

కొత్త సిమ్ కార్డు తీసుకునేందుకు దుకాణానికి వెళ్లినప్పుడు వినియోగదారుల నుంచి ఆధార్ కార్డు, వేలిముద్రలు తీసుకుంటుంటారు. కొంతమంది మోసగాళ్లు వేలిముద్రలు, ఐరిస్ సేకరించే ప్రక్రియ ఒకటికి రెండు సార్లు చేస్తారు. దీంతో రెండు సిమ్‌కార్డులు మన పేరుమీద నమోదవుతాయి. మనం అడిగిన సిమ్ తీసుకుని మనం అక్కడినుంచి వెళ్లిపోతాం. రెండోది మనకు తెలియకుండా వారి వద్ద ఉండిపోతుంది. వీటిని అధిక రేటుకు నేరగాళ్లకు అమ్మి సొమ్ము చేసుకుంటారు.

ఇలా తెలుసుకోవచ్చు..

సంచార్ సాథీ మొబైల్ యాప్‌తో ఈ మోసాలకు చెక్ పెట్టవచ్చు. ఆండ్రాయిడ్, ఐఓఎస్‌లలో యాప్ అందుబాటులో ఉంది. అదేవిధంగా www.sancharsaathi.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి అందులో సిటిజన్ సెంట్రిక్ సేవలకు సంబంధించి పలు ఆప్షన్‌లు కనిపిస్తాయి. వాటిలో 'నో మొబైల్ కనెక్షన్స్ ఇన్ యువర్ నేమ్' పై క్లిక్ చేయాలి. అక్కడ సూచించిన పది అంకెల చరవాణి కింద క్యాప్చా నమోదు చేసి సబ్‌మిట్ చేస్తే ఓటీపీ వస్తుంది. ఆపై మన పేరు మీద నమోదైన సిమ్‌కార్డు నంబర్లు కనిపిస్తాయి. ఆ నంబర్ ఎంపిక చేస్తే నాట్‌మై నంబర్, రిక్వైర్డ్, నాట్ రిక్వైర్డ్ ఎంపికలు వస్తాయి. వీటిలో ఒకటి ఎంచుకుని ఫిర్యాదు చేయవచ్చు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న వీసీ ప్రసన్నశ్రీ

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో 21 నుంచి 27 వరకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సీఆర్‌టీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నైపుణ్యాలు పెంచుకోడానికి ఇలాంటి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. వినూత్న ఆలోచన, కమ్యూనికేషన్, ఆవిష్కరణ, బృందస్ఫూర్తి వంటివి అలవడుతాయన్నారు. మహేంద్రా ప్రైడ్ సీఎస్‌ఆర్‌లో భాగంగా నాందీ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. విద్యార్థి దశ అనంతరం ఉద్యోగాలకు వెళ్లే అభ్యర్థులకు ఈ తరగతులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. నాందీ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ శ్రీలక్ష్మి, ప్లేస్‌మెంట్ అధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి పంపిణీ లక్ష్యం దెబ్బతింటోంది: నల్లమిల్లి

కాకినాడ కలెక్టరేట్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నిర్వహించాల్సిన సాగునీటి సలహా మండలి సమావేశాన్ని ఒక జిల్లాకు పరిమితం చేయడంతో నీటి పంపిణీ లక్ష్యాలు దెబ్బతింటాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశానికి హాజరైన ఆయన పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గోదావరి డెల్టాకు సంబంధించి గతంలో ఉభయగోదావరి జిల్లాలకు ధవళేశ్వరంలో సాగునీటి సలహామండలి సమావేశం నిర్వహించి, పూర్తిస్థాయిలో చర్చించి, నీటి వాటాల పంపిణీ జరిగేదన్నారు. అనపర్తి నియోజకవర్గంలో పెదపూడి మండలం కాకినాడ జిల్లాలోనూ, మిగతా మండలాలు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నాయని చెప్పారు. రెండు సమావేశాలకు హాజరయ్యే బదులు, ఉమ్మడిగా ఒకేసారి నిర్వహించి, మూడు జిల్లాల ప్రతినిధులతో చర్చిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. దీనిపై కలెక్టర్ షాన్‌మోహన్ స్పందిస్తూ.. ఇది మంచి నిర్ణయమని, ఇక మీదట జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● జడ్పీ స్థాయీసంఘాల సమావేశంలో ప్రజాప్రతినిధులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు చక్కని వేదికలని జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఉమ్మడి జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, ఉప సీఈవో రామ్‌గోపాల్, జడ్పీ వైస్ ఛైర్మన్ మేరుగు పద్మలత తదితరులు పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ సభ్యులందరూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి..

జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఒక్కో రైతుకు ఎరువులు, ఇతర సదుపాయాల రూపేణా ప్రభుత్వం ఏటా రూ.38 వేలు రాయితీలు కల్పిస్తున్నప్పటికీ పెట్టుబడులు అధికమై నష్టాల పాలవుతున్నారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులకు ఖర్చులు తగ్గటంతో పాటు, ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడతాయని రామకృష్ణారెడ్డి వివరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, చిత్రంలో జడ్పీ ఛైర్మన్ విప్పర్తి, వైస్ ఛైర్మన్ పద్మలత, ఎమ్మెల్యేలు బలరామకృష్ణ, నానాజీ తదితరులు

ఇళ్లను అందించిన ప్రభుత్వం

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో పట్టాలు ఇవ్వడమే తప్ప ఒక్క ఇల్లును కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను పూర్తిచేసి, లబ్ధిదారులకు అందజేసిందని, ప్రస్తుతం పీఎంఏవై 2.0 కింద సొంత స్థలాలు కలిగిన గ్రామీణ పేదలకు ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని చెప్పారు.

● గత ప్రభుత్వంలోనే ఇళ్లు నిర్మించారని, కొత్తగా కూటమి పాలనలో నిర్మాణాలు జరగలేదని రావులపాలెం జడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శ్రీనివాస్ విమర్శించగా, ఎమ్మెల్యేలు బలరామకృష్ణ, రామకృష్ణారెడ్డి ఖండించారు.

● జిల్లాలో జడ్పీ ఆస్తులను పరిరక్షించాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. బిక్కవోలు మండలం ఆర్ఎస్ పేటలో ఒక మాజీ ప్రజాప్రతినిధి జడ్పీ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేశారన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద వాటర్ గ్రిడ్ నిర్మాణానికి అనపర్తిలో ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరగా జడ్పీ నుంచి స్పందన లేదన్నారు. దీనిపై జడ్పీటీసీ సభ్యుడు కసిరెడ్డి అంజిబాబు స్పందిస్తూ జడ్పీ స్థలాలను ఇతర అవసరాలకు వినియోగించటం సరికాదన్నారు.

పొలాల్లో రాగితీగల చోరీ

సీసీ కెమెరాలో నమోదైన దొంగలు

రంగంపేట, బిక్కవోలు: మెట్ట ప్రాంతంలో వ్యవసాయ బోర్ల వద్ద రాగితీగల చోరీలు తరచూ జరుగుతున్నాయి. గురువారం రాత్రి కుతుకులూరుకు చెందిన నల్లమిల్లి రవికిరణ్‌రెడ్డికి సంబంధించిన పొలంలోనూ బోరు, ఫ్యూజు పెట్టెల వద్ద రాగి తీగలు చోరీ చేశారు. ఇస్కాన్ ఆలయానికి చెందిన పంపుసెట్టు దగ్గర కూడా దొంగలించారు. రూ.వేలు ఖర్చు చేసి ఏర్పాటు చేసుకుంటున్నామని, దొంగలు వీటిని అపహరించి, అతి తక్కువకు అమ్ముకుంటున్నారని రైతులు వాపోతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పెద్దగా పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అనపర్తి సీఐ సుమంత్‌ను సంప్రదించగా చోరీలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. నిఘా పెట్టామన్నారు.

టీ తాగి తిరిగి పనుల్లోకి వెళ్తుండగా..

● వ్యాన్ ఢీకొని యువకుడి దుర్మరణం



రవి (పాత చిత్రం)

దేవరపల్లి, న్యూస్‌టుడే: టీ తాగి తిరిగి పనుల్లోకి వెళ్తున్న యువకుడిని ఐసర్ వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామానికి చెందిన గొల్లపల్లి రవి(37) గౌరీపట్నంలోని ఓ క్వారీలో పని చేస్తుంటాడు. శుక్రవారం పనికి వెళ్లి అక్కడ నుంచి మధ్నాహ్నం సమయంలో టీకోసం మేరీ మాత ఆలయం సమీపంలో ఉన్న దుకాణానికి వచ్చాడు. టీ తాగి తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా దేవరపల్లి వైపు నుంచి లోడుతో వస్తున్న వ్యాన్ ఢీకొట్టింది. దీంతో రవి మృతి చెందాడు. వ్యాన్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రవి భార్య సరోజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

రైల్వే సొత్తు చోరీ కేసులో శిక్ష

● నిందితుల్లో రైల్వే ఇంజినీర్

విజయవాడ(రైల్వేస్టేషన్), వీఎల్‌పురం: రైల్వే సొత్తు చోరీ చేసిన కేసులో ఆరుగురు నిందితులకు శిక్ష విధించారు. వీరిలో ఒక రైల్వే ఇంజినీర్ కూడా ఉండడం గమనార్హం. 2022 డిసెంబరు 9న రాజమహేంద్రవరం రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి వద్ద రైల్వేకు సంబంధించి 20 పాత ఐరన్ ఛానల్స్ తీసి కొత్తవాటిని వేశారు. అయితే పాతవి చోరీకి గురయ్యాయి. ఈ కేసులో నిందితులు కర్రి మోహన్‌బాబు, కుంపట్ల లక్ష్మణరావు, ఎన్.నాగేశ్వరరావు, కంచశెట్టి మణిసాయి, చిలకలపూడి కోటేశ్వరరావుతో పాటు రైల్వే జూనియర్ ఇంజినీర్ ఎం.చిన్న మల్లయ్యలపై రాజమహేంద్రవరం ఆర్పీఎఫ్‌లో సీఐ సైదయ్య కేసు నమోదు చేశారు. మొత్తం 12 మంది సాక్షులు, పత్రాలను పరిశీలించి రూ.37వేల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకొని కోర్టు ముందు హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో నిందితులకు ఏడాది శిక్ష విధిస్తూ శుక్రవారం రైల్వే కోర్టు న్యాయమూర్తి ఆర్.వి.శర్మ తీర్పు చెప్పారు. వీరు ఏడాది కాలం ప్రొబేషనరీ అధికారి పర్యవేక్షణలో సత్ప్రవర్తనలో ఉండాలని న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	21,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

GENERAL
వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911.

FLAT FOR SALE
GENERAL
1485 sq.ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. Contact Cell: 73378 33123.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU Classifieds

HOUSE FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి కొంతమూరు రాజరాజేశ్వరి లేఅవుట్-3, మనీష్ ఫంక్షన్ హాల్ దగ్గర 159 చ॥గ॥లో గల వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకమునకు కలదు. Cont. Cell: 996622 4777.

LAND FOR SALE
GENERAL
స్థలం అమ్మకం
కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును.
Cont: 98491 22371 96031 10500

PLOT FOR SALE
KAKINADA RURAL
560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road. Contact Cell: 93917 11101.

RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవాని చెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

JOBS

Wanted Female Telecallers and male counselors qualification any degree, age limit: 25 to 45 Years (Must be Married) Salary upto: 16000/-, working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

WANTED Qualified & Exp. Candidate to teach Maths & Social Studies for Higher Classes. Walk-in: 22-11-25 & 24-11-25 from 10am to 6pm. ✆ 98491 36605.

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384.

సేల్స్ మేనేజర్గా రాజమండ్రి మరియు కాకినాడ Livspace ఫ్రాంఛైజ్‌లో పని చేయుటకు కావలెను. 2-5 సంవత్సరాల సేల్స్ (ఇంటీరియర్) అనుభవం కలిగి ఉండాలి. మీ రెజ్యూమ్ పంపండి: vyshnosrigroup@gmail.com, Cell: 96146 56789.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్ మేన్ కావలెను. సంప్రదించవలసిన టైం: 9 am to 6 pm. Contact Cell: 95507 32122.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

కావలెను
రాజమండ్రిలో సోలార్ సిటీ నందు పనిచేయుటకు సోలార్ సేల్స్‌లో అనుభవం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & ఫీల్డ్ వర్క్ ఆసక్తి ఉన్న సేల్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను.
SOLAR CITI
D.No.18-25-5 కృష్ణనగర్, రాజమండ్రి.
70130 74167

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ రాజమండ్రినందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను. జీ: 15K+ Incentive. ✆ 9502107544.

రాజమండ్రిలో తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే, జీతం: 8,000/- to 10 వేలు, అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. Cont Cell: 93848 06665.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

సంప్రదాయాలను కాపాడుకోవాలి

రాజానగరం: చక్రద్వారబంధంలోని భవానీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి లక్ష దీపోత్సవం నిర్వహించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఆలయం వద్ద తాగునీటి ట్యాంకు నిర్మాణానికి రూ.లక్ష విరాళం ప్రకటించారు. రాజానగరం భాజపా మండల అధ్యక్షుడు ఆళ్ల శివనాగరాజు, రామసేన సభ్యులు, నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్నదొర పాల్గొన్నారు.

‘టెట్’ నుంచి మినహాయింపు ఇవ్వండి

శ్యామలా సెంటర్: సర్వీస్‌లో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ వచ్చే ఏడాది జనవరి 29న దిల్లీలో టీచర్లతో ఆలిండియా మార్చ్ నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం యూటీఎఫ్‌హోంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఇప్పటికే నాలుగు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంపదపై అవగాహన

ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: నగరంలోని కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా జంతు శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. వివిధ రకాల సముద్ర మత్స్య సంపద, వాటి పోషకాహార విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ రాఘవ కుమారి, జంతు శాస్త్ర విభాగాధిపతి ప్రియాంక, అధ్యాపకులు దివ్యశ్రీ, శివరంజని, లీలావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవీచౌక్: ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కడియం ఫిష్ బ్రీడింగ్ కేంద్రంలో ఇంటెర్న్‌షిప్ చేస్తున్న రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ధ్రువపత్రాలు అందజేశారు. గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జంతుశాస్త్ర విభాగాధిపతి కె. దుర్గారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు భరోసా

పీఎం స్వానిధి ద్వారా రుణాల మంజూరు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

పట్టణ ప్రాంత వీధుల్లో తోపుడుబళ్లు, సైకిళ్లపై కూరగాయలు, పండ్లు, పూలు ఇలా వివిధ వ్యాపారాలు సాగిస్తూ జీవనోపాధి పొందే వీధి వ్యాపారులు (స్ట్రీట్‌వెండర్స్)కు పూచీకత్తు లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలు ప్రభుత్వం అందిస్తుంది. వీరు తమ వ్యాపారాలు పునః ప్రారంభించుకుని లేదా విస్తరించుకుని ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వానిధి)-2 లో భాగంగా ఆర్థిక సాయం అందిస్తుంది.

నగరంలో గుర్తించిన వీధి వ్యాపారులు: 8000
మొత్తం వీధి వ్యాపారులు (అంచనా): 12000
రుణాలు పొందిన వ్యాపారులు: 528
ఇచ్చిన రుణాలు: రూ.1.58 కోట్లు

దశలవారీగా..

నగరంలో గుర్తించిన వీధి వ్యాపారుల్లో స్త్రీలతోపాటు పురుషులు ఉన్నారు. పీఎం స్వానిధిలో భాగంగా సెప్టెంబరు నుంచి ఇప్పటివరకు నగరంలో మొత్తం 528 మందికి పూచీకత్తులేని రుణాలు రూ.1.58 కోట్ల వరకు అందించినట్లు మెప్మా అధికారులు చెబుతున్నారు. వీరిలో మొదటిసారి రూ.15 వేల చొప్పున రుణాలు పొందినవారు 178, రెండోసారి రూ.25 వేలు చొప్పున రుణాలు పొందినవారు 172, మూడోసారి రూ.50 వేలు చొప్పున రుణాలు పొందినవారు 178 మంది ఉన్నట్లు మెప్మా పీడీ టి.కనకరాజు, సిటీ మిషన్ మేనేజర్(సీసీఎం) తెలిపారు.

ప్రతి వారం బ్యాంకర్లతో సమావేశాలు

వచ్చే నెల 2 వరకు స్వానిధి సంకల్ప్ అభియాన్ నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ప్రతివారం బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న రుణాలను తక్షణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రతి బుధవారం ‘బ్యాంక్ లాగిన్ డే’ ఏర్పాటు చేసి రుణాలు మంజూరులో పురోగతిపై సమీక్షిస్తారు. అర్హత కలిగిన వీధివ్యాపారులందరికీ రుణాలు అందిస్తామని అధికారులు చెప్పారు.

మహిళలకు రుణ మంజూరు పత్రాలు అందిస్తున్న మెప్మా పీడీ, సిబ్బంది

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

కడియం: అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. కడియపులంక పల్లాలమ్మ గుడి సమీపంలో పంచాయతీ నిధులతో సీసీ రహదారి నిర్మాణానికి స్థానిక నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. జేగురుపాడు పాములమెట్ట కాలనీకి బయలుదేరారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలపై ఆరా తీశారు. పరిష్కరించేందుకు అధికారులు నివేదికలు సిద్ధం చేయాలన్నారు. కోర్టు వివాదం ముగిశాక మాధవరాయుడుపాలెంలో 90 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఆధునిక పరిజ్ఞానంతో టౌన్‌షిప్ నిర్మిస్తామన్నారు. ఎంపీపీ సత్యప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ సత్యనారాయణ, సర్పంచి చంటి, నర్సయ్య, జెమీ పాల్గొన్నారు.

అమ్మకు అండగా..

కొన్ని పెద్దాసుపత్రుల్లోనే తల్లిపాలు ఇచ్చే గదులుండక బాలింతలు, బిడ్డల తల్లులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని చాలా యూపీహెచ్‌సీల్లో ఈ సమస్య ఉంది. సారంగధరమెట్ట యూపీహెచ్‌సీలో దాతల సాయంతో ఏర్పాటైన తల్లిపాలు ఇచ్చే గది ఎంతో ఉపయుక్తంగా ఉంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆసుపత్రికి వచ్చే బిడ్డ తల్లులు ఇందులో బుజ్జాయిలకు పాలిస్తున్నారు. లోపల కుర్చీలు, ఫ్యాను సౌకర్యాలు కల్పించారు.
– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం

పెండింగ్ కేసులు పరిష్కరించండి

టి.నగర్, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులు పరిష్కరించాలని ఆర్డీవో కృష్ణనాయక్ సూచించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసులు, ఫిర్యాదులు, అభ్యంతరాలపై వివరాలు సేకరించారు. అట్రాసిటీ నిరోధక చట్టం అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. పోలీసులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రగతి స్కూలు యాజమాన్యం

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉపన్యాస పోటీలతో నాయకత్వ లక్షణాలు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ‘విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం’ అంశంపై ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ ప్రగతి స్కూల్లో ఉపన్యాస పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎండీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ ఉపన్యాస పోటీలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. వి.కిరణ్మయి (9వ తరగతి), కె.జ్యోత్స్న సుందరి (9వ తరగతి), కె.రేష్మిత (10వ తరగతి) మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. న్యాయనిర్ణేతలుగా మార్గరేట్ బెన్నీ, ఎ.నిర్మల వ్యవహరించారు.

ప్రతిభా పాఠశాలలో.. స్థానిక ప్రతిభా స్కూల్లో ఉపన్యాస పోటీలు శుక్రవారం జరిగాయి. జె.పెరల్ యునైస్ (9వ తరగతి), ఎస్.ముస్కాన్ సింగ్ (7వ తరగతి), టి.పూజిత (9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎన్ఎస్‌వీఎల్ గాయత్రి, కేవీఎల్ శ్రావణి వ్యవహరించారు.

విజేతలతో ప్రతిభా స్కూలు యాజమాన్యం

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

జ్వర పీడితులకు మెరుగైన వైద్యసేవలు


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జ్వర పీడితులకు మెరుగైన వైద్యసేవలందిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ అన్నారు. జీజీహెచ్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 20 రోజుల నుంచి జీజీహెచ్‌కు జ్వరాలతో వస్తున్న కేసులు పెరిగాయన్నారు. వారందరకీ యాంటీబయోటిక్స్, ఇతర ఔషధాలతో చికిత్స అందిస్తున్నామన్నారు. అందరూ పూర్తి స్థాయిలో కోలుకుంటున్నారన్నారు. రాజమహేంద్రవరం నగరం, గ్రామీణం, గోకవరం, మన్యం ప్రాంతాల నుంచే అధికంగా కేసులొస్తున్నాయని వివరించారు. జీజీహెచ్‌లోని చిన్నారుల జ్వరాల వార్డును పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశామన్నారు.

అర్హులందరికీ ఇళ్లు : ఎమ్మెల్యే శ్రీనివాస్

టి.నగర్, : అర్హులందరికీ త్వరలో ఇళ్లు మంజూరు చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0లో భాగంగాఅర్బన్‌లో 209 మంది లబ్ధిదారులకు రూ 10.22 కోట్ల గృహ రుణ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఆనంకళాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి అధికారం చేపట్టిన 18 నెలల కాలంలో నగరంలో రూ 15 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించినట్లు చెప్పారు. ఒక్కొక్క ఇంటికి రూ.2.50 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. . ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ సోమువీర్రాజు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు ఉండాలనేది ప్రధాన మంత్రి ఆలోచన అన్నారు. గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఈఈ ఆలీ, ఈఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్బన్ పరిధిలో కోటిలింగాల పేట మత్స్య సహకార సంఘం సభ్యులకు 2.54 లక్షల చెక్కులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అందజేశారు.

ఉద్యోగిని మంగళ సూత్రాలు చోరీ

కొవ్వూరు పట్టణం: మహిళా ఉద్యోగిని మెడలో మంగళ సూత్రాలు గుర్తుతెలియని వ్యక్తి లాక్కుని పరారైనట్లు పట్టణ స్టేషన్లో ఫిర్యాదు అందింది. వివరాల ప్రకారం రాజమహేంద్రవరంలో నివాసం ఉండే ఈడూరి మహాలక్ష్మి సెర్ప్ విభాగంలో మండల సమాఖ్య (నిడదవోలు) ప్రాజెక్టు అధికారిణిగా పని చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకుని రాజమహేంద్రవరం వెళ్లేందుకు నిడదవోలులో ఆర్టీసీ బస్సు ఎక్కారు. కొవ్వూరు టోల్‌గేట్ వద్దకు వచ్చేసరికి బస్సులో వెనుకవైపు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో బంగారపు మంగళ సూత్రాలు లాక్కుని పరారయ్యాడు. కిందికి దిగి ఎంత వెతికినా దొరకలేదు. దీంతో పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు బేఖాతరు.. ఆటో సీజ్

ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న ఆటోను శుక్రవారం సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రాజమహేంద్రవరం ఓఎన్‌జీసీ సమీపంలో బడి ఆటోలను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. వాహన పత్రాలు, డ్రైవర్ల దగ్గర నుంచి వివరాలు సేకరించారు. రెండు ఆటోలకు పత్రాలు లేవని గుర్తించారు. ఒక ఆటోను సీజ్ చేశామన్నారు. పరిమితికి మించి పిల్లల్ని తీసుకెళ్తే చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు ఉమామహేశ్వరరావు, రాధిక దేవి, ప్రణీత్ తనిఖీ చేశారు.
– న్యూస్‌టుడే, బొమ్మూరు

ఆదమరిస్తే మురుగు కాలువలోకే

రాజమహేంద్రవరం నగరంలోని ఆజాద్ చౌక్ సమీపంలోని ఇందిరా రైలు వంతెనపై నడక మార్గం పలక విరిగి ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. ఇటీవల ఈ ప్రాంతంలో ఓ మహిళ త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అధికారులు స్పందించి వంతెన పై ఫుట్ పాత్ నిర్మించాలని కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, కోటగుమ్మం

ప్రమాదకరంగా ఫ్యూజ్‌పెట్టెలు



నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్యూజ్‌బాక్స్‌లకు తలుపు లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. మంగళవారపుపేటలోని రామానుజం కూటమి వీధిలోని ఫ్యూజ్‌పెట్టెకు ఒకే తలుపు ఉంది. దీనివల్ల ప్రజలు, మూగజీవాలు ప్రమాదబారిన పడే అవకాశాలున్నాయి. దీనికి తలుపులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, దేవీచౌక్

వెలగని వీధి దీపాలు

నగరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రైల్వేస్టేషన్ రోడ్డులో రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే నగరవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రధాన రహదారిలో గూడ్స్ గేటు నుంచి రిలయన్స్ వరకు వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

నేలకొరిగిన వృక్షం

దానవాయిపేట గానుగు వీధిలో శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో చెట్టు మొదలు బలహీనపడి ఎదురుగా ఉన్న ఓ ఆసుపత్రి భవనంపై ఒరిగిపోయింది. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన ఆసుపత్రులు, పాఠశాలలు ఉన్న ప్రాంతం కావడంతో ప్రతి రోజు వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. చెట్టు ఒరిగే సమయంలో అటుగా వెళ్తున్న లారీడ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పింది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి హుటాహుటిన పడిపోయిన చెట్టును తొలగించారు.
–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

పాఠశాలకు సామగ్రి అందజేత

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: స్థానిక గౌతమఘాట్ రాజమహేంద్రవరం వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ వారి ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ధవళేశ్వరం యర్రకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.62000 విలువైన కంప్యూటర్, ప్రింటర్, మెగాఫోన్ శుక్రవారం అందించారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు మరళీధర్, మరళీకృష్ణ, సహాయ కార్యదర్శులు బాబు, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్, స్పీకర్లు అందిస్తున్న సభ్యులు

మాక్ అసెంబ్లీకి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: అమరావతిలో ఈ నెల 26న జరిగే మాక్ అసెంబ్లీకి నగరానికి చెందిన సిటీ మున్సిపల్ హైస్కూలు పదో తరగతి విద్యార్థి కాండ్రేగుల ఐజాక్‌కుమార్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన నియోజకవర్గస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

23 నుంచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

శ్యామలా సెంటర్: జిల్లా స్కూలు గేమ్స్ సంఘం ఆధ్వర్యంలో ఏపీ స్కూలు గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-14, 17, 19 బాల, బాలికల కరాటే పోటీలు 23 నుంచి 26 వరకు రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ కళాశాలలో ప్రారంభమవుతాయని సంఘ కార్యదర్శులు ఏవీడీ ప్రసాద్, వి.భువనేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు 13 జిల్లాల నుంచి 550 మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు.


శ్రద్ధాంజలి
మంచి మనిషి, నిగర్వి, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి.
ది. ఆల్ ఇండియా గ్రాఫైట్ క్రూసిబుల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ మాజీ గౌరవ అధ్యక్షులు
కీ॥శే॥ చిగురుపాటి సుబ్బారావు గారి మరణానికి చింతిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...
కీ॥శే॥ చిగురుపాటి సుబ్బారావు గారు
కోహినూర్ గ్రాఫైట్ క్రూసిబుల్ కంపెనీ
ది. ఆల్ ఇండియా గ్రాఫైట్ క్రూసిబుల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, రాజమహేంద్రవరం

పర్యావరణ పరిరక్షణపై సదస్సు

దేవీచౌక్, న్యూస్‌టుడే : బయో ఆధారిత ఆవిష్కరణలు, గ్రీన్ గవర్నెన్స్ స్థిరమైన పర్యావరణానికి దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ‘జీవనాధార పర్యావరణానికి ఆవిష్కరణలు’ అంశంపై సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పునరుత్పాదక శక్తిపై పర్యావరణ పరిరక్షణకు నూతన పద్ధతులు పరిచయం చేస్తున్నారన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయదృక్పథం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ పీవీ కృష్ణాజీ, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ కె.ఆర్.ప్రసాద్, ఆదినారాయణ, శ్రీనివాస్, రాజేశ్వరరావు, సురేష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, సదస్సు కన్వీనర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సావనీర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్, ఇతర శాస్త్రవేత్తలు

అనంతరామలక్ష్మి మృతికి సంతాపం

అనంతరామలక్ష్మి (పాత చిత్రం)

ఏవీఏ రోడ్డు : మహాకాళేశ్వర ఆలయ నిర్మాణ కర్త, రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పట్టపగలు వెంకట్రావు భార్య, అనంత సేవా నికేతన్ వ్యవస్థాపకురాలు పట్టపగలు అనంతరామలక్ష్మి (71) విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం తరఫున ఇన్నర్ వీల్ క్లబ్ ఛైర్మన్‌గా అనేక సేవా కార్యక్రమలు నిర్వహించారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇన్నీసుపేట రోటరీ కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆమె మృతికి పలువురు సంతాపం తెలిపారు.

మానసిక ఆరోగ్యమే కీలకం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శిక్షకురాలు

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి శుక్రవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న ఒత్తిడి, ఆత్మహత్యధోరణుల దృష్ట్యా మానసిక ఆరోగ్య జ్ఞానం ఎంతో కీలకమని వివరించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ శివప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ టి.శారద, శిక్షకులు యూసీ తేజావతి, గిరీషాజైన్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. వైద్య విద్యార్థులకు పోటీలు.. రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. పలు అంశాలపై డిబేట్లు, పోస్టర్ ప్రజంటేషన్లు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ శివప్రసాద్ బహుమతులు అందజేశారు

యమహా కొత్త ద్విచక్రవాహనం ప్రారంభం

ద్విచక్ర వాహనాన్ని విడుదల చేస్తున్న గ్రామీణం ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరంలోని సిరి మోటార్స్ యమహా బ్లూస్క్వేర్ షోరూంలో శుక్రవారం యమహా ఎక్స్ఎస్ఆర్ 115 ద్విచక్ర వాహనాన్ని ఆవిష్కరించారు. రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కొత్త మోడల్ ద్విచక్రవాహనాన్ని ప్రారంభించారు. రెట్రో టెక్నాలజీతో సరికొత్త ఫీచర్లతో వాహనం విడుదలైందని సంస్థ అధినేత వీధి రామ్‌ప్రసాద్ తెలిపారు. మొదటి అయిదు ద్విచక్రవాహనాలను వినియోగదారులకు అందజేశారు. కంపెనీ సేల్స్ మేనేజర్‌న అన్వర్‌బేగ్, జనరల్ మేనేజర్, యాజమాన్య సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చు

రాజానగరం, బిక్కవోలు, అనపర్తి గ్రామీణం: గ్రామాల్లో నేడు మెగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు రాజానగరం ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ, ఏపీవో రామలక్ష్మి తెలిపారు. ఈకేవైసీలో తొలగించిన జాబ్‌కార్డులు, కొత్తవాటికి దరఖాస్తులు, పరిశీలన, మంజూరు చేస్తామన్నారు. ● వీటికి సంబంధించి అభ్యంతరాలు ఉంటే సభల్లో తెలియజేయవచ్చని బిక్కవోలు ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. వివిధ సమస్యల కారణంగా రద్దు అయిన జాబ్‌కార్డులను పరిశీలిస్తామన్నారు. అర్హత ఉన్నవాటిని పునరుద్ధరిస్తామన్నారు. అవసరమైన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి: డీఆర్వో

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శుక్రవారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించడంతోపాటు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) టి.సీతారామమూర్తి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 21 మంది ఉద్యోగులు ఫిర్యాదులు అందించినట్లు డీఆర్వో తెలిపారు. అనంతరం గత ఉద్యోగుల గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీల పరిష్కార చర్యలపై సమీక్షించారు. కలెక్టర్ ఆదేశాలతో మహిళా ఉద్యోగుల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

ఫిర్యాదులు ఇలా.. ★ ట్రెజరీ టెక్నికల్ సమస్య కారణంగా ప్రస్తుత నెల జీతం రాలేదని సీతానగరం మండలం ముగ్గళ్ల వీఆర్వో గోసాల చిన్న ఫిర్యాదు చేశారు. ★ గతంలో తనకు శస్త్రచికిత్స జరగడం వల్ల దూరప్రయాణం చేయలేకపోతున్నానని, కొంతమూరు లేదా కాతేరు ప్రాంతానికి డిప్యూటేషన్ ఇవ్వాలని కోరుతూ గ్రామ సర్వేయర్ పట్టాభిరామయ్య కోరారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు శనివారం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమయం: ఉదయం 9 నుంచి 11 గంటల వరకు ప్రాంతాలు: వెంకటేశ్వరనగర్, వికాస్‌నగర్, సాయినగర్, శ్రీనివాసనగర్, జయశ్రీగార్డెన్స్, కోకా భాస్కరమ్మనగర్, జేఎన్ రోడ్డు, గోలి రామారావుగారి వీధి, మహాలక్ష్మిగుడి వీధి, ఏవీఏ రోడ్డు, సాయి నేతాజీ టవర్స్, బాలజీస్ట్రీట్, శారదనగర్, శీలానగర్, గోపాల్‌నగర్‌పుంత, శ్రీనివాసగార్డెన్స్, అద్దేపల్లికాలనీ, బైబిల్‌ప్లేస్, మంతెనగార్డెన్స్, సంగీతం వెంకటరెడ్డి వీధి, భానుటెక్స్‌టైల్స్ వీధి, ప్రగతిమార్గ్, షిర్డీసాయి మార్గ్, హ్యాపీస్ట్రీట్, వాకర్స్‌రోడ్డు, చెరుకూరి ఫంక్షన్‌హాలు రోడ్డు, ఓఎన్జీసీ బేస్‌కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలు సమయం: ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రాంతాలు: కొంతమూరులోని కళ్యాణ్‌నగర్, ఆదర్శనగర్, జంగాలకాలనీ, ఉద్యోగుల కాలనీ, నాలుగో వంతెన ప్రాంతం, శేషాద్రిలేఔట్, క్వారీ ప్రాంతం

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ గన్ని కృష్ణ గారు
గుడా మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
నిస్వార్థ ప్రజానాయకులు, మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషి అయిన శ్రీ గన్ని కృష్ణ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.
మీరు మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశిస్తూ...
పరిమి శ్రీనివాస్ (వాసు)
TDP నాయకులు, రాజమండ్రి

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

జాబ్‌కార్డు సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చు

ధవళేశ్వరం, రాజానగరం, బిక్కవోలు, అనపర్తి గ్రామీణం: గ్రామాల్లో నేడు మెగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు రాజానగరం ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ, ఏపీవో రామలక్ష్మి తెలిపారు. ఈకేవైసీలో తొలగించిన జాబ్‌కార్డులు, కొత్తవాటికి దరఖాస్తులు, పరిశీలన, మంజూరు చేస్తామన్నారు. ● వీటికి సంబంధించి అభ్యంతరాలు ఉంటే సభల్లో తెలియజేయవచ్చని బిక్కవోలు ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. వివిధ సమస్యల కారణంగా రద్దు అయిన జాబ్‌కార్డులను పరిశీలిస్తామన్నారు. అర్హత ఉన్నవాటిని పునరుద్ధరిస్తామన్నారు. అవసరమైన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

'టెట్' నుంచి మినహాయింపు ఇవ్వాలి

శ్యామలా సెంటర్: సర్వీస్‌లో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ వచ్చే ఏడాది జనవరి 29న దిల్లీలో టీచర్లతో ఆలిండియా మార్చ్ నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం యూటీఎఫ్ హోంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఇప్పటికే నాలుగు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, సభ్యులు సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ, ఉపాధ్యక్షులు విజయగౌరి, కోశాధికారి ఈవీఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు బేఖాతరు.. ఆటో సీజ్

ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న ఆటోను శుక్రవారం సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రాజమహేంద్రవరం ఓఎన్‌జీసీ సమీపంలో బడి ఆటోలను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. వాహన పత్రాలు, డ్రైవర్ల దగ్గర నుంచి వివరాలు సేకరించారు. రెండు ఆటోలకు పత్రాలు లేవని గుర్తించారు. ఒక ఆటోను సీజ్ చేశామన్నారు. పరిమితికి మించి పిల్లల్ని తీసుకెళ్తే చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు ఉమామహేశ్వరరావు, రాధిక దేవి, ప్రణీత్ తనిఖీ చేశారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

పచ్చదనానికి ప్రగతి అడుగులు

రాజానగరం(సీతానగరం), న్యూస్‌టుడే: పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, పచ్చదనానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. దీని కోసం క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పేరుతో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రతి మండలంలోని ఎంపిక చేసిన గ్రామాల్లో పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టనున్నారు. శుక్రవారం ప్రారంభించగా, నెలపాటు నిర్వహించనున్నారు. దీనికోసం నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఈఓపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులకు ఇటీవల శిక్షణ ఇచ్చారు.

రాజానగరంలో సంపద కేంద్రం

డివిజన్‌లో ఎంపికైన గ్రామాలు	
రా.గ్రామీణం	కోలమూరు
సీతానగరం	సీతానగరం
అనపర్తి	కుతుకులూరు
బిక్కవోలు	బిక్కవోలు
కోరుకొండ	బూరుగుపూడి
గోకవరం	అచ్యుతాపురం
రాజానగరం	రాజానగరం
రంగంపేట	పెదరాయవరం, చంద్రేడు
కడియం	జేగురుపాడు

10 గ్రామాలు ఎంపిక..

రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల పరిధిలో 10 గ్రామాలను ఎంపిక చేశారు. ఇక్కడ పచ్చదనం, పరిశుభ్రత మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ప్రతి మండల స్థాయి అధికారి వారి పరిధిలో వారంలో ఒక గ్రామాన్ని పర్యవేక్షిస్తారు. అందులో ప్రగతిని బట్టి మిగిలిన ప్రాంతాల్లో విస్తరిస్తారు.

ఏం చేస్తారు..

✦ శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు తమ పరిధిలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుంటారు. ✦ పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటారు. ✦ దానిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన గ్రామాల్లోనూ నిర్వహిస్తారు. ✦ పారిశుద్ధ్య కార్మికులు లేనిచోట తాత్కాలిక పద్ధతిలో నియమిస్తారు. ✦ పక్కాగా నిర్వహించేలా పంచాయతీల నుంచి ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటారు.

దశల వారీగా అన్నిచోట్లా..

ఉన్నతాధికారుల ఆదేశాలతో పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దీనికి సంబంధించిన కార్యక్రమాలపై ఇటీవల అధికారులకు శిక్షణ ఇచ్చాం. సిబ్బందికి చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ ఇచ్చాం. హరిత రాయబారులంతా ఎంపిక చేసిన గ్రామానికి పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పిస్తారు. దశలవారీగా అన్నిచోట్లా కార్యక్రమాలు చేపడతాం. - వీణాదేవి, డీఎల్‌డీవో

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని 11 కేవీ కొండగుంటూరు లోకల్ ఫీడర్, 11 కేవీ ఆర్‌వీకే అగ్రికల్చరల్ ఫీడర్‌పై ఉన్న ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ జె.పి.బి.నటరాజన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొండగుంటూరు, చైతన్యనగర్, ఇండస్ట్రియల్ సర్వీసెస్, అగ్రికల్చరల్ సర్వీసెస్‌కు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నిఖిల్

రాజానగరం: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాతతుంగపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కోట నిఖిల్ ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయుడు బి.ఆర్.కమల్దాస్ తెలిపారు. కర్నూలులో జరిగే రాష్ట్ర కబడ్డీ పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. పీడీ ఇన్‌ఛార్జి ఆర్.పార్థసారధి, ఎండి.ఎస్.ఎన్.రెడ్డి, వి.సురేష్‌బాబు తదితరులు విద్యార్థిని అభినందించారు.

దినేష్, కావ్య

రాజానగరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14 కబడ్డీ పోటీలకు కానవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పి.దినేష్‌కుమార్, కె.కావ్య (9వ తరగతి) ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు హరికృష్ణ తెలిపారు.

ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలి

రాజానగరం: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలే కీలకమని రాష్ట్ర జేఏసీ కార్యదర్శి, రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షుడు డి.వేణుమాధవరావు పేర్కొన్నారు. రాజానగరం మండలంలోని వివిధ శాఖల ఉద్యోగుల ఏపీ ఎన్జీవో సంఘ సభ్యత్వం నమోదుపై శుక్రవారం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి రాజానగరంలో వివిధ కార్యాలయాలను సందర్శించారు. ఏపీ జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ నేతృత్వంలో ఉద్యోగుల సమస్యలు దశలవారీగా పరిష్కారం అవుతున్నాయన్నారు. జిల్లా అడహక్ కమిటీ ఛైర్మన్ మాధవరావు మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఏపీ ఎన్జీవో సంఘ సభ్యత్వం తీసుకోవాలని, భవిష్యత్తు అంతా ఏపీ ఎన్జీవోలదే అన్నారు. కమిటీ సభ్యులు ఎస్.ప్రవీణ్‌కుమార్, జిల్లా ట్రెజరీ సంఘ ఉపాధ్యక్షుడు సీహెచ్.విజయ్‌కృష్ణ, వై.సత్యమూర్తి, సుబ్రహ్మణ్యం, కుమార్, ఛటర్జీ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సంఘ నాయకులు

సివిల్ సర్వీసెస్ కబడ్డీ జట్టు కెప్టెన్‌గా శ్రీనుబాబు

రాజానగరం, న్యూస్‌టుడే: అఖిల భారత సివిల్ సర్వీసెస్ పురుషుల కబడ్డీ జట్టు కెప్టెన్‌గా కానవరం జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు దేవర శ్రీనుబాబు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్.హరికృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ కనబరచడంతో ఎంపికైనట్లు వివరించారు. ఫిబ్రవరిలో హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు వివరించారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి

రాజానగరం: చక్రద్వారబంధంలోని భవానీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి లక్ష దీపోత్సవం నిర్వహించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భాజపా నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఆలయం వద్ద తాగునీటి ట్యాంకు నిర్మాణానికి రూ.లక్ష విరాళం ప్రకటించారు. రాజానగరం భాజపా మండల అధ్యక్షుడు ఆళ్ల శివనాగరాజు, రామసేన సభ్యులు, నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్నదొర, నాగరమేష్, దేశాల నరేష్, మండే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

కడియం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. కడియపులంక పల్లాలమ్మ గుడి సమీపంలో పంచాయతీ నిధులతో సీసీ రహదారి నిర్మాణానికి స్థానిక నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అప్పా జేగురుపాడు పాముంపేట కాలనీకి వచ్చారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలపై ఆరా తీశారు. పరిష్కరించేందుకు అధికారులు నివేదికలు సిద్ధం చేయాలన్నారు. కోర్టు వివాదం ముగిశాక మాధవరాయుడుపాలెంలో 90 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఆధునిక పరిజ్ఞానంతో టౌన్‌షిప్ నిర్మిస్తామన్నారు. ఎంపీపీ సత్యప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ సత్యనారాయణ, సర్పంచి చంటి, నర్సయ్య, జమీ తదితరులు పాల్గొన్నారు.

పనులకు కొబ్బరి కాయ కొడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

చెరువు అభివృద్ధికి శ్రీకారం

బిక్కవోలు: రంగాపురంలోని కుడుముల చెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూడిక తీయించి ఆయకట్టు స్థిరీకరించి, పంచాయతీకి ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో మైనర్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతిని పరిరక్షించాలని, నీటి కుంటలను, చెరువులను కాపాడాలనేది కూటమి లక్ష్యమన్నారు. కార్యాచరణ పథకాన్ని కేంద్రం సిద్ధం చేసిందన్నారు. నియోజకవర్గంలో ఒక్కో చెరువును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 2014-19 మధ్య వెంకట్రాజు చెరువును అభివృద్ధి చేయడంతో మత్స్య సంపద విపరీతంగా పెరిగిందన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా నిత్యావసరాల పంపిణీ

కోరుకొండ: నిత్యావసరాల పంపిణీ సక్రమంగా జరగాలని ఆర్డీవో కృష్ణ నాయక్ అధికారులను ఆదేశించారు. కోరుకొండలోని పౌరసరఫరాల సరుకుల పంపిణీ కేంద్రం, గాదరాడలోని రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పంపిణీ విధానాలు, నిల్వ రిజిస్టర్లు ఆధారంగా రికార్డులు పరిశీలించారు. మాయిశ్చర్ మీటరు పనితీరు, ట్రక్‌షీట్ తయారీ విధానాలు, కొనుగోలు ప్రక్రియపై సమీక్షించారు. తహసీల్దారు సుస్వాగతం పాల్గొన్నారు.

గోదాము తనిఖీ చేస్తున్న ఆర్డీవో కృష్ణ నాయక్

వైద్యుల సూచనలతోనే మందుల వినియోగం

అనపర్తి గ్రామీణం: ప్రపంచ యాంటీ మైక్రో బియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలను అనపర్తి మండలం దుప్పలపూడి, రామవరంలో పీహెచ్‌సీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలతో కలిసి గ్రామంలో అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యాంటీ బయోటిక్స్ మందుల వాడకంతో దుష్ప్రభావాలు పెరుగుతున్నాయన్నారు. వైద్య నిపుణుల సలహాతో మాత్రమే మందులు వాడాలన్నారు. ఆరోగ్య పర్యవేక్షణాధికారి సుబ్రహ్మణ్యం, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాసరావు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



మురుగు ఆగదు.. ఇక్కట్లు తీరవు

పాతబొమ్మూరుకు వెళ్లే మార్గంలో మురుగు రహదారిని అడ్డంగా పారుతుంది. నెలల తరబడి సమస్యతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. నివాస ప్రాంతంలో సీసీ డ్రెయిను లేకపోవడంతో కచ్చా డ్రెయిను ఏర్పాటు చేశారు. మురుగు వెళ్లే మార్గం లేక రోడ్డుపై పారుతోంది. సమస్యపై కార్యదర్శి కాశీని సంప్రదించగా కాలువ ఏర్పాటు చేసి రోడ్డుపై మురుగు పారకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

ఆదమరిస్తే ఆపదే

అనపర్తి సునందన పేట వద్ద ఐఎల్‌టీడీ పరిశ్రమ నుంచి వివేకానంద సెంటర్‌కు వెళ్లే రహదారిలో ఓ ఫ్లెక్సీ ప్రమాదకరంగా పడిపోయి ఉంది. గమనించకపోయినా, రాత్రి పూట కనిపించకపోయినా ఢీకొనే అవకాశం ఉంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్ దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ సిబ్బందిని పంపించి తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

చెత్త నిర్వహణపై శిక్షణ తరగతులు

కడియం, కొంతమూరు, రాజానగరం, బిక్కవోలు: సమాజ పరిశుభ్రతలో భాగంగా జేగురుపాడులో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. కార్యదర్శులు, క్లాప్‌మిత్ర, షెడ్డు మిత్రలు పాల్గొన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రం నిర్వహణ, ఇంటింటా చెత్త సేకరణ, పారిశుద్ధ్య సమస్యల నివారణకు ఆచరించాల్సిన విధానాలపై చర్చించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీను, శ్రీను, రూప్‌చంద్, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, తాతారావు పాల్గొన్నారు. ● కొంతమూరులో ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శానిటేషన్ సిబ్బందికి సన్మానం చేసి, రగ్గులను పంపిణీ చేశారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి అప్పలస్వామి, తాడేపల్లి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు. ● రాజానగరంలో జరిగిన కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ, ఏవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ● బిక్కవోలులో తడి, పొడి చెత్త సేకరించి ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌కు తరలించారు. ఎంపీపీ తేతలి సుమ, అధికారులు పాల్గొన్నారు.

జేగురుపాడులో సూచనలు చేస్తున్న అధికారులు

అభినందన సత్కారం

కోరుకొండ: కోరుకొండ మండల తెదేపా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపికైన గోలుకొండ సత్యనారాయణను పలువురు అభినందించారు. రాజానగరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శ్రీరంగపట్నంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం కలుసుకుని సత్కరించారు.

అవసరానికి ఆదుకుంటే నిలువునా మోసం

బిక్కవోలు: ఆర్థిక సమస్యలు ఉన్నాయని అభ్యర్థిస్తే బంగారం ఇచ్చాను.. తిరిగివ్వమని అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఓ మహిళ ఫిర్యాదు చేశారు. ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బిక్కవోలుకు చెందిన ఓ మహిళకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. జగ్గంపేటలో మామాగారి ఇంటికి వెళ్తున్నప్పుడు అదే గ్రామానికి చెందిన సురేష్‌తో పరిచయం ఏర్పడింది. అప్పుడప్పుడు ఫోన్‌లో మాట్లాడుకునేవారు. ఆ సమయంలోనే ఆర్థిక సమస్యలు ఉన్నాయని అతడు అడిగితే 13.5 సవర్ల బంగారు ఆభరణాలు ఆమె ఇచ్చారు. ఆ తర్వాత నుంచి ఆమె ఫోన్ చేసినా అతడు స్పందించలేదు. గట్టిగా అడిగితే ఆమెను, కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించాడు. శుక్రవారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉద్యోగుల ఇబ్బందుల పరిష్కారానికి కృషి: డీఆర్వో

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతినెలా మూడో శుక్రవారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించడంతోపాటు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని డీఆర్వో టి.సీతారామమూర్తి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 21 మంది ఉద్యోగులు ఫిర్యాదులు అందించినట్లు డీఆర్వో తెలిపారు. అనంతరం గత ఉద్యోగుల గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీల పరిష్కార చర్యలపై సమీక్షించారు. మహిళా ఉద్యోగుల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

ఫిర్యాదులు ఇలా.. ✦ ట్రెజరీ టెక్నికల్ సమస్య కారణంగా ప్రస్తుత నెల జీతం రాలేదని సీతానగరం మండలం ముగ్గళ్ల వీఆర్వో గోసాల చిన్న ఫిర్యాదు చేశారు. ✦ గతంలో తనకు శస్త్రచికిత్స జరగడం వల్ల దూరప్రయాణం చేయలేకపోతున్నానని, కొంతమూరు లేదా కాతేరు ప్రాంతానికి డిప్యూటేషన్ ఇవ్వాలని కోరుతూ గ్రామ సర్వేయర్ పట్టాభిరామయ్య కోరారు.

పోలి పాడ్యమి పూజలు

కొంకుదురులో భక్తుల పూజలు

కడియం, ధవళేశ్వరం, బిక్కవోలు: రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లో శుక్రవారం పోలి పాడ్యమి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధవళేశ్వరం, కడియం, సీతానగరం, బిక్కవోలు మండలాల్లోని గోదావరి కాలువలు, రేవుల వద్ద దీపాలు వదిలి, పూజలు చేశారు.

కోరుకొండ: కార్తికం పురస్కరించుకుని నెలపాటు నిర్వహించిన ఓంశ్రీసాయిరాం అఖండ నామ జప యజ్ఞం ముగిసింది. సాయినాథుని విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, విశేష పుష్పాలంకరణ చేశారు.

అనపర్తిలో రథయాత్ర..

అనపర్తి గ్రామీణం: అనపర్తిలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో సోమనాథస్వామి రథయాత్రను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. పెద్దఎత్తున అయ్యప్ప, సుబ్రహ్మణ్యస్వామి మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సత్తి దేవాదానందరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వెంకటరామారెడ్డి పాల్గొన్నారు. ● అనపర్తి మండలం రామవరంలోని బాపనమ్మతల్లి అమ్మవారిని ధర్మో రక్షితి రక్షితః సినిమా బృందం శుక్రవారం దర్శించుకుంది. దర్శకుడు కట్టా శ్రీకరప్రసాద్, నిర్మాత ప్రసాద్, నటి చైత్ర శివన్న ప్రత్యేక పూజలు చేశారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
దివాన్‌చెరువు బ్రాంచి, రాజమండ్రి - 533104, ఫోన్ 0883-2442772

స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) (స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారుడు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ దివాన్‌చెరువు అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణ గ్రహీతలు చెల్లించనందువలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సబ్ సెక్షన్ (8)తో సెక్షన్ 13లోని నిబంధనలు గమనించగలరు.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒకవేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ దివాన్‌చెరువు వారి ఛార్జ్‌కి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీతల పేరు: శ్రీ సింగవరపు వెంకటేశ్వరరావు, S/o బ్రహ్మం, D.No.1-140/3, నందరాడ, రాజానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, A.P.

బకాయి సొమ్ము: మార్టిగేజ్ లోన్ ఖాతా 496 కు తేది: 30-04-2025 నాటికి 4,47,319 అక్షరాల నాలుగు లక్షల నలభై ఏడువేల మూడు వందల పంతొమ్మిది మాత్రమే మరియు 01-05-2025 నుండి భవిష్య వడ్డీ కాస్ట్ ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది.

డిమాండ్ నోటీస్ తేది: 28-05-2025 స్వాధీనం తీసుకున్న తేది: 17-11-2025

ఆస్తి షెడ్యూల్

రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.4896/2016, తేది: 04-08-2016 యొక్క EM శ్రీ సింగవరపు వెంకటేశ్వరరావు, తండ్రి: బ్రహ్మం, తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో నందరాడ గ్రామ పంచాయతీ ఏరియా, నందరాడ గ్రామం తాలూకా జిరాయితీ మెట్టభూమి R.S.No.345/1, పూర్తి విస్తీర్ణం ఎక 1.41 సెంట్లు అందు మధ్యస్థం విస్తీర్ణం ఎక 0.39 1/2 సెంట్లు అందు దక్షిణంవైపు 673.28 చ॥గ॥లు అందు మధ్యస్తం 136.5 చ॥గ॥లు అందుగల RCC భవనం, డోర్ నెం.1-140/3లో కలిపి దానికి హద్దులు.

తూర్పు: సింగవరపు దుర్గారావుకు చెందిన స్థలం 38.6 అ॥లు; **దక్షిణం:** ప్రయివేటు ఉమ్మడి దారి 33.0 అ॥లు; **పడమర:** సింగవరపు వీరాచార్యులుకు చెందిన స్థలం 36.0 అ॥లు; **ఉత్తరం:** నూనె త్రిమూర్తులుకు చెందిన ప్రహరీ గోడ 33.0 అ॥లు.

పైన తెలిపిన హద్దులకు లోబడి విస్తీర్ణం 136.5 చ॥గ॥లు లేదా 114.12 చ॥మీ॥లు స్థలం మరియు RCC భవనం అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా.

తేది: 17-11-2025, సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమండ్రి. ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Rajamahendravaram-1 Branch, issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Suraboyina Pandayya, S/o Veerraju, Konthamuru, Rajahmundry Rural** on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

Vacante site an area of 224 1/2Sq.yards = 185.55 sq. mts covered by sub divided RS No.366 situated at Kolamuru Grama Panchayat area, Kolamuru Village, Zeroyati, Rajamahendravaram Rural Mandal, Rajamahendravaram Sub-Registrar, (East Godavari District.,) within the following boundaries: **EAST:** 24feet layout Road 30.2feet; **SOUTH:** Remaining site in Plot no.8 67 feet; **WEST:** Sites covered in R.S.No. 365 and 417 30.2feet; **NORTH:** Remaining site and Building Place in Plot No.5 67feet.

Together with all easement rights (As per Regd. Sale Deed dated 01.02.2008 (Vide Doc. No.229/2008)

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI
RAJAMAHENDRAVARAM ADVOCATES,
Dt.21-11-2025 Rajahmundry, 99666 18871

సాయి మెడికల్స్ & జనరల్ స్టోర్స్
మెయిన్‌రోడ్, అనపర్తి
ప్రొ: కర్రి వినోద్ రెడ్డి, సెల్: 98489 73199

Dr. D.ARUNADEVI, M.S (OBGY)
CDR Hospital, Anaparthy

Dr. S.Asha Nirmala, M.S (OBGY)
CDR Hospital, Anaparthy

సత్తి వీరరాఘవరెడ్డి
సొసైటీ మాజీ ఛైర్మన్ పాలమూరు
ప్రెసిడెంట్: ది అనపర్తి డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ సెల్: 89855 67952

(c) eenadu

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

విరాళం అందిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర

నిత్యాన్నదానానికి విరాళం

నిడదవోలు: పట్టణంలోని అష్టలక్ష్మి సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి భాజపా ఆధ్వర్యంలో భాజపా జిల్లా కార్యదర్శి రంగా వెంకటేశ్వరరావు-రత్నమాణిక్యం దంపతులు, వారి కుమారులు శుక్రవారం విరాళాన్ని అందించారు. రూ.51,116 మొత్తాన్ని భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర చేతుల మీదుగా గురుస్వామి పూసరపు వెంకటేశ్వరరావుకు అందించారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలు

విశ్వేశ్వరస్వామి

ఉండ్రాజవరం, పెరవలి, గోపాలపురం, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపును పురస్కరించుకుని పోలి పాడ్యమి పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శివాలయాల్లో స్వామి వార్లకు అభిషేకాలు, పూజలు, అలంకరణ, దీపారాధనలు చేశారు. పలు చోట్ల ఆలయ ఆవరణంలో అన్నసమారాధన నిర్వహించారు. కొవ్వూరు గోష్పద క్షేత్రం వద్ద నదిలో పుణ్యస్నానాలాచరించారు. పోలి తన భక్తితో స్వర్గాన్ని చేరిన వృత్తాంతాన్ని పురోహితులు భక్తులకు వివరించగా సాలగ్రామ, వస్త్ర, దీప దానాలను వారికి అందజేశారు.

పోటీలో ఉపన్యసిస్తున్న విద్యార్థి

ప్రతిభ చూపి.. బహుమతి సాధించి

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చాగల్లు, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో చాగల్లులోని ఎస్‌వీఆర్‌కే పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.షణ్ముఖ ప్రియ(9వ తరగతి), వి.అద్విక్‌వినయ్(7వ తరగతి), వి.చరణ్ సాయి(8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసా పత్రాలను ఉపాధ్యాయుల చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ బాగుపడక.. సాగునీటికి కటకట

పరిశీలన

పెరవలి, నిడదవోలు, న్యూస్‌టుడే: నీటి పారుదల వ్యవస్థలో కీలకమైన స్లూయిస్‌లు శిథిలావస్థకు చేరడంతో శివారు గ్రామాల రైతులు సాగునీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరవలి, నిడదవోలు తదితర మండలాల్లో బ్రిటిష్ కాలంలో నిర్మించిన స్లూయిస్‌లే నేటికీ దర్శనమిస్తున్నాయి. అవి అధ్వానంగా మారినా కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ప్రస్తుతం వరి కోతలు వేగంగా జరుగుతున్నాయి. అనంతరం దమ్ములు చేసి నారుమళ్లు వేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. స్లూయిస్‌లకు మరమ్మతులు చేపట్టి, కాలువల్లో పూడికలు తొలగించడానికి ఇదే సరైన తరుణం. పెరవలి మండలం పేకేరు స్లూయిస్‌పై నల్లాకులవారిపాలెం, కొత్తపల్లిఅగ్రహారం, కాపవరం, పశ్చిమగోదావరి జిల్లాలోని కోడవల్లి, తూర్పువిప్పర్రు, పేకేరు గ్రామాల్లో 2 వేల మంది రైతులు ఆధారపడి ఉన్నారు. ఖండవల్లి స్లూయిస్‌పై కొత్తపల్లిఅగ్రహారం, ఖండవల్లి, పేకేరు గ్రామానికి చెందిన 3 వేల మంది రైతులు ఆధారపడి ఉన్నారు. ఈ రెండు స్లూయిస్‌లపై 4 వేలకు పైగా ఎకరాలు సాగవుతున్నాయి.

గడ్డితో పూడికపోతూ ఖండవల్లి చానల్

అధ్వానంగా స్లూయిస్‌లు

అవస్థలు తప్పడం లేదు..

ఆకుమడులు, దమ్ములు చేసేటప్పుడు ఇబ్బందులు పడుతున్నాం. పేకేరు స్లూయిస్‌ను కొత్తగా నిర్మిస్తేనే ఆ సమస్య పరిష్కారం అవుతుంది.

– పాల రామదేవుడు, రైతు

మరమ్మతులు చేయాలి..

పేకేరు స్లూయిస్‌పై ఆధారపడి అయిదు ఎకరాలు కౌలుకు సాగు చేస్తున్నాను. దీనికి మరమ్మతులు చేయకపోవడంతో సమయానికి నీరందక రైతులు తగాదాలు పడుతున్నారు.

– కోలా సత్యనారాయణ, కౌలురైతు, నల్లాకులవారిపాలెం

అంచనాలు తయారుచేశాం..

నీటి సంఘాల అధ్యక్షుల కోరిక మేరకు అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. వీటికి స్లూయిస్‌ల నిర్మాణంతో పాటు పక్కగోడలు నిర్మించాలి. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

– నల్లజర్ల బాలమురళి, ఏఈ, జలవనరులశాఖ, పెరవలి

అక్షరాస్యతపై అవగాహన

నల్లజర్ల: జాతీయ సేవా శిబిరంలో భాగంగా వైజ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అక్షర విజ్ఞానం, అక్షరాస్యత, అనియత విద్య తదితర అంశాలపై శుక్రవారం ప్రకాశరావుపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాలంటీర్లు గ్రామంలో అక్షరాస్యత శాతంపై ఇంటింటా వివరాలు సేకరించారు. నిరక్షరాస్యులకు ప్రభుత్వం అందిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలు, కళాశాల తరఫున చేపట్టనున్న వయోజన విద్యా కార్యక్రమాలను వివరించారు. అనంతరం పలకలు వితరణ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పలక అందజేస్తున్న విద్యార్థులు

వృథా నీటికి అడ్డుకట్ట

నిడదవోలు: నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో నీటి ట్యాంకు వద్ద వృథాగా పోతున్న తాగు నీటికి అధికారులు అడ్డుకట్ట వేశారు. ట్యాంకు నిండిన తర్వాత నీరు కిందకు వచ్చే గొట్టం నుంచి నీరు వృథాగా పోతుండటంతో ఈనెల 21న 'ఈనాడు'లో 'నీరు వృథా' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

పిచ్చిమొక్కలు తొలగించారు

ఈనాడు స్పందన

నిడదవోలు: సమిశ్రగూడెంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ వాటికలో పిచ్చిమొక్కలను తొలగించారు. ఈనెల 19న 'మెరుపులు లేవు..' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పోషణ వాటిక మొక్కలు, పంటలను సాగు చేసే దిశగా చర్యలు చేపట్టారు.

సత్వర పౌర సేవలకు కృషి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వపరంగా పౌరులకు సత్వర సేవలందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరులోని తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పలు సమస్యలపై 11 మంది అర్జీలు ఇచ్చారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3.11 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తెదేపా కార్యాలయంలో శుక్రవారం అందించారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు అల్లిల్లి రామకృష్ణ, బేబిన నారాయణ, అర్బన్‌బ్యాంకు అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుందులకు పురస్కారం

పెరవలి, న్యూస్‌టుడే: మండలంలోని తీపర్రుకు చెందిన కుందుల సత్యనారాయణకు ఉత్తమ ఆక్వా రైతు అవార్డు దక్కింది. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకున్నట్లు శుక్రవారం ఆయన తెలిపారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనలో మత్స్యకార సొసైటీల నిర్వహణ నిమిత్తం రూ.3.35 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం అందించారు. సొసైటీకి రూ.2.54 లక్షలు పీఎంఎంఎస్‌వై పథకంలో లబ్ధిదారులకు జమ కానున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా అర్హత ఆధారంగా రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. కొవ్వూరు మత్స్యశాఖ డిల్లీ, మత్స్యశాఖ తాళ్లపూడి అగ్నికుల క్షత్రియ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సహాయ ఇన్‌స్పెక్టర్ కృష్ణవేణి, సొసైటీ సభ్యులు టీవీ సొసైటీ రూ.81,645, కొవ్వూరు వాడబలిజ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

శక్తి యాప్‌తో విద్యార్థినులకు మేలు

పెరవలి: బాలికలంతా శక్తి యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని శక్తి బృందం అధికారులు వి.పద్మ, ఎన్.భవాని సూచించారు. కాకరపర్రు, కానూరు ఉన్నతపాఠశాలల్లో విద్యార్థినులకు శుక్రవారం అవగాహన కల్పించారు. గుడ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ మోసాలపై వివరించారు. ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు, ఏఎస్ఐ గంగాధరరావు, శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బూటకపు ఎన్‌కౌంటర్లపై విచారణ చేపట్టాలి

ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం అందించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పట్టుబడిన వారిని కాల్చి చంపడమనేది చట్టవిరుద్ధ నేరమన్నారు. హిడ్మా తదితరుల ఎన్‌కౌంటర్లపై విచారణ చేయించాలన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారిని కోర్టులో హాజరుపర్చాలన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట నాయుడు, ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జల్లి సత్తిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఈమని మల్లిక, ఇఫ్టూ నాయకుడు పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

ఉ॥ 10 - మ॥ 1

ఏటిగట్టు దారిలో వ్యర్థాలు

సమస్య: తాళ్లపూడి మీదుగా వెళ్లే ఏటిగట్టు రహదారిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. – స్థానికులు

సమాధానం: వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – వీరన్న, పంచాయతీ కార్యదర్శి

లీకులు సరిచేశారు

స్పందన

తాళ్లపూడి: మండలంలోని గజ్జరం బీసీ కాలనీలో తాగునీటి మోటారు సమీపంలో పైపులైను లీకవుతుండడంతో రక్షిత నీరు వృథాగా పోతోందని స్థానికులు తెలిపారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు, సర్పంచి గండి రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిబ్బంది మరమ్మతులు చేపట్టారు.

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

బీవీఎన్ రాజు విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

నిడదవోలు: నిడదవోలు పురపాలక సంఘ తొలి ఛైర్మన్ డా.బీవీఎన్ రాజు విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజా సంక్షేమ సంఘం నాయకులు కమిషనర్ టీవీ కృష్ణవేణి, డీఈ డి.సత్యనారాయణలకు శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య కాలనీ ముఖద్వారం వద్ద ఆయన పేరుతో ఆర్చి ఏర్పాటు చేయాలని కోరారు. సంఘ అధ్యక్షుడు రాంబాబు, షాహి, ప్రసన్నకృష్ణ ఉన్నారు.

కమిషనర్ కృష్ణవేణి, డీఈ సత్యనారాయణలకు వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

ఉత్తమ కార్యదర్శిగా రమణ

పెరవలి: ఉత్తమ సేవలు అందించినందుకుగాను మండలంలోని ఖండవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో పి.వి.రమణ ఉత్తమ అవార్డు పొందారు. రాజమహేంద్రవరంలో జిల్లా అధికారి ముళ్లపూడి వెంకటరమణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు శుక్రవారం ఆయన తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు భూపతిరాజు రవివర్మ తదితరులు ఆయనను అభినందించారు.

రేడియం స్టిక్కర్లు ఏర్పాటుచేయరూ..!

గత వైకాపా పాలనలో నల్లజర్ల చెక్‌పోస్టు నుంచి విద్యుత్తు ఉపకేంద్రం వరకు రోడ్డు విస్తరణ చేయకుండా 2 కి.మీ.మేర అస్తవ్యస్తంగా విభాగినిని ఏర్పాటు చేశారు. ఆ విభాగిని ప్రారంభం, మధ్య, చివరిలో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయకపోడంతో రాత్రి వేళల్లో చోదకులు వాటిని ఢీకొట్టి క్షతగాత్రులవుతున్నారు. దీనిపై ర.భ.శాఖ డీఈ వెంకటరమణను వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, నల్లజర్ల

లారీ దిగబడి.. రాకపోకలు నిలిచి

నిడదవోలు మండలం తాళ్లపాలెం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం లోడుతో వెళ్తున్న లారీ దిగబడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రస్తుతం నిడదవోలు వద్ద ఆర్వోబీ నిర్మాణం కారణంగా నిడదవోలు నుంచి తాడేపల్లిగూడెం వెళ్లే వాహనదారులు సుబ్బరాజుపేట, సింగవరం, తాళ్లపాలెం మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు.

– న్యూస్‌టుడే, నిడదవోలు

బహుమతులు అందించిన ప్రభాకరరావు, చిత్రంలో ఉపాధ్యాయులు

చదువుకున్న పాఠశాలకు ప్రవాస భారతీయుడి సాయం

నల్లజర్ల, న్యూస్‌టుడే: మండలంలోని అనంతపల్లికి చెందిన గద్దే ప్రభాకరరావు 1974లో ఉద్యోగం నిమిత్తం అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. ఆయన తిరిగి దేశానికి రావడంతో శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి తాను చదువుకున్న అనంతపల్లిలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మనుమళ్లకు తాను చదుకునే రోజుల విశేషాలు చెబుతూ పాఠశాల చిన్నారులతో కొద్దిసేపు ఆటపాటలతో గడిపారు. పాఠశాలలో ఉన్న 150 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు, వాటర్ ఫ్లాస్క్, రాత పుస్తకాలు, 3, 4, 5 తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందజేశారు. మిఠాయి, చికెన్ బిర్యానీ వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. వారివెంట మాజీ ఎంపీపీ జె.సతీష్, జి.సూర్యనారాయణ, కె.సతీష్, మరో ప్రవాస భారతీయుడు గన్నమని భానుకిరణ్ ఉన్నారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

నిడదవోలు: రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ అన్నారు. శుక్రవారం పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. 38 వేల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇంతవరకు 18 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.

WANTED TEACHERS

Highschool: Maths -2, English -1, Hindi -1
Primary section: Vice Principal -1
PRIMARY: Maths/Science -2
English/Social -2

WALK-IN- INTERVIEW

22nd, 23rd, 24th, 25th -November: 2025
From 9:00am to 4:00pm at. Send your resume
pericherla.prkraju@gmail.com
WhatsApp:89859 85259
Contact: 83286 85666

Swarnabharathi
EM high school Dharmavaram, Kovvur mandal, E.G Dist.

మురుగు కాలువలో మృతదేహం

సత్యనారాయణ (పాతచిత్రం)

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ప్రధాన డ్రెయిన్‌లో వ్యక్తి మృతదేహం కనిపించింది. పట్టణ పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం యానాదికాలనీకి చెందిన బొజ్జా కోట సత్యనారాయణ (43) తాపీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈనెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య వెంకటలక్ష్మి, బంధువులు అతని ఆచూకీ కోసం గాలించారు. శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేసేందుకు స్టేషనుకు వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న మురుగు కాలువ కల్వర్టు కింద మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. ఈ సమాచారం తెలుసుకున్న భార్య, బంధువులు వచ్చి చూసి అది సత్యనారాయణదేనని నిర్ధరించారు. మద్యం అలవాటు ఉన్న సత్యనారాయణ ఆ మత్తులోనే కల్వర్టుపై పడుకుని మురుగు కాలువలో పడిపోయి ఊపిరాడక చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ ఎంవీవీ సత్యనారాయణ కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీనుకు వివాహం కాగా చిన్న కుమారుడు తేజకు పెళ్లి కుదిరినట్లు తెలుస్తోంది.

పచ్చదనాన్ని పెంచాలి

గోపాలపురం, దేవరపల్లి: జగన్నాథపురంలో 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్' కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ ఎంపీడీవో ఆర్.సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రత, పచ్చని చెట్లు పెంపకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బంగారయ్య, సర్పంచి రామసత్యవతి, ఉపసర్పంచి రాఘవచౌదరి పాల్గొన్నారు. ★ దేవరపల్లి మండలంలో ఎంపీడీవో నాగార్జునరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

న్యాయవాదుల నిరసన

నిడదవోలు: నందిగూడెంకు చెందిన గౌతంరెడ్డి అనే న్యాయవాదిపై కొందరు దాడి చేయడం, బెల్లంపల్లికి చెందిన అనిల్‌కుమార్ అనే న్యాయవాది కారును కానిస్టేబుల్ కోర్టు ఆవరణలోనే ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నిడదవోలు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు న్యాయవాదులు నిరసన చేపట్టారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఎండీ మహబూబ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

చౌకడిపో డీలర్ల సమావేశం

తహసీల్దార్ కృష్ణారావును సత్కరిస్తున్న సంఘ సభ్యులు

నల్లజర్ల, న్యూస్‌టుడే: చౌకడిపో లబ్ధిదారులకు వచ్చే నెల నుంచి టీపొడి పంపిణీ చేస్తారని తహసీల్దార్ పి.కృష్ణారావు తెలిపారు. శుక్రవారం నల్లజర్ల తహసీల్దార్ కార్యాలయంలో చౌకడిపో డీలర్ల సమీక్షా సమావేశం సివిల్ సప్లయ్ డీటీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. తహసీల్దార్ కృష్ణారావు మాట్లాడుతూ కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా డిసెంబరు నుంచి టీపొడి అందిస్తారన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై రూ.10, రూ.20 ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతుందన్నారు. చౌకడిపో డీలర్లు తహసీల్దార్ కృష్ణారావును సత్కరించారు. సంఘ అధ్యక్షుడు చీమకుర్తి నరసింహమూర్తి, అచ్యుత భాస్కరరావు, మోజెష్, అబ్బాస్, కృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నిడదవోలు: పురుషోత్తపల్లి విద్యుత్తు ఉపకేంద్రంలో పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. అట్టపాడు, సమిశ్రగూడెం, గోపవరం, విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి, పందలపర్రు, డి.ముప్పవరం, కలవచర్ల, జీడిగుంట, కోరుపల్లి, మునిపల్లి, పెండ్యాల గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

మహిళా ఉద్యోగిని మంగళ సూత్రాలు చోరీ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మహిళా ఉద్యోగిని మెడలో మంగళ సూత్రాలు గుర్తుతెలియని వ్యక్తి లాక్కుని పరారైనట్లు పట్టణ స్టేషన్లో ఫిర్యాదు అందింది. వివరాల ప్రకారం రాజమహేంద్రవరంలో నివాసం ఉండే ఈదూరి మహాలక్ష్మి సెర్ప్ విభాగంలో మండల సమాఖ్య (నిడదవోలు) ప్రాజెక్టు అధికారిణిగా పని చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకుని రాజమహేంద్రవరం వెళ్లేందుకు నిడదవోలులో ఆర్టీసీ బస్సు ఎక్కారు. కొవ్వూరు టోల్‌గేటు వద్దకు వచ్చేసరికి బస్సులో వెనుకవైపు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో బంగారపు మంగళ సూత్రాలు లాక్కుని పరారయ్యాడు. కిందికి దిగి ఎంత వెతికినా దొరకలేదు. దీంతో పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

చాగల్లు, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో గ్రామీణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల ప్రకారం కొవ్వూరు మండలం పంగిడికి చెందిన కె.చంద్రం ఈనెల 10న కుటుంబ సభ్యులతో తగాదాపడి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఇప్పటి వరకు తిరిగి రాకపోవడంతో భార్య దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.శ్రీహరి తెలిపారు.

400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

తాళ్లపూడి: ముందస్తు సమాచారం మేరకు మండలంలోని సూరయ్యపేట సమీపంలోని చింతలపూడి కాలువ గట్టు వద్ద శుక్రవారం దాడులు నిర్వహించి నాలుగు డ్రమ్ముల్లో 400 లీటర్ల బెల్లపు ఊట గుర్తించి ధ్వంసం చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. దాడుల్లో శిక్షణ ఎస్సై ఆదిత్యశ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ప్రత్యేకం

ఉండ్రాజవరం, నిడదవోలు, న్యూస్‌టుడే: గ్రామాల పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ప్రత్యేకమని ఉండ్రాజవరం ఎంపీడీవో మడిపల్లి శ్రీనివాసరావు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు వేలివెన్నులో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సర్పంచి అత్తిలి సత్యనారాయణ, ఉపసర్పంచి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కె.ఆంజనేయశర్మ, పారిశుద్ధ్య మండల సమన్వయకర్త కత్తుల ప్రకాశ్ పాల్గొన్నారు. ★ ఉనకరమిల్లిలో నిడదవోలు ఎంపీడీవో టీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి, సర్పంచి పి.లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.


వేలివెన్నులో ప్రదర్శన చేస్తున్న అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు

పర్యావరణ స్థిరత్వాన్ని సాధించాలి

కొవ్వూరు పట్టణం: గ్రామీణ స్థాయిలో పర్యావరణ స్థిరత్వాన్ని సాధించి హరిత పల్లెలను సాకారం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ఇన్‌ఛార్జి డీఎల్‌పీవో ఎ.స్లీవారెడ్డి అన్నారు. పంగిడిలో శుక్రవారం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రీన్‌కార్డ్స్, గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో ఒక్కొక్క గ్రామాన్ని ఎంపిక చేశామని, నెల రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ ద్వారా వీటిని ఆదర్శంగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ఎంపీడీవో టీబీవీ రమణ, సర్పంచి గోశాల నాగార్జున, ఉపసర్పంచి ఉప్పులూరి నానాజీ, వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, మండల పరిధిలోని అన్ని గ్రామాల క్లాప్‌మిత్రలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి డీఎల్పీవో స్లీవారెడ్డి

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, ఏలూరు, ఏలూరు జిల్లా

డి.నెం.22బి-3-2, కానుకొలనివారి వీధి, పవర్‌పేట రైల్వే స్టేషన్ రోడ్, పవర్‌పేట, ఏలూరు-534002.

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ నెం.S.O.1533(E), తేదీ 14 సెప్టెంబర్, 2006 మరియు దాని తదుపరి సవరణల ప్రకారం, శ్రీమతి వి.రాధిక (లీజుదారు) ప్రతిపాదించిన మైనింగ్ పనుల కోసం పర్యావరణ ప్రజా సంప్రదింపులను మేము దీని ద్వారా తెలియజేస్తున్నాము. ఈ ప్రాజెక్టులో భాగంగా వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా లోని సర్వే నెం.358లో 8.903 హెక్టార్ల విస్తీర్ణంలో బాల్ క్లే మైనింగ్ చేయబడుతుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.36 లక్షలు. ప్రతిపాదిత ప్రాజెక్టు వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

1	మైనింగ్ లీజుదారు పేరు మరియు చిరునామా	శ్రీమతి వి.రాధిక (లీజుదారు), ప్లాటు నెం.522, కీర్తి హైట్స్, ఖాదీ గుడి వెనుక, కప్ప గంగల, బెంగుళూరు, కర్నాటక రాష్ట్రం-560067
2	ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క ప్రదేశము సర్వే నెంబరుతో	ప్రభుత్వ భూమి సర్వే నెం.358, వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
3	భూమి విస్తీర్ణం	8.903 Ha
4	అధీకృత అధికారి గారి పేరు చిరునామా మరియు ఫోన్ నెంబర్లతో సంప్రదించుట కొరకు	శ్రీ వర్మ, వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్ నెం: 97712 31123
5	ఈ ప్రతిపాదిత అంచనా వేయబడిన మొత్తము వ్యయం	రూ. 36 లక్షలు (అక్షరాలా ముప్పై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)
6	కార్యాచరణ యొక్క స్వభావము మరియు సామర్థ్యము	బాల్ క్లే మైనింగ్ – 43200 TPA
7	ప్రజాభిప్రాయ సేకరణకు ప్రదేశం, తేది & సమయం	తేది : 23-12-2025 (మంగళవారం), సమయం: ఉదయం గం.11:00 వేదిక : వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా లోని సర్వే నెం.358 వద్ద శ్రీమతి వి.రాధిక (లీజుదారు) మైనింగ్ ప్రాంగణం.
8	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశము మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశముల నందు ఉంచడమైనది.	

I. కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేటు వారి కార్యాలయము, ఏలూరు జిల్లా.
II. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయము, జిల్లా పరిషత్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
III. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్, ఏలూరు జిల్లా.
IV. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయము, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా.
V. డిప్యూటీ డైరెక్టర్(లు) వారి కార్యాలయము, పర్యావరణము అటవీ & వాతావరణ మార్పులు యొక్క మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము, ఇంటెగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్.
VI. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయము, ఎ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, పర్యావరణం భవనం, ఎపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007.
VII. జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయము, ఎ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జోనల్ కార్యాలయం, 39-33-20/4/1, మాధవధార వుడా కాలనీ, విశాఖపట్నం-530018.
VIII. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయము, ఎ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రీజనల్ ఆఫీస్, 22బి-3-2, కానుకొలనువారి వీధి, పవర్‌పేట రైల్వేస్టేషన్ రోడ్, పవర్‌పేట, ఏలూరు-534002.
IX. డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, గనులు & భూగర్భ శాఖ, ఏలూరు
X. మండల ప్రజాపరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వారి కార్యాలయము, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా.
XI. తహశీల్దార్ వారి కార్యాలయము, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా.
XII. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయము, వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఏదేని సలహాలు, సూచనలు, అభిప్రాయములు, ఉద్దేశ్యములు & వ్యతిరేకతలు ఉన్న యెడల ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా ప్రభావము పొందు వ్యక్తులుతో సహా చట్టబద్ధ నివాసితులు, పర్యావరణ సంస్థలు మరియు ఇతరులు ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజులలోగా తెలియచేయగలరు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి యొక్క అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారునికి పైన చెప్పిన వ్యక్తులు తమ వ్రాతపూర్వక సూచనలు మరియు అభ్యంతరములు పంపవచ్చును. ఈ వ్యక్తులందరూ పైన చెప్పిన స్థలము, తేదిన, ప్రదేశము వద్ద నిర్వహించు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నందు కూడా పాల్గొనవచ్చును.

స్థలము : ఏలూరు
తేది : 21-11-2025

సం/-
పర్యావరణ ఇంజనీరు
A.P.P.C.B., ప్రాంతీయ కార్యాలయము, ఏలూరు.

(c) eenadu

చిన్నారిని ఎత్తుకెళ్లిన చిరుత

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : తరీకెరె కుర్జూరు గేట్ సమీపంలోని నవిలేకల్లుగుడ్డ వద్ద తోటలో ఆడుకుంటున్న సాన్వి (5) అనే బాలికపై చిరుత దాడి చేసి, ఎత్తుక వెళ్లడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఆ బాలిక మృతదేహాన్ని తోటకు కొద్ది దూరంలో గురువారం అర్ధరాత్రి దాటిన అనంతరం గుర్తించారు. రామచంద్రప్ప అనే వ్యక్తి తోటలో బసవరాజు, రేణుకమ్మ దంపతులు ఐదేళ్లుగా పని చేస్తున్నారు. తోటలో నిర్మించిన ఇంటి వెలుపల పాప గురువారం సాయంత్రం 6.30 సమయంలో ఆడుకుంటుండగా చిరుత దాడిచేసింది. మెడను కరచుకుని పాపను లాక్కొని వెళ్లింది. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ పాప తల్లిదండ్రులను పరామర్శించి, ఓదార్చారు. బీరూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భార్య సతాయిస్తోంది.. ఇక బతకలేను..

హావేరి, న్యూస్‌టుడే : భార్య ఆత్మహత్యకు వేధిస్తున్నారని చరవాణిలో ఒక వీడియో తీసి పెట్టి, మంజునాథ్ చిల్లోజి (26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. బెళగావి జిల్లా చిక్కోడి తాలూకా అంకలి గ్రామానికి చెందిన మంజునాథ్ వృత్తిరీత్యా గ్యారేజ్ కార్మికుడు. వివాహం అనంతరం హిరేకెరూరు తాలూకా వరహ గ్రామంలో భార్య, అత్తమామలతో కలిసి ఉంటున్నాడు. వారు తనను ప్రతి విషయానికి వేధిస్తున్నారని ఆరోపిస్తూ వీడియో తీసిపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసు అధికారులు శుక్రవారం వెల్లడించారు. మంజునాథ్ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో హిరేకెరూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తుపాకీ పేలి.. రైతన్న విషాదాంతం

రామనగర, న్యూస్‌టుడే : అడవి జంతువులను వేటాడేందుకు వెళుతున్న సమయంలో తుపాకీ మిస్‌ఫైర్ అయి పాండురంగ (35) అనే వ్యక్తి మరణించాడు. మాగడి తాలూకా కెంపసాగర చెందిన ఆ రైతు.. తన స్నేహితుడు కిరణ్‌తో కలిసి పొలంలోకి వచ్చిన కుందేళ్లు, ఇతర ప్రాణులను వేటాడేందుకు శుక్రవారం వేకువ జామునే వెళ్లాడు. ఆ సమయంలో తుపాకీ పేలడంతో తూటా తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు.

ఉపేంద్ర సైబర్ జాగృతి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : నట- దర్శకుడు ఉపేంద్ర, ఆయన భార్యానటి ప్రియాంక వాట్సప్‌ను కొందరు హ్యాక్ చేసి, నగదు తెప్పించుకున్న ఐదేసీల దొరికిపోయారు. తమలా ఎవరూ మోసపోకూడదని నటుడు ఉపేంద్ర అభిమానులకు సూచించారు. సైబర్ నేరాల తీరును వివరిస్తూ ఒక వీడియోను చేసి విడుదల చేశారు. నిందితులు రోజుకో విధంగా మోసం చేసేందుకు వస్తుంటారని, ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆ వీడియోలో కోరారు.

దళపతుల వేడుక

లౌకికవాద జనతాదళ్ (జేడీఎస్) స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో బెంగళూరులో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం జేపీ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శన ప్రారంభించి (చిత్రంలో) వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న పార్టీ వ్యవస్థాపకుడు- మాజీ ప్రధానమంత్రి హెచ్.డి. దేవేగౌడ, కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, తదితరులు
- న్యూస్‌టుడే, బెంగళూరు

కుర్చీ చుట్టూ రాజకీయ చిచ్చు

● బల ప్రదర్శనకు నేతల సన్నద్ధం

ఈనాడు, బెంగళూరు : మొన్నటి వరకు కేవలం ఊహలకే పరిమితమైన కాంగ్రెస్ అధికార పంపిణీ వ్యవహారం శుక్రవారానికి వాస్తవ రూపం దాల్చినట్లే. అధిష్ఠానం వద్ద నాయకత్వ మార్పుపై ఒప్పందం జరిగిందా? లేదా? అన్న సందేహం క్రమంగా పటాపంచలవుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రెండు రోజులుగా చేసిన వ్యాఖ్యలు, అందుకు డీకే శివకుమార్ నుంచి వస్తున్న స్పందనలు, దిల్లీకి ఎమ్మెల్యేల పరుగు, బెంగళూరులో అహింద నేతల విందు సమావేశాలు.. వెరసి కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు భగ్గుమన్నట్లే కనిపిస్తోంది. రాష్ట్ర రాజకీయ పరిణామాలను ఓ కంట కనిపెడుతున్న అధిష్ఠానం.. శుక్రవారం కాస్త నోరు మెదిపింది. ఈ పరిణామాలు పార్టీకి ప్రమాదం తేకముందే పరిష్కరించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారమే బెంగళూరుకు రాక తప్పలేదు.

మద్దతు కోసం యత్నం : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికార పంపిణీపై మాట్లాడిన ప్రతిసారీ తనకు ఎమ్మెల్యేల బలముందన్న ధీమా కనిపించేది. ఆ తర్వాతనే అధిష్ఠానం ఏం చెబితే అది చేస్తానని మాట వరుసకు అనేవారు. ఈ ధీమా కేవలం మాటలకే పరిమితం కాదు. ఆయనకు- ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పోలిస్తే ఎమ్మెల్యేల బలం ఎక్కువగా ఉన్నట్లే. శివకుమార్‌కు ఎమ్మెల్యేల మద్దతు కంటే అధిష్ఠానం ఇచ్చిన భరోసానే ఎక్కువ. రెండున్నరేళ్ల మైలురాయి దాటగానే డీకేకు ఆ భరోసా కూడా బలహీనపడేలా మారింది. గాంధీ కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉండి కూడా తన మాట నెగ్గించుకోలేకపోయారు. గతవారం దిల్లీకి వెళ్లినా రాహుల్‌తో భేటీ కాలేకపోవటం ఇక్కడ ప్రస్తావించాల్సిన అంశం. పైగా పార్టీ విధి విధానాల ప్రకారం విధానసభ నాయకుడి ఎంపికకు ఎమ్మెల్యేల అభిప్రాయమే కీలకం. ఈ విధానమే సిద్ధరామయ్యకు రక్ష కాగా అధిష్ఠానానికి డీకే పట్ల మొగ్గు చూపకపోవడానికీ ఇదే కారణం. ఈ విషయాన్ని గుర్తించిన డీకే శివకుమార్ తన వంతుగా బల నిరూపణకు సిద్ధమయ్యారు.

షా డేగ కన్ను



కర్ణాటక రాజకీయ సంక్షోభాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించకపోతే కాంగ్రెస్‌కు మొదటికే మోసం వచ్చే అవకాశాలున్నాయి. అధికార పంపిణీకి ఆమోదం తెలపక పోతే వెంటనే భాజపా అగ్ర నాయకత్వం కర్ణాటకపై దృష్టి సారిస్తుందని సమాచారం. ఇప్పటికే 50 మంది ఎమ్మెల్యేలతో డీకే శివకుమార్ భాజపాలో చేరుతారని, డీకే ముఖ్యమంత్రి, విజయేంద్ర ఉపముఖ్యమంత్రిగా భాజపా సర్కారు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్న వదంతులు వినిపిస్తున్నాయి. భాజపా బహిష్కృత నేత బసవనగౌడ యత్నాళ్ కూడా ఇదే జోస్యం చెప్పారు. ఇలాంటి ప్రమాదం సంభవించక ముందే పరిష్కార మార్గాలు అన్వేషించేందుకు మల్లికార్జున ఖర్గే సిద్ధమవుతున్నారు.

ఆ ఇద్దరిలో ఎవరి సత్తా ఎంత?

సిద్ధు, డీకే బలాబలాలపై విశ్లేషించేంత సమయం ఇంకా రాలేదనుకున్నా బెంగళూరు, దిల్లీ మధ్య ప్రయాణిస్తున్న నేతల సంఖ్య చూసి అంచనాకు వచ్చే వీలుంది. సిద్ధరామయ్యకు బెంగళూరు నగరం కంటే ఉత్తర, కల్యాణ, మధ్య కర్ణాటకల్లో ఎమ్మెల్యేల బలం దండిగా ఉంది. డీకేకు బెంగళూరు గ్రామీణ, రామనగర, పాత మైసూరుల్లో ఒక్కలిగల నేతల అండ పెట్టని కోటలాంటిది. సిద్ధుతో పోటీ పడాలంటే డీకే మద్దతు బలగం మరింత పెరగాలి. ప్రస్తుతం దిల్లీకి వెళ్లిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పాటు మరో 15 మంది ఎమ్మెల్యేలు డీకేకు మద్దతుగా ఉన్నారని స్పష్టమవుతోంది. వీరి సంఖ్యను పెంచుకునేందుకు డీకే శుక్రవారం పరప్పన అగ్రహార కారాగారంలో ఉన్న ఎమ్మెల్యేలు వినయ్ కులకర్ణి, వీరేంద్రలను కలవటం ఆసక్తికరం. వీరు జైలులో చేరి నెలల గడుస్తున్నా ఏనాడూ ఆ వైపు కన్నెత్తి చూడని డీకే.. రాజకీయ పరిణామాల నేపథ్యంలో వెళ్లటం ఆయన బల సేకరణకే అన్న వాదన వినిపిస్తోంది.

'అగ్రహార'లో డీకే పర్యటన ఏలనో?

బెంగళూరు (మారతహళ్లి): ఉదయం నుంచి సదాశివనగరలోని తన నివాసంలోనే ఉన్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. మధ్యాహ్నం అనంతరం హఠాత్తుగా పరప్పన అగ్రహార కారాగారానికి వెళ్లారు. కారాగారంలోని సదుపాయాలు, భద్రత తదితర అంశాలను అక్కడి అధికారులతో చర్చించారు. విచారణ ఖైదీలుగా ఉన్న ఎమ్మెల్యేలు వీరేంద్ర పప్పి, వినయ్ కులకర్ణితోనూ కొంత సమయం వ్యక్తిగతంగా డీకే మాట్లాడారని సమాచారం.

అంతా.. అధిష్ఠానం చెప్పినట్లే

మైసూరు : ముఖ్యమంత్రిగా మిగిలిన రెండున్నరేళ్లూ నేనే కొనసాగుతానని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మీకు అనుమానం ఎందుకు వస్తోందని విలేకరులను ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా మరో రెండు బడ్జెట్లను నేనే ప్రవేశపెడతాననే ధీమా వ్యక్తం చేశారు. మైసూరు మండకళ్లి విమానాశ్రయంలో ఆయన శుక్రవారం మాట్లాడారు. నాయకత్వంలో మార్పు, మంత్రివర్గంలో చేర్పులు.. ఇవన్నీ పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమని స్పష్టం చేశారు. ఇక్కడ తాను కానీ, మరొకరు కానీ చేసే వ్యాఖ్యలకు ప్రాధాన్యమేమీ ఉండదన్నారు. 'అధిష్ఠానం చెప్పే మాటను తనతో పాటు, ఎమ్మెల్యేలు అందరూ పాలించాలి' అని పేర్కొన్నారు. మొక్కజొన్న రైతులను ఆదుకునే దిశలో ప్రభుత్వమే 10 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసుకోవాలని నిర్ణయించిందని ఇదే సందర్భంలో వెల్లడించారు.

విలేకరులతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య

సతీశ్ జార్ఖిహొళి నివాసంలో అహింద నేతల రాజకీయ విందు

అడుగడుగునా లూటీ..

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : 'మొండి, అవినీతి కాంగ్రెస్ నేతల రెండున్నరేళ్ల లూటీ లైఫ్' పేరిట భాజపా కర్ణాటక శాఖ ఒక ఏఐ వీడియోను విడుదల చేసింది. 'లూటీ, లూటీయప్పో, యక్కా మక్కా యక్కా మక్కా రేట్ అప్పో' అని మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలు 'లైఫే ఇష్టేనే' అనే పాటను పాడినట్లు రూపొందించారు. రహదారిపై గుంతలు ఇంకా పూడ్చలేదని ఖర్గే చెబుతున్నట్లు ఆ వీడియోలో ఉంది. అధికారం వచ్చిన తర్వాత కూడా మరో అధికారం కోసం దిల్లీకి వెళ్లే లైఫు నాది అని డీకే శివకుమార్ పాడుతుంటే.. మంత్రి జమీర్ మధ్యలో వచ్చి లూటీ సర్కార, లూట్ లూట్ అంటూ స్వరం కలపడం ఇందులో ప్రత్యేకం. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సీఎం అయ్యాక ఇష్టం వచ్చినట్లు స్కామ్‌లు చేసి, నన్నే సీఎంగా కొనసాగించు అంటూ కాళ్లూ చేతులు పట్టుకునే లైఫు అని పాడినట్లు ఆ వీడియోను తమ సామాజిక మాధ్యమం ఎక్స్ కార్పోలో భాజపా కర్ణాటక శాఖ పోస్టు చేసింది.

శివుడి పాత్ర కీలకం..

మండ్య, న్యూస్‌టుడే : కర్ణాటకలో కాంగ్రెస్‌కు 135 స్థానాలు దక్కడం వెనుక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాత్ర కీలకమని ఎమ్మెల్యే కదలూరు ఉదయ్ పేర్కొన్నారు. ముందుగా భరోసా ఇచ్చిట్లు శివకుమార్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని ఆయన కోరారు. సిద్ధరామయ్య పాలన, నాయకత్వంపై తమకు ఎటువంటి అసంతృప్తి లేదన్నారు. పార్టీని మరింత సంఘటితపరచేందుకు, రానున్న ఎన్నికల్లో మరిన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు అనువుగా శివకుమార్‌కు బాధ్యతలు అప్పగించాలని ఎక్కువ మంది ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి ఎమ్మెల్యేలు అందరూ కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఇప్పటికే కొందరు హస్తినకు వెళ్లగా, అవసరమైతే మరికొందరు నేతలు అక్కడకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

అక్షర సేద్యానికి మఠాల ఊతం

నిర్మలానందనాథ స్వామి, కుమారస్వామి, శోభాకరంద్లాజె, శివరాత్రి దేశికేంద్ర స్వామి, మాలాశ్రీ, రంగనాథ్‌లతో సత్కారాలు అందుకున్న సాధకులు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : పాఠశాలలను ప్రభుత్వం మూసివేస్తూ వస్తుంటే.. మఠాలు విద్యా సంస్థలను విస్తరిస్తూ వెళుతున్నాయని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి పేర్కొన్నారు. ప్రభుత్వ చేపట్టవలసిన విధులు మఠాలు పూర్తి చేస్తూ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యా భిక్షను పెడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఆదిచుంచనగిరి విద్యా ట్రస్టు 17వ బీజీఎస్ వ్యవస్థాపక దినోత్సవం, బీజీఎస్ ఉత్సవాల్లో పలువురు సాధకులను సత్కరించి, సత్కారాన్ని అందుకుని మాట్లాడారు. రైతులు, పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉంటారని గుర్తు చేశారు. విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం తేలికని, వాటిని నిర్వహించుకోవడం, ఉత్తమ విద్యను అందించడం కష్టంతో కూడుకున్న పని అన్నారు. ఆదిచుంచనగిరి మఠం పాత మైసూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యా సంస్థలను విజయవంతంగా నిర్వహించుకుంటూ రావడంతో పాటు బాలలకు అన్నం, అక్షరం, ఆశ్రయాన్ని కల్పిస్తూ వస్తున్నాయని ప్రశంసించారు. ప్రభుత్వానికి దూరదృష్టి కొరవడడంతోనే విద్యార్థులు, ఉపాధ్యాయులు సమస్యలను ఎదుర్కొనవలసి వస్తోందని ఆరోపించారు. సుత్తూరు మఠాధిపతి శివరాత్రి దేశికేంద్ర స్వామి, సిద్ధగంగ మఠాధిపతి సిద్ధలింగ స్వామి, శిక్షణ ట్రస్టు ప్రతినిధి ప్రకాశనాథ స్వామి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె, సీనియరు నటి మాలాశ్రీ, యువ నటి ఆరాధన, వేర్వేరు రంగాలకు చెందిన రంగనాథ్, శివస్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా కళాకారులు, విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

నృత్య, సాంస్కృతిక ప్రదర్శనల్లో కళాకారులు

అర కోటికి టోకరా

● మాజీ కల్నల్‌నే బెదిరించిన సైబర్ మోసగాళ్లు
● రూ.56 లక్షలు ఆన్‌లైన్లో కొట్టేసిన వైనం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: ముంబయి పోలీసులమని చెప్పి సైబర్ మోసగాళ్లు నగరంలో నివసిస్తున్న 85 ఏళ్ల రిటైర్డ్ కల్నల్‌నే బురిడీ కొట్టించారు. రూ.56 లక్షలు ఆన్‌లైన్ మోసానికి గురైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించి ఈనెల18న నగర కేంద్ర సైబర్ క్రైమ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గత అక్టోబరు27న ముంబయి పోలీసు ఇన్‌స్పెక్టర్ సంజయ్‌పిషె అనే వ్యక్తి నుంచి రిటైర్డ్ ఆర్మీ కల్నల్‌కు ఫోన్ కాల్ వచ్చింది. మీ పేరుతో ఉన్న సిమ్ కార్డును కొందరు దుర్వినియోగం చేశారన్న ఫిర్యాదు వచ్చిందని పోలీసు అధికారులు ఆయనకు తెలిపారు. మీరు విచారణకు హాజరు కావాలని సూచించారు. అందుకు ఆయన తాను హాజరు కాలేనని చెప్పడంతో నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఒక ఆమె తాను సీనియర్ పోలీసు అధికారిణి కవితా పోమనే అంటూ పరిచయం చేసుకున్నారు. అనంతరం వీడియో కాల్‌లోనే విశ్వాస్ అనే వ్యక్తి వచ్చాడు. రిటైర్డ్ ఆర్మీ కల్నల్ వ్యక్తిగత కుటుంబ సభ్యులు వివరాలతో పాటు బ్యాంకు వివరాలను సేకరించారు. ఈ విషయాలను ఎవరికైనా చెప్పితే అరెస్టు చేస్తామని నిందితులు బెదిరించారు. ప్రతి మూడు గంటలకు తమ వీడియో కాల్‌కు స్పందించాలని నిందితులు సూచించారు. ఆర్‌బీఐ ధ్రువీకరణ కోసం బ్యాంకు వివరాలను వాట్సప్‌లో అందించాలని వారు కోరినట్లు.. సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. నిందితుల బెదిరింపులకు బయటపడిన ఆయన నాలుగు బ్యాంకు ఖాతాల వివరాలు పంచుకున్నారు. మోసగాళ్ల సూచన మేరకు తన బ్యాంకు ఖాతా నుంచి రూ.6 లక్షలు ఒకసారి, మరోసారి రూ.5లక్షలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. మ్యూచువల్ ఫండ్స్ ఇతర పెట్టుబడులను లిక్విడేట్ చేయమని నిందితులు సూచించారు. ఆయన తన బ్యాంకు ఖాతాల నుంచి ఒకసారి రూ.35.05లక్షలు మరోసారి రూ.10లక్షలు నిందితులు సూచించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. తాను బదిలీ చేసిన నగదును మళ్లీ ఎప్పుడు తిరిగి ఇస్తారని ఆయన ప్రశ్నించగా ఆర్‌బీఐ పరిశీలించి మూడురోజుల్లో డబ్బులు తిరిగి ఇస్తుందని నిందితులు నమ్మించారు. మూడు రోజులయినా డబ్బులు తిరిగి రాకపోవడంతో నిందితులు ఇచ్చిన ఫోన్, వాట్సప్ నెంబర్లను సంప్రదించగా అవి పని చేయలేదు. మోసపోయినట్లు అలస్యంగా గుర్తించిన ఆయన సైబర్ క్రైమ్ పోలీసుఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.



రాచనగరితో వీడని బంధం

మైసూరు: మైసూరులోని విద్యార్థి సంఘాలు, హాస్టళ్లతో తనది విడదీయలేని అనుబంధమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. మైసూరు జిల్లా బీసీఎం హాస్టల్‌లో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసిన వార్షికోత్సవాలు, కన్నడ రాజ్యోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. దేవరాజ అరసు, హవనూరు పురస్కారాలను సీనియరు న్యాయవాది ఆచార్య రవివర్మ కుమార్ దంపతులకు ప్రదానం చేసి మాట్లాడారు. మైసూరులో విద్యార్థిగా, న్యాయవాదిగా, రాజకీయ నాయకునిగా, ముఖ్యమంత్రిగా ఎదిగిన క్రమాన్ని గుర్తు చేసుకున్నారు. ఇతర ప్రాంతాలకు లేని ప్రత్యేకత మైసూరుకు ఉందన్నారు. మైసూరు జిల్లా నాయకుల ఫొటో ప్రదర్శనను సీఎం ఇదే సందర్భంలో ప్రారంభించారు. మంత్రి మహదేవప్ప, ఎమ్మెల్యే పుట్టరంగశెట్టి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పురస్కారాలను అందుకున్న రవివర్మ కుమార్ దంపతులను పలకరిస్తున్న సిద్ధరామయ్య

ప్రదర్శనలో ఫొటోలను వీక్షిస్తున్న సిద్ధరామయ్య

దారితప్పిన ఉపాధి బాట

● బెంగళూరు దోపిడీలో చిత్తపార సోదరులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే : బెంగళూరు సౌత్‌ఎండ్ కూడలిలో బుధవారం నగదు తీసుకెళ్తున్న ఓ బ్యాంకు వ్యాను నుంచి జరిగిన రూ.7.11 కోట్ల దోపిడీలో గుడిపాల మండలంలోని చిత్తపార గ్రామానికి చెందిన అన్నదమ్ముల పాత్ర వెలుగుచూసింది. ఈ ఘటనలో ఉన్న ఆరుగురిలో ఇద్దరిని ఈ గ్రామస్థులుగా నిర్ధరించి బెంగళూరు పోలీసులు శుక్రవారం సాయంత్రం చిత్తపారకు వచ్చి విచారిస్తున్నారు. చిత్తపారకు చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి రామదాసుకు రవి, రాకేష్ కుమారులు. వారు బెంగళూరులో స్థిరపడ్డారు. కొద్దికాలం కిందటే రామదాసు భార్య మృతి చెందడంతో స్వగ్రామానికి వచ్చేశారు. రవి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, అక్కడే విధుల నుంచి తొలగించిన ఓ కానిస్టేబుల్‌తో పరిచయం ఏర్పడింది. బ్యాంకు నగదు దోపిడీకి సలహా ఇవ్వడంతో రవి, అతడి తమ్ముడు రాకేష్.. ప్రణాళిక సిద్ధం చేసి దోపిడీకి పాల్పడినట్లు సమాచారం. కాజేసిన నగదు పెట్టెలను యూపీ రిజిస్ట్రేషన్ వాహనంలో స్వగ్రామానికి తెచ్చినట్లు కర్ణాటక పోలీసులు గుర్తించి ఇక్కడకు వచ్చారు. ఇది ముందస్తుగా తెలియడంతో వారు తాము తెచ్చిన వాహనాన్ని అక్కడే వదిలేసి ఉడాయించినట్లు తెలిసింది. తెచ్చిన నాలుగు నగదు పెట్టెల్లో రెండింటిని పగలగొట్టి నగదు తీసుకుని చిత్తపార నుంచి పల్లూరు వెళ్లే అటవీ మార్గంలోని కల్వర్టు వద్ద ఖాళీ పెట్టెలు పడేసి పారిపోయినట్లు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి తండ్రి రామదాసును సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దొంగలు అపహరించిన మరో రెండు ట్రంక్ పెట్టెల కోసం బెంగళూరు, గుడిపాల పోలీసులు గాలిస్తున్నారు. చిత్తూరు వేలిముద్రల నిపుణులు, పోలీసు జాగిలం కార్లు వెళ్లిన మార్గాల్లో సోదాలు చేశారు.

సిగ్నల్ ఉండదనే..

భారీ దోపిడీకి పాల్పడిన నిందితులు చిత్తపార అటవీ ప్రాంతంలో సిగ్నళ్లు రావనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పైగా చిత్తపార నుంచి వేలూరు, గుడియాత్తం, పలమనేరు, చిత్తూరుకు వెళ్లే మార్గాలు కలవడంతో పారిపోయేందుకు వీలుగా ఉంటుందని ఈ గ్రామాన్ని ఎంచుకున్నట్లు తెలిసింది. నిందితులు మరో వాహనంలో ఈ గ్రామం నుంచి వేలూరు వైపు వెళ్లినట్లు పోలీసులు సీసీపుటేజీ ఆధారంగా గుర్తించారు.

నలుగురి ఊపిరి తీసిన ఆర్థిక ఇక్కట్లు

ధార్వాడ, న్యూస్‌టుడే : ధార్వాడ తాలూకా చిక్కమల్లిగవాడలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బావిలోకి దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. నారాయణ శిందే (42), ఆయన తండ్రి విఠలరావు (85), నారాయణశిందే పిల్లలు శివరాజ (12), శ్రీనిధి (10)లను మృతులుగా గుర్తించారు. ఆర్థిక ఇక్కట్లు, కుటుంబ సమస్యలతో తండ్రి, బిడ్డలను బావిలోకి తోసి అనంతరం నారాయణ శిందే కూడా ఆత్మహత్య చేసుకున్నాడని అనుమానిస్తున్నారు. ధార్వాడ గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మృతదేహాలను తరలిస్తున్న స్థానికులు

విచారణ కమిషన్ రద్దుకు హైకోర్టు నిరాకరణ

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : చిన్నస్వామి క్రికెట్ మైదానం వద్ద తొక్కిసలాట ఘటనలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైఖేల్ కున్హా ఇచ్చిన నివేదికను, విచారణ కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ డీఎన్ఏ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ హైకోర్టులో వేసుకున్న అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చినట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. కమిషన్ ఇప్పటికే పలువురిని విచారించి, నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించిందని అడ్వకేట్ జనరల్ కె.శశికిరణ్ శెట్టి వాదనలు వినిపించారు. ఆ వాదనతో ఏకీభవిస్తూ జస్టిస్ డీకే సింగ్, జస్టిస్ తారా వితాస్తా గంజుల పీఠం డీఎన్ఏ ఎంటర్‌టెయిన్‌మెంట్ వేసుకున్న అర్జీని తోసిపుచ్చింది.

రన్యారావుపై మరో అభియోగపత్రం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : దుబాయ్, ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా బంగారాన్ని తీసుకువస్తూ పట్టుబడిన నటి రన్యారావుతో కలిసి నలుగురిపై డీఆర్ఐ అధికారులు న్యాయస్థానానికి కొత్తగా మరో అభియోగపత్రాన్ని శుక్రవారం దాఖలు చేశారు. రన్యారావు, తరుణ్ కొండరాజు, వారి నుంచి బంగారాన్ని కొనుగోలు చేసిన సకారియా జైన్, భరత్ కుమార్ జైన్‌లపై 2200 పుటల అభియోగపత్రాన్ని సిద్ధం చేశారు. అందులో 350 పుటలు సాక్షుల వాంగ్మూలాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి 3న రాత్రి దుబాయ్ నుంచి 14 కిలోల బంగారు బిస్కెట్లు తీసుకువస్తూ రన్యారావు దొరికిపోయింది. జెనీవా, బ్యాంకాక్ మార్గాల్లోనూ తరుణ్‌తో కలిసి ఆమె బంగారాన్ని తీసుకువచ్చినట్లు గుర్తించి కాఫిపోసా చట్టం కింద డీఆర్ఐ అధికారులు కేసులు నమోదు చేశారు. రన్యారావుకు చెందిన రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అధికారులు ఇప్పటికే జప్తు చేసిన విషయం తెలిసిందే.

నౌకాదళ సమాచారం పాక్‌కు చేరవేత?

ఉడుపి, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్థాన్‌కు అందిస్తున్న ఆరోపణలపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ (29), సంత్రి (37) అనే నిందితులను మల్పె ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. మల్పెలో కొచ్చిన్ షిప్ యార్డ్ కంపెనీ కేంద్ర జల రవాణా, పోర్టుల శాఖ ఆధీనంలో ఉంది. ఇందులో షుష్మా మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సబ్ కాంట్రాక్టు పొందింది. ఇక్కడ రోహిత్ ఇన్సులేటర్‌గా పని చేసేవాడు. నౌకాదళానికి సంబంధించిన నౌకల నంబర్లు, ఇతర రహస్య సమాచారాన్ని తన స్నేహితుడు సంత్రికి వాట్సప్ ద్వారా పంపించేవాడు. అతను ఆ సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేశాడని తేలింది. ఇద్దరు నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరచగా, డిసెంబరు 3 వరకు న్యాయ నిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశించారని జిల్లా ఎస్పీ హరిరామ్ శంకర్ తెలిపారు.

నిందితులు రోహిత్, సంత్రి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

నిర్మాణం పూర్తయిన 300 పడకల జిల్లాసుపత్రి

కోట్లు పెట్టి కట్టేద్దాం .. దిష్టిబొమ్మలా ఉంచేద్దాం

◆ నిర్మాణం పూర్తయినా ప్రారంభంలో ఆలస్యం ◆ జిల్లా వాసులకు అందని ద్రాక్షలా వైద్యసేవలు

హొసపేటె, న్యూస్‌టుడే: మూడేళ్ల కిందట ఏర్పడ్డ కొత్త జిల్లా విజయనగర వాసులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. సేవల కోసం పొరుగు జిల్లాలైన బళ్లారి, కొప్పళ, దావణగెరె, హుబ్బళ్లికి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. రెండేళ్ల కిందట పట్టణ శివారులో చేపట్టిన 300 పడకల జిల్లాసుపత్రి నిర్మాణం దాదాపు పూర్తయింది. తగిన వైద్య సిబ్బంది నియామకం చేయకపోవడంతో ప్రారంభానికి నోచుకోవడంలేదు. సుమారు 433 మంది సిబ్బందిని నియమించాలని జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇప్పటికీ ఎలాంటి బదులు రాలేదు. త్వరలో జిల్లాసుపత్రి సేవలు అందుబాటులోకి వస్తాయని నాలుగు నెలల నుంచి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జమీర్, ఎంపీ తుకారామ్, ఎమ్మెల్యే గవియప్ప చెబుతూనే ఉన్నారు. ప్రగతి అడుగు ముందుకు పడటంలేదు. అత్యవసర వైద్య సేవలకోసం వచ్చిన రోగులు, పొరుగు జిల్లాలకు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఎంతోమంది మార్గమధ్యలో కన్నుమూస్తున్నారు. ప్రజా సుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం రూ.124 కోట్లు మంజూరు చేసింది. సంబంధించిన శాఖ మంత్రి దినేశ్

రోగులకోసం సిద్ధమైన లిఫ్ట్ సౌకర్యం

గుండూరావు ఓసారి ఆసుపత్రిని పరిశీలించి వెళ్లారు. వారు ఇచ్చిన మాటలన్నీ నీటిమూటలవుతున్నాయని జిల్లా వాసులు దుమ్మెత్తిపోస్తున్నారు.

సిబ్బంది నియామకంలో జాప్యం: జిల్లాసుపత్రికి 433 మంది సిబ్బంది అవసరం. అందులో 80 మంది నిపుణ వైద్యులు, 232 మంది స్టాఫ్ నర్సులు, 70 మంది టెక్నీషియన్లు, సహాయకుల అవసరం ఉంది. మొత్తం 17 విభాగాలు అందుబాటులోకి వస్తాయి. హృద్రోగ, పిల్లలు, నరాలు, క్యాన్సర్ వ్యాధి నిపుణులు, ఈఎన్‌టీ, నేత్ర చికిత్స విభాగాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. రోగుల సంబంధికులు విశ్రమించడానికి ఏర్పాట్లు ఉన్నా సేవలు అందుబాటులోకి రాకపోవడంతో జిల్లా వాసులకు ఇబ్బందులు తప్పడంలేదు. 'వైద్య సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. అనుమతి వచ్చిన వెంటనే జిల్లాసుపత్రి సేవలు అందుబాటులోకి వస్తాయ'ని పాలనాధికారి కవితా మన్నికేరి తెలిపారు.

జిల్లాసుపత్రి లోపలి వార్డులు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...
జంగమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు అన్ని కులాల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబరు 22న), రేపు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.
వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి రిజిస్ట్రేషన్లను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఇతర భాషల పుస్తకాలు కన్నడలోకి అనువదించాలి

హొసపేటె, న్యూస్‌టుడే: ఇతర భాషల పుస్తకాలు కన్నడలోకి, కన్నడ భాషా పుస్తకాలు ఇతర భాషల్లోకి అనువాదం చేసినప్పుడే సాహిత్య లోకం అభివృద్ధి చెందుతుందని ప్రముఖ రచయిత, అనువాదకుడు డాక్టర్ రంగనాథ అరనకట్టె పేర్కొన్నారు. హంపీ కన్నడ వర్సిటీలోని సాహిత్య అధ్యయన విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహుభాషా కవిగోష్ఠిలో ఆయన మాట్లాడారు. కన్నడ, తెలుగు, తమిళభాషల్లో ఉత్తమ పుస్తకాలు వచ్చాయి. జానపద కళకు సంబంధించిన పుస్తకాలు మెండుగా ఉన్నాయి, వాటిని అనువాదం చేయాల్సిన బాధ్యత వర్సిటీలపైన ఉందని గుర్తు చేశారు. ద్రావిడ భాషా పుస్తకాలకు అన్నిచోట్ల మంచి గిరాకీ ఉందని నొక్కిపలికారు. దక్షిణ భారత భాషల్లో చాలా పోలికలు ఉన్నాయని గుర్తు చేశారు. విభాగం ముఖ్యుడు ఆచార్య వెంకటగిరి దళవాయి, సంచాలకుడు డాక్టర్ గోవింద, తదితరులు పాల్గొన్నారు. కన్నడ, తమిళం, తెలుగు, మారాఠి కవులు పాల్గొని కవితలను వినిపించారు.

మాట్లాడుతున్న రంగనాథ అరనకట్టె

2,73,484 నిష్క్రియాత్మక ఖాతాల్లో రూ.73.54 కోట్ల నగదు

బళ్లారి: బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన నగదును అనేక సంవత్సరాలుగా ఉపయోగించుకోకపోవడంతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అదనపు జిల్లా పాలనాధికారి మహమ్మద్ ఝుబేర పేర్కొన్నారు. ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ, ఎస్ఎల్‌బీసీ, బళ్లారి జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో డబ్బు మీ హక్కు ప్రచార అవగాహన, పురోగతి సమావేశాన్ని ఏడీసీ ప్రారంభించి మాట్లాడారు. నిష్క్రియాత్మక ఖాతాలోని డబ్బును లావాదేవీలకు ఉపయోగించాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో నిష్క్రియాత్మక ఖాతాలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆయన బ్యాంకు అధికారులను సూచించారు. ఆర్థిక సేవల విభాగం అక్టోబరు 3 నుంచి డిసెంబరు 31వరకు పనిచేయని ఖాతాలు, క్లెయిమ్ చేయాలని డిపాజిట్లు, బీమా పాలసీ మొత్తాలు, వాటాలను పరిష్కరించడానికి ప్రచారాన్ని ప్రారంభించినట్లు వివరించారు. మీ డబ్బు.. మీ హక్కు ప్రచార ఖాతాదారులు, వారి వారవాసులకు ప్రయోజనం ఉంటుందన్నారు. శిబిరాలను నిర్వహించడం ద్వారా మరింత అవగాహన కల్పించినట్లు అవుతుందన్నారు. బళ్లారి జిల్లాలో 2,73,484 బ్యాంకు ఖాతాలు నిష్క్రియాత్మకంగా ఉన్నాయి. వాటిలో రూ.73.54 కోట్ల నగదు ఉందని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ గిరీష్ కులకర్ణి వివరించారు. 10 సంవత్సరాలకు పైగా లావాదేవీలు లేని ఖాతాలను కేవైసీ కోసం అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా మూసివేయాలన్నారు. లేదా తిరిగి సక్రియం చేయాలన్నారు. ఈ డబ్బు సంబంధిత ఖాతాదారులకుగాని వారి వారసులకుగాని చేరాలన్నారు. ఆర్బీఐ అధికారి సి.గౌతమ్ మాట్లాడుతూ నిద్రాణ ఖాతాలు, క్లెయిమ్ చేయని డిపాజిట్లను జాతీయం ప్రైవేట్ బ్యాంకు బ్యాంకుల్లో వర్గీకరించాలన్నారు. 33 ఖాతాల్లోని రూ.8 లక్షల మొత్తాన్ని సెటిల్ చేసిన అధికారులను అభినందించారు. సమావేశంలో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఖాతాదారుకు సెటిల్‌మెంట్ పత్రాలను అందజేస్తున్న ఏడీసీ మహమ్మద్ ఝుబేర, చిత్రంలో లీడ్ బ్యాంకు మేనేజర్ గిరీష్ కులకర్ణి, తదితరులు

ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక హంగులు

చెళ్లకెరె(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: హొళల్కెర తాలూకా చిత్రహళ్లిలో రూ.30 లక్షల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.చంద్రప్ప పేర్కొన్నారు. శుక్రవారం ఆయన చిత్రహళ్లిలో నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. తాలూకాలోని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖులు నందకుమార్, రాజణ్ణ, నాగరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చిత్రహళ్లి ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చంద్రప్ప

న్యాయరంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వి.వి.సంఘం అధ్యక్షుడు కణేకల్ మహంతేష్ చిత్రంలో ప్రధాన ఆచార్యులు, తదితరులు

హాజరైన న్యాయర్ణేతలు, విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: న్యాయవాది వృత్తి స్వతంత్ర వృత్తి. న్యాయరంగంలో అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని సరైన మార్గంలో ఉపయోగించుకోవాలని ఆచార్యులు సి.ఎస్.పాటిల్ తెలిపారు. కర్ణాటక లా అండ్ సంసదీయ సుధాకణ సంస్థ, బళ్లారి ఉంకి సన్న రుద్రప్ప లా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ నజీర్ సభాభవనంలో ఏర్పాటు చేసిన కలబురగి విభాగ స్థాయి మోడల్ లెజిస్లేటివ్ సెషన్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న తప్పులను గమనించి వాటిని సరిదిద్దాల్సిన బాధ్యత న్యాయ విద్యార్థులపై ఉందన్నారు. చట్టాల ఉద్దేశం, లక్ష్యాన్ని వారు అర్థం చేసుకోవాలి. చట్టాలను అర్థం చేసుకున్న వారు సైనికుల లాంటివారన్నారు. చట్టాన్ని అర్థం చేసుకోవడానికి, సీనియర్లు, జూనియర్లు సమానంగా చర్చించాలన్నారు. న్యాయరంగంలో చాలా మార్పులు జరుగుతున్నాయని, వారు న్యాయబద్ధంగా పని చేయాలన్నారు. కర్ణాటక లా కళాశాల పరిశోధన విభాగం ఆచార్యుడు రేవయ్య వడయార్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా లా, పార్లమెంటరీ కార్యకలాపాలను లా విద్యార్థులు ఆచరణాత్మకంగా ప్రదర్శిస్తామన్నారు. ఈ సంస్థ 2005లో అప్పటి న్యాయమంత్రి హెచ్.కె.పాటిల్ నేతృత్వంలో ప్రారంభమైందన్నారు. కళాశాల అధ్యక్షుడు టి.నరేంద్రబాబు న్యాయ విద్యతో సామాజిక బాధ్యతలను వివరించారు. వి.వి.సంఘం అధ్యక్షుడు కణేకల్ మహంతేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రధాన ఆచార్యులు డా.కె.రజనీ కుమారి ప్రారంభ ఉపన్యాసం చేశారు. న్యాయనిర్ణేతలుగా డా.రమేష్, డా.వెంకటేష్, డా.సరోజ పాల్గొన్నారు.

వేగ నిరోధకాలను సరిచేయరూ..

పురసభ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న భాజపా నాయకులు

కారటగి, న్యూస్‌టుడే: కారటగి పట్టణంలో వేగ నిరోధకాలను సరిచేయాలని భాజపా నాయకులు కోరారు. ఈ విషయమై పురసభ కార్యాలయంలో మేనేజర్ పరమేశ్వరప్పకు, పోలీసు ఠాణాలో అధికారికి శుక్రవారం వారు వినతిపత్రం సమర్పించారు. భాజపా పట్టణ శాఖ అధ్యక్షుడు బసవరాజ్ ఎత్తినమని, మండల అధ్యక్షుడు మంజునాథ మస్కి మాట్లాడుతూ గంగావతి - రాయచూరు ప్రధాన మార్గంలోని కారటగి పట్టణంలో ఇటీవల వాహన సంచారం అధికమైంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వేగ నిరోధకాలు వేసినా అక్కడక్కడా అవి తొలగిపోయాయి. ద్విచక్ర వాహన చోదకులు వేగ నిరోధకాలు లేని మార్గంగుండా వేగంగా వెళ్తున్నారు. ఇది ప్రమాదాలకు దారి తీస్తుంది. జూరటగి వద్ద ఆదివారం ఉదయం ఇద్దరు ద్విచక్ర వాహన చోదకులు మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. అందువల్ల పట్టణంలో వేగ నిరోధకాలు సరిచేయాలన్నారు. నాయకులు దేవరాజ్ నాయక్, ఆనంద జూరటగి, హనుమంత హగేదాళ పాల్గొన్నారు.

మార్పు అసాధ్యం..

రామలింగారెడ్డి వ్యాఖ్య

రామనగర, న్యూస్‌టుడే : కర్ణాటక రాజకీయాల్లో నవంబరులో ఎటువంటి విప్లవం (క్రాంతి) రాదని, ఉన్నదంతా శాంతి మాత్రమేనని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి పేర్కొన్నారు. నాయకత్వం మారుతుందని జరుగుతున్న ప్రచారం, వదంతులకు సంబంధించి తన వద్ద ఎటువంటి సమాచారం లేదని ఆయన శుక్రవారం ఇక్కడ స్పష్టం చేశారు. దళిత నాయకులు, ఒక్కలిగ సముదాయం ఎమ్మెల్యేలు వేర్వేరుగా సమావేశాలు, విందులకు సంబంధించి ప్రచారమాధ్యమాలు గోరంతను కొండంతగా చూపించాయని రామనగరలో తనను కలుసుకున్న విలేకరుల వద్ద వ్యాఖ్యానించారు. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకు సంబంధించిన సమాచారం కావాలంటే మా పార్టీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌ను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు.

ఎట్టకేలకు రహదారుల స్వచ్ఛత

మాన్వి,న్యూస్‌టుడే: ఇటీవల జడివానకు అతలాకుతలం అయిన పట్టణంలో తాజాగా మరో సమస్య ఎదురయింది.. భారీ వర్షాలకు మెరక ప్రాంతాల్లోని మట్టి రోడ్డుపైకి కొట్టుకొచ్చింది. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న క్రమంలో మట్టి ఎండిపోయి దిబ్బగా ఏర్పడింది. గాలి దుమారం సమయంలో ఆ మట్టి మేటల నుంచి దూళి రేగుతుండడంతో పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. స్థానికులు ఈ విషయమై మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్‌ల దృష్టికి తెచ్చారు. కర్ణాటక రోడ్డు అభివృద్ధి నిగమం, రోడ్డు పనులు చేపట్టిన గుత్తేదారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తక్షణం రోడ్డుపై పేరుకుపోయిన దుమ్ము, మట్టి, వ్యర్థాలను తొలగించాలని సూచించారు. దాంతో గురువారం అర్ధరాత్రి పురపాలక సంఘం, రోడ్డు రవాణా శాఖ అధికారులు, పనుల గుత్తేదారులు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టారు.

ప్రధాన రహదారిపై దుమ్మును తొలగిస్తున్న యంత్రం

మంగళముఖిల జీవితం ఆధారంగా 'శివలీలా'

మాన్వి, న్యూస్‌టుడే: మంగళముఖిల జీవితం ఆధారంగా శివలీలా సినిమాను నిర్మించినట్లు నిర్మాత, దర్శకుడు అశోక్ జయరాం తెలిపారు. శుక్రవారం ఆయన సినిమా పోస్టర్ విడుదల చేసి అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సినిమాలో రాజ్యోత్సవ అవార్డు గ్రహీత మంజమ్మ భోగతి ముఖ్య పాత్ర పోషించినట్లు చెప్పారు. కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన మంగళముఖిలు చిత్రంలో నటించినట్లు తెలిపారు. సినిమా నిర్మాణానికి మూడేళ్లు పట్టిందని, జనవరి 1న విడుదల చేస్తున్నామన్నారు. తొమ్మిది భాషల్లో సినిమా విడుదలవుతున్నట్లు చెప్పారు. ఈ సినిమాలో నటించిన దచ్చు దివాకర్, ప్రతినాయకుడి పాత్రపోషించిన ధనుష్‌కుమార్‌శెట్టి మాట్లాడారు.

సినిమా పోస్టర్ విడుదల చేస్తున్న దర్శకుడు అశోక్ జయరాం

ఉరుకుంది ఈరణ్ణ స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఉరుకుంది ఈరణ్ణకు విశేష పూజలు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ఉరుకుంది ఈరణ్ణ స్వామి ఆలయంలో అమావ్యాస పూజలను భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గురువారం రాత్రి కార్తిక దీపోత్సవ జ్యోతులు వెలిగించారు. కాలనీ వాసులతో పాటు చుట్టు పక్కల కాలనీల నుంచి ప్రజలు, భక్తులు తరలివచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు.

'ధర్మస్థల' కేసుల కొట్టివేతకు నిరాకరణ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ధర్మస్థలలో అనుమానాస్పద మరణాలకు సంబంధించి నమోదైన కేసులను రద్దు చేయాలని కోరుతూ వచ్చిన అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ధర్మస్థల, బెళ్తంగడి ఠాణాల్లో నమోదైన కేసును కొట్టివేయాలని ఉజిరెకు చెందిన గణేశ్ శెట్టి అర్జీ వేసుకున్నారు. ఇప్పటికే అభియోగపత్రాన్ని దిగువ న్యాయస్థానంలో దాఖలు చేశారని, అర్జీని స్వీకరించవద్దని ప్రభుత్వ న్యాయవాది చేసిన వాదనలతో జస్టిస్ మహ్మద్ నవాజ్ ఏకీభవించి ఆ అర్జీని తోసిపుచ్చారు.

● ధర్మస్థలలో అనుమానాస్పద మరణాలకు సంబంధించిన ఆరోపణల్లో తాను ఒకే ఒక అబద్ధం చెప్పానని ఈ వ్యవహారంలో వ్యాజ్యం ఎదుర్కొంటున్న సుజాతా భట్ పేర్కొన్నారు. అభియోగపత్రంలో తన పేరు ఉందా లేదా అని తనకు తెలియదన్నారు. తాను చేసింది తప్పని న్యాయస్థానం నిరూపిస్తే కారాగారానికి వెళతానని చెప్పారు. తాను ఒంటరిదాన్నని, కారాగారంలో ఉండవలసి వస్తే, బెయిలు కోసం ప్రయత్నం చేయకుండా శిక్ష అనుభవిస్తానని చెప్పారు. 'ధర్మస్థలకు నిత్యం వేలాది మంది వచ్చి వెళుతుంటారు. అక్కడ జరిగే ప్రతి ఘటనకు ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే బాధ్యులని ఆరోపించడం హాస్యాస్పదం. ఆయన ఎవరికీ కావలి ఉండరు కదా. ఇప్పటి వరకు నిర్వహించిన విచారణలో సుజాత భట్‌కు ఘటనకు సంబంధం లేదని సిట్ అధికారులు ఇప్పటికే స్పష్టం చేయడం మరచిపోకండి. న్యాయస్థానం నుంచి నోటీసు వస్తే విచారణకు హాజరవుతా' అని ఆమె తెలిపారు.

'మొక్కజొన్న' రైతులకు సహకారం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మొక్కజొన్న సాగుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ఇప్పటి వరకు మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఏడాది అన్నిచోట్లా సాగు ఎక్కువగా ఉండడం, విదేశాల నుంచి 70 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుమతితో పరిస్థితులు మరింత దిగజారాయని గుర్తించారు. వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి, ఆశాఖ అధికారులతో ముఖ్యమంత్రి శుక్రవారం సమావేశమయ్యారు. మొక్కజొన్నతో ఇథనాల్ ఉత్పత్తి చేసేందుకు రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన కోటా కూడా తక్కువగా ఉండడంతో డిస్టిలరీలు తక్కువ ప్రమాణంలో జొన్నను కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. దిగుమతులను తక్షణమే నిలిపి, కర్ణాటకలోని రైతుల నుంచి 8 లక్షల టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాస్తామని చెలువరాయస్వామి చెప్పారు. ఇప్పటికే తాను ఒకసారి కేంద్ర మంత్రిని భేటీ అయి రాష్ట్రంలోని పరిస్థితులను వివరించానని ముఖ్యమంత్రికి గుర్తు చేశారు.

అధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

మృతదేహాల గర్తింపు

కారటగి, న్యూస్‌టుడే: కారటగి - గంగావతి మార్గంలోని జూరటగి వద్ద గురువారం ఉదయం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వాహన చోదకులు మృతి చెందిన విషయం విదితమే. మృతి చెందిన వారిలో ఒకరు సింధనూరు తాలూకా జాలిహాళ గ్రామ నాగరాజ్ (30), మరొకరు కలబురగి జిల్లా జేవర్గి బసవరాజ్ (35) అని పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు గంట సేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

EENADU Classifieds
JOBS
హైదరాబాద్‌లో పనికి వంటమాస్టర్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్లారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

వ్యాపారిపై యువకుల దాడి

శివమొగ్గ, న్యూస్‌టుడే : నువ్వే మతానికి చెందిన వాడివంటూ హరీశ్ అనే వంటపాత్రల వ్యాపారిపై దాడి చేసిన ముగ్గురు నిందితులను నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. మొదట ముస్లిం యువకులు దాడి చేశారని భావించగా.. వారిలో ఒకరు హిందువు ఉన్నాడని గుర్తించారు. అర్మాన్ (21), నిరంజన్ (20), ఒక బాలుడు (17) దాడిచేసినట్లు ఏడీజీపీ హితేంద్ర తెలిపారు. దారి దోపిడీకి వచ్చిన వారు ముగ్గురూ మతం ఏదని అడిగి, దాడి చేయడం వెనుక కుట్ర ఉందని భావిస్తున్నామని చెప్పారు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రావట్టందుకు విచారణను తీవ్రం చేశారు.

సింగపూర్ ప్రతినిధులతో డాక్టర్ దేవిశెట్టి, డాక్టర్ ఎన్ వెంకటేశ్ ప్రజ్ఞా

సింగపూర్ సంస్థతో ఒప్పందాలు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఎగ్జిక్యూటివ్ మాస్టర్ ఇన్ హెల్త్‌కేర్ లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ పీజీ కోర్సు కోసం సింగపూర్‌కు చెందిన సింగ్‌హెల్త్ డ్యూక్ ఎన్‌యూఎస్ గ్లోబల్ సంస్థ బెంగళూరులోని నారాయణ హెల్త్, అరవింద్ కంటి ఆసుపత్రులతో తాజాగా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా వైద్యులు, వైద్య నిపుణులకు 15 నెలల కోర్సును బోధిస్తామని ఇరు సంస్థల ప్రతినిధులు డాక్టర్ దేవిప్రసాద్ శెట్టి, డాక్టర్ ఎన్.వెంకటేశ్ ప్రజ్ఞ తెలిపారు. సింగపూర్‌లో ప్రారంభమయ్యే ఈ కోర్సు భారత్‌తో పాటు థాయిలాండ్, ఫిలిప్పైన్స్‌కు విస్తరిస్తామని ప్రకటించారు. ఆసియా ఖండంలో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు, చికిత్సలను అందించే విధానాలను మరింత మెరుగుపరచేందుకు ఈ కోర్సును రూపొందించామని డాక్టర్ దేవిశెట్టి వివరించారు. వృత్తినిపుణులు మరింత నాణ్యతతో కూడిన సేవలను అందించేలా ఈ కోర్సును రూపొందించామని వివరించారు. సమావేశంలో సింగ్‌హెల్త్ డ్యూక్ ఎన్‌యుఎస్ గ్లోబల్‌తో పాటు ఇతర ఆసుపత్రుల వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

కర్ణాటక ప్రమాదంలో గలగల వాసి మృతి

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలోని గలగలకు చెందిన చాకలి వీరేష్ కర్ణాటక ప్రాంతం కొండ్లపల్లి సమీపంలో ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు... శుక్రవారం ఉదయం గలగల నుంచి కొండ్లపల్లికి వెళ్తున్న సమయంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిన వీరేష్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిటీ రైల్వేస్టేషన్లో పట్టాల అమరిక పనులు పరిశీలిస్తున్న అధికారులు

పట్టాలెక్కిన రైల్వే ప్రగతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సిటీ, కంటోన్మెంట్ రైల్వేస్టేషన్లను నైరుతి రైల్వే విభాగం జనరల్ మేనేజరు ముకుల్ శరణ మత్తూర్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. వివిధ అభివృద్ధి పనుల తీరు పరిశీలించారు. కంటోన్మెంట్ రైల్వేస్టేషన్ వద్ద రూ.480 కోట్లతో కొనసాగుతున్న పనులు సమీక్షించారు. ప్రధాన భవనం, పట్టాల అమరిక పరిశీలించడంతో పాటు నాణ్యత వివరాలు తెలుసుకున్నారు. కంటోన్మెంట్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ చేపడుతున్నారు. ప్రయాణికులకు అన్ని సౌకర్యాలూ కల్పించేలా ప్రాంగణాలు విస్తరించాలని అధికారులు, గుత్తేదారులకు సూచించారు. మెజిస్టిక్ సిటీ రైల్వేస్టేషన్‌లో నూతన ట్రాక్ పనులను స్వయంగా పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కారాగారంలోకి గంజాయి

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గలోని కేంద్ర కారాగారంలో 293 గ్రాముల గంజాయి, 40 సిగరెట్లు లభించాయని కర్ణాటక పారిశ్రామిక భద్రతాదళం ఇన్‌స్పెక్టర్ జగదీశ్ శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. సోగానె వద్దకు ఆటోలో వచ్చిన ఒక వ్యక్తి కారాగారంలోని క్యాంటీన్ నుంచి ఆర్డర్ వచ్చిందంటూ ఒక అరటిగెల ఇచ్చి వెళ్లాడు. క్యాంటిన్‌కు పంపించే ముందు అనుమానంతో పరిశీలించగా, అరటి గెల లోపల నల్లని ప్లాస్టిక్ కనిపించింది. దాన్ని వెలికి తీసి పరిశీలించగా, గంజాయి, సిగరెట్లు ఉన్నాయని గుర్తించారు. మరో వైపు కారాగారంలో పని చేస్తున్న ఎస్‌డీఏ సాత్విక్ (25) అనే యువకుడు లోదుస్తుల్లో గంజాయి పెట్టుకుని వస్తూ దొరికిపోయాడు. అతని నుంచి 170 గ్రాముల గంజాయి జప్తు చేసుకున్నామని కారాగారం అధికారులు తెలిపారు.

కారాగారంలో గుర్తించిన గంజాయి

11న 'డెవిల్' విడుదల

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో కారాగారం నుంచి బెయిలుపై బయటకు వచ్చి దర్శన్ నటించిన 'డెవిల్' సినిమాను డిసెంబరు 11న విడుదల చేస్తున్నామని చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ జైమాతా కంబైన్స్ ప్రకటించింది. డిసెంబరు 12న సినిమా విడుదల చేస్తామని ప్రకటిస్తూ వచ్చిన సంస్థ ప్రస్తుతం ఒక రోజు ముందుగానే సినిమాను విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు మూడు పాటలను విడుదల చేయగా, వాటికి అభిమానుల నుంచి చక్కని స్పందన లభించింది.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

25న బళ్లారిలో ఉద్యోగ మేళా

బళ్లారి: బళ్లారి వై.ఎం.సతీశ్ ఫౌండేషన్, వీరశైవ విద్యావర్ధక సంఘం, ఇన్ఫోసిస్ ఫౌండేషన్, నిర్మాణ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25న స్థానిక వీరశైవ కళాశాలలో బృహత్ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, వై.ఎం.సతీష్ ఫౌండేషన్ ట్రస్టీ ఏచరెడ్డి సతీశ్ తెలిపారు. 25న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉద్యోగమేళాను నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బళ్లారి, బెంగళూరు, హైదరాబాద్‌లో ఉద్యోగాలు అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, బీఎస్సీ, డీఫారం, ఏదైనా డిగ్రీ, పీజీ, పీయూసీ, పదో తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్కులు పత్రాలు, ఆధార్‌కార్డు, తదితర వాటితో హాజరు కావాలని ఆయన కోరారు.

ఆందోళన కొనసాగిస్తాం

నిరవధిక సత్యాగ్రహంలో పాల్గొన్న రైతులు

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని భూపోరాట సమితి రైతులు చేస్తున్న నిరవధిక సత్యాగ్రహం శుక్రవారానికి 1071వ రోజుకు చేరుకుంది. ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ, జిల్లా బాధ్య మంత్రి అధ్యక్షతన బుధ వారం బెంగళూరులో సమావేశం నిర్వహించినా.. న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించే వరకు నిరవధిక సత్యాగ్రహం కొనసాగిస్తామని రైతులు చెప్పారు. శుక్రవారం కుడతిని, వేణివీరాపురం, హగరినడోణి, జానెకుంటె, సిద్ధమ్మనహళ్లి, యరంగలి, కొళగల్లు గ్రామాలకు చెందిన రైతులతో పాటు కర్ణాటక ప్రాంత రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు.బసవరాజ, సీఐటీయూ అధ్యక్షుడు సత్యబాబు తదితరులు నిరవధిక సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో జిల్లా స్థాయి కళా ప్రతిభోత్సవం

బళ్లారి, న్యూస్‌టుడే: కన్నడ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో జిల్లా స్థాయి కళా ప్రతిభోత్సవాన్ని డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 26న ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి గ్రామీణ జెస్కాం వ్యాప్తిలోని బళ్లారి 110/11 కె.వి. దక్షిణ ఉప కేంద్రంలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 23న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం పరిధి సిద్ధాపురం పారిశ్రామిక ప్రాంతం, చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందన్నారు.

నేడు కన్నడ జాతర కార్యక్రమం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నమగాగి నావు సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక కంటోన్మెంట్ ఆర్టీవో కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ తాంత్రిక పాఠశాలలో కన్నడ జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.కె.ఎస్.రాజణ్ణ, మక్కళ సాహితీవేత్త శివలింగప్ప హంద్యాళ, చిత్ర కళాకారుడు మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొంటారన్నారు.

రోగి అదృశ్యంపై ఫిర్యాదు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం సిరుగుప్ప రహదారిలోని గాయత్రి నగర్‌కు చెందిన ఎం.సుధాకర్(48) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు కౌల్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుధాకర్ బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రంలో చికిత్స కోసం చేరారు. అనంతరం చికిత్స పొందుతూ కనిపించకుండా పోయాడు. కుటుంబసభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

పాము కాటుకు గేదె, దూడ మృతి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకా చిక్క జాయిగనూరు గ్రామంలో గురువారం రాత్రి పాము కరిచి జె.నారాయణమ్మకు చెందిన గేదె, దూడ మృతి చెందాయి. విషయం తెలిసి దేవసముద్ర పశువుల ఆసుపత్రి ఇన్‌ఛార్జి అధికారి రాజేంద్రకుమార్ శుక్రవారం ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దాదాపు రూ.80 వేల విలువైన గేదె, దూడ మృతి చెందాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని నారాయణమ్మ కోరారు.

రూ.20 లక్షల నగదు, నగల చోరీ

మల్లికార్జున్ ఇంటి వద్ద పరిశీలిస్తున్న పోలీసులు

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర పట్టణ శివార్లలోని విఠల్ నగర్‌లో నివాసముంటున్న బిందు సేద్య పరికరాల విక్రయదారుడు మల్లికార్జున్ ఇంట్లో దొంగలు పడ్డారు. ఇంటి తలుపులకు వేసిన ఇంటర్‌లాక్‌ను విరగ్గొట్టి ఇంట్లో ప్రవేశించి దుండగులు రూ.20 లక్షల విలువైన నగదు, బంగారు, వెండి నగలు, ఇతర వస్తువులను దోచుకొని పరారయ్యారని పోలీసులు తెలిపారు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగిందన్నారు. సొంత పని నిమిత్తం చిత్రదుర్గానికి వెళ్లినప్పుడు చోరీ జరిగిందన్నారు. చెళ్లకెర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

వాహనాల దొంగ అరెస్టు

స్వాధీనం చేసుకొన్న కారు, ద్విచక్ర వాహనాలు

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న జగదీశ్ (37) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. రూ.7.16 లక్షల విలువైన కారు, 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితున్ని కోర్టుకు హాజరుపరచగా న్యాయాంగ నిర్బంధానికి పంపారని డీవైఎస్పీ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు.

ఒప్పంద కార్మికుల సమస్యలు పట్టవా?

పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టిన వసతి నిలయాల ఒప్పంద కార్మికులు

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని వసతి నిలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. తదుపరి జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. నేతృత్వం వహించిన సీఐటీయూ, సీఐఎంఎస్ నాయకులు ఆర్.భాస్కర్‌రెడ్డి, మరడి జంబయ్యనాయక మాట్లాడుతూ చాలా ఏళ్లనుంచి వసతి నిలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికులకు కనీస సౌకర్యాలు అందడంలేదు. వారికి చెల్లిస్తున్న జీతాలు సరిపోవడంలేదు. దీంతో రాష్ట్రంలో పనిచేసే వసతి నిలయాల ఒప్పంద కార్మికులు గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నారని వాపోయారు. వారికి కనీసం రూ.36వేల జీతం చెల్లించాలి, వారికి ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా పాలనాధికారికి వినతిపత్రం సమర్పించారు.

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం.సురేఖ

కంప్లి: ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు సమన్వయ అధికారిణి ఎం.సురేఖ సూచించారు. తాలూకాలోని మెట్రి గ్రామంలో శరణప్ప బసయ్య స్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జ్ఞాన వికాస కేంద్రం శుక్రవారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని 'వ్యక్తిత్వ వికాసం- ఉపాధ్యాయుల పాత్ర' అన్న అంశంపై మాట్లాడారు. ఎమ్మిగనూరు ఉపాధ్యాయుడు ఎస్.రామప్ప, ప్రధానోపాధ్యాయుడు జగదీశ్, సేవా ప్రతినిధి విశాలాక్షి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

21-11-2025 (ఉ.8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1,623.96	1630.67
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,796	3,469
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,981	6,706
నీటి నిల్వ (టీ.ఎం.సీ)	73.138	96.610

నిల్వసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

వరి రైతు ధరహాసం

■ రెండో పంట లేకపోవడమే కారణం
■ గోదాముల్లో ధాన్యం నిల్వ

దరూరు గ్రామ ఆలయ ఆవరణలో ఆరబోసుకున్న వరి ధాన్యం

బళ్లారి, న్యూస్‌టుడే: రెండో పంట రబీకి సాగునీటిని కాలువలకు విడుదల చేయడం లేదని తుంగభద్ర జలాశయం నీటిపారుదల సలహా సమితి సమావేశంలో తీర్మానం చేయడంతో వరి ధాన్యం ధర క్వింటాల్‌పై రూ.400 నుంచి 500 వరకు పెరిగింది. ఇప్పటికే చిన్న, మధ్యతరహా రైతులు ధాన్యం నిల్వ చేసుకోవడానికి గోదాములు లేకపోవడంతో ముందే విక్రయించుకున్నారు. ధాన్యం నిల్వ చేసుకోవడానికి గోదాములు ఉన్న పెద్ద రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేవు. ఈ పరిణామం రైతులకు ఊరట కలిగించేదేనని పలువురు పేర్కొంటున్నారు.

గోదాముల్లో నిల్వ చేసుకోవడానికి తరలింపు

ప్రధాన పంట

తుంగభద్ర జలాశయం, నదీ పరీవాహక ప్రాంతాల్లో సాగు చేసిన పంటల్లో ప్రధాన పంట వరి. సుమారు లక్ష ఎకరాల్లో వరిని సాగు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎకరాకు 40 నుంచి 50 బస్తాలు దిగుబడి రాగా, ఖరీఫ్‌లో ముందుగా సాగు చేసిన వరిలో దిగుబడి తగ్గుముఖం పట్టడంతో 30 బస్తాలు వరకు వచ్చింది. రెండో పంట రబీలో గతేడాది 59,345 ఎకరాల్లో పంటలు సాగు చేయగా, వరి మాత్రమే 58 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఎకరాలకు 45 బస్తాలు దిగుబడి లెక్క కట్టినా.. సుమారు 26.10 లక్షల బస్తాలు దిగుబడి రాకపోవడంతో ఖరీఫ్‌లో వరికి డిమాండ్ పెరిగింది. రైస్ మిల్లుల యజమానులు, వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు.

పెరుగుతున్న గిరాకీ

వరి కోతల ప్రారంభం సమయంలో ఆర్.ఎన్.ఆర్ క్వింటాల్ రూ.1,900 నుంచి రూ.2,000లు ఉండగా, రెండో పంట రబీకి నీటిని విడుదల చేయడం లేదని ఈ నెల 14న ప్రకటించిన తర్వాత ఆర్.ఎన్.ఆర్. క్వింటాల్‌పై రూ.400 నుంచి రూ.500 వరకు పెరిగింది. సోనా మసూరి క్వింటాల్ ధర రూ.1,800 ఉండగా, ప్రస్తుతం రూ.2,250 నుంచి రూ.2,300 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. మరింత ధర పెరిగే అవకాశం ఉండడంతో రైతులు వరి ధాన్యం విక్రయించుకోకుండా గోదాముల్లో నిల్వ చేసుకుంటున్నారు.

ముందే విక్రయించాం

నదీ పరీవాహక ప్రాంతంలో 45 రోజుల ముందు కోతలు కోశాం. వాతావరణంలో మార్పులు రావడంతో పొలంలోనే రూ.1800 నుంచి రూ.1900లకు విక్రయించుకున్నాం. నేటి వరకు నగదు ఇవ్వలేదు. ప్రస్తుతం ధర పెరిగింది. ప్రభుత్వం ముందుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే పోటీ కోసం ధర పెంచుతారు. దిగుబడి తగ్గినా ధర ఆశించిన స్థాయిలో ఉండటంతో రైతులకు మేలు జరిగింది.

-రామకృష్ణ, ముద్దటనూరు క్యాంపు

అన్నదాతలకు మేలే..

రెండో పంట రబీకి నీటిని విడుదల చేయడం లేదని ప్రకటించిన తర్వాత ధర పెరుగుతోంది. చిన్న సన్నకారు రైతులు నిల్వ చేసుకోవడానికి గోదాములు లేకపోవడంతో విక్రయించుకున్నారు. పెద్ద పెద్ద రైతులు గోదాముల్లో నిల్వ చేసుకుంటున్నారు. క్వింటాల్‌పై రూ.400 నుంచి రూ.500ల వరకు పెరిగింది.

- పురుషోత్తమగౌడ, రైతు

ప్రభుత్వ పాఠశాలల మూసివేత సరికాదు

ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడాన్ని ఖండిస్తూ ఆందోళన చేస్తున్న ఏఐడీఎస్‌వో విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: విలీనం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం సరికాదని నిరసిస్తూ ఏఐడీఎస్‌వో నేతృత్వంలో శుక్రవారం బళ్లారి నగరంలో ఆందోళన నిర్వహించారు. ఏఐడీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు ఈరణ్ణ నేతృత్వంలో గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి డీసీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 800 పాఠశాలలు విలీనం పేరుతో మూసివేయాలని గుర్తించింది. కర్ణాటక పబ్లిక్ పాఠశాల చుట్టుపక్కల 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలు, 50కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను విలీనం చేయాలని ప్రయత్నాలు చేస్తోంది. చెన్నపట్టణం తాలూకా హూంగగూరు కె.పి.ఎస్. మాగ్నెట్ పాఠశాలకు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను విలీనం పేరుతో మూసివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. విలీనం చేసి ప్రతి పాఠశాలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. బళ్లారి జిల్లాలోని సిరుగుప్ప తాలూకాలోని ఎరకల్, హగలూరు, హొసల్లి, కె.బెళగల్ ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా పాఠశాలలు మూసివేస్తే పేద, సామాన్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సభ్యులు ఎం.శాంతి కంబళి మంజునాథ, తిప్పేస్వామి, కాంతేశ్, ప్రవీణ్, రంజిత్, రాజశేఖర్, కిరణ్ పాల్గొన్నారు.

కళలతోనే..సంస్కారవంతులవుతారు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: కళలతోనే.. పిల్లలను సంస్కారవంతులను చేయవచ్చని విశ్రాంత సాంస్కృతిక శాఖ ఉపసంచాలకుడు కొట్రప్ప పేర్కొన్నారు. హులికుంటరాయ తోలుబొమ్మలాట సంస్థ ఆధ్వర్యంలో గుగ్గరహట్టిలోని శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి శివదీక్ష మందిరంలో ఏర్పాటు చేసిన రాజ్యోత్సవ సంభ్రమ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భాషతోపాటు సంస్కృతి, సంస్కారం చాలా ముఖ్యమన్నారు. సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం, తదితర కళల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన నృత్యం, సంగీతాలాపన, ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో షిర్డీ సాయి సహకార సంస్థ సంచాలకుడు వి.రామచంద్ర, ట్రస్ట్ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కన్నడ సాంస్కృతిక శాఖ విశ్రాంత ఉపసంచాలకుడు కొట్రప్ప, రామచంద్ర తదితరులు

24న బళ్లారిలో ధర్నా

కంప్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న బళ్లారిలో ధర్నా నిర్వహిస్తున్నట్లు విజయనగర, బళ్లారి జిల్లాల ప్యాక్స్ ఉద్యోగుల క్షేమాభివృద్ధి సంఘం ప్రధాన కార్యదర్శి కట్టె ఎరిస్వామి తెలిపారు. కంప్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర సమితి సూచించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పంట రుణం ఇవ్వాలి. సహకార సంఘాల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం, సేవా సదుపాయాలు కల్పించాలన్న డిమాండ్లతో ధర్నా చేస్తున్నామన్నారు. సంఘం నాయకులు జడేశ్ రెడ్డి, పద్మశాలి ఆంజనేయ, మద్వేశ్వర రావు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గురుస్వామికి సత్కారం

గురుస్వామిని సత్కరిస్తున్న జౌళిశాఖ ఉపసంచాలకుడు మహంతేష్, సహాయ సంచాలకుడు మంజునాథ్‌లమాణి తదితరులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంతో సహకార రత్న పురస్కారం అందుకున్న పద్మసాలి గురుస్వామిని శుక్రవారం జౌళి శాఖ ఉపసంచాలకుడు మహంతేష్, సహాయ సంచాలకుడు మంజునాథ్ లమాణి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహంతేష్ మాట్లాడుతూ చేనేత విభాగంలో సహకార రత్న రాష్ట్రస్థాయి పురస్కారం అందుకుని బళ్లారికి కీర్తినందించారన్నారు. బాధ్యతతో చేనేతల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. పురస్కార గ్రహీత గురుస్వామి మాట్లాడుతూ పురస్కారం నాకు వరించేందుకు సహకరించిన ఎన్.విరుపాక్షప్ప, గురుతిప్పేరుద్ర చేనేత సహకార సంస్థ అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల సమస్యలకు స్పందించండి

వివిధ శాఖల అధికారుల నుంచి ప్రగతి వివరాలు తెలుసుకుంటున్న తాలూకా బాధ్య అధికారిణి కావ్యారాణి

కంప్లి, న్యూస్‌టుడే: అధికారులు ప్రజల సమస్యలకు సకాలంలో స్పందించాలని శిరసి ఉప విభాగ అధికారిణి, కంప్లి తాలూకా బాధ్య అధికారిణి కె.వి.కావ్యారాణి సూచించారు. కంప్లి తాలూకా ప్రగతి పరిశీలనా సభ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళల శౌచాలయాలు ఏర్పాటు చేయాలి. కంప్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలిని అధికారులు నియమించాలన్నారు. సంఘ సంస్థలు, ప్రజలు, అధికారులు సోమప్ప చెరువు స్వచ్ఛత కాపాడాలి. పదో తరగతి ఫలితాల మెరుగుకు విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు శ్రమించాలని సూచించారు. వివిధ శాఖల ప్రగతిని ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కంప్లి ప్రగతిపర సంఘాల సమాఖ్య సభ్యులు అధికారిణి కావ్యారాణికి వినతి పత్రం సమర్పించారు. తహసీల్దార్ మంజు నాయక్, టీపీ అధికారి శ్రీకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

కళాశాలలోని గ్రంథాలయంలో విద్యార్థులతో అధ్యాపకులు

కారటగి, న్యూస్‌టుడే: విద్యార్థులు మార్కులకే పరిమితం కాకుండా విజ్ఞానం కోసం గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కనకగిరి పంపణ్ణ శరణప్ప గుగ్గలశెట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బజరంగబలి సూచించారు. కళాశాలలో శుక్రవారం జరిగిన గ్రంథాలయ వారోత్సవంలో ఆయన మాట్లాడారు. కళాశాలలోని గ్రంథాలయంలో 10,039 పుస్తకాలు ఉండగా వీటిలో 1,028 పోటీ పరీక్షల పుస్తకాలున్నాయి. విద్యార్థులు రోజూ ఓ గంట పుస్తకాలు చదివేందుకు సమయం కేటాయించాలన్నారు. గ్రంథాలయ ప్రతినిధులు నఫీజ్ బాను, సిద్ధప్ప మాట్లాడారు. అధ్యాపకులు ఎ.రక్షిత్, డాక్టర్ వీరేశ్ కెంగల్, సంగమేశ్, స్వర్ణమంగళ, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానానికి యువత చొరవ చూపాలి

స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్న పోలీసు

చెళ్లకెర, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను రక్షించుకోవడానికి రక్తం అందించడం తప్ప మరో మార్గం లేదని, అలాంటి సందర్భంలో రక్తం విలువ బాధితులకు తెలుస్తుందని డీవైఎస్పీ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడ బాపూజీ ఆసుపత్రిలో పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువతీ, యువకులు, కళాశాల విద్యార్థులు రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్లు శివరాజ్, ధరప్ప, పలువురు పోలీసులు, విద్యార్థులు రక్తదానం చేశారు.

కార్తిక దీపోత్సవం.. భక్తనీరాజనం

బళ్లారి : ఉడుసలమ్మ దేవస్థానంకు విద్యుత్ దీపాలతో అలంకరణ

బళ్లారి : దీపోత్సవంలో భక్తులు

కురుగోడు: లక్ష దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

సిరివార తాయమ్మగుడిలో కార్తిక దీపోత్సవం నిర్వహించిన దృశ్యం

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: తాలూకా బాదనహట్టి గ్రామ ఆదిదేవత ఉడుసమ్మ, మారెమ్మ దేవీల దేవస్థానంలో కార్తికమాసం చివరి రోజు గురువారం రాత్రి లక్ష దీపోత్సవం నిర్వహించారు. అమావాస్య సందర్భంగా అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

మాన్వి ఈశ్వర దేవస్థానంలో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

హొసబండి హర్లాపుర ఈశ్వర ఆలయంలో కార్తిక దీపోత్సవం

బళ్లారి : ఉడుసలమ్మ దేవికి విశేష అలంకరణ

బళ్లారి గ్రామీణ: వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో...

కురుగోడు(బళ్లారి): కురుగోడు ప్రజలు ఆరాధ్యదైవంగా కొలిచే దొడ్డ బసవేశ్వర దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం లక్షదీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ బసవేశ్వర స్వామిని అలంకరించి రుద్రహోమం నిర్వహించారు. బుక్కసాగర విశ్వనాథ స్వామి బృందంచే రుద్రహోమం పౌరహిత్యం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జె.ఎన్.గణేశ్, ఆలయ మండలి అధ్యక్షుడు చానాళు ఆనంద, కార్యనిర్వహణాధికారి హనుమంతప్ప, సభ్యుడు ప్రభులింగయ్యస్వామి పాల్గొన్నారు.

మాన్వి: కార్తిక మాసం సందర్భంగా ఈ నెల రోజులూ దీపోత్సవాల సందడి కొనసాగింది. చివరి రోజు మాన్వి, సిరివార తాలూకాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

గంగావతి: కార్తిక అమావాస్య పురస్కరించుకుని హొసబడి హర్లాపుర ఈశ్వర ఆలయంలో గురువారం రాత్రి కార్తిక దీపోత్సవం ఆచరించారు. మహిళలు, చిన్నారులు దీపాలను వెలిగించారు. ఆలయం ప్రతినిధి కాంతి సాగర్ పాల్గొన్నారు. మేనేజర్ గురురాజ్ ఆచార్, దాసనాళ శ్రీనివాస్, వాసు నవలి పాల్గొన్నారు.

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కోటి దీపోత్సవ పూజలు శుక్రవారం వైభవంగా జరిపారు. వీరబ్రహ్మేంద్ర స్వామి, అమ్మవారు, ఆంజనేయస్వామి, అయ్యప్పస్వామి విగ్రహాలకు అభిషేకాలు జరిపారు. ఆలయ ఆవరణలో వేదపండితుడు మైసూరు రాజేష్ ఆచార్య శాస్త్రోక్తంగా జ్వాలాతోరణం, దీపోత్సవ పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు, చిదానందరెడ్డి, నారా వినయ్‌కుమార్ రెడ్డి, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

గంగావతి రాఘవేంద్రస్వామి మఠంలో

ఫ్యాషన్ & లైఫ్ స్టైల్
ఎగ్జిబిషన్ కమ్ సేల్
చివరి 5 రోజులు మాత్రమే
సమయం: ఉ॥ 10.00 గం॥ నుంచి రాత్రి 10.00 గం॥
Wrangler, Van Heusen, Raymond, Killer, Levi's, Soch, Park Avenue, Integriti, Crimsoune Club
మొదటిసారి బళ్లారిలో బాంబే ఫ్యాషన్ వారి అమ్మకం
మొబైల్: 62002 08022.
ధరలు ప్రారంభం రూ. 99/- నుంచి
అన్ని రకాల కొత్త బ్రాండ్ల 100% కొత్త స్టాకు ఎంఆర్‌పిపై 70% వరకు తగ్గింపుపై అమ్మబడతాయి
బ్రాండెడ్ దుస్తులు, షూస్ & మహిళల కుర్తీలను ఇక్కడే ఆన్‌లైన్ ధరలకన్నా అతి తక్కువ ధరలకు కొనండి.
లీకూపర్, వుడ్‌లాండ్, అడిడాస్, ఫార్మల్ షూస్ & చప్పల్ తగ్గింపు ధరలకే లభిస్తాయి.
ప్యూమా షూస్ ఎంఆర్‌పిపై పూర్తి 60% తగ్గింపుపై
పురుషుల ఫార్మల్ షర్ట్స్, ప్యాంట్, బ్రాండెడ్ జీన్స్, పుల్‌ఓవర్ లెగ్గింగ్స్, కుర్తీలు & టాప్స్ పురుషులు & మహిళల అన్ని రకాల లోదుస్తులు
టాంక్ టాప్ రూ.100/- ఆపైన
కుర్తీలు రూ.250/- ఆపైన
టిషర్ట్స్ రూ.250/- ఆపైన
షర్ట్స్ రూ.400/- ఆపైన
స్థలం: హోటల్ పోలా ప్యారడైజ్ న్యూ ట్రంక్ బండ్ రోడ్, కంటోన్మెంట్, బళ్లారి. మొబైల్: 62002 08022 కార్ పార్కింగ్ ఉన్నది.

(c) eenadu

పాఠశాలల మూసివేతకు కుట్ర

ధర్నాలో పాల్గొన్న విద్యార్థి ప్రతినిధులు

మైసూరు, న్యూస్‌టుడే : కర్ణాటక పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామంటూ 40 వేలకు పైగా విద్యాసంస్థలను మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఏఐడీఎస్ఓ విద్యార్థి సమాఖ్య ఆరోపించింది. కర్ణాటక పబ్లిక్ స్కూల్- మ్యాగ్నెట్ పాఠశాలల పేరిట తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను సమీపంలోని మరో పాఠశాలలో విలీనం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సమాఖ్య కోశాధికారి సుభాష్ ఆరోపించారు. విద్యావేత్తలు, మేధావులు కష్టపడి ఏర్పాటు చేసిన వ్యవస్థను నాశనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో 49600 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వాటిలో కన్నడ మాధ్యమ పాఠశాలలు లేకుండా, 40 వేల పాఠశాలలను మూసివేయడం ద్వారా కాన్వెంట్లకు మద్దతు ఇచ్చేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మైసూరు పాత జిల్లాధికారి కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ధర్నాలో సమాఖ్య ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిత్రం.. భళారే సుచిత్రం!

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: ప్రకృతి, పర్యావరణం, ఆధ్యాత్మికం, గ్రామీణ, జానపద సంస్కృతి, వన్యజీవులు తదితరాల ఇతివృత్తంగా 19 మంది వర్ధమాన కుంచె కళాకారులు గీసిన వర్ణచిత్రాల ప్రదర్శన నగరంలోని బసవనగుడి బీపీ వడియార్ రహదారిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వరల్డ్ కల్చర్ గ్యాలరీలో ప్రారంభమైంది. ప్రదర్శనను హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.రామాదేవి, చిక్కమగళూరు ఆర్ట్ సొసైటీ సంయుక్త కార్యదర్శి అబ్బుల్ పరాన్, సంజీవ్ కొఠారి, నవీయా హయాత్ తదితరులు కలిసి ప్రారంభించారు. వర్ధమాన కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వసంత ఆర్ట్స్ సంచాలకురాలు, కళాకారుడు కె.మాల్యాద్రి తెలిపారు. కళాకారులు తమ మనసులోని భావాలను కుంచె ద్వారా వ్యక్తం చేసి వర్ణచిత్రాలుగా ప్రజల ముందు ఉంచారన్నారు. కళాకారిణి అంజనా ఆదిత్య గీసిన గౌతమ బుద్ధుడు చిత్రం అందర్నీ ఆకట్టుకుంటుంది.

వర్ణచిత్రాలను తిలకిస్తున్న వివిధ రంగాల ప్రముఖులు

పెన్సిల్‌తో తాను గీసిన చిత్రాన్ని తిలకించి మురిసిపోతున్న కళాకారిణి

హైదరాబాద్ కళాకారుడు పులి విజయకిశోర్, విజయవాడకు చెందిన కళాకారిణి యాంచల్ అగర్వాల్ గీసిన వర్ణచిత్రాలు ప్రదర్శనలో హైలెట్‌గా నిలిచాయి. ప్రదర్శన ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఉంటుంది. ఈనెల 23వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ధర్మం పేరిట భూవ్యాపారమేలా?

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ధర్మం పేరిట ప్రభుత్వ భూమిని ఆక్రమించడం, దేవుని పేరిట భూవ్యాపారం చేయడానికి అవకాశం ఇవ్వకూడదని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కోలారు తాలూకా వేమగల్ హోబళి క్యాలనూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ- గ్రామ రహదారికి మధ్యలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన దుకాణాలను తొలగించాలని తహసీల్దారు జారీ చేసిన నోటీసులను ప్రశ్నిస్తూ విరాట్ సేవా ఛారిటబుల్ ట్రస్టు, జామియా మసీదు సమితి అర్జీలు వేసుకున్నాయి. అది ప్రభుత్వ భూమి అని తెలిసిన అనంతరం అక్కడ దుకాణాలు కట్టడం, బాడుగకు ఇవ్వడం సరికాదని స్పష్టం చేసిన న్యాయమూర్తి జస్టిస్ సునీల్ దత్ యాదవ్, వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోలారు జిల్లాధికారికి సూచించారు.

అక్రమ మద్యం స్వాధీనం

కార్వార, న్యూస్‌టుడే : గోవా నుంచి అటవీ మార్గంలో కర్ణాటకలోకి తీసుకువస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు శుక్రవారం జప్తు చేసుకున్నారు. తమ బైకులను విడిచి నిందితులు పరారయ్యారు. రూ.3.62 లక్షల విలువైన మద్యం, రూ.4 లక్షల విలువైన ఐదు బైకులను జప్తు చేసుకున్నారు. అబ్కారీ శాఖ అధికారులు ఫిర్యాదుతో నిందితుల కోసం కార్వార నగర ఠాణా పోలీసులు గాలింపు చేపట్టారు.

మార్పు అసాధ్యం..
రామలింగారెడ్డి వ్యాఖ్య

రామనగర, న్యూస్‌టుడే : కర్ణాటక రాజకీయాల్లో నవంబరులో ఎటువంటి విప్లవం (క్రాంతి) రాదని, ఉన్నదంతా శాంతి మాత్రమేనని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి పేర్కొన్నారు. నాయకత్వం మారుతుందని జరుగుతున్న ప్రచారం, వదంతులకు సంబంధించి తన వద్ద ఎటువంటి సమాచారం లేదని ఆయన శుక్రవారం ఇక్కడ స్పష్టం చేశారు. దళిత నాయకులు, ఒక్కలిగ సముదాయం ఎమ్మెల్యేలు వేర్వేరుగా సమావేశాలు, విందులకు సంబంధించి ప్రసారమాధ్యమాలు గోరంతను కొండంతగా చూపించాయని రామనగరలో తనను కలుసుకున్న విలేకరుల వద్ద వ్యాఖ్యానించారు. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకు సంబంధించిన సమాచారం కావాలంటే మా పార్టీ అధ్యక్షుడు డీకే శివకుమారును అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు.

సైనిక పాఠశాలలో కొత్త ప్రయోగశాల

పాఠశాల ఫలకం వద్ద భల్లా, ఇతర ప్రతినిధులు

బెళగావి, న్యూస్‌టుడే : మరాఠా లైట్ రెజిమెంటల్ సెంటర్‌లోని సైనిక పబ్లిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను లెఫ్టినెంట్ జనరల్ హితేశ్ భల్లా శుక్రవారం ప్రారంభించారు. పాఠశాలల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించే దిశలో ఐసీఐసీఐ ఫౌండేషన్ అత్యాధునిక సదుపాయాలు ఉన్న కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు నిధులు విడుదల చేసింది. బెళగావిలోని ఈ పాఠశాల విద్యార్థులతో హితేశ్ భల్లా ముఖాముఖి చర్చించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సందీప్ తహ్రీజాకు స్మరణిక అందిస్తున్న ఏపీ సింగ్

వాయుసేనకు ఆధునిక సాంకేతికత

బెంగళూరు (మారతహళ్లి) : భారత వాయుదళం ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అలవర్చుకుంటోందని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పేర్కొన్నారు. 'ఏరోస్పేస్ మెడిసిన్‌లో ఆవిష్కరణలు, అనంత అవకాశాలు' పేరిట బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్‌లో శుక్రవారం నిర్వహించిన 64వ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడారు. ఆయా విమానాల పైలెట్ల సురక్షత, వారి పనితీరును మెరుగుపరచే ఆవిష్కరణలకు వాయుదళం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. చరిత్రకారుడు అంచిత్ గుప్త ఇదే వేదికపై వాయుదళంలో మొదటి ఎయిర్ మార్షల్ సుబ్రతో ముఖర్జీ స్మారక ఉపన్యాసాన్ని ఇచ్చారు. గతంలో ఈ స్మారక ఉపన్యాసాలను డాక్టర్ రాజా రామణ్ణ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, మాధవన్ నాయర్ నరేశ్ త్రెహాన్, వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ, సయ్యద్ కిర్మానీ తదితరులు ఇచ్చారు. డీఆర్‌డీఓ, ఇస్రో శాస్త్రవేత్తలు, దేశ విదేశాలకు చెందిన మిలటరీ ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు.

విద్యార్థితో మాట్లాడుతున్న హితేశ్ భల్లా

సదస్సుకు హాజరైన భారతీయ వాయుదళం అధికారులు

11న 'డెవిల్' విడుదల

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో కారాగారం నుంచి బెయిలుపై బయటకు వచ్చి దర్శన్ నటించిన 'డెవిల్' సినిమాను డిసెంబరు 11న విడుదల చేస్తున్నామని చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ జైమాతా కంబైన్స్ ప్రకటించింది. డిసెంబరు 12న సినిమా విడుదల చేస్తామని ప్రకటిస్తూ వచ్చిన సంస్థ ప్రస్తుతం ఒక రోజు ముందుగానే సినిమాను విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు మూడు పాటలను విడుదల చేయగా, వాటికి అభిమానుల నుంచి చక్కని స్పందన లభించింది.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	95
క్యారెట్-	90
బీరకాయలు-	65
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	95
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	65
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	155
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	70
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

'ధర్మస్థల' కేసుల కొట్టివేతకు నిరాకరణ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ధర్మస్థలలో అనుమానాస్పద మరణాలకు సంబంధించి నమోదైన కేసులను రద్దు చేయాలని కోరుతూ వచ్చిన అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ధర్మస్థల, బెళ్తంగడి ఠాణాల్లో నమోదైన కేసును కొట్టివేయాలని ఉజిరెకు చెందిన గణేశ్ శెట్టి అర్జీ వేసుకున్నారు. ఇప్పటికే అభియోగపత్రాన్ని దిగువ న్యాయస్థానంలో దాఖలు చేశారని, అర్జీని స్వీకరించవద్దని ప్రభుత్వ న్యాయవాది చేసిన వాదనలతో జస్టిస్ మహ్మద్ నవాజ్ ఏకీభవించి ఆ అర్జీని తోసిపుచ్చారు.

● ధర్మస్థలలో అనుమానాస్పద మరణాలకు సంబంధించిన ఆరోపణల్లో తాను ఒకే ఒక అబద్ధం చెప్పానని ఈ వ్యవహారంలో వ్యాజ్యం ఎదుర్కొంటున్న సుజాతా భట్ పేర్కొన్నారు. అభియోగపత్రంలో తన పేరు ఉందా లేదా అని తనకు తెలియదన్నారు. తాను చేసింది తప్పని న్యాయస్థానం నిరూపిస్తే కారాగారానికి వెళతానని చెప్పారు. తాను ఒంటరిదాన్నని, కారాగారంలో ఉండవలసి వస్తే, బెయిలు కోసం ప్రయత్నం చేయకుండా శిక్ష అనుభవిస్తానని చెప్పారు. 'ధర్మస్థలకు నిత్యం వేలాది మంది వచ్చి వెళుతుంటారు. అక్కడ జరిగే ప్రతి ఘటనకు ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే బాధ్యులని ఆరోపించడం హాస్యాస్పదం. ఆయన ఎవరికీ కావలి ఉండరు కదా. ఇప్పటి వరకు నిర్వహించిన విచారణలో సుజాత భట్‌కు ఘటనకు సంబంధం లేదని సిట్ అధికారులు ఇప్పటికే స్పష్టం చేయడం మరచిపోకండి. న్యాయస్థానం నుంచి నోటీసు వస్తే విచారణకు హాజరవుతా' అని ఆమె తెలిపారు.

'మొక్కజొన్న' రైతులకు సహకారం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మొక్కజొన్న సాగుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ఇప్పటి వరకు మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఏడాది అన్ని చోట్లా సాగు ఎక్కువగా ఉండడం, విదేశాల నుంచి 70 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుమతితో పరిస్థితులు మరింత దిగజారాయని గుర్తించారు. వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి, ఆశాఖ అధికారులతో ముఖ్యమంత్రి శుక్రవారం సమావేశమయ్యారు. మొక్కజొన్నతో ఇథనాల్ ఉత్పత్తి చేసేందుకు రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన కోటా కూడా తక్కువగా ఉండడంతో డిస్టిలరీలు తక్కువ ప్రమాణంలో జొన్నను కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. దిగుమతులను తక్షణమే నిలిపి, కర్ణాటకలోని రైతుల నుంచి 8 లక్షల టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాస్తామని చెలువరాయస్వామి చెప్పారు. ఇప్పటికే తాను ఒకసారి కేంద్ర మంత్రిని భేటీ అయి రాష్ట్రంలోని పరిస్థితులను వివరించానని ముఖ్యమంత్రికి గుర్తు చేశారు.

అధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

డీసీసీ బ్యాంకు ఎన్నికల్లో సచిన్ విజయం

మండ్య, న్యూస్‌టుడే : మండ్య డీసీసీ బ్యాంకుకు నూతన అధ్యక్షునిగా మంత్రి చెలువరాయ స్వామి కుమారుడు సచిన్, ఉపాధ్యక్షుడిగా చెలువరాజు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుని స్థానానికి ఎన్నికలు నిర్వహించగా, వారిద్దరూ మినహా ఎవరూ నామినేషన్ పత్రాలు దాఖలు చేయకపోవడంతో వారినే విజేతలుగా ప్రకటించారు. మండ్య డీసీసీ బ్యాంకుకు 12 మంది డైరెక్టర్లు ఉండగా, 11 మంది కాంగ్రెస్ మద్దతుదారులు. తండ్రి తరహాలో సచిన్ కూడా సహకార రంగం నుంచే రాజకీయాల్లోకి వచ్చారు.

వ్యాపారిపై యువకుల దాడి

శివమొగ్గ, న్యూస్‌టుడే : నువ్వే మతానికి చెందిన వాడివంటూ హరీశ్ అనే వంటపాత్రల వ్యాపారిపై దాడి చేసిన ముగ్గురు నిందితులను నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. మొదట ముస్లిం యువకులు దాడి చేశారని భావించగా.. వారిలో ఒకరు హిందువు ఉన్నాడని గుర్తించారు. అర్మాన్ (21), నిరంజన్ (20), ఒక బాలుడు (17) దాడిచేసినట్లు ఏడీజీపీ హితేంద్ర తెలిపారు. దారి దోపిడీకి వచ్చిన వారు ముగ్గురూ మతం ఏదని అడిగి, దాడి చేయడం వెనుక కుట్ర ఉందని భావిస్తున్నామని చెప్పారు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రావట్టేందుకు విచారణను తీవ్రం చేశారు.

సింగపూర్ సంస్థతో ఒప్పందాలు

సింగపూర్ ప్రతినిధులతో డాక్టర్ దేవిశెట్టి, డాక్టర్ ఎన్ వెంకటేశ్ ప్రజ్ఞా

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఎగ్జిక్యూటివ్ మాస్టర్ ఇన్ హెల్త్‌కేర్ లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ పీజీ కోర్సు కోసం సింగపూర్‌కు చెందిన సింగ్‌హెల్త్ డ్యూక్ ఎన్‌యూఎస్ గ్లోబల్ సంస్థ బెంగళూరులోని నారాయణ హెల్త్, అరవింద్ కంటి ఆసుపత్రులతో తాజాగా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా వైద్యులు, వైద్య నిపుణులకు 15 నెలల కోర్సును బోధిస్తామని ఇరు సంస్థల ప్రతినిధులు డాక్టర్ దేవిప్రసాద్ శెట్టి, డాక్టర్ ఎన్.వెంకటేశ్ ప్రజ్ఞ తెలిపారు. సింగపూర్‌లో ప్రారంభమయ్యే ఈ కోర్సు భారత్‌తో పాటు థాయిలాండ్, ఫిలిప్పైన్స్‌కు విస్తరిస్తామని ప్రకటించారు. ఆసియా ఖండంలో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు, చికిత్సలను అందించే విధానాలను మరింత మెరుగుపరచేందుకు ఈ కోర్సును రూపొందించామని డాక్టర్ దేవిశెట్టి వివరించారు. వృత్తినిపుణులు మరింత నాణ్యతతో కూడిన సేవలను అందించేలా ఈ కోర్సును రూపొందించామని వివరించారు. సమావేశంలో సింగ్‌హెల్త్ డ్యూక్ ఎన్‌యుఎస్ గ్లోబల్‌తో పాటు ఇతర ఆసుపత్రుల వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

రెస్టారెంటుకు భారీ జరిమానా

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : నిశా (37) అనే మహిళ ఒక రెస్టారెంటుకు వెళ్లి వెజ్ స్యాండ్‌విచ్‌ను 2024 జులై పదిన ఆర్డరు చేశారు. అక్కడి సిబ్బంది ఆమెకు మాంసాహార స్యాండ్ విచ్‌ను అందించారు. కొంత తిన్న అనంతరం అది మాంసాహారంతో చేశారని తెలుసుకుని ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చివరికి వినియోగదారుల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారణ పూర్తి చేసిన నగరంలోని న్యాయస్థానం ఆమెకు రూ.లక్ష పరిహారాన్ని ఇవ్వాలని ఆదేశించింది.

పట్టాలెక్కిన రైల్వే ప్రగతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సిటీ, కంటోన్మెంట్ రైల్వేస్టేషన్లను నైరుతి రైల్వే విభాగం జనరల్ మేనేజరు ముకుల్ శరణ మత్తూర్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. వివిధ అభివృద్ధి పనుల తీరు పరిశీలించారు. కంటోన్మెంట్ రైల్వేస్టేషన్ వద్ద రూ.480 కోట్లతో కొనసాగుతున్న పనులు సమీక్షించారు. ప్రధాన భవనం, పట్టాల అమరిక పరిశీలించడంతో పాటు నాణ్యత వివరాలు తెలుసుకున్నారు. కంటోన్మెంట్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ చేపడుతున్నారు. ప్రయాణికులకు అన్ని సౌకర్యాలూ కల్పించేలా ప్రాంగణాలు విస్తరించాలని అధికారులు, గుత్తేదారులకు సూచించారు. మెజిస్టిక్ సిటీ రైల్వేస్టేషన్‌లో నూతన ట్రాక్ పనులను స్వయంగా పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సిటీ రైల్వేస్టేషన్లో పట్టాల అమరిక పనులు పరిశీలిస్తున్న అధికారులు

కారాగారంలోకి గంజాయి

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గలోని కేంద్ర కారాగారంలో 293 గ్రాముల గంజాయి, 40 సిగరెట్లు లభించాయని కర్ణాటక పారిశ్రామిక భద్రతా దళం ఇన్‌స్పెక్టర్ జగదీశ్ శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. సోగానె వద్దకు ఆటోలో వచ్చిన ఒక వ్యక్తి కారాగారంలోని క్యాంటీన్ నుంచి ఆర్డర్ వచ్చిందంటూ ఒక అరటిగెల ఇచ్చి వెళ్లాడు. క్యాంటీన్‌కు పంపించే ముందు అనుమానంతో పరిశీలించగా, అరటి గెల లోపల నల్లని ప్లాస్టిక్ కనిపించింది. దాన్ని వెలికి తీసి పరిశీలించగా, గంజాయి, సిగరెట్లు ఉన్నాయని గుర్తించారు. మరో వైపు కారాగారంలో పని చేస్తున్న ఎస్‌డీఏ సాత్విక్ (25) అనే యువకుడు లోదుస్తుల్లో గంజాయి పెట్టుకుని వస్తూ దొరికిపోయాడు. అతని నుంచి 170 గ్రాముల గంజాయి జప్తు చేసుకున్నామని కారాగారం అధికారులు తెలిపారు.

కారాగారంలో గుర్తించిన గంజాయి

విరాళాల పేరిట వంచన

బాగలకోటె, న్యూస్‌టుడే : పేద సంస్థలకు విరాళాలు అందిస్తామంటూ స్థానికుల నుంచి కొందరు పెద్ద మొత్తంలో నగదు వసూళ్లకు పాల్పడ్డారు. రెండు రోజుల్లోనే రూ.2 కోట్ల నగదు వసూలైంది. జమఖండికి చెందిన జయభారత మాతె అనే మహిళ నగర, గ్రామీణ సేవా సంస్థ వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల నిర్వహణకు తమకు సాయం చేయాలని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టింది. దాన్నే కొందరు వంచకులు పెట్టుబడిగా భావించి, తప్పుడు వివరాలు ఇచ్చిన మరో ప్రకటన సృష్టించారు. తమ పేరిట మోసం జరుగుతుందని గుర్తించిన సేవా సంస్థ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదుతో జమఖండి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బలవంతంగా మతం మార్పు

గదగ, న్యూస్‌టుడే : తమ కుమారుడు గవి సిద్ధప్ప (17)ను కొందరు బలవంతంగా ముస్లిం మతంలోకి మార్చారని అతని తల్లిదండ్రులు ఆరోపించారు. లక్ష్మేశ్వరలో టీస్టాల్ నిర్వహిస్తున్న సోహెల్, గల్లు అనే యువకులు తమ కుమారుడి మనసు మార్చి మతం మార్చారని ఆక్రోశించారు. రెండు నెలల నుంచి తమ కుమారుడు ఇంటికి కూడా రావడం లేదని, సోహెల్, గల్లును అదుపులోనికి తీసుకుని విచారణ చేయాలని కోరుతూ లక్ష్మేశ్వర ఠాణాలో ఫిర్యాదు చేశారు.

EENADU Classifieds
JOBS

హైదరాబాద్‌లో పనికి వంటమాస్టర్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కణేకల్ మహంతేష్

న్యాయరంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు

బళ్లారి, న్యూస్‌టుడే: న్యాయవాది వృత్తి స్వతంత్ర వృత్తి. న్యాయరంగంలో అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని సరైన మార్గంలో ఉపయోగించుకోవాలని ఆచార్యులు సి.ఎస్.పాటిల్ తెలిపారు. కర్ణాటక లా అండ్ సంసదీయ సుధాకణ సంస్థ, బళ్లారి ఉంకి సన్న రుద్రప్ప లా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ పంచాయతీ నజీర్ సభాభవనంలో ఏర్పాటు కలబురగి విభాగ స్థాయి మోడల్ లెజిస్లేటివ్ సెషన్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న తప్పులను గమనించి వాటిని సరిదిద్దాల్సిన బాధ్యత న్యాయ విద్యార్థులపై ఉందన్నారు. చట్టాల ఉద్దేశం, లక్ష్యాన్ని వారు అర్థం చేసుకోవాలి. చట్టాలను అర్థం చేసుకున్న వారు సైనికుల లాంటి వారన్నారు. చట్టాన్ని అర్థం చేసుకోవడానికి, సీనియర్లు, జూనియర్లు సమానంగా చర్చించాలన్నారు. కర్ణాటక న్యాయ కళాశాల పరిశోధన విభాగం ఆచార్యుడు రేవయ్య వడయార్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా లా, పార్లమెంటరీ కార్యకలాపాలను లా విద్యార్థులు ఆచరణాత్మకంగా ప్రదర్శిస్తామన్నారు. కళాశాల అధ్యక్షుడు టి.నరేంద్రబాబు న్యాయ విద్యతో సామాజిక బాధ్యతలను వివరించారు. వి.వి.సంఘం అధ్యక్షుడు కణేకల్ మహంతేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రధాన ఆచార్యులు డా.కె.రజనీ కుమారి ప్రారంభ ఉపన్యాసం చేశారు. న్యాయనిర్ణేతలుగా డా. రమేష్, డా.వెంకటేష్, డా.సరోజ పాల్గొన్నారు.

టోల్ సిబ్బందికి వ్యతిరేకంగా ఆందోళన

కోలారు, న్యూస్‌టుడే : మాలూరు వద్ద టోల్ సిబ్బంది కన్నడలో మాట్లాడడం లేదని, ప్రశ్నిస్తే అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. నేను భారతీయుడ్ని. నాకు వచ్చిన, ఇష్టమైన భాషలోనే మాట్లాడతానని అక్కడి సిబ్బంది ఒకరు చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. దీంతో కన్నడ యువ వేదికె సభ్యులు టోల్‌గేటు వద్దకు వెళ్లి ధర్నాకు దిగారు. గతంలో వ్యాఖ్యలు చేయించిన సిబ్బందితో 'జై కర్ణాటక' అని నినాదాలు చేయించారు. కన్నడ భాషను నేర్చుకుంటానని అతనితో చెప్పించారు. ఆందోళనకు వేదికె నాయకుడు చేతన్ సూర్య నేతృత్వం వహించారు.

మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

రామనగర, న్యూస్‌టుడే : కన్నడ బిగ్‌బాస్ వ్యాఖ్యాత, నటుడు సుదీప్, రియాల్టీషోలో పాల్గొన్న నటి అశ్వినిగౌడపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు అందింది. మరో పోటీదారురాలు రక్షితా శెట్టితో వారిద్దరూ అనుచితంగా ప్రవర్తించారని సంధ్యా పవిత్ర అనే మహిళ మొదట బిడది ఠాణాలో ఫిర్యాదు చేసింది. అక్కడ ఫిర్యాదు చేయడంతో సుదీప్ అభిమానులు తనను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపిస్తూ మరో ఫిర్యాదును పోలీసులకు అందించింది. వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్‌కు ఆమె శుక్రవారం ఫిర్యాదు చేసింది.

కీచులాటలతో.. చివరికి ప్రాణాలకే ముప్పు

దావణగెరె, న్యూస్‌టుడే: దావణగెరెలో గురువారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో ప్రియ (21) అనే యువతి మరణించగా, ఆమె స్నేహితుడు యోగేశ్ (21) తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరూ స్థానిక కళాశాలలో విద్యార్థులు. తమ స్నేహితులతో కలిసి ఒక ఢాబాలో భోజనానికి వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో ప్రియ, యోగేశ్ గొడవ పడ్డారు. గొడవ తీవ్రమైన సమయంలో వారి వాహనం అదుపుతప్పి కిందపడింది. తలకు తీవ్ర గాయాలైన బాధితురాలు అక్కడికక్కడే మరణించగా, యోగేశ్‌ను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

పెద్దలకు అవగాహన శిబిరం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : సీనియరు సిటిజన్ల కోసం కోసం ఎంజీ రోడ్డులోని సెయింట్ జోసెఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆవరణలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని వయో వికాస్ ఆర్గనైజేషన్ ప్రతినిధి జాయ్స్ కురియన్ తెలిపారు. సంబంధిత ముందస్తు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వారికి డిజిటల్ అక్షరాస్యత, సైబర్ సురక్షత కార్యశాల, ఉచిత ఆరోగ్య పరీక్షలు, న్యాయ సేవలు, మార్గదర్శక కార్యశాలలను నిర్వహిస్తారు. సీనియర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయక ఆటలు, కళా ప్రదర్శనలు, చర్చలు, చర్చాగోష్ఠులు ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు వరకు కొనసాగుతాయి. వేర్వేరు రంగాలకు చెందిన క్రిస్ గోపాలకృష్ణ, డాక్టర్ దేవిశెట్టి తదితరులు కార్యక్రమంలో పాల్గొనేవారికి సందేశాన్ని ఇస్తారని, నిర్వాహకులు ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ముందస్తు కార్యక్రమంలో పాల్గొన్న సీనియరు సిటిజన్లు

అయ్యప్ప భక్తుడికి చేదు అనుభవం

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : ఎన్‌ఆర్ పుర తాలూకా బాళెహొన్నూరు పరిధి కడ్లెమక్కి ప్రభుత్వ పీయూ కళాశాలకు అయ్యప్ప మాల వేసుకుని వచ్చిన విద్యార్థిని పాలక మండలి అడ్డుకుంది. కళాశాలకు మాల వేసుకుని రావడం సరికాదని స్పష్టం చేసింది. అన్ని కులాలు, మతాలు సమానమని పేర్కొంటున్న కళాశాలకు రావాలంటే సమవస్త్రాలు ధరించి రావాలని, నల్లని దుస్తులు, మాలను సంచిలో పెట్టుకుని, తరగతి వేళలు పూర్తయిన అనంతరం వాటిని ధరించుకోవచ్చని సూచించి, అతన్ని ఇంటికి పంపించింది.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

డిసెంబరు 14న రచయిత్రుల సంఘం ఎన్నికలు

నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న నిర్మల, మద్దతుదారులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : కర్ణాటక రచయిత్రుల సంఘం ఎన్నికలు డిసెంబరు 14న శంకరపురంలో జరుగనున్నాయి. ఇప్పటి వరకు డాక్టర్ ఎల్.హెచ్ పుష్ప అధ్యక్షురాలిగా సేవలందించారు. అధ్యక్ష స్థానానికి డాక్టర్ ఆర్.సునందమ్మ, డాక్టర్ నిర్మల ఎలిగార్ నామపత్రాలను దాఖలు చేశారు. నిర్మల ఎలిగార్ తుమకూరుకు వెళ్లి రచయిత్రులను కలిసి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి లీలాదేవి ఆర్.ప్రసాద్, జాతీయ పాత్రికేయ సంఘం కార్యదర్శి కె.శాంతకుమారి పాల్గొన్నారు.

ఐదు నగర పాలికెల్లో 369 వార్డుల ఏర్పాటు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ఐదు నగర పాలికెల్లో 369 వార్డులతో కూడిన ఆఖరి నోటిఫికేషన్‌ను రాష్ట్ర నగరాభివృద్ధి శాఖ విడుదల చేసింది. ఐదు నగర పాలికెల వార్డుల సరిహద్దులపై ప్రజల నుంచి అభ్యంతరాలను ఆహ్వానించింది. పెరిగిన వార్డులపై కొందరు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని వార్డుల ఆఖరి నోటిఫికేషన్ విడుదల చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. 2011 జనాభా ఆధారంగా వార్డులను విభజించారు. బెంగళూరు కేంద్ర నగరపాలికెలో 63, బెంగళూరు దక్షిణ నగర పాలికెలో 72, బెంగళూరు ఉత్తర నగర పాలికెలో 72, బెంగళూరు పడమటి నగర పాలికెలో 112, బెంగళూరు తూర్పు నగర పాలికెలో 50 వార్డులు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

హోసూరు కబుర్లు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు-బాగలూరు రోడ్డు జీ.మంగలం గ్రామంలోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో వివిధ రాష్ట్రాలకు చెందిన పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రధానోపాధ్యాయుడు సి.రాజప్ప నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం హోసూరులోని శ్వేష పాఠశాల యాజమాన్యాన్ని కలిసి ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఉపకరణాలు సమకూర్చాలని అభ్యర్థించారు. స్పందించిన యాజమాన్యం శుక్రవారం ప్రభుత్వ పాఠశాలకు వచ్చి లక్ష రూపాయల విలువైన బ్యాగులు, చాపలు, ఉపకరణాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు వసంత్, మహదేవన్, ప్రతాప్, గీతా, పోషకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

23న వీరభద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు సమీపం డెంకణీకోట మార్గంలోని నాగొండపల్లి గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి ఆలయం మూడో వార్షికోత్సవాన్ని ఈ నెల 23న వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు ఎస్.ఎం.భద్రేగౌడ, బి.మంజునాథ, శ్రీరామకోటి రామణ్ణ తెలిపారు. 22న రాత్రి గణపతి పూజ, గంగ పూజ, నవగ్రహ పూజలు, హోమం జరుగుతుందన్నారు. హోసపురం మఠం పీఠాధిపతి కరిబసవ రాజేంద్రస్వామీజీ, నాగసంద్రం జంగమ మఠ సిద్ధలింగ స్వామీజీ, శ్రీక్షేత్ర గుమ్మళాపుర శివానంద శివాచార్య స్వామీజీ, బళ్లి మఠం పంచాక్షరి సంస్థాన శివాచార్య స్వామీజీ, హోసూరు కైవార నారేయణ తాత మఠ పీఠాధిపతులు వెంకటేశ్వరస్వామీజీ విచ్చేస్తారన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోకి ఏనుగుల మంద

హోసూరు, న్యూస్‌టుడే : బన్నేరుగట్ట అడవుల నుంచి జవళగిరి అడవి ద్వారా డెంకణీకోట, హోసూరు గ్రామీణ ప్రాంతాల్లోకి 50 ఏనుగులు మంద ప్రవేశించింది. తెల్లవారుజామున, చీకటి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. శ్యానమావు, బీర్జేపల్లి, హుడే దుర్గం, కొత్తపల్లి, జెన్నూర్, కొమ్మేపల్లి, నాయకనపల్లి, రామపురం, అలియాలం, పోడూరు తదితర గ్రామాల ప్రజలను హెచ్చరిస్తున్నారు. అటవీ శాఖ సిబ్బంది ఏనుగులను పేరండపల్లి, శ్యానమావు అడవులకు తరలించడానికి యత్నిస్తున్నారు.

గ్రామ సమీపంలో సంచరిస్తున్న ఏనుగులు

కుర్మానిపల్లిలో కర్ణాటక పోలీసుల తనిఖీలు

● ఓ ఇంట్లో రూ.5 కోట్లు స్వాధీనం..!

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే : బెంగళూరులో జరిగిన ఓ ఏటీఎం చోరీ కేసులో కర్ణాటక పోలీసులు కుప్పం మండలం కుర్మానిపల్లిలో శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో గ్రామానికి చెందిన నవీన్ ఇంట్లో భద్రపరిచిన రూ.5 కోట్ల నగదును కర్ణాటక పోలీసులు స్వాధీనం చేసుకుని ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు.

పాదచారి మార్గాలపై అడ్డంకులు తొలగించాలి

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : పాదచారి మార్గాలపై విద్యుత్తు కేబుళ్లు, టెలికం కేబుళ్ల అడ్డంకులను తొలగించి ప్రజలు సంచరించేందుకు వీలు కల్పించాలని బెంగళూరు కేంద్ర నగర పాలికె కమిషనర్ రాజేంద్రచోళన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఇబ్బలూరు హలసూరు, దొమ్మలూరు, ఇందిరానగర, న్యూతిప్పసంద్ర తదితర ప్రాంతాల్లో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. పాదచారి మార్గాల్లో వేసిన విద్యుత్తు పెద్ద కేబుళ్లను తొలగించి ప్రజలు సంచరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాదచారి మార్గాలు ఇరుకుగా ఉంటే ప్రజలు రహదారులపై నడవాల్సి వస్తుందని, దీంతో ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా రహదారుల్లో సంచరించే విధంగా ఆక్రమణలను తొలగించాలని తెలిపారు.

విద్యుత్తు కేబుళ్లను పరిశీలిస్తున్న కమిషనర్ రాజేంద్రచోళన్, తదితరులు

పనుల్లో నాణ్యత లేకుంటే చర్యలు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలో జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత గుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చీఫ్‌కమిషనర్ మహేశ్వరరావు హెచ్చరించారు. గురువారం అర్ధరాత్రి శేషాద్రిపురం, గాంధీనగర తదితర ప్రాంతాల్లో సాగుతున్న సిమెంట్ రహదారి పనులను ఆయన పరిశీలించి నాణ్యతపై వాకబు చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో సాగుతున్న సిమెంట్ రహదారి పనులను ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిమెంట్‌దారుల వల్ల సంచార రద్దీ అధికమైతే రావడంతో పాటు గుంతల రహితంగా మారుతాయని తెలిపారు. నగరంలో గుర్తించిన ప్రాంతాల్లో సిమెంట్ రహదారులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అధికారులతో చర్చిస్తున్న చీఫ్‌కమిషనర్ మహేశ్వరరావు

మధుగిరిలో ఉప లోకాయుక్త తనిఖీ

తుమకూరు, న్యూస్‌టుడే : ఉప లోకాయుక్త, న్యాయమూర్తి బి.వీరప్ప శుక్రవారం ఉదయం మధుగిరిలోని బస్టాండ్, ఆసుపత్రి, వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాల్లో సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. బస్టాండ్‌లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్సులు సకాలంలో రాకపోవడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడానికి ఆలస్యం అవుతోందని విద్యార్థులు న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. బస్సు సౌకర్యాలు మెరుగుపరచాలని, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. దుకాణాల్లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడారు. మురుగునీటి ప్రవాహం చూసి వెంటనే శుభ్రం చేయించాలని వైద్యులను ఆదేశించారు. ఆర్‌టీఓ కార్యాలయానికి వెళ్లి పరిశీలించారు. కూరగాయల మార్కెట్‌లో తాగునీరు, శౌచాలయం, రైతుల సౌకర్యాలపై ఆరా తీశారు. లోకాయుక్త కార్యాలయం ప్రతినిధి అరవింద, జిల్లా లోకాయుక్త అధికారి లక్ష్మీనారాయణ, మధుగిరి ఏసీ గోటూరు శివప్ప, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు న్యాయమూర్తి వెంట ఉన్నారు.

ఆసుపత్రిని పరిశీలించి వస్తున్న న్యాయమూర్తి, అధికారులు

ముగిసిన కార్తిక దీపోత్సవాలు

తుమకూరు, న్యూస్‌టుడే : సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి మఠాలు దారిదీపాలవుతాయని సీనియర్ నటి శృతి అభిప్రాయపడ్డారు. చిక్కనాయకనహళ్లి తాలూకా హందనకెరె గ్రామంలోని గోడేమరదమ్మ దేవాలయంలో జరిగిన కార్తీకదీపోత్సవం, పూజల్లో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిలోను దేవుడున్నాడని, ఆదేవుణ్ని చూడాలని మనకు సహకరించేది మఠాలు, గురువులే అన్నారు. రాత్రి జానపద కళా బృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రముఖులు వేదమూర్తి రుద్రారాధ్య స్వామీజీ, చలనచిత్ర డైరెక్టర్ శ్యామ్, ప్రతినిధులు రమ్య, దయానంద్ సాగర్, రంగేగౌడ, రేవణ్ణ, బసవరాజు, రాజశేఖర్, యోగీష్, గవిరంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న శృతి, తదితరులు

వేరుసెనగ జాతర ముగిసింది

జాతర నిండా జనాలే

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చారిత్రక బసవనగుడి వేరుసెనగ జాతర శుక్రవారం ముగిసింది. గతంలో ఈ జాతర కార్తికమాసం చివరి సోమవారం, మంగళవారం రెండు రోజులు మాత్రమే ఉండేది. ఈ సారి వ్యాపారుల, ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం జాతరను ఐదురోజుల పాటు పొడిగించింది. 17 నుంచి 21వ తేదీ వరకు కొనసాగింది. రాజకీయ ప్రముఖులచే ఘనంగా ప్రారంభమైన జాతరలో మూడువేల దుకాణాలు వెలిశాయి. వస్తు సామగ్రి, తినుబండారాల దుకాణాలు యాత్రికులతో కిటకిటలాడాయి. ఈ సారి మంచి లాభాలు వచ్చినట్లు వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి వ్యాపారి లాభాల పంటలను సంచుల్లో నింపుకొని వెళుతున్నారు. వేరుసెనగ వ్యాపారం బాగా జరిగినట్లు వ్యాపారులు వెల్లడించారు. పదులక్ష మందికి పైగా యాత్రికులు జాతరను సందర్శించినట్లు చెపుతున్నారు. కృత్రిమపూలు, వస్త్రాలు, గృహపరికరాలు, శృంగార సాధనాలు, కృత్రిమ ఆభరణాలు, శీతలపానీయాల దుకాణాలు, నోరూరించి బోండా, బజ్జీ, పకోడా, వడలు తదితర హోటళ్ల మంచి రుచులనే అందించాయి. ఐదు రోజుల పాటు దొడ్డగణపతి, బసవన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రోడ్డు, భవనాలు, వృక్షాలు రంగురంగుల విద్యుత్తు దీప కాంతుల్లో మెరిశాయి. జాతర అధికారికంగా ముగిసినప్పటికీ మరో రెండు రోజులు కొనసాగుతుంది.

దుకాణాల వద్ద జనసందోహం

నిధులు మిగలకుండా జాగ్రత్త వహించాలి

మొక్కకు నీరుపోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అశోక్, అధికారులు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వినియోగించుకోవాలని, సకాలంలో ఖజానాకు బిల్లులు చేర్చి నిధులు వృథాకాకుండా చూడాలని జిల్లా ఖజానా అధికారి అశోక్ సూచించారు. శుక్రవారం జడ్పీ సభాభవనంలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి నూతన ఖజానా-2, హెచ్‌ఆర్‌ఎంఎస్-2 సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే విధానంపై శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి నాలుగు నెలలు వ్యవధి ఉందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు వీరేశ్, బోరయ్య, వీరభద్రయ్య, అమరనాథ్, ఎంఎస్ న్యామతి పాల్గొన్నారు.

వసతి సదుపాయాలు కల్పిస్తాం

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : సర్వజ్ఞ నగరలోని మురికివాడల్లో ఉంటున్న 457 కుటుంబాలకు పక్కా ఇళ్లను నిర్మించడానికి చర్యలు చేపట్టామని గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్ వెల్లడించారు. నియోజకవర్గంలో మంత్రి కేజే జార్జ్‌తో కలిసి ఆయన పలు కాలనీలను పరిశీలించారు. కర్ణాటక గృహ నిర్మాణ మండలి సహకారంతో జానకి రామ లేఅవుట్‌లో ఇప్పటికే 684 నివాసాలు ఉన్న సముదాయం పనులు చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు. కాచరకనహళ్లిలోని మురికివాడలోని 457 గుడిసెలు ఉన్న ప్రాంతంలో స్థానికులతో మాట్లాడి సమస్యలను ఆలకించారు. సాధ్యమైనంత త్వరలో పక్కా ఇళ్లను నిర్మించి ఇస్తామని వారికి భరోసా ఇచ్చారు.

రాష్ట్ర బిలియడ్స్, స్నూకర్ విజేతలు



హర్షితాభావి

నటాషా చేతన్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక బిలియడ్స్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర ర్యాంకింగ్ జూనియర్ మహిళల బిలియడ్స్‌లో హర్షితాభావి, స్నూకర్ పోటీల్లో నటాషా చేతన్ విజేతలుగా నిలిచారు. బిలియడ్స్ ఫైనల్స్‌లో హర్షితాభావి 2-0 స్కోర్‌తో తేజనారెడ్డిపై విజయం సాధించింది. స్నూకర్ తుదిపోరులో నటాషా చేతన్ 2-0 స్కోర్‌తో సమీక్షాదేవన్‌పై గెలుపొందింది.

ముగిసిన అంతర కళాశాలల క్రీడోత్సవాలు

జ్ఞాపికను అందుకుంటున్న అనురాధారాణి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని రాజీవ్‌గాంధీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడు శివశరణ్‌శెట్టి పిలుపునిచ్చారు. అంతర కళాశాలల వార్షిక క్రీడోత్సవాల్లో ఆళ్వాస్ క్రీడాకారులు పురుష, మహిళల విభాగాల్లో బహుమతులు దక్కించుకున్నారు. స్వరాజ్ మైదానంలో ముగిసిన పోటీల్లో బెంగళూరు గంగోత్రి నర్సింగ్ కళాశాలకు చెందిన బెనడిక్ట్, ఆళ్వాస్ కళాశాలకు చెందిన అనురాధారాణి ఉత్తమ అథ్లెట్స్‌గా వ్యక్తిగత ప్రశస్తులు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖులు అనీల్‌జోసెఫ్, జయకుమార్, వినయ్‌ఆళ్వా.యతికుమారస్వామి, వనితాశెట్టి, అవినాష్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్రీడా తరంగం

24 నుంచి ఖేలో ఇండియా క్రీడలు

రమేశ్, నవీన్ జోసెఫ్‌లతో క్రీడాకారులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : రాజస్థాన్‌లో ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్న ఐదో ఖేలో ఇండియా క్రీడల్లో పాల్గొంటున్న బెంగళూరు నగర విశ్వవిద్యాలయం క్రీడాకారులకు ఉప కులపతి బి.రమేశ్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయం తరపున 35 మంది హాకీ, ఈత, షూటింగ్, వెయిట్ లిఫ్టింగ్, కత్తి, ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు నవీన్‌జోసెఫ్, బి.రమేశ్, విజయలక్ష్మి, శివశంకర్, మహమ్మద్ పాల్గొన్నారు.

విజేతలకు పురస్కారాలు, జ్ఞాపికల పంపిణీ

గోవిందరాజు, చేతన్ తదితరులతో విజేతలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కంఠీరవ క్రీడాప్రాంగణంలో జరిగిన రాష్ట్ర బాస్కెట్‌బాల్ ఫైనల్ పోటీల్లో బ్యాంక్ ఆఫ్ బరోడా జట్టు 88-85 పాయింట్ల తేడాతో యంగ్ ఒరియన్స్‌పై గెలుపొంది ఛాంపియన్‌గా జ్ఞాపికను అందుకొంది. విజేత జట్టు రూ.50 వేలు, రన్నర్‌అప్ జట్టు రూ.25 వేల నగదు పురస్కారాలను అందుకొన్నాయి. ముగింపు వేడుకల్లో ఎమ్మెల్సీ, కర్ణాటక ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు కె.గోవిందరాజు, ఐపీఎస్ అధికారి సౌమెందు ముఖర్జీ, క్రీడాశాఖ కమిషనర్ ఆర్.చేతన్, సంఘం ఉపాధ్యక్షుడు ఆర్.రాజన్, మాజీ ఒలింపియన్ జి.దిలీప్, ప్రకాష్ విజేతలకు జ్ఞాపికలు, నగదు బహుమతి ప్రదానం చేశారు.

జిల్లా స్థాయి చదరంగం పోటీలు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చదరంగంతో మానసిక ఆలోచన స్థాయి, ఏకాగ్రత, విశ్లేషాత్మక మనస్తత్వం, జ్ఞాపకశక్తి పెరుగుతాయని జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణాధికారి నవీన్‌భట్ పేర్కొన్నారు. గాంధీభవన్‌లో గ్రామీణ బాలలు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చదరంగం పోటీలు 'చతుర ఆటగాళ్ల ఉత్సవ్'ను ప్రారంభించి మాట్లాడారు. ఈ ఉత్సవంలో చదరంగం, క్యారమ్ క్రీడలను నిర్వహించారు. విజేతలకు ప్రమాణ పత్రాలు, ప్రోత్సాహకాలను అందజేశారు. జిల్లా పంచాయతీ సహాయ కార్యదర్శి మునిరాజు, ప్రతినిధులు అతిక్ పాషా, నాగమణి, రమేశ్, జయలక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో అధికారులు, శిక్షకులు

పోలీసుల కృషి ఘనం

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు జిల్లా పోలీసులు నెల రోజుల వ్యవధిలో ఎనిమిది కేసులు ఛేదించి 10 మందిని అరెస్టు చేసి బంగారు ఆభరణాలు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కోలారు రూరల్, గల్‌పేట, మాలూరు స్టేషన్ల పరిధిలో స్వాధీనం చేసుకున్న సొత్తును ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నిఖిల్ సొంతదారులుకు అందజేశారు. గత వారం ముళబాగిలులో రూ.కోటి విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని, గల్‌పేట పరిధిలో ద్విచక్రవాహనాలు, కోలారు పరిధిలో ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఛేదించిన సిబ్బందికి బహుమతులు అందజేశారు.

25 కిలోల గంజాయి స్వాధీనం

కొయ్యూరు, న్యూస్‌టుడే : అల్లూరి సీతారామరాజు జిల్లా చీడిపాలెం కూడలి వద్ద 25 కిలోల గంజాయిని కొయ్యూరు పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించామని ఎస్సై కిశోర్‌వర్మ తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ నుంచి కర్ణాటకకు తరలిస్తున్న గంజాయి గుర్తించామని చెప్పారు. వారి వద్ద నుంచి 2 బైకులు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. జీకేవీధి మండలం ఆర్‌వీనగర్‌కు చెందిన గొల్లూరి నాగు, గెమ్మెలి రాజేష్, కర్ణాటక రాష్ట్రం మాలూర్ పట్టణానికి చెందిన శరవణ్, శంకర్, ఒడిశాలోని మల్కాన్‌గిరికు చెందిన పబిత్రఖరా, సీఆర్ సురేష్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు.

స్వాధీనం చేసుకున్న గంజాయితో కొయ్యూరు ఎస్సై కిశోర్‌వర్మ, పోలీసులు

క్రైం కార్నర్

గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడి మృతి

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని హొసదుర్గ గ్రామానికి చెందిన రైతు, కాంగ్రెస్ నాయకుడు రాధాకృష్ణ (48) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. పొలంలో పంటకు మందు పిచికారి చేసి మధ్యాహ్నం ఇంటికొచ్చి భోజనం తినడానికి కూర్చొని కుప్పకూలిపోయాడు. బంధువులు వెంటనే వై.ఎన్.హొసకోట ఆసుపత్రికి తరలించగా పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యుడు నిర్ధారించారు. మృతుడికి భార్య వరలక్ష్మి, కుమార్తెలు గౌతమి, కావ్య, శృతి, ఒక కుమారుడు మౌర్య ఉన్నారు. రాధాకృష్ణ మృతికి తాలూకాలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, వాల్మీకి నాయకులు సంతాపం ప్రకటించారు.

ఒకే రాత్రి మూడు దుకాణాల్లో చోరీలు

పావగడ : పట్టణం కొత్త బస్టాండ్ ప్రాంతంలో గురువారం రాత్రి మూడు దుకాణాల్లో దుండగులు పడి దోచుకున్నారు. అశ్విన్ మార్కెటింగ్ దుకాణంలో రూ.2.50 లక్షల నగదు, ఆర్.ఎస్.మెగా హోల్‌సేల్ దుకాణంలో రూ.80 వేలు దోచేశారు. మరో దుకాణంలో చొరబడినప్పటికి ఏమీ దొరక్క వెనుతిరిగి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దుకాణాలకు వేసిన పైకప్పు షీట్లను కత్తిరించి లోపలికి దిగి చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దుండగులు ముసుగులు ధరించి నగదు కౌంటర్లే లక్ష్యంగా నగదు దోచుకెళ్లిన దృశ్యాలు సీసీ ఫుటేజీల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం సంఘటనా స్థలాన్ని పోలీసులు స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రూ.9.30 లక్షల సొత్తు జప్తు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఇంటి తలుపులను పగలుకొట్టి చోరీ చేసి పరారైన నిందితుడిని వైట్‌ఫీల్డ్ పోలీసులు అరెస్టు చేసి దొంగిలించిన లక్ష రూపాయలు నగదుతో పాటు రూ.9.30 లక్షలు విలువైన బంగారు నగలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పట్టందూరు అగ్రహారలో ఇంట్లో దొంగతనం జరిగిన గంటలోగా నిందితుడు మంజునాథ్‌ను పోలీసులు అరెస్టు చేసి దొంగిలించిన సొత్తును వశపరుచుకున్నారు.

క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇద్దరి అరెస్టు

● రూ.10.56 లక్షల స్వాధీనం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న కేసులో పరారీలో ఉన్న ఇద్దరు ప్రధాన నిందితులను ప్రొద్దుటూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.10.56 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం డీఎస్పీ భావన వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య అలియాస్ వీర శంకర్, కాశినాయన మండలం నాయునిపల్లికి చెందిన అర్ల చంద్రయాదవ్‌లు వరుసకు మామా అల్లుడు. బెంగుళూరులో పీజీ హాస్టల్ నిర్వహిస్తున్నారు. సుమారు ఏడాది నుంచి రాయల్‌బుక్365.కామన్.ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఈ నెల 5న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు లోతుగా విచారించడంతో వీరి పాత్ర బయట పడింది. దీంతో నిఘా ఉంచి పరారీలో ఉన్న వారిని అరెస్టు చేశారు.

శ్రీకృష్ణా విద్యాసంస్థలో రాజ్యోత్సవ వేడుకలు

బెంగళూరు (సాంస్కృతికం) : నగరంలోని శ్రీకృష్ణా విద్యాసంస్థలో సంస్థ ఛైర్మన్ రుక్మాంగదనాయుడు, జానపద గాయకుడు అప్పగెరె తిమ్మరాజు నేతృత్వంలో రాజ్యోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. అప్పగెరె తిమ్మరాజు ధ్వజారోహణ చేశారు. కన్నడ భాషను సంరక్షించే బాధ్యత విద్యార్థులపై ఉందని గుర్తుచేశారు. రుక్మాంగదనాయుడు మాట్లాడుతూ పోషకులు, గురువులను గౌరవించే సంస్కృతిని పెంపొందించుకోవాలని సూచించారు.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, HINDUPUR.
E.P.No. 6/2023 in O.S. 86/2012

Between :-
S.Krishna Naik ... Decree Holder
And
Smt. R.Savithabai and Others ... J.Debtors

NOTICE TO THE J.Drs. 1 and 4:
J.Dr.No-1) Smt. R.Savithabai D/o Late Revoji Rao W/o Rajasekhar, 2ND Road, Ayyappa Devasthana, Lakshminarayanapuram, Bangalore.
J.Dr. No.4) Sunithabai W/o Late Sivaji Rao, Hussainpura, Gowribidanur, Chikkaballapur-District.
Please take notice the above matter has been posted to your appearance either through your advocate or in person on 28-11-2025 at 10.30 A.M., at the above court premises, failing to appear the matter will be decided in your absence by the honourable court..
// By Order of the Court //
K.SATYANARAYANA, Advocate,
Sri Balajinagar, Hindupur-515201.
Cell: 9440259524

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : నిత్యం నగరాన్ని శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని చిక్కబానువార పురసభ ముఖ్యాధికారి ఎస్.మంజునాథ్ తెలిపారు. పురసభ పరిధిలో పనిచేస్తున్న పౌరకార్మికులను ఆయన సత్కరించి మాట్లాడారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం నుంచి గ్లౌజులు, హెల్మెట్లు, మాస్కులు, టోపీలు సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు చిక్కణ్ణ, రవీశ్, పురసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు ఇస్తున్న మంజునాథ్, చిక్కణ్ణ తదితరులు

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ ఇళ్లలోని పొడి, తడి చెత్తను వేరు చేసి పౌరకార్మికులకు అందజేయాలని విద్యాసమితి మాజీ అధ్యక్షుడు కె.నాగభూషణం పేర్కొన్నారు. అబ్బిగెరె యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్, సహాస్ సహకారంతో మహిళలకు డబ్బాలను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు. కంపెనీ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రతినిధులు కె.సి.వెంకటేశ్, కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

డబ్బాలను అందజేస్తున్న నాగభూషణం, వెంకటేశ్, తదితరులు

ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వస్తారని, వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్. మునిరాజు సిబ్బందికి సూచించారు. దాసరహళ్లిలోని నేలమహేశ్వరమ్మ వార్డులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సంబంధీకులతో మంచిగా వ్యవహరిస్తూ సేవాభావంతో పనిచేయాలన్నారు. మాజీ కార్పొరేటర్ ఉమాదేవి నాగరాజు, భాజపా నాయకులు బి.టి.శ్రీనివాస్, ఎం. మునిరాజు, నాగన్న, హేమచలరెడ్డి, యతీష్, వైద్యులు, నర్సులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, తదితరులు

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

నినాదాలు చేస్తున్న విద్యార్థులు

ఆదేశాలు రద్దుచేయాలని నిరసన

రాయచూరు: నూతన తరహా సరస్వతీ నిలయాలు స్థాపించాలన్న సర్కారు ఆదేశాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక టిప్పు సుల్తాన్ ఉద్యానవనంలో ధర్నాకు దిగారు. ఆందోళనలో ఏఐడీఎస్‌ఓ రాష్ట్ర కార్యదర్శి మండలి సభ్యుడు కల్యాణకుమార్ మాట్లాడుతూ తొలి దశలో 700 విద్యాలయాలను ప్రారంభించే ప్రక్రియ మొదలైందని, ఇది కార్యరూపంలోకి వస్తే మూడు నుంచి ఐదు కిలోమీటర్ల లోపు ఉన్న ప్రస్తుత పాఠశాలలు విలీనం అవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు బసవరాజ్, నందగోపాల్, శివకుమార్, శ్రీకాంత్, వీరేశ్, సమీర్ పాల్గొన్నారు.

సంబరాలకు తెర

రాజధాని నగర సంప్రదాయాల వేదిక.. బసవనగుడిలో వారం రోజులపాటు కొనసాగిన 'వేరుసెనగ జాతర'కు శుక్రవారం తెరపడింది. బసవేశ్వరుడు, గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం.. భక్తులు బసవనగుడి వీధుల్లో వెలసిన దుకాణాల్లో వివిధ రకాల వేరుసెనగలను కొనుగోలు చేస్తున్న దృశ్యం.

–న్యూస్‌టుడే, బెంగళూరు సాంస్కృతికం

కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ ఆందోళన

రాయచూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన కార్మిక వ్యతిరేకంగా ఉన్న నాలుగు చట్టాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ శనివారం ఆందోళన నిర్వహిస్తామని ఏఐయూటీయూసీ జిల్లా ప్రతినిధి మహేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని టిప్పు సుల్తాన్ ఉద్యానవనంలో ఉదయం 11 గంటలకు ఆందోళన మొదలవుతుందని తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నారు.

సూచనలు చేస్తున్న అదనపు పాలనాధికారి శివానంద

రైతన్నలకు.. వెన్నుదన్ను

నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయం 17వ సంస్థాపన దినోత్సవం

రాయచూరులోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల

రాయచూరు వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం..సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పొలాల ముంగిట చేర వేస్తూ, నూతన పరిశోధనల పట్ల ఆసక్తి కలిగిన ఔత్సాహికులకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. నాణ్యమైన వ్యవసాయ బోధనలకు ప్రాధాన్యమిస్తోంది. మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వర్సిటీలో జరిగిన కార్యక్రమాలకు హాజరయ్యారు.

రాయచూరు, న్యూస్‌టుడే: 2008 నవంబరు 22న వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం..స్వతంత్ర వర్సిటీగా అవతరించింది. అంతవరకూ ధార్వాడ వర్సిటీ ప్రధాన కేంద్రం పరిధిలో ఉండేది. అప్పటి సీఎం యడియూరప్ప చొరవతోనే స్వతంత్ర హోదా దక్కింది. శనివారం 17వ వసంతంలోకి అడుగు పెట్టనుంది. ప్రేక్షక సభా భవనంలో సంస్థాపన దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ప్రారంభిస్తారు. రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రితీష్ కుమార్ సింగ్, ఉద్యానవనాల, పట్టు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఇక్బాల్, విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ హనుమంతప్ప పాల్గొంటారు. గత 16 ఏళ్లలో ఎన్నో విజయాలు సాధించి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది.

విశ్వవిద్యాలయం పరిధిలో..

కల్యాణ కర్ణాటక ప్రాంతంలోని రాయచూరు, యాదగిరి, కలబురగి, బీదర్, కొప్పళ, విజయనగరం, బళ్లారి జిల్లాలు ఈ వర్సిటీ పరిధిలో వస్తాయి. రాయచూరు, భీమరాయనగుడి (యాదగిరి), కలబురగి, గంగావతి, హగరి(బళ్లారి)లో బీఎస్సీ వ్యవసాయ కళాశాలలు ఉన్నాయి. రాయచూరులో వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల, 15 స్నాతకోత్తర కోర్సులు, 14 విషయాలపై పీహెచ్‌డీ చేసేందుకు విభాగాలను నెలకొల్పారు. రాయచూరు, హగరి, భీమరాయనగుడి, బీదర్‌లో డిప్లొమో కళాశాలలు నడుస్తున్నాయి. పరిశోధనల విస్తృతి కోసం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఇక్రిశాట్, సిమిట్, ఇర్రి, సీఎస్ఐఆర్, బార్క్ సంస్థల్లో సేవలందించిన, పేరుగాంచిన వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను గౌరవ అతిథులుగా నియమించుకుంది. 35 విశ్వవిద్యాలయాలు పరిశోధనలకు సహకరిస్తున్నాయి. నవంబరు 2022లో రెండు జాతీయ సమ్మేళనాలు నిర్వహించారు.

సాధించిన ఘనతలు..

ఉపకులపతి హనుమంతప్ప

వరి సాగుకు నీటి వినియోగం అధికం. ఈ వర్సిటీ స్వల్పంగా నీరు అవసరమయ్యే నేరు వరి విత్తు పద్ధతిని ప్రోత్సహిస్తుంది. ఈ విధానంలో లక్ష హెక్టార్లకు పైగా సాగవుతోంది. వరి, జొన్న, పెసలు, మినుములు, సూర్యకాంతి నూతన వంగడాలను వర్సిటీ పరిశోధకులు ఆవిష్కరించారు. సేద్యానికి ఉపకరించేలా 537 సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేశారు. ఏటా ఉత్తమ రైతులు, ఉత్తమ మహిళా రైతులకు పురస్కారాలను ప్రదానం చేస్తోంది. సంస్కరణలు, ఆహార సాంకేతికత, మొక్కల తెగుళ్లను తట్టుకునే శక్తి సాంకేతికతకు సంబంధించి ఐదు పేటెంట్లు దక్కాయి.

రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు పాలనాధికారి శివానంద అధికారులను నిర్దేశించారు. జిల్లా పాలనాధికారి సభా భవనంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించిన శివానంద మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు పుస్తక ప్రదర్శనలు పెట్టాలని, జాతాలు నిర్వహించాలని కోరారు. రాయచూరు అంబేడ్కర్ కూడలి నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభించి ప్రముఖ వీధుల మీదుగా రంగమందిరం వరకు నిర్వహించాలని సూచించారు. రాజ్యాంగంపై అవగాహన ఉన్న నిపుణులతో ఉపన్యాసాలు ఇప్పించాలని, వర్క్ వేదికలు, చిత్రకళ పోటీలు పెట్టి విజేతలకు బహుమతులను ప్రదానం చేయాలన్నారు.

వేతన బకాయిలు చెల్లించరూ!

అధికారిణికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లాలో తుంగభద్ర ఉప కాల్వల పరిధిలో పని చేసే కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని 'తుంగభద్ర నీటిపారుదల కార్మికుల సంఘం' ప్రతినిధులు ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర సమితి అధ్యక్షుడు కె.నాగలింగస్వామి నాయకత్వంలో జిల్లా కార్మికశాఖ అధికారిణి ఆరతికి వినతిపత్రాన్ని అందజేశారు. యరమరస్, కల్మల, సిరివార, మాన్వి, హీరే కొట్నేకల్, మస్కి, సింధనూరు, జవళగేర, తుర్విహాళ్, రాజులబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్‌డీఎస్)లోని కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించనందున కుటుంబాల నిర్వహణ కష్టసాధ్యమైందని వాపోయారు. సకాలంలో జీతాలు ఇవ్వక టెండర్ నియమాలను ఉల్లంఘించిన గుత్తేదారు, అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి నెలా ఐదో తేదీ లోపు చెల్లించేలా సూచించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు అజీజ్ జాగీర్దార్, ప్రధాన కార్యదర్శి బసవరాజ్, ప్రతినిధులు భీమణ్ణ, జగదీశ్, నిసార్ అహ్మద్, జిలానీ పాషా పాల్గొన్నారు.

హరిదాసు సాహిత్యానికి వన్నె తెచ్చిన మహిపతి

చిత్రపటం వద్ద దీపాలు వెలిగించిన ప్రముఖులు

రాయచూరు, న్యూస్‌టుడే: సామాన్య జనాలను భక్తి మార్గం వైపు మళ్లించిన కాఖండకి మహిపతి గొప్ప ఆధ్యాత్మవేత్త, జ్ఞానయోగి అని శ్రుతి సాహిత్య మేళ అధ్యక్షుడు మురళీధర్ కులకర్ణి కీర్తించారు. నగరంలోని బయలు ఆంజనేయ దేవస్థానంలో గురువారం రాత్రి మహిపతి మధ్యారాధన కార్యక్రమం నిర్వహించారు. కీలకోపన్యాసం చేసిన కులకర్ణి.. పురందరదాస, విజయదాసుల తర్వాత హరిదాసు సాహిత్యానికి జీవం పోసిన దాస శ్రేష్ఠుల్లో కాఖండకి అగ్రగణ్యుడని తెలిపారు. కన్నడలోనే కాక ఉర్దూ, తెలుగు, మరాఠీ, హిందీ భాషల్లో అనేక సంకీర్తనలు రచించారని వివరించారు. కన్నడలోని 700, మరాఠీ, హిందీలో 300కు పైగా కృతులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. పాత్రికేయుడు జయకుమార్ దేశాయి ఉపన్యసిస్తూ ఆయన సాహిత్యం ఇతరులకు భిన్నమైందని తెలిపారు. ప్రముఖులు ప్రసన్న అల్లంపల్లి, ఇందిరాబాయి, సంగమ్, ఆదిత కరణం, నాగరత్న కులకర్ణి, ప్రకాష్ హుణసగి హాజరయ్యారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే దద్దలకు విజ్ఞప్తి చేస్తున్న ఉద్యోగులు

రాయచూరు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను శీఘ్రం పరిష్కరించాలని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని 'గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం' ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసింది. జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి డి.ఎస్.శరణబసవ నేతృత్వంలో శుక్రవారం రాయచూరు గ్రామీణ శాసనసభ్యుడు బసనగౌడ దద్దల్, ఎమ్మెల్సీ వసంతకుమార్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు ఇచ్చారు. పన్నుల వసూలుదారులు, క్లర్క్ కమ్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు, పారిశుద్ధ్య కార్మికులు, నీటి నిర్వహణ, కాపలా సిబ్బంది ఉద్యోగాలను శాశ్వతం చేయాలని, అంతవరకూ రూ.36 వేల వేతనాన్ని ఖరారు చేయించాలని కోరారు. పదవీ విరమణ చేసిన వారికి, విధి నిర్వహణలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.6 వేల పింఛను, రూ.10 లక్షల గ్రాట్యుటీ ఇచ్చేలా, బిల్ కలెక్టర్లకు గ్రేడ్-2 కార్యదర్శి, అకౌంటెంట్‌గా పదోన్నతులు కల్పించాలని సూచనలు చేయాలని కోరారు.

నర్సుల సేవలు వెలకట్టలేనివి

సభలో ప్రసంగిస్తున్న శ్రీనివాస్

రాయచూరు, న్యూస్‌టుడే: రోగులకు నర్సులు చేస్తున్న సేవలు అమోఘమని, నర్సింగ్ వృత్తి అమూల్యమైనదని నవోదయ విద్యా సంస్థల రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు శుక్రవారం ఎస్.ఆర్.హెగ్డే సభా భవనంలో స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తాడిపత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య రంగంలో నర్సులు లేకపోతే పరిస్థితిని ఊహించలేమన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవరచుకోవాలని కోరారు. డైరెక్టర్ విజయకుమార్ ప్రసంగిస్తూ అంతర్జాతీయంగా నర్సులకు డిమాండు పెరిగిందని తెలిపారు. ఉద్యోగాలు త్వరగా పొందేందుకు వృత్తి నైపుణ్యాన్ని వృద్ధి చేసుకోవాలని సలహా ఇచ్చారు. నర్సింగ్ ప్రిన్సిపల్ సుతానకుమారి మాట్లాడుతూ నవోదయలో నిపుణులైన అధ్యాపకులు పనిచేస్తున్నారని, మెరుగైన ప్రయోగశాలలు ఉన్నాయని వివరిస్తూ ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. నిర్వహణ నిర్దేశకుడు ఆచార్య సురేష్ బాబు, అకాడమిక్, పరిశోధన అభివృద్ధి నిర్దేశకుడు వి.ఆర్.ఎం.గుప్తా, ప్రిన్సిపల్లు దొడ్డయ్య, కౌశికరెడ్డి వేదికను అలంకరించారు.

ఎట్టకేలకు రహదారుల స్వచ్ఛత

ప్రధాన రహదారిపై దుమ్మును తొలగిస్తున్న యంత్రం

మాన్వి, న్యూస్‌టుడే: ఇటీవల జడివానకు అతలాకుతలం అయిన పట్టణంలో తాజాగా మరో సమస్య ఎదురైంది.. భారీ వర్షాలకు మెరక ప్రాంతాల్లోని మట్టి రోడ్డుపైకి కొట్టుకొచ్చింది. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న క్రమంలో మట్టి ఎండిపోయి దిబ్బగా ఏర్పడింది. గాలి దుమారం సమయంలో ఆ మట్టి మేటల నుంచి దూళి రేగుతుండడంతో పట్టణ ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.. స్థానికులు ఈ విషయమై మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యానాయక్‌ల దృష్టికి తెచ్చారు. కర్ణాటక రోడ్డు అభివృద్ధి నిగమం, రోడ్డు పనులు చేపట్టిన గుత్తేదారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తక్షణం రోడ్డుపై పేరుకుపోయిన దుమ్ము, మట్టి, వ్యర్థాలను తొలగించాలని సూచించారు. దీంతో గురువారం అర్ధరాత్రి పురపాలక సంఘం, రోడ్డు రవాణా శాఖ అధికారులు, పనుల గుత్తేదారులు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టారు.

చిత్రం.. భళారే సుచిత్రం!

వర్ణచిత్రాలను తిలకిస్తున్న వివిధ రంగాల ప్రముఖులు

పెన్సిల్‌తో తాను గీసిన చిత్రాన్ని తిలకించి మురిసిపోతున్న కళాకారిణి

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: ప్రకృతి, పర్యావరణం, ఆధ్యాత్మికం, గ్రామీణ, జానపద సంస్కృతి, వన్యజీవులు తదితరాల ఇతివృత్తంగా 19 మంది వర్ధమాన కుంచె కళాకారులు గీసిన వర్ణచిత్రాల ప్రదర్శన నగరంలో బసవనగుడి బీపీ వడియార్ రహదారిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వరల్డ్ కల్చర్ గ్యాలరీలో ప్రారంభమైంది. ప్రదర్శనను హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.రమాదేవి, చిక్కమగళూరు ఆర్ట్ సొసైటీ సంయుక్త కార్యదర్శి అబ్దుల్లా పఠాన్, సంజీవ్ కొలిశెట్టి, నఫియా హయాత్ తదితరులు కలిసి ప్రారంభించారు. వర్ధమాన కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వసంత ఆర్ట్స్ సంచాలకుడు, కళాకారుడు కె.మాల్యాద్రి తెలిపారు. కళాకారులు తమ మనసులోని భావాలను కుంచె ద్వారా వ్యక్తం చేసి వర్ణచిత్రాలుగా ప్రజల ముందు ఉంచారన్నారు. కళాకారిణి అంజనా ఆదిత్య గీసిన గౌతమబుద్ధుడు చిత్రం అందర్నీ ఆకట్టుకుంటుంది. హైదరాబాద్ కళాకారుడు పులి విజయకిశోర్, విజయవాడకు చెందిన కళాకారిణి యాంచల్ అగర్వాల్ గీసిన వర్ణచిత్రాలు ప్రదర్శనలో హైలెట్‌గా నిలిచాయి. ప్రదర్శన ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఉంటుంది. ఈనెల 23వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

కారాగారంలోకి గంజాయి

కారాగారంలో గుర్తించిన గంజాయి

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గలోని కేంద్ర కారాగారంలో 293 గ్రాముల గంజాయి, 40 సిగరెట్లు లభించాయని కర్ణాటక పారిశ్రామిక భద్రతా దళం ఇన్‌స్పెక్టర్ జగదీశ్ శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. సోగానె వద్దకు ఆటోలో వచ్చిన ఒక వ్యక్తి కారాగారంలోని క్యాంటీన్ నుంచి ఆర్డర్ వచ్చిందంటూ ఒక అరటిగెల ఇచ్చి వెళ్లాడు. క్యాంటీన్‌కు పంపించే ముందు అనుమానంతో పరిశీలించగా, అరటి గెల లోపల నల్లని ప్లాస్టిక్ చుట్ట కనిపించింది. దాన్ని వెలికి తీసి పరిశీలించగా, గంజాయి, సిగరెట్లు ఉన్నాయని గుర్తించారు. మరో వైపు కారాగారంలో పని చేస్తున్న ఎస్‌డీఏ సాత్విక్ అనే యువకుడు లోదుస్తుల్లో గంజాయి పెట్టుకుని వస్తూ దొరికిపోయాడు. అతని నుంచి 170 గ్రాముల గంజాయి జప్తు చేసుకున్నామని కారాగారం అధికారులు తెలిపారు.

రాచనగరితో వీడని బంధం

పురస్కారాలను అందుకున్న రవివర్మ కుమార్ దంపతులను పలకరిస్తున్న సిద్ధరామయ్య

మైసూరు, న్యూస్‌టుడే: మైసూరులోని విద్యార్థి సంఘాలు, హాస్టళ్లతో తనది విడదీయలేని అనుబంధమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. మైసూరు జిల్లా బీసీఎం హాస్టల్‌లో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసిన వార్షికోత్సవాలు, కన్నడ రాజ్యోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. దేవరాజ అరసు, హావనూరు పురస్కారాలను సీనియరు న్యాయవాది ఆచార్య రవివర్మ కుమార్ దంపతులకు ప్రదానం చేసి మాట్లాడారు. మైసూరులో విద్యార్థిగా, న్యాయవాదిగా, రాజకీయ నాయకునిగా, ముఖ్యమంత్రిగా ఎదిగిన క్రమాన్ని గుర్తు చేసుకున్నారు. ఇతర ప్రాంతాలకు లేని ప్రత్యేకత మైసూరుకు ఉందన్నారు. మైసూరు జిల్లా నాయకుల ఫొటో ప్రదర్శనను సీఎం ఇదే సందర్భంలో ప్రారంభించారు. మంత్రి మహదేవప్ప, ఎమ్మెల్యే పుట్టరంగశెట్టి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కుర్చీ చుట్టూ రాజకీయ చిచ్చు

బల ప్రదర్శనకు నేతల సన్నద్ధం

సతీశ్ జార్కిహొళి నివాసంలో అహింద నేతల రాజకీయ విందు

ఈనాడు, బెంగళూరు : మొన్నటి వరకు కేవలం ఊహలకే పరిమితమైన కాంగ్రెస్ అధికార పంపిణీ వ్యవహారం శుక్రవారానికి వాస్తవ రూపం దాల్చినట్లే. అధిష్ఠానం వద్ద నాయకత్వ మార్పుపై ఒప్పందం కుదిరిందా? లేదా? అన్న సందేహం క్రమంగా పటాపంచలవుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రెండు రోజులుగా చేసిన వ్యాఖ్యలు, అందుకు డీకే శివకుమార్ నుంచి వస్తున్న స్పందనలు, దిల్లీకి ఎమ్మెల్యేల పరుగు, బెంగళూరులో అహింద నేతల విందు సమావేశాలు.. వెరసి కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు భగ్గుమన్నట్లే కనిపిస్తోంది. రాష్ట్ర రాజకీయ పరిణామాలను ఓ కంట కనిపెడుతున్న అధిష్ఠానం.. శుక్రవారం కాస్త నోరు మెదిపింది. ఈ పరిణామాలు పార్టీకి ప్రమాదం తేకముందే పరిష్కరించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారమే బెంగళూరుకు రాక తప్పలేదు.

మద్దతు సేకరణకు సై

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికార పంపిణీపై మాట్లాడిన ప్రతిసారీ తనకు ఎమ్మెల్యేల బలముందన్న ధీమా కనిపించేది. ఆ తర్వాతనే అధిష్ఠానం ఏం చెబితే అది చేస్తానని మాట వరుసకు అనేవారు. ఈ ధీమా కేవలం మాటలకే పరిమితం కాదు. ఆయనకు- ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పోలిస్తే ఎమ్మెల్యేల బలం ఎక్కువగా ఉన్నట్లే. శివకుమార్‌కు ఎమ్మెల్యేల మద్దతు కంటే అధిష్ఠానం ఇచ్చిన భరోసానే ఎక్కువ. రెండున్నరేళ్ల మైలురాయి దాటగానే డీకేకు ఆ భరోసా కూడా బలహీనపడేలా మారింది. గాంధీ కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉండి కూడా తన మాట నెగ్గించుకోలేకపోయారు. గతవారం దిల్లీకి వెళ్లి కూడా రాహుల్‌తో భేటీ కాలేకపోవటం ఇక్కడ ప్రస్తావించాల్సిన అంశం. పైగా పార్టీ విధి విధానాల ప్రకారం విధానసభ నాయకుడి ఎంపికకు ఎమ్మెల్యేల అభిప్రాయమే కీలకం. ఈ విధానమే సిద్ధరామయ్యకు రక్ష కాగా అధిష్ఠానానికి డీకే పట్ల మొగ్గు చూపకపోవడానికీ ఇదే కారణం. ఈ విషయాన్ని గుర్తించిన డీకే శివకుమార్ తన వంతుగా బల సేకరణకు సిద్ధమయ్యారు.

ఎవరి సత్తా ఎంత?

సిద్ధు, డీకే బలాబలాలపై విశ్లేషించేంత సమయం ఇంకా రాలేదనుకున్నా బెంగళూరు, దిల్లీ మధ్య ప్రయాణిస్తున్న నేతల సంఖ్య చూసి అంచనాకు వచ్చే వీలుంది. సిద్ధరామయ్యకు బెంగళూరు నగరం కంటే ఉత్తర, కల్యాణ, మధ్య కర్ణాటకల్లో ఎమ్మెల్యేల బలం దండిగా ఉంది. డీకేకు బెంగళూరు గ్రామీణ, రామనగర, పాత మైసూరుల్లో ఒక్కలిగల నేతల అండ పెట్టని కోటలాంటిది. సిద్ధుతో పోటీ పడాలంటే డీకే మద్దతు బలగం మరింత పెరగాలి. ప్రస్తుతం దిల్లీకి వెళ్లిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పాటు మరో 15 మంది ఎమ్మెల్యేలు డీకేకు మద్దతుగా ఉన్నారని స్పష్టమవుతోంది. వీరి సంఖ్యను పెంచుకునేందుకు డీకే శుక్రవారం పరప్పన అగ్రహార కారాగారంలో ఉన్న ఎమ్మెల్యేలు వినయ్ కులకర్ణి, వీరేంద్రలను కలవటం ఆసక్తికరం. వీరు జైలులో చేరి నెలల గడుస్తున్నా ఏనాడూ ఆ వైపు కన్నెత్తి చూడని డీకే.. రాజకీయ పరిణామాల నేపథ్యంలో వెళ్లటం ఆయన బల సేకరణకే అన్న వాదన వినిపిస్తోంది.

ముందస్తు కార్యక్రమంలో పాల్గొన్న వయో వృద్ధులు

పెద్దలకు అవగాహన శిబిరం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : సీనియరు సిటిజన్ల కోసం కోసం ఎంజీ రోడ్డులోని సెయింట్ జోసెఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆవరణలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని వయో వికాస్ ఆర్గనైజేషన్ ప్రతినిధి జాయ్స్ కురియన్ తెలిపారు. సంబంధిత ముందస్తు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వారికి డిజిటల్ అక్షరాస్యత, సైబర్ సురక్షత కార్యశాల, ఉచిత ఆరోగ్య పరీక్షలు, న్యాయ సేవలు, మార్గదర్శక కార్యశాలలను నిర్వహిస్తారు. సీనియర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయక ఆటలు, కళా ప్రదర్శనలు, చర్చలు, చర్చాగోష్ఠులు ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు వరకు కొనసాగుతాయి. వేర్వేరు రంగాలకు చెందిన క్రిస్ గోపాలకృష్ణ, డాక్టర్ దేవిశెట్టి తదితరులు కార్యక్రమంలో పాల్గొనేవారికి సందేశాన్ని ఇస్తారని, నిర్వాహకులు ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

మంగళముఖిల జీవితం ఆధారంగా శివలీలా

మాన్వి, న్యూస్‌టుడే: మంగళముఖీల జీవితం ఆధారంగా శివలీలా సినిమాను నిర్మించినట్లు నిర్మాత, దర్శకుడు అశోక్ జయరాం తెలిపారు. శుక్రవారం ఆయన సినిమా పోస్టర్ విడుదల చేసి అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సినిమాలో రాజ్యోత్సవ అవార్డు గ్రహీత మంజమ్మ భోగతి ముఖ్య పాత్ర పోషించినట్లు చెప్పారు. కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన మంగళముఖిలు చిత్రంలో నటించినట్లు తెలిపారు. సినిమా నిర్మాణానికి మూడేళ్లు పట్టిందని, జనవరి 1న విడుదల చేస్తున్నామన్నారు. తొమ్మిది భాషల్లో సినిమా విడుదలవుతున్నట్లు చెప్పారు. ఈ సినిమాలో నటించిన దచ్చు దివాకర్, ప్రతినాయకుడి పాత్రపోషించిన ధనుష్‌కుమార్ శెట్టి మాట్లాడారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

21-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1623.96	1630.67
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,796	3,469
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,981	6,706
నీటి నిల్వ (టి.ఎం.సి)	73.138	96.610

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఘనంగా కార్తిక దీపోత్సవం

భ్రమరాంబ ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



సిరివార తాయమ్మగుడిలో దీపాలతో మహిళల సంబరం

రాయచూరు, న్యూస్‌టుడే: స్థానిక నిజలింగప్ప కాలనీ మిలినీయం పార్కులోని భ్రమరాంబ దేవి ఆలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం భక్తులతో కిక్కిరిసింది. అర్చకులు తెల్లవారుజామునే విగ్రహానికి అభిషేకం, అర్చన, దివ్యాలంకరణ చేశారు. నిజలింగప్ప, బెల్లం, వెంకటేశ్వర, డ్యాడీ కాలనీల భక్తులు పూజలు చేయించారు. ఆయా కాలనీల ప్రముఖులు సూర్యదేవర నాగేశ్వరరావు, శంకరరావు, సిద్ధయ్య స్వామి, బసవరాజ్ పాటిల్, శరణయ్య స్వామి, ఉమారాణి, లక్ష్మి, సుజాత, రేఖా, జీవని, లతా, శాంతలత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నుంచి రాత్రి 8 గంటల వరకు మహిళలు దేవస్థానం ఆవరణలో కార్తిక దీపాలు వెలిగించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

మాన్వి, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా ఈ నెల రోజులూ కార్తిక దీపోత్సవాల సందడి కొనసాగింది. చివరి రోజు మాన్వి, సిరివార తాలూకాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వర దేవస్థానం, ఈశ్వరాలయం, సిరివారలోని తాయమ్మగుడి, వేంకటేశ్వరస్వామి దేవస్థానం, మఠాల్లో కార్తిక దీపాలను వెలిగించేందుకు భారీ ఎత్తున మహిళా భక్తులు తరలివచ్చారు. కార్తిక దీపాలు, విద్యుదీపాలంకరణలతో ఆలయాలు శోభిల్లాయి. హాజరైన భక్తులకు ఆలయాల సేవా సమితులు తరపున తీర్థప్రసాదాల వితరణ నిర్వహించారు.

(c) eenadu

మాట్లాడుతున్న పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ పక్కన అరవింద పాఢి

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని ఆభరణాల లెక్కింపు ఒకేసారి సాధ్యం కాదని, దశలవారీగా చేస్తామని శ్రీక్షేత్ర పాలనాధికారి అరవింద పాఢి చెప్పారు. శుక్రవారం పూరీలోని నీలాద్రి భక్తనివాస్‌లో రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం పాలనాధికారి విలేకరులకు వివరాలు తెలిపారు.

దశలవారీగా స్వామి ఆభరణాల లెక్కింపు

● శ్రీక్షేత్రంలో పురుషోత్త మునికి నిత్యం వివిధ సేవలతోపాటు గొప్పసేవలు జరుగుతాయి. ఈ సేవల్లో ఒకేసారి స్వామి సంపద లెక్కింపు సాధ్యం కాదని, భక్తుల దర్శనాలకు అంతరాయం ఉండకూడదన్న దూరదృష్టితో దశలవారీ లెక్కింపునకు నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలో సమగ్ర నియమావళి(ఎస్‌ఓపీ) తయారు చేస్తామన్నారు. 2026 అక్షయ తృతీయలోగా ఈ పని పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు. ఆ సమయంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) అధికారులుంటారని, లెక్కింపును వీడియో తీస్తారని చెప్పారు.

● స్వామి ఆదాయం పెరగడానికి భక్తుల ద్వారా నగదు, నగల రూపంలో సేకరణ జరుగుతుందన్నారు. ● హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా జగన్నాథుని భూములన్నీ రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేస్తామని, ఆక్రమణదారులపై కఠిన చర్యలకు నిర్ణయమైందన్నారు. ● గర్భగుడిలో తొక్కిసలాట జరగకుండా.. వరుస క్రమంలో భక్తుల దర్శనాలకు వీలుగా నాట్యమండపంలో కలపతో తయారు చేసిన మార్గం త్వరలో ఏర్పాటవుతుందన్నారు. ● భక్తులంతా గుండిచా మందిరం తెరిపించాలని కోరుతున్న నేపథ్యంలో త్వరలో ఈ ఆలయానికి అనుమతిస్తామన్నారు. గుండిచా మరమ్మతులు పూర్తయినట్లు చెప్పారు. ● పేద సేవాయత్‌లకు ఆర్థిక సాయం, వారి కుమార్తెల వివాహాలకు ప్రత్యేక మొత్తం, అనారోగ్యం బారిన పడితే చికిత్స ఖర్చులు శ్రీక్షేత్ర యంత్రాంగం భరిస్తుందన్నారు. ● జగన్నాథుని దైనందిన సేవలు నిర్ణీత వేళల్లో జరిగేలా మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

● త్వరలో ఆదర్శ గురుకులాశ్రమం ఏర్పాటు చేయడం తోపాటు శ్రీ జగన్నాథ్ పరిక్రమణ మార్గం(కారిడార్) ప్రాజెక్టు సంబంధించి పెండింగ్ పనులు త్వరలో పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ఒడిశా బ్రిడ్జ్ కార్పొరేషన్(ఓబీసీసీ)కు ఆదేశించినట్లు తెలిపారు.

రైతుల్ని వెంటాడుతున్న తుపాను బెంగ!

రౌహిగావ్ పంచాయతీలో ధాన్యం మోపుల్ని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న రైతు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారే అవకాశముందన్న వాతావరణ కేంద్రం హెచ్చరికలతో కర్షకులు కలవర పడుతున్నారు. చేతికందిన పంట దెబ్బతింటుందని భయపడుతున్నారు. గంజాం జిల్లాలో శుక్రవారం రోజంతా మేఘావృతమైంది. కుకుడాఖండి సమితిలోని రౌహిగావ్ పంచాయతీకి చెందిన రైతులు మాట్లాడుతూ.. జిల్లాలో అత్యధిక ప్రాంతాల్లో డిసెంబరు నాటికి పంట చేతికి వస్తుందని ఇటీవల సంభవించిన 'మొంథా' తుపాను అన్నదాతల్ని నష్టాలపాలు చేసిందని, తాజాగా మళ్లీ తుపాను వస్తే కోలుకోవడం కష్టమేనని వాపోతున్నారు. గంజాం జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 3,89,820 హెక్టార్లలో రైతులు పంటలు వేశారు. వీటిలో 1,86,630 హెక్టార్లలో వరి, మిగతా హెక్టార్లలో వరేతర పంటలు వేసినట్లు జిల్లా ముఖ్య వ్యవసాయాధికారి కార్యాలయం అధికారులు తెలిపారు.

నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

గోపాలపూర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో మలక్కా వద్ద శనివారం(22న) అల్పపీడనం ఏర్పడనుందని, తర్వాత 48 గంటల్లో(24న) వాయుగుండంగా మారే సూచనలున్నాయని గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం(ఐఎండీ) అధికారి ఉమాశంకర్‌దాస్ శుక్రవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఈ వచ్చే 24 తర్వాత దక్షిణ, పశ్చిమ దిశగా ప్రయాణిస్తుందని, ఇది తుపానుగా మారుతుందన్న దానిపై ఇంకా స్పష్టత లేదని, అధ్యయనం జరుగుతోందన్నారు. దీని ప్రభావం గురించి తర్వాత చెబుతామన్నారు. ప్రముఖ వాతావరణ అధ్యయన నిపుణుడు డా. శరత్ చంద్ర సాహు సాయంత్రం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ అల్పపీడనం వాయుగుండంగా మారిన తర్వాత తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరానికి చేరువయ్యే అవకాశం ఉందన్నారు. తుపానుగా మారినా ప్రభావం స్వల్పంగా ఉంటుందని, సముద్రంలోనే బలహీనపడే సూచనలున్నాయని చెప్పారు.

దండిగా పండింది.. ధర నేలకు దిగింది..!

న్యూస్‌టుడే, నవరంగపూర్

ఉత్పత్తి అధికం కావడంతో పడిపోయిన మొక్క జొన్న రేటు

మండీ వద్ద మొక్కజొన్న ఆరబెట్టిన రైతులు

ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికీ మండీలు ప్రారంభించకపోవడంతో జొన్న పంట పట్టుకొని దళారులకు తక్కువ ధరకు అమ్మేస్తున్నారు.

● నవరంగపూర్ జిల్లాలో ఈ ఏడాది మొక్కజొన్న 7950 హెక్టార్లలో సాగు చేశారు. ఉత్పత్తి ఎక్కువ కావడంతో ప్రభుత్వం మద్దతు ధర రూ.2000 నిర్ణయించింది. మండీలు ఏర్పాటు చేయకపోవడం, చేతికొచ్చిన పంట రంగు మారిపోతుందన్న భయంతో దళారులకు రూ.1750కి విక్రయిస్తున్నారు. నష్టమే అయినా.. తప్పదని కర్షకులు వాపోతున్నారు.

● గతేడాది క్వింటాల్ రూ.2200 నుంచి రూ.2400 వరకు విక్రయించారు.

● కొంతమంది కర్షకులు మొక్కజొన్న ఆరబెట్టి మిల్లింగ్ చేసే పౌడర్, కార్న్ ఫ్లేక్స్ కంపెనీలకు విక్రయిస్తున్నారు. పెట్టుబడి సంపాదించగలిగామని, లాభాలు ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'త్వరలో మండీలు ఏర్పాటు చేస్తాం. పంటను కాపాడుకోవాలి. ఆరబెట్టుకునేందుకు ల్యాంప్స్ వద్ద సౌకర్యాలు కల్పిస్తాం' అని డీపీవో బిశ్వజిత్ సాహు తెలిపారు.

బీడీ ఆకు కార్మికులకు తీపి కబురు

రూ.41.17 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించిన సర్కారు

బీడీ ఆకులు సేకరిస్తున్న కార్మికులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్న బీడీ ఆకు కార్మికులకు సర్కారు తీపి కబురు అందించింది. సంక్షేమ ప్యాకేజీ కింద రూ.41.17 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. 2024 పంటకాలంతోపాటు 2025-26 ఆర్థిక సంవత్సరం కింద ఈ సాయాన్ని అందిస్తోంది. ముఖ్యమంత్రి బీడీ ఆకు కార్మికుల నిధి నుంచి నిధులను విడుదల చేశారు. దీంతో బీడీ ఆకు సేకరించే కార్మికుల నుంచి బైండర్లు, సీజనల్ సిబ్బంది వరకు లబ్ధి పొందనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 8.59 లక్షల మంది కార్మికులకు ఆర్థిక సాయం దక్కనుంది. పాదరక్షలకు రూ.160, మోసుకెళ్లే వస్త్ర సంచి కోసం రూ.200, టోపీకి రూ.100 చొప్పున అందించనున్నారు.

బైండర్లకు రూ.1.31 కోట్లు

బైండర్లకు దుప్పట్లు, దోమతెరల కొనుగోలు కోసం అదనంగా రూ.1.31 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం 18,768 మందికి రూ.700 చొప్పున అందించనున్నారు. 16,237 మంది సీజనల్ కార్మికులకు రూ.100 చొప్పున మొత్తం రూ.16.23 లక్షలు బదిలీ చేసినట్లు ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి మోహన్ మాఝి దిశానిర్దేశం మేరకు అటవీ, కార్మికశాఖ మంత్రి గణేష్ రాంసింగ్ ఖుంటియా పర్యవేక్షణలో సంక్షేమ చర్యలు అమలు చేస్తున్నట్లు సర్కారు స్పష్టం చేసింది.

ప్రకృతి అందాలకు నెలవు ఒడిశా

అతిథులతో కలిసి వేదికపై సంచిక ఆవిష్కరిస్తున్న గవర్నర్ హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక రంగం సాంస్కృతిక, పర్యాటక రంగాలతో ముడిపడి ఉందని, శాంతి, సమత, మమత, సమైక్యతలకు అద్దం పడుతుందని గవర్నర్ కంభంపాటి హరిబాబు చెప్పారు. గురువారం రాత్రి అహ్మదాబాద్(గుజరాత్)లో 5వ సాంస్కృతిక, ఆర్థిక సదస్సు-2025 అంతర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఈడీఐ) ఆధ్వర్యంలో జరిగింది. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ.. భిన్న సంస్కృతుల మేలిమి కలయిక భారత్ అన్నారు. ఒడిశా ప్రకృతి అందాలకు నెలవని పేర్కొన్నారు.

శాసనసభలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం

● అసెంబ్లీ చరిత్రలో ఇదే తొలిసారి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ నెల 27 సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీముర్ము భువనేశ్వర్ వస్తున్నారు. ఆమె శాసనసభ్యులనుద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్ర అసెంబ్లీకి రాష్ట్రపతి రాక తొలిసారి కాగా చారిత్రాత్మకంగా నిలుస్తుందని సభాపతి సురమాపాఢి చెప్పారు. అసెంబ్లీ శీతాకాలం సమావేశాలు 27 నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. తొలిరోజు రాష్ట్రపతితో పాటు గవర్నర్ కంభంపాటి హరిబాబు సభా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

● సురమాపాఢి శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ తొమ్మిదేళ్లు(2000-2009) ఎమ్మెల్యేగా, మంత్రిగా విధులు నిర్వహించిన ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి హోదాలో సభకు రావడం అరుదైన ఘటనగా నిలిచిపోతుందన్నారు. సభ్యులందరికీ చిరస్మరణీయం కాగలదన్నారు.

● రాష్ట్రపతి రాక నేపథ్యంలో అసెంబ్లీకి సింగారం పనులు జరుగుతున్నాయి. రాష్ట్రపతి, గవర్నర్, సభాపతులు ఆసీనులు అయ్యేందుకు ప్రత్యేక కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు.

పట్టణాభివృద్ధి సంస్కరణలపై ప్రపంచ బ్యాంకు ప్రశంస

జోహెన్స్‌కు జగన్నాథ స్వామి చిత్రపటాన్ని బహూకరిస్తున్న మహిళలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పట్టణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న వివిధ సంస్కరణలను ప్రపంచ బ్యాంకు ప్రశంసించింది. పట్టణాభివృద్ధిలో భాగంగా శాఖ చేపడుతున్న వ్యర్థాలు నిర్వహణ, శుద్ధజల కేంద్రాల నిర్వహణ, గృహనిర్మాణం తదితర అంశాల పురోగతి బాగుందని కొనియాడింది. రాజధాని నగరాన్ని శుక్రవారం సందర్శించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషాపాఢి స్వాగతం పలికారు. అనంతరం ఖారవేళ భవన్‌లో వారితో సమావేశమైన ఉషాపాఢి శాఖ పరిధిలో అభివృద్ధికి సంబంధించి రోడ్ మ్యాప్‌ను ప్రతినిధులకు వివరించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, అర్బన్ మొబిలిటీ, గృహనిర్మాణం వంటి వాటిలో శాఖాపరమైన పురోగతిని ఆమె స్పష్టీకరించారు. అంతకుముందు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు కొబ్బరి వ్యర్థాల రీసైక్లింగ్, సామాజిక సంబంధిత వ్యర్థాల నిర్వహణ ప్లాంటు తదితర వాటిని సందర్శించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, ఎస్‌హెచ్‌జీ మహిళలతో బృందం మమేకమై పర్యావరణానికి దోహదపడే విధంగా తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులకు జగన్నాథ చిత్రపటాలను బహూకరించారు. బృందంలో ప్రాంతీయ ఉపాధ్యక్షుడు జోహెన్స్ జట్, సంచాలకుడు ఇమాద్ షఖౌరీ, సీనియర్ ఆర్థిక శాస్త్రవేత్త సౌమ్యకపూర్ మెహతా, కృతిక సింగ్ ఉన్నారు.

సంపాదనకు 'ఎరువు'గా మారింది..!

న్యూస్‌టుడే, నవరంగపూర్

తయారు చేసిన సేంద్రియ ఎరువును చూపిస్తున్న జితేంద్ర

చిరు వ్యాపారీగా ఉంటూ ఇంట్లో మొక్కల కోసం ఎరువులు తయారీ చేస్తూ... నేడు ఆదే జీవనాధారంగా పెట్టుకొని మరో 21 మందికి ఉద్యోగ అవకాశం కల్పించి స్థానిక యువకులకు ఆదర్శంగా నిలిచాడు. ● నవరంగపూర్ జిల్లా జోరిగావ్ సమితి జయంతి నగర్ ప్రాంతానికి చెందిన జితేంద్ర మహరాణా ఇంటర్ పూర్తి చేసుకొని ఫోటో స్టూడియో పెట్టుకున్నాడు. 2014-2021 వరకు స్టూడియో నడిపిన జితేంద్ర ఇంటిలో మొక్కలు పెంచుకునేందుకు సొంతంగా ఎరువులు తయారీ చేశాడు. ఇరుగుపొరుగు వారు తమకూ కావాలని అడగటంతో వారికి ఇచ్చేవాడు. ఆ తరువాత ఇదే వ్యాపారంగా మలుచుకున్నాడు.

● 2021న స్టూడియోను మూసివేసి, తనకున్న ఒక ఎకరా పొలంలో ఎరువులు తయారీ ప్రారంభించాడు. మొదట్లో 40 నుంచి 50 టన్నులు తయారీ చేసిన జితేంద్ర ప్రస్తుతం 450 నుంచి 500 టన్నులు తయారీ చేస్తూ, కిలో, 15 కిలోలు, 30 కిలోలు, 50 కిలోలు ప్యాకెట్లు తయారీ చేస్తున్నాడు. కిలో రూ.1000 చొప్పున విక్రయిస్తూ, ఏడాదికి రూ.30 లక్షలు ఆదాయం సంపాదిస్తున్నాడు. తనతో పాటు మరో 21 మందికి జీవనోపాధి కల్పిస్తున్నాడు. సొంతంగా ఫార్మ్ ఏర్పాటు చేసి దానికి 'ఖుషి ఆగ్రో' పేరు పెట్టాడు.

● ప్రస్తుతం జితేంద్ర కలహండి, కొరాపుట్, రాయగడ ఇతర జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్, ఆంధ్రాలో విక్రయిస్తున్నాడు. యూట్యూబ్‌లో ఎరువుల తయారీని నేర్చుకొని సొంతంగా తయారు చేస్తున్నట్లు చెప్పిన జితేంద్ర పేడ, గడ్డి, ఎండిపోయిన కూరగాయలు, తొక్కలు, వాడిపోయిన పుష్పాలు, ఎర్రమట్టితో తయారు చేస్తున్నాడు.

యూనిఫాం సర్వీసు నియామకాలకు ఒకే కమిషన్



మనోజ్ అహూజా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పోలీసు, ఆబ్కారీ, అటవీ శాఖల్లో (యూనిఫాం సర్వీస్) పోస్టుల భర్తీకి సంబంధించి ఇకపై ఒకే కమిషన్ ఉంటుందని, ఒక కమిషనర్, ఇద్దరు సభ్యులు విధులు నిర్వహిస్తారని రాత, మౌఖిక పరీక్షల్లో అవినీతి, అక్రమాలకు తావు లేదని, ఈ దిశగా నిర్ణయం జరిగినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) మనోజ్ అహూజా చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం సీఎం విలేకరులకు పై విషయాలను తెలియజేశారు.

● ఇసుక, గ్రానైట్ రాళ్ల క్వారీల లైసెన్సులిక లాటరీ పద్ధతిలో జరుగుతాయని, స్వచ్ఛతకు ప్రాధాన్యతివ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం ఖనిజ, సంపద చట్టంలో సవరణలు చేసినట్లు చెప్పారు. ఒకే గుత్తేదారుడికి ఒకటికి మించి లైసెన్సులు కేటాయింపు ఉండదన్నారు. రాష్ట్రంలో నిర్మాణాలు పెరుగుతున్నందున ఇసుక, చిప్స్(కంకర), గ్రానైట్ రాళ్ల వినియోగం దృష్టిలో పెట్టుకుని మార్పులు, చేర్పులు జరిగాయన్నారు. వానాకాలంలో ఇబ్బందులు కలగకుండా స్టాక్‌యార్డులో నిల్వ ఉంచే విధంగా ఏర్పాట్లు జరుగుతాయన్నారు.

● ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు పెంపుదల, రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు రవాణా శాఖ కృత్రిమ మేధ సేవలు అమలుపరుస్తుందని, జల కాలుష్యం నివారణకు కేంద్రం ఇదివరకు చేసిన సూచనల అమలుకి నిర్ణయం జరిగినట్లు తెలిపారు.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు



ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 12:30 నుంచి 1:30 వరకూ మహా నైవేద్యం ఆలయం మూత. 1:30 నుంచి రాత్రి 9:00 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6:30 గంటలకు సంధ్యాహారతి.

– న్యూస్‌టుడే, రాయగడ

'సంక్రాంతి సంబరాలు-2026'
తొలి సన్నాహక సమావేశం

మాట్లాడుతున్న పూడిపెద్ది సత్యనారాయణ, చిత్రంలో వాసుదేవరావు, రవికుమార్ గుప్తలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం, ఇతర తెలుగు సాహితీ, సాంస్కృతిక, సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'సంక్రాంతి సంబరాలు-2026' నిర్వహణపై తొలి సన్నాహక సమావేశం గురువారం రాత్రి జరిగింది. స్థానిక గిరి మార్కెట్‌లోని ప్రకాశం హాల్లో నిర్వహించిన దీనికి సమాజం అధ్యక్షుడు పూడిపెద్ది సత్యనారాయణ (బాబు) అధ్యక్షత వహించారు. కార్యదర్శి వి.రవికుమార్ గుప్త, ఇతర తెలుగు ప్రముఖులు టి.వాసుదేవరావు, బుచ్చిబాబు, కె.పి.కృష్ణారావు, వి.జగన్మోహన్, వేద పండితులు భాస్కరభట్ల బాలకృష్ణ శర్మ, మావుడూరు చంద్రశేఖర్, మోణింగి కామేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు. సంబరాలు ఎప్పుడు, ఎక్కడ? ఎలా నిర్వహించాలి, సంబరాల నిర్వహణ కమిటీ, సమన్వయకర్తలు తదితర అంశాల్ని సమావేశంలో చర్చించారు.



విద్యార్థికి డిగ్రీ పట్టా అందజేస్తున్న మంత్రి కృష్ణచంద్ర, పక్కన తిరుపతి పాణిగ్రహి

వృత్తిని దైవంగా భావించండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని హైటెక్ వైద్యకళాశాల ఆసుపత్రి ఫిజియోథెరపీ విభాగం 10వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కృష్ణచంద్ర మాట్లాడుతూ వైద్య విద్యార్థులు వృత్తిని దైవంగా భావించాలని, రోగులకు ఉత్తమ సేవలు అందించడం ధ్యేయం కావాలన్నారు. భువనేశ్వర్‌లోని హైటెక్ వైద్య కళాశాల ఆసుపత్రి రాష్ట్రానికి చేస్తున్న సేవలు చిరస్మరణీయం అన్నారు. డా. తిరుపతి పాణిగ్రహి ముఖ్య వక్తగా మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని, విధి నిర్వహణలో ముందంజలో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హైటెక్ గ్రూపు సంస్థల మేనేజింగ్ ట్రస్టీ సురేష్‌కుమార్ పాణిగ్రహి, మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ ఆచార్య రవీంద్రనాథ్ బెహర, డీన్ ఆచార్య రాధా మానవ త్రిపాఠి, ఉపకులపతి ఆచార్య కుమరబ రదాస్, ఫిజియో థెరపీ విభాగం డీన్ ఆచార్య అమలేందు చౌదరి తదితరులు పాల్గొని వైద్య విద్యార్థులకు డిగ్రీలు అందజేశారు.

పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం తగదు

మాట్లాడుతున్న మేయరు దొళాయి. చిత్రంలో కమిషనర్ రాజెషిర్కె, ఉపమేయరు వివేక్‌రెడ్డి, ఉపకమిషనర్లు పరిడా, కల్యాణి తదితరులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని వివిధ వార్డులలో పంపిణీ చేస్తున్న వితంతు, వృద్ధాప్య, దివ్యాంగ పింఛన్లు లబ్ధిదారులకు సకాలంలో అందడం లేదని పలువురు కార్పొరేటర్లు ఆరోపించారు. బీఈఎంసీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన మండలి సమావేశంలో చర్చించారు. బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి అధ్యక్షతన ఏర్పాటైన ఇందులో కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజెషిర్కె, ఉపమేయరు వివేక్‌రెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. పింఛన్ల పంపిణీ బాధ్యతలు అప్పగించిన సంబంధిత బ్యాంకు సిబ్బంది అనుకున్న తేదీల్లో అందజేయకపోవడంతో లబ్ధిదారులు గంటల కొద్దీ వేచి చూసి నిరాశతో తిరిగి వెళ్లిపోతున్నారని తెలిపారు. బీఈఎంసీలో పింఛన్ల విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్, మేయరు దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లు, కాలువల నిర్మాణ పనులను వార్డు కార్యాలయాల్లో సిబ్బంది, సౌకర్యాల కొరత, ఇతర అంశాలపై చర్చించారు.

వీఏసీఎస్ కార్యదర్శి అరెస్టు

సురేష్ చంద్ర సాహు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రూ.40 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులు స్వాహా చేసిన అభియోగంపై విజిలెన్స్ అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) కార్యదర్శిని శుక్రవారం అరెస్టు చేశారు. విజిలెన్స్ వర్గాల సమాచారం.. మేరకు దేవగఢ్ జిల్లా కొడాపద పీఏసీఎస్‌లో సురేష్‌చంద్ర సాహు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. అన్నదాతల నుంచి రుణాల తిరిగి చెల్లింపుల(రీపేమెంట్)కు సంబంధించి తీసుకున్న నగదును అధికారిక పుస్తకంలో సాహు చేర్చలేదు. ఈ విధంగా రూ.40,71,644 నగదును ఆయన దారి మళ్లించినట్లు ప్రాథమికంగా తేలడంతో సాహును అరెస్టు చేశారు. ఈమేరకు సాహుపై రవుర్కెలా విజిలెన్స్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు కాగా, సంబల్‌పూర్ విజిలెన్స్ ప్రత్యేక జడ్జి ముందు హాజరుపర్చారు.

సీఎంను కలిసిన జయ డోల్కియా

మోహన్‌తో మాట్లాడుతున్న జయడోల్కియా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నువాపడ నుంచి అసెంబ్లీకి ఎన్నికై ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన జయడోల్కియా శుక్రవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝిని కలిశారు. నువాపడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, నూతన నిర్మాణాల గురించి చెప్పారు. నువాపడ సందర్శించాలని మోహన్‌ను కోరారు. ఎన్నికల ప్రచారం సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని, త్వరలో నువాపడ సందర్శనకు వస్తానని సీఎం జయ డోల్కియాకు హామీ ఇచ్చారు.

భక్తచరణ్‌పై చర్యలు తీసుకోండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్ లక్ష్మణరేఖ దాటి మాట్లాడారని, నువాపడ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘసిరామ్ మాఝి పరాజయానికి పార్టీలో ఉన్న పెద్దలే కారణమని వ్యాఖ్యానించడం సరికాదని కాంగ్రెస్ అగ్రనేత మహమ్మద్ ముఖిం తెలిపారు. గురువారం రాత్రి పీసీసీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు సుజిత్‌పాడికి లేఖ రాసి భక్తచరణ్‌పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. స్పందించిన సుజిత్ శుక్రవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు తప్పుగా ఏమీ మాట్లాడలేదని, తన అభిప్రాయం చెప్పారన్నారు. క్రమశిక్షణ సంఘం దీనిపై చర్యలు తీసుకోలేదని, ఈ అంశం ఏఐసీసీ అధిష్ఠానం పరిశీలించాల్సి ఉందని చెప్పారు.

పెండింగ్ జోన్..!

● పూర్తయినా.. ప్రారంభానికి నోచుకోని దుస్థితి
● రోడ్లపై వ్యాపారం చేస్తుండటంతో ఇబ్బందులు

న్యూస్‌టుడే, పర్లాఖెముండి

వెండింగ్ జోన్‌లు ఖాళీగా ఉండటంతో నివాసం ఏర్పాటు చేసుకున్న నిరాశ్రయులు

చిరు వ్యాపారులకు ఆసరాగా ఉండేందుకు గజపతి జిల్లా యంత్రాంగం రెండు చోట్ల వెండింగ్ జోన్లు నిర్మించింది. ఇక ప్రారంభించడమే తరువాత అనుకున్న దశలో పలు సమస్యలు ఎదురయ్యాయి. దీంతో మూడేళ్లుగా ఖాళీగా మారి చివరకు భవనాలు శిథిలమవుతున్నాయి.

● పర్లాఖెముండి పురపాలక సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి కూడలి, రైల్వే స్టేషన్ రహదారి హత్తిబడి ప్రాంతంలో సుమారు రూ.1.5 కోట్ల వ్యయంతో 144 దుకాణాలతో వెండింగ్ జోన్లు ఏర్పాటు చేశారు. 2022లో వీటిని పూర్తి చేశారు.

● చిరువ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర సమస్య ఏర్పడుతోంది. రహదారిపైనే విక్రయిస్తుండటంతో ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు దారి ఉండటం లేదు. ప్రమాదాలు జరిగిన ఘటనలు సైతం ఉన్నాయి. పలుమార్లు వీరిని హెచ్చరిస్తున్నా.. మారడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వెండింగ్ జోన్‌కు తరలించాలని పుర అధికారులకు చెబుతున్నా.. చర్యలు తీసుకోవడం లేదన్నారు.

● వెండింగ్ జోన్లలో దుకాణాల నిమిత్తం 180 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో జరగనున్న కౌన్సిల్ సమావేశం అనంతరం లాటరీ పద్ధతి ద్వారా పేర్లను తీసి, అర్హులకు దుకాణాలు అందించడం జరుగుతుంది' అని పురపాలిక కార్య నిర్వహణ అధికారి లక్ష్మణ్ ముర్ము తెలిపారు.

● రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులను అక్కడికి తరలించేందుకు సిద్ధమయ్యారు. కానీ పలు కారణాలతో ఆలోచన విరమించుకున్నారు. పైగా పట్టణ శివారులో నిర్మించడంతో అక్కడ వరకు ప్రజలు కాయగూరలు, ఇతర వస్తువులు కొనుగోలుకు వచ్చే పరిస్థితి లేదని వ్యాపారులు వెళ్లేందుకు ఆసక్తి చూపించ లేదు. అధికారులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వెండింగ్ జోన్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

సీఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ లేఖ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జాతీయ మానవహక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) మనోజ్ అహూజాకు లేఖ రాసింది. భువనేశ్వర్‌లోని కిట్ విశ్వవిద్యాలయానికి చెందిన నేపాల్ యువతి ఆత్మహత్య వెనక కారణాలు, తీసుకున్న చర్యలకు సంబంధించి రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని తెలిపింది. ఈ ఏడాది ఫిబ్రవరి 16న కిట్ వర్సిటీలో నేపాల్ యువతి అనుమానాస్పద మృతి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

(c) eenadu

బిహార్ విజయం వెనక మోదీ నాయకత్వం

మాట్లాడుతున్న ధర్మేంద్ర ప్రధాన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బిహార్ ఎన్నికల్లో కూటమి విజయం వెనక ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, ఆయన పాలనలో దేశాభివృద్ధి, అంతర్జాతీయంగా పెరిగిన భారత్ ప్రతిష్ఠ కారణమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. బిహార్ ఎన్నికల నేపథ్యంలో భాజపా కేంద్ర నాయకత్వం ధర్మేంద్రను పర్యవేక్షకుడిగా నియమించింది. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి దిల్లీ పెద్దల మన్ననలు అందుకున్నారు. శుక్రవారం 3 రోజుల రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఆయనకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

మహిళా సంఘం సభ్యులకు జ్ఞాపిక అందజేస్తున్న అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: చేపల పెంపకంతో ఆర్థికంగా వృద్ధిచెందే అవకాశాలు మెండుగా ఉన్నాయని అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి అన్నారు. జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయం కంటే చేపల పెంపకంతోనే ఎక్కువ లాభం చేకూరుతుందన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు చేపల పెంపకంపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం చేపల పెంపకం చేపట్టేందుకు అనేక రకాల పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.ప్రశాంత్, మిషన్‌శక్తి జిల్లా అనుసంధానకర్త తిమన్ బోర, జిల్లా పరిషత్ అదనపు కార్య నిర్వాహణ అధికారి పృధ్వీరాజ్ మండల్ పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో జ్ఞాన సముపార్జన

రూపొందించిన ప్రాజెక్టును ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు వివరిస్తున్న విద్యార్థి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా రంగెయిలుండ సమితి స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ (ఆర్ఏఏ) శుక్రవారం జరిగాయి. కె.సి.ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటైన కార్యక్రమంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె. అనిల్ కుమార్ హాజరై వేదిక ప్రారంభించారు. జ్ఞానసముపార్జనకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు.

బాలికపై అత్యాచారం.. నిందితుడికి 20 ఏళ్ల శిక్ష

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అస్కా ఠాణా పరిధిలోని ఓ ప్రాంతంలో 2023లో ఓ బాలికపై జరిగిన అత్యాచార ఘటనను విచారించిన బ్రహ్మపురలోని పోక్సో న్యాయస్థానం ప్రత్యేక జడ్జి ప్రణతి పట్నాయక్ శుక్రవారం తీర్పును వెలువరించారు. నిందితుడు కృష్ణ నాయక్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారని పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయణ పండా సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. బాధితురాలికి రూ.10.50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ఆ తీర్పులో వెల్లడించారని ఆయన పేర్కొన్నారు.

నాల్కో, ఎంఅండ్‌ఆర్‌లకు పురస్కారాలు

పురస్కారం అందుకుంటున్న నాల్కో బృందం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో బుధ, గురువారాల్లో జరిగిన 16వ జాతీయ భద్రత వర్క్ షాప్‌లో దమన్‌జోడిలో ఉన్న మైన్స్ అండ్ రిఫైనరీ కాంప్లెక్స్, అనుగుల్‌లో ఉన్న స్మెల్టర్ ప్లాంట్‌కు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. కర్మాగారాల్లో భద్రతకు సంబంధించి జరిగిన వర్క్‌షాప్‌లో రాష్ట్రంలో వివిధ కర్మాగారాలు భద్రత విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలకు గానూ పురస్కారాలు అందించారు. 2024 సంవత్సరానికి దమన్‌జోడిలోని ఎంఅండ్‌ఆర్ కాంప్లెక్స్‌కు స్వర్ణం, అనుగుల్‌లో స్మెల్టర్ ప్లాంట్‌కు ప్లాటినం పురస్కారాలు లభించాయి.

ఎమ్మెల్యేకు బెదిరింపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కలహండి జిల్లా భవానీపాట్నా కాంగ్రెస్ ఎమ్మెల్యే సాగర్‌దాస్‌కు శుక్రవారం హత్య చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌లో బెదిరించారు. సాగర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. తనకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

25న మండేయి ఉత్సవాలు

సమావేశంలో పాల్గొన్న అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సబ్ డివిజన్‌లో ఈనెల 25న మండేయి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలో ఆదివాసీ కలలు, సంప్రదాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతి సమితిలో ఈ ఉత్సవాలు జరుపుకొంటున్నారు. ఈమేరకు బీడీఓ మనోజ్‌కుమార్ మెహర అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో సమితి అధ్యక్షుడు మున్నా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

సహకార కార్యదర్శి అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: దేవగఢ్ జిల్లా కొరావద సహకార శాఖ కార్యదర్శి సురేష్‌చంద్ర సాహును సంబల్‌పూర్ విజిలెన్స్ శాఖ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. రైతులకు చెందిన రూ.40.71 లక్షల సొమ్ము స్వాహా అయినట్లు ఆరోపణలు రాగా దర్యాప్తు చేసిన విజిలెన్స్ అధికారులు సాహును అదుపులోకి తీసుకున్నారు.

అరుణాచల్‌ప్రదేశ్‌కు విలువిద్య జట్టు క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో గోల్డెన్ జూబ్లీ అవుట్‌డోర్ మైదానంలో ఈ నెల 22 నుంచి 30 వరకు జరగనున్న 42వ ఎన్‌టీపీసీ సబ్‌జూనియర్ జాతీయ విలువిద్య పోటీలకు ఒడిశా క్రీడాకారులు బయల్దేరారు. 21 మందితో కూడిన పురుషులు, మహిళా జట్టుతో కోచ్‌లుగా సహేలా సహిన్, ఆర్యన్ సా, శంభునాథ్ పరిడా, టికిలి మహకుల్, సూర్యపలేయలు వెళ్లినట్లు రాష్ట్ర క్రీడాశాఖ 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది.

సదాస్మరణీయుడు హరేకృష్ణ మెహతాబ్

మెహతాబ్ విగ్రహం వద్ద సీఎం మోహన్, ఉపముఖ్యమంత్రి ప్రభాతి తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో అమరజీవిగా ఉన్నారని, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శుక్రవారం భువనేశ్వర్‌లోని ఆచార్య భవనం ఆవరణలోని ఉత్కళ కేసరి విగ్రహం వద్ద ఆ మహనీయుని 150వ జయంతి వేడుకలు జరిగాయి. శ్రద్ధాంజలి ఘటించిన సీఎం మాట్లాడుతూ ప్రముఖ జర్నలిస్టు అయిన మెహతాబ్ రాష్ట్రంలో పత్రికను స్థాపించారని, విలువైన పుస్తకాలు పాఠకులకు అందించారన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, శాసనసభాపతి సురమాపాఢి తదితర ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సమితి స్థాయి పరబ్ ఉత్సవాలు

సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న బృందం

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో పరబ్ ఉత్సవాలు సమితి స్థాయిలో నిర్వహిస్తున్నారు. కొరాపుట్ సమితిలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలో స్థానిక ఇండోర్ మైదానంలో పరబ్ బ్యాడ్మింటన్ పోటీలు, స్థానిక స్టేడియంలో క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే రఘురాం మచ్చొ, పురపాలిక ఛైర్మన్ లలాట రంజన్ సెఠిలు అభినందనలు తెలిపారు.

నందపూర్‌లో విజ్ఞాన ప్రదర్శన

ప్రదర్శన తిలకిస్తున్న అతిథులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నందపూర్ హైస్కూల్‌లో శుక్రవారం సమితి స్థాయి విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సమితి అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ దొర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్ త్రిపాఠి అధ్యక్షతన తహసీల్దార్ దేబబ్రత మహరణా, సమితి విద్యాధికారి ముంతాజ్ గొమాంగ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు 22 ప్రాజెక్టులు రూపొందించారు. ఉత్తమ ప్రాజెక్టులు ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.

అభయాంజనేయ స్వామి మందిర వార్షికోత్సవం

పర్లాఖెముండి: స్వామివారి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

పర్లాఖెముండి, ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణంలోని 16వ వార్డులో సంజయ్‌గాంధీ కాలనీలో ఉన్న అభయాంజనేయ స్వామి మందిర 12వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులు పూజలు జరుపుకొన్నారు. ●

ఖరగ్‌పూర్ పట్టణంలోని పోలిపాడ్యమి వేడుకలు భక్తిశ్రద్ధలతో తెలుగువారు జరుపుకొన్నారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

అంతరకళాశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

బంతిని కిక్ చేస్తున్న త్రిపాఠి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర విశ్వవిద్యాలయం (భంజవిహార్), క్రీడల మండలి ఆధ్వర్యంలో 53వ అంతర కళాశాలల పురుషుల పుట్‌బాల్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. భంజవిహార్ క్రీడామైదానంలో విశ్వవిద్యాలయం పీజీ కౌన్సిల్ అధ్యక్షుడు ఆచార్య సుకాంత్ కుమార్ త్రిపాఠి ప్రారంభించారు. 23 వరకు జరగనున్న పోటీల్లో వర్సిటీ పరిధిలోని 8 కళాశాలల జట్లు తలపడుతున్నాయి.

ఇంద్రద్యుమ్న దంపతులకు శ్రాద్ధకర్మలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: దేవ దీపావళి మూడు రోజుల్లో చివరి మూడో రోజు పూరీ శ్రీక్షేత్రంలో ముగింపు వేడుకలు శుక్రవారం జరిగాయి. ఆనవాయితీ ప్రకారం జగన్నాథుడు ఈ యుగంలో తల్లిదండ్రులుగా స్వీకరించిన ఇంద్రద్యుమ్న, గుండిచాదేవి రాజ దంపతులకు సేవాయత్‌లు స్వామి తరఫున శ్రాద్ధకర్మలు చేయించారు. దీపారాధన జరిగింది. దీనికి ముందుగా ఇతర గోప్యసేవలు చేపట్టారు. ఒబడా(మహాప్రసాదం), 56 రకాల పిండి వంటకాలు నైవేద్యం చేశారు. పురుషోత్తముని మూడురోజుల శ్రాద్ధ అవతారం, సేవలు పూర్తయ్యాయి.

విద్యావేత్త గౌరీ శంకర పండా మృతి

గౌరీ శంకర పండా భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురకు చెందిన విద్యావేత్త, రొటేరియన్, స్థానిక సెయింట్ జేవియర్స్ హైస్కూలు ఛైర్మన్ డాక్టర్ గౌరీ శంకర పండా (62) బ్రహ్మపుర సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. భౌతికకాయాన్ని స్థానిక మీనాక్షినగర్‌లోని సెయింట్ జేవియర్స్ హై స్కూలు ఆవరణలో కొంతసేపు దర్శనానికి ఉంచారు. బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ అక్కడికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. పలువురు పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, నగర ప్రముఖులు, రొటేరియన్లు, విద్యార్థులు పండాకు ఘన నివాళులర్పించారు. అనంతరం గౌరీ శంకర పండా పార్థివదేహాన్ని పూరీలోని అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో తీసుకువెళ్లారు.

అలరించిన నృత్య ప్రదర్శన

కూచిపూడి నృత్య ప్రదర్శనలో కళాకారులు

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక బాలాజీ నగర్ కల్యాణ వేంకటేశ్వర దేవస్థానంలో పోలి పాడ్యమి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రసాదసేవనం కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. శుక్రవారం ఆలయ కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 10 వేల మంది భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కూచిపూడి నృత్యాలు అలరించాయి. శిక్షకురాలు దీప్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు చంద్రమౌళి, సేవాదళ్ సభ్యులు సహకరించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ప్రత్యేక కార్యదర్శి శుభ్రా మహంత్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ ప్రత్యేక కార్యదర్శి శుభ్రా మహంత్ గజపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం గుసాని, గుమ్మ సమితుల్లో పర్యటించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బ్యాంకింగ్ సౌకర్యాలు, నీటి సరఫరాతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు. శుక్రవారం మోహన సమితిలోని పలు పంచాయతీలను పరిశీలించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు సమీక్షించారు. సమితి అభివృద్ధి అధికారి రాజీవ్‌దాస్ ఉన్నారు.

వంద పడకల వసతిగృహం ప్రారంభం

జయపురం: కొరాపుట్ జిల్లా లిమ పంచాయతీలో వంద పడకల సామర్థ్యం గల వసతిగృహాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కొట్పాడ్ ఎమ్మెల్యే రూపుబొత్ర, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు రాధబినోద్ సామంత్రాయ్, బీడీఓ పి.మనస్మితా, సర్పంచి తృప్తిబారోయి పాల్గొని వసతిగృహాన్ని ప్రారంభించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం ఐటీడీఏ తరఫున రూ.12 లక్షలు వెచ్చించి హాస్టల్ నిర్మించగా కొన్ని పనులు పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించినట్లు బీడీఓ తెలిపారు.

వసతిగృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పైలట్ స్కేల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రాజెక్ట్ వివరాలు తెలుసుకుంటున్న సింగ్ తదితరులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడిలో నాల్కో అల్యూమినా రిఫైనరీ కాంప్లెక్స్‌లో పైలట్ స్కేల్ ప్లాంట్ నిర్మాణం కోసం నాల్కో సీఎండీ బి.పి.సింగ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. నాల్కో కార్యనిర్వాహక సంచాలకులు నిరంజన్ సామల్, వాటర్ బోర్డు ఛైర్మన్ సత్యకుమార్, పీఅండ్‌టీ డైరెక్టర్ జగదీష్ అరోరా, మెటీరియల్ గ్రూప్ రాఘవేంద్ర తివారి, ప్రాజెక్ట్ ఈడీ వి.ఎస్.ఎస్.ఆనంద్ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై విచారణ

విచారణ జరుపుతున్న లోక్‌పాల్

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా చంద్రపుర్ సమితిలో 2024 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎమ్ఎన్ఆర్‌జీఎస్ పనులపై శుక్రవారం జిల్లా లోక్‌పాల్ సమీక్ష జరిపారు. సమితిలో బంద్రి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు లోక్‌పాల్ అక్షయకుమార్ దాస్ సమితిలో పర్యటించారు. గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అధికారి సౌమ్మకండ హాజరయ్యారు.

పిల్లల బాధ్యత తీసుకున్న జిల్లా యంత్రాంగం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా మోహన సమితి ఖర్చబడి పంచాయతీలోని పోలిగజపతి గ్రామంలో ముగ్గురు బాలలు దయనీయ స్థితిలో జీవిస్తున్నారని శిశు విభాగానికి సమాచారం అందిందని జిల్లా శిశు సంరక్షణ అధికారి అరుణ్‌కుమార్ తెలిపారు. వెంటనే ఓ బృందాన్ని పంపించి వారి ముగ్గురిని జిల్లా యంత్రాంగం హక్కున చేర్చుకున్నట్లు వివరించారు. వారి తండ్రి మద్యం తాగుతూ తిరుగుతాడని, తల్లి ఐదేళ్ల కిందట ఇల్లు విడిచి వెళ్లిపోయినట్లు, దీంతో అప్పటినుంచి వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీరి పూర్తి బాధ్యత జిల్లా యంత్రాంగం చూసుకుంటుందని అన్నారు.

బాధితురాలికి నష్టపరిహారం అందజేసిన పోలీసులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం కెనాల్ రోడ్డులో పురపాలక పరిధిలో కాంట్రాక్ట్ సంస్థ తరఫున విద్యుత్తు దీపాలను అమర్చుతున్న సమయంలో విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందాడు. మృతుడు నందపూర్ ఠాణా పరిధిలో బిరెన్ ఖెముండా(22)గా గుర్తించారు. మృతుడు కుటుంబానికి నష్టపరిహారం కింద కాంట్రాక్ట్ సంస్థ రూ.3.50 లక్షలు బిరెన్ భార్య బైజయంతికి 15 రోజుల కిందట అందజేశారు. బిరెన్ కుటుంబ సభ్యులు ఆ డబ్బును బలవంతంగా బైజయంతి దగ్గర తీసుకొని ఇంటి నుంచి గెంటేశారు. దాంతో ఆమె కన్నవారి ఇంటికి చేరుకుంది. రెండు రోజుల కిందట పోలీసులను ఆశ్రయించగా, చొరవ తీసుకున్న పోలీసులు రూ.50 వేలు తల్లిదండ్రులు, రూ.3 లక్షలు బైజయంతికి అందజేశారు.

హ్యూమన్‌సాగర్ మృతిపై అనుమానాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ ఒడియా సినీ గాయకుడు హ్యూమన్ సాగర్ మృతిపై ఆయన తల్లి, అభిమాన సంఘాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మత్తు మందులిచ్చి సాగర్ ఆరోగ్యాన్ని ఉద్దేశపూర్వకంగా క్షీణింపజేశారన్న ఆరోపణలొస్తున్నాయి. ఈ ఘటనలో సాగర్ మేనేజర్లు ప్రశాంత్ బెహర, దినేష్‌బెహరల ప్రమేయం ఉందని కొంతమంది శుక్రవారం బొలంగీర్ టౌన్ ఠాణాలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

నేటి బాలలే.. రేపటి శాస్త్రవేత్తలు

విద్యార్థులతో మాట్లాడుతున్న పరిశీలకుడు సాత్విక్ పట్నాయక్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల వైజ్ఞానిక, పర్యావరణ ప్రదర్శన నిర్వహించారు. మహారాజా బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత విజ్ఞాన పరిశీలకుడు సాత్విక్ పట్నాయక్, జిల్లా విజ్ఞాన పరిశీలకుడు ఎ.రవికుమార్ పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు ప్రాజెక్టులను పరిశీలించారు. బాలలు.. భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధానాచార్యుణి మోనాలిసా దాస్, అధ్యాపకులు దుర్గాసి శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

బంగారు, వెండి పతకాలు

పతకాలు అందుకుంటున్న వక్తలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ మెంటల్డ్ ఎస్ఎంఏఆర్‌టీక్యూఆర్ టెక్నాలజీస్ బంగారు, వెండి పతకాలు గెలుచుకుందని ఐఐటీ ప్రకటించింది. డీహెచ్ఆర్-ఐసీఎంఆర్, హెల్త్ రీసెర్చ్ ఎక్సలెన్స్ సమ్మిట్-2025లో ఇది సాధించింది.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా చందిలి పోలీసుస్టేషన్ జేకేపూర్‌లో ఝూన్సీరాణి(28) వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గురువారం రాత్రి కంపెనీ మెస్ క్వార్టర్‌లో ఈ ఘటన జరిగింది. ఐఐసీ ఉత్తమ కుమార సాహు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఝూన్సీ భర్త టిఫిన్ తీసుకు వచ్చేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. అతడు తిరిగి వచ్చే సమయానికి ఆమె ఉరేసుకొని ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరీక్షకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఝూన్సీకి కొడుకు(9), కూతురు(7) ఉన్నారు.

బ్రహ్మపురలో మరో యువకుడు...

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక పెద్దబజారు ఠాణా పరిధిలో సంజీవని నగర్‌లోని అద్దె ఇంట్లో పైకప్పునకు ఉరేసుకున్న ఓ యువకుడి మృతదేహాన్ని శుక్రవారం సాయంత్రం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జాజ్‌పూర్ జిల్లాకు చెందిన నిశికాంత్ బిశ్వాళ్ (35)గా గుర్తించారు. అస్కా రోడ్డులోని ఓ బైక్ షోరూమ్‌లో పని చేస్తున్నాడు. బిశ్వాళ్‌కు జాజ్‌పూర్‌లో ఉంటున్న అతడి భార్య పలుమార్లు ఫోను చేసినా స్పందించక పోవడంతో బ్రహ్మపురలోని అతడి మిత్రుడికి ఈ విషయాన్ని తెలిపింది. సదరు మిత్రుడు సంజీవని నగర్‌లోని అతడి ఇంటికి వెళ్లి చూడగా బిశ్వాళ్ మృతదేహం వేలాడుతూ కనిపించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవరంగపూర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన నవరంగపూర్ జిల్లా టెంటులిఖుంటి ఠాణా పరిధిలో భారగూడ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్రకోట గ్రామానికి చెందిన బిద్యాధర్ సింగ్(36) ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి వెళుతుండగా భారగూడ చౌక్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. స్థానికులు ఆయన్ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

చెరువులో పడి వృద్ధురాలి మృతి

నవరంగపూర్: చెరువులో పడి వృద్ధురాలు మృతిచెందిన ఘటన జిల్లాలో డాబుగావ్ ఠాణా పరిధిలో బడొలమ గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సారియా పూజారి(60) గ్రామ శివారులో ఉన్న చెరువు దగ్గరకు స్నానం చేసేందుకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా కనిపించలేదు. స్థానిక సారియా చెరువులో తేలుతూ ఉండటాన్ని స్థానికులు గుర్తించి కుటుంబీకులకు తెలియజేశారు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు.

ఎన్ఏసీలో నాలుగు దుకాణాలకు సీల్

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి ఎన్ఏసీకి సంబంధించిన దుకాణాలు ప్రజలు అద్దెకు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నారు. ప్రధాన రహదారిలో నాలుగు దుకాణాలకు అద్దె చెల్లించడం లేదని, పలుసార్లు నోటీసులు ఇచ్చినా జవాబు రావడం లేదని ఎన్ఏసీ కార్యనిర్వహణాధికారి ప్రసన్నకుమార్ పాడి తెలిపారు. గుడారి తహసీల్దార్ స్నేహలత సమక్షంలో నాలుగు దుకాణాలకు సీలు వేశామని పాడి తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

యువకులకు శిక్షణ శిబిరం

మాట్లాడుతున్న మిషన్‌శక్తి అనుసంధానకర్త తిమన్ బోర

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని యూనియన్ గ్రామీణ ఉపాధి శిక్షణ భవనంలో శుక్రవారం రాయగడ సమితి తాల్మండ పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది యువకులకు మేస్త్రీ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ డైరెక్టర్ త్రినాథ్‌బాగ్, జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ సునారం సింగ్, జిల్లా మిషన్‌శక్తి అనుసంధానకర్త తిమన్ బోర పాల్గొని మాట్లాడారు. 30 రోజులు శిక్షణ ఉంటుందని తెలిపారు. ప్రొఫెసర్ దిలీప్ తంతి, ఇన్‌స్టిట్యూట్ అనుసంధాన కర్త ప్రదీప్‌కుమార్ దాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతం కావాలి

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యజిత్ గమాంగ్, ఇతరులు

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం విధానసభ నియోజకవర్గం పద్మపురం సమితిలో కాంగ్రెస్ మరింత శక్తిమంతంగా మారాలని ఎమ్మెల్యే సత్యజిత్ గమాంగ్ అన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల కోసం ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నాయకులు రమాకాంత్ మాఝి, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించిన అధికారులు

గుణుపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఇళ్లు లేని వారికి ఇంటి స్థల పట్టాలు పంపిణీ చేస్తోంది. జిల్లా గుడారి సమితి డెప్పాగూడ పంచాయతీ కేంద్రంలో గుడారి తహసీల్దార్ ఎ.స్నేహలత, ఇతర అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు గ్రామాల్లో ఇళ్లు లేని వారికి ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. అర్హులుగా పెద్ద కితిలిలో 58, జిగిడిబటాలో 20 మందిని గుర్తించారు. వీరికి త్వరలో పట్టాలు అందుతాయని స్నేహలత తెలిపారు.

తహసీల్దారు కార్యాలయాల్లో వార్షిక తనిఖీలు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం తహసీల్దారు కార్యాలయంలో ఏడాదిగా జరుగుతున్న చెల్లింపులకు, వసూళ్లకు సంబంధించిన వార్షిక తనిఖీలు శుక్రవారం జరిగాయి. సబ్ కలెక్టర్ సస్యరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ నమ్రత, తహసీల్దార్ సబ్యశాచి జెన్నా, అదనపు తహసీల్దార్ చిత్తరంజన్ పట్నాయక్ నేతృత్వంలో ఏడాదిగా వసూలు చేసిన రాయల్టీ, సెస్, నీటిపన్ను తదితర దస్త్రాలను పరిశీలించారు.

పత్రాలు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ సస్యరెడ్డి, ఇతర అధికారులు

గిరి రైతుల ఆందోళన

కొరాపుట, న్యూస్‌టుడే: జిల్లాలో గిరి రైతులు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వర్షాలు పడే అవకాశం ఉందని వార్తలు వస్తుండటం వారిలో ఆందోళన మొదలైంది.

ప్రత్యేక తనిఖీలో భద్రతాదళాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో రైల్వే భద్రతాదళాలు, అధికారులు కలిసి మెటల్ డిటెక్టర్లలు, జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన మేళా

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఉన్న పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విజ్ఞాన మేళా జరిగింది. ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ పట్నాయక్ అధ్యక్షతన జరిగిన మేళాలో విద్యార్థులు 45 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా హాజరై సమితి విద్యాశాఖాధికారి చందన్ కుమార్ నాయక్, ఏబీఈఓ కె.గోపాల్, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు దేవిప్రసాద్ దాస్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు.

మేళాలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు

డీహెచ్‌హెచ్‌లో కేంద్ర వైద్య బృందం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం జిల్లా ప్రధానాసుపత్రిలో(డీహెచ్‌హెచ్‌లో) శుక్రవారం కేంద్ర వైద్య బృందం పర్యటించింది. బృందంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖాధికారి డా.రుచిజైన్, డా.స్వాతి కుమారి, డా.సంతోష్ బాగ్ ఆసుపత్రిలో ల్యాబ్‌లను పరిశీలించి, వైద్యులు అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. వివిధ వైద్య నమూనాల పరీక్షల రిపోర్టులను, ఆన్‌లైన్ అప్‌లోడింగ్ పరిశీలించి దోమల వలన వ్యాపించే రోగాలు, వాటి నివారణ గురించి సిబ్బందితో చర్చించారు.

(c) eenadu

క్వాంటం ఫీవర్..!

● ట్రిపుల్‌ఐటీలో ఐబీఎం 'కిస్కిట్ ఫాల్' హ్యాకథాన్ పోటీలు
● క్వాంటం కంప్యూటింగ్‌లో సత్తా చాటిన విద్యార్థులు

నైపుణ్యాలు నేర్పించాలే కానీ.. మన యువత అద్భుతాలు సృష్టించగలరు. ఆవిష్కరణలు చేయగలరు. సరైన వేదిక ఏర్పాటు చేసి ప్రోత్సహించడమే ఆలస్యం. అందుకు ఉదాహరణ ట్రిపుల్ ఐటీలో ఇటీవల ఐబీఎం ఐటీ సంస్థ మార్గదర్శకత్వంలో జరిగిన 'కిస్కిట్ ఫాల్ ఫెస్ట్'. ఈ కార్యక్రమంలో నిర్వహించిన హ్యాకథాన్ పోటీల్లో ట్రిపుల్ ఐటీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు బృందాలుగా ఏర్పడి తయారు చేసిన ప్రాజెక్టులకు ప్రశంసలు, అవార్డులు అందాయి.
–న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

❖ 'కిస్కిట్' అనేది ఐబీఎం రూపొందించిన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కిట్. క్వాంటం కంప్యూటింగ్‌లో ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఆవిష్కరణతోపాటు సమస్యలు పరిష్కరించొచ్చు. ఇది పైథాన్ లాంగ్వేజ్‌లో అందుబాటులో ఉంది. కార్యశాలలు, హ్యాకథాన్, నెట్‌వర్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు క్వాంటం కంప్యూటింగ్‌పై అవగాహన కల్పించడంతోపాటు రానున్న రోజుల్లో ఉద్యోగావకాశాలపై అనుభవజ్ఞులైన వారితో సలహాలు, సూచనలు ఇవ్వడమే 'కిస్కిట్ ఫాల్ ఫెస్ట్' లక్ష్యం.

❖ క్వాంటం కంప్యూటింగ్ ప్రస్తుతం వినియోగిస్తున్న కంప్యూటర్లతో పోల్చితే సాంకేతిక సమస్యల పరిష్కారంలో, సమాచార సేకరణలో వేగవంతమైంది. అత్యంత రక్షణాత్మక అనుసంధాన వ్యవస్థ కలిగి ఉంటుంది.

❖ క్వాంటం కంప్యూటింగ్‌పై పట్టు సాధిస్తే రీసెర్చ్ సైంటిస్ట్, క్వాంటం సాఫ్ట్‌వేర్ డెవలపర్, క్వాంటం హార్డ్‌వేర్ ఇంజినీర్, సైబర్ సెక్యూరిటీ స్పెషలిస్ట్, డేటా సైంటిస్టులుగా అవకాశాలున్నాయి. ఐటీ కంపెనీ, వైద్య, ప్రభుత్వ, రక్షణ శాఖల్లో ఉద్యోగాలున్నాయి.

❖ కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీ నిర్మాణం దిశగా అడుగు ముందుకేస్తోంది. క్వాంటం కంప్యూటింగ్‌పై యువతకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తోంది.

సున్నిత సమాచారం చోరీ కాకుండా

విద్యార్థులు సంధ్య, సరిచందన, మాన్విత బృందంగా ఏర్పడి రూపొందించిన ప్రాజెక్టుకు మొదటి బహుమతి దక్కింది. ముగ్గురు యువతులు కలిసి క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ పద్ధతిలో ఈ91 ప్రోటోకాల్‌ను ఉపయోగించి ఎన్‌క్రిప్టెడ్ అప్లికేషన్ తయారు చేశారు. ఈ యాప్ సున్నితమైన సమాచారం చోరీకి గురి కాకుండా రక్షణ వ్యవస్థలా పని చేస్తుంది. ప్రభుత్వ, రక్షణ రంగాలతోపాటు బ్యాంకింగ్ వ్యవస్థలా దీన్ని వినియోగించొచ్చు. నిర్వాహకులు ఈ ప్రాజెక్టును మెచ్చి ప్రథమ బహుమతి అందించారు.

తప్పులకు తావు ఉండదు

క్వాంటం కంప్యూటింగ్‌లోని హైబ్రిడ్ ఈ91, డైనమిక్ బెల్స్ సంయుక్తంగా బి.ఎన్.సూర్య, ఎం.ప్రదీప్ రోషన్‌బాబు, ఎస్.అమృత వర్షిణి, ఎ.ఎం.నందిని లు ప్రాజెక్టు రూపొందించారు. పరిశోధక, రక్షణ, ఆర్థిక రంగాల్లో ఈ సమాచార బదిలీ మూడో వ్యక్తి వినకుండా, సైబర్ దాడులు జరగకుండా, సున్నితమైన సమాచారాన్ని ప్రమాదకర వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడేందుకు వినియోగిస్తారు. దీనిపై విద్యార్థి బృందం గూగుల్ స్లైడ్‌లో ప్రాజెక్టు ప్రజెంటేషన్ రెండో బహుమతి దక్కింది.

వ్యాధులు గుర్తించడంలో సాయం

క్వాంటం కంప్యూటింగ్‌లో 'ప్రోటీన్ ఫోల్డింగ్ సిమ్యులేటర్' అనే టూల్ ద్వారా కొత్త ఔషధాలు కనిపెట్టొచ్చని జె.సాయి, సాయి అఖిల్, ఐ.ఎం.ఎస్.స్వామి, ఎన్.సి.బి.ఎస్.సాయిరాం, వి.భరత్‌సాయి బృందం తెలియజెప్పింది. దీంతో ఈ టూల్‌ను వ్యాధులు గుర్తించే అత్యున్నతమైన సాంకేతికత కలిగిన పరికరాల్లో, విద్యా రంగంలోని ఏదైనా అంశంపై బోధనకు, నేర్చుకునేందుకు ఉపయోగించొచ్చని ప్రాజెక్టు రూపంలో వివరించగా ప్రశంసలతోపాటు బృందం తృతీయ స్థానం సాధించింది.

మలేరియాపై వాస్తవాలు చెప్పండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: మన్యంలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది పనితీరు మెరుగుపడాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, విప్ జగదీశ్వరి, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు విజయచంద్ర, జయకృష్ణ, ఎమ్మెల్సీ విక్రాంత్‌తో కలిసి మాట్లాడారు. మలేరియాపై యంత్రాంగం వాస్తవాలు వెల్లడించడం లేదని, ఇటీవల పాలకొండ నియోజకవర్గంలో ఓ బాలిక మృతిచెందిందని జయకృష్ణ ఆరోపించారు. దీనిపై సమగ్ర నివేదిక తెప్పించాలని కలెక్టర్‌ను అచ్చెన్నాయుడు ఆదేశించారు. నాబార్డు నిధులతో చేపట్టిన నిర్మాణాలు నిలిచిపోయాయని, నిధులు దారిమళ్లాయని కొందరు ప్రజాప్రతినిధులు చెప్పారు. పరిశీలించాలని మంత్రి సూచించారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో వసతులు, టాయిలెట్లు కల్పన ఆధునికీకరణ చేపట్టాలని ఆరా తీశారు. ★ పాడి పరిశ్రమను వృద్ధి చేసేందుకు చిత్తూరు జిల్లా నమూనాను ఇక్కడ అమలు చేయాలని చెప్పారు. జిల్లాలో జరుగుతున్న ప్రయత్నాలను అధికారులు వివరించారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టరు పవర్ స్వప్నిల్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో సంధ్యారాణి, శ్రీనివాసరావు, కలెక్టరు తదితరులు

ఆదర్శ జిల్లాగా మన్యం: పార్వతీపురం: ఈ ఏడాది ఇప్పటివరకు ఎస్సీలపై వేధింపుల కేసులు నమోదుకాని జిల్లాగా మన్యం ఆదర్శంగా నిలిచిందని ఎస్సీ కమిషను ఛైర్మన్ కె.ఎస్.జవహర్ చెప్పారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు.

కోతే కదా.. పోతే పోనీలే..!

– న్యూస్‌టుడే, గార

ఒకప్పుడు ఆహ్లాదం పంచిన ప్రాంతం.. ఇప్పుడు ఉసూరుమంటోంది. కళకళలాడిన తీరం వెలవెలబోతోంది. గార మండలం కొంగుబుట్టం-మత్స్యలేశం సాగర తీరం కోత ఆగట్లేదు. వంశధార నది నీటి ప్రవాహం కారణంగా పరిస్థితి దయనీయంగా మారుతోంది. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు సాగర జలాల్లో కలిసి పోతున్నాయే తప్ప ఫలితం కనిపించట్లేదు.

వైకాపా హయాంలో రూ.7.54 కోట్ల అంచనాలతో వరద రక్షణ పనులు చేపట్టారు. గుత్తేదారుకు సుమారు రూ.2 కోట్ల వరకు బకాయి ఉండటంతో ఆయన మధ్యలోనే వదిలేశారు. ఆ తర్వాత కోత పెరగడంతో నిర్మించిన ఇసుక గట్టు కనుమరుగై ప్రజాధనం గంగపాలైంది. ఇదే పరిస్థితి కొనసాగితే మత్స్యలేశం, బందరువానిపేట, పెద్దగణగళ్లవాని పేట గ్రామాలు కనుమరుగైపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రస్తుతం మరింత కోతకు గురైన తీరం ఇలా..

సన్నగిల్లుతున్న ఆశలు..

■ కె.మత్స్యలేశం తీర ప్రాంతాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ గతేడాది జులైలో పరిశీలించారు.
■ ఆ సమయంలో జలవనరులశాఖ అధికారులు సమస్య పరిష్కారం కావాలంటే సుమారు 1,600 మీటర్ల మేర రాతికట్ట నిర్మించాలని, అందుకు రూ.40 కోట్ల వరకు అవుతుందని తెలిపారు.
■ మూడు నెలల కిందట నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్(ఎన్‌సీసీఆర్) బృందం స్థానికంగా పర్యటించింది. కోత నివారణకు సుమారు రూ.90 కోట్లు అంచనాతో ప్రభుత్వానికి నివేదిక పంపింది. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి కదలిక లేకపోవడంతో స్థానికుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి.
■ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే పనులు చేపడతామని జలవనరులశాఖ డీఈఈ రవీంద్రనాయుడు తెలిపారు.

కాసులు రాక.. కష్టాలు పోక..!

● బిల్లుల చెల్లింపులో జాప్యం
● మన్యంలో ఆగిన రహదారుల నిర్మాణం

గిరిజన ప్రాంతంలో రహదారుల కష్టాలు తీర్చడానికి 'పల్లె పండగ', 'అడవితల్లిబాట', 'డోలీ రహదారులు' పేర్లతో ఉపాధిహామీ నిధులు మంజూరు చేశారు. కానీ ఈ పనుల్లో ఏదీ పూర్తవ్వక.. ప్రజలకు అనుకున్న మేలు చేకూర్చలేని దుస్థితి. బిల్లులు చెల్లించి, మన్యం దారులకు మోక్షం కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం, గుమ్మలక్ష్మీపురం

71 దారులు.. 11 పూర్తి

జిల్లా వ్యాప్తంగా 15 మండలాల్లో 71 పనులకు పంచాయతీరాజ్ శాఖ ఉపాధిహామీ పథకం నిధులు మంజూరు చేసింది. ★ 12.97 కి.మీ మేర 42 సిమెంటు రహదారుల పనులకు రూ.10.30 కోట్లు, 48.81 కి.మీ 29 బీటీ రోడ్లకు రూ.42.90 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో 11 మాత్రమే పూర్తయ్యాయి. 22 ప్రారంభించలేదు. మిగిలినవి వివిధ దశల్లో ఆపేశారు. ★ ఇప్పటివరకు రూ.17.21 కోట్ల పనులు జరగగా రూ.11.99 కోట్ల బిల్లులు అప్‌లోడ్ చేశారు. రూ.4.51 కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయి. ఇంకా రూ.7.48 కోట్లు చెల్లించాలి.

రాళ్లు తేలిన అడ్డంగిజంగిడిభద్ర రహదారి

అడవితల్లికి దారేదీ?

అడవితల్లి బాట పేరుతో మూడు రోడ్లు మంజూరు కాగా.. రూ.9 కోట్లతో చేపట్టిన బాగుజోల రహదారి (6.6 కి.మీ) పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. రిట్టపాడు, మంత్రజోల రోడ్లు పనులు ఆగిపోయాయి.

డోలీ మోత ఉండకూడదని..

జిల్లాలో డోలీ మోత ఉండకూడదని దారిలేని గ్రామాలకు నిధులు మంజూరు చేశారు. కురుపాం నియోజకవర్గంలో 51 గ్రామాలకు రూ.20.45 కోట్లు, పార్వతీపురంలో 5 రోడ్లకు రూ.52.15 లక్షలు, పాలకొండలో ఆరింటికి రూ.125 లక్షలు, సాలూరులో 21 దారులకు రూ.5.43 కోట్లు మంజూరు చేశారు. ఇంకా ఆయా పనులు ప్రారంభం కాలేదు.

పూర్తికి చర్యలు

నిధులు త్వరలోనే విడుదల అవుతాయి. మంజూరైన అన్ని పనులు పూర్తిచేసే దిశగా చర్యలు చేపడుతున్నాం.
– వీఎస్ నగేష్, పీఆర్ ఇంజినీరింగు అధికారి

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కార్యదర్శులతో కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ గ్లాసులు, కంచాలు విక్రయిస్తున్నవారిపై అపరాధ రుసుము రూ.6500 విధించారు. వ్యర్థాలను రహదారిపై వేస్తున్న వారిని హెచ్చరించారు.

రవాణా, ఉపాధి కల్పనే ధ్యేయం

సాలూరు, న్యూస్‌టుడే: గిరి శిఖర గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు పరిచి, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిరిజన శాఖ మంత్రి జి.సంధ్యారాణి అన్నారు. కొదమ పంచాయతీ లొద్ద జలపాతం నుంచి చింతామల గ్రామానికి రోడ్డు నిర్మించాలని కోరుతూ శుక్రవారం గిరిజనులు మంత్రికి వినతి సమర్పించారు. జలపాతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసి రవాణా, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. డోలీమోతలు లేని గిరిజన గ్రామాలే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.

ధర వింటే.. గుడ్లు తేలేయాల్సిందే..!

– న్యూస్‌టుడే, సోంపేట

కోడి గుడ్డు ధర చుక్కలు చూపిస్తోంది. మూడు వారాల వ్యవధిలో వంద గుడ్ల ధర గతం కంటే రూ.120కుపైగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. నవంబరు ప్రారంభం నాటికి వంద గుడ్ల ధర ఫారం వద్ద రూ.5.70గా ఉంటే.. ప్రస్తుతం రూ.6.50 పలుకుతోంది. రిటైల్‌గా రూ.7.50 నుంచి రూ.8 వరకు అమ్ముతున్నారు. రాష్ట్రం నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువగా గుడ్ల ఎగుమతి అవుతుండటంతో డిమాండ్ పెరిగింది. మరోవైపు కార్తికమాసం పూర్తి కావడంతో గుడ్ల వినియోగం పెరిగే అవకాశం ఉందని, ధర మరింత పెరగొచ్చని వ్యాపారులు చెబుతున్నారు.

ఎందుకీ పరిస్థితి.. శీతాకాలంలో ఉత్పత్తిదారులు ఏటా గుడ్ల ఉత్పత్తిని 20 శాతం వరకు పెంచుతుంటారు. వ్యాధుల తీవ్రత, కోళ్ల దాణాలో వినియోగించే సోయా ధర పెరగడం తదితర కారణాలతో ఈ ఏడాది ఉత్పత్తి పెంచేందుకు ఆసక్తి చూపలేదని ఓ కోళ్లఫారం యజమాని బాబూరావు వివరించారు.

◆ జిల్లాలో రోజుకు 15 లక్షల వరకు గుడ్ల అమ్మకాలు జరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు సముద్రంపై చేపల వేట తగ్గడం వల్ల వీటి వినియోగం పెరిగి సామాన్యులపై ఆర్థిక భారం పడుతోంది.

రంగురంగుల పంట.. నేలకు సారమంట

వరి కంకులు.. చుట్టూ రసాయనాలు లేకుండా పండించిన పెసలు, ఉలవలు, కందులు, జొన్నలు.. వాటి పక్కనే టమోటా, వంగ వంటి కూరగాయల మొక్కలు.. ప్రకృతి వ్యవసాయం, నేలసారం గురించి తెలుపుతూ రంగోలీలా రూపొందించిన ఈ దృశ్యం జిల్లా కేంద్రంలో శనివారం చూపరులను ఆకర్షించింది. కొత్తగా ప్రారంభమైన జిల్లా భూసార పరీక్ష కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయ చక్రాన్ని ఇలా తీర్చిదిద్దింది. రైతులు సహజ వ్యవసాయం వైపు దృష్టి పెట్టేలా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్(ఏపీ సీఎన్‌ఎఫ్) అవగాహన కల్పిస్తోంది. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

అండర్-23లో 'ఆంధ్ర' విజయం

గెలుపొందిన జట్టు క్రీడాకారులు, నిర్వాహకులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-23 క్రికెట్ పోటీల్లో ఆంధ్ర జట్టు 58 పరుగుల తేడాతో ఒడిశా జట్టుపై విజయం సాధించింది. శుక్రవారం బరోడాలో జరిగిన మ్యాచ్‌లో తొలుత ఆంధ్ర జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ 103 (4×6, 6×6), ఎం.హేమంత్‌రెడ్డి 65, కె.ఎస్.ఎన్.రాజు 57 పరుగులతో సత్తా చాటారు. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఒడిశా జట్టు 47 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులో టి.ముండే 50 పరుగులు చేశాడు. ఆంధ్ర బౌలర్ టి.సాయిశ్రావణ్ 3 వికెట్లు తీశాడు.

గరివిడి కాజా.. తింటే మజా

నోట్లో పెట్టగానే తియ్యగా కరిగిపోయే చెనా కాజా.. రుచి మధురం.. గరివిడి పేరు చెప్పగానే టక్కున గుర్తొచ్చేది ఈ స్వీటే. ఇక్కడ మాత్రమే దొరికే ఒక ప్రత్యేకమైన రకం ఇది. కాకినాడ గొట్టం కాజా మాదిరిగా ప్రసిద్ధి చెందింది. దీని తయారీ విధానం ప్రత్యేకంగా ఉంటుంది. దాదాపు ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లా వాసులకు ఈ స్వీటు సుపరిచితమే. కాలక్రమేణా ఉత్తరాంధ్ర, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. – న్యూస్‌టుడే, గరివిడి

తయారీ ప్రత్యేకం

కేవలం పాలను మాత్రమే కాజా తయారీలో ఉపయోగిస్తారు. మరే పదార్థాలు కలపరు. స్వచ్ఛమైన పాలు వేడిచేసి, చల్లార్చిన తర్వాత సహజ సిద్ధమైన పులుపు పదార్థాలను ఉపయోగించి విరిగిపోయేలా చేస్తారు. అందులో నుంచి వచ్చిన చిన్న చిన్న ముద్దలను చుట్టి, పాకంలో నానబెట్టి ఈ కాజాలను తయారుచేస్తారు. నాణ్యమైన పదార్థాలు, రంగు, రుచి, వాసన చక్కగా ఉండడంతో తినడానికి అంతా ఇష్టపడతారు.

పరిచయం ఇలా..

దాదాపు 60 ఏళ్ల క్రితం ఓ కుటుంబం ఒడిశా నుంచి గరివిడికి వలస వచ్చి, చెనా కాజాను ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేసింది. అనతి కాలంలోనే ప్రాచుర్యం పొందింది. ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపడంతో గరివిడిలోని మిగతా స్వీటు దుకాణదారులూ తయారు చేయడం మొదలుపెట్టారు. బంధువులు, తెలిసిన వారి ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రాంతాలకు పంపేవారు. అలవాటు పడిన ఆయా ప్రజలు ఇక్కడికి వచ్చిన ప్రతిసారీ కొనుగోలు చేస్తుంటారు. శుభకార్యమేదైనా ఖాజా ఉండాల్సిందే. దారిలో వెళ్లేవారెవరైనా.. గరివిడి రాగానే కాజా కొనుగోలు చేయాల్సిందే.

గ్రీన్ అంబాసిడర్లపై నిర్లక్ష్యం తగదు

పాలకొండ, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం చూపడం తగదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తంపటాపల్లి గ్రామంలో సమావేశం అనంతరం ఆందోళన చేపట్టారు. గ్రీన్ అంబాసిడర్ల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు కాదా రాము, ఎన్.గురువులు, సూర్యనారాయణ, ఫకీరు, ఆనంద్, రవి, వీరన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చర్మవ్యాధులపై శీతకన్నొద్దు..!

సర్వజనాసుపత్రికి బాధితుల తాకిడి

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ప్రస్తుతం చలి చంపేస్తోంది. రోజురోజుకు శీతల గాలుల తీవ్రత పెరుగుతోంది. ఆ ప్రభావంతో చర్మ రుగ్మతలు వేధిస్తుంటాయి. చర్మం పొడిబారడం, పగుళ్లు రావడం, దురదతో కూడిన ఎర్రటి మచ్చలు ఏర్పడటం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రద్దీ ప్రదేశాలు, వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల నుంచి చర్మ సమస్యలు అవకాశముందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

◆ శ్రీకాకుళం సర్వజనాసుపత్రిలోని చర్మ వ్యాధుల విభాగానికి ప్రస్తుతం రోజుకు 80 నుంచి 90 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తున్నారు.

◆ సాధారణంగా నెలకు 1,500 నుంచి 2,000 వరకు ఓపీ ఉంటుంది. ఇటీవల రోగుల తాకిడి పెరగడంతో ఈ నెల ఆ సంఖ్య మూడు వేలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఎదురయ్యే ఇబ్బందులివీ..

● చర్మం పొడిబారి తామర(ఎగ్జిమా) వస్తుంది. దురద ఎక్కువగా ఉంటుంది. గోకితే దద్దుర్లు ఏర్పడి మంట పుడుతుంది.
● జలుబు, దగ్గు, ఎక్కువగా ఉన్న పిల్లలు ఎటోపిక్ డెర్మటైటిస్ వ్యాధికి గురికావడంతో ఎరుపు రంగు మచ్చలు వస్తాయి.
● సొరియాసిస్ సోకి చర్మంపై మచ్చలు ఏర్పడి పొట్టులా రాలిపోతూ దురద వస్తుంది. ● తలలో చుండ్రు పెరుగుతోంది.
● సెబోరిక్ డెర్మటైటిస్ తలలో ఏర్పడి పొట్టులా చర్మం ఊడిపోతుంది. ● కాళ్ల మడమలు, పెదాలు, చేతులపై పగుళ్లు వస్తాయి.
● చేతి మునివేళ్లు మంటగా ఉండి గుంజినట్లు అవుతాయి.



ఏం చేయాలంటే..

● చలి తీవ్రత ఎక్కువగా ఉండే వేళల్లో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు పూర్తిగా చర్మాన్ని కప్పేలా ఉన్ని లేదా కాటన్ దుస్తులు ధరించాలి. సన్‌స్క్రీన్ లేపనాలు వాడాలి.
● గ్లిజరిన్ సబ్బులు వాడాలి. గోరువెచ్చని నీటితో స్నానం చేయడం ఉత్తమం. చర్మం తేమగా ఉండేలా ప్రతి 2 గంటలకోసారి కొబ్బరి నూనె, కోల్డ్ మాయిశ్చరైజర్ క్రీములు పూసుకోవాలి.
● గృహిణులు పాత్రలు కడిగేందుకు సబ్బులు వాడతారు. ఆ పని పూర్తయిన వెంటనే చేతుల్ని శుభ్రం చేసుకుని కొబ్బరినూనె, మాయిశ్చరైజర్ క్రీములు, ఇతర లేపనాలు రాసుకోవాలి.
● రోజుకు కనీసం 3 లీటర్ల నీరు తాగాలి. విటమిన్ 'సి' ఉండే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. సొరియాసిస్, తామర, దద్దుర్లు ఏర్పడితే ఇంట్లోనే సొంత వైద్యం చేసుకోకుండా తక్షణమే వైద్య నిపుణులను సంప్రదించి.. సలహా తీసుకోవాలి.

నిర్లక్ష్యం చేయకూడదు..

చర్మ రుగ్మతలకు ప్రాథమిక దశలోనే వైద్యం తీసుకుంటే సమస్య జఠిలం కాకుండా పరిష్కరించుకోవచ్చు. నిర్లక్ష్యం చేస్తే వ్యాధి పెరుగుతుంది.. సొరియాసిస్, తామర వచ్చినవారు వైద్యుల సూచనల మేరకు సక్రమంగా మందులు వినియోగించాలి. శీతాకాలంలో చర్మం ఎప్పుడూ తేమగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలి.
- డా. వావిలాపల్లి రేవతి, చర్మవ్యాధి నిపుణురాలు, శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి

చోరీకి పాల్పడి... పట్టుబడిన నిందితులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణ ఆదర్శ ఠాణా పరిధిలోని కాశీనగర్ సమితి రాణిపేట గ్రామం సింహనగర్‌లోని ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులను స్థానికులు పట్టుకున్నారు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఠాణా అధికారి ప్రశాంత్ భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కర్ణం సింహాద్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంటికి తాళం వేసి వృత్తిరీత్యా బయటకి వెళ్లే సమయంలో నిందితులు ఇంట్లోకి చొరబడి బీరువాను పగులగొట్టి నగదు దోచుకుంటున్న సమయంలో, ఫిర్యాదుదారుడు ఇంటికి వచ్చి చూసేటప్పటికి తాళం పగులగొట్టి ఉండటం గమనించి ఇరుగుపొరుగు వారికి సమాచారం అందజేశారు. వెంటనే వారంతా ఏకమై వెళ్లి చూడగా నిందితులు లోపల ఉండి సామగ్రి అంతా ఒక దగ్గర ఉంచే సమయంలో పట్టుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వారి నుంచి 3 తులాల బంగారం, పది తులాల వెండితో పాటు రూ.20 వేలు నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు వివరించారు. నిందితులు పర్లాఖెముండి పట్టణంలోని సంజయ్‌గాంధీ కాలనీకి చెందిన మంగళం చంటి(27), డోలోబంద వీధికి చెందిన ఎన్.నగారాను(31) లుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసి శుక్రవారం సాయంత్రం కోర్టుకు తరలించినట్లు వివరించారు.

వేధింపులు ఆగేలా.. వేదన తీరేలా..!

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ప్రస్తుతం చాలామంది వరకట్న వేధింపులతో ఇబ్బంది పడుతున్నారు. రోజూ ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు వరకట్న నిషేధిత చట్టాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో 2015 నుంచి ఇప్పటివరకు 71 కేసులు నమోదయ్యాయి. బాధితులకు రూ.20 లక్షల మేర పరిహారం అందినట్లు ఐసీడీఎస్ అధికారులు చెబుతున్నారు.

● విజయనగరానికి చెందిన కె.వీరబాబు అదనపు కట్నం కోసం భార్యను వేధించేవాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు కేసు నమోదైంది. తాజాగా అతడికి సంవత్సరం జైలు శిక్ష పడింది.

రక్షణాధికారిగా ఆర్డీవో..

రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం రెవెన్యూ డివిజినల్ అధికారులను ఈ చట్టం రక్షణాధికారులు నియమించింది. బాధితులకు అవగాహన కల్పించి, వారికి న్యాయం చేసేందుకు కలెక్టర్ ఛైర్మన్‌గా ఉండే కమిటీ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఎస్పీ, సంయుక్త కలెక్టర్, ఐసీడీఎస్ పీడీ, అయిదుగురు సామాజిక కార్యకర్తలు ఉంటారు. మరో అడ్వైజరీ కమిటీ కూడా పనిచేస్తుంది.

శిక్ష ఇలా..

కట్నం ఇవ్వడం లేదా తీసుకోవడం నేరంగా పరిగణిస్తారు. జిల్లాలో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వచ్చిన ఫిర్యాదును పరిశీలిస్తుంది. నేరం రుజువైతే ఆరు నెలల నుంచి అయిదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. కనీసం రూ.10 వేల జరిమానా విధిస్తారని, తీవ్రత ఆధారంగా శిక్ష ఉంటుందని ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి తెలిపారు. చట్టంపై అవగాహన పెంచుకుని, బాధితులు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

ఫిర్యాదు ఎలా..:

వేధింపులకు గురవుతున్న బాధితులు ఆర్డీవో కార్యాలయంలో లేదా స్థానికంగా ఉండే అంగన్వాడీ కేంద్రాల్లో, సీడీపీవోలను ఆశ్రయించవచ్చు. లేదా మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 181, పోలీసు హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఐసీడీఎస్ జిల్లా కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ కూడా ఉంటుంది.

దీపం.. దేదీప్యం

గరుగుబిల్లి మండలం తోటపల్లి దేవస్థానం నాగావళి నదీ తీరంలో పవిత్ర కార్తికమాసం చివరిరోజు శుక్రవారం పోలిపాడ్యమి పూజలు, దీపారాధనతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేలాది మంది మహిళలు, భక్తులు తెల్లవారుజామునే చేరుకుని నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, అరటి దవ్వలపై కార్తిక దీపాలు విడిచిపెట్టారు. ఆలయం ప్రధాన అర్చకులు వి.వి.అప్పలాచార్యులు నదికి పంచహారతులిచ్చారు. శ్రీ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.
– న్యూస్‌టుడే, గరుగుబిల్లి, గ్రామీణం


పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

విమానాశ్రయంలో వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత పార్కింగ్ సమయం పొడిగింపు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై విమానాశ్రయంలోని దేశీయ, విదేశీ టెర్మినల్లో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, రోగులు, గర్భిణులు పది నిమిషాల వరకు ఉచితంగా వాహనాలను పార్కు చేసుకునే వసతి కల్పించారు. ఇదివరకు పది నిమిషాలకు పైగా పార్కింగ్ చేసే వాహనాలకు ప్రతి 30 నిమిషాలకు రూ.85 వసూలు చేసేవారు. 15 నిమిషాల కన్నా ఎక్కువసేపు పార్కు చేస్తే ప్రతి 30 నిమిషాలకు చొప్పున ఛార్జీలు వసూలు చేసేవారు. ఈ నేపథ్యంలో 'డిజెబిలిటీ రైట్స్ అలియన్స్ టీమ్(డీఆర్ఏటీ)' సభ్యులు విమానాశ్రయ డైరెక్టర్ ఎం.రాజకిశోర్‌ను సంప్రదించి, చక్రాల కుర్చీ నుంచి వాహనాలకు ఉచిత పార్కింగ్ సమయాన్ని పొడిగించాల్సిందిగా విన్నవించారు. దీనిపై ఏఏఐ సానుకూలంగా స్పందించింది. ఉచితంగా పార్కు చేసే సమయాన్ని 10 నుంచి 15 నిమిషాలకు పెంచింది.

గ్రూప్-1 మెయిన్స్ హాల్‌టికెట్ల విడుదల

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు హాల్‌టికెట్లను టీఎన్‌పీఎస్సీ శుక్రవారం విడుదల చేసింది. డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ తదితర 72 పోస్టుల భర్తీకి టీఎన్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు జూన్ 15న నిర్వహించింది. అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి మెయిన్స్ పరీక్షలు డిసెంబరు 1 నుంచి 4వ తేదీ వరకు, 8 నుంచి 10వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందుకుగాను హాల్‌టికెట్లను శుక్రవారం టీఎన్‌పీఎస్సీ వెబ్‌సైట్ www.tnpsc.gov.in లో విడుదల చేసింది. అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎగ్జామ్స్ కంట్రోలర్ షణ్ముగ సుందరం తెలిపారు.

23 నుంచి ఐఐటీఎంలో 'చెస్ టోర్నమెంట్'

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్‌లో 'శస్త్ర క్లాసికల్ ఎఫ్‌ఐడీఈ రేటెడ్ చెస్ టోర్నమెంట్' జరుగనుంది. 23 నుంచి 26వ తేదీ వరకు జరిగే పోటీలకు ఐఐటీలోని స్టూడెంట్ యాక్టివిటీస్ సెంటర్ వేదిక కానుంది. ఉదయం 10 గంటకు పోటీలు ప్రారంభమవుతాయని ఐఐటీ శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. విజేతలకు రూ.5 లక్షల విలువైన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపింది.

ఆరుగురు మంత్రుల అవినీతిపై భాజపా ఫిర్యాదు

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆరుగురు మంత్రుల అవినీతిపై విచారణ జరపాలని తమిళనాడు భాజపా కేంద్రప్రభుత్వాన్ని కోరింది. కోయంబత్తూరుకు వచ్చిన ప్రధాని మోదీకి రాష్ట్ర భాజపా ప్రధాన కార్యదర్శి మురుగానందం వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు, పార్టీ బలోపేతంపై అందులో వివరించినట్లు సమాచారం. అవినీతికి పాల్పడిన ఆరుగురు మంత్రుల పేర్లు, ఆధారాలతో ఫిర్యాదుపత్రం కూడా ఇచ్చినట్లు తెలిసింది.

11 జిల్లాలకు భారీ వర్ష సూచన

ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని డెల్టా జిల్లాలు సహా 11 జిల్లాల్లో శనివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధన కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. శనివారం ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, అది పశ్చిమ, వాయువ్య దిశలో పయనించి నవంబరు 24న దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడనుందని, ఆ తర్వాత 48 గంటల్లో వాయువ్య దిశలో పయనించి నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో శనివారం కొన్ని ప్రాంతాల్లో, 23న దక్షిణ తమిళనాడులో చాలా చోట్ల, ఉత్తర తమిళనాడులో కొన్ని చోట్ల, 24న రాష్ట్రంలో కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని, శనివారం కన్యాకుమారి, తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి, రామనాథపురం, పుదుక్కోట్టై, కడలూరు, డెల్టా జిల్లాలైన తంజావూరు, తిరువారూరు, నాగపట్నం, మైలాడుతురై జిల్లాలు, అదేవిధంగా ఈ 11 జిల్లాలతో పాటు శివగంగ, మదురై, విరుదునగర్, 24న కన్నియాకుమారి, తిరునెల్వేలి, తూత్తుకుడి, రామనాథపురం, పుదుక్కోట్టై, డెల్టా జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. చెన్నై, శివారు ప్రాంతాల్లో శనివారం ఆకాశం మేఘావృతమై కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. గడచిన 24 గంటల్లో అత్యధికంగా కారైక్కాల్, తిరువారూరులో 5 సెం.మీ., నాగపట్టినం 4 సెం.మీ., నాగపట్టణంలోని తలైజ్ఞాయిరు, వేళాంగణ్ణిలో 3 సెం.మీల వర్షపాతం నమోదైంది.

పోర్టులో కాలుష్యంపై పోరు

● చెన్నైలో పర్యావరణహిత 'టగ్' పడవల వినియోగానికి సన్నాహాలు

కాలుష్యంపై చెన్నై పోర్టు సమర శంఖం పూరించింది. తొలిసారిగా టగ్ బోట్లను హరితంగా మార్చే ప్రక్రియ మొదలుపెట్టింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని ఇతర ఓడ రేవుల్లోనూ చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉంది. ఈనాడు-చెన్నై

భారీ నౌకలు ఇతరత్రా ప్రాంతాల నుంచి పోర్టుకు వచ్చాక వాటిని నిర్దేశిత బెర్త్‌కు చేర్చేందుకు 'టగ్ బోట్స్' ఉపయోగిస్తారు. వాటిని హరితంగా మార్చాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం సంప్రదాయ ఇంధన ఆధారిత టగ్ బోట్లను ప్రత్యామ్నాయ ఇంధనాలతో నడిచేలా 'గ్రీన్ టగ్ ట్రాన్సిషన్ ప్రోగ్రాం' తెచ్చింది. పడవల్ని మెథనాల్, హైడ్రోజన్, అమ్మోనియా లాంటి ప్రత్యామ్నాయ ఇంధనాలతో నడిచేలా తీసుకురావడం ఇందులోని ప్రధాన ఉద్దేశం. 2030 లోపు దేశంలోని ప్రధాన పోర్టుల్లో ఈ తరహా ప్రత్యామ్నాయ ఇంధన వనరుల్ని 60 శాతానికి పెంచాలని, కాలుష్యం 30శాతం తగ్గించాలని అనుకుంటోంది.

6 నెలల్లో వచ్చే అవకాశం

గ్రీన్‌హౌస్ గ్యాస్‌ల ఉద్ధృతిని కట్టడి చేయడానికి, పోర్టులో ఆపరేషన్ల సమయంలో వెలువడే కాలుష్యాన్ని నియంత్రించడానికి హరిత టగ్‌బోట్లు తీసుకురానున్నారు. మరో ఆరునెలల్లో వాటిని రప్పించేందుకు చెన్నై పోర్టు అథారిటీ ముందుకొచ్చింది. నిర్వహణకు ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేయబోతోంది. వారు 15ఏళ్లపాటు ఈ బాధ్యత తీసుకోనున్నారు.

చెన్నై పోర్టులో భారీ నౌకను తీసుకెళ్తున్న టగ్ బోట్లు

వీవోసీలోనూ..

తూత్తుకుడిలోని వీవో చిదంబరనార్(వీవోసీ) పోర్టు అథారిటీ సైతం హరిత గ్రీన్ టగ్‌లు కొనుగోలుచేస్తోంది. 60 టన్నులు లాగే సామర్థ్యముండే ఎలక్ట్రిక్ బోట్లను తెప్పిస్తున్నారు. ఇదే బాటలో ముంబయిలోని జవహర్ లాల్ నెహ్రూ పోర్టు అథారిటీ, పారాదీప్ పోర్టు అథారిటీ నడుస్తున్నాయి.

విద్యుత్తు ఆధారిత టగ్ బోట్ నమూనా

'విద్యుత్తు' వైపే మొగ్గు!

● చెన్నై పోర్టులో టగ్ బోట్ల పాత్ర అత్యంత కీలకంగా ఉంది. భారీ నౌకలకు ఏ సహాయం కావాలన్నా వాటిని ఉపయోగిస్తుంటారు. నౌకలకు కేటాయించిన బెర్త్‌ల్లోకి తీసుకెళ్లి, అక్కడినుంచి తెచ్చే డాకింగ్, అన్‌డాకింగ్ ప్రక్రియల్లో ఇవి చురుగ్గా ఉంటాయి.

● చెన్నై పోర్టులో డీజిల్‌తో నడిచే టగ్ బోట్లు మూడున్నాయి. వాటి సంఖ్య మరింత పెరగాల్సి ఉంది. ఈ మూడింటిని తొలగించి వాటి స్థానంలో పర్యావరణహితంగా ఉండేవి తెచ్చి, మరిన్ని పెంచాలని చెన్నై పోర్టు అథారిటీ ప్రయత్నాలు మొదలుపెట్టింది.

● ఈ పోర్టులో తొలిసారిగా హరిత టగ్ బోట్లు రాబోతున్నాయి. విద్యుత్తు ఆధారితంగా నడిచే వాటిని తీసుకురావాలా లేదా హైబ్రిడ్ మోడల్ బోట్లను ఎంచుకోవాలా అనేది చర్చల దశలో ఉంది.

● విద్యుత్తు బోట్ల ద్వారా నైట్రోజన్, కర్బన ఉద్గారాల్ని 100 శాతం తగ్గించే అవకాశాలున్నాయి. వివిధ ప్రత్యామ్నాయ ఇంధన వనరులతో పనిచేసే హైబ్రిడ్ టగ్‌ల పనితీరునూ పోర్టు అధికారులు పరిశీలిస్తున్నారు. ఇవి నత్రజని, కర్బన ఉద్గారాల్ని తగ్గించడంలో 35 శాతమే ప్రభావితంగా పనిచేస్తుండటంతో విద్యుత్తుతో నడిచే వాటిని ఎంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పరిసరాలకు లాభాలివీ..

● నత్రజని, కర్బన ఉద్గారాలతో పాటు పీఎం 2.5, 10 కాలుష్య కారకాలు తగ్గనున్నాయి.

● ఇప్పటికే పలు పటనల ద్వారా సముద్రజలాలు కలుషితమవుతున్నాయి. ఇంధనం నీటిలో కలవడంతో జలచరాలు, మత్స్యకారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. గ్రీన్ టగ్‌తో ఆ సమస్య కాస్త దూరం కానుంది.

● చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలు గ్రీన్ టగ్ బోట్ల ద్వారా కొన్ని ప్రయోజనాల్ని పొందనున్నాయి. శబ్ధాలేకుండా నడిచే అవకాశం ఉండటంతో ధ్వని కాలుష్యం నుంచి కాస్త ఉపశమనం లభించనుంది.

మేకెదాటును అడ్డుకోవడంలో నిర్లక్ష్యం తగదు: ఈపీఎస్

సేలం, న్యూస్‌టుడే: కావేరి నదిపై మేకెదాటు ఆనకట్ట నిర్మాణానికి కర్ణాటక ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తుంటే తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఈపీఎస్ విమర్శించారు. శుక్రవారం సేలం విమానాశ్రయంలో విలేకర్లతో మాట్లాడారు. ఆనకట్ట పూర్తయితే డెల్టా జిల్లాలు ఎడారిగా మారుతాయని హెచ్చరించారు. కోవై, మదురై మెట్రో రైలు ప్రాజెక్టులు ఆలస్యానికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ అలసత్వమే కారణమని ఆరోపించారు.

కోవై, మదురైలలో మెట్రో రైలుకు అనుమతివ్వాలి

రామదాస్

సైదాపేట: కోయంబత్తూరు, మదురై నగరాల్లో మెట్రో రైలు పథకానికి కేంద్ర ప్రభుత్వం అనుమతివ్వాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... 2024లో రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నివేదిక కేంద్రానికి పంపించింది, అదనపుపత్రాల కోసం వెనక్కిచ్చారన్నారు. సవరించిన నివేదిక పంపగా జనాభా సంఖ్య తక్కువగా ఉందని కారణం చూపి కేంద్రం నిరాకరించిందన్నారు. మదురై, కోయంబత్తూరు కంటే తక్కువ జనాభా ఉండే ఆగ్రా, పుణె, పాట్నా, భోపాల్, ఇండోర్, సూరత్‌లలో మెట్రో ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిచ్చిందని తెలిపారు. కోవై, మదురై నగరాల ప్రాధాన్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళలు, కళాశాల విద్యార్థినులకు ఈ-స్కూటర్లు

● రాయితీతో ఇవ్వనున్న పుదువై ప్రభుత్వం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్- భాజపా కూటమి కొత్త పథకాలు ప్రకటించి అమలుకు చర్యలు చేపడుతోంది. 'పుదుమై పెన్నల్' పేరుతో ఆదిద్రావిడ సంక్షేమశాఖ ద్వారా కొత్త పథకం ప్రకటించింది. ఈ పథకం కింద ఉద్యోగం చేసే మహిళలు, కళాశాల విద్యార్థినులకు రాయితీ ధరలో ఈ-స్కూటర్లు అందజేయనున్నారు. ఎల్జీ కైలాష్‌నాథన్ ఆమోదం తెలిపారు. ఎస్సీ, ఎస్టీకు చెందినవారై, ఐదేళ్ల నిరంతర నివాసం ఆధారంగా పుదుచ్చేరి వాసిగా ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.8 లక్షలకు మించకూడదు. లబ్ధిదారుల వయసు 18 ఏళ్లకుపైబడి 40 ఏళ్లలోపు ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వ రంగసంస్థలు, స్వయంప్రతిపత్తిసంస్థలు లేదా బ్యాంకులలో పనిచేసేవారు అనర్హులు. ఒక కుటుంబంలో ఒక మహిళ లేదా విద్యార్థినికి జీవితకాలంలో ఒకసారి మాత్రమే ఈ సహాయం పొందేందుకు అర్హత ఉంటుందని నిబంధనలు విధించారు. లబ్ధిదారుల ఎంపిక మొదట దరఖాస్తు ఇచ్చినవారికి ప్రాధాన్యత ఆధారంగా జరుగుతుంది.

చెన్నైలో డబుల్‌డెక్కర్ బస్సులు

● నడిపేందుకు ఎంటీసీ సన్నాహాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నైలో డబుల్ డెక్కర్ బస్సులు నడిపేందుకు ఎంటీసీ సన్నాహాలు చేస్తోంది. చెన్నై నగర, శివారు ప్రాంతాల ప్రజల సౌకర్యానికి తగ్గట్లు ప్రభుత్వ బస్సుల సంఖ్య పెంచుతున్నారు. అందులో భాగంగా ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు నడపాలని 2023 నుంచి ఆలోచిస్తోంది. ఈ ఏడాది చివరిలోపు 20 కొత్త ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం ప్రైవేట్ సంస్థ తరఫున డబుల్ డెక్కర్ బస్సులను పలు మార్గాల్లో ప్రయోగాత్మకంగా నడిపి పరిశీలించి అనంతరం ఎంటీసీ కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకురానుంది. తాంబరం- బ్రాడ్వే మధ్య 18ఏ నెంబర్ డబుల్ డెక్కర్ బస్సు నడిచేది. ట్రాఫిక్ సమస్యలు, వంతెన నిర్మాణ పనుల కారణంగా 2008లో నిలిపివేశారు.

హాకీ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరం

ప్యారిస్, న్యూస్‌టుడే: హాకీ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. 14వ జూనియర్ పురుషుల హాకీ ప్రపంచకప్ పోటీలు 28 నుంచి డిసెంబరు 10 వరకు చెన్నై, మదురైలో జరుగనున్నాయి. 28న మదురైలో పోటీలను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించనున్నారు. అక్కడి రేస్‌కోర్స్ మైదానాన్ని ఆధునిక ప్రమాణాలతో తీర్చిదిద్దారు. క్రీడాకారులు బస చేసేందుకు ఆధునిక గదులు, ఇతర సౌకర్యాలు సిద్ధం చేశారు. మదురైలోని ముఖ్య రహదారుల్లో హాకీ చిత్రలేఖనాలు, తమిళ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా కళాఖండాలను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ క్రీడాకారులు రానున్న నేపథ్యంలో అదనపు పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్, కమిషనర్ లోకనాథన్ తదితరులు భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. దక్షిణాఫ్రికా, ఐర్లాండ్ క్రీడాకారులు శుక్రవారం మదురైకి వచ్చిన నేపథ్యంలో శనివారం కెనడా, బెల్జియం జట్లు రానున్నాయి.

అధికారులతో సమావేశమైన కలెక్టరు ప్రవీణ్‌కుమార్

రేస్‌కోర్స్ మైదానం

మంత్రి పెరియస్వామి కుమార్తె నివాసంలో జీఎస్టీ అధికారుల సోదాలు

సోదాలు నిర్వహిస్తున్న అధికారులు, ఇంద్రాణి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెరియస్వామి కుమార్తె ఇంద్రాణి నివాసంలో జీఎస్టీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. కొన్ని నెలల క్రితం మంత్రి పెరియస్వామి, ఆయన కుమారుడు సెంథిల్‌కుమార్, కుమార్తె ఇంద్రాణి తదితరుల నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు జరిపారు. ఈ నేపథ్యంలో దిండుక్కల్ పట్టణంలోని వల్లలార్ నగర్‌లో ఉన్న ఇంద్రాణి ఇంటికి శుక్రవారం వచ్చిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆమెకు చెందిన టెక్స్‌టైల్ మిల్లులో పన్ను ఎగవేతకు పాల్పడ్డారనే ఆరోపణలు రావడంతో తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం.

డీఎంకే కూటమి పార్టీల ఆందోళన

నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్యారిస్, న్యూస్‌టుడే: మెట్రో రైలు ప్రాజెక్టును నిరాకరించిన కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ మదురైలో డీఎంకే కూటమి పార్టీల నేతలు ఆందోళన చేపట్టారు. చెన్నై తర్వాత మదురై, కోయంబత్తూరు నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మదురై తిరుమంగళం నుంచి ఒత్తక్కడై వరకు 32 కి.మీ దూరానికి మెట్రో రైలు మార్గాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిరాకరించింది. శుక్రవారం పళంగానత్తంలో జరిగిన ఆందోళనలో ఎమ్మెల్యే దళపతి, మణిమారన్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మోదీకి మళ్లీ గుణపాఠం చెబుతారు

ప్రసంగిస్తున్న ఉదయనిధి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రధాని మోదీకి రాష్ట్ర ప్రజలు మళ్లీ గుణపాఠం చెబుతారని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. పాత్రికేయుడు సెంథిల్‌వేలన్ రాసిన 'ద్రావిడం 2.0 ఏన్' పుస్తకావిష్కరణ త్యాగరాయనగర్‌లోని సర్.పిట్టి త్యాగరాయర్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ గతంలో రాజరాజ చోళుడి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరగా నిరాకరించిన మోదీ నేడు రాజరాజ చోళుడి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు 8సార్లు ఆయన రాష్ట్రానికి వచ్చినా ప్రజలు ఒక్క నియోజకవర్గంలోనూ భాజపా కూటమిని గెలిపించలేదని తెలిపారు. జనసంఖ్య తక్కువగా ఉన్న ఆగ్రా, కాన్పూర్‌కు మెట్రోరైలు ప్రాజెక్టు ఇచ్చిన కేంద్ర భాజపా ప్రభుత్వం కోయంబత్తూర్‌కు మాత్రం నిరాకరించిందన్నారు. తమిళ భాషాభివృద్ధికి మోదీ సర్కారు పదేళ్లలో రూ.150 కోట్లు మాత్రం కేటాయించి మృత భాష సంస్కృతానికి మాత్రం రూ.2400 కోట్లు కేటాయించిందని విమర్శించారు. రాష్ట్రానికి, ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా మోదీ వ్యవహరిస్తున్నారన్నారు. పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యామొళి, టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై తదితరులు పాల్గొన్నారు.

'సర్' ప్రక్రియ ఎలా సాగుతోంది?

తరుణ్ చుగ్‌కు స్వాగతం పలుకుతున్న అన్నామలై, కరు.నాగరాజన్ తదితరులు

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ప్రక్రియపై భాజపా సమావేశం నిర్వహించిన చెన్నై టీనగర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ పాల్గొన్నారు. 'సర్' పనులు ఎలా సాగుతున్నాయో చర్చించారు. ఇందులో పార్టీ వ్యవహరించాల్సిన తీరుపై నిర్వాహకులకు తరుణ్ చుగ్ సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై, మాజీ మంత్రి పొన్. రాధాకృష్ణన్, మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఉపాధ్యక్షుడు కరు.నాగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమ్మ ఊరేగింపు



కామధేను వాహనంపై ఊరేగుతున్న అమ్మవారు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: అరుణాచలేశ్వర ఆలయంలో కార్తిక మహా దీపోత్సవాలు 24 నుంచి ప్రారంభమవుతాయి. అంతకుముందుగా ఆలయంలో మూడు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తారు. తొలిరోజు శుక్రవారం రాత్రి దుర్గమ్మను ప్రత్యేకంగా అలంకరించి కామధేను వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

నాయన్మార్ల వాహనాలు సిద్ధం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి కార్తిక మహా దీపోత్సవంలో ఆరో రోజు(28వ తేదీ) 63 నాయన్మార్లను వేర్వేరు వాహనాల్లో ఊరేగిస్తారు. ఆ వాహనాలను శుక్రవారం సిద్ధం చేశారు. రంగులు వేసి వరుసగా పెట్టారు.

ఒకే పేరుతో మూడు పార్టీలు!

సైదాపేట, న్యూస్‌టుడే: నటుడు విజయ్ ప్రారంభించిన తమిళగ వెట్రి కళగం పార్టీని టీవీకే అని పిలుస్తున్నారు. ఎండీఎంకే నుంచి విడిపోయిన మల్లై సత్యా గురువారం ద్రావిడ వెట్రి కళగం(డీవీకే) ప్రారంభించారు. తమిళంలో టీ, డీ ఉచ్చారణ ఒకేలా ఉంటుంది. డీవీకేను తమిళంలో టీవీకే అనే పలికే అవకాశం ఉంది. ఇది ప్రజలను గందరగోళానికి గురిచేసేలా ఉందని విజయ్ పార్టీ నిర్వాహకులు చెబుతున్నారు. విజయ్ కంటే ముందునుంచే రాజకీయాల్లో ఉన్న వేల్‌మురుగన్ తమిళగ వాళ్వురిమై కట్చి(టీవీకే) ప్రారంభించారు. ఈ మూడు పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ప్రజలు తికమకపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

2 లక్షల మంది పాఠశాల విద్యార్థులకు దృష్టిలోపం

మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2 లక్షల మంది పాఠశాల విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. చెన్నై ఎగ్మూర్‌లోని ప్రభుత్వ కంటి ఆస్పత్రిలో బ్యాటరీ కారుని గురువారం అందుబాటులోకి తీసుకొచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కంటి శుక్లాల సమస్య ఉన్నవారు 82శాతం, రెటీనా దెబ్బతిన్నవారు 5.6శాతం, డయాబెటిక్ రెటినోపతి ఉన్నవారు 1 శాతం, గ్లాకోమా 1.3శాతం, ఇతర సమస్యలున్నవారు 10.1శాతం మంది ఉన్నట్లు తెలిపారు. వీరంతా తమ లోపాన్ని కళ్లద్దాలతో సరిచేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 27,90,093 మంది పాఠశాల పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 2.14లక్షల మంది పిల్లలకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. మిగిలిన పిల్లలకు కూడా పరీక్షలు చేసి ఈ ఏడాది చివరిలోపు మూడు లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. తిరువల్లికేణి ప్రభుత్వ ప్రసూతి, శిశు సంక్షేమ ఆసుపత్రిలో రోగుల వద్ద లంచం తీసుకున్న 9 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 4 వైద్య సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు, నలుగురు నర్సులకు వివరణ కోరుతూ నోటీసుల ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

బ్యాటరీ కారులో ప్రయాణిస్తున్న మా.సుబ్రమణియన్

23న ప్రజలను కలవనున్న విజయ్

సైదాపేట, న్యూస్‌టుడే: టీవీకే అధ్యక్షుడు కాంచీపురంలో ప్రజలను కలవనున్నట్లు తెలిసింది. కరూర్ తొక్కిసలాట అనంతరం విజయ్ ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. ఆయన తదుపరి ప్రచారం సేలంలో ప్రారంభించేందుకు టీవీకే డిసెంబరు 4న అనుమతి కోరుతూ పోలీసుశాఖకు వినతి సమర్పించింది. తెలుస్తోంది. 3న కార్తిక దీపోత్సవాలను పోలీసులు తిరువణ్ణామలై భద్రతకు వెళ్తారని, డిసెంబరు 6న బాబ్రీ మసీదు కూల్చివేత రోజని, 4న సమావేశానికి భద్రత ఇవ్వటం కుదరదని చెప్పి అనుమతి నిరాకరించారు. మరో తేదీ ఖరారు చేసి విన్నవించుకోవాలని తెలిపారు. ఇకపై కార్యక్రమాలు జరిపేందుకు నాలుగు వారాల ముందే అనుమతి కోరాలని పోలీసుల తరఫున తెలిపారు. ఈ నేపథ్యంలో కాంచీపురం ప్రజలు విజయ్‌ను కలిసేందుకు ఆసక్తిగా ఉన్నారని, ఆదివారం అక్కడికి వెళ్లాలని విజయ్ నిర్ణయించినట్లు తెలిసింది. ఓఎమ్మార్‌లోని జేప్పియార్ కళాశాల ఇండోర్ స్టేడియంలో ఆయన సమావేశం కానున్నారని సమాచారం.

అదనపు సీట్లు కావాలి

● అన్నాడీఎంకేను కోరుతున్న భాజపా

సైదాపేట, న్యూస్‌టుడే: అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీలు వ్యూహరచనలో నిమగ్నమయ్యాయి. అందులో భాగంగా ఎక్కువ స్థానాల్లో పోటీపై దృష్టి సారించాయి. ఇదే విషయమై అన్నాడీఎంకే కూటమిలోని భాజపా ఈసారి అధిక సీట్లు అడిగేందుకు నిర్ణయించింది.

గత ఎన్నికల్లో 20 స్థానాలు.

2021 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి నుంచే భాజపా పోటీ చేసింది. అన్నాడీఎంకే 179 స్థానాల్లో బరిలో నిలవగా కూటమిలో ఉన్న పీఎంకేకు 23, భాజపాకు 20 సీట్లు కేటాయించింది. టీఎంసీకి 6, ఇతర 6 చిన్న పార్టీలకు తలా ఒక నియోజకవర్గం కేటాయించింది. అన్నాడీఎంకే 66 స్థానాల్లో, పీఎంకే 5, భాజపా 4 చోట్ల విజయం సాధించాయి. అనంతరం గతేడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి నుంచి వైదొలిగిన భాజపా ప్రత్యేక కూటమి ఏర్పాటు చేసింది. పీఎంకే వారి జట్టులో చేరింది. అన్నాడీఎంకే నేతృత్వంలో ఏర్పడిన కూటమిలో డీఎండీకే చేరింది. భాజపా ఎక్కడా విజయం సాధించకపోయినా పలుచోట్ల అన్నాడీఎంకేను వెనక్కునెట్టి రెండోస్థానంలో నిలిచింది. 39 లోక్‌సభ నియోజకవర్గాల్లోని అసెంబ్లీ స్థానాల వారీగా చూస్తే 81 చోట్ల భాజపా రెండోస్థానంలో నిలిచి అన్నాడీఎంకేకు షాకిచ్చింది. ఈ 81 నియోజకవర్గాల్లో విజయావకాశాలు ఉండే స్థానాల ఎంపికలో ప్రస్తుతం భాజపా నిమగ్నమైంది.

తర్వాత నిర్ణయించుకుందాం..

45 సీట్లు తీసుకోవాలని కమలం నిర్ణయించినట్లు సమాచారం. గతంలో కేటాయించిన 20 సీట్లు మాత్రమే ఇస్తామని అన్నాడీఎంకే చెబుతున్నట్లు తెలిసింది. భాజపా ఒత్తిడి కారణంగా మరో నాలుగు సీట్లు అదనంగా కేటాయించేందుకు అన్నాడీఎంకే సుముఖంగా ఉన్నట్లు సమాచారం. భాజపా మాత్రం 45 నుంచి దిగిరావడంలేదు. కూటమిలోకి పీఎంకే, డీఎండీకే వస్తే వారికీ సీట్లు కేటాయించాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని తర్వాత నిర్ణయించుకుందామని అన్నాడీఎంకే చెప్పినట్లు తెలిసింది. భాజపా నిర్వాహకులు కొందరు మాట్లాడుతూ... గత లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ ప్రభావం ఎలా ఉందో అందరికీ తెలిసిందేనన్నారు. అదనపు సీట్లు కోరటంలో తప్పు లేదని చెప్పారు. ఎడప్పాడి పళనిసామి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

నాడార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబర్ 2025, శనివారం) రేపు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్ని ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది ✦ ఆలయంలో నెయ్యి డబ్బాలు భద్రపరుస్తున్న దృశ్యం

మహా దీపోత్సవానికి 4,500 కిలోల నెయ్యి సిద్ధం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మహా దీపోత్సవాలు 24వ తేదీ ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. డిసెంబరు 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు 2,668 అడుగుల ఎత్తైన కొండపై మహాదీపం వెలిగిస్తారు. ఈ దీపం వెలిగించడానికి 500 మీటర్ల గాడా వస్త్రం, 4500 కిలోల నెయ్యిని ఉపయోగిస్తారు. ఈ సందర్భంగా ఆవిన్ నుంచి శుక్రవారం 4,500 కిలోల స్వచ్ఛమైన నెయ్యిని కొనుగోలు చేశారు. నెయ్యి డబ్బాలు రైలు ద్వారా తిరువణ్ణామలైకి శుక్రవారం చేరుకున్నాయి. వాటిని ఆలయంలో భద్రపరిచారు.

హుండీ ఆదాయం రూ.3.47 కోట్లు

తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో భక్తులు వచ్చిన మాసంలో హుండీల్లో సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆలయ అధికారుల పర్యవేక్షణ సమక్షంలో సిబ్బంది కానుకలను లెక్కించారు. రూ.3,47,56,689 నగదు, 104 గ్రాముల బంగారం, 2,690 గ్రాముల వెండి ఆదాయంగా లభించినట్లు అధికారులు తెలిపారు.

మెడికల్ డిప్లొమా కోర్సు చదివిన వారు వైద్యం అందించకూడదు: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: బ్యాచిలర్ ఆఫ్ మెడికల్ సైన్స్, డిప్లొమా మెడికల్ కోర్సులు చదివిన వారు అల్లోపతి, ఆయుష్ వైద్య చికిత్స అందించేందుకు అనుమతివ్వాలని దాఖలైన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు కొట్టివేసింది. ఆధునిక అల్లోపతి వైద్యం సంఘం తరఫున మద్రాసు హైకోర్టులో దాఖలైన పిటిషన్‌లో... తమ సంఘంలో సుమారు 100 మంది సభ్యులు ఉన్నారని, వారంతా బ్యాచిలర్ ఆఫ్ మెడికల్ సైన్స్, డిప్లొమా మెడికల్ కోర్సులు పూర్తి చేసి సెంట్రల్ మెడికల్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ పిటిషన్ న్యాయమూర్తి జస్టిస్ దండపాణి ముందు గురువారం విచారణకు వచ్చింది. ఆధునిక అల్లోపతి వైద్య చికిత్సను ఎంబీబీఎస్ పూర్తి చేసి అర్హత పొందిన వారు మాత్రమే అందించాలని తెలిపి పిటిషన్‌ను కొట్టివేశారు.

కున్నూర్‌లో చిరుత సంచారం

ఉపాసి ప్రాంతంలో తిరుగుతున్న చిరుత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కున్నూర్ ఉపాసి ప్రాంతంలో గురువారం ఉదయం చిరుత సంచరించింది. ప్రజలు భయాందోళన చెందారు. కున్నూర్‌లోని ముఖ్యమైన ప్రాంతమైన ఉపాసి ప్రాంగణంలో 40కి పైగా ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, తేయాకు గోదాములున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ చిరుత సంచరించడం సీసీ కెమెరాల్లో నమోదైంది. అటవీశాఖ వారు బంధించి దట్టమైన అడవిలో వదిలిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అమ్మకానికి శిశువు అపహరణ
రక్షించిన పోలీసులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా భవాని చేపల మార్కెట్ సమీపంలోని మెక్కాన్ వీధిలోని ఓ ఇంట్లో గత రెండు రోజులుగా శిశువు ఉన్నట్లు బాలల సహాయ కేంద్రానికి సమాచారం అందింది. భవాని పోలీసుల సాయంతో ఈరోడ్ జిల్లా బాలల సంక్షేమ కేంద్ర అధికారులు బుధవారం రాత్రి విచారణ చేపట్టారు. భవాని నీలంగరి వీధికి చెందిన ప్రవీణ్‌కుమార్(32) జన్మించి 10 రోజులే అయిన మగ శిశువుని ఇంట్లో ఉంచినట్లు తేలింది. ప్రవీణ్‌కుమార్‌ని విచారించగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు. దీంతో శిశువుని స్వాధీనం చేసుకొని బాలల సంక్షేమ కేంద్రానికి అప్పగించారు. అనంతరం ప్రవీణ్‌కుమార్‌ని అరెస్ట్ చేసిన పోలీసులు.. ఇందుకు సంబంధించి ఇద్దరు మహిళల కోసం గాలిస్తున్నారు.

ఆహార పదార్థాల నాణ్యతపై ఫిర్యాదుకు క్యూఆర్ కోడ్ సదుపాయం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నైలోని రైల్వే స్టేషన్లలోని దుకాణాలు, హోటళ్లలో ఆహార పదార్థాల నాణ్యత గురించి ఫిర్యాదులకు క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని దక్షిణ రైల్వే గతవారం ప్రవేశపెట్టింది. దీని గురించి దక్షిణ రైల్వే అధికారి ఒకరు మాట్లాడుతూ... రైల్వే స్టేషన్లలోని దుకాణాలు, హోటళ్లలో విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతపై ఫిర్యాదు చేయడానికి క్యూఆర్ కోడ్ రూపొందించినట్లు తెలిపారు. ఈ కోడ్‌ను స్టేషన్లలోని దుకాణాలు, హోటళ్లలో ప్రదర్శించినట్లు చెప్పారు. అధిక ధరలు, సేవ లోపం, నాణ్యత లేని ఆహారం, తక్కువ పరిమాణం, అపరిశుభ్రమైన తాగునీరు వంటి పలు ఫిర్యాదులను కూడా నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. చెన్నై సెంట్రల్, ఎగ్మూర్ రైల్వే స్టేషన్లలో ఉన్న కొన్ని దుకాణాలు నాణ్యతలేని ఆహార పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులందడంతో, రైల్వే అధికారులు సదరు దుకాణాల్లో పరిశీలించి దుకాణాల యజమానులకు జరిమానా విధించినట్లు గుర్తుచేశారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ప్రయాణికులకు దుకాణం ఉన్న ప్రదేశం, స్టేషన్ కోడ్ వివరాలు తెలుస్తాయని, స్కాన్ చేసిన తర్వాత ఫిర్యాదులు నమోదు చేసి పంపవచ్చని తెలిపారు. వెంటనే సదరు ఫిర్యాదులు సంబంధిత ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ మాస్టర్లకు వెళ్తాయని, తద్వారా చర్యలు తీసుకుంటారని వివరించారు.

రైల్లో రాష్ట్ర క్రీడాకారుల వస్తువులు చోరీ

పతకాలు సాధించిన విద్యార్థులతో శిక్షకుడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇండియన్ స్కూల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ సీబీఎస్ఈ పాఠశాలల మధ్య జాతీయ స్థాయి కరాటే పోటీలు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో నవంబరు 14 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించింది. ఇందులో తిరుచ్చి జిల్లా తిరువెరుంబూర్‌లోని ఆర్ఎస్‌కే పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రణవ్‌కుమార్ రజతం, నిఖిలేష్, శివేష్, రోహిత్ కాంస్య పతకాలు గెలుపొందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తిరువెరుంబూర్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న విద్యార్థులకు తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా అంత్యోదయ రైల్లో విద్యార్థులు ప్రయాణించిన సమయంలో కొందరు దుండగులు సాధించిన పతకాలు, ధ్రువపత్రాలు, దుస్తులు ఉన్న బ్యాగులను చోరీ చేశారు. దీని గురించి విద్యార్థులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు.

'రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్రం'

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న అప్పావు, పెరియకరుప్పన్

టీనగర్, న్యూస్‌టుడే: తమిళనాడు అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని రాష్ట్ర మంత్రి పెరియకరుప్పన్ ఆరోపించారు. తిరునెల్వేలి జిల్లా పాళయంకోట్టైలో శుక్రవారం జరిగిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు వేడుకలకు స్పీకర్ అప్పావు అధ్యక్షత వహించారు. పాల్గొన్న పెరియకరుప్పన్ ప్రచార బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా స్టాలిన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సహకార శాఖ ద్వారా 17 వేల మందికి ఉపాధి కల్పించామని తెలిపారు. తమ శాఖ కేంద్రం నుంచి ఐదు అవార్డులు గెలుచుకుందని పేర్కొన్నారు.

శ్రీలంక నుంచి రాష్ట్రానికి చేరుకున్న జాలర్లు

చెన్నై విమానాశ్రయంలో జాలర్లు

చెన్నై, న్యూస్‌టుడే: శ్రీలంక చెర నుంచి విడుదలైన తమిళ జాలర్లు సొంతూర్లకు చేరుకున్నారు. నాగపట్నం, కారైకాల్‌కు చెందిన 27 మంది జాలర్లు సెప్టెంబరులో నెడుతీవు వద్ద చేపలు పడుతుండగా తమ సముద్ర జలాల పరిధిలోకి చొరబడినట్లు వారిని శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది. 42 రోజుల జైలుశిక్ష అనుభవించిన తర్వాత విడుదలైన వారు గురువారం రాష్ట్రానికి చేరుకున్నారు. చెన్నై విమానాశ్రయంలో వారిని 'దేశియ మక్కళ్ మండ్రం' ప్రతినిధులు ఆహ్వానించి సొంతూర్లకు పంపారు.

భద్రత ఎలా ఉంది?

అధికారులతో చర్చిస్తున్న కమాండో దళ సభ్యులు

టీనగర్, న్యూస్‌టుడే: ఉగ్రవాద కార్యకలాపాలను అడ్డుకోవడం, వాటిని తిప్పికొట్టడంపై తమిళనాడు ప్రత్యేక కమాండో దళాలు శుక్రవారం తిరుత్తణి మురుగన్ ఆలయంలో పరిశీలించాయి. డీఎస్పీ శివకుమార్ నేతృత్వంలో ఎనిమిది మంది కమాండో దళ సభ్యులు ఆలయ సహాయ కమిషనర్ విజయకుమార్, సూపరింటెండెంట్ చిత్రతో సమావేశమయ్యారు. ఆలయంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, ఆలయం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.

డీఎస్పీ సుందరేశన్‌కు అరెస్టు వారెంట్ జారీ

డీఎస్పీ సుందరేశన్

టీనగర్, న్యూస్‌టుడే: విచారణకు హాజరుకాకపోవడంతో మైలాడుదురై జిల్లా మద్యం నిషేధ అమలు విభాగ డీఎస్పీ సుందరేశన్‌కు వల్లియూర్ క్రిమినల్ మేజిస్ట్రేట్ కోర్టు గురువారం అరెస్టు వారెంట్ జారీ చేసింది. తిరునెల్వేలి జిల్లా నాంగునేరి సమీపం తిరుకురుంగుడి పంచాయతీ కార్యాలయంలో బ్యాటరీ చోరీ ఆరోపణపై పంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు మేరకు 2011లో తిరుకురుంగుడి పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. అప్పుడు ఇన్‌స్పెక్టర్‌గా సుందరేశన్ ఉన్నారు. వేరే కేసు విషయంలో ఆరుగురు నిందితులను వల్లియూర్ క్రిమినల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. 14 ఏళ్లుగా ఈ కేసు విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో కేసు విచారణకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు సుందరేశన్ వ్యక్తిగతంగా హాజరుకావాలని న్యాయమూర్తి అనేకసార్లు సమన్లు జారీ చేశారు. అయితే ఆయన కోర్టుకు హాజరుకాలేదు. ప్రస్తుతం సుందరేశన్ మైలాడుతురై జిల్లా మద్య నిషేధ విభాగం డీఎస్పీగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం కేసును విచారించిన న్యాయమూర్తి టెన్సింగ్.. డీఎస్పీ సుందరేశన్‌కు అరెస్టు వారెంట్ జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇటీవలి కాలంలో చర్చనీయాంశంగా తీరు

ఇటీవల ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని మంత్రి మెయ్యనాథన్ భద్రతా విధులకు తన ప్రభుత్వ వాహనాన్ని ఇవ్వడానికి సుందరేశన్ నిరాకరించారు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు ఆయనను భద్రతా విధులకు బయటి ప్రాంతానికి పంపారు. తిరిగి వచ్చినప్పుడు వాహనాన్ని వెనక్కు తీసుకున్నారు. వాహనం లేకపోవడంతో సుందరేశన్ కొన్ని రోజులు ద్విచక్ర వాహనంపై, కాలినడకన విధులకు వెళ్లిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. అంతేకాకుండా ఆ సమయంలో ఆయన పోలీసు శాఖపై బహిరంగంగా ఆరోపణలు కూడా చేశారు.

లబ్ధిదారులకు గృహపత్రాలు అందజేస్తున్న ఉదయనిధి స్టాలిన్

బహుళ అంతస్తుల గృహాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై హారింగ్టన్ రోడ్డులోని వేంబులి అమ్మన్ ఆలయం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహవసతి, పట్టణాభివృద్ధి శాఖ, తమిళనాడు రీహాబిటాట్ కార్పొరేషన్ తరఫున వేంబులి అమ్మన్ ఆలయం, శ్రీనివాస పురం విభాగం-1 ప్రాజెక్టు కింద రూ.89.70కోట్ల వ్యయంతో నిర్మించిన బహుళ అంతస్తుల గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు గృహపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీఎం అన్బరసన్, శేఖర్‌బాబు, జీసీసీ మేయర్ ప్రియ, ఎంపీలు దయానిధి మారన్, తమిళచ్చి తంగపాండియన్, ఎమ్మెల్యేలు తాయగం కవి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం దిల్లీలో పోరాడాలి

ఎస్పీ వేలుమణి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వేలుమణి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: మెట్రో రైలు ప్రాజెక్టుల సాధన కోసం 40మంది ఎంపీలు దిల్లీ వెళ్లి పోరాడాలని, పార్లమెంటును స్తంభింపజేయాలని, ఎడప్పాడి పళనిసామి కూడా అదే చెప్తున్నారని మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి పేర్కొన్నారు. కోయంబత్తూరు రేస్‌కోర్స్ ప్రాంతంలో అన్నాడీఎంకే కార్యాలయంలో ఆ పార్టీ బూత్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఇందులో ఎస్పీ వేలుమణి పాల్గొని బూత్ కమిటీ సభ్యులకు మార్గనిర్దేశం చేశారు. తర్వాత ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 'సర్' పనుల్లో అలసత్వం ఉందని, కోయంబత్తూరు జిల్లాలో చాలాచోట్ల డీఎంకేవారు ఎన్యూమరేషన్ ఫారాలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేశారని ఆరోపించారు. కొన్నిచోట్ల మున్సిపల్ శుభ్రతా కార్మికులను ఉపయోగించి ఫారాలు సేకరించారని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ తప్పుడు ఉదాహరణలు చూపుతున్నారని ఆరోపించారు. కోయంబత్తూరు, మదురైలకు కచ్చితంగా మెట్రో రైలు ప్రాజెక్టులు అవసరమని పళనిసామి ప్రధాని మోదీని డిమాండ్ చేశారని తెలిపారు.

కేసరి పాఠశాలలో అల్పాహార కార్యక్రమం ప్రారంభం

విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న నరసారెడ్డి, నాగుల గోపాలయ్య

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై టీనగర్‌లోని కేసరి మహోన్నత పాఠశాలలో విద్యార్థులకు గత 12 ఏళ్లుగా కెన్సస్ అధినేత నరసారెడ్డి సాయంత్రం అల్పాహారం అందజేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ విద్యా సంవత్సరానికిగాను కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసారెడ్డిని ప్రధానోపాధ్యాయుడు నాగుల గోపాలయ్య సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నరసారెడ్డి పాఠశాలను అద్భుతమైన వ్యవస్థగా తీర్చిదిద్దడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని, పాఠశాల కోసం వ్యయప్రయాసలను లెక్కచేయకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం నరసారెడ్డి మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ పాటుపడతానని తెలిపారు.

ఆదవ్ అర్జునపై కేసు రద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: టీవీకే ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జునపై కేసును మద్రాసు హైకోర్టు రద్దు చేసింది. కరూర్ తొక్కిసలాట అనంతరం టీవీకే నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేశారు. ఆదవ్ అర్జున తన 'ఎక్స్' పేజీలో శ్రీలంక, నేపాల్ తరహాలో ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా తమిళనాడు నిరసనలు చెలరేగుతాయని పోస్టు చేశారు. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు రద్దు చేయాలని ఆదవ్ అర్జున దాఖలు చేసిన పిటిషన్‌పై మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. కేసు కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

ఎమ్మెల్యే హత్య కేసు తీర్పు 24న ప్రకటించనున్న కోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే ఎమ్మెల్యే సుదర్శనం హత్య కేసులో ముగ్గురు బవేరియా దొంగలు దోషులని కోర్టు నిర్ధారించింది. శిక్షా వివరాలను 24న ప్రకటించనున్నట్లు చెన్నై అదనపు సెషన్స్ కోర్టు తెలిపింది. 2005లో గుమ్మిడిపూండి అన్నాడీఎంకే ఎమ్మెల్యే సుదర్శనం ఇంట్లోకి చొరబడిన బవేరియా దొంగలు ఆయన్ను హత్య చేసి నగలు దోచుకున్నారు. ఈ కేసులో తొమ్మిది మంది అరెస్టవగా బెయిల్‌పై బయటికొచ్చిన ముగ్గురు మహిళలు పరారయ్యారు. ఇద్దరు జైల్లోనే మృతిచెందారు. నలుగురిలో జగదీశ్, రాకేష్, అశోక్ దోషులని కోర్టు తెలిపింది.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్ ర్యాలీ

విద్యార్థులకు ఉదయనిధి ప్రశంసలు

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉదయనిధి తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ అందజేశారు. పర్యావరణ పరిరక్షణ నినాదంతో 'పసుమైయాన భూమి ఎన్నాలే తొడంగుం' పేరిట కన్నియాకుమరి నుంచి చెన్నై వరకు విద్యార్థులు చేపట్టిన సైకిల్ ర్యాలీ ముగిసింది. ఈ సందర్భంగా శాంథోం మహోన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో సైకిల్ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఇనిగో ఇరుదయరాజ్, వేలు తదితరులు పాల్గొన్నారు.

విజయ్ రాకతో బలపడిన డీఎంకే విజయావకాశాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: నటుడు విజయ్ రాజకీయ ప్రవేశంతో రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే విజయం నల్లేరుపై నడకగా మారిందని మనిదనేయ మక్కళ్ కట్చి రాష్ట్ర అధ్యక్షుడు జవాహిరుల్లా పేర్కొన్నారు. ఆయన చెన్నైలో ఓ ఆంగ్ల దినపత్రికకు శుక్రవారం ఇంటర్వ్యూ ఇచ్చారు. డీఎంకే కూటమిలో తమ పార్టీ కొనసాగుతున్నా ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టడంలో వెనుకాడలేదని గుర్తు చేశారు. సీఏఏ, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లులను వ్యతిరేకించడంలో డీఎంకే పోషించిన తీరు రాష్ట్రవ్యాప్త ముస్లింల మద్దతు పొందిందన్నారు. అందువల్లే ముస్లింలు డీఎంకేకు అండగా ఉంటారన్నారు. కరూర్ దుర్ఘటన అనంతరం నటుడు విజయ్‌పై ప్రజల్లో ఉన్న అభిమానం పూర్తిగా తగ్గిందని తెలిపారు. ఒకవేళ ఆయన అన్నాడీఎంకేతో చేతులు కలిపినా శాసనసభ ఎన్నికల్లో డీఎంకే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని తెలిపారు. ఎన్నికల్లో తమ పార్టీకి తక్కువ సీట్లు కేటాయించినా డీఎంకే కూటమిలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ భాజపాతో కుమ్మక్కైందని 'సర్'తో రుజువైందని ఆరోపించారు.

చక్కెర కర్మాగార అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ప్రసంగిస్తున్న పెరుమాళ్

టీనగర్, న్యూస్‌టుడే: తిరుత్తణి సహకార చక్కెర కర్మాగారాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణమే రూ.170 కోట్ల నిధులు కేటాయించాలని తమిళనాడు చెరకు రైతుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు తిరుత్తణిలో శుక్రవారం జరిగిన చెరకు రైతుల సంఘం మహాసభలో తీర్మానం చేశారు. తిరుత్తణిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో తమిళనాడు చెరకు రైతుల సంఘం రాష్ట్ర కోశాధికారి పెరుమాళ్ అధ్యక్షతన స్థానిక ప్రతినిధులు పలువురు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే నిమిత్తం అనేక డిమాండ్లు చేశారు. తిరుత్తణి సహకర చక్కెర మిల్లును ఆధునికీకరించడానికి, మెరుగుపరచడానికి తక్షణమే రూ.170 కోట్ల నిధులు కేటాయించాలని, చెరకు టన్ను ధరను రూ.5,500కు పెంచాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నుంగంబాక్కం ప్రాంతంలో సరఫరాకు అంతరాయం కలగనుందని టాన్‌జెడ్కో ఓ ప్రకటనలో తెలిపింది.

పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా 'ఎస్ఐఆర్' ప్రక్రియ ఈనెల 4న ప్రారంభమైంది. ఆయా ప్రాంత బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేశారు. వీటిని పూర్తి చేసేందుకు ఓటర్లు తికమకపడుతున్నారు. వారికి సహకరించేందుకు పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ప్రతాప్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరాలు పనిచేస్తాయన్నారు.

భవన్స్ మార్గళి మహోత్సవ్ ప్రారంభం

ప్రదర్శన తిలకిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి, నల్లి కుప్పుస్వామి చెట్టి తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: భవన్స్ మార్గళి మహోత్సవ్-2025ను గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభించారు. మైలాపూర్‌లోని భవన్స్ పొట్టిపాటి జ్ఞానాంబ ఓబుల్ రెడ్డి ఆడిటోరియంలో భవన్స్ మార్గళి మహోత్సవ్-2025 గురువారం రాత్రి నిర్వహించారు. వేడుకలను గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభించి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం కళాకారులను సత్కరించారు. మార్గళి వేడుకలకు చెన్నైతో ఉన్న విడదీయరాని అనుబంధం గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో భవన్స్ చెన్నై కేంద్రం ఛైర్మన్ ఎన్.రవి, వైస్ ఛైర్మన్ పద్మభూషణ్ నల్లి కుప్పుస్వామి చెట్టి, సంచాలకులు కె.ఎన్.రామస్వామి, ఐఐటీ మద్రాస్ సంచాలకులు డాక్టర్ వి.కామకోటి తదితరులు పాల్గొన్నారు.

భూ కుంభకోణం కేసులో రూ.18.10 కోట్లు విలువైన ఆస్తి జప్తు

ప్యారిస్, న్యూస్‌టుడే: భూ కుంభకోణం కేసు వ్యవహారమై సోదాలు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రూ.కోట్లు విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఈడీ విడుదల చేసిన ప్రకటనలో.. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, సిప్కాట్ ద్వారా చేపట్టిన పలు పథకాలకు భూ సేకరణ జరిగింది. ప్రజా ఉపయోగానికి సంబంధించిన భూములకు నకిలీ పత్రాల ద్వారా పలువురు పరిహారం తీసుకుని మోసానికి పాల్పడ్డారు. ఈ విషయమై 2021-22లో శ్రీపెరంబుదూర్, కాంచీపురం జిల్లా పోలీస్‌స్టేషన్‌లలో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు వీజీపీ గ్రూప్‌నకు చెందిన వీజీఎస్ రాజేష్, స్థానిక రెవెన్యూ అధికారులు తదితర 11 మందిపై కేసు నమోదైంది. అనంతరం ఈ విషయమై ఈడీ దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో నకిలీ పత్రాల ద్వారా రహదారులు, పార్కులు తదితర ప్రజోపయోగానికి కేటాయించిన భూములను ప్రైవేటుకు విక్రయించినట్లు తెలిసింది. ఆ వ్యక్తులు భూ సేకరణ సమయంలో కోట్లాది రూపాయలు పరిహారం పొందారు. ఇందులో వీజీఎస్ రాజేష్ కీలకంగా నిలిచాడని గుర్తించారు. చెన్నై, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాలకు చెందిన 15 ప్రాంతాల్లో 20 మందికి పైగా ఈడీ అధికారులు ఈనెల 19న సోదాలు చేపట్టారు. రూ.1.56 కోట్లు నగదు, రూ.74 లక్షల విలువైన బంగారం, రూ.8.4 కోట్ల బ్యాంకు బ్యాలెన్స్, రూ.7.4 కోట్లు విలువైన షేర్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.18.10 కోట్లు విలువైన ఆస్తిని జప్తు చేసినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు

డిసెంబరులో కొత్త పార్టీ
లాటరీ సంస్థ అధినేత మార్టిన్ తనయుడు జోస్ చార్లెస్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తాను డిసెంబరులో కొత్తగా పార్టీ ప్రారంభించనున్నట్లు లాటరీ సంస్థ అధినేత మార్టిన్ కుమారుడు జోస్ చార్లెస్ తెలిపారు. ఆయన ఇప్పటికే జేసీఎం మక్కల్ మండ్రం పేరుతో సంక్షేమ సహాయాలు అందిస్తున్నారు. మరోవైపు భాజపా ఎమ్మెల్యేలతో సన్నిహితంగా ఉంటుండటంతో ఆయన్ను భాజపా 'బీ' టీం అని పుదుచ్చేరి కాంగ్రెస్ విమర్శిస్తోంది. ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రారంభించాక పాదయాత్రలు, ఇతర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతూ నిరసనలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

EENADU Classifieds
REAL ESTATE
PLOT FOR SALE
GENERAL

TUDA APPROVED Plots available with all Modern Amenities & Ready to Construction Suitable for Commercial Building for more Rental Purpose at Sri City TADA, Tirupati (Dist). 99592 21918.

22 సెంట్లు వ్యవసాయ భూమి 92 మొక్కలతో 8 లక్షల 50 వేలు మాత్రమే. 5 సం. నుండి సుమారు 40 సం. వరకు ఆదాయం. ✆ 89781 62222.

(c) eenadu

దప్పు కళాకారుడిగా నటించినందుకు గర్విస్తున్నా

ఆడియో ఆవిష్కరిస్తున్న దృశ్యం

లియో శివకుమార్

చెన్నై, న్యూస్‌టుడే: నియా ప్రొడక్షన్స్ పతాకంపై శుభ, సురేశ్ రామ్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'మాణ్బుమిగు పరై'. వర్ధమాన దర్శకుడు ఎస్.విజయ్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దిండుగల్ లియోని కుమారుడు లియో శివకుమార్ ప్రధానపాత్రలో నటించారు. చిత్రానికి దేవా సంగీతం అందించారు. డిసెంబరు 12న చిత్రం విడుదల కానున్న సందర్భంగా ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని చెన్నై నగరంలో నిర్వహించారు. దర్శకుడు విజయ్ సుకుమార్ మాట్లాడుతూ... పరై (దప్పు) వాయిద్యం అనేది ఓ సామాన్య సంగీతమని, దానిని ఎలా తెరపై ఆవిష్కరిస్తున్నామనే విషయాన్ని ట్రైలర్‌లో చూపించామని తెలిపారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగంలో దప్పు కళాకారుల జీవితం, రెండో భాగంలో దప్పు సంగీతంలోని రకాల గురించి ఉంటుందని పేర్కొన్నారు. దప్పు సంగీతాన్ని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. పలు చిత్రోత్సవాల్లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా అవార్డులు అందుకున్నట్లు పేర్కొన్నారు. సహ నిర్మాత నక్కీరన్ మాట్లాడుతూ... పలు దేశాల్లో దప్పు సంగీతం అభివృద్ధి చెందుతోందన్నారు. నటుడు లియో శివకుమార్ మాట్లాడుతూ... తాను తొలిసారి విన్న సంగీతం దప్పు సంగీతమన్నారు. నేడు ఆ సంగీత కళాకారుడిగా నటించినందుకు గర్విస్తున్నానని తెలిపారు. తన క్యారెక్టరుకు న్యాయం చేయడం కోసం శక్తి కళా బృందం వద్ద దప్పు నేర్చుకున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

ఓటుకు నోటు కూడా కుంభకోణమే

కె.భాగ్యరాజ్

ఆడియో ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెన్నై: కార్తీశ్వరన్ దర్శకత్వం వహించి ప్రధానపాత్రలో నటించిన 'నిర్భయం పోరుప్పు' చిత్రం ఆడియో, ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం వడపళనిలో జరిగింది. కార్యక్రమంలో సంగీత దర్శకుడు శ్రీకాంత్ దేవా మాట్లాడుతూ... ఈ చిత్రంలో తన తండ్రి దేవా పాడారని చెప్పడానికి గర్విస్తున్నానని తెలిపారు. దర్శకుడు కె.భాగ్యరాజ్ మాట్లాడుతూ... ఎన్నికల కోసం ఓటుకు నోటు ఇవ్వడం కూడా అతి పెద్ద కుంభకోణమని పేర్కొన్నారు. మోసగాళ్లు ఉండటంతోనే మోసపోయేవారు ఉన్నారని, మోసపోయేవారు ఉండటంతోనే మోసగాళ్లు పుట్టుకొస్తున్నారనే కథాంశంతో ఈ చిత్రం రూపొందిందని పేర్కొన్నారు. మోసగాళ్ల వద్ద జాగ్రత్తగా ఉండాలంటూ తన జీవితంలోని పలు మజిలీలను ఉదహరించారు. కార్యక్రమంలో చిత్రపరిశ్రమకు చెందిన పలువురు పాల్గొన్నారు.

రీరిలీజ్‌కు సిద్ధమైన 'అమర్కళం'

చెన్నై: అజిత్‌కుమార్, షాలిని జంటగా నటించి 1999లో విడుదలైన చిత్రం 'అమర్కళం'. ఇది అజిత్‌కుమార్‌కు 25వ చిత్రం. ఇందులో రఘువరన్, నాజర్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ చిత్రం తర్వాతే అజిత్‌కుమార్, షాలినీ ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. గురువారం షాలినీ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న 'అమర్కళం' చిత్రాన్ని రీరిలీజ్ చేయనున్నట్లు దర్శకుడు చరణ్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టరును తన 'ఎక్స్' పేజీలో విడుదల చేసి షాలినికి శుభాకాంక్షలు తెలిపారు.

చిత్రం పోస్టరు

విత్ లవ్ టైటిల్ టీజర్ విడుదల చేసిన రజినీకాంత్

చెన్నై: 'టూరిస్ట్ ఫ్యామిలీ' దర్శకుడు అబిషన్ జీవింత్, అనస్వర రాజన్ జంటగా నటిస్తున్న చిత్రాన్ని బసిలియాన్ నజరేత్, మహేశ్ రాజ్ బసిలియాన్ సంయుక్తంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని సౌందర్య రజినీకాంత్‌కు చెందిన జియాన్ ఫిల్మ్స్, ఎం.ఆర్.పి ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఈ చిత్రానికి 'విత్ లవ్' టైటిల్ ఖరారు చేసిన నేపథ్యంలో టైటిల్ టీజర్‌ను సూపర్‌స్టార్ రజినీకాంత్ తన సామాజిక మాధ్యమ పేజీలో విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. 'టూరిస్ట్ ఫ్యామిలీ'కి సహ దర్శకుడిగా పనిచేసిన మదన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నేటితరం యువతను ఆకట్టుకునేలా ప్రేమకథతో ఈ చిత్రం రూపొందుతోంది.

మై లార్డ్ తొలి సింగిల్ విడుదల

చెన్నై: రాజుమురుగన్ దర్శకత్వంలో శశికుమార్, చైత్ర ఆచార్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మై లార్డ్'. ఒలింపియా మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి షాన్ రోల్డన్ సంగీతం అందించారు. చిత్రీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తొలి సింగిల్ 'ఎస కాత్తా'ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటను నటుడు విజయ్ సేతుపతి తన 'ఎక్స్' పేజీలో విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పాటను చిన్మయి, సత్యప్రకాశ్ కలిసి పాడారు.



చిత్రంలోని ఓ సన్నివేశం

పాఠశాల బస్సులో అగ్నిప్రమాదం

ప్రాణాలతో బయటపడిన విద్యార్థులు

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ప్యారిస్, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. తమిళనాడులోని మదురై జిల్లా తిరుమంగళం వద్ద ఉన్న ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదివే విద్యార్థులకు యాజమాన్యం తరఫున మినీ బస్సు నడుపుతున్నారు. శుక్రవారం ఉదయం 24 మంది విద్యార్థులతో వెళ్తుండగా డీజిల్ ట్యాంకు ఉన్న ప్రాంతం నుంచి పొగ రావడం మొదలైంది. డ్రైవరు రవిచంద్రన్ వెంటనే బస్సును రోడ్డు పక్కన ఆపి విద్యార్థులందరినీ కిందకు దించేశాడు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకునే సమయానికే మంటలు వ్యాపించి పూర్తిగా కాలిపోయింది. తిరుమంగళం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీ పేరును కూడా దొంగిలించి పెట్టారు: దురై వైగో

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: పార్టీ పేరును కూడా దొంగిలించి పెట్టారని మల్లై సత్యా ప్రారంభించిన డీవీకేను ఉద్దేశించి ఎండీఎంకే నేత, ఎంపీ దురై వైగో తెలిపారు. అరియలూరులో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 'సర్' ప్రక్రియ ఒకటి నుంచి మూడేళ్ల కాలంలో జరగాలని, నెలలో నిర్వహిస్తే తప్పులు జరిగే అవకాశం ఉందన్నారు. రాజకీయ కారణాలతోనే మదురై, కోయంబత్తూరు మెట్రో రైలు ప్రాజెక్టును నిరాకరించారన్నారు. పార్టీ పేరు నుంచే దొంగతనం మొదలైతే చివరివరకు కొనసాగిస్తూనే ఉండాలని మల్లై సత్యాను విమర్శించారు.

వర్షపునీటి కాలువ నిర్మాణానికి రూ.10 కోట్ల విలువైన స్థల దానం

నిర్మాణ పనులకు శంకుస్థాపనలో కృష్ణస్వామి కుటుంబీకులు, అధికారులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: స్థానికుల ఇక్కట్లు తొలగేందుకు విలువైన భూమిని ఓ కుటుంబం దానంగా అందించింది. తిరుప్పూర్ కార్పొరేషన్ 8వ వార్డులోని పలు ప్రాంతాల నుంచి వర్షపునీరు బయటికెళ్లేందుకు కాలువ సరిగాలేదు. వర్షాకాలంలో నీరు నిలిచి ఇళ్లల్లోకి చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అదే ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కృష్ణస్వామి కుటుంబీకులు వర్షపునీటి కాలువ నిర్మాణానికి రూ.10 కోట్లు విలువ చేసే స్థలాన్ని దానంగా ఇచ్చారు. ఆ కుటుంబాన్ని అభినందించేందుకు శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పూర్ణకుంభం, మేళతాళాలతో ఊరేగింపుగా కృష్ణస్వామి కుటుంబాన్ని తీసుకెళ్లి కార్పొరేషన్ మేయర్ దినేష్‌కుమార్ సత్కరించారు.

భూ సర్వేయర్ల నిరవధిక సమ్మె

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లాలోని భూ సర్వేయర్లు వివిధ కోరికలను డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరవధిక సమ్మెకు దిగారు. తమిళనాడు ల్యాండ్ సర్వే ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున వేలూరు తాలూకా కార్యాలయం వద్ద జరిగిన సమ్మెకు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ అధ్యక్షతన కార్యదర్శి సుదర్శన్, కోశాధికారి మదన్‌కుమార్, కార్యనిర్వాహకులు పాల్గొని మాట్లాడారు. భూ సర్వేయింగ్ వ్యవస్థలో ఫీల్డ్ వర్కర్లపై పనిభారం తగ్గించాలని, విధులు క్రమబద్ధీకరించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, వేతన వ్యత్యాసాలను తొలగించాలని తదితర కోర్కెలను డిమాండ్ చేశారు

టీవీకేతో జట్టుకు దినకరన్ ఆసక్తి

పట్టించుకోని విజయ్

విజయ్ ● దినకరన్

సైదాపేట, న్యూస్‌టుడే: ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ టీవీకేతో కూటమికి ఆసక్తి చూపుతున్నా విజయ్ పట్టించుకోవడం లేదు. కరూర్ తొక్కిసలాట ఘటనపై పలు పార్టీలు టీవీకే, విజయ్‌పై విమర్శలు గుప్పించాయి. అన్నాడీఎంకే, భాజపాలు మాత్రం ఎలాంటి తప్పులేదని చెబుతూ వచ్చాయి. అన్నాడీఎంకే కూటమికి విజయ్ వెళ్లే అవకాశం ఉందనే వార్తలు వినిపించాయి. ఇటీవలి టీవీకే సర్వసభ్య సమావేశంలో విజయ్ ముఖ్యమంత్రి అభ్యర్థి అని తీర్మానం చేయడంతో అన్నాడీఎంకే, భాజపాలు నిరాశకు లోనైనట్లు సమాచారం. మరోవైపు టీటీవీ దినకరన్ ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగారు. అన్నాడీఎంకే ఏకీకరణ యత్నాల్లో పురోగతి కనిపించడంలేదు. అన్నాడీఎంకే-భాజపా కూటమి తలుపులు మూసుకుపోవటం, మరోవైపు డీఎంకే కూటమిలో చేరలేని పరిస్థితి ఎదురవడంతో కొద్దిరోజులుగా విజయ్‌కు మద్దతుగా దినకరన్ మాట్లాడుతున్నారు. తద్వారా టీవీకేతో కూటమికి దినకరన్ ఆసక్తి చూపుతున్నా ఎన్నికల సమయంలో చూసుకోవచ్చని విజయ్ భావిస్తున్నట్లు తెలిసింది.

రాజకీయ పార్టీల రోడ్‌షోలకు మార్గదర్శకాల ముసాయిదా హైకోర్టులో దాఖలు చేసిన ప్రభుత్వం

ప్యారిస్, న్యూస్‌టుడే: రాజకీయ పార్టీలు సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించేందుకు సంబంధించిన మార్గదర్శకాల ముసాయిదాను మద్రాసు హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసింది. కరూర్‌లో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల రోడ్‌షో, ఇతర కార్యక్రమాలకు మార్గదర్శకాలు రూపొందించాలని పిటిషన్ దాఖలైంది. శుక్రవారం మళ్లీ విచారణకు రాగా మార్గదర్శకాల ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసింది. వాటిని తమకు అందించాలని టీవీకే, ఇతర పార్టీలు కోరాయి. ఒక్కో నిబంధనను, ఒక్కో పార్టీ వ్యతిరేకిస్తుందని, నకలు ఇవ్వడం కుదరదని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. పార్టీలకు నకలు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చిన మద్రాసు హైకోర్టు విచారణ 27కి వాయిదా వేసింది.

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అయిన వివేక్ కె. తన్ఖా ముఖ్యమంత్రి స్టాలిన్‌తో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. స్టాలిన్ తాను రాసిన 'ఉంగలిల్ ఒరువన్' పుస్తక ఆంగ్ల అనువాదమైన 'one among you' పుస్తకాన్ని ఆయనకు అందజేశారు. - సైదాపేట, న్యూస్‌టుడే

'ఎస్ఐఆర్'పై సందేహాల నివృత్తికి చర్యలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)కు సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్, సహాయ కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు కోయంబత్తూరు జిల్లా కలెక్టర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రంగవల్లుల ద్వారా సర్, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు అనేకమంది పాల్గొని అవగాహన ముగ్గులు వేశారు. కలెక్టర్ పవన్‌కుమార్ తిలకించారు. తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 'సర్'పై ఓటర్లకు ఏవైనా సందేహాలుంటే 1950 అనే టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం కొత్త గుమ్మిడిపూండిలోని ప్రైవేటు ఉక్కు కర్మాగారంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సుల్తాన్‌ఖాన్(27) పనిచేస్తున్నాడు. ఈయన శుక్రవారం భవనంపై నిలబడి నిర్మాణ పనుల్లో ఉండగా అదుపుతప్పి కిందపడి మృతి చెందాడు. సిప్కాట్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యవసాయ కూలీ...

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం సోత్తుపాక్కానికి చెందిన జయకుమార్(55) వ్యవసాయ కూలీ. ఈయన రెడ్‌హిల్స్‌లో గురువారం రాత్రి సైకిల్‌పై వెళ్తుండగా లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబీకులు చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. నారావారికుప్పం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్యకు యత్నించిన యువతి...

వినిష్క (పాతచిత్రం)

వేలూరు: తిరుపత్తూరు జిల్లా జోలార్‌పేట సమీపం చిన్నమనూరుకి చెందిన జయకుమార్, మలర్ దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె వినిష్క(19) అదే ప్రాంతానికి చెందిన పళనిసామి కుమారుడు మాదేశ్ చిన్నప్పటి నుంచి ప్రేమించుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వినిష్క బీఎస్సీ మూడో ఏడాది చదువుతోంది. ఈ క్రమంలో కుమార్తె ప్రేమ విషయం తెలిసిన తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి ఏర్పాట్లు చేశారు. దీంతో వినిష్క ప్రియుడితో మాట్లాడటం మానేసింది. దీంతో మాదేశ్ తరచూ ఆమె ఇంటికొచ్చి ఇబ్బంది పెట్టేవాడు. మనస్తాపానికి గురైన వినిష్క ఈనెల 15వ తేదీ విషం తాగి స్పృహకోల్పోయింది. వెంటనే కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందింది. దీంతో మృతురాలి తల్లిదండ్రులు మాదేశ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జోలార్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పట్టించుకోకపోవడంతో శుక్రవారం వాణియంబాడి-తిరుపత్తూరు జాతీయ రహదారిపై బంధువులతో కలిసి ధర్నాకు దిగారు.

గుండెపోటుతో అయ్యప్ప భక్తుడు...



మల్లికార్జున రెడ్డి (పాతచిత్రం)

ట్రిప్లికేన్: శబరిమల వెళ్తున్న అయ్యప్ప భక్తుడు గుండెపోటుతో మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మల్లికార్జున రెడ్డి (42) సహా 25మందితో కూడిన బృందం శుక్రవారం కేరళ రాష్ట్రం ఇడుక్కి జిల్లాలోని వండిపెరియార్‌చత్రం నుంచి పుల్లైమేడు కానగ మార్గంలో శబరిమలకి పాదయాత్రగా బయల్దేరింది. మార్గంలో సీతకుళం-వండి పెరియార్‌చత్రం మధ్యన మల్లికార్జున రెడ్డికి అకస్మాత్తుగా గుండెనొప్పి వచ్చింది. సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు, పుల్లైమేడుకి చెందిన వైద్యుడు అక్కడకు చేరుకున్నారు. పరీక్షించిన వైద్యుడు గుండెపోటుతో ఆయన మృతిచెందినట్లు తెలిపారు. వండి పెరియార్‌చత్రం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి ఇడుక్కి వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు. అనంతరం బంధువులకు అప్పగించారు.

తల్లి పాలు తాగుతూ ఊపిరాడక శిశువు...

ప్యారిస్: చెన్నై వళసరవాక్కానికి చెందిన ప్రదీప్‌కుమార్, రాజేశ్వరి(30) దంపతులు. వీరికి ముగ్గురు కుమార్తెలున్నారు. ఇదిలా ఉండగా రాజేశ్వరి కీళ్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రిలో రెండు రోజుల క్రితం ఆడబిడ్డ జన్మించింది. తల్లి, శిశువు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం రాజేశ్వరి బిడ్డకు పాలు ఇస్తుండగా బిడ్డకు శ్వాససమస్య తలెత్తింది. వెంటనే వైద్యులు బిడ్డను పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. ఘటనపై వళసరవాక్కం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నౌకాశ్రయ కార్మికుడి దారుణహత్య

రంజిత్ (పాతచిత్రం)

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరు సమీపం కొట్టక్కాడుకు చెందిన రంజిత్ (24) చెన్నై నౌకాశ్రయంలో ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇతనిపై వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయి. ఓ కేసుకు సంబంధించి అరెస్టయ్యి ఇటీవల షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలయ్యాడు. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. కుటుంబీకులు పలుచోట్ల వెతికి ఆచూకీ తెలియకపోవడంతో మీంజూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గురువారం సాయంత్రం రంజిత్ తోట్టక్కాడు గ్రామ పొలిమేరలోని దట్టమైన ముళ్లపొదల్లో కత్తిగాట్లతో విగతజీవిగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో.. రంజిత్ ఓ యువతిని ప్రేమించి సన్నిహితంగా మెలగడంతో గర్భం దాల్చిందని, పెళ్లికి నిరాకరించడంతో కొన్ని నెలల క్రితం ఆత్మహత్య చేసుకుందని తేలింది. ఇందుకు సంబంధించి యువతి తరఫువారు రంజిత్‌ను హత్య చేశారా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

'ఎస్ఐఆర్' విధుల్లో పాల్గొన్న ఉద్యోగిని ఆత్మహత్య

జగితా బేగం (పాతచిత్రం)

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పనుల్లో పాల్గొన్న ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం సృష్టించింది. పోలీసుల వివరాల మేరకు.. కళ్లకురిచ్చి జిల్లా తిరుక్కోవిలూర్ సంతపేట కనకంతాంగళ్‌కు చెందిన ముబారక్ భార్య జగితాబేగం(37). వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. జగితా బేగం కనకంతాంగళ్ గ్రామ రెవెన్యూ సహాయకురాలిగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా రిషివందియం నియోజకవర్గం శివనార్ తాంగళ్ పోలింగ్ బూత్ స్థాయి అధికారిణిగా 'సర్' పనుల్లో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన జగితా బేగం.. ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.

తల్లి, కుమార్తెను హత్య చేసిన ముగ్గురికి 6 జీవిత కారాగార శిక్షలు



దోషులు

కాంచీపురం, న్యూస్‌టుడే: కుండ్రత్తూర్ సమీపంలో నగల కోసం తల్లి, కుమార్తెను హత్య చేసిన ముగ్గురికి 6 జీవిత కారాగార శిక్షలు విధిస్తూ కాంచీపురం జిల్లా సెషన్స్ కోర్టు గురువారం సాయంత్రం తీర్పునిచ్చింది. కాంచీపురం జిల్లా కుండ్రత్తూర్ సమీపం ఇరండాంకట్టలై ప్రాంతానికి చెందిన వసంత(60), తేన్‌మొళి(30) తల్లీకుమార్తెలు. తేన్‌మొళి భర్త విదేశాల్లో పనిచేస్తున్నారు. ఈమెకు కుమార్తె సురవిశ్రీ(6), 6 నెలల పాప గుణశ్రీ ఉన్నారు. వీరి ఇంట్లో పనిచేసే సత్య(25), ఆమె స్నేహితురాలు దౌలత్ బేగం(28), సత్య ప్రియుడు జయకుమార్(40) కలిసి వసంత ఇంట్లో నగలు, నగదు కాజేయాలని పథకం వేశారు. ఆ మేరకు 2016 ఏప్రిల్ 18వ తేదీ ముగ్గురు ఇంట్లోకి ప్రవేశించి ఒంటరిగా ఉన్న వసంత గొంతు కోసి హత్య చేశారు. కాసేపటి తర్వాత పిల్లలతో ఇంటికి వచ్చిన తేన్‌మొళిపై దాడి చేసి గొంతు కోశారు. అడ్డుకున్న బాలిక సురవిశ్రీ గొంతు కూడా కోశారు. 6 నెలల పాపను ఏం చేయకుండా వదిలేసి బీరువాలో ఉన్న నగలు, నగదు దోచుకొని పారిపోయారు. మరుసటి రోజు ఉదయం స్పృహలోకి వచ్చిన సురవిశ్రీ తన చెల్లిని ఎత్తుకొని ఇంట్లోంచి బయటకు వచ్చి ఇరుగుపొరుగువారికి విషయాన్ని చెప్పింది. వారు బాలికను ఆస్పత్రికి తరలించి కుండ్రత్తూర్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. కాంచీపురం సెషన్స్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కేసు తుది విచారణ గురువారం జరిగింది. నేరం రుజువు కావడంతో సత్య, దౌలత్ బేగం, జయకుమార్‌కు తలా ఆరు జీవిత కారాగార శిక్షలు, రూ.80 వేల జరిమానా విధించారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం సాయం అందజేయాలని ఆదేశించారు.

పుళల్ జైల్లో గంజాయి స్వాధీనం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పుళల్ కేంద్ర కారాగారంలో పోలీసులు శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. 3వ నెంబరు బ్లాక్‌లోని చెత్తకుండీలో 25 గ్రాముల గంజాయి ప్యాకెట్ గమనించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలింపు కేసులో చెన్నై సెంట్రల్ రైల్వే పోలీసులు ఇటీవల అరెస్టు చేసిన మెరీనా బీచ్‌కు చెందిన కాంగో, పెరియమేడుకు చెందిన విజయకుమార్ అనే ఖైదీలు చెత్తకుండీలో గంజాయి దాచినట్లు దర్యాప్తులో తేలింది. అదేవిధంగా వివిధ కేసుల్లో అరెస్టయి జైల్లో ఉంటున్న చిరంజీవి, రాజా, రాజేష్, ధనుష్ అనే ఖైదీల సెల్‌ల నుంచి 20 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిపై పుళల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

206 కిలోల పొగాకు ఉత్పత్తులు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా మాధవరం రౌండ్ ఠాణా వద్ద పోలీసులు శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ కారును ఆపి సోదా చేసి 206 కిలోల పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. కారు దిగి పారిపోయిన ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

40 సవర్ల నగలు, నగదు చోరీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ నగరంలోని ష్ణైయపాళయం సమీపం గణపతినగర్ 4వ వీధిలో ఆడిటర్ దురైసామి కుటుంబం నివాసం ఉంటోంది. దురైసామి గతేడాది మృతి చెందారు. ఆయనకు భార్య సుబ్బులక్ష్మి, ఓ కుమార్తె ఉన్నారు. కుమార్తె ఆస్ట్రేలియాలో ఉన్నారు. సుబ్బులక్ష్మి ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమె గురువారం రాత్రి ఇంటి కింది అంతస్తులోని గదిలో నిద్రించారు. ఇంట్లోకి చొరబడిన దుండగులు మేడపై ఉన్న గదిలోని బీరువాలో ఉన్న 40 సవర్ల బంగారు నగలు, రూ.7 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం గమనించిన సుబ్బులక్ష్మి వీరప్పన్‌చత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పోక్సో కేసులో దోషికి 27ఏళ్లు...

ఆర్కేనగర్: తిరువారూర్ జిల్లాకు చెందిన 17ఏళ్ల బాలికకు తల్లిదండ్రులు లేకపోవడంతో పెద్దమ్మ ఇంట్లో ఉంటూ 12వ తరగతి చదివింది. 2020 జులై 26న బాలిక దుకాణానికి వెళ్లగా మన్నార్‌కుడికి చెందిన సతీష్‌కుమార్(39) అనే వ్యక్తి తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి పోక్సో చట్టం కింద నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసు విచారణ తిరువారూర్ మహిళా కోర్టులో జరుగుతోంది. ఈ నేపథ్యంలో విచారణ గురువారం ముగిసింది. నేరం రుజువు కావడంతో సతీష్‌కుమార్‌కు 27ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. బాధితురాలికి రూ.5లక్షల పరిహారం అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

మరో కేసులో వృద్ధుడికి ఏడేళ్లు...

క్రైం కార్నర్

విల్లివాక్కం: ఈరోడ్ పట్టణంలోని చిత్తోడ్ సమీపం కొంగంపాళయం ప్రాంతానికి చెందిన సుబ్రమణి(69) మద్యం తాగుతూ జులాయిగా తిరుగుతుంటంతో 12 ఏళ్ల క్రితం భార్య వదిలేసి వెళ్లిపోయింది. కుమారుడు తన భార్య, పిల్లలతో పెరుందురైలో ఉంటున్నాడు. ఇదిలా ఉండగా కొంగంపాలయం ప్రాంతంలో ఒంటరిగా ఉంటున్న సుబ్రమణి 2024 జులై 8వ తేదీ ఆ ప్రాంతంలో ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. స్థానికులు అతని బారినుంచి బాలికను విడిపించి బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పారు. వారు భవాని మహిళా పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద సుబ్రమణిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ కేసు గురువారం ఈరోడ్ మహిళా కోర్టులో విచారణకు వచ్చింది. నేరం రుజువు కావడంతో సుబ్రమణికి ఏడేళ్ల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అలాగే బాధితురాలికి ప్రభుత్వం తరఫున రూ.3 లక్షల పరిహారం అందజేయాలని ఆదేశించారు.

గంజాయి కేసులో సినీ నిర్మాత సహా ఇద్దరి అరెస్టు

సర్బుద్దీన్, శ్రీనివాసన్, శరత్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఓజీ గంజాయి కేసులో సినీ నిర్మాత సహా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై అన్నానగర్‌లో మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఈ నెల 19వ తేదీ ధ్యానేశ్వరన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతనిని విచారించి నటుడు శింబు నటించిన 'ఈశ్వరన్' సినిమా సహాయ నిర్మాత సర్బుద్దీన్, శ్రీనివాసన్, శరత్ అనే వ్యక్తును అరెస్టు చేశారు. తేనాంపేటలో ఉన్న సర్బుద్దీన్ ఇంట్లో ఉన్న కారులో రూ.27 లక్షల నగదు, మూడు ఐఫోన్లు మొదలైన వాటిని స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాసన్ ఇంట్లో 10 గ్రాముల ఓజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సర్బుద్దీన్ ఇంట్లో వారంతపు పార్టీల్లో ఓజీ గంజాయి, కొకైన్ మొదలైన మత్తుపదార్థాలు ఉపయోగిస్తున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం అతని ఇంటికి వచ్చి వెళ్లిన 18 మంది గురించి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుప్పరకుండ్రం కొండపై డ్రోన్ ఎగురవేసిన యూట్యూబర్...

ప్యారిస్: మదురై తిరుప్పరకుండ్రం కొండపై కార్తిక దీపం వెలిగించే వ్యవహారమై మదురై ధర్మాసనంలో కేసు దాఖలైంది. ఈ కేసు విచారించిన న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్.. తిరుప్పరకుండ్రం కొండపైకి వెళ్లి పరిశీలించారు. ఆ సమయంలో ఆ ప్రాంతంలో డ్రోన్ కెమెరా ఎగురవేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం యూట్యూబర్ మణి అనే వ్యక్తిని అరెస్టు చేసి, డ్రోన్ కెమెరా స్వాధీనం చేసుకున్నారు.

నగదు మోసానికి పాల్పడిన నిందితుడు...

విల్లివాక్కం: కరూర్ జిల్లా కుళిత్తలై వెస్ట్ మడవాలర్ వీధికి చెందిన అముద(58) కుళిత్తలై సమీపంలోని తన్నీర్‌పళ్లి ప్రాంతంలో ఇంటి స్థలం విక్రయానికి ఉందని తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించి కరూర్ చిన్నాండుకోవిల్ వీధికి చెందిన రవీంద్రన్(38) అనే వ్యక్తిని ఫోన్‌లో సంప్రదించారు. రవీంద్రన్ స్థలం రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి రూ.29 లక్షలు తీసుకున్నాడు. రిజిస్ట్రేషన్ జరగకపోవడంతో రవీంద్రన్, అతని భార్య నిషాంతిని అముద నిలదీసింది. వారు హత్యా బెదిరింపులకు పాల్పడటంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు దర్యాప్తు జరిపి రవీంద్రన్‌ని గురువారం అరెస్ట్ చేశారు.

చెన్నై ఎక్స్‌ప్రెస్ అవెన్యూ మాల్‌లో అగ్నిప్రమాదం

ప్యారిస్ చెన్నైలోని ఎక్స్‌ప్రెస్ అవెన్యూ మాల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. చెన్నై రాయపేటలో ఎక్స్‌ప్రెస్ అవెన్యూ (ఈఏ) మాల్ ఉంది. ఇదిలా ఉండగా మాల్‌లో ఉన్న లిఫ్ట్‌లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదం కారణంగా మాల్ అంతా పొగ అలుముకుంది. మాల్‌లో ఉన్న వారంతా భయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేయడానికి చర్యలు చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

పటిష్ఠ నిఘాతో లక్ష్య ఛేదన!

ఏకకాలంలో మావోయిస్టులపై దాడి

ముఖాముఖి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: 'రాష్ట్రంలో ఇంత పెద్దఎత్తున మావోయిస్టులను పట్టుకోవటం ఇదే ప్రథమం. ఎక్కడా నష్టం వాటిల్లకుండా.. జన జీవనానికి ఇబ్బంది లేకుండా.. పకడ్బందీగా ప్రణాళిక అమలు చేశాం. ఏలూరు, విజయవాడ, కాకినాడలో ఏకకాలంలో దాడులు చేసి.. 50 మంది మావోయిస్టులను పట్టుకున్నాం. ఇది చిన్న విషయం కాదు. పట్టుబడిన వారంతా కీలక నేతలే. వీరంతా అనేక కేసుల్లో నిందితులు.. ఆంధ్రప్రదేశ్ పోలీసు పటిష్ఠ నిఘా వ్యవస్థతోనే ఈ ఘనత సాధ్యమైంది. దీనికి కర్త, కర్మ, క్రియ అన్నీ ఏపీ పోలీసే' అని ఎస్పీ కొమ్మిన ప్రతాప్ శివ కిశోర్ వెల్లడించారు. ఏలూరులో ఈ నెల 18న పదిహేను మంది మావోయిస్టులను జిల్లా పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్న విషయం విదితమే. ఈ ఆపరేషన్‌ను ఎస్పీ అన్నీ తానై ముందుండి నడిపారు. ఆయనతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి.

ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

కచ్చిత సమాచారంతో.. గ్రీను సిటీలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని మావోయిస్టులు కొందరు ఉంటున్నారు.. వారి వద్ద ఆయుధాలున్నాయన్న కచ్చితమైన సమాచారంతోనే దాడి చేశాం. స్థానికులు, మావోయిస్టులకు ఎలాంటి అనుమానం రాకుండా నిఘా చేపట్టాం. దీంతోపాటు డ్రోన్లు, ఆధునిక సాంకేతికతను వినియోగించుకున్నాం.

కదలికలన్నీ తెలుసుకున్నాం.. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు బయల్దేరినప్పటి నుంచి కదలికలు తెలుసుకుంటూనే ఉన్నాం. ఇందుకు ఏపీ పోలీసు నిఘా వ్యవస్థ సర్వశక్తులూ ఒడ్డింది. ఛత్తీస్‌గఢ్‌లో కగార్ ఆపరేషన్ నేపథ్యంలో.. అటవీ ప్రాంతాల్లో జల్లెడ పడుతున్నారు. దీంతో చాలా మంది ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలకు వస్తున్నారని సమాచారం ఉంది. ప్రతిక్షణం వారి కదలికలు పసిగట్టాం. నిఘా వ్యవస్థ ఆయా జిల్లాల ఎస్పీలను అప్రమత్తం చేస్తూ వచ్చింది.

చేపలన్నీ చిక్కాలనే.. ఏలూరు గ్రీను సిటీలోకి 15 మంది మావోయిస్టులు ఒకేసారి రాలేదు. తొలుత నలుగురైదుగురు.. ఆ తర్వాత మరికొందరు ఇంటికి చేరుకున్నారు. తొందర పడకుండా చేపలన్నీ చిక్కాలనే వేచి చూశాం. ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకుండా అన్నిచోట్లా అదును చూసి ఒకేసారి దాడులు చేశాం.

అంతా కీలక నేతలే.. ఏలూరు పట్టుబడిన 15 మందీ కీలక నేతలు. ఒకరు రాష్ట్ర, మరొకరు జోనల్, మిగతా వారు డివిజన్ క్యాడర్లకు చెందినవారు. అందరిపైనా రివార్డులు ఉన్నాయి. వీరిలో ఒక్కరిని పట్టుకోవాలన్నా..ఎన్నో వ్యూహాలు, ఎంతో పకడ్బందీ ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. వారంతా మూకుమ్మడిగా దొరికారంటే.. ఆ కష్టమంతా ఆంధ్రప్రదేశ్ పోలీసులకే దక్కుతుంది.

స్వర్ణాంధ్ర సాధనకు కృషి: పట్టాభి

రిబ్బన్ కత్తిరిస్తున్న రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, చిత్రంలో ఎమ్మెల్యే చింతమనేని, కలెక్టర్ వెట్రిసెల్వి

పెదపాడు, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి పిలుపునిచ్చారు. పట్టాభితో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, కలెక్టర్ వెట్రిసెల్వితో కలిసి శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వీధుల శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను శుభ్రంగా మార్చేందుకు అందరూ తోడ్పాటునివ్వాలన్నారు. అనంతరం బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడ స్వచ్ఛాంధ్ర నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్(40 మరుగుదొడ్లు)ను ప్రారంభించారు. జడ్పీ సీఈవో శ్రీహరి, డీపీవో అనురాధ, భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏ మాత్రం చూసుకోరా..!

జీజీహెచ్‌లో ఔషధాల కొరతతో రోగులకు ఇబ్బందులు

ఏలూరు బోధనాసుపత్రి నిర్వహణ అధ్వానంగా ఉంది. రోగులకు మందులన్నీ ఇవ్వటం లేదు. ఇన్‌పేషెంట్లకే సక్రమంగా మందులివ్వని పరిస్థితి నా పరిశీలనలో తేలింది. ఇది సరికాదు. - 18న దిశ సమావేశంలో ఏలూరు ఎంపీ మహేశ్‌కుమార్ యాదవ్ వ్యక్తం చేసిన అసంతృప్తి ఇది.

● ఏలూరుకు చెందిన మరో రోగికి శస్త్రచికిత్స చేశారు. అతడికి మత్తు మందు రాయగా అది ఆసుపత్రిలో లేకపోవటంతో బయట తీసుకున్నారు.

ఈనాడు-ఏలూరు: నిత్యం అత్యవసరమైన దాదాపు 9 రకాల మందులను కూడా రోగులను బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి.

● జంగారెడ్డిగూడెం నుంచి ఓ రోగి కాళ్లతిమ్మిర్లు, అరికాళ్ల మంటలతో బాధపడుతూ రాగా ప్రెగాబలిన్ ఔషధం రాశారు. అది ఆసుపత్రిలో లేక బయట కొన్నానని రోగి వాపోయాడు.

సర్వజన వైద్యంపై ఎంతో ఆశతో ఏలూరు జీజీహెచ్‌కు వస్తున్న రోగులకు ఉచిత ఔషధాలు పూర్తిస్థాయిలో అందటం లేదు. ఆ విషయాన్ని ఎంపీ దృష్టికి రోగులు తీసుకెళ్లారు. నిత్యం 1500 మంది వచ్చే ఆసుపత్రిలో వైద్యులు రాస్తున్న మందులు అన్నీ లభ్యం కాక రోగి జేబులు చిల్లు పడటంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది.

సీడీఎస్ నుంచే సరఫరా కావటం లేదు.. సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి ఇండెంట్ మేరకు మందులు సరఫరా కావటం లేదు. వినియోగ గడువు దగ్గరపడే సమయంలో ఎక్కువ మందులు పంపుతున్నారు. అవి మిగిలిపోతున్నాయి. కొందరు వైద్యులు, స్టాఫ్‌నర్సులు, నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలు ఉన్నాయి. సేవలు లోపించటానికి ఇదీ ఓ కారణమే. సమస్యలను అధిగమించి రోగులకు మెరుగైన సేవలు అందిస్తాం. - ఆచార్య రాజు, సూపరింటెండెంట్, జీజీహెచ్

68 శాతం మందులే వచ్చాయి.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడో త్రైమాసికానికి రూ. 3.78 కోట్ల విలువైన ఔషధాలు సీడీఎస్ నుంచి సరఫరా కావాలి. ఇప్పటి దాకా రూ. 2.35 కోట్ల మందులే వచ్చాయి. 68 శాతం మందులే వచ్చాయని ఆసుపత్రి ఔషధాల విభాగం అధికారులు సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లారు.

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **బ్రాహ్మణ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబరు 2025, శనివారం), రేపు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

శిఖర కలశాలకు పూజలు చేస్తున్న పండితులు

రాజగోపుర శిఖర ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల క్షేత్ర పాలకుడు భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయంలో నూతన రాజగోపుర శిఖర ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం గోపూజ, యాగశాల ప్రవేశం, దీక్షాధారణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, మూర్తి హోమం, మూల మంత్ర హోమాలు, ధ్వజారోహణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఏఆర్ అదనపు ఎస్పీగా మునిరాజా

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏఆర్ అదనపు ఎస్పీగా జి.మునిరాజా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. రెండ్రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టే అవకాశాలున్నాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

మీ భవిత బంగారం కాను!

ఎంపికైన కుటుంబాల సమాచార సేకరణ

ఈనాడు-ఏలూరు: జిల్లాలో బంగారు కుటుంబాల ఆర్థిక అవసరాలేమిటి? పిల్లల చదువులకు ఫీజులా? వర్తక, వ్యాపారాల నిర్వహణకు పెట్టుబడులా? ఇంకేమైనా ఉన్నాయా అని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి వారి అవసరాలేమిటో తెలుసుకుని వివరాలు నమోదు చేసుకుంటున్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో 97,500 బంగారు కుటుంబాలు గుర్తించారు. వారిలో కొందరిని మార్గదర్శకులు ఎంపిక చేసుకుని వారి సమస్యలు పరిష్కరిస్తున్నారు. మిగిలిన వారికి ఆర్థిక తోడ్పాటును ఇవ్వాలని తాజాగా ప్రభుత్వం సర్వే చేయిస్తోంది.

జంగారెడ్డిగూడెంలో సర్వే చేస్తున్న సిబ్బంది

ఫండ్ ఎ నీడ్ పేరుతో.. ఫండ్ ఎ నీడ్ పేరుతో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సచివాలయ ఉద్యోగులు ఐదారు రోజుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. పిల్లల చదువుల కోసం ఫీజులు అవసరమైతే బోధనా రుసుముల పథకం ద్వారా చెల్లించి ఆదుకోవటం, చదివి నిరుద్యోగిగా ఉంటే స్వయం ఉపాధి కల్పించటానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా చేయటం వంటివి యంత్రాంగం ద్వారా అందజేస్తారు. ఇప్పటికే వర్తక, వ్యాపారాలు నిర్వహిస్తుంటే వారికి బ్యాంకుల ద్వారా రుణసౌకర్యం కల్పించి వారి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు ఇస్తారు. ఇలా అవకాశం ఉన్న మేరకు వారికి సహాయ పడటానికి వాస్తవ పరిస్థితులు తెలుసుకుంటున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

నైపుణ్యాల శిక్షణ.. సరిపడా నైపుణ్యాలు లేక ఉద్యోగాలకు దూరంగా ఉంటున్నవారికి ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించటానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు నైపుణ్య గణన జరుగుతోంది. బాధిత కుటుంబం బతుకుతెరువు కోసం ఇబ్బంది పడకుండా ఉండటమే లక్ష్యంగా దీనికి శ్రీకారం చుట్టింది. ఈసర్వే నిర్వహణ ద్వారా అసలు జిల్లాకు ఎంత ఫండ్ అవసరమో నిర్ధారించి ప్రభుత్వానికి నివేదించటానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఎవరికైనా చికిత్సలకు డబ్బులు కావాలని కోరితే వారిని ప్రభుత్వం ఎంప్యానల్డ్ ఆసుపత్రులకు పంపి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచిత వైద్యసదుపాయం కల్పిస్తారు. 'సంక్షేమ పథకాల ద్వారా వారి అవసరాలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ డేటా రాగానే ప్రభుత్వానికి పంపుతాం. దానిపై సర్కారు తుది నిర్ణయం తీసుకుంటుంది' అని అధికవర్గాలు వెల్లడించాయి.

కంటి పరీక్షను పర్యవేక్షిస్తున్న అశోక్‌కుమార్

బాల్యం నుంచే కంటి సంరక్షణపై దృష్టి: ఐజీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే కంటి సంరక్షణపై దృష్టి సారించాలని, సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలని ఐజీ జీవీజీ అశోక్ కుమార్ సూచించారు. స్థానిక అమీనాపేటలోని పోలీసు పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సానా సతీశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్‌తో కలిసి ఐజీ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సర్వేంద్రియాల్లో నయనం ప్రధానమన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ.. తాను ఎనిమిదో తరగతి నుంచే కళ్లజోడు వాడుతున్నట్లు చెప్పారు. తొలి నుంచి జాగ్రత్తలు పాటించడం ద్వారా చక్కగా చదువుకోగలిగానని పేర్కొన్నారు. ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

దారి చూపే క్యూఆర్ కోడ్

హాల్ టిక్కెట్‌పై ముద్రణతో విద్యార్థులకు ప్రయోజనం

జిల్లాలో పరీక్ష కేంద్రాలు	విద్యార్థులు
133	24,000

నూజివీడు, చింతలపూడి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ఇక పరీక్ష కేంద్రాలను సులువుగా గుర్తించి సకాలంలో చేరుకోవచ్చు. కూటమి ప్రభుత్వం చేస్తున్న విద్యా సంస్కరణల్లో భాగంగా హాల్ టికెట్‌పై క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తోంది. ఇప్పటి వరకు పరీక్షల ముందు కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో వెతుకులాటతో ఇబ్బందులు ఎదురయ్యేవి. జంబ్లింగ్ విధానంతో ఏ సెంటర్ కేటాయిస్తారో తెలియని పరిస్థితి. దీనికితోడు ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది. సాంకేతికత సాయంతో విద్యార్థుల హాల్ టిక్కెట్లపై పరీక్ష కేంద్రం లొకేషన్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ముద్రించడం ద్వారా పరీక్ష కేంద్రానికి చేరుకునేందుకు ఇబ్బందులు ఉండవని డీఈవో ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

'పది' పరీక్ష కేంద్రాల పరిశీలన

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు ఆర్.ఆశ శుక్రవారం పరిశీలించారు. ఏలూరు తూర్పువీధిలోని నారాయణ, ప్రభుత్వ బాలికోన్నత, చాటపర్రు జడ్పీ, కొత్తూరులోని గుడ్ న్యూస్ ఉన్నత పాఠశాలలను ఆమె సందర్శించారు. ఆయా కేంద్రాల్లో సదుపాయాల తీరును పరిశీలించారు. ఆమె వెంట ఏలూరు ఎంఈవోలు-1, 2 రవిప్రకాశ్, అరుణ్‌కుమార్ ఉన్నారు.

పవన్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ వెట్రి సెల్వి, ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఇతర అధికారులు

ద్వారకాతిరుమల, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో ఈ నెల 24న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్, జేసీ అభిషేక్ గౌడ, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికార యంత్రాంగంతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. మ్యాజిక్ డ్రెయిన్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణం, యజ్ఞశాల, హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖలు, దేవాలయ అధికారులతో అక్కడే సమావేశం నిర్వహించారు. బారికేడ్లు, ఐరన్ మెష్‌లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి రాజవరం పెద్ద చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగుతారని, ఐఎస్ జగన్నాథపురంలో మ్యాజిక్ డ్రెయిన్, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని చెప్పారు. కార్యక్రమాలను ప్రజలు తిలకించేందుకు కొండ దిగువన ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

* పవన్ కల్యాణ్ పర్యాటన సజావుగా సాగేలా పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ అధికారులకు సూచించారు. సివిల్, ఏఆర్, ట్రాఫిక్ విభాగాలు డ్రోన్ కెమెరా సిబ్బందితో నిఘా కట్టుదిట్టంగా ఉండాలని ఆదేశించారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కన్నెత్తిచూడరు.. కదిలేలా చేయరు..!

కేఆర్‌పురంలో ఐటీడీఏ వద్ద మూలకు చేరి తుప్పు పడుతున్న అంబులెన్స్‌లు దర్శనమిస్తున్నాయి. వీటితో పాటు ఐటీడీఏకు చెందిన వాహనాలు ఉన్నాయి. మన్యం గ్రామాల్లోని గిరిజనులను అత్యవసర వైద్యానికి ఆసుపత్రులకు తరలించేందుకు వీటిని సమకూర్చారు. వీటిలో ఓఎన్‌జీసీ ద్వారా ఇచ్చిన ఒక అంబులెన్స్ చెడిపోయి ఐటీడీఏ ప్రాంగణంలో మూలన ఉంది. వారపు సంతల్లో వైద్య శిబిరాల నిర్వహణకు వినియోగించేందుకు డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ఇచ్చిన మరో వాహనం మలేరియా కార్యాలయం ముందు తుప్పు పడుతోంది. ఓఎన్‌జీసీ ద్వారా ఒక దాత ఇచ్చిన మరో అంబులెన్స్ చిన్న మరమ్మతులకు నోచుకోక మూడు నెలలుగా మూలన ఉంది. ఐటీడీఏ ద్వారా కొనుగోలు చేసిన కొత్త అంబులెన్స్‌లను వినియోగిస్తున్నారు. 'చెడిపోయిన వాటిని వేలం ద్వారా విక్రయించేందుకు ఉన్నతాధికారుల ద్వారా చర్యలు తీసుకున్నాం. చిన్న లోపాలతో ఉన్న అంబులెన్స్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని కేఆర్ పురం ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేశ్‌కుమార్ తెలిపారు. - **న్యూస్‌టుడే, బుట్టాయగూడెం**

సచివాలయ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ ప్రారంభం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామ/ వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లాల బదిలీ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో 1,140 సచివాలయాలుండగా.. 8,721 మంది పని చేస్తున్నారు. అంతర్ జిల్లాల బదిలీలకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో.. భార్యాభర్తలు ఒకే చోటకు వెళ్లొచ్చు. ఈ విధానంలో ప్రస్తుతం 500 మంది బదిలీ అయ్యే అవకాశముంది. వీరిలో 194 మంది మహిళా పోలీసులు, 38 మంది వార్డు ప్రణాళిక కార్యదర్శులు, 171 మంది ఇంజినీరింగ్, 82 మంది సంక్షేమ, 11 మంది మత్స్య, ఇద్దరేసి వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ సహాయకులున్నారు. ఈ నెల 30 నాటికి బదిలీల ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితా ప్రకటించనున్నారు. ప్రస్తుతం స్పౌజ్ కోటాకు అవకాశం ఇవ్వడంతో చాలా మందికి ఊరట లభించనుంది.

నాన్నా.. అమ్మ, చెల్లెళ్లను బాగా చూస్కో

కావ్య బలవన్మరణంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని పొడపాటి కావ్య (15) ఆత్మహత్యకు సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సీఐ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్ విద్యార్థులు, ఉపాధ్యాయులతోపాటు అదే పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న కావ్య సోదరి వద్ద నుంచి వివరాలు సేకరించారు. తరగతి గదిలో ఉన్న సీసీ కెమెరాలో కావ్య ఆత్మహత్యకు పాల్పడగా నమోదైన దృశ్యాలను పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లు తరగతి గదితోపాటు, పాఠశాల ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలోనే కావ్య పుస్తకాల సంచిలో ఆత్మహత్య లేఖను పోలీసులు గుర్తించారు.

విద్యార్థినుల బ్యాగులు తనిఖీ చేస్తున్న పోలీసులు

అందులో 'నాన్నా.. క్షమించు, అమ్మను బాగా చూసుకో..చెల్లెళ్లు బంగారం..బాగా చదివించు.. టీచర్లు బంగారం..ఎవరినీ ఏమీ అనొద్దు..ఉంటా మరీ..' అని కావ్య రాసినట్లు తెలిసింది.

తన తల్లి ఉషారాణి డయాలసిస్ రోగి కావడంతో ఆరోగ్యం సరిగా ఉండదని.. దీంతో తాను చదువుపై సరిగా దృష్టి సారించలేకపోతున్నానని.. తోటి విద్యార్థులతో పలుమార్లు కావ్య చెప్పినట్లు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు చెబుతున్నారు. మరోవైపు తల్లి అనారోగ్యం కారణంగానే మనస్తాపానికి గురై కావ్య ఆత్మహత్యకు పాల్పడిందా..? లేక మరేదైనా కారణముందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే తన కుమార్తె కావ్య మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, పాఠశాల సిబ్బంది ఏదో దాస్తున్నారని, సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కావ్య తండ్రి గంగాధరరావు జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేశారు.

దేదీప్యం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక పోలి పాడ్యమి సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయం ఎదుట ఉన్న చంద్ర పుష్కరిణిలో శుక్రవారం తెల్లవారుజామున మహిళలు దీపాలు వదిలి పూజలు చేశారు. ఆలయంలో స్వామివార్లను దర్శించుకున్నారు.

ఆర్టీసీలో నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్ 8లో

అక్రమం.. ఇలా చేస్తే సక్రమం

రేషన్.. వద్దు పరేషాన్ !

సాంకేతికతతో అక్రమాలకు అడ్డుకట్ట

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేదలకు అందాల్సిన రేషన్ సరకులను కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు. వారి ఆటకట్టించేందుకు కూటమి ప్రభుత్వం సాంకేతిక విధానాన్ని అమలు చేస్తోంది. గత అవకతవకలు ఇకపై కొనసాగకుండా రేషన్ దుకాణాల్లో తనిఖీలకు సరికొత్త యాప్ ప్రవేశపెట్టింది.

ఇప్పటికే ఓ సారి.. రేషన్ దుకాణాల్లో ఇప్పటికే ఓ విడత తనిఖీలు చేపట్టారు. అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన అయిదుగురు డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేశారు. త్వరలోనే మరో విడత తనిఖీలు నిర్వహించనున్నారు. ఇకపై తరచూ దాడులు కొనసాగనున్నాయి. జిల్లా పౌరసరఫరాల అధికారి మొదలు.. ఎంఎస్‌వో, తహసీల్దారు వరకు తనిఖీల్లో భాగస్వాములవుతున్నారు. సమయంతో పనిలేకుండా అధికారులు దుకాణాలకు వెళ్లి పరిశీలన చేస్తున్నారు. కార్డుదారులతోనూ మాట్లాడి అభిప్రాయాలు నమోదు చేస్తున్నారు.

తనిఖీలు ఇలా.. గతంలో సాధారణ పద్ధతిలో రేషన్ దుకాణాలను తనిఖీ చేసేవారు. ఈ విధానంలో తప్పులు కప్పి పుచ్చేందుకు వీలుండేది. తాజాగా ఏ సమయంలోనైనా అధికారులు తనిఖీ చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇక అధికారులు దుకాణానికి వెళ్లిన వెంటనే డీలరు వద్దనున్న ఈ-పోస్ యంత్రం తీసుకుంటారు. పంపిణీ చేసిన సరకుల వివరాలు తెలుసుకుని ఆన్‌లైన్ ఆధారంగా సమగ్ర వివరాలు పరిశీలిస్తారు. యాప్ తెరచిన తర్వాత నిల్వలో తేడాలుంటే వెంటనే తెలుస్తుంది. సరకుల కొలతల్లో ఏమాత్రం తేడా ఉన్నా డీలరుపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్వో విలియమ్స్ తెలిపారు.

జిల్లా వివరాలిలా..			
రేషన్ దుకాణాలు	1,120		
కార్డుదారులు	6.12 లక్షలు		
సభ్యులు	17.53 లక్షలు		
ప్రతినెలా బియ్యం పంపిణీ	7,950 టన్నులు		



SRI VASAVI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

(Approved by PCI, New Delhi & Affiliated to Andhra University, Vizag)
Pedatadepalli, TADEPALLIGUDEM-534 101. W.G. Dist. (A.P.) INDIA
Ph.Nos.: 94913 52334, 94400 72334 Web: www.svips.ac.in

APEAPCET & APPGECET SPOT & CAT 'B' ADMNS. NOTIFICATION FOR B.PHARM. & M.PHARM. PROGRAMMES (2025-26)

A few leftover/dropout seats in **B.Pharm.** and **M.Pharm. (Pharmaceutics / Pharmaceutical Analysis)** are available for institutional spot admissions and also under Category 'B' Admissions of **APEAPCET / APPGECET-2025.**

Candidates who have not taken admission in where so far can attend for institutional Spot Admns./Category 'B' Admns. along with all original certificates and necessary fees on or before **24-11-2025**. Admissions will be made as per the rules and guidelines given by the Convenor, APEAPCET, APPGECET-2025 and APSCHE.

Ch.V.V.Subba Rao, B.Sc., Secretary & Correspondent

నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పథకం ద్వారా వాహనాల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.ముక్కంటి తెలిపారు. జిల్లాకు మొత్తం 4 నాలుగు వాహనాలు మంజూరు కాగా, అయిదుగురు బృందంగా ఏర్పడిన వారికి వాహనం మంజూరు చేస్తామన్నారు. ఔత్సాహికులు దరఖాస్తుతోపాటు రేషన్, ఆధార్, కుల, సఫాయి కర్మచారి ధ్రువపత్రాలు జత చేసి.. ఈ నెల 27 లోపు ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్రీడల్లో ముమ్ముందుకు..

పాఠశాలలకు 67 రకాల ఆట వస్తువులతో కిట్లు

మండవల్లి, న్యూస్‌టుడే

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపి వారిలో ప్రతిభను వెలికితీసేలా ప్రభుత్వం క్రీడా సామగ్రిని అందించనుంది. గత ప్రభుత్వ హయాంలో 'ఆడుదాం ఆంధ్ర' పేరిట రూ.కోట్లు ఖర్చు చేసినా ఒక్క పాఠశాలకు కనీసం క్రీడా సామగ్రిని అందించలేకపోయారు. మరోపక్క రెండేళ్లకు పైగా చాలా ఉన్నత పాఠశాలల్లో పీడీలు లేకపోవడంతో క్రీడా సాధనకు అవకాశం లేకుండాపోయింది. దీంతో ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్యాయం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ఉమ్మడి జిల్లాలో 121 పీడీ పోస్టులకు భర్తీ చేశారు. ప్రస్తుతం 67 రకాల క్రీడా సామగ్రితో కలిపి కిట్లను అందించనున్నారు.

పరికరాలు ఇవీ.. విలువిద్య, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బేస్ బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, రగ్బీ, సెపక్‌తక్రా, సాఫ్ట్‌బాల్, టెన్నికాయిట్, వాలీబాల్, నెట్‌బాల్ ఫెన్సింగ్ లాంటివి మొత్తం 67 క్రీడల సామగ్రి ఈ కిట్‌లో ఉన్నాయి. వీటిలో ఆయా విద్యార్థుల అభిరుచి ప్రకారం క్రీడలను ఎంపిక చేసుకోవడం రాణించేందుకు అవకాశం ఏర్పడనుంది.

కైకలూరులో టెన్నిస్ ఆడుతున్న విద్యార్థులు

జిల్లాలో పాఠశాలలు ఇలా..	
యూపీ పాఠశాలలు:	79
ఉన్నత: 254	హైస్కూల్: 37
6-10 తరగతి విద్యార్థులు:	71799

నేరుగా క్లస్టర్ పాఠశాలలకు.. ప్రభుత్వం అందించే కిట్లు నేరుగా రాష్ట్ర కార్యాలయం నుంచి జిల్లాలోని 111 క్లస్టర్ పాఠశాలలకు అందిస్తారు. అక్కడ నుంచి క్లస్టర్ పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత, ఇంటర్మీడియట్ తరగతులున్న సీనియర్ సెకండరీ పాఠశాలకు అందించనున్నారు. క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు, స్కూల్‌గేమ్స్ జిల్లా ఛైర్మన్, కార్యదర్శి పర్యవేక్షణలో ఇది జరుగుతుంది.

త్వరలో పంపిణీ క్లస్టర్ పాఠశాలలకు నాణ్యమైన క్రీడా పరికరాలను ప్రభుత్వం త్వరలో అందించనున్నారు. ఆయా క్లస్టర్‌లోని పాఠశాలల సంఖ్యను బట్టి వీటిని నేరుగా అందిస్తారు. క్రీడలను ప్రోత్సహించేందుకు అందిస్తున్న ఈ కిట్లను విద్యార్థులు, ఆడించే ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి.

- కురేళ్ల పంకజ్ కుమార్, ఏపీడీ, ఏలూరు

అక్రమం.. ఇలా చేస్తే.. సక్రమం

బీపీఎస్‌తో భవనాల క్రమబద్ధీకరణ

చింతలపూడి, న్యూస్‌టుడే: పట్టణాల్లో అనుమతులేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు వందల్లో ఉన్నాయి. మూడు నోటీసులిచ్చి వాటిని కూల్చే అధికారం పురపాలక సంఘాలకు ఉన్నా.. లాలూచీ వ్యవహారాలు, ముడుపులతో ఇప్పటివరకు ముసుగేస్తూ వచ్చారు. ఆ ముసుగు తొలగిపోయే సమయం వచ్చేసింది. భవనాల క్రమబద్ధీకరణ పథకం(బీపీఎస్)తో సక్రమం చేసుకుంటే నిశ్చింతగా ఉండవచ్చు.

వేలల్లో అక్రమ నిర్మాణాలు.. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి లాంటి పట్టణాల్లో వేలల్లో అక్రమంగా నిర్మించిన భవంతులున్నాయని పట్టణ ప్రణాళిక అధికారులు లెక్క తేల్చారు. అనుమతులు లేకుండా నిర్మించినవి కొన్ని ఉంటే.. ప్లాన్ ఒకలా తీసుకుని మరోలా నిర్మించినవి మరికొన్ని ఉన్నాయి. ఇవన్నీ బీపీఎస్ పరిధిలోకి వస్తాయి. బీపీఎస్‌ను సక్రమంగా అమలు చేస్తే ఒక్కో మున్సిపాలిటీకి స్థాయిని బట్టి రూ.2కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వర్తింపు ఇలా.. 1985 జనవరి ఒకటి నుంచి 2025 ఆగస్టు 31వ తేదీ మధ్య నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తిస్తుంది. అక్రమంగా నిర్మించిన భవనాలెన్ని ఉన్నాయో గుర్తించి నోటీసులు ఇవ్వాలని పురపాలక శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.

వీటికి వెసులుబాటు.. నిబంధనలకు లోబడి 60 గజాలలోపు నిర్మించుకున్న ఇళ్లకు బీపీఎస్ నుంచి వెసులుబాటు కల్పించారు. ★ భవంతుల క్రమబద్ధీకరణకు రిజిస్టర్ సేల్ డీడ్ నకలు, ఈసీ, మార్కెట్ విలువను ధ్రువీకరించే పత్రం, స్ట్రక్చర్ ఇంజినీర్ నుంచి భవన నాణ్యత పత్రం, ఎనగ్జర్-4 పత్రం అవసరం. దరఖాస్తు సమయంలో రుసుముగా రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుంది. ★ 1997 డిసెంబరు 12వ తేదీలోపు నిర్మాణాలకు 25 శాతం ఫీజు రుసుం తగ్గింపు ఉంటుంది. మురికివాడల్లో నిర్మాణాలకు 50 శాతం తగ్గింపు వర్తిస్తుంది.

సద్వినియోగం చేసుకోండి.. 'బీపీఎస్‌ను పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత రుసుములు చెల్లించాల్సి ఉంటుంది' అని మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు తెలిపారు.

రెడ్డియ్య.. మీసం అదిరిందయ్య

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం అచ్చియ్యపాలేనికి చెందిన బొందల రెడ్డియ్య అనే పొగాకు రైతు తన పొడవాటి మీసాలతో అబ్బురపరుస్తున్నారు. 1982 నుంచి హాబీగా మీసాలను పెంచుతూ మీసాల రెడ్డియ్యగా గుర్తింపు తెచ్చుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు, పలువురు ప్రముఖులు ప్రశంసించడం మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. గతంలో మూడడుగుల పొడవు ఉండే మీసాలు వయసు రీత్యా పొడవాటి వెంట్రుకలు ఊడిపోతూ ఇప్పుడు సుమారు రెండున్నర అడుగులకు తగ్గాయన్నారు.

క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలి: డీఈవో

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే యువతీ యువకుల్లో క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. శుక్రవారం రాత్రి నూజివీడులో ఎస్‌జీఎఫ్ అండర్ 17 రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను ఏలూరు జడ్పీ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో పీఎస్ సుధాకర్, ఎస్జీఎఫ్ ఏలూరు జిల్లా సెక్రటరీ కె.అలివేలు మంగ, వ్యాయామోపాధ్యాయ సంఘం కార్యదర్శి ఐ.రమేశ్, టోర్నమెంట్ అబ్జర్వర్ డి.కృష్ణమోహన్, 13 జిల్లాల నుంచి 13 బాలికల, 13 బాలుర జట్లు పాల్గొన్నాయి. ● ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో బాలికల విభాగంలో గుంటూరు, విజయవాడ జట్లు తలపడగా 38-04, చిత్తూరు, పశ్చిమగోదావరి 30-19, తూర్పుగోదావరి, శ్రీకాకుళం 31-02, అనంతపురం, ప్రకాశం 15-0, కృష్ణా, వైఎస్సార్ కడప 15-03, బాలుర విభాగంలో తూర్పుగోదావరి, శ్రీకాకుళం 30-03, చిత్తూరు, విశాఖపట్నం 33-30, నెల్లూరు, వైఎస్సార్ కడప 22-10, పశ్చిమ గోదావరి, విజయనగరంలో 27-0, కృష్ణ, ప్రకాశం 33-05 స్కోరుతో విజయం సాధించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ వాకా నాగరాజు తదితరులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. బిస్ పాఠశాల కరస్పాండెంట్ బండి శ్యామ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటలక్ష్మమ్మ

24న బాలుర క్రికెట్ జట్ల ఎంపికలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: పెదవేగి మండలం వంగూరులోని ఏఎన్ఎం క్రికెట్ అకాడమీలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉమ్మడి జిల్లా అండర్-14, 17 విభాగాల్లో బాలుర క్రికెట్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ కార్యదర్శి కె.అలివేలు మంగ తెలిపారు. అన్ని యాజమాన్య, ఉన్నత పాఠశాలల క్రీడాకారులు పాల్గొనవచ్చని.. మరిన్ని వివరాలకు 81433 96604, 98853 24848 నంబర్లను సంప్రదించాలని ఆమె శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు 5న అర్హత పరీక్ష

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సివిల్ సర్వీసెస్ ప్రాథమిక, మెయిన్స్‌కు సన్నద్ధమవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణార్థం డిసెంబరు 5న రాజమహేంద్రవరంలో అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమాధికారిణి ఆర్.వి.నాగరాణి తెలిపారు. ఔత్సాహికులు ఈ నెల 25లోపు ఏలూరు వెన్నవారిపేటలోని బీసీ అధ్యయన కేంద్రంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన వారికి విజయవాడలోని బీసీ అధ్యయన కేంద్రంలో శిక్షణనివ్వనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 86861 80018, 90302 11920 నంబర్లకు ఫోన్ చేయాలని ఆమె శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

కలిదిండి, న్యూస్‌టుడే : మత్స్యకారుల సంక్షేమమే కూటమి ధ్యేయమని, ఆ దిశగా కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చేపల రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నంబూరి వెంకటరామరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు తెలిపారు. ఏలూరులోని మత్స్యశాఖ కార్యాలయంలో శుక్రవారం 'ప్రపంచ మత్స్య దినోత్సవం' నిర్వహించారు. ఎస్ఏఆర్‌డీఎస్ ప్రోగ్రాం జిల్లా మేనేజర్ టి.సూరన్న మాట్లాడుతూ మత్స్యకారుల ఉన్నతికి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త దేవీ వరప్రసాద్, మత్స్యకార సహకార సంఘాల ప్రతినిధి వేదాంతరెడ్డి, జిల్లా మత్స్యశాఖ ఇన్‌ఛార్జ్ అధికారి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకట రామరాజు

ప్రధానోపాధ్యాయిని సస్పెన్షన్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేశారనే ఫిర్యాదు మేరకు ప్రధానోపాధ్యాయినిని సస్పెండ్ చేశారు. పెదవేగి మండలం కొప్పాక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్.శైలజ ఎస్ఎంసీ సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి.. పీఎంశ్రీ, నాడు-నేడు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని కొందరు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీ కోసం)లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణానంతరం అందిన నివేదిక ఆధారంగా శైలజను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా శాఖ ఆర్జేడీ నాగమణి ఉత్తర్వులు జారీ చేశారని డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

గంజాయి నిర్మూలనకు పటిష్ఠ చర్యలు: కలెక్టర్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల జోలికి వెళ్తే భవిష్యత్తు అంధకారమవుతుందని చెప్పారు. మాదక ద్రవ్యాలతో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు తీసుకుంటే టోల్‌ఫ్రీ 1972 నంబరుకు సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె పేర్కొన్నారు. ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డీఎంహెచ్‌వో పీజే అమృతం, డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెట్రిసెల్వి

నేటి ఉద్యోగుల గ్రీవెన్స్ వాయిదా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించాల్సిన ఉద్యోగుల గ్రీవెన్స్‌ను అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు డీఆర్వో వి.విశ్వేశ్వరరావు తెలిపారు. తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్టీసీ గ్యారేజీ ఎదుట నిరసన తెలుపుతున్న ఈయూ నాయకులు, ఉద్యోగులు

నిధుల దుర్వినియోగంపై వాస్తవాలు వెల్లడించండి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు ఆర్టీసీ పెట్రోలు బంకులో నిధుల దుర్వినియోగంపై వాస్తవాలు వెల్లడించాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.దామోదరరావు డిమాండ్ చేశారు. స్థానిక గ్యారేజీ ఎదుట శుక్రవారం సంఘ నాయకులు ఆందోళన చేపట్టారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అసలు దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఈయూ కార్యాలయంలో దామోదరరావు విలేకరులతో మాట్లాడారు. పెట్రోలు బంకు నిధుల దుర్వినియోగంతో సంబంధం లేని ఉద్యోగులను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. సుమారు రూ.82 లక్షల సొమ్ము పక్కదారి పట్టగా.. అందులో దాదాపు రూ.50 లక్షలను తొమ్మిది మందితో కట్టించారని తెలిపారు. వారిని కేసు నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. ఈయూ విజయవాడ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు, ఏలూరు డిపో గౌరవాధ్యక్షుడు వైఎస్ రావు, కార్యదర్శి డి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ రాజీ లేని పోరాటం చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. నగరంలో పార్టీ జిల్లా సమితి కార్యవర్గం, కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డ నరసింహ అధ్యక్షత వహించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ.. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడేందుకే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తూ మారణ హోమం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలోని సంపదను కొల్లగొడుతూ దుర్మార్గ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య, నాయకులు బండి వెంకటేశ్వరరావు, కారం దారయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

APSRTC టెండరు ప్రకటన పల్లె వెలుగు

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయింపుటకు టెండర్లు పిలవబడినవి. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada, (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గంటలకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గంటలకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గంటలకు మెయిన్ కాన్ఫరెన్స్ హోలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణం 31వ వార్డులో కలుపు నివారణ మందు తాగి మహిళ మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లో ఉంటున్న బి.అపర్ణ (36) మూడు రోజుల కిందట భీమవరంలోని తన తండ్రి సత్యనారాయణ దగ్గరకు వచ్చారు. మానసిక వేదనతో జీవితంపై విరక్తి చెందిన ఆమె గురువారం సాయంత్రం స్నానాల గదిలోకి వెళ్లి కలుపు మందు తాగారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు గమనించి సత్యనారాయణకు చెప్పగా.. ఆమెను చికిత్స కోసం భీమవరంలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం విజయవాడలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఎన్.భూషణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్పలూ.. వైద్యం అత్యవసరమైతే..!

శబరిమల వెళ్లే భక్తులకు సూచనలు

చాట్రాయి, న్యూస్‌టుడే: దీక్షలో ఉన్న స్వాములు అత్యధిక శాతం రైళ్లలోనే శబరిమల వెళ్తుంటారు. నవంబరు 16న కేరళలో అయ్యప్ప ఆలయంలో స్వామి దర్శనం మొదలైంది. దీక్షల్లో హడావుడిగా వెళ్లే స్వాములకు ఏదైనా అనారోగ్యం తలెత్తినా.. అత్యవసర వైద్యం అవసరమైనా వెంటనే అందేలా 'రైల్వే' టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఆ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇస్తే తర్వాత స్టేషన్‌లో రైల్వే వైద్యులు అప్రమత్తమై వైద్య సేవలందిస్తారు.

ప్రయాణంలో ఇలా..

★ అస్వస్థతకు గురైతే సహచర ప్రయాణికులు, కుటుంబ సభ్యులు సహకారంతో ఆ బోగీ నుంచే ప్రాథమిక వైద్యం పొందవచ్చు.

★ చరవాణిలో 139 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోను చేసి సమాచారం ఇస్తే వైద్య సాయం పొందవచ్చు. ★ టికెట్ కలెక్టర్, ఆర్పీఎఫ్, రైల్వే సిబ్బందికి తెలియచేసినా వారి ద్వారా వెంటనే రైల్వే ఆసుపత్రి సిబ్బంది స్పందిస్తారు. ★ తక్షణం ప్రథమ చికిత్స పెట్టె ద్వారా వైద్య సేవ లందించి అవసరమైన మందులతో చికిత్స అందిస్తారు.

జ్వరాలు.. జలుబుపై అప్రమత్తంగా ఉండాలి.. వైరస్‌లపై సామాజిక మాధ్యమాల్లో వస్తోన్న ప్రచారాల నేపథ్యంలో దీక్షలో శబరి వెళ్లే స్వాముల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి. చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి విజయలక్ష్మి పలు సూచనలు చేశారు. జ్వరం, తలనొప్పి, జలుబు వాతావరణ మార్పులతో వస్తుంటాయన్నారు. వీటి నివారణకు అవసరమైన మందులను తమ వెంట తీసుకు వెళ్లడం ఉత్తమమని, గ్యాస్, మధుమేహం, రక్తపోటు మందులు వాడే వ్యక్తులు వాటిని వెంట తీసుకెళ్లాలన్నారు. మాస్క్ ధరించి ప్రయాణం చేస్తూ.. వెచ్చని నీటిని తాగాలన్నారు. సామూహిక స్నానాల విషయంలో అప్రమత్తతంగా ఉండాలన్నారు.

పోస్టు మాస్టర్‌పై కేసు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: వేగివాడ తపాలా బ్రాంచి పోస్టు మాస్టర్‌పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ కె.ఫల్గుణ తెలిపారు. ఆయన కథనం మేరకు.. నాగరాజు ఖాతాదారుల నుంచి సేకరించిన ఎస్బీ, టీడీ ఖాతాల నగదు రూ.7,07,668 జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారు. ఖాతాదారుల పాస్ పుస్తకాల్లో తప్పుడుగా నమోదు చేసేవారు. ఖాతాదారుల ఫిర్యాదుతో ఏలూరు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీకాంత్ విచారణ చేపట్టారు. అతడి నుంచి రూ.6 లక్షలు రికవరీ చేశారు. దీనిపై పెదవేగి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, ఏలూరు, ఏలూరు జిల్లా

డి.నెం.22బి-3-2, కానుకొలనివారి వీధి, పవర్‌పేట రైల్వే స్టేషన్ రోడ్, పవర్‌పేట, ఏలూరు-534002.

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ నెం.S.O.1533(E), తేదీ 14 సెప్టెంబర్, 2006 మరియు దాని తదుపరి సవరణల ప్రకారం, శ్రీమతి వి.రాధిక (లీజుదారు) ప్రతిపాదించిన మైనింగ్ పనుల కోసం పర్యావరణ ప్రజా సంప్రదింపులను మేము దీని ద్వారా తెలియజేస్తున్నాము. ఈ ప్రాజెక్టులో భాగంగా వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా లోని సర్వే నెం.358లో 8.903 హెక్టార్ల విస్తీర్ణంలో బాల్ క్లే మైనింగ్ చేయబడుతుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.36 లక్షలు. ప్రతిపాదిత ప్రాజెక్టు వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

1	మైనింగ్ లీజుదారు పేరు మరియు చిరునామా	శ్రీమతి వి.రాధిక (లీజుదారు), ఫ్లాటు నెం.522, కీర్తి హైట్స్, ఖాదీ గుడి వెనుక, కస్తు గంగల, బెంగుళూరు, కర్నాటక రాష్ట్రం-560067
2	ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క ప్రదేశము సర్వే నెంబరుతో	ప్రభుత్వ భూమి సర్వే నెం.358, వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
3	భూమి విస్తీర్ణం	8.903 Ha
4	అధీకృత అధికారి గారి పేరు చిరునామా మరియు ఫోన్ నెంబర్లతో సంప్రదించుట కొరకు	శ్రీ వర్మ, వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్ నెం: 97712 31123
5	ఈ ప్రతిపాదిత అంచనా వేయబడిన మొత్తము వ్యయం	రూ. 36 లక్షలు (అక్షరాలా ముప్పై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)
6	కార్యాచరణ యొక్క స్వభావము మరియు సామర్థ్యము	బాల్ క్లే మైనింగ్ - 43200 TPA
7	ప్రజాభిప్రాయ సేకరణకు ప్రదేశం, తేదీ & సమయం	తేదీ : 23-12-2025 (మంగళవారం), సమయం: ఉదయం గం.11:00 వేదిక : వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా లోని సర్వే నెం.358 వద్ద శ్రీమతి వి.రాధిక (లీజుదారు) మైనింగ్ ప్రాంగణం.
8	ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశము మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశముల నందు ఉంచడమైనది.	

I. కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేటు వారి కార్యాలయము, ఏలూరు జిల్లా.
II. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయము, జిల్లా పరిషత్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
III. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్, ఏలూరు జిల్లా.
IV. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయము, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా.
V. డిప్యూటీ డైరెక్టర్(లు) వారి కార్యాలయము, పర్యావరణము అటవీ & వాతావరణ మార్పులు యొక్క మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్.
VI. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయము, ఎ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, పర్యావరణం భవనం, ఎపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007.
VII. జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయము, ఎ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జోనల్ కార్యాలయం, 39-33-20/4/1, మాధవధార వుడా కాలనీ, విశాఖపట్నం-530018.
VIII. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయము, ఎ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రీజనల్ ఆఫీస్, 22బి-3-2, కానుకొలనువారి వీధి, పవర్‌పేట రైల్వేస్టేషన్ రోడ్, పవర్‌పేట, ఏలూరు-534002.
IX. డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, గనులు & భూగర్భ శాఖ, ఏలూరు
X. మండల ప్రజాపరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వారి కార్యాలయము, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా.
XI. తహశీల్దార్ వారి కార్యాలయము, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా.
XII. పంచాయితీ సెక్రటరీ వారి కార్యాలయము, వెంకటకృష్ణాపురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, ఏలూరు జిల్లా.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఏదేని సలహాలు, సూచనలు, అభిప్రాయములు, ఉద్దేశ్యములు & వ్యతిరేకతలు ఉన్న యెడల ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా ప్రభావము పొందు వ్యక్తులుతో సహా చట్టబద్ధ నివాసితులు, పర్యావరణ సంస్థలు మరియు ఇతరులు ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజులలోగా తెలియచేయగలరు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి యొక్క అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారునికి పైన చెప్పిన వ్యక్తులు తమ వ్రాతపూర్వక సూచనలు మరియు అభ్యంతరములు పంపవచ్చును. ఈ వ్యక్తులందరూ పైన చెప్పిన స్థలము, తేదిన, ప్రదేశము వద్ద నిర్వహించు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నందు కూడా పాల్గొనవచ్చును.

స్థలము : ఏలూరు
తేది : 21-11-2025

సం/-
పర్యావరణ ఇంజనీరు
A.P.P.C.B., ప్రాంతీయ కార్యాలయము, ఏలూరు.

రైల్వే గేటు దాటే కంగారులో ప్రమాదం

యువకుడి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

మండవల్లి, న్యూస్‌టుడే: రైల్వే గేటు పడితే 10 నిమిషాలు వేచి ఉండాలని, ఈలోగా దాటేద్దామనే కంగారు ఓ యువకుడి ప్రాణాలు తీయగా, మరొకరిని ప్రాణాపాయ స్థితికి చేర్చింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆలపాడుకు చెందిన పడమటి సత్యనారాయణ(23) మండవల్లిలోని ఓ ప్రైవేటు సరకుల ఏజెన్సీలో పని చేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఆలపాడు నుంచి మండవల్లికి బయలుదేరారు. చావలిపాడు వచ్చే సరికి రైలు వస్తోందని గేటు వేస్తుండగా.. ఆయన నెమ్మదిగా పట్టాలు దాటే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో కైకలూరు వైపు నుంచి మండవల్లి వైపు ద్విచక్రవాహనంపై వేగంగా వస్తున్న కైకలూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తలారి వెంకట స్వామి వెనుక నుంచి ఢీకొట్టడంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటస్వామికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. యువకుడి మృతదేహాన్ని కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో మృతుని బంధువుల రోదనలు మిన్నంటాయి. సత్యనారాయణకు తల్లిదండ్రులతో పాటు తమ్ముడు ఉన్నాడు. ఎస్సై రామచంద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్యనారాయణ (పాతచిత్రం)

హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్టు

భీమడోలు, న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు ఎస్సై మదీనాబాషా తెలిపారు. ఆయన కథనం మేరకు.. పెదలింగంపాడుకు చెందిన నిట్ట ప్రకాశ్‌రాజ్ నవంబరు 1న అదే గ్రామంలో నివసిస్తున్న మామ వరుసయ్యే కురమా కిశోర్ ఇంటికెళ్లారు. ఆ క్రమంలో తన మేనత్త సువర్ణ కాపురం గురించి వాకబు చేశారు. దాంతో కిశోర్, అతడి అన్న కురమా ప్రసాద్ కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ప్రకాశ్‌రాజ్‌ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

ఆర్టీసీలో నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్

పెట్రోలు బంకు నిధుల స్వాహాపై చర్యలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో నలుగురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. ఏలూరు గ్యారేజీ ఆవరణలోని పెట్రోలు బంకులో నిధులను కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు పలు దఫాలుగా విచారణ చేపట్టి.. ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదిక అందజేశారు. దాని ఆధారంగా నలుగురు ఉద్యోగులను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు డీపీటీవో షేక్ షబ్నం తెలిపారు. అసిస్టెంట్ డిపో క్లర్క్(ఏడీసీ) బాలరాజు, సీనియర్ సహాయకులు (ఫైనాన్స్) ఎంఎస్ రావు, సుందరరావు, అసిస్టెంట్ ఇంజినీరు (మెకానికల్) ప్రేమ్‌కుమార్‌లను సస్పెండ్ చేసినట్లు ఆమె వెల్లడించారు.

మిగతా వారి సంగతేమిటి? పెట్రోలు బంకు వ్యాపారానికి సంబంధించి సుమారు రూ.80 లక్షల పైగా సొమ్ము పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. విజిలెన్స్ అధికారుల విచారణలో దాదాపు 14 మంది ప్రమేయం ఉందంటూ ప్రచారం సాగింది. కానీ నలుగురిని మాత్రమే సస్పెండ్ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. మిగతా వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని డీపీటీవో వద్ద ప్రస్తావించగా.. విచారణ ఇంకా పూర్తికాలేదని, తదుపరి నివేదిక ఆధారంగా చర్యలుంటాయని వెల్లడించారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

AGRI BUSINESS

ప.గో. జిల్లా భీమవరానికి 12 కి.మి. దూరంలో 10 1/2 చెరువు. 6 ఎకరములు వరిభూమి విడివిడిగా అమ్మకం. Cont: 92477 76006.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

JOBS

Wanted Marketing Executive: Male 15-20K, Store Manager: M/F 10-15K, Sales Persons M/F 8-10K. Resume Send Whatsapp: 95050 66887.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ ఏలూరు నందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్(Male) కావలెను. జీ:15k+Incentive. ✆ 95021 07544.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.45 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

రైతు బజారులోనే కూరగాయల విక్రయం

వ్యాపారులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పెదపాడు, న్యూస్‌టుడే: రైతులు, వ్యాపారులు రైతు బజారులోనే కూరగాయలు విక్రయించుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండీవీ శ్రీనివాసరావు సూచించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో రహదారిపై కూరగాయలు అమ్ముతున్న వ్యాపారులకు శుక్రవారం ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. రూ.10 లక్షలతో నిర్మించిన రైతు బజారులో దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆర్ఐ భారతి, వీఆర్వో నరసింహారావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట: ఎస్పీ

చెక్కు అందజేస్తున్న సూర్యచంద్రరావు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో ఇటీవల మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ రామచంద్రరావు భార్యకు కార్పస్ ఫండ్ రూ.లక్ష చెక్కును శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఒత్తిడి గురయ్యే పోలీసులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? తపాలా కాలనీ ఏడో రహదారికి అడ్డుగా లారీలు నిలుపుతున్నారు. వీటి కారణంగా తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. - నరేశ్, స్థానికుడు

✔ లారీలు నిలపకుండా చూస్తాం. - లక్ష్మణరావు, ట్రాఫిక్ సీఐ

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: ? జల్‌జీవన్ మిషన్ పైపులైను నిర్మాణ పనుల్లో భాగంగా గార్లమడుగు వద్ద రోడ్డు తవ్వి వదిలేశారు. గొయ్యి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. - రమేశ్

✔ వెంటనే గోతులు పూడ్చుతాం. - శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

నైపుణ్యాలు పెంచి.. విజేతగా నిలిచి!

రాష్ట్రస్థాయి పోటీలకు గణపవరం విద్యార్థులు

గణపవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంచి.. వ్యాపార మెలకువలు నేర్పించి.. భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం అమలు చేస్తూ.. పిల్లల్లో వృత్తి నైపుణ్యాలు పెంచుతున్నాయి. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన వృత్తి నైపుణ్య పోటీల్లో గణపవరం శ్రీచింతలపాటి బాపిరాజు జడ్పీ బాలికోన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థినులు సత్తా చాటారు. టోకు వర్తకంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిపై కథనం.

ప్రాజెక్టు పనితీరును వివరిస్తున్న విద్యార్థినులు

వ్యాపారంపై ఆసక్తితో..

నా పేరు ఏ.మౌళిక శృతి. మాది గణపవరం. నాన్న మరణించారు. అమ్మ గృహిణి. ఆమె నాకు మార్గదర్శకురాలు. వ్యాపారంపై మక్కువతో టోకు వర్తకం ఎంచుకున్నా. కిరాణా, సూపర్ మార్కెట్ల మధ్య వ్యత్యాసాన్ని తెలియజేయాలనుకున్నా. ఇందుకు ఉపాధ్యాయులు ఎస్.స్రవంతి, ఎస్.జ్యోతి సహకారం అందించారు. ఆత్మవిశ్వాసంతో రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికవడం ఆనందంగా ఉంది.

బేరీజు వేసుకొని..

నా పేరు కె.నాగ కల్యాణి. మాది గణపవరం. నాన్న కిరాణా వ్యాపారి. అమ్మ గృహిణి. వ్యాపారంలో రాణించాలంటే ఏయే మెలకువలు పాటించాలో పాఠశాల స్థాయిలో తర్ఫీదునివ్వడం కలిసొచ్చింది. వ్యాపారంలో లాభనష్టాలను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుని ముందుకు సాగాలి. మా ఆలోచనలను జిల్లా కమిటీ సభ్యులతో క్లుప్తంగా పంచుకున్నాం.

బెరుకు లేకుండా..

నా పేరు కె.గౌతమిశ్రీ. మాది కొత్తపల్లి గ్రామం. నాన్న తాపీ మేస్త్రి, అమ్మ దర్జీ. రిటైల్ మార్కెటింగ్‌లో ఎదుటి వారితో జంకు లేకుండా ఎలా మాట్లాడాలో పాఠశాల స్థాయిలో నేర్చుకున్నా. వ్యవస్థీకృత విధానంపై పాఠశాల స్థాయిలోనే అవగాహనకు వచ్చా. రాష్ట్ర స్థాయిలోనూ ప్రథమ బహుమతి సాధిస్తాం.

ఎవరితో ఎలా..

నా పేరు ఎన్.సుధా నాగశ్రీ, మాది గణపవరం. నాన్న ఆక్వా రైతు. అమ్మ కళా రంగంలో స్థిరపడ్డారు. వ్యాపారంలో ఎవరితో ఎలా మాట్లాడాలన్న అంశంపై అవగాహన తప్పనిసరి. ఆన్‌లైన్ బిల్లింగ్, వస్తువుల కంప్యూటరీకరణ, సరకుల్లో వ్యత్యాసాలపై పట్టు సాధించా.

సమస్యలకు సత్వర పరిష్కారం

గణపవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. పిప్పరలోని తెదేపా మండల కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి శుక్రవారం అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యలపై అధికారులతో మాట్లాడారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. మండలాన్ని పశ్చిమ గోదావరి జిల్లాలోనే కొనసాగించాలని పలువురు వినతిపత్రం అందజేశారు. నాయకులు కూనసాని నాగేశ్వరరావు, కూసంపూడి సురేంద్రకుమార్ రాజు, ముచ్చర్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు వచ్చేశాయ్

ఈనాడు కథనానికి స్పందన

పెదపాడు, న్యూస్‌టుడే: నాయుడుగూడెంలోని పలువురు రైతులకు ఏవో షేక్ ఇమాంఖాసిం అపరాల విత్తనాలు పంపిణీ చేశారు. 'రబీ సాగు లేనట్టేనా' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. రబీలో రెండో పంటగా సాగు చేసేందుకు అవసరమైన అపరాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం

మాట్లాడుతున్న అప్పలనాయుడు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన శ్రేణులు సమాయత్తం కావాలని ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. రానున్న రోజుల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ఇప్పటికే పలు డివిజన్ల కమిటీలు ఏర్పాటు చేశామని, తద్వారా బూత్‌స్థాయిలో పార్టీ బలం పెరిగిందన్నారు. త్వరలోనే నగర కమిటీని నియమించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు పండు, రాజేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెదపాడు, న్యూస్‌టుడే: ఏపూరు విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కేఎం అంబేద్కర్ తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు, రైతులు గమనించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అర్హులందరికీ పథకాల వర్తింపు

భీమడోలు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నట్లు భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి తెలిపారు. భీమడోలులో పలువురు లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన ద్వారా శుక్రవారం గ్యాస్ బండలు, సిలిండర్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ శేషగిరి, నీటి సంఘం అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరణ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ, మనోబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సమాజ హిత కార్యక్రమాలపై రూపొందించిన గోడపత్రాలను ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం ఆవిష్కరించారు. గత నెల 23 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు బెన్నీ, నాగరాజు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం: పట్టాభి

వీధిని శుభ్రం చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే ప్రభాకర్, డీపీవో అనురాధ తదితరులు

దెందులూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి అన్నారు. 'క్లీన్-గ్రీన్ విలేజ్'లో భాగంగా దుగ్గిరాల, దెందులూరు, చాటపర్రు గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. తొలుత ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, డీపీవో అనురాధతో కలిసి వీధులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. చింతమనేని మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని పరిశుభ్రతకు మారుపేరుగా మారుస్తానన్నారు. ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మూలనపడి ఉన్న 80 వాహనాలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని పట్టాభిని కోరారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం: బడేటి

జాతర చిహ్నాన్ని ఆవిష్కరిస్తున్న చంటి తదితరులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక 35వ డివిజన్‌కు చెందిన షేక్ అజీ మున్నీసా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి చంటి రూ.41,365 మంజూరు చేయించారు. స్థానిక విడిది కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎల్‌వోసీ పత్రం అందజేశారు.

ఏలూరు అర్బన్: తూర్పువీధి జాతర చిహ్నాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి శుక్రవారం ఆవిష్కరించారు. జాతర కమిటీ కన్వీనరు వి.భానుప్రకాశ్, వి.సాయిబాబు, ఎం.బాలాజీ, ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సినీ మాల

అంబిక డీలక్స్	కొదమసింహం
అంబిక మినీ	రాజు వెడ్స్ రాంబాయి
సాయిబాలాజీ	12ఏ రైల్వేకాలనీ
బాలాజీ	ఇట్లు మీ ఎదవ
సత్యనారాయణ స్క్రీన్ 1	కాంత
సత్యనారాయణ స్క్రీన్ 2	ప్రేమంటే
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మఫ్టీ పోలీస్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సంతాన ప్రాప్తిరస్తు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	పాంచ్‌మినార్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కాంత
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రేమంటే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	12ఏ రైల్వేకాలనీ
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కాంత

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

నిరసన తెలుపుతున్న నాయకులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కె.నాని అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం కూడలిలో శుక్రవారం సంఘ నాయకులు నిరసన చేపట్టారు. నాని మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 17 వైద్య కళాశాలలు మంజూరు చేసి, అయిదింటిని ప్రారంభించిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరించి.. పీపీపీ విధానం అమలు చేసేందుకు పూనుకోవడం దారుణమన్నారు. నాయకులు ఎస్.సునీల్‌కుమార్, బి.గణేశ్, డి.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి ఉద్యోగోన్నతి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు, ఓ సీనియర్ సహాయకుడికి డిప్యూటీ ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతి లభించింది. కార్యదర్శులు బైర్రాజు నరసింహరాజు(కైకరం), డి.రంగనాయకమ్మ(రాచూరు), మీరా షరీఫ్(రావులపర్రు), ఎంపీడీవో కార్యాలయ సీనియర్ సహాయకుడు కేవీఎస్‌బీవీఆర్ ఫణేంద్రనాథ్ (గ్రామ/వార్డు సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతి పొందారు.

ఆరోగ్యకర సమాజాన్ని స్థాపిద్దాం

ప్రతిజ్ఞ చేస్తున్న ధర్మరాజు తదితరులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజా భాగస్వామ్యంతోనే ఆరోగ్యకర సమాజాన్ని స్థాపించగలమని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. గోపీనాథపట్నంలోని సంపద తయారీ కేంద్రంలో 'స్వచ్ఛమైన హరిత గ్రామం'పై క్లాప్, షెడ్డు మిత్రలకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటి నీరు పోశారు. సర్పంచి విష్ణుమూర్తి, ఎంపీడీవో రాజ్‌మనోజ్, డిప్యూటీ ఎంపీడీవో రమేశ్‌బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంచు.. ప్రమాదం పొంచు!

గణపవరం- తాడేపల్లిగూడెం మార్గం మధ్యలోని వెలగపల్లి వద్ద రహదారికి ఓవైపు అంచులు నిర్మించలేదు. పైగా రెండడుగుల లోతు బోదె ఉండటంతో.. రాత్రివేళ వాహనదారులు అదుపు తప్పి దూసుకెళ్తున్నారు. నిధులు విడుదల కాగానే అంచులు నిర్మిస్తామని తాడేపల్లిగూడెం ర.భ.శా. ఏఈ రవిబాబు తెలిపారు. - న్యూస్‌టుడే, గణపవరం

దారిలా.. వెళ్లేదెలా

ఏలూరు ఒకటో పట్టణం వెన్నవల్లివారి పేటలోని సెయింట్ జాన్స్ పాఠశాల వెనుక దారిలో మురుగు కాలువపై సిమెంట్ తూము దెబ్బతింది. ఈ మార్గంలో రాకపోకలు పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

జారేరు.. జాగ్రత్త!

ఏలూరు సర్వజన ఆసుపత్రిలోని మాతా శిశు విభాగం ముందు రోగులు, సహాయకులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన బల్లలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఏళ్ల కిందట దాతలు బల్లలు సమకూర్చగా.. వాటి అడుగు భాగం దెబ్బతింది. పాడైన బల్లల కింద రాళ్లు ఉంచి కూర్చుంటున్నారు. - ఈనాడు, ఏలూరు

మురుగు.. వీధిపై పరుగు

నిడమర్రు బాల వేంకటేశ్వరస్వామి ఆలయ సమీప రహదారికి ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించలేదు. ఫలితంగా వాడుకపు నీరంతా రోడ్డుపైకి చేరుతున్నాయి. దాంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తామని ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

వేళకు రావు.. వచ్చినా ఆగవు!

భీమడోలు మండలం గుండుగొలను కూడలి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు. ఫలితంగా పాఠశాలలు, కళాశాలలకెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ డిపోల నుంచి పదుల సంఖ్యలో బస్సులొస్తున్నా.. అప్పటికే కిక్కిరిసి ఉండటంతో నిలపడం లేదని వారు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, భీమడోలు

మాట్లాడుతున్న అచ్యుత్ అంబరీశ్

21 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు: ఆర్డీవో

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అదనంగా 21 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్ తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ-2025పై రాజకీయ పార్టీ నాయకులతో శుక్రవారం ఆయన సమావేశమై మాట్లాడారు. ఉంగుటూరు, నిడమర్రు ఇన్‌ఛార్జి తహసీల్దార్లు పూర్ణచంద్రప్రసాద్, దుర్గాప్రసాద్, ఎన్నికల డీటీ పోతురాజు, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్బందులు రానీయొద్దు..

ఉంగుటూరు: ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు రానీయొద్దని ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్ సూచించారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అన్నదాతలకు రంధ్రాల్లేని గోనె సంచులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏవో ప్రవీణ్‌కుమార్, ఇన్‌ఛార్జి తహసీల్దారు పూర్ణచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి సందర్భంగా సత్రంపాడులోని అంబికాదేవి, సౌభాగ్య లక్ష్మీదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు చేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం సామూహిక రాహుకాల శ్రీచక్ర కుంకుమార్చన పూజలు చేపట్టారు. పెద్దఎత్తున భక్తుల పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

విశేషాలంకరణలో అంబికాదేవి, సౌభాగ్యలక్ష్మీదేవి

పెద్దింట్లమ్మా పాహిమాం

నిడమర్రు, న్యూస్‌టుడే: పెదనింద్రకొలనులోని పెద్దింట్లమ్మ ఆలయంలో శుక్రవారం రద్దీ నెలకొంది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం ఆలయావరణలో అన్నసమారాధన చేపట్టారు. మండలపర్రులో ఉమా నీలకంఠేశ్వర స్వామి పంచాయతన క్షేత్రంలో మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

దీపాలు వెలిగించి..

భీమడోలు: పోలి పాడ్యమి సందర్భంగా.. స్థానిక గోదావరి కాలువ గట్టుపైనున్న కనకదుర్గమ్మ ఆలయంలో విశేష కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు అరటి దొప్పల్లో దీపాలు వెలిగించి గోదావరిలో వదిలి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు బ్రాహ్మణులకు దానధర్మాలు చేశారు.

గంగానమ్మ సేవలో.. ఏలూరు ఆధ్యాత్మికం: స్థానిక తూర్పువీధి గంగానమ్మ జాతర సందర్భంగా... స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. వారిని నిర్వాహకులు సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

వంగూరు- రాట్నాల కుంట మార్గం మధ్యలోని గార్లమడుగు వద్ద రహదారి కంకర తేలిన దృశ్యమిది. రోడ్డంతా అధ్వానంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

దారి వేస్తారా.. దాటవేస్తారా?

కంకర తేలిన వంగూరు- రాట్నాలకుంట రోడ్డు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలంలో ప్రధానమైన వంగూరు- రాట్నాల కుంట ర.భ.శా. రహదారి అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్డు పూర్తిగా కంకర తేలిపోవడంతో.. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో దారిని అభివృద్ధికి నిధులు కేటాయించారు. 2023 చివరలో పనులు ప్రారంభించారు. కొన్ని చోట్ల మరమ్మతులు చేసి తారు వేశారు. గార్లమడుగు, సూర్యారావుపేట గ్రామాల పరిధిలో కంకర పరిచి చేతులు దులుపుకొన్నారు. ఈలోపు సార్వత్రిక ఎన్నికలు రావడంతో.. పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

దుమ్ము రేగిపోయి.. ఈ మార్గంలో ముందు భారీ వాహనం వెళితే.. దుమ్ము, ధూళి రేగి వెనకొచ్చే చోదకుల కళ్లలో పడుతోంది. దీంతో వాహనదారులు ఇళ్లకెళ్లేటప్పటికి ఒంటి నిండా దుమ్ము నిండిపోతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా.. రహదారిని పట్టించుకోలేదని కొందరు వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిని పునర్నిర్మించాలని.. లేనిపక్షంలో మరమ్మతులైనా చేపట్టాలని కోరుతున్నారు. వీలైనంత త్వరలో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ డీఈ శ్రీకర్ తెలిపారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

భీమడోలు: విజేతలతో సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు

భీమడోలు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెంచుకోవచ్చని గ్రంథ పాలకుడు కె.శ్రీనివాస్ అన్నారు. స్థానిక గ్రామ దేవతల ఆలయాల వద్ద జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీడీవో పద్మావతీదేవి, సీడీపీవో ఎం.రాజశేఖర్, ఉమామహేశ్వరరావు, మాలతీరాణి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఏలూరు గ్రామీణ: స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలకోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

న్యాయ విచారణ చేపట్టండి: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: మారేడుమిల్లి ఏజెన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అడవుల నుంచి బయట కొచ్చి పట్టణ, నగర ప్రాంతాల్లో తలదాచుకున్న మావోయిస్టులను పట్టుకుని.. మళ్లీ అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి కాల్చి చంపుతున్నారని విమర్శించారు. ఎన్‌కౌంటర్లకు నిరసనగా ఈ నెల 23న వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, MERCY PUNNANCHIRA, D/o. Scaria Punnanchira and Residing at H. No. 11-84, St. Ann's Convent, Katta Subbarao Thota, Sanivarapupet, Eluru- 534003, Eluru District, Ph: 9491198365. Changing My Name from MERCY PUNNAMCHIRA (Old Name) to MERCY PUNNANCHIRA, D/o. Scaria Punnanchira (New Name). Hence forth I am being Called as MERCY PUNNANCHIRA for all Purposes.

చికిత్స పొందుతూ మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక కొత్త బస్టాండ్ సమీప రైల్వే కింది వంతెన ప్రాంతంలో వెంకటేశ్వరరావు(38) డ్రై వాష్ దుకాణం నిర్వహిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ నెల 19న ఇంటి వద్ద పురుగు మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

టిప్పరు ఢీకొని గాయాలు

ఏలూరు నేరవార్తలు: ముసునూరు మండలం మడిచెర్లకు చెందిన కాటూరి ముత్తయ్య శుక్రవారం తన కుమార్తెను కళాశాలలో దించేందుకు ద్విచక్ర వాహనంపై ఏలూరు తీసుకొచ్చారు. తిరిగి ఇంటికెళ్తుండగా.. పాతబస్టాండ్ సమీపంలో ఓ టిప్పరు ఢీకొంది. ముత్తయ్య తీవ్రంగా గాయపడగా.. ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జయ్యింది. బాధితుడిని ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హోటల్‌లో అగ్నిప్రమాదం

ఏలూరు నేరవార్తలు: స్థానిక పాత బస్టాండ్ సమీప సాయిబాబా భోజన హోటల్‌లో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని మంటలు అదుపు చేశారు. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనలో రూ.3 లక్షలు విలువైన సామగ్రి కాలిపోయిందని అంచనా వేశారు.

గడ్డివాములు దగ్ధం

ఏలూరు నేరవార్తలు: వట్లూరు సమీప పొలాల మీదుగా వెళ్తున్న విద్యుత్తు తీగలు శుక్రవారం గాలికి ఒకదానికొకటి రాజుకోవడంతో గడ్డివాములపై నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయి. పక్కపక్కనున్న పొలాల్లో నలుగురు రైతులకు చెందిన గడ్డివాములకు మంటలు అంటుకొని దగ్ధమయ్యాయి. రెండెకరాల వరి చేనుకూ నిప్పంటుకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని భావిస్తున్నారు.

St. JOHN's COLLEGE OF EDUCATION

Approved by NCTE & Affiliated to Adikavi Nannaya University

Somavarappadu, Eluru (R.S.)- 534005, Eluru Dt.,(A.P.)

Admission Into B.Ed. "B" Category & "A" Category Spot Seats

Applications are Invited from the Eligible Candidates for B.Ed Course Under Management Quota & Spot Admission For The Academic Year 2025

College Status: Non Minority Intake: 50

COLLEGE VACANCY POSITION

Category A Left Over Seats (Spot) 27+5 (EWS)

Category B Left Management Quota:12

Eligibility: Bachelor Degree or P.G. With 50% Marks for OC, and 40% for BC, SC, ST with or without Ed. Cet-2025

Photo Copies: SSC, Intermediate Marks, Degree or P.G. Marks Lists O.Ds Study Certificates (10th to Degree) and Caste Certificate, TC Should be Submitted to the Co Office Personally between 10.00 A.M. to 4.00 P.M. on or Before 26-11-2025

Cell: 93474 82110 | Dr. Ch. Sampath Kumar, Principal | Fr. Dr. P.Bala, Correspondent

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

నదీ తీరం వెంబడి పూజలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి సందర్భంగా గోదావరి తీరం వెంబడి మహిళలు శుక్రవారం తెల్లవారుజామున నదిలో పుణ్యస్నానాలు చేసి దీపాలు విడిచిపెట్టారు. కార్తిక మాసం నెల రోజులపాటు పూజలు చేసిన మహిళలు పోలి స్వర్గానికి వెళ్లిన రోజు కావడంతో పట్టిసీమ రేవుకు అధిక సంఖ్యలో తరలివెళ్లి నదిలో దీపాలు వదిలిపెట్టారు.

పట్టిసీమ రేవులో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఉపన్యాస పోటీలకు విశేష స్పందన

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ సూర్యనారాయణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా భాష్యం ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సీహెచ్.లాస్య, కె.కారుణ్య, ఎన్.హన్విత వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వారికి ప్రిన్సిపల్ జనపనేని సూర్యనారాయణ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయినులు రాజ్యలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలు, ధాన్యం రాశుల పరిశీలన

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం కమ్మరిగూడెంలో తాలు గింజలు ఏర్పడిన వరి పొలాలను శుక్రవారం అధికారులు పరిశీలించారు. రైతులకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 90 శాతం రాయితీపై వ్యవసాయాధికారులు అందించిన ఎంటీయూ 7029 (స్వర్ణ రకం) వరి విత్తనాలు సాగు చేయగా, తాలు గింజలు ఏర్పడి అన్నదాతకు అపార నష్టం వాటిల్లిన వైనంపై 'నమ్మారు.. నిండా మునిగారు!' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. ఈ మేరకు కేఆర్‌పురం ఐటీడీఏ ఏడీఏ పీజీ.బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఏపీ సీడ్ జిల్లా మేనేజరు జె.అనిత, మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు పీవీ.రమణారావు, దయాకర్ తదితరులు శుక్రవారం గ్రామంలోని రైతులు సాగు చేసిన వరి పొలాలు, ధాన్యం రాశులను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

వివరాలు నమోదు చేసుకుంటున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

విద్యుత్తు నియంత్రికల చోరీలు అరికడదాం

చింతలపూడి, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికల చోరీలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకునేందుకు కలిసికట్టుగా ముందుకెళ్దామని సీఐ క్రాంతికుమార్ అన్నారు. నియంత్రికల చోరీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై విద్యుత్తు శాఖ లైన్‌మేన్లు, షిఫ్ట్ ఆపరేటర్లకు స్థానిక విద్యుత్తు ఉప కేంద్రం వద్ద శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు నియంత్రికల్లో ఉన్న రాగి తీగలను చోరీ చేసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు తిరుగుతున్నారన్నారు. రూ.2.50 లక్షల విలువైన నియంత్రికలను ధ్వంసం చేసి చాలా తక్కువ విలువ కలిగిన రాగి తీగలను చోరీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. విద్యుత్తు శాఖ ఏడీ రాంబాబు, ఎస్సై సతీశ్, విద్యుత్తు ఏఈ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ క్రాంతికుమార్

పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీడీవో జి.మణికుమారి అన్నారు. పచ్చదనం-పరిశుభ్రతలో భాగంగా బొర్రంపాలెంలో శుక్రవారం పంచాయతీ సిబ్బంది, స్థానికులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులు రవివర్మ, భాస్కర్ పాల్గొన్నారు.

పలువురిపై కేసు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మల్లుకుంట మద్యం దుకాణం వద్ద ఈనెల 14న జరిగిన గొడవలో పలువురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. కామవరపుకోటకు చెందిన ఎన్.సాగర్ కిరణ్, అతని స్నేహితుడు వై.మహాలక్షుడు కలిసి మద్యం తాగుతూ మందు తేడాగా ఉందని దుకాణం గుమస్తా రొక్కం హరికృష్ణను అడిగారు. దీంతో వారి మధ్య గొడవ చెలరేగింది. హరికృష్ణ అతని స్నేహితులు మరికొందరు కలిసి వారిని కొట్టారు. బాధితులు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ రాజు తెలిపారు.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ముప్పినవారిగూడెం-బుట్టాయగూడెం మార్గంలో మలుపు వద్ద గురువారం రాత్రి ఒక ఆటో బోల్తాపడి ముగ్గురు గాయపడ్డారు. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించుకునే క్రమంలో ప్రమాదవశాత్తు అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న గుంతలో బోల్తా పడింది. స్థానికులు క్షతగాత్రులను బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

పన్ను కట్టరు.. నిధులు చాలవు

⊃ అసౌకర్యాల మధ్య గ్రంథాలయాలు

⊃ మొక్కుబడిగా ముగిసిన వారోత్సవాలు

కొయ్యలగూడెం గ్రామీణ, టి.నరసాపురం, కామవరపుకోట, న్యూస్‌టుడే: ఒకనాడు జాతిని చైతన్యవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన గ్రంథాలయం నేడు ఎవరికీ పట్టని విషయమైంది. పేరుకు గ్రంథాలయాలే కానీ కొత్త పుస్తకాలేమీ ఉండవు. పాఠకులు కూర్చోడానికి సరైన కుర్చీలు కూడా లేవు. స్థానిక సంస్థల నుంచి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సెస్సు బకాయిలు ఏళ్ల తరబడి రూ.కోట్లలో పేరుకుపోతున్నాయి. దీంతో నిధులు లేక గ్రంథాలయాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన పరిస్థితుల్లో మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. మరోవైపు గ్రంథాలయాల్లో సిబ్బంది నియామకం లేక నిర్వహణ కష్టంగా మారింది. దాదాపు సగానికి సగం ఖాళీలు భర్తీ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ గ్రంథాలయ వారోత్సవాలు మొక్కుబడి తంతుగా ముగిశాయి.

❖ టి.నరసాపురంలో పాఠకులు కూర్చోడానికి సదుపాయాలు లేవు. ఏళ్ల నాటి ఈ బల్ల, పాత కుర్చీలే దిక్కు. చదువుకోవడానికి కొత్త పుస్తకాలేమీ రావడం లేదని పాఠకులు చెబుతున్నారు. గతంలో ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఈ గ్రంథాలయం సొంతం.

❖ కామవరపుకోటలో ప్రభుత్వ శాఖా గ్రంథాలయం కొన్నేళ్లుగా అద్దె భవనంలో కొనసాగుతోంది. వర్షం కురిస్తే నీరు కారే ఈ ఇరుకు గదిలో పుస్తకాలు తడిచిపోకుండా టార్పాలిన్లతో కాపాడుతూ వస్తున్నారు. దాతలు స్థలం ఇచ్చేందుకు ముందుకొచ్చినా ప్రభుత్వం నిధులు మంజూరు చేయక భవనం సాకారం కాలేదు.

❖ ఏలూరు జిల్లా గ్రంథాలయంతో పాటు జిల్లాలో 74 శాఖా గ్రంథాలయాలున్నాయి. ప్రస్తుతం 69 మంది ఉద్యోగులు పని చేస్తుండగా 50 వరకు ఖాళీలున్నాయి. కొయ్యలగూడెంలో గ్రంథపాలకురాలు చికిత్స కోసం సెలవులో ఉండడంతో కనీసం డిప్యుటేషన్‌పై సిబ్బందిని నియమించలేదు. దీంతో ఈ ఏడాది ఇక్కడ వారోత్సవాలు నిర్వహించలేదు.

❖ పన్ను బకాయిల విషయమై తరచూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేఖర్‌బాబు తెలిపారు. ఖాళీలు ఉన్నచోట డిప్యూటేషన్‌పై పంపడానికి సిబ్బంది కొరత ఉందని చెప్పారు.

రహదారి పనులకు శంకుస్థాపన

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి - టీ నరసాపురం ప్రధాన రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రోషన్‌కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రహదారికి రూ.1.50 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. చింతలపూడి మేడిశెట్టివారిగూడెం రహదారికి 4.14 కోట్లు, కామవరపుకోట రహదారి మరమ్మతులకు రూ.1.20 కోట్లు, రంగాపురం, తడికలపూడి, జీలకర్రగూడెం రహదారికి రూ.2.90 కోట్లు మంజూరయ్యాయన్నారు. పలు గ్రామాలకు సీసీ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. వచ్చే ఏడాదిలో చింతలపూడి నియోజకవర్గంలోని అన్ని రహదారులు నిర్మిస్తామని తెలిపారు. కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్, నాయకులు

ప్రతి అర్జీ పరిష్కరించాల్సిందే.. చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రజలు అందించే అర్జీలన్నింటినీ పరిష్కరించాల్సిందేనని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ అతిథిగృహం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. మండల స్థాయి అధికారులు స్వయంగా వెళ్లి సమస్యను తెలుసుకొని పరిష్కార మార్గం సూచించాలన్నారు. ప్రతి శుక్రవారం మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం ప్రజల నుంచి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. ఏఎంసీ ఛైర్మన్ చీదరాల దుర్గా పార్వతి, మాజీ ఛైర్మన్ ముత్తారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు వెంకట్రామయ్య, జనసేన మండల అధ్యక్షుడు చీదరాల మధుబాబు, భాజపా పట్టణ అధ్యక్షురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి 'మిషన్ వాత్సల్య' నగదు జమ

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామంలో తల్లిదండ్రులు లేని ఇద్దరు చిన్నారులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా రూ. 60 వేలు నగదు బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు సర్పంచి సాయిల సత్యనారాయణ తెలిపారు. గ్రామానికి చెందిన ఏరిబోయిన భాను సందీప్, వేణుతేజ తల్లిదండ్రులు చనిపోవడంతో తాత, నాయనమ్మల వద్ద ఉంటూ చదువుకుంటున్నారు. కాగా వారికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి సుమారు 7 నెలలకుగానూ ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున రాగా.. పథకానికి సంబంధించిన ఆమోద పత్రాలను చిన్నారులకు శుక్రవారం స్థానిక నాయకులు అందించారు. సీడీపీవో బ్యూలా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం. విజయలక్ష్మి, నాయకులు వైట్ల ఆంజనేయులు, కంచర్ల నరసింహమూర్తి పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు.. తప్పిన ప్రమాదం

చింతలపూడి పట్టణం : చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని విద్యుత్తు నియంత్రికకు చెట్ల పొదలు అల్లుకొని ప్రమాదకరంగా ఉందంటూ శుక్రవారం 'ఈనాడు'లో 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికతో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఏఈ వెంకన్న సిబ్బందితో కలిసి నియంత్రిక చుట్టూ ఉన్న చెట్ల పొదలు తొలగించారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..	జంగారెడ్డిగూడెం: 80085 74478
	కొయ్యలగూడెం: 80085 74947
	చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో శివాలయానికి వెళ్లే రహదారి వెంబడి మురుగుకాలువ చెత్తతో నిండి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతోంది. తీవ్ర దుర్వాసన వస్తోంది. **- రాజు, తాడువాయి**

✔ పూడిక తీయిస్తాం. **- సునీల్, కార్యదర్శి**

గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసిన క్లాప్‌మిత్రాలు

చెత్త నిర్వహణపై క్లాప్ మిత్రలకు శిక్షణ

పోలవరం, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్త వేరు చేసి ఎరువు తయారు చేయడం ఎంతో ప్రయోజనం ఉందని ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌బాబు అన్నారు. కొండ్రుకోట పునరావాస కాలనీలోని డంపింగ్ యార్డు వద్ద శుక్రవారం క్లాప్ మిత్రలకు శిక్షణ ఇచ్చారు.

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: పచ్చదనం, పరిశుభ్రతపై శ్రద్ధ పెట్టాలని డీఎల్‌పీవో ఎ.సుబ్బరాయన్ పేర్కొన్నారు. మూడు రోజులుగా కొనసాగిన శిక్షణ శుక్రవారం కన్నాపురంలో ముగిసింది. మండలంలోని గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్‌లతో కన్నాపురంలో ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

పేదల ఆరోగ్యానికి భరోసా : చిర్రి

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: పేద కుటుంబాల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బర్రింకలపాడులోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను బాధిత కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. పది మంది లబ్ధిదారులకు రూ.7.33 లక్షల విలువైన చెక్కులను అందించారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

అవి ఇవి అన్నీ

భూముల పరిశీలన.. బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితుల కోసం మండలంలో సేకరించనున్న భూములను చింతూరు ప్రత్యేక ఉప కలెక్టర్ కె.ఆంజనేయులు శుక్రవారం పరిశీలించారు. దొరమామిడి, బుట్టాయగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఆయా భూములను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. తహసీల్దారు పీవీ చలపతిరావు పాల్గొన్నారు.

గ్రామసభ నిర్వహణ.. వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ముంపు గ్రామాల్లో ఐటీడీఏ అధికారులు శుక్రవారం పోలవరం పరిహార గ్రామసభలు నిర్వహించారు. పేరంటాలపల్లి, టేకుపల్లి, కాకిసనూరు గ్రామాల్లోని ప్రజలకు పరిహార జాబితా వివరాలు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న వ్యక్తుల వివరాలు తీసుకున్నారు.

'ఆ ఉత్తర్వులివ్వడం తగదు'.. బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు గిరిజన సంక్షేమ శాఖ సంచాలకుడు ఉపాధ్యాయులను వేధించే విధంగా ఉన్న ఉత్తర్వులను జారీ చేయడం తగదని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు ధ్వజమెత్తారు. బుట్టాయగూడెం సంఘం సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వసతిగృహం విధులను ఉపాధ్యాయులకు కేటాయించడం సమంజసం కాదన్నారు. ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. నాయకులు తెల్లం రాములు, సోడెం రాజు, కుంజా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణలో భాగస్వాములవ్వండి.. జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై విద్యార్థులు మరింత అవగాహన కలిగి ఉండడంతోపాటు వాటి నియంత్రణలో భాగస్వాములు కావాలని సీఐ సుభాష్ అన్నారు. పట్టణంలోని గాయత్రి ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పలు అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఎస్సై వీరప్రసాద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.. చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం మండలం కె.గోకవరం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ ప్రతాప్ శుక్రవారం ప్రారంభించారు. మొవ్వా బాబూరావు, మండలపు నరసింహారావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై గ్రామస్థాయిలో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో కేఆర్ఎస్కే ప్రసాద్ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో బాల్య వివాహాల నిరోధక కమిటీలకు శుక్రవారం అవగాహన కల్పించారు. సీడీపీవో బ్యూలా, కోర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు స్నేహన్, బాలల సంరక్షణ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగిన రైతుల దీక్షలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మొక్కజొన్న విత్తన పంట బకాయిల కోసం పంగిడిగూడెం శివారు హనుమాన్‌గూడెంలో ఆర్గనైజర్ చేతిలో మోసపోయిన మొక్కజొన్న విత్తన రైతుల రిలే దీక్షలు మూడో రోజు శుక్రవారం కూడా కొనసాగాయి. పంట డబ్బులు ఇప్పించి ఆదుకోండంటూ బాధిత రైతులు నినాదాలు చేశారు.

విలీనంతో విద్యార్థుల అవస్థలు

ఎండపల్లి ఎంపీయూపీ పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో పంచాయతీ కార్యాలయంలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ గ్రామంలో గతంలో ఉండే సీఎస్ఐ పాఠశాలను 2022 మార్చిలో అప్పటి వైకాపా ప్రభుత్వం ఎంపీపీ పాఠశాలలో విలీనం చేసింది. పాఠశాలకు భవనం లేకపోవడంతో గ్రామంలో ఉన్న 40 ఏళ్ల క్రితంనాటి పంచాయతీ కార్యాలయాన్ని పాఠశాలగా మార్చారు. ఈ భవనం పైభాగంలో పెచ్చులూడిపోతోంది. మరుగుదొడ్లు తదితర కనీస మౌలిక వసతులు లేక ఉపాధ్యాయినులు, విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ 25 మంది విద్యార్థులున్నారు. పాఠశాల చుట్టూ పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం నిర్మాణ ప్రతిపాదన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు డీవైఈవో సుధాకర్ తెలిపారు. **- న్యూస్‌టుడే, చింతలపూడి**

పాఠశాల చుట్టూ అధ్వానంగా మురుగు

యాంటీబయోటిక్స్ అతిగా వాడొద్దు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : యాంటీబయోటిక్స్ అతిగా వాడొద్దని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు సూచించారు. స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యాంటీబయోటిక్స్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, హెడ్ నర్స్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుడి అత్యుత్సాహం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల అంతరాలయంలోని వేంకటేశ్వరస్వామి మూల విరాట్‌ను ఓ భక్తుడు చరవాణిలో చిత్రీకరించి వాట్సాప్‌లో స్టేటస్ పెట్టడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మూల విరాట్‌ను ఫొటోలు తీయడం శాస్త్ర విరుద్ధమని అర్చకులు చెబుతున్నారు. ఆలయంలోకి చరవాణులు తీసుకురాకూడదనే నిబంధన ఉన్నా కొంత మంది ఉల్లంఘిస్తున్నారని వాపోయారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా చింతలపూడి, శంకుచక్రపురం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అహ్మద్‌ఖాన్ శుక్రవారం తెలిపారు.

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించండి

మాట్లాడుతున్న ఎంపీడీవో ఏసుబాబు

ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో సామాజిక తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో ఏసుబాబు అన్నారు. శుక్రవారం ముసునూరు వెలుగు కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 18వ సోషల్ ఆడిట్‌పై ఏపీవో రోజలీల ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. శనివారం చిల్లబోయినపల్లి, చింతలవల్లి, కాట్రేనిపాడు గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న సిబ్బంది రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.

విలువలతో కూడిన విద్య అందించాలి: డీవైఈవో

మాట్లాడుతున్న రవీంద్రభారతి

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని ఉప విద్యాశాఖ అధికారి (డీవైఈవో) రవీంద్రభారతి కోరారు. మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు బోధన సామర్థ్య పెంపుపై శుక్రవారం ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ, విద్యార్థుల శ్రద్ధ అవసరాలను వివరించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి, శుచిగా వడ్డించాలని తెలిపారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు :73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి :90594 84862	ముదినేపల్లి: 8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: ? మండలంలోని ఆటపాక గ్రామ నమ్మ గుడి సమీపంలో కొన్ని రోజులుగా వరాహాలు సంచరిస్తున్నాయి. వీటి సంఖ్య ఇటీవల అధికమైంది. నివాసాల్లోకి రావడంతో అంటువ్యాధులు వస్తాయని స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. - ఎస్.ముత్యలజయుడు, ఆటపాక

✓ చర్యలు చేపడతాం. - రవికిరణ్, పంచాయతీ ఈవో

మద్యపానంతో జీవితం నాశనం

కైకలూరు, న్యూస్‌టుడే: మద్యపానం, మత్తు వ్యసనాలతో బంగారు జీవితం నాశనమవుతుందని 'నీతోడు మానసిక వికాస కేంద్రం' జోనల్ కోఆర్డినేటర్ ఎం.లీలావతి, పంచాయతీ ఈవో వై. ప్రసాద్ అన్నారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'మద్యపానం - ఆరోగ్యంపై ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకుని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. హెచ్.ఎం. జీవీ సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంట్లోకి మురుగు నీరు.. కుళాయిల్లోనూ అదే తీరు!

బైపాస్ రోడ్డులోని ఓ ఇంటి ఆవరణ ఇలా..

సరఫరా అయిన బురద నీరు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు ప్రజలకు తాగునీటి కష్టాలు.. మురుగు నీటితో తిప్పలు తప్పడం లేదు. రెండు రోజులుగా శ్యామలాంబ అమ్మవారి గుడి వీధి, సంత మార్కెట్, గాంధీ బొమ్మ కూడలి ప్రాంతాల్లోని పలు వార్డుల్లో రక్షిత తాగునీటి పథకం నుంచి రంగు మారిన మట్టి నీరు సరఫరా చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఏమాత్రం క్లోరినేషన్ చేయకుండా నేరుగా చెరువు నీటిని విడుదల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ స్థాయి పంచాయతీలో సురక్షిత నీరు ఇవ్వాలని పలువురు మహిళలు వేడుకొంటున్నారు.

ఇళ్లంతా మురుగే.. కైకలూరు బైపాస్ రోడ్డులోని పాత విద్యుత్తు కార్యాలయం పక్కన కాలనీ ప్రజలు మురుగు నీటితో అవస్థలు పడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా పూడిపోయి నీరెళ్లే మార్గం లేక నివాసాల్లోకి చేరుతోంది. ఈ క్రమంలోనే స్థానికుడు మూర్తి ఇంటి ఆవరణంతా రెండడుగుల మేర మురుగు నీరు తిష్ట వేసింది. మురుగు ఇంటిలోకి చేరడంతో సొంతిళ్లు వదిలి అద్దె ఇంటికి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. సమస్యను తెలుసుకున్న పంచాయతీ ఈవో వై.ప్రసాద్ శుక్రవారం నివాసాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో డ్రెయినేజీ వ్యవస్థను పూర్తిస్థాయి ప్రక్షాళన చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు.

పురమిత్ర యాప్ డౌన్‌లోడ్‌లో వెనకడుగే

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పురపాలిక సంఘం పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పురమిత్ర యాప్‌ను మార్చి 1న అందుబాటులోకి తీసుకొచ్చింది. నూజివీడు పురపాలక సంఘంలో 16 సచివాలయాల పరిధిలో 18,146 కుటుంబాల్లో 70 వేలకు పైగా జనాభా ఉన్నారు. కేవలం 2,696 మంది మాత్రమే యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారు. వీరిలో మూడు వంతుల మంది ఈ యాప్‌ను వినియోగించడం లేదు. ఇప్పటి వరకు 203 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ఇంజినీరింగ్ సంబంధించి, తాగు నీటి సమస్యలు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, టౌన్ ప్లానింగ్ తదితరాలున్నాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి యాప్‌పై అవగాహన కల్పించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉంది.

ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి

➤ చరవాణి ప్లేస్టోర్ ద్వారా లాగిన్ అయి పురపాలికలోని ఎలాంటి సమస్యనైనా ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే అది సంబంధిత సచివాలయానికి వెళుతుంది. వారు తక్షణమే పరిష్కరించి, ఆ ఫొటోలను అప్‌లోడ్ చేస్తారు.

➤ ఫిర్యాదులు, వెల్లిపులు, ఇతర సేవలను ఈ యాప్‌ను వినియోగించుకోవచ్చు. తొమ్మిది నెలల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ప్రణాళిక విభాగం, ఇంజినీరింగ్ సమస్యలు పరిష్కరించినట్లు చెబుతున్నా ఇవే సమస్యలు పునరావృతం అవుతున్నాయి.

➤ ఖాళీ స్థలాలు, నీటి పన్నులు, డ్రెయినేజీ కనెక్షన్, వెల్లిపుల విభాగంలో ఆస్తి పన్ను పేరు మార్పు, మ్యుటేషన్ ఛార్జీలు, ప్రకటన పన్నులు, ఇంటింటి చెత్త సేకరణ తదితర అభిప్రాయాలను ప్రజలు తెలపవచ్చు.

సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట: ఎస్పీ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎస్పీ [illegible] సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో ఇటీవల మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ రాముడుచంద్రరావు భార్యకు కార్పస్ ఫండ్ రూ. లక్ష చెక్కును శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఒత్తిడి గురయ్యే పోలీసులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పథకాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస చౌదరి

వెంకటాపురం (కలిదిండి), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి సూచించారు. వెంకటాపురం పంచాయతీ కార్యాలయం వద్ద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంపై శుక్రవారం అవగాహన కల్పించారు. తహసీల్దారు రామకృష్ణ, గృహ నిర్మాణ శాఖ ఏఈ నాగబాబు, ఏపీఎం సత్యనారాయణ, సర్పంచులు గూడవల్లి శ్రీనివాస్, అనపర్తి వడ్డికాసులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండలాధ్యక్షుడిగా యశోదకృష్ణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య(యూటీఎఫ్) మండల శాఖ అధ్యక్షుడిగా అల్లూరు పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ)గా పని చేస్తున్న కట్టా యశోద కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముదినేపల్లిలో శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో మండల నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఇందులో ప్రధాన కార్యదర్శిగా సింగారం పాఠశాల ఉపాధ్యాయుడు జి.సింహాచలాన్ని, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రతిజ్ఞ చేసింది.

నిధులు తెచ్చే దమ్ము.. అభివృద్ధి చేసే సత్తా ఉండాలి: మంత్రి

మాట్లాడుతున్న పార్థసారథి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నిధులు తెచ్చే దమ్ము, నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసే సత్తా నాయకుడికి ఉండాలని, తప్పులుంటే సిగ్గు పడకుండా సరి చేసుకుందామని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం నూజివీడులోని ఓ మామిడితోటలో పార్టీలో వివిధ పదవులు పొందిన వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కొలుసు మాట్లాడుతూ సీనియర్ నాయకులు గత ప్రభుత్వ హయాంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారన్నారు. నామినేటెడ్ పదవులు వ్యవహారంలో గ్రూపులు పక్కన పెట్టి మెజార్టీ అభిప్రాయం ప్రకారం నియామకం చేసినట్లు చెప్పారు. సీనియర్లకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

మట్టి కావాల్సినవారు దరఖాస్తు చేసుకోండి..

కొందరు మీడియా ప్రతినిధులు ప్రతి విషయాన్ని తనకు, పార్టీకి అంటగట్టేందుకు యత్నిస్తున్నారని మంత్రి అన్నారు. మట్టి కావాల్సినవారు దరఖాస్తు చేసుకోవాలని, అందరికీ సిఫార్సు చేస్తానని చెప్పారు.

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎస్టీయూ సమావేశంలో పాల్గొన్న నాయకులు

చాట్రాయి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొనే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఎస్టీయూ పని చేస్తుందని ఆ సంఘ జిల్లా నాయకులు సుధాకర్, ఎం.ప్రభాకర్ తెలిపారు. సంఘ సమావేశాన్ని చాట్రాయిలో శుక్రవారం నిర్వహించగా మండల అధ్యక్ష, కార్యదర్శులుగా జి.అమరయ్య, ఎస్.నరసింహారావు, సహాయ కార్యదర్శులుగా ఎ.విజయభాస్కర రెడ్డి, కవితా కుమారి, పి.రవి, ఎం.లక్ష్మయ్య, జిల్లా కౌన్సిలర్లుగా జి.రాము, ఎస్కే మాబూ, ఎ.చెన్నారావు, మహిళా కన్వీనర్‌గా వి.రాధా మాధవి, సీపీఎస్ కన్వీనర్‌గా కె.విజయ దుర్గాదేవి, ఆర్థిక కార్యదర్శిగా ఎ.సుమతి ఎన్నికయ్యారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: క్రీస్తు చూపిన మార్గం, ఆయన బోధనలు అనుసరణీయమని పాస్టర్ డా. అశోక్ జాన్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం శోభనాపురం సీఎస్ఐ చర్చిలో రెవ.ఎస్.రత్న కిశోర్, పాస్టర్ కస్బ ఆధ్వర్యంలో శుక్రవారం ఇవాంజలికల్ పాస్టర్స్ ఫెలోషిప్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సందేశంలో.. పాస్టర్లు సంఘాలకు మార్గదర్శకంగా ఉండాలని, వారిని ఆత్మీయంగా బలపరచాలని తెలిపారు.

విద్యార్థుల ఉజ్వల భవితకు నాంది

ఒప్పంద పత్రం చూపుతున్న కలెక్టర్ లక్ష్మీశ, నాగభాస్కర్, ఆర్‌టీహెచ్ సీఈవో జి.కృష్ణన్ తదితరులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉజ్వల భవితకు కళాశాలలు, పారిశ్రామిక సంస్థలతో ఒప్పందం నాంది అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్)లు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి, భవిష్యత్తు తరాలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ అవగాహన ఒప్పందం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా రాణించేలా చేయడమే లక్ష్యమని ఎన్ఆర్ఐ విద్యాసంస్థ ఛైర్మన్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి. నాగభాస్కర్, ఆర్‌టిహెచ్ సీఈవో జి.కృష్ణన్ తెలిపారు. కార్యక్రమంలో జేసీ ఇలక్కియ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కైకలూరు, న్యూస్‌టుడే: చిగురుకోట 132 కేవీ విద్యుత్తు కేంద్రంలో అత్యవసర మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ ఈఈ జీబీ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో కైకలూరు, కలిదిండి మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. గృహ, వాణిజ్య పరిశ్రమల వినియోగదారులు, ఆక్వా రైతులు సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

'ప్రతిపక్ష పాత్రను మరచిన వైకాపా'

చాట్రాయి, న్యూస్‌టుడే: కూటమి పాలకులు రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి రావాల్సిన ప్యాకేజీలను అమలు చేయాలని కేంద్రాన్ని కోరడంలో ప్రధాన రాజకీయ పార్టీలు విఫలమైనట్లు సీపీఐఎంఎల్-లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి. హరనాథ్ విమర్శించారు. రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం చాట్రాయిలో ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పాత్రను వైకాపా మరచిందని విమర్శించారు. హామీలను విస్మరించిన కూటమి పాలనపై పోరాటాలకు ముందుకు రావడం లేదన్నారు. డిసెంబరు 6-7 తేదీల్లో కడపలో నిర్వహించే రాష్ట్ర మహాసభల్లో అటవీ భూములపై ప్రత్యేక ఉద్యమాలపై తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు, చాట్ల బాబూరావు, వెంకటేశ్వరరావు,పూజిత, పి.కళావతి పాల్గొన్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	రాజు వెడ్స్ రాంబాయి
సత్యనారాయణ మినీ	జిగ్రీస్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	శివ రోడ్ టు రివెంజ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	12ఏ రైల్వే కాలనీ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	మఫ్టీ పోలీస్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: విజయలక్ష్మి జీవీ	రాజు వెడ్స్ రాంబాయి
మాగంటి సినిమాస్	కాంత
శ్రీవెంకటరమణ సినిమాస్	12ఏ రైల్వే కాలనీ
ముదినేపల్లి: పూర్ణిమ	రాజు వెడ్స్ రాంబాయి

టిప్పరు ఢీకొని గాయాలు

ఏలూరు నేరవార్తలు: ముసునూరు మండలం మడిచెర్లకు చెందిన కాటూరి ముత్తయ్య శుక్రవారం తన కుమార్తెను కళాశాలలో దించేందుకు ద్విచక్ర వాహనంపై ఏలూరు తీసుకొచ్చారు. తిరిగి ఇంటికెళ్తుండగా.. పాతబస్టాండ్ సమీపంలో ఓ టిప్పరు ఢీకొంది. ముత్తయ్య తీవ్రంగా గాయపడగా.. ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జయ్యింది. బాధితుడిని ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్థల వివాదం.. మహిళపై దాడి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వైవాకకు చెందిన మండే రాంబాబు, సలోమి దంపతులు ఉద్యోగ రీత్యా చెన్నైలో నివాసముంటున్నారు. రాంబాబు ఉద్యోగ విరమణ అవుతున్నందున సొంత గ్రామమైన వైవాకలో స్థిరపడాలని 2022లో తొమ్మిది సెంట్ల స్థలం కొనుగోలు చేశారు. గతంలో ఇల్లు కట్టుకోవడానికి బాగు చేసుకుంటుండగా గ్రామానికి చెందిన శీలం అబ్రహం, దావీదు, వినోద్, రాణి, బుడ్డమ్మలు అడ్డుకున్నారు. దీనిపై రాంబాబు దంపతులు తహసీల్దారుకు అర్జీ పెట్టుకున్నారు. ఈనేపథ్యంలో ఈ నెల 9న పై అయిదుగురు స్థలంలోని చెట్టును నరికి సరిహద్దులో పాతుతుండగా సలోమీ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. దీంతో అబ్రహం, దావీదులు కలిసి ఆమె జుట్టు పట్టుకుని కొట్టి గాయపరిచారు. విషయాన్ని గ్రామ పెద్దల్లో పెట్టారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో శుక్రవారం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై కేసు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తమ విధి నిర్వహణను అడ్డుకోవడమే కాక అటవీశాఖ కార్యాలయానికి వచ్చి అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిపై నూజివీడు ఫారెస్టు సెక్షన్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్.ఐ. నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 19న ఆగిరిపల్లి మండలంలోని అడవి నెక్కలంలో ఒక ట్రాక్టర్‌ను అటవీశాఖ అధికారులు సీజ్ చేశారన్నారు. ఈ వ్యవహారంతో సంబంధం లేని ఎమిలి వంశీకృష్ణ అనే వ్యక్తి నూజివీడులోని అటవీశాఖ కార్యాలయానికి వచ్చి అధికారుల విధి నిర్వహణను అడ్డుకోవడమే కాకుండా అధికారిణులతో అసభ్యకరంగా మాట్లాడారన్నారు. ఎఫ్ఎస్‌వో ఎస్.బాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు.

ప్రతి అర్జీ పరిష్కరించాల్సిందే

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రజలు అందించే అర్జీలన్నింటినీ పరిష్కరించాల్సిందేనని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలన్నారు.

విషయ పరిజ్ఞానం.. విజయ సోపానం

గ్రంథాలయ వారోత్సవాలతో ఉపయోగం

నూజివీడు, న్యూస్‌టుడే: చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ, మంచి పుస్తకం కొనుక్కో.. అన్న కందుకూరి వీరేశలింగం సూక్తి పుస్తక పఠనం ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఒక్కో అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విభాగాల వారీగా ప్రతిభా పోటీలు పెడుతూ విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. ఈ నెల 14 నుంచి నిర్వహించిన వారోత్సవాల్లో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో శాఖ గ్రంథాలయాల్లో వ్యాసరచన, వక్తృత్వ, చదరంగం, క్విజ్, కవితలు, చిత్రలేఖనం, క్యారమ్స్, మ్యూజికల్ ఛైర్, పద్యాలు, కథలు చెప్పడం తదితర పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

పోటీతత్వాన్ని పెంచుతాయి..

గ్రంథాలయాల్లో నిర్వహించిన పోటీలు భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉన్నాయి. పోటీతత్వాన్ని పెంపొందించే విధంగా వారోత్సవాలు జరిగాయి. నేను వివిధ పోటీల్లో పాల్గొన్నాను. క్విజ్‌లో ప్రథమ బహుమతి పొందాను. **- బండారి లాస్య చంద్రిక, 7వ తరగతి.**

సద్వినియోగం చేసుకున్నా

వివిధ పోటీలు మాలో ప్రతిభను వెలికితీయడానికి దోహదం చేశాయి. వ్యాసరచన, క్విజ్, చదరంగం, క్యారమ్స్, పాటలు, పద్యాల పోటీల్లో పాల్గొన్నాను. వక్తృత్వ పోటీల్లో బహుమతులు గెలుచుకున్నాను. **- బి.శర్వాణి, 5వ తరగతి, శోభనాపురం**

రోజూ గ్రంథాలయానికి వెళ్తా

ప్రతి రోజు ఆగిరిపల్లి గ్రంథాలయానికి వెళ్లి విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు, వార్తా పత్రికలు చదవడం అలవాటు. ఏటా గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొంటున్నాను. ఈ సారి వ్యాస రచనలో ప్రథమ బహుమతి అందుకున్నారు. **- గొర్రెపర్తి కావ్య, 9వ తరగతి, ఆగిరిపల్లి.**

భక్తి శ్రద్ధలతో పోలి పాడ్యమి

ప్రత్యేక అలంకరణలో మల్లికార్జున స్వామి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపులో భాగంగా పోలి పాడ్యమి వేడుకలను నియోజకవర్గ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువులు, కుంటలు దీప కాంతులతో వెలిగాయి. శోభనాచలుడి కొండపై ఉన్న దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో, బస్టాండ్ సమీపంలోని విశ్వేశ్వర స్వామి ఆలయంలో, వరాహ పుష్కరిణి సమీపంలోని ముక్తేశ్వర స్వామి ఆలయంలో, రుద్రభూమి సమీపంలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి(మెట్ల కోనేరు)లో దీపాలు వెలిగించారు. శివాలయాలకు భక్తులు పోటెత్తారు.

దోమకాటుతో వ్యాధులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: దోమకాటుతోనే ఎక్కువ శాతం వ్యాధులు ప్రబలుతున్నాయని మలేరియా నివారణ సహాయాధికారి గోవిందరావు అన్నారు. స్థానిక జ్వాలా పహారేశ్వరి కాలనీలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యాన శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో అవగాహన ప్రదర్శన చేపట్టారు. గోవిందరావు మాట్లాడుతూ.. పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో పది ధాన్యం కొనుగోలు కేంద్రాలు

నూజివీడులో సమీక్షిస్తున్న అధికారులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మండలంలోని 29 గ్రామాలను పది క్లస్టర్లుగా విభజించి పది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నూజివీడు తహసీల్దారు భద్రు తెలిపారు. శుక్రవారం నూజివీడులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జులు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్, కస్టోడియన్ అధికారులు, ఆర్ఎస్కే ఇన్‌ఛార్జులతో ధాన్యం కొనుగోలుపై సమీక్షించారు. వ్యవసాయాధికారి పి.చెన్నారావు మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల విధులను వివరించారు. తేమశాతం గుర్తించడంపై పలు సూచనలు చేశారు. రైతులు విధిగా తేమశాతం పరిశీలన అనంతరమే ధాన్యం విక్రయించి మద్దతు ధర క్వింటాకు రూ.2,389 పొందాలన్నారు. కామన్ రకమైతే రూ. 2,369గా నిర్ణయించినట్లు తెలిపారు.

మండవల్లి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో గ్రామ వ్యవసాయ సహాయకులు(వీఏఏ) ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఏడీఏ వెంకటమణి కోరారు. మండవల్లి వ్యవసాయ సబ్‌డివిజన్ కార్యాలయంలో శుక్రవారం వీఏఏలకు బయోమెట్రిక్ యంత్రాలను అందించారు. అన్నదాతలకు అందుబాటులో ఉంటూ కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. ఇందులో ఏవో శ్రీనివాసరావు, మండవల్లి, ముదినేపల్లి మండలాల వీఏఏలు పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వరి కోతల సమయంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన ఉత్పత్తి సాధించి గిట్టుబాటు ధర లభిస్తుందని మండవల్లి ఏడీఏ జి.వెంకటమణి సూచించారు. పెయ్యేరులో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగపరచుకుని ధాన్యాన్ని 17 శాతం తేమతో తీసుకురావాలని సూచించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కైకలూరు, న్యూస్‌టుడే: మండవల్లి మండలం చావలిపాడు రైల్వే గేటు సమీపంలో ద్విచక్రవాహన ప్రమాదంలో శుక్రవారం ఆలపాడుకు చెందిన పడమట సత్యనారాయణ (23) మృతి చెందాడు. మృతదేహంపై ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అండగా ఉంటామన్నారు. అంతకు ముందు ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఏలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఏఎంసీ ఛైర్మన్ కూటమి నేత తలారి వెంకటస్వామిని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

అత్యవసరమైతే.. నరకమే

సచివాలయం వద్ద అసంపూర్తిగా మరుగుదొడ్డి

ముసునూరు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలాయి. సకాలంలో గుత్తేదారులకు బిల్లులు చెల్లించక పనులు పూర్తి చేయలేదు. ఆయా కార్యాలయాలకు వివిధ పనులు నిమిత్తం వచ్చే ప్రజలు, ఉద్యోగులు అత్యవసరానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు, కొర్లగుంట, గోపవరం, వేల్పుచర్ల తదితర గ్రామాల్లో సగం నిర్మాణమైన మరుగుదొడ్లు ఉన్నాయి. దీనిపై ఇన్‌ఛార్జి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలపాల సురేశ్‌ను వివరణ కోరగా.. మరుగుదొడ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

నేత్ర వైద్యురాలిపై ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు

సమస్యలు చెప్పేందుకు వచ్చిన ప్రజలు, హాజరైన తహసీల్దార్లు, ఎంపీడీవోలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని, నేత్ర వైద్యురాలు కళ్లజోళ్లు, మందులు షాపులకు రాస్తున్నారని ప్రజా దర్బార్‌లో నవుడు రామకృష్ణ ఫిర్యాదు చేశారు. శుక్రవారం నూజివీడులో తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ రోగులతో అమర్యాదగా మాట్లాడుతున్నారన్నారు. రెవెన్యూ సమస్యలు అధికమొత్తంలో నమోదయ్యాయి. 100 సమస్యలు రాగా వాటన్నింటిని పరిశీలించిన మంత్రి కార్యాలయ సిబ్బంది ఆయా శాఖల అధికారులకు పంపించారు. మరికొన్నింటికి అప్పటికప్పుడే పరిష్కారం చూపించారు. నూజివీడు ఆగిరిపల్లి తహసీల్దార్లు, ఎంపీడీవోలు అటవీశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల శుభ్రతతోనే ఆరోగ్యం

గోపవరంలో పంచాయతీ కార్యదర్శులకు సూచనలిస్తున్న రాజబాబు

కైకలూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉండదని ఎంపీడీవో రాజబాబు అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గోపవరం పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఖాళీ స్థలాలు, రోడ్డు వెంబడి, పంట కాలువల చెంతన చెత్త, వ్యర్థాలు వేస్తే అపరాధ రుసుం విధిస్తామన్నారు. అనంతరం గ్రామ సర్పంచి ఉలిసి వసంతకుమారి, గ్రామస్థులతో కలిసి స్వచ్ఛ గోపవరం కార్యక్రమం నిర్వహించారు..

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు తెలిపారు. 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్' కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్లలో శుక్రవారం సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్త సేకరణ, పారిశుద్ధ్యం మెరుగునకు చేపట్టాల్సిన చర్యలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తదితర అంశాలపై సూచనలు చేశారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు స్వచ్ఛంగా తీర్చిదిద్దవచ్చని ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ అన్నారు. గురజలో శుక్రవారం థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. రహదారుల పక్కన చెత్త పారేయకుండా తడి, పొడిగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. అనంతరం గ్రామ వీధులను శుభ్రం చేశారు. డిప్యూటీ ఎంపీడీవో బి.అశోక్, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గన్నవరం గ్రామంలో అధికారులు, నాయకులు 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఎంపీడీవో రమణబాబు ఆధ్వర్యంలోని అధికారులు, నాయకులు చెత్తను ఎత్తి, రోడ్లను తుడిచారు. పరిశుభ్రతతోనే రోగాలు దూరమవుతాయన్నారు. చెత్తను సంపద కేంద్రానికి తరలించి ఎరువును తయారు చేస్తే పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ప్లాస్టిక్ నివారణకు చర్యలు పాటిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లున్నూ, కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, రమణక్కపేట గ్రామం, డోరు నం. 1-562 కాపురస్తులు పిల్లి వెంకటేశ్వరరావు గారి కుమారుడు పిల్లి శ్రీనివాసరావు గారి సంజాయిషీపై యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు తనకు చెందిన యాక్సిస్ బ్యాంక్ ప్రైవేటు లిమిటెడ్, నూజివీడు బ్రాంచ్, సేవింగ్ అకౌంటు నం. 914010007158426కు చెందిన చెక్కు బుక్‌లో (చెక్కు నంబర్లు 53032, 53039, 53040, 53041) చెక్కులపై సంతకములు చేసిన చెక్కుబుక్‌ను, ప్రామిసరీ నోట్లు-2, ఇతర పత్రములు కలిగిన కవరును మోటార్ సైకిల్ ట్యాంక్ కవరలో పెట్టుకొని ది. 13-11-2025వ తేదిన రమణక్కపేట నుండి నూజివీడు పట్టణానికి వెళ్ళినాడు. ట్యాంకు కవరులో పెట్టిన చెక్కుబుక్ కోసం చూసుకొనగా, దారి మధ్యలో చెక్కుబుక్ ఎక్కడో జారి పోయినది. అంతట నా క్లయింటు వచ్చిన దారిలో వెతికి చూసినప్పటికి ఎక్కడా కనిపించలేదు. చెక్కుబుక్ ఎవర్శికైనా దొరికిన యెడల తిరిగి ఇస్తారని ఈ రోజు వరకు ఎదురు చూసినప్పటికి, దొరకపోవడం వలన ఈ పబ్లిక్ నోటీసును ఇవ్వడమైనది. సదరు చెక్కుబుక్, ప్రామిసరీ నోటు, ఇతర పత్రములు దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని ఇచ్చిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును.

నూజివీడు సం/- **షేక్ జాన్‌బాబు,** న్యాయవాది
ది. 21-11-2025 నూజివీడు, సెల్: 95157 19195

(c) eenadu

పోర్టు రోడ్డుకొస్తే.. దుమ్ము కొట్టుకుపోవడమే!

కాకినాడ బీచ్ నుంచి పోర్టులకు వెళ్లే రోడ్డు పరిస్థితి ఇది.. ఈ మార్గంలో కొన్నేళ్లుగా విస్తరణ పనులు జరుగుతూనే ఉన్నాయి. కొంతమేర పనులు పూర్తయిన మరికొన్ని చోట్ల అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో దుమ్ము విపరీతంగా రేగుతోంది.

కళ్లల్లో పడి ద్విచక్రవాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. కొంత మంది ప్రమాదాల పాలవుతున్నారు. రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, తాత్కాలికంగా రహదారిపై దుమ్ము రేగకుండా నిత్యం నీటితో తడపాలని పలువురు కోరుతున్నారు.

- ఈనాడు, కాకినాడ

నీలకంఠుడికి నిండైన అలంకరణ

గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ శివాలయంలో శుక్రవారం రామలింగేశ్వరస్వామికి విశేష అలంకరణ చేశారు. కార్తికమాసం ముగింపును పురస్కరించుకుని పోలి పాడ్యమి సందర్భంగా భక్తులకు దర్శనం కల్పించారు.

-న్యూస్‌టుడే, గొల్లప్రోలు

'రుధిర'.. అదరగ!

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల వార్షిక క్రీడా దినోత్సవాన్ని 'రుధిర' పేరిట క్రీడా మైదానంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థులు ఆట పాటలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. సినీ గీతాలకు స్టెప్పులతో అదరగొట్టారు. విద్యార్థుల కేరింతల మధ్య ఆద్యంతం ఉల్లాసభరితంగా కార్యక్రమం సాగింది. **–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)**

ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్: రాజోలు నియోజకవర్గ పరిధిలో ఈ నెల 26న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు చేయనున్నట్లు కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. 26న ఉదయం పవన్‌కల్యాణ్ రాజమహేంద్రవరం నుంచి హెలికాప్టర్‌లో శివకోడులో హెలిప్యాడ్ వద్ద దిగుతారు. అక్కడి నుంచి శంకరగుప్తం డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న 12 గ్రామాల్లో పర్యటిస్తారు. అనంతరం శివకోడు చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వీరి పని.. ఇక ఆగనీ..

ఉపాధిలో 'బోగస్' గుట్టురట్టు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్రప్రభుత్వం ఈకేవైసీ అమల్లోకి తేవడంతో దొంగ మస్తర్ల అక్రమాలకు అడ్డుకట్ట పడింది. బోగస్‌కార్డుల గుట్టురట్టయ్యింది. జిల్లాలో 20 మండలాల్లోని కాకినాడ, ప్రత్తిపాడు, కత్తిపూడి క్లస్టర్ల పరిధిలో 2 నెలల పాటు జాబ్‌కార్డులు ఉన్న 2,22,809 మంది శ్రామికుల వేలిముద్రలు, కనుపాపలు, ముఖ ఆధారిత నమోదు ప్రక్రియ (ఈకేవైసీ) నిర్వహించారు. దీనిలో 1,17,484 మందిని బోగస్ కార్డుదారులుగా గుర్తించారు. వీరిలో శాశ్వత, తాత్కాలిక వలసలు, వివాహాలు జరిగి వెళ్లిన వారు, డబుల్ ఎంట్రీలు, మరణించినవారు ఉన్నారు. తొండంగి మండలంలో అత్యధికంగా 10,239 మంది, కోటనందూరు మండలంలో అత్యల్పంగా 2,182 మంది ఉన్నారు.

ఇదీ బోగస్‌కార్డు చిట్టా	
పనులకు వెళ్లకుండా కార్డులు తీసుకున్నవారు	60,582
శాశ్వతంగా వలస వెళ్లినవారు	40,178
వివాహాలు జరిగి వెళ్లినవారు	2,466
మరణించిన వారు	14,258
డబుల్ ఎంట్రీలు	1,337

శ్రామికులకు ఈకేవైసీ చేస్తున్న డ్వామా సిబ్బంది

50 శాతం మంది పనులకు దూరం

జాబ్‌కార్డులు పొందిన వారిలో 50 శాతానికి పైగా ఉపాధి పనులకు దూరంగా ఉన్నట్లు తేలింది. క్షేత్రస్థాయిలో మాత్రం కొన్నేళ్లుగా కొందరు డ్వామా సిబ్బంది ఇలాంటి వారి పేరుతో దొంగమస్తర్లు వేసి అక్రమాలకు తెరతీశారు. ఏటా జిల్లాలో రూ.250కోట్లతో ఉపాధి పనులు జరుగుతున్నాయి. వీటిలో వేతన వ్యయం కింద 60 శాతం చెల్లిస్తున్నారు. మిగతా 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్ కింద నిధులు సమకూరుతున్నాయి. ఏటా సామాజిక తనిఖీల్లో రూ.కోట్లలో అక్రమాలు గుర్తించారంటే.. బోగస్ మస్తర్ల వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో ఊహించవచ్చు.

నేడు అభ్యంతరాల స్వీకరణ

జిల్లాలోని 385 గ్రామ పంచాయతీల్లో బోగస్ జాబ్ కార్డుదారుల జాబితాలను ప్రదర్శించారు. శనివారం వీటన్నింటిలోనూ సర్పంచి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించనున్నారు. దీనిలో అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అర్హులకు కొత్తగా జాబ్‌కార్డుల జారీకి చర్యలు తీసుకుంటారు. జాతీయ మస్తర్ మోనటరింగ్ సిస్టం(ఎన్ఎంఎంఎస్) సాఫ్ట్‌వేర్ ద్వారా ఈకేవైసీ నిర్వహించి బోగస్ కార్డులను గుర్తించినట్లు డ్వామా పీడీ వెంకటలక్ష్మి చెప్పారు.

ఉగ్రవాదులు చొరబడితే..

మామిడికుదురు మండలం నగరంలో ఉన్న తాటిపాక గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ టెర్మినల్‌లో ఆక్టోపస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మాక్‌డ్రిల్ ఆకట్టుకుంది. ఉగ్రవాదులు చొరబడితే.. వ్యూహాత్మకంగా లోపలికి వెళ్లి బందీలుగా ఉన్నవారిని రక్షించడం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడడంలో ఏవిధంగా వ్యవహరించాలో ఆపరేషన్ డ్రాగన్ పేరుతో బలగాలు సమగ్రంగా ప్రదర్శన చేశాయి.

-న్యూస్‌టుడే, మామిడికుదురు

మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్, చిత్రంలో జడ్పీ ఛైర్మన్ వేణుగోపాలరావు, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

రబీలో పూర్తి ఆయకట్టుకు సాగునీరు

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో రబీ సాగుకు గోదావరి తూర్పు డెల్టా, పిఠాపురం బ్రాంచి కెనాల్, ఏలేరు రిజర్వాయర్ పరిధిలో పూర్తి ఆయకట్టుకు నీరందించాలని నిర్ణయించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ షాన్‌మోహన్ అధ్యక్షతన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఇరిగేషన్ ఎస్ఈ గోపీనాథ్ గోదావరి, ఏలేరులో ఉన్న నీటి నిల్వలు సాగునీటి లభ్యతపై వివరాలను అందజేయగా, వాటిపై చర్చించి మొత్తం ఆయకట్టుకు సాగునీరివ్వాలని తీర్మానించారు. ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి 31లోగా వరినాట్లు.. 2026, మార్చి 31లోగా పంట కాలం పూర్తి చేయాలని రైతులకు సూచించారు. నీటిని విడుదల చేసేలోగా పంటకాలువకు మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. జడ్పీ ఛైర్మన్ వేణుగోపాలరావు, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యేలు రాజప్ప, రామకృష్ణారెడ్డి, నెహ్రూ, నానాజీ, కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే వర్మ, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లు పాల్గొన్నారు.

వెంటాడిన మృత్యువు

- రెండేళ్లక్రితం భర్త.. ఇప్పుడు తాను
- పాఠశాలలో జరిగిన ప్రమాదంలో ఉపాధ్యాయిని మృతి

న్యూస్‌టుడే, పాయకరావుపేట, తుని

నిత్యం తన బోధనతో పిల్లలకు జ్ఞానాన్ని అందించే గురువు ఆమె. భర్త రెండేళ్లక్రితం గుండెపోటుతో కన్నుమూయగా ఆ విషాదాన్ని దిగమింగుకొని పిల్లలిద్దరికీ అన్నీ తానే అయ్యారు. అటు వృత్తి ధర్మాన్ని, ఇటు కుటుంబ బాధ్యతలను మోస్తున్న ఆమెను విధి వెంటాడింది. పాఠశాలలో చేపడుతున్న కళావేదిక నిర్మాణంలో ఉపయోగించిన క్రేన్ బకెట్ పడి ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది.

నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో..

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం వెంకటనగరం శివారు రాజానగరంలోని ఉన్నత పాఠశాలలో జ్యోత్స్నబాయి ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఇక్కడ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో భోజనశాల సహా ఆడిటోరియం (కళావేదిక)ను ఓ గుత్తేదారు నిర్మిస్తున్నారు. శుక్రవారం ఉదయం స్లాబు వేసేందుకు క్రేను తీసుకొచ్చారు. పైభాగంలో తక్కువ ఖాళీలోనే సిమెంట్, పిక్క తీసుకువెళ్లేందుకు ఇనుప బకెట్ ఏర్పాటు చేశారు. జ్యోత్స్నబాయిపై పైనుంచి సిమెంట్ కాంక్రీట్‌తో కూడిన బకెట్ పడింది. తీవ్రంగా గాయపడ్డ ఆమెను తుని తరలించేలోగా ప్రాణాలు విడిచారు. పాఠశాల హెచ్ఎం షేక్ రహీం ఇదే ప్రమాదంలో త్రుటిలో తప్పించుకున్నారు. బడిలో పనులు చేపట్టే సమయంలో ఒకటికి పది సార్లు భద్రతపై దృష్టి సారించాలి. ఇవేమీ పట్టించుకోకుండా హడావుడిగా చేపట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

భర్తతో జ్యోత్స్నబాయి (పాత చిత్రం)

పై నుంచి కిందకు పడిన ఇనుప తొట్టె

అనాథలైన పిల్లలు

జ్యోత్స్నబాయి స్వస్థలం విశాఖ నగరం. భర్త విల్సన్ 2023 సెప్టెంబరులో గుండెపోటుతో చనిపోయారు. అత్త ద్వారకాబాయి (విశ్రాంత ఉపాధ్యాయిని), ఇద్దరు పిల్లలతో కలిసి జ్యోత్స్న తుని బ్యాంకు కాలనీలో నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు నిశ్చల్ ఇంటర్, చిన్నకుమారుడు జోవెల్ మూడో తరగతి చదువుతున్నారు. తల్లీ తండ్రి మృతిచెందడంతో వారు అనాథలుగా మిగిలారు. జ్యోత్స్న ఎంతో ఓర్పుతో విధులు నిర్వహించేవారని సహచర ఉపాధ్యాయులు తెలిపారు.

జర్మనీలో ఉద్యోగావకాశాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కార్పెంటర్లు, స్టీల్ ఫిక్సర్లు, సేవింగ్ స్టోన్, రోడ్డు వర్కర్స్ వంటి వృత్తుల్లో నైపుణ్యం కలిగిన యువకులకు జర్మనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపీకృష్ణ తెలియజేశారు. పదో తరగతి, ఇంటర్ అర్హతతోపాటు కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, 44 సంవత్సరాల వయస్సులోపు ఉండాలని చెప్పారు. జర్మనీలో నెలకు సుమారు రూ.2.57 లక్షల జీతంతో 8 నెలల కాంట్రాక్టుపై నియామకాలు జరగనున్నాయన్నారు. ప్రాసెసింగ్ ఫీజు రూ.2లక్షలు, జీఎస్టీ కలిపి రెండు విడతల్లో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 26లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జీఎస్‌డబ్ల్యూఎస్ అదనపు కమిషనర్‌గా శ్రీనివాస్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల (జీఎస్‌డబ్ల్యూ) వ్యవస్థ అదనపు కమిషనర్‌గా నగరపాలక సంస్థలో ఉప కమిషనర్‌గా పనిచేస్తోన్న కె.శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఆయన నగరపాలక సంస్థలో ఉప కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే సచివాలయ కార్యదర్శుల పనితీరును పర్యవేక్షించనున్నారు.



బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలంగాణేతర విహ్వా పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధువరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదుట) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబరు 2025, శనివారం), రేపు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసు కోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంబంధించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పిల్లలకు ఉచితంగా గుండె స్క్రీనింగ్ పరీక్షలు

మసీదు సెంటర్ (కాకినాడ): రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా బెంగళూరు శ్రీ సత్యసాయి ఆసుపత్రి, విజయవాడ వారి సౌజన్యంతో కాకినాడ జీజీహెచ్‌లో 0-18 ఏళ్ల వయస్సు గల పిల్లలకు ఉచితంగా గుండె వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. 37 మంది పిల్లలు హాజరయ్యారని, వీరిలో 12 మంది పిల్లలకు గుండె వ్యాధి ఉందని నిర్ధారణ అయ్యిందని డీఈఐసీ మేనేజర్ నరసింహనాయక్ తెలిపారు. అయిదుగురికి శస్త్రచికిత్స అవసరమని, మిగిలిన ఏడుగురికి మందుల ద్వారా నయమయ్యే అవకాశం ఉందని వైద్యనిపుణులు పేర్కొన్నారు. పీడియాట్రిక్ హెచ్‌ఓడీ డా. మాణిక్యాంబ, ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారి డా. అరుణ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యనిపుణులు

APS RTC పల్లె వెలుగు

టెండరు ప్రకటన

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలువబడినవి. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada. (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గం॥లకు మెయిన్ కాన్ఫరెన్స్ హాలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి

ఋణగ్రహీత / హామీదారుల వివరములు:

1) గుణ్ణం బ్రహ్మాజీరావు, తండ్రి: లక్ష్మణరావు, రెడీమేడ్స్ బిజినెస్, డి.నెం. 4-58, రామాలయం స్ట్రీట్, రాజవోలు-533124, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
2) గుణ్ణం వీరలక్ష్మి, భర్త: బ్రహ్మాజీరావు, గృహిణి, డి.నెం. 4-58, రామాలయం స్ట్రీట్, రాజవోలు-533124, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
3) గంటా కృష్ణ, తండ్రి: లోవరాజు, ఉషోదయ ఫుడ్స్ రైస్‌మిల్ బిజినెస్, డి.నెం. 11-69, భావనా ఋషి గుడి దగ్గర, ఏడిద-533234, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా.
4) నల్లమిల్లి వెంకటరామరెడ్డి, తండ్రి: చిన సత్యనారాయణ రెడ్డి, రైస్‌మిల్ బిజినెస్, డి.నెం. 78-4-32/1, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన, గాంధీపురం-2, రాజమహేంద్రవరం-533103, తూర్పు గోదావరి జిల్లా.

సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద గుణ్ణం బ్రహ్మాజీరావు (ఋణగ్రహీత) మరియు గంటా కృష్ణ (హామీదారు) గారికి చెందిన ఆస్తుల విక్రయం గురించి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు

Ref : Loan Ageement No.MNDP1TF2109300001

1) ఇది మీకు తెలియజేయడానికి, మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు) మా రిజిస్టర్డ్ ఆఫీస్ శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ 6వ అంతస్తులో (లెవల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఔరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై- 400710 మరియు దాని శాఖలో ఒకటి మండపేట డి.నెం. 31-9-7, HDFC బ్యాంక్ పై అంతస్తు, ఏడిద రోడ్డు, మండపేట-533308, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.
2) సెక్యూర్డ్ క్రెడిటార్- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 30.08.2024 తేదీన డిమాండు నోటీసును అందించింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద 30.08.2024 తేదీనాటికి, రూ.58,86,932/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ / ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8తో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరమైన సురక్షిత ఆస్తులను తేది.29.04.2025 న స్వాధీనం చేసుకుంది మరియు ఆస్తులను తేది. 22.10.2025 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.
3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీ లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
మీరు ఈ నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

షెడ్యూల్ ఆస్తి వివరములు

MNDP1TF2109300001 - మండపేట సబ్-రిజిస్టర్ (MOD), డాక్యుమెంట్ నెం. 2749/2021 ప్రకారం గుణ్ణం బ్రహ్మాజీరావు మరియు గంటా కృష్ణ గారికి చెందిన స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1: (దస్తావేజు నెం. 2003/2020 ప్రకారం శ్రీ గుణ్ణం లక్ష్మణరావు గారి కుమారుడు శ్రీ గుణ్ణం బ్రహ్మాజీ రావు గారి పేరునగల ఆస్తి).
తూర్పు గోదావరి జిల్లా, మండపేట సబ్-జిల్లా, మండపేట మండలం, మండపేట టౌన్, 13వ వార్డు, 31వ బ్లాక్, సమీప డి.నెం.31-8-4, అసెస్‌మెంట్ నెం. 1061013391, ఆర్.యస్.నెం.603/2 నందు ఎ॥ 1.00 సెంట్లలో ఉత్తరదిశలో ఎ॥ 0.81 సెంట్లులో పడమర దిశలో ఎ॥ 0.20 సెంట్లులో దక్షిణదిశలో ఎ॥ 0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥ లేదా 202.34 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తికి హద్దులు: తూర్పు: కంచర్ల సరోజినీ యొక్క స్థలము మొ॥; దక్షిణం: బిక్కిన విజయ యొక్క స్థలము మొ॥; పడమర: పాలచర్ల అబ్బాయి యొక్క స్థలము; ఉత్తరం: 10 అ॥ వెడల్పు మరియు ఇతరుల యొక్క స్థలము.

ఐటమ్ నెం.2: (దస్తావేజు నెం. 2090/2009 ప్రకారం శ్రీ గంటా లోవరాజు గారి కుమారుడు శ్రీ గంటా కృష్ణ గారి పేరునగల ఆస్తి).
తూర్పు గోదావరి జిల్లా, మండపేట సబ్-జిల్లా, మండపేట మండలం, మండపేట టౌన్, 18వ వార్డు, 12వ వార్డు పాతది, 17వ బ్లాక్, సమీప డి.నెం. 17-7-8/4, యస్.నెం.562/8 నందు మొత్తం విస్తీర్ణం ఎ॥ 2.36 సెంట్లలో తూర్పుదిశలో ఎ॥ 1.18 సెంట్లులో ఉత్తర దిశలో ఎ॥ 0.30 సెంట్లులో మధ్యలో ఎ॥ 0.08 సెంట్లు పశ్చిమం వైపు రోడ్లకు వదిలిన తర్వాత 144.6 చ॥గ॥ లేదా 120.87 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తికి హద్దులు: తూర్పు: ప్రగడ సూర్యారావు యొక్క స్థలము - 38.06 అ॥; దక్షిణం: పెద్దిరెడ్డి జానకిరత్నం యొక్క సరిహద్దు గోడ - 34.06 అ॥; పడమర: రోడ్డు - 38.06 అ॥; ఉత్తరం: దూనె వీరమణి యొక్క ఇల్లు - 33.00 అ॥.

తేది: 20.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమండ్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వినాయకా.. కళాత్మక..



సామర్లకోట భీమేశ్వరాలయంలో శుక్రవారం పోలి పాడ్యమి పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులు కొబ్బరి ఆకులతో చేసిన వినాయకుడి ప్రతిమను ఆసక్తిగా తిలకించారు. కళాత్మకంగా తీర్చిదిద్దిన వారిని పలువురు అభినందించారు. భీమేశ్వరుడిని ఎస్పీ బిందుమాధవ్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, రుడా ఛైర్మన్ తోట్ల వెంకట రమణ చౌదరి తదితరులు దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, సామర్లకోట

మండ పీత అధరహో

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడి వలకు మండ పీత చిక్కింది. పొడవాటి డెక్కలతో 950 గ్రాముల బరువు ఉంది. వేలంలో ఓ మహిళ రూ.800లకు కొనుగోలు చేశారు. ఈ జాతి పీతల కూర స్టార్ హోటళ్లలో రూ.వేలల్లో ఉంటుందని మత్స్యకార నాయకులు, అధికారులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

అర్జున్.. సేవలకు సెల్యూట్

పోలీస్ జాగిలం అర్జున్ సేవలు ఎనలేనివని ఎస్పీ బిందుమాధవ్ పేర్కొన్నారు. దాదాపు 13 ఏళ్ల పాటు కాకినాడ జిల్లా పోలీసు విభాగం యూనిట్‌లో విధులు నిర్వహించిన జాగిలం శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందింది. అంత్యక్రియలకు ఎస్పీ బిందుమాధవ్ హాజరై నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వివిధ ఆపరేషన్లలో అర్జున్ సమర్థంగా పాల్గొందన్నారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

జాగిలానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● జడ్పీ స్థాయీసంఘాల సమావేశంలో ప్రజాప్రతినిధులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు చక్కని వేదికలని జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఉమ్మడి జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సీతానగరం జడ్పీటీసీ సభ్యురాలు, జడ్పీ వైస్ ఛైర్మన్ మేరుగు పద్మలత తదితరులు పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ సభ్యులందరూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, చిత్రంలో జడ్పీ ఛైర్మన్ విప్పర్తి, వైస్ ఛైర్మన్ పద్మలత, ఎమ్మెల్యేలు బలరామకృష్ణ, నానాజీ తదితరులు

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి..

జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఒక్కో రైతుకు ఎకరాలు, ఇతర సదుపాయాలు రాయితీ ప్రభుత్వం ఏటా రూ.38 వేలు అందిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులకు లాభాలు అర్జించేలా చూడాలని కోరారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులకు ఖర్చులు తగ్గించాలని, ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడతాయని రామకృష్ణారెడ్డి వివరించారు.

ఇళ్లను అందించిన ప్రభుత్వం

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో పట్టాలు ఇవ్వడమే తప్ప ఇళ్లు నిర్మించలేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇళ్లను పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేసిందని, ప్రస్తుతం పీఎంఏవై 2.0 కింద సొంత స్థలాలు కలిగిన గ్రామీణ పేదలకు ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని చెప్పారు.

● గత ప్రభుత్వంలోనే ఇళ్ల నిర్మాణాలు, కొత్తగా కూటమి పాలనలో నిర్మాణాలు జరగలేదని రావులపాలెం జడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శ్రీనివాస్ విమర్శించారు. ఎమ్మెల్యేలు బలరామకృష్ణ, రామకృష్ణారెడ్డి అందుకున్నారు.

● జిల్లాలో జడ్పీ ఆస్తులను పరిరక్షించాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. బిక్కవోలు మండలం ఆర్‌ఎస్ పేటలో ఒక మాజీ ప్రజాప్రతినిధి జడ్పీ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేశారన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద వాటర్ గ్రిడ్ నిర్మాణానికి అనపర్తిలో ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జడ్పీ నుంచి స్పందన లేదన్నారు. దీనిపై జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల బుంజిబాబు స్పందిస్తూ జడ్పీ స్థలాలను ఇతర అవసరాలకు వినియోగించడం సరికాదన్నారు.

సాగునీటి పంపిణీ లక్ష్యం దెబ్బతింటోంది

● ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నిర్వహించాల్సిన సాగునీటి సలహా మండలి సమావేశాన్ని ఒక జిల్లాకు పరిమితం చేయడంతో నీటి పంపిణీ లక్ష్యాలు దెబ్బతింటాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశానికి హాజరైన ఆయన పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గోదావరి డెల్టాకు సంబంధించి గతంలో ఉభయగోదావరి జిల్లాలకు ధవళేశ్వరంలో సాగునీటి సలహామండలి సమావేశం నిర్వహించి, పూర్తిస్థాయిలో చర్చించి, నీటి వాటాల పంపిణీ జరిగేదన్నారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో పెదపూడి మండలం కాకినాడ జిల్లాలోనూ, మిగతా మండలాలు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నాయని చెప్పారు. రెండు సమావేశాలకు హాజరయ్యే బదులు, ఉమ్మడిగా ఒకేసారి నిర్వహిస్తే, మూడు జిల్లాల ప్రతినిధులతో చర్చిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. దీనిపై కలెక్టర్ షాన్ మోహన్ స్పందిస్తూ.. ఇది మంచి నిర్ణయమని, ఇక మీదట జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

'సర్'కు సమాయత్తం కావాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్)కు సమాయత్తం కావాలని డీఆర్వో జె.వెంకటరావు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో తహసీల్దార్లు, ఏఈఆర్వోలు, ఎన్నికల ఉపతహసీల్దార్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు 'సర్' ప్రాధాన్యం, ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా పరిశీలన, ఎన్యూమరేషన్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. డీఆర్వో మాట్లాడుతూ 2002 నాటి ఓటరు జాబితాలు, 2025 ఓటర్ల వివరాలతో సరిపోల్చుతూ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే బీఎల్వోల యాప్‌లకు ఈ డేటాను పంపించామని, దీనికి సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవో కె.శ్రీరమణి, జిల్లా కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కలెక్టరేట్ ఎన్నికల సెల్ పరిపాలక సంస్థ ఉప కమిషనర్ కె.శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న డీఆర్వో వెంకటరావు, చిత్రంలో ఆర్డీవో మల్లిబాబు

మాక్ అసెంబ్లీకి విద్యార్థిని ఎంపిక

కాజులూరు, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 26న అమరావతి శాసనసభలో పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మాక్ అసెంబ్లీకి రామచంద్రపురం నియోజకవర్గం నుంచి కాజులూరు జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థిని యాళ్ల సహస్ర ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మార్ని విష్ణుమూర్తి తెలిపారు. వ్యక్తిత్వ వికాసం, సహపాఠ్య కార్యక్రమాలు, విద్యాప్రగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఈమెను ఎంపిక చేశారన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు భారతదేశ రాజ్యాంగ గొప్పదనం తెలియజేయడం కోసం ప్రతీ నియోజకవర్గం నుంచి ఒక విద్యార్థిని ఎంపిక చేశారన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్ తనిఖీ

సామర్లకోట: సామర్లకోట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చొల్లా బొజ్జిరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులు నిద్రించే గది, తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన కాస్మెటిక్ కిట్లను వారికి అందజేశారు. సమస్యలపై వార్డెన్ రాజేష్‌ను అడిగారు. మంచాలు పూర్తి స్థాయిలో లేవని, వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచిపోతోందని, మరుగుదొడ్లు కావాలని, మంచినీటికి చేతిపంపు కావాలని కోరారు.

విద్యార్థులకు కాస్మెటిక్ కిట్లు ఇస్తున్న బొజ్జిరెడ్డి

ఉద్యోగుల సమస్యలపై వినతుల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్,: కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మందిరంలో శుక్రవారం జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రీవెన్స్‌సెల్ నిర్వహించారు. డీఆర్వో జె.వెంకటరావు ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించారు. సర్వీసు నిబంధనలు పక్కాగా అమలు చేయాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని, రాయితీలు విడుదల చేయాలని, తదితర సమస్యలను విన్నవించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శుక్రవారం వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

డిసెంబరు 13న నవోదయ ప్రవేశ పరీక్ష

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తెలిపారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో 32 కేంద్రాల్లో 7,170 మంది పరీక్ష రాస్తారన్నారు. హాల్ టిక్కెట్లను నవోదయ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఏ ఇంటర్నెట్ సెంటర్‌నుంచైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

25న సీపీఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

గాంధీనగర్: సీపీఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఈ నెల 25న కాకినాడ అపోలో ఆసుపత్రి వెనుక ఎన్జీవో హోంలో నిర్వహించనున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ తెలిపారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య, తాటిపాక మధు హాజరవుతారన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి

ఋణగ్రహీత / హామీదారుల వివరములు:

1) దేవవరపు నాగేశ్వరరావు, తండ్రి: దొరబ్బాయ్, డి.నెం.3-29/1, చోడిశెట్టి తాతారావు స్ట్రీట్, యస్.అన్నవరం, తుని-533401, కాకినాడ జిల్లా.
2) దేవవరపు సూర్య వెంకట సత్యవతి, భర్త: నాగేశ్వరరావు, నివాస చిరునామా: డి.నెం. 3-29/1, చోడిశెట్టి తాతారావు స్ట్రీట్, యస్.అన్నవరం, తుని-533401, కాకినాడ జిల్లా.
3) దేవవరపు మౌనిక, తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం. 3-29/1, చోడిశెట్టి తాతారావు స్ట్రీట్, యస్.అన్నవరం, తుని-533401, కాకినాడ జిల్లా.

సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద దేవవరపు సూర్య వెంకట సత్యవతి (హామీదారు) గారికి చెందిన ఆస్తుల విక్రయం గురించి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు

Ref : Loan Ageement No.TUNIBTF1806250002

1) ఇది మీకు తెలియజేయడానికి, మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు), గౌరవనీయులైన NLCT, చెన్నై యొక్క 09-11-2022న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో ఇచ్చిన ఆదేశం ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనం చేయబడినది. తదనంతరం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన "పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్" ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. మా రిజిస్టర్డ్ ఆఫీస్ శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ 6వ అంతస్తులో (లెవల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఔరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710 మరియు దాని శాఖలో ఒకటి తుని డి.నెం. 6-7-21/8, బాలాజీ రోడ్డు, తుని-533401, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఈ విధంగా నోటీసును జారీ చేయబడినది.
2) సెక్యూర్డ్ క్రెడిటార్- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 22.11.2022 తేదీన డిమాండు నోటీసును అందించింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద 21.11.2022 తేదీనాటికి, రూ.63,45,836/- (అక్షరాల అరవై మూడు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరింది. దానిలో నిర్దేశించిన సమయంలో తదుపరి వడ్డీ / ఖర్చులతో పాటు, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8తో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరమైన సురక్షిత ఆస్తులను తేది.13.10.2023 న స్వాధీనం చేసుకుంది మరియు చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం కార్యనిర్వాహక సహాయంతో ఆస్తులను తేది. 24.10.2024 న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.
3) సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు, ఇది అందుకున్న తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రత్యేక ఇ-వేలం విక్రయ నోటీసు ద్వారా ఈ నోటీసు నోటీసు/ప్రచురణ. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
4) అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీ లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.
మీరు ఈ నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా విస్మరించినట్లయితే, కింద సంతకం చేసిన వ్యక్తికి పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తిని విక్రయించడం మినహా ఎటువంటి ప్రత్యామ్నాయం ఉండదని దయచేసి గమనించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క బకాయిలు పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించాలి.

ఈ ఉద్దేశపూర్వక విక్రయ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 యొక్క రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేయబడింది.

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

షెడ్యూల్ ఆస్తి వివరములు

TUNIBTF1806250002 - తుని సబ్-రిజిస్టర్, డాక్యుమెంట్ నెం. 5486/2018 ప్రకారం దేవవరపు సూర్య వెంకట సత్యవతి గారికి చెందిన స్థిరాస్తి వివరములు:
తూర్పు గోదావరి జిల్లా, తుని మండలం, తుని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, యస్ అన్నవరం గ్రామపంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, యస్.నెం.40/1 నందు 811.55 చ॥గ॥ లేదా 678.53 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులో 2077 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 2340 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన ఫస్ట్ ఫ్లోర్ కలిగిన డి.నెం.3-29/1 మరియు అసెస్‌మెంట్ నెం.495 గల ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తికి మరియు ఆవల దాడిశెట్టి శంకరరావు మరియు విష్ణు చక్రం యొక్క ఇళ్ళకు మధ్యలోని సరిహద్దు గోడ ...88 అ॥ లేదా 26.82 మీ॥, దక్షిణం: అప్పన ఈశ్వరరావు యొక్క ఇల్లు మరియు పోతుల వెంకట రమణ మరియు ఇతరులు ...83 అ॥ లేదా 25.29 మీ॥, పడమర: ఈ ఆస్తికి మరియు చోడిశెట్టి నాగేశ్వరరావు మరియు పంగలపూడి గణేష్ యొక్క ఇళ్ళకు మధ్యలోని సరిహద్దు గోడ ...88 అ॥ లేదా 26.82 మీ॥, ఉత్తరం : రోడ్డు ...83 అ॥ లేదా 25.29 మీ॥

తేది: 17.11.2025 నం/- అధీకృత అధికారి
ప్రదేశం: కాకినాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

తీరంలో బోటు బోల్తా

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం అమీనాబాదుకు చెందిన తిక్కాడ తాతారావు సముద్రంలో చేపల వేట అనంతరం శుక్రవారం మధ్యాహ్నం తీరంలో లంగరేసి వదిలేశారు. కెరటాల తాకిడికి లంగర్ తాడు తెగిపోయి బోల్తా పడి పక్కనే ఉన్న రాళ్ల గట్టును ఢీకొట్టడంతో ధ్వంసమైంది. ఆ సమయంలో బోటులో మత్స్యకారులెవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బోటును మత్స్యకారులు తీవ్రంగా శ్రమించి ఒడ్డుకు చేర్చారు.

తాళ్లతో ఒడ్డుకు లాగుతున్న మత్స్యకారులు

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

మసీదుసెంటర్: పరీక్ష బాగా రాయలేదని ఓ విద్యార్థిని చీమలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం కాకినాడలో చోటుచేసుకుంది. తాళ్లరేవు మండలం చొల్లంగికి చెందిన విద్యార్థిని కాకినాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలు సరిగా రాయలేదని, ఫెయిల్ అవుతానని మనస్తాపం చెందింది. పక్కనే ఉన్న ఓ పార్కులోకి వెళ్లి చీమలమందు కలిపి తాగింది. అస్వస్థతకు గురైన ఆమెను కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు.

పోక్సో కేసు నమోదు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: బాలిక గర్భం దాల్చిన ఘటనకు సంబంధించి కొత్తపల్లి పోలీసులు శుక్రవారం పోక్సో కేసు నమోదు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన పదిహేనేళ్ల బాలికకు వాంతులు అవుతుండడంతో రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులు కాకినాడలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా ఆమె గర్భిణి అని వైద్యులు నిర్ధారించారు. నిందితుడిని గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చెబుదాం

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ బోట్‌క్లబ్ ఉద్యానం వద్ద భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామం, వార్డు స్థాయిలో సమస్యలు తెలుసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యతని, పార్టీ పటిష్టతకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణమోహన్, సూర్యనారాయణరాజు, రామ్‌కుమార్, మాలకొండయ్య, నవీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరావు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్	
కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	21,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో	
ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

GENERAL

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911.

FLAT FOR SALE

GENERAL

1485 sq.ft semi furnished flat for sale in Gandhi Nagar Kakinada. Contact Cell: 73378 33123.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU Classifieds

HOUSE FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, కొంతమూరు రాజరాజేశ్వరి లేఅవుట్-3, మనీష్ ఫంక్షన్ హాల్ దగ్గర 159 చ॥గ॥లో గల వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకమునకు కలదు. Cont. Cell: 996622 4777.

LAND FOR SALE

GENERAL

స్థలం అమ్మకం

కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును. Cont: 98491 22371, 96031 10500

PLOT FOR SALE

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD Road. Contact Cell: 93917 11101.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, పిట్టలవాని చెరువు దగ్గర రెడీ టు కన్‌స్ట్రక్షన్‌తో రుడా అప్రూవ్డ్ వెంచర్ నందు ఇండిపెండెంట్ హౌసెస్ & ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73969 44459.

JOBS

Wanted Female Telecallers and male counselors qualification any degree, age limit: 25 to 45 Years (Must be Married) Salary upto: 16000/-, working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

WANTED Qualified & Exp. Candidate to teach Maths & Social Studies for Higher Classes. Walk-in: 22-11-25 & 24-11-25 from 10am to 6pm. ✆ 98491 36605.

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384.

సేల్స్ మేనేజర్‌గా రాజమండ్రి మరియు కాకినాడ Livspace ఫ్రాంచైజ్‌లో పని చేయుటకు కావలెను. 2-5 సంవత్సరాల సేల్స్ (ఇంటీరియర్) అనుభవం కలిగి ఉండాలి. మీ రెజ్యూమ్ పంపండి: vyshnosrigroup@gmail.com, Cell: 96146 56789.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్ మేన్ కావలెను. సంప్రదించవలసిన టైం: 9 am to 6 pm. Contact Cell: 95507 32122.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

కావలెను

రాజమండ్రిలో సోలార్ సిటీ నందు పనిచేయుటకు సోలార్ సేల్స్‌లో అనుభవం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & ఫీల్డ్ వర్క్ ఆసక్తి ఉన్న సేల్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను.
SOLAR CITI D.No.18-25-5 కృష్ణనగర్, రాజమండ్రి, 70130 74167

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ రాజమండ్రినందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను. జీ: 15K+ Incentive. ✆ 9502107544.

రాజమండ్రిలో తమిళనాడు కాంచీపురం పట్టు కేంద్రంలో ఉద్యోగ అవకాశం. మహిళలకు మాత్రమే, జీతం: 8,000/- to 10 వేలు. అర్హత: ఇంటర్, ఏదైనా డిగ్రీ. Cont Cell: 93848 06665.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రాజ్యాంగంపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న ఛైర్మన్ బొజ్జిరెడ్డి

సాంబమూర్తినగర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ సిహెచ్.బొజ్జిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పీఆర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపల్ డా.కె.అంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ వి.సంజీవ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోర్టు కేసుల పరిష్కారానికి కౌంటర్లు దాఖలు చేయాలి

కాకినాడ కలెక్టరేట్: రెవెన్యూశాఖకు సంబంధించి వివిధ కోర్టుల్లో ఉన్న కేసుల పరిష్కారానికి కౌంటర్లు దాఖలు చేయాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు ఆదేశించారు. శుక్రవారం ఆయన తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ భూములు, రీ-సర్వేకు సంబంధించి రైతులు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తహసీల్దార్లు వి.జితేంద్ర, ఎస్ఎల్ఎన్ కుమారి, పిండి గోపాలకృష్ణ, చిన్నారావు, రామ్‌కుమార్, ఉప తహసీల్దార్ దొమ్మేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ. 10 - మ. 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

పరిశుభ్రతా చర్యలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ శాంతినగర్ ప్రధాన రహదారి పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వానంగా ఉందని, ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు.

చెట్టుకొమ్మలు తొలగించరూ..

మసీదుసెంటర్: కాకినాడ, గొడారిగుంట ప్రధాన రహదారి పక్కన చెట్టుకొమ్మలను నరికి తరలించకుండా వదిలేశారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. దాంతో ఆ రోడ్డుకు అధ్వాన దర్శనమిస్తున్నాయి. వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

సాంబమూర్తినగర్(కాకినాడ): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతోపాటు క్రీడలకు తగిన ప్రాధాన్యమివ్వాలని కేజీహెచ్ సూపరింటెండెంట్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(విశాఖపట్నం) డా.వి.వాణి సూచించారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల వార్షిక క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో మహోన్నతమైనదని, ఎదురయ్యే సవాళ్లను స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ మాట్లాడుతూ రంగరాయ కళాశాల ఎంతో ఘన చరిత్ర ఉందని, చదువుతోపాటు క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కాకినాడ జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా.కె.శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపల్లు డా.ఎంటీ విజయ శేఖర్, డా.డీఎస్‌ఎస్ శశి, స్పోర్ట్స్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ డా.జీవన్ ముఖర్జీ, కల్చరల్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ డా.కె.శైలజ, ఫిజికల్ డైరెక్టర్ జి.లక్ష్మణరావు, డా.సిహెచ్.వంశీప్రియ, డా.సిహెచ్.సుధాకర్‌బాబు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.

మాట్లాడుతున్న ముఖ్యఅతిథి డాక్టర్ వాణి

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మసీదుసెంటర్, కాకినాడ నగరం: సీఎం సహాయనిధి నుంచి ఆరుగురికి మంజూరైన రూ.12.81 లక్షల చెక్కులను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. తెదేపా సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, అరిగెల శ్రీనివాసరావు, మేకా లక్ష్మణరావు, గౌరీశంకర్, ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్, దేవు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అందెల రవళి

కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న చిన్నారులు

న్యూస్‌టుడే, గాంధీనగర్: ఎంతో కష్టమైన శాస్త్రీయ నృత్యాన్ని ఇష్టంగా సాధన చేస్తున్నారు. చదువుతోపాటు తమకిష్టమైన కూచిపూడి నృత్యంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నారు కాకినాడ చిన్నారులు. నాట్యంలో అవార్డులు, రివార్డులు అందుకోవడమేకాదు, తమకుటుంబ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడమే తమ లక్ష్యంగా సాధన చేస్తున్నారు.

నాట్యం సిరి.. మీనాక్షేదే మరి

కాకినాడకు చెందిన బుర్రా మీనాక్షి ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతోంది. తాను నృత్యం నేర్చుకోవాలని పోయినా, తన కుమార్తెకు నేర్పించాలని తల్లి శ్రీలక్ష్మి సంకల్పించింది. ఈ క్రమంలో 8వ ఏట నుంచే మీనాక్షిని బేతా సత్యనారాయణ వద్ద శిక్షణ చేర్పించారు. హైదరాబాద్ రవీంద్రభారతి, దిల్లీలో ఆంధ్రా అసోసియేషన్ భవన్‌తో పాటు తమిళనాడు, తెలంగాణల్లో సుమారు 15కు పైగా ప్రదర్శనల్లో పాల్గొంది. వివిధ సంస్థల నాట్య నంది, నాట్య సిరి, విజయసర్లి, నాట్య జ్యోతి పేరిట ప్రశంసాపత్రాలు అందుకుంది. మన సంప్రదాయ కళావైభవాన్ని ముందు తరాల వారికి అందించాలనే తన లక్ష్యమని మీనాక్షి చెబుతోంది.

'నాట్యోపాసన' చేస్తూ...

కాకినాడకు చెందిన మల్లారెడ్డి ద్యుతి ఉపాసన 8వ తరగతి చదువుతోంది. చిన్ననాటి నుంచి టీవీలో చూస్తూ అభినయం చేస్తుండడంతో తల్లిదండ్రులు కూచిపూడి శిక్షణలో చేర్పించారు. గత ఐదేళ్లుగా సుమారు 50 వరకూ పోటీల్లో పాల్గొంది. విజయవాడ, రాజమహేంద్రవరం, కాకినాడతో పాటు పలు ప్రాంతాల్లో ఎన్నో నాట్య ప్రదర్శనలు చేసింది. ఆమె ప్రతిభకు బాల సరస్వతి, జ్ఞాన సరస్వతి, పారిజాత కుసుమం వంటి అవార్డులు అందుకుంది. నాన్నమ్మ ప్రోత్సాహం ఎంతో ఉదని, భవిష్యత్తులో నాట్యంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని తన లక్ష్యమని ఉపాసన పేర్కొంది.

పిట్ట కొంచెం.. గజ్జె ఘనం

కాకినాడ వైద్యనగర్‌కు చెందిన నామాల సుభద్ర మీరా కుమారి ప్రస్తుతం 5వ తరగతి చదువుతోంది. చిన్ననాటి నుంచి సెల్‌ఫోన్‌లో శాస్త్రీయ నృత్యాన్ని చూస్తూ సాధన చేయడాన్ని గమనించిన తల్లిదండ్రులు కుమార్తెను రెండేళ్ల కిందట శిక్షణలో చేర్పించారు. ఇప్పటివరకు సుమారు 50 వరకూ నాట్య పోటీల్లో పాల్గొంది. పిట్ట కొంచెం గజ్జె ఘనం అన్న చందంగా నాట్య రాయంచ, నాట్య కృష్ణవేణి, నాట్య జ్యోతి వంటి అవార్డులు అందుకుంది. నాట్యంలో రాణిస్తూనే భవిష్యత్తులో వైద్యురాలిగా సేవలందిస్తానని చెబుతుంది చిన్నారి.

మత్స్యకారుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. రాష్ట్ర మత్స్య సాంకేతిక అభివృద్ధి సంస్థ (ఎస్ఐఎఫ్‌టీ) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. వేట నిషేధ సమయంలో గత ప్రభుత్వం రూ.10వేలు ఇస్తే.. ప్రస్తుతం రూ.20 వేలకు పెంచామని తెలిపారు. కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ మత్స్యకారులు ప్రభుత్వ అధికారుల ఆదేశాలను పాటిస్తూ వేటకు వెళ్లాలన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, ఎస్ఐఎఫ్‌టీ ప్రిన్సిపల్ ఎస్.అంజలి, మత్స్యశాఖ జేడీ కృష్ణారావు, ఏడీ కె.కరుణాకరరావు, మత్స్యకార సహకార సంఘాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బలసాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ మత్స్య రకాలు, సాంకేతిక పరికరాలు, ఇతర అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శన ఏర్పాటుచేశారు.

మత్స్య సాంకేతికాభివృద్ధి సంస్థలో ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్యే కొండబాబు

ఫార్మా సదస్సు ప్రారంభం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు, వీసీ ప్రసాద్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకే స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీస్-ఐఎస్‌టి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే ఫార్మా ఫ్యూజన్-2కె25 వేడుకలు శుక్రవారం అలూమ్ని ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. ఉపకులపతి సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓఎస్‌డి డి.కోటేశ్వరరావు, స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ వి.కృష్ణమోహన్, ఐఎస్‌టి డైరెక్టర్ బీటీ.కృష్ణ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ హెచ్‌వోడీ బి.భవానీ తమ సూచనలు చేశారు. ఏయూ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ జి.గిరిజా శంకర్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.నాగమణిలు ఫార్మా రంగంలో వస్తున్న మార్పులు వివరించారు. విద్యార్థులకు పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ పోటీలు జరిగాయి.

నేడు మెప్మా ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)-నిపుణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ బి.ప్రియంవద తెలిపారు. పదోతరగతి, ఇంటర్, డిప్లొమా, బీటెక్, ఎంటెక్, డిగ్రీ, పీజీ, ఫార్మా, నర్సింగ్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని చెప్పారు. వివరాలకు 81212 12973 నంబరులో సంప్రదించాలని సూచించారు.

24న వికాస కార్యాలయంలో..

కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఈనెల 24న ఉదయం 9 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కంపెనీల్లో పోస్టుల భర్తీకి ముఖాముకి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని చెప్పారు. మరిన్ని వివరాలకు www.vikasa.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శిగా లక్ష్మి

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శిగా జి.లక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పార్వతీపురం మున్సిపాలిటీ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆమెకు మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-3గా పదోన్నతి కల్పించి ఇక్కడ నియమించారు.

పద్మశాలి అన్నసత్రం ధర్మకర్తగా పొన్నగంటి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తిరుపతిలోని భక్త మార్కండేయ పద్మశాలి అన్నసత్రం ధర్మకర్తగా కాకినాడకు చెందిన అఖిల భారత పద్మశాలి సంఘ కార్యదర్శి పొన్నగంటి సత్యనారాయణ నియమితులయ్యారు. శుక్రవారం తిరుపతిలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

ప్రతిభ కనబరిచి.. బహుమతులు పట్టి..

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ వెంకట్‌నగర్‌లోని శ్రీ భాస్కర్ టాలెంట్ స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం(స్పీచ్) పోటీలో ఎం.శర్వాణి(9వ తరగతి) ప్రథమ, కె.కరుణ్ కుమార్(7వ తరగతి) ద్వితీయ, కె.హబినవ్(8వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ఛైర్మన్ కె.వెంకట సుబ్బిరెడ్డి, డైరెక్టర్ కె.రత్నం, ప్రిన్సిపల్ ఈవీ అనురాధ, హెచ్‌ఎం ఏవీఎన్ మూర్తిలు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. షేక్ రేష్మా, టి.దేవిరమ్య, కె.సాయి పవన్‌కుమార్, ఎం.రమణి కుమారి పాల్గొన్నారు.

విజేతలతో ఛైర్మన్ కె.వెంకట సుబ్బిరెడ్డి, డైరెక్టర్ కె.రత్నం తదితరులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషిచేస్తున్నామని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు. నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మురుగు పారేదెలా..

గాంధీనగర్‌లోని పార్కు నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డులో మురుగు కాలువ వ్యర్థాలతో ఇలా మూసుకుపోయింది. దీనిపై సిబ్బందికి తెలియజేసినా చర్యలు లేవని స్థానికులు వాపోతున్నారు. మురుగంతా రోడ్డు మీదకు, ఇళ్ల ముందుకు చేరుతుందని వాపోతున్నారు. మురుగుపారేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, గాంధీనగర్

మలుపులో.. జర భద్రం!

కాకినాడ మధురానగర్‌లోని జనచైతన్య కాలనీకి వెళ్లే రహదారిలో ఓ వీధి మలుపు వద్ద కల్వర్టుపై స్లాబురాళ్లు శిథిలమయ్యాయి. చాలా కాలం నుంచి ఇదే పరిస్థితి ఉన్నా.. అధికారులు, సచివాలయం సిబ్బంది పట్టించుకోవడం లేదని, రాత్రి రాకపోకల సమయంలో ప్రమాదాలకు గురవుతున్నామని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. –న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

పగలే వెలుగులు..

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ శ్రీనగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి దీపం పట్టపగలే వెలుగుతూ దర్శనమిస్తోంది. గతకొంత కాలంగా ఇదే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ ధనం వృథా అవుతోందని వాపోతున్నారు. రాత్రి పూట వీధిదీపాలు వెలిగేలా, పగటి పూట వృథాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

నీరు.. వృథాగా పోవాల్సిందేనా..!

కాకినాడ జగన్నాథపురం వంతెన దిగువన వేంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని తాగునీరు వృథాగా పోతోంది. భూమి లోపల పైపులైను లీకేజీ కారణంగా గత రెండు నెలలుగా నీరు వృథాగా రోడ్డు పాలవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఆ మార్గంలో నీరు చేరవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు.
–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

మహారాజశ్రీ కాకినాడ 1వ అ॥
సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.34/2025

Between
Davadi Apparao, Proprietor of OM Enterprises, S/o Late Venkatarao, D.No.16-42-51, 5th Street, Sambamurthy Nagar, Kakinada ... Petitioner

And

1. Bajaj Finance Ltd., represented by its Manager, Branch Office, Door No.3/157, NVR Complex, Main Road, Opp: Apolo Hospital, Subhas Road, Kakinada
2. Tata Capital Ltd., Represented by its Manager, Branch Office, Door No.86-1-9, 2nd Floor, B.Square, Flat 36, J.N.Road, Rajahmundry
3. Piramil Finance Ltd., Represented by its Branch Manager, Branch office, Door No.6-3-46/1, 2nd floor, TGR Plaza, Dantuvari Street, Suryaraopeta, Kakinada
4. Aditya Birla Capital Ltd., LNT House, Represented by its Manager, Near : Care Homeopathy Clinic, Opp: Swetha Emporium, Nookalamma Street, Kakinada
5. EPI Money Pvt. Ltd., (Floxiloans com) Urmila Investments and Securities Pvt. Ltd., Represented by its Manager,Flat 502, 410, Sameeksha Spires Matrusri Nagar, Miyapur, Hyderabad
6. Veritas Finance Pvt. Ltd. Represented by its Manager, Door No. 13-1-52, Ward No.14, Main Road, Subhash Road, Kakinada.
7. SMFG India Ltd., Represented by its Manager, Door No.105/52, First Floor, Ramaraopeta, Kakinada
8. Ganasala Krupa, Door No.46-1-23, T.P.T.Colony, Behind SFS School, Seethammadara, Visakhapatnam
9. Sri Laxmi Srinivasa Rice & General Stores, Represented by its Proprietor Kalam Lazar Babu, S/o Raghava, D.No.4-3-2, Recharla Peta, Railway Gate, Ramakrishnaraopeta, Kakinada.
10. Tetali Chiranjeevi Reddy, Ramalayam Street, Anaprathi ...Respondents.

పై నెంబరు కేసులో పిటీషనరును Insolventగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పై నెంబరు కేసులో పైన తెలిపిన 1 to 10 రెస్పాండెంట్లుకు అభ్యంతరములు ఉన్నయెడల ది.03-12-2025 వ సం॥రం తేదీన పగలు గం.10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

అల్తాఫ్ మహమ్మద్
పిటీషనర్ తరపు అడ్వకేట్
సెల్: 98480 47860
కాకినాడ,
20-11-2025.

ఫిర్యాదుదారులతో సామరస్యంగా వ్యవహరించండి

మసీదు సెంటర్ (కాకినాడ): పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సామరస్యంగా వ్యవహరించాలని, వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. ఆయన శుక్రవారం కాకినాడ వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తులపై నిఘా ఉంచి ముందస్తుగా బైండోవర్ చేయించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. శాంతిభద్రతలను పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

నైపుణ్యాభివృద్ధి అధికారిగా గోపీకృష్ణ బాధ్యతల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా నియమితులైన ఎస్.గోపీకృష్ణ శుక్రవారం ఆ విభాగం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయం అసోసియేట్ మేనేజరుగా పనిచేస్తున్న ఆయనను ఇక్కడ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోపీకృష్ణ

ఆలయాల్లో పోలి పాడ్యమి పూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కార్తిక మాసం అనంతరం నగరంలోని ఆలయాల్లో శుక్రవారం పోలి పాడ్యమిని సందర్భంగా తెల్లవారు జామున కార్తిక దీపాలను వెలిగించిన భక్తులు, దీపాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం వీధిలోని పెద్ద శివాలయంలో తెల్లవారు జాము నుంచే మహిళలు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. భానుగుడి శివాలయం, రామారావుపేట, సూర్యారావుపేట, శ్రీనగర్, జగన్నాథపురం, సాంబమూర్తినగర్ తదితర ప్రాంతాల్లో పంచామృతాభిషేకాలు జరిగాయి.

పెద్ద శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

సత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఎన్ఎఫ్‌సిఎల్‌రోడ్డులోని సత్కళావాహినిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం బాలభవన్‌కు చెందిన సంగీత విద్యార్థుల భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. సత్కళావాహిని వ్యవస్థాపక కార్యదర్శి కృష్ణమాచార్యులు, నిత్యానందం, నాగమణి, తురగా సూర్యారావు, దివిజేంద్ర, కుంజికా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గీతాలు ఆలపిస్తున్న బాలభవన్ విద్యార్థులు

పేదలకు చీరలు, పండ్లు పంపిణీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: లయన్స్ ఇంటర్నేషనల్ సేవా యజ్ఞంలో భాగంగా లయన్స్‌క్లబ్ కాకినాడ, సఖిల ఆధ్వర్యంలో 100రోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. శ్రీరామ్‌నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ఏలూరి సౌమ్యశ్రీ ఆధ్వర్యంలో బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. పూర్వపు జిల్లా గవర్నర్ బాదం బాలకృష్ణ, దేవత పుత్రరావు, దారా సునీత, కార్యదర్శి సావిత్రి, కోశాధికారి రమణి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆర్థిక మండలి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా శ్రీధర్

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి(ఎస్ఈజెడ్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎల్ఏ)గా ఎన్.శ్రీధర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగిస్తూ శుక్రవారం కలెక్టర్ షాన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు కేఎస్ఈజడ్ ఎస్‌డీసీ(ఎఫ్ఏసీ)గా జిల్లా సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పి.వేణుగోపాలరావు వ్యవహరించారు. ఆయన బదిలీ కావడంతో ఆ స్థానంలో కాకినాడ జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్‌ను నియమించారు. గతంలో ఇక్కడ ఎస్‌డీసీగా పనిచేసిన రామలక్ష్మి బదిలీ అయిన తర్వాత ఇప్పటికీ పూర్తి స్థాయి అధికారిని ప్రభుత్వం నియమించలేదు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సర్వం సిద్ధం

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వేదిక కానుంది. అంతర జిల్లాల ఖోఖో ఛాంపియన్‌షిప్-2025 పోటీలు అండర్-17 బాలురు విభాగంలో ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 180 మంది బాలురు, జట్టు మేనేజర్లు, కోచ్‌లు మొత్తం 30 మంది, 40 మంది స్థానిక అధికారులు హాజరుకానున్నారు. ఇప్పటికే ఖోఖో కోర్టుల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. 20 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్గనైజింగ్ కమిటీలో నిమగ్నమై పోటీలు విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నారు.

డీఎస్ఏలో ఖోఖో కోర్టు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

క్రీడాకారులకు వసతి కల్పన..

ఖోఖో క్రీడాకారులకు స్థానిక రమణయ్యపేట మున్సిపల్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, గొడారిగుంట మున్సిపల్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల్లో వసతి, భోజన ఏర్పాట్లు చేశారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే కొంత మంది నగరానికి చేరుకున్నారు. వసతిగృహాల నుంచి క్రీడాకారులను డీఎస్ఏ మైదానానికి తరలించడానికి వాహనాలు సిద్ధం చేశారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, పి.సుధారాణి తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఒకటో పట్టణ ట్రాఫిక్ సీఐ ఎన్.రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం తదితర అంశాలను విద్యార్థినులకు వివరించారు. టోల్ ఫ్రీ నంబర్లతోపాటు పలు సూచనలు చేశారు. కోఆర్డినేటర్లు పి.లీన, జి.పావనిదేవి, ఎ.స్వామి తదితరులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మమ్మల్ని ప్రేమ, అనురాగ ఆప్యాయతలతో పెంచి, మా భవితకు బంగారు బాటలు వేసిన మా ఇంటి ఇలవేల్పు శ్రీమతి ముమ్మిడి కామేశ్వరి గారు మమ్మల్ని విడిచి దైవ సన్నిధిని చేరినారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయాలతో...
కుమారులు: ముమ్మిడి సోమరాజు కోడళ్లు: కృష్ణవేణి
ముమ్మిడి శ్రీనివాసరావు - శ్రీలక్ష్మి
కుమార్తె: బండి పద్మావతి అల్లుడు: లక్ష్మణరావు
మనుమలు: బండి శారద, పావనికృష్ణవేణి, ముమ్మిడి చరణ్ తేజ, హనీషా, లలిత్ గుహన్ అభయ రామ్
మరియు బంధుమిత్రులు
శ్రీమతి ముమ్మిడి కామేశ్వరి గారు
W/o ఆదినారాయణ గారు (లేటు)
జననం: 12-06-1955 మరణం: 12-11-2025
పెద్దకార్యం: ది.22-11-2025 శనివారం, కాకినాడ, అశోక్‌నగర్, ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర మా స్వగృహము నందు జరుగును. సెల్: 99511 32999

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
Apollo HOSPITALS
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
కాకినాడ లో
22 నవంబర్ 2025 | 9 AM - 12 Noon
డా ఎం.వి. రమణరావు హాస్పిటల్, రామారావు పేట.
23 నవంబర్ 2025 | 2:30 PM - 6 PM
సన్ రైజ్ హాస్పిటల్, భానుగుడి జంక్షన్.

ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
డా. సోమశేఖర్ రెడ్డి
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
MBBS, MS (Orthopaedic), MCh (Orthopaedic)
• తుంటి, మోకాలు, భుజం మొదలైన కీళ్ల మార్పిడి
• మోకాళ్ళ సమస్యలు • మోకాలు, భుజం యొక్క ఆర్థోస్కోపీ ఆపరేషన్లు అవసరమైనవారు.
• అత్యాధునిక రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయబడును.
అపాయింట్మెంట్ కొరకు: +91 8074 936 811

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

మరింత సమర్థంగా పోలీసుల పనితీరు

మాట్లాడుతున్న ఎస్పీ బిందుమాధవ్

సర్పవరం: కాకినాడ గ్రామీణ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు బాగుంది, మరింత సమర్థవంతంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించామని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. శుక్రవారం కాకినాడ సర్పవరం జంక్షన్‌లోని గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో రికార్డులను జిల్లా తనిఖీ చేశారు. సీఐ చైతన్యకృష్ణ, ఎస్సైలు సునీత, సత్యనారాయణరెడ్డి, వీరబాబు, గణేష్‌కుమార్, మోహన్, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనాన్ని గత ప్రభుత్వం దెబ్బతీసింది : వర్మ

పిఠాపురం: వైకాపా హయాంలో తీసుకొచ్చిన కాలుష్య కారక పరిశ్రమలతో మత్స్యకారుల జీవనం దెబ్బతిందని మాజీ ఎమ్మెల్యే వర్మ ఆరోపించారు. శుక్రవారం పిఠాపురంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం నిర్వహించారు. ✦ **తాళ్లరేవు:** మండల తెదేపా అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, త్రిమూర్తులు ఆధ్వర్యంలో తాళ్లరేవులో అగ్నికుల క్షత్రియ నాయకులు పొన్నమండ రామలక్ష్మి, కామాడి మాతరాజు, లంకే నూకరాజు, రత్నా కామేశ్వరరావును సత్కరించారు.

కేకు కోస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పారిశుద్ధ్యంతో ఆరోగ్యం

గొల్లప్రోలు: సంపూర్ణ పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. గొల్లప్రోలులో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను శుక్రవారం తనిఖీ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం నుంచి ఏలేరు బల్లకట్టు వరకూ శుభ్రం చేయించారు. పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమసమాజమే లక్ష్యం

కొత్తపల్లి: మనుషులంతా సమానంగా బతకాలని, వివక్ష లేని సమసమాజం కావాలని పోరాడి అనేక మంది ప్రాణాలు త్యాగం చేశారని రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. చండ్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా కొత్తపల్లిలో శుక్రవారం సంస్మరణ సభ నిర్వహించి నివాళి అర్పించారు. రాజబాబు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రబీ సాగుకు సన్నద్ధమిలా..

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల్లో పది రోజులుగా ఖరీఫ్ వరి కోతలు సాగుతున్నాయి. ఇప్పటి వరకు 40 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయాధికారులు రైతులను రబీ సాగుకు సిద్ధం చేస్తున్నారు. సాగు విస్తీర్ణానికి అనుగుణంగా విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. మరో పక్క నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేసేందుకు డీలర్లతో సమావేశాలు కూడా నిర్వహించారు. ఏలేరు, పీబీసీ నుంచి సాగునీరందించేలా జలవనరులశాఖ సమన్వయంతో ముందుకెళ్తామని పిఠాపురం ఏడీఏ పి.స్వాతి 'న్యూస్‌టుడే'కు వివరించారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

సాగు విస్తీర్ణం..

మూడు నియోజకవర్గాల పరిధిలో ఖరీఫ్‌తో పోల్చితే రబీ సాగు విస్తీర్ణం తగ్గుతుంది. మెట్ట ప్రాంతాలు, సాగునీటి ఇబ్బందులు ఉండే శివారు పొలాల్లో రైతులు ఉద్యాన పంటలకు వెళ్తారు. పిఠాపురంలో 18 వేల హెక్టార్లు, పెద్దాపురంలో 13 వేల హెక్టార్లు, కాకినాడ గ్రామీణంలో 8 వేల హెక్టార్లలో పంటలు వేస్తారని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. డిసెంబరు మొదటి, రెండో వారానికే నాట్లు పూర్తి చేసేలా సన్నద్ధం చేస్తున్నాం. పంట వేసిన తరువాత ఈ-క్రాప్ చేయించుకోవాలి.

కొత్తపల్లిలో నారుమడి దమ్ము చేస్తున్న రైతు

స్వల్పకాలిక రకాలు మేలు..

రైతులు రబీలో స్వల్పకాలిక విత్తనాలే ఎంచుకునేలా వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఖరీఫ్ పంట కాలం 136 రోజులు కాగా, రబీలో 125 రోజులకే పంట వచ్చే విత్తనాలు వేసుకుంటే.. కాలువలకు నీరు ఆపే సమయానికి సాగు పూర్తవ్వాలని చెబుతున్నారు. దాంతో రైతులు మూడో పంటగా అపరాలకు వెళ్లొచ్చు.

విత్తన రకాలు..

ఎంటీయూ 1426, 1293, ఆర్ ఎన్ఆర్ 15048 రకాల వరి వంగడాలు వేయాలని సూచిస్తున్నారు. రైతులు మాత్రం సన్నరకాలైన సాధన, పీఆర్ 126తో పాటు బొండాల వేసే ఆలోచనలో ఉన్నారు. మెట్ట రైతులు అపరాలకు వెళ్లే అవకాశం ఉంది. వారు డిసెంబరు 15 నాటికే విత్తనాలు చల్లుకోవడం మంచిది. నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా ముందు నుంచే అడ్డుకట్ట వేస్తున్నారు. ఇటీవలే జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ నియోజకవర్గాల వారీగా ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లతో సమావేశం నిర్వహించారు.

నేడు మహారాణి వర్ధంతి

పెద్దాపురం: పెద్దాపురం మహారాణి వర్ధంతిని శనివారం సత్రం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణాధికారి కట్టా జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్ర, అన్నదానం నిర్వహిస్తామన్నారు.

రైల్వేకల్యాణ మండపంలో గ్రీవెన్స్

సామర్లకోట: సామర్లకోట రైల్వేకల్యాణ మండపంలో శుక్రవారం స్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్, వైద్య శిబిరం నిర్వహించారు. గ్రీవెన్స్‌కు వివిధ సమస్యలపై 105 అర్జీలు రాగా వాటిలో 90 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి మిగతా 15 సమస్యలను విజయవాడలోని కార్యాలయానికి బదిలీ చేశారు. అధికారులు ఏపీవో మల్లీశ్వరి, సెక్షన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, శ్రీవిద్య, శేషగిరిరావు, మునిసుదీప్‌రెడ్డి పాల్గొన్నారు. వైద్య శిబిరానికి 55 మంది వచ్చి డాక్టర్ సునీల్‌కుమార్ వద్ద సేవలు పొందారు.

సిమెంటు దారుల ప్రారంభం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలోని 13, 26వ వార్డుల్లో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.55 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను శుక్రవారం ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు. అనంతరం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజుతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు. పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆవరణ స్వచ్ఛం.. ఆదాయం తథ్యం

గొల్లప్రోలు: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో పాటు పన్నుల వసూలుపై సిబ్బంది దృష్టి పెట్టాలని ఎంపీడీవో సలాట్‌రాజు సిబ్బందిని ఆదేశించారు. దుర్గాడలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్‌గార్డులకు మండల స్థాయి శిక్షణ తరగతులు శుక్రవారం నిర్వహించారు. ✦ **కరప:** ఎంపీడీవో శ్రీనివాస్ కరపలో శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మండల పరిషత్తు కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన కల్పించారు.

కళాకారులకు సన్మానం

గొల్లప్రోలు: తాటిపర్తిలో కార్తిక మాసం అంతా నగర సంకీర్తన నిర్వహించిన భజన కళాకారులను శుక్రవారం గ్రామస్థులు సన్మానించారు. బండారు వీధి రామాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరభద్రం, రామారావు, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. గొల్లప్రోలులో కడారి రాంబాబు ఆధ్వర్యంలో చిన్నారులతో నిర్వహించిన నగర సంకీర్తన శుక్రవారంతో ముగిసింది.

యాదవ సంఘ ఐక్యతకు కమిటీ

పిఠాపురం: యాదవుల ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఆ సంఘ నాయకులు అన్నారు. శుక్రవారం పిఠాపురం ఆర్ఆర్ పార్కులో సమన్వయకర్తల సమావేశం జరిగింది. డిసెంబరు 14న నూతన కమిటీ ఎన్నికకు సమావేశం జరుగుతుందని, పట్టణంలోని ప్రతిఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. లోవరాజు, రామకృష్ణ, ప్రసాద్, సతీష్, కిషోర్, శ్రీనివాస్, నాగసురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వాసవిక్లబ్ సేవలు

తాళ్లరేవు: పేదలకు సేవ చేయడమే లక్ష్యమని వాసవిక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. తాళ్లరేవు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ గుడ్‌విల్ విజిట్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కేశవపురం భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయానికి వాటర్‌ట్యాంకు, మానసిక దివ్యాంగులకు దుప్పట్లు, రత్నావారిపేట ప్రాథమిక పాఠశాలకు మిక్సీ బహూకరించారు.

భక్తితో సత్యవ్రతాలు

పెదపూడి: పెదపూడి సత్యసాయి సేవా కేంద్రంలో శుక్రవారం సత్యసాయి సత్య వ్రతాలు నిర్వహించారు. అచ్యుతాపురత్రయం, సంపర, కైకవోలు, ఇతర గ్రామాల నుంచి భక్తులు విచ్చేశారు. ఆధ్యాత్మిక గురువు బొడ్డు హరికృష్ణ పర్యవేక్షించారు. కాకినాడ సత్యసాయి సేవా కేంద్రం అధ్యక్షుడు యాళ్లగడ్డ గోవిందరాజులు, సేవకులు ఏర్పాట్లు చేశారు.

ఉత్సవాలకు బందోబస్తు

గొల్లప్రోలు: తాటిపర్తి, మల్లవరం ఆలయాల్లో ఈ నెల 26 నుంచి జరిగే షష్టి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆ గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. వాహనాల పార్కింగ్‌కు స్థలాలను గుర్తించారు. ఆలయకమిటీ ఛైర్మన్లు బస్వారెడ్డి, సత్యనారాయణలతో సమీక్షించారు. ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

శివయ్యకు పూజలు.. పరవశించే భక్తులు

సామర్లకోట: భీమేశ్వరుడు

పిఠాపురం: రథోత్సవం

పిఠాపురం: పుష్కరిణి వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సర్పవరం నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో సందడి

ఉండూరులో అభిషేకేశ్వరస్వామి

సామర్లకోట: కార్తిక మాస ముగింపు, పోలి పాడ్యమిని పురస్కరించుకుని జిల్లా అంతటా ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామర్లకోట భీమేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ చేశారు. భారీ క్యూలైన్లు ఉండటంతో వీవీఐపీ దర్శనాల గేటువద్ద తోపులాట జరిగింది. ✦ **పిఠాపురం:** పిఠాపురంలో శివ స్వాముల నగరోత్సవం వైభవంగా జరిగింది. ✦ **సర్పవరం:** కాకినాడ అర్బన్ ఆర్టీసీకాలనీ, కాకినాడ గ్రామీణ తూరంగి, సర్పవరం, తిమ్మాపురం, రమణయ్యపేట తదితర గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ✦ **సామర్లకోట గ్రామీణం:** ఉండూరు అభిషేకేశ్వరస్వామి ఆలయంలో, కాపవరం, వేట్లపాలెం, జి.మేడపాడు, పెద్దబ్రహ్మదేవం తదితర గ్రామాల్లోని రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో అభిషేకాలు చేశారు. ✦ **పిఠాపురం:** పాదగయ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. మహిళలు, యువతులు పుష్కరిణి వద్ద దీపాలు వెలిగించారు. ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ✦ **గొల్లప్రోలు:** తాటిపర్తిలోని అపర్ణాదేవి ఆలయ కోనేరులో మహిళలు దీపాలు వదిలారు. దుర్గాడ శివాలయంలో ఏకాదశ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. చేబ్రోలు, గొల్లప్రోలు శివాలయాల్లో దీపార్చన చేశారు. వన్నెపూడి, చెందుర్తి, కొడవలిలో పోలి పాడ్యమి పూజలు నిర్వహించారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

గొల్లప్రోలు: అల్పపీడనం కారణంగా అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రామ్‌కుమార్, ఏవో సత్యనారాయణ కోరారు. గొల్లప్రోలులో సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు.

ఉపకార వేతనాలకు పరీక్ష

పిఠాపురం: పట్టణ పరిసర ప్రాంతాల్లో 5, 6, 7, 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉపకార వేతనాలు పొందటానికి ఈ నెల 23న ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్ డైరెక్టర్ సీహెచ్ విజయప్రకాష్ తెలిపారు. పరీక్ష ఆ రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12, 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రామారావుపేటలోని శ్రీప్రకాష్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నామన్నారు. మార్కుల ఆధారంగా తమ స్కూల్‌లో చదువుకోవడానికి 100 శాతం ఫీజు రాయితీ ఉంటుందన్నారు.

అతిథి గృహమా.. అధ్వానమా..!

పెద్దాపురం పట్టణంలోని ర.భ.శాఖ అతిథి గృహ సముదాయ ఆవరణ పిచ్చిమొక్కలతో అధ్వానంగా తయారైంది. ప్రవేశం నుంచి లోపలికి వెళ్లే మార్గం, వెనుక భాగంలో పిచ్చిమొక్కలు విస్తారంగా పెరిగిపోయి పాములు సంచరిస్తున్నాయి. 'స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర'లోనూ శుభ్రం చేయడం లేదు. డీఈఈ రాఘవరావు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పెద్దాపురం**

ప్రయాణం.. ప్రమాదం

గొల్లప్రోలు మండలం కొడవలి శివారున పోలవరం కాలువపై రక్షణ గోడలు లేకపోవడంతో పాటు ఇనుప ఊచలు వంతెనపైకి వంగి ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక్కడి బౌద్ధారామానికి, పొలాలకు నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రమాదం జరక్కముందే రక్షణ గోడలు నిర్మించాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

ప్రజారోగ్యం పొగచూరుతోంది..

కరప మండలం గొడ్డటిపాలెంలో రహదారి పక్కన చెత్తను కాల్చివేస్తుండడంతో ఆ పొగ నుంచి వచ్చే విషవాయువులతో ప్రజలు అనారోగ్యాల బారిన పడాల్సివస్తోంది. ఇంటింటా సేకరించిందంతా రహదారుల పక్కనే పోగేయడంపై మండిపడుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుకు చెప్పగా చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కరప**

తీరు.. పేరు మారాయ్..

వైకాపా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన రైతుభరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సేవా కేంద్రాలుగా మార్చింది. ప్రభుత్వం మారి ఏడాదిన్నర గడుస్తున్నా కొమరగిరిలో నేటికీ రైతుభరోసా కేంద్రంగానే ఉంచారు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 15న 'పేరు.. తీరు మారలే' శీర్షికతో చిత్ర కథనం రాగా అధికారులు బోర్డు మార్చారు. **- న్యూస్‌టుడే, కొత్తపల్లి**

విద్యార్థులకు క్రీడా పోటీలు

తలపడుతున్న గాడిమొగ, లక్ష్మీపతిపురం జట్లు

తాళ్లరేవు: లక్ష్మీపతిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రిలయన్స్ చిల్డ్రన్ ఉత్సవం-2025 కార్యక్రమాన్ని సర్పంచి గోవలక్ష్మి, విద్యాకమిటీ ఛైర్మన్ శివ, ప్రధానోపాధ్యాయుడు గోవిందరాజు, గ్రామపెద్దలు శుక్రవారం ప్రారంభించారు. చినవలసల, లక్ష్మీపతిపురం, పెదవలసల, గాడిమొగ, భైరవపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫోక్ డ్యాన్సుల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు గాడిమొగ రిలయన్స్ కంపెనీ సీఎస్ఆర్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం, ఉపసర్పంచి కొక్కిలిగడ్డ లోకేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లాడి వరదరాజు, అంగాడి తాతారావు బహుమతులు అందజేశారు.

పేరు మార్పు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, పెద్దాపురం పట్టణం, పెద్దాపురం గౌరీకోనేరు వీధికి చెందిన సుందరపల్లి రత్నం, W/o వేమగిరి వీరవెంకటరమణ. నా యొక్క ఆధార్ కార్డులో సుందరపల్లి రత్నకుమారి అని తప్పుగా నమోదు కాబడినది. నా అసలు పేరు సుందరపల్లి రత్నం అని తెలియజేయుచున్నాను.

D/o సుందరపల్లి నందీశ్వరరావు
D.No.18-5-169, గౌరీకోనేరు కాలనీ, పెద్దాపురం

ఏజీపీగా శ్రీరామచంద్రమూర్తి

పిఠాపురం: పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సహాయ ప్రభుత్వ ప్లీడరు(ఏజీపీ)గా కొత్తపల్లి మండలం యండపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది పంద్రవాడ వెంకట శ్రీరామచంద్రమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ తదితరులు అభినందించారు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE 1st ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No.88/2024 in O.S.No.50/2024

Between:
Medapati Ramachandra Reddy ...DHr
and
Medisetty Sattibabu ...JDr

పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDr తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్తేహార్లు షరతులకు లోబడి ది.12-12-2025 తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: Previously East Godavari District, Presently Kakinada District, Pedapudi Mandal, Biccavolu Sub-Registrar Office, Pyna Village Panchayati area, Pyna Village, Document No.2855/2023, S.No.43, Block No.2 an extent of 161 sq.yds. or 135.24 sq.mtrs. in which old D.No.2-92, present Asst. No.189, Present D.No.2-189 RCC Dabha house within the following boundaries:

East: Ft. 31.06 mtrs. 0.955 - Road, **West:** Ft. 25.06 mtrs. 0.773 - Site of Dangeti Veerraju, **North:** Ft. 51.00 mtrs. 0.1547 - Sandhu margam of this schedule property and site of Mattaparthi Tatayya, **South:** Ft. 51.00 mtrs. 0.1547 - Site of Datla Rajubabu.

Within the above boundaries an extent of 161 sq.yds. in which RCC Dabha House with all kinds of easementary rights etc.

DHr Value: Rs. 8,00,000/-
Amin's Value: Rs.32,00,000/-, JDr Value: Not given

నల్లమిల్లి వెంకట ప్రసాద్‌రెడ్డి
అడ్వకేట్, డో.నెం.13-192, ఎల్.ఎన్.పురం
గొల్లలమామిడాడ, సెల్: 9490904444

చదువు మానేసిన విద్యార్థులకు అవగాహన

పెదపూడి: పిల్లలు అందరూ బడిలో చేరాలని జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ఎన్.రాంబాబు సూచించారు. శుక్రవారం కరకుదురులో 10వ తరగతి తప్పి, చదువు మానేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, అవగాహన కల్పించారు.

వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

పెదపూడి: సంపద కేంద్రాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి సూచించారు. శుక్రవారం పెదపూడి సంపద కేంద్రం వద్ద గ్రీన్ అంబాసిడర్లకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు.

ఉత్తమ ఆక్వా రైతుగా సత్యనారాయణ

కాజులూరు: మండల ఉత్తమ ఆక్వా రైతుగా కాజులూరుకు చెందిన వట్టూరి వీరవెంకట సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం కాకినాడలో అవార్డును కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్యే కొండబాబు చేతులమీదుగా అందుకున్నారు.

కార్తిక మహాన్నదానం

పెద్దాపురం: కార్తిక మాసం ముగింపు నేపథ్యంలో శుక్రవారం శివాలయం వద్ద పట్టణానికి చెందిన శివాలయ భక్త బృందం ఆధ్వర్యంలో మహాన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పురపాలిక మాజీ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు, తెదేపా నాయకుడు రంగనాగ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి తరలివచ్చిన భక్తులు

అ వీ ఇ వీ అ న్నీ

నవోదయలో వ్యక్తిత్వ వికాసం

పెద్దాపురం: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో చదువుతున్న విభిన్న ప్రతిభావంతులకు శుక్రవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక వైద్యుడు సురేష్ హాజరై విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సామర్లకోట గ్రామీణం: కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కాకినాడ, కాకినాడ గ్రామీణం, పిఠాపురం నియోజకవర్గాలకు చెందిన 6 కుటుంబాలకు రూ.12.81 లక్షల చెక్కులను అందజేశారు. లక్ష్మణమూర్తి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మకు స్వర్ణ పుష్పార్చన

పెద్దాపురం: పెద్దాపురం మరిడమ్మకు శుక్రవారం స్వర్ణ, రజత పుష్పాలతో అర్చనలు నిర్వహించారు. ఆలయ ఏసీ విజయలక్ష్మి, వేదపండితులు వేంకటశాస్త్రి, ప్రసాదశర్మ పాల్గొన్నారు.

కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం

పిఠాపురం: రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతానికి శ్రమించిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించే విధంగా తమ అధినేత పవన్‌కల్యాణ్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పిఠాపురంలో జనసేన పట్టణ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఒకటి నుంచి 30 వార్డులకు చెందిన కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకుని, వారి ఫోన్ నంబర్లు సేకరించారు. ఫైవ్‌మెన్ కమిటీ నాయకులు దొరబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన పలువురితో ఉదయ్, రామస్వామి ప్రతిజ్ఞ చేయించారు.

బీరు సీసాతో దాడిచేసిన వ్యక్తికి జైలు

గొల్లప్రోలు: బీరు సీసాతో దాడి చేసి వెంకటేష్ అనే వ్యక్తిని గాయపరిచిన కేసులో గొల్లప్రోలు మండలం చెందుర్తి శివారు కొత్త వజ్రకూటానికి చెందిన పిల్లా సూరిబాబుకు శిక్ష పడింది. ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సూరిబాబుకు 10 రోజుల జైలుశిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ పిఠాపురం అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వెంకటఅపర్ణ శుక్రవారం తీర్పు చెప్పారు.

ఎంపీ ప్రజాదర్బార్‌కు 20 అర్జీలు

సామర్లకోట గ్రామీణం: కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై 20 మంది అర్జీలు ఇవ్వగా వాటిలో 8 వెంటనే పరిష్కరించామని, మిగిలినవి ఆయా శాఖలకు పంపినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జి లక్ష్మణమూర్తి తెలిపారు.

హమ్మయ్య మంటలార్పారు..

గొల్లప్రోలు: గొల్లప్రోలు పోలీసు స్టేషన్ ఎదురుగా ఎస్సీపేటకు వెళ్లే మార్గంలో రోడ్డుపక్కన చెత్తకు ఎవరో నిప్పంటించడంతో ఎగసిన మంటను అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం ఆర్పేశారు.

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఉప్పాడ వద్ద సముద్రంలో చేప పిల్లలు వదులుతున్న ఎంపీ తదితరులు

కొత్తపల్లి, సర్పవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉప్పాడ చేపలరేవులో సముద్రంలోకి చేప పిల్లలను వదిలారు. కాకినాడ, ఉప్పాడ తీరంలో 50 వేల పండుగప్ప జాతి చేప పిల్లలను సముద్రంలో వేశామన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ పద్మశ్రీ, మత్స్యశాఖ డీడీ కృష్ణారావు, జ్యోతుల శ్రీనివాస్, గంటా విజయ్‌కుమార్, నక్కా మణికంఠ, దావీదు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్ వద్ద సముద్రంలో 50 వేల చేప పిల్లల్ని వదిలే కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీలు పద్మశ్రీ, రాజశేఖరం, అధికారులు పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకు కేంద్రం నుంచి రూ.90 కోట్లు తెస్తామన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మమ్మల్ని ప్రేమ, అనురాగ ఆప్యాయతలతో పెంచి, మా భవితకు బంగారు బాటలు వేసిన మా ఇంటి ఇలవేల్పు **శ్రీమతి ముమ్మిడి కామేశ్వరి** గారు మమ్మల్ని విడిచి దైవ సన్నిధిని చేరినారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయాలతో...

కుమారులు: ముమ్మిడి సోమరాజు కోడళ్లు: కృష్ణవేణి
ముమ్మిడి శ్రీనివాసరావు - శ్రీలక్ష్మి
కుమార్తె: బండి పద్మావతి అల్లుడు: లక్ష్మణరావు
మనుమలు: బండి శారద, పావనికృష్ణవేణి,
ముమ్మిడి చరణ్ తేజ, హసీషా, లలిత్ గుహన్ అభయ్ రామ్
మరియు బంధుమిత్రులు

శ్రీమతి ముమ్మిడి కామేశ్వరి గారు
W/o ఆదినారాయణ గారు (లేటు)
జననం: 12-06-1955 మరణం: 12-11-2025

పెద్దకార్యం: ది.22-11-2025 శనివారం, కాకినాడ, అశోక్‌నగర్, ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర మా స్వగృహము నందు జరుగును. సెల్: 99511 32999

శ్రద్ధాంజలి

మమతానురాగాలకు, ప్రేమానుబంధాలకు మారుపేరుగా నిలిచి, ఉన్నతమైన వ్యక్తిత్వంతో జీవించి, మా అందరి హృదయాలలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్న మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : శ్రీమతి సిరిపురపు లక్ష్మి

కుమారుడు - కోడలు
సిరిపురపు శివశంకర్ - రేవతి
కుమార్తె - అల్లుడు
కూండ్రపు నళినీదేవి - నరేష్
మనుమలు: ఆద్విక్, యువాంశ్, అక్షజ్
మనుమరాలు: త్రివిక వాఘేశ్వరి
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ సిరిపురపు తాతారావు గారు
మరణం: 04-11-2025
పెద్దాపురం

పెద్దకార్యం: ది. 22-11-2025 స్థిరవారం పెద్దాపురం, గ్రంధివారి వీధిలో మా స్వగృహమునందు జరుగును.

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

సమస్యల పరిష్కారానికి సహకరించాలి

రౌతులపూడి: ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డిని మండల నాయకులు శుక్రవారం కొనిపాలెంలో కలిశారు. ఉపప్రణాళికా ప్రాంతంలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. తెదేపా నాయకుడు ఈగల సత్తిబాబు, ఆదివాసీ విద్యార్థి నాయకుడు పోలోజు వరహాలు, సూరిబాబు, తదితరులు ఆయన్ను సత్కరించారు.

పైపులైనుకు మరమ్మతులు

జగ్గంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన జగ్గంపేట ఎస్సీకాలనీలో పైపులైనుకు లీకులు ఏర్పడి నీరు వృథాగాపోతోంది. దీనిపై 'నీటి వృథా అరికట్టరూ..' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పైపులైనుకు మరమ్మతులు చేపట్టి నీటివృథాను అరికట్టి సమస్యను పరిష్కరించారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ఏలేశ్వరం: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరవని ఎంపీడీవో రవికుమార్ వర్మ అన్నారు. యర్రవరంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. కాలువల్లో పూడిక తీశారు. అన్ని గ్రామాల సిబ్బందిని తెచ్చి పనులు చేయించారు. శుభ్రత ఆవశ్యకత ర్యాలీని ఎంపీపీ బుజ్జి ప్రారంభించారు. డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, సర్పంచి అప్పలరాజు, నాయకులు పాల్గొన్నారు.

యర్రవరం ర్యాలీలో అధికారులు, కార్మికులు

పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడండి

మంత్రి భరత్‌ను కలిసిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి టీజీ భరత్‌ను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న వనరులు, వసతులను మంత్రికి నివేదించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

నిస్వార్థ సేవలకు పార్టీలో గుర్తింపు

తుని గ్రామీణం, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: నిస్వార్థసేవలు అందించిన వారికి తెదేపా గుర్తింపు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తుందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాష్ట్ర [illegible] వైస్ ఛైర్మన్ కొమ్మల కన్నబాబు శుక్రవారం మండలంలోని తేటగుంట పార్టీ కార్యాలయంలో యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులు యనమల రాజేష్, మోతుకూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జగ్గంపేట, పెద్దాపురం ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్‌లను కలిసి సత్కరించారు.

యనమలను కలిసిన కన్నబాబు, తదితరులు

నిత్యావసరాల అందజేత

శంఖవరం: మండపం పంచాయతీ పరిధిలోని గౌరంపేట గ్రామానికి చెందిన రాజ్యలక్ష్మి కుటుంబానికి శుక్రవారం ఓం ఫౌండేషన్ తరపున నిత్యావసరాలు అందించారు. ఇటీవల తుపాను సమయంలో ఆమె ఇల్లు కూలిపోవడంతో సుర్ల శ్రీనివాస్, ఆవాల ప్రసాద్, శ్రీను, నూకరాజు తదితరులు సాయం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

వీధి దీపాలు ఏర్పాటుచేయాలి

సమస్య : మర్రివీడు గ్రామంలోని పలు వార్డుల్లో వీధి దీపాలు వెలగడంలేదు. గ్రామంలో పాముల బెడద ఉంది. వెంటనే వీధిదీపాలు అమర్చాలి.

- రామారావు, మర్రివీడు.

సమాధానం : వార్డుల్లో పర్యటించి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం.

రహదారిపై చెత్త తొలగించారు

సమస్య: నీలాద్రిరావుపేట గ్రామంలో రహదారిపై చెత్త,చెదారం వేస్తున్నారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంటుంది. **- సురేష్ నీలాద్రిరావుపేట**

సమాధానం : రహదారిపై ఉన్న చెత్త,చెదారంను తొలగించాలని పారిశుధ్య సిబ్బంది తెలియజేశాం.

- వీరేంద్ర, పంచాయతీ కార్యదర్శి, నీలాద్రిరావుపేట

- న్యూస్‌టుడే, ఏలేశ్వరం

ఉపాధి లెక్క.. తేలింది పక్కా

19,437 మంది పేర్లు తొలగింపునకు చర్యలు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం.

'ఉపాధి' పథకం ప్రక్షాళనకు అధికారులు చర్యలు చేపట్టారు. సాంకేతికతను అనుసంధానం చేయడం ద్వారా పక్కదారి పడుతున్న నిధులకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. లెక్కకు మించి జాబ్‌కార్డులను మంజూరు చేయడం ద్వారా జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి ఉపాధి శ్రామికుడికి ఈ-కేవైసీ నమోదు చేయడం ద్వారా వెలుగు చూసిన వారి పేర్లు తొలగించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

చెరువులో పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి శ్రామికులు

తుని నియోజకవర్గంలో..

నియోజకవర్గంలోని తుని, తొండంగి, కోటనందూరు మండలాల పరిధిలోని సుమారు 76,164 మంది ఉపాధి శ్రామికులుగా నమోదయ్యారు. అయితే వీరికి ఈ-కేవైసీ నమోదు చేసే కార్యక్రమాన్ని గత నెల రోజులుగా నిర్వహించడంతో కేవలం 56.727 మంది మాత్రమే అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. దీంతో మిగిలిన సుమారు 19,437 మంది శ్రామికుల పేర్లను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వీరిలో చనిపోయిన వారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, పేర్లు నమోదు చేయించుకున్నప్పటికీ కనీసం ఒక్కసారి కూడా పనులకు రానివారు, డబుల్ ఎంట్రీలు, ఇతరులు ఇలా మొత్తం సుమారు 19 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించారు.

మూడు మండలాల్లోని కూలీల వివరాలివీ..

మండలం	శ్రామికుల సంఖ్య	ఈకేవైసీ నమోదు	తొలగింపు
తుని	32,558	26,674	5,883
కోటనందూరు	22,912	16,416	5,596
తొండంగి	21,594	13,636	7,958

అభ్యంతరాలు గ్రామ సభలో తెలియజేయాలి

ఉపాధి శ్రామికుల గుర్తింపు చర్యలు చేపట్టాం. ఈ-కేవైసీకి హాజరుకానివారి పేర్లు తొలగింపునకు చర్యలు చేపట్టాం. నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలో శనివారం నిర్వహించే గ్రామ సభల్లో అభ్యంతరాలు తెలియజేయాల్సిందిగా సూచిస్తున్నాం.

- సాయినవీన్, ఎంపీడీవో, తుని మండలం

జగ్గంపేటలో పచ్చదనం కార్యక్రమంలో డీఎల్‌పీవో బాలామణి

చెత్తను సమూలంగా ఉద్ఛేద్దాం

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం : నివాస ప్రాంతాల్లో చెత్తను సమూలంగా తుడిచేద్దాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని డీఎల్‌పీవో బాలామణి అన్నారు. మండల కేంద్రమైన జగ్గంపేట మంచినీటి చెరువుగట్టుపై పేరుకుపోయిన చెత్తను ఒకేరోజు 108 మంది కార్మికులు తొలగింపు చర్యలు చేపట్టారు. డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం: ఎమ్మెల్యే

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రావులమ్మనగర్‌లో క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించగా నియోజకవర్గంలో పలువురు 20 వినతులు, ఫిర్యాదులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర టీమ్ ద్వారా నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎంసీ ఛైర్మన్ అడపా భరత్, నాయకులు ఎస్వీయస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, జనపరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

పాడ్యమి దీపం..ప్రణవ స్వరూపం

ప్రత్తిపాడు, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పంచాక్షరి జపిస్తూ, కార్తిక దామోదరుడిని అర్చిస్తూ, పోలి స్వర్గం కథను స్మరిస్తూ పాడ్యమి దీపాలు కాంతులీనాయి. శుక్రవారం తెల్లారకుండానే దేవాలయాలు, కాలువలు, చెరువుల చెంతకు వెళ్లి దీపాలు వెలిగించారు. రాచపల్లి అరుణాచలేశ్వరస్వామి దేవస్థానంలోని స్వామి వారికి అభిషేకాలు, పరివార దేవతలకు అర్చనలు జరిగాయి. పుష్కరిణిలో దీపాలు వెలిగించారు. క్షేత్రంలోని 63 నాయనార్ల ఉత్సవ మూర్తులను 33 పల్లకీల్లో కొలువుదీర్చి ఊరేగించారు. ప్రత్తిపాడు విశ్వేశ్వరుడ, ఒమ్మంగి స్వయంభూ ఉమారామలింగేశ్వరుడు భక్తుల నీరాజనాలందుకున్నారు. ● ఏలేశ్వరం, గ్రామాల్లో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వరుడు, ఉమా కోటిలింగేశ్వరుని ఆలయాలకు భక్తులు వచ్చారు.

మురారిలో జ్యోతులతో యువతులు, మహిళల ఊరేగింపు

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం: అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మఆలయంలో చండీహోమం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

పోలి పాడ్యమి పూజలు

రౌతులపూడి, శంఖవరం, గండేపల్లి: రౌతులపూడి శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలోని ఏటి కాలువ, నందనవనం శ్రీఉమావర్ధిని నాగలింగేశ్వరస్వామి ఆలయం వద్ద కోనేరు వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. ● కత్తిపూడిలో శ్రీకాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు జరిగాయి. ● మల్లేపల్లిలో మహిళలు, యువతులు తెల్లవారుజామున మట్టిపాత్రల్లో వెలిగించిన జ్యోతులను తలపై పెట్టుకుని భక్తితో ఊర్లో తిరిగారు.

అరుణాచలేశ్వర క్షేత్రంలోని నాయనార్ల పల్లకీ సేవ

పెరటి తోటల పెంపకంపై శిక్షణ

ప్రత్తిపాడు: ఇ.గోకవరంలో ప్రకృతి వ్యవసాయం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెరటి తోటల పెంపకంపై మహిళలకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. తోటల పెంపకానికి 30 మంది మహిళలకు 11 రకాల విత్తనాలు అందించారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది శిరీష, చినబాబు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

తుని గ్రామీణం: రబీ సీజన్‌కు సంబంధించి అపరాలు సాగుచేయడంపై దృష్టిసారించాలని ఏఓ అశోక్‌కుమార్ సూచించారు. తేటగుంట, తిమ్మాపురాల్లో రైతులతో సమావేశం, ఉచితంగా 5 కిలోల మినుము, పెసలు విత్తనాలు పంపిణీ చేశారు.

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

శంఖవరం: వరి కోతలు వాయిదా వేసుకోవాలని వ్యవసాయాధికారి గాంధీ సూచించారు. శంఖవరం, వెంకటాపురం గ్రామాల్లో వరి పంటలను పరిశీలించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. నాలుగు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. శ్యాం సుందర్, క్రాంతి, చిన్నారి పాల్గొన్నారు.

ఉత్సాహంగా యువజనోత్సవాలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఏటా నిర్వహిస్తున్న రోటరీ యువజనోత్సవాలు శుక్రవారం సాయి ఉత్సవ్ కల్యాణ మండపంలో ముగిశాయి. రంగం -2025 పేరిట నెల రోజుల పాటు క్రీడా, సాంస్కృతిక ఇతర రంగాల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. విజేతలకు రోటరీ డిస్ట్రిక్ట్ (3020) గవర్నర్ డాక్టర్ వై.కల్యాణ్ చక్రవర్తి బహుమతులు అందించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి.నాగిరెడ్డి, డి.ప్రసన్నకుమార్, కోశాధికారి పిఎల్ఎస్ఎన్ మూర్తి, న్యూజనరేషన్ మంత్ ఛైర్మన్ డి.మధుసూదన్, కోఛైర్మన్ పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్

నిరుపయోగంగా సంపద కేంద్రం

సంపద కేంద్రం అంటే గ్రామ శివారున, లేదంటే కొద్ది దూరంలోనో ఉండడం మనం చూస్తుంటాం. గండేపల్లి మండలం పి.నాయకంపల్లి గ్రామంలో సంపద కేంద్రం గ్రామానికి 1.5కి.మీ. దూరంలో కట్టారు. ఈ సంపద కేంద్రం అటూ నాయకంపల్లికి, ఇటు సూరంపాలెం గ్రామానికి మధ్యలో ఉండడంతో చూసే ప్రజలకు ఇది ఏ గ్రామానిదో తెలియని పరిస్థితి. ఇది నిర్మించిన నాటి నుంచి నిరుపయోగంగానే ఉంటుందనే ఆరోపణలు లేకపోలేదు. అధికారులు స్పందించి సంపద కేంద్రాన్ని నిర్వహణలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

చేతికందేలా విద్యుత్తు తీగలు

మండల కేంద్రం జగ్గంపేట శ్రీరామ్‌నగర్ కాలనీలో చేతికందే ఎత్తులో విద్యుత్తు తీగలు వేలాడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యుత్తు లైను సీసీ రోడ్డుపై ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు, ప్రజల నెత్తిపై వేలాడుతూ ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. ఈ వీధిలో రోజూ పాఠశాల బస్సులు, వ్యాన్‌లు తిరుగుతున్నాయి. తీగలు కిందికి వేలాడుతున్న పలు చోట్ల ప్లాస్టిక్‌పైపులు, కర్రలు ఏర్పాటు చేస్తున్నారు. గాలివీచినపుడు వేలాడుతున్న తీగలు కలిసిపోయి మంటలు వ్యాపిస్తున్నాయని దీంతో చేసేదిలేక కర్రలు అడ్డుపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. రోజూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన లైన్‌మెన్ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

తుని గ్రామీణ మండలంలోని హెచ్.కొత్తూరు నుంచి తిమ్మాపురం వెళ్లే రోడ్డుమార్గంలో ఇరువైపులా తుప్పలు పెరగడంతో మలుపులు ప్రమాదాలుగా మారాయి. సుమారు రెండు కి.మీ. పొడవు ఉన్న ఈ మార్గంలో ఆరు వరకు మలుపులు ఉన్నాయి. ఎదురుగా వచ్చేవాహనం అతిసమీపంలోకి వస్తేగాని కనిపించని పరిస్థితి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

బారులు తీరిన రైతులు

గండేపల్లి, న్యూస్‌టుడే: గండేపల్లి మండలంలో ఖరీఫ్ కోతలు దాదాపు ఒకవైపు పూర్తవుతుంటే, రబీ వరి నారు మళ్లు మరోవైపు సిద్ధం చేస్తున్నారు. నిన్న, మొన్నటి దాకా ఖరీఫ్ పంట ఆఖరున వేసే పిండి (యూరియా) కోసం, పశువుల మేత అయిన సొప్ప మళ్లకోసం రైతులు సొసైటీల వద్ద పడిగాపులు కాయడం తెలిసిందే. మళ్లీ ప్రస్తుతం రబీ వరినారుమళ్లకు యూరియా కోసం సొసైటీల వద్ద బారులు తీరుతున్నారు. శుక్రవారం జడ్.రాగంపేట వద్ద రైతులు లైన్లో గంటల తరబడి నిల్చొని యూరియా తీసుకెళ్లారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్రగడ గిరిబాబు సూచించారు. ఏలేశ్వరం ఏడో వార్డులో ఉన్న పైడి మల్లమ్మ తల్లిని శుక్రవారం ఆయన దర్శించి పూజలు చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణను ఆయన ప్రారంభించారు. నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, పైల విజయ్, సూర్యకుమార్ పాల్గొన్నారు.

మత్స్యకార కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలి

తొండంగి: మత్స్యకార కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని 33 గ్రామాల మత్స్యకార సంఘం అధ్యక్షుడు చొక్కా అప్పారావు అన్నారు. అద్దరిపేటలో శుక్రవారం జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడ వెంకటరమణ, సంఘం ప్రతినిధులు చొక్కా కాశి, చవ్వాకుల దేవుడు, గంటా లక్ష్మణ్, సూరాడ రాంబాబు, మత్తు రమణ, యజ్జల రమణ తదితరుల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇటీవల పరుగులో రాష్ట్ర స్థాయికి ఎంపికైన మత్స్యకార విద్యార్థి పిక్కి జగదీష్‌ను సంఘం నాయకులు సత్కరించారు.

మత్స్యకార దినోత్సవంలో పాల్గొన్న సంఘాల నాయకులు

విద్యార్థులకు కరాటేలో శిక్షణ

తొండంగి, న్యూస్‌టుడే: మండలంలోని 13 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బాలికలకు ఆత్మ రక్షణ కోసం నెల రోజుల పాటు కరాటేలో శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసినట్లు కేపీపురం హెచ్ఎం చట్రాతి సత్యన్నారాయణ తెలిపారు. అందులో భాగంగా కేపీపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం శిక్షకుడు శివాజీ ఎంఈవో షేక్ బాజ్జీ, ఉపాధ్యాయులు ప్రారంభించారు. గంట పాటు బాలికలకు శిక్షణచ్చారు. కరాటేలో మెలకువలు నేర్చుకోవడం ద్వారా బాలికలకు మేలు జరుగుతుందన్నారు.

గంజాయిని తరలిస్తున్న ఏడుగురు వ్యక్తుల అరెస్టు

తుని, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతం నుంచి అక్రమంగా హరియాణాకు గంజాయి తరలిస్తున్న ఏడుగురిని అరెస్టు చేశామని సీఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. తుని పట్టణంలోని డీమార్ట్ సమీపంలో తనిఖీలు చేస్తుండగా వాహనంలో తరలిస్తున్న 25 కిలోల గంజాయి బయటపడిందన్నారు. దీంతో పాటు ఈనెల 15న పట్టణంలో చోరీ అయిన ట్రక్‌ను కూడా వీరి నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసుల్లో జగ్గంపేటకు చెందిన వ్యక్తితోపాటు హరియాణాకు చెందిన మరో ఆరుగురిపై కేసులు నమోదు చేశామన్నారు. వీరితోపాటు తుని పట్టణానికి చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఈ నిందితుల్లో కొందరిపై పశువులను చోరీ చేసి ఇతర ప్రాంతాల్లో విక్రయించారనే కేసులు కూడా ఉన్నాయని పోలీసులు తెలిపారు.

ఐదుగురు రౌడీషీటర్లపై బైండోవర్ కేసులు

గండేపల్లి: ఐదుగురు రౌడీషీటర్లపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు. వివరాలివీ.. మండలంలో రౌడీషీటర్లుగా ఉన్న ఐదుగురిని సత్ప్రవర్తనకు రెవెన్యూ అధికారులు వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు.

తూతూమంత్రంగా సమావేశం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండల పరిషత్ సమావేశాలు మూస పద్ధతిని వీడడం లేదు. ఎంపీపీ కాంతి సుధాకర్ అధ్యక్షతవహించిన సమావేశంలో ఎంపీడీవో కుమార్‌బాబు తదితర అధికారులు హాజరయ్యారు. మండలంలో 23 పంచాయతీలు ఉండగా సర్పంచులు హాజరు సరిగాలేదు. ఎంపీటీసీల పరిధిలో అనేక సమస్యలు, పూర్తికాని పనులు, ప్రజావసరాలను సమావేశం దృష్టికి తెచ్చి పరిష్కరించేలా చర్చ లేదు. గృహాల మంజూరుకు సంబంధించి సమాచారం లేదంటూ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు శ్రీను, సింద్రిపు భాస్కరరావు, పిల్లా కొండలరావు, ఉమ్మిడి తాతయ్యలు, తటవర్తి రామన్నదొర తదితరులు అసహనం వ్యక్తం చేసి సమావేశం నుంచి వెళ్లిపోయారు. దీంతో సమావేశాన్ని ముగించారు.

ఇంటి వద్దనే చెత్త వేరుచేయాలి..

గండేపల్లి: ప్రతి గ్రామంలో తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి ఇచ్చేలా అవగాహన కల్పించాలని ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి తెలిపారు. గండేపల్లిలో శుక్రవారం పారిశుధ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో చంద్రరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సత్వరం స్పందించాలి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ప్రజల నుంచి అందిన సమస్యలు, వినతులు, ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆదేశించారు. కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు రైతు సేవా కేంద్రాల ద్వారా వేగంగా జరుగుతున్నాయన్నారు. సాంకేతిక సమస్యలు ఎదురుకాని పక్షంలో ధాన్యం అప్పగించిన 12 గంటల్లోపే సొమ్ము అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతోందని ఆయన గుర్తు చేశారు. మండల సమావేశాల్లో ప్రజాప్రతినిధులు లేవనెత్తుతున్న ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేయాలన్నారు. అధికారులు ఏవీ రాజేష్, బి.అబ్బాయి, ఏఈ సూర్యనారాయణ తదితరులు మాట్లాడుతూ ప్రగతిని వివరించారు. మండలంలోని రమణయ్యపేట నుంచి జె.అన్నవరం వరకు ఉన్న రహదారి పునఃనిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మీ దేవి, సాదే లోవరాజు, ప్రజాప్రతినిధులు కొప్పుల బాబ్జీ, కాలారి గిరీశ, ఇజనగిరి ప్రసాద్ కో-ఆప్షన్ సభ్యుడు పసల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో రవికుమార్ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ సమావేశంలో ప్రజాప్రతినిధుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

మాట్లాడుతున్న ఎంపీపీ బుజ్జి

గురుకులంలో ప్రమాద ఘటనపై ఆరా

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 14న బాలిక ప్రమాదానికి గురైన సంఘటనపై జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం వారు వేర్వేరుగా పాఠశాలకు చేరుకుని వసతిగృహంలో విద్యార్థినులకు అందుతున్న వసతులు, భద్రతపై ప్రిన్సిపల్ లలితకుమారి, సిబ్బందితో మాట్లాడారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాలిక తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మాదారపు వీరబాబు, కురుమళ్ల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న తుమ్మలపల్లి రమేష్

విద్యార్థులు సృజనతో ఎదగాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: శాస్త్రవేత్తగా దేశానికి ఎంతో సేవ చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కాకినాడకు చెందిన యాళ్ల శివప్రసాద్ విద్యార్థులకు అంతరిక్ష కేంద్రాలు, రాకెట్ల నమూనాలపై అవగాహన కలిగిస్తున్నారు. ఈయన ఇస్రోలో విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్‌లో 1985 నుంచి 2015 వరకు 30 ఏళ్లు పనిచేశారు. శుక్రవారం నాయకంపల్లి, సూరంపాలెంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు.

చంద్రయాన్ నమూనా చూపుతూ అవగాహన కల్పిస్తున్న శివప్రసాద్

తెలుగు రాష్ట్రాల్లో అవగాహన కార్యక్రమాలు

2016లో కాకినాడ ఎంఎస్ఎన్ ఛారిటబుల్ పాఠశాలలో ఇస్రో జవాన్ జైత్రయాత్ర పేరిట మొట్టమొదటి సెమినార్ శివప్రసాద్ ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాల్లోనూ, డిగ్రీ కళాశాలల్లోనూ, ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఇప్పటివరకు 534 సెమినార్లు నిర్వహించి అంతరిక్షశాస్త్రంపై అవగాహన పెంచుతున్నారు.

ఎన్నో పురస్కారాలు

300 సెమినార్లు పూర్తిచేసినందుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును మంగళగిరిలో అందుకున్నారు. 2022లో ఇంటర్నేషనల్ విద్యావిభూషణ్ అవార్డును రావులపాలెంకు చెందిన భారత టాలెంట్ అసోసియేషన్ వారు అందజేశారు.

వెయ్యి సెమినార్లు నిర్వహించాలనేదే లక్ష్యం

విద్యార్థులకు ఇస్రో విషయాలు తెలియజేస్తా. నేటి బాలలే దేశాన్ని ముందుకు తీసుకెళ్తారని నేను, నా భార్య సుజాత ఈ క్రతువును నిర్వహిస్తున్నాం. జీఎస్ఎల్వి, పీఎల్వి, ఎస్ఎల్వి, గ్లోబు నమూనాలతో వెయ్యి సెమినార్లు చేసే లక్ష్యంతో ఉన్నాం.

- యాళ్ల శివ ప్రసాద్, విశ్రాంత ఇస్రో శాస్త్రవేత్త

(c) eenadu

ఊరు దాటుతున్న ఉచిత ఇసుక

న్యూస్‌టుడే, గూడూరు: నిర్మాణ రంగానికి మేలు చేయాలని భావించిన 'కూటమి' ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. గృహ అవసరాల నిమిత్తం వాగులు, వంకలు, నదుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లొచ్చని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం జల ప్రవాహం తగ్గడంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. గృహ అవసరాల పేరుతో నదులు, వాగులు, వంకల్లో ఇసుకను తవ్వి ఊరు దాటిస్తున్నారు. 'స్థానిక' అవసరాలకు ఇసుక తీసుకెళ్లినా గనులు, భూగర్భ శాఖ రూపొందించిన ఏపీ శాండ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఊరు దాటి వెళ్లే వాహనాలపై తహసీల్దారు, ఎంపీడీవో, ఎస్సై నిఘా పెట్టి పర్యవేక్షించాలి. ముందస్తు రిజిస్ట్రేషన్ లేకుండా ఇసుకను తీసుకెళ్తే జరిమానా విధించొచ్చు. ఎవరూ పట్టించుకోకపోవడం అక్రమార్కులకు కలిసి వస్తోంది. తుంగభద్ర నదీ తీర ప్రాంతం.. మునగాలపాడు వద్ద నిత్యం రెండు వందల ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు. ప్రమాదకరంగా నది లోపలికెళ్లి తవ్వుతున్నారు.. నగరానికి తీసుకొచ్చి ఒక్కో ట్రాక్టర్ రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారు. కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఇక్కడి నుంచి ఇసుకను తీసుకెళ్లి వారి వెంచర్లలో నిల్వ చేస్తున్నారు. ఒక్క మునగాలపాడు వద్దే నిత్యం రూ.6 లక్షల వరకు ఇసుక దందా కొనసాగుతున్నట్లు అంచనా. తుంగభద్ర నదీ తీరం వెంట ఉన్న 137 గ్రామాల్లో ఇసుక దందా జోరందుకొంది.

తెల్లబోయిన దిగుబడి

ఎమ్మిగనూరు వ్యవసాయం, పాణ్యం, న్యూస్‌టుడే: మిరప రైతును అధిక వర్షాలు నట్టేట ముంచాయి. చేతికొచ్చిన కాయలను గ్రేడింగ్ చేస్తే సగం వరకు తాలు ఉండటంతో ఆందోళనకు గురవుతున్నారు. ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం, నందికొట్కూరు, ఆత్మకూరు, బనగానపల్లె మండలాల్లో రైతులు పెద్దఎత్తున మిరప సాగు చేశారు. ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ముందస్తుగా వేసిన పంటలో మొదటి కోత వచ్చింది. కాయలను కోసి కల్లాల్లో ఆరబెడుతున్నారు. సాధారణంగా ఎకరాకు 7-8 క్వింటాళ్ల మేర రావాల్సి ఉండగా 2-4 క్వింటాళ్లు దాటడం లేదు. వచ్చిన దిగుబడిలో సగం వరకు 'తాలు'కాయలే ఉన్నాయి. అధిక వర్షాలకు చేతికందిన పంటలో సగం కన్నా ఎక్కువగా తాలు కాయలే. దీని వల్ల మిరప 'పండు'పై గోధుమ లేత నల్లటి రంగు మచ్చలొచ్చాయి.. ఈ ఫంగస్ కారణంగా కాయలు కుళ్లిపోయినట్టు గుర్తించామని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. మిరప నాట్లు ఆలస్యంగా వేసిన రైతులను ముడత, పురుగు సమస్య వేధిస్తోంది. "రెండెకరాలు కౌలుకు తీసుకొని మిరప వేశా. కౌలు రూ.44 వేలు., పెట్టుబడి రూ.1.70 లక్షలు అయ్యింది. మొదటి కోత ఆరు క్వింటాలు వచ్చింది. కల్లంలో గ్రేడింగ్ చేస్తే సగం తాలు కాయలొచ్చాయి. అప్పు మిగిలింది అని" కొత్తగొల్లదొడ్డికి చెందిన వీరేశ్ ఆందోళన వ్యక్తం చేశారు.

సాగు (హెకరాల్లో)	
కర్నూలు	30 వేలు
నంద్యాల	10 వేలు
పెట్టుబడి(ఎకరాకు)	రూ.50 వేల నుంచి రూ.80 వేలు
దిగుబడి (ఎకరాకు)	2-4 క్వింటాలు

బండపై పెరటి తోట

కృష్ణగిరి, న్యూస్‌టుడే: బండపై కూరగాయలు సాగు చేస్తూ భళా అనిపిస్తున్నారు కృష్ణగిరి మండలం కోయిలకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఇక్కడ 281 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాల ఆవరణలో ఓవైపు పెద్ద బండ ఉండేది. హెచ్‌ఎం మైఖేల్ ప్రత్యేక చొరవ తీసుకొని సొంత ఖర్చుతో ఎర్రమట్టి తోలించి కూరగాయల సాగుకు అనువుగా మార్చారు. టమాటా, వంకాయ, బెండ, కాకర, చౌళకాయ, పందిరి వంకాయ తదితర కూరగాయలతోపాటు పలురకాల పూలు, పండ్ల మొక్కలు పెంచుతున్నారు. ఎలాంటి రసాయనాలు వాడకుండా.. కేవలం సేంద్రియ పద్ధతిలోనే కూరగాయలు పండిస్తున్నారు. మోతాదును బట్టి మధ్యాహ్న భోజనంలో వినియోగించడం.. ఎక్కువగా ఉంటే.. విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

ఈ-ఆటోలకు తుప్పు



స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరించేందుకుగాను జిల్లాలోని పలు పంచాయతీలకు ఎలక్ట్రిక్ ఆటోలు (ఈ-ఆటోలు) కేటాయించారు. 2015లో నగరంలోని జిల్లా సంక్షేమ శాఖ భవన ఆవరణలో ఈ వాహనాలు ఉంచారు. దశాబ్దం గడిచినా నేటికీ వాహనాలను పంచాయతీలకు అప్పగించకుండా వృథాగా వదిలేశారు. ఫలితంగా అవి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. పెద్దఎత్తున ప్రజాధనం వృథా అయింది.

– ఈనాడు, కర్నూలు

రాళ్లు పాతి.. రూ.కోట్లు దోచి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : వక్ఫ్ భూములకు రక్షణకు కరవైంది.. అక్రమార్కులు ఈ స్థలాల్లో ప్లాట్లు వేసి బేరం పెడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 32 వేల ఎకరాల మేర వక్ఫ్ భూములున్నట్లు అంచనా. కర్నూలు జిల్లా పరిధిలో 4,588 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్లు అధికారులు గతేడాది డిసెంబరులో కలెక్టర్‌కు నివేదించారు. అందులో కల్లూరులో 1,666 ఎకరాలు, ఓర్వకల్లు 1,152, కర్నూలు పరిధిలో 580 ఎకరాలు ఉంది. స్థలాలకు రక్షణ కల్పించేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం వక్ఫ్ స్థలాలంటూ బోర్డులు కూడా పెట్టలేదు. కలెక్టర్ అధ్యక్షతన వక్ఫ్ కమిటీ ప్రతి మూడు నెలలకుగానీ.. లేదా ఆరు నెలలకోసారి సమావేశమవ్వాలి. ఏడాదికి ఒకసారి కూడా సమీక్షించడం లేదు.

వక్ఫ్ స్థలంలో వెలిసిన వెంచర్

నిఘా నేత్రం

కల్లూరులో సర్వే నంబరు 258/బిలోని 5.45 ఎకరాల భూమి కర్నూలు పెద్దమార్కెట్ సమీపంలోని బుడ్డాబుడ్డీ మసీదుకు చెందింది. ఆరు దశాబ్దాల కిందట అప్పటి ప్రభుత్వ హయాంలో గెజిట్ చేశారు. కల్లూరు అర్బన్ పరిధిలోని చింతలముని నగర్ వద్ద కల్లూరు వక్కెర వాగు సమీపంలో ఉన్న ఈ భూములపై ఓ నేత కన్ను

సబ్ డివిజన్‌గా మార్చేసి..

పడింది. ఇంకేముంది ఆ సర్వే నంబరును 258/బి1ఏగా సబ్ డివిజన్‌గా మార్చేశారు. మూడెకరాల విస్తీర్ణంతో పాటు వక్కెర వాగు స్థలాన్ని ఆక్రమించేసి లేఅవుట్ వేసి అమ్మేశారు. వక్ఫ్ భూమిని రెవెన్యూ అధికారులు సబ్ డివిజన్ చేయలేదు. కానీ గత వైకాపా ప్రభుత్వ హయాంలో సదరు వ్యాపారి మార్చేశారు. వక్ఫ్ భూమికి సమీపంలో వక్కెర వాగు ఉండటంతో ఆయనకు కొంత భూమి కలిసొచ్చింది.

తక్కువ ధరకు వస్తోందని..

- హైదరాబాదు-బెంగళూరు జాతీయ రహదారికి అతి సమీపంలో, కల్లూరు చెన్నమ్మ కూడలికి కూతవేటు దూరంలో ఈ వెంచర్ ఉండటంతో మొదట మూడెకరాల వక్ఫ్ భూమిలో సుమారు 98 ప్లాట్లను అమ్మకానికి పెట్టారు. సెంటు రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు అమ్మారు. అక్రమ మార్గాల్లో రిజిస్ట్రేషన్లు చేయించేశారు.
- సదరు సర్వే నంబరులో మొదట 3 ఎకరాల్లో వెంచర్ వేశారు. రెవెన్యూ అధికారుల నుంచి ఎన్‌వోసీ తీసుకున్న తర్వాత మిగిలిన 2.45 ఎకరాలు కలిపి.. మొత్తం 5.54 ఎకరాల వక్ఫ్ భూమిని ఆక్రమించి అమ్మేసుకున్నారు. తక్కువ ధరకు లభిస్తుండటంతో చాలామంది స్థలాలను కొనుగోలు చేశారు.

నాసిరకంగా పర్యావరణ శిక్షణ కేంద్రం గోడ లోపలిభాగం

నాసివనం

ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, డోన్: ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాల్సిన నగర వనంలో నేతలు నిధులు మేశారు. డోన్ వాసులకు ఉపయుక్తంగా ఉండేలా గత వైకాపా హయాంలో ఏకంగా 165 ఎకరాల్లో నగర వనాన్ని పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నిర్మించారు. సుమారు రూ.2.15 కోట్లతో అభివృద్ధి చేసినా ఆ నిధులన్నీ బూడిదలో పోసిన పన్నీరైన చందంగా మారింది. ఆదాయం లేక దాన్ని నిర్వహించడం కూడా అటవీశాఖకు భారంగా మారింది. ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో ఎక్కడెక్కడ అవినీతి జరిగిందన్న అంశాలపై విచారణ చేయించారు.

పనులన్నీ అధ్వానమే

- నగరవనంలో పలు పనులు నాసిరకంగా చేశారు. పర్యావరణ శిక్షణ కేంద్రం సీలింగ్ రెండేళ్లు కాకుండానే దెబ్బతిని కొన్ని చోట్ల ఊడిపోయింది.
- కొన్ని ఫ్యాన్ల రెక్కలు వంకరపోయాయి. విద్యుత్తు వైరింగ్ దెబ్బతింది.
- రాళ్ల ముక్కలతో నిర్మించిన గోడలకు సిమెంటు సరిగా పూయలేదు.
- కొన్ని భవనాల గోడలకు చెమ్మ వచ్చి సున్నం పెచ్చులూడిపోతోంది.

విద్యార్థినుల పరిస్థితి దయనీయం

పరిశీలన

నంద్యాల జిల్లాలో 27, కర్నూలు జిల్లాలో 26 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. 13,250 మంది విద్యార్థినులు చదువుతున్నారు. పట్టణాలు, మండల కేంద్రాల్లో దాదాపు ఊరి చివరన వీటిని ఏర్పాటుచేశారు. మిగతా వసతి గృహాలతో పోలిస్తే చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నమోదవుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలతో విద్యార్థినులు చలికి గజగజ వణికిపోతున్నారు. నల్లమల అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్న తిమ్మాపురం, రుద్రవరం, పాణ్యం, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లోని విద్యార్థినుల పరిస్థితి దయనీయమే. ఉదయమే తరగతులకు హాజరు కావాలంటే స్నానాలు చేయాల్సిందే. హీటర్లు అందుబాటులో లేకపోవడంతో రెండు చెంబుల నీళ్లు పోసుకుని స్నానం అయిందనిపిస్తున్నారు.

చన్నీళ్లు.. విద్యార్థుల కన్నీళ్లు

■ వసతిగృహాల్లో భావితరం అవస్థలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో ఈదురు గాలులు వణికిస్తున్నాయి. సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. స్నానాలు చేసేందుకు ఎక్కడా వేడి నీళ్లు లభించడం లేదు. చివరికి చన్నీళ్లతో స్నానం చేయాల్సి వస్తోంది. ఉదయమే కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు చల్లటి నీటితో స్నానం చేయలేక ఇబ్బందులు పడుతున్నారు.

శిథిలావస్థకు చేరుకుని..

- ఉమ్మడి జిల్లాలోని చాలా వసతిగృహాల్లో బాలురు ఆరు బయటే స్నానాలు చేస్తున్నారు. నంద్యాల బీసీ బాలుర వసతి గృహం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ స్నానపు గదులు, మరుగుదొడ్లకు కనీసం తలుపులు లేవు. విద్యార్థులు ఆరు బయటే స్నానాలు చేస్తున్నారు. నంద్యాల ఎస్సీ, ఎస్టీ కళాశాల వసతి గృహాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.



సౌర ఫలకాలకు ప్రతిపాదించినా..

- ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాలతోపాటు కేజీబీవీల్లో 47,092 మంది విద్యార్థులు ఉంటున్నారు. మూడో తరగతి నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు ఇందులో ఉంటూ చదువుకుంటున్నారు.
- వసతిగృహాల పైకప్పులపై సౌర ఫలకాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన గతేడాది తెరపైకి వచ్చింది. విద్యార్థులకు వేడి నీళ్లు అందడంతోపాటు విద్యుత్తు ఛార్జీల భారం తగ్గుతుందన్న ఉద్దేశంతో అధికారులు ప్రతిపాదించారు.
- చాలా హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండడం, కొన్ని శిథిలావస్థకు చేరుకోవడంతో ఇది వెనక్కి వెళ్లింది. కనీసం కేజీబీవీల్లోనైనా ఏర్పాటుచేస్తే కొంత మేర విద్యుత్తు ఛార్జీల భారం తగ్గే అవకాశం ఉందన్న ఉద్దేశంతో ప్రతిపాదించినా ఇది కూడా కార్యరూపం దాల్చలేదు.
- కొన్నిచోట్ల దాతల సాయంతో, మరికొన్నిచోట్ల సీఆర్ఎఫ్ (కార్పొరేట్ రిలీఫ్ ఫండ్) కింద వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినా అడుగులు పడలేదు.

అమృతవల్లికి ఊయల సేవ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకించారు. పసుపు, చందనం, కర్పూరం సమర్పించి తులసి ఆకులతో అలంకరించి ధూపదీపాలతో మహా మంగళహారతి ఇచ్చారు. సాయంత్రం విశేషంగా అలంకరించి ఊయలలో కొలువుంచి ఊంజల్ సేవ జరిపారు.

తల్లడిల్లుతున్న ప్రాణం

ఏటా 20కిపైగా మాతృ మరణాలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో 'తల్లి'డిల్లుతోంది. ఏటా 20కిపైగా మాతృ మరణాలు సంభవిస్తున్నాయి. అయినా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి సారించడం లేదు. మాతా మరణాల్లో దాదాపు అన్నీ హైరిస్కు గర్భిణులే ఉన్నారు. ఎక్కడైనా మాతా మరణం సంభవిస్తే డీఎంహెచ్‌వో, డీసీహెచ్ఎస్, గైనిక్ హెచ్‌వోడీ, పీడియాట్రిక్ తదితర వైద్య నిపుణుల సమక్షంలో ఆడిట్ చేయాలి. జిల్లా పాలనా అధికారి ప్రతి నెలా సమీక్షించాలి. ఇవన్నీ తూతూమంత్రంగా జరుగుతున్నాయి. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఏవేవో కారణాలు చూపి మమ అనిపించేసి కేసులు మూసేస్తున్నారన్న విమర్శలున్నాయి.

తప్పుడు నివేదికలిచ్చి..

- ప్రసవ సమయంలో గర్భిణులు ఆసుపత్రిలో లేకపోవడంతో చనిపోతున్నారా? లేదా ఇతర కారణాలు ఉన్నాయా? అని నిగ్గు తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. అధికారులు పట్టించుకోవడం లేదు.
- రక్తహీనతతో బాధపడుతుండటం, హైరిస్కు గర్భిణులు, 35 ఏళ్లు దాటినవారు, రక్తశాతం తక్కువగా ఉన్నవారి విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మాతృ మరణాలు జరుగుతున్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. గుండె తదితర సమస్యలు.. ఇతరాలు కారణాలుగా చూపి తప్పుడు నివేదికలిచ్చి తప్పించుకొంటున్నారన్న విమర్శలు ఉన్నాయి.



ఏం చేయాలి..

- మహిళ గర్భం దాల్చిన మూడో వారం నుంచి ఆమెకు సంబంధించిన వివరాలను ఆశా లేదా ఏఎన్ఎం నమోదు చేస్తారు. అనంతరం స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో ఆమెకు పోషకాహారం అందించాలి. మూడు, ఐదు, ఏడు, తొమ్మిదో నెలలో వైద్య పరీక్షలు చేసి వివరాలు నమోదు చేయాలి.
- రక్తహీనతతో బాధపడేవారికి ఐరన్ మాత్రలు ఇవ్వాలి. మరీ తక్కువగా ఉంటే సుక్రోజ్ ఇంజెక్షన్లు వేయాలి.
- పీహెచ్‌సీల పరిధిలోని హైరిస్కు గర్భిణులను ఆశా, ఏఎన్ఎం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ సిబ్బంది గుర్తించి మూడు రోజుల ముందే రెఫరల్ ఆసుపత్రిలో చేర్పించాలి. ఎంసీహెచ్ కార్డులో వైద్య పరీక్షల వివరాలన్నీ ఉండాలి.
- క్షేత్రస్థాయిలో గర్భిణి వివరాలు నమోదు చేయడం తప్ప ఏమాత్రం పర్యవేక్షణ ఉండటం లేదు.

పతకాల కూత

పేదింటి బిడ్డలు.. కబడ్డీలో పట్టు సాధించారు.. పతకాల 'కూత' పెడుతూ రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించారు. నగర శివారులోని జొహరాపురంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జట్టు ట్రోఫీ సాధించడమే లక్ష్యంగా శ్రమిస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

గుర్జప్ప.. ప్రతిభ భళా

ఆదోనికి చెందిన గుర్జప్ప ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇతని స్వగ్రామం పెద్దహరివాణం. మొదటి నుంచి కబడ్డీపై ఆసక్తి పెంచుకున్న అతను ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొనేవాడు. గతేడాది జులైలో నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి జట్టు మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేశాడు. అదే ఏడాది డిసెంబరులో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఏపీకి ప్రాతినిధ్యం వహించారు. ఈ ఏడాది అక్టోబరులో కర్నూలులో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 ఎంపిక పోటీల్లో సత్తా చాటి జట్టులో స్థానం సంపాదించాడు. జట్టు విజయం సాధించడమే లక్ష్యంగా పోరాడుతామని గుర్జప్ప పేర్కొన్నారు.

లీలాధర్.. విజయమే ధ్యేయంగా

నంద్యాల జిల్లా వెలుగోడు మండలం బోయరేవుల గ్రామానికి చెందిన లీలాధర్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గ్రామీణ ప్రాంతం కావడంతో కబడ్డీపై ఆసక్తి పెంచుకొని సాధన చేశాడు. 2023లో కడపలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి బంగారు పతకం అందుకున్నాడు. అదే ఏడాది గుంటూరులో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో కీలకపాత్ర పోషించి కాంస్య పతకం అందుకున్నాడు. గతేడాది నవంబరులో వైఎస్సార్ కడప జిల్లా రాయచోటిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించాడు. ఈ ఏడాది అక్టోబరులో కర్నూలులో జరిగిన అండర్-17 ఎంపిక పోటీల్లో సత్తా చాటి స్థానం సాధించాడు. జొహరాపురంలో జరుగుతున్న పోటీల్లో సమష్టి కృషితో పోరాడి విజేతలుగా నిలవడమే లక్ష్యమని లీలాధర్ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాడు.

గీత.. పోరాట గాథ

కర్నూలు గ్రామీణ మండలం మునగాలపాడు గ్రామానికి చెందిన గీత నగరంలోని కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. 2022లో వైఎస్సార్ కడప జిల్లా రాయచోటిలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటింది. ఆ తర్వాత అనారోగ్యంతో పోటీలకు దూరమైంది. అయినప్పటికీ కబడ్డీపై పట్టు వదలలేదు. ఈ ఏడాది అక్టోబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో జట్టు మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేసింది. అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో టైటిల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడమే తన లక్ష్యమని గీత చెప్పింది.

తరగని రాంజలం

ఆదోని పట్టణంలోని రాంజల బావి నిత్యం నీటితో కళకళలాడుతూ ఉంటుంది. ఇందులో నీరు ఇంకదు. ఎంతటి కరవు పరిస్థితులు వచ్చినా నీరు సమృద్ధిగా లభిస్తుంది. త్రేతాయుగంలో సీతారాములు ఇక్కడ సంచరించారని.. ఆ సమయంలో సీతాదేవి దాహం తీర్చేందుకు రాముడు బాణం వేయగా జలం ఉద్భవించిందని.. అలా దీనికి రాంజలగా పేరు వచ్చినట్లు స్థానికులు చెబుతుంటారు. – ఈనాడు, కర్నూలు

మరమ్మతుల పద్దు మాయం

కర్నూలు నగరం , న్యూస్‌టుడే : డివిజనల్ అభివృద్ధి అధికారుల (డీడీవో) కార్యాలయాల ఏర్పాటుకు సంబంధించి నిధుల వినియోగంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ స్థాయిలో పాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా డీడీవో కార్యాలయాల ఏర్పాటుకు జడ్పీ నుంచి సాధారణ నిధులు కేటాయించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆరు డివిజన్లకు సంబంధించి రూ.95.70 లక్షలు వెచ్చించారు. పనులు నాసిరకంగా ఉన్నట్లు గుర్తించిన జడ్పీ అధికారులు విజిలెన్స్ నాణ్యతా విభాగంతో తనిఖీలు చేయించేందుకు సిద్ధమవుతున్నారు.



థర్డ్ పార్టీతో చర్చించకుండానే..

- భవనాలకు మరమ్మతులు చేసేందుకు నిధులు కేటాయించాలని పీఆర్ ఇంజినీర్లు అడిగిందే తడవుగా.. జడ్పీ జనరల్ ఫండ్ నుంచి రూ.95.70 లక్షల విడుదలకు అనుమతి ఇచ్చారు.
- ఏ కార్యాలయానికి ఎన్ని నిధులు.. ఏ పనుల కోసం ఖర్చు చేస్తారు.. అక్కడ ఏఏ వసతులు కల్పించాలన్న అంశాలపై సంబంధిత డీడీవో నుంచి కనీసం ఒక నివేదిక కూడా తెప్పించుకోకుండగానే నిధులు కేటాయించడం గమనార్హం.
- ఫర్నిచర్ కోసం మరో రూ.10 లక్షలు ఇచ్చారు. జడ్పీ నుంచి రూ.105.7 లక్షలు కేటాయించినా ఇంతవరకు ఒక్క భవనం కూడా ప్రారంభించని దుస్థితి నెలకొంది.

టెండరు లేకుండానే కట్టబెట్టారు

- కర్నూలు జడ్పీ ఆవరణలోని పాత భవనాన్ని డీడీవో కార్యాలయానికి వినియోగించుకునేందుకు వీలుగా మరమ్మతులు చేసేందుకు జడ్పీ రూ.15 లక్షలు విడుదల చేసింది. మిగతా డీడీవో కార్యాలయాల్లో నిర్వహించే పనులను టెండర్ విధానంలో గుత్తేదారులకు అప్పగించిన అధికారులు కర్నూలులో మాత్రం నామినేషన్ పద్ధతిపై కట్టబెట్టేశారు.
- రూ.5 లక్షల పైబడిన పనులకు టెండర్ వేయాలని నిబంధన ఉంది. దీంతో అధికారులు తెలివిగా.. దీనిని మూడు పనులుగా విడగొట్టి.. విడివిడిగా చేయిస్తుండటం గమనార్హం. గుత్తేదారుకు లబ్ధి చేకూర్చేందుకే పీఆర్ ఇంజినీర్లు ఇలా వ్యవహరించారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
- అప్పగించిన పనులను నిర్ణీత గడువు ముగిసినా పూర్తిచేయని గుత్తేదారు.. రంగులు వేయడం, లీకేజీలకు మరమ్మతులు.. ఇతర పనులకు అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తుండటంతో అధికారులు విస్తుపోతున్నారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు జంగమ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 22న), రేపు(ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

ప్రమాదానికి రిబ్బన్ చుట్టారు

కర్నూలు సి.క్యాంపు కూడలి రహదారి మధ్యలో కల్వర్టుపై ఏర్పాటుచేసిన ఇనుప గ్రిల్ దెబ్బతింది. ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. ఎలాంటి సూచిక లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోకపోవడంతో చివరికి స్థానికులు ఎర్ర రిబ్బన్ కట్టి ప్రమాదాన్ని తెలిపేలా ఏర్పాట్లు చేశారు. ఇకనైనా స్పందించి గ్రిల్‌కు మరమ్మతులు చేయించి ప్రమాదాలను నివారించాల్సి ఉంది. - ఈనాడు, కర్నూలు

లైంగిక వేధింపుల నుంచి పిల్లలను కాపాడాలి

◆ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: అంతర్జాలం ద్వారా జరిగే లైంగిక వేధింపులు, దాడుల నుంచి పిల్లలను కాపాడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి తెలిపారు. చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక న్యాయ సేవాసదన్‌లో 'పిల్లల ఆన్‌లైన్ భద్రతా విధానాలు, సైబర్ నేరాల' అంశంపై నిర్వహించిన సదస్సుకు హాజరైన ఆయన పలు సూచనలిచ్చారు. సైబర్ ల్యాబ్ సీఐ వేణుగోపాల్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులను ఎలా ఎదుర్కోవాలో బెంగళూరుకు చెందిన సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ శుభ్రత్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకట శేషాద్రి, శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ వెంకట హరినాథ్, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు హరినాథ్‌చౌదరి, చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొండప్ప, సీఐలు మన్సురుద్దీన్, రామానాయుడు, బాలల పరిశీలన గృహం పర్యవేక్షణాధికారి హుస్సేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలతో జిల్లా అభివృద్ధి

■ దిశ ఛైర్మన్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, పక్కన కలెక్టర్ డా.ఎ.సిరి.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని దిశ ఛైర్మన్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎంపీ అధ్యక్షతన దిశ కమిటీ సమావేశం నిర్వహించారు. జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కలెక్టర్ డా.ఎ.సిరి, దిశ రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ కూరగాయల సాగుపై ఆధారపడిన దేవనకొండ, ఆస్పరి, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ మండలాల్లో రూరల్ హాట్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులోని మల్టీ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రల్ స్కూల్ ఏర్పాటుకు, నగరంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కేంద్రంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ కమిటీ సభ్యుడిగా ఉన్నానని, కర్నూలులో స్థలం చూపిస్తే ఇక్కడే డివిజనల్ కార్యాలయం ఏర్పాటు చేస్తారని ఎంపీ తెలిపారు. కర్నూలు-బళ్లారి రాష్ట్ర రహదారిని నేషనల్ హైవేలో మార్పు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రిపుల్ ఐటీడీఎంకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి మాట్లాడుతూ.. నూతన వసతి గృహాల నిర్మాణానికి, ప్రభుత్వ పాఠశాలల్లో రూ.17 కోట్లతో శౌచాలయాల మరమ్మతులు చేయించేందుకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లు పూర్తి స్థాయిలో నింపేలా దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, రాష్ట్ర స్థాయి దిశ కమిటీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, చిన్న పవన్‌కుమార్, జిల్లా స్థాయి సభ్యులు దేవనకొండ విశ్వనాథరెడ్డి, దేవశంకర్ గుండాల సురేంద్రనాథ్, కమ్మరి రాధ, అధికారులు పాల్గొన్నారు.

బంగారుపేటలో నవోదయం

☛ నేర ప్రవృత్తిని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు

నాటుసారా తయారీదారులకు ఆటోల తాళాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ ఎ.సిరి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మినీ దూల్‌పేటగా పేరుగాంచిన కర్నూలులోని బంగారుపేట మార్పు వైపు అడుగులు వేస్తోంది. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 నాటుసారా తయారీదారుల్లో పరివర్తన తీసుకువస్తోంది. నేర ప్రవృత్తిని వదిలి కొత్త జీవితానికి నాంది పలుకుతున్నారు. బంగారుపేటలో వస్తున్న మార్పుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

నాటుసారా తయారు చేస్తూ..

● దశాబ్దాల కాలం నుంచి జిల్లా కేంద్రంలోని బంగారుపేటలో నివాసం ఉండే ఓ సామాజిక వర్గానికి చెందిన పలు కుటుంబాలు చట్ట వ్యతిరేకమైన నాటుసారా తయారీ, విక్రయాన్ని జీవనాధారంగా ఎంచుకున్నాయి. కేసీ కాలువ గట్టున బట్టీలు నిర్వహించి నాటుసారా తయారీ, అమ్మకాలు చేశారు. నగరంలోని పలు కాలనీలకు, ఇతర ప్రాంతాలకు సరఫరా అయ్యేది. పలువురు తాగేందుకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న దాఖలాలున్నాయి. మద్యనిషేధ, ఆబ్కారీశాఖ, పోలీసుశాఖలు ఎన్నో ఏళ్ల నుంచి నిరంతరం దాడులు చేసి కొంత మేర అదుపు చేశారు. 2019 ముందు తెలుగుదేశం ప్రభుత్వం నవోదయం కార్యక్రమాన్ని అమలు చేసి నాటుసారా నిర్మూలనకు చర్యలు చేపట్టింది. తర్వాత వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ యథావిధిగా మారింది. మద్యం ధరలు పెంచటంతో నాటుసారా తయారీ, అమ్మకాలు మరింత పెరిగాయి.

కేసుల్లో అధిక శాతం ఇక్కడివే

● ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు మద్యనిషేధ, ఆబ్కారీశాఖ కర్నూలు పోలీసుస్టేషన్‌లో 112 నాటుసారా కేసులు నమోదు చేసి 142 మందిని అరెస్టు చేసి 2699 లీటర్ల నాటుసారాను, 18 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికశాతం ఇక్కడి వారే.

కూటమి ప్రభుత్వం రాకతో..

● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాటుసారా పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు నవోదయం 2.0 కార్యక్రమం అమలు చేసింది. ● నాటుసారా స్థావరాలపై దాడులు, ఆయా ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. మద్యనిషేధ, ఆబ్కారీ శాఖ అధికారులు పోలీసుశాఖ సహాయంతో దాడులు చేసి నాటుసారా తయారీ, విక్రయాలను అదుపు చేశారు. ● 43 మంది నాటుసారా తయారీదారులతో జాబితాను రూపొందించి వారికి దశలవారీగా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే చర్యలు చేపట్టారు. ● తొలివిడతగా బ్యాంకు నుంచి రూ.20 లక్షల ఋణం ఇప్పించి ఐదుగురికి ఆటోలు, మరో ఐదుగురికి పలు వ్యాపారాలతో స్వయం ఉపాధి కల్పించారు. ఇటీవల జిల్లాకలెక్టర్ డాక్టర్ ఏ.సిరి చేతుల మీదుగా వీరికి పంపిణీ చేశారు. ● మరో 10 మంది స్వయం ఉపాధి పొందేందుకు చేతివృత్తుల్లో శిక్షణ ఇప్పించేందుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే మిగిలిన వారందరికీ ఉపాధి కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ● ప్రత్యామ్నాయ ఉపాధి ఫలితంగా బంగారుపేటలో దాదాపు 70 శాతంపైన నాటుసారా అదుపులోకి వచ్చినట్లు భావిస్తున్నారు. ● అధికారులు ప్రతిరోజూ బంగారుపేటను మూడు విడతలు గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షిస్తూ దాడులు కొనసాగిస్తున్నారు. దాడులు, కేసులు, జైలు జీవితంతో విగిసిపోయి నాటుసారా తయారీదారులు పరివర్తన వైపు ఆసక్తి చూపుతున్నారు. ● నాటుసారా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే విషయంలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని, త్వరలోనే మిగిలిన వారికి ఆటోలు, తోపుడుబండ్లు, టైలరింగ్ ఇతరత్రా ఉపాధి కల్పిస్తామని మద్యనిషేధ, ఆబ్కారీశాఖ కర్నూలు స్టేషన్ సీఐ చంద్రహాస్ తెలిపారు.

బాలిక ఆశలపై నీళ్లు

దివ్యలక్ష్మి

హాలహర్వి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా శాసనసభలో ప్రస్తావించాలనే ఉద్దేశంతో ఉన్న విద్యార్థిని ఆశలపై అధికారులు నీళ్లు చల్లారు. ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల మండల, నియోజవర్గ స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో మొదటి, రెండో, మూడో స్థానంలో నిలిచిన వారికి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థుల వివరాలు డీఈవో కార్యాలయానికి పంపారు. ఆలూరు నియోజకవర్గం నుంచి హాలహర్వి మండలం గూళ్యం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సీయం దివ్యలక్ష్మి మొదటి స్థానంలో, హాలహర్వికి చెందిన ప్రవీణ్‌కుమార్ రెండో స్థానంలో నిలిచారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే.. మొదటి స్థానంలో ఉన్న విద్యార్థిని కాదని రెండో స్థానంలో ఉన్న వారిని ఎంపిక చేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేశారు. తమ కుమార్తె విజయవాడలో జరిగే మాక్ అసెంబ్లీలో పాల్గొంటుందని ఎంతో సంబర పడితే.. అధికారుల అనాలోచిత నిర్ణయం ఎంతో బాధ కలిగించిందని విద్యార్థి తండ్రి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అయితే మారుమూల పల్లెలో బాలికలను, వారి విద్యను నిరుత్సాహపరచడమే అవుతుందని మంత్రి లోకేశ్‌కు సామాజిక మాధ్యమం ద్వారా లేఖ పంపారు. దీనిపై ఎవరిని సంప్రదించాల్లో అర్థం కావడం లేదని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అరచేతిలో తపాలా సేవలు

☛ అందుబాటులోకి డాక్ సేవా యాప్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: తపాలా సేవలు పొందేందుకు పోస్టాఫీసులకు వెళ్లాల్సిన పని లేదు. అక్కడ గంటల తరబడి క్యూలో వేచి ఉండి ప్రయాస పడనక్కర్లేదు. ఇల్లు, ఆఫీస్.. ఎక్కడ ఉన్నా అక్కడి నుంచే అన్ని రకాల పనులను డాక్ సేవా యాప్ ద్వారా పొందవచ్చు. ప్రభుత్వం ఇటీవల దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

మీ కోసం

నంద్యాల డివిజన్ : నంద్యాల, నందికొట్కూరు, బనగానపల్లె, ఆళ్లగడ్డ

సబ్ పోస్టాఫీసులు : 47

ప్రధాన తపాలా కార్యాలయం : 1

బ్రాంచి తపాలా కార్యాలయాలు : 284

ఖాతాదారులు : 24,430

ఇవి పొందవచ్చు..

స్పీడ్ పోస్ట్, పోస్టేజీ లెక్కింపు, మనీ ఆర్డర్, పార్శిల్ ఎక్కడ ఉందో తెలుసుకోవడం, ఫిర్యాదుల రిజిస్ట్రేషన్, డిపాజిట్లు, కొత్త బీమా పాలసీ తీసుకోవడం, బీమా ప్రీమియం చెల్లింపు, సేవింగ్స్ ఖాతాలో నగదు జమ, నెట్ బ్యాంకింగ్, పాస్ పుస్తకం, అప్‌డేట్ చేసుకోవడం, పోస్టాఫీసు చిరునామా తెలుసుకోవడం వంటి అనేక సేవలు ఈ యాప్ ద్వారా పొందవచ్చు.

■ దేశీయ, అంతర్జాతీయ పార్శిల్ సేవలకు ఎంత ఛార్జీ అవుతుందో కూడా యాప్‌లోనే లెక్కించవచ్చు. యాప్‌లో సర్వీస్ రిక్వెస్ట్ పెడితే సమీపంలోని తపాలా కార్యాలయం నుంచి ఓ ఉద్యోగి వచ్చి పార్శిల్ తీసుకెళ్తారు. అది సంబంధిత చిరునామాకు చేరేంత వరకు ట్రాక్ చేసుకోవచ్చు.

డౌన్‌లోడ్ ఇలా..

గూగుల్ ప్లే స్టోర్‌లో డాక్ సేవా పేరును టైప్ చేస్తే అధికారిక యాప్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలి. అనంతరం మొబైల్ నంబరు లేదా ఈ మెయిల్ ఐడీతో లాగిన్ అయ్యి సేవలు వినియోగించుకోవచ్చు. డాక్ సేవా సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల తపాలా శాఖ సూపరింటెండెంట్ అప్పల స్వామి సూచించారు.

ప్రజలకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలి

రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం గూడూరు మండలంలోని కె.నాగలాపురం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి అడిగి కేసులపై సమీక్ష నిర్వహించారు. కేసులు, శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలపై, మహిళ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలన్నారు. అనంతరం నాగలాపురంలోని సుంకులాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ జె.బాబు ప్రసాద్, సీఐ గుణశేఖర్ బాబు, కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబునాయుడు, నాగలాపురం ఎస్సై శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

కంకర దారి.. అధ్వానంగా మారి

మండలంలోని గాజులదిన్నె స్టేజీ-ఈదులదేవరబండకు వెళ్లే రహదారి పిల్లిగుండ్ల గ్రామ శివారులో గుంతలమయంగా మారింది. ఆ దారిలో కిమీ వరకు మరమ్మతులు చేపట్టారు. ఆ మార్గంలో ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. కంకర తెలి ఉండడంతో ఎర్రబాడు, పిల్లిగుండ్ల, నెరుడుప్పల, ఒంటెడుదిన్నె, బండగట్టు, ఐరన్‌బండ గ్రామాల ప్రజలు రాకపోకలకు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. కొంత మంది వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు తర్వగా పనులు పూర్తి చేయాల్సి ఉంది. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

కర్నూలు, నెల్లూరు జట్ల మధ్య జరుగుతున్న పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఆదర్శంగా నిలవాలని డీఈవో శామ్యూల్‌పాల్ కోరారు. నగరంలోని జోహరాపురంలోని దర్గా మైదానంలో ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 బాలబాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారుల కవాతును, గౌరవ వందనాన్ని స్వీకరించారు. కర్నూలు, నెల్లూరు జట్ల మధ్య మొదటి మ్యాచ్‌ను టాస్ వేశారు. ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి టి.కృష్ణ, కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ సొల్మన్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గోపి, వెంకటేశ్వర్లు, శిక్షకులు ఆనంద్, పోటీల పర్యవేక్షకులు బి.ప్రవీణ్(నెల్లూరు), టి.లక్ష్మికుమారి(అనంతపురం), న్యాయవాది రామశేషన్న, శేషిరెడ్డి, పుల్లన్న, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

డిగ్రీ పరీక్షలో ఎనిమిది మంది డిబార్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న డిగ్రీ 3, 5వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమైనట్లు వీసీ వెంకటబసవ రావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సెయింట్ జోసెఫ్ మహిళా డిగ్రీ కళాశాల, శంకరాస్ డిగ్రీ కళాశాలల పరీక్ష కేంద్రాలను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. వీసీ మాట్లాడుతూ మొదటి రోజు 3వ సెమిస్టర్ పరీక్షకు 9,463 మందికి గాను 8,611 మంది హాజరైనట్లు చెప్పారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన ఎనిమిది మంది విద్యార్థులను డిబార్ చేశామన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గండాలు

☛ శుభ్రత లోపించి అస్వస్థత ☛ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఘటనలు

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం చింతకుంట-3 అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది చిన్నారులు ఉన్నారు. గర్భిణులు, బాలింతలు మొత్తం మరో 20 మంది కేంద్రానికి వస్తున్నారు. ఇక్కడ నీటి అవసరాల నిమిత్తం రెండు ట్యాంకులు ఏర్పాటు చేశారు. ట్యాంకు నుంచి వెళ్తున్న వృథా నీరు అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిలుస్తోంది. అక్కడి నుంచి వెళ్లేందుకు సరైన మురుగు కాల్వ లేక పారిశుద్ధ్యం లోపించింది. దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు రాకముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆదోని మండలం నాగలాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అపరిశుభ్ర వాతావరణం కారణంగా గత వారం 11 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. జిల్లా అధికారులు పర్యటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని.. కేంద్రం చుట్టూ శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: చిన్నారులకు పోషకహారం అందించి.. ఆరోగ్యంగా, బలంగా తయారు చేయాల్సిన అంగ్‌వాడీ కేంద్రాలు గండాలను తెచ్చిపెడుతున్నాయి. పది రోజుల వ్యవధిలో ఉమ్మడి జిల్లాలో రెండు కేంద్రాల్లో చిన్నారులు వాంతులు, విరేచనాలకు గురయ్యారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వంటకు వినియోగించే సరకులు, కూరగాయలు నాణ్యతగా లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణం, పరిసరాలు, గదుల నిర్వహణ సరిగా లేకపోవడంతో చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారు.

● నంద్యాల జిల్లా పాములపాడు మండలం మట్టకందాల గ్రామంలోని మూడో అంగనవాడీ కేంద్రంలో చిన్నారులు పాలు, గుడ్డు, భోజనం చేసి సాయంత్రానికి ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత 8 మంది చిన్నారులు వాంతులు చేసుకుంటూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పీడీ లీలావతి గ్రామంలో పర్యటించి పాలు, గుడ్డు, అన్నం బాగానే ఉందని.. చుక్క కూర పప్పులో లోపాలేమైనా ఉన్నాయేమోనని పరిశీలిస్తున్నామని.. నీరు, ఆహార నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నామన్నారు.

ఉమ్మడి కర్నూలు జిల్లా

మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు: 3,558

ప్రతి నెలా వెచ్చిస్తున్న నిధులు: రూ.16.35 కోట్లు

నిర్వహణలో లోపాలు: శుభ్రత పాటించకపోవడం, వంట వండే చోట సరిగా లేకపోవడం, నాసిరకం సరకులు వాడటం.

జిల్లా అధికారులు దృష్టి సారిస్తేనే..

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చాలా వరకు అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. కేంద్రంతో పాటు చుట్టుపక్కల పారిశుద్ధ్యం లోపించడంతో చిన్నారులు అస్వస్థతకు గురవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు కొందరు నాణ్యతలేని ఆకుకూరలు, కూరగాయలతో వండి చిన్నారులకు భోజనం వడ్డిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై జిల్లా అధికారులు స్పందించి ఆయా కేంద్రాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టి చిన్నారులకు శుభ్రమైన.. వాతావరణం.. నాణ్యమైన భోజనం అందేలా చూడాల్సిన అవసరం ఉంది.

కుడా అనుమతితో భవనాలు నిర్మించుకోవాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: కుడా అనుమతితో భవనాలు నిర్మించుకొని, ప్రభుత్వానికి సహకరించాలని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు భవన నిర్మాణదారులకు సూచించారు. మంత్రాలయంలో శుక్రవారం ఆయన కుడా సిబ్బందితో కలిసి ప్రధాన రహదారి, రామచంద్రనగర్ కాలనీ, సంత మార్కెట్ తదితర కాలనీల్లో నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. సోమిశెట్టి మాట్లాడుతూ.. ఇప్పటిదాకా అనుమతి తీసుకోకుండా నిర్మిస్తున్నవారు బిల్డింగ్ అప్రువల్ (బీపీఎస్) తీసుకోవాలని, నాన్ అప్రువల్ ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఎల్ఆర్ఎస్ అనుమతి తప్పనిసరి అన్నారు. అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపడితే కుడా చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. బీపీఎస్ ద్వారా పంచాయతీలకు ఆదాయంతో పెరుగుతుందన్నారు. ఇప్పటిదాకా మంత్రాలయంలో 25కు పైగా భవనాలు అనుమతి పొందాయన్నారు. హోంస్టే నిర్మాణదారులు అనుమతి తీసుకొని, భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో కుడా సిబ్బంది పాల్గొన్నారు.

5న ధ్రువపత్రాల పరిశీలన

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ఆర్టీసీలో పలు విభాగాల్లో అప్రెంటిషిప్ కోసం దరఖాస్తు చేసుకున్న ఐటీఐ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన వచ్చే నెల 5వ తేదీన ఉంటుందని శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ నజీర్ అహ్మద్ శుక్రవారం తెలిపారు. కర్నూలు జోనల్ ట్రైనింగ్ కళాశాలలో హాజరుకావాలని పేర్కొన్నారు. డీజిల్ మెకానిక్ ట్రేడ్ వారికి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మోటర్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, పెయింటర్, ఫిట్టర్, సివిల్ వారికి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే హాజరుకావాలని అన్నారు. వివరాలకు కార్యాలయ సమయాల్లో సంప్రదించాలని కోరారు.

పీఎం ఆవాస్ యోజనకు 30 వరకు గడువు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలకు అర్హత కలిగిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి శుక్రవారం తెలిపారు. గ్రామ సచివాలయంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా పేర్లను నమోదు చేసుకొనేందుకు ఈనెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఇప్పుడు పేరు నమోదు చేసుకోకుంటే 2029 వరకు అవకాశం లేదన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల అసిస్టెంట్ ఇంజినీరింగ్(హౌసింగ్) వారిని సంప్రదించవచ్చని తెలిపారు.

జగన్ నాటకం రక్తికట్టలేదు

○ తెదేపా కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

మాట్లాడుతున్న తిక్కారెడ్డి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఏదో ఒక సాకు చూపి కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు పొందాలని పాచిక వేశారని, జగన్ పాచిక పారలేదని, జగన్ నాటకం రక్తికట్టలేదని కర్నూలు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్‌రెడ్డి 20వ తేదీన కోర్టుకు హాజరవుతున్నారని, అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హైదరాబాద్ రావాలని అక్కడ గందరగోళ పరిస్థితులు సృష్టించి, కోర్టు దృష్టిని మరల్చి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు పొందాలనుకున్నారని అన్నారు. అయితే పోలీసులు తీసుకున్న కట్టుదిట్టమైన చర్యల వల్ల జగన్ కోరిక నెరవేరలేదని అన్నారు. జగన్ పాలనలో చేసిన అరాచకాల వల్లే ప్రజలు వారిని 11 సీట్లకు పరిమితం చేశారని గుర్తు చేశారు. ఇలా బల ప్రదర్శనలు చేసి వ్యవస్థలను భయపెట్టే ప్రయత్నం మానాలని, వ్యవస్థలను గౌరవించాలని సూచించారు.

ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.16,666

కర్నూలు మార్కెట్: కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీలో శుక్రవారం వివిధ పంట ఉత్పత్తుల ధరల వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు మార్కెట్‌కు 91 క్వింటాళ్ల ఎండుమిర్చి రాగా క్వింటా కనిష్ఠ ధర రూ.3,200, మధ్యస్థ ధర రూ.8,330, గరిష్ఠ ధర రూ.16,666లు పలికింది. వేరుసెనగ క్వింటాలు గరిష్ఠ ధర రూ.7,109, పూల విత్తనాలు రూ.6,200, ఆముదాలు రూ.5,749, వాము క్వింటాల్ గరిష్ఠ ధర రూ.12,260, మొక్కజొన్న 1,760, కందులు రూ.6,420లకు వ్యాపారులు ఈ-నామ్ పద్ధతిలో వ్యాపారులు కొనుగోలు చేశారు.

ఇంటి నుంచి వెళ్లి..శవమై తేలి

వి.కోటేశ్వరి (పాతచిత్రం)

కౌతాళం, న్యూస్‌టుడే: ఇంటి నుంచి వెళ్లిన ఓ వివాహిత గురువారం రాత్రి ఎల్లెల్సీ కాలువలో శవమై తేలారు. పోలీసుల వివరాల మేరకు.. కౌతాళం మండలంలోని కామవరం గ్రామానికి చెందిన వడ్డె వీరేష్ తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పులికల్ గ్రామానికి చెందిన వడ్డె కోటేశ్వరి(23)ని తొమ్మిది నెలల కిందట వివాహం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆమె మూడు రోజుల కిందట ఇంటి నుంచి బయటకు వెళ్లారు. దీనిపై కౌతాళం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు విచారణ చేస్తుండగానే ఆమె కాలువలో శవమై కనిపించారు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శవపరీక్ష నివేదిక ఆధారంగా కేసులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, అంతవరకు అనుమానాస్పద మృతిగానే పరిగణిస్తాన్నామని సీఐ అశోక్ కుమార్ తెలిపారు. మృతురాలిది ఆత్మహత్య కాదని, వరకట్న వేధింపులు ఉండేవని ఆమె కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని కిసాన్‌ఘాట్ వద్ద శుక్రవారం ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందారు. కొందరు గుర్తించి సమాచారం ఇవ్వటంతో కర్నూలు మూడో పట్టణ పోలీసుస్టేషన్ పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వివరాలు తెలియక పోవటంతో మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాల కోసం ఆరా తీస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

నెట్వర్క్ లీడర్స్‌కు మంచి అవకాశం నూతనంగా స్టార్ట్ఐన HYD కంపెనీలో మల్టిపుల్ ప్రొడక్ట్ బేస్డ్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. 99599 74159.

JOBS

3S Solutions: Required Marketing Executives for Solar Company. Contact: 80740 91107.

Wanted Male Academic Principals qualification any Degree/ PG, Salary: 25000/- to 30,000/- having experience in Educational Sector will be preferable, Age limit: 30 to 45 years. Working location: Kurnool, Contact: 92487 33342.

వంట మనిషి కావలెను. ఇంట్లో వంట చేయడానికి ఆడ మనిషి కావలెను. వెజ్/ నాన్ వెజ్, అన్ని రకాల వంటలు వచ్చి ఉండాలి. సెల్: 79955 32221.

కర్నూలులోని మెడికల్ ఏజెన్సీ మరియు పాల షాపులో పనిచేయుటకు ఆఫీసు బాయ్స్ మరియు డెలవరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి. Cell: 83286 75684.

నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హై స్కూల్ హాస్టల్ నందు ఇంగ్లీష్, మ్యాథ్స్, బయాలజి సబ్జెక్టులు బోధించుటకు ప్రైమరీ హైస్కూల్ రెసిడెన్షియల్ టీచరు కావలెను. సంప్ర: 63020 26495, 95501 31444, 94410 56875.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి

ఆలూరు, న్యూస్‌టుడే: వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే పింఛనుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఖజానా శాఖ జిల్లా అధికారి సుబ్బరాయుడు సూచించారు. ఆలూరులోని ఉప ఖజానా శాఖ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనవరి నుంచి రెండు నెలల పాటు విశ్రాంత ఉద్యోగులు జీవన ప్రమాణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) అందించాల్సి ఉందని చెప్పారు. దస్త్రాలు పరిశీలించారు. ఉప ఖజానా శాఖ అధికారి శ్రీనివాసులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ సేవలపై ఆరా

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని పాత ఆకాశవంతెన కింది భాగంలోని అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం అల్పాహారం సమయంలో పురపాలక సంఘం ఇన్‌ఛార్జి కమిషనర్ నాసీర్‌హుసేన్ పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో సేవలను అడిగి తెలుసుకున్నారు.

చెత్త సేకరణ పరిశీలన

వెల్దుర్తి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తిలో చేపడుతున్న చెత్త సేకరణను ఎంపీడీవో సుహాసిని, డిప్యూటీ ఎంపీడీవో రవికిషోర్, సీఆర్పీ రామిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు దేవమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని పండిత్ నెహ్రూ రహదారిలో గుంతలు పడ్డాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – విజయ్, ఆదోని

✔: త్వరలో గుంతల పూడ్చివేత పనులు చేపట్టి, సమస్యను దూరం చేస్తాం.
– నాసీర్‌హుసేన్, ఇన్‌ఛార్జి కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: నంచెర్ల బీసీ కాలనీలో లోవోల్టేజీతో ఇబ్బందులు పడుతున్నాం. అదనపు నియంత్రికను ఏర్పాటు చేయాలి. – గోపాల్, నంచెర్ల

✔: కొత్త నియంత్రిక ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. – జంబన్న, ఏఈ చిప్పగిరి

చుంచుఎర్రగుడి (కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: చుంచుఎర్రగుడి గ్రామంలోని బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు వెలిగేలా చేయగలరు. – రామయ్య, చుంచుఎర్రగుడి

✔: సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.
– మహాదేవమ్మ, సర్పంచి, చుంచుఎర్రగుడి

యడవలి (మద్దికెర), న్యూస్‌టుడే: ?: యడవలిలో మురుగు రోడ్డుపై పారకుండా కాల్వలు నిర్మించాలి.
– హనుమన్న, యడవలి

✔: నిధులు సమకూరిన వెంటనే నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – పరమేశ్వరప్ప, పంచాయతీ కార్యదర్శి,

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని లంగరబావివీధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది.
– నారాయణ, ఆదోని

✔: ప్రజారోగ్య విభాగం సిబ్బందికి సూచించి శుభ్రత పనులు చేయిస్తాం.
–నాసిర్‌హుసేన్, ఇన్‌ఛార్జి కమిషనర్

సంక్షిప్త సమాచారం

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలకు వచ్చే పత్తి రైతులను వెనక్కి పంపకుండా, మద్దతు ధరలతో కొనుగోలు చేయాలని జేసీ నూరుల్ ఖమర్ తెలిపారు. ఆదోని శివారులోని ఎన్డీబీఎల్, దాదా పీర్ పత్తి పరిశ్రమల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జేసీ పరిశీలించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, యార్డు కార్యదర్శి గోవిందు పాల్గొన్నారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: పాడి రైతులకు 200 బస్తాల పౌష్టికాహారంతో కూడిన పశువుల దాణా మంజూరైనట్లు తుగ్గలి మండల ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి బాలకృష్ణ తెలిపారు. జొన్నగిరి పశువైద్య కేంద్రానికి 70, తుగ్గలికి 65, ముకెళ్ల పశువైద్య కేంద్రానికి 65 బస్తాలు వచ్చినట్లు ఆయన చెప్పారు. రాయితీపై ఒక్కో బస్తాకు రూ.555 చెల్లించాలన్నారు.

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోనికి మంజూరైన వైద్య కళాశాల నిర్వహణను ప్రైవేటుకు అప్పగించాలనే నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వైకాపా పట్టణ అధ్యక్షుడు దేవ తెలిపారు. రెండో వార్డులో వైకాపా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ దేవదాసు, నాయకులు నారాయణ, దినేష్, బాబు, ఇర్ఫాన్‌బాషా, చిన్నవీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని సంఘం నాయకులు పేర్కొన్నారు. మద్దికెరలో శుక్రవారం ఎస్టీయూ సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నారాయణస్వామి, వెంకటరమణయ్య, అధ్యక్షుడిగా గోవిందప్ప, ప్రధాన కార్యదర్శిగా బీరప్ప, ఆర్థిక కార్యదర్శిగా రామచంద్రయ్య, జిల్లా కౌన్సిలర్లుగా చంద్రశేఖర్, ఆంజనేయులు శీనప్ప, సత్తార్ తదితరులను ఎన్నుకున్నారు.

ముంచుకొస్తున్న ముప్పు..

ఏదీ కనువిప్పు

☛ దిగువ కాల్వలో ఆగనున్న నీటి సరఫరా

☛ నత్తనడకన ఎస్.ఎస్.ట్యాంకు మరమ్మతు పనులు

ఆదోని పట్టణ శివారులోని బసాపురం నీటి కుంటలో రూ.1.15 కోట్లతో చేపట్టిన మరమ్మతు పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఓ వైపు తుంగభద్ర జలాశయం గేట్ల మరమ్మతుల కారణంగా.. జనవరి నుంచి దిగువ కాల్వ (ఎల్లెల్సీ)కు నీటి సరఫరా నిలిచిపోనుంది. ఆ లోపు నీటి కుంట లోపలి భాగంలో పనులు వేగంగా పూర్తిచేసుకోవాల్సిన చోట నెమ్మదిగా సాగుతున్నాయి. కుంట లోపలి భాగంలో గత వైకాపా ప్రభుత్వంలో రెండు వైపుల మట్టి కట్టలు దెబ్బతిన్నాయి. గతంలో రూ.కోటి వ్యయం చేసి మట్టి కట్టతో పాటు ఇసుక బస్తాల అడ్డుకట్ట పనులు చేపట్టారు. చేసిన చోటే మళ్లీ దెబ్బతినడంతో పాటు కొత్తగా మరో చోట మట్టి కట్ట మూడు వైపులా మట్టి కట్ట దెబ్బతింది. ఆదోని పట్టణ ప్రజల దాహార్తి తీర్చడంలో బసాపురం ఎస్.ఎస్.ట్యాంకు కీలక పాత్ర పోషిస్తోంది. ఎంత త్వరగా పనులు పూర్తిచేసుకుంటే, అంత త్వరగా నీటి పంపింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. నేటికీ పనులు చేపట్టి ఇరవై రోజులవుతోంది. మట్టి కట్ట పనులు పూర్తికాలేదు. ఇంకా ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

అడుగడుగునా ఆటంకాలు

నీటి ట్యాంకు పనులు అక్టోబరులోనే ఆరంభించాల్సి ఉంది. వర్షాల వల్ల పనులకు ఆటంకం ఏర్పడింది. దీంతో నవంబరు ఒకటో తేదీ నుంచి పనులు చేపట్టారు. ప్రజల నీటి అవసరాలు కావడంతో, రేయింబవళ్లు పనులు చేస్తే.. 30 రోజుల్లో పూర్తవుతాయి. మొన్నటి వరకు వర్షాలు, ఇటీవల మట్టి సమస్యలు ఏర్పడినట్లు తెలుస్తోంది. పక్కన ఉన్న నియోజకవర్గంలో మట్టి కోసం వెళ్తే.. రాజకీయంగా ముడిపెట్టి, సరఫరాను అడ్డుకున్నట్లు తెలిసింది. దీంతో రాజకీయంగా చర్చలు జరపడంతో, గ్రావెల్ సరఫరాకు ఆటంకాలు తొలగాయి. సుమారు 200 టిప్పర్ల మేర గ్రావెల్ అవసరమవుతుందని అంచనా. వందల సంఖ్యలో ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

బసాపురం నీటి కుంట వద్ద జరుగుతున్న పనులు

ఓ వైపు పనులు చేస్తూనే..

మట్టి కట్ట పటిష్ఠత (రోలింగ్) పనులు పూర్తయితే, అనంతరం ఇసుక బస్తాలతో అడ్డుకట్ట పనులు ప్రారంభించనున్నారు. ఓ వైపు ఇసుక బస్తాల అమరిస్తే.. మరోవైపు నీటి పంపింగ్ సమానంగా చేసుకోవాలని భావిస్తున్నారు. నీటి కుంట సామర్థ్యం 3,110 మిలియన్ లీటర్లు.. ప్రస్తుతం 20 శాతం లోపే నీటి నిల్వ ఉంది. డిసెంబరు ఆఖరు నాటికి పనులు పూర్తవుతాయని అంచనా. ఇక జనవరి 10 తర్వాత నుంచి ఎల్లెల్సీకి నీటి సరఫరా నిలిచిపోనుంది. ఆ లోపు 75శాతం అంటే 2,350 మిలియన్ లీటర్ల నీటితో నింపుకోవాలని భావిస్తున్నారు. ఇక మరో 30 రోజులకు సరిపడా నీరు రాంజల చెరువులో నిల్వ ఉంది. దీంతో పాటు మధ్యలో వేసవి దాహార్తి సమస్యలు తీర్చేందుకు దిగువ కాల్వకు నీటి సరఫరా చేపట్టే అవకాశాలున్నాయని యంత్రాంగం భావిస్తోంది. అన్ని అనుకున్నట్లుగా నిర్ణయాలు అమలైతేనే.. ఈ వేసవి వరకు ఎలాగోలా నీటి ఇక్కట్ల నుంచి గట్టెక్కవచ్చు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదు.

వాలీబాల్ విజేత డిగ్రీ కళాశాల జట్టు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కళాశాల వాలీబాల్ టోర్నమెంట్‌లో పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. తుది పోరులో సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టుతో తలపడి విజయం సాధించిన జట్టును, శిక్షణ ఇచ్చిన వ్యాయామ అధ్యాపకుడు టీఎస్ హుసేన్‌ను కళాశాల ప్రిన్సిపల్ మాధురి, ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

విజేత జట్టుతో ప్రిన్సిపల్ మాధురి, అధ్యాపక బృందం

అపాయం పొంచి ఉంది

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో విద్యుత్తు స్తంభం ఒరిగి పోయి.. ప్రమాదకరంగా మారింది. వాహనం ఢీ కొనడంతో ఇలా ఒరిగిపోయింది. అసలే సీజన్, అధిక మొత్తంలో పంట దిగుబడులు అమ్మకానికి వస్తున్నాయి. ఏ మాత్రం ప్రమాదం జరిగినా ఇబ్బందే. విద్యుత్తు స్తంభాన్ని మార్చాలని ఇక్కడి వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

బళ్లు గుల్లవుతున్నాయి

దారంతా పెద్ద పెద్ద గుంతలు.. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. లోడుతో వెళ్తున్న బళ్లు గుల్లవుతున్నాయి. పత్తికొండ- గుత్తి ప్రధాన రహదారిలోని రాతన, తుగ్గలి గ్రామాల వద్ద దారంతా గుంతలు పడి పూర్తిగా దెబ్బతింది. దీంతో ఈ దారిలో వెళ్లే వాహనాలు తరుచూ మరమ్మతుకు గురవుతున్నాయి. నాలుగు నెలల కిందట మరమ్మతులు చేపట్టినా ఫలితం లేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ ట్రాక్టర్ లోడుతో వెళ్తూ.. గోతుల దాటే సమయంలో వెనక చక్రం విరిగింది. ఎలాంటి భారీ ప్రమాదం జరగలేదని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. – న్యూస్‌టుడే, పత్తికొండ

స్వచ్ఛందంగా కదలాలి

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు ముందడుగు వేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఆలూరు చెత్త నిల్వ కేంద్రంలో శుక్రవారం పలు గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు, హరిత రాయబారులకు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి చెత్తను ఎలా వేరు చేయాలో అవగాహన కల్పించారు. అంతకు ముందు స్థానిక జాతీయ రహదారిపై స్వచ్ఛత పనులు చేపట్టారు. చిప్పగిరి, దేవనకొండ మండలం కరివేముల, మద్దికెర మండలాల్లో కార్యక్రమం నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఆలూరు, దేవనకొండ, చిప్పగిరి, మద్దికెర

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం క్రాంతినగర్‌కు చెందిన బిణిగేరి ఈరన్న(25) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు. బిణిగేరి ఈరన్నకు భార్య ఉలిగమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈరన్న గ్రానైట్ బండలు వేసే పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. భార్య ఉలిగమ్మ పిల్లలను పాఠశాలలో వదిలేందుకు గురువారం ఉదయం వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈరన్న చీరతో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాము కాటుతో రైతు మృతి

చిన్నహుల్తి(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: తోటలో వంకాయలు కోస్తుండగా పాము కాటుకు గురై రైతు మృతిచెందిన ఘటన చిన్నహుల్తిలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు నాగన్న(46) భార్య నరసమ్మతో కలిసి ఉదయం తోటకు వెళ్లారు. అక్కడ వంకాయలు కోసి గంప ఎత్తుకొని వెళ్తుండగా పాము కాలికి కాటు వేసింది. పొలం నుంచి ఇంటికి చేరుకొని చికిత్స కోసం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స అందించేలోపే మృత్యువాత పడ్డారు. మృతుడికి కుమార్తె శ్రావణి, కుమారుడు వంశీ ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పత్తికొండ పోలీసులు తెలిపారు.

విద్యార్థుల ఉపన్యాసం.. అనర్ఘళం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు

ఆదోని: వింధ్యశ్రీ పాఠశాలలో ఉపన్యాసం చేస్తున్న విద్యార్థి

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న కరస్పాండెంట్ జ్యోతి, ఉపాధ్యాయులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొంటే.. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పాఠశాల కరస్పాండెంట్ జ్యోతి అన్నారు. ఆదోని పట్టణంలోని వింధ్యశ్రీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈనాడు ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పి.ఎస్.హారిక ప్రథమ, బి.దీపిక ద్వితీయ, బి.సాయి అక్షయ తృతీయ స్థానాల్లో నిలిచారు. అనంతరం విజేతలకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.ప్రతాప్, శ్వేతామాయ, లలిత శివజ్యోతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీలతో విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీయొచ్చని ఏపీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. ఈనాడు-ఈటీవీ ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా పత్తికొండ ఏపీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన నవీన్, మల్లికార్జున, ఈశ్వర్‌కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కె.నారాయణ, ఉపాధ్యాయులు రామాంజనేయులు నాయక్, హమీద్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తదితరులు

పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యం

యడవలి (మద్దికెర), న్యూస్‌టుడే: పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు వారికి అండగా నిలుస్తామని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, తెదేపా కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. మండలంలోని యడవలిలో శుక్రవారం వారు పార్టీ జెండాలను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విభేదాలు వీడి తెదేపా గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి కల్పన, జడ్పీ మాజీ అధ్యక్షుడు బత్తిన వెంకటరాముడు, జడ్పీటీసీ మాజీ సభ్యులు రాజన్న, పురుషోత్తమచౌదరి, సహకార సంఘం అధ్యక్షుడు ఆనంద్, తెదేపా నాయకుడు వేణుగోపాల్, నంది జయరాం తదితరులు పాల్గొన్నారు.

యడవలిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

సమస్యల పరిష్కారమే ప్రజావేదిక లక్ష్యం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రజావేదిక ప్రధాన లక్ష్యమని తెదేపా ఆదోని నియోజకవర్గ బాధ్యుడు కె.మీనాక్షినాయుడు అన్నారు. ఆదోని పట్టణంలో తెదేపా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, జిందే శంకర్, లక్ష్మీనారాయణ,

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

శివప్ప, అప్సర్‌బాషా, మదిరె వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పార్థసారథి శుక్రవారం

ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్యే పార్థసారథి

నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి వినతులు వచ్చాయి. పలువురు బాధితులు వినతు సమర్పించారు. కార్యక్రమంలో తెదేపా నాయకురాలు గుడిసె కృష్ణమ్మ, భాజపా మాజీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలకంఠ, ఉపేంద్రకుమార్, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక

నర్సాపురం(వెల్దుర్తి), న్యూస్‌టుడే: నర్సాపురం గ్రామానికి చెందిన ఎల్లరాజు గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కోఆప్షన్ సభ్యుడిగా ఎంపికయ్యారు. కర్నూలులో నిర్వహించిన జిల్లా కమిటీ ఎన్నికలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వెల్దుర్తి బ్రహ్మగుండేశ్వర గొర్రెల, మేకల సొసైటీ అధ్యక్షుడు రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

ఆలూరు అభివృద్ధికి సహకరించాలి

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి నారా లోకేశ్‌ను కోరినట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. అమరావతిలో శుక్రవారం మంత్రి లోకేశ్‌ను కలిసి పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. డిసెంబరులో ఇంటింటికి వైకుంఠం జ్యోతి కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను లోకేశ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, తెదేపా నాయకులు వైకుంఠం దినేష్, రహమాన్ ఆయన్ను కలిసిన వారిలో ఉన్నారు.

ఇంటింటికి వైకుంఠం జ్యోతి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేశ్

దీక్షలో కూర్చున్న అర్చక, బ్రాహ్మణులు

ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని బ్రాహ్మణుల దీక్ష

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. స్థానిక కోట్ల కూడలిలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రిలే దీక్షలు చేపట్టారు. సంఘం అధ్యక్షుడు నకాతే శ్రీధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యధిక గ్రామాలున్న అతి పెద్ద మండలంగా ఉన్న ఆదోనిని నాలుగు మండలాలుగా విభజించాలని కోరారు. పెద్దహరివాణం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు రాఘవేంద్రచార్, వెల్లాల మధుసూదన్‌శర్మ, మఠం రామచంద్ర, దేశాయ్ గిరి, భీమసేనాచార్, మఠం శంకరశాస్త్రి, కరణం మంజునాథ్, వైద్యం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి

వైద్యవిద్య కళాశాల ప్రైవేటీకరణతో విద్యార్థులకు అన్యాయం

హొళగుంద, న్యూస్‌టుడే: ప్రభుత్వం వైద్యవిద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు, ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. హొళగుంద మండల పరిధిలోని కొత్తపేట, నెరణికి, నెరణికి తండా గ్రామంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కొత్తపేట గ్రామంలోని పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీవుల్లా, దరగన్న, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిక్షణతోనే సరి.. ఉపాధి చూపలేదు మరి

☛ మహిళలకు అందని యంత్రాలు

ఆలూరు గ్రామీణం, హాలహర్వి, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా వృద్ధి చెందాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. మహిళలకు శిక్షణ ఇచ్చినా.. ధ్రువపత్రాలు, యంత్రాలు ఇవ్వలేదు. ఇంటి వద్దనే ఉంటూ.. ఉపాధి పొందొచ్చని ఆశపడ్డవారికి నిరాశే ఎదురైంది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ వర్గాల మహిళలకు పట్టణాల్లో మూడు నెలల పాటు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చారు. 75 శాతం హాజరు ఉన్న వారికి ప్రభుత్వం కుట్టు మిషన్ ఇస్తుందని ప్రకటించారు. ఒక్కో బ్యాచ్‌లో 140 మంది శిక్షణ పొందారు. అనంతరం కుట్టు మిషన్ ఇస్తారని ఆశపడిన వారికి నెలలు గడుస్తున్నా.. యంత్రాలు ఇవ్వకపోవడంతో వారు నిరుత్సాహ పడుతున్నారు.

కుట్టు మిషన్ శిక్షణలో పాల్గొన్న మహిళలు

ప్రోత్సాహం కరవు

కుట్టు మిషన్ నేర్చుకునేందుకు మహిళలు మూడు నెలల పాటు కేంద్రాల్లో తర్ఫీదు పొందారు. రోజూ శిక్షణకు వచ్చిన వారు బయోమెట్రిక్ ద్వారా హాజరు కూడా వేశారు. శిక్షణ పూర్తయిన వారికి పరీక్ష నిర్వహించి ధ్రువపత్రాలు అందజేయాలి. ఇప్పటి వరకు ఆ ఊసేలేదు. స్వయం ఉపాధిపొందేందుకు వారికి రుణాలు కూడా మంజూరు చేయాల్సి ఉంది. శిక్షణ పూర్తి చేసుకొని మూడు నెలలు కావస్తున్నా నేటికీ ఎలాంటి పరీక్షలు నిర్వహించలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, హాలహర్వి, ఆస్పరి మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చారు. ఉదయం, మధ్యాహ్నం ఒక బ్యాచ్ చొప్పున మహిళలకు తర్ఫీదు ఇచ్చారు. కుట్టు శిక్షణ పూర్తయిన తర్వాత మహిళలు మిషన్లు ఇస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే శిక్షణ తీసుకున్న వారికి మిషన్లు ఇచ్చి ఉంటే రోజుకు రూ.200 నుంచి రూ.500 వరకు సంపాదించుకునే వీలుండేదని లబ్ధిదారులు చెబుతున్నారు.

మూడు నెలలు గడుస్తున్నా..

- లక్ష్మి, ఆలూరు

కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించాలని భావించా. యంత్రాలు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేదు. మిషన్ ఇస్తే పిల్లల దుస్తులతో పాటు రోజుకు రెండు నుంచి మూడు రవికలు కుట్టినా రూ.300 వస్తాయని భావించా. శిక్షణ పూర్తయి మూడు నెలలు దాటినా.. నేటికీ కుట్టుమిషన్ ఇవ్వలేదు. నేర్చుకున్నది మర్చిపోతామనే ఆందోళన నెలకొంది.

మెలకువలు నేర్చుకున్నా..

- అనిత, ఆలూరు

కుట్టు శిక్షణ పూర్తిచేసుకుంటే.. ప్రభుత్వం మిషన్ ఇస్తుందని చెప్పడంతో శిక్షణ తీసుకున్నా. పంజాబి డ్రెస్, మిడ్డీ వంటి దుస్తులు కుట్టడంలో మెలకువలు నేర్చుకున్నా. ఆధునిక పద్ధతుల్లో దుస్తులు కుడుతూ.. స్వయం ఉపాధి పొందొచ్చని భావించా. హాజరు తగ్గకుండా 75 రోజులు శిక్షణ తరగతులకు హాజరయ్యా. కుట్టు మిషన్ నేటికీ ఇవ్వలేదు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

కార్మికులకు మెరుగైన సౌకర్యాలు

దుస్తులు పంపిణీ చేస్తున్న కమిషనర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య శాఖలో పని చేసే ఉద్యోగులకు అన్నీ వసతులు కల్పిస్తామని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు అవసరమైన గ్లౌజులు, చెప్పులు, ఆయిల్, దుస్తులు పంపిణీ చేస్తామన్నారు. మెరుగైన సౌకర్యాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ నీరజా, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తాం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రాయలసీమలోని చెరువులకు చేప పిల్లలను సరఫరా అయ్యే విధంగా గాజులదిన్నె మత్స్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. జలాశయం వద్ద ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే చేత జలాశయంలోకి 20 లక్షల చేప పిల్లలను వదిలించారు. మత్స్య రైతులు, ఉత్త

చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే బీవీ

త్తరాదుల సంఘానికి నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.5 లక్షల చెక్కును మత్స్యకారులకు అందజేశారు ఎమ్మెల్యే. దృష్టికి ఉన్న గాజులదిన్నె మత్స్యకేంద్ర సమస్యలను రాష్ట్ర మత్స్య శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మన చెరువు..మన సంపద కార్యక్రమంలో భాగంగా గాజులదిన్నె మత్స్య సహకార సంఘం సభ్యులకు చేప పిల్లల ఉత్పత్తి ద్వారా రూ.5 లక్షల వరకు ప్రయోజనం పొందారని జిల్లా మత్స్యశాఖ డీడీ రంగనాథ్ బాబు అన్నారు. ఈ విధానాన్ని జిల్లాలో మొదటి విడతగా సి. బెళగల్, చిన్నటుంబలం చెరువులకు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రబీ సాగు కోసం రైతులకు రాయితీ కింద విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యసహకార సంఘం డైరెక్టర్ పోతులశేఖర్, శ్రీనివాసులు, పెద్దరేకెడ్, రామాంజినేయులు, ఎఫ్‌డీవో నాగరాజు, మద్దిలేటి, యూసుఫ్, గాజులదిన్నె మత్స్యసంఘం అధ్యక్షుడు రంగస్వామి, మునిస్వామి తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: దామోదర్ సంజీవయ్యసాగరను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించి బహుళార్థక ప్రాజెక్టుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. జలాశయం వద్ద రబీ పంటలకు నీటి విడుదల కార్యక్రమం ప్రాజెక్టు డీఈ సుబ్బారాయుడు శుక్రవారం చేపట్టారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ప్రాజెక్టు సాగునీటి సంఘం చైర్మన్ మల్లికార్జునగౌడు హాజరై కడికెర్ల తూము ఎత్తి నీటిని విడుదల చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కైరవాడి విద్యుత్తు ఉపకేంద్రంలో నూతన బ్రేకర్ పనులు చేపట్టడంతో నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్తుశాఖ ఏఈ సుధాకర్ రావు శుక్రవారం తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.6,820

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.6,820 మధ్యస్థ ధర రూ.6,510 కనిష్ఠ ధర రూ.3,566కు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,805 మధ్యస్థ ధర రూ.5,800 కనిష్ఠ ధర రూ. 5,229 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794
కోసిగి 9550434095

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ?: పెద్దనెలటూరు గ్రామంలో చర్చి సమీపంలో ప్రధాన రహదారి గుంతలమయంతో ఇబ్బందిగా మారింది. –కృష్ణయ్య, పెద్దనెలటూరు

✓: సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. – మణిమంజరి, ఎంపీడీవో, గోనెగండ్ల

?: పెద్దనెలటూరు గ్రామంలో సహకార భవనం సమీపంలోని కుళాయికి మరమ్మతులు చేపట్టాలి. – శ్రీనివాసులు, పెద్దనెలటూరు

✓: మరమ్మతులు చేయిస్తాం. – అనంతశయన, ఈవోఆర్డీ, గోనెగండ్ల

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మేకడోన గ్రామంలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. – నర్సయ్య, మేకడోన

సమస్య: కల్లుకుంట గ్రామంలో బస్టాండు వద్ద ప్రధాన అంతర్గత రహదారి ఎదుట మట్టి గరుసు వేయాలి. – ఆటో సూరి కల్లుకుంట గ్రామం

?: చిన్నకడబూరు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం వెనక భాగంలో గొట్టపు ద్వారానే లీకేజీతో నీరు వృథా అవుతోంది. – నర్సన్న, చిన్నకడబూరు

✓: సమస్యలు పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

గూడూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. విజయవాడలోని అమరావతి ఎన్ఆర్డీ సమావేశ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కోడుమూరు నియోజకవర్గంలోని పలు కీలక అంశాలపై చర్చించారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దస్తగిరి

బస్సుల కొరత.. నిత్యం కలత

◆ పెరిగిన రద్దీతో అవస్థల ప్రయాణం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో పరిధిలో బస్సుల సంఖ్య తక్కువగా ఉంది. ప్రయాణికల రద్దీ పెరిగింది. దాంతో ప్రజ అవస్థలు పడుతున్నారు. ఎమ్మిగనూరు-కోసిగి వెళ్లే బస్సులో బుధవారం రాత్రి 137 మంది ప్రయాణికులు ఎక్కారు. దాంతో బస్సు కిక్కిరిసింది. ఆ బస్సును డ్రైవర్ ఏకంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రజలను కిందకు దింపారు. ఆ బస్సులో సామర్థ్యాన్ని మించి రెండింతలు ఎక్కారు. అందుకు బస్సు నడపాలేమని వాపోయారు. నిత్యం బస్సుల రద్దీతో ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మిగనూరు ఆర్టీసీడిపో పరిధిలో బస్సుల కొరత వేధిస్తోంది.

రోజువారి ప్రయాణికులు: 25 నుంచి 30వేలు
మహిళ ప్రయాణికులు: 10 నుంచి 15వేలు
ఆర్టీసీ బస్సులు: 85, గ్రామాలు: 150
కండెక్టర్లు, డ్రైవర్లు సిబ్బంది: 200 మందికిపైగానే
విద్యార్థుల బస్సుల సంఖ్య : 39
అవసరమైన బస్సులు: 26 కిపైగానే

ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్సు

రద్దీగా ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో

ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాలకు చెందిన దాదాపు 150 గ్రామాలు డిపో పరిధిలోకి వస్తాయి. డిపోలో దాదాపు 10వేల మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రయాణికులు 25వేల మంది వరకు ప్రయాణిస్తున్నారు. డిపో పరిధిలో 27 మార్గాలు ఉండగా.. 85 బస్సు నడుపుతున్నారు. బస్సుల కొరతతో కొన్ని గ్రామాలకు తిప్పడం లేదు. ఫలితంగా ప్రజలు బస్సు ప్రయాణానికి కుస్తీలు పడుతున్నారు. కర్నూలు, బళ్లారి, మంత్రాలయం, ఉరుకుందకు వెళ్లే బస్సులు నిత్యం రద్దీగా ఉంటాయి. ప్రధానంగా గ్రామాలకు వెళ్లే బస్సుల పరిస్థితులు అధ్వానంగా మారింది. ఒక్కో బస్సులో కనీసం 70 నుంచి 100 మంది వరకు ప్రయాణిస్తున్నారు.

నిత్యం 15వేల మంది ప్రయాణికులు

బస్సులో నిత్యం కనీసం 10వేల నుంచి 15వేల మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. ఫలితంగా ఉచిత బస్సుతో మహిళల రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రధానంగా ఆదోని, కర్నూలు, కోసిగి, బళ్లారి, బెంగళూరు, హైదరాబాద్, మంత్రాలయం, నాగలదిన్నె, అయిజ, గద్వాల, పెద్దకడబూరు, గోనెగండ్ల, గుంజహళ్లి, పెద్దనెలటూరు, పెద్దమర్రివీడు, సి. బెళగల్, గూడూరు, కోడుమూరు, ఇతర ప్రాంతాలకు బస్సుల కొరత వేధిస్తోంది. రద్దీ పెరిగిన అదనంగా బస్సులు నడపడం లేదని ప్రజలు వాపోతున్నారు.

సరిపడా బస్సులు నడుపుతున్నాం

–మద్దిలేటి నాయుడు, డిపో మేనేజర్

ప్రయాణికుల సంఖ్య బట్టి బస్సులను తిప్పుతున్నాం. కొన్ని మార్గాలలో బస్సుల కొరత ఉంది. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. వారి ఆదేశాల మేరకు బస్సులు నడుపుతాం.

కాల్వలు లేక..ఇబ్బందులు తప్పక

మండలంలోని పార్లపల్లిలో డ్రైనేజీ కాల్వలు అస్తవ్యసంగా మారాయి. కాల్వలు లేక పలు వీధుల్లో మురుగు నీరు రహదారుల్లో ప్రవహిస్తోంది. రోడ్లపై రాకపోకలకు నిత్యం ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. మరుగు దుర్వాసనతో పాటు దోమలకు నిలయంగా మారింది. దోమల వ్యాప్తితో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు డ్రైనేజీ కాల్వలు నిర్మించి మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

అదుపు తప్పితే.. అంతే సంగతి

కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి నుంచి గూడూరుకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. ఆ మార్గంలో నిత్యం ప్రజలు వాహనాలతో రాకపోకలు సాగిస్తుంటారు. మలుపు వద్ద రహదారి ప్రమాదకరంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ప్యాలకుర్తి నుంచి గూడూరు 5 కి.మీ ఉంది. ఆ మార్గంలో సుమారు 15 పెద్ద గుంతలు ఉన్నాయి. ఆ దారిలో ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రహదారికి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

రూ.లక్షలు వెచ్చించారు.. లక్ష్యం మరిచారు

ప్రభుత్వం ప్రతి పంచాయతీలో రూ. లక్షలు వెచ్చించి సంపద సృష్టి కేంద్రాలను నిర్మించింది. గ్రామంలోని చెత్తాచెదారాన్ని ఆ కేంద్రాలకు తరలించాలి. తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువుగా మార్చి విక్రయించగా.. వచ్చే ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉంది. కానీ పంచాయతీ అధికారుల పట్టించుకోవడం లేదు. దాంతో ఆ లక్ష్యం నీరుగారుతోంది. పెద్దకడబూరులో ఊరి బయట కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అది నిరుపయోగంగా మారింది. అందులో పిచ్చి మొక్కలు పెరిగాయి. అధికారులు కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. – న్యూస్‌టుడే, పెద్దకడబూరు

రహదారి నియమాలు పాటించాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: ప్రతి వాహనదారుడు రహదారి నియమాలు పాటించాలని సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్‌రాజ్ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో రహదారి భద్రతపై శుక్రవారం గ్లోబల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు, సిబ్బందితో వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. పలు నినాదాలతో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలోగా వెళ్తున్న విద్యార్థులు

మొక్కల తొలగింపు

స్పందనకు వందనం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరు ఉప విభాగం పరిధిలోని టీబీపీ దిగువ కాలువ వంతెనకు చెట్లు పెరగటంతో ప్రమాదకరంగా మారింది. ఈనెల 19న 'ఈనాడు'లో 'చెట్టుతో చేటు' శీర్షికతో సమస్య ప్రచురితమైంది. స్పందించిన డీఈఈ సుబ్బరాయుడు తుంగభద్ర నది ఎల్లెల్సీ కాల్వ వంతెనకు పెరిగిన చెట్లను తొలగించారు. దాంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సౌకర్యాల కల్పనలో ప్రథమ స్థానం

కౌతాళం, న్యూస్‌టుడే: భక్తులకు సౌకర్యాల కల్పనలో ఉరుకుంద దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ మొదటి ర్యాంకు శుక్రవారం ప్రకటించింది. అక్టోబరులో 1వ ర్యాంకు రావడంతో ఆలయ అధికారులు, డిప్యూటీ కమిషనర్ వాణి సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు ఇకముందు కూడా మెరుగైన సౌకర్యాలు కల్పించి వారి మన్ననలు పొందేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

కంబదహల్(సి.బెళగల్) న్యూస్‌టుడే: రైతులు మిరప పంట సాగులో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందొచ్చని జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటరు సుజాత పేర్కొన్నారు. మండలంలోని కంబదహల్ గ్రామంలో శుక్రవారం మిరప పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..చలి వాతావరణంలో వచ్చే బూడిద, మచ్చ తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రసం పీల్చే పురుగుల ఉధృతి నివారణకు నీలం, పసుపు లింగార్షక బుట్టలను పొలాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కోడుమూరు ఉద్యానవన శాఖ అధికారి మదన్‌మోహన్, రైతుసేవా కేంద్ర సిబ్బంది సునంద, హనీఫ్, రైతులు పాల్గొన్నారు.

కోడుమూరులో కు.ని. శస్త్రచికిత్సలు

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు పట్టణంలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇక నుంచి కుటుంబ నియంత్రణ (కు.ని.) శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని సీహెచ్‌సీ వైద్యాధికారి డా. నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. శస్త్ర చికిత్సల దృష్ట్యా ఆసుపత్రికి నూతనంగా గైనకాలజిస్టు డా. ప్రగతిని నియమించామన్నారు. గర్భిణులు, బాలింతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కర్నూలుకు వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రైవేటు వైద్యులను ఆశ్రయించి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని ఆయన సూచించారు.

సంక్షిప్త సమాచారం

కోడుమూరు: పట్టణంలోని కొండపేట కాలనీ వాసులకు నేడు నీటి సరఫరా విషయంలో అంతరాయం ఏర్పడుతుందని గ్రామ పంచాయతీ ఒక ప్రకటనలో తెలిపింది.

కోడుమూరు గ్రామీణం: జిల్లా పరిషత్ బాలికొన్నత, జీవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల దగ్గరున్న బంకులను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి ఎంపీడీవోకు వినతి పత్రం అందచేశారు. ఎంపీడీవో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

పోలకల్(సి.బెళగల్): పోలకల్‌లో సోమేశ్వర స్వామి ఆలయం సమీప సన్నిధిలో పోలకల్ వైద్యాధికారి అనీత్ ఆధ్వర్యంలో సంచార వైద్యశిబిరం నిర్వహించారు 7 మంది గర్భిణులకు రక్త మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

పోలకల్ (సి.బెళగల్): స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది శుక్రవారం కుష్ఠువ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు ఇంటింటా పర్యటించారు.

గూడూరు గ్రామీణం: కర్నూలులోని ధర్నా చౌక్ వద్ద ఈనెల 24, 25 తేదిల్లో కర్నూలు ప్రగతి ఆధ్వర్యంలో చేపట్టనున్న జల సమర దీక్షకు ప్రజలు తరలి రావాలని కేపీఎస్ అధ్యక్షులు శ్రీహర్ష పోస్టర్లను విడుదల చేశారు.

మంత్రాలయం: రాఘవేంద్రస్వామిని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. పీఠాధిపతి శేషవస్త్రం, జ్ఞాపిక, ఇచ్చి ఆశీర్వదించారు.

సి.బెళగల్: స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో-2 ఆదమ్‌బాషా సూచించారు. విద్యార్థినులు ఫిర్యాదు మేరకు పాఠశాల సందర్శించారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు పెంచాలి

పత్తిని పరిశీలిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు పెంచాలని రైతులు జేసీ నూరుల్ ఖమర్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలోని జిన్నింగ్ మిల్లుల్లోని సీసీఐ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జేసీ పరిశీలించారు. సీసీఐ నాలుగు మిల్లుల ద్వారా రోజుకు నాలుగన్నర వేల క్వింటాళ్లు పరిమితంగా కొనడంతో స్లాట్ బుకింగ్ చేసుకోలేక వారాల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని రైతులు తెలిపారు. పత్తి కొనుగోలు పెంచేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని జేసీ సమాధానమిచ్చారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, తహసీల్దార్ శేషఫణి, కార్యదర్శి చంద్రమౌళి, సీసీఐ ప్రతినిధులు శివరామ్, మంగేష్, ఏవో శివశంకర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రాలయం తెదేపా ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మాధవరంలోని ఆయన నివాసంలో తెదేపా కార్యాలయంలో శుక్రవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. నాలుగు మండలాల ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. వారు పరిష్కరిస్తామని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణాలు, రోడ్డు, మురుగు కాలువల నిర్మాణాలు, రెవిన్యూ సమస్యలు, పింఛను, రేషన్ కార్డులు తదితర అర్జీలను ప్రజలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ..ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. సమస్యలను నిరభ్యంతరంగా తనకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.

వినతులు స్వీకరిస్తున్న రాఘవేంద్రరెడ్డి

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

నందవరం, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని తెదేపా మండల కన్వీనర్ కాశీంవలి అన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరంలో శుక్రవారం తెదేపా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రెండవ విడత కింద రైతులకు రూ. 7వేలు ఖాతాలో జమ చేసిందన్నారు.

కనులపండువగా రథోత్సవం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో శుక్రవారం గిడ్డాంజనేయస్వామి రథోత్సవ వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. స్వామికి ఉదయం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఉదయం సీతా రామాంజనేయస్వామికి ప్రత్యేకంగా పూజలు చేసి కల్యాణోత్సవాన్ని జరిపారు. అనంతరం భక్తులు రథాన్ని లాగారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పాల్గొని స్వామికి పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సుంకేశ్వరి (మంత్రాలయం), న్యూస్‌టుడే: సుంకేశ్వరి గ్రామంలో రామలింగేశ్వరస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

పాఠశాల తనిఖీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న అన్నీ పథకాలు సక్రమంగా అమలు చేయాలని ఆదోని డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి ఆదేశించారు. సంతనాగలాపురం హైస్కూల్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం బోధించాలన్నారు. పాఠశాలలో అన్నీ మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎర్రకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌసియాబేగం అన్నారు. గౌసియాబేగం మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థి కరుణం ఆచారి హాకీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అన్నీ విధాలుగా చేయూత అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: బాలికల క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పట్టణ సీఐ శ్రీనివాసులు అన్నారు. మాచాని సోమప్ప ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డీఈఐసీ ఆధ్వర్యంలో పిల్లలపై లైంగిక దాడుల నిరోధకంపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. బాలికలను ఎవరైనా యుటీజింగ్ లేదా వేధింపులకు గురి చేసిన అలాంటి వ్యక్తుల సమాచారాన్ని 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, పట్టణ ఎస్సై మధుసూదన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఐసీడీఎస్ సీడీపీవో సఫార్‌ఉన్నీసాబేగం, లీగల్ న్యాయవాది విమల, డీఈఐసీ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: పట్టణం, మండలంలోని గ్రామాల్లో తాగునీరు, రహదారులు, కాల్వలు ఇతర సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సీపీఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జె. మోహన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. గూడూరు నగరపంచాయతీగా మార్చినా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు. తహసీల్దారు వెంకటేష్ నాయక్, ఛైర్మన్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

సౌళహళ్లి (మంత్రాలయం), న్యూస్‌టుడే: మండలంలోని సౌళహళ్లి గ్రామంలో నూతన ఆంజనేయ స్వామి ఆలయాన్ని శుక్రవారం ఆలయ ధర్మకర్తలు విశేష పూజలు చేసి ప్రారంభించి ధ్వజ స్తంభం ప్రతిష్ఠించారు. మాలపల్లికి చెందిన సత్యనారాయణరెడ్డి, రాఘవేంద్రమ్మ దంపతుల కుమారుడు రాష్ట్ర భాజపా నాయకుడు సునీల్ కుమార్‌రెడ్డి రూ.40 లక్షలతో నిర్మించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలొచ్చి మొక్కులు తీర్చుకున్నారు. సీఐ రామానుజులు, మాధవరం ఎస్సై విజయ్‌కుమార్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: రైతులు సమక్షంలో భూ రీసర్వేలో తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సమార్లకోట సర్వే అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ సూచించారు. మండలంలోని దిబ్బనదొడ్డి, బూదూరు గ్రామాల్లో శుక్రవారం భూ రీసర్వే పనులను ఆయన తనిఖీ చేశారు. రీసర్వేలో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేల సారవంతంగా ఉంటే అధిక దిగుబడులు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నేల ఆరోగ్యంగా ఉంటేనే పంటల ఉత్పాదకత సాధ్యమని భూసార పరీక్ష కేంద్రం ఏడీఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి అన్నారు. బనవాసి నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ-ఎస్ఎస్‌హెచ్‌పీ పథకం కింద నేల ఆరోగ్యంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఏడీఏ మాట్లాడుతూ.. భూసార పరీక్షలతో కలిగే లాభాలను వివరించారు. విద్యార్థులు మట్టి నమూనాలు సేకరించి పరీక్షించేలా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 50కిట్లను అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ రహిమాన్‌బాషా, కేవీకే తేజ్‌కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

మంత్రాలయం, న్యూస్‌టుడే: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని మంత్రాలయంలో శుక్రవారం గంగపుత్రులు వైభవంగా నిర్వహించారు. భీష్మాచార్యుడి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి పురవీధుల గుండా ఊరేగిస్తూ రాఘవేంద్ర కూడలి మీదుగా తుంగభద్ర నదికి చేరుకున్నారు. నదీతీరంలో కొలువైన గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనం చేశారు. కార్యక్రమంలో గంగపుత్రులు పాల్గొన్నారు.

అక్రమ దందాపై కొరడా

■ అనుమతులు లేకుండా ఇసుక తరలింపు

కౌతాళం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కౌతాళం మండలంలోని నదిచాగి, మరళి, గుడికంబాలి గ్రామాల వద్ద ఇసుక రీచ్‌లను గుర్తించింది. అక్కడి నుంచి ఇసుక తరలిస్తున్నారు. కానీ, ప్రస్తుతం రీచ్‌ల నుంచి గుత్తేదార్లు ఇసుక తరలింపు జరపడం లేదు. నదికి వరదలు రావడంతో ఇసుక తవ్వకాలకు నిలిపివేశారు. దాంతో కొందరు ట్రాక్టర్లతో నదిలోని ఇసుకను దోచుకుని.. కాసులు జమ చేసుకుంటున్నారు. గమనించిన కౌతాళం మండల తహసీల్దార్ ఉన్నతాధికారులతో మాట్లాడి రీచ్‌ల ప్రాంతాల్లో వీఆర్ఏలతో కాపలా, నిఘా ఉంచారు. వీఆర్ఏలు అడ్డుకున్నా.. అక్రమార్కులు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా నదిచాగి రీచ్ సమీపంలోని కుంబళనూరు వద్ద నుంచి ఇసుకను తరలిస్తున్నారు. దాంతో తహసీల్దారు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్లను పట్టుకున్నారు. వాటిని తహసీల్దారు కార్యాలయంలో ఉంచారు. ఆ వాహనాలలో అధికంగా ఆదోనికి చెందివే ఉన్నాయి.

ఇటీవల పట్టుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లు

రెవెన్యూ అధికారుల చొరవ

కౌతాళం మండల రెవెన్యూ అధికారులు, తహసీల్దారు కలసి సిబ్బందితో అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేశారు. నది తీర గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచారు. అక్రమంగా ఎవరు ఇసుకను తరలించినా అధికారులు పట్టుకునేలా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. మండలంలోని కుంబళనూరు గ్రామం వద్ద తుంగభద్ర నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను బుధవారం తహసీల్దారు రజనీకాంత్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు, పోలీసులతో కలసి సుమారు 10 ట్రాక్టర్లను పట్టుకున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు చేసి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహసీల్దారు తెలిపారు. ఆ వాహనాలపై కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

☛ మంత్రాలయంలోఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతుంది. ఇటీవల రెవెన్యూ అధికారులు అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను పట్టుకుని జరిమానా విధించారు.

వారంలోగా ప్రక్రియ ప్రారంభం.

– రవిచంద్, డీడీ మైన్స్, కర్నూలు

మండలంలోని నదిచాగి, మరళి, గుడికంబాలి, ఇసుక రీచ్‌ల నుంచి వారంలోగా ఇసుక తవ్వకాలు, తరలింపు ప్రక్రియ ప్రారంభమవుతోంది. నదికి వెళ్లేందుకు మట్టి రహదారులను చదును, గుంతలు పూడ్చడం వంటి పనులు చేస్తున్నారు. త్వరలోనే ప్రజలకు ఇసుక అందుబాటులోకి వస్తోంది.

గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధించాలి

చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో పుల్లయ్య

నందవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయతీలు పని చేయాలని ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. నందవరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామ, మండల అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సందీప్, ఏపీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలని ఎంపీడీవో రాముడు సూచించారు. చెత్తసేకరణ కేంద్రంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. యజమానికి తడి, పొడి చెత్తను ఇంటిలో వేరు వేరుగా ఉంచేలా సీఆర్‌పీలు ఇంటింటికెళ్లి చెప్పాలన్నారు. అనంతరం దారులపై వేసిన చెత్తను తరలించే పనులను పరిశీలించారు. స్వచ్ఛంధ్ర కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మంత్రాలయం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని ఎంపీడీవో నూర్జహాన్ పేర్కొన్నారు. మంత్రాలయం శివారులోని చెత్త నుంచి సంపద కేంద్రంలో శుక్రవారం 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ నిధులలో 50 శాతం పారిశుద్ధ్య పనులకు వినియోగించాలన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సి.బెళగల్ మండలం ముడుమాల గ్రామాన్ని పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసినట్లు మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరీ, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు
•కర్నూలు •పాణ్యం

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: శనివారం నగరంలో ఉదయం 7గంటల నుంచి 11గంటల మధ్యలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఇందిరానగర్, ఇల్లూరునగర్, సీపీఎం కార్యాలయం ప్రాంతం, పాత ఈద్గా ప్రాంతం తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు డీఈ సెక్షన్ డీఈఈ నాగప్రసాద్ వివరించారు. కల్లూరు మండల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

23న ఎస్టీయూ సమావేశం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఎస్టీయూ భవనంలో ఈనెల 23న జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు గోకారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, రఘునాథ్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి కోటేశ్వరరావు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ?: వీకర్‌సెక్షన్ కాలనీలో మురుగు కాలువ బెడద ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. -విజయ

?: కేసీ కాలువ వినాయక్ ఘాట్ సమీపం నుంచి దేవనగర్ దారిలో సీసీ రోడ్డు వేశారు. క్యూరింగ్ కోసం వేసిన మట్టిని రోజులు గడిచిన తొలగించడం లేదు. -స్థానికులు

✓: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. నగరపాలక అధికారులు

సంఘాలను కలుపుకొని పోవాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: అన్ని సంఘాలను కలుపుకొని పోకుండా కొన్నింటికి మాత్రమే సమాచారం ఇవ్వడం వల్ల బీసీలు నష్టపోతున్నారని జిల్లా బీసీ సంఘాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్‌నాయుడు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్య

సంఘం నాయకులతో మాట్లాడుతున్న ఎంపీ నాగరాజు

క్షుడు చిన్నసోమన్న, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు భీమేశ్వరిలు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సంఘాలకే పత్రాలు పంపుతున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని కోరుతూ కలెక్టర్ ఎ.సిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజులకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ వీరు గత 30 ఏళ్లుగా జూనియర్, సీనియర్, ప్రధాన పర్యవేక్షకులు, సహాయ సంచాలకులు ఒకే జిల్లాలోనే ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో తెదేపా విభాగం విభిన్న ప్రతిభావంతుల ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మక్బూల్‌బాషా, డీపీ రమణారెడ్డి, పద్మావతమ్మ, పుల్లన్న, రామదాసు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో దళారులకు ప్రవేశం లేదు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నగరంలోని సి.క్యాంపు రైతు బజార్‌లో రైతులు మాత్రమే తమ కూరగాయలను అమ్ముకోవాలని, దళారులకు అవకాశం లేదని ట్రేడింగ్ సీఐ శేషయ్య పేర్కొన్నారు. శుక్రవారం ట్రేడింగ్ సీఐ శేషయ్య, ఎస్టేట్ ఆఫీసర్ కల్యాణి, హార్టికల్చర్ కన్సల్టెంట్ శివకుమార్ తదితరులతో రైతుబజార్‌లో సమావేశమయ్యారు. రైతులు కాని వారు, దళారులకు రైతుబజార్‌లో ప్రవేశం లేదని.. ఎవరైనా ఉంటే బయటకు వెళ్లిపోవాలని సీఐ దళారులకు హెచ్చరించారు.

కార్డుదారులకు తీరనున్న కష్టాలు

◆ వచ్చే నెల నుంచి కొత్త లబ్ధిదారులకు రేషన్ సరకులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కొత్త రేషన్‌కార్డుదారులు, విభజన కార్డులకు వచ్చే నెల నుంచి రేషన్ సరకులు పంపిణీ చేయనున్నారు. కూటమి ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను ఆహ్వానించింది. గత మే నుంచి ఇప్పటి వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హులైన లబ్ధిదారుల నుంచి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. గత మే నుంచి నవంబరు 15 వరకు కర్నూలు అర్బన్, రూరల్, కల్లూరు, ఓర్వకల్ మండలాల పరిధిలో 1,683 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశారు. పాత రేషన్ కార్డుల్లో తల్లిదండ్రులు, పెళ్లయిన కుమారులను విభజన చేసేందుకు స్ప్లిట్ కార్డులు (పాత కార్డుల విభజన)కు అవకాశం కల్పించింది. దీంతో కర్నూలు అర్బన్, రూరల్, కల్లూరు, ఓర్వకల్ మండలాల పరిధిలో 3,479 స్ప్లిట్ కార్డులను మంజూరు చేసింది.

స్మార్ట్ కార్డులు

మండలాలకు మంజూరైన కార్డుల వివరాలు ఇలా..

మండలం	కొత్త కార్డులు	విభజన	మొత్తం కార్డులు
కర్నూలు అర్బన్	1,236	1,699	2,935
కర్నూలు రూరల్	257	824	1,081
కల్లూరు	78	461	539
ఓర్వకల్	112	495	607

సెప్టెంబరులో దరఖాస్తుల పరిశీలన

రేషన్ కార్డులకు అర్హులైన వారి దరఖాస్తులను గత సెప్టెంబరు మాసంలో పరిశీలించారు. కొత్త రేషన్ కార్డులతో పాటు పాత కార్డులను విభజన చేసి కార్డులను మంజూరు చేశారు. కొత్త, విభజన కార్డుదారులకు అటు స్మార్ట్ కార్డులను, స్ప్లిట్ కార్డులను పంపిణీ చేయలేదు. ఆ లబ్ధిదారులకు రేషన్ సరకులు పంపిణీ చేయలేదు. దీంతో అర్హులైన లబ్ధిదారులు స్మార్ట్ కార్డులు, రేషన్ సరకుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు.

ఎట్టకేలకు నిర్ణయం

తమకు కొత్త కార్డులు ఎప్పుడొస్తాయని అటు సచివాలయాలు, ఇటు రేషన్ దుకాణాల చుట్టూ లబ్ధిదారులు ప్రదక్షిణలు చేస్తున్నారు. దీంతో పాటు తమ తల్లిదండ్రుల కార్డుల నుంచి తాము విడిపోయామని, కార్డుల విభజన కోసం దరఖాస్తులు చేసుకొని ఆరేడు మాసాలవుతున్నా ఇంత వరకు స్ప్లిట్ కార్డులను మంజూరు చేయలేదని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా.. కొత్త కార్డుదారులకు, స్ప్లిట్ కార్డుదారులకు వచ్చే డిసెంబరు నెలలో రేషన్ సరకులను పంపిణీ చేయనున్నారు. స్మార్ట్ కార్డులను కూడా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాల అధికారులు తెలిపారు. ఎట్టకేలకు వారికి వచ్చే నెల నుంచి రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ అధికారులు జిల్లా పౌరసరఫరాల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

పాడి పరిశ్రమను ప్రోత్సహించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: రైతులకు ఆదాయం పెరిగేలా పాడి పరిశ్రమ, అనుబంధ రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లకు సంబంధించి రెండో త్రైమాసిక డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమానికి బ్యాంకర్లను కూడా ఆహ్వానించి రైతుల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్‌డీఎం రామచంద్రరావు.. రెండో త్రైమాసికానికి నిర్దేశించిన లక్ష్యాలు, వాటి అమలు పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలను తగ్గించే దిశగా ప్రత్యేక నిధులను, కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్బీఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల్లో నిరుపయోగంగా, క్లెయిమ్ చేయని ఖాతాల్లో ఉన్న డబ్బులను గడువులోగా తగిన పత్రాలు సమర్పించడం ద్వారా తిరిగి పొందవచ్చని వివరించారు. సమావేశంలో కెనరా బ్యాంక్ ఆర్ఎం సుశాంత్ కుమార్, ఏపీజీబీ ఆర్ఎం నవీన్‌కుమార్, కేడీసీసీబీ సీఈవో పి.రామాంజనేయులు, సీడీఆర్‌సెటి డైరెక్టర్ పుష్పకుమార్, అధికారులు పాల్గొన్నారు.

ప్రసూతి మరణాలు జరగకూడదు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసూతి మరణాలు సంభవించకుండా ప్రతి గర్భిణికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రసూతి మరణాలకు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు చోటు చేసుకున్న 4 మాతృ మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలిస్తూ ప్రతి కేసులో ఏమి జరిగింది.. మరణానికి దారి తీసిన కారణాలపై సంబంధిత వైద్య అధికారులు, ఏఎన్ఎంలను ఆరా తీశారు. గర్భిణులకు 8, 9 నెలల్లో ప్రతి వారం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. చికిత్సలో నిర్లక్ష్యం ఎదురైతే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే చర్యలు

◆ కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవల కింద రోగులకు మెరుగైన సేవలందించాలని, రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆసుపత్రుల యాజమాన్యాలను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు ఐవీఆర్ఎస్ ద్వారా 11 ఫిర్యాదులు అందాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో స్టాఫ్ కూడా రోగుల నుంచి డబ్బులు వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రి నుంచి చివరి నిమిషంలో ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిస్తున్నారని, దీనివల్ల మరణాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. సీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవ కింద కింద ఇన్ పేషెంట్ కేసులు ఎక్కువ సంఖ్యలో చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.భాస్కర్‌రెడ్డి, డీసీహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, డీఎంఅండ్‌హెచ్‌వో డా.భాస్కర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఎ.సిరి

మాట్లాడుతున్న ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి

మహిళల హక్కులకు ఉద్యమిద్దాం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: మహిళల హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీఆర్‌భవన్‌లో నాయకురాలు భారతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వైకాపా ప్రభుత్వ హయాంలో 30మంది మహిళల మిస్సింగ్ గురించి చెప్పి.. ప్రస్తుతం పట్టించుకోవటం లేదని విమర్శించారు. మహిళల్లో 45 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు రూ.1500ఇస్తామన్నా హామీ నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, రేణుక, పావని, విజయ, కోటమ్మ, ఆశాబేగం పాల్గొన్నారు.

ఎంపీహెచ్‌ఈవోను విచారించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: ఈతాండ్రపాడు పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఎంపీహెచ్‌ఈవో మగ్బుల్ బాషా అక్కడ పని చేస్తున్న వైద్యురాలు, మహిళలపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారన్న ఫిర్యాదుపై శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సత్యవతి విచారించారు. ఈ తాండ్రపాడులో పనిచేస్తున్న డాక్టర్‌తో పాటు తోటి మహిళా స్టాఫ్‌పై అసభ్యకరంగా మాట్లాడంతో అక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి ఫిర్యాదు చేశారు. డీఎంహెచ్‌వో.. ఆదోని డిప్యూటీ డీఎంహెచ్‌వోను విచారణ అధికారిగా నియమించడంతో ఆమె శుక్రవారం మగ్బుల్‌బాషాను విచారించారు. ఆయనతో పాటు ఫిర్యాదుదారులను విచారించారు. నివేదికను డీఎంహెచ్‌వోకు పంపనున్నారు.

రద్దీ మార్గంలో గుంతలతో అవస్థలు

స్థానిక బళ్లారి చౌరస్తాలో నేషనల్ హైవే లాడ్జి, బేకరీ సమీపంలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల్లో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. టెలికాం కేబుల్ వైర్ల కోసం గుంతలు తీశారు. పనులు పూర్తయిన తర్వాత గుంతలను పూడ్చకుండా వదిలేశారు. గత రెండు వారాలుగా ఈ ప్రాంతంలో గుంతలోనే వాహనాల రాకపోకలు సాగుతున్నాయి.

నగరపాలక అధికారులు స్పందించి నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో గుంతలను పూడ్చాలని ద్విచక్ర వాహనదారుడు రమేష్ విన్నవించారు.

–న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

చెత్త వేస్తే రూ.వెయ్యి జరిమానా

కల్లూరు అర్బన్ పరిధిలోని 35వ వార్డులో ఎంఎస్ లక్ష్మీ నగర్‌లో నగరపాలక సంస్థ అధికారులు ఓ విద్యుత్తు స్తంభానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో చెత్త చెదారం వేస్తే వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో చెత్త చెదారం వేయొద్దు. ఇక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయని స్థానిక ప్రజలకు గుర్తు చేసేలా పోస్టర్లు వెలిశాయి.

–న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

దారిలో పోవాలంటే దడ

కల్లూరు చెన్నమ్మ కూడలి నుంచి చింతలముని నగర్‌కు వెళ్లే దారిలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. గత ఐదారు నెలలుగా ఈ ప్రాంతంలో పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ గుంతల్లోనే నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గుంతలదారుల్లో వాహనదారుల ఇక్కట్లు పడుతున్నా నగరపాలక అధికారులు పట్టించుకోవడం లేదని ఆటో డ్రైవర్ షరీఫ్, ద్విచక్ర వాహనదారుడు ఆంజనేయులు విన్నవించారు.

–న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

మెప్మా ఆర్పీ ఉద్యోగుల ధర్నా

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: మహిళా మార్ట్ కోసం గ్రూపు సభ్యులు చెల్లించిన రూ.65లక్షలు గ్రూపు సభ్యులకు తిరిగి చెల్లించాలని, మెప్మా ఆర్పీ ఉద్యోగులపై రాజకీయ నాయకుల జోక్యం నివారించాలని మెప్మా ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు రుద్రమ్మ కోరారు. మెప్మా ఆర్పీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, హెచ్‌ఆర్పీ పాలసీ అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఏపీ మెప్మా ఆర్పీ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఉమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ మాట్లాడుతూ ఆర్పీలను వెట్టిచాకిరి చేయించుకుంటూ.. కనీస వేతనం అమలు చేయడం లేదని వాపోయారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, నగర కార్యదర్శి ఆర్.నరసింహులు, రియాజ్‌బాషా, సుజాత, ప్రసాద్, కన్యక నాగేశ్వరి, సంధ్యారాణి, మంజుల, శ్రీదేవి, జ్యోతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

ఓర్వకల్లు న్యూస్‌టుడే: మండలంలోని నన్నూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల వసంతకుమారి పేర్కొన్నారు. శుక్రవారం పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఫైనల్స్‌కు పంపారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇదొక గొప్ప అవకాశమని జాతీయ సమైక్యత పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

బూటకపు ఎన్‌కౌంటర్లు నిలిపివేయాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: దేశంలో ప్రభుత్వాల పాలన నిరంకుశంగా ఉందని, రాజ్యాంగ హక్కులు అడుగడుగునా ఉల్లంఘిస్తున్నారని ప్రజా సంఘాల కన్వీనర్ రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్లు నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రజాభ్యుదయ సంస్థ నాయకులు భార్గవ, విప్లవ రచయితల సంఘం బాధ్యులు పాణి, ఏఐటీయూసీ నాయకులు మునెప్ప, జగన్నాథం, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, పౌర హక్కుల సంఘం నాయకులు మహేష్, అల్లాబకాస్, ఎస్‌డీపీఐ నాయకులు చాంద్‌బాషా, పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాలు, వామపక్ష సంఘాల నాయకులు

ఫిజియాలజీలో నైపుణ్యం అవసరం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: శరీరంలోని అంతర్గత నిర్మాణాలు ఆరోగ్యంగా ఉంటే రోగాలు దూరంగా ఉంటాయని వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ తెలిపారు. శుక్రవారం కర్నూలు వైద్య కళాశాలలో ఫిజియాలజీ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలను వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ విజయానంద్‌బాబు, డాక్టర్ సాయిసుధీర్, డాక్టర్ సింధియాశుభప్రద, డాక్టర్ ఆదిమూలపు సరేష్, ఫిజియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ సుధారాణితో కలిసి ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఫిజియాలజీ మీద పట్టుసాధిస్తే అనాటమి, ఫార్మ, మైక్రోబయాలజీ, పెథాలజీతో పాటు అన్ని విభాగాల్లో రాణించవచ్చని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాధిక, డాక్టర్ ఎలిజబెత్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చిట్టినరసమ్మ తదితరులు

హెల్మెట్ ధరించకపోతే రూ.1035 జరిమానా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ సీఐ మన్సురుద్దీన్ సిబ్బందితో కలిసి శుక్రవారం నగరంలోని రాజ్‌విహార్, సి.క్యాంపు కూడళ్లలో హెల్మెట్‌పై స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ ధరించని వాహన చోదకులకు అరగంట సమయం ఇవ్వటంతో వెళ్లి తెచ్చుకోగా వారికి పూలు ఇచ్చి అభినందించారు. పలువురికి రూ.1035 చొప్పున జరిమానా విధించారు. ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.

నిర్మాణ వ్యర్థాలను నగరపాలికకు అప్పగించండి

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో నిర్మాణ రంగంలో ఉత్పత్తి అయ్యే గృహ, భవన, మరమ్మతు వ్యర్థాలను తప్పనిసరిగా నగరపాలక వాహనాలకే అప్పగించాలని కమిషనర్ పి.విశ్వనాథ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1 నుంచి నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నామని ఈ విధానానికి ప్రజల్లో స్పందన లభిస్తుందన్నారు. ఇప్పటి వరకు 250కి పైగా ట్రాక్టర్ల ద్వారా నిర్మాణ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ ప్రక్రియకు పంపినట్లు పేర్కొన్నారు.

రిజిస్ట్రార్‌ను తొలగించకుంటే ఉద్యమిస్తాం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను తొలగించకుంటే ఉద్యమిస్తామని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, ఆర్‌పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు పేర్కొన్నారు. ఆర్‌యూలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్నంగా మోకాళ్లపై నిరసన ప్రదర్శన చేపట్టారు. అవినీతి, అక్రమాలకు కేంద్ర బిందువుగా మార్చారని ఆరోపించారు. రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భూపాల్, అలీ, బాలాజీ, మునీంద్ర, మధు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

సకాలంలో పన్నులు చెల్లించాలి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలకకు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించాలని రెవెన్యూ అధికారి జునైద్ తెలిపారు. పన్నులు చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్న దుకాణాదారులపై అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దుకాణాల వద్ద ప్లకార్డులతో వినూత్న రీతిలో పన్ను వసూళ్లకు తెరలేపారు. శుక్రవారం యూకాన్‌ప్లాజా, అబ్దుల్లాఖాన్ ఎస్టేట్, కృష్ణానగర్, అబ్బాస్‌నగర్ ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రూ.15 లక్షలు పన్ను వసూలు చేసినట్లు ఆయన తెలిపారు.

వినూత్న రీతిలో పన్ను వసూళ్లు

23న ఉచిత వైద్య శిబిరం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కిమ్స్ హాస్పిటల్, కర్నూలు, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23న జొహరాపురంలోని కిమ్స్ హాస్పిటల్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

5-11-2025 తేదీన ఆటోలో పంచలింగాల నుండి కర్నూలుకు వెళ్తున్నప్పుడు మాసమసీదు మధ్యలో మా పొలం ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. డాక్యుమెంట్ నెం. 422/1981 Sy. No: 144/1, 144/2. కావున డాక్యుమెంట్ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు సంప్రదించగలరు.

B.Edanna, H.No: 3/189, బోయగేరి, పంచలింగాల గ్రామం, కర్నూలు (మం), కర్నూలు జిల్లా. సెల్: 95735 89041.

సత్యసాయి మార్గంలో.. సామాజిక సేవలో

☛ కర్నూలు సేవా సమితికి 41 వసంతాలు

కర్నూలు నగరం (ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను కర్నూలు సేవా సమితి ఘనంగా నిర్వహిస్తోంది. ఈనెల 15 తేదీన ప్రారంభమైన వేడుకలు 23వ తేదీ సాయిబాబా జయంతితో ముగుస్తాయి. 9 రోజులపాటు ప్రతిరోజు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ సభ్యులు సేవలందిస్తున్నారు. 41 ఏళ్ల క్రితం ఏర్పాటైన కర్నూలు సేవా సమితి ఇప్పటి వరకు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగిస్తోంది.

గర్భిణులకు సీమంతం చేస్తున్న మహిళా సేవాదళ్

దాతల విరాళాలతో కార్యక్రమాలు

-మాకా అశోక్‌కుమార్, కన్వీనరు, సత్యసాయి సేవా సమితి

సభ్యులు, సేవాదల్ ప్రతినెలా సభ్యత్వ రుసుంతో పాటు దాతలు ఇచ్చే విరాళాలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. ఏటా రెండు పర్యాయాలు పుట్టపర్తి సేవలకు సేవాదళ్ సభ్యులు హాజరవుతున్నారు.

కర్నూలు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వివిధ వేడుకలకు భక్తులు, సేవాదళ్ సభ్యులు దాతలు అందిస్తున్న విరాళాలతో కొనసాగుతున్నాయి.

పేదలకు అన్నదానం

- సేవా సమితి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 35 నిరుపేద కుటుంబాలకు ప్రతిరోజు అన్నదానం కల్పిస్తున్నారు.
- ఎంపిక చేసిన 35 కుటుంబాలకు నెలకు సరిపడే నిత్యావసర సరకుల పంపిణీ కొనసాగుతోంది. ఒక్కో కుటుంబానికి నెలకు రూ.750 విలువ చేసే సరకులు ఇస్తున్నారు.
- ఏడాదికి మూడు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నవంబరు 14 తేదీన కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ప్రతి ఆదివారం మందిరంలో ఉచిత హోమియో వైద్యశిబిరం ఏర్పాటు చేస్తారు.
- ప్రతి ఆదివారం మందిరంలో ఉచిత యోగా శిక్షణ నిర్వహిస్తారు.
- విద్యార్థులను ఆధ్యాత్మిక మార్గం మళ్లించేలా బాలవికాస్ తరగతులు చేపడుతారు.
- ప్రతి గురు, ఆదివారాల్లో మందిరంలో భజన, ఆధ్యాత్మిక, మానవతా విలువలపై అధ్యయనం, సమావేశాలు ఏర్పాటు చేశారు.
- వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు పాదరక్షలు, టోపీల పంపిణీ, చలి కాలంలో అనాథలకు దుప్పట్లు అందజేస్తారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో పత్తి, ఉల్లి రైతులు వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయారని.. పత్తి రైతులకు క్వింటాల్‌కు రూ.12వేలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలోని సిస్టర్ స్టానిస్లా పాఠశాలలో నవంబర్ 23న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి పోటీలు నిర్వహిస్తున్నట్లు వేదిక జిల్లా కార్యదర్శి ఖాజాహుస్సేన్ తెలిపారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని బీ.క్యాంపు బాలుర పాఠశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కర్నూలు మూడో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ శేషయ్య మాదక ద్రవ్యాల అలవాటు చేసుకుంటే దాని పరిణామాలు ఏవిధంగా ఉంటాయో అవగాహన కల్పించారు.

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా ప్రజాపరిషత్తు కార్యాలయం పరిధిలో జూనియర్ సహాయకులకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వు జారీ చేసినట్లు జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోన్నతులు పొందిన ఆరుగురికి పదోన్నతి పత్రాలు అందజేసినట్లు చెప్పారు.

ఓర్వకల్లు న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పలపాడుకు చెందిన కుమ్మరి మధుసూదన్ అనే వ్యక్తికి చెందిన ఎద్దులు దొంగిలించిన ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన భూపతి మధును పోలీసులు అరెస్టు చేశారు. మైదుకూరులోని ఎద్దుల సంతలో విక్రయించటానికి తీసుకెళ్తుండగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెద్దకర్మ

అనురాగం, ఆప్యాయత, అనుబంధాలతో అందించిన పుణ్యమూర్తి, కుటుంబ శ్రేయస్సుకు ఎంతో శ్రమించి మమ్ములను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన కార్యశీలి, మీ జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ ఆవుల లక్ష్మీదేవి గారు
మరణం: 11-11-2025

భర్త: ఆవుల వెంకట స్వామి, Retd. Jr. అసిస్టెంట్, కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్

కుమారులు: ఆవుల ఆదిత్య, AEE (WRD); ఆవుల నళిని మోహన్ రావు, SA (IMD)

కుమార్తె - అల్లుడు: ఆవుల రేణుక నిర్మల - G.చెన్నయ్య, Asst. Manager (B.O.I) MBA; ఆవుల ఉషారాణి, B.Ed. - S.కేశవ, Asst. Manager (S.B.I)

మనవళ్ళు: ఎస్.జయసూర్య, సాయి, చారుహాస్
మనవరాలు: తేజస్వి

పెద్దకర్మ: 22-11-2025న మా స్వగృహం నందు జరుగును. ఉప్పాలపాడు గ్రామం, ఓర్వకల్లు మం॥, కర్నూలు జిల్లా. సెల్: 94938 47822.

(c) eenadu

నాసిరకంగా పర్యావరణ శిక్షణ కేంద్రం గోడ లోపలిభాగం

నాసివనం

• రూ.2.15 కోట్లు దుర్వినియోగం

ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, డోన్: ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాల్సిన నగర వనంలో నేతలు నిధులు మేశారు. డోన్ వాసులకు ఉపయుక్తంగా ఉండేలా గత వైకాపా హయాంలో ఏకంగా 165 ఎకరాల్లో నగర వనాన్ని పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నిర్మించారు. సుమారు రూ.2.15 కోట్లతో అభివృద్ధి చేసినా ఆ నిధులన్నీ బూడిదలో పోసిన పన్నీరైన చందంగా మారింది. ఆదాయం లేక దాన్ని నిర్వహించడం కూడా అటవీశాఖకు భారంగా మారింది. ఉన్నతాధికారులు దృష్టికి రావడంతో ఎక్కడెక్కడ అవినీతి జరిగిందన్న అంశాలపై విచారణ చేయించారు.

నిర్మాణాల కూల్చివేత

నగరవనం ప్రాజెక్టుకు ఆనుకొని 340బి జాతీయ రహదారి నిర్మాణ ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. జాతీయ రహదారి అభివృద్ధి సంస్థ అధికారులను ఏమాత్రం సంప్రదించకుండా రూ.లక్షలు వెచ్చించి.. భారీ ఆర్చిని, భవనాన్ని, పెద్దఎత్తున పచ్చదనాన్ని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ఎన్‌హెచ్ అధికారులు ఆ భూమిని సేకరించడంతో రెండేళ్ల వ్యవధి లోనే ఆర్చిని, భవనాన్ని కూల్చివేయాల్సిన దుస్థితి తలెత్తింది.

పనులన్నీ అధ్వానమే

- నగరవనంలో పలు పనులు అత్యంత నాసిరకంగా చేశారు. అందులో నిర్మించిన పర్యావరణ శిక్షణ కేంద్రం(ఎకో ట్రైనింగ్ సెంటర్) సీలింగ్ రెండేళ్లు కాకుండానే దెబ్బతిని కొన్ని చోట్ల ఊడిపోయింది.
- కొన్ని ఫ్యాన్ల రెక్కలు వంకరపోయాయి. విద్యుత్తు వైరింగులు దెబ్బతిని బయటకు వేలాడుతున్నాయి.
- రాళ్ల ముక్కలతో నిర్మించిన గోడలకు సిమెంటు సరిగా పూయలేదు.
- కొన్ని భవనాల గోడలు చమ్మ వచ్చి సున్నం పెచ్చులూడిపోతోంది. రెండేళ్లలోనే గోడలు దెబ్బతిన్నాయి.

ఎందుకోసం నిర్మించారో

- పరిసరాలన్నీ నిర్జనంగా ఉండడం, దానికి ఆనుకొని దట్టమైన అటవీప్రాంతం ఉండడంతో ప్రజలకు అక్కడికి వెళ్లడానికే హడలిపోతున్నారు. ఏకో టూరిజం ప్రాజెక్టు లక్ష్యం నెరవేరడం లేదు. జన సంచారం తక్కువగా ఉండడం, ప్రత్యేకించి మహిళల భద్రతకు ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు లేకపోవడంతో వెళ్లడానికి భయపడుతున్నారు.
- నగరవనం ప్రాజెక్టులో విద్యార్థులకు, ఉద్యోగులకు, పర్యావరణంపై ఆసక్తి ఉన్న వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 2024 ఫిబ్రవరిలో దాన్ని ప్రారంభించిన తరువాత ఇప్పటివరకు అందులో అటవీశాఖ అధికారులే అరకొరగా కార్యక్రమాలు నిర్వహించారు.

అరటి రైతు ఆక్రందన

అరటి రైతులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కిలో అరటి కేవలం రూ.2 మాత్రమే పలుకుతుండడంతో దిక్కుతోచక దున్నేస్తున్నారు. చాగలమర్రి మండలం చిన్నవంగలిలో 300 ఎకరాల్లో అరటి సాగు చేశారు. ధర లేక 150 ఎకరాల్లో తోటలను ట్రాక్టర్లతో దున్నేశారు. గ్రామానికి చెందిన గురునాథ్‌రెడ్డి అనే రైతు ఎనిమిది ఎకరాలు, సంజీవరెడ్డి నాలుగు, చంద్రఓబుల్‌రెడ్డి మూడు, సంజీవరెడ్డి రెండు, వెంకటరెడ్డి నాలుగు, కొండారెడ్డి మూడెకరాల్లో తోటలను తొలగించారు. ఎకరాకు రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, చాగలమర్రి

గట్టున మేసిన భూతాలు

• చామ కాల్వ భూములపై కన్ను

చామ కాల్వకు వరద వచ్చిన సమయంలో నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. సమస్య పరిష్కారానికి రక్షణ గోడ నిర్మించాలని గతంలో ప్రతిపాదించారు. కాలువ ఆనుకుని భూమి సేకరించి పరిహారం చెల్లించారు. ఆ సదుపాయాలకు కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దశాబ్దాలు గడిచినా పనులు జరగలేదు. ఈ నేపథ్యంలో విలువైన భూమిని ఆక్రమించుకునేందుకు ఆక్రమణదారులు అడుగులు వేస్తున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

రక్షణ గోడ నిర్మాణం కోసం సేకరించిన భూమి

కంప చెట్లు తొలగించి..

514 సర్వే నంబరులో 1.34 ఎకరాలు సంబంధించి నలుగురు రైతుల నుంచి భూమి సేకరించారు. నగదు చెల్లించే క్రమంలో కొందరు కోర్టును ఆశ్రయించడంతో రూ.2,80,926ను అప్పట్లోనే కోర్టులో జమ చేశారు. కేసు ఏళ్లుగా నడుస్తూనే ఉంది. ఈ క్రమంలో భూమి తమదంటూ కొందరు వచ్చి కంపచెట్లు తొలగించి చదును చేశారు. దీని పక్కనున్న సర్వే నంబర్లలోనూ పనులు చేపట్టగా సంబంధిత భూ యజమానులు అడ్డు చెప్పడంతో వెనుదిరిగారు.

గతంలో ప్లాట్లు వేశామంటూ..

- 514, 519, 449-5 512-1బీ తదితర సర్వే నంబర్లలో భూసేకరణ ముందే తాము ప్లాట్లు వేశామని కొందరు తెరపైకి వస్తున్నారు. స్థలాలు అమ్మినా తమకు ప్లాట్లు చూపలేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయని.. యజమానులైన తాము విక్రయించిన స్థలాలు చూపుతున్నట్లు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా అటు జలవనరులు, ఇటు రెవెన్యూ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొందరు రెవెన్యూ సిబ్బంది అండతోనే ఈ వ్యవహారం నడుస్తోందన్న ఆరోపణలున్నాయి. రెవెన్యూ దస్త్రాల్లో భూసేకరణ భూమి అని స్పష్టంగా ఉన్నప్పటికీ పలువురు ఆక్రమణలకు తెగపడుతుండటం గమనార్హం.

ఎకరా రూ.5 కోట్ల పైమాటే..

- నంద్యాల పట్టణ శివారులోని ప్రథమ నంది ఆలయం నుంచి కర్నూలు బైపాస్ రహదారి సమీపం వరకు చామ కాల్వకు ఇరువైపులా గతంలో రెవెన్యూ అధికారులు భూసేకరణ చేశారు.
- సర్వే నంబరు 514లో 1.34 ఎకరాలు, 519లో 2.99 ఎకరాలు, 515-1లో 16 సెంట్లు, 449-1లో 3.32 ఎకరాలు, 447-1లో 0.15 సెంట్లు, 446-1ఏలో 0.42 సెంట్లు, 443-2లో 3.8 ఎకరాలు, 438బి-3లో 0.24 సెంట్లు, 436-2లో 0.17 సెంట్లు, 436-3లో 0.13 సెంట్లు, 453-2లో 0.12 సెంట్లు 457-2లో 0.21 సెంట్లు, 512-1బీ 1.05 ఎకరాలు, 512-2బీలో 1.58 ఎకరాలు సేకరించారు. మొత్తం 12 ఎకరాలను దశాబ్దాల కిందట కాలువకు ఒకవైపు సేకరించారు.
- ఇప్పటికే చామ కాల్వకు మరోవైపు ఉన్న భూమిని కొందరు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారు. సెంటు భూమి రూ.లక్షలు పలుకుతున్న నేపథ్యంలో ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.
- ఈ భూములు చాలా ఏళ్లుగా నిరుపయోగం ఉండటంతో అక్రమార్కులు దీనిపై కన్నేశారు. ప్రస్తుతం ఇక్కడ ఎకరా భూమి రూ.5 కోట్లకుపైగా పలుకుతోంది.

తెలుగుగంగ ఉప కాల్వకు గండి

తెలుగు గంగ 23వ బ్లాకు ఉప కాల్వ కరకట్ట కోతకు గురై గండి పడింది. కాల్వలో నీటి ప్రవాహం తక్కువగా ప్రవహిస్తుండటంతో పొలాల్లోకి నీరు తక్కువగా వస్తోందని.. కాల్వలో నీటి ఉద్ధృతి పెరిగితే పంటలన్నీ మునిగిపోతాయని టి.లింగందిన్నె గ్రామ రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం స్థానిక రైతులు జేసీబీ సాయంతో తాత్కాలికంగా గండిని పూడ్చివేశారు. తెలుగుగంగ ప్రాజెక్టు అధికారులు స్పందించి కరకట్టకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రుద్రవరం

బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

కంతుల నగదు కాజేసిన ఉద్యోగులు

• బ్యాంకు ఎదుట రైతుల ఆందోళన

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: తాము చెల్లించిన ఈఎంఐ మొత్తాన్ని స్వాహా చేసిన బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవడం లేదని.. తమకు న్యాయం చేయడం లేదని పలువురు రైతులు కొటక్ మహీంద్ర బ్యాంకు ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాము కొనుగోలు చేసిన ట్రాక్టర్లకు సంబంధించిన ఈఎంఐలను కొటక్ బ్యాంకుకు చెల్లించేవారు. సదరు బ్యాంకుకు చెందిన ముగ్గురు ఫీల్డ్ ఆఫీసర్లు ఫోన్ చేసి నెలనెలా కంతులు చెల్లించాలని సమాచారం ఇవ్వగా.. రైతులు ఫోన్‌పే ద్వారా చెల్లించేవారు. ఒక్కో రైతు నెలకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించారు. వాటికి సంబంధించి ఎస్ఎంఎస్‌లు రాకపోవడంతో బ్యాంకుకు వెళ్లి అధికారులతో మాట్లాడగా డబ్బులు చెల్లించలేదని చెప్పారు. ఫీల్డ్ ఆఫీసర్లే మోసం చేశారంటూ శుక్రవారం ఆందోళనకు దిగారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని వాపోయారు. బండిఆత్మకూరు, నంద్యాల, మహానంది మండలాలకు చెందిన రైతుల నుంచి రూ.40 లక్షలకు పైగా కాజేసినట్లు ఆరోపించారు.

చన్నీళ్లు.. విద్యార్థుల కన్నీళ్లు

• వసతిగృహాల్లో వేడి నీరు కరవు

ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో ఈదురు గాలులు వణికిస్తున్నాయి. సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. స్నానాలు చేసేందుకు ఎక్కడా వేడి నీళ్లు లభించడం లేదు. చివరికి చన్నీళ్లతో స్నానం చేయాల్సి వస్తోంది.
– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

పరిశీలన

నంద్యాల సాయిబాబా నగర్‌లోని వసతిగృహంలో చన్నీళ్లతో స్నానం చేస్తున్న విద్యార్థులు

వసతి గృహాలు	బీసీ	ఎస్సీ	గిరిజన
సంఖ్య	80	75	20
విద్యార్థులు	20,194	11,214	2,434

వారి పరిస్థితి దయనీయమే

నంద్యాల జిల్లాలో 27, కర్నూలు జిల్లాలో 26 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. 13,250 మంది విద్యార్థినులు చదువుతున్నారు. పట్టణాలు, మండల కేంద్రాల్లో దాదాపు ఊరి చివరన వీటిని ఏర్పాటుచేశారు. మిగతా వసతి గృహాలతో పోలిస్తే చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నమోదవుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలతో విద్యార్థినులు చలికి గజగజ వణికిపోతున్నారు. నల్లమల అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్న తిమ్మాపురం, రుద్రవరం, పాణ్యం, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లోని విద్యార్థినుల పరిస్థితి దయనీయమే. ఉదయమే తరగతులకు హాజరు కావాలంటే స్నానాలు చేయాల్సిందే.

శిథిలావస్థకు చేరుకుని..

ఉమ్మడి జిల్లాలోని చాలా వసతిగృహాల్లో బాలురు బయటే స్నానాలు చేస్తున్నారు. నంద్యాల బీసీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకుంది. స్నానపు గదులు, మరుగుదొడ్లకు తలుపులు లేవు. విద్యార్థులు ఆరు బయటే స్నానాలు చేస్తున్నారు.

సౌర ఫలకాలకు ప్రతిపాదించినా..

- ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాలతోపాటు కేజీబీవీల్లో 47,092 మంది విద్యార్థులు ఉంటున్నారు. మూడో తరగతి నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు ఇందులో ఉంటూ చదువుకుంటున్నారు.
- వసతిగృహాల పైకప్పులపై సౌర ఫలకాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన గతేడాది తెరపైకి వచ్చింది. విద్యార్థులకు వేడి నీళ్లు అందడంతో పాటు విద్యుత్తు ఛార్జీల భారం తగ్గుతుందన్న ఉద్దేశంతో అధికారులు ప్రతిపాదించారు.
- చాలా హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండడం, కొన్ని శిథిలావస్థకు చేరుకోవడంతో ఇది వెనక్కి వెళ్లింది. కనీసం కేజీబీవీల్లోనైనా ఏర్పాటుచేస్తే కొంతమేర విద్యుత్తు ఛార్జీల భారం తగ్గే అవకాశం ఉందన్న ఉద్దేశంతో ప్రతిపాదించినా ఇది కూడా కార్యరూపం దాల్చలేదు.
- కొన్నిచోట్ల దాతల సాయంతో, మరి కొన్నిచోట్ల సీఆర్ఎఫ్ (కార్పొరేట్ రిలీఫ్ ఫండ్) కింద వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినా అడుగులు పడలేదు.

అలగనూరులో అడవి

దీన్ని చూసి చిట్టడవి అనుకుంటే పొరపాటే.. ఒకప్పుడు జలకళతో నిండుకుండను తలపిస్తూ.. నిత్యం వందలాది మంది మత్స్యకారులు, రైతులకు జీవనాధారంగా ఉండే అలగనూరు జలాశయం ఇది. గత వైకాపా హయాంలో మరమ్మతులకు నోచుకోక.. పూర్తిగా నిర్లక్ష్యానికి గురై ఇలా అడవిని తలపిస్తోంది. కూటమి ప్రభుత్వం దీనికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, మిడుతూరు

వరి రైతుల గుండెకోత

• సిండికేటైన ఏజెంట్లు

• గంటకు రూ.3,500 వసూలు

'వరి'రైతులకు కంటిమీద కునుకు కరవైంది.. గ్రామ స్థాయిలో ఏజెంట్లంతా ఒక్కటై రైతుల గుండెకోసేంత పని చేస్తున్నారు. గతంలో ఎన్నడూలేని రీతిలో వరి కోతల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అధిక వర్షాలు, పంట కాల్వల్లో నీటి పరవళ్ల కారణంగా వరి కోత కోసం చైన్ మిషనే వాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గంటకు (చైన్ మిషన్) రూ.3,200 నుంచి రూ.3,500 వరకు కోత యంత్రాల యజమానులు తీసుకుంటున్నారు. స్థానికంగా కొందరు నెల్లూరు, తమిళనాడు, తెలంగాణ ప్రాంతాల నుంచి వందల యంత్రాలను తీసుకొస్తున్నారు. వీరంతా సిండికేట్‌గా మారి వారు చెప్పిందే ధరగా మార్చారు. ఏజెంట్ల సిండికేట్ కారణంగా రైతు ఎకరాకు సగటున రూ.2 వేల వరకు నష్టపోతున్నారు.
– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, రుద్రవరం

రుద్రవరం పరిధిలో వరి కోతలు

గ్రామస్థాయి నేతల పెత్తనం

- వరి కోత యంత్రాలను స్థానిక ఏజెంట్లు ఇతర ప్రాంతాల్లో ఉన్న వాటి యజమానులతో ఒప్పందం కుదుర్చుకుంటారు. గంటకు రూ.200 కమీషన్ వచ్చేలా మాట్లాడుకుని ఎన్ని గంటల కోతలు జరిగితే అన్ని రూ.200 చొప్పున ఏజెంట్లు తీసుకుంటారు. కొన్ని గ్రామాల్లో ఈ ఏజెంట్లు రాజకీయ నాయకులై ఉంటారు.

నెమ్మదిగా నడిపేలా చేస్తూ..

- గతంలో ఒక ఎకరా వరి పొలాన్ని గంట లేదా 1.25 నిమిషాల్లోనే కోసేసేవారు. ప్రస్తుతం సాంకేతికత పెరిగి, అధునాతన యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. అయినా కోత సమయం తగ్గకపోగా మరో 30, 45 నిమిషాలు పెరగడం గమనార్హం. ఏజెంట్లు తమకు కమిషన్ అధికంగా పెంచుకునేందుకు యంత్రాలను ఉద్దేశపూర్వకంగానే నిదానంగా నడిపేలా చేసి రైతులను దోచుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.
- ప్రస్తుతం సగటున ఒక గంట 45 నిమిషాల నుంచి 2 గంటల్లో ఎకరా పొలాన్ని కోస్తున్నారు. వరి కోతకే కనీసం ఎకరాకు రూ.7 వేల ఖర్చు వస్తోంది. తుపాను దెబ్బకు నేలకొరిగిన పొలాలకైతే ఎకరాలకు కనీసం మూడు గంటల సమయం పడుతోంది.

మండలానికి వందకు పైగా..

- ప్రస్తుతం జిల్లాలో వెలుగోడు మొదలుకుని చాగలమర్రి వరకు ప్రతి మండలానికి తక్కువలో తక్కువగా 100 నుంచి 120 వరి కోత యంత్రాలు ఉంటాయి.
- రుద్రవరం మండలంలో 60 మంది ఏజెంట్ల వద్ద 110 నుంచి 120 వరకు వరికోత యంత్రాలు ఉన్నాయి. వీరంతా ఒకే రేటు పెట్టి సిండికేట్‌గా మారినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.
- శిరివెళ్లలో 30 మంది ఏజెంట్లు వందకుపైగా యంత్రాలను కలిగి ఉన్నారు. వీరు తెలుగు గంగ కింద కోతకు వచ్చిన పంటను కోస్తున్నారు. ప్రస్తుతం రూ.3200 వరకు వసూలు చేస్తున్నారు.

పతకాల కూత

పేదింటి బిడ్డలు.. కబడ్డీలో పట్టు సాధించారు.. పతకాల 'కూత' పెడుతూ రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించారు. నగర శివారులోని జొహరాపురంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జట్టు ట్రోఫీ సాధించడమే లక్ష్యంగా శ్రమిస్తున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

గుర్జప్ప.. ప్రతిభ భళా

ఆదోనికి చెందిన గుర్జప్ప ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇతని స్వగ్రామం పెద్దహరివాణం. మొదటి నుంచి కబడ్డీపై ఆసక్తి పెంచుకున్న అతను ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొనేవాడు. గతేడాది జులైలో నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి జట్టు మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేశాడు. అదే ఏడాది డిసెంబరులో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఏపీకి ప్రాతినిధ్యం వహించారు. ఈ ఏడాది అక్టోబరులో కర్నూలులో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 ఎంపిక పోటీల్లో సత్తా చాటి జట్టులో స్థానం సంపాదించాడు. జట్టు విజయం సాధించడమే లక్ష్యంగా పోరాడుతామని గుర్జప్ప పేర్కొన్నారు.

లీలాధర్.. విజయమే ధ్యేయంగా

నంద్యాల జిల్లా వెలుగోడు మండలం బోయరేవుల గ్రామానికి చెందిన లీలాధర్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గ్రామీణ ప్రాంతం కావడంతో కబడ్డీపై ఆసక్తి పెంచుకొని సాధన చేశాడు. 2023లో కడపలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి బంగారు పతకం అందుకున్నాడు. అదే ఏడాది గుంటూరులో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో కీలకపాత్ర పోషించి కాంస్య పతకం అందుకున్నాడు. గతేడాది నవంబరులో వైఎస్సార్ కడప జిల్లా రాయచోటిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించాడు. ఈ ఏడాది అక్టోబరులో కర్నూలులో జరిగిన అండర్-17 ఎంపిక పోటీల్లో సత్తా చాటి స్థానం సాధించాడు. జొహరాపురంలో జరుగుతున్న పోటీల్లో సమష్టి కృషితో పోరాడి విజేతలుగా నిలవడమే లక్ష్యమని లీలాధర్ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాడు.

గీత.. పోరాట గాథ

కర్నూలు గ్రామీణ మండలం మునగాలపాడు గ్రామానికి చెందిన గీత నగరంలోని కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. 2022లో వైఎస్సార్ కడప జిల్లా రాయచోటిలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటింది. ఆ తర్వాత అనారోగ్యంతో పోటీలకు దూరమైంది. అయినప్పటికీ కబడ్డీపై పట్టు వదలలేదు. ఈ ఏడాది అక్టోబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో జట్టు మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేసింది. అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో టైటిల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడమే తన లక్ష్యమని గీత చెప్పింది.

అమృతవల్లికి ఊయల సేవ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకించారు. పసుపు, చందనం, కర్పూరం సమర్పించి తులసి ఆకులతో అలంకరించి ధూపదీపాలతో మహామంగళహారతి ఇచ్చారు. సాయంత్రం విశేషంగా అలంకరించి ఊయలలో కొలువుంచి ఊంజల్ సేవ జరిపారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యనారాయణన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.
– న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

ప్రత్యేక అలంకరణలో అమృతవల్లి అమ్మవారు

ఎవరైనా వెళ్లొచ్చు.. ఎంతైనా తినొచ్చు

అక్కడికి ఎవరైనా వెళ్లొచ్చు.. ఎంతైనా తినొచ్చు.. ఉదయం మొదలు అర్ధరాత్రి వరకు వచ్చిన వారి ఆకలి తీరుస్తున్నారు. రకరకాల వంటలతో మూడు పూటలా వందలాది మంది కడుపు నింపుతోంది.. కోవెలకుంట్ల మండలం కలుగొట్లలోని కాశిరెడ్డినాయన ఆశ్రమం.
– న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

భోజనం చేస్తున్న జనం

1 ఎక్కడుంది

కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు వెళ్లే మార్గంలో కలుగొట్ల గ్రామంలో కాశిరెడ్డినాయన శిష్యుడు రామచంద్రారెడ్డినాయన 1986లో గాయత్రీదేవి ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. దీని పక్కనే మరో మూడెకరాల్లో 2012లో కాశిరెడ్డినాయన ఆశ్రమం ఏర్పాటుచేసి అన్నదానం నిర్వహిస్తున్నారు.

2 అల్పాహారం

నిత్యం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు అల్పాహారం పెడతారు. ఇడ్లీ, వడ, సాంబారు, పొంగలి, ఉప్మా, బోండా, చిత్రాన్నం, పూరి, ఉగ్గాని, బజ్జి వంటి రకాల్లో రోజుకో రకం చొప్పున వడ్డిస్తారు.

3 రెండు పూటలా భోజనం

ఉదయం 11 గంటల నుంచి భోజనం పెడతారు. అన్నం, పప్పు, శనగ పప్పు పాయసం, కూర, చట్నీ, పచ్చడి, అప్పడం, రసం, పెరుగన్నం, మజ్జిగ ఉంటుంది. తాగేందుకు శుద్ధజలం ఏర్పాటు చేశారు. రాత్రివేళ వీటితోపాటు చపాతి, ఆలూ కూర అదనంగా ఉంటుంది.

4 నిత్యం కిటకిట

కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు వెళ్లే ప్రయాణికులు, యాత్రికులు, పేదలు, కూలీలు, ఉద్యోగులు.. ఇలా పలువురు భోజనం చేస్తుంటారు. రోజుకు సుమారు వెయ్యి మంది వస్తుంటారు.

5 స్వచ్ఛందంగా సేవ

గుల్లదుర్తి, కొండసుంకేసుల, ఆకుమల్ల, వల్లంపాడు, చిన్నకొప్పెర్ల, పెద్దకొప్పెర్ల, బిజినవేముల, వెలగటూరు, జిల్లెల్ల, యల్లావత్తుల, ఆళ్లగడ్డ, కొర్నిపల్లె తదితర గ్రామాలకు చెందిన 50 మంది సేవకులు చేయూతనందిస్తుంటారు.

6 దాతల చేయూత

భోజనం చేసేందుకు వచ్చిన జనం తమకు తోచినంత డబ్బును ఆశ్రమ ఆవరణలోని హుండీలో వేస్తుంటారు. హుండీని వారానికోసారి లెక్కించి వంట సామగ్రికి ఖర్చు చేస్తుంటారు. రైతులు, భక్తులు తదితరులు సరకులు, కూరగాయలు అందజేస్తుంటారు. కొందరు సేవకులు గ్రామాలకు వెళ్లి సరకులు సేకరిస్తారు.

7 ఇక్కడికీ వెళ్లొచ్చు

ఓంకారం, సిద్దేశ్వరం, బనగానపల్లిలోని నేలమట్టం, ఉల్లెడ, వినుగొండ, వైఎస్సార్ కడప జిల్లా వద్ద పొలతల, దర్శి, అహోబిలం, నంద్యాలలోని కల్పన సెంటర్, సంజీవనగర్ గేటు, మహానంది దగ్గర బుక్కాపురంలోనూ ఆశ్రమాలు నడుస్తున్నాయి.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు జంగమ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 22న), రేపు(ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విన్నవించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రిని కలిసి రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే

బంగారుపేటలో నవోదయం

☛ నేర ప్రవృత్తిని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మినీ దూల్‌పేటగా పేరుగాంచిన కర్నూలులోని బంగారుపేట మార్పు వైపు అడుగులు వేస్తోంది. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 నాటుసారా తయారీదారుల్లో పరివర్తన తీసుకువస్తోంది. నేర ప్రవృత్తిని వదిలి కొత్త జీవితానికి నాంది పలుకుతున్నారు. బంగారుపేటలో వస్తున్న మార్పుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

నాటుసారా తయారీదారులకు ఆటోల తాళాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ ఏ.సిరి

నాటుసారా తయారు చేస్తూ..

● దశాబ్దాల కాలం నుంచి జిల్లా కేంద్రంలోని బంగారుపేటలో నివాసం ఉండే ఓ సామాజిక వర్గానికి చెందిన పలు కుటుంబాలు చట్ట వ్యతిరేకమైన నాటుసారా తయారీ, విక్రయాన్ని జీవనాధారంగా ఎంచుకున్నాయి. కేసీ కాలువ గట్టున బట్టీలు నిర్వహించి నాటుసారా తయారీ, అమ్మకాలు చేశారు. నగరంలోని పలు కాలనీలకు, ఇతర ప్రాంతాలకు సరఫరా అయ్యేది. పలువురు తాగేందుకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న దాఖలాలున్నాయి. మద్యనిషేధ, ఆబ్కారీశాఖ, పోలీసుశాఖలు ఎన్నో ఏళ్ల నుంచి నిరంతరం దాడులు చేసి కొంత మేర అదుపు చేశారు. 2019 ముందు తెలుగుదేశం ప్రభుత్వం నవోదయం కార్యక్రమాన్ని అమలు చేసి నాటుసారా నిర్మూలనకు చర్యలు చేపట్టింది. తర్వాత వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ యథావిధిగా మారింది. మద్యం ధరలు పెంచటంతో నాటుసారా తయారీ, అమ్మకాలు మరింత పెరిగాయి.

కేసుల్లో అధిక శాతం ఇక్కడివే

● ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు మద్యనిషేధ, ఆబ్కారీశాఖ కర్నూలు పోలీసుస్టేషన్‌లో 112 నాటుసారా కేసులు నమోదు చేసి 142 మందిని అరెస్టు చేసి 2699 లీటర్ల నాటుసారాను, 18 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికశాతం ఇక్కడి వారే.

కూటమి ప్రభుత్వం రాకతో..

● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాటుసారా పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు నవోదయం 2.0 కార్యక్రమం అమలు చేసింది. ● నాటుసారా స్థావరాలపై దాడులు, ఆయా ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. మద్యనిషేధ, ఆబ్కారీశాఖ అధికారులు పోలీసుశాఖ సహాయంతో దాడులు చేసి నాటుసారా తయారీ, విక్రయాలను అదుపు చేశారు. ● 43 మంది నాటుసారా తయారీదారులతో జాబితాను రూపొందించి వారికి దశలవారీగా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే చర్యలు చేపట్టారు. ● తొలివిడతగా బ్యాంకు నుంచి రూ.20 లక్షల ఋణం ఇప్పించి ఐదుగురికి ఆటోలు, మరో ఐదుగురికి పలు వ్యాపారాలతో స్వయం ఉపాధి కల్పించారు. ఇటీవల జిల్లాకలెక్టర్ డాక్టర్ ఏ.సిరి చేతుల మీదుగా వీరికి పంపిణీ చేశారు. ● మరో 10 మంది స్వయం ఉపాధి పొందేందుకు చేతివృత్తుల్లో శిక్షణ ఇప్పించేందుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే మిగిలిన వారందరికీ ఉపాధి కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ● ప్రత్యామ్నాయ ఉపాధి ఫలితంగా బంగారుపేటలో దాదాపు 70 శాతంపైన నాటుసారా అదుపులోకి వచ్చినట్లు భావిస్తున్నారు. ● అధికారులు ప్రతిరోజూ బంగారుపేటను మూడు విడతలు గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షిస్తూ దాడులు కొనసాగిస్తున్నారు. దాడులు, కేసులు, జైలు జీవితంతో విగిసిపోయి నాటుసారా తయారీదారులు పరివర్తన వైపు ఆసక్తి చూపుతున్నారు. ● నాటుసారా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే విషయంలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని, త్వరలోనే మిగిలిన వారికి ఆటోలు, తోపుడుబండ్లు, టైలరింగ్ ఇతరత్రా ఉపాధి కల్పిస్తామని మద్యనిషేధ, ఆబ్కారీశాఖ కర్నూలుస్టేషన్ సీఐ చంద్రహాస్ తెలిపారు.



ఉత్సవంలో పాల్గొన్న భక్తులు, పూజారులు

నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకి ఉత్సవ కార్యక్రమం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిలో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులున్నారు.

వైభవంగా భ్రమరాంబాదేవికి ఊయలసేవ

స్వామిఅమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలమహాక్షేత్రంలో శుక్రవారం శ్రీభ్రమరాంబాదేవికి వైభవంగా ఊయలసేవ జరిపించారు. ఆలయ ప్రాంగణంలో విశేష పుష్పాలంకరణలతో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊయలపై కొలువుదీర్చారు. ఆలయ అర్చకులు స్వామిఅమ్మవార్లకు షోడశోపచార పూజలు నిర్వహించారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్ర నామార్చనలు జరిపారు. అనంతరం విశేష పుష్పార్చనలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.

డంపింగ్‌యార్డు నిర్వహణపై అటవీశాఖ అభ్యంతరాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని డంపింగ్‌యార్డు నిర్వహణపై అటవీశాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం శ్రీశైల క్షేత్ర పరిధిలో చెత్తాచెదారాన్ని డంపింగ్‌యార్డుకు తరలిస్తున్న దేవస్థానం పారిశుద్ధ్య విభాగం ట్రాక్టర్‌ను స్థానిక అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మల్లమ్మ కన్నీరు ప్రాంతంలో డంపింగ్‌యార్డు నిర్వహణతో పర్యావరణం, వన్యప్రాణుల సంచారానికి విఘాతం కలుగుతుందన్న ఉద్దేశంతో అటవీశాఖ అధికారులు ఆంక్షలు విధిస్తున్నారు. 10 రోజుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని దేవస్థానం పారిశుద్ధ్య విభాగం అధికారులకు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. శ్రీశైల దేవస్థానం భూముల విషయాన్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తుండగా, స్థానిక అటవీశాఖ అధికారులు తరచూ ఆంక్షల పేరుతో వివాదాలకు తెర తీస్తుండడం గమనార్హం.

వంక దాటితేనే.. అంతిమ సంస్కారం

అంతిమ సంస్కారాలు నిర్వహించాలంటే ఆ ఊరి ప్రజలకు కత్తిమీదసామే. నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో అంత్యక్రియలకు గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో ఆరు వేల జనాభా ఉంది. గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు ఎరుకలిపేట గుండా మృతదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్తారు. మట్టిదారి, పెరిగిన కంపచెట్లతో రహదారి అధ్వానంగా మారింది. అలాగే మధ్యలో గుర్రపువంక దాటాల్సి వస్తోంది. వర్షాకాలంలో వంక దాటాలంటే చాలా కష్టం. ఇప్పటికీ వంకలో నీరు ప్రవహిస్తుండటంతో రాళ్లు పాచిపట్టి జారే పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు వాగులో ఉన్న కంపచెట్లను తొలగించి, వంతెనను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొలిమిగుండ్ల

సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఇతిహాసాలతో సామాజిక స్పృహ పెంపు

వెలుగోడు, న్యూస్‌టుడే: భారతీయ ఇతిహాసాలన్నీ సామాజిక స్పృహను పెంచేవేనని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు మల్లు వెంకటరెడ్డి అన్నారు. వారంరోజులుగా వెలుగోడు పట్టణంలోని రామాలయంలో జరుగుతున్న తితిదే ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం సభ్యులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయండి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: చాలాకాలంగా పరిష్కారానికి నోచుకోని కేసులను లోక్ అదాలత్‌లో సులభంగా పరిష్కరించుకోవచ్చని 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్నరాజా అన్నారు. డిసెంబరు 13న ఆళ్లగడ్డ న్యాయస్థాన ప్రాంగణంలో జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతంగా చేసేందుకు కృషి చేయాలని కోరుతూ శుక్రవారం న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌తో కలిగే లాభాలను కక్షిదారులకు న్యాయవాదులు వివరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శైలజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి, ఏపీపీ బి.శివప్రసాదరావు, ఏజీపీ బాలగురెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తులు

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం చింతకుంట-3 అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది చిన్నారులు ఉన్నారు. గర్భిణులు, బాలింతలు మొత్తం మరో 20 మంది కేంద్రానికి వస్తున్నారు. ఇక్కడ నీటి అవసరాల నిమిత్తం రెండు ట్యాంకులు ఏర్పాటు చేశారు. ట్యాంకు నుంచి వెళ్తున్న వృథా నీరు అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిలుస్తోంది. అక్కడి నుంచి వెళ్లేందుకు సరైన మురుగు కాల్వ లేక పారిశుద్ధ్యం లోపించింది. దుర్వాసనతో పాటు దోమలు, ఈగుల, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు రాకముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆదోని మండలం నాగలాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అపరిశుభ్ర వాతావరణం కారణంగా గత వారం 11 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. జిల్లా అధికారులు పర్యటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని.. కేంద్రం చుట్టూ శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గండాలు

☛ శుభ్రత లోపించి అస్వస్థత ☛ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఘటనలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: చిన్నారులకు పోషకహారం అందించి.. ఆరోగ్యంగా, బలంగా తయారు చేయాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు గండాలను తెచ్చిపెడుతున్నాయి. పది రోజుల వ్యవధిలో ఉమ్మడి జిల్లాలో రెండు కేంద్రాల్లో చిన్నారులు వాంతులు, విరేచనాలకు గురయ్యారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వంటకు వినియోగించే సరకులు, కూరగాయలు నాణ్యతగా లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణం, పరిసరాలు, గదుల నిర్వహణ సరిగా లేకపోవడంతో చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారు.

● నంద్యాల జిల్లా పాములపాడు మండలం మట్టకందాల గ్రామంలోని మూడో అంగనవాడీ కేంద్రంలో చిన్నారులు పాలు, గుడ్డు, భోజనం చేసి సాయంత్రానికి ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత 8 మంది చిన్నారులు వాంతులు చేసుకుంటూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పీడీ లీలావతి గ్రామంలో పర్యటించి పాలు, గుడ్డు, అన్నం బాగానే ఉందని.. చుక్క కూర పప్పులో లోపాలేమైనా ఉన్నాయేమోనని పరిశీలిస్తున్నామని.. నీరు, ఆహార నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నామన్నారు.

ఉమ్మడి కర్నూలు జిల్లా

మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు: 3,558

ప్రతి నెలా వెచ్చిస్తున్న నిధులు: రూ.16.35 కోట్లు

నిర్వహణలో లోపాలు: శుభ్రత పాటించకపోవడం, వంట వండే చోట సరిగా లేకపోవడం, నాసిరకం సరకులు వాడటం.

జిల్లా అధికారులు దృష్టి సారిస్తేనే..

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చాలా వరకు అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. కేంద్రంతో పాటు చుట్టుపక్కల పారిశుద్ధ్యం లోపించడంతో చిన్నారులు అస్వస్థతకు గురవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు కొందరు నాణ్యతలేని ఆకుకూరలు, కూరగాయలతో వండి చిన్నారులకు భోజనం వడ్డిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై జిల్లా అధికారులు స్పందించి ఆయా కేంద్రాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టి చిన్నారులకు శుభ్రమైన.. వాతావరణం.. నాణ్యమైన భోజనం అందేలా చూడాల్సిన అవసరం ఉంది.

అరచేతిలో తపాలా సేవలు

☛ అందుబాటులోకి డాక్ సేవా యాప్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: తపాలా సేవలు పొందేందుకు పోస్టాఫీసులకు వెళ్లాల్సిన పని లేదు. అక్కడ గంటల తరబడి క్యూలో వేచి ఉండి ప్రయాస పడనక్కర్లేదు. ఇల్లు, ఆఫీస్.. ఎక్కడ ఉన్నా అక్కడి నుంచే అన్ని రకాల పనులను డాక్ సేవా యాప్ ద్వారా పొందవచ్చు. ప్రభుత్వం ఇటీవల దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.

మీ కోసం

నంద్యాల డివిజన్ : నంద్యాల, నందికొట్కూరు, బనగానపల్లి, ఆళ్లగడ్డ.

సబ్ పోస్టాఫీసులు : 47

ప్రధాన తపాలా కార్యాలయం : 1

బ్రాంచి తపాలా కార్యాలయాలు : 284

ఖాతాదారులు : 24,430

ఇవి పొందవచ్చు..

స్పీడ్ పోస్ట్, పోస్టేజీ లెక్కింపు, మనీ ఆర్డర్, పార్సిల్ ఎక్కడ ఉందో తెలుసుకోవడం, ఫిర్యాదుల రిజిస్ట్రేషన్, డిపాజిట్లు, కొత్త బీమా పాలసీ తీసుకోవడం, బీమా ప్రీమియం చెల్లింపు, సేవింగ్స్ ఖాతాలో నగదు జమ, నెట్ బ్యాంకింగ్, పాస్ పుస్తకం, అప్‌డేట్ చేసుకోవడం, పోస్టాఫీసు చిరునామా తెలుసుకోవడం వంటి అనేక సేవలు ఈ యాప్ ద్వారా పొందవచ్చు.

■ దేశీయ, అంతర్జాతీయ పార్సిల్ సేవలకు ఎంత ఛార్జీ అవుతుందో కూడా యాప్‌లోనే లెక్కించవచ్చు. యాప్‌లో సర్వీస్ రిక్వెస్ట్ పెడితే సమీపంలోని తపాలా కార్యాలయం నుంచి ఓ ఉద్యోగి వచ్చి పార్సిల్ తీసుకెళ్తారు. అది సంబంధిత చిరునామాకు చేరేంత వరకు ట్రాక్ చేసుకోవచ్చు.

డౌన్‌లోడ్ ఇలా..

గూగుల్ ప్లే స్టోర్‌లో డాక్ సేవా పేరును టైప్ చేస్తే అధికారిక యాప్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలి. అనంతరం మొబైల్ నంబరు లేదా ఈ మెయిల్ ఐడీతో లాగిన్ అయ్యి సేవలు వినియోగించుకోవచ్చు. డాక్ సేవా సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల తపాలా శాఖ సూపరింటెండెంట్ అప్పల స్వామి సూచించారు.

24 నుంచి మీకోసం రైతన్న

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేయనున్న 'మీకోసం రైతన్న' కార్యక్రమాన్ని ఈనెల 24వ తేదీ నుంచి జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ రాజకుమారి తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ అవకాశాలు, ప్రభుత్వ మద్దతు వంటి ఐదు కీలక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో రోజుకు 30మంది రైతులకు ముఖ్యమంత్రి సందేశ లేఖను చదివి వినిపించాలని, కరపత్రాలు అందించాలన్నారు. కార్యక్రమాలు ఈనెల 29 వరకు కొనసాగించి, రైతుల నుంచి సమస్యలను సేకరించి డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల్లో వర్క్‌షాపు నిర్వహించాలని చెప్పారు.

ప్రమాదకరంగా.. ధాన్యం ఆరబోత

నంద్యాల నుంచి గడివేములకు వెళ్లే కొరటమద్ది ప్రధాన రహదారిలో రోడ్డుకు ఒకవైపు సుమారు కిలోమీటరు మేర మొక్కజొన్నలు ఇలా ఆరబోశారు. గడివేములలో సిమెంటు కర్మాగారం ఉండడంతో ఈ దారి నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డుపై ధాన్యం వద్ద డ్రమ్ములు, బండరాళ్లు పెట్టడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రైతులకు అవగాహన కల్పించి, జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

సమావేశంలో కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. పీజీఆర్‌ఎస్ హాల్‌లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఉద్యానవనం, కోళ్ల పరిశ్రమ, ఆక్వా రంగాల ద్వారా జీడీపీ ఎక్కువగా వస్తుందన్నారు. జిల్లాలో 65వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి ఉందన్నారు. ఈఏడాది 80 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. 330 మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో 110చెరువుల్లోనే చేపల పెంపకం జరుగుతుందన్నారు. రిజర్వాయర్లు, చెరువుల ద్వారా చేపలు పెంచితే మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి పెరిగి జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ హీరానాయక్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ సంచాలకులు మల్లికార్జున, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, జిల్లా బెస్త సంఘం అధ్యక్షుడు సుబ్బయ్య, రాష్ట్ర బెస్త సంఘం కార్యదర్శి రమణయ్య, సంఘం గౌరవాధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కడుపు నొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: కడుపు నొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. పాణ్యం గ్రామానికి చెందిన మేకల గౌరినాథ్, లక్ష్మీదేవి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు భవానీప్రసాద్(23) గడివేముల జిందాల్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇతనికి అప్పుడప్పుడు కడుపు నొప్పి వచ్చేది. గురువారం రాత్రి నొప్పి తీవ్రం కావడంతో తట్టుకోలేక ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం బంధువులు గమనించగా.. అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడికి రిమాండ్

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలో ఈనెల 19వ తేదీన రాత్రి చోరీ జరిగిన విషయం విధితమే. గాంధీనగర్‌కు చెందిన రమణయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు నగదు, బంగారు ఆభరణాలు చోరీ చేయడంతో బాధితుడు 20న ఎస్సై సురేష్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంటనే బాధితుడి ఇంటిని పరిశీలించి ఆధారాలు సేకరించారు. నిఘా కెమెరాలను విశ్లేషించి, అనుమానాస్పద వ్యక్తులను విచారించారు. పట్టణ శివారులో చోరీకి పాల్పడిన కుప్పాల రెడ్డయ్యను శుక్రవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. రెండు తులాల బంగారు ఆభరణాలు, రూ.60 వేలు స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండుకు తరలించారు. ఒక్కరోజులోనే చోరీ కేసును ఛేదించడంతో స్థానికులు ఎస్సై సురేష్, పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్టు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పాణ్యం సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం వివరాలు వెల్లడించారు. పాణ్యం రైల్వేస్టేషన్ సమీపంలో స్టీల్ ప్లాంట్ వద్ద ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి, శిక్షణ ఎస్సై ధనుంజయ, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా ద్విచక్రవాహనంలో రెండు కిలోల గంజాయి తీసుకువస్తున్నట్లు గుర్తించామన్నారు. చాగలమర్రికి చెందిన ముల్లా వసీం అక్రమ్, లంకా అలెగ్జాండర్, అవుకు చెందిన బనగానపల్లెలో ఉంటున్న బూరుగుల మనోహర్‌లను అదుపులోకి తీసుకుని.. గంజాయి, 3 చరవాణులు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురిని నంద్యాల న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు వివరించారు.

రుధిర దారులు!

☛ ముగ్గురి మృతి

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని కొర్రపోలూరు గ్రామ సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామానికి చెందిన బరక శ్రీనివాసులు(50) గురువారం గడివేముల మండలానికి వచ్చినట్లు చెప్పారు. రాత్రి ఇంటికి వస్తున్నట్లు భార్యకు సమాచారం ఇచ్చాడని తెలిపారు. కొర్రపోలూరు గ్రామం దాటిన తర్వాత ద్విచక్రవాహనం నుంచి కిందిపడి మరణించినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు-నంద్యాల ప్రధాన రహదారిపై తలముడిపి గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. నందికొట్కూరు వాల్మీకినగర్‌కు చెందిన బోయ వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనంపై శుక్రవారం నంద్యాలకు తెల్లవారుజామున బయల్దేరాడు. తలముడిపి సమీపంలో కుందూ వంతెన వద్ద గుర్తు తెలియని వాహనం ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటేశ్వర్లు (పాతచిత్రం)

మొక్కజొన్నల లారీ బోల్తా

నందికొట్కూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్నలను తరలిస్తున్న వాహనం బోల్తా పడటంతో హమాలీ మృతి చెందాడు. జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో ఓ వ్యాపారి మొక్కజొన్నలను కొనుగోలు చేశారు. వాటిని నందికొట్కూరులోని ఓ గోదాముకు తరలించేందుకు లారీలో లోడు చేశారు. గోదాము వద్ద అన్‌లోడ్ చేసేందుకు గ్రామానికి చెందిన హమాలీలు భరత్(30), రహిమాన్, వెంకటరమణ, యుగంధర్, శంకర్, శివరామరాజు, పుల్లయ్యలు లోడుపై కుర్చుని ప్రయాణం చేస్తున్నారు. 340సీ జాతీయ రహదారిపై లారీ బోల్తాపడింది. భరత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతావారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంతర్రాష్ట్ర రిమాండ్ ఖైదీ పరారీ

కల్వకుర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే: నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పోలీస్‌స్టేషన్ నుంచి అంతర్రాష్ట్ర రిమాండ్ ఖైదీ తప్పించుకున్న ఘటనపై పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం వీరాపురం గ్రామానికి చెందిన తెలుగు నాగిరెడ్డి అలియాస్ మల్లెపూల నాగిరెడ్డి(33)ని అదే రాష్ట్ర అనంతపురం జిల్లా జైలు నుంచి ఈనెల 11న కల్వకుర్తి పట్టణంలో జరిగిన పలు చోరీల విచారణలో భాగంగా కల్వకుర్తి పోలీసులు కస్టడీకి తెచ్చారు. ఈనెల 13న రాత్రి హెచ్‌సీ నిరంజన్‌నాయక్, కానిస్టేబుల్ లాల్‌సింగ్‌నాయక్, హోంగార్డు లక్ష్మణ్ కాపలా ఉండగానే బహిర్భూమికని ఠాణాలోని ఓ మరుగుదొడ్డిలోకి నాగిరెడ్డి వెళ్లారు. సమయం అవుతున్నా...ఎంతకూ బయటకు రాకపోవడంతో అనుమానంతో వారు వెళ్లి చూడగా వెంటిలేటర్‌కు అమర్చిన అద్దాలు పగులగొట్టి ఆయన పరారయ్యారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా.. ఫలితం లేకపోయింది. దీంతో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లు భావించిన పోలీస్ ఉన్నతాధికారులు కల్వకుర్తి ఒకటో ఎస్సై మాధవరెడ్డికి మెమోతో పాటు హెచ్‌సీ నిరంజన్‌నాయక్, కానిస్టేబుల్ లాల్‌సింగ్‌నాయక్‌ను సస్పెండ్ చేయగా, డిప్యుటేషన్‌పై వచ్చిన హోంగార్డు లక్ష్మణ్‌లను వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. దీనిపై కల్వకుర్తి డీఎస్పీ సాయిరెడ్డి వెంకట్‌రెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా బాధ్యులపై చర్యలు నిజమేనని తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

నెట్వర్క్ లీడర్స్‌కు మంచి అవకాశం నూతనంగా స్టార్టైన HYD కంపెనీలో మల్టిపుల్ ప్రొడక్ట్ బేస్డ్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. 99599 74159.

నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హై స్కూల్ హాస్టల్ నందు ఇంగ్లీష్, మ్యాథ్స్, బయాలజి సబ్జెక్టులు బోధించుటకు ప్రైమరీ హైస్కూల్ రెసిడెన్సియల్ టీచరు కావలెను. సంప్ర: 63020 26495, 95501 31444, 94410 56875.

JOBS

3S Solutions: Required Marketing Executives for Solar Company. Contact: 80740 91107.

Wanted Male Academic Principals qualification any Degree/ PG, Salary: 25000/- to 30,000/- having experience in Educational Sector will be preferable, Age limit: 30 to 45 years. Working location: Kurnool, Contact: 92487 33342.

వంట మనిషి కావలెను. ఇంట్లో వంట చేయడానికి ఆడ మనిషి కావలెను. వెజ్/ నాన్ వెజ్, అన్ని రకాల వంటలు వచ్చి ఉండాలి. సెల్: 79955 32221.

కర్నూలులోని మెడికల్ ఏజెన్సీ మరియు పాల షాపులో పనిచేయుటకు ఆఫీసు బాయ్స్ మరియు డెలవరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి. Cell: 83286 75684.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

24 గంటల్లో దరఖాస్తులు ఆమోదించాలి

సిబ్బందితో సమావేశమైన జి.వి.శివారెడ్డి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులను 24 గంటల్లో ఆమోదించాలని, సిబ్బంది నిబంధనలను లోబడి పనిచేయాలని జిల్లా రెవెన్యూ శాఖ అధికారి జి.వి.శివారెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయానికి శుక్రవారం వచ్చిన దరఖాస్తుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న 11మంది వ్యక్తులను కార్యాలయానికి పిలిచి, వారిని కార్యాలయ పరిసర ప్రాంతాల నుంచి ఖాళీ చేయాలని ఆదేశించారు. ఎంపీఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

తలనీలాల టెండర్ వాయిదా

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం జరగాల్సిన తలనీలాల టెండర్ వాయిదా పడింది. ఏడాది పాటు భక్తులు సమర్పించే తలనీలాలను పోగు చేసుకునేందుకు రూ.5కోట్లకు టెండర్ పిలిచారు. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు క్యాంపునకు వెళ్లడంతో రెవెన్యూ విభాగం అధికారులు టెండర్ వాయిదా వేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28820

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని లలితానగర్‌లో పందుల బెడద అధికంగా ఉంది. - లక్ష్మీనారాయణ, స్థానికుడు.

?: పట్టణంలోని ఎమ్మెస్‌నగర్‌లో, మూలసాగరం కాలనీలో కోతులు, కుక్కల బెడద అధికమైంది. - వంశీ, సాయి

✔: త్వరలోనే పందులను, కోతులను, కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం.
- లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కస్పకుంటలోని మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోవడంతో వర్షపు నీరు నిలిచి ఉంది. పూడిక తొలగించాలి. - నర్సయ్య, వ్యాపారి.

✔: కాల్వల్లో పూడిక తొలగిస్తాం. - జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: గౌడు కేంద్రంలో రద్దీగా ఉన్న సమయంలో తోపుడుబండ్లు నిలుపుతున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - రసూల్, కొనుగోలుదారుడు.

✔: తోపుడుబండ్ల యజమానులపై కేసు నమోదు చేస్తాం. - నారాయణరెడ్డి, ఎస్సై.

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మిడుతూరులోని సహకార సంఘం ముందున్న మురుగు కాల్వ నుంచి దుర్వాసన వస్తోంది. శుభ్రం చేయించాలి. - నాయుడు, బీసీ కాలనీ

✔: కాల్వను శుభ్రం చేయించి, కాలనీవాసుల ఇబ్బంది దూరం చేస్తాం.
- కళ్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.

?: చౌట్కూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో చెత్తాచెదారం వేయడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. చర్యలు తీసుకోవాలి.
- రామకృష్ణ, చౌట్కూరు.

✔: పాఠశాలకు వెళ్లే దారిలో ఉన్న చెత్తను శుభ్రం చేయించి, విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తాం.
- వినయ్, తాత్కాలిక కార్యదర్శి, చౌట్కూరు

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

☛ 'ఈనాడు-ఫోన్ ఇన్'లో నందికొట్కూరు కమిషనర్

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పురపాలకలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కమిషనర్ బేబి తెలిపారు. పట్టణంలోని కాలనీలు, వార్డుల్లో నెలకొన్న సమస్యలపై శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి స్పందన వచ్చింది. ప్రజలు కాలనీలు, వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఫోన్ ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన స్పందిస్తూ.. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డీఈ నాసీర్, అధికారులు పాల్గొన్నారు.

?: ఎన్టీఆర్ షాదీఖాన సమీపాన పిచ్చిమొక్కలు పెరిగాయి. పగలు, రాత్రి సమయంలో భయపడుకుంటా తిరుగుతున్నాం. వాటిని తొలగించి ఇబ్బంది లేకుండా చూడాలి. - వెంకటేశ్వర్లు.

✔: జేసీబీని పంపించి పిచ్చి మొక్కలను తొలగించి స్థానిక కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - కమిషనర్

?: ఆసుపత్రికి వెళ్లే రహదారిలోని హాజీనగర్ కాలనీ శివారులో మాజీ ఎమ్మెల్యే ఆర్థర్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మురుగు నీరు నిల్వల కారణంగా చెడు వాసన వస్తుంది. వాటిని తొలగించి శుభ్రం చేయిస్తే బాగుంటుంది. - వెంకటరెడ్డి.

✔: మురుగు నిల్వలు లేకుండా శుభ్రం చేయిస్తాం. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం.

?: సాయిబాబపేట కాలనీకి ఫ్లోరైడ్ వాటర్ సరఫరా అవుతోంది. శుద్ధ జలాలను సరఫరా చేయాలి. - రవికుమార్.

✔: సాయిబాబపేటకు సరఫరా అవుతున్న నీటిని ల్యాబ్‌కు పంపించి పరీక్షలు చేయిస్తాం. నీటి సరఫరాలో ఫ్లోరైడ్ లేదు. క్లోరినేషన్ చేసి నీటిని పంపిణీ చేస్తున్నాం.

ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ బేబి, డీఈ, అధికారులు

?: పట్టణంలోని ప్రధాన రహదారులపై విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని ఇతర ప్రదేశాల్లో ఏర్పాటు చేయించాలి. జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఉండడంతో ప్రజలకు ఇబ్బందిగా ఉంది. - రమణ.

✔: ఈ విషయమై విద్యుత్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

?: మారుతీనగర్ కాలనీలోని ప్రధాన కాల్వల్లో చెత్తాచెదారం పేరుకుంది. దోమలు అధికమయ్యాయి. వాటిని తొలగించి బ్లీచింగ్ చేయించాలి.
- మహబూబ్‌బాషా.

✔: కార్మికులను పంపించి శుభ్రం చేయించి బ్లీచింగ్ చేయిస్తాం.

?: సీఎస్ఐ సమాధులకు వెళ్లే రహదారిలో చెత్త కుండీ లేకపోవడంతో వ్యర్థాలు రహదారిపైనే వేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. - రమేష్

✔: చెత్తాచెదారం నిల్వలు లేకుండా శుభ్రం చేయించి కొత్త కుండీని ఏర్పాటు చేయిస్తాం.

?: మారుతీనగర్ కాలనీలో కుళాయిలకు సరిగా నీరు రావడం లేదు. గతంలో మోటార్లు వేయకుండానే వచ్చేవి. ప్రస్తుతం మోటార్లు వేసుకుంటేనే నీరు వస్తుంది. సమ్మద్.

✔: సమస్య తెలుసుకొని పరిష్కరిస్తాం. నీటి సరఫరా గతంలో ఎలా ఉండేదో ఆ విధంగా చర్యలు తీసుకుంటాం.

?: శివారు కాలనీల్లో రహదారులు లేక ఇబ్బంది పడుతున్నాం. కనీసం మట్టి రహదారులు వేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడండి. - చాంద్‌బీబి.

✔: రహదారులను పరిశీలించి మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

ఉపన్యాస పోటీలతో నాయకత్వ లక్షణాల పెంపు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొనడంతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పద్మావతి పాఠశాల డైరెక్టర్ ఆశ, పరిపాలన అధికారి గంజి మోహన్ కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని పద్మావతి ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ఆస్మా, అఫీఫా, చందనలకు ప్రధానోపాధ్యాయులు ముర్తుజావలి, సురేష్‌లు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆస్మా, ఇదూర్‌సాహెబ్, ఖాజా పాల్గొన్నారు.

పద్మావతి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న విద్యార్థిని



బహుమతులు అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచుతాయని కేవీఎం పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అసదుల్లా హుస్సేన్ అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు సన, అబూబకర్ సిద్ధిక్, షణ్ముఖేశ్వరిలకు ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులు పద్మజ, రామసుబ్బారెడ్డి బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న కేవీఎం పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న విజేతలు

మరుగుదొడ్లు ప్రారంభం

నంద్యాల రైతునగరం: నంద్యాల ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ఆవరణలో నాడు-నేడు పనుల కింద రూ.20 లక్షల నిధులతో చేపట్టిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. విద్యార్థులు పడుతున్న సమస్యపై 'ఈనాడు'లో గతనెల 23వ తేదీన 'ఒకటి, రెండు.. ఇంటికి పోయే వరకు ఉండు' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి స్పందించి నిలిచిపోయిన పనులను పూర్తి చేశారు. శుక్రవారం పురపాలక కమిషనర్ శేషన్న, త్రీటౌన్ సీఐ కంబగిరి రాముడులు నూతనంగా నిర్మించిన బాలుర మరుగుదొడ్లను ప్రారంభించారు.

మనో వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం

మాట్లాడుతున్న ఎన్‌ఎండీ ఫిరోజ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల మనో వికాసానికి, అభివృద్ధికి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ.ఫిరోజ్ పేర్కొన్నారు. స్థానిక వెంకటేశ్వరపురం సమీపంలోని ఎస్టీఆర్ స్కూల్‌లో ఛైర్మన్ కొండారెడ్డి ఆధ్వర్యంలో వార్షిక క్రీడోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ సురేశ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ కృపాకర్, గోవింద నాయుడు, సుధాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి వెళ్లిపోతున్న బాలల పట్టివేత

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ బాలురులను నంద్యాల రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఇళ్లు విడిచి వెళ్తున్నారనే సమాచారం మేరకు రైలును తనిఖీ చేసి అదుపులోకి తీసుకున్నట్లు రైల్వే ఎస్సై కుమారి తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఎస్సై, సిబ్బందిని సీఐ అభినందించారు.

సంక్షిప్త సమాచారం

నంద్యాల రైతునగరం: పట్టణంలో డిసెంబరు 6, 7 తేదీల్లో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఆర్ నాయక్ అన్నారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో అధినేత డా.రామకృష్ణారెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

నంద్యాల రైతునగరం: నంద్యాల ఆర్టీసీ డిపో నుంచి ఉన్నతాధికారుల ఖాతాల్లోకి అనధికారికంగా కొంత నగదు జమైనట్లు సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దాచారు. ఒక ఉద్యోగి పైస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆడిట్‌కు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆర్టీసీ ఆర్ఎంను వివరణ కోరగా అధికారులు దర్యాప్తు చేస్తున్నారని, ఇప్పుడే ఏ విషయాలు వెల్లడించలేనని తెలిపారు.

నంద్యాల వ్యవసాయం: ప్రభుత్వ మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నామని, రైతులు వినియోగించుకోవాలని జిల్లా మార్కెటింగ్, ట్రేడ్ అధికారి రహిమాన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. నంద్యాల పట్టణ పరిధిలోని మురారి పవన్ ఆగ్రోటెక్, ఏఎన్‌సీ ఆగ్రో మిల్స్ జిన్నింగు మిల్లులలో పత్తిని కొనుగోలు చేస్తున్నామన్నారు.

నంద్యాల రైతునగరం: నంద్యాల పట్టణంలో రాత్రిళ్లు చలికి ఇబ్బందులు పడుతున్న యాచకులకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులు దుప్పట్లను పంపిణీ చేశారు.

గడివేముల: గడివేములలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీడీవో వాసుదేవగుప్తా తెలిపారు. మండలంలోని గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్‌గార్డులు గడివేములకు వచ్చి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.

నంద్యాల రైతునగరం: కుందూనదిపై నిర్మిస్తున్న నూతన వంతెన పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ ఏవో సుధాకర్‌రావుకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.

నంద్యాల రైతునగరం: కొలిమిగుండ్ల మండలంలో పొదుపు మహిళల రుణాలు కాజేసి పరారైన వ్యక్తి ఆస్తులను జప్తు చేసి, పొదుపు మహిళలను ఆదుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, పట్టణ కార్యదర్శి సుశీలమ్మ డిమాండు చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య నాయకురాళ్లు మాట్లాడారు.

నంద్యాల పట్టణం: ఉర్దూ కవి, రచయిత యద నజర్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఆయన మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఉర్దూ రచయిత మహ్మద్ షాహీద్, ఉర్దూ సాహిత్య కమిటీ జిల్లా కన్వీనర్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల పట్టణం: నూనెపల్లెలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నోటికి మాస్కులు ధరించి మౌన ప్రదర్శన నిర్వహించారు. నూనెపల్లె అభివృద్ధి కార్యాచరణ కమిటీ కన్వీనర్ బి.శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో చంద్రమౌళీశ్వర్, వీవీ రమణయ్య గౌడ్, ధనుంజయ, భూపాల్, బాల ఉసేనయ్య, రామస్వామి, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గాంధీచౌక్: కార్తిక మాసం ముగింపు సందర్భంగా వచ్చే పోలి పాడ్యమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నంద్యాల శివారులోని చెరువు కట్టలో మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి దీపారాధన చేశారు.

క్రీడా ప్రాంగణం.. మురుగుమయం

నంద్యాల పట్టణం పద్మావతీనగర్‌లోని ఇండోర్ స్టేడియం మైదానంలో వర్షపు నీరు నిలిచి మురుగుమయంగా మారింది. దీంతో ఈ ప్రదేశంలో గడ్డి పెరిగి, దోమలు ప్రబలి, దుర్వాసన వస్తోంది. పక్కనే ఉన్న జిల్లా పరిశ్రమల కార్యాలయం ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

రోడ్డు పక్కనే ప్రమాదకరంగా వాల్వు

నంద్యాల నుంచి గడివేములకు వెళ్లే దారిలో పోలూరు గ్రామం వద్ద ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన వాల్వు ప్రమాదకరంగా మారింది. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే రహదారి పక్కన వాల్వు ఉండడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. అధికారులు స్పందించి వాల్వును పక్కకు మార్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ఆకట్టుకున్న క్రీడా వారోత్సవాలు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని ఎస్టీఆర్ వరల్డ్ పాఠశాలలో గురువారం నిర్వహించిన 11వ వార్షిక క్రీడోత్సవాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు యోగా, కరాటే, పిరమిడ్స్, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటారు. ముఖ్య అతిథిగా జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా.జి.రవికృష్ణ, ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థుల ప్రదర్శన

కారుణ్య ఉద్యోగాలు ఇవ్వాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో ఆర్టీసీలో తొలగించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని ఆల్ మైనారిటీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్రాన్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి

సమావేశంలో పాల్గొన్న ఆల్‌మేవా నాయకులు

అబులైస్ అన్నారు. పట్టణంలోని ఆల్‌మేవా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2020 నుంచి ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో ఆర్టీసీలో పనిచేస్తున్న 137 మంది ఉద్యోగులను అనారోగ్య కారణాలతో తొలగించడం జరిగిందన్నారు. ఆర్టీసీ నిబంధనల ప్రకారం కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాల్సి ఉందన్నారు. సైఫుల్లా, మహమ్మద్ రఫీ, అమీరుద్దీన్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పురపాలికలో బీపీఎస్ పథకం ద్వారా అనధికార నిర్మాణాలు, ప్లాట్ల క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు తెలిపారు. 1.1.1985 నుంచి 31.8.25 వరకు పురపాలిక పరిధిలో అనుమతుల్లేకుండా చేపట్టిన అనధికార నిర్మాణాలు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం చివరి అవకాశం కల్పించిందన్నారు. 12.11.25 నుంచి 120 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో టెక్నికల్ పర్సన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాబోయే అవసరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో తాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపరచాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. పట్టణ శివార్లలోని పంపు హౌస్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప తదితర అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి అధికారులు కృషి చేయాలన్నారు.

అధికారులు కదిలి.. ఊరును శుభ్రం చేసి

తిమ్మాపురం(మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలో ఎంపీడీవో మహబూబ్‌దౌల, డిప్యూటీ ఎంపీడీవో భార్గవీలత, ఉపాధిహామీ ఏపీఎం మల్లికార్జున, పర్యవేక్షకులు శ్రీనివాసరెడ్డి, పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, పలువురు కార్యాలయ సిబ్బంది ఒకే రోజు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శుక్రవారం కృషిచేశారు. ఇతర గ్రామాల్లో ఉన్న ట్రాక్టర్లు, రిక్షాలు తెప్పించారు.

తిమ్మాపురంలో గ్రీన్ అంబాసిడర్లకు మార్గదర్శనం చేస్తున్న అధికారులు

తిమ్మాపురంలోని పలు వార్డుల్లో, డొంగువాగు వెంట, ఎస్సీ కాలనీలతోపాటు గ్రామంలోని పలు ప్రదేశాల్లో చెత్తను తీసుకెళ్లి శివారులోని చెత్తసేకరణ కేంద్రాలకు తరలించారు. ఆరోగ్యంపై మైకుల ద్వారా ప్రచారం చేశారు.

ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ

పద్మావతినగర్ కూడలిలో నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు డిమాండు చేశారు. పట్టణంలోని పద్మావతినగర్ కూడలిలో శుక్రవారం పీడీఎస్‌యూ నాయకులు నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు పీపీపీ విధానం తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. శ్రీను, శివ, విజయ్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: మెడికల్ విద్య ప్రైవేటీకరణను నిలిపి వేయాలంటూ ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకుడు ఆది డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థులతో ధర్నా చేశారు.

'ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నిర్వహణ సరికాదు'

తిమ్మాపురం(మహానంది), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నిర్వహణ సరికాదని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు డీ మౌలీలి పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతోపాటు మండలంలోని పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో శుక్రవారం ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సహాధ్యక్షుడు పీ నరసింహారావు, ప్రధానకార్యదర్శి జీ నాగేంద్రకుమార్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశోధనల వైపు ఆలోచించాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనల వైపు ఆలోచించాలని శాంతిరాం కళాశాలల డీన్ అశోక్‌కుమార్ అన్నారు. శాంతిరాం ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను ప్రారంభించారు. విద్యార్థుల సమక్షంలో వివిధ రకాలైన వాణిజ్య, ఆహార పదార్థాలు, వినోద కార్యక్రమాల దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ మధుసూదన్‌శెట్టి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుబ్బయ్య, పీఈటీ మునిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ఎస్పీ సునీల్ షొరాణ్ సూచించారు. శుక్రవారం పాణ్యం సర్కిల్ కార్యాలయం, పోలీసుస్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. కేసుల వివరాలపై ఆరా తీసి దస్త్రాలను పరిశీలించారు. గ్రామాల్లో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని, నిత్యం నిఘా ఉంచి అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి, శిక్షణ ఎస్సై ధనుంజయ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ దుకాణాలకు సహకరిస్తాం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తులు అమ్ముకునేందుకు ఎన్‌పీఎం దుకాణాల ఏర్పాటుకు సహకరిస్తామని వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.బి.శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇందిరేశ్వరం గ్రామంలో సీఆర్పీల పనితీరును పరిశీలించారు. సీడ్ క్యాపిటల్ లోన్ తీసుకున్న సభ్యురాలు ఉమాదేవితో చర్చించారు. డీపీఎం రంగారావు, ఏరియా కోఆర్డినేటర్ బాబూరావు, ఏపీఎం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్డెన్‌ను పరిశీలిస్తున్న పీడీ శ్రీధర్‌రెడ్డి

పేదింటి బిడ్డలు.. క్రీడల్లో విజేతలు

◆ టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాణ్యం విద్యార్థుల సత్తా

నంద్యాల వ్యవసాయం, పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లో దూసుకెళ్తున్నారు. మండల స్థాయిలో రాణించడంతో జిల్లా స్థాయికి చేరుకుని.. అక్కడా ప్రతిభ కనబరిచి విశాఖపట్నంలో అక్టోబర్ 25, 26వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ దూసుకెళ్తున్నారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటాలి : సూఫీ అహ్మద్ బాషా

పాణ్యం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్‌బాషా, షేక్ షకీరా దంపతుల కుమారుడు షేక్ సూఫీ అహ్మద్ బాషా. టేబుల్ టెన్నిస్‌లో రాణిస్తున్నాడు. పాఠశాల క్రీడల్లో అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్న లక్ష్యంతో రోజూ రెండు గంటల పాటు సాధన చేస్తున్నాడు. ప్రతి పోటీలోనూ పాల్గొని విజయాలు సాధిస్తున్నాడు.

క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలి : అమన్

పాణ్యం గ్రామానికి చెందిన షేక్ సద్దాం హుసేన్, షేక్ ఆయోషా దంపతుల కుమారుడు షేక్ అమన్. రోజూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబం తనది. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణతో తనకిష్టమైన టేబుల్ టెన్నిస్‌లో సాధన చేశాడు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో రాణించడంతో అండర్-14 విభాగంలో పాల్గొన్నాడు. 'క్రీడా కోటా కింద ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా సాధన చేస్తున్న'ట్లు అమన్ చెబుతున్నాడు.

గుర్తింపు తెచ్చుకోవాలి: మహమ్మద్ ఇమ్రాన్ బేగ్

పాణ్యం గ్రామానికి చెందిన అబ్దుల్లా బేగ్, కాసింబి దంపతుల కుమారుడు మహమ్మద్ ఇమ్రాన్. రోజూ రెండు గంటల పాటు సాధన చేస్తున్నాడు. అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్నాడు. జిల్లా స్థాయిలో రాణించి, రాణించడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికై పోటీల్లో పాల్గొన్నాడు. 'అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని సాధన చేస్తున్న'ట్లు మహమ్మద్ ఇమ్రాన్ బేగ్ పేర్కొన్నారు.

ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడికి తాఖీదులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నందమూరినగర్ జడ్పీ హైస్కూల్‌ను కలెక్టర్ రాజకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో ఇబ్బంది పడుతున్నట్లు బాలురు తెలిపారు. పాఠశాలలో మూడు రోజులుగా విద్యార్థులకు కోడిగుడ్లు ఇవ్వడం లేదని గుర్తించారు. ఎంఈవోకు, ప్రధానోపాధ్యాయునికి తాఖీదులు జారీ చేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డిని ఆదేశించారు.

సీఐపై చర్యలకు ఆదేశం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల రెండో పట్టణం సీఐగా పనిచేసిన ఇస్మాయిల్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కంప్లైంట్ అథారిటీ కమిటీ ఆదేశించింది. గతంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గన్ని కరీంపై గతేడాది అక్రమంగా తప్పుడు కేసులు నమోదు చేసి, తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, సీఐ ఇస్మాయిల్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా పోలీసు కంప్లైంట్ అథారిటీని ఆశ్రయించారు. నలుగురు విశ్రాంత న్యాయమూర్తులతో కూడిన అథారిటీ ధర్మాసనం విచారణ అనంతరం సీఐ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాని ఆ కమిటీ ఛైర్మన్ వెంకటరమణరెడ్డి తేల్చారు. సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చీఫ్ కార్యదర్శికి, ముఖ్యకార్యదర్శికి, రాష్ట్ర హోంశాఖకు, జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు.

పొగాకు తోరణాలు దగ్ధం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : కొణిదేల గ్రామంలో పొగాకు తోరణాలు కాలి బూడిదయ్యాయి. మహేష్ అనే రైతుకు చెందిన 5 ఎకరాల్లోని పొగాకు పంటను కోసి తోరణాలు కట్టి ఉంచారు. గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున నిప్పు పెట్టడంతో కాలి బూడిదైనట్లు రైతు ఆరోపించారు. రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లిందని నందికొట్కూరు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని గోశాల వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కుమ్మరిపేటకు చెందిన ఇస్మాయిల్, పగిడ్యాల రహదారిలోని బైరెడ్డినగర్ కాలనీకి చెందిన నాగార్జున శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనాలపై ఎదురెదురుగా వచ్చి గోశాల వద్ద ఢీకొన్నారు. ఇద్దరికీ గాయాలు కావడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

మహానందిఫారం(మహానంది): మహానందిఫారం-గాజులపల్లెఆర్.ఎస్. గ్రామాల మధ్యనున్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి సమీపాన బగ్గిరోడ్డు మలుపులో యాత్రికుల కారు శుక్రవారం పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. మదనపల్లెకు చెందిన ముగ్గురు యాత్రికులు మహానందిలో దర్శనం చేసుకొని స్వగ్రామానికి వెళ్తున్నారు. మలుపులో కారు అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లింది. ఎవరికీ గాయాలు కాలేదు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

రెవెన్యూ సమస్యలా ?

డోన్ డివిజన్ పరిధిలో రెవెన్యూ, భూ సమస్యలు, భూసర్వే, రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ ఇతర సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియడం లేదా.. డోన్ డివిజన్ ఆర్డీవో నర్సింహులు దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటికి పరిష్కారం చూపేందుకు 'ఈనాడు' ఈ నెల 22న ఫోన్‌ఇన్ ఏర్పాటు చేసింది. డోన్, బనగానపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయా సమస్యల పరిష్కారానికి గానూ ఈ కింద నంబర్లకు శనివారం ఫోన్ చేస్తే చాలు.

తేదీ: నవంబరు 22వ తేదీ (శనివారం)
సమయం: మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు
✆: 7815959530, 8008574912

ఇళ్ల క్రమబద్ధీకరణకు అవకాశం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: అనుమతులు లేని భవనాల క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్(బీపీఎస్)ను ప్రవేశపెట్టిందని పురపాలక ఛైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను బీపీఎస్ 2025 కింద చేసుకునే క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశం 2026 మార్చి 12వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని గోవిందపల్లె, శిరివెళ్ల గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువైంది. -లక్ష్మీనారాయణ.
✔: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో, శిరివెళ్ల.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: ?: దొర్నిపాడు అంకాలమ్మ గుడి వద్ద కాల్వల్లో వ్యర్థాలు చేరాయి. - ఉసేని.
✔: సిబ్బందితో చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - దేవమణి, సర్పంచి, దొర్నిపాడు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని నంద్యాల క్రాస్ రోడ్డు సమీపంలోని కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయాయి. - శ్రీనివాసులు, బేతంచెర్ల.
✔: పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలను తొలగిస్తాం. - మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.
?: పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో వీధి లైటు వెలగడం లేదు. - మధు, బేతంచెర్ల.
✔: సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. - మధుతేజరెడ్డి, ఏఈ మున్సిపల్.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: స్వామినగర్ కాలనీలో వీధి స్తంభాలు ఏర్పాటుచేయాలి. - రాముడు, స్థానికుడు
✔: త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. - ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జీ ఈవో.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే:.?: ఫతేనగర్ గ్రామం ఎస్సీకాలనీలో మురుగు నిలిచింది. - లక్ష్మమ్మ.
✔: సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. - నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.

సృజనకు పోటీలు దోహదం

పోటీల్లో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థినులకు సంబంధించి ప్రతి ఒక్కరూ సృజనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రిన్సిపల్ బి. వర్జానా సూచించారు. ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం శ్రీసుధ విద్యాలయంలో విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో జి.రోహిత(తొమ్మిదో తరగతి), ఇ.తారుణ్య(ఏడో తరగతి), పి.ఆశ్రిత(తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వసుంధర, ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

భవనాలు నిరుపయోగం.. నెరవేరని సంకల్పం

కోవెలకుంట్ల, బేతంచెర్ల, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో భవనాల నిర్మాణాలకు రూ.లక్షల నిధులను వెచ్చించారు. ఆర్భాటంగా నిర్మాణాల పనులు ప్రారంభించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పనులు పూర్తికాక, సేవలు అందక నిర్మాణాల కోసం వెచ్చించిన ప్రజాధనం వ్యర్థంగా మారింది. కూటమి ప్రభుత్వమైనా పనులు పూర్తి చేసి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

అందని అగ్రిల్యాబ్ సేవలు

విత్తనాలు, ఎరువులను పరీక్షించి వ్యవసాయంలో రైతులకు మెరుగైన, నాణ్యమైన అందుబాటులోకి తీసుకు రావాలని గత వైకాపా ప్రభుత్వం వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసింది. నియోజకవర్గస్థాయిలో కోవెలకుంట్లకు మంజూరు కాగా స్థానిక వ్యవసాయ మార్కెటు యార్డు ఆవరణలో రూ.55లక్షలతో నిర్మించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో సిబ్బంది, వసతులు కల్పించకుండానే 2023 జులైలో హడావుడిగా ల్యాబ్‌ను ప్రారంభించారు. పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడంతో రెండున్నరేళ్లు గడుస్తున్నా ల్యాబ్ సేవలు మాత్రం అందుబాటులోకి భవనం నిరుపయోగంగా మారింది.

వృథాగా కోవెలకుంట్లలోని అగ్రిల్యాబ్

శివారులో నిర్మించడంతో..

కోవెలకుంట్లలోని సచివాలయం-3 పరిధిలో ముదిగేడు రోడ్డు సమీపంలో వైకాపా ప్రభుత్వంలో వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌ను రూ.17.50లక్షల అంచనాతో నిర్మించారు. దూరంగా పొలాల్లో సరైన దారి కూడా లేని చోట ప్రజాధనాన్ని వెచ్చించి భవనాన్ని కట్టించారు. భవన నిర్మాణం పూర్తి కాగా విద్యుత్తు, నీటి వసతి, ప్లంబింగ్ పనులు చేయకపోవడంతో రెండేళ్లుగా భవనం నిరుపయోగంగా మారింది. ఇక్కడ పనిచేసేందుకు ఒక ఎంఎల్‌హెచ్‌పీ, ఒక ఏఎన్ఎం, నలుగురు ఆశా కార్యకర్తలను నియమించారు. పనులు అసంపూర్తిగా ఉండటంతో అద్దె భవనంలో సిబ్బంది వైద్య సేవలను కొనసాగిస్తున్నారు.

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

☛ డోన్ మండలంలో మొత్తం 20 రైతు సేవా కేంద్రాల్లో 18 నిర్మాణాలు పూర్తి కాగా రెండు కేంద్రాలు పనిచేయడం లేదు. బేతంచెర్ల మండలానికి మొత్తం 16 మంజూరు కాగా వాటిలో 12 ఆర్ఎస్‌కేలు పనిచేస్తున్నాయి. కొలుములపల్లె, ముద్దవరం గ్రామాల్లో పనిచేయడం లేదు.

☛ ప్యాపిలి మండలంలో మొత్తం 23 మంజూరు కాగా వీటిలో 8 నిర్మాణాలు చేపట్టినా పనిచేయడం లేదు. రెండింటి నిర్మాణం చేపట్ట లేదు. 13 కేంద్రాలు పనిచేస్తున్నాయి.

☛ బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లె గ్రామ పంచాయతీలో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవా కేంద్రం ప్రజలకు అందుబాటులో లేక నిరుపయోగంగా మారింది. భవనం పూర్తయినా అందుబాటులోకి తీసుకురాక పోవడంతో ఇబ్బంది తప్పడం లేదు. గ్రామానికి దూరంగా భవనాలు ఉండటంతో మందుబాబులకు నిలయంగా మారాయి. విద్యుత్తు, నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యం కల్పిస్తే ఉపయోగంలోకి తీసుకురావచ్చని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

మాక్ అసెంబ్లీకి భరత్

విద్యార్థి భరత్

కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: కోటకందుకూరు ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థి భరత్ మాక్ అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఈ నెల 26వ తేదీన అమరావతిలోని అసెంబ్లీలో రాజ్యాంగ దినోత్సవానికి హాజరుకానున్నాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు భరత్‌ను అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. అశోక్‌రాజు, నందిని, అర్చన అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అహోబిలం, కాకినాడ, చిత్తూరులో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

చక్రం విరిగింది.. బండి కదలనంది

ఆళ్లగడ్డ పురపాలికలో పారిశుద్ధ్యం పనుల్లో కీలక పాత్ర పోషించే తోపుడు బళ్ల పరిస్థితి దారుణంగా తయారైంది. ఏడేళ్ల క్రితం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన తోపుడు బండ్లు మరమ్మతులకు గురయ్యాయి. కొత్తవి ఇవ్వకపోవడంతో సిబ్బందే సొంతంగా మరమ్మతులు చేసుకుంటున్నారు. కొత్తవి మంజూరు చేయాలని కార్మికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

కటికవానికుంట.. తాగునీటికి కటకట

బనగానపల్లి మండలం కటికవానికుంట గ్రామంలోని ప్రజలు నీటి కష్టాలు పడుతున్నారు. గ్రామ శివారులో ఉన్న బోరు దగ్గర నుంచి నీటిని తెచ్చుకోవాలంటే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సైకిళ్లు, ద్విచక్రవాహనాలు, తోపుడుబండ్లు తదితర వాటిల్లో నీటిని తీసుకెళ్తున్నారు. గ్రామంలో ఎక్కడా నీటి కుళాయిలు లేవని వాపోతున్నారు. దీంతో అందరూ శివారులోని బోరు దగ్గరికే వస్తున్నారు.
-న్యూస్‌టుడే, కటికవానికుంట (బనగానపల్లి గ్రామీణం)

చామంతికి తెగులు.. రైతుకు దిగులు

చామంతి పంటకు ఎండుకొమ్మ తెగుళ్లు సోకి పంట పూర్తిగా ఎండిపోవడంతో రైతులు నష్టాలను చవి చూస్తున్నారు. బేతంచెర్ల మండల వ్యాప్తంగా రైతులు చామంతి సాగు చేశారు. ఐదెకరాల్లో తెగులు కారణంగా పంటంతా ఎండిపోయిందని సీతారామాపురం గ్రామానికి చెందిన రైతు రాముడు వాపోయాడు. మండల వ్యాప్తంగా నష్ట నివారణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఉద్యాన అధికారి శ్రీధర్ తెలిపారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

చివరికి కన్నీరే మిగిలింది

మొంథా తుపాను వరి రైతులను నష్టాల్లో నెట్టింది. కొండంత ఆశతో వరినాట్లు వేసి ఎరువులు, పిచికారీ చేసిన కష్టమంతా వరదతో కొట్టుకొని పోయింది. దొర్నిపాడు శివారులో రైతు మద్దిలేటి ఎకరానికి 2.5 ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. భారీ వర్షాలతో వరి పంట మునిగి వరి నాట్లు కొట్టుకుని పోయాయి. దీంతో రూ.40 వేలకు పైగా నష్టం వచ్చిందని రైతు వాపోయారు. మళ్లీ పంట సాగు చేసుకుందామనుకున్నా అదును తప్పిందని, ఈ ఏడాది తుపాను ప్రభావంతో కన్నీరే మిగిల్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.
- న్యూస్‌టుడే, దొర్నిపాడు

సంక్షిప్త సమాచారం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామంలో అన్వర్‌బాషాకు చెందిన గొర్రెల మందపై శునకాల గుంపు శుక్రవారం దాడి చేయడంతో 4 జీవాలు మృత్యువాత పడగా, కొన్నింటికి తీవ్రగాయాలయ్యాయి.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పెద్దవంగలి గ్రామంలో శుక్రవారం కుష్ఠు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని పీహెచ్‌సీ వైద్యులు తస్లీమాసుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించారు.

సంజామల, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు సంజామల ఎంఈవో ఈశ్వరయ్యకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: నల్లవాగుపల్లె గ్రామంలో కోతుల దాడిలో వెంకటసుబ్బమ్మ అనే వృద్ధురాలికి గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ముత్యాలపాడు ఎస్పీజీ ఉన్నత పాఠశాల, చాగలమర్రి ఆర్సీఎం, రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలను ఎంఈవో శోభా వివేకావతి తదితరులు శుక్రవారం తనిఖీ చేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: 'గాలికుంటు వ్యాధితో జీవాలు మృతి' వార్త గురువారం 'ఈనాడు'లో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. శుక్రవారం జూనియర్ వెటర్నరీ అధికారి శ్యామల గౌరీ తదితరులు గ్రామాన్ని సందర్శించి జీవాలకు టీకాలు వేశారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 24వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద పోరాట దీక్ష చేపట్టేందుకు సమగ్రశిక్షా ఉద్యోగులు సిద్ధమైనట్లు ఉద్యోగులు కొండయ్య, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ముత్యాలపాడు బర్డ్స్ పాఠశాలలో ఈనెల 23వ తేదీన నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల కరెస్పాండెంట్లతో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ ప్రైవేటు పాఠశాలల అధ్యక్షులు అమీర్‌బాషా తెలియజేశారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేగేట్ల సమీపంలో మోహన్ అనే వ్యక్తి చరవాణిని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా సీసీ కెమెరాల ఆధారంగా చరవాణిని గుర్తించి బాధితుడికి అందజేశారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, బేతంచెర్ల, చాగలమర్రి, న్యూస్‌టుడే: ప్రజలు చెత్తను వదిలి శుభ్రత వైపు కదలాలని డీఎల్‌డీవో శివారెడ్డి పేర్కొన్నారు. ఆర్.కృష్ణాపురం గ్రామంలో ఎల్ఎస్‌డీజీ లక్ష్యంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. శెట్టివీడు గ్రామంలో ఎంపీడీవో తాహీర్‌హుసేన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం రాత్రి పెట్రోలుబంకు కూడలిలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

'సీఐపై చర్యలు తీసుకోండి'

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: తన భూమిని ఒక ఆర్ఎంపీ వైద్యుడు కబ్జా చేసి, అక్రమ కేసులు బనాయించారని కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన వంకదార చిన్నప్ప వాపోయారు. ఈ విషయంలో సీఐ రమేష్‌బాబు కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. శుక్రవారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు.

పాఠశాలలకు ప్రహరీలు నిర్మించాలి

నారా లోకేశ్‌తో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రహరీ లేని పాఠశాలల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. శుక్రవారం అమరావతిలో మంత్రిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. ప్రహరీ లేక పాఠశాలల్లో సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రహరీల నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఆళ్లగడ్డలోని శిల్పుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు.

అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వినతి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: నంద్యాల విజయ డెయిరీ అక్రమాలపై విచారణ జరిపించాలని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఆళ్లగడ్డ తెదేపా నేత భూమా విఖ్యాత్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన అమరావతిలో లోకేశ్ కలిసి డెయిరీ అక్రమాలను వివరించారు. డెయిరీలో అక్రమాల ద్వారా ఏడాదికి రూ. 7 కోట్లు దుర్వినియోగం అయ్యాయన్నారు. డెయిరీకి చెందిన భూములను ఛైర్మన్‌గా ఉన్న వైకాపా నేత అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నారన్నారు. ఈ భూములు తిరిగి ప్రభుత్వానికి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెయిరీ అక్రమాలపై విచారణ చేయించి తగిన చర్యలు తీసుకుంటామని లోకేశ్ హామీ ఇచ్చారని విఖ్యాత్‌రెడ్డి అన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

డోన్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం డోన్‌లో ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదికలో ప్రజల నుంచి పెద్దఎత్తున సమస్యలపై విన్నపాలు వచ్చాయి. వలసల గ్రామంలో రేషన్ డీలర్ సరకులు సక్రమంగా ఇవ్వటం లేదని బాలుడు, సుధాకర్, ఘనమద్దయ్య, బాలతిమ్మయ్య తదితరులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. డోన్ పట్టణ సమీపంలోని సర్వే నంబర్ 460లో పొలాన్ని కొందరు ఆక్రమించాలని చూస్తున్నారని డోన్‌కు చెందిన ఈశ్వర్ నాయుడు, చంద్రకళలు ఎమ్మెల్యేకు విన్నవించారు. వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేకు సమస్యను తెలియజేస్తున్న వలసల గ్రామస్థులు

ఉత్తమ బోధన అందించాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని నాణ్యంగా తయారు చేసి వడ్డించాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. శుక్రవారం ఎన్ఎన్ కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులు, సౌకర్యాలను పరిశీలించి, వివరాలను ప్రధానోపాధ్యాయుడు డా.టి.సురేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు గురించి, సమస్యలు గురించి ఆరా తీశారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

లబ్ధిదారులకు రుణపత్రాలు అందిస్తున్న కమిషనర్ ప్రసాద్‌గౌడ్ తదితరులు

డోన్, న్యూస్‌టుడే: వీధివ్యాపారులు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, బ్యాంకు ఆఫ్ బరోడా బ్యాంకు మేనేజర్ లక్ష్మానాయక్‌లు అన్నారు. పీఎం స్వనిధి పథకం కింద 25 మంది వీధివ్యాపారులకు బ్యాంకు నుంచి రూ.4.25 లక్షలు రుణాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి వ్యాపారులు వ్యాపారంలో బాగా రాణించి లాభాలు పొందాలన్నారు. జీవనోపాధి మెరుగుపరుచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ సుజాత, ఆర్పీలు పాల్గొన్నారు.

నిత్య సాధన.. విజయ పథాన

◆ బాక్సింగ్‌లో విద్యార్థినుల ప్రతిభ

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: శిరివెళ్ల మండల యర్రగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు. ప్రత్యేక సాధనతో వివిధ స్థాయిల్లో తమ సత్తా చాటుతున్నారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అక్టోబర్ నెలలో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ విభాగం బాక్సింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. పాఠశాల హెచ్ఎం విజయ్‌కుమార్, పీడీ సురేష్, పీఈటీ విజయమణి ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.

ఖాకీ కొలువే లక్ష్యం - రెడ్డమ్మ, పదో తరగతి



శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల గ్రామంలోని ఆదిలక్ష్మమ్మ, శ్రీనివాసులు దంపతుల కుమార్తె రెడ్డమ్మ స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ప్రత్యేక సాధనతో గతేడాది డిసెంబర్‌లో జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసలు పొందింది. ఈ ఏడాది అక్టోబర్ 10న రాజమహేంద్రవరంలో జరిగిన అండర్-17 విభాగంలో 52 కేజీల బాక్సింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం నిలిచింది. వ్యవసాయ కూలీలైన తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ముచేయకుండా బాగా చదివి భవిష్యత్తులో పోలీసు కొలువు సాధించాలన్నదే లక్ష్యమని రెడ్డమ్మ చెబుతోంది. అందుకు తగ్గట్టుగానే క్రీడల్లో రాణిస్తున్నాను.

జాతీయ స్థాయి పతకం సాధిస్తా - మానస

శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన నరసింహ, ధనలక్ష్మి దంపతుల కుమార్తె మానస. స్థానిక జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ప్రత్యేక శిక్షణతో గతేడాది కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని అందరి చేత మన్ననలు పొందింది. చదువుతోపాటు క్రీడల్లో సమానంగా రాణిస్తూ అక్టోబరు 11న రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్-17 విభాగంలో 70 కేజీల బాక్సింగ్ పోటీలో ఉమ్మడి కర్నూలు జిల్లా తరఫున పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచింది. ప్రత్యేక సాధన చేసి జాతీయ స్థాయిలో పతకం సాధించాలన్నదే తన ధ్యేయమని చెబుతోంది మానస.

అహోబిలం ఆలయ భద్రత బలోపేతానికి కృషి

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం ఆలయ భద్రత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు డీఎస్పీ ప్రమోద్ పేర్కొన్నారు. అహోబిలంలో ఆయన అటవీశాఖ అధికారులు ఆలయ నిర్వాహకులతో కలిసి సమగ్ర భద్రతా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తుల రక్షణ దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. అహోబిలం ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షణ ఉండేలా, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించేందుకు 24 గంటలు పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని నిర్ణయించారు.

సమీక్షలో పాల్గొన్న డీఎస్పీ ప్రమోద్, మఠం సీవోవో సుందరరాజన్ తదితరులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కోవెలకుంట్ల, సంజామల, న్యూస్‌టుడే: సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ బనగానపల్లి బాషా జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్ హుస్సేన్ శుక్రవారం తెలిపారు. వచ్చేనెల 13 నుంచి 15 వరకు పట్నాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో తిరుచ్చి వేడుకలు

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో తిరుచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి ఇచ్చి పూజలు చేశారు. అనంతరం స్వామి అమ్మవారిని పల్లకిలో ఉంచి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.

ఉత్సవమూర్తుల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

అయ్యప్ప భక్తుల సంఘం అధ్యక్షుడి ఎంపిక

సుధాకర్‌నాయుడు

ప్యాపిలి, న్యూస్‌టుడే: అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం మండలశాఖ అధ్యక్షుడిగా పల్లె సుధాకర్‌నాయుడును నియమించినట్లు సంఘం జాతీయ కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ పెంచలయ్య శుక్రవారం పేర్కొన్నారు. సుధాకర్‌నాయుడు మాట్లాడుతూ.. అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా ఆలయంలో పూజలు

కోవెలకుంట్ల,న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని అయ్యప్పస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. భక్తులు పూజలు నిర్వహించారు. శనివారం అష్టాభిషేకం, విళక్కి, గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

డోన్, న్యూస్‌టుడే: స్థానిక అబ్బిరెడ్డిపల్లె చెరువు వద్ద శుక్రవారం భక్తులు పూజలు నిర్వహించారు. సాంబశివాలయం అర్చకులు శేషావలిశర్మ ఆధ్వర్యంలో భక్తులు చెరువు వద్దకు చేరుకుని దీపాలు వెలిగించి నీటిలో వదిలారు.

ప్రభుత్వ పథకాలు పాడి రైతులకు వరం

చెర్లోకొత్తూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం పాడి రైతులకు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బనగానపల్లి పశుసంవర్ధక శాఖ ఏడీఏ డా.మారుతి సకారం పేర్కొన్నారు. చెర్లోకొత్తూరు గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులను పశువైద్యులు పరిశీలించి చికిత్స అందించారు. పాడి రైతులకు మందులు పంపిణీ చేశారు. పశువైద్యాధికారులు రామ్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఏ డా.మారుతి సకారం

బియ్యం తరలింపుపై అధికారుల విచారణ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని ఓ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రేషన్ బియ్యం తరలింపుపై 'పాఠశాలలోని రేషన్ బియ్యం తరలింపు' అనే శీర్షికన ఈనాడులో శుక్రవారం వార్త ప్రచురితమైంది. కథనానికి స్పందించిన ఎంఈవో వెంకటసుబ్బయ్య, ఆర్ఐ లక్ష్మీ శుక్రవారం విచారణ చేపట్టి బియ్యం నిల్వలు తనిఖీ చేసి నివేదికలను ఉన్నతాధికారులకు పంపారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామంలో శుక్రవారం ముస్లింపేటకు చెందిన ఓ బాలుడు కుక్కకాటుకు గురవడంతో తల్లిదండ్రులు పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. తన డ్యూటీ ముగిసిందని, మరో నర్సు వచ్చి చికిత్స అందిస్తారని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తల్లిదండ్రులు అవాక్కయ్యారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. విచారణ చేపడతామని వైద్యాధికారి ముఖేశ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థుల మధ్య ఘర్షణ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని ఆర్టీసీ బస్టాండ్‌లో కొంతమంది విద్యార్థులు శుక్రవారం ఘర్షణ పడ్డారు. కళాశాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో బస్టాండ్ చేరుకున్నాక ఒకరినొకరు తిట్టుకోవడంతో గొడవ చోటు చేసుకుంది. సుమారు 10 నుంచి 15 మంది గ్రూపుగా ఏర్పడి కొట్టుకున్నారు. పోలీసులు అక్కడకు చేరుకొని కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు.

రెండు సచివాలయాలకు ఒక్కరే హాజరు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: అంకిరెడ్డిపల్లెలో రెండు గ్రామ సచివాలయాలు ఉన్నాయి. రెండు సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె గదిలో నిర్వహిస్తున్నారు. రెండు సచివాలయాలకు కలిపి 24 మంది సిబ్బంది ఉంటారు. అయితే శుక్రవారం కేవలం ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఒక్కరే విధులు నిర్వర్తిస్తున్నారు. మిగిలిన సిబ్బంది లేరు. కొందరు సర్వే నిర్వహణ కోసం వెళ్లారని స్థానికులు తెలిపారు. సిబ్బంది లేకపోవడంతో వివిధ సేవల కోసం వచ్చిన ప్రజలు వెనక్కివెళ్లిపోయారు.

మాలమహానాడు సభను విజయవంతం చేయండి

బనగానపల్లి, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లాలోని కోటలో ఈ నెల 23న జరిగే మాలమహానాడు రాష్ట్రస్థాయి సభను విజయవంతం చేయాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి కోరారు. శుక్రవారం సభకు సంబంధించిన గోడ ప్రతులను ఆయన విడుదల చేశారు. దస్తగిరి మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాలల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ తక్కువ చూపించి వర్గీకరణలో మాలలకు అన్యాయం చేశారని ఆరోపించారు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP.No. 18/2020 O.S. No.123/2014
బత్రి రామలింగయ్య S/o. రామసుబ్బయ్య వయస్సు 45 సంవత్సరాలు హిందు వ్యవసాయం H.No. 4/35 నల్లగట్ల గ్రామం, ఆళ్లగడ్డ మండలం, కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా) ...D.Hr
V/S
పూల ఇమాం సాహెబ్ S/o. శిలార్ సాహెబ్ వయస్సు 45 సంవత్సరాలు ముస్లిం, వ్యాపారం 6వ వార్డు గోపాలపురం గ్రామం, ఆళ్లగడ్డ మండలం, కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా) ...J.Dr
వేలం ప్రకటన
DHr, JDr అయిన సిపై డిక్రీ బాకీ వసూలు కోరి EP షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంనకు తెచ్చినందున సదరు వేలంలో ఎవరైనా పాల్గొనదలిచినవారు పై కోర్టులో 11-12-2025వ తేదిన ఉదయం 10.30గంలకు పాల్గొనవచ్చును. వేలం వాయిదా 11-12-2025.
షెడ్యూలు
కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా) ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామం, ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రార్ భూమి వివరం. సర్వే నెంబరు. 388/4 AC. 0.03 1/4 సెంట్లు.
దిశలు: తూర్పు: బండ్ల రస్తా, పడమర: గుడ్డేటి లక్ష్మీరెడ్డి స్థలం, ఉత్తరం: బండ్ల రస్తా, దక్షిణం: బండ్ల రస్తా.
మార్కెట్ విలువ. రూ.80,000/-
ఫీల్డ్ అసిస్టెంట్ విలువ రూ. 80,000/-
B.నీలకంఠేశ్వరం
D.Hr పరం అడ్వకేట్, ఆళ్లగడ్డ.
Cell: 94400 93253

(c) eenadu

త్రికోటేశ్వరుడి ఆదాయం రూ.2.18 కోట్లు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామి దేవస్థానానికి కార్తిక మాసం సందర్భంగా రూ. 2,18,76,388 ఆదాయం లభించినట్లు ఈవో దాసరి చంద్రశేఖరరావు తెలిపారు. ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు శుక్రవారం చేపట్టారు. స్వామికి లభించిన ఆదాయ వివరాలను ఆయన వెల్లడించారు. అభిషేకాల ద్వారా రూ. 17,55,500, శీఘ్ర దర్శనం రూ. 19,46,200, ప్రత్యేక దర్శనం రూ. 10,73,600, వీఐపీ దర్శనం రూ. 10,800, పరోక్ష అభిషేక పథకం నుంచి రూ. 44,78,000, ప్రసాదాల విక్రయం రూ. 43,30,005, హుండీలు రూ. 57,34,926, అన్నదాన విరాళాలు రూ. 19,34,369, ఇతర ఆదాయం రూ. 5,92,756, ఇతర విరాళాలు రూ. 20,232 వచ్చినట్లు ఈవో వివరించారు. బంగారం 28 గ్రాములు, వెండి 115 గ్రాములు, ఆస్ట్రేలియా డాలర్లు 10, సింగపూర్ డాలర్లు 10, ఒక అమెరికా డాలర్‌ను భక్తులు కానుకగా సమర్పించారన్నారు.

హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఈవో, అధికారులు

విజ్ఞాన ఖజానా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటుచేసిన పుస్తక ఖజానాలో అరుదైన ఛాయా చిత్రాలను ప్రదర్శించారు. మహాత్మా గాంధీ జీవితంలోని కీలక ఘట్టాలతో కూడిన చిత్రాలు, 150 మంది తెలుగు కవులు, రచయితలు, ప్రపంచంలోనే ప్రముఖ శాస్త్రవేత్తల చిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. డిసెంబరు 15 వరకు ప్రదర్శన కొనసాగనుంది. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను సందర్శనకు అనుమతించారు.

చాపకూడు సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, అరవిందబాబు, పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు

మందపోరు.. మంత్రముగ్ధం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి వీరుల ఆరాధనోత్సవాల్లో మూడోరోజు శుక్రవారం మంద పోరు పట్టం మంత్రముగ్ధులను చేసింది. ఉదయం వీర్ల దేవాలయం లోని కొణతాలను (వీరుల ఆయుధాలు) నాగులేటి గంగధార మడుగులో పవిత్ర స్నానాలు చేయించి ప్రత్యేకంగా అలంకరించారు. పీఠాధిపతి ఇంటికి వెళ్లి బ్రహ్మన్న వేషంలో ఉన్న పీఠాధిపతి ముందు కత్తిసేవ చేశారు. సాయంత్రం కథా మండపంలో ఆచార్య వాసంలోని మలిదేవ, బ్రహ్మన్నల పరివారానికి అన్నపానీయాలు అందించే ఆవులను అంతమొందించేందుకు అడవి చెంచుల దాడి పట్టాలు, దాడిలో వీరద్దిన అంతర్ని ఆవులు బాగిన బ్రహ్మన్న గానం చేస్తుండగా ఆరాధవంతులు వీరావేశంతో కత్తి సేవ చేశారు.

పల్నాటి చరిత్ర గగుర్పాటుకు గురిచేసింది: కలెక్టర్

చాపకూడు కోసం వండిన అన్నం రాశికి కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, అరవిందబాబు, పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవులు పూజలు చేశారు. చాపకూడు మండపంలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్నాటి వీరారాధనను ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పండగగా నిర్వహించాలని నిర్ణయించారన్నారు. పల్నాడు చరిత్ర తనను గగుర్పాటుకు గురిచేసిందన్నారు. భారతానికి తీసిపోని విధంగా చరిత్ర ఉంది. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే ప్రజల్లో నెలకొన్న కులమత విద్వేషాలు అణచివేసేందుకు బ్రహ్మనాయుడు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారన్నారు. దాన్ని శతాబ్దాలుగా కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు.

చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద గ్రామోత్సవంలో కొణతాలు

చలికి గజగజ.. దోమలతో విలవిల

ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థుల పాట్లు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే–నూజండ్ల, చిలకలూరిపేట, వినుకొండ, అమరావతి, బొల్లాపల్లి

అసలే శీతాకాలం వణికిస్తున్న చలి.. మరో పక్క దోమల బెడద.. వెరసి ప్రభుత్వ వసతిగృహాల విద్యార్థులకు రాత్రిళ్లు కంటి మీద కునుకు ఉండటం లేదు. దుప్పట్లు పంపిణీ చేసినా కిటికీలు, తలుపులు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

❖ నూజండ్ల బీసీ వసతి గృహంలో వంద మంది విద్యార్థులు ఉండగా మూడు గదులే ఉన్నాయి. ఒక్కో గదిలో 30 మంది రాత్రి పూట నిద్రించడానికి సౌకర్యంగా లేక ఇబ్బందులు పడుతున్నారు. బాత్‌రూంలు లేవు. శీతాకాలం ఉదయాన్నే కాలకృత్యాలకు బయటకు వెళ్లాలన్నా.. స్నానం చేయాలన్నా అవస్థలు పడుతున్నారు.

❖ మాచర్ల గిరిజన వసతి గృహంలో యాభై మంది విద్యార్థులున్నారు. వసతి గృహంలో గదుల తలుపులు, కిటికీలు ఊడిపోయాయి. రాత్రిపూట గదుల్లోకి చలిగాలులు, దోమలు వస్తున్నా ఏం చేయలేని పరిస్థితి. దుప్పట్లు ఉన్నా చలికి తట్టుకోలేకపోతున్నారు.

❖ వినుకొండ ఎస్సీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరిందని అద్దె భవనంలోకి మార్చారు. గోడలకు ప్లాస్టింగ్ చేయలేదు. పైన రేకులు. కిటికీలకు మెష్‌లు, తలుపులు లేవు. రాత్రి పూట చలిగాలులకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో ప్రీమెట్రిక్ హాస్టళ్ల వివరాలు		
వసతి గృహాలు	సంఖ్య	విద్యార్థులు
బీసీ	20	1,444
ఎస్సీ	18	1800
ఎస్టీ	06	281

నూజండ్ల: సరిపడా గదులు లేక ఇరుక్కుని నిద్రపోతున్న బీసీ హాస్టల్ విద్యార్థులు

వెల్లటూరు ఎస్టీ హాస్టల్ ఇలా..

'నూజండ్ల బీసీ హాస్టల్‌లో మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నామని, రాజుపాలెంలో కొత్త భవనానికి ప్రతిపాదనలు పంపామని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో సౌకర్యాల కల్పనకు నిధులు రావాల్సి ఉందని, వచ్చాక పనులు చేపడతామని ఆ శాఖ అధికారి సుబ్బయ్య చెప్పారు.

కిటికీలకు తలుపులు లేవు

వసతిగృహాల్లో తలుపులు, కిటికీలకు మెష్‌లు లేకపోవడంతో దోమలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలోని ఎస్టీ హాస్టల్‌లో దోమల బాధ పడలేక ఇళ్ల నుంచి దోమతెరలు తెచ్చుకుని వాడుతున్నారు. నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం పక్కనే ఉండే ఎస్సీ వసతి గృహం విద్యార్థులు జ్వరాలతో బాధ పడుతున్నారు. బొల్లాపల్లి మండలం వెల్లటూరు గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహంలో కిటికీలకు తలుపులు, మెష్‌లు లేవు. రాత్రిళ్లు దోమలతో పాటు చలిగాలి వస్తుండటంతో విద్యార్థులు గజగజ వణికిపోతున్నారు. అలాగే మరుగుదొడ్లకు తలుపులు లేవు. అమరావతి బీసీ హాస్టల్‌లో ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదు. పిడుగురాళ్ల ఎస్టీ గురుకుల బాలుర వసతిగృహంలో ఫ్యాన్లు పనిచేయడం లేదు. కిటికీలకు మెష్‌లు లేనందున దోమలతో సహవాసం చేస్తున్నారు.

పత్రాలు సిద్ధం.. పంపిణీలో ఆలస్యం!

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

కుల ధ్రువీకరణ పత్రం పొందేందుకు విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని శాశ్వతంగా తొలగించాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం ఇంటికే ఆ పత్రాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంది. గతంలో జారీ చేసిన పత్రాల క్రోడీకరణతో పాటు కుల ధ్రువీకరణ పరిధిలోకి వచ్చే పౌరులందరి సమాచారాన్ని సేకరించి పరిశీలన, విచారణ అనంతరం ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపర్చింది. ప్రజల చరవాణి నంబర్లకు సంక్షిప్త సందేశాలు పంపించి వారినుంచి సందేహాలేమైనా ఉంటే నివృత్తి చేసింది. కాగా, ప్రక్రియ అంతా పూర్తయినా.. పత్రాల పంపిణీ విషయమై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ కారణంగా సచివాలయాలు, రెవెన్యూ కార్యాలయాల ద్వారా ప్రజలు కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారు. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయడమే కాకుండా సొమ్ము చెల్లిస్తున్నారు. పైసా ఖర్చు లేకుండా ఇంటికే కుల ధ్రువీకరణ పత్రం అందిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగే అవకాశముంది.

కుల ధ్రువీకరణ జారీకి..	
పరిశీలించిన దరఖాస్తులు	: 4,46,392
ఆమోదించినవి	: 4,12,299
తిరస్కరించినవి	: 33,939
తుది దశలో ఉన్నవి	: 154

సాగర్ కుడి కాలువ గండి పూడ్చివేత

10 గంటలు శ్రమించిన అధికారులు, సిబ్బంది

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ కుడి కాలువకు పడిన గండిని అధికారులు శ్రీచక్ర సిమెంట్స్ సౌజన్యంతో శుక్రవారం పూడ్చి వేశారు. సమీప గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గురువారం అర్ధరాత్రి తర్వాత గండి పడింది. స్థానికుల సమాచారంతో ఆ ప్రాంతానికి చేరుకున్న ఎన్నెస్పీ అధికారులు గండిని పూడ్చేందుకు ప్రయత్నించినా చీకటిలో ఫలించలేదు. శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో మాట్లాడి పెద్ద యంత్రాలు, ట్రాక్టర్లు, టిప్పర్లను తెప్పించారు. శుక్రవారం ఉదయం వరకు దాదాపు పది గంటలు శ్రమించి మట్టి, రాళ్లను తీసుకొచ్చి గండిని పూడ్చారు. విషయం తెలుసుకున్న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలతో లింగంగుంట్ల ఎస్ఈ కృష్ణమోహన్ సంఘటన స్థలానికి చేరుకొని పనులను పర్యవేక్షించారు. ఎస్ఈ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు వాగులోకి నీటిని మళ్లించేందుకు కాలువ కట్టను తవ్వారని, అది పెద్దది అయ్యిందన్నారు. ఎస్కేప్ ఛానల్ షట్టర్లు పని చేయకపోవడం వల్లే వాగులోకి నీరు పెద్ద మొత్తంలో ప్రవహించిందన్నారు. త్వరలో షట్టర్లకు మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

స్కూల్ కాంప్లెక్సు పాఠశాలలకు కంప్యూటర్లు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విద్యా సంబంధ కార్యకలాపాల నిర్వహణ, ఎప్పటికప్పుడు పకడ్బందీగా జిల్లా, రాష్ట్రస్థాయికి నివేదికలు పంపేలా స్కూల్ కాంప్లెక్సు పాఠశాలలకు ప్రభుత్వం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నూతన కంప్యూటర్లు సమకూర్చింది. మొన్నటివరకు ఏవైనా రిపోర్టులు పంపించాలంటే ఇంటర్నెట్ కేంద్రాల వద్దకెళ్లి సొంత డబ్బులు వెచ్చించాల్సి వస్తోంది.

❖ స్కూల్ కాంప్లెక్సు కేంద్రంగా ఉండే పాఠశాలలకు కంప్యూటర్లు సమకూర్చి వాటి ద్వారా మిగిలిన బడుల వివరాలు సేకరించేలా చర్యలు చేపట్టారు. కంప్యూటర్, సామగ్రి, 5జీ జియో రూటర్లు అందించారు. మారుమూల గ్రామాలకూ అంతర్జాల సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు.

❖ పాఠశాలలకు కంప్యూటర్లు అందించినట్లు ఏఎంవో పూర్ణ చెప్పారు. పాఠశాలలకు సంబంధించి రిపోర్టుల రూపకల్పన, ఉన్నతస్థాయికి నివేదికలు పంపించవచ్చన్నారు. పాఠశాలల అవసరాలకు కూడా వినియోగించుకునే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు.

సత్తెనపల్లి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు వచ్చిన కంప్యూటర్, సామగ్రి

❖ జిల్లాలో స్కూల్ కాంప్లెక్సు ఉన్నత పాఠశాలలు : 107
❖ ఒక్కో కాంప్లెక్సు పరిధిలోని బడులు : 6 నుంచి 12
❖ ఒక్కో కాంప్లెక్సు పరిధిలో ఉపాధ్యాయులు : 45 నుంచి 60 మంది
❖ కాంప్లెక్సు పరిధిలోని విద్యార్థులు : సగటున 2 వేల మంది

సమగ్రశిక్షా ఏపీసీగా శివ సూర్యప్రసాద్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్తగా రాష్ట్ర ఆడిట్ శాఖకు చెందిన సహాయ అధికారి కె.శివ సూర్యప్రసాద్ నియమితులయ్యారు. రాష్ట్రంలో 8 జిల్లాలకు ఏపీసీలను నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

గృహ యోగం.. ఇదే తరుణం!

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

సొంత స్థలం ఉండి.. ఎంతోకొంత నగదు చేతిలో ఉన్నవారు వెంటనే ప్రభుత్వ సాయంతో పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0లో వారు వివరాలు నమోదు చేయించుకుంటున్నారు. చాలామంది ఇప్పుడు ఇల్లు నిర్మించుకోవట్లేదు కదా.. వచ్చే ఏడాదో.. ఆ తరువాతో వివరాలు ఇద్దామంటూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి గత కొన్ని రోజులుగా చేపడుతున్న ఆవాస్ ప్లస్ సర్వే ఈ సంవత్సరం, వచ్చే ఏడాది పక్కా ఇళ్ల మంజూరు కోసమే కాదు వచ్చే రెండు, మూడేళ్లకూ ఇప్పుడు నమోదు చేసే వివరాలే ప్రామాణికం. ఇలాంటి తరుణంలో సొంత స్థలం ఉన్నా.. లేకున్నా సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే ఆలోచన ఉన్నవారు సర్వేలో వివరాలు నమోదు చేయించుకోవాల్సిన అవసరముంది.

ఆవాస్ ప్లస్ సర్వేలో వివరాలు నమోదు చేస్తున్న ఉద్యోగిని

30 వరకు అవకాశం

పీఎంఏజేవై 2.0 కింద గృహ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 2.50 లక్షల సాయం అందిస్తాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు అవసరమైన వారిని గుర్తించే ప్రక్రియ జిల్లాలో చురుగ్గా కొనసాగుతోంది. ఈ నెల 30 వరకే వివరాల నమోదుకు అవకాశం ఉంది.

జిల్లావ్యాప్తంగా ఆవాస్ ప్లస్ సర్వే చేస్తున్న గ్రామాలు 530

గృహ నిర్మాణ సంస్థ, సచివాలయ ఉద్యోగులు 490 మంది

❖ జిల్లాలో ఇప్పటివరకు 35,568 కుటుంబాల వారు ఇంటి నిర్మాణానికి సాయం కావాలంటూ వివరాలు నమోదు చేయించుకున్నారు. అత్యధికంగా నకరికల్లు మండలంలో 5,348, వెల్దుర్తిలో 2,114, మాచర్ల 2,093, రొంపిచర్ల 1,982, బొల్లాపల్లి మండలంలో 1,710 కుటుంబాల వివరాలు నమోదు చేశారు.

❖ రాబోయే రెండు, మూడేళ్లలో పక్కా ఇంటిని నిర్మించుకోవాలనే ఆలోచన ఉన్న వారు సైతం ఆవాస్ ప్లస్ సర్వేలో తమ వివరాలు నమోదు చేయించుకోవాలని గృహనిర్మాణసంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శివలింగం సూచించారు. నెలాఖరులోపు అర్హులందరి వివరాల్ని సర్వేలో నమోదు చేస్తామని తెలిపారు.

మాక్ అసెంబ్లీకి విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించే మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ఏడుగురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు డీఈవో చంద్రకళ తెలిపారు. మేకల రమ్య (అంబేడ్కర్ గురుకులం, అమరావతి), దండా వేణుమాధవ్ చౌదరి (జడ్పీ ఉన్నత పాఠశాల, ఉన్నవ) ఏలూరి చరణ్య (కోటప్పకొండ), సరిపల్లి హేమసరితారెడ్డి (మాచర్ల) వంగల రాహుల్ (బ్రాహ్మణపల్లి), ఎం. వరప్రకాష్ (సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, సత్తెనపల్లి), ఉప్పలపాటి కుమార శ్రీలక్ష్మీ నరసింహ (ఏపీ మోడల్ స్కూలు, చీకటీగలపాలెం) ఎంపికయ్యారని వివరించారు.

BAPATLA COLLEGE OF PHARMACY
Affiliated to JNTU, Kakinada, Sponsored by Bapatla Education Society,
Bapatla-522101, A.P., Ph : 08643-224144, 9948671811, Email : bcp.principal@gmail.com

NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR B.PHARMACY & PHARM D CATEGORY- B & SPOT ADMISSION SEATS

Applications are invited for 'B' CATEGORY & SPOT Admission seats from the eligible candidates as per APSCHE norms for admission into 1st Year B.PHARMACY & PHARM D Courses. The interested candidates can appear in person with all original certificates for CAT-B and SPOT admissions on 24-11-2025 at 11 am in the college office.

Place: BAPATLA
Date: 22-11-2025
Sd/- MANAM NAGESWARA RAO, SECRETARY
Sd/- MUPPALANENI SRINIVASA RAO, PRESIDENT

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్., తెనాలి
GDCC BANK
కేంద్ర కార్యాలయము : తెనాలి
పరిపాలనా కార్యాలయము : గుంటూరు.

మహాజన సభ సమావేశపు నోటీసు

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లి., తెనాలి నెం. 530 యొక్క మహాజన సభ సమావేశము

తేది : 15-12-2025 సోమవారం
సమయము : మధ్యాహ్నం 12 గం॥లకు
స్థలము : బ్యాంకు పరిపాలనా కార్యాలయము, యన్.టి.ఆర్. సహకార భవన్, 2/13 బ్రాడీపేట, గుంటూరు.

నందు జరుగును కావున బ్యాంకు మహాజన సభ సభ్యులందరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది. ఎజెండా అంశములు సభ్యులకు విడిగా పంపించబడును. మహాజన సభ అనంతరం లంచ్ ఏర్పాటు చేయడమైనది.

ప్రదేశం : గుంటూరు
తేది : 21-11-2025
అన్ని సభ్య సంఘములకు
సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

హాయ్ అంటే చాలు.. అమ్మేయొచ్చు

వాట్సప్‌తో ధాన్యం రైతు చెంతకు సేవలు

న్యూస్‌టుడే – గుంటూరు : రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన ధాన్యం అమ్ముకోవాలంటే రైతు పడే కష్టాలు వర్ణనాతీతం. ఇకపై ఆ ఇబ్బందుల్లేకుండా కూటమి ప్రభుత్వం సాంకేతికతను చేరువ చేసింది. వాట్సప్ ద్వారా హాయ్ అంటే చాలు... వారే స్లాట్ బుక్ చేస్తారు. రైతు చేయాల్సిందల్లా కేటాయించిన తేదీకి... సూచించిన కేంద్రానికి ధాన్యాన్ని తీసుకెళ్లడమే. తద్వారా వారికి సమయం ఆదా అవడంతోపాటు ఖర్చు తగ్గనుంది.

ధాన్యం రైతు హాయ్ చెప్పాల్సిన వాట్సప్ నంబరు: 73373 59375
జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ నంబరు: 94913 92717
ఇప్పటివరకు స్లాట్ బుక్ చేసుకున్న రైతులు: 8 మంది
జిల్లాలో ఏర్పాటు చేసిన క్లస్టర్లు: 47
ధాన్యం దిగుబడి అంచనా: 3.38 లక్షల టన్నులు
కొనుగోలు లక్ష్యం: 50 వేల ఎంటీలు

ఎలా అంటే....

❖ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలనుకున్న రైతులు వాట్సప్ నంబరుకు హాయ్ అని సందేశం పంపించాలి. ❖ ఆ తర్వాత రైతు వద్ద ఎన్ని బస్తాల ధాన్యం ఉంది? అది ఏ రకం? ఎగుమతికి ఎన్ని రోజులు పడుతుంది? తదితర ప్రశ్నలకు ఐచ్ఛిక రూపంలో రైతులు బదులివ్వాలి.

❖ అనంతరం సమీపంలోని కొనుగోలు కేంద్రంతోపాటు సేకరించే రైస్ మిల్లు ఊరు పేరుతో పాటు స్లాట్ బుక్ అవుతుంది. తద్వారా రైతు ధాన్యాన్ని ఎక్కడికి. ఎప్పుడు తీసుకెళ్లాలో స్పష్టత వస్తుంది. కనీస మద్దతు ధరకు అమ్ముకోవచ్చు.

గ్రామంలోని రెండు జిల్లాల సరిహద్దు రోడ్డు (ఎడమ వైపు గుంటూరు జిల్లా, కుడివైపు పల్నాడు జిల్లా)

ఒకే గ్రామం.. రెండు జిల్లాలు

జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న బోయపాలెం పల్నాడు, గుంటూరు జిల్లాల సరిహద్దులో రెండు భాగాలుగా విభజించబడి ఉంది. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వంకాయలపాడు, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం పంచాయతీలకు శివారు గ్రామంగా కొనసాగుతోంది. పేరుకు శివారైనా అభివృద్ధిలో ముందుంది. నూలు మిల్లులు, ప్రసిద్ధ ఆలయాలతో పారిశ్రామికవాడగా, ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. జాతీయ రహదారి నుంచి రెండువైపులా కొండవీడు, ఉన్నవ గ్రామాలకు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపులా గ్రామం విస్తరించి ఉంది. రహదారికి ఉత్తర దిక్కు ప్రాంతం గుంటూరు జిల్లాలోకి, దక్షిణం వైపు పల్నాడు జిల్లా పరిధిలోకి వస్తుంది. పల్నాడు జిల్లాలో ఐదు వార్డులు, 2,700 మంది జనాభా.. గుంటూరు జిల్లాలో రెండు వార్డులు, 950 మంది జనాభా ఉన్నారు. – న్యూస్‌టుడే, యడ్లపాడు

వెరీగుడ్డు కాదు!

బడులకు సరఫరాలో నిబంధనలకు పాతర

అమరావతి, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద ఆహారంలో కోడిగుడ్లు పెడుతున్నారు. గుత్తేదారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నెలలో నాలుగుసార్లు గుడ్లు సరఫరా చేయాల్సి ఉంది. రవాణా ఖర్చులు మిగుల్చుకోవడానికి రెండుసార్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. నిల్వ ఉండటంతో అవి పాడైపోతున్నాయి. కొంతమంది నిర్వాహకులు పగిలిన, మురిగిన గుడ్లనే వండి విద్యార్థులకు వడ్డిస్తున్నారు.

పాఠశాలకు సరఫరా చేసిన చిన్న పరిమాణం గుడ్డు

రంగు లేకున్నా ప్రశ్నించరు.. జిల్లాలో రోజుకు 1.11 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. వారికి ఐదు రోజులు గుడ్డు వడ్డించాలి. ఈ మేరకు వారానికి ఐదున్నర లక్షలకు పైగా గుడ్లు అవసరం. పాఠశాలలకు సరఫరా చేసే గుడ్లకు రంగుల స్టాంపులు వేయాల్సి ఉన్నా గుత్తేదారు వేయకుండానే సరఫరా చేస్తున్నారు. గుడ్డు 50 గ్రాముల్లోపు ఉండకూడదు. కానీ పాఠశాలలకు ఇస్తున్న వాటిలో కొన్ని 30 గ్రాములే ఉంటున్నాయి. అమరావతి మండలంలో రెండురోజుల క్రితం సరఫరా చేసిన గుడ్ల పరిమాణం చూసి ఉపాధ్యాయులు ఆశ్చర్యపోయారు.

ప్రతి గుడ్డుకూ పేపర్ ధర ప్రకారం ప్రభుత్వం చెల్లిస్తున్నా.. రవాణాకు అదనంగా ఇస్తున్నా గుత్తేదారులు నిబంధనలు పాటించడం లేదు. జిల్లాలోని పలు మండలాల్లో ఇదే పరిస్థితి ఉన్నా ప్రశ్నించడం లేదు. తనిఖీల కోసం జిల్లా, మండల స్థాయిలో కమిటీలున్నా ఎక్కడా అమలు కావడం లేదు.

ప్రత్యేక శ్రేణి ఉప కారాగారం తనిఖీ

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రత్యేక శ్రేణి ఉప కారాగారాన్ని జైళ్ల శాఖ డీజీపీ అంజన్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులోని రిమాండ్ ఖైదీల వివరాలు, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఖైదీలకు అందుతున్న ఆహారం, పారిశుద్ధ్య పరిస్థితులు తదితర విషయాలపై ఆరా తీశారు. మహిళా ఖైదీలు ఎంతమంది ఉన్నారు, వారు ఏయే కేసుల్లో ఎన్ని రోజులుగా జైల్లో ఉంటున్నారనే వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట జైలు సూపరింటెండెంట్ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

సబ్ జైలు ఆవరణను పరిశీలిస్తున్న జైళ్ల శాఖ డీజీపీ అంజన్‌కుమార్

పూతలో పురుగు.. పుప్పొడి కనుమరుగు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న మిరప పంటకు తాజాగా నల్లి పురుగుల బెడద ఎక్కువైంది. ఒక్కో పూతలో పది కంటే ఎక్కువ నల్లి పురుగులు ఉన్నాయి. అవి పుప్పొడిని తిని పూతను పిందెకాకుండా చేయడంతో దిగుబడి తగ్గే అవకాశం ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్ని మందులు పిచికారి చేసినా నల్లిపై ప్రభావం చూపట్లేదంటున్నారు. మండలంలో అధికారికంగా 700 హెక్టార్లలో మిరప పంట సాగైంది. పూతలో పురుగును నియంత్రించడం సాధ్యమవడం లేదని రైతులు వాపోతున్నారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి

ఆదర్శ గృహిణిగా, మాతృమూర్తిగా, ప్రేమ ఆప్యాయతానురాగాలను మాకు పంచి మా భవిష్యత్తుకు బంగారు బాట వేసిన మీరు భౌతికముగా మా నుండి దూరమైననూ మీ మధురస్మృతులు మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...

జననం: 14-08-1947
మరణం: 08-11-2025

కీ॥శే॥ కొండవీటి సీతారావమ్మ గారు
(లేటు) శౌరయ్య గారి ధర్మపత్ని, విప్పర్ల గ్రామం, క్రోసూరు (మం)

కుమారుడు: కొండవీటి దత్తాత్రేయ బాబు (Late) M.A., B.Ed.
కోడలు: సునీత (Late) M.Sc., B.Ed.

కుమార్తె: బత్తుల పార్వతి
అల్లుడు: బత్తుల కోటేశ్వరరావు, B.Com
మనవడు: బత్తుల వెంకట జగదీష్ చౌదరి, B.Tech.

కుమార్తె: నల్లగట్ల చిన వెంకట లక్ష్మి B.Sc., B.Ed.
అల్లుడు: నల్లగట్ల శ్రీనివాసరావు M.Sc., B.Ed.
మనవడు: నల్లగట్ల వెంకట రాకేష్ చౌదరి MS University of Ireland
మనుమరాలు: నల్లగట్ల హేమ హస్నిత (B.Tech)

మనుమలు, మనుమరాళ్ళు, ముదిమనుమలు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ | ది.22-11-2025 శనివారము క్రోసూరు (మం), విప్పర్ల గ్రామములోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది. సెల్‌నెం: 7793901520

కఠిన దీక్ష.. ఆరోగ్య సంరక్ష

యువత, పిల్లల్లో పెరిగిన ఆధ్యాత్మిక చింతన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

యువత, పిల్లల్లో ఆధ్యాత్మిక చింతన పెరుగుతోంది. శరీరం, మనసును అదుపులో ఉంచుకొని సన్మార్గంలో వెళ్లేందుకు అయ్యప్ప దీక్షను చాలామంది చేపడుతున్నారు. చెడు వ్యసనాలకు దూరంగా.. సత్ప్రవర్తన, మంచి నడవడికతో పరిపూర్ణ జీవనాన్ని గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు. కఠిన దీక్షతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటున్నారు. దీంతో జిల్లాలో ఏటా అయ్యప్ప, భవానీ, హనుమ, శ్రీవారి దీక్ష తీసుకుంటున్న యువత, పిల్లలు పెరుగుతున్నారు. ఇందులో అయ్యప్ప దీక్ష తీసుకునేవారు ఎక్కువగా ఉంటున్నారు. మండలం(41 రోజులు)పాటు కఠిన దీక్షను ఆచరిస్తున్నారు.

పూజలో అయ్యప్ప దీక్షాధారులు

జిల్లాలో 50 వేల మంది

నరసరావుపేట, సత్తెనపల్లి, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, వినుకొండ, మాచర్ల పట్టణాలతోపాటు దాచేపల్లి, గురజాల నగర పంచాయతీలు, అమరావతి, క్రోసూరు, కారంపూడి, నాదెండ్ల, నూజెండ్ల, రొంపిచర్ల, పెదకూరపాడు, యడ్లపాడు, నకరికల్లు, వెల్దుర్తి తదితర మండలాల్లో అయ్యప్ప దీక్ష పాటించేవారు ఎక్కువమంది ఉన్నారు. దీక్షాదారులు పెరుగుతున్న నేపథ్యంలో ఆలయాల్లో అన్నదానాలు నిర్వహించడానికి చాలా మంది మొగ్గుచూపుతున్నారు. అన్నదానాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పట్టణాలు, గ్రామాల్లో అయ్యప్పల సందడి నిత్యం ఉంటోంది. జిల్లాలో ఈఏడాది 50 వేల మందికి పైగా అయ్యప్ప దీక్ష చేపట్టినట్లు గురుస్వాములు చెబుతున్నారు.

నియమాలు.. ప్రయోజనాలు..

తెల్లవారుజామున నిద్రలేవడం చైతన్యానికి ప్రతీక. చన్నీటి స్నానం మనిషి నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ధ్యానం, మంత్ర పఠనం, భజనలతో మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది. దురలవాట్లు దూరమవుతాయి. సమయపాలన అలవాటవుతుంది. నేలపై నిద్రతో వెన్నునొప్పి సమస్యలు తొలగిపోతాయి. అందరిని సమభావంతోచూసే ఓర్పు, సహనం అలవడుతుంది. ఆత్మనిగ్రహం, క్రమశిక్షణ పెరుగుతుంది. ఒకపూట ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోంది. ఈఅనుభవాలతో గురుస్వాములు, తెలిసిన వారి సూచనలతో యవతలో దీక్షపట్ల ఆసక్తి పెరుగుతోంది.

మనిషి జీవితంపై విశేష ప్రభావం

18 ఏళ్లుగా మణికంఠుడిని కొలుస్తున్నా. దీక్షతో ఆధ్యాత్మిక చింతనతోపాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. రెండుపూటల చన్నీటి స్నానం, ఒకపూట భోజనం, దైవారాధన, సామూహిక పూజల్లో శాస్త్రీయత ఉంది. సన్మార్గంలో నడిచేందుకు దీక్ష దోహదం చేస్తుంది.– **ఎం.వీరాంజనేయులు, గురుస్వామి, బెల్లంకొండ.**

చదువుపై ఏకాగ్రత..

అయ్యప్ప దీక్షతో చదువుపై ఏకాగ్రత పెరిగింది. ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉంటున్నా. మంచి అలవాట్లను దీక్షతో నేర్చుకుంటున్నా. ఆధ్యాత్మిక చింతనతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకున్నా. శారీరక, మానసిక వికాసానికి దీక్ష ఉపకరిస్తోంది. – **వెంకట రామ్‌చరణ్, ఆరో తరగతి విద్యార్థి**

ఉద్యాన పంటలతో అధిక ఆదాయం

కొత్తపాలెంలో బత్తాయి తోట పరిశీలిస్తున్న అధికారులు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఉద్యాన పంటలు సాగు చేసే సన్న, చిన్నకారు రైతులు ప్రభుత్వాలు కల్పించే రాయితీలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ కె.మనోజ్ (ఎంఐడీహెచ్ (మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్)) అన్నారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం (ఎంఐడీహెచ్)కింద వినుకొండ మండలం అందుగులపాడులో రైతు అన్నసాని చిన వెంకట నరసయ్య సాగు చేసిన బత్తాయి తోటను జిల్లా ఉద్యాన అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఉద్యాన అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. బత్తాయి తోటలో అంతర పంటగా వేసిన మిరప పైరును పరిశీలించి సూచనలు చేశారు. ప్రభుత్వం నుంచి రాయితీలు వచ్చాయా? అని రైతును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఆదాయాన్ని తెచ్చి పెట్టే ఉద్యాన పంటల వైపు మళ్లాలని సూచించారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో రాయితీలు అందజేస్తుందని వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఉద్యాన సంచాలకుల కార్యాలయ ఉప సంచాలకులు రాజీవ్ కుమార్, హేమంగా భార్గవ్, ఏపీఎస్వీ జమదగ్ని, వినుకొండ, గురజాల ఉద్యాన అధికారులు నబీ రసూల్, మోహన్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి కాపు/ నాయుడు/ తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (22 & 23 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కోసం యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

సీసీఐ కేంద్రాల్లోనే పత్తికి మద్దతు ధర

పత్తి నిల్వను పరిశీలిస్తున్న డీఏవో జగ్గారావు, ఏవో తదితరులు

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: పత్తి రైతులు సీసీఐ కేంద్రాల ద్వారానే పత్తిని అమ్ముకొని తగిన మద్దతు ధర పొందాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం. జగ్గారావు సూచించారు. శుక్రవారం ఆయన క్రోసూరు మండలంలో పర్యటించారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి సీఎం యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పీసపాడులో రైతుల ఇళ్లలో ఉన్న పత్తి నిల్వలను పరిశీలించారు. దిగుబడి తదితర అంశాలు ఆరా తీశారు. ఎర్రబాలెంలో రైతు సేవాకేంద్రంలో రైతులు సిబ్బందితో మాట్లాడారు. క్రోసూరు మార్కెట్‌యార్డు ఆవరణలోని జీడీసీఎంఎస్ ఎరువుల కేంద్రంలో నిల్వలను తనిఖీ చేశారు. మండల వ్యవసాయాధికారి వి.వేణుగోపాల్, రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సామూహిక సెలవు నోటీసు అందజేత

ఎంఈవోకు సెలవు నోటీసు అందిస్తున్న సమగ్ర శిక్షా ఒప్పంద సిబ్బంది

పెదకూరపాడు, న్యూస్‌టుడే: సమగ్రశిక్షా అభియాన్‌లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమ న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం ఈనెల 24, డిసెంబర్ 10న సామూహిక సెలవు ఇవ్వాలంటూ సర్వ శిక్షా అభియాన్ పొరుగు, ఒప్పంద ఉద్యోగులు శుక్రవారం ఎంఈవోలు ప్రసాదరావు, సత్యనారాయణలకు సెలవు నోటీసులు ఇచ్చారు. హెచ్‌ఆర్ పాలసీ రద్దు, మినిమం స్కేల్, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచడం, సమ్మె ఒప్పందాల అమలు, ఖాళీ పోస్టుల భర్తీ, పీఎఫ్, ఈఎస్ఐ అమలు తదితర డిమాండ్లను నోటీసులో పొందుపర్చారు. దీనిపై పల్నాడు జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని క్లస్టర్ టీచర్స్ శివ, జ్యోతి, మండల సమన్వయకర్త జయప్రకాష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ సాంబశివరావు, హుస్సేన్‌బిలు అన్నారు. కూటమి ప్రభుత్వం సమగ్రశిక్షా అభియాన్ సిబ్బందికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

జిందాల్ ప్లాంటులో మాదక ద్రవ్యాలు ధ్వంసం

మాదక ద్రవ్యాలను ప్లాంటులో వేస్తున్న ప్రొహిబిషన్ అధికారులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 61 కేసుల్లో గతంలో స్వాధీనం చేసుకున్న నిషేధిత మాదక ద్రవ్యాలను యడ్లపాడు మండలం కొండవీడు పరిధిలోని జిందాల్ అర్బన్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటులో శుక్రవారం ధ్వంసం చేశారు. అధికారుల పర్యవేక్షణలో గంజాయి పొడి 751.586 కిలోలు, గంజాయి మొక్కలు (4.2 మీటర్లు), హషీష్ ఆయిల్ 950 గ్రాములను భద్రత నిబంధనలు, పర్యావరణ ప్రమాణాల ప్రకారం ప్లాంటులో కాల్చి వేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి.దయాసాగర్, 9 ఎక్సైజ్ స్టేషన్ హౌస్ అధికారులు, ఒంగోలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజినీర్ అజీనా బేగం, ప్లాంటు ఏపీ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) ఎంవీ చారి, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్య సంపదను కాపాడుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావు

వినుకొండ, న్యూస్‌టుడే: సంతానోత్పత్తి సమయంలో చేపలను వేటాడటం వల్ల పర్యావరణం దెబ్బతినడంతో పాటు మత్స్యకారుల జీవనోపాధికి ప్రమాదం ఏర్పడుతుందని జిల్లా మత్స్యశాఖాధికారి ఎస్.సంజీవరావు తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో శుక్రవారం మత్స్యకార సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చేపల వేటకు 1 ఎం.ఎం పైన ఉన్న వలలనే వాడాలన్నారు. సముద్రాల్లో చేపలకు సంతానోత్పత్తి సమయమైన ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేట నిషిద్ధమన్నారు. నదీ జలాశయాల్లో జులై, ఆగస్టు నెలల్లో వేట నిషేధం ఉందన్నారు. పట్టణాలు, పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు జలాశయాల్లో కలవడంతో నీటి కాలుష్యం ఏర్పడి చేపలకు కీడు జరుగుతుందని సాధ్యమైనంత వరకు కాలుష్యం కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేదికపై మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, రామాంజినాయక్, రమణయ్య, రాంబాబు ఉన్నారు.

న్యాయస్థానాల ఎదుట బలప్రదర్శనలా?: కొమ్మాలపాటి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: న్యాయస్థానాల ఎదుట బల ప్రదర్శనలతో న్యాయవ్యవస్థపై ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. తెలంగాణలో సీబీఐ కోర్టుకు వైకాపా అధినేత జగన్ హాజరు సమయంలో జరిగిన హంగామాపై ఆయన స్పందించారు. భవిష్యత్తులో న్యాయస్థానంలో విచారణకు గైర్హాజరయ్యే ప్రణాళికలో భాగంగానే హంగామా సృష్టించారని తెలిపారు. ఆర్థిక నేరాలకు పాల్పడి 16 నెలల పాటు జైలులో గడిపి విచారణకు హాజరు సమయంలో జగన్ వ్యవహారశైలి అభ్యంతరకరమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలని కోరారు.

చోరీ కేసుల్లో నలుగురి అరెస్టు

రూ.80 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ఆభరణాలు చూపుతున్న ఎస్పీ కృష్ణారావు తదితరులు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట డివిజన్ పరిధిలో వరుస చోరీలకు పాల్పడిన నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నరసరావుపేట పట్టణం బరంపేటకు చెందిన పేరేచర్ల వంశీ, రామిరెడ్డిపేటకు చెందిన మీసాల రాజేష్, పెద్దచెరువుకు చెందిన వేముల తిరుపతిరావు, మాచర్లకు చెందిన బండారు బాలయ్య బేల్దారీ పనులు చేస్తుంటారు. పనికి వెళ్లే సమయంలో తాళాలు వేసిన ఇళ్లపై నిఘా ఉంచుతారు. రాత్రిళ్లు తాళాలు పగలగొట్టి ఇళ్లలోని బంగారం, నగదు చోరీ చేస్తారు. గత 11 నెలలుగా నరసరావుపేట పట్టణం ఒకటి, రెండు, గ్రామీణ, వినుకొండ పోలీసుస్టేషన్ల పరిధిలో రెండేసి చొప్పున దొంగతనాలకు పాల్పడ్డారు. నిందితుల నుంచి రూ.80లక్షల విలువ చేసే 610 గ్రాముల బంగారు ఆభరణాలు, ల్యాప్‌టాప్‌లు 2, గడియారాలు 5, దొంగిలించిన సొమ్ముతో కొనుగోలు చేసిన ఆటో, ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో వీరిపై ఎలాంటి కేసులు లేవన్నారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న డీఎస్పీ హనుమంతరావు, సీఐ ఫిరోజ్, ఎస్సై వంశీకృష్ణ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

మత్స్యకారులకు బీమా పరిహారం పెంపు

వినుకొండ, న్యూస్‌టుడే

సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల జీవితాలను నిత్యం ప్రమాదాలు వెంటాడుతుంటాయి. అందుకే ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రమాద బీమా పరిహారాన్ని పెంచింది. కంటి చూపుతో పాటు శారీరక ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని పింఛను అర్హత వయసును సడలించింది. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం వినుకొండలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మత్స్య శాఖాధికారి ఎస్.సంజీవరావు విలేకరులతో ముచ్చటించారు. ఆయన తెలిపిన వివరాలిలా..

50 ఏళ్లకే పింఛను మంజూరు

జిల్లాలో నాగార్జునసాగర్, పులిచింతల, బుగ్గవాగు ప్రాజెక్టులపై ఆధారపడిన మత్స్యకారులు 1500 మంది ఉన్నారు. ఒక్కొక్కరు రూ.150 చొప్పున ఫీజు చెల్లించి వేటకు లైసెన్స్ తీసుకుంటారు. చిన్న నీటి పారుదల శాఖలో 43, పంచాయతీల్లో 356 చెరువులను కనిష్ఠ ధరకు 33 మత్స్య సహకార సంఘాలకు కేటాయించారు. వాటిల్లో మూడు వేల మంది సభ్యులున్నారు. సామాజిక పింఛన్లు పొందేందుకు వీరికి వయోపరిమితి 50 సంవత్సరాలుగా నిర్ణయించారు. వేటకు వెళ్లినప్పుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు గతంలో ఉన్న రూ.5 లక్షల పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచారు.

★ మోటారు సైకిళ్లు, ఐస్‌బాక్స్‌లు గత ఏడాది 29 మందికి ఇచ్చారు. ఈ సంవత్సరం 50 మందికి ఇవ్వాలని ప్రతిపాదించారు. ఒక్కో యూనిట్ విలువ రూ.75 వేలు కాగా అందులో సభ్యుడు 10 శాతం చెల్లించాలి. చేపల రవాణాకు వినియోగించే వాహనాలు గత సంవత్సరం 8 మందికి మంజూరు కాగా ఈ ఏడాది 15 ఇవ్వాలని ప్రతిపాదించారు. యూనిట్ విలువ రూ.20 లక్షలు కాగా ఎస్సీ, ఎస్టీలకు 60, బీసీలకు 40 శాతం చొప్పున రాయితీ ఇస్తారు. రూ.కోటి నుంచి రూ.2 కోట్ల విలువైన చేపల హేచరీ గ్రూపులకు ఇవ్వాలని ప్రతిపాదనలు ఉన్నాయి.

★ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా ప్రాజెక్టులో ఇప్పటి వరకు 2 కోట్ల చేప పిల్లలు వేశారు. మరో 1.50 కోట్ల పిల్లలను డిసెంబరులో వదులుతారు. తద్వారా మత్స్య సంపద వృద్ధి చెందుతుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ... ఉన్న బంగారం విడిపించి ... మార్కెట్ ధర ప్రకారం కొనబడును. Ph: 81422 92071.

HEALTH & CARE

PEOPLE CARE

OLD AGE HOME

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

5Floors, 5Flats, 5Family's W/F 3bhk (2387Sft) ... Gnt. 97011 62258.

LAND FOR SALE

GENERAL

TO LET

JOBS

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Call Operators, Promoters F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid 9398621767.

Jayalakshmi Nexa Hiring for Autonagar, Guntur. Good Opertunity for Freshers/ Experienced Whatsapp: 91007 87054.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

Wanted Female Receptionist Q: Graduation, Age 21-25, Good Communication Skills, Pleasant Personality & Customer-friendly attitude, Data Entry Skills. ✆ 96189 64744.

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 7019326579, 9392182210.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ...

Loc: Gnt, Tenali. ✆ 93929 01048, hrbookexpert@gmail.com

గమనిక

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/-

3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/-

3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

విధుల్లో సమవస్త్రాలు తప్పనిసరి

వినుకొండ వైద్యశాలలో డీసీహెచ్‌ఎస్ ఆకస్మిక తనిఖీ

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ప్రసూన

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో విధులు నిర్వహించే సమయంలో వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమవస్త్రాలు ధరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డీసీహెచ్‌ఎస్ ప్రసూన హెచ్చరించారు. వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది మధ్య తరచూ వివాదాలు చోటుచేసుకోవడం ఇటీవల సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయడం, నలుగురు వైద్యులకు సంజాయిషీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో వైద్యశాలలో డీసీహెచ్‌ఎస్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. డిసెంబరు 5, 6 తేదీల్లో జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలపై కేంద్ర బృందంచే తనిఖీలు ఉన్నాయని వాటికి వంద శాతం సన్నద్ధం కావాలని సూచనలు చేశారు. ప్రజారోగ్య సౌకర్యాల నాణ్యత మెరుగుదల, పనితీరు గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం అన్నారు. తనిఖీలకు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధికారులు రానున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో వినుకొండ, మాచర్లను తొలి విడతలో ఎంపిక చేశారని తదుపరి నెలకు రెండు చొప్పున తనిఖీలు చేస్తారన్నారు. అనంతరం ఆమె రికార్డులు తనిఖీ చేశారు. వార్డులు పరిశీలించి సౌకర్యాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సూపరింటెండెంట్‌ను నియమిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి డాక్టర్ రాం ప్రసాద్, మైక్రో బయాలజిస్ట్ డాక్టర్ అంజని, స్థానిక వైద్యులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని వారసత్వంగా అందించాలి

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, జీవీ ఆంజనేయులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే : రైతులు వ్యవసాయాన్ని వారసత్వంగా ముందు తరాలకు అందించాలని ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, జీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం వీర్లదేవాలయ సమీపంలోని బస్టాండ్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలను ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, అరవిందబాబు, ఆంజనేయులు కలిసి ప్రారంభించారు. జీవీ మాట్లాడుతూ రైతులు లాభదాయకమైన పండ్ల తోటలు, ఉద్యానపంటలు పండించాలన్నారు. సినీనిర్మాత నాగలక్ష్మి మాట్లాడుతూ రైతుల ఔదార్యాన్ని తెలిపేందుకే ఎడ్లబల ప్రదర్శన పోటీలు పల్నాట జరుగుతున్నాయన్నారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు పలు పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తెస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే కూటమి లక్ష్యమన్నారు. ఎడ్లపోటీల్లో సీనియర్స్ విభాగంలో తెలంగాణలోని హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేంద్రరెడ్డి ఎడ్లజత ప్రథమ స్థానంలో నిలిచాయి. బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన అత్తోట శిరీషచౌదరి, శివకృష్ణచౌదరి ఎడ్లజత ద్వితీయ, విజయవాడకు చెందిన పొందుగుల ఈశ్వర్ ఎడ్లజత తృతీయ స్థానంలో నిలిచాయి. అనంతరం విజేతలకు ఎమ్మెల్యేలు బహుమతులు ప్రదానం చేశారు.

బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఉన్నవ ఎస్టీ కాలనీలో బాల్య వివాహ యత్నాన్ని ఐసీడీఎస్ అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో తన అమ్మమ్మ ఇంట్లో నివసిస్తున్న బాలిక ఇంటర్ చదువుతోంది. చిలకలూరిపేట మండలం పసుమర్రుకు చెందిన యువకుడితో ఇటీవల బాలికకు నిశ్చితార్థం చేశారు. బాల్య వివాహంపై హెల్ప్‌లైన్‌కు సమాచారం అందడంతో ఐసీడీఎస్ అధికారులు శుక్రవారం స్పందించారు. బాలిక నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులు, పెద్దలు సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను వివరించారు. బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో బాలికకు వివాహం చేయమని కుటుంబ సభ్యులు అధికారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.సామ్రాజ్యం, పంచాయతీ కార్యదర్శి జయబాబు, మహిళా సంరక్షణ కార్యదర్శి రమ్య, అంగన్‌వాడీ కార్యకర్త సుస్మిత పాల్గొన్నారు.

నేడు కోడిపోరు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి వీరుల ఆరాధనోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కోడిపోరు శనివారం నిర్వహించనున్నారు. నాడు మాచర్ల, గురజాల రాజ్యాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా ఈ కోడిపోరును అభివర్ణిస్తారు. సరదాగా మొదలైన ఈ క్రీడ రెండు రాజ్యాల వీరుల పంతాలు, పట్టింపులకు రాజ్యాలను పందెంగా పెట్టేలా సాగాయి. సివంగిడేగ కోడితో నాగమ్మ, చిట్టిమల్లు కోడితో బ్రహ్మనాయుడు పరివారాలు రెంటచింతల మండలం, పాలువాయిలో పోటీ పడిన ఘట్టం, ఓటమి పాలైన బ్రహ్మనాయుడి సారథ్యంలోని మాచర్ల పరివారం ఏడేళ్ల అరణ్య, ఏడాది అజ్ఞాత వాసానికి పయనమవడం, అలరాజు రాయబారం వికటించటం లాంటి ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపుతారు. దీనికి వీర్లదేవాలయ ప్రాంగణంలో ఏర్పాట్లు చేశారు.

ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక పీజీఆర్‌ఎస్ నేడు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి శనివారం ప్రత్యేక పీజీఆర్‌ఎస్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రతినెలా నాలుగో శనివారం ఈ ప్రత్యేక వేదిక ఉంటుందన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు హాజరై అర్జీలు ఇవ్వాలని సూచించారు. ఉదయం 10.30 గంటల నుంచి అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్ స్కిన్ - 186, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లా: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 133, రిటైల్ ధర - 165, చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.100/-.

91.9FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

నూరు శాతం ఫలితాలు లక్ష్యం

మార్చి 16 నుంచి 30 వరకు పది పరీక్షలు

విద్యార్థినితో చదివిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వం పది పరీక్షల షెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు చదువుపై మరింత దృష్టి పెట్టి శ్రద్ధగా చదువుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ సూచించారు. చిలకలూరిపేట శారదా జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పది విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. స్టడీ అవర్స్‌ను సమర్థంగా నిర్వహించాలని హెచ్‌ఎం రత్నజ్యోతికి సూచించారు. పరీక్షలకు 113 రోజులు మాత్రమే సమయం ఉందని ప్రణాళికతో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పది విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాఠశాలలో సానుకూలమైన వాతావరణాన్ని కొనసాగిస్తూ నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఎంఎస్‌ఎంఈ రుణాలు సద్వినియోగం చేసుకోండి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : బ్యాంక్ రుణాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప రీజనల్ హెడ్ ఎ.వెంకటేశ్వర్‌రావు సూచించారు. ఈ మేరకు పట్టణంలోని సింగ్ సమావేశ మందిరంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు (ఎమ్.ఎస్.ఎం.ఇ) రుణ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారాలకు ఉత్తమ భవిష్యత్తుకు బ్యాంక్ రుణాలను అందిస్తుందన్నారు. అనంతరం రూ.5 కోట్ల విలువైన రుణాలను మంజూరు చేశారు. కార్యక్రమంలో చిలకలూరిపేట సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ వి.మురళీమోహన్, బ్యాంక్ క్రెడిట్ ఆఫీసర్ యు.మధులూ, శివ, సిబ్బంది, ఖాతాదారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో ఆంజనేయస్వామి గుడి వెనుక రహదారిలో అర్యవైశ్య కళ్యాణ మండపం సమీపంలో మంచినీటి పైపులైన్ లీకై నీరు వృథాగా పోతోంది. - **రాంబాబు** ✔ పరిశీలించి పైపులైను మరమ్మతులు చేయించి నీరు వృథా కాకుండా చూస్తాం. - **అన్వర్, పురపాలక సంఘ ఏఈ** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? కొత్తపేటలో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇళ్లలోకి వచ్చి సామగ్రి చిందరవందర చేస్తున్నాయి. - **రవికృష్ణ, కొత్తపేట, వినుకొండ** ✔ త్వరలో కొండముచ్చును తెప్పించి ఆ ప్రాంతంలో తిప్పుతాం. అప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే పరిశీలించి తగు చర్యలు చేపడతాం. - **సుభాష్‌చంద్రబోస్, కమిషనర్, పురపాలక సంఘం, వినుకొండ** - న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

? ఆర్టీసీ బస్టాండ్ లోపలకు వెళ్లే మార్గంలో చప్టా వద్ద గుంత పడింది. బస్సులు కుదుపునకు గురవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. - **సుబ్బారావు** ✔ త్వరలో గుంత పూడ్చిస్తాం. - **జె.నాగేశ్వరరావు, ఆర్టీసీ డిపో మేనేజర్, వినుకొండ**

? హనుమాన్‌నగర్ రెండో లైన్‌లో త్రీఫేజ్ కరెంట్ సౌకర్యం లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ✔ త్వరలో ఆ సౌకర్యం కల్పించే పనులు పూర్తి చేస్తాం. - **శ్రీనివాసరావు, డీఈఈ, సీపీడీసీఎల్, వినుకొండ** - న్యూస్‌టుడే, వినుకొండ

నాగిరెడ్డిపల్లెలో ప్రబలిన జ్వరాలు

వైద్య శిబిరం ఏర్పాటు

నూజెండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని పాతనాగిరెడ్డిపల్లెలో జ్వరాలు ప్రబలడంతో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డెంగీ అనుమానంతో ఇద్దరి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం నరసరావుపేటకు పంపారు. మలేరియా యూనిట్ అధికారి సుబ్బారావు గ్రామాన్ని సందర్శించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్, ఎబేట్ మందు పిచికారీ చేయించారు. మురుగు కాలువల్లో దోమల లార్వా నివారణ మందు పోయించారు. వైద్యాధికారి దీపిక మంజూష, ఎంపీహెచ్‌ఈవో జబ్బారుల్లా, సీహెచ్‌వో గోపి, ఎంపీహెచ్‌ఏ సురేష్ దుర్గాబాయి సిబ్బంది వైద్య సేవలు అందించారు.

రొంపిచర్ల ఇన్‌ఛార్జి ఎస్సైగా హరిబాబు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్ల ఎస్సైగా సేవలందించిన మణికృష్ణ రాజుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. గురువారం రాత్రి ఇక్కడ నుంచి ఆయన రిలీవ్ అయ్యారు. ఈ ఏడాది జనవరి 24న రొంపిచర్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 10 నెలలకే బదిలీ అయ్యారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పలు చోరీ, దోపిడీ కేసులు ఛేదించారు. ఆయన బదిలీ కావడంతో నరసరావుపేట రెండో పట్టణ ఎస్సై ఎ.హరిబాబుకి రొంపిచర్ల ఇన్‌ఛార్జి ఎస్సైగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

నిరంతర సాధనతో.. చురుకు.. చమక్కు

పలు విభాగాల్లో 'నవోదయ' విద్యార్థుల ప్రతిభ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

నిరంతర సాధనతో పలు రంగాల్లో నవోదయ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సంగీతం, చిత్రలేఖనం, నృత్యం ఇలా అన్ని విభాగాల్లో తమదైన శైలిలో రాణిస్తున్నారు. యోగా, బాక్సింగ్, కబడ్డీ పోటీల్లో క్లస్టర్, ప్రాంతీయ, జాతీయ స్థాయిలో సత్తా చాటి స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు. విద్యాలయంలో నిరంతరం యోగా, ఆటలు, ధ్యానం ఇలా అన్ని విభాగాల్లో చక్కగా తర్ఫీదు ఇచ్చి తమను తీర్చిదిద్దుతుండటంతో తాము ఎస్‌జీఎఫ్‌ఐకి ఎంపికయ్యామంటున్నారు. ఆ వివరాలివీ..

సాధించాలనే తపన..

ఊరికి వెళ్లినప్పుడు ఎవరైనా నవోదయలో చదువుతున్నావు కదా.. ఏమైనా సాధించావా అని అడిగితే ఏం చెప్పాలని పరిస్థితి. దీంతో పట్టుదలతో చదువుతో పాటు క్రీడలు, యోగా, సంగీతం అన్ని రంగాల్లో ప్రతిభ చాటాను. ఆటే నాకు మంచి గుర్తింపు తెచ్చింది. జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి ఎస్‌జీఎఫ్‌ఐకు ఎంపికయ్యేందుకు దోహదపడింది. తల్లిదండ్రులు, గురువులు అందించిన ప్రోత్సాహం ముందుకు నడిపించింది. - శ్రీవల్లి, 11వ తరగతి

ఉత్సాహం రెట్టింపు అయింది

నవోదయలో చేరినప్పుడు చైతన్యం తక్కువగా ఉండేది. పీఈటీ గోవిందయ్య, ప్రిన్సిపల్ నరసింహారావు ప్రోత్సాహంతో యోగా చేస్తూ చురుగ్గా తయారయ్యాను. ఎంతో ఉత్సాహంగా అన్ని పోటీల్లో పాల్గొంటున్నాను. అమ్మానాన్నలు కోటేశ్వరమ్మ, కోటేశ్వరరావు. మాది వినుకొండ మండలం గోనుగుంటపాలెం. క్లస్టర్, ప్రాంతీయ, జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొని ఎస్‌జీఎఫ్‌ఐకి ఎంపికయ్యాను. ఎంతో ఆనందంగా ఉంది. పోలీసు అధికారిగా రాణించాలన్నదే లక్ష్యం. - కెరిష్మా, 8వ తరగతి

సహచరులను చూసి ఆసక్తి

యోగా చేయాలని పీఈటీలు ప్రోత్సహించినా మొదట్లో అంతగా పట్టించుకోలేదు. సహచరులు పోటీల్లో పాల్గొనడం, బహుమతులు సాధించడం చూసిన తర్వాత నాకు కూడా ఆసక్తి ఏర్పడింది. యోగా పోటీలలో పాల్గొని జాతీయస్థాయిలో రెండోసారి ప్రతిభ చాటడంతో ఎస్‌జీఎఫ్‌ఐ పోటీలకు ఎంపికయ్యాను. తల్లిదండ్రులు కిషోర్, రాజేశ్వరి ప్రోత్సాహంతోనే పతకాన్ని సాధించాను. - పవిత్ర, 8వ తరగతి

ఎందుకూ పనికిరావన్నారు..

ఏ పనిచేసినా ఎందుకూ పనికిరావని స్నేహితులు ఎగతాళి చేసేవారు. దీంతో జీవిగా బాక్సింగ్ నేర్చుకున్నా. మూడు విభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపిక కావడంతో వారే అభినందిస్తున్నారు. అంతేకాదు ఎంత తేడా అనిపించింది. మనం చేసే ఏ పనిలోనైనా ప్రతిభ చాటితే ఎప్పుడూ విలువ ఉంటుంది. తల్లిదండ్రులు వెంకయ్య, జయంతి వ్యవసాయ కూలీలు. వారి కష్టాన్ని గుర్తుంచుకుని చదువుతో పాటు బాక్సింగ్‌లో రాణిస్తున్నాను. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయను. - సంతోష్‌కుమార్, 11వ తరగతి

భవనాల క్రమబద్ధీకరణ తప్పనిసరి

నరసరావుపేట సెంట్రల్: ఎటువంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఈ ఏడాది ఆగస్టు 31లోపు నిర్మించిన భవనాలను ప్రభుత్వ జీవో నెంబర్ 225 ప్రకారం అపరాధ రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారి సాంబయ్య తెలిపారు. మున్సిపల్ బంగ్లాలో లైసెన్స్‌డ్ ఇంజినీర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31 తర్వాత నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునే వీలులేదని, అలాంటి వాటికి తప్పుడు పత్రాలు సమర్పించిన ఇంజినీర్ల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి

శిర్డీసాయి మందిరంలోని కొలనులో అరటి దొనెలు

వినుకొండ, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగిసిన సందర్భంగా పోలి పాడ్యమిని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి పూజలు నిర్వహించారు. అనంతరం అరటి దొప్పలలో దీపాలను ఉంచి నీటిలో వదిలారు. స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లోని శిర్డీసాయి మందిరంలో 20 అడుగుల వైశాల్యంలో ప్రత్యేకంగా మొక్కలు, తమలపాకుల అలంకరణతో కొలను తీర్చిదిద్దారు. శ్రీనివాసనగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ కొలను ఏర్పాటు చేశారు. శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

భీమలింగేశ్వరుడికి అన్నాభిషేకం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో పాతూరులోని శ్రీ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తికమాసం ముగింపు సందర్భంగా ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. మహాన్యాసపూర్వకంగా అభిషేకం అనంతరం స్వామికి అన్నాభిషేకం చేశారు. ప్రత్యేకంగా అలంకరణ చేశారు. భక్తులకు అభిషేకించిన అన్నంతో ప్రసాద వితరణ చేశారు.

గొట్టిపాడులో పోస్టాఫీసు భవనం ప్రారంభం

చిలకలూరిపేట గ్రామీణ: గ్రామాభివృద్ధికి ఓ ఉద్యోగి సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. మండలంలోని గొట్టిపాడులో సర్వేయర్ యడ్లపూడి ప్రసాద్ తన సొంత నిధులతో నిర్మించి ప్రభుత్వానికి అప్పగించిన పోస్టాఫీసు భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో హిందూ, క్రైస్తవ శ్మశాన వాటికలకు రూ.1.2లక్షల వ్యయంతో ప్రహరీతో పాటు రోడ్డు ప్రసాద్ సొంతఖర్చులతో బోర్, జల్లు స్నానానికి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వీరిని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, యార్డు ఛైర్మన్ కరీముల్లా, మాజీ ఛైర్మన్ సదాశివరావు, తెదేపా నాయకులు జవ్వాజి మదన్, తాళ్లూరి సాంబశివరావు, నాగిరెడ్డి ఆంజనేయులు, ఈపూరి బ్రహ్మానందం, దండా శ్రీనివాసరావు, నాగభైరు శివరాం, కొత్త మోహన్‌రావు, దూళిపాళ్ల శివాజీ, శివప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలకు సత్వర న్యాయం ధ్యేయం

నాదెండ్ల(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : ఆడపిల్లలకు రక్షణతో పాటు వైద్య, న్యాయ సేవలందించేందుకు జెండర్ రిసోర్స్ కేంద్రం (ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం) ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల మండల కేంద్రంలో డీఆర్‌డీఏ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. నాదెండ్ల బరోడా బ్యాంక్ శాఖ నుంచి డ్వాక్రా మహిళలకు మంజూరైన రూ.89లక్షల స్వయం సహాయక రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రభుత్వం అందించే ప్రీస్కూల్ కిట్లను సీడీపీఓ శాంతకుమారితో కలిసి పంపిణీ చేశారు.

చెరువు అన్యాక్రాంతం వ్యవహారం నిగ్గు తేల్చండి

చిలకలూరిపేట పట్టణం: పసుమర్రు గ్రామంలో 11.20 ఎకరాల చెరువును పట్టా భూమిగా మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారాన్ని నిగ్గుతేల్చాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రెవెన్యూ అధికారులను కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా శుక్రవారం పసుమర్రుకు చెందిన దశరథ రామయ్య గ్రామంలో చెరువును పట్టాభూమిగా మార్చి అన్యాక్రాంతం చేశారని ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు అధికారులను కోరారు. కృష్ణారెడ్డి డొంకలో పెరిగిన ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని పురపాలక అధికారులను కోరారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

వినతులు స్వీకరిస్తున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. తన కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి ఆయన వినతిపత్రాలు స్వీకరించారు. వ్యక్తిగత సమస్యలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోరుతూ పలువురు అర్జీలు అందించారని తెలిపారు. ఆయా శాఖల అధికారులకు వాటిని పంపి సకాలంలో పరిష్కరిస్తామన్నారు.

సర్దార్ పటేల్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

జాతీయ జెండాలతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, భాజపా, జనసేన నాయకుల ర్యాలీ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పట్టణంలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక ఎన్ఆర్‌టీ కూడలిలో భాజపా శ్రేణుల సహకారంతో ఏర్పాటు చేస్తున్న పటేల్ కాంస్య విగ్రహ ఏర్పాటు పనులకు భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, భాజపా జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పురపాలక ఛైర్మన్ ఎస్కే రఫాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు, కార్యదర్శి గట్టా హేమ, నాయకులు పోట్రు పూర్ణచంద్రరావు, ఘంటసాల బంగారుబాబు, వరికూటి నాగేశ్వరరావు, నెల్లూరి ఈశ్వర్ రంజిత్, పులిగుజ్జి మహేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అటకెక్కిన 'స్వచ్ఛ' చైతన్యం

నరసరావుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఐపీ వార్డుల బయట కిటికీలపై సన్‌షేడ్‌లు వ్యర్థాలతో నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. వైద్యశాల రెండో అంతస్తు గదుల్లో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులు తినగా మిగిలిన ఆహారపదార్థాలు, తాగిన టీ గ్లాసులను చెత్త డబ్బాల్లో వేయకుండా కిటికీల నుంచి పడేస్తున్నారు. దీంతో దిగువ అంతస్తులో రోగులకు అవస్థలు తప్పడం లేదు. ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ సురేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వ్యర్థాలు తొలగిస్తామని చెప్పారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

ముళ్ల బాటలో నడక సాధ్యమా?

చిలకలూరిపేట జాలయ్య కాలనీకి వెళ్లే రహదారిలో కెల్లంపల్లి చెరువు చుట్టూ మూడేళ్ల క్రితం ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. చుట్టూ ఫెన్సింగ్ వేసి వాకర్స్‌కు అనువుగా మార్చారు. నిర్వహణను గాలికొదిలేయడంతో ముళ్లకంప చెట్లు మొలిచాయి. మందుబాబులకు కేంద్రంగా మారింది. ఇనుప చువ్వలను దొంగలు ఎత్తుకెళ్తున్నారు. సమస్యను డీఈ రహీం దృష్టికి తీసుకెళ్లగా చెరువు చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి, ఫెన్సింగ్ దొంగతనం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

ఇలా అయితే నీరెలా వస్తుందో!

మండలంలో రావిపాడు ఎస్సీ కాలనీలో చేతి పంపు మరమ్మతులకు గురైంది. దీంతో అర కి.మీ పైగా దూరం నుంచి బిందెలతో నీరు మోసుకుంటున్నామని స్థానికులు వాపోతున్నారు. చేతి పంపును బాగు చేయిస్తే నీటి కోసం ఇబ్బందులు ఉండవని అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జానీబాషా దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయించి నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, రావిపాడు(నరసరావుపేట సెంట్రల్)

గడ్డితో నిండి.. గడ్డు పరిస్థితి మిగిల్చి

మండలంలో మర్రిచెట్టుపాలెంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు చెత్తాచెదారంతో నిండాయి. నీరు సక్రమంగా పారక దోమలకు ఆవాసంగా మారాయి. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే నీరు రోడ్లు, ఇళ్లను ముంచెత్తుతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువలు శుభ్రం చేయించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో కె.మాథ్యూబాబును వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, రొంపిచర్ల

మ్యూల్ ఖాతాల సేకరణకు నేపాల్ ఏజెంట్ల సహకారం

ఈనాడు, హైదరాబాద్: దేశంలో సైబర్ నేరాలకు పాల్పడుతున్న చైనా ముఠాలకు సంబంధించిన కీలక ఆధారాలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ)కి చిక్కాయి. ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరిపేటకు చెందిన షేక్ బాషా సుల్తాన్ (38)ను ఈనెల 19న అరెస్ట్ చేసి విచారించడంతో విస్మయకర అంశాలు వెలుగుచూశాయి. సుల్తాన్‌కు ఇద్దరు నేపాలీలు రామేశ్వర్ సహాన్, రాజేశ్‌షాతో సంబంధమున్నట్లు దర్యాప్తులో తేలింది. భారత్‌లో మ్యూల్(కమీషన్‌కు ఆశపడి తమ బ్యాంకు ఖాతాలను సైబర్ మోసగాళ్లకు అప్పగించడం) ఖాతాలను సేకరించడంలో వీరిద్దరు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడైంది. ప్రస్తుతం వీరు దుబాయ్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తాజాగా వీరిపై లుక్‌అవుట్ సర్క్యులర్(ఎల్‌ఓసీ)లు జారీ చేశారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, గేమింగ్, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలకు సంబంధించి ఈ ఖాతాలను వినియోగిస్తున్నట్లు తెలిసింది. పలువురు మ్యూల్ ఖాతాదారులు తమ బ్యాంకు ఖాతాల వివరాలను అప్పగించేందుకు హైదరాబాద్, నోయిడా, ముంబయి, నెల్లూరు తదితర ప్రాంతాలకు వెళ్లినట్లు వెల్లడైంది.

10 శాతం కమీషన్‌తో.. నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిజామాబాద్‌కు చెందిన వ్యక్తి నుంచి అన్యశర్మ అనే పేరుతో రూ.7.75 లక్షలు కాజేశారనే ఫిర్యాదుపై దర్యాప్తు చేయడంతో దేశవ్యాప్తంగా పలు బ్యాంకు ఖాతాల్లోకి ఆ సొమ్ము బదిలీ అయినట్లు తేలింది. అవన్నీ మ్యూల్ ఖాతాలుగా గుర్తించారు. బాధితుడి ఖాతా నుంచి ఆంధ్రప్రదేశ్ సత్తెనపల్లికి చెందిన కొల్లిపర వెంకటరామ దుర్గనరేశ్ బాబు (33) ఖాతాకు నగదు బదిలీ అయినట్లు తేలడంతో అతన్ని అరెస్టు చేశారు. తన బ్యాంకు ఖాతా అప్పగించినందుకు ప్రతి లావాదేవీలో 10శాతం కమీషన్ ఇచ్చినట్లు నరేశ్‌బాబు అంగీకరించాడు. ఇందుకోసం తనను షేక్‌బాషా సుల్తాన్ ఒప్పించినట్లు చెప్పాడు. దీంతో తాజాగా సుల్తాన్‌ను అరెస్టు చేసి, అక్కడి న్యాయస్థానంలో హాజరుపరిచి శుక్రవారం నిజామాబాద్‌కు తీసుకొచ్చారు.

దాతలకు రసీదు అందిస్తున్న కమిటీ నేతలు

ఆలయ నిర్మాణానికి విరాళం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పులుపులవారి వీధిలో శ్రీవీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. పట్టణానికి చెందిన కొత్తమాసు వెంకటప్పయ్య, ప్రేమలత దంపతులు రూ.2,01,116ను ఆలయ కమిటీ నేతలకు శుక్రవారం అందజేశారు. మోదుగుల చంద్రం రూ.11,116 విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ నేతలు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, కోపూరి శివ శ్రీనుబాబు, గజవల్లి మురళి, రాచూరి వెంకటేశ్వరరావు ఉన్నారు.

నరసరావుపేట: విజేత విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయుడు జీవీ రమణారావు

చిలకలూరిపేట: బహుమతులు అందుకున్న బాలికలతో డైరెక్టర్లు దండా పవన్, రోజా, ప్రిన్సిపల్ శ్యామ్

సెల్‌ఫోన్ వినియోగంపై నియంత్రణ అవసరం

చైతన్యం నింపుతున్న 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ: సెల్‌ఫోన్ వినియోగంపై నియంత్రణ అవసరమని విద్యార్థులు వివరించారు. నరసరావుపేట, చిలకలూరిపేటలోని పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నరసరావుపేటలోని తిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ అవసరమైతేనే వినియోగించుకోవాలన్నారు. పోటీలో రాణించిన విద్యార్థినులు ధరణీ ప్రియ (8వ తరగతి), ప్రవల్లిక (9వ తరగతి), తిరుపతమ్మ (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు జీవీ రమణారావు బహుమతులు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయిని పావని ఉన్నారు. ✦ చిలకలూరిపేట విట్ పాఠశాలలో తమ ప్రసంగాలతో ఆకట్టుకున్న బాలికలు కె.హర్షిత, ఎ.అనన్య (9వ తరగతి), టి.జ్యోతి అక్షత (8వ తరగతి)కి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసాపత్రాలను విట్ డైరెక్టర్లు దండా పవన్, రోజా, ప్రిన్సిపల్ శ్యామ్ అందజేశారు.

భాజపా బలోపేతానికి కృషి చేయాలి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : భాజపా బలోపేతానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్ అన్నారు. ఏక్ భారత్ అమృత్ భారత్ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట సింగ్ సమావేశ మందిరంలో శుక్రవారం భాజపా సమావేశం జరిగింది. దీనిలో భాజపాకు చెందిన సీనియర్ నాయకులు, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. వివిధ మండలాల నుంచి వచ్చి భాజపాలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యంగా ఉండి పార్టీలో పని చేయాలని సూచించారు. తొలుత పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాజపా ఉపాధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు, కార్యదర్శి గట్టా హేమ, నాయకులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లు ప్రారంభం

వినుకొండ, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలోని 32 వార్డులలో సీసీ రోడ్లను ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలో 31, 32 వార్డులలో సుమారు రూ.2.49 కోట్లతో రహదారులు, మురుగు నీటి పారుదల కాల్వలు, తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, కౌన్సిలర్లు లింగమూర్తి, షకీల కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మొక్కే కదాని వదిలేస్తే చిక్కే

నరసరావుపేట పట్టణంలో వినుకొండ పైవంతెన గోడపై రావి మొక్కలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. వీటిని మొక్క దశలో తొలగించకుంటే వంతెన గోడకు పగుళ్లు ఏర్పడి నిర్మాణం బలహీనపడే అవకాశం ఉంది. అధికారులు త్వరితగతిన రావి మొక్కలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై డీఈ రఫీని వివరణ అడగ్గా సిబ్బందిని పంపి పైవంతెనపై మొక్కలు తొలగిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్

అవీ ఇవీ

పశువులను రోడ్లపై వదిలితే జరిమానా

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రధాన రహదారులు, వాణిజ్య సముదాయాలు తదితర ప్రాంతాల్లో యథేచ్ఛగా సంచరిస్తూ ప్రజా రవాణాకు ఆటంకం కలిగిస్తున్న ఆవులను శుక్రవారం బందెలదొడ్డికి తరలించినట్లు కమిషనర్ జస్వంతరావు తెలిపారు. ఆవులు, గేదెలు రోడ్లపై తిరగకుండా వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని వార్డు పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. ఆవులను బయట వదిలినందుకు మొదటి తప్పుగా రూ.వెయ్యి, రెండో సారి రూ.5వేలు జరిమానా విధిస్తామన్నారు. అయినా యజమానుల్లో మార్పు రాకుంటే గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.

బహిరంగ జంతువధ నిషేధం

వినుకొండ: పట్టణంలోని కారంపూడి రోడ్డులో క్రిస్టియన్‌పాలెం వద్ద బహిరంగ జంతు వధ నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. సమీపంలో దేవాలయం, చర్చి, మసీదు ఉన్నందున ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మాంసం వ్యాపారులు జంతువులను తిమ్మాయిపాలెం రోడ్డులోని కబేళాకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సహకార సంఘాలతో రైతులకు ప్రయోజనం

నూజండ్ల: సహకార సంఘాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని గురపనాయుడు పాలెం సొసైటీ ఛైర్మన్ ముంద్రు సుబ్బారావు అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐనవోలులో పతాకావిష్కరణ చేశారు. తక్కువ వడ్డీకే రుణాలు పొందడంతో పాటు ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు, నిల్వకు సహకారం సంఘాలు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. డ్వాక్రా సంఘాలకు తక్కువ వడ్డీకే రుణాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఈవో వెంకటరామిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు రావులు బుజ్జి, రావెల బుల్లెయ్య నాయుడు సిబ్బంది ఉన్నారు.

పంట కోత ప్రయోగంపై శిక్షణ

నూజండ్ల, న్యూస్‌టుడే: పంట కోత ప్రయోగాలతో దిగుబడిని శాస్త్రీయంగా అంచనా వేయవచ్చని ఏఎస్‌వో నాగ శ్రీనివాసరావు అన్నారు. పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నూజండ్ల రైతు సేవా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. దిగుబడులు అంచనా వేయడం ద్వారా తక్కువ దిగుబడి వస్తే ప్రధానమంత్రి పంట బీమా పొందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. రైతులకు నష్టాల నుంచి రక్షణ కల్పించడానికి ఈ ప్రయోగాలు దోహదపడతాయన్నారు. రైతులందరితో పీఎంఎఫ్‌బీవై బీమా చేయించాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్, ఎంపీవోవో ఎలీషా సిబ్బంది ఉన్నారు.

చిగురుపాటికి ప్రభుత్వ చీఫ్ విప్ నివాళులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలో పరగటిచర్లకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు చిగురుపాటి ఆదినారాయణ మృతి పార్టీకి తీరని లోటని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదినారాయణ మృతదేహాన్ని జీవీ దంపతులు శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

మద్యం కేసుల్లో ఏడుగురి బైండోవర్

ఈపూరు: ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో వివిధ మద్యం కేసుల్లో ఉన్న ఏడుగురిని బైండోవర్ చేసినట్లు సర్కిల్ సీఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. సర్కిల్ పరిధిలోని సరికొండపాలెం, వెల్లటూరు, మేళ్లవాగు, గండిగనుమల పైతండా, లింగంగుంట్ల తండాలకు చెందిన ఏడుగురిని అక్రమంగా మద్యం కలిగి ఉన్న కేసులో బైండోవర్ చేసి బొల్లాపల్లి తహసీల్దారు ఎదుట హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఈపూరు, బొల్లాపల్లి, రొంపిచర్ల మండలాల పరిధిలో ఎక్కడైనా సారా, మద్యం, మాదక ద్రవ్యాలు అక్రమంగా కలిగి ఉన్నట్లుగా సమాచారం అందితే తమకు తెలియజేయాలని సీఐ కోరారు.

23న మహిళలకు కుట్టు మిషన్లు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: నూర్ బాషా యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు అందజేయటానికి నిర్ణయించామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూదేకుల మస్తాన్ తెలిపారు. మండలంలోని విప్పర్లలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దాచేపల్లిలో ఆల్ నూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు వంద రోజుల పాటు కుట్టు శిక్షణ ఇచ్చామని, శిక్షణ పొందిన వారికి ఈనెల 23న రాష్ట్ర నూర్ బాషా యూత్ కమిటీ దాతల సహకారంతో సమకూర్చిన మిషన్లను పంపిణీ చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొటికలపూడి శ్రీను, రాష్ట్ర ఎంప్లాయిస్ కమిటీ సభ్యులు సర్ఫరాజ్, షేక్ ఆదాంషఫీ, బెల్లం కొండ మస్తాన్, కొటికలపూడి ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

కాళేశ్వరునికి విశేష అభిషేకాలు

చర్లగుడిపాడు, గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు సందర్భంగా మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో శుక్రవారం గంగాపార్వతి సమేత కాళేశ్వరస్వామి దేవస్థానంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి పట్టువస్త్రాలు, రంగుల పూలతో అలంకరించారు. భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీవారు అన్నదానం చేశారు. ♦ దైదలోని అమరలింగేశ్వరస్వామిని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయన వెంట తెదేపా మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

అడిగొప్పల అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుర్గి, న్యూస్‌టుడే: పల్నాట ప్రసిద్ధి చెందిన అడిగొప్పల శ్రీ నిదానంపాటి అమ్మవారిని శుక్రవారం సాయంత్రం హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ మంజులారెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులను అడిగి అమ్మవారి చరిత్రను తెలుసుకున్నారు. అర్చకులు వేదమంత్రాల నడుమ ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రతెలుగు మహిళా అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో మంజులారెడ్డి తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? కేంద్ర ప్రభుత్వం పేదల కోసం జీఎస్టీలో మార్పులు చేసింది. మందుల దుకాణాలు, పలు వ్యాపార సంస్థలు పాత జీఎస్టీతో కలిపే విక్రయిస్తున్నారు. దుకాణాల ముందు రేట్ల బోర్డులు కూడా లేవు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. -ఎన్ శ్రీనివాసరావు రెంటచింతల

✔ వాణిజ్య శాఖాధికారులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకెళుతా. వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తాం.

-మేరి కనకం, తహసీల్దార్ రెంటచింతల

ఈ వారధి.. అభివృద్ధి సారధి..!

ముమ్మరంగా మాదిపాడు వంతెన పనులు ● రెండు జిల్లాలను కలిపే ప్రదేశంలో నిర్మాణం

మాదిపాడు (అచ్చంపేట) న్యూస్‌టుడే

పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం మాదిపాడు- ఎన్టీఆర్‌జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల మధ్య కృష్ణానదిపై వంతెన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రూ.60.54కోట్ల నాబార్డు నిధులతో నిర్మాణ పనులు వల్లభనేని కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ చేపట్టింది. 460మీటర్ల పొడవు, 14.80మీటర్ల వెడల్పుతో మూడు వరుసల వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 11పిల్లర్స్‌లో ఏ1(మాదిపాడు వైపు), బి12(జగ్గయ్యపేట వైపు) నిర్మిస్తున్నారు. ఇందులో పి1, పి2, పి10, పి11 ఐసొలేటెడ్ ఫౌండేషన్స్‌తో నిర్మిస్తుండగా, మిగిలిన పిల్లర్స్ పైల్ ఫౌండేషన్‌తో నిర్మిస్తారు. ఇప్పటివరకు పిల్లర్స్ పి1, పి2 పనులు శ్లాబు దశకు చేరుకున్నాయి. పిల్లర్స్ మధ్య దూరం, ఎత్తులను జలరవాణాకు ఆటంకం లేకుండా నిర్మిస్తున్నారు. రెండు నెలల క్రితం పెదకూరపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వంతెన నిర్మాణం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఆమేరకు పనులు వేగంగా సాగుతున్నాయి.

బహుళ ప్రయోజనాలు..

దశాబ్దాల నుంచి ఉమ్మడి గుంటూరుజిల్లా, కృష్ణాజిల్లా వాసులు ఈ హైలెవెల్‌బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నారు. వంతెన పూర్తి అయితే కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నుంచి పల్నాడు జిల్లాకు, పల్నాడు వాసులు హైదరాబాద్ వెళ్లేందుకు 50కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ప్రస్తుతం నదిలో పడవులు, బల్లకట్టు ద్వారా నది దాటాల్సి ఉంది. సమీపంలోని తెలంగాణా, ఎన్టీఆర్ జిల్లాలోని సిమెంట్ ఉత్పత్తులను రవాణా దూరం తగ్గుతుంది. వంతెన నిర్మాణంతో బహుళ ప్రయోజనాలున్నాయి. రాజధాని అమరావతిలో నిర్మాణాలకు సిమెంట్, ఇసుక తదితర సామగ్రి చేరవేసేందుకు ఉపయోగంగా ఉంటుంది. అచ్చంపేట మండలంలో రవాణారంగం, పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతుంది. వంతెన నిర్మాణం విషయంపై ఆర్‌అండ్‌బీ ఏఈ పున్నారావు, డీఈఈ కృష్ణారెడ్డిని వివరణ కోరగా ఈ సీజన్‌లో 5 పిల్లర్స్ పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు చేపట్టామని, వేగంగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

ఉపన్యసించి.. బహుమతులు పట్టి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఆ చిన్నారులు మాటల మాంత్రికులయ్యారు. ప్రతిభా పాటవ పోటీలో సత్తా చాటారు. పట్టణంలోని విద్యాకేంద్రం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస(స్పీచ్) పోటీలు నిర్వహించారు. విజేతలుగా ఎం.హారిక(తొమ్మిదో తరగతి), ఎం.ఉషశ్రీ(ఎనిమిదో తరగతి), వీఆ మౌనిక(ఏడో తరగతి) వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ జీవీ నారాయణ బహుమతులు అందజేశారు. అలాగే భాష్యం పాఠశాలలో ఇదే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు సీహెచ్ లాస్యప్రియారెడ్డి, ఎ.కుశాల్(ఎనిమిదో తరగతి), ఎస్‌కే జన్నత్‌అలీ(తొమ్మిదో తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.సుందరరావు, హెచ్‌ఎం శ్రావణి బహుమతులు అందజేశారు.

విజేతలతో విద్యాకేంద్రం పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ

బహుమతులు అందజేస్తున్న భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ సుందరరావు, హెచ్‌ఎం శ్రావణి

మల్లయ్య సేవలో గురజాల జడ్జి

రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాల కార్తిక వేడుకల్లో గురజాల 10వ అదనపు జిల్లా జడ్జి జి.ప్రియదర్శిని పాల్గొన్నారు. వేకువజామునే ఆలయ సంప్రదాయం ప్రకారం జడ్జికి అధికారులు స్వాగతం పలికారు. మల్లయ్య-భ్రమరాంబ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణానదిలో జరిగిన పోలి పాడ్యమి వేడుకల్లో, కృష్ణమ్మ తల్లికి ఇచ్చే హారతి పూజల్లో పాల్గొన్నారు. సత్రశాల హుండీని లెక్కించగా దేవాదాయశాఖకు రూ.143,440 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గుండా శివయ్య, సత్తెనపల్లి ఇన్‌స్పెక్టర్ లీలావతి, ఈవో రామిరెడ్డి వెల్లడించారు. జడ్జి పర్యటన సందర్భంగా రెంటచింతల పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు తోడ్పాటునందించిన అధికారులను, నేతలను ఘనంగా సన్మానించారు.

సత్రశాల వేడుకల్లో పాల్గొన్న గురజాల జడ్జి ప్రియదర్శిని

సమస్యల పరిష్కారానికి ప్రజాబాట

'100 రోజులు - వంద గ్రామాలు' పోస్టర్ ఆవిష్కరణ

పెదకూరపాడు, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో కుంటుపడిన పెదకూరపాడు ప్రగతికి, దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సిద్ధం అయ్యారు. ఆమేరకు 100రోజులు వంద గ్రామాలు పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కార్యక్రమ వివరాలు తెలిపారు. ప్రజాబాట పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. సలహాలు, సూచనలు తీసుకున్నారు. నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని, సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రవీణ్ సీఎంను కోరారు. అందుకు స్పందించిన సీఎం సంతృప్తి వ్యక్త పరుస్తూ ప్రజలతో మమేకమై నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయటం శుభపరిణామన్నారు. రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పెదకూరపాడు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి సహకరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ హామీ ఇచ్చినట్లు విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే వివరించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ప్రవీణ్

అంతర సాగు పద్ధతితో అధిక దిగుబడి

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం దర్శి ఆధ్వర్యంలో పత్తి పంటలో దగ్గర అంతర సాగు పద్ధతి పై శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంట అభివృద్ధి పురుగుల నివారణ, అధిక దిగుబడి సాధనపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే విభాగం శాస్త్రవేత్త టి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 36 అంగుళాల అచ్చుతో (సాలు మధ్య 90 సెం.మీ, మొక్కల మధ్య 1 అడుగు) విధానం పాటిస్తే ఎకరానికి దాదాపు 14వేల మొక్కలు నాటుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. దీని వల్ల మొక్క ఎత్తు పెరుగుదలను త్రుంచుతోపాటు కిందివరకు కాయలు లావుగా వచ్చి మామూలు సాగుతో పోలిస్తే 25 శాతం అధిక దిగుబడి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో దాచేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది భవ్య, వెంకటేశ్వర్లు నాయక్, వివేక్, భువనేశ్వర్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి

తెరుచుకున్న ఏటీఎం కేంద్రం

అమరావతి: అమరావతి ప్రధాన వీధిలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రం కొన్ని రోజులుగా మూతపడి ఉండటంపై పర్యాటకులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఈనెల 20న ఈనాడులో ప్రచురితమైన వార్తపై ఎస్‌బీఐ అధికారులు స్పందించారు. మరమ్మతులు చేసి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

23న మహిళలకు కుట్టు మిషన్లు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: నూర్ బాషా యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు అందజేయటానికి నిర్ణయించామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూదేకుల మస్తాన్ తెలిపారు. మండలంలోని విప్పర్లలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దాచేపల్లి నూర్ బాషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు వంద రోజుల పాటు కుట్టు శిక్షణ ఇచ్చామని, శిక్షణ పొందిన వారికి ఈనెల 23న రాష్ట్ర నూర్ బాషా యూత్ కమిటీ దాతల సహకారంతో సమకూర్చిన మిషన్లను పంపిణీ చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు కోటి కలపూడి శ్రీను, రాష్ట్ర ఎంప్లాయిస్ కమిటీ సభ్యులు సర్వ రాజ్, షేక్ ఆదాంషఫీ, జిల్లా కొండ మస్తాన్, కొలికలపూడి ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులపై అవగాహన

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి మండలంలో నాలుగు డెయిరీలు ప్రారంభించామని, మరో నాలుగు గ్రామాల్లో మొదలు పెట్టే ప్రయత్నంలో ఉన్నామని జిల్లా డెయిరీ ఏడీ సీహెచ్ కోటిరత్నం అన్నారు. శుక్రవారం మండలంలోని రచ్చమల్లపాడు గ్రామంలో పశువులకు వచ్చే గర్భకోశ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం పశువులకు టీకాలు వేసి, మందులు అందించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 25 నుంచి డిసెంబరు 15 వరకు గొంతువ్యాపు వ్యాధి టీకాలు వేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకుని పశువులకు టీకాలు వేయించాలన్నారు. అనంతరం పాలడెయిరీలను పరిశీలించారు. కార్యక్రమంలో మాచర్ల పశువైద్యశాల సహాయ సంచాలకులు మోహన్‌రెడ్డి, పశువైద్యులు సరిత, హర్షవర్ధన్, మల్లికార్జునరావు, పశువైద్య సిబ్బంది, పాడిరైతులు పాల్గొన్నారు.

గేదెకు టీకా వేస్తున్న పశువైద్యులు

వాలీబాల్ పోటీల్లో ఉన్నత పాఠశాల జట్టు సత్తా

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకొని సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, సేవా సమితి నేతృత్వంలో రెండు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పట్టణంలోని సత్యసాయి విద్యావిహార్‌లో నిర్వహించిన పోటీల్లో సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు ద్వితీయ, కిడ్స్ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు నిర్వాహకుడు అనీల్ శ్రీనివాసరావు, రామాదేవి, మధురవాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు అనీల్ బహుమతులు అందజేశారు.

క్రీడాకారులతో నిర్వాహకులు

భక్తులతో కిక్కిరిసిన అమరేశ్వరాలయం

అమరావతి: కార్తీక మాసం ముగింపు, శుక్రవారం పోలి పాడ్యమి సందర్భంగా అమరేశ్వరాలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి వేకువజాము నుంచే భక్తులు కృష్ణానదిలో స్నానాలు చేసి దీపాలు వెలిగించారు. అరటి దొప్పలలో ఒత్తులు వెలిగించి వాటిని కృష్ణానదిలో వదిలారు. అమరేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మహిళలతో అమరేశ్వరుడి పరిసరాలు రద్దీగా మారాయి. ఉదయం బిందె తీర్ధం, మొదటి అభిషేకం అనంతరం దర్శనానికి అనుమతించారు. పిడుగురాళ్ల నుంచి వచ్చిన మహిళలు కృష్ణానది ఒడ్డున మట్టితో శివలింగం చేసి అభిషేకాలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈవో రేఖ భక్తులకు అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేశారు.

అమరేశ్వరఘాట్‌లో భక్తుల రద్దీ

అర్హత పరీక్షల నుంచి మినహాయించండి

దుర్గి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్షల నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలని ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా ఉపాధ్యాయ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో మండలంలోని అడిగొప్పల, నిదానంపాడు, పోలేపల్లి, కంచరగుంట గ్రామాల్లో వసెచన్నిన్ల నూతన ఉపాధ్యాయులకు ఆ శాఖ నాయకులు సభ్యత్వం నమోదు చేశారు. రాష్ట్ర, జిల్లానాయకులు అనంతరామయ్య, ఏడుకొండలు మాట్లాడుతూ 2010కి ముందు ఉపాధ్యాయ అర్హత పరీక్షలేదని, అలాంటప్పుడు 2010 ముందు ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశం పొందిన ఉపాధ్యాయులు కూడా టెట్‌పరీక్ష ఉత్తీర్ణత కావాలన్న నిబంధన సరికాదని, దీన్ని ప్రభుత్వం మినహాయించాలన్నారు. అనంతరం సభ్యత్వం పొందిన నూతన ఉపాధ్యాయులకు ఎస్టీయూ నాయకులు లంచ్ బాక్సు, సేవా పుస్తకాలు అందజేశారు. మంగ్లానాయక్, సైదారావు పాల్గొన్నారు.

బాక్సులు అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

కార్యాలయాల చెంత.. చెత్తకుప్పతో చింత

అమరావతి, న్యూస్‌టుడే: చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యాలు నిర్దేశిస్తుంటే అది కార్యాలయాల్లో మాత్రం ఆ చిత్తశుద్ధి కనిపించడంలేదు. అమరావతిలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద వ్యర్థాలతో నిండిపోయింది. పందులు సంచరిస్తున్నా పట్టించుకోవడం లేదు. పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల మధ్యలో కొన్ని రోజులుగా చెత్త కుప్ప నిల్వ ఉంది. వ్యర్థాలను అక్కడ వేయడంతో దుర్వాసన వస్తోంది. వర్షం పడినప్పుడు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారు వాపోతున్నారు.

కళతప్పిన తారకరామసాగర్..!

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సమృద్ధిగా కురిసిన వర్షాలతో జిల్లాలో చెరువులు, వాగులు, వంకలు కళకళలాడుతుంటే పురపాలక సంఘం ముందుచూపు కొరవడి పట్టణంలోని తారకరామసాగర్ కళ తప్పింది. వేసవికి ముందుగానే చెరువులో నీటి నిల్వలు తగ్గిపోయాయి. దీనికితోడు జమ్ము, నాచు, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. చెరువు మధ్యలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ఎదుటే జమ్ము బయటకు కనిపిస్తోంది. సాగర్ నీటితో తారకరామ సాగర్‌ను నింపడంపై అధికారులు శ్రద్ధ చూపించలేదు. ఫలితంగా చెరువులో నీటి నిల్వలు తగ్గుతున్నకొద్ది కళావిహీనంగా దర్శనమిస్తోంది. ఇప్పటికైనా చెరువు నింపడంపై అధికారులు దృష్టి సారించాలని పురప్రజలు కోరుతున్నారు.



ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ఏపుగా పెరిగిన జమ్ము, పిచ్చిమొక్కలు

ఖాతా అప్పగించి.. లావాదేవీలకు కమీషన్ పొంది

ఈనాడు, హైదరాబాద్: దేశంలో సైబర్ నేరాలకు పాల్పడుతున్న చైనా ముఠాలకు సంబంధించిన కీలక ఆధారాలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ)కి చిక్కాయి. ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరిపేటకు చెందిన షేక్ బాషా సుల్తాన్ (38)ను ఈనెల 19న అరెస్టు చేసి విచారించడంతో విస్మయకర అంశాలు వెలుగుచూశాయి. సుల్తాన్‌కు ఇద్దరు నేపాలీలు రామేశ్వర్ సహాన్, రాజేశ్‌షాతో సంబంధమున్నట్లు దర్యాప్తులో తేలింది. బాధితుడి ఖాతా నుంచి సత్తెనపల్లికి చెందిన కొల్లిపర వెంకటరామ దుర్గనరేశ్ బాబు (33) ఖాతాకు నగదు బదిలీ అయినట్లు తేలడంతో అతన్ని అరెస్టు చేశారు. ఖాతా అప్పగించినందుకు ప్రతి లావాదేవీలో 10% కమీషన్ ఇచ్చినట్లు నరేశ్‌బాబు అంగీకరించాడు. ఇందుకోసం తనను షేక్‌బాషా సుల్తాన్ ఒప్పించినట్లు చెప్పాడు. దీంతో తాజాగా సుల్తాన్‌ను అరెస్టు చేసి, అక్కడి న్యాయస్థానంలో హాజరుపరిచి శుక్రవారం నిజామాబాద్‌కు తీసుకొచ్చారు.

సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు ప్రారంభం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని నాగులగుడి ఆవరణలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవాలు శుక్రవారం నుంచి ఈనెల 26 వరకు జరగనున్నాయి. ఉత్సవాల్లో మొదటిరోజు సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పంచామృతాలు, విశేష అభిషేకాలు చేశారు. మహాగణపతి పూజ, అఖండస్థాపన, అకురార్పణ, సర్వతోభద్ర మండపారాధన, మహాకలశస్థాపన కార్యక్రమాన్ని పూజారులు నిర్వహించారు. సాయంత్రం వినాయకస్వామి వారి శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు.

పరిసరాలు పరిశుభ్రం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం కామేపల్లిలో మాసివ్ శానిటేషన్‌ను నిర్వహించారు. గ్రామంలోని మురుగునీరు పారుదల కాల్వల్లో మురుగును తొలగించి పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఎల్వోలకు శిక్షణ

క్రోసూరు(అచ్చంపేట) రెంటచింతల, న్యూస్‌టుడే: క్రోసూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం బీఎల్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. బీఎల్వోల యాప్‌లో మ్యాపింగ్ ప్రక్రియ నుపూర్తి చేయాలని సూచించారు. డీటీ శ్రీనివాసరావు, ఆర్ఐ, బీఎల్వోలు పాల్గొన్నారు. ✿ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బీఎల్వోలకు మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తహసీల్దార్ మేరి కనకం తెలిపారు. ఉప తహసీల్దార్ వెంకటరమణ, బీఎల్వోలు, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

అవీ ఇవీ

ఆదర్శంగా మోర్జంపాడు

మోర్జంపాడు(మాచవరం), న్యూస్‌టుడే: మండలంలోని మోర్జంపాడులో శుక్రవారం పంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి వచ్చిన గ్రీన్ అంబాసిడర్లు వీధులన్నీ శుభ్రం చేశారు. చెత్తా, చెదారాన్ని ట్రాక్టర్లలో తరలించారు. చెత్త నుంచి సంపద తయారీలో కేంద్రాలు మోర్జంపాడును ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదు సూచించారు. తడి, పొడి చెత్త ఎలా సేకరించి వేరు చేయాలో పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి ఖాన్, సిబ్బంది ఉన్నారు.

నేడు సఖి సురక్ష వైద్య శిబిరం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పురపాలక సంఘ పరిధిలోని స్వయం సహాయక సంఘ సభ్యుల్లో 35 ఏళ్లు పైబడిన మహిళలకు శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో తితిదే కల్యాణ మండపంలో సుఖి సురక్ష వైద్య శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆనంద్‌కుమార్, టీఎంసీ ఖాజా తెలిపారు. 16 రకాల వైద్య పరీక్షల్ని ఉచితంగా నిర్వహించడమే కాకుండా నిపుణులైన వైద్యులతో సేవలందిస్తామన్నారు.

రాజుపాలెం ఎస్సైగా మణికృష్ణ

రాజుపాలెం, న్యూస్‌టుడే: రాజుపాలెం ఎస్సైగా సీహెచ్ మణికృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రొంపిచర్ల నుంచి బదిలీపై వచ్చారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన వేణుగోపాల్‌ను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. మణికృష్ణకు స్థానిక పోలీసు సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

బీపీఎస్‌కు దరఖాస్తు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలో అనధికార కట్టడాల క్రమబద్ధీకరణకు బీపీఎస్ కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్, టీపీవో రాధాకృష్ణ కోరారు. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31లోపు నిర్మించిన అనధికార కట్టడాలను బీపీఎస్ పథకం కింద క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. ఈ ఏడాది ఆగస్టు తర్వాత అనుమతులు తీసుకోకుండా భవనాలు నిర్మిస్తే వాటిని కూల్చేస్తామని టీపీవో హెచ్చరించారు.

కలెక్టర్ ఆదేశాలతో మహిళకు ఊరట

దాచేపల్లి: దాచేపల్లి మండలం ముత్యాలంపాడులో భాగం శ్రీలక్ష్మి రెండేళ్లుగా చిల్లర దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తోంది. కొందరు చిల్లర దుకాణం ఆక్రమించాలని చూశారు. దుకాణం ముందు మట్టి కుప్పలు వేయడంతో సమస్య తలెత్తింది. బాధితురాలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయండంతో అధికారులు వెంటనే స్పందించారు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ చర్యలు తీసుకొని దుకాణం ముందు మట్టి కుప్పలను తొలగించారు. దుకాణాన్ని బాధితురాలికి అప్పగించారు. అధికారులు తక్షణమే స్పందించడంపై గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

దస్తావేజులు పోయినవి

పల్నాడుజిల్లా, దాచేపల్లి (మం) గ్రామానికి చెందిన కొప్పుల రామాంజమ్మ, భర్త: సత్యనారాయణ గారికి సంబంధించిన ఇంటి ఒరిజినల్ దస్తావేజు నెం.1423/2022 మరియు ఒరిజినల్ ఖాళీ స్థలం దస్తావేజుల నెంబర్లు 1929/2009, 4963/2016, 897/2016 ఇంటి దగ్గర నుండి ఆటోలో జిరాక్స్ కోసం వెళుతుండగా దారిలో పోయినవి దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియపరచగలరు.

7330642240

ప్రకటన

[illegible]

- షెడ్యూలు -

[illegible]

యండి. హయత్, యండి. అబ్దుల్ రహీమ్ [illegible]

విజేతలకు బహుమతుల ప్రదానం

క్రోసూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో విజేతలకు శుక్రవారం క్రోసూరు గ్రంథాలయం ఆవరణలో బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్ర గ్రంథాలయ సమితి డైరెక్టర్ ఏపూరి నాగేశ్వరరావు, యార్డు మాజీ ఛైర్మన్ కాశయ్య, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మైసూర్‌బాబు విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారిణి వీరాంజమ్మ, గ్రామ పెద్దలు, పాఠకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

నలుగురు ప్రయాణికులకు గాయాలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సును లారీ ఢీకొని నలుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన బ్రాహ్మణపల్లి బైపాస్‌రోడ్డు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మాచర్ల నుంచి గుంటూరుకు ఆర్టీసీ బస్సు 20మంది ప్రయాణికులతో బయలుదేరింది. బైపాస్‌రోడ్డు సమీపంలో బస్సు వస్తుండగా పిడుగురాళ్ల నుంచి దాచేపల్లి వైపు వెళుతున్న లారీ వెనుక వైపున ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేయించి మరో బస్సులో ప్రయాణికులను గుంటూరుకు పంపారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై మోహన్ వాహనాలు పక్కన పెట్టించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా చూశారు.

ఘటనాస్థలంలో లారీ, బస్సు

ప్రథమ వర్ధంతి నివాళులు

కీ॥శే॥ శ్రీ కర్నాటి నాగేశ్వరరావు గారు
మమతానురాగాలను, ఆప్యాయతను మా అందరికి పంచి మా ఉన్నతికి నిరంతరం పాటుపడ్డారు. మీరు లేని లోటు ఎన్నటికి తీరనిది. భౌతికంగా మీరు మా మధ్య లేకున్నా మీ జ్ఞాపకాలు మా హృదయాలలో సదా పవిత్రంగా ఉంటాయి. మీ పవిత్రాత్మకు శాంతికలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ..
ప్రథమ వర్ధంతి నివాళులర్పిస్తున్నాం.

జననం: ది.10-07-1965 మరణం: ది.02-12-2024
కీ॥శే॥ శ్రీ కర్నాటి నాగేశ్వరరావు గారు
శ్రీనాథ్ గ్రూపు సంస్థల మేనేజింగ్ డైరెక్టర్

భార్య: కర్నాటి పద్మ

కుమారుడు-కోడలు: కర్నాటి శ్రీకర్-మౌనిక
కుమారుడు: కర్నాటి శ్రీనాథ్

శ్రీనాథ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్నాటక

కారంపూడి కోల్డ్ స్టోరేజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
కారంపూడి, పల్నాడు జిల్లా

ENNESS REALTY
Andhra Pradesh Telangana Karnataka

శ్రీ వెంకటరమణ స్టోన్ క్రషర్స్
వంకాయలపాడు, పల్నాడు జిల్లా

ప్రథమ వర్ధంతి : ది.22-11-2025 శనివారం ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం లోని కె.ఎన్.ఆర్. ఎస్టేట్ నందు జరుగును. కావున తెలియపర్చటమైనది.

KALYAN ADS

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

మాదిగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబరు 2025 శనివారం), రేపు (23 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

కరి.. కదలవా మరి!!

పార్వతీపురం మండలంలో మళ్లీ కరిరాజుల సంచారం ప్రారంభమైంది. ఇంతవరకు నదీ తీర గ్రామాల్లో తిరిగిన ఏనుగులు శుక్రవారం గ్రామీణంలోని పిట్టలవలస, చినమరిక ప్రాంతాల మధ్యనున్న తోటల్లో కనిపించాయి. దీంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంపు వైపు వెళ్లొద్దని, అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరో గుంపు సీతంపేట అడవుల్లో తిష్ట వేసింది.

– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

అచ్చం.. అమ్మ చెప్పినట్లే

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కొందరు ఒక్కసారి వింటే ఇట్టే పట్టేస్తారు.. మరికొందరు బొమ్మను తాకితే దాని పేరేంటో చెప్పేస్తారు.. ఇంకొందరు సైగలతోనే చదివేస్తారు.. వాయిస్తూ శబ్దాలను గ్రహిస్తారు.. పరుగెడుతూ దూరాన్ని లెక్కగడతారు.. ఆటలాడుతూ.. పాటలు పాడుతూ.. రోజంతా ఒకటే సందడి.. కేవలం చదువే కాదండోయ్.. నచ్చిన భోజనం.. కావాల్సినన్ని సౌకర్యాలు.. ఇవన్నీ ఎక్కడనుకుంటున్నారా.. విజయనగరంలోని పూల్‌బాగ్ కాలనీలో ఉన్న అంధులు, బధిరుల పాఠశాలల్లో కనిపిస్తున్న దృశ్యాలివి. ఏడాది పొడవునా వీటిల్లో ప్రవేశాలకు అవకాశం ఉంది.

బధిరులకు అత్యాధునిక బోధన

ఏడాది పొడవునా ప్రవేశాలకు అవకాశం

బొమ్మలతో పిల్లల సాధన

ఇవీ ప్రత్యేకం

- సువిశాల ఆట మైదానం • ఉచిత వసతి సదుపాయం, భోజనం, దుస్తులు • బ్రెయిలీ విధానంలో కంప్యూటర్ల వినియోగం
- ఐఎఫ్‌పీ ప్యానెల్స్, వివిధ రకాల థెరపీ విద్య • భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు • అన్నిచోట్లా రెయిలింగ్‌లు • ప్రత్యేక మెనూ • పోటీ పరీక్షలకు తర్ఫీదు • పింఛను సదుపాయం • తల్లికి వందనం
- ఇతర పథకాల అమలు • సంగీతం, డ్యాన్స్ పోటీల నిర్వహణ

చేరాలంటే..

- ఆరు నుంచి 14 ఏళ్ల లోపు వయసు
- సదరం ధ్రువపత్రం తప్పనిసరి
- లోపం 40 శాతం దాటి ఉండాలి
- ఏ పాఠశాల నుంచైనా రావొచ్చు
- ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం
- బ్యాంకు పాస్ పుస్తకం • పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు అవసరం

పాతికేళ్లుగా..

గజపతులు అయిదెకరాల స్థలాన్ని కేటాయించారు. 2000 సంవత్సరం నుంచి ఇక్కడ రెండు పాఠశాలలు కొనసాగుతున్నాయి. ప్రాంతంతో సంబంధం లేకుండా ఎవరైనా చదువుకునేందుకు అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు పిల్లలున్నారు. అప్‌గ్రెడేషన్ కోసం ఇటీవల ప్రతిపాదించారు. ఈ రెండు విద్యాలయాలతో పాటు సమీపంలోని పాఠశాల అభివృద్ధికి ఇప్పటికే రూ.85.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. అదనపు తరగతి గదులు, చిన్నపాటి మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నడకదారులు, వంటగది బాగు.. తదితర పనులు జరగనున్నాయి.

ఉల్లాసంగా..

'అంధులు, బధిరుల పాఠశాలల్లో 65 మంది చొప్పున చేరేందుకు అవకాశం ఉంది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా బోధన సాగుతుంది. ఎప్పుడైనా చేరేందుకు వీలుంటుంది. అంధులు, మూగ, చెవిటి విద్యార్థులు సులువుగా నేర్చుకునేందుకు పరికరాలు, బొమ్మలున్నాయి. ప్రస్తుతం 75 మంది ఉన్నారని' ప్రిన్సిపాళ్లు ఎం.మహేశ్వర రెడ్డి, ఆర్.భారతి తెలిపారు.

పొద్దుగుంకగానే.. పొందిగ్గా సేవలు

బోద వ్యాధిగ్రస్థులకు రాత్రి క్లినిక్

– న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

అమ్మో ఆస్పత్రికా అని మంగమ్మ గాబరా గాబరాగా బయలుదేరిపోయింది. పాత రిపోర్టులు, మందులు, ఓ నీళ్ల సీసాతో సిద్ధమైపోయింది. గంట నుంచి పక్కింటి తాయారు కోసం ఎదురు చూస్తోంది. కానీ ఆమె ఎంతకీ రాలేదు. ఏం ఎంతకీ ఇల్లు కదలవని నిలదీసేందుకు వెళ్లింది మంగమ్మ. అప్పటికి గానీ ఆమెకు విషయం అర్థం కాలేదు. మనం వెళ్లేది రాత్రి వైద్యానికని చెప్పగానే అవాక్కైంది. ఇంతకీ ఈ ఆసుపత్రి ఎక్కడనుకుంటున్నారా.. అదేనండి విజయనగరంలోని ఘోషాసుపత్రి ప్రాంగణంలో బోద వ్యాధిగ్రస్థుల కోసం ప్రారంభించారు. ఇక్కడ పొద్దుగుంకితేనే సేవలు అందిస్తారు.

ఆసుపత్రిలో రోగులకు అవగాహన కల్పిస్తున్న అధికారి

ఎందుకంటే..

ఉమ్మడి జిల్లాలో బోద వ్యాధి తీవ్రత ఎక్కువ. ప్రస్తుతం 1000 మందికిపైగా బాధితులున్నారు. ఒక్క విజయనగరంలోనే 500కు పైగా కేసులున్నాయి. బలిజిపేట మండలంలో 307 మంది మందులు వాడుతున్నారు. 50 ఏళ్ల నుంచి ఈ వ్యాధి ముప్పు పొంచి ఉంది. దీంతో గతంలో విజయనగరానికి అర్బన్ ప్రాజెక్టు మంజూరైంది. తొలుత మూడులాంతర్ల సమీపంలో ఏర్పాటు చేశారు. కొన్నేళ్ల తరువాత ఘోషాస్పత్రికి మార్చారు.

ఏం చేస్తారంటే..

- ఎప్పటికప్పుడు డీఈసీ మాత్రలు మింగిస్తారు. క్రమం తప్పకుండా తగిన వ్యాయామం చేయిస్తారు.
- శరీర భాగాలను శుభ్రం చేసుకోవడం, పాదాలను ఎత్తైనచోట ఉంచడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.
- రక్త నమూనాలు సేకరించి, గంటల వ్యవధిలోనే వ్యాధిని నిర్ధారిస్తారు
- ప్రస్తుతం ముగ్గురు హెల్త్ అసిస్టెంట్లు, మరో ముగ్గురు సూపర్‌వైజర్లు, ఒక ఫీల్డ్ వర్కర్ ఉన్నారని ఫైలేరియా నియంత్రణాధికారిణి మణి తెలిపారు.

వ్యాప్తి ఇలా..

- మురుగులో గుడ్లు పెట్టి వృద్ధి చెందే ఆడ క్యూలెక్స్ దోమ ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాధి సోకుతుంది. • 12 రోజుల్లోపు ఎంత మందిని కుడితే వారందరికీ వ్యాప్తి చెందుతుంది.
- ఇవి ఎక్కువగా రాత్రి వేళల్లో తిరుగుతుంటాయి. దీంతో సర్వేలు జరిగినా, చికిత్స అందించాల్సిన వచ్చినా.. ఈ సమయంలోనే నిర్వహిస్తారు.
- నగరంలోని ఆసుపత్రిని వారానికి రెండుసార్లు(మంగళవారం, శుక్రవారం) తెరుస్తారు. 30 నుంచి 50 వరకు ఓపీ నమోదవుతోంది. రెండు జిల్లాలతో పాటు విశాఖ, శ్రీకాకుళం నుంచి బాధితులు వస్తుంటారు.

మలేరియాపై వాస్తవాలు చెప్పండి: మంత్రి

పార్వతీపురం, న్యూస్‌టుడే: మన్యంలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది పనితీరు మెరుగుపడాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ జగదీశ్వరి, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు, పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు విజయచంద్ర, జయకృష్ణ, ఎమ్మెల్సీ విక్రాంత్‌తో కలిసి మాట్లాడారు. మలేరియాపై యంత్రాంగం వాస్తవాలను వెల్లడించడం లేదని, ఇటీవల పాలకొండ నియోజకవర్గంలో ఓ బాలిక మృతిచెందిందని జయకృష్ణ ఆరోపించారు. దీనిపై సమగ్ర నివేదిక తెప్పించాలని కలెక్టర్‌ను అచ్చెన్నాయుడు ఆదేశించారు. నాబార్డు నిధులతో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణాలు నిలిచిపోయాయని, నిధులు దారిమళ్లాయని కొందరు ప్రజాప్రతినిధులు చెప్పగా.. పరిశీలించాలని మంత్రి సూచించారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో వసతులు, తోటపల్లి కాలువల ఆధునికీకరణ పనులపై ఆరా తీశారు. ★ పాడి పరిశ్రమను వృద్ధి చేసేందుకు చిత్తూరు జిల్లా నమూనాను ఇక్కడ అమలు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాన్ని అధికారులు వివరించారు. జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, సబ్‌కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో మంత్రి సంధ్యారాణి, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు, కలెక్టర్ తదితరులు

గూడు కట్టలేక గడ్డ కట్టించారు

కురుపాం మండలంలోని మొండెంఖల్లులో 2023 ఫిబ్రవరిలో అప్పటి వైకాపా ప్రభుత్వం హడావుడిగా రూ.10 కోట్లతో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, వసతి గృహాల నిర్మాణ పనులు ప్రారంభించింది. 2024 మార్చిలో గుత్తేదారులతో పాటు ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆయా పనులు మధ్యలోనే ఆపేశారు. దీంతో రూ.వేలు వెచ్చించి తీసుకొచ్చిన సుమారు 200 సిమెంటు బస్తాలు గడ్డకట్టేశాయి. వందల సంఖ్యలో సిమెంటు ఇటుకలు పాడయ్యాయి. అవినీతి ఆరోపణల నేపథ్యంలో పనులు ఆగాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారి ఎస్.అప్పారావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

దీపం.. దేదీప్యం

గరుగుబిల్లి మండలం తోటపల్లి దేవస్థానం సమీపంలోని నాగావళి నదీ తీరంలో పోలిపాడ్యమి పూజలు, దీపారాధనతో శుక్రవారం వేకువ జామున ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. వేలాది మంది మహిళలు, భక్తులు చేరుకుని నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం అరటి దవ్వలపై కార్తిక దీపాలు విడిచిపెట్టారు. ఆలయ ప్రధాన అర్చకుడు వి.వి.అప్పలాచార్యులు నదికి పంచహారతులిచ్చారు. వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, గరుగుబిల్లి, గ్రామీణం

పూజలందుకుంటున్న వేంకటేశ్వరుడు

తోటపల్లిలోని నాగావళి నదీ తీరంలో దీపాలు వదులుతున్న మహిళలు

రంగురంగుల పంట.. నేలకు సారమంట

వరి కంకులు.. చుట్టూ రసాయనాలు లేకుండా పండించిన పెసలు, ఉలవలు, కందులు, జొన్నలు.. వాటి పక్కనే టమాటా, వంగ తదితర రకాల కూరగాయల మొక్కలు.. ప్రకృతి వ్యవసాయం, నేల సారం గురించి తెలుపుతూ రంగోలీలా రూపొందించిన ఈ దృశ్యం జిల్లా కేంద్రంలో శుక్రవారం చూపరులను ఆకర్షించింది. కొత్తగా ప్రారంభమైన జిల్లా భూసార పరీక్ష కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయ చక్రాన్ని ఇలా తీర్చిదిద్దింది. రైతులు సహజ వ్యవసాయం వైపు దృష్టి పెట్టేలా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్(ఏపీసీఎన్‌ఎఫ్) అవగాహన కల్పిస్తోంది.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం



ఖర్చు లేకుండానే కలెక్టరవుదామా..

సివిల్స్ ఎంతో మంది యువత కల.. సమాజ సేవ, పేదలకు న్యాయం చేయాలనుకున్న వారికి చక్కటి మార్గం. అందుకే లక్షలాది మంది ఈ పరీక్ష రాసేందుకు సిద్ధమవుతుంటారు. సంబంధిత శిక్షణ ఖర్చుతో కూడుకున్నది కావడంతో చాలామంది వెనకడుగు వేస్తారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఉచిత తుర్ఫీదుకు అవకాశం కల్పిస్తోంది.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, అయ్యన్నపేట

ఉచిత శిక్షణకు అవకాశం

ఉమ్మడి జిల్లాలో ఏటా 20 వేల మంది విద్యార్థులు వివిధ డిగ్రీ కోర్సులు పూర్తి చేస్తున్నారు. వీరిలో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన యువత 70 శాతం మంది ఉంటున్నారు. చాలా మందికి సివిల్స్ రాయాలన్న ఆసక్తి ఉన్నా ఆర్థిక కారణాలతో అటువైపు దృష్టి సారించడం లేదు. ఇలాంటి వారు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవచ్చు.

సందేహాలుంటే..?

ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకునేందుకు 94933 43866, 96035 57333, 98668 86844ను సంప్రదించవచ్చు. ఉమ్మడి జిల్లాలోని బీసీ, ఎస్సీ సంక్షేమాధికారుల కార్యాలయాలకు సైతం రావొచ్చని సాధికారత అధికారులు అప్పన్న, జ్యోతిశ్రీ తెలిపారు.

30న అర్హత పరీక్ష..

★ ఈనెల 26లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

★ కుల ధ్రువీకరణ పత్రాలతో ఏపీస్టడీసర్కిల్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి

★ అనంతరం అర్హత పరీక్ష ఉంటుంది

★ ఈనెల 30న అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహిస్తారు

★ అర్హత సాధిస్తే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలోని అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో డిసెంబరు 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి

★ 2025- 26 సంవత్సరానికి 240 మందికి అవకాశం కల్పించనున్నారు

ప్రతి బొట్టు.. మొక్కకు చేరేలా..!

సూక్ష్మ సేద్యానికి ఆధునిక హంగులు

– న్యూస్‌టుడే, రాజాం

'సూక్ష్మ' సేద్యం పథకాన్ని రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆధునికతను జోడించి అమలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు రాయితీని ప్రకటించింది. తక్కువ నీరు, పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా వారిని ముందుకు తీసుకెళ్లనుంది. అయిదెకరాల్లోపు భూములున్న ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీతో పరికరాలు ఇవ్వనుంది. వీటిని చరవాణితో నిర్వహించుకునేలా సాంకేతికతను జోడించింది. వీటికి సైతం సబ్సిడీ దక్కనుంది. దరఖాస్తు చేసుకుంటే సిబ్బంది సర్వే చేసి మంజూరు చేయనున్నారు.

చరవాణితో..

ఇప్పటికే ఆటోమేషన్ ప్రక్రియను తీసుకొచ్చారు. పొలంలోని పరికరాలను చరవాణి నుంచే ఆన్, ఆఫ్ చేసుకోవచ్చు. హెక్టారుకు రూ.40 వేల రాయితీ ఇస్తారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు 55%, ఇతర వర్గాలకు 45% రాయితీ దక్కుతుంది. వీటితో వైర్‌లెస్ స్టార్టర్లు, వాల్వ్(ఆన్/ఆఫ్) ఇతర సెన్సార్లను కొనుక్కోవచ్చని పథకం పీడీ లక్ష్మీనారాయణ తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో ఏపీఎంఐపీ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు.

ఈ ఏడాది.. (ఎకరాల్లో)
లక్ష్యం: 8 వేలు
ఇంత వరకు అనుమతి: 1891
పరికరాల సరఫరా: 550
రైతులు: 624

ఇవి ఉండాలి..

- బ్యాంకు పాస్ పుస్తకం, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్, 1బీ, ఎఫ్ఎంబీ స్కెచ్ నకలు
- సొంత భూమిలో మోటారు, విద్యుత్తు సౌకర్యం
- బావి ఉంటే ఆయిల్ ఇంజిన్ తప్పనిసరి

వీటికి అనుకూలం..

బిందుసేద్యం: పశుగ్రాసం, మామిడి, జీడి, కొబ్బరి, పూల తోటలు, ఉల్లి, ఆయిల్‌పామ్, అరటి, బొప్పాయి, జామ, చెరకు, కూరగాయలు, సపోటా, పత్తి, మిరప, మొక్కజొన్న, మల్బరీ

తుంపర సేద్యం: అపరాలు, ఆకుకూరలు, వేరుసెనగ, నువ్వులు

ఇదిగో రాయితీ..(శాతాల్లో)

◆ అయిదెకరాల లోపు ఎస్సీ, ఎస్టీ వర్గాల రైతులకు: 100 ◆ చిన్న, సన్నకారు: 90 ◆ 5- 10 ఎకరాల్లోపు: 70 ◆ 10 ఎకరాలకు పైబడి: 50 ◆ తుంపర్ల సేద్యమైతే అందరికీ: 50 శాతం

ప్రయోజనాలివీ..

- తక్కువ నీటితో సాగు
- పంట ఉత్పాదకత, ఉత్పత్తి, నాణ్యత పెంపు
- భూగర్భ జలాల పరిరక్షణ ◆ విద్యుత్తు ఆదా
- తగ్గనున్న సాగు, కూలీలు, ఇతర ఖర్చులు
- సాగులోకి ఇసుక భూములు, చదునుగా లేని నేలలు
- మొక్కల వేళ్లకు నేరుగా పోషకాలు, ఎరువుల చేరిక

కలెక్టరేట్‌లో నేడు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

పార్వతీపురం పట్టణం: కలెక్టరేట్‌లో శనివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డీసీహెచ్ఎస్ నాగభూషణరావు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని, కలెక్టరేట్, ఐటీడీఏ, సబ్ కలెక్టరు కార్యాలయాల అధికారులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆదర్శ జిల్లాగా మన్యం

మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎస్సీలపై వేధింపుల కేసులు నమోదు కాని జిల్లాగా మన్యం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ అన్నారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. జిల్లాలో సమర్థులైన అధికారులు ఉండడం వల్లే సామాజికంగా అందరికీ న్యాయం జరుగుతోందన్నారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లిలో 24 మంది దళితులకు చెందిన భూమిని కొందరు తమదిగా చెప్పుకొని అనుభవిస్తున్నారని, వెంటనే పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డిని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి విడుదల చేసిన జీవో నంబరు 19కు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే విజయచంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్లాసు పట్టి.. గేరు మార్చి

- మద్యం మత్తులో చోదకం
- చిక్కితే జరిమానా, వారం జైలు



☛ మద్యం తాగి ఆటో నడుపుతూ జామి పోలీసులకు పట్టుబడిన వేపాడ మండలం ముకుందపురం గ్రామానికి చెందిన ఆటో చోదకుడికి ఏడు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఈనెల 17న ఎస్.కోట కోర్టు తీర్పునిచ్చింది.

☛ మత్తులో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని శివరామరాజుపేట కూడలి వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచగా.. వారం జైలు శిక్ష పడింది.

వీరిద్దరే కాదు.. ఉమ్మడి జిల్లాలో గత 10 రోజుల్లోనే 25 మందికిపైగా పట్టుబడ్డారు. మద్యం, గంజాయి ఇతర వ్యసనాల బారినపడి చోదకంలో చిందేస్తున్నారు. కొందరు అతివేగంగా వెళ్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. పోలీసులు హెచ్చరిస్తున్నా.. జరిమానాలు వేస్తున్నా మారడం లేదు. దీంతో కోర్టులే శిక్షలు విధిస్తున్నాయి. వారం పాటు జైలుకు పంపిస్తున్నాయి. ఇప్పటికే డ్రైవింగ్ లైసెన్సు రద్దు, రూ.10 వేల చలానా అమలవుతోంది.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, నేరవార్తా విభాగం

గత రెండేళ్లలో..

సంవత్సరం	2024	2025 (అక్టోబరు వరకు)
కేసులు	5,853	4,036
జరిమానా	రూ.1.17 కోట్లు	రూ.70.13 లక్షలు

ఆ వయసువారే..

రెండు జిల్లాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మద్యం మత్తు కారణంగానే ఎక్కువగా చోటుచేసుకుంటున్నట్లు పోలీసు శాఖ చెబుతోంది. 30 శాతం ఈ తరహా ఘటనలు నమోదవుతున్నాయని, ఎదురుగా వచ్చే వారిని ఢీకొంటున్నారని చెబుతున్నారు. నిందితుల్లో 16 నుంచి 45 ఏళ్ల వయసు గలవారు ఉన్నట్లు పేర్కొంటున్నారు.

★ విజయనగరంలోని అశోక్ నగర్ సమీపంలో మద్యం మత్తులో కారు నడుపుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తి పాదచారుడ్ని ఢీకొట్టాడు. దీంతో బాధితుడికి రెండు కాళ్లూ విరిగిపోయాయి. అతడికి అయిదుగురు సంతానం. ఇంటిపెద్ద మంచాన పడడంతో వారు బోరుమన్నారు.

★ జమ్ము నారాయణపురం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను బైక్ మీద వెళ్తున్న యువకుడు ఢీకొట్టాడు. తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. మద్యం తాగి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కాసేపటికే మరణించాడు.

ప్రమాదాల బారిన..

★ రామారాయుడు రోడ్డులో ఆరు నెలల కిందట 20 ఏళ్ల యువకుడు, 17 ఏళ్ల బాలుడు మత్తులో స్పోర్ట్స్ బైక్‌పై రయ్‌మంటూ దూసుకెళ్లి.. డివైడర్‌ను ఢీకొన్నారు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

కఠిన చర్యలు..:

'డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. జరిమానాలతో పాటు లైసెన్సులను సస్పెండ్ చేస్తున్నాం. పట్టుబడితే జైలు శిక్ష సైతం తప్పదని హెచ్చరిస్తున్నాం. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నాం' అని ఎస్పీ దామోదర్ తెలిపారు.

(c) eenadu

సొంతింటి కల సాకారం చేసుకోండి

'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో గృహనిర్మాణశాఖాధికారి మురళీమోహన్

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

విజయనగరం అర్బన్, ఉడాకాలనీ, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణానికి ఆశ పడిన చాలా మందికి నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సొంతిల్లు కట్టుకునేందుకు అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. శుక్రవారం వారంతా 'ఈనాడు ఫోన్‌ఇన్' కార్యక్రమం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా గృహనిర్మాణశాఖాధికారి జి. మురళీమోహన్ వారి సందేహాలను నివృత్తి చేశారు.

ఫోన్‌ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారి, డీఈలు ఎం.సత్యనారాయణ, రంగారావు, ఏఈలు వెంకటరావు, విజయకాంత్, రఘు

సమస్య: స్థలంతో ఇల్లు కావాలని మూడు సార్లు దరఖాస్తు చేశాను. ఎటువంటి స్టేటస్ లేదు. ఏమి చేయాలి?

అధికారి: సచివాలయానికెళితే తెలుస్తుంది. ఆధార్, జాయింట్ ఆధార్, బ్యాంకుఖాతా పట్టుకుని వెళ్లి ఇంజినీరింగ్ సహాయకుడికి చెప్పండి.

- రమేష్, గూడెం గ్రామం, గుర్ల మండలం

?: గుంకలాంలో స్థలమిచ్చారు. మూడో ఐచ్ఛికం ఎంచుకున్నాను. ఎప్పుడు కడతారు? **- ఎస్.సూర్య ధనలక్ష్మి, లంకవీధి, విజయనగరం**

●: గత ప్రభుత్వంలో గుత్తేదారునికి ఇచ్చాం. వారు కట్టలేదు. ముఖ్యమంత్రి స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. వేరే గుత్తేదారునికిచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చిన వెంటనే సమాచారమిస్తాం.

స్థలముంది.. ఇల్లిస్తారా?

?: సొంత స్థలముంది. స్థలంలో ఇల్లు కట్టుకోవాలంటే ఏమి చేయాలి? కమ్మలిళ్లు పడిపోయింది? ఎవరిని కలవాలి? **- రవికుమార్, తెర్లాం, - బి.నర్సింహనాయుడు, సంగంవలస, - సీహెచ్.గోవింద, ముంజేరు - డి.జ్యోతి, అలమండ, - పార్వతమ్మ, బురదపాడు, గంట్యాడ మండలం, - సారిక వెంకటరావు, డెంకాడ, - సన్యాసిరావు, రయింద్రాం, బొండపల్లి మండలం, - వెంకటరమణ, దుడ్డికల్లు, గుమ్మలక్ష్మీపురం**

అధికారి: సచివాలయానికెళితే ఇంజినీరింగ్ అసిస్టెంట్ మీ స్థలానికి ఫొటో తీస్తారు. దరఖాస్తు చేయడానికి జాబ్ కార్డు ఉండాలి. లేకపోతే వచ్చిన వెంటనే వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 30వరకే అవకాశముంది.

?: 25 ఏళ్లుగా ఇక్కడ ఇళ్లు కట్టుకుని ఉంటున్నాం. పట్టాలు లేవు. గత ప్రభుత్వం విద్యుత్తు కల్పించి సరిపెట్టింది. ఈ ప్రభుత్వమైనా పట్టాలిచ్చి ఆదుకోవాలి? ఇల్లు మంజూరైనా. పట్టా మాత్రం ఇప్పటికీ ఇవ్వలేదు. ఏం చేయాలి? **-రమణ, నారాయణరావు, శ్యామలరావు, రామృకృష్ణానగర్, విజయనగరం - పైడిరాజు, బుచ్చన్నకోనేరు, విజయనగరం**

● : రెవెన్యూ అధికారి వద్ద పెండింగ్‌లో ఉంది. ఆర్డీవో ఇప్పటికే రెండు సార్లు స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్‌కి లేఖ రాశాం. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాలి. రెవెన్యూ అధికారులను కలవండి.

ఆవాస్ ప్లస్ వర్తిస్తుందా?

?: పునాదులు వేశాం. పైకప్పు వరకు నిర్మాణాలు చేశాం. ఆవాస్ ప్లస్ పథకంలో ఇల్లు మంజూరవుతుందా? ఇందిరమ్మ పథకంలో ఇళ్లు ఇచ్చారు. పునాదులు కట్టాం. ఒక బిల్లు వచ్చింది.

- ఎం.పైడిరాజు, జి.అగ్రహారం, చీపురుపల్లి - గంటా గంగమ్మ, రావివలస, పార్వతీపురం మన్యం జిల్లా

● : శ్లాబ్ వేయకపోతే అవకాశముంది. సచివాలయానికి వెళితే ఇంజినీరింగ్ సహాయకుడు వచ్చి మీ ఇంటి ఫొటో తీస్తారు. ఆధార్, బ్యాంకుఖాతా, జాబ్‌కార్డు పట్టుకెళితే మంజూరు కోసం పెడతారు. పునాదుల వరకు వచ్చిన బిల్లు మొత్తాన్ని డీడీ తీసి జమచేస్తే కొత్త ఇంటికొచ్చే రుణం వర్తిస్తుంది. ఏఈని సంప్రదించండి.

?: ఇల్లు కోసం దరఖాస్తు చేస్తే, నవరత్నాలు పథకంలో స్థలం, ఇల్లు మంజూరైనట్లు వస్తోంది? గత ప్రభుత్వంలో పట్టా మంజూరైనా ఇవ్వలేదు? కొత్తగా దరఖాస్తు తీసుకోవడం లేదు? **- కర్రి వెంకటరమణ, మంగళ వీధి, విజయనగరం, - చిన్నారావు, కొత్తవలస**

●: పట్టా ఇచ్చినట్లు ఆన్‌లైన్‌లో ఉంది. వీఎన్ఆర్ నంబరు వస్తే మీకు పట్టా వచ్చినట్లే. వీఆర్వో దగ్గర ఉండొచ్చు. లేదంటే సోమవారం పీజీఆర్ఎస్‌కు రండి.

పట్టా ఇచ్చారు.. స్థలం చూపలేదు

?:మా సోదరికి జమ్ము ప్రాంతంలో పట్టా ఇచ్చారు. స్థలం చూపించలేదు. సచివాలయాలనికి వెళితే ఇల్లు ఇచ్చినట్లు చూపుతుంది. స్థలమిచ్చినా కట్టుకోవడానికి డీపీఆర్ అవ్వలేదని చెబుతున్నారు. **- సురేష్, విజయనగరం - శేషుకుమార్, విజయనగరం**

●: తహసీల్దారు దగ్గరకెళ్లి తెలుసుకొండి. కొత్త డీపీఆర్‌లో పెట్టుకోండి. ముందు డిమాండ్ సర్వేలో నమోదు చేసుకొండి.

నాణ్యతతోనే సంపత్తికి మద్దతు

న్యూస్‌టుడే- రాజాం

జిల్లా పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జేసీ రాజాంలో తెరిచారు. దీనికి అనుబంధంగా రామభద్రపురం జన్నింగ్ మిల్లులో పత్తి సేకరించేలా ఏర్పాట్లు చేశారు. భారత పత్తి సంస్థ (సీసీఐ) నుంచి పూర్తి మద్దతు ధర క్వింటాకు రూ.8,110 దక్కాలంటే రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నాణ్యతపై దృష్టి పెట్టాలి.

దత్తిరాజేరు మండలంలో ఒక రైతు 80 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశారు. కాయలు పేలిన సమయంలో వర్షాలతో నాణ్యత పడిపోయింది. పంటను విక్రయించేందుకు రాజాం కొనుగోలు కేంద్రానికి కొంత మద్యాగా తీసుకొచ్చారు. దీన్ని పరిశీలించిన కొనుగోలు చేయలేమని తేల్చి చెప్పేశారు. చాలా ఎక్కువ శాతం తేమ ఉంటుంది.. నలుపు, ఎరుపు కాయలతో నాణ్యత కోల్పోవడంతో నిస్సహాయత వ్యక్తమైంది. పంట సమయంలో రాజాం ఫ్యాక్టరీలోని ఒక రైతు 53.10 క్వింటాళ్ల పత్తిని తీసుకొచ్చారు. ఒక శాతం తేమ ఎక్కువగా ఉన్నా.. క్వింటా రూ.7,955కే కొనుగోలు చేశారు.

ఇవీ ప్రమాణాలు

● తేమ శాతం 8 శాతం ఉంటే పూర్తి మద్దతు ధర వస్తుంది. ● ఆపై ఉంటే ధర తగ్గుతుంది. ఇది 12 శాతం వరకే పరిగణనలోనికి తీసుకుంటారు. ● 12 శాతానికి మించితే తీసుకోరు. ● బోల్స్ పూర్తిగా ఎండినవి, చెత్త, ఆకులు, తక్కువ బరువు బోల్స్ తొలగించి శుభ్రం చేసిన పత్తిని తీసుకురావాలి. ● రంగు మారిన, నల్లటి, గులాబీ బోల్స్ ఫంగస్ పడ్డ పత్తిని తీసుకోరు. ● నాణ్యత తేల్చిన తరువాతే మద్దతు ధర నిర్ణయిస్తారు. ● కొనుగోలు చేశాక రైతులకు రోజు వస్తుంది. ● నేరుగా రైతు బ్యాంకు ఖాతాకు నిధులు జమ చేస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి..

రైతులు దళారులను ఆశ్రయించొద్దు. కొనుగోలు కేంద్రంలో పత్తి విక్రయించి లాభాలు పొందాలి. పత్తిలో నాణ్యత ప్రమాణాలు దెబ్బతినకుండా చూసుకోవాలి. - రవికిరణ్, ఏడీ, మార్కెటింగ్‌శాఖ

● జిల్లాలో పత్తి సాగైన మండలాలు: 15 ● విస్తీర్ణం: 6,234 ఎకరాలు ● దిగుబడి అంచనా: 52,980 క్వింటాళ్లు

అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలి

ఎల్.కోట, వేపాడ, ఎస్.కోట: గ్రామాలు అభివృద్ధి పనులు వేగంగా చేపట్టి ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎల్.కోట మండల కేంద్రంలో రూ.14.95 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, వేపాడ మండలంలోని ముకుందపురంలో గెడ్డపై రూ.30 లక్షలతో నిర్మించిన కల్వర్టు ప్రారంభోత్సవాలు, కరకవలసలో రూ.32 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే లలిత కుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నాయకులు రామ్‌ప్రసాద్, డీసీసీబీ ఛైర్మన్ గొంప కృష్ణ, సర్పంచి రామలక్ష్మి, పీఆర్ డీఈఈ స్వామినాయుడు, ఐసీడీఎస్ పీవో ఉమాదేవి పాల్గొన్నారు. ● ఎస్.కోట మండలం శివరామరాజుపేట రహదారి, ఎంఆర్సీ భవనం, ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహానికి శంకుస్థాపన చేశారు.

ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహానికి శంకుస్థాపన పూజలు చేస్తున్న ఎంపీ శ్రీభరత్

అవయవదానంతో మరో ఇద్దరికి పునర్జన్మ

అంబులెన్స్‌లో ఆదినారాయణ అవయవాల తరలింపు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేసి మరో ఇద్దరికి ప్రాణం పోసి ఆదర్శంగా నిలిచిన సంఘటన విజయనగరంలో చోటుచేసుకుంది. పుట్టెడు దుఃఖంలోనూ ఆ కుటుంబ సభ్యులు చూపిన ఔదార్యాన్ని పలువురు అభినందించారు. వైద్యుల వివరాల ప్రకారం.. కేఎల్‌పురానికి చెందిన ఆదినారాయణ(56) ఈనెల 19న బ్రెయిన్ స్ట్రోక్‌తో తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. హెమరేజ్ స్ట్రోక్‌తో బ్రెయిన్ డెడ్ అయినా అతని అవయవాలు పనిచేస్తున్నాయి. వైద్యులు తిరుమల ప్రసాద్, న్యూరోఫిజీషియన్ రెడ్డి సుదీర్‌నాయుడు బాధిత కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. భార్య పైడిరాజు, కుమార్తె అన్నపూర్ణ, కుమారుడు గౌరీశంకర్, ప్రసాద్ అంగీకరించారు. శుక్రవారం ఆసుపత్రిలో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి మృతుడి కార్నియాలు, కిడ్నీలను తీసి అంబులెన్స్ ద్వారా తరలించారు. దీంతో ఇద్దరికి పునర్జన్మ కలిగిందని వైద్యులు తెలిపారు. వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు నివాళి అర్పిస్తూ నినాదాలు చేశారు.

దేదీప్యం! సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో పోలి పాడ్యమి సందర్భంగా ఆలయ అర్చకుడు వేమకోటి సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి, స్వామిని దర్శించుకున్నారు.

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండలం పాల్తేరులో వేగావతి నది ఒడ్డున శుక్రవారం రాత్రి గంగా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అఖండ జ్యోతిని దర్శించుకున్నారు. శివ నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. ఏటా పోలిపాడ్యమి రోజున పార్వతీమల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

అక్కున చేర్చుకో.. అమ్మానాన్న పిలుపు అందుకో..

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అనాథల కోసం ఉందిగా పీఎం కేర్

దత్తతపై అవగాహన కల్పిస్తున్న పిల్లల సంరక్షణ యూనిట్ అధికారులు

అనారోగ్య సమస్యలు.. ప్రమాదాల కారణాలతో బిడ్డలు దూరమై.. చాలా మంది అమ్మా, నాన్న పిలుపునకు నోచుకోవడం లేదు. పిల్లల్లేక.. మనోవేదనకు గురవుతున్న వారికి పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకునే అవకాశం కల్పిస్తోంది ప్రభుత్వం. చాలామందికి దత్తత ప్రక్రియపై అవగాహన లేక మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించి కేసుల్లో చిక్కుకుంటున్నారు. అలాంటి వారి కోసం బాలల శిశు సంరక్షణ, మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'ప్రత్యేక అవసరాలు గల పిల్లల దత్తత'పై జాతీయ అవగాహన మాసాన్ని పండగలా నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

అవగాహన కార్యక్రమాలు ఇలా..

దత్తత మాసోత్సవాలు ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమయ్యాయి. ● ఒకటో తేదీన దత్తత అంశాలపై సమీక్ష. ● 2 నుంచి 4వ తేదీ వరకు దీని ప్రయోజనాలపై అయిదు నిమిషాల షార్టు వీడియోలు రూపొందించడం. ● 6 నుంచి 10 వరకు పిల్లలను గుర్తించడానికి అధికారులు శిశు సంరక్షణ కేంద్రాల సందర్శన. ● 11 నుంచి 13 వరకు ఆ పిల్లలకు కౌన్సెలింగ్, వారి వివరాలను కేరింగ్ పోర్టల్‌లో నమోదు. ● 14న జిల్లాస్థాయిలో బాలల దినోత్సవాల నిర్వహణ. ● 15 నుంచి 19 వరకు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఎంఎస్‌కే, పర్యవేక్షకులు, ఎన్‌జీవోలకు అవగాహన. ● 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాల్లో ప్రత్యేకావసరాల పిల్లల దత్తత, చట్టాలపై అవగాహన కల్పించడం.● 21న క్రెడిల్ బేబీ రిసెప్షన్ కేంద్రాలు, పాయింట్లపై అవగాహన కల్పించడం. ● 22, 23ల్లో సీసీఐ పిల్లలకు చట్టపరమైన దత్తత, పాస్టర్ కేర్, పాస్టర్ దత్తత ప్రయోజనాలపై కౌన్సెలింగ్. ● 24న దత్తత తీసుకోవాలనుకునే తల్లిదండ్రులు, అధికారులకు చట్టంపై వివరించడం. ● 29, 30ల్లో దత్తతపై అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృత ప్రచారం.

// ప్రాజెక్టుల పరిధిలో..

జిల్లాలోని 11 ప్రాజెక్టు పరిధిలో ఉన్న సీడీపీవోల సమక్షంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఎన్‌జీవో సంస్థలు, శిశు సంరక్షణ, అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంఎస్‌కే కార్యాలయాల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు, స్వయం సహాయక బృందాల సభ్యుల మధ్య చట్టపరంగా ఎలా దత్తత తీసుకోవాలో చెబుతున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, పోలీసు స్టేషన్, బస్టాండుల్లో సిబ్బందికి కూడా వివరిస్తున్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నారు.

ఆసక్తి చూపుతున్నారు.

జాతీయ దత్తత కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలను సందర్శించినపుడు ప్రజలు సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. పిల్లల్లేని తల్లిదండ్రులు చట్టాలపై వింటున్నారు. అవగాహన కార్యక్రమాలకు విశేషస్పందన వస్తోంది. ఆసక్తి ఉన్నవారు ప్రభుత్వ అధికారులను సంప్రదించాలి. **- బీహెచ్.లక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి, విజయనగరం**

వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న డీపీటీవో వరలక్ష్మి తదితరులు

అయ్యన్నపేట న్యూస్‌టుడే: విజయనగరం నుంచి వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారిణి జి.వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం విజయనగరంలో సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. పూర్తి సౌకర్యాలు కలిగిన సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు బయలుదేరి.. సోమవారం ఉదయం 5 గంటలకు తిరిగి నగరానికి చేరకుంటుందన్నారు. టిక్కెట్ ధర రూ.1970గా నిర్ణయించామని, వివరాలకు 99592 25620, 73829 24103ను సంప్రదించాలన్నారు. డిపో ప్రబంధకుడు జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రబంధకురాలు కె. సుమిత్రి తదితరులు పాల్గొన్నారు.

'ఆ ప్రాజెక్ట్ గిరిపుత్రులకు అవరోధం'

ఈనాడు, పార్వతీపురం మన్యం: మక్కువ మండలం దుగ్గేరు పరిధిలో చింతా గ్రీన్ ఎనర్జీ కంపెనీకి 2000 మెగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతి వెనక్కి తీసుకోవాలని పూర్వ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి ఈఏఎస్ శర్మ డిమాండు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు శుక్రవారం రాసిన లేఖను విడుదల చేశారు. పీసా, అటవీ హక్కుల చట్టాలకు విరుద్ధమని, గిరిజనుల సంక్షేమానికి అవరోధమన్నారు. పనసభద్ర పంచాయతీకి పీసా చట్టం వర్తిస్తుందన్నారు. సుప్రీంకోర్టు సమత కేసులో తీర్పు ప్రకారం వనరులు ప్రైవేటు కంపెనీలకు ఇవ్వకూడదన్నారు.

ట్రాక్టర్, బైకు ఢీ: మహిళ మృతి

జగదాంబ (పాత చిత్రం)

రాజాం, న్యూస్‌టుడే: ఇసుక ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన రాజాం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఎంజేవలసకు చెందిన కొయ్యాన జగదాంబ(44) స్వయం శక్తి నిర్వాహకురాలు. బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు శుక్రవారం రాజాంలోని ఒక బ్యాంకుకు వచ్చి తిరిగెళ్తుండగా తమ గ్రామానికి చెందిన, అదే బ్యాంకులో పనిచేస్తున్న రామారావు ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరడంతో ఈమె లిఫ్ట్ అడిగి ఎక్కారు. మెనుబాక వద్ద వెనుక నుంచి వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీకొంది. ఆమె ఘటనాస్థలిలోనే మృతిచెందారు. రామారావుకు తీవ్ర గాయాలవడంతో రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమెకు భర్త లక్ష్మినారాయణ, ముగ్గురు పిల్లలు. వారిలో ఒకరు దివ్యాంగుడు. ఇంటికి వచ్చేస్తున్నానని చెప్పిన నిమిషాల్లోనే విగత జీవిగా పడి ఉన్న భార్యను చూసి భర్త రోదించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. సీఐ కె.అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి?

విజయనగరం పట్టణం: రింగ్‌రోడ్‌లో ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. దీని వెనుక ప్రేమ వ్యవహారం కారణమని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఎలాంటి పోలీసు కేసు నమోదు కాలేదు.

పాము కాటుకు రైతు మృతి

జామి, న్యూస్‌టుడే: పాముకాటుతో రైతు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై వీరజనార్దన్ వివరాల మేరకు.. జామి గ్రామానికి చెందిన గొర్లె ఎర్నాయుడు(40) శుక్రవారం గొర్లె వారి కళాలు వద్ద వరి పనలు మోపులు కడుతుండగా పాము కాటువేసింది. అపస్మారకస్థితి లోకి వెళ్లిపోవడంతో జామి పీహెచ్‌సీకి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య నారితల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బాలింత మరణంపై దర్యాప్తు

వివరాలు సేకరిస్తున్న డీసీహెచ్ఎస్, ఐసీడీఎస్ పీడీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని పెదదేవాంగులవీధికి చెందిన బాలింత కరగాన పావని ఈ ఏడాది జూన్‌లో చికిత్స పొందుతూ మృతిచెందడంపై డీసీహెచ్ఎస్ పద్మశ్రీ, ఐసీడీఎస్ పీడీ విమలారాణి శుక్రవారం విచారణ చేపట్టారు. పావని మేలో ప్రసవించారు. బిడ్డ 3.750 కిలోల బరువుతో పుట్టింది. ప్రసవం తర్వాత ఆమె అనారోగ్యానికి గురవ్వడంతో స్థానిక సీహెచ్‌సీలో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. ఏ కారణంతో మరణించిందనే విషయంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించారు. ఇందిరమ్మకాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యాధికారి సాయికుమార్‌తో మాట్లాడారు. పెదదేవాంగులవీధి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం సక్రమంగా ఇచ్చారా.. లేదా. . అన్నది దస్త్రాలు పరిశీలించారు. పీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలు తాళలేక ఆత్మహత్య

అప్పారావు (పాతచిత్రం)

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై వి.బాలాజీరావు వివరాల మేరకు.. రంగరాయపురం సమీప మార్లాపల్లికి చెందిన బత్తిన అప్పారావు (59) గత కొన్నాళ్లుగా పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బాధ భరించలేక శుక్రవారం రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కిరండోల్ నుంచి విశాఖ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఆయనకు భార్య రమణమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం తరలించామని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేర పూరిత హత్యగా కేసు నమోదు

మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

గరివిడి, న్యూస్‌టుడే: అతి వేగం.. నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైన వ్యాన్ డ్రైవర్ పి.మహేష్‌పై సెక్షన్ 105 బీఎన్ఎస్ (హత్యకు సమానం కాని నేరపూరిత హత్య) కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు తెలిపారు. ఈ నెల 19న రాజాం పట్టణానికి చెందిన జమ్మన వెంకటరమణ, సిరుగుడు హరీష్ ద్విచక్ర వాహనంపై చీపురుపల్లి వస్తుండగా బీజే పాలెం సమీపంలో వ్యాన్ బలంగా ఢీకొనడంతో వెంకటరమణ మృతి చెందగా హరీష్ గాయపడ్డాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ మహేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చీపురుపల్లి సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావు ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	123	216	226

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఉడా కాలనీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నగర సంకీర్తన, అనంతరం నవజీవన సొసైటీలో పేద విద్యార్థులకు వస్త్రాలు అందజేశారు. బొబ్బాదిపేటలో సూర్యనగర్‌లో ఉన్న సంకల్ప మందిరంలో సామూహిక వ్రతాలు చేశారు. సాయంత్రం బాల వికాస్ విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

మాతృశిశు మరణాలపై ఏం చేస్తున్నారు?

వైద్యారోగ్యశాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

మిషన్ వాత్సల్య కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో మాతృ, శిశు మరణాలపై కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎంపీసీడీఎస్ఆర్ కమిటీ సమావేశంలో ఆయన వైద్యఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ అధికారులతో సమీక్షించారు. కొన్ని మరణాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం ఉందన్నారు. వీటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మరణాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

పక్షి ప్రమాద రహితంగా విమానాశ్రయం

భోగాపురం విమానాశ్రయాన్ని పక్షి ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. తన ఛాంబర్లో నిర్వహించిన ఏరోడ్రోమ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ పర్యావరణ భద్రత, నిర్వహణలో ఆదర్శంగా ఉండాలన్నారు. ● అనంతరం మిషన్ వాత్సల్య కమిటీ సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉన్న పాఠశాలల్లో ఇప్పటివరకు 350 మంది విద్యార్థులు బడి మానేశారని, వారి వివరాలు సేకరించాలని డీఈవో యు. మాణిక్యం నాయుడికి ఆదేశించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్ సమక్షంలో పిల్లలు లేని దంపతులకు ఒక శిశువును అధికారికంగా దత్తత స్వీకారం చేశారు. ● గ్రామాల్లో ఓడీఎఫ్ ప్లస్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేసి, పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చెడును తొక్కేద్దాం.. ఆరోగ్యం కాపాడుకుందాం

సైకిల్ యాత్రలో సీఐ షణ్ముఖరావు, ఎస్సై ప్రసాదరావు తదితరులు

కొత్తవలస, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని, వాటికి దూరంగా ఉండాలని డీఎస్పీ గోవిందరావు అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు 'అభ్యుదయం' పేరుతో పోలీసులు చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం జిల్లాకు చేరుకుంది. శుక్రవారం కొత్తవలసలో సీఐ షణ్ముఖరావుతో కలిసి డీఎస్పీ ప్రారంభించారు. కోలాటం, తీన్‌మార్, డీజేతో కొనసాగింది. పదిరోజుల క్రితం పాయకరావుపేటలో హోంమంత్రి అనిత ఈ యాత్రను ప్రారంభించారన్నారు. దీనిద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. 25 రోజుల పాటు 650 కిలోమీటర్లు ఈ యాత్ర చేస్తున్నట్లు యాత్రికులు చెప్పారు. ఎస్సైలు ప్రసాదరావు, జోగారావు, ఎంఈవో-2 జి. శ్రీదేవి, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

PLOT FOR SALE

Global IT Economy Future City Bhogapuram. VMRDA & RERA Approved Open Plots for sale. Cont: 8639765271.

High Way facing 261Sq.Y site (VMRDA approved) Akshaya Nagar in Nelivada Vill., Bondapalli Mdl, VZM for sale ✆ 9676743732.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

VZM నీళ్ళట్యాంక్ & MIMS ఊటగెడ్డ దగ్గర 200 గజముల Bits '2' కలవు. Contact: 7416816888.

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ సైట్ ఫర్ సేల్ వీరమట్టం-నడుకూరు మధ్యలో స్టేట్ హైవేకి ఆనుకొని తూర్పు పడమరలకు 28 అడుగులు, ఉత్తర దక్షిణలకు 105 అడుగులు గల కమర్షియల్ సైట్ అమ్మకమునకు కలదు. సం: 9441072840, 7569401085.

TO LET

COMMERCIAL

Ground floor 3600 Sft building near MR College suitable for clinics, Hospitals and Office spaces Ph:9000773333.

JOBS

Wanted Telecallers & Managers for Reputed Company, M/F. Work at Kottavalasa & Chipurupalli, Sal: 10 to 15K. ✆ 7893465656.

లలిత హోండా 2 వీలర్ షోరూమ్స్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. * బ్రాంచ్ మేనేజర్స్ - కొత్తూరు, పాలకొండ * కంప్యూటర్ ఆపరేటర్(M) - శ్రీకాకుళం బ్రాంచ్‌ల కొరకు ✆9492770556, 8498884111.

SECURITY GUARDS

కాకినాడ ఏరియాలో ఒంటిమామిడి ప్రాంతం ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం భోజనం+ వసతి కలదు. డ్యూటీ: 8 గం॥ జీతం: 18,500/- 26 రో॥ ✆ 8374164245, 7893197794.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

ఉపన్యాసం ఇచ్చారు.. ప్రశంస పొందారు

సాలూరు పట్టణంలోని జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.గీతిక (పదోతరగతి) ప్రథమ, వి.వర్షిణి (తొమ్మిదో తరగతి) ద్వితీయ, పి.మీనాక్షి (ఎనిమిదో తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఉపాధ్యాయులు కె.స్వప్న, నిర్మల ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, సాలూరు

రైతులు కేంద్రాన్ని సద్వినియోగించుకోవాలి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: భూసార పరీక్ష ఫలితాలను ఆధారంగా రైతులకు తెలియజేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శుక్రవారం మార్కెట్ యార్డులో జిల్లా భూసార పరీక్ష కేంద్రాన్ని మంత్రి జి.సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం పరికరాలు, వాటి పనితీరును మంత్రులు తెలుసుకున్నారు. జిల్లా రైతులకు ఇది ఎంతో ఉపయుక్తమని, సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్టాళ్లను పరిశీలించారు. ఎమ్మెల్యేలు విజయచంద్ర, జగదీశ్వరి, జయకృష్ణ, కలెక్టరు ప్రభాకరరెడ్డి, జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి, ఉప కలెక్టరు వైశాలి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి తదితరులు

బాధితులకు న్యాయం చేస్తాం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. శుక్రవారం పార్వతీపురం మండలంలోని పెద బొండపల్లి సమీపంలో వివాదాస్పద భూములను కమిషన్ బృందంతో కలిసి పరిశీలించారు. భూములు తమవి అంటున్న ఎస్సీ రైతులు, కాదు తమవి అంటున్న యజమానులతో మాట్లాడారు. దీనిపై న్యాయస్థానంలో కేసు పెట్టామని, తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని యజమానులు చెప్పారు. ఇరువర్గాల వద్ద ఉన్న ఆధారాలు జిల్లా రెవెన్యూ అధికారులకు అందించాలని ఆయన సూచించారు. ఎంపీడీవో సత్యం, తహసీల్దారు ఎం.సురేష్, గ్రామీణ సీఐ రంగనాథం, ఎస్సై సంతోషి తదితరులు పాల్గొన్నారు. ★ తిరిగి వెళ్లే మార్గంలో బంగారమ్మ గ్రామం వద్ద మహిళలు ఏర్పాటు చేసిన వన భోజన కార్యక్రమంలో జవహర్ పాల్గొని, వారితో కాసేపు ముచ్చటించారు. ★ అడ్డాపుశీల కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ఆయన శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ★ సీతానగరం: జోగింపేట అంబేడ్కర్ గురుకులాన్ని జవహర్ సందర్శించారు. సౌకర్యాలు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే విజయచంద్ర, నాయకులు ఉన్నారు.

వివాదాస్పద భూముల వివరాలు చూస్తున్న జవహర్

మీతో మేము.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? సర్పిపురం కాపు వీధి శ్మశానానికి దారి లేదు. జిరాయితీ రైల్వే గేట్ తెరుచుకోవడం లేదు. - నారాయణ, స్థానికుడు ★ చర్యలు తీసుకుంటాం. - పాపారావు, ఉప ఎంపీడీవో – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? వెంగమాంబగూడలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఊరగూడకు వెళ్లి తెచ్చుకుంటున్నాం. - రవి ★ చర్యలు తీసుకుంటాం. - వేణుగోపాల్, జేఈ – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? గొట్టివలసలో విద్యుత్తు సరఫరా హెచ్చుతగ్గులతో గృహోపకరణాలు పాడవుతున్నాయి. - బి.బుజ్జి, గొట్టివలస ★ అదనపు నియంత్రిక మంజూరైంది, ఏర్పాటు చేస్తాం. - శ్రీనివాసరావు, విద్యుత్తుశాఖ ఏఈ – న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

? దిమ్మిడిజోలలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - గ్రామస్థులు ★ శుభ్రం చేయిస్తాం. - కృష్ణారావు, ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, భామిని

అవగాహన ర్యాలీ.. జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మరుగుదొడ్లను ప్రతి ఒక్కరు వినియోగించాలని, సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా గవరంపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జేఈ భరత్‌చంద్ర, కార్యదర్శి మోహన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళిక విభాగంలో ప్రైవేటు హవా!

నిర్మాణదారుల నుంచి అక్రమ వసూళ్లు

నగర పంచాయతీ కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం

– న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

పాలకొండ నగర పంచాయతీ పట్టణ ప్రణాళికా విభాగంలో ప్రైవేటు వ్యక్తుల హవా నడుస్తోంది. వీరు నిర్మాణదారుల నుంచి అధిక మొత్తంలో అక్రమంగా నగదు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ పూర్తిస్థాయిలో పట్టణ ప్రణాళిక అధికారి లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో దందా పెచ్చుమీరుతోంది. ఇకనైనా దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఇన్‌ఛార్జే దిక్కు కావడంతో..

పట్టణ ప్రణాళిక విభాగంలో మున్సిపల్ నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన వ్యక్తులు మాత్రమే నిర్మాణ అనుమతులకు ప్లాన్‌లు రూపొందించాలి. నిర్మాణానికి సంబంధించి డిజైన్‌లు వేసి ఇంటి యజమానులకు అందించాలి. వాటిని పరిశీలించి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అనుమతులు మంజూరు చేస్తారు. పూర్తిస్థాయి అధికారి లేక ప్రైవేటు వ్యక్తులే ఈ తంతు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతానికి శ్రీకాకుళానికి చెందిన అధికారి ఇక్కడ ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వారానికి మూడురోజులు ఇక్కడికి వస్తుంటారు. దీంతో ప్రైవేటు వ్యక్తుల ఆగడాలు సాగుతున్నాయి.

ప్రజలకు అవగాహన లేక..

50 స్క్వేర్ మీటర్ల కంటే తక్కువ ఉంటే రూపాయికే నిర్మాణ అనుమతులు అందించాలి. అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో కట్టడం చేపడితే పట్టణ ప్రణాళిక అధికారులకు నేరుగా ఆన్‌లైన్‌లోనే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రజలకు ఈ విధానంపై అవగాహన లేకపోవడంతో ఎల్‌టీపీలపైనే ఆధారపడుతున్నారు. ఇదే అదునుగా వీరు ఒక్కో అనుమతికి రూ.5వేల నుంచి రూ.10వేలు వరకు అదనంగా వసూలు చేస్తూ ప్రజలను నిలువునా దోచేస్తున్నారు.

వేరే వ్యక్తి లాగిన్‌తో..

పాలకొండలో లైసెన్స్ పొందిన ఎల్‌టీపీలు ఇద్దరు ఉండగా, ఒకరు గతంలో తప్పుడు ప్లాన్‌లు రూపొందించారు. దీంతో తాత్కాలికంగా అతని లైసెన్స్ రద్దు చేశారు. ఇప్పుడు ఒక్కరే కొనసాగుతున్నారు. నిబంధనల ప్రకారం రద్దు చేసిన వ్యక్తి డిజైన్‌లు, నిర్మాణ అనుమతులు రూపొందించేందుకు అవకాశం ఉండదు. దీంతో మరో వ్యక్తి లాగిన్‌తో ఈయన చేస్తున్నారు. అధికారులకు తెలిసినా పట్టనట్లు ఉంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. నేరుగా కార్యాలయంలోనే పనులు చేస్తుంటారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

మా దృష్టికి వచ్చింది

పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి లైసెన్స్ నిలుపుదల చేసిన వ్యక్తి వేరే ఎల్‌టీపీ లాగిన్ నుంచి అనుమతులు కోరుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. నిర్మాణదారులు అదనపు మొత్తాలు ఇవ్వొద్దు. అడిగితే ఫిర్యాదు చేయవచ్చు. – రత్నరాజ్, కమిషనర్, పాలకొండ

ఐటీడీఏకు 35 అర్జీలు

సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ఇన్‌ఛార్జి సహాయ ప్రాజెక్టు అధికారి ఎస్.వి.గణేష్, డీడీ ఎం.అన్నపూర్ణ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 35 అర్జీలు అందించారు. వాహనాలు, పౌల్ట్రీ యూనిట్, రుణాలు, నాటుకోళ్ల ఫారం, రోడ్లు, ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలని పలువురు వినతులు అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, ఏపీడీ శ్రీ హరిరావు, జీసీసీ మేనేజర్ దాసరి కృష్ణ, డీఈ నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షా.. అనేది వీరేనండీ

స్టూడెంట్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26న అమరావతిలో జరగనున్న రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీకి విద్యార్థుల ఎంపిక పూర్తయింది. పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గాల నుంచి డి.జయంతి(బలిజిపేట- కేజీబీవీ), డి.దినేష్(గరుగుబిల్లి), ఎల్.సౌమ్య(మక్కువ), జి.నిహారిక(ఎం.సింగుపురం) జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విద్యాశాఖాధికారులు వీరికి సూచనలు చేశారు. వీరికి ఈనెల 24న రిజిస్ట్రేషన్, 25న రాష్ట్ర శాసనసభ నియమావళిపై శిక్షణ ఉంటుంది. 26న అసెంబ్లీ నిర్వహిస్తారని విద్యాశాఖ ప్రతినిధి బి.జోగినాయుడు తెలిపారు.

పగిలిన పలకలు.. పాదచారుల తిప్పలు

పట్టణానికి కీలకమైన రైల్వే పైవంతెన మరమ్మతులు కోరుతోంది. పలుచోట్ల గోతులు ఏర్పడ్డాయి. నడిచే మార్గంలో ఎక్కడికక్కడ పలకలు విరిగిపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం ఇస్తోంది. చీకటి పడితే పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా కొత్త సిమెంటు పలకలు ఏర్పాటు చేస్తామని, గోతులు పూడ్చుతామని ర.భ శాఖ ఏఈ రాజేంద్ర తెలిపారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

నిధులున్నా.. పనులు కావట్లే!

వీరఘట్టం మండల వనరుల కేంద్రం నూతన భవనం నిర్మాణం ఆదిలోనే ఆగిపోయింది. సుమారు రూ.53 లక్షలు మంజూరు కాగా శిథిల భవనాన్ని కూల్చి.. ఆ స్థలంలో నూతన భవనం నిర్మించేందుకు కొలతలు తీశారు. ఆ తర్వాత స్థానికులు పలు అభ్యంతరాలు చెప్పడంతో మిన్నకుండిపోయారు. దీనిపై ఏఈ వి.రామకృష్ణ మాట్లాడుతూ.. భవన నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని, దీనిపై ఉన్నత అధికారులతో మాట్లాడుతామని చెప్పారు.

– న్యూస్‌టుడే, వీరఘట్టం

నిరీక్షణకు నీడ కరవు

కురుపాం, గుమ్మలక్ష్మీపురం ప్రధాన రహదారి మూలిగూడ కూడలిలో బస్సు షెల్టరు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు రహదారుల కూడలిలో నిత్యం వాహనాల కోసం ప్రజలు వేచి చూస్తుంటారు. నిరీక్షణకు భవనం లేకపోవడంతో చెట్టు నీడే దిక్కవుతోంది. వర్షాకాలం, వేసవి వస్తే ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు. చర్యలు చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

పునాదులకే పరిమితం..!

కురుపాం మండలంలోని గుజ్జువాయి గ్రామంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడులో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం ప్రారంభించారు. మూడేళ్లు అవుతున్నా ఇంకా పునాదుల స్థాయి దాటలేదు. బిల్లుల సమస్యతో గుత్తేదారు పనులు ఆపేశారు. ఎండ, గాలికి ఉన్న నిర్మాణం, ఇనుప ఊచలు దెబ్బతింటున్నాయి. పనుల విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంఈవో సత్యనారాయణ 'న్యూస్‌టుడే'తో అన్నారు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

ఉచితంగా 182 సైకిళ్ల పంపిణీ

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట, కొత్తవలస, పాంచాలి ఉన్నత పాఠశాలలు, పాచిపెంట ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న 182 మంది బాలికలకు విశాఖ, రాయపూర్ హరిత రహదారి నిర్మాణ సంస్థ హెచ్‌జీ ఇన్‌ఫ్రా కంపెనీ రూ.7 లక్షలు విలువైన సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం పంపిణీ కార్యక్రమం జరిగింది. జాతీయ రహదారి పీడీ రోహిత్‌కుమార్, హెచ్‌జీ సీఎండీ రాజశేఖర్, హెచ్‌జీ ఇన్‌ఫ్రా సీనియర్ ప్రబంధకులు ఎ.రవికుమార్, ఎం.శ్రీను, ప్రిన్సిపల్ ఝాన్సీ, ఎంఈవో సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలిపాడ్యమి.. పాపహారిణి

గళావల్లి శ్రీ కామలింగేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకాలు

కార్తిక మాసం ముగింపు సందర్భంగా శుక్రవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పోలి పాడ్యమి సందర్భంగా మహిళలు తెప్ప దీపాలను వెలిగించి చెరువులు, నదులు, కోనేర్లలో విడిచిపెట్టారు. ఆత్మీయులతో కలిసి వన భోజనాలు చేశారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, సీతానగరం, బలిజిపేట, పాలకొండ, గ్రామీణం

ప్రత్యేక అలంకరణలో పార్వతీపురం ఉమారామలింగేశ్వరుడు

పాలకొండ: పూజలందుకున్న నక్కలపేట మృత్యుంజయేశ్వరుడు



పాలకొండ సాయినగర్‌లో శివపార్వతులకు పూజలు

అయ్యప్పను తాకిన రవి కిరణాలు

నర్సిపురం అయ్యప్ప కోవెలలో శుక్రవారం ఉదయం స్వామి విగ్రహాన్ని సూర్య కిరణాలు తాకాయి. ఏటా ఈ సమయంలో ఇలా భానుడి వెలుగులు గర్భగుడి లోపలికి చేరుతాయని పంతులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండలోని సాహితీసుధ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక వ్యాపారి బోగాది సీతయ్య కుటుంబసభ్యులు పాలకొండ వెంకటరాయుడు కోనేరు గట్టు వద్ద ఉన్న 154 మంది వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. సభ్యులు ప్రసాద్, బుజ్జి, కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: చినకుదమలో బుధవారం సాయంత్రం అగ్నికి ఆహుతైన చెరకు తోటను ఎమ్మెల్యే జగదీశ్వరి శుక్రవారం పరిశీలించి బాధిత రైతులను పరామర్శించారు. న్యాయం చేస్తామని చెప్పారు. నాయకులు బి.రామకృష్ణ, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు సర్వే తనిఖీ

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మెట్ట వీధిలో ప్రభుత్వ వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి ఆధ్వర్యంలో జరుగుతున్న కుష్ఠు ఇంటింటి సర్వేను జిల్లా కుష్ఠు అధికారి వినోద్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. వైద్యుడు కౌశిక్, డీఎస్వో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తుకు అంతరాయం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్తవలస, జీడీపేట 11కేవీ ఫీడర్ నుంచి కొత్త హెచ్‌టీ లైను పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఈఈ కె.గోపాలరావు నాయుడు తెలిపారు.

పింఛను పెంచాలని నిరసన

సీతానగరం, న్యూస్‌టుడే: లచ్చయ్యపేట ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారం విశ్రాంత కార్మికుల పింఛను మొత్తాన్ని రూ.9 వేలకు పెంచాలని కోరుతూ తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దారు ప్రసన్న కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు.

క్లాప్‌మిత్రలే కీలకం

సీతానగరం, న్యూస్‌టుడే: గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలంటే క్లాప్‌మిత్రల సేవలే కీలకమని డీఎల్‌పీవో నాగభూషణరావు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన 35 గ్రామ పంచాయతీల క్లాప్‌మిత్రల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా చినభోగిలలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.

డిపో మార్చండి సారూ..

కొమరాడ, న్యూస్‌టుడే: కుంతేసు పంచాయతీకి కొండశిఖరాన జొప్పంగి ఉంది. ఈ గ్రామస్థులు సరకుల కోసం 30 కి.మీ దూరంలోని ఎండభద్ర డీఆర్ డిపో వద్దకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో తమ కార్డులను పెదశాఖ డిపోకు అనుసంధానం చేయాలని, కొంత భారం తగ్గుతుందని గ్రామస్థులు శుక్రవారం సీఎస్‌డీటీ పకీరుకు వినతిపత్రాన్ని అందించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: భద్రగిరి పీటీజీ బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల విజయనగరంలో నిర్వహించిన పోటీల్లో ఎన్.మాధురి 800 మీటర్ల పరుగు, బి.ప్రణిత 100, 400 మీటర్లు, టి.ఇందిర 200 మీటర్లు, ఎం.గీత డిస్కస్‌త్రోలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈనెల 23 నుంచి 25 వరకు పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొననున్నారు.

హాకీ పోటీలకు పయనం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కొత్తగూడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఆరిక సుధీర్‌కుమార్, ఆరిక నవీన్‌కుమార్, అశ్వంత్, బిడ్డిక మహేష్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లా చంద్రగిరిలో ఈనెల 22 నుంచి 24 వరకు నిర్వహించనున్న పోటీలకు శుక్రవారం పయనమయ్యారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కార్యదర్శులతో కలిసి శుక్రవారం దుకాణాలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ గ్లాసులు, కంచాలు విక్రయిస్తున్న వారికి అపరాధ రుసుము రూ.6,500 విధించారు. వ్యర్థాలను రహదారిపై వేస్తున్న వారిని హెచ్చరించారు.

మహిళ చీరకు నిప్పు..

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తోటపల్లి వద్ద నాగావళి నదిలో శుక్రవారం ఉదయం కార్తిక దీపాలు వదులుతున్న క్రమంలో ఓ మహిళ చీరకు నిప్పు అంటుకుంది. పోలీసులు అప్రమత్తమై మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. దుర్గాదేవి గుడి వద్ద మహిళలు అధికంగా చేరడంతో స్వల్ప తోపులాట జరిగింది. ఈ క్రమంలో మహిళ చీరకు దీపం అంటుకుంది. పోలీసులు గుడి చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తజనాన్ని నియంత్రించారు. ఇటీవల వర్షాలకు నది తీరంలో భారీగా బంకమట్టి చేరడంతో భక్తులు నడిచేందుకు ఇబ్బందులు పడ్డారు.

రెండు రోజులు.. రూ.1.10 లక్షలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలంలోని వివిధ గ్రామాల వద్ద గురు, శుక్రవారాల్లో నమోదు చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 11 మంది నుంచి రూ.1.10 లక్షలు అపరాధ రుసుమును సాలూరు ఫస్ట్ క్లాస్‌మెజిస్ట్రేట్ ముందు కట్టించినట్టు ఎస్సై నర్సింహరావు తెలిపారు.

కుంకీలను రప్పించేందుకు ఏర్పాట్లు

పార్వతీపురం, న్యూస్‌టుడే: రైతులకు ఆర్థికంగా సహకారం అందించినంత మాత్రాన మేలు జరగదని, వారికి దిశానిర్దేశం చేసినపుడే సత్ఫలితాలు సాధిస్తారని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సోమవారం (డిసెంబరు 3) నుంచి శనివారం వరకు ఐదు రోజులపాటు ఆర్‌ఎస్‌కేల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వర్షాలతో రంగుమారిన ధాన్యం వస్తే సానుకూలంగా స్పందించాలని మిల్లర్లకు సూచించారు. జిల్లాలో ఇప్పటికే రెండు పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, మూడో కేంద్రం త్వరలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. జిల్లాకు జనవరి 26న కుంకీలను రప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించామని తెలిపారు. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఎమ్మెల్యేలంతా కలిసి లేఖ రాస్తామని వెల్లడించారు. వెనుకబడిన ప్రాంతాల్లో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడంలేదనే విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి ఇటీవల తీసుకెళ్లామని పేర్కొన్నారు. మంత్రి సంధ్యారాణి, కలెక్టరు ప్రభాకరరెడ్డి, విప్ జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతుల అందజేత.. సాలూరు, గ్రామీణం: కొదమ పంచాయతీ లొద్ద జలపాతం నుంచి చింతామల గ్రామానికి రోడ్డు నిర్మించాలని కోరుతూ గిరిజనులు మంత్రి సంధ్యారాణికి సాలూరులో వినతి పత్రం సమర్పించారు. ★ గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్న సీహెచ్‌డబ్ల్యూవోలను ఆశా కార్యకర్తలుగా మార్పు చేయాలని, తమ సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆశావర్కర్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సంధ్యారాణికి వినతిపత్రం అందించారు.

బాధ్యతల స్వీకరణ

అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు

పార్వతీపురం పట్టణం, పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: జిల్లా అదనపు ఎస్పీగా ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడ నుంచి బదిలీపై వచ్చారు. అందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ★ పార్వతీపురం నూతన కమిషనరుగా కె.కిషోర్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

కిషోర్‌కుమార్‌ను అభినందిస్తున్న పుర ఉద్యోగులు

స్వచ్ఛతే లక్ష్యంగా సేవలు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణాన్ని స్వచ్ఛంగా మార్చడమే లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలోని సభ్యులంతా సేవలందించాలని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎల్.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పుర కౌన్సిల్ హాలులో మెప్మా ఆర్పీలకు పారిశుద్ధ్య నిర్వహణతోపాటు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. బాధ్యతగా పని చేయాలని సూచించారు. పుర కమిషనర్ రత్నకుమార్, పారిశుద్ధ్య అధికారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు శిక్షణ ఇస్తున్న వెంకటేశ్వరరావు

హరిత రాయబారులపై నిర్లక్ష్యం తగదు

పాలకొండ, పార్వతీపురం గ్రామీణం, జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: హరిత రాయబారులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం తగదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రమణారావు అన్నారు. పాలకొండ మండలం తంపటాపల్లిలో ఆందోళన చేపట్టారు. ★ హరిత రాయబారుల సమస్యలు పరిష్కరించాలంటూ సిటు జిల్లా కోశాధికారి జీవీ రమణ ఆధ్వర్యంలో పార్వతీపురం ఏవో మూర్తికి వినతి పత్రాన్ని అందించారు. ★ జియ్యమ్మవలసలో ఎంపీడీవో కె.ధర్మారావుకు వినతి పత్రం సమర్పించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యలు తెలియజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కె.గంగునాయుడు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పాలకొండలో ఆందోళన

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుశాంత్ జనా, వైస్ ప్రిన్సిపల్ వి.ప్రభాకరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదల, కృషితో లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు రవికిరణ్‌కుమార్, ఫణికుమారి, మంజుల, లలితకుమారి, నరేష్, విజయలక్ష్మి, రమేష్, రామకృష్ణ, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల నృత్యం

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబర్ 2025, శనివారం), రేపు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

పోలి పాడ్యమి వేడుకను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు... అరటి తెప్పల్లో దీపాలు వెలిగించి జల వనరుల్లో విడిచిపెట్టారు. ప్రత్యేక పూజలు జరిపారు. పై చిత్రం కొప్పోలు చెరువులోనిది. – ఈనాడు, ఒంగోలు



పరిహారం చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జేసీ గోపాలకృష్ణ

త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పనులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ప్రకాశం భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ మత్స్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆక్వా సాగుదారులకు యూనిట్ విద్యుత్తు రూ.1.50కే అందిస్తున్నట్లు చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మత్స్యకారులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ సూచించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ త్వరలోనే పల్లెపాలెంలో ఫిషింగ్ హార్బర్ పనులు మొదలు కానున్నాయని తెలిపారు. మడనూరు - గుండమాల బీచ్ రోడ్డు సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. లబ్ధిదారులకు లైఫ్ జాకెట్లు, జీపీఎస్ సెట్లు, పడవలు, ఐస్‌బాక్సులు, వలలు అందజేశారు. ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన ఏడుగురు మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున చెక్కులు అందజేశారు.

జీజీహెచ్‌కు వైద్యం చేద్దాం!

ఒంగోలు సర్వజనాసుపత్రి (జీజీహెచ్)కి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించేందుకు ఏం చేయాలన్న విషయమై అధికారుల బృందం శుక్రవారం అధ్యయనం చేసింది. కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం మేరకు డీఆర్వో ఓబులేసు, డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ మాణిక్యరావు, అసిస్టెంట్ కె.అర్జునరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నిర్మలకుమార్ పరిశీలన చేపట్టారు. వైద్యానికి వచ్చిన వారితో మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు. గత కొన్నేళ్లుగా మురుగు నీటి పారుదల వ్యవస్థను నిర్లక్ష్యం చేయడంతో కాలువలు పూడిపోయినట్లు గుర్తించి... నగరపాలక సంస్థ సహకారంతో సమస్య పరిష్కరించాలని నిర్ణయించారు. పూర్వపు కొవిడ్ గదుల వినియోగం, డంపింగ్ యార్డు విషయమై చర్చించారు. ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్ పాల్గొన్నారు .– న్యూస్‌టుడే, ఒంగోలు వైద్యం

రోగులు, సహాయకుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అధికారులు

నల్లమలను జల్లెడ పడుతున్నారు!

- బాంబ్ స్క్వాడ్, ప్రత్యేక దళాలతో తనిఖీలు
- మావో కీలక నేతల ఎన్‌కౌంటర్ నేపథ్యం

అల్లూరి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్లు జరగడం... ఏలూరు, విజయవాడ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు చిక్కిన నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోలకు కీలక స్థావరంగా ఉన్న నల్లమలలో వారి కదలికలేమైనా ఉన్నాయా అన్న కోణంలో ప్రత్యేక దళంతో గాలింపు చేపడుతున్నారు. గత అనుభవాల నేపథ్యంలో అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. –ఈనాడు, ఒంగోలు

గతంలో ముఖ్య స్థావరం... 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచినప్పుడు శ్రీశైలం ఘాట్‌లోని చిన్నారుట్ల నుంచే మావోయిస్టులు బయటకు వచ్చారు. పెద్దదోర్నాల స్టేషన్‌లో ఆయుధాలు అప్పగించి... గుత్తికొండ బిలం వద్ద ఏర్పాటు చేసిన చర్చల శిబిరానికి చేరుకున్నారు. నల్లమల కీలక స్థావరం కావడం, పశ్చిమ ప్రకాశంలో కార్యకలాపాలు ఎక్కువగా ఉండడంతో... మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక అధికారి సైతం ఉండేవారు. యర్రగొండపాలెం, త్రిపురాంతకం స్టేషన్ల పేల్చివేత, పలువురు రాజకీయ నాయకులను హతమార్చడం వంటి ఘటనలూ జిల్లాలో చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలోనూ పలువురు మావోయిస్టులు హతమయ్యారు. పాతికేళ్లకు ముందు వరకు ఎప్పుడు ఏం జరుగుతుందో అన్నట్లు పరిస్థితి ఉండేది.

కొత్త వ్యక్తుల సంచారంపై ఆరా... ఆపరేషన్ కగార్, వివిధ రాష్ట్రాల్లో ఎన్‌కౌంటర్లు తీవ్రం కావడం... ఇక్కడా గాలింపు చర్యలు ముమ్మరం కావడంతో ఈ ప్రాంతంలో మావోల కార్యకలాపాలు తగ్గాయి. తాజాగా హిడ్మాతో పాటు కీలక నేతలు హతమైన నేపథ్యంలో స్థావరాలు మార్చుతున్నారన్న అంచనాతో... నల్లమలలోకి వెళ్లే కీలక మార్గాల్లో బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. డ్రోన్ల సాయంతో అటవీ ప్రాంతంలో శోధిస్తున్నారు. కొత్త వ్యక్తుల సంచారంపై ఆరా తీసి వారి వివరాలు సేకరిస్తున్నారు. అటవీ పరిసర గ్రామాల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. 'ప్రస్తుతం జిల్లాలో మావోయిస్టుల సంచారం లేదు. నల్లమలలోనూ సంచరిస్తున్న ఆనవాళ్లు లేవు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తనిఖీలు చేపడుతున్నార'ని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు.

ఏఎంసీ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రధాన రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాల్లో విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు నెడ్‌క్యాప్ సంస్థ అనుమతి కోరింది. అవసరమైన స్థలాలు కేటాయించాలని కలెక్టర్‌కు విన్నవించింది. గత కొన్నాళ్లుగా విద్యుత్తు వాహనాల వినియోగం పెరగడం, భవిష్యత్తులో మరింత విస్తృతమయ్యే అవకాశం ఉండడంతో ఛార్జింగ్ స్టేషన్ల అవసరం పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశం మేరకు... కీలక మార్గాల సమీపంలో ఉన్న ఏఎంసీ స్థలాలను అద్దె ప్రాతిపదికన తీసుకుని వాటిని నెలకొల్పాలని నిర్ణయించారు. జిల్లాకు సంబంధించి ఒంగోలు, కొండెపి, మద్దిపాడు, మార్కాపురం, దర్శి కమిటీల పరిధిలో అనువైన స్థలాలున్నాయి. ఇవి ఏర్పాటైతే మార్కెట్ కమిటీలకూ స్థిరమైన ఆదాయం లభిస్తుందని భావిస్తున్నారు.

నియోజకవర్గానికో రైతు బజారు

ఒంగోలు వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక రైతు బజారు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశించారు. ఆ మేరకు మార్కాపురం, కొండపి, గిద్దలూరు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించాలని జిల్లా అధికారి వరలక్ష్మిని ఆదేశించారు. ఒంగోలులోని మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల కార్యదర్శులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సాధారణ రైతులతో పాటు సేంద్రియ విధానంలో కూరగాయలు, పండ్లు సాగు చేస్తున్న వారూ రైతు బజార్లకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరులోగా మార్కెట్ ఫీజు వసూళ్లు పూర్తిచేయాలన్నారు. ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షించారు.

యోగాలోనూ గురువే

విజయవాడలో శుక్రవారం నిర్వహించిన అఖిల భారత సివిల్ సర్వీస్ ఎంప్లాయీస్ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో... పీసీపల్లి మండలం వెంగళాయపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు స్వర్ణ వెంకట రమణయ్య సత్తా చాటారు. క్లిష్టమైన ఆసనాలను అవలీలగా వేసి ఔరా అనిపించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

– న్యూస్‌టుడే, పీసీపల్లి

ఖోఖో... అదరహో

ఖోఖో అండర్-14 జిల్లా జట్టు శిక్షణ శిబిరం ముండ్లమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సందడిగా ప్రారంభమైంది. వారం రోజుల పాటు ఇది కొనసాగనుంది. ఫ్లడ్‌లైట్ల వెలుగులో క్రీడాకారులు ముమ్మర సాధన చేశారు. ఈ నెల 28 నుంచి 30 వరకు అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నీలో వీరు పోటీపడనున్నారు. ఖోఖో సంఘం ప్రతినిధి సీతారామిరెడ్డి, శిక్షకులు, వ్యాయామోపాధ్యాయులు పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, ముండ్లమూరు

నేల ఆరోగ్యం... కాపాడదాం

కలుజువ్వలపాడులోని జవహర్ నవోదయ తొమ్మిదో తరగతి విద్యార్థులకు... నేల ఆరోగ్యంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల తీరును... జిల్లా వనరుల కేంద్రం ఏవో శేషమ్మ, ఏపీడీ స్వరూప, ఏవో జ్యోత్స్నాదేవి వివరించారు. మట్టి సహజ స్వరూపాన్ని కాపాడాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.– న్యూస్‌టుడే, తర్లుపాడు

ధాన్యం సేకరణ లక్ష్యం @ 25 వేల మెట్రిక్ టన్నులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రబీ సీజన్ కింద జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు జేసీ గోపాలకృష్ణ తెలిపారు. ఈ విషయమై జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతో ప్రకాశం భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 44 రైతు సేవా కేంద్రాల పరిధిలో 26 పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోళ్లకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. మిల్లర్లు ధాన్యం నిల్వకు వసతి సిద్ధం చేసుకోవాలన్నారు. డీఎస్వో పద్మశ్రీ, పౌరసరఫరాల సంస్థ డీఎం వరలక్ష్మి పాల్గొన్నారు.

కనిగిరి రాయి... విభిన్నమోయి!

చూసేందుకు గ్రానైట్‌లా కనిపిస్తుంది. కానీ... అంత కాఠిన్యం ఉండదు. అలాగని సాధారణ రాయంత సున్నితమూ కాదు. ఈ రెండింటి మేళవింపులా ఉంటుంది. కనిగిరి దుర్గం చుట్టూ విస్తరించిన కొండ రాయి ప్రత్యేకత ఇది. హద్దురాళ్లు, నిర్మాణ పనులకు అత్యంత అనుకూలం కావడంతో గుంటూరు, నెల్లూరు, కడప జిల్లాలకు సైతం ఇక్కడి నుంచి ఎగుమతవుతోంది. వందలాది మందికి ఉపాధి చూపుతోంది –న్యూస్‌టుడే, కనిగిరి

పేల్చరు... కాల్చుతారు సాధారణంగా పేలుళ్లు జరిపి కొండ రాయి తవ్వుతుంటారు. ఇక్కడ మాత్రం... తవ్వాలనుకునే రాయిని ముందుగా కట్టెలతో కాల్చి వేడి చేస్తారు. తద్వారా పగుళ్లు వస్తాయి. వాటి ఆధారంగా కావాల్సిన సైజులో రాయిని బయటకు తీస్తారు.

వెయ్యి కుటుంబాలకు ఉపాధి కనిగిరి పట్టణం సమీపంలోని దేవాంగ్‌నగర్, టకారిపాలెం, కాశీపురం, కాశిరెడ్డి నగర్, బొగ్గులగొందికాలనీ, పాతూరు; మండలంలోని దిరిశవంచ, కమ్మవారిపల్లెలో ఈ రాయి లభ్యత ఎక్కువ. వీటి తవ్వకాల ద్వారా వెయ్యికి పైగా కుటుంబాలకు నిత్యం ఉపాధి లభిస్తోంది. రుసుము, లైసెన్సుల రూపంలో ప్రభుత్వానికీ ఆదాయం సమకూరుతోంది

ఫెన్సింగ్ రాళ్లను ట్రాక్టర్‌కు ఎత్తుతున్న కూలీలు

అయిదు రకాలుగా వినియోగం ఇక్కడి రాయిని ప్రధానంగా.. పునాదుల నిర్మాణం (కట్టుబడి రాయి), హద్దుల ఏర్పాటు, రాతి పందిరి, రక్షణ కంచె, గుంజ రాయిగా ఎక్కువగా వినియోగిస్తున్నారు. విభాగాన్ని బట్టి ఒక్కో రాయి రూ.15 నుంచి రూ.140 వరకు ధర పలుకుతుంది. కనిగిరి నుంచి రోజూ ఇరవై ట్రాక్టర్లకు పైగా ఉత్పత్తులు ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్నాయి.

నల్లమల... ఔషధ మొక్కల ఖిల్లా

ప్రకృతి అందాలు, జీవ వైవిధ్యానికే కాదు... ఔషధ మొక్కలకూ పుట్టిల్లు నల్లమల. ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రం, ఆయుర్వేద గ్రంథాల్లోనూ శ్రీశైలం, శ్రీగిరి పేర్ల ప్రస్తావన ప్రముఖంగా కనిపిస్తుంది. ఈ పరిధిలో దాదాపు నాలుగు వేల రకాల మొక్కలు ఉండగా... ప్రతి ఒక్కటీ ఔషధ గుణాలు కలిగినదే కావడం విశేషం. వీటిలో 353 రకాలు అరుదైనవిగా గుర్తించి... ఆ వివరాలను నంద్యాల జిల్లా సున్నిపెంటలోని జీవవైవిధ్య కేంద్రంలో పొందుపరిచారు. రోళ్లపెంట - పెచ్చెరువు రహదారిలోని ఒకే ప్రాంతంలో దాదాపు 80 వరకు అరుదైన జాతులు ఉండడంతో అక్కడ ప్రత్యేకంగా వనమూలికల కేంద్రం ఏర్పాటు చేసి సంరక్షిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

అటు పాల దిగుబడి... ఇటు రైతుకు రాబడి!

- పెయ్యి దూడల ఉత్పత్తికి ప్రత్యేక కార్యాచరణ

న్యూస్‌టుడే – ఒంగోలు గ్రామీణం

పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి పెంచడంతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా పెయ్యి దూడల సంతతి పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది.

జనాభా అవసరాలకు అనుగుణంగా...: జిల్లాలో సుమారు ఆరు లక్షల పాడి పశువులున్నట్లు అధికారుల అంచనా. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పాల దిగుబడిని ఏటా 15 శాతం మేర పెంచాలన్నది లక్ష్యం. పెయ్యి దూడల సంతతి పెరిగితేనే ఇది సాధ్యమవుతుంది. ఈ నేపథ్యంలో మేలు జాతి పశువుల వీర్యాన్ని ఆధునిక పద్ధతుల ద్వారా విభజించి... ఆడ దూడలు మాత్రమే జన్మించేలా ప్రత్యేకంగా ఇంజెక్షన్లు తయారు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 80 వేల ఇంజక్షన్లు వేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఆ మేరకు జిల్లాలోని పశు వైద్యశాలలకు 24 వేల యూనిట్లు సరఫరా చేయగా... ఇప్పటివరకు 15 వేల పశువులకు వాటిని ఇచ్చారు.

క్షేత్రస్థాయిలో అవగాహన...: గతంలో మేలు జాతి వీర్యాన్ని రూ.500కు అందజేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయితీపై రూ.150కే అందజేస్తున్నారు. ఈ విషయమై జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి, ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

శిక్షణ ఇచ్చారు... లబ్ధి మరిచారు!

- 3,563 మంది మహిళల ఎదురుచూపు

మహిళలు స్వయం ఉపాధి పొందేలా మూడు నెలల పాటు కుట్టు శిక్షణ ఇచ్చినా... ఆ తరువాత కల్పించాల్సిన లబ్ధి అందించపోవడంతో వందలాది మంది నెలలుగా నిరీక్షిస్తున్నారు

–న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు

మద్దిపాడు సచివాలయంలో శిక్షణ పొందుతున్న మహిళలు

ఇదీ విషయం... బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 38 మండలాల పరిధిలో 32 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మూడు నెలల పాటు కుట్టు శిక్షణ ఇచ్చారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఒక బ్యాచ్... ఒంటిగంట నుంచి సాయంత్రం అయిదు వరకు మరో బ్యాచ్‌కు చొప్పున రెండు విడతలుగా శిక్షణ కొనసాగించారు. కేవలం కుట్టు పనులే కాకుండా... ప్రస్తుత ట్రెండ్‌కు అనుగుణంగా డిజైనర్ దుస్తులు తయారీపైనా నిపుణులతో అవగాహన కల్పించారు. ఆధునిక యంత్రాలపైనా సాధన చేయించారు. ఇలా జిల్లా వ్యాప్తంగా 3,563 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు.

మిషన్లు ఇవ్వాల్సి ఉన్నా... శిక్షణ తరగతుల్లో 75 శాతం హాజరు ఉన్న వారికి పరీక్ష నిర్వహించి... ఉచితంగా కుట్టు మిషన్‌తో పాటు ధ్రువీకరణ పత్రం అందిస్తామని ప్రకటించారు. ఆ మేరకు డిజిటల్ విధానంలో ప్రతి రోజూ హాజరు నమోదు చేశారు. శిక్షణ పూర్తయి నెలలు కావస్తున్నా నేటికీ మిషన్ల పంపిణీ ఊసు లేదు. సొంతంగా దుకాణాల ఏర్పాటు చేసుకునే ఔత్సాహికులకు యాభై శాతం రాయితీతో రూ.2 లక్షల మేర రుణం ఇస్తామని చెప్పినా... ఆ దిశగానూ కనీస చర్యలు లేవు. ఈ విషయమై బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... శిక్షణ పూర్తిచేసుకున్న వారి వివరాలు ప్రభుత్వానికి నివేదించామని, మిషన్లు రాగానే పంపిణీ చేస్తామని తెలిపారు. అందరికీ లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

దివ్యాంగుల లైసెన్స్ కష్టాలు తీరాయ్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు డ్రైవింగ్ లైసెన్స్ కష్టాలు తీరాయి. వీరికి మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. డ్రైవింగ్ లైసెన్స్ జత చేసి 25లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. సదరు లైసెన్స్ కోసం దివ్యాంగులు వ్యయప్రయాసలకోర్చి రవాణా శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. డబ్బులూ డిమాండ్ చేస్తుండడంతో... అంతా కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ విషయమై 'దివ్యాంగులైనా మామూలే.. ధ్రువపత్రాలకు మామూళ్లే' శీర్షికన ఈ నెల 19న 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో జేసీ గోపాలకృష్ణ స్పందించారు. రవాణాశాఖ అధికారులతో మాట్లాడి వారి కోసం ప్రకాశం భవన్‌లోనే ప్రత్యేకంగా ఎల్ఎల్ఆర్ శిబిరం ఏర్పాటు చేయించి... శుక్రవారం ప్రారంభించారు. మొత్తం 59 మంది వివరాలు నమోదు చేసుకున్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ సువార్త పాల్గొన్నారు.

శిబిరంలో వివరాలు నమోదు చేసుకుంటున్న దివ్యాంగులు

ఈనాడు కథనానికి స్పందన

అటుగా వెళ్తే దుమ్ము దుమారమే!

ఒంగోలు - తాళ్లూరు రహదారిలో శివరామపురం - కొర్రపాటివారిపాలెం గ్రామాల మధ్య పరిస్థితి ఇది. పరిమితికి మించిన బరువుతో మట్టి, కంకర టిప్పర్లు తిరుగుతుండడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. మట్టితో వాటిని పూడ్చడంతో భారీ వాహనాల రాకపోకల సమయంలో దుమ్మురేగి అటుగా వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.- ఈనాడు, ఒంగోలు; –న్యూస్‌టుడే, తాళ్లూరు

అమృత్ భారత్ ఆగిపోయిందిక్కడ

'అమృత్ భారత్'లో భాగంగా దొనకొండ రైల్వే స్టేషన్ అభివృద్ధికి గతంలో రూ.18.19 కోట్లు మంజూరైంది. వీటితో ఎక్సలేటర్, 2, 3 ప్లాట్‌ఫాంల నిర్మాణం, ఇతర వసతులు కల్పించడంతో పాటు... స్టేషన్ ఎదుట పచ్చదనం పెంచి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఆ మేరకు 2022లో పనులు ప్రారంభించారు. అధికారులు పరిశీలించి... నాసిరకంగా చేపడుతున్నారని అప్పట్లోనే నిలిపేశారు. మళ్లీ ప్రారంభానికి చర్యలు తీసుకోలేదు. దీంతో నిర్మాణ సామగ్రి ఆరుబయట ఎండకు ఎండుతూ, వానకు తడుస్తోంది. ప్రయాణికుల రాకపోకలకూ అడ్డంకిగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– ఈనాడు, ఒంగోలు; న్యూస్‌టుడే, దొనకొండ



స్టేషన్ ఎదుట నిలిచిన సుందరీకరణ పనులు

బలి కోరినా బాగు చేయలేదు!

చీమకుర్తి మండలం తొర్రగుడిపాడు - యర్రగుడిపాడు మధ్య ముదిగొండి వాగుపై ఉన్న చప్టా ఇది. మొన్నటి భారీ వర్షాలకు పొంగి... మైనంపాడు డైట్ విద్యార్థిని బలిగొంది. ఆ సమయంలో ఇక్కడి పరిస్థితిని పరిశీలించిన అధికారులు... దారికి ఇరువైపులా స్తంభాలతో రెయిలింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినా నేటికీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం అటు ఇటు కంకర తేలి రహదారి సైతం ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.– న్యూస్‌టుడే, చీమకుర్తి

అధికారులతో మాట్లాడుతున్న డీటీసీ సుశీల

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

కంభం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (డీటీసీ) పి.సుశీల తెలిపారు. పట్టణంలోని జాతీయ రహదారి వెంట తరచూ ప్రమాదాలు జరిగే కందులాపురం కూడలి, రావిపాడు రోడ్డు, వై జంక్షన్, యూ టర్న్ తదితర ప్రాంతాలను మార్కాపురం ఆర్టీవో, ఎంవీఐ మాధవరావు, జాతీయ రహదారి ఏఈ అశోక్, సీఐ మల్లికార్జునతో కలిసి పరిశీలించారు. ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రావిపాడు రోడ్డు వద్ద ఇరుకుగా ఉండడం, పాఠశాల బస్సులు, ఇతర వాహనాల రాకపోకలను ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితిని పరిశీలించారు. రహదారి ఆక్రమణలపై ఆరా తీశారు. వాసవి పాఠశాల ఆవరణాన్ని చూశారు. యూ టర్న్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అక్కడి డివైడర్ లోపంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ డీఈ నరసింహులు, అడ్మిషన్ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డి, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్వా రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విద్యార్థులతో ఏకేయూ ఉపకులపతి, అధ్యాపకులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆక్వాకల్చర్ రంగంలో ఉన్న ఉద్యోగావకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఏకేయూ ఉపకులపతి డీవీఆర్ మూర్తి అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రంలో సముద్రతీర ప్రాంతం చేపలు, రొయ్యల సాగుకు అనువుగా ఉందన్నారు. రాష్ట్రం నుంచి ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఈ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రత్యేక అతిథిగా వచ్చిన ఆక్వా మెరైన్ కంపెనీ ఎండీ డి.సుధాకర్ ఆక్వాసాగు మార్కెటింగ్ వివరాలు తెలిపారు. ప్రిన్సిపల్ నిర్మలామణి, అధ్యాపకులు అశ్వథ్ నారాయణ పాల్గొన్నారు. ‘పీటీ ద్వారా ఆక్వాసాగు గురించి వివరించారు.

29న కాకినాడలో ఆఫ్‌షోర్ నౌకల కమిషనింగ్ వేడుక

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కాకినాడలో నిర్మించిన నాలుగు ఆఫ్‌షోర్ నౌకల కమిషనింగ్ వేడుక, తొలి ఎలక్ట్రిక్ టగ్ స్టీల్ కట్టింగ్ కార్యక్రమం ఈనెల 29న జరుగనుంది. ఈ మేరకు అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శుక్రవారం ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి సదరు కార్యక్రమానికి ఆహ్వానించారు. ‘మేక్ ఇన్ ఇండియా’లో భాగంగా నిర్మించిన నాలుగు నౌకలు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ రంగంలో మైలురాయిగా నిలుస్తాయని ఛైర్మన్ సత్యనారాయణ తెలిపారు. ఈ వేడుకకు కేంద్ర షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనం.. మరింత రుచికరం..

❖ పెరిగిన రేట్లతో పథకం నిర్వహణ బలోపేతం

న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం, గిద్దలూరు పట్టణం:

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం నుంచి సన్నబియ్యం అందజేస్తున్నారు. ఇటీవల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో వంట ఏజెన్సీల నిర్వాహకులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, పీఎం పోషణ్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించేందుకు వంట ఖర్చులను పెంపుదల చేశారు. ఆ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్య డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ఈనెల 18వ తేదీన ఉత్తర్వులను జారీ చేశారు. తద్వారా పథకం మరింత బలోపేతమవుతుందని, నాణ్యమైన భోజనం లభిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గిద్దలూరు పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

పెంచిన ధరల వివరాలు ఒక్కొక్కరికి

తరగతులు..	గతంలో రూ.	ప్రస్తుతం రూ.
1 నుంచి 5	5.46	6.19
6 నుంచి 8	8.17	9.29
9 నుంచి 10	8.17	9.29

❖ ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో రూ.8.17 ఉండగా, ప్రస్తుతం రూ.9.29లకు పెరిగింది.

❖ జిల్లాలో మొత్తం పాఠశాలలు: 2299

1 నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు: 1.59 లక్షల మంది

మధ్యాహ్న భోజనం తీసుకుంటున్న వారు: 1.5 లక్షలు

❖ జూనియర్ కళాశాలలు : 24

మధ్యాహ్న భోజనం తీసుకుంటోంది: 4 వేలు

❖ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రాథమిక, మాధ్యమిక విద్యార్థులకు పెరుగుదల ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రేట్లను యథాతథంగా అమలు పరుస్తున్నారు. ఉన్నత, కళాశాల విద్యార్థులకు పెరుగుదల లేదు. పెంచిన ధరలు ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే అమల్లోకి వచ్చాయని అధికారులు తెలిపారు.

స్త్రీ, పురుష సమానత్వంతోనే దేశాభివృద్ధి

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కె.శ్రీదేవి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్త్రీ, పురుష సమానత్వ సాధనతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కె.శ్రీదేవి సూచించారు. స్థానిక ఐద్వా కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నా పాలకులు మహిళా సాధికారతను కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. సమాజంలోని సగం మంది మహిళలకు విద్య, ఉపాధి, పరిపాలనలో అవకాశాలు లేకుండా చేస్తే సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. మహిళా హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా మోదీ పాలన సాగుతుందని ఆరోపించారు. సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి, నాయకురాలు జి.ఆదిలక్ష్మి, లక్ష్మీప్రసన్న, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా హయాంలో కల్తీ నెయ్యి వాస్తవం

❖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: తిరుమలలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యి జరిగిన మాట వాస్తవమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన ప్రపంచ మత్స్య దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. తితిదే మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ అకౌంట్‌లోకి కోట్లాది రూపాయలు వచ్చాయి. దీనిపై సిట్ విచారణ జరుగుతుందన్నారు. సుబ్బారెడ్డిపై ఉన్న అవినీతి ఆరోపణలు పక్కదారి పట్టించే విధంగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో తితిదే బోర్డు నిజాయితీగా పనిచేసిందన్నారు. వైకాపా వచ్చిన తర్వాత వారి అనుచరులకు లబ్ధి చేకూర్చారన్నారు. సిట్ విచారణ మొత్తం సుబ్బారెడ్డి చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు. దేవుడు ఎదుట చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పక్క రాష్ట్రానికెళ్లి బలం ఉందని చూపిస్తున్నాడు; ఆయన రెచ్చగొట్టే పనులకు అమాయకులు బలి అవుతున్నారని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి పదవి అడ్డం పెట్టుకుని కేసులు నుంచి జగన్ పారిపోయాడు, ఈ రోజు జనం అడ్డం వస్తారని చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంతోపాటు, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం ‘ధార్తీ మాతా బచావో అభియాన్’ (భూమాత రక్షణ కార్యక్రమం) విధానాలపై సమీక్షించారు. రైతులు తమ నేల పరిస్థితులను మెరుగుపరచడానికి, అలాగే అవసరం మేరకు ఎరువులను వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. నేలలో సూక్ష్మ పోషకాల లోపాన్ని పరిష్కరించడంలో సహాయపడేలా కమిటీలు పని చేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీఎం సుభాషిణి, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘బోగస్ రుణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం’

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మెప్మా ద్వారా ఇచ్చిన రుణాల్లో బోగస్ గ్రూపులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు మెప్మా జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీహరి పేర్కొన్నారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రతి బ్యాంకు వద్ద రుణాల పొందిన వారి సమాచారం సేకరిస్తున్నామన్నారు. కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కె.సునీల్ ప్రభుత్వ ఖాతాకు సంబంధించిన చెక్కులను టాంపరింగ్ చేసి అక్రమంగా రూ.4.64 లక్షలు డ్రా చేసుకున్నట్లు బ్యాంకువారు ఇచ్చిన నివేదిక ఆధారంగా వెలుగుచూసిందన్నారు. సదరు ఉద్యోగిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశాడన్నారు. దీంతో పోలీసుకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసుల ద్వారా అతని వద్ద రికవరీ చేశామన్నారు.

ఇన్‌ఛార్జి ఎస్పీగా ఉమామహేశ్వర్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌ను జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీగా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వ్యక్తిగత పనుల నిమిత్తం జపాన్ వెళ్లేందుకు ఈ నెల 22 నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు సెలవు పెట్టారు.

ఉపాధ్యాయుడిపై విచారణ

కురిచేడు, న్యూస్‌టుడే: ఇటీవల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై విచారణ నిమిత్తం ఎంఈవో వస్త్రాం నాయక్ శుక్రవారం కల్లూరులోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ.. ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పి.సురేష్‌పై వచ్చిన ఆరోపణలపై అన్ని విధాలా విచారణ చేశామని, పూర్తి వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎంఈవో-2 సుబ్బారావు ఉన్నారు.


కమిషనర్ ఎం.కృష్ణతేజ నుంచి పురస్కారం అందుకుంటున్న డ్వామా పీడీ జోసఫ్ కుమార్

నీటి సంరక్షణపై డ్వామా పీడీకి పురస్కారం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వాటర్‌షెడ్ పథకం అమల్లో భాగంగా చేపట్టిన నీటి సంరక్షణ పనులకు సంబంధించి జాతీయ రెండో ఉత్తమ నీటి పురస్కారానికి పీసీపల్లి మండలం మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాడేపల్లిలోని కమిషనరేట్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ చేతుల మీదగా డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ పురస్కారం అందుకున్నారు. అనంతరం డ్వామా పీడీతోపాటు, ఏపీడీ చంద్రశేఖర్‌రెడ్డి, పీవో రాజేష్, నజీముద్దీన్, జేఈ మల్లికార్జునరావును ఘనంగా సత్కరించారు.

ఇద్దరు హోంగార్డులపై క్రమశిక్షణ చర్యలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఇద్దరు హోంగార్డులను విధుల నుంచి తాత్కాలికంగా నిలిపివేశారు. జిల్లాలో సాగర్ కవచ్ బందోబస్తు కార్యక్రమం నేపథ్యంలో ఒంగోలుకు విధి నిర్వహణ నిమిత్తం పెద్దారవీడు పోలీసుస్టేషన్ హోంగార్డు షేక్ యాసిన్, దోర్నాలకు చెందిన తంగిరాల ప్రశాంత్‌కుమార్, వెలిగండ్లకు చెందిన చెరుకూరి బాలసుబ్రహ్మణ్యం ఈ నెల 19న రాత్రి విశ్రాంతి కోసం ఒంగోలులోని ఓ లాడ్జిలో గదిని తీసుకున్నారు. ముగ్గురూ కలిసి మద్యం తాగి, సిగిరెట్ కాల్చే సమయంలో ప్రశాంత్‌కుమార్, బాలసుబ్రహ్మణ్యం మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదే సమయంలో ఇరువురి మధ్య తోపులాట జరిగి కొట్టుకున్నారు. దీంతో బాలసుబ్రహ్మణ్యం కింద పడటంతో తలకు గాయమైంది. సమాచారం తెలుసుకున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు విచారణకు ఆదేశించారు. బాధ్యులైన ప్రశాంత్‌కుమార్, బాలసుబ్రహ్మణ్యంలను విధుల నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

23న గనుల శాఖ మంత్రి ఒంగోలు రాక

ఒంగోలు, చీమకుర్తి: రాష్ట్ర భూగర్భ గనుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఈనెల 23న ఒంగోలు రానున్నారు. ఒంగోలులో జిల్లా గనుల శాఖ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. స్థానిక పొగాకు బోర్డు కార్యాలయం సమీపంలో ఇటీవల ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నూతన కార్యాలయ భవన నిర్మాణం చేపట్టనున్నారు. జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.100/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 108, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్- 223

జిందాల్ ప్లాంటులో మాదక ద్రవ్యాలు ధ్వంసం

యడ్లపాడు, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 61 కేసుల్లో గతంలో స్వాధీనం చేసుకున్న నిషేధిత మాదక ద్రవ్యాలను పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడు పరిధిలోని జిందాల్ అర్బన్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటులో శుక్రవారం ధ్వంసం చేశారు. అధికారుల పర్యవేక్షణలో గంజాయి పొడి 751.586 కిలోలు, గంజాయి మొక్కలు (4.2 మీటర్లు), హషీష్ ఆయిల్ 950 గ్రాములను భద్రత నిబంధనలు, పర్యావరణ ప్రమాణాల ప్రకారం ప్లాంటులో కాల్చివేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి.దయాసాగర్, 9 ఎక్సైజ్ స్టేషన్ హౌస్ అధికారులు, ఒంగోలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజినీర్ అజీనా బేగం, ప్లాంటు ఏపీ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) ఎంవీ చారి, సిబ్బంది పాల్గొన్నారు.

ESTD 1987

కిరణ్ దంత వైద్యశాల

డాక్టర్స్ ప్లాజా, కొత్తపేట, గుంటూరు

✆ 98851 88899

మా హాస్పిటల్ ప్రారంభించి నేటికి 38 వసంతాలు

పూర్తి అయిన శుభసందర్భంగా మిత్రులకు,

పేషంట్స్, శ్రేయోభిలాషులకు

మా హృదయపూర్వక కృతజ్ఞతలు...

డా॥ జరుగుల సతీష్ బాబు, MDS

Ex. ప్రిన్సిపల్: సిబార్ దంత వైద్య కళాశాల



కళాశాలకు ఆలస్యంగా వచ్చాడని విద్యార్థిపై దాడి

మార్కాపురం అర్బన్: కళాశాలకు ఆలస్యంగా వచ్చాడనే నెపంతో ఓ విద్యార్థిపై కర్రతో దాడి చేశారు. ఈ సంఘటన మార్కాపురం పట్టణంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. పట్టణంలోని పదో వార్డుకు చెందిన ఉమర్ ఫారూక్ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం అతను ఆలస్యంగా వచ్చాడని కళాశాల యాజమాన్యానికి చెందిన ఓ వ్యక్తి కర్రతో భుజంపై బలంగా కొట్టాడు. దీంతో విద్యార్థికి తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం వైద్యశాలకు తీసుకెళ్లారు. ఎక్స్‌రే తీయగా ఎముక దెబ్బతిందని వైద్యులు చెప్పారని బాధితులు వాపోయారు. కళాశాలకు ఆలస్యంగా వస్తే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలే తప్ప ఇలా దాడి చేయడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు.

భుజానికి కట్టుతో ఫారూక్

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

❖ మరొకరికి గాయాలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఒంగోలు-కర్నూలు రహదారిలో చీమకుర్తి మండలం చీమలమర్రి రెడ్డినగర్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చీమకుర్తి ఎస్సీ కాలనీకి చెందిన సీహెచ్.ఏడుకొండలు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చీమకుర్తి క్రిస్టియన్‌పాలెంకి చెందిన డ్రైవర్‌గా పనిచేసే ఏడుకొండలు ఒంగోలు నుంచి చీమకుర్తికి తన ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. చీమలమర్రి రెడ్డినగర్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. చోదకులు ఎగిరి రోడ్డుపైన పడ్డారు. అదే సమయంలో చీమకుర్తి నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఏడుకొండలు మీదుగా వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన అతను సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. రెండో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న సీఐ డి.ప్రసాద్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. 108 వాహనం అందుబాటులో లేక పోవడంతో తన వాహనంలోనే క్షతగాత్రున్ని ముందుగా చీమకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఏడుకొండలు వివాహితుడు కాగా అతనికి నలుగురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. ప్రమాద వార్త తెలుసుకొని ఎస్సీ కాలనీ వాసులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.

లారీ కింద పడి వృద్ధుడి మృతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో లారీ కింద పడి ఓ వృద్ధుడు మృతిచెందారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..గిద్దలూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన జడపోలు కాశయ్య (65) శుక్రవారం రాత్రి రోడ్డు పక్క నుంచి నడుచుకుని వెళుతున్నారు. అదే సమయంలో నంద్యాల వైపు నుంచి వస్తున్న లారీ వెనుక టైర్ల కింద ప్రమాదవశాత్తూ పడిపోయారు. తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై గిద్దలూరు సీఐ సురేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, నలుగురు పిల్లలున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి ...

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. 216వ జాతీయ రహదారిపై ఒంగోలు వైపు నుంచి చీరాల వైపు వెళుతున్న కారు ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఉప్పుగుండూరు నాగన్నవాగు సమీపంలో గురువారం మధ్యాహ్నం ఢీ కొంది. ఈ ప్రమాదంలో అమ్మనబ్రోలుకు చెందిన ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య సేవల నిమిత్తం ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. సదరు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని విద్యుత్తు ఉపకేంద్రం వీధిలో శుక్రవారం రాత్రి ఓ దుండగుడు వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ చేశాడు. బాధితురాలు, పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఉపకేంద్రం వీధిలో ఉంటున్న కాకుమాని ఈశ్వరమ్మ శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంటి తలుపు గడియ పెడుతుండగా, ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగుడు ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లాడు. దీనిపై బాధితురాలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేయగా, ఎస్సై వేమన కేసు నమోదు చేశారు.

గుంతల దారి..గ్రానైట్ జారి..

❖ తరచూ బండలు పడుతున్నా మరమ్మతులు కరవు

❖ పొంచి ఉన్న ప్రమాదాలు

న్యూస్‌టుడే, చీమకుర్తి:

చీమకుర్తి మండలం రామతీర్థం రాజుపాలెం రహదారి మరమ్మతులకు నోచుకోక తరచూ గ్రానైట్ బండలు జారి పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరుగుతుందోనని ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రహదారిపై నిలిచిన ట్రాలీ, పక్కకు పడిపోయిన గ్రానైట్ బండలు

ఇవిగో ఉదాహరణలు

❖ రాజుపాలెం నుంచి రామతీర్థం వైపు శుక్రవారం గ్రానైట్ రాయి లోడ్‌తో వెళ్తున్న లారీ క్యాబిన్ నుంచి ట్రాలీ వేరుపడి రాయి పక్కకు పడిపోయింది. ఈ ఘటనలో రహదారిపై ఎవరూ లేక పోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

❖ కొద్ది రోజుల కిందట ఇదే రహదారిలో ఓ లారీ నుంచి పెద్ద గ్రానైట్ బండ జారిపడింది. ఆ సమయంలోనూ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

రూ.కోట్ల నిధులు మూలుగుతున్నా..

రామతీర్థం నుంచి రాజుపాలెం వరకు రహదారి అంతా గోతుల మయంగా మారడంతో గ్రానైట్ బండలు తరచూ పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్.ఎల్.పురం పంచాయతీ పరిధిలో రూ.కోట్లనిధులు మూలుగుతున్నా కనీసం మరమ్మతులు చేపట్టలేని పరిస్థితులు నెలకొన్నాయి. కనీస మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు అనుమతి ఇవ్వడం లేదని పాలక వర్గం వారు చెబుతుండటం విమర్శలకు దారితీస్తోంది.

రోడ్డు కిరువైపులా క్వారీలే..

రహదారికి ఇరువైపులా విస్తరించి ఉన్న గ్రానైట్ క్వారీల వారు నిత్యం భారీ వాహనాలను తిప్పుతుంటారు. వీరు కూడా మరమ్మతుల దిశగా దృష్టి సారించక పోతుండటం ఆందోళనకరంగా మారింది. వరుసగా చోటు చేసుకుంటున్న ప్రమాదాల నేపథ్యంలోనైనా అధికార యంత్రాంగం స్పందించి ఈ రహదారిలో తక్షణం మరమ్మతులు చేపట్టాలని వాహన దారులు కోరుతున్నారు. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు తగిన దృష్టి సారించాల్సి ఉందన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

B.ఫార్మసీ, Bachelor of Physiotherapy (BPT), B.Sc, నర్సింగ్, GNM నర్సింగ్, మేనేజ్‌మెంట్ సీట్లకై: 9866939320,7013448102

DISTANCE EDUCATION

వన్ సిట్టింగ్ డిగ్రీ, B.Tech, MBA, MCA, M.Sc, నర్సింగ్ కోర్సులకు గుజరాత్, సిక్కిం, అరుణాచల ప్రదేశ్‌లో ప్రముఖ యూనివర్సిటిల నుండి ఇప్పించబడును. ఒంగోలు 7093621555

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..

97011 12824

ఒంగోలు 80087 09902

మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 500

Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

REAL ESTATE

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

ఒంగోలు, గుంటూరురోడ్డు A1 ఫంక్షన్‌హాల్ ఎదురురోడ్డులో వ్యాపారములకు అనుకూలమైన 18గదులు, 9గదులు స్థలం అమ్మబడును. నారాయణరావు. సెల్: 9440563799.

TO LET

COMMERCIAL

ఒంగోలు, గుంటూరురోడ్ రిజిష్టర్ ఆఫీసు ప్రక్కన గల KB బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ (1300Sft) కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. 9100290022.

JOBS

Wanted Lady Computer Operators Lady Telecallers for Educational Consultancy Ongole. Sal: 10-15K. Cont: 90529 75353.

Wanted B.Com/ M.Com/ MBA Finance/ CA IPCC Dropouts to be work as Field Executive in Ongole in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact ✆ 70135 11502 or Mail to kowthahr@gmail.com

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 7019326579, 9392182210.

శ్రీ బాలాజీ సర్వీసెస్ ప్రకాశం జిల్లా నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: ✆ 92814 44697, 92814 44698.

ITC కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. Q: 10th ఆపై Age: 20 to 30y. జీతం+ఇన్సెంటివ్స్. ఇంటర్వ్యూ: 22,24,25th. ✆ 6281198937

FACULTY/ TEACHERS

Social Teacher-8th to 10th Classes. Science, English Teachers - 6th, 7th, 8th Classes in a historical School, Chimakurthi. Salary: Based on your Talent. Contact: 8309231003, 9849856656.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. ఒంగోలుటౌను ఫ్రూట్స్ షాపుకు TATA ACE, INDRA V-30 వ్యాన్‌కు బ్యాడ్జ్ లైసెన్స్‌కల నేషనల్ డ్రైవర్స్ కావలెను. ✆ 6304388821.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం
•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ఉపన్యాసాలతో అలరించి.. బహుమతులు సాధించి..

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అన్న అంశంపై పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు. ప్రథమ బహుమతి బి.లీలాదీక్షిత్, ద్వితీయ బహుమతిని జె.స్వెల్లి, తృతీయ బహుమతి ఎస్.మణిశ్రీ గెలుచుకున్నారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, అధ్యాపకులు వై.కిరణ్మయి ప్రశంసా పత్రాలు అందజేశారు. ▸ యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పట్టణంలోని చైతన్య ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు ఉత్సాహంగా సాగాయి. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై జరిగిన పోటీల్లో 99మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన ఎం.ఆద్య(ప్రథమ), ఎస్కే మహబూబ్‌సుభాని(ద్వితీయ), జి.మేఘన(తృతీయ) స్థానాల్లో నిలిచారు. ఈనాడు అందించిన బహుమతులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మిశ్రీ, కె.విజయరాజు, పి.అనిల్, వనమ్మ, అరుణశ్రీ పాల్గొన్నారు.

పొదిలి: బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ నరసింహారావు, అధ్యాపకులు కిరణ్మయి

▸ మార్కాపురం గ్రామీణం : 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై దరిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఎం.రజిత (8వ తరగతి) ప్రథమ, యు.రుద్ర వెంకట సాయి (10వ తరగతి) ద్వితీయ, డి.నాగూర్‌వలి (9వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు మల్లికార్జున, మాధవి, తరంగిణి, పార్వతి, నాగరాజు, బాబూరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

వై.పాలెం బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం గ్రామీణం : విజేతలతో హెచ్ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు

బాధితులకు చెక్కుల అందజేత

మార్కాపురం గ్రామీణం: మార్కాపురం పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి అందజేశారు. 9 మందికి రూ.3,58,258 విలువ గల చెక్కులను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను పలకరించి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న వసంతలక్ష్మి, తెదేపా శ్రేణులు

ప్రతి కూడలిలోనూ నిఘా కళ్లు

☛ గంజాయి నియంత్రణకు బృందాలు
☛ డీఎస్పీ యు. నాగరాజు

జిల్లాలో కీలకమైన పశ్చిమ ప్రాంతంలో ఇటీవల చోరులు బెడద పెరిగింది. గంజాయి కేసులు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజుతో 'ఈనాడు' ముఖాముఖి నిర్వహించింది. డివిజన్ పరిధిలో తీసుకొస్తున్న మార్పులను వివరించారు. ఆ విశేషాలు..- న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్,

ముఖాముఖి

డివిజన్‌వ్యాప్తంగా కెమెరాలు..

మార్కాపురం పరిధిలో నిఘా కట్టుదిట్టం చేశాం. డివిజన్‌వ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో నిఘా కెమెరాలు ఏర్పాటుచేయడంతో దొంగల కదలికలు గుర్తించే వీలు చిక్కింది. అందువల్ల చోరీ కేసులను కూడా సాధ్యమైనంత త్వరలో ఛేదిస్తున్నాం. దొంగల పని పట్టేందుకు ఐడీ పార్టీలు ఏర్పాటు చేస్తున్నాం. ఈగల్ టీం కూడా నిరంతరం పనిచేస్తోంది.

ప్రమాదాల కట్టడికి.. చోదకులకు అవగాహన

ఇటీవలకాలంలో దోర్నాల ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహించాం. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించాం. వారి తీరులో మార్పు రాకుంటే కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఇదో దీర్ఘకాలిక కార్యక్రమంలా చేపడుతున్నాం. శిరస్త్రాణాలు ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తే..జరిమానా విధించడమే కాకుండా తక్షణం శిరస్త్రాణం కొనేలా చేస్తున్నాం.

ఆ కాలనీలపై ప్రత్యేక నిఘా

మార్కాపురంలోని కొన్ని కాలనీల్లో గత కొంతకాలంగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న దానిపై స్పష్టమైన సమాచారముంది. ఈ నేపథ్యంలో ఒడిశా నుంచి తీసుకొస్తున్న వారిపై ఓ కన్నేశాం. గిద్దలూరులో గంజాయి విక్రయిస్తున్న పలువురిని అరెస్టు చేయడంతో కొంత వరకూ కట్టడైంది. గంజాయి నియంత్రణకు బృందాన్ని ఏర్పాటుచేశాం. మార్కాపురం పెద్దట్యాంక్, పూల సుబ్బయ్య కాలనీ, బాపూజీ కాలనీల్లో నిఘా పెంచాం. యువకులు, పిల్లల కదలికలపై వారి తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలి.

సైబర్ ఉచ్చు నుంచి..

సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే స్వీయ నియంత్రణ ముఖ్యం. ఆర్డర్ చేయకున్నా.. వచ్చే కొరియర్ పార్సిళ్లతో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పలు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, ప్రధాన కూడళ్లలో అవగాహన కల్పించాం. వాట్సాప్ ద్వారా వచ్చే పెళ్లి శుభలేఖలు, ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. నగదు చోరీకి గురైతే 1903 నంబర్‌కు ఫిర్యాదు చేయాలి.

పట్టణంలో మళ్లీ వన్ వే తీసుకొస్తాం..

మార్కాపురం పట్టణంలో సిబ్బంది కొరత ఉంది. మొదట సెవెన్‌హిల్స్ నుంచి వన్ వే ఏర్పాటుతో ట్రాఫిక్ సాఫీగా వెళ్లిపోయేది. తర్వాత రోజుల్లో కొందరు ప్రజాప్రతినిధుల జోక్యంతో వన్ వే వ్యవస్థను తీసి వేయాల్సి వచ్చింది. మళ్లీ వన్ వే ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేస్తాం.

30న కాపునాడు సభ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 30న విజయవాడలో నిర్వహించే కాపునాడు స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని కాపు నాయకులు కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మార్కాపురంలో జిల్లా కాపునాడు కమిటీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులు అన్ని రంగాల్లో వెనుకంజలో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం కాపు సామాజిక వర్గం అభ్యున్నతికి కృషి చేసి చేయూతనివ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో కాపు సంఘం సీనియర్ నాయకులు సి.రఘురాంమూర్తి, పి.కోటేశ్వరరావు, సి.సుధాకరబాబు, జి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep. by it's Branch Manager, **Markapur** Branch, Prakasam District, I issue the following **PUBLIC NOTICE** to general public.

One Gottam Miriyamma, W/o Lazar of GOTTAMINDLU - Village, Chinthalapalem Post, Besthavaripeta Mandal, Prakasam District **intends to** create Equitable Mortgage over the following schedule property of **her**. As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within Five days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District, Markapur Registration District, Cumbum Sub-District, Besthavaripeta Mandal, Nekunambad Grama Panchayath, In Chinthalapalem Village Ilakha, **Vacant site** to the extent of Ac.0-04 1/2 cents or **218 Sq.Yrds** or 183.12 Sq.Meters **out of** Sy.No.217 to the extent of Ac.0-24 cents and Sy.No.218 to the extent of Ac.0-26 cents, Bounded by **North:** Vacant site of Executee's husband Lazar, **South:** Vacant site of Gottam Nagaiah, **East:** Road, **West:** Panta Kaaluva.

Sd/- **SHAIK YUSUF ALI, B.Com, LL.B.,**
Advocate & Legal Advisor for
Shriram City Union Finance Ltd., 10th ward,
Markapur -533316, Prakasam District.
(Cell No. 9440565787)
Markapur
Date:21-11-2025

అదాలత్‌లో 16 సమస్యలు పరిష్కారం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం ముందుంటుందని విద్యుత్తు అదాలత్ సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేల్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ ఆడిటోరియంలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలపై అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 18 వినతులు రాగా అందులో అధికారులు 16 వినతులను అక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. ఇందులో ఎక్కువగా అధిక విద్యుత్తు బిల్లుల సమస్యలున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ మాట్లాడారు.. విద్యుత్తు సమస్యలపై అధికారులు సిబ్బంది వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, అదాలత్ సాంకేతిక సభ్యుడు కృష్ణనాయక్, సభ్యులు ఎ.సునీత, విద్యుత్తు డీఈ నాగేశ్వరరావు, ఏఈ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు వినతులు ఇస్తున్న వినియోగదారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే

?: నాగంపల్లి ఎస్సీకాలనీ నివాసాల నుంచి వచ్చే మురుగు డ్రైనేజీల్లో పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. శుభ్రం చేయించాలి. **–నాగయ్య, గ్రామస్థుడు**
✓: రెండు రోజుల్లో కాలువల్లోని మురుగు తొలగిస్తాం. **– తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి**

?: మునగపాడు పంచాయతీలోని బసాపురంలో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రివేళ చీకట్లో రాకపోకలు సాగించాల్సి వస్తుంది. **– శివయ్య, స్థానికుడు**
✓: వారంలో కొత్త దీపాలు వేయించి సమస్యను పరిష్కరిస్తాం. **– శ్రీదేవి, ఈవోఆర్డీ**

?: సిద్దవరం, చినారికట్ల గ్రామాలకు దూపాడు సాగర్ పథకం ద్వారా మంచినీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. ప్రతి రెండురోజులకో సారి సరఫరా కావాల్సి ఉండగా..ఎప్పుడు వస్తుందో తెలియని దుస్థితి నెలకొంది. అధికారులు చొరవచూపి సమస్య పరిష్కరించాలి. **–శ్రీనివాసులు, చెన్నయ్య, సిద్దవరం**
✓: తాగునీటి సమస్యను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తాం. **–జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

కంభం, న్యూస్‌టుడే

?: కందులాపురం పంచాయతీ పరిధి తుర్లుపాడు వెళ్లే రోడ్డులో పోలేరమ్మ గుడి ఎదురుగా మురుగు కాలువ సరిగా లేకపోవడంతో రహదారిపైకి నీరు వస్తోంది. ఇటీవల కురిసిన వర్షానికి తారురోడ్డు పాడైపోతోంది. దాన్ని బాగు చేయించాలి. **– నాగేంద్రరాజు, స్థానికుడు**
✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **– విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో, కంభం**

పెద్దారవీడు, న్యూస్‌టుడే

?: కాలువలు లేకపోవడంతో మురుగు మొత్తం నిల్వ చేరి నివాసాల మధ్య దుర్వాసన వస్తోంది. సమస్యను పరిష్కరించగలరు. **– పి.చంద్రశేఖర్, తంగిరాలపల్లి**
✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి రెండు రోజుల్లో మురుగు సమస్యను పరిష్కరిస్తాం. **– జాన్ సుందరం, ఎంపీడీవో**

పొదిలి, న్యూస్‌టుడే

?: కొత్తూరులోని జహంగీర్‌బాషా వీధిలో కాలువల నిండా మురుగు పేరుకు పోయింది. పూడిక తొలగించాలి. **– అంజి, పొదిలి.**
✓: సిబ్బందిని పంపించి కాలువలు శుభ్రం చేయిస్తాం. **– ఎ.మారుతీప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పొదిలి.**

బేస్తవారపేట, న్యూస్‌టుడే

?: సోమవారపేట ప్రాథమిక పాఠశాలకు పూర్తి స్థాయిలో ప్రహరీ లేని కారణంగా సర్పాలు, విషపురుగులు నేరుగా తరగతి గదుల్లోకి వస్తున్నాయి. దీంతో నిత్యం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు భయ భయంగా పాఠశాలలో గడపాల్సి వస్తోంది. అధికారులు స్పందించి పాఠశాలకు పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. **– ఎం.బాలభారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని**
✓: ప్రహరీల నిర్మాణానికి ప్రస్తుతం ఎటువంటి నిధులు మంజూరు కావడం లేదు. అక్కడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నిధులు మంజూరు కాగానే ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **– ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంఈవో–1, బేస్తవారపేట**

విడివిడిగా చెత్త సేకరణ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర ప్రతిరోజు గ్రామాల్లో తడి, పొడి, హానికర చెత్తను విడివిడిగా సేకరించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. శుక్రవారం చెట్టిచర్లలో 56 మంది గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్‌గార్డులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త సంపద కేంద్రాల వద్ద వర్మీ కంపోస్టు ఎరువు తయారుచేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జిలానీ బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తావునాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

గిద్దలూరు పట్టణం: మొంథా తుపాను ప్రభావంతో తెగిన చెరువులు, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పంటలు కోల్పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించాలని కోరారు. గిద్దలూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి రైతుల వద్ద మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చూడాలని విన్నవించారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

సీఎం చంద్రబాబుకు సమస్యలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

బాధితుల కోసమే ప్రజా దర్బార్

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వారంలో ఒక రోజు ప్రజాదర్బార్ నిర్వహిస్తుందని తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తెదేపా నాయకులు చేకూరి ఆంజనేయులు, వెంగళరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న తెదేపా నేత ఎరిక్షన్‌బాబు

రైతులతో మాట్లాడుతున్న ఉద్యానశాఖ అధికారులు

పంటల పరిశీలన

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని కర్రోల, సానికవరం, రాజంపల్లి గ్రామాల్లో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ కేంద్ర బృందం సభ్యులు పంట పొలాలను పరిశీలించారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పంటలు, నర్సరీలను పరిశీలించారు. అనంతరం సాగు పద్ధతి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారులు జమదగ్ని, ఆదిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited, Giddalur Branch of Prakasam District, I issued the following **PUBLIC NOTICE** to the General Public. One, **Patan Ismail Khan S/o Mahaboob Khan, Markapur Town,** Prakasam District **intended to borrow loan** and create Equitable mortgage of their Schedule Properties in favour of my Client for the loan to be borrowed by Them. As such if any has any claims, Charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., Should be informed by them to me within Five days from the date of this Public Notice, Otherwise later objections will not bind my Client in this regard

SCHEDULE: Prakasam District, Ongole Regd. Dist, Markapur Sub-Regd. Dist, Markapur Municipality, Tarlupadu Road Locality, near D.No. 1-203-Z-73-77, vacant site in Sy. No.407/1A1 an extent of 96.64 Sq. yrds or 81.34 Sq.mts, bounded by **East:** 16 feet width road, **South:** Site of Patan Farooq Khan, **West:** House of Akula Subbarao, **North:** House of Akula Subbarao ie., admeasuring that East to West: 60 feet or 18.00 Sq.mts, North to South: 14.52 feet or 4.35 Sq.mts in total an extent of 96.64 Sq yrds or 81.34 Sq.mts vacant site.

Sd/- **BODDU PRAKASH,** ADVOCATE
M.Sc., M.Ed., L.L.B.,
Near Head Post Office, GIDDALUR
-523357, Cell: 9393466730
GIDDALUR,
Date:21-11-2025

సమైక్యంగా ఉంటేనే హక్కుల సాధన

పొదిలి, న్యూస్‌టుడే: సమైక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోగలమని వక్తలు సూచించారు. పొదిలి తాలూకా ఎన్జీవో నూతన కమిటీ ఎన్నికలు శుక్రవారం సాయి కళ్యాణ మండపంలో జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం పొదిలి తాలూకా ఎన్జీవో కమిటీ ఎన్నిక నిర్వహించారు. కంభం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వి.రాధాకృష్ణ, ఎస్.ఎం.సుభానీ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. 16 పోస్టులకు 16 మంది నామపత్రాలు వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్షుడిగా ఎల్.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులుగా ఎస్కే నాగూర్‌వలీ, ఉపాధ్యక్షులుగా ఎస్కే కరీముల్లా, ఎస్కే అబ్దుల్ ఆరిఫ్, జె.వెంకటేశ్వర్లు, ఎస్కే యూసూఫ్, కళాప్రపూర్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే సందానీ బాషా, కోశాధికారిగా కె.విజయ ఎన్నికయ్యారు.

ఎన్నికైన పొదిలి తాలూకా ఎన్జీవో కమిటీ సభ్యులు

రిప్లయి/ఖండన నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, కంభం మండలం, కంభం గ్రామం (1) **కశిరెడ్డి లక్ష్మీరెడ్డి కుమారుడు ఈశ్వరరెడ్డి** (2) **కొణతం చిన్న సుబ్బారెడ్డి గారి భార్య క్రిష్ణవేణి** గారి తరపున సంజాయిషి పొంది, శ్రీ యస్.వి. చలపతిరావు, అడ్వకేట్ కంభం వారు తన క్లయింటు అయిన యంబడి నాగేశ్వరరావు భార్య నాగలక్ష్మీదేవి గారి తరపున **07-11-2025**వ తేదీన ఈనాడు ప్రకాశం జిల్లా ఎడిషన్ పేపర్‌లో ప్రచురించిన పబ్లిక్ నోటీసుకు తెలియజేయు **రిప్లయి/ ఖండన నోటీసు:**

సదరు పబ్లిక్ నోటీసులోని అంశములు అబద్ధములైవున్నవి. వాస్తవములో నీ క్లయింటు అయిన యంబడి నాగలక్ష్మీదేవి గారికి చాలా సంవత్సరముల కిందట వివాహము జరిగియున్నది. ఆమె వివాహ కాలములో అప్పటి కుటుంబ పరిస్థితులను గమనించి ఉమ్మడి కుటుంబ ఆస్థులలో ఆమె వాటాకు రాబడు మొత్తమునకు వివాహ లాంఛనములుగా ఇచ్చి వివాహము జరిపియున్నారు. అప్పటి నుండి ఆమెకు తన తల్లిదండ్రుల ఆస్థులలో ఎలాంటి వాటా కాని, ఉమ్మడి హక్కు అనుభవములు ఉంటున్నది కాని లేదు అంతే కాక తన తండ్రిగారైన బొర్రా నాగేశ్వరరావు గారు గతించిన దర్మిలా కుటుంబ ఆస్థులన్నియు ఆమె తల్లిగారైన బొర్రా నాగేశ్వరమ్మగారి పేరున రెవిన్యూ రికార్డులలో నమోదు కాబడియుండినవి. అందువలన వారి కుటుంబ ఆస్థులను సదరు బొర్రా నాగేశ్వరమ్మ ఆమె కుమారుల తరపున విక్రయించుచు, కొనుగోలుదార్లకు విక్రయ దస్తావేజులు వ్రాయించి స్వాధీనపరచియున్నది. అదే విధముగా మీ నోటీసులో నమోదించిన 1వ అయిటము కందులాపురం గ్రామ ఇలాకా స.నెం. **50/1బిలో ఎ 0.84 1/2** సెంట్లు భూమిని నా క్లయింట్లలలో 2వ యిస్సం వారైన కొణతం లక్ష్మీదేవిగారికి 03-02-2018వ తేదీన విక్రయించి స్వాధీనపరచియున్నది. దర్మిలా ఆమె సదరు భూమిని ప్లాట్లుగా విభజించి కొన్ని ప్లాట్లను సహా విక్రయించియున్నది. ఈ నోటీసు దాఖలా 2వ అయిటము స.నెం. **663/1సిలో ఎ 2.72**సెంట్లు **విస్తీర్ణము** గల భూమిని నా క్లయింట్లలో 1వ వారైన కశిరెడ్డి ఈశ్వరరెడ్డి గారు 18-05-2015వ తేదిన రిజిష్టరు విక్రయ దస్తావేజు ద్వారా విక్రయించుకొని స్వాధీనము పొంది అనుభవించుకొనుచున్నారు. ఆ విధముగా నా ఇరువురు క్లయింట్లు క్రమమైన ప్రతిఫలమునకు ఎలాంటి దురభిప్రాయములు లేకుండ కొనుగోలు చేసుకొని అనుభవించుకొనుచున్నారు. వారి పేరున రెవిన్యూ రికార్డులలో సహా నమోదు కాబడి ఉన్నవి. అయితే ప్రస్తుతం సదరు భూముల విలువ మార్కెట్టులో ఎక్కువగా ఉన్నదని **నా క్లయింట్ల నుండి అక్రమముగా పైకము పొందవలెననే ద్రోహ తలంపుతో** మీ క్లయింటు యొక్క తల్లి **అయిన బొర్రా నాగేశ్వరమ్మ, సోదరులు అయిన బొర్రా నాగ పార్థసారధి, బొర్రా కిరణ్ గారలు** మీ క్లయింటుతో లాలూచీపడి ఆమె పేరున మీ నోటీసులో నమోదించిన దావాను దాఖలు చేసియున్నారు. పై తెల్పిన భూములలో నా క్లయింట్లు ఇరువురు సంపూర్ణ హక్కులు కలిగి వారి ఇష్టానుసారము అనుభవించుకొనుటకు పరాధీనము చేసుకొనుటకు హక్కులు కలిగియున్నారు. వారి హక్కులను ప్రశ్నించుటకు **మీ క్లయింటుకు ఎలాంటి హక్కు అధికారము లేదు.** కావున యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై తెల్పిన భూములయందు మా ఇరువురు క్లయింట్లు సర్వహక్కులు కలిగియున్నారనియు వాటిని ఆక్షేపించుటకు గాని, ప్రశ్నించుటకు గాని సదరు **యంబడి నాగలక్ష్మీదేవి గారికి** గాని మరియు ఇతరులకు గాని ఎలాంటి హక్కు అధికారము లేవనియు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

స్థలం: గిద్దలూరు
తేది: 21-11-2025
ఇట్లు/- **యస్.వి. నాగేంద్రబాబు,** అడ్వకేట్
గిద్దలూరు

మార్కాపురం జిల్లా ఏర్పాటుచేయాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుచేయాలని కోరుతూ యర్రగొండపాలెం ఎన్జీవో కార్యాలయ ప్రాంగణంలో అఖిలపక్ష నాయకులు శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐకాస కన్వీనర్ మెడబలిమి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, సీపీఐ జిల్లా నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ శ్రీశైలాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టాలన్నారు. గత పాలకుల ధోరణి వల్ల ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందన్నారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేశపోగు సుదర్శనం, ఎంసీజే రాష్ట్ర నాయకుడు రజాక్, బీఎస్పీ నాయకుడు రాచీటి ప్రసాద్, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నినాదాలిస్తున్న ఐకాస నాయకులు

ఆక్రమణల తొలగింపునకు ఆదేశం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: సర్వీస్ రోడ్లపై ఆక్రమణలను తొలగించాలని జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సుశీల అధికారులను ఆదేశించారు. బేస్తవారపేటలోని అమరావతి-అనంతపురం జాతీయ రహదారి పక్కనున్న సర్వీస్‌రోడ్లపై కబ్జాలను శుక్రవారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. దుకాణాలు, తోపుడుబండ్లు, ఆటోవాలాల వల్ల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీసి పలువురికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆర్టీవో శ్రీచందన, సైట్ ఇంజినీర్ అశోక్, డీఈఈ నరసింహులు, సీఐ మల్లికార్జున తదితరులున్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి అయ్యప్పస్వామి దేవాలయం వద్ద శుక్రవారం రాత్రి పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అరటిబోదెలతో స్వామివారి మండపాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మెట్లపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్యస్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. వందలాదిమంది సకల మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న స్వాములు

పోలిస్వర్గం పూజలు..

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక దేవాలయం వీధిలోని ప్రసన్న రామస్వామి ఆలయంలో పోలిస్వర్గం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు చక్కా మాలకొండ నరసింహారావు, రాజేశ్వరి పాల్గొన్నారు. ▸ మార్కాపురం పట్టణం: పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయం, కోనేటి వద్ద శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని నాగమయ్య విగ్రహాల వద్ద మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.

మార్కాపురం పట్టణంలోని నాగమయ్య విగ్రహాల వద్ద..

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

బేస్తవారపేట: విద్యుత్తు పరివర్తకాలకు దిమ్మెలు ఏర్పాటు చేయనున్న దృష్ట్యా శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం మూడున్నర వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నారు. బేస్తవారపేట పట్టణంలోని బీసీ కాలనీ, గాంధీబజార్, జగన్నాయకుల వీధి, తహసీల్దార్ కార్యాలయం బజార్ తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ సన్యాసిరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కనిగిరి: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. పొదిలి మండలం అక్కచెరువుకు చెందిన సురేష్(25), అయ్యప్ప మాల ధరించారు. ఈ నెల 19న భైరవకోన, నారాయణ స్వామి ఆలయాల్లో దైవ దర్శనం చేసుకుని అదే రోజు రాత్రి కనిగిరి మండలం నందనమారెళ్ల బాలకోటేశ్వర దేవస్థానానికి వచ్చి అక్కడే నిద్రిస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. ఒంగోలు రిమ్స్‌లో చేరగా. . చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

▸ **గుండెపోటుతో విద్యుత్తు ఉద్యోగి :** **తాటిచెర్ల (కొమరోలు గ్రామీణం):** తాటిచెర్ల విద్యుత్తు ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎం.బీకోజి నాయక్ (44) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. ఈయన గతేడాది బదిలీపై తాటిచెర్లకు వచ్చి లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు, మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కొనలేం.. తినలేం..

☛ ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు

న్యూస్‌టుడే, పొదిలి

కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో జనం బెంబేలెత్తుతున్నారు. గత నెలలో కురిసిన వర్షాలకు కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. ఉన్న కొద్దిపాటి వాటిని హైదరాబాద్, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. సాధారణంగా పశ్చిమ ప్రాంతానికి ఒంగోలు, చిలకలూరిపేట తదితర ప్రాంతాల నుంచే కూరగాయలు దిగుమతి అవుతుంటాయి. ఆకుకూరలు, ఇతరత్రా పంటలు స్థానికంగా పండిస్తుంటారు. అయితే ఇటీవలి వర్షాలకు ఇక్కడి పంటలు దెబ్బతినడంతో అన్నిరకాల కూరగాయలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్నారు. ప్రస్తుతం టమోటా కిలో రూ.60 పలుకుతోంది. దొండ, బెండ, మిర్చి, ఉల్లిగడ్డలు, వంకాయల ధర మొన్నటి వరకూ కిలో రూ.60 వరకూ ఉండేది. ప్రస్తుతం వీటి ధర రూ.80కు చేరింది. ఇక క్యారెట్, బీట్‌రూట్ కిలో రూ.వంద, చిక్కుడు కాయలు కిలో రూ.120కు చేరింది. మునగకాయ ఒక్కొక్కటి రూ.20 ఉంది. ఆకుకూరల కట్ట గతంలో ఏదైనా రూ.10కు ఇచ్చేవారు. ఇప్పుడు రూ.15కు పెంచారు. ప్రభుత్వం స్పందించి రైతుబజార్లలో తక్కువ ధరలకు కూరగాయలు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కూరగాయలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఆదరణ కూడిక ఆహ్వానము

నీతిమంతులు నశించుట చూచి ఎవరును దానిని మనసున పెట్టరు. భక్తులైన వారు కొనిపోబడుచున్నారు. కీడు చూడకుండా నీతిమంతులు కొనిపోబడుచున్నారని ఎవనికిని తోచదు. యెషయా 57:1
గుండె చెదిరినవారిని ఆయన బాగు చేయువాడు
చెదిరిన ఇశ్రాయేలీయులను పోగుచేయువాడు కీర్తనలు 147:3

కీ.శే. డా॥ రీటా సుగుణ సుందరి గారు
M.Sc., M.Ed., M.A(Psy), M.Phil, PGDCP, P.hd, S.E.T & N.E.T
Andhra Kesari University Board of study Director
ప్రిన్సిపల్: B.Ed,M.Ed సెయింట్ పాల్స్ కళాశాల, గిద్దలూరు
జననం: 7-7-1968 మరణం: 17-11-2025

ది 17 నవంబరు 2025న ప్రభువు మహిమనందు నిద్రించినారు అని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
కావున ది. 22.11.2025న సెయింట్ పాల్స్ కళాశాల ఆవరణలో సెయింట్ పాల్స్ చాపెల్ ఆవరణ యందు స్తుతి కూడిక నిర్వహించబడును.

ఇట్లు
సెయింట్ పాల్స్ ఎడ్యుకేషనల్ విద్యాసంస్థలు మరియు స్టాఫ్

కనిగిరి: బాలికలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు

సింగరాయకొండ ప్రభుత్వ బాలుర పాఠశాలలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

వాణి వినిపించి.. విజేతగా నిలిచి

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవపోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీల్లో జి.సాయి చంద్రిక, డి. లోహిత, షేక్ సల్మా తదితరులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయులు కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు జి.సుబ్బారెడ్డి, పద్మశ్రీ, అలివేలమ్మ, లక్ష్మీనర్సమ్మ, భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, నాగ పద్మజారాణి, అనూరాధ, రషీద తదితరులు బహుమతులు అందజేశారు.

● దర్శి: 'ఈనాడు' ఆధ్వర్యంలో దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపన్యాస పోటీల్లో అఖిల్‌కుమార్, ఎస్కే.రబ్బాని, వి.సత్యనారాయణలు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ఇన్‌ఛార్జి హెచ్ఎం నారాయణ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు హనుమయ్య, వెంకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● సింగరాయకొండ గ్రామీణం: స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. జాన్‌హోసన్నా ప్రథమ, జి.పవన్‌కుమార్ ద్వితీయ, వి.అఖిల్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రామారావు, కేశవ రాజు, యాకోబు, భవానీ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలతో దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం

పీసీపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని రైతులు నల్లబర్లీ పొగాకు సాగు చేయకుండా అధికారులంతా అవగాహన కల్పించాలని తహసీల్దార్ ఉష, వ్యవసాయ అధికారి రంగకృష్ణ సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది నల్లబర్లీ పొగాకును ప్రభుత్వం నిషేధించిందన్నారు. తెల్లబర్లీ సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధులతో ఒప్పందపత్రం తీసుకోవాలని స్పష్టం చేశారు. ● హనుమంతునిపాడు: నల్ల, తెల్లబర్లీ పొగాకు సాగుపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబరు 740ని ప్రతి రైతు విధిగా పాటించాలని ఏవో రవికుమార్ సూచించారు. తహసీల్దారు కార్యాలయంలో అధికారులు, రైతలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దారు నాగుల్ మీరా, వీఆర్వోలు పాల్గొన్నారు.

రుణం.. సద్వినియోగం

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పొదుపు సంఘాల మహిళల్లో కొందరు మెప్మా ఆధ్వర్యంలో తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ స్వయం సమృద్ధి సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకుని తమతో పాటు మరి కొంతమందికి నిత్యం ఉపాధి కల్పిస్తున్నారు. అందుకు వారు చేస్తున్న కృషి, కుటుంబ సభ్యుల తోడ్పాటు, ఇతర వివరాలను తెలుసుకుందామిప్పుడు. -న్యూస్‌టుడే, కనిగిరి

మున్సిపాలిటీ - కనిగిరి
పొదుపు సంఘాలు -936
సభ్యులు- 9,368 మంది
రుణం పొందిన సంఘాలు -278
తీసుకున్న మొత్తం: రూ.3.80 కోట్లు
ప్రస్తుత టర్నోవర్: రూ. 2 కోట్లకు పైగానే

హోల్‌సేల్ వస్త్ర దుకాణం నిర్వహిస్తూ..

వనితా వందనం

కనిగిరి మహాలక్ష్మమ్మ చెట్టు వీధికి చెందిన ప్రగతి గ్రూపు సభ్యురాలు **కోట వెంకట సుధారాణి** రూ. 2 లక్షలు రుణం పొందారు. భర్త సాయంతో కొంత పెట్టుబడి పెట్టి వస్త్ర దుకాణం ఏర్పాటు చేశారు. చీరాల, బాపట్ల, కావలి, నెల్లూరు, ముంబయి తదితర ప్రాంతాల నుంచి రెడీమేడ్ దుస్తులు, క్లాత్ తెప్పించి గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న వస్త్ర దుకాణాలకు హోల్‌సేల్‌గా విక్రయిస్తుంటారు. కనిగిరిలోనూ దుకాణం అద్దెకు తీసుకుని వస్త్ర వ్యాపారం చేస్తున్నారు. బ్యాంకు రుణం వాయిదాల ప్రకారం చెల్లిస్తూ తమ ఇద్దరు పిల్లలను చదివించుకుంటున్నామని ఆమె తెలిపారు.

టైలరింగ్ సామగ్రి తెచ్చి...

కనిగిరి పట్టణం గార్లపేట రోడ్డుకు చెందిన షేక్రాన్ గ్రూపు సభ్యురాలు **ఉమాదేవి.** బ్యాంకు ద్వారా రూ. 2 లక్షల రుణం తీసుకున్నారు. దీంతో టైలరింగ్ సామగ్రి విక్రయ దుకాణాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు చీరలు, బ్లౌజు కుట్టే సమయంలో కావాల్సిన వస్తువులను ఈమె విక్రయిస్తుంటారు. దీంతో పాటు ఆర్డర్లపై బ్లౌజులు కుట్టి అందజేస్తుంటారు. ఇలా వచ్చిన ఆదాయంతో వాయిదాలు కడుతూనే.. కుటుంబ పోషణ, పిల్లల చదువులకు ఉపయోగిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఆర్డర్లపై స్టీలు వస్తువులు విక్రయిస్తూ..

కనిగిరి రామాలయం ప్రాంతానికి చెందిన శ్రీరామ గ్రూపు సభ్యురాలు **పేరూరి శ్రీదేవి.** మెప్మా ఆధ్వర్యంలో రూ.2 లక్షల రుణం తీసుకున్నారు. కుటుంబ సభ్యులతో పాటు మరొకరి సాయంతో ఇతర ప్రాంతాల్లో స్టీలు వస్తువులు కొనుగోలు చేసి కనిగిరి, పామూరు, పీసీపల్లి, హనుమంతునిపాడు, వెలిగండ్ల తదితర ప్రాంతాలకు ఆర్డర్ల మేరకు పంపిస్తుంటారు. కనిగిరిలోని సొంత దుకాణంలోనూ వీటిని విక్రయిస్తున్నారు. ఇత్తడి సామాన్లు సైతం కొనుగోలు చేస్తున్నారు. ఇలా ఖర్చులన్నీ పోను నెలకు రూ. 20 వేల వరకు ఆదాయం పొందుతున్నామని, దీంతో తమ ఇద్దరు కుమారులను చదివించుకుంటున్నామని శ్రీదేవి చెబుతున్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు చొరవ

టంగుటూరు, న్యూస్‌టుడే: చేపల పెంపకంతో మత్స్యకారుల జీవనోపాధిని పెంచుతామని, వారి సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మండలంలోని తూర్పు నాయుడుపాలెం, మల్లవప్పాడు చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో ఈ ఏడాది రిజర్వాయర్లు, చెరువుల్లో నీరు చేరింది, త్వరలో 7 లక్షల చేప పిల్లలను వదలనున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధ భృతి కింద రూ.20 వేలు, సబ్సిడీపై వలలు, బోట్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, సర్పంచి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రి స్వామి, జేడీ శ్రీనివాసరావు, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న తదితరులు

సమస్య ఏదైనా నేరుగా చెప్పండి

కనిగిరి, న్యూస్‌టుడే: మధ్యవర్తుల అవసరం లేదని, నేరుగా సమస్యలు తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక అమరావతి మైదానంలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ కనిగిరి ప్రాంతానికి రూ. కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులు మంజూరు చేయించారన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందని, గ్రామాల్లో తెదేపా నాయకుల ద్వారా దరఖాస్తులు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

పాడిరైతుల ఆదాయం పెంపునకు కృషి

పీసీపల్లి: పాడి రైతుల ఆదాయం పెంచేందుకు మేలు జాతి దూడలే లక్ష్యంగా రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న సిమెన్ ఉపయోగించుకోవాలని ఒంగోలు ఈవోడీ ఎల్డీఏ మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా పశు వైద్య శిబిరంలో 56 గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రూ.17 వేల విలువగల మినరల్ మిక్శ్చర్, లివర్ టానిక్, నట్టల నివారణ తదితర మందులను పాడి రైతులకు ఉచితంగా అందించారు. కనిగిరి, సీఎస్‌పురం ఏడీలు జి. శ్రీనివాసులురెడ్డి, రమేష్, పశువైద్యాధికారులు ఎం. అపుల రెడ్డి, రాజశేఖరరెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు [illegible] పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ అర్జీలను పరిష్కరించాల్సిందే

దొనకొండ, న్యూస్‌టుడే: ప్రజలు వచ్చి సమస్యలు చెప్పినపుడు వాటిని వెంటనే అధికారులు పరిష్కరించేలా పనిచేయాలని తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి సూచించారు. దొనకొండలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. 174 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో వసంతరావు నాయక్, నాయకులు కడియాల లలిత్‌సాగర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ● దర్శి: మొంథా తుపానుతో నష్టపోయిన వారికి, ఆ సమయంలో సేవలు అందించిన వారికి శుక్రవారం అసిస్ట్ సంస్థ సహకారంతో నిత్యావసరాలు అందజేశారు. 160 మందికి, దొనకొండలో 86 మందికి ఒక్కొక్కరికీ 10 కిలోల బియ్యం, ఒక కిలో నూనె, కిలో కందిపప్పు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ నాగదేవి, అధికారులు పాల్గొన్నారు. బత్తువారిపల్లెలో పొగాకు రైతులతో లక్ష్మి మాట్లాడారు.

మొంథా తుపాను బాధితులు, సేవకులకు నిత్యావసర వస్తువులు అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

అర్హులందరికీ ఓటుహక్కు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులకు ఓటుహక్కు కల్పించాలని తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. అర్హత కలిగిన వారు ఓటు హక్కు పొందాలన్నారు. వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా పరిశీలించి తప్పులు ఉంటే సరి చేయాలని సూచించారు. డీటీ శ్రీకాంత్, బీఎల్వోలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపిక

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని బసిరెడ్డిపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్కే. మస్తాన్‌వలి జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపికయ్యారు. సివిల్ సర్వీసెస్ ఆటల పోటీల్లో భాగంగా గురువారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆయన ప్రతిభ చాటారు. త్వరలో గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆయన పాల్గొననున్నారు. ఆయనను ఎంఈవోలు మాల కొండయ్య, రమాదేవి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

రాయితీపై పశువుల దాణా

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మండలంలోని మారెళ్ల రైతు సేవా కేంద్రంలో రాయితీపై పశువుల దాణా పంపిణీ చేశారు. పశువైద్యుడు కాశీరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పాడి రైతులకు ఆర్థిక భారం తగ్గించేందుకు రాయితీపై దాణా అందిస్తుందన్నారు. శుక్రవారం ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు అంజయ్య బస్తాలను రైతులకు పంపిణీ చేశారు.

కాకుటూరిపాలెం వివాదంపై కమిటీ

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని కాకుటూరిపాలెంలో రోడ్డు వివాదం పరిష్కారానికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేశారు. జడ్పీ సీఈవో చిరంజీవి, పంచాయతీ రాజ్ ఈఈ విజయకుమార్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మానాయక్, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శేషగిరిరావు, సింగరాయకొండ తహసీల్దార్ రాజేష్‌లతో కూడిన ఈ కమిటీ శుక్రవారం గ్రామంలో స్థలాన్ని పరిశీలించింది. వివాదాస్పద స్థలం, రోడ్డు మధ్య కొలతలు తీశారు. దీనిపై కలెక్టర్‌కు తెలియపర్చనున్నట్లు ఆర్డీవో తెలిపారు.

కొండపిలో ఉచిత వైద్య శిబిరం

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీనరసింహ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం కొండపిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీనిని ఎస్సై ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. ట్రస్ట్ ఛైర్మన్ కొండారెడ్డి మాట్లాడుతూ.. సుమారు 100 మందికి నేత్ర పరీక్షలు చేసినట్లు తెలిపారు.

భూ ఆక్రమణదారులపై చర్యలకు వినతి

కనిగిరి: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న స్థిరాస్తి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ జయలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. అనుమతులను లేకుండా ప్రభుత్వ భూములను కొందరు రియల్ వ్యాపారాలు ఆక్రమించుకుని వెంచర్లు వేస్తున్నా, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. పరిశీలించి నిజాలు నిగ్గు తేలుస్తామని తెలిపారు.

జీతాలు చెల్లించాలని నిరసన

టంగుటూరు: టోల్‌ప్లాజాలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామి [illegible] డిమాండ్ చేశారు. రెండు నెలలుగా జీతాలు, బోనస్ చెల్లించలేదంటూ టంగుటూరు టోల్‌ప్లాజా కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. త్వరలో జీతాలు చెల్లించేలా చూస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. దీంతో నిరసన విరమించారు.

కంచె.. డ్రిప్‌రెన్నుగా..!

పీసీపల్లి మండలంలోని జంగాలపల్లికి చెందిన ఓ రైతు వినూత్నంగా ఆలోచించి తన పొలానికి కంచె ఏర్పాటు చేసుకున్నారు. బిందు సేద్యం కోసం ఉపయోగించిన ప్లాస్టిక్ పైపులు వాటి వినియోగ కాలం ముగిసిన తరువాత తీగలుగా మార్చి పొలం చుట్టూ నాటిని కర్ర స్తంభాలకు బలంగా చుట్టారు. ఈ ఫెన్సింగ్ సాధారణంగా వేసే ముళ్ల తీగల కంచెకు ఏమాత్రం తీసిపోని విధంగా పశువులు పొలంలోకి రాకుండా సమర్థవంతంగా అడ్డుకుంటుంది. ఈ రకంగా చేయడం వల్ల రైతులకు వేల రూపాయల ఖర్చు ఆదా అవుతుంది. -న్యూస్‌టుడే, పీసీపల్లి

తుప్పల్లో సచివాలయ భవనాలు

న్యూస్‌టుడే, జరుగుమల్లి

గ్రామాల్లో నిర్మించిన సచివాలయ భవనాలు ప్రస్తుతం వెలవెలబోతున్నాయి. జరుగుమల్లి మండలంలో మొత్తం 20 పంచాయతీలకు గాను వైకాపా ప్రభుత్వంలో జనాభా ప్రాతిపదికన 15 సచివాలయాల నిర్మాణానికి ప్రతిపాదించారు. రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒకే సచివాలయాన్ని నిర్మించారు. వీటిలో 14 భవనాల నిర్మాణం పూర్తయింది. కామేపల్లి సచివాలయం కోర్టు కేసుల నేపథ్యంలో ప్రారంభ దశలోనే నిలిచిపోయింది. పూర్తయిన 14 భవనాల్లో కేవలం 7 సచివాలయాల్లోనే ప్రస్తుతం కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మిగిలిన వాటిని ఇంకా ప్రారంభోత్సవం చేయకపోవడంతో ఉపయోగం లేకుండా ఖాళీగా ఉన్నాయి. నిరుపయోగంగా ఉన్న భవనాల వద్ద పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో పశువులకు, పాములకు ఆశ్రయాలుగా మారాయి. కొన్నిచోట్ల తలుపులు, కిటికీలు దెబ్బతిని భవనాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. ఒక్కో సచివాలయ నిర్మాణానికి సుమారు రూ.45 లక్షలు ఖర్చు చేశారు. 2024 ఎన్నికల నాటికే పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేసి ఉండాలి. గుత్తేదారులకు బిల్లులు సకాలంలో చెల్లించనందున పనులు అనుకున్న సమయానికి పూర్తి కాలేదు. దీంతో కొన్ని భవనాలు నిరుపయోగంగానే మిగిలిపోయాయి. ఈ విషయమై ఎంపీడీవో రమణమూర్తిని వివరణ కోరగా.. వీలైనంత త్వరలో భవనాలను వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు.

తుమాడులో చిల్లచెట్లతో నిండిన గ్రామ సచివాలయ ప్రాంగణం

చినుకు పడితే.. చిత్తడే!

దొనకొండ మండలం వెంకటాపురం గ్రామంలోని మట్టి రోడ్డు అధ్వానంగా మారింది. ఏమాత్రం చినుకులు పడినా.. నడవడానికి వీలులేకుండా మారుతుంది. ఆటు వెళ్లాలంటే నిండా బురదతో పాటు జారి కిందపడతామని స్థానికులు భయపడుతున్నారు. గ్రామంలోనే ప్రధాన రోడ్డు అయినందున రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిమెంట్ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో వసంతరావునాయక్ మాట్లాడుతూ.. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మట్టి తోలిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, దొనకొండ

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?:హనుమంతునిపాడు మండలంలోని రసీదుపురంలో ఇంటింటికీ కొళాయిలు దెబ్బతిన్నాయి. - జి.బోయజ్, కాలనీవాసి
✓:సర్పంచితో మాట్లాడి కుళాయిలకు మరమ్మతులు చేయిస్తాం. - శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?:కురిచేడు మండలం పడమర నాయుడుపాలెంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో మహిళలు, చిన్నారులు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయ భ్రాంతులకు గురవుతున్నారు. - రామకృష్ణ, స్థానికుడు
✓: గ్రామంలో వీధి దీపాలు ఎక్కడెక్కడ లేవో పరిశీలించి, రెండు రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం. - మహేష్, సర్పంచి

- న్యూస్‌టుడే, హనుమంతునిపాడు, కురిచేడు

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మైదుకూరు-సింగరాయకొండ 167బి జాతీయ రహదారిపై చీకట్లో సంచరిస్తున్న గేదెలు కనిపించక పలువురు వాహనదారులు ప్రమాదాలబారిన పడిన సంఘటనలు చాలా జరిగాయి. పశువులు సైతం మృత్యువాత పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం పశువుల సంరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాల్లో వీఏఏ అమృత సహకారంతో పశువైద్య వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. 80 గేదెలకు రేడియం బ్యాండ్‌లను కట్టారు. గేదె మెడలో రేడియం బ్యాండ్ ఉంటే వాహనదారులు గుర్తుపట్టి ప్రమాదాలబారిన పడకుండా ఉంటారని విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, స్థానికులు పాల్గొన్నారు.

రేడియం బ్యాండ్‌లతో వ్యవసాయ కళాశాల విద్యార్థులు

మాక్ అసెంబ్లీకి జరుగుమల్లి, వెలిగండ్ల విద్యార్థులు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని అమరావతిలో ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి ఒక్కో విద్యార్థిని ఎంపిక చేస్తుండగా, కొండపి నియోజకవర్గం నుంచి జరుగుమల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎం.పవన్ కుమార్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ శుక్రవారం తెలిపారు. ● వెలిగండ్ల: అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీకి కనిగిరి నియోజకవర్గం నుంచి వెలిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి రావి జితేంద్ర ఎంపికయ్యాడు. ఎంఈవో దేవిరెడ్డి రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు షేక్ గౌసియాబేగం శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు.

తనను ఎంపిక చేయలేదని బాలిక ఆవేదన..

సింగరాయకొండ గ్రామీణం: మాక్ అసెంబ్లీకి ఎంపిక కాకపోవడంపై మండలంలోని ఊళ్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీవర్షిత శుక్రవారం తల్లిదండ్రులతో కలిసి నిరసన చేపట్టింది. ఈ నెల 4న కొండపి ప్రభుత్వ పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపింది. అనంతరం ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వర్ తనను అభినందించి మాక్ అసెంబ్లీకి ఎంపిక చేశారన్నారు. ఇప్పుడు తనను కాదని మూడో స్థానంలో నిలిచిన విద్యార్థిని ఎంపిక చేయడం ఏమిటని ప్రశ్నించింది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతుంది. దీనిపై డీఈవో కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు.

పామూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

పరిసరాల శుభ్రత తప్పనిసరి

వెలిగండ్ల, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని డీడీవో కె.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మొగుళ్లూరులో థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో మాట్లాడారు. నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, బస్టాండ్ తదితర ప్రాంతాలు, వీధులను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. ఎంపీడీవో ఆర్.గంగాధర్, కార్యదర్శి కొండయ్య, సర్పంచి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ● సి.ఎస్.పురం: మండలంలోని కంభంపాడులో ప్రత్యేక పారిశుద్ధ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య లోపం లేకుండా పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని డీడీవో సూచించారు. ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, ఉప ఎంపీడీవో ఎంవీ రమణయ్య, సర్పంచి ఎం.రామయ్య, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు. ●హనుమంతునిపాడు: 23 పంచాయతీల నుంచి వచ్చిన గ్రీన్‌అంబాసిడర్లు మండల కేంద్రం హెచ్ఎంపాడులో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఎంపీడీవో రంగసుబ్బారాయుడు, తహసీల్దార్ నాగుల్‌మీరా, వైద్యాధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు. ● జరుగుమల్లి: చింతలపాలెంలో ఎంపీడీవో ఎం.వి. రమణమూర్తి ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు. ●పామూరు: క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని పామూరులో నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సందడిగా స్వాగత వేడుక

పామూరు: పామూరులోని అనిల్ గార్డెన్స్‌లో శుక్రవారం వివేకా ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థుల స్వాగత వేడుక ప్రిన్సిపల్ మహాలక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, కార్యదర్శి బండి బాస్కరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్త్రాల నిర్వహణ సరిగా ఉండాలి

కనిగిరి, న్యూస్‌టుడే: సబ్‌డివిజన్‌లోని 9 పోలీస్ స్టేషన్ల పరిధిలోని రైటర్లు, క్రైమ్ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి తన కార్యాలయంలో కనిగిరి, పామూరు, కొండపి సర్కిళ్ల పరిధిలోని ఇన్‌స్పెక్టర్ల రైటర్లతో సమావేశం నిర్వహించారు.

పార్కులో అలంకరణ వస్తువుల ధ్వంసం

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ పార్కులో నిర్వహణ లోపం కనిపిస్తుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెయిన్‌లో ఉన్న చలువరాతి ఆకృతిని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గురువారం రాత్రి ఈ సంఘటన జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. పార్కు సంరక్షణకు కాపలాదారుడిని నియమించకపోవటమే ఇలాంటి సంఘటనలు జరగటానికి కారణమని పట్టణవాసులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కులో రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దెబ్బతిన్న ఫౌంటెయిన్

నిలిచిన పనులు.. తేలిన రాళ్లు

న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలంలో 13 కిలోమీటర్ల మేర కనిగిరి - హెచ్ఎంపాడు రహదారి పనులు వారం రోజులుగా నిలిచిపోయాయి. దీంతో కంకర రాళ్లు తేలిన రహదారిలో ప్రయాణం నరకయాతనగా మారింది. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌కు మైనింగ్ అనుమతులు రాకపోవడంతో మెటల్ కొరత ఏర్పడింది. బిల్లుల బకాయిలు చెల్లిచకపోగా పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. ఉన్న పాతరోడ్డు తవ్వి కొత్త రోడ్డు వేసేందుకు చేసిన పనులు నిలిచిపోయాయి. దీంతో రోడ్డంతా రాళ్లుతేలి గుంతలమయమై అధ్వానంగా మారింది. రెండేళ్లుగా ఆర్‌అండ్‌బీ డబుల్ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. కనిగిరి నుంచి నాలుగు చప్టాల పనులు పూర్తికాకపోగా.. వాహనదారులు సింగిల్ రోడ్డులో చప్టాల వద్ద ఇక్కట్లు పడుతున్నారు. రూ.వంద కోట్ల వ్యయంతో ఈ రహదారి పనులు కందుకూరు నుంచి జరుగుతున్నాయి. సకాలంలో బిల్లుల చెల్లింపులు జరగకపోగా పనులు ముందుకు సాగడం లేదు. నిధుల కొరతతో కనిగిరి నుంచి మార్కెట్ యార్డు వరకు, హెచ్ఎంపాడు నుంచి వేములపాడు వరకు రోడ్డు పనులు ప్రస్తుతం నిలిపివేశారు. కనిగిరి మార్కెట్ యార్డు నుంచి హెచ్ఎంపాడు వరకే రోడ్డు వేస్తున్నారు. అవి కూడా ప్రస్తుతం ఆగిపోయాయి. పనులు వేగంగా పూర్తి చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ ఫిరోజ్‌ను వివరణ కోరగా.. నిధులు ఉన్నంత మేరకే పనులు జరుగుతున్నాయన్నారు. బిల్లుల చెల్లింపుతోపాటు, మెటీరియల్‌కు మైనింగ్ క్లియరెన్స్ రానందున గుత్తేదారుల పనులు నిలిపివేశారని, వారం రోజుల్లో మళ్లీ మొదలు పెడతామని తెలిపారు.

రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పాత రోడ్డును పగలగొట్టి వదిలేశారిలా..

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కనిగిరి, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. పొదిలి మండలం అక్కచెరువుకు చెందిన సురేష్(25), అయ్యప్ప మాల ధరించారు. ఈ నెల 19న భైరవకోన, నారాయణ స్వామి ఆలయాల్లో దైవ దర్శనం చేసుకుని అదే రోజు రాత్రి కనిగిరి మండలం నందనమారెళ్ల బాలకోటేశ్వర దేవస్థానానికి వచ్చి అక్కడే నిద్రిస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. ఒంగోలు రిమ్స్‌లో చేరగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

ఒంగోలు ప్రగతికి నిధులు ఇవ్వండి

చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు గ్రామీణం: ఒంగోలు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అమరావతిలోని సచివాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. పోతురాజు కాలువ, నల్లవాగు అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతోపాటు; అలాగే కొత్తపట్నం బీచ్ రోడ్డుకు నిధులు కేటాయించాలని కోరారు. నగరపాలక సంస్థకు రావాల్సిన నిధులు త్వరగా విడుదల చేయాలని విన్నవించారు.

షేడ్ మిత్ర వేతన బకాయిల చెల్లింపు అధికారం బదలాయింపు

మద్దిపాడు, న్యూస్‌టుడే: దొడ్డవరం షేడ్ మిత్ర వేతన బకాయిల చెల్లింపు అధికారం సర్పంచి నుంచి డిప్యూటీ ఎంపీడీవోకు బదలాయిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు ఉత్తర్వులిచ్చారు. దొడ్డవరం చెత్తసంపద కేంద్రంలో షేడ్ మిత్రగా పనిచేస్తున్న సురేష్ తనకు నాలుగు నెలల నుంచి సర్పంచి పూనూరి సుబ్బారావు వేతనం చెల్లించడం లేదన్న విషయంపై జిల్లా పంచాయతీ అధికారికి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన జిల్లా గ్రామ వార్డు సచివాలయాధికారి సి.హెచ్. సువార్తను విచారణాధికారిగా నియమించారు. ఈ నెల 10వ తేదీన విచారణ చేపట్టి 12వ తేదీన తుది నివేదికను ఉన్నతాధికారులకు నివేదించారు. వేతన బకాయిలను చెల్లించేందుకు మాత్రమే చెక్ పవర్‌ను డిప్యూటీ ఎంపీడీవో కొండపి రఘుబాబుకు అధికారం కల్పించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు

సెల్‌ఫోన్ వినియోగం..జాగ్రత్త సుమా..

❖ ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న భాష్యం స్కూలు ప్రిన్సిపల్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం స్థానిక రామనగర్‌లోని భాష్యం హైస్కూలులో ఉపన్యాస పోటీ నిర్వహించారు. 'సెల్‌ఫోన్ వినియోగం.. విద్యార్థులపై ప్రభావం' అంశంపై నిర్వహించిన పోటీలో 7,8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని చక్కగా వివరించారు. పదో తరగతి విద్యార్థి అహద్ ప్రథమ, 9వ తరగతి విద్యార్థి హస్మిత ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి సాయి ప్రజ్వ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వెంకటరమణారావు, కల్చరల్ ఇన్‌ఛార్జి భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తగ్గిన వసూళ్లు .. పెరిగిన బకాయిలు

❖ మున్సిపల్ మార్కెట్‌కు రావాల్సింది రూ.5 కోట్లు పైమాటే❖ 90 దుకాణాల వేలానికి ఏర్పాట్లు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం:

నగరంలోని ఊరచెరువు రోడ్డులోగల మున్సిపల్ కూరగాయల మార్కెట్‌లో అద్దె బకాయిలు రూ.కోట్లలో పేరుకుపోయాయి. కరోనా సమయంలో రెండు సంవత్సరాలు వ్యాపారాలు లేనందున అద్దె మినహాయింపు ఇవ్వాలని వ్యాపారులు కోరగా ప్రభుత్వం నుంచి ఆమోదం లభించలేదు. అప్పటి నుంచి ఎక్కువ మంది దుకాణదారులు అద్దెలు సక్రమంగా చెల్లించడంలేదు. ఇటీవల అద్దెల వసూళ్లకు కార్పొరేషన్ అధికారులు వత్తిడి పెంచారు. దానితో సుమారు రూ.2 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ.5 కోట్లు రావాల్సి ఉంది.

ఊరచెరువు రోడ్డులోని మున్సిపల్ కూరగాయల మార్కెట్

తీసుకోవడానికి ముందుకు రాని వ్యాపారులు

కరోనా కారణంగా కొంతమంది వ్యాపారం విరమించుకొని దుకాణాలు మూసివేశారు. అలాంటి వాటిని గుర్తించి తిరిగి వేలం వేయాలని నిర్ణయించారు. ఆ విధంగా గుర్తించినవి 90 వరకు తేలాయి. వాటికి ఇప్పటికి నాలుగు పర్యాయాలు వేలం వేయడానికి ప్రయత్నించగా తీసుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. లోపలవైపు దుకాణాలు ఉండటం వల్ల కొనుగోలు దారులు రావడం లేదని వ్యాపారులు ఆసక్తి చూపడంలేదు. తద్వారా కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం గణనీయంగా పడిపోయింది.

ప్రక్షాళన చర్యలు షురూ..

కొంతమంది వ్యాపారులు వారి దుకాణాలు వదలివేసి మార్కెట్ ఆవరణలో టెంట్లు వేసుకొని వ్యాపారం చేయడం ప్రారంభించారు. ఇటీవల వాటిని తొలగించి వారివారి దుకాణాల్లోకి పంపించారు. అదే విధంగా రోడ్డు వైపు షట్టర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మార్కెట్ ముందు అనధికారికంగా డ్రైయిన్లను ఆక్రమించి పెట్టిన దుకాణాలను తొలగించాలని ప్రతిపాదించారు. మరో నాలుగు నెలల్లో ఈ చర్యలు తీసుకోబోతున్నట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు ప్రకటించారు. దీనితో ఖాళీ అయిన అద్దె దుకాణాలను వేలంలో తీసుకునేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. ఈనెల 25న వేలం జరపడానికి ఏర్పాట్లు చేశారు. పాత బకాయిలు వసూలుకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు లక్ష్యాలు నిర్దేశించారు. అధికారులు తీసుకున్న నిర్ణయాలు ఫలిస్తే మార్కెట్ ద్వారా కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

అసైన్డ్ చట్ట సవరణ సరికాదు

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు

సంతనూతలపాడు: భూములను ఆక్రమణదారులకు కట్టబెట్టేందుకు అసైన్ చట్టాన్ని సవరించడం దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం చేయడమేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ నిషేధం ఎత్తివేతను ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, సంఘం నాయకులు దారా సుబ్బారావు, కూకట్ల రాములు, కోతి అంజయ్య, జి.అంజి, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి సరకుల వితరణ

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విశ్వబ్రాహ్మణ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో బొమ్మరిల్లు అనాథాశ్రమంలో నిత్యవసర సరకులు పంపిణీ చేశారు. నగర కమిటీ అధ్యక్షులు మానేపల్లి గోవిందా చారి చేతులు మీదుగా సరకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మయార్యులు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ కందుకూరి దక్షిణామూర్తి, కోశాధికారి కొత్తపల్లి సాయిబాబా పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించండి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ క్రమబద్ధీకరణ, ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకాలపై నిర్మాణదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అవగాహన కల్పించాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం తన కార్యాలయంలో లైసెన్స్‌డ్ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల బీపీఎస్, ఎల్ఆర్ఎస్ ప్రకటించిందని, ఇది మంచి అవకాశమన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ రామ్‌భూపాల్‌రెడ్డి, ఏసీపీ సుధాకర్, టీపీవో బాబూరావు, టీపీఎస్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: తుపానుకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎంపీపీ పల్లపోతు మల్లికార్జున్‌రెడ్డి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఎం కిసాన్, అన్నదాత-సుఖీభవ పథకం కింద నగదు జమ కాని రైతులు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు అందించాలన్నారు.

ఉదయాన్నే చెత్త సేకరించండి

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీవో సురేష్‌బాబు, మద్దినేని హరిబాబు

పి.గుడిపాడు (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: క్లాప్ మిత్ర, సీఆర్పీలు గ్రామాలను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలని ఎంపీడీవో సురేష్‌బాబు సూచించారు. శుక్రవారం మండలంలోని పి.గుడిపాడులో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో క్లాప్ మిత్ర, సీఆర్పీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉదయాన్నే తడి, పొడి చెత్తను సేకరించాలన్నారు. అర్హులైన క్లాప్ మిత్రలకు ప్రభుత్వం అందించే ప్రతి పథకం, ఇంటి పట్టా, ఇళ్లు, ఇతర పథకాలను అందిస్తామన్నారు. వారికి నెలవారి జీతాలను సైతం అందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు, డిప్యూటీ ఎంపీడీవో అరుణకుమారి, రిసోర్స్ పర్సన్ పి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ప్రతాప్‌కుమార్, తెదేపా నాయకులు మల్లవరపు రామకృష్ణారెడ్డి, పసుపులేటి మోహన్, ఖాజా పరశురామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాసా కిట్ల అందజేత

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఒంగోలులోని లాయర్‌పేట శ్రీ చైతన్య పాఠశాల్లో విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేశారు. శుక్రవారం పంపిణీలో పాఠశాల ప్రిన్సిపల్ జోసఫ్ తంబి మాట్లాడుతూ విద్యార్థులకు నాసా ప్రయోగాల పట్ల అవగాహన పెంచేందుకు ఇలాంటి వాటిని వారికి అందజేస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా నాసా ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీన్ బాలసుబ్రహ్మణ్యం, ఆర్ఐ అనిల్, నాసా ప్రోగ్రాం ఇన్‌ఛార్జి మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాసా కిట్లు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ జోసఫ్ తంబి

ఎన్నికైన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

ప్రజాస్వామ్యంపై అవగాహనకు మాక్ పోలింగ్

మద్దిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులకు ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడానికి శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండవ ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహించడానికి, విద్యార్థులకు భారత శాసన వ్యవస్థ, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. విద్యార్థులే పోలింగ్ అధికారులుగా వ్యవహరించినట్లు ఈ కార్యక్రమంలో రెండు పార్టీల తరఫున 15 మంది నామినేషన్ దాఖలు చేయగా విద్యార్థులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఒక పార్టీ నుంచి 9 మంది, మరొక పార్టీనుంచి ఆరుగురు ఎన్నికయ్యారు. ఈ 15 మందితో ఈ నెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఒంగోలు డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతల స్వీకరణ

ఒంగోలు నగరం: ఒంగోలు డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా మార్కాపురం ఇన్‌స్పెక్టర్ ఉషారాణి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇటీవల వరకు పనిచేసిన శ్రీరామమూర్తి పదోన్నతిపై విజయవాడ బదిలీ అయ్యారు. దీంతో మార్కాపురం డీఐకి ఇన్‌ఛార్జి బాధ్యత అప్పగించారు. శుక్రవారం జిల్లా ఔషధ దుకాణదారుల సంఘం ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

జల సంరక్షణ పనులు అభినందనీయం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వాటర్‌షెడ్ పథకం అమల్లో భాగంగా నీటి సంరక్షణ పనులకు సంబంధించి జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న కలెక్టర్ పి.రాజాబాబును అభినందిస్తూ స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మొంథా తుపాను సమయంలోనూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం కారణంగా జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని కలెక్టర్‌ను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, ఎంపీడీవోల సంఘం నాయకులు బి.రామారావు నేయులు, పి.సుజాత, టి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ రాజాబాబును సత్కరిస్తున్న ఎంపీడీవోల సంఘం నాయకులు

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థులు

విద్యార్థులతో ఉపాధ్యాయులు

మైనంపాడు (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎల్.నరసింహారావు తెలిపారు. శుక్రవారం విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 బాలుర విభాగంలో గిరివర్ధన్, శ్రావణసాయి, తేజ, మోక్షజ్ఞులు, అండర్-17 బాలికల విభాగంలో లోహిత, సిరిచందన, దీపిక, బాలుర విభాగంలో చరణ్‌కుమార్, అశోక్, యశ్వంత్, నరేంద్ర, అండర్-19 బాలికల విభాగంలో సాయిశ్రీవాణి, సువర్షిత, బాలుర విభాగంలో వెంకట కార్తీక్‌లు ఎంపికయ్యారన్నారు. వీరు పలు ప్రాంతాల్లో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ తిరుమలశెట్టి రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఔషధాల వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి

అవగాహన ర్యాలీలో వైద్య కళాశాల మైక్రోబయాలజీ విభాగం విద్యార్థులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో శుక్రవారం ప్రపంచ యాంటీమైక్రోబియల్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 24 వరకు అవగాహన వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. యాక్ట్ నౌ ప్రొటెక్ట్ అవర్ ప్రజెంట్, సెక్యూర్ అవర్ ఫ్యూచర్ అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఔషధాలను అనవసరంగా వాడకుండా నిరోధించాలన్నారు. డాక్టర్లు, వైద్య విద్యార్థులు యాంటీబయాటిక్స్ ఏ మేరకు అవసరం అనేది ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇది భవిష్యత్తు తరాల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067

ఒంగోలు గ్రామీణం : 8008564455

ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766

కొత్తపట్నం : 8464085451

ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

చీమకుర్తి, న్యూస్‌టుడే:

?: చీమకుర్తి ప్రధాన రహదారిలో అభయాంజనేయ స్వామి దేవస్థానం పక్కన వీధి దీపం కొద్ది రోజులుగా వెలగడం లేదు. రాత్రి వేళల్లో రాక పోకలకు ఇబ్బందిగా ఉంటోంది. వెంటనే మరమ్మతులు చేయించగలరు.

– జి.శ్రీనివాసరావు. చీమకుర్తి.

✓: సిబ్బందిని పంపించి పూర్తిగా పరిశీలిస్తాం. మరమ్మతులు చేయిస్తాం. ఇబ్బందులు రాకుండా చూస్తాం.– వై.రామకృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్, చీమకుర్తి.

కొత్తపట్నం, న్యూస్‌టుడే:

?: కొత్తపట్నం గ్రామం ప్రధాన రోడ్డులో ఉన్న వ్యర్థాలను సక్రమంగా తరలించడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రోడ్డులో పాదచారులు రాకపోకలు సాగించే సమయంలో దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

– మహేష్, అప్పారావు, కొత్తపట్నం.

✓: సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం.

– సంపత్, పంచాయతీ కార్యదర్శి

మద్దిపాడు, న్యూస్‌టుడే

?: మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలకు వైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. గాలులు వీచేటప్పుడు మరింత ప్రమాదకరంగా ఉంటున్నాయి. వైర్లను పైకి లాగి కట్టి ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా రక్షించండి.

– ఎ.సునీల్, సురేంద్ర, మద్దిపాడు.

✓: తక్షణమే మా విద్యుత్ సిబ్బందిని పంపి వైర్లు పైకి లాగి కట్టిస్తాం. ప్రమాదాలు జరగకుండా చూస్తాం.

– చెన్నారెడ్డి. ఏఈ, మద్దిపాడు విద్యుత్ శాఖ

?: మద్దిపాడు మండలం బూరేపల్లి గ్రామం బీసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ముందు రోడ్‌పై పశువులను కట్టి వేస్తున్నారు. వాటి వ్యర్థాలతో వాసన వచ్చి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మూగ జీవాలను పాఠశాల పరిసరాల్లో కట్టివేయకుండా చూడండి.– కె.అంకమ్మరావు, మద్దిపాడు.

✓: మా పంచాయతీ సిబ్బందిని పంపించి పాఠశాల పరిసరాలను శుభ్రపరుస్తాం. పశువుల యజమానులకు నోటీసులు ఇచ్చి అక్కడ కట్టివేయకుండా చర్యలు తీసుకుంటాం.

– చంద్రశేఖర్, కార్యదర్శి, బూరేపల్లి గ్రామ పంచాయతీ

అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడి భజన

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో సంతపేట సాయిబాబా ఆలయంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిభజన నిర్వహించారు. స్వామి భజనలు, భక్తిపాటలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పల్లెపాలెం తీరంలో భక్తుల సందడి

కొత్తపట్నం, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి సందర్భంగా.. కొత్తపట్నం కె.పల్లెపాలెం సముద్రానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. గురువారం కార్తిక మాసం ముగిసిన నేపథ్యంలో భక్తులు తమ మొక్కులు తీర్చేందుకు శుక్రవారం తెల్లవారు జామునకే సముద్రం దగ్గరకు చేరుకుని దీపారాధనలు గావించారు. తీర ప్రాంతం అంతా భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

33 మంది వాహన చోదకులకు జరిమానా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు వాహన తనిఖీల్లో భాగంగా ఒంగోలులో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 33 మందిని అరెస్టు చేశారు. వారిని శుక్రవారం కోర్టులో హాజరు పరచగా; ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.3.30 లక్షల మేర జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ జగదీష్ తెలిపారు.

వేతనాలు చెల్లించాలని ఏఎంఆర్ సిబ్బంది ఆందోళన

పోలీసుల జోక్యంతో వెనుదిరిగి పోతున్న సిబ్బంది

చీమకుర్తి, న్యూస్‌టుడే: దాదాపు యాభై రోజులుగా వేతనాలు చెల్లించడం లేదంటూ చీమకుర్తి ప్రాంతంలో ఏఎంఆర్ సంస్థ విధుల్లో ఉన్న సిబ్బంది గురువారం రాత్రి స్థానిక పడమర బైపాస్ కూడలిలో ఆందోళనకు దిగారు. రుద్ర ఏజెన్సీ ద్వారా నియమితులైన సుమారుగా వంద మంది సిబ్బంది రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆందోళనకు దిగారు. వేతనాలు చెల్లించక పోవడాన్ని నిరసిస్తూ వాహనాలను బిల్లులు తనిఖీ చేయకుండానే పంపించడం ప్రారంభించారు. సిబ్బంది ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకొని అక్కడకు చేరుకు రుద్ర ఏజెన్సీ పర్యవేక్షకునితో వారు వాదులాటకు దిగారు. 50 రోజులకు పైగా పనిచేస్తున్నా ఇంత వరకు ఒక్క నెలకు కూడా వేతనాలు చెల్లించకుంటే ఎలా బతకాలంటూ పర్యవేక్షకుడిని నిలదీశారు. ఇంతలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని సిబ్బందితో మాట్లాడారు. ఏజెన్సీ నిర్వాహకునితో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆయన చరవాణి అందుబాటులో లేకుండా పోయింది. సిబ్బందికి జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఏజెన్సీ పర్యవేక్షకునికి సూచించారు.

క్లాప్ మిత్రులకు ప్రత్యే క శిక్షణ

పంచాయతీ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న గొల్లపోతు పేరయ్య, ఎంపీటీసీ నరసింహారావు, కార్యదర్శులు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: థీమ్ 5 క్లీన్ అండ్ పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ల ప్రచారంలో భాగంగా.. శుక్రవారం కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం గ్రామంలో క్లాప్ మిత్రలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్స్యకారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపోతు పేరయ్య, ఎంపీటీసీ నరసింహారావు హాజరయ్యారు. గ్రామంలో నిలిచిపోయిన చెత్తలను క్లాప్ మిత్రులతో తొలగించారు. వారు తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం క్లాప్ మిత్రలకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సంపత్, అల్లయ్య, కిరణ్, నారాయణ రెడ్డి, బాలాజీ, హుస్నారా బేగం, లావణ్య పాల్గొన్నారు.

స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనకు చర్యలు

నాగులుప్పలపాడు: స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో థీమ్-5 గ్రీన్ అండ్ క్లీన్ విలేజ్‌గా రాష్ట్ర ప్రభుత్వం చవటపాలెం గ్రామాన్ని ఎంపిక చేసింది. శుక్రవారం ఎంపీడీవో తేళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో చవటపాలెంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్, గ్రీన్ అంబాసీడర్లు, గ్రీన్‌గార్డ్స్, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో చిరంజీవి, ఎంపీటీసీ ముప్పవరపు సుచిత్ర, బాపట్ల ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ వెంకటరావు హాజరై మాట్లాడారు.

పత్తి రైతులను ఆదుకోవాలని లేఖ

ఈనాడు కథనానికి స్పందన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పత్తి తడవడం కారణంగా నెలకొన్న రైతుల సమస్యలపై 'తడిసింది పంటే కాదు..రైతుల గుండె కూడా..?' శీర్షికన ఈనాడు దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించారు. తేమ శాతం 15 నుంచి 20 శాతం వరకు ఉన్న పత్తి పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు వ్యవసాయ, సహకారశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు.

వెలగని వీధి దీపాలు.. తీరని వెతలు

కొత్త స్తంభాలకు వేయని వీధిబల్బులు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం:

ఒంగోలు మండలం దశరాజుపల్లె గ్రామంలో నెల రోజులుగా వీధిబల్బులు వెలగడం లేదు. దీంతో ప్రజలకు రాత్రి వేళ ఇక్కట్లు తప్పడంలేదు.

తుపానుకు ముందు 100 స్తంభాలు..

గ్రామంలో 'మొంథా తుపాను'కు ముందు పాత వాటి స్థానంలో కొత్తగా సుమారు 100 స్తంభాలు వేశారు. దీంతో పాత స్తంభాలకు సరఫరా నిలిపివేయగా; కొత్త వాటికి పునరుద్ధరించారు. .కానీ వీధిబల్బులు పాత స్తంభాలకే ఉన్నాయి. బల్బులకు సంబంధించిన పాత సెట్లు ప్రస్తుతం పనికి రావు. ఈ నేపథ్యంలో కొత్తగా ట్యూబ్ లైట్ సెట్లు కొనుగోలు చేయాల్సిందే. పైగా గ్రామ కార్యదర్శి కూడా డిప్యుటేషన్‌పై ఒంగోలులోని కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

ఒంగోలుకు 5 కి.మీ. దూరం..

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరానికి అయిదు కిలోమీటర్ల దూరంలో ఉన్నా..గ్రామంలోని సమస్యలపై పర్యవేక్షణ సైతం కొరవడింది. గ్రామంలో రాత్రి వేళ విష పురుగులు సంచరిస్తున్నాయి. వీధిబల్బులు లేకపోవడంతో చీకటి పడితే మహిళలు, పిల్లలు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే వీధి బల్బులు వేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులే కీలకం

వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న డీపీఓ వెంకటేశ్వరావు

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఈ రోజు గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో ఉంటున్నాయంటే దానికి పారిశుద్ధ్య కార్మికులదే కీలకపాత్ర అని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు శుక్రవారం అన్నారు. అన్నంగి గ్రామంలో ఎంపీడీవో జ్యోతి అధ్యక్షతన మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకుని, వ్యర్థాలను తగ్గించాలన్నారు. చెట్లను నాటి పచ్చదనం పెంచడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని తెలిపారు. గ్రీన్ అంబాసిడర్, గ్రీన్ గార్డ్స్ లకు పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో శిక్షణ ఇచ్చారు. అన్నంగి చెత్త సంపద కేంద్రం వద్ద వర్మీ ప్రాసెసింగ్, వర్మీ కంపోస్ట్ వినియోగం వలన కలిగే లాభాలను వివరించారు. పంచాయతీ సర్పంచ్ పల్లపాటి లోకేశ్వరీ, డిప్యూటీ ఎంపీడీవో కొండపి రఘుబాబు, కార్యదర్శులు ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు వేయండి సారూ..

రెవెన్యూకాలని, శివాజీనగర్ మధ్య రోడ్డు

న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్య రోడ్డు : నగరంలోని మంగమూరురోడ్డు రెవెన్యూ కాలనీలోని రోడ్డు మరమ్మతులకు నోచుకోక, తారు రోడ్డు వేయక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శివాజీనగర్, రెవెన్యూకాలనీ మధ్య ఉండే ఈ రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో స్థానికులు రాకపోకల సమయంలో తరచూ జారిపడి గాయాల పాలవుతున్నారు. వర్షం పడితే రోడ్డు అంతా నీరు నిలిచి సమస్య తీవ్రమవుతోంది. శాశ్వత గృహాలు నిర్మించుకుని ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు రోడ్డు, కాలువలు నిర్మాణం చేపట్టలేదు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేసేలా చూడాలని వారు కోరుతున్నారు.

(c) eenadu

మేమింతే.. మారమంతే!

పది నెలల్లో 44వేల కేసుల నమోదు

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

ఈనాడు, నెల్లూరు: వేగంగా గమ్యం చేరాలనే ఆతృత వాహనదారుల విచక్షణను గాడి తప్పిస్తోంది. యూటర్న్ తీసుకునేందుకు బద్ధకించి చాలా మంది రాంగ్ రూట్‌లో వెళ్లడం.. ట్రాఫిక్‌లో వేచి ఉండలేక నిబంధనలు అతిక్రమించడం.. శిరస్త్రాణం పెట్టుకోకపోవడం.. రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం తాగి అతివేగంగా దూసుకువెళ్లడం తదితరాలతో ప్రమాదాలకు చోటిచ్చి.. ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. దాంతో జిల్లా పోలీసులు ప్రయాణికుల ప్రాణాలకు భద్రత కల్పించేలా తనిఖీలు.. అందరూ నిబంధనలు పాటించేలా కేసుల నమోదును ముమ్మరం చేశారు.

నగరంలో అడ్డదిడ్డం

● నెల్లూరు నగరంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించేవారు చాలా అరుదు. పాటించేవారూ.. అడ్డగోలుగా వస్తున్నవారితో ఇబ్బందులు పడుతున్నారు. ట్రంకు రోడ్డులో ఒక వైపు నుంచే వాహనాలకు అనుమతి ఉన్నా.. ఎదురుగా ఆటోలు, ద్విచక్ర వాహనదారులు దూసుకొస్తుంటారు. వీఆర్సీ, రామలింగాపురం, కేవీఆర్ తదితర కూడళ్లలో ఇదే పరిస్థితి.

● నిబంధనల ఉల్లంఘనలపై గత పది నెలల్లో జిల్లా వ్యాప్తంగా 44వేల కేసులు నమోదు కాగా- అత్యధికం శిరస్త్రాణం పెట్టుకోకపోవడంపైనే నమోదయ్యాయి. ఆ తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడపడం.. మద్యం తాగి వాహనాలు నడపడం తదితరాలపై నమోదయ్యాయి.

కొనసాగిస్తాం..

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు విస్తృతం చేశాం. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణాలు చేయవచ్చు. తనిఖీలు కొనసాగుతాయి.
– వెంకటరెడ్డి, సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

తీవ్రతకు దర్పణం

మద్యం తాగి నడుపుతూ	డ్రైవింగ్ లైసెన్సు లేకుండా	శిరస్త్రాణం ధరించకపోవడం	సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం	రాంగ్ పార్కింగ్	రాంగ్ రూట్‌లో ప్రయాణం	అతి వేగం	ఫోన్ మాటాడుతూ వాహనం నడపడం	అధిక బరువు	ఇతర అతిక్రమణలు
3,889	11,592	14,065	237	1,695	1,142	2,703	1,127	137	7,612

జీవనమే యోగమని..



యోగాసనాల విశిష్టతను తెలిపే ఈ విగ్రహాలు.. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్డు సెంటర్‌లో ముస్తాబవుతున్నాయి. ఒకటి, రెండు కాదు.. ఏకంగా 12 విగ్రహాలను కొలువుదీర్చి సొబగులు అద్దుతుండటం అందరినీ ఆకట్టుకుంటోంది. వీటిని చూసి కొందరైనా తమ జీవన విధానంలో యోగాను భాగం చేసుకోవాలన్న అభిలాష వ్యక్తమవుతోంది. త్వరలోనే వీటిని ప్రారంభించనున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నేటి ఈనాడు సంచికతో ప్రకటనల ప్రత్యేక అనుబంధం ఉచితంగా అందుకోగలరు.

అతివల ప్రగతికి ఈ- నారీ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు వ్యవస్థలను గాడిలో పెడుతోంది. అనేక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఆ క్రమంలోనే స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించింది. అందుకోసం ఈ- నారీ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. ఇది గ్రామీణ యువతుల జీవనోపాధికి దోహద పడనుంది. వెలుగు సిబ్బంది సభ్యురాళ్లతో సమావేశాలు నిర్వహించి.. ఈ-నారీ ఎంపికల్లో నిమగ్నమయ్యారు.

డిగ్రీ ఉత్తీర్ణత అవసరం...

వెలుగు గ్రూపులను ఇప్పటి వరకు సీఏలు పర్యవేక్షించేవారు. ఇకపై ఈ-నారీలకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. ఇందుకోసం పది సంఘాలకు ఒక మహిళను ఎంపిక చేసి.. గౌరవ వేతనం ఇవ్వనున్నారు. వీరు సభ్యులు పొదుపు చేసేలా, రుణాలు సకాలంలో చెల్లించేలా, సంఘాల రికార్డుల నిర్వహణ తదితర బాధ్యతలు చూస్తారు. ఈ-నారీ ఎంపికకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు 35 ఏళ్లలోపు వారు అర్హులు. డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ఈ విషయాలను నిర్ధారించారు.

ఇదీ సంగతి

మండలాలు	38
మహిళా సంఘాలు	37,935
సభ్యులు	3,75,697
ఈ-నారీ లక్ష్యం	3,793

మందులా.. బయట కొనాల్సిందే

ఫైలేరియా యూనిట్ విభాగానికి నిలిచిన సరఫరా

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే

జిల్లాలో దాపకింద నీరులా బోదకాలు(ఫైలేరియా) విస్తరిస్తోంది. బాధితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. మరోవైపు వ్యాధి నిర్ధారణ విమోగానీ.. రోగులకు మందులు కూడా ఇవ్వలేని స్థితిలో నేషనల్ ఫైలేరియా ప్రోగ్రామ్ యూనిట్ కునారిల్లుతోంది. జిల్లాతో పాటు ప్రకాశం, గుంటూరు, చిత్తూరు, తిరుపతి, కడప తదితర ఆరు జిల్లాలకు సేవలందించేందుకు డీఎంహెచ్‌వో కార్యాలయంలో దీన్ని ఏళ్ల కిందట నెలకొల్పారు. ఇక్కడ బయాలజిస్టు, హెచ్‌ఈవో, ల్యాబ్ టెక్నీషియన్, ఇన్‌సెక్ట్ కలెక్టర్లు పనిచేస్తూ ఉంటారు. క్షేత్రస్థాయిలో మురుగు కాలువల వద్ద లార్వాలు సేకరించడం.. అనుమానిత ప్రాంతాల్లో ప్రజల నుంచి రక్తనమూనాలు సేకరించడం వీరి విధి. కార్యాలయ ప్రాంగణంలోనే ప్రత్యేక క్లినిక్ ఉండగా.. ప్రతి బుధవారం సాయంత్రం అనుమానిత లక్షణాలు ఉన్న వారికి, బాధితులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా రక్త పరీక్షలు చేస్తారు. బాధితులకు నివారణ మందులు అందజేస్తారు.

నెల్లూరు జ్యోతినగర్‌కు చెందిన రాజు బోదకాలు బాధితుడు. ఆరు నెలలకు ఒకసారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి వచ్చి.. తాను వాడాల్సిన మందులు తీసుకుని వెళుతూ ఉంటారు. శుక్రవారం అదే తీరున వచ్చారు. సిబ్బంది ఇక్కడ మందులు లేవు. బయట దుకాణాల్లో కొనుక్కోవాలని చెబుతూ చీటీ రాసి ఇవ్వడంతో ఉసూరుమని వెనుదిరిగారు. బుచ్చి మండలం కాగులపాడు నుంచి తన తండ్రికి అవసరమైన మందుల కోసం వచ్చిన యువకుడిదీ ఇదే పరిస్థితి.

మందులు లేవని చెప్పడంతో వెనుదిరిగిన వ్యక్తి

దూరాభారం నుంచి..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం జిల్లాలో 2,500 మంది బోదకాలు బాధితులు ఉంటారు. అనధికారికంగా ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందని సమాచారం. మందుల కొరతతో.. నిరుపేదలు.. గత కొద్ది రోజులుగా మందుల సరఫరా నిలిచిపోయింది. దాంతో వచ్చే వారిది ఏ ప్రాంతమో కనుక్కోవడం.. అక్కడి పీహెచ్‌సీలో ఉంటే తీసుకోవాలని చెప్పడం.. అక్కడా లేకపోతే బయట కొనుక్కోమంటూ చీటీపై మందుల పేర్లు రాసివ్వడం జరుగుతోంది. దీంతో అంతేసి దూరం నుంచి వచ్చే రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

● దీనిపై జిల్లా మలేరియా విభాగం అధికారి హుస్సేనమ్మ మాట్లాడుతూ.. కొద్ది రోజులుగా మందులు రావడం లేదు. ఇండెంట్ పెట్టాం. త్వరలోనే వస్తాయని బదులిచ్చారు.

మాహీ మెరుపులు

రాష్ట్ర జట్టులో స్థానం

మైదానంలో మాహీ ఫిర్దోస్

ఆటపై ఉన్న ఇష్టానికి పోరాటం తోడైతే ఉన్నతంగా రాణించవచ్చని నిరూపిస్తోంది మాహీ ఫిర్దోస్. ఈ ప్రతిభతో ఏడాదిలోనే రెండు జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనడంతో పాటు.. త్వరలో జరగనున్న అండర్-14 విభాగంలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించబోతోంది. నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురానికి చెందిన షాకీర్ అహ్మద్ నీలుఫర్ దంపతుల కుమార్తె ఫిర్దోస్. ప్రస్తుతం స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచి ఫుట్‌బాల్ అంటే ఇష్టపడే ఆ బాలిక.. క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏటా జరిగే వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొంది. ఆట శిక్షకుల దృష్టిని ఆకట్టుకుంది.. కోచ్‌లు పాండురంగారావు, సాయి దగ్గర మెళకువలు నేర్చుకుంది. గత ఏడాది అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ పోటీల్లో.. ఈ ఏడాది తిరుపతిలో జరిగిన పోటీలో బాగా ఆడి... సబ్ జూనియర్ స్థాయిలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పోటీలకు రాష్ట్రం తరఫున హాజరైంది. తాజాగా మదనపల్లెలో జరిగిన అండర్-14 బాలికల రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది. ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. ఫుట్‌బాల్‌లో మరింతగా రాణించి నన్ను నేను నిరూపించుకోవడమే లక్ష్యమని విశ్వాసం వ్యక్తం చేస్తోంది.
– న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం)

రాళ్ల దారి.. అవస్థలే మరి

నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ నుంచి బోసుబొమ్మ వరకు అండర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా సీసీ రోడ్డును తవ్వేయడంతో పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డుకు ఒకవైపు వాహనాలు, మరోవైపు పాదచారుల రాకపోకలకు అనుమతించారు. రోడ్డు సిమెంట్ రాళ్లతో నిండిపోయింది. ఆత్మకూరు బస్టాండ్‌లో దిగిన ప్రయాణికులు నగరంలోకి వచ్చేందుకు రాళ్లపై నుంచి నడిచి రావాల్సి వస్తోంది. రాళ్లను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. – ఈనాడు, నెల్లూరు

ముసుగు తీసేలా.. సృజన విరిసేలా!

అటల్ టింకరింగ్ ల్యాబ్‌లపై ప్రభుత్వం దృష్టి

నెల్లూరు నగరంలోని జడ్పీ బాలుర పాఠశాలలోని ల్యాబ్

కేంద్ర ప్రభుత్వం 2017లో ఇన్నోవేషన్ మిషన్ కింద అటల్ టింకరింగ్ ల్యాబ్(ఏటీఎల్)లు మంజూరు చేసింది. విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై మక్కువ కలిగించి.. సమాజానికి అవసరమైన ఉపకరణాలను తక్కువ ఖర్చుతో ఆవిష్కరించేలా చూడటమే వీటి లక్ష్యం.

గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. దాంతో నిర్వహణ నీరుగారింది. విద్యార్థులకు సరైన రీతిలో ఉపయోగపడలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టిసారించింది. అందులో భాగంగానే ఈ నెల 24 నుంచి సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనుంది.

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న 32 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు కేంద్రం నిధులు కేటాయించింది. ఒక్కో ప్రయోగశాలకు నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు మొదటి ఏడాది ల్యాబ్ పరికరాల కొనుగోలుకు రూ. 12 లక్షలు, మిగిలిన నాలుగేళ్లు.. ఏటా రూ. 2 లక్షలు ఇచ్చారు. త్రీడీ ప్రింటర్లు, సైన్స్ కిట్లు, అత్యాధునిక కంప్యూటర్లు, ఇతర ప్రయోగ వనరులు కొనుగోలు చేశారు. వీటికి ఛైర్మన్‌గా ప్రధానోపాధ్యాయుడు, సభ్యులుగా సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉంటారు. ఇంతా ఉన్నా.. సుమారు పది పాఠశాలల్లో విద్యార్థులకు ఉపయోగపడలేదు. వస్తువులను మొదట్లో వినియోగించినా.. తర్వాత అటకెక్కించారు. నెల్లూరు నగరంలో రెండు చోట్ల ప్రయోగశాలలు ఉన్నా.. అరకొరగానే వస్తువులు కనిపిస్తుండటం గమనార్హం.

24 నుంచి శిక్షణ..

ఏటీఎల్ ల్యాబ్‌ల నిర్వహణ చూసే ఉపాధ్యాయులకు ఈ నెల 24, 25, 26 తేదీల్లో నెల్లూరు నగరంలోని దర్గామిట్ట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇవ్వనున్నారు. తొలి విడతగా 20 పాఠశాలల్లోని వారు పాల్గొంటారు. శిక్షణ అనంతరం విద్యార్థులు చేసిన పలు ప్రయోగాలను యాప్‌లో నెలవారీగా అప్‌లోడ్ చేయాల్సి ఉంది. జిల్లా సైన్స్ అధికారి శివారెడ్డి వీటిని ధ్రువీకరించారు.

పొట్టేపాళెం కలుజుపై.. వంతెన షురూ!

నీటిలో వాహనాల రాకపోకలు

స్పందనకు వందనం

రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ప్రణాళిక

ఈనాడు, నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పొట్టేపాళెం కలుజు సమస్య ఎట్టకేలకు తీరనుంది. మూడు నియోజకవర్గాలు.. పదుల సంఖ్యలో గ్రామాలకు వెళ్లే మార్గంలోని కలుజు దగ్గర నిత్యం నీరు ప్రవహిస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితులపై 'ఈనాడు' వరుస కథనాలు ప్రచురించగా.. స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పందించారు. కలుజు సమీపంలో వంతెన నిర్మిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడం.. తర్వాత నిధులు మంజూరైనట్లు ప్రకటించినా.. ఆర్థిక పరమైన అనుమతులు రాక అడుగులు ముందుకు పడలేదు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లగా.. అధికారంలోకి రాగానే నిధులు విడుదల చేస్తామని ప్రకటించారు. ఆ మేరకు శుక్రవారం పొట్టేపాళెం కలుజు ప్రాంతంలో వంతెన నిర్మాణానికి సాంకేతికపరమైన అనుమతులు మంజూరయ్యాయి. రూ. 4.80 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు వ్యక్తమైనా.. వాటన్నింటిని దాటుకుని చివరకు అనుమతులు వచ్చాయి. సోమవారం టెండర్లు పిలిచి.. వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

కుదరదిక కనికట్టు!

జిల్లాలో 53,444 బోగస్ కార్డులు వెలుగులోకి..

పనులు జరుగుతున్న పంచాయతీలు	723
మొత్తం జాబ్‌కార్డులు	2,98,276
శ్రామికులు	4,91,704
రద్దు చేసిన కార్డులు	53,444
ఆధార్ సీడెడ్	4,89,227
ఈకేవైసీ పూర్తి	3,58,964

ఈనాడు, నెల్లూరు: ఉపాధిహామీ పథకంలో శ్రామికుల ఈకేవైసీ తీసుకుని.. ఆధార్‌కు అనుసంధానించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో బోగస్‌కు అడ్డుకట్ట పడింది. జాబ్ కార్డు ఒకరి పేరుతో ఉండగా.. మరొకరు హాజరైనట్లు చూపించే ప్రక్రియకు కళ్లెం పడింది. మొత్తంగా జిల్లాలో ఇప్పటి వరకు 53,444 జాబ్ కార్డులను రద్దు పద్దులో చూపడం చర్చనీయాంశమైంది.

గత ప్రభుత్వ హయాంలో...

వైకాపా ప్రభుత్వ హయాంలో.. ఉపాధిహామీ పథకం పనుల్లో.. దొంగ మస్టర్ల వ్యవహారం పెద్దఎత్తున సాగింది. ఇష్టానుసారం జాబ్‌కార్డులు మంజూరు.. బంధువుల పేరుతో కార్డులు తీసుకోవడం.. స్థానికంగా లేని వారికి, ఇతర పనులు చేసుకునే వారికి కార్డులు ఇవ్వడంతో పాటు పనులకు హాజరైనట్లు చూపించడం తదితరాలపై పెద్దఎత్తున ఆరోపణలు వినిపించాయి. కావలి, దుత్తలూరు, కలువాయి, టీపీగూడూరు, అల్లూరు, వింజమూరు, ఆత్మకూరు, వెంకటాచలం తదితర మండలాల పరిధిలో అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీల్లో తేటతెల్లమైంది. పనులు పర్యవేక్షించే సిబ్బంది సహా.. కొందరు నాటి నాయకులు ఈ మొత్తాలు పంచుకున్నట్లు పలు గ్రామాల్లో వెలుగు చూసింది.

● దీనిపై డ్వామా పీడీ గంగాభవాని మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలతో ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. తద్వారా బోగస్ మస్టర్లకు అడ్డుకట్ట పడుతుందన్నారు.

ఒకే గది.. 5 తరగతులు

ఒకటో తరగతి ఇద్దరు.. రెండో తరగతి ఒక్కరు.. మూడో తరగతి అయిదుగురు.. నాలుగో తరగతి ఎనిమిది మంది.. అయిదో తరగతి అయిదుగురు... మొత్తంగా 21 మంది.. ఇంత మంది.. ఇన్ని తరగతుల వారు ఒకే చోట కూర్చోగా.. వీరందరికీ ఒకే టీచర్ విద్యా బోధన చేస్తున్నారు. ఇందుకూరుపేట మండలం పల్లిపాలెం మండల ప్రజా పరిషత్తు పాఠశాలలో శుక్రవారం ఈ పరిస్థితి కనిపించింది. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా.. ఒకరు సెలవులో ఉన్నట్లు పాఠాలు బోధిస్తున్న టీచర్ తెలిపారు. – ఈనాడు, నెల్లూరు

అదనమా.. అందిపుచ్చుకుందాం!

లోడు క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య): అదనపు లోడు క్రమబద్ధీకరణకు విద్యుత్తుశాఖ ఇచ్చిన అవకాశాన్ని వినియోగదారులు తగిన రీతిలో సద్వినియోగం చేసుకోవడం లేదు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం మార్చి ఒకటో తేదీ నుంచి జూన్ నెలాఖరు వరకు దరఖాస్తులు ఆహ్వానించినా స్పందన అంతంత మాత్రంగానే ఉండటంతో.. తాజాగా గడువును డిసెంబరు 31వ తేదీ వరకు పొడిగించారు.

వెన్నాడుతున్న లోవోల్టేజీ..

కొత్తగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు నిమిత్తం గ్రామాల్లో కనీసం కిలోవాట్, పట్టణాల్లో రెండు కిలోవాట్లకు దరఖాస్తు చేస్తున్నారు. అదే సమయంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరగడం.. ప్రత్యేకించి ఏసీల వాడకం పెరిగిన దృష్ట్యా.. పట్టణం, పల్లె అన్న తేడా లేకుండా లోవోల్టేజీ సమస్య వేధిస్తోంది. వాస్తవ వినియోగాన్ని అంచనా వేసి.. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. తాజాగా ఖజానాకు కొంత మేర నిధులు సమకూరగా.. పరివర్తకాల ఏర్పాటుకూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ కె.రాఘవేంద్రం సూచించారు.

రుసుములు ఇలా.. (రూ.వేలలో)

కిలో వాట్	సాధారణ ఛార్జీ	రాయితీ పోను చెల్లించాల్సింది
1	2,250	1,250
2	4,450	2,450
3	6,650	3,650
4	8,850	4,850
5	11,050	6,050

గృహ వినియోగదారులు	దరఖాస్తు చేసుకున్నది	3,701 కిలోవాట్స్‌కు వసూలైంది
8,99,151	1,936 మంది	రూ.44,41,200

డిజిటల్ అరెస్టు పేరుతో.. రూ.23 లక్షల స్వాహా

శాస్త్రవేత్తకు సైబర్ నేరగాళ్ల టోకరా

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: సీబీఐ అధికారులమంటూ.. డిజిటల్ అరెస్టు పేరుతో ఏకంగా రూ.23లక్షలు స్వాహా చేసిన వైనంపై వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. నెల్లూరు గ్రామీణంలోని చైతన్యపురిలో వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త నివాసం ఉంటున్నారు. ఈ నెల 11న ఈయనకు ఓ కాల్ వచ్చింది. తాను బెంగళూరు అశోక్ నగర్ పోలీసు స్టేషన్ సీఐనని పరిచయం చేసుకున్నారు. మహిళలకు అసభ్య ఫొటోలు పంపుతున్నట్లు కేసు నమోదైందన్నారు. సీబీఐ అధికారులతో లైవ్‌లో మాట్లాడుతున్నట్లు చూపించారు. ఆధార్ నంబరు ఆధారంగా అరెస్టు వారెంట్ జారీ అయ్యిందన్నారు. మరుసటి రోజు సీబీఐ అధికారి దయానాయక్ అంటూ మరో నంబరుతో మాట్లాడారు. నేరస్థుడు సబాత్ ఖాన్ ఇచ్చిన వాంగ్మూలంలో మీ పేరు ఉందని, ముంబయి కెనరా బ్యాంకులో ఖాతా ఉందని, చైనా నుంచి రూ.3కోట్లు జమ అయిందని, అందుకు సుప్రీం కోర్టులో కేసు ఉందని భయపెట్టారు. నిర్దోషి అని నిరూపించుకోవాలంటే వెంటనే రూ.30లక్షలు సుప్రీం కోర్టు రిజర్వు ఫండ్‌కు డిపాజిట్ చేయాలంటూ ఒత్తిడి చేశారు. బెదిరింపులతో తన రెండు ఖాతాల ద్వారా రూ.23,00,117 నగదు బదిలీ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నమ్మించేలా కుట్రపన్నారు. బాధితుడు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

పారదర్శకంగా ఓటరు జాబితా

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరం కొనసాగుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2002 నుంచి 2005 మధ్యలో నమోదైన ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం-7, 8పై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్వరలోనే రాజకీయ పార్టీల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో డీఆర్వో విజయకుమార్, తెదేపా, భాజపా, వైకాపా, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, వెంకటశేషయ్య, శ్రీరామ్, బాలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాశి.. ధరుంటే వాసి

జిల్లాలో చేపల సాగు చేసే రైతులకు నష్టాలు తప్పడం లేదు. గత ఏడాది కిలో రూ.125 ధర పలకగా.. నేడు రూ.85కే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గిట్టుబాటు కాక నష్టాలు చవి చూస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దాణా ధరతోపాటు ఖర్చులు పెరిగాయని తెలిపారు. ప్రభుత్వం చేపల సాగు చేసే వారికి రాయితీపై విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చినా.. యూనిట్‌కు నాలుగు నుంచి ఐదు రూపాయలు వసూలు చేస్తున్నారని వాపోయారు.

–ఈనాడు, నెల్లూరు

నిబంధనలు పాటించకుంటే కేసులే

నగరంలో సౌత్, నార్త్ ట్రాఫిక్ పోలీసులు గురువారం రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు నగరంలోని వివిధ కూడళ్లల్లో ప్రైవేటు బస్సుల తనిఖీలు చేపట్టి రికార్డులు పరిశీలించారు. డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సౌత్ ట్రాఫిక్ సీఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అలా చేయకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

కొండ పైనుంచి జారిన బండరాళ్లు

సంగం కొండపై నుంచి బండరాళ్లు గురువారం అర్ధరాత్రి వచ్చిన వర్షంతో కిందకు దొర్లాయి. అదృష్టవశాత్తు బ్యారియర్ల లోపల భాగంలో పడడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. సాధారణంగా కొండ మధ్య భాగం నుంచి ఇప్పటి వరకు రాళ్లు పడుతున్నాయి. దాని కన్నా ముందుగా ఎత్తు తక్కువగా ఉన్న ప్రాంతం నుంచి కిందకు దొర్లడంతో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి మీదకు రాకుండా బ్యారియరు అడ్డుగా నిలిచింది. వెంటనే ఇక్కడ పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సంగం

Happy you Clinic
Dr. Subram Sannapareddy
MBBS, MD Psychiatrist
Ex. Consultant Psychiatrist
Apollo Hospital, Nellore.
✓ సైకియాట్రి ✓ సెక్సువల్ హెల్త్
✓ డీ-అడిక్షన్ ✓ కౌన్సెలింగ్
భయాందోళన, దిగులు, ఒ.సి.డి., విపరీతమైన ఆలోచనలు, నిద్ర సమస్యలు, సెక్స్ సమస్యలు, విపరీతమైన భయం, మద్యపాన, పొగత్రాగు వ్యసనాలకు చికిత్స, విచిత్ర ప్రవర్తన, చిన్న పిల్లలు మరియు వృద్ధులలో మానసిక సమస్యలకు చికిత్సతో పాటు కౌన్సెలింగ్ ఇవ్వబడును.
16-6-14, 2వ వీధి, వేదంవారి అగ్రహారం, విజయమహల్ గేట్, నెల్లూరు.
81429 99996, 70939 34225

కార్తీక మాస స్పెషల్ ఆఫర్..
న్యూ హ్యాండ్లూమ్ & హ్యాండిక్రాఫ్ట్ ఎక్స్‌పో-2025
సరికొత్త డిజైన్లకై నేడే విచ్చేయండి.. ఇండియన్ క్రాఫ్ట్
ప్రారంభం : ది. 03-11-2025న
సమయం: ఉదయం 10.30 నుండి రాత్రి 9.30 వరకు
EXHIBITION - CUM- SALE
Exhibition-Cum-Sale of Over 10,000 Varieties of Handlooms & Handicrafts from All over the Country
Org. By: Sangeeta Handlooms & Hathkargha Welfare Society, Lucknow
BOOKS at 99/- 150/- 199/- 250/- 299/-
VENUE: కస్తూరిదేవి గార్డెన్ ఎదురుగా, Near KVR పెట్రోల్ బంక్, నెల్లూరు (A.P.) - 524003.

సేవల్లో మార్పు.. నిట్టూర్పు

ముత్తుకూరు సమీపంలో ఏర్పాటు చేసిన ఏటీఎస్ కేంద్రం

న్యూస్‌టుడే, నెల్లూరు(రవాణా)

ప్రభుత్వం రవాణాశాఖలో తీసుకొస్తున్న పారదర్శక విధానాలు కొన్ని అనుకూలంగా ఉన్నా.. మరికొన్ని రవాణా వాహనదారులకు నష్టాలు తెచ్చిపెట్టేలా ఉన్నాయి. రవాణాశాఖ ద్వారా జరుగుతున్న కార్యకలాపాల్లో ప్రస్తుతం అన్ని రకాల సేవలను పౌరులు ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేసుకునేందుకు ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చింది. రవాణా వాహనాలైన లారీలు, ట్రక్కులు, ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు, టెంపోలు నిబంధనల ప్రకారం ఎఫ్‌సీలు (సామర్థ్యపు ధ్రువీకరణ) చేయించుకోవాల్సి ఉంది. ఇటీవల వరకు ఎఫ్‌సీలు రవాణాశాఖలో ఉన్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతుండేవి. వీటి మంజూరు విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటు పరం చేస్తూ ముత్తుకూరు సమీపంలోని కప్పలదొరువు వద్ద ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ (ఏటీఎస్)ను ఏర్పాటు చేసింది. అక్కడి నుంచి రవాణా వాహనదారుల కష్టాలు ప్రారంభమయ్యాయి.

ఏటీఎస్ కేంద్రం ఏర్పాటుతో రవాణా వాహనదారులకు కష్టాలు

వ్యయప్రయాసలు

ఏటీఎస్ కేంద్రం ఏర్పాటు కాకముందు జిల్లా పరిధిలో ఉన్న ఉదయగిరి, కావలి, కందుకూరు, ఆత్మకూరు రవాణా ఉప కార్యాలయాల్లో వాహనాలకు సంబంధించి అన్ని రకాల ఫిట్‌నెస్ పరీక్షలను రవాణా అధికారుల ద్వారా పర్యవేక్షించి ధ్రువపత్రాలు మంజూరు చేసేవారు. నాలుగు కార్యాలయాల పరిధిలో ఉన్న ఆయా ప్రాంతాల వాహనదారులు దగ్గరలోని రవాణా కార్యాలయాలకు వచ్చి ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకుని పత్రాలను తీసుకునే వారు. జిల్లా మొత్తానికి కలిపి ముత్తుకూరు సమీపంలో ఏర్పాటు చేసిన ఏటీఎస్ కేంద్రంలోనే పరీక్షలు చేయించుకోవాల్సి ఉంది. జిల్లా కేంద్రానికి సుమారు వంద కి.మీ.కు పైగా ఉన్న ఉదయగిరి, కందుకూరు, రాపూరు ప్రాంతాల రవాణా వాహనదారులు వాహనాలతో ముత్తుకూరుకు రావాల్సిందే. ఇది వారికి వ్యయప్రయాసలతో కూడుకున్నది కావడంతో ఆందోళన చెందుతున్నారు.

ఆటో కార్మికులకే అధిక సమస్య

ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 వేలకు పైగా ఆటో కార్మికులు ఉన్నారు. ఏటీఎస్ కేంద్రం ఏర్పాటు తరువాత జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న ఓ ఆటో కార్మికుడు తన వాహనానికి ఫిట్‌నెస్ పొందాలంటే దాదాపు 20లీటర్ల డీజిల్ పోయించుకుని జిల్లా కేంద్రానికి రావాలి. అంటే దాదాపు రెండువేల రూపాయల వరకు డీజిల్ ఖర్చు అవుతుంది. వచ్చిన తరువాత వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట వస్తుందన్న నమ్మకంలేదు.

భారీ వాహనదారుల పరిస్థితి అంతే

భారీ వాహనాలను పరిశీలిస్తే లారీ మూడు నుంచి అయిదు కి.మీ.ల వరకే ఇంధన మైలేజి వస్తుంది. సీతారామపురానికి చెందిన లారీ యజమాని తన వాహనానికి ఫిట్‌నెస్ చేయించుకోవాలంటే దాదాపు వంద కిమీల వరకు రావాల్సిందే. అధికారులు స్పందించి పాత విధానం అమలు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

మత్స్యకారుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

నెల్లూరు(పద్మావతిసెంటర్): మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నగరంలోని టౌన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేట విరామ సమయంలో విరామ భృతి వైకాపా ప్రభుత్వం రూ. 10 వేలు ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ. 20 వేలకు పెంచిందని గుర్తుచేశారు. రూ. 1.20 కోట్ల విలువైన పెద్దబోట్లను 60శాతం, 40 శాతం రాయితీతో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ అథారిటీ వైస్ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఏపీ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ శివప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఆక్వాబ్ మాజీ చైర్మన్ కొండూరు పోలిశెట్టి, జిల్లా మత్స్యశాఖ జేడీ శాంతి పాల్గొన్నారు.

మత్స్యకారులకు బోటు ఇంజిను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

(గ్రాము)......... రూ. 11,810
(3 శాతం జీఎస్టీ కలిపిన ధర)
సవర ధర: రూ. 94,480
వెండి (గ్రాము) : రూ. 159.50

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	124
లేయర్	125
బ్రాయిలర్	224
బ్రాయిలర్‌స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	212

జడ్పీ సీఈవోగా డీపీవో శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(జడ్పీ): డీపీవో జిల్లా పరిషత్ సీఈవోగా నియమితులయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. జడ్పీ సీఈవోగా ఉన్న విద్యాధరి ఈ సంవత్సరం జూన్ 9న బదిలీ అయ్యారు. అప్పటి నుంచి డిప్యూటీ సీఈవో మోహన్‌రావు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం డీపీవోగా ఉన్న శ్రీధర్‌రెడ్డిని బదిలీ చేస్తూ.. సీఈవోగా ఇక్కడే పోస్టింగ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు శుక్రవారం సాయంత్రం విడుదలయ్యాయి.

భార్య.. భర్త.. ఓ ప్రియురాలు

ప్రేయసికోసం వివాహితుడి ఆత్మహత్యాయత్నం
ఆసుపత్రికి తీసుకెళ్లిన భార్య

ప్రియురాలి ఎడబాటు తట్టుకోలేక మద్యానికి బానిసై ఎంతో మంది దేవదాసులయ్యారు. మరి కొంతమంది అఘాయిత్యాలకు పాల్పడ్డారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. ఇందుకు భిన్నంగా.. వివాహమై ఓ కుమార్తె ఉన్న ఆ వ్యక్తి ఓ మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఆమెను ఆ ఊరి నుంచి తీసుకువచ్చాడు. విషయం తెలుసుకున్న సదరు మహిళ కుటుంబసభ్యులు ఆమెను తిరిగి ఊరికి తీసుకెళ్లగా.. 'నా నుంచి దూరం చేయకండంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇదంతా చూస్తున్న ఆ భార్య చివరకు అతడ్ని ఆసుపత్రికి చేర్చింది. ఈ సంఘటన కలిగిరిలో శుక్రవారం చోటుచేసుకుంది.

కలిగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ఏపినాపికి చెందిన కోటపాటి విష్ణువర్ధన్‌కు ఎనిమిదేళ్ల క్రితం సరితతో వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. అనకాపల్లి సమీపంలో మూడేళ్లుగా ఇటుక బట్టీల్లో విష్ణువర్ధన్ పనిచేస్తున్నారు. భార్యతో కలిసి అక్కడే ఉంటున్నారు. ఆ క్రమంలో భర్తకు దూరంగా ఉంటున్న ఎం. ధనలక్ష్మితో సన్నిహితంగా ఉంటున్నారు. విషయం భార్యకు తెలియడంతో కొన్ని నెలలుగా ఏపినాపిలో అత్తామామల దగ్గరే ఉంటోంది. ఇటీవల విష్ణువర్ధన్ ధనలక్ష్మిని తీసుకువచ్చాడు. ఆమె తల్లిదండ్రులు ఈనెల 16న అనకాపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. మిస్సింగ్ కేసు నమోదైంది. వీరిద్దరూ ప్రకాశం జిల్లా పామూరులోని ఓ లాడ్జిలో ఉంటున్నట్లు బుధవారం సరితకు తెలియడంతో వారిని పోలీసుల సాయంతో కలిగిరికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో కుటుంబ ఆస్తి తనకు వద్దని విష్ణువర్ధన్ సంతకం చేసి, ఆ ప్రతులను భార్యకు ఇచ్చారు. ఇదిలా ఉండగా అనకాపల్లి పోలీసులు, ధనలక్ష్మి కుటుంబసభ్యులు సమాచారం తెలుసుకుని శుక్రవారం కలిగిరి పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ఆమెను వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లడంతో విష్ణువర్ధన్ సమీపంలోని దుకాణంలోకి వెళ్లి పురుగులమందు డబ్బాను కొనుగోలు చేసి అందరూ చూస్తుండగా రోడ్డుపై తాగేశాడు. గమనించిన భార్య, బంధువులు వెంటనే ఆటోలో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం గమనార్హం.

విష్ణువర్ధన్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న భార్య, బంధువులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ముస్లిమ్స్ (మహమ్మద్, సయ్యద్, షేక్, పటాన్)కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ముస్లిమ్స్ (మహమ్మద్, సయ్యద్, షేక్, పటాన్)కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ముస్లిమ్స్ (మహమ్మద్, సయ్యద్, షేక్, పటాన్) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (నవంబరు 22, శనివారం) రేపు (నవంబరు 23, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఆర్టీసీ బస్సులో పొగలు.. ప్రయాణికుల పరుగులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని బండగానిపల్లి పంచాయతీ కొట్టాలు గ్రామం వద్ద ఆర్టీసీ బస్సులో పొగలు రావటంతో ప్రయాణికులు, విద్యార్థులు భయాందోళనకు గురై పరుగులు తీసిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాల మేరకు.. ఉదయగిరి ఆర్టీసీ డిపోనకు చెందిన బస్సు సాయంత్రం 5 గంటల సమయంలో ప్రయాణికులు, విద్యార్థులతో కిక్కిరిసి ఉదయగిరి నుంచి జి. అయ్యవారిపల్లికి బయలుదేరింది. కొట్టాలు గ్రామ సమీపంలోకి వెళ్లగానే డ్రైవర్ వద్ద ఉండే స్విచ్‌బోర్డు వద్ద విద్యుదాఘతం(షార్ట్‌సర్క్యూట్)తో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే దానిపై నీళ్ల చల్లడంతో బస్సులో పొగలు కమ్మేశాయి. భయాందోళనకు గురైన ప్రయాణికులు, విద్యార్థులు కిందకు పరుగులు పెట్టారు. ఈ సందర్భంగా లైట్లు వెలగడం లేదనే కారణంతో డ్రైవర్ అందరినీ అక్కడే దింపేసి వెనక్కి వెళ్లాడు. అటవీ మార్గంలో కిలోమీటర్ల దూరంలో ఉండే తమ గ్రామాలకు నడుచుకుంటూ ప్రయాణికులు, విద్యార్థులు వెళ్లాల్సి వచ్చింది.

ప్రభుత్వ పాఠశాలలు.. ప్రతిభావంతుల కేంద్రాలు

సంగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు ప్రతిభావంతుల కేంద్రాలని... వాటిలో విద్యాభ్యాసం చేసిన వారు ఎందరో అత్యున్నత స్థానాల్లో కొనసాగుతున్నారని డీఈవో బాలాజీ రావు అన్నారు. మర్రిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డీఆర్‌డీవో శాస్త్రవేత్త రాజేష్, ఆయన స్నేహితులు కలసి అందించిన రూ. రెండు లక్షల విలువైన విద్యాసామగ్రిని డీఈవో పాఠశాలకు బహూకరించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థి శాస్త్రవేత్తగా రాణించడం సంతోషకరమని, వారిని విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆరు నుంచి పది తరగతుల ప్రతిభావంతులకు పురస్కారాలు అందించారు. ఇండోఫిల్ కంపెనీ కౌశిక్ ఆధ్వర్యంలో 150 మొక్కలు నాటారు. ఉపవిద్యాశాఖాధికారి జానకీరాం, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, పూర్వ విద్యార్థి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు స్వీకరించిన విద్యార్థులతో డీఈవో తదితరులు

పలువురు తహసీల్దార్లు, డీటీల బదిలీ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు తహసీల్దార్లను నియమిస్తూ కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్‌ల కోసం ఎదురు చూస్తున్న పీవీ కృష్ణారెడ్డిని కలువాయి, ఎస్. సీతామహాలక్ష్మిని జలదంకి, బి. మురళీని ఇందుకూరుపేట మండలానికి నియమించారు. డిప్యూటీ తహసీల్దార్లుగా ఆర్. మస్తానయ్యను చేజర్ల, జి. మల్లికార్జునను బుచ్చిరెడ్డిపాలెం, భాగ్యలక్ష్మిని ఆత్మకూరు, విజయభాస్కర్‌ను కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. సీనియర్ అసిస్టెంట్ కె. శీనును ఉదయగిరి ఎంఎల్‌ఏ పాయింట్‌కు బదిలీ చేశారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

వెంకటాచలం : నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో వీఎస్‌యూలో శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టారు. ఇప్పటికే పలు విభాగాల్లో శిక్షణ ఇవ్వగా... తాజాగా డిమాండ్ ఉన్న మరి కొన్ని విభాగాల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుమతివ్వాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి సంస్థను కోరారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు 'సైబర్ సెక్యూరిటీ అండ్ సోషల్ మీడియా అనలిస్ట్' కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వీఎస్‌యూ స్కిల్ హబ్ సమన్వయకర్త ఆచార్య విజేత తెలిపారు. పదో తరగతి, అపై చదివిన వారు అర్హులు. 22వ తేదీ శనివారం నుంచి నెలాఖరు వరకు విశ్వవిద్యాలయ కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు.

పంచాయతీలే వేదిక.. పరిష్కారానికి నివేదిక

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఆగస్టులో జిల్లా వ్యాప్తంగా ఒకేసారి పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి.. పనులు గుర్తించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ చరిత్రలో గుర్తుండి పోయేలా దాదాపు రూ.150 కోట్లతో సిమెంట్ రోడ్ల పనులు మంజూరు చేయించుకున్నాం. ఈసారి ఉపాధి కార్మికుల సమస్యలపై ఒకేసారి గ్రామసభలు నిర్వహిస్తున్నారు. దాదాపు లక్ష మందికిపైగా తరలి రానున్నారు. శనివారం ఉదయం పది నుంచి సాయంత్రం అయిదు గంటలలోపు జిల్లా వ్యాప్తంగా ఉన్న 722 గ్రామ పంచాయతీల పరిధిలో వీటిని నిర్వహిస్తారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రచ్చబండల వద్ద వీటిని నిర్వహించేందుకు డ్వామా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

722 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు

అధికారుల దృష్టికి..

ఉపాధి కూలీల సమస్యలకు పరిష్కారం చూపేందుకే వీటిని నిర్వహిస్తున్నట్లు డ్వామా అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న కూలీలకు కొత్తగా జాబ్ కార్డులు కేటాయిస్తారు. ఇందుకోసం ఈకేవైసీ ద్వారా కార్మికులను గుర్తిస్తున్నారు. ఈ ప్రక్రియలో పలు గ్రామాల్లో కార్మికులు రాకపోవడం, చిరునామాలు లేకపోవడం, కొందరు చనిపోవడం వంటి కారణాలతో దాదాపు 54 వేల మంది పాత కార్మికుల కార్డులను తొలగించారు. భవిష్యత్‌లో కూలీలు ఇబ్బంది పడకుండా సభల ద్వారా జాబ్ కార్డుల లేనివారికి, తొలగించిన వారికి తిరిగి అవకాశం కల్పిస్తారు. పది వారాలుగా కూలీలకు వేతనాలు చెల్లించడం లేదు. దాదాపు రూ.46 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వారు వినియోగించుకోనున్నారు.

అన్నిగ్రామాల్లో నిర్వహణ

గంగాభవాని, డ్వామా పీడీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమైంది. ప్రధానంగా ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించడం మొదటిసారి.

నెల్లూరు నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి. నెం. 112/2016/ఎ2 తేది: 21.11.2025

బహిరంగ వేలము ప్రకటన

నెల్లూరు నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్నటువంటి ఈ దిగువ తెలిపిన మార్కెట్‌కు సంబంధించి 2025-2026వ సంవత్సరమునకు గాను 01/12/2025 నుండి 31/12/2025 వరకు బహిరంగ వేలము నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయములో తేది: 25.11.2025న ఉదయం 11 గంటలకు నిర్వహించబడును.

ఈ దిగువ చూపబడిన పట్టికలో జరుపు వేలం పాట నందు మత్స్యకారులు/మత్స్యకారుల సొసైటీ వారు మాత్రమే పాల్గొనవలయును. మరియు బహిరంగ వేలములో పాల్గొనుటకు ధరావత్తు (Deposits) సొమ్ము చెల్లించేటప్పుడు వారియొక్క కుల ధ్రువీకరణ పత్రమును లేదా ప్రస్తుత మత్స్యకారుల సొసైటీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను ఈ కార్యాలయమునకు సమర్పించవలెను.

సదరు బహిరంగ వేలంలో పాల్గొనదలచిన పాటదారులు ఈ దిగువ తెలిపిన విధముగా పూర్తి వివరములతో మరియు గెజిట్ నోటిఫికేషన్ నిబంధనల ప్రకారము వేలం పాటలో పాల్గొనవచ్చును.

వరుస నెం.	ప్రాంతము పేరు	కాల పరిమితి	డిపాజిట్ (రూ.)	సాల్వెన్సీ
6	మైపాడు రోడ్డు చేపల మార్కెట్టు	4 నెలలు	68,000	1,36,000

పై తెలిపిన చేపల మార్కెట్టులకు సంబంధించిన వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ సూపరింటెండెంటు గారిని లేదా ఎ1 గుమాస్తా గారిని సంప్రదించి వివరములు తెలుపుకొనవలసినదిగా కోరడమైనది.

కమీషనరు (F.A.C.),
నెల్లూరు నగరపాలక సంస్థ

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905330
బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినసూ, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినసూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు ఆవరణలో 29-11-2025 వ తేదీన బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

నెం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
		నెల్లూరు మాగుంట లే-అవుట్ బ్రాంచ్ (02844), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 86398 26290	
1	180113109252	ఎస్ కె శశి, తండ్రి: కుమారస్, C O శివశక్తి మినరల్స్, కసుపూరు గ్రామం, వెంకటాచలం మండలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524320.	17.40 గ్రా
		అల్లూరు బ్రాంచ్ (13464), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 99125 78211	
2	180401661063	నెట్టంబాకు హైమావతి, భర్త: గోపి, కొత్తపట్నం, పూరిణి అల్లూరు SPSR నెల్లూరు ఎపి-524315	9.80 గ్రా
		కావలి-II (నెల్లూరు జిల్లా) బ్రాంచ్ (13473), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 98857 17853, 94409 05269	
3	180306719613	సంగంశెట్టి వెంకటేశ్వరరావు, C O సంగంశెట్టి గంగాధర్ రావు, అల్లిమడుగు కాలనీ అల్లూరుపేట, అల్లూరు SPSR నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524315	13.00 గ్రా
4	180306719645		11.00 గ్రా
		స్పెషలైజ్డ్ ఎస్.ఎం.ఇ. బ్రాంచ్ (13503), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 9440905286, 9700316420	
5	180365671306	పుట్టంరెడ్డి మాధవ రెడ్డి, తండ్రి: పి. కృష్ణారెడ్డి, హెచ్‌నెం. 24 1 1360, 6వ వీధి, జెవిఆర్ కాలనీ, యస్‌పి బంగ్లా, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ -524004	44.00 గ్రా
		వింజమూరు బ్రాంచ్ (13509), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 79895 51278	
6	180366255202	పల్లప్పు అంకమరాజు, కోకవారిపాలెం, వింజమూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524228	21.10 గ్రా

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రిజర్వు ధరలోని 10% ధరావత్తు సొమ్మును సంబంధిత బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (2) పై నగలను వేలం తేదీనాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదమునకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్‌టి మరియు ఇతర ట్యాక్స్‌లు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేదీ 29-11-2025 న సంబంధిత బ్రాంచ్ ఆవరణలో వేలం వేయబడును. (9) ఇతర వివరములకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తేదీ: 21-11-2025, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU e Classifieds

BUILDING CONSTRUCTION
Hotel Building Plans Statutory Approvals Consultant Required for a high raise in 50 cents. Cont: 92824 05555

REAL ESTATE
100 అం||ల కమర్షియల్ రోడ్డు బిట్స్, ద్వారకామాయి, ధనలక్ష్మీపురం, కాకుపల్లి దగ్గర అం|| 60 వేలు నుండి1 లక్ష ప్లాట్స్,ఫార్మ్‌హౌస్‌లు,అపార్ట్‌మెంట్స్ అమ్మ. Cont: 7702023359

HOUSE FOR SALE
నెల్లూరు కృష్ణపట్నం రోడ్డు కాకుపల్లి సన్‌ఫార్మసీ కాలేజ్ ప్రక్కన 28 అం. స్థలంలో 40 అం. కట్టుబడి G+2 ఇండ్లు కార్ పార్కింగ్‌తో అమ్మబడును. 9885556475

LAND FOR SALE
మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం|| - 40 సం||వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE
నెల్లూరు స్టోన్‌హౌస్ పేట, పప్పుల వీధి, వాటర్‌ట్యాంక్ ఎదురుగా శివాజినగర్ వెళ్ళు రోడ్డులో 15 అం||ల దక్షిణముఖం ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 94404 02307.

నెల్లూరు టౌన్‌కి దగ్గరగా గూడూరు, మనుబోలు, చెన్నూరు హైవేలోకి నుడా ఓపెన్ ప్లాట్స్ తక్కువ దరకే, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్. Cont: ✆ 91214 59131

నెల్లూరు మైపాడు రోడ్డుకి కిసాన్ నగర్‌కు అతి దగ్గరలో 30 అంకణముల కమర్షియల్ ప్లాట్ అమ్మకమునకు కలదు. అంకణం:3,50,000/-. Cont: ✆ 89191 88010

LEASE/ SALE
వనంతోపు సెంటర్‌లో ఉన్న మా రాయల్ సూపర్‌మార్కెట్‌ను ఫ్రాంఛైజ్‌గా కానీ మీరుకోరిన విధంగా మీకు సేల్‌గా కానీ ఇవ్వబడును. కాంటాక్ట్ ✆98480 13463

TO LET
మైపాడు రోడ్డు 3వ మైలు రోడ్డుకి పక్కనందులో గ్రౌండ్ / 1st ఫ్లోర్ ఇల్లు, 4 బెడ్‌రూమ్స్, 6 బాత్‌రూమ్స్‌తో అద్దెకు కలదు. ✆ 9396280051, 9949073052

నెల్లూరు రామ్మూర్తి నగర్‌లో 1వ ఫ్లోర్‌లో 3 బెడ్ రూం, 2 హాల్స్, పూజ రూం గల ఇల్లు (2200 Sft) అద్దెకు కలదు. అద్దె: 35000. సంప్ర: 94940 49324

నెల్లూరులో, పొదలకూరు రోడ్డు నిప్పోసెంటర్ దగ్గర ATMకి గానీ లేదా షాపునకు గానీ బాడుగకు ఇవ్వబడును. Cont: ✆ 87544 84102, 83283 69996

JOBS
నవాబుపేటలోని ఆఫీసు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల లేడీ రిసెప్షనిస్ట్ మరియు హౌస్‌కీపింగ్ (లేడీ) కావలెను. ✆ 62817 35370

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు Female Telecaller / Receptionist కావలెను. నెల్లూరు. Cont: Hari Mob: 91217 99547

నెల్లూరు జిల్లాలో ప్రముఖ ఫైనాన్స్ నందు పనిచేయడానికి కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను (పు), టెలికాలర్ కావలెను (స్త్రీ), Address: B.V.నగర్. ✆ 7997997080

నెల్లూరు మా సోలార్ సిస్టమ్ కంపెనీ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన (M/F) కావలెను. అకౌంటెంట్, ఎలక్ట్రీషియన్, సోలార్ టెక్నికల్ పర్సన్స్. ✆ 91107 12220

శ్రీ బాలాజీ సర్వీసెస్ నెల్లూరు నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Number: ✆ 92814 44697, 92814 44698.

చెన్నైలో ఇంట్లో ఉండి వంట పని చేయుటకు Chef (Male / Female) కావలెను. జీతం: 20,000/- సంప్ర|| Contact : ✆ 98403 76075

నెల్లూరు టౌన్ ప్రముఖ MNCలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, గోడౌన్ ఇన్‌ఛార్జ్, ఆటో డ్రైవర్లు, డెలివరి బాయ్స్ కావలెను. ✆ 97012 22267

Zerox Shopలో కంప్యూటర్, Zerox తీయు అనుభవం కలిగిన అమ్మాయిలు కావలెను. టైం:9AM to 8 PM. జీతం: 12 వేలు. ✆ 8309729819

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

సర్వేపై సూచనలిస్తున్న ఖాదర్‌వలి

కుష్ఠు బాధితులను గుర్తించండి

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలో కుష్ఠు బాధితులను గుర్తించడానికి ఆశా, ఆరోగ్య కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ (లెప్రసీ) అధికారి ఖాదర్‌వలి అన్నారు. శుక్రవారం దగదర్తిలోని పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసి లెప్రసీ సర్వేను పరిశీలించారు. శరీరంపై అనుమానాస్పద మచ్చలున్న వారిని గుర్తించి అవసరమైతే వైద్యాధికారికి సిఫార్సు చేయాలని సూచించారు. ఇంటి గోడలపై మార్కింగ్ విషయంలో తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డాక్టరు అఖిల, సీహెచ్‌వో కొండారెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కందుకూరు పట్టణం : పట్టణంలోని ఓవీరోడ్డులో శనివారం విద్యుత్తు తీగల మరమ్మతు పనులు జరుగుతున్నందున ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ పట్టణ ఏఈ టి.వి.నరసింహం ఓ ప్రకటనలో తెలిపారు. ఫలితంగా కోటకట్టవీధి, అన్న క్యాంటీన్, వాణీనగర్, కోటారెడ్డికూడలి, వాసవీనగర్, ప్రకాశం కాలనీ, సీటీఆర్ఐ, రెవెన్యూ కాలనీ, తహసీల్దారు కార్యాలయ ప్రాంతాల్లో సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: ముసునూరులో నీటి సరఫరా సరిగా లేదు. అధికారులు పట్టించుకోవాలి. **- రామశివ**

సమాధానం: తాగునీటి ట్యాంకర్లను పంపి సమస్యలు లేకుండా చూస్తాం. **- సాయిరాం, డీఈ, పురపాలకం - కావలి, న్యూస్‌టుడే**

? లింగన్నపాలెం కొత్తూరులో రామాలయం వద్ద నీటి సరఫరా బోరు మరమ్మతులకు గురైంది. బాగు చేయించాలి. **- మాధవ, గ్రామస్థుడు**

✓ సమస్య నా దృష్టికి రాలేదు. పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తాం. **- ఆదినారాయణ, ఎంపీడీవో - న్యూస్‌టుడే, కొండాపురం**

? పట్టణంలోని పామూరు రోడ్డునుంచి యర్రవడ్డపాలెం వెళ్లే మార్గంలో రోడ్డు కుంగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- వెంకటేశ్వర్లు**

✓ రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకుంటాం. **- గణపతి,డీఈ, కందుకూరు పట్టణం**

? లింగసముద్రంలో వీధిదీపాలు మరమ్మతులకు గురై వెలగడం లేదు. **- మాల్యాద్రి**

✓ వాటిని తొలగించి, కొత్తవాటిని ఏర్పాటు చేస్తాం. **- మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, లింగసముద్రం - లింగసముద్రం, న్యూస్‌టుడే**

ఉపన్యాసంలో మెరిసి.. విజేతలుగా నిలిచి

గుడ్లూరు, కావలిలో పలు పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. **- గుడ్లూరు, కావలి**

గుడ్లూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో జి.జీవన్‌జ్యోతి, టి.సంజన, ఎల్.శివకృష్ణలు విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్ఎమ్ రామ్మోహన్, ఉపాధ్యాయులు మురళి బహుమతులు అందజేశారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్

కావలి పట్టణంలోని కాకతీయ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ఆర్.ప్రీతి, బి.ఆశ్రిత, బి.జెస్సీలు విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ పిరోజ్ బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కావలి పట్టణం ముసునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో బి.వైష్ణవి, డి.హారిక, కె.కౌశిక్‌లు విజేతలుగా నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ్ బహుమతులు ప్రదానం చేశారు.

విలీన గ్రామాలు.. అభివృద్ధికి ఎదురు చూపులు

కావలి, న్యూస్‌టుడే: కావలి మున్సిపాల్టీలో కలిసిన గ్రామపంచాయతీల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. మౌలిక వసతులు కరవయ్యాయి. పారిశుద్ధ్య నిర్వహణ ఉండటం లేదు. నీటికి సైతం ఇక్కట్లు తప్పడం లేదు. మద్దూరుపాడు, బుడమగుంట, ముసునూరులు గ్రామపంచాయతీలుగా ఉండగా సుమారు పన్నెండేళ్ల క్రితం పురపాలకంలో విలీనం చేశారు. గతంలో ఉపాధి హామీ కింద లబ్ధి చేకూరగా ఇప్పుడు ఆ అవకాశం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనికి

అడవిరాజుపాలెంలో కచ్చా కాలువలు, మట్టిరోడ్లు

తోడు పన్నుల భారం తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. ➜ పురపాలక సంఘంలో 14,15,16 వార్డుల్లో విస్తరించిన ముసునూరు గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు వివిధ అభివృద్ధి పనులు జరుగుతుండేవి. పురపాలక పరిధిలోకి వచ్చాక మౌలిక వసతుల కల్పనలో అధికారులు దృష్టిసారించలేదు. ఇంకా మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. అమృత్ పథకం ద్వారా కుళాయిలు ఏర్పాటు చేసినా నీటి కోసం నిరీక్షిస్తున్నారు. స్థానికంగా ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో వసతులు సరిలేక విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ➜ పట్టణానికి పశ్చిమహద్దుగా ఉండే బుడమగుంట 17వ వార్డు పరిధిలో ఉండగా, ఆ ప్రాంతానికే చెంతనే కావలి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ ఉంది. అయినా, ఎప్పుడూ నీటి కొరత సమస్య వెంటాడుతోంది. నిత్యం ట్యాంకర్ల ద్వారా 20 ట్రిప్పుల వరకు నీటిని రవాణా చేసి కొంత మేర సమస్యను తీరుస్తున్నారు. పూర్తిస్థాయిలో పరిష్కరించేలా ఓవర్‌హెడ్ ట్యాంక్ ద్వారా నీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

➜ కావలి పట్టణంలో 40వ వార్డు పరిధిలో మద్దూరుపాడు, అడవిరాజుపాలెం గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మురుగు కాలువలు సరిగా లేవు. తాగునీటి అవస్థలెదుర్కొంటున్నారు. బావులు పూడుకుపోయి నిరుపయోగంగా మారాయి. నీటి సమస్య అధికంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

విలీన గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటాం. అమృత్‌పథకం పనులు త్వరలో పూర్తవుతాయి. నీటి ఇబ్బందులు ఉండవు. నిధుల వెసులుబాటు అనుసరించి అభివృద్ధి పనులు చేపడతాం.

శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి పురపాలక సంఘం

మొక్కల పెంపకంతో ఆరోగ్యం

కావలి : పట్టణంలోని పెంకులకర్మాగార గిరిజన సంఘంలో జవహర్‌భారతి ఎయిడెడ్ కళాశాల బృందం పరిసరాలు- పచ్చదనం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటడంతోపాటు సంరక్షించాలన్నారు. ప్రిన్సిపల్‌ బ్రహ్మయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కరిణాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుంతలు.. ప్రమాద కారకాలు

కావలి నుంచి సీతారామపురం వరకు నిర్మించిన 167బీజీ రహదారికి చెందిన సర్వీసు రోడ్డు దుత్తలూరు కూడలిలో గుంతలతో అధ్వానంగా ఉంది. అధికారులు పలుమార్లు మరమ్మతులు చేసినా.. చిన్నపాటి వర్షానికి నీరు నిలిచి ఇబ్బందికరంగా మారుతోంది. రాత్రివేళల్లో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎన్‌హెచ్ డీఈ నాగిరెడ్డి మాట్లాడుతూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, దుత్తలూరు**

ఈ ఇళ్లు.. నివాసానికేనా..!

పట్టణ శివార్లలోని ముసునూరు జగనన్న లేఅవుట్‌లోని నిర్మాణాలు దయనీయంగా మారాయి. గత వైకాపా పాలనలో ఊళ్లు నిర్మిస్తున్నామని ఊదరగొట్టి.. నాసిరకంగా పనులు చేసి వదిలేశారు. దాంతో నిరుపయోగంగా మారాయి. కూటమి ప్రభుత్వమైనా సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గృహనిర్మాణ సంస్థ ఏఈ నరేంద్ర మాట్లాడుతూ ఇళ్లన్నీ నాణ్యతగా పూర్తి చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కావలి**

లీకేజీతో నీటి కష్టాలు

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇందిరా కాలనీలో ఇటీవల జల్‌జీవన్ మిషన్ పథకం కింద పైపులైన్లు ఏర్పాటు చేశారు. రెండు చోట్ల లీకు కావడంతో రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది. దారంతా రొచ్చుగా మారుతోంది. స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ శ్రీనివాసులు స్పందిస్తూ పరిశీలించి గుత్తేదారుడితో అవసరమైన మరమ్మతులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, బిట్రగుంట**

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-14 హాకీ టోర్నమెంట్‌లో స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు షేక్‌సుల్తాన్‌బాషా, షేక్‌ఫాజిల్, సీహెచ్.అభిలాష్ పాల్గొని ప్రతిభ చూపారని హెచ్‌ఎం నరసింహమూర్తి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, త్వరలో తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరగబోయే 69వ రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

తొలగిన అంధకారం

జిల్లాలోని 565 జాతీయ రహదారిపై గ్రామాల కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ మూడున్నర ఏళ్లుగా వెలగక అంధకారం నెలకొంది. ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక సర్పంచి దిలీప్‌కుమార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎట్టకేలకు అధికారులు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, వరికుంటపాడు**

క్రైమ్ కార్నర్

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్

ములకలచెరువు, న్యూస్‌టుడే : చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తంబళ్లపల్లె ఎస్ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ కేసు నమోదైంది. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం ఇరువూరి గ్రామానికి చెందిన కాసిరెడ్డి (27), కడప జిల్లా, సీకేదిన్నె మండలం, గురుగుపూడుతండాకు చెందిన సతీశ్‌నాయర్ (25)లు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. వారిని అరెస్ట్ చేసి వారి నుంచి 36 గ్రాముల బంగారు చైన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విద్యుత్తు తీగల చోరీ

దుత్తలూరు : దుత్తలూరు పంచాయతీపరిధిలోని రాఘవరెడ్డిపల్లిలో పొలాల వద్ద ఉన్న వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లను శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. రైతులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామ సమీపంలోని పొలాల్లో 15 మంది రైతులకు సంబంధించిన మోటార్ల వద్ద స్టార్టర్ల బాక్సులను ధ్వంసం చేసి అందులో ఉన్న వైర్లను చోరీ చేశారు. వీటి విలువ సుమారు రూ. 1.5 లక్షల వరకు ఉంటుందని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

శుభకార్యానికి వెళుతూ.. కారు బోల్తా

వృద్ధురాలు మృతి, ముగ్గురికి గాయాలు

బద్వేలు : వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు జాతీయ రహదారిలోని గుంతపల్లె బైపాస్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి కారు బోల్తా పడిన ఘటనలో వృద్ధురాలు మృతి చెందగా ముగ్గురు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. బెంగుళూరుకు చెందిన సిరిగిరి మాల్యాద్రిరెడ్డి తన కుటుంబ సభ్యులు వాణి, పెద్దలక్షుమ్మ, ఈశ్వరమ్మ, వినోద్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీకుమారి, కుమారితో కలిసి నెల్లూరు జిల్లా కందుకూరులో బంధువుల ఇంటిలో జరిగే శుభకార్యంలో పాల్గొనేందుకు శుక్రవారం మధ్యాహ్నం కారులో బయలుదేరారు. బద్వేలు జాతీయ రహదారిలోని గుంతపల్లె బైపాస్ రోడ్డు వద్ద కుక్క అడ్డు రావడంతో దానిని తప్పించే క్రమంలో బ్రేక్ వేయడంతో అదుపు తప్పి కారు బోల్తా పడింది. ప్రమాదంలో పెద్ద లక్షుమ్మ (85) అక్కడికక్కడే మృతిచెందగా సిరిగిరి మాల్యాద్రిరెడ్డి, ఆయన భార్య వాణి, కుమారి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గాయపడిన వారిని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కడప రిమ్స్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బద్వేలు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరుతోటలు జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అల్లూరు మండలం నార్తుమోపూరుకు చెందిన ముగ్గురు గాయపడ్డారు. కావలి వైపునకు వెళ్తున్న కారు ఆకస్మికంగా పెట్రోల్ బంక్ వైపు తిరగడంతో వెనుకగా బైక్ నడుపుతున్న అశోక్ వాహనాన్ని అదుపు చేయలేక కారును ఢీకొట్టారు. ఈ క్రమంలో బైక్‌పై ఉన్న అశోక్, తల్లి సునీతమ్మ తీవ్రంగా గాయపడ్డారు. నాలుగేళ్ల గ్రీష్మ స్వల్పంగా గాయపడింది. ఈ విషయం తెలిసిన వెంటనే హైవే అంబులెన్స్ కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. సునీతమ్మను మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని బిట్రగుంట పోలీసులు తెలిపారు.

నిర్మాణాల పూర్తి ఎన్నడో..?

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని మొగళ్లూరు కేజీబీవీలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భవనం సరిగా లేకపోవడంతో అదనపు తరగతుల గదులను నాడు-నేడు పథకం కింద గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించారు. మూడు సంవత్సరాల క్రితం సుమారు రూ.60లక్షల వ్యయంతో ఎనిమిది గదులతో భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే కేవలం నాలుగు గదులను మాత్రమే నిర్మించి వదిలేశారు. కేజీబీవీలో 210 మంది పాఠశాల విద్యార్థినులు, 77 మంది ఇంటర్ బాలికలున్నారు. వీరందరు ఇపుడున్న భవనంలో తరగతులు,నివాసం ఉండాల్సి ఉండటంతో అసౌకర్యానికి గురవుతున్నారు.

అసంపూర్తిగా భవనాలు

గతంలో నాడు-నేడు కింద విడుదలైన నిధులను మండలంలోని పలుపాఠశాలలకు తరలించారు. దీంతో ఇక్కడ నిర్మాణాలు ఆగాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బాలికల అసౌకర్యాన్ని గుర్తించి సుమారు రూ. 80లక్షల వ్యయంతో నూతనంగా వసతి గృహాన్ని నిర్మిస్తోంది. రెండు అంతస్తుల్లో నిర్మిస్తుండగా శ్లాబు వరకు పూర్తిచేశారు. అయితే అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులకు సంబంధించి ఎలాంటి అడుగు ముందుకు పడలేదు.

పనులు వేగంగా జరుగుతున్నాయి

నాడు-నేడు పనుల్లో భాగంగా ఇక్కడి నిర్మాణాలకు కేవలం రూ.18 లక్షలే వెచ్చించి మిగిలినవి వివిధ పాఠశాలలకు తరలించారు. డార్మిటరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మరో రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తరగతులు నిర్వహిస్తాం.

– అమృత జ్యోష్ణ, ప్రత్యేకాధికారిణి

రహదారిని తవ్వేస్తున్నారు

దగదర్తి : రామలింగాపురం - ఉప్పలపాడు రహదారి అంచును తవ్వి పొలంలో కలుపుకోవాలని చూడడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.

సమాజసేవకు పాటుపడాలి

కావలి : ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్‌లో సభ్యులై సమాజ సేవకు పాటుపడాలని రెడ్‌క్రాస్ జిల్లా క్షేత్ర అధికారి సుందరరాజు కోరారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాతూరు పురపాలకోన్నత పాఠశాల విద్యార్థులకు విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. హెచ్ఎం సుజాత, రెడ్‌క్రాస్ సలహాదారులు బెజవాడ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాత్రివేళల్లో మురుగు కాలువ ధ్వంసం

కాలువను ధ్వంసం చేస్తున్న జేసీబీ

కలిగిరి : జాతీయరహదారి 167 బీజీ పనుల్లో భాగంగా కలిగిరిలో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ కాలువను గురువారం అర్ధరాత్రి జేసీబీతో కొందరు ధ్వంసం చేయించారు. దీంతో స్థానికంగా చర్చకు దారితీసింది. హెచ్‌పీ పెట్రోలు బంకు మలుపు వద్ద రెండు వరుసల రోడ్డు, కాలువ నిర్మాణాన్ని 82 అడుగుల విస్తీర్ణంలో చేపట్టారు. అక్కడి నుంచి బేకరీ ఎదురుగా పాత రోడ్డుకు కలుపుతూ 62 అడుగులకు కుదించి చేపట్టడంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గురువారం పనులు పరిశీలించారు. కొలతలు తగ్గించి నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారని గుత్తేదారుసంస్థ ప్రతినిధులు, అధికారులను ప్రశ్నించారు. 82 అడుగుల విస్తీర్ణంలోనే నిర్మాణం చేపట్టాలని అప్పటివరకు పనులు ఆపేయాలని సూచించారు. అయినా పనులు చేశారంటూ కొందరు నాయకులు, స్థానికులు సుమారు 40 మీటర్ల పొడవున్న కాలువను జేసీబీతో ధ్వంసం చేశారు. రోడ్డుకు ఉత్తరం వైపు మాత్రమే ధ్వంసం చేసి, దక్షిణం వైపు తొలగించకపోవడం ఏమిటని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. కాలువ ధ్వంసం చేయడం సరికాదని జిల్లా కలెక్టరుకు పరిస్థితిని వివరించామని ఎన్‌హెచ్‌ఏ డీఈ నాగిరెడ్డి తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని అంకమ్మతల్లి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న దుకాణాల విషయం రోజురోజుకు వివాదంగా మారుతోంది. నిర్మాణంలో ఉన్న దుకాణాలను అడ్డుకోవడంతోపాటు విధులకు ఆటంకం కలిగించారంటూ ఈవో.. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దివిశివరామ్, మరికొంతమందిపై ఫిర్యాదు చేశారు. ఆలయ ఆవరణలో 24 దుకాణాలు నిర్మించి అద్దెకిచ్చేందుకు గాను కొద్ది నెలల క్రితం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. పలువురు హెచ్చు పాటలు పాడి దుకాణాలు నిర్మించుకోగా.. ఆ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈక్రమంలో ఇప్పటికే 19 దుకాణాలను పూర్తిచేశారు. మరో అయిదింటిని నిర్మిస్తున్నారు. కొంతమంది అక్కడికి వెళ్లి స్థలం వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉందని, దుకాణాలు నిర్మించడానికి వీల్లేదంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. కాగా ప్రభుత్వం నుంచి అనుమతులున్నాయని, నిర్మాణాలను అడ్డుకోవడంతో పాటు తన విధులకు ఆటంకం కలిగించారని మాజీఎమ్మెల్యే దివిశివరామ్, పూజారి వాసు, మరికొంతమందిపై ఆలయ ఈవో కార్తీక్ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. దీంతో పోలీసులు శివరామ్‌తో పాటు దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడారు. విచారణ చేస్తున్నామని పట్టణ ఎస్సై శివనాగరాజు తెలిపారు.

తాలుకా ఏపీ ఎన్జీజీవో అధ్యక్షుడిగా రియాజ్

కార్యవర్గంతో రాష్ట్ర, జిల్లా నాయకులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి తాలుకా ఏపీ ఎన్జీజీవో అధ్యక్షుడిగా షేక్ రియాజ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. స్థానిక షాదీ మంజిల్‌లో శుక్రవారం ఎన్నికల అధికారిగా కావలి ఎన్జీజీవో అధ్యక్షుడు శివకుమార్, పరిశీలకుడు కిరణ్‌ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయవర్మ, వారిని సన్మానించి అభినందనలు తెలిపారు.

ప్రాంతీయాసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఇంద్రాణి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఇంద్రాణిని నియమిస్తూ వైద్యశాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సూపరింటెండెంట్‌గా ఉన్న జనరల్ సివిల్‌సర్జన్ డాక్టర్ శకుంతల అనారోగ్య కారణాలతో బాధ్యతల నుంచి తప్పించమని కోరినట్లు తెలిసింది. దీంతో డాక్టర్ ఇంద్రాణిని అధికారులు నియమించారు. ఈమె గతంలోనూ దీర్ఘకాలం సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించారు.

పోరాటాల ఫలితమే పదోన్నతులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీలుగా పదోన్నతి కల్పించిందని సీఐటీయూ నాయకులు వెంకటయ్య, నాగేశ్వరరావు, రమణయ్యలు అన్నారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద పదోన్నతి పొందిన వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి 42 రోజులు పోరాటం చేశామన్నారు. వాటి ఫలితంగానే ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలో 36 మందికి పదోన్నతి లభించిందన్నారు. నాయకులు నాయబ్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

మాయచేసి.. రూ. లక్షలు దోచి

దుత్తలూరు, న్యూస్‌టుడే: ఇంటి వద్ద ఉండి ఆన్‌లైన్‌లో సులువుగా నగదు సంపాదించవచ్చని ఆశపడిన ఓ వ్యక్తిని యువతి బురిడి కొట్టించి రూ.లక్షలు దోచేసింది. వివరాల మేరకు దుత్తలూరు మండలానికి చెందిన ఒక వ్యక్తికి టెలిగ్రామ్ యాప్‌లో పరిశీలిస్తుండగా నిత్య అనే యువతి పరిచయమైంది. ఇంటి వద్ద ఉండి ఆన్‌లైన్‌లో వివిధ మార్గాల్లో సులువుగా నగదు సంపాదించవచ్చని నమ్మబలికింది. ఆ యువతి మాటలు నమ్మిన సదరు వ్యక్తి ఈ ఏడాది సెప్టెంబరు 23వ తేదీ నుంచి ఈనెల 7వ తేదీ వరకు వివిధ రకాల రుసుముల పేర్లతో విడతలవారీగా వివిధ బ్యాంకు ఖాతాల నుంచి మొత్తం రూ.22 లక్షలు చెల్లించాడు. అనంతరం ఆ యువతి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయాయనని తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

దుత్తలూరు, న్యూస్‌టుడే : దుత్తలూరు పంచాయతీపరిధిలోని మజరా గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఈనెల 19వ తేదీ నుంచి కనిపించడం లేదంటూ శుక్రవారం యువతి తల్లి దండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆదిలక్ష్మి తెలిపారు.

జూద స్థావరంపై దాడి

దుత్తలూరు, న్యూస్‌టుడే: దుత్తలూరు ఏఏ కాలనీ సమీపంలో వ్యవసాయ పొలాల్లో జూదం ఆడుతున్నారనే సమాచారంతో గురువారం రాత్రి స్థానిక ఎస్సై ఆదిలక్ష్మి సిబ్బందితో కలిసి దాడి చేశారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 26,100 నగదు స్వాధీనం చేసుకున్నారు.

శిథిలమై.. పాఠకులకు దూరమై

దగదర్తి, న్యూస్‌టుడే: ఇటీవల జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. అయితే దగదర్తిలో ఆ ఊసే లేకపోవడం పట్ల పాఠకులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. స్థానిక గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరడమే కారణం.

మండలంలో 36 వేల జనాభా 20 పంచాయతీలున్న ఏకైక గ్రంథాలయం మూత పడింది. విలువైన పుస్తకాలు వర్షానికి తడిసి పనికి రాకుండా పోయాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయాన్ని 1986లో స్థానిక పంచాయతీ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. స్థానికుడైన ఉన్నం చిన కొండయ్య స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో 1989లో అక్కడ నూతన భవనాన్ని నిర్మించారు. అప్పటి రహదారులు, భవనాల శాఖ మంత్రి రామనారాయణరెడ్డి భవనాన్ని ప్రారంభించారు. మండలంలోని సాధారణ పాఠకులతో పాటు స్థానిక జూనియర్ కళాశాల , ఉన్నత పాఠశాల విద్యార్థులు పుస్తకాలు, పత్రికలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకునేవారు.

శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనం

దాతలు ముందుకు వచ్చినా..

భవనం పూర్తిగా శిథిలం కావడంతో పైకప్పు పెచ్చులు ఊడి పాఠకులు గాయపడేవారు. వర్షాల కారణంగా గోడలు నాని విద్యుత్తు ప్రసరిస్తుండడంతో అధికారుల ఆదేశాల మేరకు మూసివేశారు. ప్రస్తుతం ఇక్కడ ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి ఉండడంతో వారానికి రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. ప్రస్తుతం దినపత్రికలు మాత్రమే వస్తున్నాయి. అవి కూడా పక్కన ఉన్న దుకాణాల వారు సేకరిస్తున్నారు. భవనానికి మరమతులు చేయించాలని అధికారులను కోరినా స్పందన లేదు. పాఠకుల కోరిక మేరకు.. స్థల దాత ఉన్నం చినకొండయ్య వారసులు కొత్త గ్రంథాలయ భవన నిర్మాణానికి ఆసక్తి చూపుతున్నారు. అధికారులు స్పందించి భవనం కూల్చివేతకు అనుమతులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని పాఠకులు కోరుతున్నారు.

భవనం కూల్చివేతకు ఉత్తర్వులు

కుమార్‌రాజా, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

శిథిలావస్థకు చేరిన దగదర్తి గ్రంథాలయ భవనం కూల్చివేతకు ఉత్తర్వులు ఇస్తాం. దాతలతో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

సమస్యల పరిష్కారానికి కృషి

అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

బంగారు పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే

లింగసముద్రం, న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వలనే సమస్యలు ఉత్పన్నం అయినట్లు వివరించారు. తహసీల్దారు కోటేశ్వరరావు, డీఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో కె.శ్రీనివాసులు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు కూటమి ప్రభుత్వం చర్యలను చేపట్టిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలో ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా బడేవారిపాలెంలో రెండో విడత కార్యక్రమం ప్రారంభించారు.

శ్రీమఠంలో కావలి ఎమ్మెల్యే

మంత్రాలయం : మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని శుక్రవారం కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయల బంగారు పల్లకి సేవలో పాల్గొన్నారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఆయనకు శేషవస్త్రం, జ్ఞాపిక, ఫల మంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

తెదేపాలో గ్రామ కమిటీలదే కీలకపాత్ర: ఎమ్మెల్యే

కలిగిరి : తెదేపాలో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలు కీలకపాత్ర పోషించబోతున్నాయని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. మండలంలోని ఎరుకులరెడ్డిపాలెం, పడమరగుడ్లదొన, తూర్పుగుడ్లదొన, పరికోట పంచాయతీల్లో శుక్రవారం స్వయంగా గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టారు. గ్రామాల అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామన్నారు.

ఎరుకులరెడ్డిపాలెంలో సమీక్షలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : సంగం మండలం గాంధీజనసంఘం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీటి నిల్వతో ఇబ్బందికరంగా ఉంది. – కృష్ణారావు

సమాధానం: ప్రాంగణాన్ని పరిశీలించి మెరక చేయించేలా ఉన్నతాధికారులకు ప్రతిపాదిస్తాం. –మల్లయ్య, ఎంఈవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని డేగపూడి హరిజనవాడలో సైడు కాలువలు నిర్వహణ లేక పూడిపోయాయి. – రమణయ్య

✓ పరిశీలించి శుభ్రం చేయిస్తాం. – రత్నయ్య, పంచాయతీ కార్యదర్శి

? చేజర్ల మండలం ఎన్వీకండ్రిక-గాలిపాలెం మధ్య రహదారి గోతులు పడి, రాళ్లు తేలి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. గాలిపాలెం ఆశ్రమానికి వచ్చే భక్తులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.– గాలిపాలెం వాసులు

✓ రోడ్డు మరమ్మతులు చేసేలా ప్రతిపాదనలు పంపాము. – హరీశ్, ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువు గ్రామం వద్ద కోడూరు రోడ్డుపై వ్యర్థాలు పడేస్తున్నారు. ప్రయాణాలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – వెంకటేశ్వర్లు

✓ పరిశీలించి రోడ్డుపై వ్యర్థాలు వేయకుండా చూస్తాం. – ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం చింతోపు వద్ద విద్యుత్తు స్తంభానికి పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి తరచూ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. – శ్రీనివాసులు

✓ పరిశీలించి తొలగింపునకు చర్యలు తీసుంటాం. – సునీల్‌కుమార్, డిస్కం ఏఈ

? మర్రిపాడులో చికెన్ దుకాణాల వద్ద రోడ్డు అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. –రమణ, స్థానికుడు

✓ పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. –నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో

సురక్షిత తాగునీరే ధ్యేయం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఆత్మకూరు ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. తాగునీటి పథకాల ఇబ్బందులను తన దృష్టికి తెస్తే.. పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానన్నారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

విలువైన స్థలాన్ని కాపాడుకుందాం

పొదలకూరు : పొదలకూరు పట్టణంలోని మరుపూరినగర్‌లో విలువైన స్థలాన్ని తపాలాశాఖకు కేటాయించారు. 40 ఏళ్లుగా ఈ స్థలంలో నిర్మాణం చేపట్టకపోవడంతో కంపచెట్లు పెరిగిపోయాయి. పందుల నివాసానికి అనుకూలంగా మారింది. దీంతోపాటు విషపురుగులు తిరుగుతూ ప్రమాదకరంగా మారిందని చెబుతున్నారు. శుక్రవారం భాజపా, జనసేన కూటమి నాయకులు కలిసి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రశాంత్, సుబ్రహ్మణ్యం, దసం జయ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల్లో తనిఖీ

ఆత్మకూరు : ఆత్మకూరులోని ఉర్దూ పాఠశాలను విద్యాశాఖాధికారి ఖాజామొహిద్దీన్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. కష్టపడి చదవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యం

న్యూస్‌టుడే, కోవూరు

ఈనాడు మీతోడు

విద్యుత్తు సరఫరాలో సమస్యలు, వినియోగదారుల ఇబ్బందులు లేకుండా సత్వర పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని, నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యమని **కోవూరు డిస్కం డీఈఈ మధుసూదన్‌రెడ్డి** తెలిపారు. కోవూరు పట్టణం, కోవూరు గ్రామీణం, ఇనమడుగు సెక్షన్ల పరిధిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. 'ఈనాడు- మీతోడు' ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో తమ సమస్యలు తెలపగా నమోదు చేసుకొని పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

ప్రశ్న : ఇనమడుగు సెక్షన్ పరిధిలో పొలాల్లో చాలా చోట్ల విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి? –మల్లి, ఇనమడుగు

డీఈఈ: పరిశీలించి విద్యుత్తు తీగలు సరిచేస్తాం. అవసరమైన చోట్ల స్తంభాలు వేయిస్తాం.

✤ ఇనమడుగు పరిసర ప్రాంతాల్లో మూడేళ్ల క్రితం విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేసేందుకు సిమెంట్ దిమ్మెలు నిర్మించారు. చాలా చోట్ల పగుళ్లిచ్చి ప్రమాదకరంగా ఉన్నాయి? – శ్రీనివాసులు, రామాపురం

➘ సమస్య ఉన్న చోట పరిశీలించి దిమ్మెలు మరమ్మతులు చేయిస్తాం.

✤ కోవూరు మండలం ఇనమడుగు సెక్షన్ పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు.. సిబ్బందికి విన్నవించినా సరిగా స్పందించడం లేదు.? – సుబ్రహ్మణ్యం, ఇనమడుగు

➘ సిబ్బంది ఎవరైనా స్పందించకుంటే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఆ సెక్షన్ పరిధిలో సరఫరాకు అంతరాయం కలిగితే అల్లూరు నుంచి లింక్ తీసుకొని ఇస్తున్నాం.

✤ రామన్నపాలెంలో కొందరు నాయకులు రెండు విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని లైన్లు లాగించారు. ఎల్సీ తీసుకొని మరమ్మతులు చేయాలంటే మరొక తీగ తగిలితే ప్రమాదం జరిగే అవకాశముంది.? – రమేశ్, రామన్నపాలెం

➘ రామన్నపాలెం మా పరిధిలో లేదు. సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళతాం

✤ నెల్లూరు పట్టణంలో విద్యుత్తు నియంత్రికల వద్ద ఉన్న దిమ్మెలపై లైన్‌మెన్‌తో, స్థానిక కార్యాలయం చరవాణి నంబర్లు ఉంటున్నాయి. స్థానికులు ఏమైనా సమస్య తలెత్తితే సమస్య చెప్పేందుకు సులువుగా ఉంది. కోవూరు డివిజన్‌లోనూ అమలు చేస్తే బాగుంటుంది.? – రమణయ్య, కోవూరు

➘ త్వరలో ఇక్కడ కూడా ఆ విధంగానే ఫోన్ నంబర్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం.

✤ కోవూరు పడుగుపాడు ఎస్టీఎస్ నుంచి విద్యుత్తు ఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.? – రవి, కోవూరు

➘ కోవూరు పట్టణం, మండలంతో పాటు బుచ్చి మండలం మొత్తం సరఫరా చేస్తున్నాం.

✤ జిల్లా స్థాయిలో డయల్ యువర్ ఎస్ఈ లేదా సీఎండీ నంబరుకు సమస్యలుంటే ఫిర్యాదు చేయాలని ప్రకటన ఇచ్చారు. పలుమార్లు ప్రయత్నించినా పనిచేయడం లేదు.? – సతీష్, కోవూరు

➘ అందుబాటులో ఉంది. మీరు చెప్పిన సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

✤ కోవూరు పరిధిలో వ్యవసాయ విద్యుత్తు నియంత్రికలు మరమ్మతులకు తీసుకొస్తున్నాం. తిరిగి ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది. సకాలంలో ఇచ్చేలా చూడాలి.? – మనోహర్, వేగూరు

➘ నెల్లూరు, ఆత్మకూరు, కావలిలో మాత్రమే ఆ కేంద్రాలున్నాయి. కోవూరు ఏడీ కార్యాలయంలో విద్యుత్తు నియంత్రికలు అందుబాటులో ఉంటాయి. ఇటీవల అధికంగా మరమ్మతులకు గురవుతున్నాయి. ఇతర జిల్లాల నుంచి తీసుకొచ్చి అన్నదాతలకు ఇబ్బంది లేకుండా సకాలంలో అందిస్తున్నాం.

✤ చాలా గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియడం లేదు? – ప్రసాద్, కోవూరు పట్టణం

➘ వేగూరు, మేడేగుంట గ్రామాల్లో పూర్తయ్యాయి. గంగవరం, లేగుంటపాడులో చేయాల్సి ఉంది. ప్రస్తుతం చెర్లోపాలెంలో పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి చేస్తాం.

ప్రతిభా పోటీలతో సృజన పెంపు

బుచ్చిరెడ్డిపాలెం, ఆత్మకూరు, వెంకటాచలం, ఏఎస్‌పేట, న్యూస్‌టుడే : బుచ్చి, ఆత్మకూరు, వెంకటాచలం, ఏఎస్‌పేట మండలాల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కళాశాలల్లో 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు', పాఠశాలల్లో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వెంకటాచలం: విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయురాలు లత

● వెంకటాచలం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో శ్రీవిద్య (ప్రథమ), నిషిత(ద్వితీయ), రేష్మ సాయి(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు బి.లత బహుమతులు పంపిణీ చేశారు.

ఆత్మకూరు: బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

● ఆత్మకూరు పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో చందు (ప్రథమ), వంశీ(ద్వితీయ), ప్రసాద్ (తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లురెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు విజేతలకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చి: విజేతలతో ప్రిన్సిపల్

● బుచ్చిలోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో సాదియా(ప్రథమ), ఆస్మా (ద్వితీయ), సుమ పావని(తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ కిషోర్, చిరంజీవిలు అందించారు.

ఏఎస్‌పేట: విజేతలతో ప్రిన్సిపల్ శ్రీలక్ష్మమ్మ, ఉపాధ్యాయినులు

● ఏఎస్‌పేట కేజీబీవీలో జరిగిన పోటీల్లో హాసిని(ప్రథమ), తులసి (ద్వితీయ), సంగమేశ్వరి(తృతీయ) స్థానాల్లో రాణించారు. విజేతలకు ప్రిన్సిపల్ శ్రీలక్ష్మమ్మ, ఉపాధ్యాయినులు శైలజ, రేఖ,ప్రభావతి, శ్రీవాణి, లక్ష్మీకాంతమ్మ, బహుమతులు అందజేసి అభినందించారు.

ముత్తుకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిధులతో పాటు, సీఎస్సార్ నిధులతో విస్తృతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని వల్లూరు పంచాయతీలో శుక్రవారం ఆయన పర్యటించారు. ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. గ్రామంలోని 27 గిరిజన కుటుంబాలను కార్గిల్ సంస్థ దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. తొలి విడతగా శుద్ధ జలాల ప్లాంట్ ఏర్పాటుతో పాటు, కాలనీలో లెవలింగ్ పనులు, ఆరోగ్య కేంద్రం తదితర పనులను సంస్థ చేస్తుందన్నారు. బుంగే సంస్థ సెహగల్ ఫౌండేషన్

సీఎస్సార్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

అర్జీలను పరిశీలిస్తున్న సోమిరెడ్డి

ద్వారా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రూ.24 విలువ జేసే ఏడు స్ప్రింకర్లను రైతులకు అందించారు. రూ.35 లక్షలతో బ్రహదేవం ఉన్నత పాఠశాలలో అదనపు గది, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పామాయిల్ కర్మాగారాల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ప్రజల కోసం పనిచేస్తుంటే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించడం తగదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. వేదాయపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 92 మందికి రూ.74 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.

చెట్లు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

కోవూరు, న్యూస్‌టుడే: చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. ఆమె జన్మదినం సందర్భంగా తన కోసం పూలు, బొకేలు, ఫ్లెక్సీలు, వేడుకలు హడావుడి చేయొద్దని ఆమె శుక్రవారం ఒక ప్రకటనలో ద్వారా విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని కోరారు.

● కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జన్మదినం సందర్భంగా తెదేపా నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ఫీజుకు సంబంధించి రూ.2.96 లక్షలు ఎంఈవోలకు శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆస్తి, అంతస్తుల కన్నా చదువే ముఖ్యమన్న ఎమ్మెల్యే ఆశయాలకనుగుణంగా విద్యార్థులకు పరీక్షల ఫీజు చెల్లించే కార్యక్రమం చేపట్టామన్నారు. అన్ని మండలాల ఎంఈవోలు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేప ఉత్పత్తులతో ఆహార భద్రత

విద్యార్థినులకు జ్ఞాపిక అందజేస్తున్న డీన్ ధనపాల్

ముత్తుకూరు, న్యూస్‌టుడే: చేప ఉత్పత్తులతో ఆహార భద్రత ఉంటుందని మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ ధనపాల్ అన్నారు. ముత్తుకూరు మత్స్య కళాశాలలో శుక్రవారం ప్రపంచ మత్స్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీన్ మాట్లాడుతూ... మత్స్యకారులు అనేక సమస్యలను ఎదుర్కొంటూనే ఆర్థిక ప్రయోజనాలను అందిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోటీల్లో గెలుపొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో కుష్ఠు సర్వే పరిశీలన

కొడవలూరు, న్యూస్‌టుడే: నార్తురాజుపాళెం, రేగడిచెలిక, గౌతమ్‌నగర్‌లో జరుగుతున్న కుష్ఠు సర్వేను డీఎల్‌టీవో ఖాదర్‌వలి పరిశీలించారు. శుక్రవారం ఆయన ఇళ్లకు వెళ్లి సర్వే మార్కులు పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు.

తహసీల్దార్‌గా మురళి నియామకం

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట తహసీల్దార్‌గా మురళి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చేజర్ల మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. రెవెన్యూ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

సుస్థిర అభివృద్ధే లక్ష్యం

మనుబోలు, న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఏపీఎస్ఐఆర్డీ జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అధికారులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులో ఒకరి అరెస్టు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: కులం పేరుతో దూషించారని బాధితుడి ఫిర్యాదుతో కేసునమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసిన ఘటన తోటపల్లిగూడూరు మండలంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు... కోడూరుకు చెందిన సద్దాం హుస్సేన్ అనే వ్యక్తి అకారణంగా తనను కులం పేరుతో దూషించి దౌర్జన్యం చేశారని చెన్నకేశవులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నెల్లూరు రూరల్ డీఎస్పీ జి.శ్రీనివాసరావు అతడిని అరెస్టు చేశారు.

లారీ అదుపుతప్పి బోల్తా

ఆత్మకూరు : వెంకట్రావుపల్లి సమీపంలో ముంబయి రహదారిపై శుక్రవారం ఉదయం సిమెంట్ ట్యాంకర్ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో వెనుక నుంచి వచ్చే మరో లారీ ఢీకొనడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.

పొలం దున్నేశారని ఫిర్యాదు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండలం కాకర్లపాడులో ఎకరా పొలంలోని జామాయిల్ పంటను ధ్వంసం చేసినట్లు బాధిత రైతు హరీశ్ తెలిపారు. పందిపాడుకు చెందిన బుజ్జమ్మ అనే మహిళ దగ్గర పొలం కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటుండగా శుక్రవారం కొందరు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కొడవలూరు, ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్-14 విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని సాయి స్వరూప ఎంపికైనట్లు హెచ్ఎం మోహన రామలింగయ్య తెలిపారు. నవంబర్ 23, 24 తేదీల్లో కడప జిల్లాలోని పులివెందులలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు.

● రాష్ట్రస్థాయి పోటీలకు ఇందుకూరుపేట మండలం నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 5న ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో 400, 200 మీటర్ల పరుగు పందెంలో పామంజి జ్యోతి, కంజీగారి పావని ప్రథమ స్థానంలో నిలిచి అర్హత సాధించారు. పల్నాడు జిల్లా వినుకొండలోని లయోల పాఠశాలలో 24, 25 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో నెల్లూరు నుంచి పాల్గొననున్నారు. ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

చేనేత కార్మికుల్లో అర్హులందరికీ సాయమందించండి

పొదలకూరులో ధర్నా చేస్తున్న భాజపా నాయకులు

పొదలకూరు, న్యూస్‌టుడే: మగ్గం ఉన్న అర్హులందరికీ తుపాను సాయమందించాలని శుక్రవారం పొదలకూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట చేనేతలతో కలసి భాజపా నాయకులు ధర్నా నిర్వహించారు. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బాలాజి మాట్లాడుతూ అధికారులు సక్రమంగా పనిచేస్తే చేనేత కార్మికులు రోడ్డెక్కాల్సిన పనిలేదన్నారు. చేనేత అధికారిణి రజిని స్థానిక వీవర్స్ కాలనీలో మొంథా తుపాను కారణంగా 36 మంది కార్మికుల మగ్గం గుంతల్లోకి నీరు వస్తే కేవలం ముగ్గురికి మాత్రమే పరిహారానికి అర్హులుగా నమోదు చేశారని ఆరోపించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు శివకృష్ణయ్యకు అందజేశారు. భాజపా నాయకులు ప్రశాంత్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

ఇందుకూరుపేట న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ అన్నారు. ఇందుకూరుపేట మండలం జగదేవిపేట పీహెచ్‌సీ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కోవూరు, న్యూస్‌టుడే: 132 కేవీ ఎస్టీఎస్‌లో మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో సరఫరా నిలిపేస్తున్నట్లు కోవూరు డీఈఈ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోవూరు పట్టణం, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు.

వీఆర్వోపై చర్యలు తీసుకోండి

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చే ప్రజలతో దురుసుగా వ్యవహరిస్తూ, సరిగా విధులకు హాజరుకాని వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని భాజాపా నాయకులు శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

పుస్తక పఠనంతో మేధో వికాసం

చేజర్ల, రాపూరు, బుచ్చి, మర్రిపాడు, ఆత్మకూరు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతొందని చేజర్లలోని అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపల్ పద్మజ సూచించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం వివిధ పోటీలు నిర్వహించి 40 మందికి బహుమతులు అందజేశారు. రాపూరు, బుచ్చిరెడ్డిపాళెం, మర్రిపాడు, ఆత్మకూరు గ్రంథాలయాల్లో వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

సీబీఐ విచారణకు డిమాండ్

బుచ్చిరెడ్డిపాళెం : పరకామణి కేసులో సాక్షి సీఐ సతీశ్ హత్యపై సీబీఐతో విచారణ చేయించాలని శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో బుచ్చిలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది.

నిరుపయోగంగా విశ్రాంతి భవనం

నకిరేకల్- ఏర్పేడు జాతీయ రహదారిపై ఉప్పలపాడు జంక్షన్ సమీపంలో నిర్మించిన విశ్రాంతి భవనం నిరుపయోగంగా ఉంది. వాహనాల నిలుపుదలకు, డ్రైవర్ల విశ్రాంతి కోసం..రహదారి పక్కనే అయిదేళ్ల కిందట ఈ భవనాన్ని ఏర్పాటు చేశారు. నేటికీ గది తాళాలు తీయక పోవడంతో అటుగా వెళ్లే వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుంటే ఇబ్బందులు తొలుగుతాయని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

సిమెంట్ రోడ్డు వేయరూ..

బుచ్చి పురపాలక పరిధిలోని ఖాజానగర్‌లో రోడ్డు దారుణంగా మారింది. ఒక వైపు ప్రజలు నడవాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ రోడ్డుపై చిన్నపిల్లలు, వృద్ధులు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

గ్రావెల్ తవ్వకాలతో చెరువులా..

కొడవలూరు మండలంలోని రేగడిచెలికలో పెద్ద చెరువు ఏర్పడింది.. జాతీయ రహదారి నిర్మాణానికి సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం తవ్విన గ్రావెల్ గుంతల్లో ప్రస్తుతం పడిన వర్షాలకు పెద్ద చెరువులాగా మారింది. ఇప్పటికే నలుగురు మృతిచెందగా, మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ప్రమాదకరంగా గుంతలు ఉండడంతో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

విద్యార్థుల్లేక వసతిగృహం మూత

సైదాపురంలోని బీసీ సంక్షేమ వసతిగృహం విద్యార్థుల్లేక మూతపడింది. గతంలో ఇక్కడ 150 మందికిపైగా ఉండేవారు. ప్రస్తుతం గ్రామాలకు రవాణా వ్యవస్థలు మెరుగుపడడంతో విద్యార్థులు వసతిగృహంలో ఉండేందుకు విముఖత చూపుతున్నారు. పది మంది కూడా లేకపోవడంతో మూసివేసినట్లు సంక్షేమాధికారి కరీమ్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.– న్యూస్‌టుడే, సైదాపురం

నెల్లూరు
• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

అమ్మవారికి కుంభ హారతులు

రాజరాజేశ్వరి అమ్మవారు.. రాహుకాల పూజలు చేస్తున్న మహిళలు

నెల్లూరు(దర్గామిట్ట): దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం భక్తులతో కళకళలాడింది. జోరువర్షం కురుస్తున్నా.. మహిళా భక్తులు వందలాదిగా శుక్రవారం ఆలయానికి కదలి వచ్చారు. రాహుకాల సమయంలో ఉద్యాపన పూజలు నిర్వహించారు. అమ్మవారికి చీరలు సమర్పించి నిమ్మకాయల మాలలు సమర్పించారు. భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఈవో ప్రారంభించారు. భోజన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని ఈవో కోరారు.

అండర్ బ్రిడ్జి పరిశీలన

నెల్లూరు(నగరపాలకసంస్థ): నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం రామలింగాపురం అండర్ బ్రిడ్జిలో ప్రాంతంలో పర్యటించారు. వర్షాలకు అండర్ బ్రిడ్జి ప్రాంతంలో వరద నీరు చేరడంతో అందుకుగల కారణాలను ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సమీపంలో కాలువ ద్వారా మురుగునీరు లీకేజీ కావడంతో బ్రిడ్జి కిందకు చేరుతున్నట్లు గమనించి వెంటనే మరమ్మతు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నెల్లూరు నగరం మెక్లిన్‌రోడ్డులోని ఐతీజా మసీదు వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. స్కూళ్లకు, ట్యూషన్లకు వెళ్లే పిల్లలపై దాడులు చేస్తున్నాయి. నగరపాలకసంస్థ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. – షరీన్, స్థానికులు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? నవాబుపేట మసీదు ప్రాంతంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – ధనమ్మ, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ చైతన్య, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి
– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జేసీ ఎం. వెంకటేశ్వర్లు ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని 22 మంది వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేశారు. ప్రతి ఉద్యోగితో ప్రత్యేకంగా మాట్లాడారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

వేదగిరి హుండీ ఆదాయం రూ.23.34 లక్షలు

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో హుండీల లెక్కింపు దేవస్థానం ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో గోపి పర్యవేక్షణలో శుక్రవారం జరిగింది. ప్రధాన హుండీల ద్వారా రూ.21.05 లక్షలు, కొండకిందున హుండీ ద్వారా రూ.1.54లక్షలు, అన్నప్రసాద హుండీల ద్వారా రూ.74,150 వచ్చినట్లు ఆలయ ఛైర్మన్ తెలిపారు. నగదుతో పాటు 8గ్రాముల బంగారం, 168గ్రాముల వెండి వస్తువులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నెల్లూరు డివిజన్ పరిశీలకులు సీహెచ్ శ్రీనివాస్ బాబు, దేవస్థాన ముఖ్య అర్చకులు బాస్కరాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

హుండీలను పరిశీలిస్తున్న ఆలయ ఛైర్మన్, ఈవో గోపి

మేయర్ పీఠంపై కూటమి కన్ను

24 తరువాత అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వనున్న కార్పొరేటర్లు?

నెల్లూరు నగరపాలకసంస్థ పాలకవర్గం ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతోంది. ఈ సమయంలో ఆరోపణలు తప్ప.. ప్రజలకు చేసిందేమీ లేదన్న విమర్శలున్నాయి. పాలకవర్గం పనితీరుపై సొంత పార్టీ సభ్యులే ఆరోపణలు చేయడం గమనార్హం. కాగా మేయర్‌పై అవిశ్వాసం పెట్టి పదవిని కైవసం చేసుకునేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నగరపాలకసంస్థ పాలకవర్గం 2021 నవంబరు 22వ తేదీన ప్రమాణ స్వీకారం చేసింది. 54 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా.. 24వ తేదీన మేయర్‌గా పొట్లూరి స్రవంతిని ఎన్నుకున్నారు. సభ్యులంతా వైకాపా తరఫున విజయం సాధించగా.. ప్రభుత్వం మారిన తర్వాత 42 మంది తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ రాజీనామా చేయగా.. మేయర్ తటస్థంగా కొనసాగుతున్నారు. నాలుగేళ్ల కాలంలో అరకొరగానే సమావేశాలు నిర్వహించగా.. ప్రజలకు ఉపయోగపడే అంశాలపై చర్చించిన దాఖలాలు లేవు. సాధారణ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేశారు. టెండర్లు పిలవకుండానే దాదాపు రూ.400 కోట్ల పనులను నామినేషన్ పద్ధతిలో కేటాయించి, పూర్తయినట్లు ఆమోదం తెలుపుకొనేందుకు సమావేశాలు నిర్వహించడంపై పలువురు సభ్యులు నిలదీసిన సంఘటనలు ఉన్నాయి.

నగరపాలకసంస్థ కార్యాలయం

పదవీ గండం?

నగరపాలకసంస్థ మేయర్ పీఠాన్ని కూటమి నాయకులు కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. పాలకవర్గం పదవీ కాలం నాలుగేళ్లు పూర్తి కావడంతో మేయర్‌పై అవిశ్వాసం పెట్టి పదవి కైవసం చేసుకునే యోచనలో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మారిన రాజకీయ పరిస్థితుల్లో వైకాపా కార్పొరేటర్లు తెదేపాలో చేరడంతో 42 సభ్యుల బలం ఉంది. నగర పరిధిలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూటమి పార్టీ వారే కావడంతో వీరు ఎక్స్ అఫీషియో సభ్యులుగా కౌన్సిల్ సమావేశాలకు హాజరవుతారు. మేయర్ పదవి ప్రత్యక్ష ఎన్నిక కాకపోవడంతో ఎప్పుడైనా ఆమెపై అవిశ్వాసం పెట్టి దింపే అధికారం కౌన్సిల్ సభ్యులకు ఉంది. ఈనెల 24న తరువాత అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వనున్నట్లు పలువురు కార్పొరేటర్లు చెబుతున్నారు. మేయర్‌ను పదవి నుంచి దింపడానికి తొలుత కౌన్సిల్‌లో అవిశ్వాసం పెడతారు. రెండొంతుల మంది ఆమెకు వ్యతిరేకంగా చేయి ఎత్తితే మేయర్ కొనసాగడానికి సరిపడా బలం లేదని తీర్మానించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు. ఆ మేరకు ఎన్నికల సంఘం కొత్త మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది.

పొరుగు వారి హక్కుల ఉద్యమం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: సమాజంతో కలిసిమెలిసి ఉండేలా పొరుగు వారి హక్కుల ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు జమాఅతే ఇస్లామీ హింద్ నాయకులు అమీర్ ముఖామి సయ్యద్ నవీద్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం కోటమిట్టలోని జమా అతే ఇస్లామీ హింద్ కార్యాలయంలో పొరుగు వారి హక్కుల దేశవ్యాప్త ప్రచార ఉద్యమ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈనెల 30వ తేదీ వరకు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ హమీద్, సుభాన్, ముజ్జిక్, అన్వర్‌బేగ్, ఫిర్దోస్ ఖాన్, సిరాజుద్దీన్, ఆయేషా, ఖాతూన్, అస్మా నూరేన్, అమీరా, అర్జోజా తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్తు సరఫరానే లక్ష్యం

నెల్లూరు(విద్యుత్తు): విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సరఫరా లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ కె.రాఘవేంద్రం పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్కోడా భవన్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారుల సమస్యలపై సత్వరమే స్పందించాలని లేని పక్షంలో అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సబ్ స్టేషన్లను తరచూ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ అధికారి మురళి, ఈఈ శేషిరెడ్డి బాలచంద్ర, డీఈలు ప్రభాకర్, రాము, సుబ్రహ్మణ్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఈ రాఘవేంద్రం

పంటలకు మద్దతు ధర లేక ఆందోళన

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాతలకు పగటిచుక్కలు చూపిస్తున్నాడని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులోని వైకాపా కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైందన్నారు. ఏ పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి వచ్చిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బాబుకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని అన్నారు.

అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే చర్యలు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న నుడా ఛైర్మన్, జేసీ

నెల్లూరు(నగర పాలక సంస్థ), న్యూస్‌టుడే: లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పని చేయాలని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఛైర్మన్, జేసీ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం నుడా కార్యాలయం నుంచి తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనధికార లేఅవుట్లను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. నుడా అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్ఆర్ఎస్ పథకం తీసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే ఉపయోగాలను అందరికీ వివరించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అధికారులు పెంచలరెడ్డి, హిమబిందు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం సహించేది లేదని, నిర్దేశించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ పట్టణ ప్రణాళిక విభాగం ప్లానింగ్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లానింగ్ సిబ్బందికి నిర్దేశించిన పనులను అసిస్టెంట్ సిటీప్లానర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ సిటీప్లానర్ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, సతీష్, ఫణి, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు. ● **నెల్లూరు(టౌన్):** భవన యజమానుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలు మార్గదర్శకాలు జారీ చేసిందని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 1985 జనవరి 1నుంచి 2025 ఆగస్టు 30 మధ్య కాలంలో అనుమతులు లేకుండా, అనుమతి మీరి నిర్మించిన భవనాలను వచ్చే ఏడాది మార్చి 11లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యాలయంలో నిర్వహించిన ఓపెన్ ఫోరం కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలపై ప్రజల నుంచి 11 వినతిపత్రాలను ఆయన అందుకున్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ వైవో నందన్

రూ.కోట్ల విలువైన స్థలాన్ని కాపాడాం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ పరిధిలోని 26వ డివిజన్‌లో 18ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రూ.400కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడామని తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. 30వ డివిజన్ పరిధిలోని ఏపీకే ఎస్టేట్‌లోని పార్కును శుక్రవారం ఆయన పరిశీలించారు. భూమిని కాపాడి, ప్రహరీ నిర్మించామని చెప్పారు. పార్కుల అభివృద్ధిలో స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రము, మస్తాన్, యానాదయ్య పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న గిరిధర్‌రెడ్డి

అయ్యప్పస్వామికి మండల పూజ

నెల్లూరు(జడ్పీ): వేదాయపాలెంలో కొలువుదీరిన అయ్యప్ప ఆలయంలో కేరళ సంప్రదాయం ప్రకారం మండల పూజలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజ ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీవేలి ఉత్సవం, పడి కర్పూర దీప కార్యక్రమాలు జరిగాయి. స్వామివారి హరిహరావసాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శేషగిరిరావు, వెంకటరత్నం, సభ్యులు, అర్చకులు, ఉభయకర్తలు పాల్గొన్నారు.

పేరుకుపోయిన వ్యర్థాలు

నగరంలోని పలు వీధుల్లో చెత్తను రోజులతరబడి తీయడంలేదు. నిప్పో సెంటర్‌లో సుజాతమ్మ కాలనీ వీధిలో రోడ్డుపై ఉన్న చెత్తను మున్సిపల్ సిబ్బంది రోజుల నుంచి తీయక దోమలు, దుర్వాసనతో అల్లాడుతున్నామని స్థానిక ప్రజలు తెలిపారు. తరలించే బండిని కూడా అక్కడే వదిలేశారు. చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

రోడ్డుపై పశువులు.. తప్పని అవస్థలు

నగరంలోని సంతపేట గుప్తాపార్కు సమీపంలో ప్రధాన మార్గంపై పెద్దఎత్తున పశువులు రోడ్లపై సంచరిస్తున్నాయి. రహదారులపై కనిపిస్తే కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడిచే కేంద్రాలకు తరలిస్తామని అధికారులు చెబుతున్నా.. అమలు కావడం లేదని స్థానికులు అంటున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

గుంత.. నగరవాసుల చింత

నగరంలోని నీలగిరి సంఘం నుంచి నెక్లెస్‌రోడ్డులోకి వెళ్లే మలుపులో రోడ్డు ప్రమాదకరంగా మారింది. మలుపులో ఏడాది క్రితం తారురోడ్డు నిర్మించారు. గుంతలు పడటంతో వాటిలో వర్షపునీరు చేరింది. గుంతలు కన్పించక ప్రమాదాలు బారిన పడుతున్నారు. రాత్రి వేళ వాహనచోదకులు పడి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

తవ్వుతారు.. శిథిలాలతో పూడుస్తారు

నగరంలో అభివృద్ధి పనుల పేరుతో రోడ్లను ధ్వంసంచేసి శాశ్వత పనులు చేయడం లేదు. జీఎన్‌టీ రోడ్డు నుంచి శాంతినగర్‌కు వెళ్లే మార్గంలో పైపులైను ఏర్పాటుకు గుంతను తీశారు. మరమ్మతులు చేయకుండా మట్టితో పూడ్చివేయడంతో వర్షాలకు రంధ్రం పడింది. స్థానికులు రాళ్లు అడ్డుగా పెట్టి ప్రమాదాలను నివారిస్తున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

కాలువలు లేక రహదారిపైనే వర్షపు నీరు

చిన్నపాటి వర్షానికే నగరంలోని కరెంటు ఆఫీసు సెంటర్‌లో పెట్రోల్‌బంకు వద్ద నీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ నీరు వెళ్లడానికి ఎలాంటి కాలువలు లేవు. సమస్య సంవత్సరాల రోజుల నుంచి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడంలేదు. నగర పాలకసంస్థ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.–న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

ఆటో చోరీ.. కేసు నమోదు

నెల్లూరు(నేర విభాగం): పొదలకూరు మండలం విరువూరుకు చెందిన సయ్యద్ ఖాజారసూల్ ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 7న ఆయన భార్యను వైద్య పరీక్షల నిమిత్తం రామచంద్రారెడ్డి ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి సమీపంలో రోడ్డుపై పార్కింగ్ చేసి ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు చేయించుకుని బయటకు వచ్చి చూడగా ఆటో కనిపించలేదు. బాధితుడు శుక్రవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుడి అరెస్టు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని ఆదిత్యా నగర్‌లో రాధాకృష్ణ నివాసం ఉంటున్నారు. ఆయన పెద్ద కుమార్తె వివాహం ఈ ఏడాది ఆగస్టు 17న మైపాడు గేటు ప్రాంతంలోని ఓ కల్యాణ మండపంలో జరిగింది. ఆ సమయంలో వధువు గదిలోని బంగారు గొలుసు, సూట్‌కేసును గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్లారు. చోరీ ఘటనపై బాధితుడు ఫిర్యాదు మేరకు బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సాంకేతికత ఆధారంగా నిందితుడు ప్రగతి నగర్‌కు చెందిన పాత నేరస్థుడు బషీర్‌గా గుర్తించి శుక్రవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి మూడు సవర్ల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

751 కిలోల గంజాయి ధ్వంసం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటి వరకు పట్టుబడిన గంజాయిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు శాస్త్రీయ పద్ధతిలో ధ్వంసం చేశారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. 64 కేసుల్లో 751.586 కేజీల ఎండు గంజాయి, 950 గ్రాముల హాషిష్ ఆయిల్, 4.2 మీటర్ల గంజాయి మొక్కలను శుక్రవారం గుంటూరు జిల్లా ఎడ్లపాడు మండలం కొండవీడులోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సంస్థలో శాస్త్రీయంగా ధ్వంసం చేశారు. కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు ఎం.శంకరయ్య(డీసీ, నెల్లూరు), పి.దయాసాగర్(ఏసీ, నెల్లూరు), కె.విజయ(డీసీ, ఒంగోలు), ఎ.శ్రీనివాసులు నాయుడు(డీపీఈవో, నెల్లూరు), జె.రమేష్(ఏఈఎస్, నెల్లూరు), నజీమా బేగం(పర్యావరణ ఇంజినీరు ఏపీపీసీబీ), నెల్లూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో ఎక్సైజ్ అధికారులు

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం..

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని మాగుంట లేఅవుట్‌కు చెందిన రోహిత్ కుమార్ బీటెక్ పూర్తి చేసి.. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. నగరానికి చెందిన నాగేంద్ర అనే వ్యక్తి పరిచయమయ్యాడు. గూడూరు పంచాయితీరాజ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.12లక్షలు తీసుకుని మోసగించాడు. బాధితుడు నిలదీయగా రూ.5లక్షలు ఇచ్చాడు. మిగిలిన డబ్బులు ఇవ్వకుండా అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని శుక్రవారం దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు.

కాలం చెల్లిన డబ్బాలు.. చెత్త కష్టాలు

నెల్లూరు నగరంలోని కూడళ్లలో చెత్తను నిల్వ చేసేందుకు ఏర్పాటు చేసిన కాంపాక్టర్ బిన్లు పలుచోట్ల దెబ్బతిని పనికిరాని విధంగా తయారయ్యాయి. దీంతో వీటి నుంచి చెత్త అన్‌లోడ్ చేసేందుకు కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదు. పలుచోట్ల వీటి చక్రాలు విరిగిపోయి ఒకవైపు వంగిపోయాయి. దీంతో వీటి నుంచి చెత్తను హైడ్రాలిక్ వాహనంలో నింపి డంపింగ్‌యార్డుకు తరలించేందుకు అవస్థలు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరు రోడ్డు)


ఖుద్దూస్‌నగర్‌లో చెత్త డబ్బా దుస్థితి

గత వైకాపా ప్రభుత్వం ఇంటింటికి చెత్త సేకరణ పేరుతో క్లాప్ వాహనాలను తీసుకొచ్చి.. చెత్తను సేకరించకపోవడంతో పాటు కొత్తగా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు.

నగరంలో చెత్త సేకరణకు 105 అద్దె ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. వాటి ద్వారా ఇంటింటి చెత్త సేకరణ చేయకుండా అటకెక్కించారు. ట్రాక్టర్లు వీధుల్లోకి రావడం లేదు. దీంతో మహిళలు చెత్తను తీసుకొచ్చి కూడళ్లలో వేస్తున్నారు. గతంలో ఉన్న సిమెంటు కుండీలను తొలగించి వాటి స్థానంలో ఇనుప రేకులతో తయారు చేసిన కాంపాక్టర్ బిన్లు ఏర్పాటు చేశారు. వీటిలో నిండిన చెత్తను హైడ్రాలిక్ కాంపాక్టర్ వాహనం ద్వారా డంపింగ్ యార్డుకు తరలించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం నగరంలోని ఇళ్ల సముదాయాల వద్ద కాంపాక్టర్ బిన్లు ఏర్పాటు చేశారు. ఇవి నిర్వహణ లోపంతో తుప్పుపట్టి పాడయ్యాయి. అడుగుభాగాలు విరిగిపోవడంతో కదల్చలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో వీటి కంటే పాత పద్ధతిలో ఉండే సిమెంటు కుండీలు అనుకూలంగా ఉండేవని పారిశుద్ధ్య సిబ్బంది వాపోతున్నారు.

మొత్తం డివిజన్లు:	54
జనాభా:	దాదాపు 10 లక్షలు
ప్రతి రోజూ ఉత్పత్తయ్యే చెత్త:	320 మెట్రిక్ టన్నులు
సిబ్బంది:	1477 మంది

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

నగరంలో ఏర్పాటు చేసిన కాంపాక్టర్ బిన్లు పరిశీలించి అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. నగర ప్రజలు చెత్తను ఇంటింటికి వచ్చే వాహనదారులకు ఇవ్వాలి. వీధుల వెంట వేయొద్దు.
– వైవో నందన్, నగర పాలకసంస్థ కమిషనర్

ఎం.1 సినిమాస్.: స్క్రీన్. 1 కొదమ సింహం (తెలుగు), శివ (తెలుగు) స్క్రీన్ .2 12ఏ రైల్వే కాలనీ (తెలుగు) స్క్రీన్..3. ప్రేమంటే (తెలుగు), రాజు వెడ్స్ రాంబాయి (తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్ 1.ప్రేమంటే (తెలుగు), రాజు వెడ్స్ రాంబాయి (తెలుగు) స్క్రీన్ 2..కొదమ సింహం (తెలుగు), ప్రేమంటే (తెలుగు) స్క్రీన్ 3. ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), మస్తీ 4 (హిందీ) స్క్రీన్.4.. శివ (తెలుగు, ఇంగ్లిష్) స్క్రీన్.5..12ఏ రైల్వే కాలనీ (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1. ప్రేమంటే (తెలుగు), సిసు : రోడ్డు టు రివెంజ్ (ఇంగ్లిష్, తెలుగు) స్క్రీన్..2.. మఫ్టీ పోలీసు (తెలుగు) ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), ప్రేమంటే (తెలుగు) స్క్రీన్..3.. 12ఏ రైల్వే కాలనీ (తెలుగు) స్క్రీన్..4..పాంచ్ మినార్ (తెలుగు), ది ఫేస్ ఆఫ్ ధి ఫేసులెస్(2025) (తెలుగు), రాజు వెడ్స్ రాంబాయి (తెలుగు)

తెరపై ఈనాడు

న్యూస్‌టుడే, నెల్లూరుగ్రామీణం

రద్దీ మార్గం.. సమస్యలే సమస్తం

నెల్లూరు నగరం నుంచి నరసింహకొండ, జొన్నవాడ వైపు వెళ్లే ప్రధాన మార్గం సమస్యలకు నెలవుగా మారింది. ముఖ్యంగా చిన్నపాటి వర్షం వచ్చిందంటే రాకపోకల సమయంలో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దేవాలయాలను దర్శించుకునేందుకు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. అదేవిధంగా నరసింహ కొండ దేవరపాళెం, కొమ్మరపూడి, ములుమూడి, సౌత్‌మోపూరు, కందమూరు, పాత, కొత్త వెల్లంటి, సజ్జాపురం, గొల్లకందుకూరు, జొన్నవాడ, పెనుబల్లి, కాగులపాడు తదితర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో నగరానికి వస్తుంటారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, కార్లు తదితర భారీ వాహనాల రాకపోకలతో నిత్యం ఈ మార్గం రద్దీగా ఉంటోంది.

రోడ్డుపై నిలిచిన వర్షపు, మురుగునీరు

రహదారిపైనే మురుగు: నగరంలోని మూలాపేట ప్రాంతం నుంచి జొన్నవాడ వైపు వెళ్లే పొట్టేపాళెం రోడ్డుపై ఇరుకళల అమ్మవారి దేవస్థానం దాటిన తరువాత రహదారిపై నీరు నిలిచిపోతోంది. మార్గానికి ఇరువైపులా పలుచోట్ల చెత్తాచెదారాలు పోస్తుండగా ఇటీవల తొలగించారు. ఆ సమస్య తీరింది. చిన్నపాటి వర్షం కురిసినా మురుగునీరు రోడ్డుపైకి వస్తుండడంతో భరించలేని దుర్వాసనతో ముక్కుమూసుకుని వెళ్లాల్సిందే. వర్షాల కారణంగా రోడ్డుపై తారు, కంకర పొడి లేచిపోతూ గుంతలు పడుతున్నాయి. పలుచోట్ల గుంతలు పడడంతో వాహనదారులు అవస్థలు వర్ణనాతీతం. రాత్రివేళ గుంతలు కనిపించక పలువురు వాహనదారులు ప్రమాదాలపాలవుతున్నారు. డివైడర్ మధ్య ఇసుక, మట్టి పేరుకుపోయింది. పిచ్చిమొక్కలు మొలిచాయి. అధికారులు స్పందించి ఈ మార్గంలో తిష్ఠ వేసిన సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

సురక్షిత తాగునీరే ధ్యేయం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : ఆత్మకూరు ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. తాగునీటి పథకాల ఇబ్బందులను తన దృష్టికి తెస్తే.. పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానన్నారు.

ఫ్యూజ్‌బాక్స్ ఏర్పాటు

స్పందనకు వందనం

ఆచారి వీధిలోని పాత జడ్పీ కార్యాలయం సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజు బాక్స్ ప్రమాదకరంగా ఉంది. సమస్యపై 'ఇటు వస్తే కాటేస్తాం' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ టౌన్‌హాల్ సెక్షన్ ఏఈ సుధాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని నూతన బాక్సు ఏర్పాటు చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(విద్యు)

(c) eenadu

ప్రశాంతి నిలయం సౌత్‌గేట్ పక్కన ఏర్పాటు చేసిన వసతి కేంద్రం

వసతి ఎక్కడంటే..

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు విద్యుత్తు సబ్ స్టేషన్, ఆర్టీసీ బస్ డిపో, ప్రశాంతి నిలయం సాయి హీరాహాల్, చైతన్యజ్యోతి మ్యూజియం, ప్రశాంతి నిలయం వెస్ట్‌నార్త్ పక్కన సుందరం ఎన్‌క్లేవ్, వెస్ట్ సౌత్ పక్కన శివం ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో తాత్కాలిక గుడారాలు, షెడ్లు నిర్మించారు.

18 చోట్ల అగ్నిమాపక దళం

పట్టణంలో 18 చోట్ల అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేశారు. చిత్రావతి నదిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఒక స్పీడ్ బోట్, ఆరుగురు గజఈత గాళ్లను నియమించారు.

భోజన సౌకర్యం

ఉత్సవాల ముగింపు వరకూ 6 చోట్ల ఉచిత భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహాప్రసాద క్షేత్రం, వెస్ట్ గేట్, చైతన్యజ్యోతి మ్యూజియం, గ్రామ సేవ, చిత్రావతి రోడ్డు, బృందావన్ ఎన్‌క్లేవ్, విద్యుత్తు సబ్‌స్టేషన్, ఆర్టీసీ డిపో వెనుక ఉచిత భోజన వసతి కల్పించారు.

కోట్ల మనసులు దోచిన పరోపకార మంత్రం

■ సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు భారీగా భక్తుల రాక

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం: సర్వమానవ సౌభ్రాతృత్వం కోసం సత్యసాయి చూపిన పరోపకార మంత్రానికి భక్తులు ముగ్ధులయ్యారు. అందుకే ఆయన శతజయంత్యుత్సవాల్లో తామూ భాగస్వాములు కావాలని పుట్టపర్తికి తరలివస్తున్నారు. భక్తులకు జిల్లా అధికారులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులు సహకరిస్తే అందరికీ సులువుగా సాయి దర్శనం అవుతుందని చెబుతున్నారు.

సమాచారానికి 'సాయి 100' యాప్

తొమ్మిది ప్రాంతాల్లో సమాచార సేవా కేంద్రాలను అందుబాటులో ఉంచారు. కర్ణాటకనాగేపల్లి, చిత్రావతి బ్రిడ్జి, చిత్రావతి హారతి ఘాట్, సత్యసాయి పార్క్, గణేష్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, రమేశ్ విల్లాస్, పెద్ద కమ్మవారిపల్లి కూడలి, రైల్వేస్టేషన్ వద్ద సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. యాత్రికులు అవసరమైతే 'సాయి100' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే పూర్తి వివరాలు తెలుస్తాయి.

యాత్రికులకు ఉచిత రవాణా

రైల్వేస్టేషన్ నుంచి గణేశ్ సర్కిల్ మీదుగా కర్ణాటకనాగేపల్లి వరకు, అక్కడి నుంచి మళ్లీ రైల్వేస్టేషన్ దాకా యాత్రికులు ఉచితంగా ప్రయాణించేందుకు 25 బస్సులు ఏర్పాటు చేశారు.

వైద్య శిబిరాలు

పుట్టపర్తిలో మొత్తంగా 25 చోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిత్రావతి వంతెన, ఆర్టీసీ బస్టాండ్, గోకులం కలెక్టరేట్, విమానాశ్రయం వద్ద, పంచాయతీ కార్యాలయం, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాలున్నాయి. వీటితో పాటు 108 వాహనాలు 25 సిద్ధంగా ఉంచారు.

పోలీసు మైదానం వద్ద పార్కింగ్ ప్రదేశం

12 పార్కింగ్ ప్రదేశాలు..

★ కదిరి, పులివెందుల, చెన్నై నుంచి వచ్చే భక్తులకు కర్ణాటకనాగేపల్లి కింగ్స్ చర్చి, టీకూడలి, సాయినగర్ క్రికెట్ గ్రౌండ్ వద్ద..

★ కర్ణాటక, అనంతపురం నుంచి వచ్చే భక్తులకు బ్రాహ్మణపల్లి శిల్పారామం, కమ్మవారిపల్లి రోడ్డులోని ఎస్ఎస్ఎస్ పాఠశాల, కమ్మవారిపల్లి పోతులయ్యస్వామి గుడి, సత్యసాయి సర్కిల్‌లో బాలవికాస్ పాఠశాల, పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆనంద విల్లాస్, విమానాశ్రయం రోడ్‌లో సందీప్ బెల్లీవ్యూ, వైకూడలిలో అమూల్య లేఅవుట్, సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద వాహనాల పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు. వీటిపక్కనే తాత్కాలిక మరుగుదొడ్లను అందుబాటులో ఉంచారు.

● జీవితం చిన్నది.. నిలకడ లేనిది.
● జ్ఞానం.. సముద్ర సమానం
● తెలివిగలవాడు వర్తమానంలోనే ఉంటాడు.

కచేరీ నిర్వహిస్తున్న రాహుల్‌దేవ్ పాండే బృందం

వీనులవిందుగా సంగీత కచేరి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని అంతర్జాతీయ యువజన సదస్సు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా సాయి సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ కోశారు. ప్రముఖ సంగీత గాయకులు రాహుల్‌దేవ్‌పాండే బృందం సంగీత కచేరీ నిర్వహించారు. సత్యసాయి భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. అనంతరం రాహుల్‌దేవ్‌పాండే బృందాన్ని ఆర్‌జేరత్నాకర్ ఘనంగా సత్కరించారు.



నేటి ఈనాడు సంచికతో ప్రకటనల ప్రత్యేక అనుబంధం ఉచితంగా అందుకోగలరు

నేడు సత్యసాయి సన్నిధిలో కార్యక్రమాలు

శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా శనివారం ప్రశాంతినిలయం వేదికగా వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి. సాయికుల్వంత్ మందిరంలో శనివారం ఉదయం 8 గంటలకు వేద పఠనం, 8.10 గంటలకు సాయికథ సంగీత విభావరి ఉంటుంది.

11 గంటలకు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు.. సాయిసన్నిధిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు.

సాయంత్రం స్నాతకోత్సవం: పూర్ణచంద్ర ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు శ్రీసత్యసాయి విశ్వవిద్యాలయం 44వ స్నాతకోత్సవం నిర్వహించనున్నారు.

● 20 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 18 మందికి డాక్టరేట్లు, 546 మంది పట్టాలను ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రదానం చేయనున్నారు.

- న్యూస్‌టుడే, పుట్టపర్తి

వైద్యసేవలు ఎప్పుడో..

గాండ్లపెంటలో రూ.35 లక్షలకుపైగా వెచ్చించి బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణం పూర్తి చేశారు. రెండు నెలలు కావస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. ఆరోగ్య పరీక్షలకు రోగులు కదిరి ప్రాంతీయ వైద్యశాల, ప్రైవేటు కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా భవనాన్ని ప్రారంభించి వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఈవిషయంపై వైద్యాధికారి మహేశ్వరమారుతిని అడుగగా ఉన్నతాధికారుల ఆదేశాలతో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, గాండ్లపెంట

భూంఫట్!

■ వందల ఎకరాలు అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు
■ రెవెన్యూ కార్యాలయం చుట్టూ బాధితుల ప్రదక్షిణలు

"**తనకల్లు, న్యూస్‌టుడే:** గత ప్రభుత్వంలో కొందరు వైకాపా నాయకులు గుట్టుచప్పుడు కాకుండా భూములను కాజేశారు. వాటిని ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారు. పాసు పుస్తకాలు సృష్టించి దర్జాగా రుణాలు పొందారు. వందల ఎకరాలు అక్రమంగా దోచేశారు. వీరికి అప్పట్లో కొంతమంది రెవెన్యూ అధికారులు సహకారం అందించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ భూములు తమవని, న్యాయం చేయాలని అసలైన లబ్ధిదారులు కొన్నేళ్లుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు. తనకల్లు మండలంలోని ఈతోడు, బిసనవారిపల్లిలో ఈ అక్రమాలు వెలుగుచూశాయి."

రాకుంటపల్లి వద్ద నరసింహస్వామి మాన్యం భూమి

ఈతోడులో 80 ఎకరాలకుపైగా..

ఈతోడులో వైకాపాకు చెందిన 12 మంది నాయకులు దాదాపు 80 ఎకరాలకుపైగా భూములకు అక్రమంగా పాసుపుస్తకాలు పొందారు. వాటితో రుణాలు తీసుకున్నారు. దీనిపై గత ప్రభుత్వంలోనే బాధితులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. విచారణ మొదలవగా అధికారం అండతో అక్రమార్కులు బయటకు రాకుండా తొక్కిపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూ అక్రమాలపై నిర్వహించిన గ్రామసభలో బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో కొందరు అక్రమార్కులు వారంతటవారే పాసుపుస్తకాల్లో నుంచి భూములను తొలగించినట్లు తెలిసింది. పది నెలలు గడుస్తున్నా మిగిలిన అక్రమాలపై ఎటువంటి విచారణ లేదు.

బిసనవారిపల్లిలో 42 ఎకరాలు..

టిసదుం పంచాయతీలోని బిసనవారిపల్లికి ఓ కుటుంబం కొన్నేళ్ల కిందట వలస వచ్చి 50 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. తరువాత అందులో నుంచి 20 ఎకరాలు విక్రయించారు. 30 ఎకరాలకు వారికి హక్కు ఉంది. అయితే ఆ కుటుంబంలోని 12 మంది పేరిట 15 సర్వేనంబర్లలో దాదాపు 42 ఎకరాలకు అక్రమంగా పాసుపుస్తకాలు సృష్టించారు. ఆ భూమి తమకు పిత్రార్జితంగా వచ్చిందని, ఆన్‌లైన్‌లో ఎక్కించాలని గత కొన్నేళ్లుగా గ్రామంలోని 60 కుటుంబాలకు చెందిన రైతులు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గత నెల కదిరిలో జరిగిన పీజీఆర్ఎస్‌లోనూ బాధితులు కలెక్టరుకు విన్నవించారు.

మాన్యం భూమిని వదల్లేదు

ఈతోడు పంచాయతీలోని రాకుంటపల్లి వద్ద దొక్కలకొండ లక్ష్మీనరసింహస్వామికి మాన్యం కింద సర్వేనంబరు 221లో 12.20 ఎకరాలు ఉంది. ఆ భూమిని సైతం కొందరు ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారన్న విమర్శలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. కొన్నేళ్ల కిందట ఈ తంతు జరిగినా మాన్యం భూమిని రక్షించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై విమర్శలు వెల్లువెత్తాయి.

విచారణ చేస్తున్నాం - షాబుద్దీన్, తహసీల్దారు, తనకల్లు

ఈతోడు గ్రామంలో అక్రమ పాసుపుస్తకాలపై నోటీసులు ఇచ్చాం. నివేదికను ఆర్డీఓకు పంపాం. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతాం బిసనవారిపల్లిలో అక్రమాలపై విచారణ జరుగుతోంది. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

దాచాలంటే కష్టం.. అమ్మాలంటే నష్టం

➡ మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయం

గోరంట్ల మండలం మల్లాపల్లి సమీపంలో బీటీరోడ్‌పై ఆరబోసిన ధాన్యంపై ప్లాస్టిక్ కవరు కప్పిన రైతులు

గోరంట్ల, కొత్తచెరువు, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో మొక్కజొన్న సాగుచేసిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇతర పంటలతో పోలిస్తే తక్కువ పెట్టుబడితో గిట్టుబాటు అవుతుందన్న అభిప్రాయంతో ఖరీఫ్‌లో రైతులు జిల్లావ్యాప్తంగా విస్తారంగా సాగు చేశారు. పంటకు అనుకూలంగా వర్షాలు కురవడంతో చాలాప్రాంతాల్లో మంచి దిగుబడులు వచ్చాయి. పంట రైతుల చేతికొచ్చి విక్రయించాల్సిన సమయంలో ధర పతనమైంది. దీంతో జిల్లాలో మొక్క సాగు చేసిన రైతుల విక్రయించలేక నిల్వ ఉంచుకోలేక సతమతమవుతున్నారు. నెలక్రితం అత్యధికంగా క్వింటా రూ.2,500 వరకు ఉండగా నేడు రూ.1,700లకు పడిపోయింది. క్వింటాల్‌కు రూ.800లు నష్టపోవాల్సి వస్తోందని రైతులు విలపిస్తున్నారు. వాస్తవంగా లక్ష ఎకరాలకు పైగాసాగైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులంటున్నారు.

మేఘం కనిపిస్తే భయం

ఇళ్లలో దాచుకోవడానికి స్థలం లేని చాలామంది రైతులు కళ్లాల్లో, రోడ్లపైన ఆరబోసుకున్నారు. మేఘం కనిపిస్తే ఎక్కడ ధాన్యం తడిసిపోతుందోనని భయపడుతున్నారు. ఇంకొందరు ఇళ్ల నుంచి వాటిని బండలపైకి తీసుకెళ్లి ఆరబెట్టాలంటే అదనంగా అత్యంత ఖర్చుపెట్టుకోవాల్సి వస్తోందని కన్నీరు పెడుతున్నారు.

జిల్లా: శ్రీసత్యసాయి
మొక్కజొన్న సాగు: 76,782 ఎకరాలు
దిగుబడి: 2,14,991 మెట్రిక్ టన్నులు
విక్రయాలకు సిద్ధంగా ఉన్నది: 1,28,995 మెట్రిక్ టన్నులు
ప్రస్తుత మార్కెట్ ధర: రూ.1700 నుంచి రూ.1800
ప్రభుత్వ మద్దతు ధర: క్వింటా రూ.2400
క్వింటాల్‌పై నష్టం: రూ.800

రూ.50వేలు నష్టపోతున్నా..

-ఫక్రుద్దీన్, మల్లాపల్లి, గోరంట్ల మండలం

రెండెకరాల్లో సాగుచేశాను. సుమారు 60 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చాయి. విక్రయించడానికి సిద్ధం చేసే సమయానికి ధర క్వింటాల్‌పై రూ.800 వరకు తగ్గింది. దీంతో రూ.50 వేల దాకా నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం మద్దతు ధరకు తీసుకుంటే గిట్టుబాటు అవుతుంది.

మట్టిని కొల్లగొట్టి..

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : పెద్దవడుగూరులోని కొండ ప్రాంతం, నెలగొండరాయుడి మాన్యంలో అక్రమార్కులు తవ్వకాలు చేపడుతున్నారు. పెద్ద యంత్రాలతో మట్టి తవ్వకాలు చేపట్టి టిప్పర్లు, ట్రాక్టర్లలో తరలిస్తూ రూ. లక్షలు వెనకేసుకుంటున్నారు.

ప్రభుత్వ పథకాల పేరుతో: ప్రభుత్వ పథకాలకు, ఇతర పనులకు అత్యవసరమైతే తప్పా ఎక్కడ ఎలాంటి తవ్వకాలు, మట్టి, ఇసుక తరలింపు చేయకూడదని ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు. తాజాగా ధనార్జనే ధ్యేయంగా రెండు చోట్ల జేసీబీలను ఏర్పాటు చేసుకుని అనుమతుల పేరుతో ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామంలో శివాలయం, కన్యాక పరమేశ్వరి ఆలయాలను నూతనంగా నిర్మిస్తుండగా ఆయా పనుల కోసమని చెబుతూ ఎర్రమట్టిని పక్కాదారి పట్టిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఎర్రమట్టి దోపిడీ కొనసాగుతున్నా యంత్రాంగం చోద్యం చూస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. కొండలో విలువైన మట్టిని వెంచర్లు, ఇతరత్రా ప్రైవేట్ పనులకు తరలించగా రూపు మారిపోయింది.

● నెలగొండరాయుడికి సంబంధించిన ఆలయ భూమి 21 ఎకరాలు ఉండగా అందులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. తవ్వకాలకు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని, నిబంధనలు అతిక్రమించి తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఉషారాణి, ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.

నెలగొండరాయుడిలో తవ్వకాలు

ఏం చూస్తున్నాడు.. ఎక్కడ నడుపుతున్నాడు?

అనంతపురం నగరం గుత్తి రోడ్డులో మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆటోపై పొడవాటి పైపులను వేసుకుని ప్రమాదకర రీతిలో ప్రయాణం చేయడం పలువురికి ఆందోళన కలిగించింది. పైపులు ముందు వైపు భాగంలో కిందకి వేలాడటంతో ఆటో అతడికి రహదారి కనబడటం లేదు. చోదకుని పక్కన కూర్చున్న రైతు పక్కకు వంగి రోడ్డు వైపు చూస్తూ చోదకుడికి సలహాలు ఇస్తూ పోనిచ్చారు. ఇలాంటి ప్రయాణం వారికే కాదు. రోడ్డుపై ప్రయాణించే అందరికీ ప్రమాదకరమే.

- ఈనాడు అనంతపురం

స్పందించారు.. తొట్టెలు శుభ్రం చేశారు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పల్లెల్లో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటితొట్టెలు నిర్వహణ లేక అధ్వానంగా మారాయి. దీనిపై ఈ నెల 21న 'పశువులకు గరళతొట్లు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి డివిజనల్ పంచాయతీ అధికారి జనార్ధన్‌రావు, ఎంపీడీఓ సాయిమనోహర్ స్పందించి తొట్టెలను శుభ్రం చేయించారు. వారి ఆదేశాల మేరకు నిమ్మలకుంట వద్ద నిర్మించిన తొట్టె చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను, పాచి పట్టిన నీటిని పంచాయతీ కార్యదర్శి గంగాధర్ తొలగించేశారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి, తరువాత నీటితో నింపడంతో పాడిరైతులు హర్షం వ్యక్తం చేశారు.

హైదరాబాద్-బెంగళూరు రహదారిలో రాప్తాడు కూడలి వద్ద ఇలా..

అశాస్త్రీయం.. ఆందోళనకరం!

● నిబంధనలకు విరుద్ధంగా వేగ నియంత్రికలు
● అదుపుతప్పి ప్రమాదాల బారిన వాహనదారులు

ఈనాడు, అనంతపురం: రహదారులపై అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన వేగ నియంత్రికల (స్పీడ్ బ్రేకర్లు) కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడం వల్ల వాహనాలు అదుపుతప్పుతున్నాయి. జిల్లాలో స్పీడ్ బ్రేకర్ల కారణంగా జరిగే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇంజినీరింగ్ ప్రమాణాలకు విరుద్ధంగా నిర్మించడంతో వాటిపై నుంచి వెళ్లే వాహనాలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు ప్రయాణికులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

ప్రమాణాలు ఏం చెబుతున్నాయి..

సుప్రీంకోర్టు ఆదేశాలు, రోడ్డు భద్రత ప్రమాణాల మేరకు యాక్సిడెంట్ జోన్, రెండు జాతీయ రహదారులు కలిసేచోట, పురపాలికల పరిధిలో నిర్దేశిత ప్రమాణాల మేరకు మాత్రమే ఏర్పాటు చేయాలి. ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ నిబంధనల ప్రకారం స్పీడ్ బ్రేకర్ ఎత్తు 10 సెం.మీ(4 ఇంచులు) ఉండాలి. 3.7 మీటర్లు వెడల్పుతో బంప్ 17 మీటర్ల వ్యాసార్థం ఉండాలి.

● 40 మీటర్ల ముందే సూచిక బోర్డుతో పాటు తెలుపు, పసుపు రంగుల్లో బ్యాండ్స్ ఏర్పాటు చేయాలి. రాత్రి సమయాల్లో స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లతో పాటు సరైన లైటింగ్ ఉండాలి.

ప్రభావం ఏమిటి?

● జిల్లా పరిధిలోని ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544డీ రహదారుల్లో చాలా చోట్ల ఎలాంటి అనుమతులు లేకుండా వందల సంఖ్యలో వేగ నియంత్రికలను ఏర్పాటు చేశారు.
● ప్రయాణ సమయం పెరగడంతో పాటు ఆకస్మిక కుదుపులకు వాహనాలు దెబ్బతింటున్నాయి.
● కొన్ని కంపెనీల వాహనాల అడుగుభాగం ఢీకొని దెబ్బతింటున్నాయి
● ఇంజిన్‌పై అధిక ఒత్తిడి కారణంగా దాని జీవిత కాలం తగ్గిపోతోంది. టైర్లు సైతం దెబ్బతింటాయి.

యువకుల్లోనూ వెన్నెముక సమస్యలు

- ఆత్మారామ్, ఆర్థోపెడిక్ విభాగాధిపతి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల

అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన స్పీడ్‌బ్రేకర్ల కారణంగా వృద్ధులతో పాటు యువకుల్లోనూ వెన్నెముక సమస్యలు వస్తున్నాయి. ఇటీవల ఈ తరహా కేసులు పెరిగాయి. 50 ఏళ్లు పైబడిన వారిలో డిస్క్ సమస్యలు, 60 ఏళ్లు దాటిన వారిలో వెన్నెముక ఫ్రాక్చర్ వస్తున్నాయి. ద్విచక్రవాహనాల్లో వెళ్లేవారు స్పీడ్ బ్రేకర్ల వద్ద కాళ్లు కిందపెట్టి వేగాన్ని నియంత్రిస్తున్నారు. దీనివల్ల లిగమెంట్ దెబ్బతింటోంది. కుర్రాళ్లలో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది.

వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో 27న కౌన్సెలింగ్

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్‌జీ రంగా మడకశిర వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో ఖాళీగా ఉన్న 35 సీట్ల భర్తీ కోసం ఈ నెల 27 ఉదయం 10 గంటలకు గుంటూరు సమీపంలోని వర్సిటీ పరిపాలన భవనంలో స్పాట్ కౌన్సెలింగ్ జరుగుతుందని డీన్ సరోజనీదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ గ్రూప్‌లో ఉత్తీర్ణులై ఏపీఈఏపీసెట్‌లో ర్యాంక్ సాధించిన వారు అర్హులన్నారు. పూర్తి వివరాలకు angrau.ac.in, మొబైల్ నంబర్లు 8008103115, 9951663399 లకు సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు

పూర్తి వివరములకు: 8008709784

(c) eenadu

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(శనివారం) ఉదయం ఆరు గంటలకు సాధారణ దర్శనం ఉంటుంది. ఏడుగంటల నుంచి తొమ్మిది గంటల మధ్య అభిషేకం, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు, తిగిరి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

ఉత్తమ ఫలితాల సాధనకు విజయపథం

●శత శాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక తరగతులు ● కేజీబీవీల్లో మార్పులకు సర్కారు శ్రీకారం

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

ఉమ్మడి జిల్లాలోని 62 కేజీబీవీల్లో చదివే విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేక తరగతులు, పరీక్షలు నిర్వహిస్తూ ప్రతిరోజు తర్ఫీదు ఇస్తున్నారు. ముఖ్యంగా పది, ఇంటర్‌లో వందశాతం ఫలితాల సాధనకు ఉన్నతాధికారులు 'విజయపథం' పేరిట కూటమి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించి.. నిత్యం అమలు చేస్తున్నారు. పది, ఇంటర్ విద్యార్థినులకు నిత్యం ఉదయం 7.20 గంటల నుంచి 8.20 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఏరోజుకారోజు పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు. రోజూ రాత్రి ఒక సబ్జెక్టును ఎన్నుకుని తర్ఫీలు ఇస్తున్నారు. 6, 7, 8, 9 తరగతులకు 'విద్యాశక్తి' పేరిట ఆంగ్లం, సైన్సు, సాంఘిక శాస్త్రంపై ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్నారు. వీరికి రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 9వ తరగతి విద్యార్థినులకు నిత్యంగంటపాటు పదో తరగతి పాఠాలపై కూడా బోధిస్తున్నారు.

రాయదుర్గం కేజీబీవీలో పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

ఉమ్మడి జిల్లాలో కేజీబీవీలు, వాటిల్లో చదువుతున్న విద్యార్థినుల వివరాలు

జిల్లా	కేజీబీవీలు	పదో తరగతి పిల్లలు	6, 7, 8, 9 తరగతులు	ఇంటర్
అనంతపురం	32	1280	5120	2560
సత్యసాయి	30	1200	4800	2400

పరీక్షలంటే భయం పోయేలా..

విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కేజీబీవీల్లో కొత్త పథకాలను ప్రవేశపెట్టింది. ఇప్పటికే పదో తరగతిలో అనుకున్న స్థాయిలో ఫలితాలు వస్తుండగా.. ఇంటర్‌లోనూ అదే ఒరవడిలో ఉత్తీర్ణతకు తర్ఫీదు ఇస్తున్నారు. విద్యార్థినుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచడం, వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తరగతులు చెప్పడం, పరీక్షలంటే భయం పోగొట్టి ఆత్మవిశ్వాసం పెంచేలా కృషి చేస్తున్నారు.

పక్కాగా అమలు చేస్తున్నాం

విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే విజయపథం, విద్యాశక్తి కార్యక్రమాల అమలును పక్కాగా నిర్వహిస్తున్నాం. కార్యక్రమం నిర్వహణ తీరుపై ప్రతిరోజూ ఎస్‌వోలతో సమీక్షిస్తున్నాం. ఈ ఏడాదిలో పది, ఇంటర్‌లో వంద శాతం ఫలితాల సాధనకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నాం.

- కె.కవిత, బాలికల జిల్లా అభివృద్ధి అధికారిణి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, నవంబరు 22న), రేపు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

రాష్ట్రస్థాయి బాలికల ఫుట్‌బాల్ పోటీల విజేత 'అనంత'

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతలుగా విశాఖపట్నం, అనంతపురం జిల్లా జట్లు నిలిచాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడ్డాయి. విశాఖపట్నం జట్టు 2 - 0 తేడాతో ఘన విజయం సాధించి విజేతగా నిలిచింది. చిత్తూరు జట్టు రన్నర్స్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. బాలికల విభాగంలో అనంతపురం జట్టు కడప జట్టుపై 2 - 0 గోల్స్‌తో విజయం సాధించి విన్నర్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

మాక్ అసెంబ్లీ జాబితాలో విద్యార్థిని పేరు తొలగింపుపై వివాదం

మంత్రి లోకేశ్ హామీతో సద్దుమణిగిన సమస్య

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఈ నెల 26న అసెంబ్లీలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రతిభా పోటీలు నిర్వహించి నియోజకవర్గంలో ఒక విద్యార్థి చొప్పున ఎంపిక చేశారు. కదిరి నియోజకవర్గ స్థాయిలో నంబులపూలకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని వైష్ణవి ప్రథమ స్థానంలో, గూటిబైలు పాఠశాలకు చెందిన నిఖిత్‌రెడ్డి ద్వితీయ స్థానంలో ఎంపికయ్యారు. వైష్ణవి మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు ప్రకటించారు. కానీ శుక్రవారం ఉన్నతాధికారులు పంపిన వివరాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వైష్ణవి పేరు కాకుండా నిఖిత్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు సమాచారం అందింది. డీఈవో కార్యాలయానికి రావాలని పిలుపురావడంతో నిఖిత్ రెడ్డి వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న వైష్ణవి తల్లిదండ్రులు లక్ష్మీగాయత్రి, శేషాద్రినాయుడు విద్యాధికారి గోపాల్‌నాయక్‌తో వాగ్వాదానికి దిగారు. ఉద్దేశపూర్వకంగానే తమ కుమార్తె పేరును రాత్రికి రాత్రే మార్చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. 'వైష్ణవి ఆందోళన వద్దు. నీవు మాక్ అసెంబ్లీలో పాల్గొంటావు. నేను హామీ ఇస్తున్నాను' అని మంత్రి ట్వీట్ చేయడంతో సమస్య సద్దుమణిగింది. విద్యార్థినితోపాటు తల్లిదండ్రులు లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

తల్లిదండ్రులతో వైష్ణవి

దత్తత తీసుకోవడంపై అవగాహన

గోరంట్ల, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దత్తత మాసంపై గోరంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల సూపర్‌వైజర్ నాగరాణి మాట్లాడుతూ చిన్నపిల్లలను చట్టపరంగా దత్తత ఎవరు, ఎలా తీసుకోవాలి, అందుకు నిబంధనలు వివరించారు. అలాగే పురిటి బిడ్డలను చెత్తకుప్పలు, ముళ్లకంపల్లో వదిలేసి వెళ్లిన సంఘటనలు గుర్తించిన వెంటనే చైల్డ్‌హెల్ప్‌లైన్ నంబరు 1098కు తెలియచేయాలని సూచించారు. వైద్యాధికారిణి ఉషా, ఐసీపీఎస్ కౌన్సిలర్స్ శివలత, సునీత, వైద్య, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్వో ఖాతాలో రూ.1.19 లక్షలు స్వాహా

పెనుకొండ,న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓ మహిళా వీఆర్వో ఖాతా నుంచి రూ.1.19లక్షలు నగదు స్వాహా అయింది. బాధితురాలి కథనం మేరకు.. ఈనెల 19న బుధవారం ఓ ఆర్ఐ చరవాణి హ్యాక్ చేశారు. దుండగులు చరవాణిలోని ఆర్టీవోచలాన్ ఏపీకే ఫైల్ అందరికీ పంపారు. ఉన్నతాధికారి సందేశం పంపారని ఆమె ఆ ఫైల్ తెరచిన వెంటనే వీఆర్వో ఖాతా నుంచి దుండగులు నగదు స్వాహా చేశారు. ఈవిషయం పై బాధితురాలు జిల్లా కేంద్రంలోని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

EENADU Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

KLD రోడ్డుకు Ahuda, RERA అనుమతి కలిగి, అన్ని సౌకర్యాల Venture నందు Double, Duplex హౌస్‌లు 90%లోన్‌తో కలవు. 9866011539, 9963484888.

JOBS

కావలెను: మా సంస్థ యందు పని చేయుటకు 150 మంది (10th to డిగ్రీ) యువకులు అర్జెంటుగా కావలెను. జీతం రూ.18 వేలుసంప్రదించండి. 8500242049.

తెలుగు మ్యారేజ్ బ్యూరో అనంతపూర్ బ్రాంచి నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర: Cell: 9885141567, 9885141199.

హాస్టల్ ఫుడ్ మేనేజర్ కావలెను. అనంతపురంలోని ఒక ప్రముఖ కళాశాలలో హాస్టల్స్ కోసం ఫుడ్ క్వాలిటీ వంటశాల హైజీన్ రోజువారి భోజన తయారీ మరియు సరఫరా పర్యవేక్షణ కోసం అనుభవం ఉన్న హాస్టల్ ఫుడ్ మేనేజర్ కావాలి. హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన వారు లేదా ఫుడ్‌సూపర్ వైజింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. వసతి కల్పించబడును. సంప్ర: 9133399861.

ఫామ్‌మేనేజర్ కావలెను. అనంతపురం రుద్రంపేట సమీపంలో ఉన్న మా గొర్రెల ఫామ్ కోసం గొర్రెల సంరక్షణ వాటి ఆహార నిర్వహణ డీ-వార్మింగ్/ వ్యాక్సినేషన్ మొదలైన వాటిపై మంచి అనుభవం కలిగి ఉన్నవారు కావలెను. వసతి కల్పించబడును. ఆసక్తిగలవారు సంప్ర: 9133399861

హైదరాబాద్‌లో పనికి వంటమాస్టర్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

అనంతపురం టౌన్‌లోని ఆఫీస్ నందు పనిచేయడానికి ఆసక్తి కల్గిన మహిళలు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.జీతం 15K to2 5K ✆ 7981086239

అనంతపురం టౌన్లో పనిచేయడానికి ఇడ్లీ-వడ, పూరి, దోసెలు రుచికరముగా చేయడంలో అనుభవం కలిగిన వంటమాస్టర్స్ కావలెను. ✆ 83097 18300.

MARKETING/ SALES

ప్రముఖ ఆయిల్ మరియు మసాలాల కంపెనీకి Sales Executive కావలెను. సంప్రదించండి: ✆ 9032963185.

SECURITY GUARDS

క్రింది ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. అనంతపూర్, హిందూపూర్, కదిరి, పామిడి, తాడిపత్రి, పుట్టపర్తి, గుత్తి, ధర్మవరం. ✆ 8008800542, 9000492993.

TOURS AND TRAVELS

వేదవిద్యా సాధనా పరిషత్ వారిచే బద్రి, కేదార్ మొ॥ ఛార్‌ధామ్ యాత్ర-2026 బుకింగ్ 1000/- మాత్రమే 2) కాశీ-ప్రయాగ యాత్ర, ప్రతి నెల 3)జమ్ము, వైష్ణోదేవి, కురుక్షేత్ర. పూజాభిషేకం, పిండదాన సహితముగా కాల్: 9394142516, వాట్సాప్ 9873790017.

గంజాయి కేసులో నిందితులకు పదేళ్ల జైలు

ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా

అనంతపురం (లీగల్), న్యూస్‌టుడే: గంజాయి విక్రేతలకు పదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ.లక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి శుక్రవారం తీర్పును వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో 2020 జులై 18న నాలుగో పట్టణ సీఐ కత్తి శ్రీనివాసులు, సెబ్ పోలీసు అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నగరంలోని రుద్రంపేటకు చెందిన నిందితులు జాగొండ గంగాధర్ (ఏ1), స్వాతి (ఏ2) నివాసంలో 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంగాధర్, స్వాతి భార్యభర్తలు ఇద్దరు కలిసి గంజాయి అక్రమ రవాణాకు కీలక పాత్ర పోషించారు. గతంలోనూ వీరిపై కేసులు ఉన్నాయి. వీరిని విచారించగా మిగతా నిందితులు వెలుగులోకి వచ్చారు. తాటిచెర్ల గ్రామానికి చెందిన మేకల ప్రసాద్ (ఏ3) వద్ద 10 కిలోలు, పొట్టి శ్రీరాముల కాలనీకి చెందిన గౌషియా (ఏ4) నివాసంలో 10 కిలోలు, భైరవనగర్‌కు చెందిన హాజీవలి (ఏ5) వద్ద 2.5 కిలోలు స్వాధీనం చేసుకున్నారు. వీరందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆరో నిందితుడు చంద్రశేఖర్ కేసు విచారణలో ఉండగా మృతి చెందాడు. దర్యాప్తు నివేదికను కోర్టుకు అందజేశారు. కోర్టు ఇరువర్గాల వాదనలను పరిశీలించింది. నిందితులపై నేరారోపణ రుజువు కావడంతో పదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ కోర్టు తీర్పును వెలువరించింది. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సీఐ విజయభాస్కర్ గౌడ్, నాలుగో పట్టణ ప్రస్తుత సీఐ జగదీశ్, కోర్టు లైజనింగ్ అధికారి శ్రీనివాసులును ఎస్పీ జగదీశ్ అభినందించారు.

రాష్ట్రపతి పర్యటనకు భద్రత కట్టుదిట్టం

సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు

సూచనలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం పుట్టపర్తికి వస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని డీఐజీ షిమోషి, ఎస్పీ సతీష్‌కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి భద్రతా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీఐజీ, ఎస్పీ మాట్లాడుతూ కేటాయించిన స్థానాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్‌రూంకు తెలపాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో శిక్షణ ఐపీఎస్‌లు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పందుల్లో క్లాసికల్ స్వైన్ ఫీవర్

ఉమ్మడి జిల్లాలో రక్తనమూనాల సేకరణ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: పందుల్లో క్లాసికల్ స్వైన్ ఫీవర్ సోకడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. పందుల కలరా అని పిలిచే అత్యంత అంటు వ్యాధి ఇది. అధిక జ్వరం, నీరసం, రక్తస్రావం, చర్మం ఊదారంగు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో పందుల పెంపకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. ర్యాండమ్‌గా గ్రామాలను ఎంపిక చేసి, జిల్లా పశుసంవర్ధక శాఖకు పంపారు. పది గ్రామాలు ఎంపిక చేసి, 208 పందుల్లో 208 రక్త నమూనాలు తీసి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో రక్తనమూనాలు సేకరణలో పశుసంవర్ధకశాఖ నిమగ్నమైంది. వ్యాధి నివారణకు కేంద్ర ప్రభుత్వం టీకాలు సరఫరా చేసింది. పందుల పెంపకందార్లు టీకాలు వేయించాలని పశువైద్యులు సూచిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14,600 పందులున్నట్లు పశు సంవర్ధకశాఖ గణాంకాలు చెబుతున్నాయి.

టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

వ్యాధి నివారణ కోసం అనంతపురం జిల్లాకు 5,500, శ్రీ సత్యసాయి జిల్లాకు 4650 చొప్పున డోసులు సరఫరా చేశారు. రక్తనమూనాలను సేకరణ పూర్తి అయింది. విజయవాడ ల్యాబ్‌కు పంపుతున్నాం. ఎంపిక చేసిన గ్రామాల్లోని పశు వైద్యుల సహకారంతో పందులకు ఉచితంగా టీకాలు వేస్తున్నాం. పెంపకందార్లు టీకాలు విధిగా పందులకు వేయించాలి.

- డాక్టర్ రవిబాబు, పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం (ఉమ్మడి అనంతపురం జిల్లా)

శతాధిక వృద్ధుడి మృతి

పుట్టేనాయక్

సోమందేపల్లి: మండలంలోని నాగినాయనిచెరువు తండాకు చెందిన శతాధిక వృద్ధుడు పుట్టేనాయక్(104) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన భార్య లక్ష్మీబాయి(90) గతేడాది అనారోగ్యంతో దూరం కావడంతో మనోవేదనకు గురయ్యారు. వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కాగా.. ఇరువురు కుమారులు అనారోగ్యాలతో కొన్నేళ్ల కిందట మృత్యువాత పడ్డారని ఆయన మనవడు, న్యాయవాది విశ్వనాథ్ నాయక్ తెలిపారు.

ఏఓలుగా సీనియర్ సహాయకులకు పదోన్నతులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లా ప్రజాపరిషత్తు యాజమాన్యం కింద పనిచేస్తున్న తొమ్మిది సీనియర్ సహాయకులకు ఏఓలుగా పదోన్నతులు కల్పించారు. శుక్రవారం వారికి పదోన్నతుల ఉత్తర్వులను జడ్పీ ఛైర్‌పర్సన్ బి.గిరిజమ్మ, సీఈఓ శివశంకర్, ఉప సీఈఓ వెంకటసుబ్బయ్యల చేతుల మీదుగా అందజేశారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న సీనియర్ సహాయకులకు ఏఓలుగా పదోన్నతులు కల్పించారు. సి.రవి, ఎల్.శ్రీనివాసులు, డి.పూర్ణకళాధర్, కేటీ శ్రీధర్‌శర్మ, కె.భీమలింగస్వామి, టి.అశోక్‌కుమార్‌రెడ్డి, ఏకాంబరేశ్వరయ్య, అబ్దుల్‌రహీం, పి.సురేష్‌రెడ్డిలకు పదోన్నతులు కల్పించి మండలాలకు బదిలీలు చేశారు. గిరిజమ్మ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి జడ్పీకి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

మరణంలోనూ వీడని బంధం

ఒకేరోజు వృద్ధ దంపతుల మృతి

నాగప్ప, లింగమ్మ

తాడిమర్రి, న్యూస్‌టుడే: తొంభై ఏళ్ల వయసులో భర్త అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా.. భార్య తోడుగా ఉంటూ సపర్యలు చేసింది. చికిత్స పొందుతున్న ఆయన మరణవార్త విన్న భార్య అస్వస్థతకు గురైంది. గంటల వ్యవధిలోనే తనూ కన్నుమూసింది. ఈ ఘటన తాడిమర్రి ఎస్సీ కాలనీలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు, బంధువుల వివరాల మేరకు.. నీసాని నాగప్ప(93), లింగమ్మ(91) దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. నాగప్ప తలారీగా పని చేశారు. ఆయన అనారోగ్యంతో గత పది రోజులుగా అనంతపురంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందాడు. పక్కనే ఉంటూ సపర్యలు చేస్తున్న భార్య, భర్త మరణవార్త విని తీవ్ర అస్వస్థతకు గురైంది. వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆమెను అక్కడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించిన పది నిమిషాలకే మృతిచెందింది. నాగప్పకు గ్రామంలో అంత్యక్రియలు జరుగుతున్న సమయంలోనే లింగమ్మ మృతి చెందిందనే విషయం తెలియగానే బంధువులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగారు. బాధిత కుటుంబాన్ని రెవెన్యూ ఉన్నతాధికారులు ఫోన్‌లో పరామర్శించారు.

కెనరా బ్యాంక్ Canara Bank ధర్మవరం-II బ్రాంచ్ (13802) డి.నెం.12/23, సుదర్శన్ కాంప్లెక్స్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా-515671, ఆంధ్రప్రదేశ్.

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 09-12-2025, ఉ॥ 11.30 గం. నుండి మ॥ 2.30 గం.ల వరకు

రిజర్వు ధర: రూ. 11,25,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,12,500/-

ఫోన్: 79016 26769. https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 18-11-2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank ధర్మవరం-I బ్రాంచ్ (0851) 12-631-40, 1వ అంతస్తు, హోటల్ మంజు కాంప్లెక్స్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా-515671.

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 23-12-2025, ఉ॥ 11.30 గం. నుండి మ॥ 2.30 గం.ల వరకు

రిజర్వు ధర: రూ. 16,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,63,000/-

ఫోన్: 7901626769. https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 18-11-2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank ధర్మవరం-II బ్రాంచ్ (13802) డి.నెం.12/23, సుదర్శన్ కాంప్లెక్స్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా-515671, ఆంధ్రప్రదేశ్.

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 11-12-2025, ఉ॥ 11.30 గం. నుండి మ॥ 2.30 గం.ల వరకు

రిజర్వు ధర: రూ. 12,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,25,000/-

ఫోన్: 79016 26769. https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 18-11-2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ-0849, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా, ఎ.పి-515541.

వాహనముల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

మేము ఆర్థిక సహాయముచేసిన దిగువ వాహనములు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఏది అక్కడ ఉన్నదో అదే" ప్రాతిపదికన ఇ-వేలం అమ్మకం కొరకు ఇ-కొటేషన్లు కోరడమైనది. రుణగ్రస్తులు రుణాలకు సంబంధించి ఇ.ఎం.ఐలు చెల్లింపులు చేయలేదు. బ్యాంక్ సదరు వాహనములను జప్తు చేసింది మరియు ఈ వాహనాలకు ఆన్‌లైన్ వేలం ద్వారా దిగువ వివరించిన తేదీలలో అమ్మకమునకు నిర్ణయించింది.

క్ర.సం	ఋణగ్రహీత పేరు	వాహన రిజిస్ట్రేషన్ నెం./మోడల్	రిజర్వు ధర & ధరావత్తు	వేలం సమయం	వాహనం
1.	శ్రీమతి కదిరి మల్లేశ్వరి, అకౌంట్ నెం. 41500318269 Bank Property ID No: SBIN41458237558	AP39UL6197 Ashok Leyland VK2011,4T6R, 2023 Model Engine No. NBEZ420821	Rs. 20,50,000/- Rs.2,05,000/-	11:00AM to 04:00 PM	9490744514
2.	శ్రీ కె. సురేష్, అకౌంట్ నెం. 41458237558 Bank Property ID No: SBIN41500318269	AP39UL1310 Ashok Leyland VK1611.OD 4R BSIV. 2022 Model EngineNo: NBEZ420784	Rs.18,00,000/- Rs.1,80,000/-	11:00AM to 04:00 PM	9490744514

ఇ-వేలం తేది మరియు సమయము: 09.12.2025 ఉ.11.00 గం॥ల నుండి మ॥ 04.00 గం॥ల వరకు

https://www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices https://baanknet.com/eauction-psb/bidder-registration https://www.baanknet.com support.baanknet@psballiance.com

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. తేది: 21.11.2025

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రచురించే ముందు వాటి విశ్వసనీయతను విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచన...

ఈనాడు క్లాసిఫైడ్స్ ... 8008709784

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

అనుమతుల్లేకుండా మట్టి తోడితే చర్యలు

చెరువులో మట్టి తరలిస్తూ..

పెనుకొండ, న్యూస్‌టుడే: అనుమతుల్లేకుండా చెరువుల్లో మట్టి తరలిస్తే ఉపేక్షించమని, చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని జలవనరుల శాఖ ఏఈఈ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. శుక్రవారం కొందరు ట్రాక్టర్లు, పొక్లెయిన్‌తో పెనుకొండ చెరువులో అక్రమంగా మట్టి తరలిస్తుండగా విషయం తెలుసుకున్న జలవనరుల శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అడ్డగించారు. భవిష్యత్తులో చెరువు మట్టి అవసరం ఉంటే ముందుగానే అనుమతులు పొందాలని సూచించడంతో వారు వెనుదిరిగారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: రామయ్యనహట్టిలో రక్షిత నీటి పథకం నీరు వృథా అవుతోంది. -చిత్తప్ప
సమాధానం: మరమ్మతు చేయించి వృథాను అరికడతాం. -నరసమ్మ సర్పంచి, జమ్మలబండ
సమస్య: వీర్జాపల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. -దినేశ్
సమాధానం: ఏర్పాటు చేస్తాం. -తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగల్
సమస్య: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి. -నరసింహప్ప
సమాధానం: అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయిస్తాం. -నరసింహమూర్తి, ఎంపీడీవో.
సమస్య: తిమ్మలదేవరపల్లిలో మురుగు రహదారిపై పారుతోంది. -లక్ష్మీదేవి
సమాధానం: డ్రైనేజీ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం. -నేత్రావతి, సర్పంచి, శివరం
- న్యూస్‌టుడే, గుడిబండ, లేపాక్షి

స్పందించారు.. పరిష్కరించారు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: నానెప్పనగర్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలో ఉన్న మోరీ మధ్యలో గుంత పడి ప్రయాణికులు, పాదచారులు ఇబ్బందులు పడేవారు. చిత్రంగా రావడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ స్పందించి శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులను పంపి గుంతకు బండరాయి వేసి పూడ్చించారు.

పెనుకొండ : కాలువలో చెత్త, రోడ్డు పై మురుగు శీర్షిక మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి అధికారులు స్పందించి శుభ్రం చేయించారు. అలాగే బుధవారాలైన గుంత పూడ్చాల అన్న శీర్షిక 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి అధికారులు స్పందించి గుంత పూడ్చివేయించారు.

పరిగి : 'ఈనాడు' శీర్షికలో ప్రచురితమైన కలుపు ఇలా.. మురుగు పారేదెలా? అన్న చిత్ర కథనానికి పంచాయతీ కార్యదర్శి నారాయణ స్పందించారు. శుక్రవారం మడకశిరకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న డ్రైనేజీలో పేరుకుపోయి ఉన్న కలుపు, పిచ్చి మొక్కలను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో తొలగింపజేశారు. సీతారామపురం కాలనీలో పనిచేయని రక్షిత మంచి నీటి బోరుకు కార్యదర్శి నారాయణ మరమ్మతు చేయించారు.

వసతిగృహం విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

అగళి: మండలంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని శుక్రవారం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి గంగాధర్ తనిఖీ చేశారు. హాజరు పట్టిక, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. చలి కాలం ప్రారంభం కావడంతో విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఎంఈవో కృష్ణమూర్తిరాజు, వార్డెన్ సికిందర్‌బాషా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

పెనుకొండ : మండలంలోని ఈశ్వర్ రబ్బర్ పరిశ్రమ సమీపంలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని నేపాల్‌కు చెందిన గోపీలాల్ బోరా అనే కార్మికుడు తీవ్రగాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు జాతీయ రహదారి అంబులెన్సులో క్షతగాత్రున్ని పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

పట్టణ దారుల్లో గుంతలు.. పట్టని అధికారులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ పట్టణంలోని చారిత్రక నిర్మాణం గగన్ మహల్ నుంచి ఊరివాకిలి ఆంజనేయస్వామి ఆలయం వరకు 2016లో 14వ ఆర్థిక సంఘం, ఉపాధిహామీ పథకం కింద రూ.22లక్షల అంచనాతో నిర్మించిన సిమెంటురోడ్డు నాణ్యత లోపంతో గుంతలు పడిపోయింది. పట్టణంలోని ప్రధాన రహదారులైన వెంకటేశ్వరాలయం, శిర్డీ సాయిబాబా ఆలయం, జడ్పీబాలికల ఉన్నత పాఠశాల, జడ్పీ సెంట్రల్ పచ్చేపార్శ్వనాథ ఆలయం, కళమ్మ ఆలయాల ఉన్నత పాఠశాల, పోలీస్ సర్కిల్, తపాలాశాఖ వద్ద సిమెంటు రోడ్డు గుంతలు పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈమార్గంలోనే వారి శ్రక నిర్మాణ లైన గగన్ మహల్, బసవన్న బావి, తిమ్మరుసు బందిఖానా, భోగసముద్రం చెరువు, నగర పంచాయతీ కార్యాలయం, కార్యాలయాలున్నాయి. నిత్యం వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులు వెళుతుంటారు. అంతటి ప్రాధాన్యం ఉన్న రోడ్డు గుంతలు పడిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

పెనుకొండలోని శిర్డీసాయి ఆలయం ముందు ఇలా..

పరిశీలించి చర్యలు చేపడతాం

ప్రధాన రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. అత్యవసరమైతే గుంతలు పూడ్చి సమస్యను పరిష్కరిస్తాం.
-సతీశ్‌కుమార్, కమిషనర్, నగరపంచాయతీ, పెనుకొండ

నిర్వహణ లోపం.. వ్యాయామశాలకు శాపం

ఏడాది గడవకనే మూలకు చేరిన పరికరాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శాప్(స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో రూ.10లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్(బహిరంగ వ్యాయామశాల)ను నిర్మించి, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖమంత్రి సవిత ప్రారంభించారు. శాప్ నిర్మించిన వ్యాయామశాలకు నిర్వహణ లేకపోవడంతో ప్రారంభించి ఏడాది గడవకముందే అమర్చిన అనేక పరికరాలు విరిగిపోయి మూలకు చేరాయి. పట్టణంలో 45వేల జనాభా ఉన్నారు. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో నగరవాసులు ఇక్కడ వ్యాయామం చేస్తుంటారు. వ్యాయామశాలను నగరపంచాయతీకి గానీ, కళాశాలకు గానీ నిర్వహణ అప్పగించకుండా వదిలేయడంతో ఆకతాయిలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు ఉదయం సాయంత్రం తేడా లేకుండా వ్యాయామ పరికరాలతో ఆడుకోవడంతో విరిగిపోయి పరికరాల నాణ్యతాలోపం బహిర్గతమైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విరిగిపోయిన పరికరాలకు మరమ్మతులు చేయించి, నిర్వాహకులను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

పెనుకొండలో విరిగిన వ్యాయామ పరికరాలు

లక్ష దీపోత్సవం విజయవంతం చేయండి

అమరాపురం : హేమావతి సిద్ధేశ్వరాలయంలో డిసెంబరు 4న జరిగే లక్ష దీపోత్సవం, పూల రథోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కరపత్రాలు, గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, ఆలయ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్, స్థానిక నాయకులు కుమారస్వామి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారానికే ప్రజా వేదిక

మడకశిర, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు, సీసీరోడ్లు ఏర్పాటు, పింఛను, ప్రభుత్వ ఇళ్ల మంజూరు, ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించి 87 అర్జీలను సమర్పించారు. పలు సమస్యలకు సంబంధించి అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పూర్తిగా అంగవైకల్యం ఉన్న ఒక బాలుడికి పింఛన్ మంజూరు కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

కళాశాలకు ఆర్వోప్లాంట్ వితరణ

గుడిబండ: గుడిబండలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల జూనియర్ కళాశాలకు సొసైటీ గగన్‌మహల్ ట్రస్టు వారు ముత్తూట్ ఫైనాన్స్ ఆర్థిక సహాయంతో రూ.3.40 లక్షల విలువ చేసే వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఆర్వోప్లాంటును శుక్రవారం వితరణ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు జె.ప్రతాప్‌రెడ్డి, ఆర్‌బీఐ మాజీ రీజినల్ డైరెక్టర్ ఎస్ఎంఎన్ స్వామి, ముత్తూట్ ఫైనాన్స్ సీనియర్ మేనేజరు వై.లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ మంజుల చేతుల మీదుగా శుద్ధనీటి ప్లాంట్‌ను ప్రారంభించి విద్యార్థులు నీటిని అందజేశారు. 600 మంది విద్యార్థుల దాహార్తిని తీర్చిన గగన్‌మహల్ ట్రస్టుకు పాఠశాల ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం

పెనుకొండ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి ఆర్ట్స్ క్రాఫ్ట్స్ ప్రాజెక్టు ద్వారా అవకాశం లభించిందని ఎంఈవోలు రామయ్య, సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక విద్యార్థులచేత ఆర్ట్స్ క్రాఫ్ట్స్ ప్రాజెక్టు నిర్వహించారు. చిన్నారులు వివిధ జంతువులు, పక్షుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. రూపొందించిన నమూనాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులు వివరించారు. పట్టణంలోని బ్రిలియన్స్, సిద్ధార్థ, ప్రగతి, ఘనగిరి పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టును ఆసక్తిగా తిలకించారు. హెచ్‌ఎం జె.అరుణ, బోధనా సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న వేషధారణతో ఎంఈవో సుధాకర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న చిన్నారి

ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన అవసరం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హేమలత, ఫోర్డ్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బదరీశ్ పేర్కొన్నారు. మండలంలోని మెళవాయి గ్రామంలో శుక్రవారం ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ, ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆరోగ్య, ఐసీఈ శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య విషయాలు, క్యాన్సర్లు, హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఐవీ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవీ రోగి పట్ల వివక్షత చూపకుండా ఎలా సమాజంలో కలిసి జీవించాలనేదానిపై తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ కిష్టప్ప, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఫోర్డ్ మేనేజరు అశ్వర్థనారాయణ, ఐసీటీసీ కౌన్సిలర్ నరసింహులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఫోర్డ్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బదరీశ్

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని 11కేవీ విద్యుత్తు లైన్ మరమ్మతుల కారణంగా శనివారం బోయపేట, వాల్మీకి సర్కిల్, ఫైపులైన్ రోడ్డు, విద్యానగర్, ఇందిరానగర్, బెంగళూరు రోడ్డు, పళనినగర్, సూగూరు, పోచనపల్లి, కోట తదితర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉన్నట్టు ఏఈ విష్ణు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని వినియోగదారులందరూ ఇందుకు సహకరించాలని ఆయన కోరారు.

తెదేపా అనుబంధ కమిటీల ఎన్నిక

మడకశిర, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో తెదేపా అనుబంధ నూతన కమిటీలను శుక్రవారం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు ప్రకటించారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అమరాపురం మారుతీప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మడకశిర మారుతీప్రసాద్, మహిళా అధ్యక్షురాలు మంజుళ, ఎస్టీ సెల్ సిద్ధేశ్వర, మైనారిటీ సెల్ నజీర్ అహ్మద్, తెలుగు యువత అశ్వత్థనారాయణ, టీఎన్ఎస్ఎఫ్ లోకేశ్, టీఎన్‌టీయూసి రఘురాం, డాక్టర్ సెల్ సూర్యనారాయణ, దివ్యాంగుల అధ్యక్షుడిగా రాజారెడ్డి తదితర ఇతర కమిటీలను ఎన్నుకున్నారు. పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి


ఎలమంచిలి బాలాజీని సత్కరిస్తున్న న్యాయవాదులు

పెనుకొండ, న్యూస్‌టుడే: న్యాయవాదుల సంక్షేమ స్టాంప్ రుసుము, సీనియర్ న్యాయవాదుల పదవీ విరమణ ప్రయోజనాలు, మహిళా న్యాయవాదులకు ఉచిత బీమా వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హైకోర్టు న్యాయవాది ఎలమంచిలి బాలాజీ పేర్కొన్నారు. బార్‌అసోసియేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా పోటీచేస్తున్న ఆయన శుక్రవారం స్థానిక కోర్టులో న్యాయవాదులతో సమావేశమై ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా న్యాయవాదులు సత్కరించారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమపథకాల ప్రయోజనాలు తెలియజేస్తూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జులకు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత సూచించారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం నాయకుల బాధ్యత అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. అనంతరం వారిని పూలహారాలతో సత్కరించారు.

తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జులను సత్కరిస్తున్న మంత్రి సవిత

ఈద్గాకు ప్రహరీ నిర్మించాలని మంత్రికి వినతి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక మణికంఠ కాలనీ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఈద్గా ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు శుక్రవారం మంత్రి సవితకు విన్నవించారు. ఈద్గా చుట్టూ ప్రహరీ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొన్నేళ్లుగా పలువురు నాయకుల దృష్టికి తీసికెళ్లినా ప్రయోజనం లేకపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు మంత్రి చెప్పారని నాయకులు మహమ్మద్, అన్సార్ బాషా, నజీర్, షాషావలి, నూర్‌బాషా, వాజిద్, కాశీం తదితరులు పేర్కొన్నారు.

ఇంటికి చేరేదెలా?

బస్సులు లేక విద్యార్థులకు తప్పని అవస్థలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయానికి బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మడకశిర, అమరాపురం, గుడిబండ మండలాల నుంచి ప్రతి రోజు మడకశిరలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు వంద మంది విద్యార్థులు వెళ్తున్నారు. ఉదయాన్నే విద్యార్థులకు బస్సు సౌకర్యం ఉన్నా సాయంత్రం తరగతులు ముగించుకుని గ్రామాలకు చేరుకోవాలంటే నానా అవస్థలుపడుతున్నారు. ఆ సమయానికి మడకశిర నుంచి ఒకే ఒక్క ఆర్టీసీ బస్సు మాత్రమే ఉంది. ఈ బస్సు మడకశిర నుంచి 4 గంటలకు బయలుదేరి మడకశిర, కదిరేపల్లి, గుడిబండ, నాగేపల్లి, బసవనపల్లి, హేమావతి మీదుగా అమరాపురంకు 6 గంటలకు చేరుకుంటుంది. ఉన్న ఒక్క బస్సులో ప్రయాణికులు, విద్యార్థులు ప్రయాణించాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ రూట్‌లో విద్యార్థుల సౌకర్యం కోసం అదనంగా మరో బస్సును 4.30 గంటలకు మడకశిర నుంచి నడిపితే ఎంతో సౌకర్యంగా ఉంటుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

అదనంగా బస్సు నడుపుతాం

వారం రోజుల్లో విద్యార్థుల సౌకర్యం కోసం మడకశిర నుంచి మరో బస్సును నడిపేందుకు చర్యలు చేపడతాం
-రంగభాష్యం, ఆర్టీసీ డీఎం, మడకశిర

స్థలం లేక డోరులో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

చెత్త తొలగించండి మహాప్రభో

చిలమత్తూరు బీసీకాలనీ సమీపంలో ఇళ్ల మధ్యలో ఇలా చెత్తాచెదారం వేస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులకు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. దోమలు ప్రబలి స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిసరాలు శుభ్రం చేయించాలని కోరారు. గతంలో పలుమార్లు శుభ్రం చేసినా కొందరు మళ్లీ అక్కడే చెత్త వేస్తున్నారని ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి సావిత్రమ్మ అన్నారు. **- న్యూస్‌టుడే, చిలమత్తూరు**

రహదారిలో గుంత.. జర జాగ్రత్త!

హిందూపురం పట్టణంలోని దండు రోడ్డులో ఉన్న వెంకటేశ్వరనగర్‌కు వెళ్లే రహదారికిరువైపులా మురుగు పారేందుకు మోరీ నిర్మించారు. కొద్దిరోజుల నుంచి మోరీ సగభాగం సిమెంటు విరిగిపోవడంతో నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. రాత్రిళ్లు ప్రమాదానికి గురయ్యే ఆస్కారం ఉంది. ఈ విషయమై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకొంటామన్నారు. **- న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్**

ప్రారంభానికి ముందే శిథిలావస్థకు!

ఐకేపీ సిబ్బంది సౌకర్యార్థం ప్రభుత్వం లక్షల వెచ్చించి స్త్రీశక్తి భవనాన్ని నిర్మించింది. సంబంధిత అధికారులు భవనాన్ని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో నిరుపయోగంగా మారింది. నిర్మాణం పూర్తి అయ్యి ఏళ్లు గడుస్తున్నా భవనాన్ని ఇప్పటివరకు ప్రారంభించకపోవడంతో పరిసరాలన్నీ పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. రాత్రిళ్లు ఆకతాయిలు కిటికి అద్దాలు, డోర్లను ధ్వంసం చేశారు. ఈ విషయమై ఏపీఎం సురేశ్‌ను వివరణ కోరగా.. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, అగళి**

మురుగు పారి.. కోతకు గురి

మండలంలోని జక్కేపల్లి గ్రామంలో వీధుల్లోని మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డు కోతకు గురవుతోంది. గుంతలు ఏర్పడటంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందిగా పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి జయంత్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డుపై మురుగు పారకుండా చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం**

పోస్టల్ సూపరింటెండెంట్‌పై చర్యలకు వినతి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: హిందూపురం తపాలా శాఖ పర్యవేక్షకుడిపై చర్యలు చేపట్టాలని ఆశాఖ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ బీకే పార్థసారథికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల ఆయన వివక్ష చూపుతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా విధుల్లో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈనెల 22, 24, 25వ తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్పందించిన ఎంపీ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

23న జిల్లా స్థాయి చెకుముకి పరీక్షలు

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలస్థాయి చెకుముకి పరీక్షలో విజేతలకు ఈనెల 23వ తేదీన పెనుకొండలోని గ్లోబల్ జెన్ పాఠశాలలో ఉదయం 10గంటలకు జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జేవీవీ(జన విజ్ఞానవేదిక) జిల్లా కార్యదర్శి ఎం.కె.నబి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

భక్తిభావం.. సేవే ధ్యేయం

పుట్టపర్తి సత్యసాయి చిత్రపటం వద్ద సాయివ్రతం పూజలో భక్తులు

ఆధ్యాత్మికంగా 20 ఏళ్లుగా సత్యసాయి భజన మండలి

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.సడ్లపల్లి గ్రామంలోని పుట్టపర్తి శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న సేవలు పేదలకు వరాలుగా మారాయి. సాయిభక్తులు 2005లో ఇక్కడ భజన మందిరం ఏర్పాటు చేసుకున్నారు. బాబా ప్రేరణతో యథాశక్తి, భక్తి, సమాజ ప్రయోజనా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించాలనే సంకల్పంతో గ్రామంలోని పలువురు ప్రముఖులు ప్రత్యక్ష, పరోక్షంగా సేవలు అందిస్తున్నారు.

సాయిసేవలను విస్తృతం చేస్తాం



ఈ ఏడాది శ్రీసత్యసాయి శతజయంతి పురస్కరించుకొని భవిష్యత్తులో మండలి ఆధ్వర్యంలో సేవలను విస్తృతం చేస్తాం. రెండు వేల మందికి దుస్తులు, దోమతెరలు, వెయ్యి మంది వృద్ధులకు చేతికర్రలు అందించాం. సాయివ్రతం భక్తిశ్రద్ధలతో చేయడం ద్వారా ప్రజల జీవనప్రమాణాలు మెరుగు పడుతున్నాయని నమ్ముతున్నాం. **-నాగరాజు, ప్రమీల, భజనమండలి సేవాకర్తలు, ఎస్.సడ్లపల్లి**

చేపట్టే కార్యక్రమాలు ఇవే..

- ప్రతి ఏటా సత్యసాయి జయంతి రోజున 35మంది పేద ప్రజలకు కొత్త దుస్తులు, దుప్పట్లు, వృద్ధులకు చేతికర్రలు పంపిణీ చేస్తున్నారు.
- నారాయణ సేవ (అన్నదాన) కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
- హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు అందిస్తున్నారు.
- పేదకుటుంబాలకు దోమ తెరలు సరఫరా చేస్తున్నారు.
- భజనలు చేస్తూ బాబా ప్రవచనాలు, సూక్తులను ప్రజలకు తెలియజేయడం.

కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులకు అందజేస్తున్న విద్యాసామగ్రితో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని పెనుకొండ డీవైఈవో జాన్‌రెడ్డెప్ప పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మైనారిటీ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం పద్మావతి, కార్యక్రమ నిర్వాహకుడు ఫైరోజ్‌అహమ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీవైఈవో, చిత్రంలో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

రొద్దం, న్యూస్‌టుడే : తురకలాపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన చైతన్, రామ్, రాజేష్ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. పులివెందులలో ఈనెల 22, 23, 24 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని హెచ్‌ఎం వెంగప్ప, పీడీ రామకృష్ణలు పేర్కొన్నారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీడీలు

నాణ్యమైన భోజనం అందించాలి

లేపాక్షి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన పథకం సహాయ సంచాలకులు వినయ్‌మోహన్ సూచించారు. స్థానిక ఓరియంటల్, ప్రాథమిక, ఉర్దూ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పలు రకాల రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవోలు నాగరాజునాయక్, కుళ్లాయప్ప తదితరులు ఉన్నారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

సంగీత కచేరీ నిర్వహిస్తున్న యంగ్ అడల్ట్స్ బృందం

మధురం.. సాయిగానం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయిని కీర్తిస్తూ సాయి గ్లోబల్ కౌన్సిల్‌కు చెందిన యంగ్ అడల్ట్స్ బృందం మధుర స్వరాలతో గీతాలు ఆలపించారు. శుక్రవారం సాయికుల్వంత్ మందిరంలో అంతర్జాతీయ యువజన సదస్సును పురస్కరించుకుని బృంద సభ్యులు సత్యసాయి పాటలను ఆలపించి, భక్తులను అలరించారు. వేలాది మంది భక్తులు బాబా మహాసమాధిని దర్శించుకున్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో భాగంగా కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు వీక్షకులను అలరించాయి. శుక్రవారం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకూ పుట్టపర్తి శిల్పారామంలో బెంగళూరు స్కూల్ ఆఫ్ కూచిపూడి శ్వేతాప్రసన్న, ధర్మవరం హైందవి డాన్స్ అకాడమీ రమేష్ శిష్య బృందాలు పాటలకు నృత్యాలు చేసి ఆహుతులను అలరించారు. అనంతరం కళాకారులకు శిల్పారామం నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందజేశారు.

నృత్యం చేస్తున్న బాలికలు

సమయపాలన పాటించనివారిపై చర్యలు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: విధులపట్ల అలసత్వం.. సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని ఐసీడీఎస్ కదిరి సీడీపీఓ రాధిక హెచ్చరించారు. కదిరి ప్రాజెక్టులో సంబంధిత కుంట, తలుపుల సెక్టార్ సహాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. పిల్లలను ఇళ్ల నుంచి తీసుకురావడం, తిరిగి చేర్చడం సిబ్బంది బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. సమావేశంలో సూపర్‌వైజర్లు నిహారిక, దీప, జయశ్రీ పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్ తొలగింపు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ సున్నపుగుట్ట తండా సర్వే నంబర్ 178లో పంచాయతీ అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్‌లో రాళ్లను తొలగించేశారు. శుక్రవారం ఎంపీడీవో పోలప్ప ఆధ్వర్యంలో అధికారులు జేసీబీతో తొలగించేశారు. పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, వీఆర్వో ఓబులేసు పాల్గొన్నారు.

లక్ష్మీవెంకటేశ్వర విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఎన్పీకుంట మండలం తిమ్మమ్మమర్రిమాను సమీపంలో ఓబుళదేవరగుట్టలో నూతనంగా నిర్మించిన ఆలయంలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. మొదటగా గణపతి పూజ, కలశస్థాపన చేశారు. శనివారం విగ్రహ ప్రాణప్రతిష్ఠ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సత్యసాయి సేవకుల అన్నదానం

ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు అన్నదానం చేశారు. సత్యసాయిబాబా శతజయంత్యుత్సవాలను పురస్కరించుకొని 500 మందికి భోజన వసతి కల్పించారు. ధర్మవరం సత్యసాయిసేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం కొన్నేళ్లుగా నారాయణసేవ చేస్తున్నామన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: హోటళ్లు, టీకేఫ్‌లు, కిరాణా దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఎంపీడీవో శకుంతల పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో సిబ్బందితో కలిసి మలకవేములక్రాస్‌లో పర్యటించారు. పలు దుకాణాలను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లికార్జున, గంగాధర్ పాల్గొన్నారు.

26న నిరసన కార్యక్రమం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : ఈ నెల 26న దిల్లీ రైతు ఉద్యమానికి ఐదేళ్లు నిండిన సందర్భంగా పుట్టపర్తిలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మహదేవా వెల్లడించారు. శుక్రవారం పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

హమాలీ కార్మికుల బకాయిలు చెల్లించాలి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పౌరసరఫరా కేంద్రాల్లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో హమాలీ కార్మికులతో ఓబులు సమావేశమయ్యారు. హమాలీలకు పీఎఫ్‌ను అమలు చేసి, ఈఎస్ఐపై కోర్టు కేసును ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నాగార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం మహాసభల గోడపత్రాలను పట్టణ రెండో సీఐ రెడ్డెప్ప విడుదల చేశారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ.. మహాసభలు వచ్చే నెల 12, 13, 14వ తేదీల్లో తిరుపతిలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమన్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌పై విచారణ

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో సీనియర్ అసిస్టెంట్‌గా గతంలో విధులు నిర్వర్తించిన నాగార్జునపై అధికారులు విచారణ చేపట్టారు. ఆయన ధర్మవరానికి బదిలీపై వెళ్లారు. అనంతరం ఆయనపై క్రిమినల్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా డీసీహెచ్ఎస్ పద్మాంజలిదేవి బృందం నాగార్జున విధులు నిర్వర్తించిన ప్రాంతాల్లో ఆయన పనితీరు, వ్యక్తిత్వం, వ్యవహారశైలి తదితర వాటిపై విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు ఆసుపత్రిలో సూపరింటెండెంట్ సుజాతతో కలిసి వివరాలు ఆరా తీశారు. సర్వీసు రికార్డు పరిశీలించారు.

కూలీ బిడ్డలు.. క్రీడల్లో ప్రతిభావంతులు

ఖోఖోలో రెండుసార్లు రాష్ట్రస్థాయికి..

ముదిగుబ్బ మండలంలోని కొడవండ్లపల్లికి చెందిన **ప్రవళ్లిక** అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. తండ్రి లింగమయ్య గొర్రెలు మేపుతుంటారు. తల్లి సావిత్రమ్మ రైతుకూలీ. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ప్రవళ్లిక చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుంది. ఏడో తరగతి నుంచే ఖోఖో క్రీడలో సాధన చేస్తూ మెలకువలు నేర్చుకుంది. మొదటిసారి 2024లో పల్నాడులో అండర్-14 విభాగంలో జరిగిన పోటీల్లో పాల్గొని మూడోస్థానంలో నిలిచింది. ప్రస్తుతం అండర్-17 విభాగంలో విజయనగరంలో ఈనెల 23 నుంచి 25 వరకు జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు వెళ్లింది. తల్లిదండ్రుల సహకారం.. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడల్లో ముందుకెళ్తున్నట్లు ప్రవళ్లిక తెలిపింది.

గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చి నిత్యం సాధన, కఠోర శిక్షణతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ చదువు, క్రీడల్లో ప్రతిభ చాటుతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.
– న్యూస్‌టుడే, ముదిగుబ్బ

నిత్య సాధనతో..

ముదిగుబ్బ మండలంలోని బూదనాంపల్లి గ్రామానికి చెందిన **అనన్య** కొడవండ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. తండ్రి బ్రహ్మయ్య ఆటోడ్రైవర్. తల్లి గంగాదేవి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చిన్నప్పటి నుంచి క్రీడలపై ఉన్న ఆసక్తితో పాఠశాల మైదానంలో రోజూ గంటసేపు తోటి విద్యార్థులతో కలిసి సాధన చేస్తుండేది. క్రీడల్లో చురుకుదనాన్ని గుర్తించిన పీఈటీ శాంతలింగం మరింత ప్రోత్సహించారు. ఇటీవల అనంతపురంలో ఖోఖో పోటీలు నిర్వహించగా అండర్-14 విభాగంలో పాల్గొని జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. విజయనగరంలో ఈనెల 26న జరిగే ఖోఖో పోటీల్లోనూ సత్తా చాటాలని నిత్యం సాధన చేస్తోంది.

ఉపన్యసించి.. విజేతలుగా నిలిచి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై 'సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై విద్యార్థులు' ఉపన్యసించారు. జి. లిఖిత 10వ తరగతి, ఎస్. విజయలక్ష్మి 9వ తరగతి, పి. మనోజ్ రామ్ 9వ తరగతి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. విజేతలకు పాఠశాల ఇన్‌ఛార్జి ఉపాధ్యాయిని మాధవి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు చెన్నకేశవులు, బాబు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి టింబక్టు కలెక్టివ్ కృషి

పులేటిపల్లి (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా టింబక్టు సంస్థ కృషి చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధి మహేష్ పేర్కొన్నారు. మండలంలోని పులేటిపల్లిలో రూ.4 లక్షలతో నిర్మించిన నూర్పిడి కల్లాన్ని రైతులతో కలిసి సంస్థ ప్రతినిధులు శుక్రవారం ప్రారంభించారు. రైతులు పంటలు పండించడం ఒక ఎత్తైతే వాటిని నూర్పిడి చేసి ఆరబెట్టుకోవడం కష్టతరమైన పని అన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణమన్నారు. కొద్దిమంది రైతులకైనా ఉపయుక్తం చేయాలన్న ఉద్దేశంతో నూర్పిడి కల్లం నిర్మించామన్నారు. ట్రాక్టర్, ఎద్దులతో పంట నూర్పిడి చేసుకునేందుకు కల్లం అనుకూలంగా ఉంటుందన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పట్నం గ్రామం నుంచి మాచిరెడ్డిపల్లికి వెళ్లే రహదారికిరువైపులా పిచ్చి మొక్కలు, కంప చెట్లు విపరీతంగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం స్థానిక తెదేపా నాయకులు జేసీబీతో చెట్లను తొలగింపజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మొరాయించిన లారీ.. ట్రాఫిక్‌కు అంతరాయం

కదిరిలోని హిందూపురం కూడలిలో శుక్రవారం సిమెంటు లోడుతో వెళ్తున్న లారీ ఇంజిన్‌లో సాంకేతిక లోపం కారణంగా ఆగిపోయింది. డ్రైవర్ దాన్ని అక్కడే నిలిపేసి మెకానిక్ కోసం వెళ్లాడు. ఈలోపు ఇతర వాహనాలు రావడంతో రెండువైపుల ట్రాఫిక్ స్తంభించింది. కనీసం ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి. అర్బన్ సీఐ నారాయణరెడ్డి అక్కడికి చేరుకుని మరమ్మతులు చేయించి లారీని పంపివేయడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది. **- న్యూస్‌టుడే, కదిరి పట్టణం**

తలుపులు తెరిచారు.. వెళ్లిపోయారు

గాండ్లపెంట మండల పరిధిలోని వేపరాల సచివాలయం తలుపులను శుక్రవారం సిబ్బంది తెరిచారు. ఆ తర్వాత ఆర్ఎస్‌కేలో ఉలవల విత్తనాల పంపిణీ ఉండటంతో వెళ్లిపోయారు. కార్యాలయంలో చాలాసేపటికి వరకు ఎవరూ అందుబాటులో లేరు. దీనిపై ఎంపీడీవో రామకృష్ణను అడుగగా సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేసి గ్రామంలో సర్వేకు వెళ్లారని తెలిపారు. సచివాలయం తలుపులు తెరిచి వెళ్లడంపై సిబ్బందిని మందలించినట్లు ఆయన చెప్పారు. **- న్యూస్‌టుడే, గాండ్లపెంట**

పంచాయతీ కార్యదర్శికి తాఖీదు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఎన్పీకుంట మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయుడుకు మెమో ఇచ్చినట్లు డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో లేఅవుట్లకు అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు చేపడుతున్న దశలో పంచాయతీ ద్వారా కుళాయి కనెక్షన్ మంజూరు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కనెక్షన్ ఇవ్వడంపై సంజాయిషీ ఇవ్వాలని మెమోలో పేర్కొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పార్టీ నాయకులు

నల్లచెరువు: మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి వారికి విశిష్ట పూజలు నిర్వహించారు. శుక్రవారం స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేసి 41 రోజు పూర్తయిన సందర్భంగా ఉదయం నుంచి పురోహితులు హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి. అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు, మాజీ కన్వీనర్ దాదెం వెంకటశివారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అబ్దుల్‌ఖాదర్, మాజీ ఎంపీపీ మాబుసాబ్, సర్పంచి హర్షవర్ధన్ నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు గుత్తా ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో కూలీ బలవన్మరణం

పులివెందుల, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఉరేసుకుని మృతి చెందిన ఘటన పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాండ్లపెంట మండలం నరసప్పగారిపల్లెకు చెందిన నాగేష్ (39) చంద్రగిరికి చెందిన రమణమ్మను కొన్నేళ్ల కిందట వివాహం చేసుకున్నాడు. వీరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఏడాదిన్నర నుంచి చంద్రగిరిలో ఉంటున్నారు. నాగేష్ ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. దీనికితోడు పనులు లేకపోవడంతో పలువురి వద్ద అప్పులు చేశాడు. అవి తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురై శుక్రవారం ఉదయం కట్టెలకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. నల్లపురెడ్డిపల్లె సమీపంలో ఓ చెట్టుకు ఉరేసుకున్నాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ విష్ణునారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్రగాయాలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని దొరిగల్లు ఘాట్‌రోడ్డులో శుక్రవారం టీఎన్‌పాళ్యం క్రాస్ దాటాక ఆటో బోల్తాపడింది. వేంపల్లికి చెందిన బాబాఫక్రుద్దీన్, మహబూబ్‌జాన్ దంపతులు ఆటోలో టమాటాలు వేసుకుని ముదిగుబ్బలో విక్రయించేందుకు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఇద్దరికీ తీవ్రగాయాలు కావడంతో స్థానికులు గుర్తించి 108 సమాచారమివ్వగా ముదిగుబ్బ అంబులెన్స్ సిబ్బంది మల్లేష్, నారాయణస్వామి క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మారప్పగారిపల్లిలో చోరీ

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని బాలసముద్రం పంచాయతీ మారప్పగారిపల్లిలో అనసూయమ్మ ఇంట్లో చోరీ జరిగింది. కుమారులు బెంగళూరులో ఉండగా ఆమె ఒంటరిగా ఉంటోంది. తన తల్లి అనారోగ్యంతో బాధపడుతుండటంతో చూసేందుకు ఈ నెల 17న నల్లచెరువు మండలం గొర్లవాండ్లపల్లికి వెళ్లింది. గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలోని వస్తువులు చిందరవందర చేశారు. 7 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి వస్తువులు, రూ.20 వేలు నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితురాలు తెలిపారు.

చిన్నారిని మాయం చేసిన అమ్మమ్మపై కేసు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఎన్పీకుంట మండల కేంద్రంలోని కొత్తబజారుకు చెందిన రాధమ్మ, రెడ్డెప్పల కుమార్తె నెలన్నర వయస్సున్న చిన్నారిని మాయం చేసిన అమ్మమ్మ గంగాదేవిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ కిశోర్ రెడ్డి తెలిపారు. అనారోగ్యంతో ఉన్న పసికందును గంగాదేవి రాయచోటికి తీసుకెళ్లి ఆసుపత్రి సమీపంలో తెలియని మహిళ చేతికి ఇచ్చింది. ఆమె బిడ్డను తీసుకెళ్లినట్లు మాయమాటలు చెప్పి పొంతనలేని సమాధానాలు చెప్పిందన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది, స్థానిక సచివాలయ మహిళ పోలీస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

మహిళతో అనుచిత ప్రవర్తన

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ వీధిలో నివసించే మహిళతో అనుచితంగా ప్రవర్తించిన బండారు గంగయ్యపై శుక్రవారం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం రాత్రి ఇంటి ఆవరణలో పడుకున్న తన వద్దకు నిందితుడు వెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేశామని రెండో పట్టణ సీఐ రెడ్డప్ప తెలిపారు.

స్థల వివాదంలో 13 మందిపై..

రామగిరి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పేరూరులో స్థల వివాదంపై జరిగిన ఘర్షణలో 13 మందిపై కేసు నమోదు చేసినట్లు రామగిరి పోలీసులు తెలిపారు. బంధువుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరిపై నొకరు దాడి చేసుకోవడంతో ఇరువర్గాలకు చెందిన వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఒక వర్గానికి చెందిన 7 మందిపై, మరో వర్గానికి చెందిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాదర్బార్‌లో సమస్యల వెల్లువ

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో పేరుకుపోయిన విద్యుత్తు సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం అనంతపురం గ్రామీణ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ, విద్యుత్తు, హౌసింగ్ సమస్యలపై అర్జీలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కోర్టుల పరిధిలో ఉన్నందున సమస్యలు పరిష్కరించలేకపోతున్నామన్నారు. పక్కా ఇళ్లకు ఎంతోమంది అర్జీలు ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు మంజూరు చేయించడానికి కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్‌నగర్, సోమలదొడ్డి, సదాశివకాలనీలో దాదాపు 600 మంది పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు అర్జీలు సమర్పించారు. కళ్యాణదుర్గం-బళ్లారి రహదారి మధ్యలో విద్యుత్తు తీగలు కింద వేలాడుతున్నాయని, దీనివల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయాయని కాలనీ వాసులు వాపోయారు. సోమలదొడ్డి చెరువు గట్టు పక్కన ఉన్న కొట్టాలను తొలగించాలని పాములాయి గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.

అవకాశం సద్వినియోగం చేసుకోండి

మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులతో డీఈవో క్రిష్ణప్ప

కొత్తచెరువు, న్యూస్‌టుడే: అమరావతి శాసనసభలో పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలని ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపికైన ఆరుగురు విద్యార్థులకు డీఈవో క్రిష్ణప్ప సూచించారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి విద్యార్థులు సంధ్య, మేఘన, జయవర్ధన్, నిషిత, జశ్వంత్, లిఖిత్‌రెడ్డిలతో పాటు ప్రధానోపాధ్యాయులు, గైడ్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. డీఈవో మాట్లాడుతూ ఇద్దరు గైడ్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో 23న అమరావతికి చేరుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 24, 25 తేదీల్లో శాసనసభ వ్యవహారాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో జయచంద్ర, హెచ్ఎంలు, గైడ్ ఉపాధ్యాయులు అనిత, త్రిమూర్తి, ఎల్. చంద్ర పాల్గొన్నారు.

పోస్టల్ సూపరింటెండెంట్‌పై చర్యలకు వినతి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: హిందూపురం తపాలా శాఖ పర్యవేక్షకుడిపై చర్యలు చేపట్టాలని ఆశాఖ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ బీకే పార్థసారథికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల ఆయన వివక్ష చూపుతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా విధుల్లో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈనెల 22, 24, 25వ తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్పందించిన ఎంపీ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పట్టణంలోని జీవన్‌జ్యోతి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత నెల 18న అనంతపురంలో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విక్కీ, వరుణ్, గుణశ్రీలను జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో ఈ నెల 22 నుంచి 24 వరకు తిరుపతి జిల్లా చంద్రగిరి జరిగే రాష్ట్ర హాకీ పోటీలకు జిల్లా జట్టు తరఫున వీరు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

చెన్నేకొత్తపల్లి: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు న్యామద్దల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. ఈనెల 19న అనంతపురం న్యూటౌన్ జూనియర్ కళాశాలలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు జరిగాయన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు అఖిల్ సాయి, చరణ్ నాయక్ ఇద్దరు రాష్ట్రస్థాయి అండర్-14 వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు వివరించారు. నెల్లూరు జిల్లా బుచ్చివారిపాలెంలో డిసెంబరు 6, 7, 8 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు.

చెన్నేకొత్తపల్లిలో...

జాతీయ రెజ్లింగ్ పోటీల్లో సత్తా

చందు ప్రియ

కొత్తచెరువు: కొత్తచెరువుకు చెందిన చందు ప్రియ జాతీయ రెజ్లింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లు తండ్రి భాస్కరనాయుడు తెలిపారు. ఈనెల మొదటి వారంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నందినినగర్‌లో జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని పతకం సాధించినట్లు తెలిపారు. డిసెంబరు 6, 7 తేదీల్లో బ్యాంకాక్, థాయ్‌లాండ్‌లో జరిగే అంతర్జాతీయ రెజ్లింగ్ పోటీలకు చందన ప్రియ ఎంపికైందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని కుటుంబ సభ్యులు, క్రీడాకారులు ఆకాంక్షించారు.

అమ్మకపు ప్రకటన సహిత ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థికసేవల శాఖ.

డెట్స్ రికవరి ట్రిబ్యునల్-2, హైదరాబాద్.

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఫోన్: 040-24756467

ఆర్.పి.నెం.1192 ఆఫ్ 2024 **తేది: 04.11.2025**

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల బకాయిల వసూళ్ళ చట్టం, 1993తో చదవబడుతూ ఆదాయపుపన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్ యొక్క రూల్స్ 38,52(2) క్రింద అమ్మకపు ప్రకటన.

(సిహెచ్ 1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (ఇంతకు పూర్వము ఇ- కార్పొరేషన్ బ్యాంక్), బత్తలపల్లి బ్రాంచి, 256/1సి, కదిరి రోడ్డు, బత్తలపల్లి, ప్రాతినిధ్యము వహిస్తున్నది అధీకృత అధికారి.

సర్టిఫికేట్ హోల్డర్.

(సిడి 1) **యర్రగుంట రాజా రెడ్డి,** తండ్రి: వై. ఆదినారాయణ రెడ్డి, 2-57, నల్లబోయిన పల్లి, డి. చెర్లోపల్లి, బత్తలపల్లి, అనంతపురము-515661

(సిడి 2) **గొల్లపల్లి రామాంజనేయులు,** తండ్రి: జి. నల్లప్ప, పురుషుడు, మేజర్ డోర్.నెం.1/246, ఎస్.సి. కాలని, డి. చెర్లోపల్లి, బత్తలపల్లి, అనంతపురము, ఆంధ్ర ప్రదేశ్-515661

సర్టిఫికేట్ డెటార్స్.

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 ప్రకారము రుణ బకాయిల వసూలు యొక్క సెక్షన్ 19(22) క్రింద గౌ॥ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ ద్వారా ఆర్.పి.నెం.1192/2024, తేది:23.12.2024తో జారీ చేసిన రికవరి సర్టిఫికేట్.

ఆదాయపు పన్ను చట్టం, 1961లోని 2వ మరియు 3వ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరి సర్టిఫికేట్ నందు వడ్డీ, వ్యయాలు వగైరాలతో **రూ॥22,57,148.24 (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై ఏడు వేల నూటా నలభై ఎనిమిది మరియు ఇరవై నాలుగు పైసలు మాత్రమే)** యొక్క ఆర్.పి. నెం.1192/2024 నందు రికవరి ప్రొసీడింగ్స్ ను దిగువ సంతకందారు చేపట్టడం జరిగింది. రికవరి సర్టిఫికేట్ యొక్క సంతృప్తి మేరకు జోడించబడిన షెడ్యూలునందు వివరించిన తనఖా పెట్టిన/జతపరచిన ఆస్తి యొక్క విక్రయం కొరకు ఆదేశించడం జరిగింది. గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డి.ఆర్.టి వారి ద్వారా జారీ చెయ్యబడిన రికవరి సర్టిఫికెట్ ప్రకారం (ఇదివరకే వసూలు చెయ్యబడిన ఏదేని మొత్తం మినహాయించి) **తేది.31.12.2025నాటికి (విక్రయం కొరకు నిర్ణయించిన తేది) యర్రగుంట రాజా రెడ్డి మరియు ఇతరుల నుండి రూ॥22,57,148.24 (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై ఏడు వేల నూటా నలభై ఎనిమిది మరియు ఇరవై నాలుగు పైసలు మాత్రమే) (డిక్రీ మొత్తము)** మరియు వడ్డీ, వ్యయం బకాయి కలదు. వ్యయాలు చెయ్యబడిన ఏదేని ఆదేశం యొక్క గిర్వాజరు నందు సదరు ఆస్తి ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.

కావున సదరు అమ్మకం వాయిదా కొరకు తదుపరి ఎటువంటి ఉత్తర్వు జారీ చేయని పక్షములో ఇ-వేలం ద్వారా **తేది.31.12.2025**న సదరు ఆస్తి అమ్మబడును మరియు సర్వీస్ ప్రొవైడర్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. సంప్రదించవలసిన **నెంబర్:8291220220,** మెయిల్ ఐడి:**support.baanknet@psballiance.com.** మరిన్ని వివరముల కొరకు సంప్రదించండి: **వై. హరిక్రిష్ణ, సీనియర్ బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బత్తలపల్లి బ్రాంచి,కదిరి రోడ్డు, బత్తలపల్లి, శ్రీ సత్యసాయి జిల్లా,** మొబైల్ నెం.**7382354849,** మెయిల్ ఐడి:ubin0902993@unionbankofindia.bank వేలం అమ్మకమునకు సంబంధించిన ఆస్తుల యొక్క టైటిల్ గురించి, ఇటీవలి రుణముల సర్టిఫికేట్ మరియు టైటిల్ డీడ్స్ యొక్క కాపీల కొరకు షెడ్యూల్ ఆస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంతట వారే తనిఖీ చేసుకొనవలెను.

నియమ నిబంధనలు

1. సదరు స్థిరాస్తిని షెడ్యూల్‌లో తెలిపిన విధంగా అమ్మబడును. 2. సదరు ఆస్తులను రిజర్వు ధర: **Rs.9,84,000/-** తగ్గకుండా అమ్మబడును. 3. **సదరు ఆస్తులను తేది.31.12.2025న ఉ॥11.00గం॥ల నుండి 11.30 గం॥ల వరకు వేలం వేయబడును.** 4. అమ్మకము గురించి ఏ అధికారి లేదా ఇతర వ్యక్తులకు నిర్వహించుటకు ఎటువంటి అధికారము లేదు. అయినప్పటికి ప్రత్యక్షముగా గాని లేదా పరోక్షముగా గాని ఆస్తిపై వారి ఆసక్తి సేకరణలు కొరకు బిడ్డు దాఖలు చేయవచ్చును మరియు ఆదాయపు పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్, 1962 లో పొందుపరచిన రూల్స్ ప్రకారము మరియు ఆదాయపన్ను చట్టం 1961లోని 2వ షెడ్యూల్లో పొందుపరచిన నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడును. 5. ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో భాగంగా బిడ్డు దాఖలు చేయుటకు ముందుగానే ధరఖాస్తు ఫారము మరియు ప్రొసీడర్, వేలం అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://baanknet.com** ను క్షుణ్ణంగా పరిశీలించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. 6. ఈ క్రింది సంతకముదారుకు తెలిసిన సమాచారము మేరకు షెడ్యూల్ అనుబంధములోని వివరములను పొందుపరిచినారు. కానీ ఈ ప్రకటనలో ఏవైన తప్పులు లేదా అసంబద్ధత లేదా తీసివేతలు ఉన్నచో క్రింది సంతకముదారు జవాబుదారి కాదు. 7. రిజర్వు ధరకు తగ్గకుండా బిడ్డు మొత్తమును దాఖలు చేసిన అతనిచే బిడ్డు దాఖలు చేయుటకు చట్టబద్ధ అర్హత కలిగినట్లుగా సూచించి ఆస్తి అత్యధిక బిడ్డరునే ఆస్తి యొక్క కొనుగోలుదారుగా ప్రకటించబడును. అత్యధిక బిడ్డు స్వీకరించుటకు ఈ క్రింది సంతకముదారు పూర్తి హక్కులు కలిగియుండురు. అలాగే ఆఫరు చేసిన మొత్తము స్పష్టముగా తగిన మొత్తమునకు సరిపోనిచో తిరస్కరించుటకు కూడా హక్కులు కలవు. 8. రిజర్వు ధరలో **10%** ధరావత్తు సొమ్మును **తేది.29.12.2025** కన్నా ముందుగా **RTGS/NEFT/Funds** Transfer ద్వారా ఖాతా నెం.**029921980050000** పేరు:**Inward RTGS Account, IFSC Code: UBIN0902993**కు బిడ్డరు ద్వారా జమచేయవలెను లేదా **రిజిస్ట్రార్, డిఆర్‌టి-2, హైదరాబాద్** వారి పేరున **డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్** ద్వారా కూడా చెల్లించవచ్చును. 9. విజేత బిడ్డరు కొనుగోలు ఖరారైన తరువాత **10%** ధరావత్తును సర్దుబాటు చేసిన తరువాత మరుసటి దినము **మ॥3.00 గం॥లలోగా** పైన తెలిపిన పేరా 8 లోని వివరముల ప్రకారం సదరు ఖాతాకు **25%** వెంటనే చెల్లించవలెను. ఒక వేళ మరుసటి దినము సెలవు దినము లేదా ఆదివారము అయినచో ఆ మరుసటి దినమున చెల్లించవచ్చును. మిగిలిన **75%** మొత్తమును వేలం తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవచ్చును. 10. పైన తెలిపిన వాటికి అదనముగా రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారికి రూ.1000/- వరకు **2%** మరియు రూ॥1000/-ని మించినచో **1%** ను రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి పేరున డిడి ద్వారా పౌండేజ్ ఫీజుగా చెల్లించవలెను. 11. ఒక వేళ నిర్దిష్ట సమయములోగా డిపాజిట్ మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అమ్మకము యొక్క ఖర్చులను మినహాయించిన తరువాత ఈ క్రింది సంతకముదారు సరిఅయినదే అని భావించినచో ప్రభుత్వమునకు పూర్తిగా రద్దు చేసి మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తిపై అన్ని హక్కులను రద్దు చేసి లేదా కొంత మొత్తమును రద్దు చేసి తిరిగి అమ్మబడును. అట్టి సమయములో తాజాగా అమ్మకపు నోటీసును జారీ చేసి ఆస్తిని తిరిగి అమ్మబడును. 12. కొనుగోలుదారు ఆస్తి యొక్క బిడ్డింగ్ సమయములో వర్తించు చట్టబద్ధ నిబంధనలను పాటించవలెను. అట్టి ఆస్తిని ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే నిబంధనలపై అమ్మబడును. బిడ్డర్లు చట్టబద్ధ బకాయిలు అనగా పన్నులు లేదా ఛార్జీలు, రుణములు, యాజమాన్యం గురించి వారంతట వారే క్షుణ్ణముగా తనిఖీ చేసుకొనవలెను. బిడ్డు దాఖలుకు పూర్వమే బిడ్డర్లు వారంతటవారే తనిఖీ చేసుకొన్నట్లుగా భావించెదము. 13. **సదరు ఆస్తిని ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే నిబంధనపై అమ్మబడును.** 14. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా వేలము వాయిదా వేయుటకు లేదా అసంబద్ధ కారణములు ఉన్నట్లు భావించినచో అన్ని లేదా కొన్ని బిడ్లు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు ఈ క్రింది సంతకందారుకు పూర్తి హక్కులు కలవు.

అమ్మకమునకు ఉంచిన స్థిరాస్తి వివరణ

షెడ్యూలు – ఎ

As per EMG/MOD No.1415/2016

Title Deed No.80991/220D34111501/Patta No.1868

ఐటమ్ నెం.1:శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురము, ధర్మవరము, బత్తలపల్లి మండలము, డి. చెర్లోపల్లి గ్రామము సర్వే నెం.533-ఎ, విస్తీర్ణము:3.28సెంట్లు భూమి. దీనికి హద్దులు: తూర్పు: సద్దికూటి చెన్నా రెడ్డి భూమి, పడమర: వంక, ఉత్తరము: అలివేలమ్మ భూమి, దక్షిణము: డి. రామచంద్రారెడ్డి భూమి.

వేలము వివరములు

వేలం తేది	బిడ్ దాఖలు చేయడానికి ఆఖరు తేది	వేలం సమయం	రిజర్వు ధర	10% EMD మొత్తము	Bid Increment మొత్తము
31.12.2025	29.12.2025	11.00 AM To 11.30 AM	Rs. 9,84,000/-	Rs. 98,400/-	Rs.25,000/-

తేది.04 నవంబరు, 2025న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వేసి & మా ద్వారా జారీచేయడమైనది.

(Prasant Kankrania)
Recovery Officer, Debt Recovery Tribunal-2, Hyderabad-500001.

(c) eenadu

ఈనాడు
శ్రీకాకుళం

కార్తిక మాసం ముగియడంతో శుక్రవారం జిల్లావ్యాప్తంగా పోలి పాడ్యమి వేడుకలు నిర్వహించారు. మహిళలు అరటి దొప్పల్లో వత్తులు వెలిగించి నదులు, చెరువుల్లో వదిలారు. శ్రీకాకుళం నగరంలోని నాగావళి తీరం భక్తులతో కళకళలాడుతున్న దృశ్యాన్ని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

మాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాల అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబరు 2025 శనివారం), రేపు (23 నవంబరు 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

గంగపుత్రులకు స్వర్ణయుగం

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే కలెక్టరేట్

'మత్స్యకారుల జీవన విధానంలో మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాం. బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్, మంచినీళ్లపేట వద్ద జెట్టీ నిర్మాణాలు పూర్తి చేస్తాం' అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'గంగపుత్రులకు స్వర్ణయుగం వచ్చింది' అని వ్యాఖ్యానించారు. మత్స్య శాఖ కమిషనర్ రామ్‌శంకర్ నాయక్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, ఎన్.ఈశ్వరరావు ప్రసంగించారు.



ఇద్దివానిపాలెం, దేవునల్తాడ, పెద్దగనగల్లపేట గ్రామాలకు సీఆర్‌ఎఫ్‌వీ కింద మంజూరైన రూ.6 కోట్ల చెక్కు అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పథకాల అందజేత : సముద్రంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన 31 మంది మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున రూ.1.55 కోట్లు, పీఎంఎంఎస్‌వై-ఎఫ్‌ఎఫ్‌పీవో కింద 16 ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాలకు యాజమాన్య ఖర్చుల నిమిత్తం రూ.25.62 లక్షలు చెక్కుల రూపంలో అందజేశారు. మత్స్య సంపద యోజన కింద 50 శాతం రాయితీపై రూ.5.92 కోట్ల విలువైన పడవలు, ఇంజిన్లు, వలలు పంపిణీ చేశారు. డీసీఎఫ్ ద్వారా పీతలు, సముద్రపు నాచు పెంపకానికి లబ్ధిదారులకు రూ.24.21 లక్షల చెక్కు అందజేశారు.

ఆసక్తి ఉంటే.. ఉపాధి మీ వెంటే..!

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

చదువుకుని ఇంట్లో ఖాళీగా ఉన్నారా.. ఉద్యోగం కోసం అన్వేషిస్తున్నారా.. స్వయం ఉపాధి పొందాలనుకుంటున్నారా.. స్థానికంగా లేదా విదేశాల్లో పని చేయాలనుకుంటున్నారా.. వ్యాపారం చేయాలనే ఆలోచన ఉందా..? నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆహ్వానిస్తోంది. శిక్షణ ఇచ్చి ఉద్యోగంలో స్థిరపడే వరకు అండగా నిలుస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు కోరుతున్నారు.

ప్రస్తుతం నిర్వహిస్తున్న కోర్సుల్లో కొన్ని

★ సైబర్ సెక్యూరిటీ ★ నర్సరీ పెంపకం ★ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్
★ అసిస్టెంట్ కన్‌స్ట్రక్చర్ ఫిట్టర్ ★ డేటా ఎంట్రీ ఆపరేటర్లు
★ విద్యుత్తు వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల మరమ్మతులు ★ సీసీ టీవీ సూపర్‌వైజర్లు
★ జూనియర్ సూపర్‌వైజర్ సేల్స్

విదేశాల్లోనూ అవకాశాలు..

● ఐటీఐ, డిప్లొమా పూర్తిచేసి రెండేళ్ల నుంచి మూడేళ్ల అనుభవం ఉన్న యువకులకు, నర్సింగ్‌కు సంబంధించిన యువతులకు జర్మనీలో ఉద్యోగాలు కల్పిస్తున్నారు.

● అక్కడ భాష పరంగా ఇబ్బంది పడకుండా 13 వారాల పాటు విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడలో శిక్షణ ఇస్తారు. ఇప్పటికే జిల్లా నుంచి 11 మందిని పంపారు.

● ఖతార్ పైప్ ఫిట్టర్, పెయింటింగ్, వెల్డింగ్ సూపర్‌వైజర్ పోస్టులు ఉన్నాయి.

నిపుణులతో తర్ఫీదు

● ఎచ్చెర్ల, పలాస, శ్రీకాకుళంలో ఐటీఐ, నరసన్నపేట, టెక్కలి, పాతపట్నం, బారువలో ప్రభుత్వ డిగ్రీ, ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నారు.

● ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 761 మంది శిక్షణ పొందారు. 500 మందికి పైగా ఉపాధి కల్పించారు. మిగిలిన వారు స్వయం ఉపాధి ఎంచుకున్నారు.

●కోర్సును అనుసరించి 45 నుంచి 90 రోజుల వరకు ఆయా రంగాల్లో నిపుణులు తర్ఫీదు ఇస్తున్నారు.

జాబ్ మేళాలకు స్పందన

జిల్లాలో ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 22 మేళాలు నిర్వహించి 4,712 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. అర్హత మేరకు ముఖాముఖి నిర్వహించి అక్కడే ఆఫర్ లెటర్లు ఇస్తున్నారు. జాబ్ మేళాల సమాచారాన్ని naipunyam.ap.gov.inను సందర్శించి తెలుసుకోవచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి..

యువత ఉద్యోగాల కోసం మధ్యవర్తులను సంప్రదించి రూ.లక్షలు ఖర్చు చేసి మోసపోతున్నారు. ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. జిల్లాలో యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఔత్సాహికులు మా కార్యాలయానికి వచ్చి సంప్రదించొచ్చు.

– యు.సాయికుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, శ్రీకాకుళం

కిడ్నీ వ్యాధుల మూలాలపై సమగ్ర అధ్యయనం

సీకేడీయూ ప్రాజెక్టు మెంటార్ డాక్టర్ రవిరాజు వెల్లడి

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే : ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులకు కారణమైన మూలాలను గుర్తించేందుకు సమగ్ర అధ్యయనం చేయనున్నట్లు సీకేడీయూ (క్రానిక్ కిడ్నీ డిసీజెస్ అన్‌నోన్ ఎడియాలజీ) ప్రాజెక్టు మెంటార్, మూత్రపిండాల వ్యాధుల వైద్య నిపుణులు, ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ పూర్వ ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు తెలిపారు. శుక్రవారం ఆంధ్ర వైద్య కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) కిడ్నీ వ్యాధులపై సమగ్ర అధ్యయనం కోసం రూ.6.20 కోట్ల విలువ చేసే ప్రాజెక్టును కేజీహెచ్‌కు మంజూరు చేసింది. మూడేళ్ల వ్యవధిలో సర్వే పూర్తి చేయాల్సి ఉంటుంది. వ్యాధి మూలాల ఆధారంగా మూడు రకాల ఔషధాలు అందిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి. క్షేత్రస్థాయిలో సేకరించిన నమూనాలకు కేజీహెచ్‌లో పరీక్షలు నిర్వహిస్తాం. పరీక్షల నిర్వహణకు వీలుగా రూ.కోటి విలువతో అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ల్యాబ్‌ను కేజీహెచ్‌లో ఏర్పాటు చేస్తాం. అధ్యయన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తాం" అని రవిరాజు అన్నారు. సమావేశంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ విశ్రాంత ఉప కులపతి డాక్టర్ రవిరాజు, చిత్రంలో వైద్యాధికారులు కృష్ణవేణి, ప్రసాద్, సంధ్యాదేవి

ఈవీలు రయ్ రయ్..!

● మరిన్ని ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఈపీడీసీఎల్ కార్యాచరణ

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

పెట్రో ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా విద్యుత్తు వాహనాల (ఈవీ) వినియోగాన్ని కేంద్రం ప్రోత్సహిస్తోంది. జిల్లాలో తక్కువ దూరం ప్రయాణించడానికి వీటిపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది వాహనాలకు ఛార్జింగ్ ఇళ్ల వద్దే పెడుతున్నారు. కార్లు, బస్సులకు సంబంధించి మరిన్ని ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి తీసుకురావడానికి తూర్పు విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) కార్యాచరణ ప్రారంభించింది.

అందుబాటులో 8 కేంద్రాలు..

● శ్రీకాకుళం నగర పరిధిలో 3, పెద్దపాడు సమీపంలో, గార మండలం అంపోలు వద్ద, టెక్కలి దగ్గర ఒక్కొక్కటి, పలాస-కాశీబుగ్గలో 2 ఛార్జింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలకు ఇక్కడ ఛార్జింగ్ చేస్తున్నారు.

● జిల్లాలో పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం శివారు ఒడిశా సరిహద్దు వరకు 163 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించి ఉంది. రోజూ పెద్దఎత్తున ఈవీలు రాకపోకలు సాగిస్తున్నాయి.

● తొలుత జాతీయ, రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి రహదారులకు దగ్గర్లో విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు విద్యుత్తు శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జిల్లాలో 60 స్టేషన్లు నెలకొల్పాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

నూతన ప్రణాళికలు

● ప్రభుత్వ స్థలాల్లో ప్రారంభిస్తే 100 శాతం, ప్రైవేటు వ్యక్తులు ముందుకొస్తే 80 శాతం కేంద్ర ప్రభుత్వ రాయితీ పొందడానికి వీలుంది.

● ద్విచక్ర వాహనాలకు 3 సెంట్లు, పెద్ద ఈవీలకు ఐదు సెంట్లకు పైగా భూమి అవసరం.

ఎంపిక చేసిన ప్రాంతాలు

రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, నరసన్నపేట, కొటబొమ్మాళి, టెక్కలి, నందిగాం, పలాస, మందస, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో జాతీయ రహదారి పక్కన కేంద్రాల ఏర్పాటుకు స్థలాలు ఎంపిక చేస్తున్నారు. జలుమూరు, ఆమదాలవలస, సరుబుజ్జిలి, కొత్తూరు, పాతపట్నం, అక్కుపల్లి, వజ్రపుకొత్తూరు, మూలపేట, పోలాకి, పొందూరు ప్రాంతాల్లో ఇప్పటికే గుర్తించారు.

ప్రతిపాదనలు తీసుకుంటున్నాం..

జిల్లాలో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఔత్సాహికులు ఆసక్తి చూపుతున్నారు. రోడ్డు పక్కన సొంత స్థలం ఉన్న వారికి ఆసక్తి ఉంటే ప్రతిపాదనలు తీసుకుంటున్నాం. పట్టణ ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడానికి థియేటర్ల యజమానులను సంప్రదిస్తున్నాం. వాహనాలు నిలపడానికి అవసరమైన స్థలం ఉంటే కేంద్రం ఏర్పాటు చేయొచ్చు. ఆసక్తి గల వారు శ్రీకాకుళం నగరం జి.టి.రోడ్డులోని ఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలి.

– ఎన్.కృష్ణమూర్తి, ఎస్ఈ, ఈపీడీసీఎల్

కార్గో విమానాశ్రయం వద్దంటే వద్దు..

కార్గో విమానాశ్రయం ప్రతిపాదన రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన బాట పట్టారు. విమానాశ్రయ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు మేరకు మందస మండలం రాంపురంలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ నెల 26 వరకు శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిటీ అధ్యక్షుడు కె.వాసు తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో సాంకేతిక సమస్య

● పొందూరు రైల్వేస్టేషన్‌లో రెండు గంటలకు పైగా నిలిచిన రైలు

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భువనేశ్వర్ నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో సాంకేతిక సమస్య కారణంగా శుక్రవారం పొందూరు రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయింది. మధ్యాహ్నం 2.10 గంటలకు చేరుకుని 2.12కు బయలుదేరాల్సి ఉంది. ఏసీ కోచ్‌ల్లో చైన్‌పుల్లింగ్ సమస్య తలెత్తడంతో 2 గంటలకు పైగా నిలిపివేశారు. విశాఖ నుంచి వచ్చిన సాంకేతిక నిపుణులు మరమ్మతులు చేశారు. సాయంత్రం 4.45 గంటలకు తిరిగి బయలుదేరిందని పొందూరు రైల్వేస్టేషన్ మాస్టర్ జాడ ఉమామహేష్ తెలిపారు.

మైదానం అధ్వానం.. ఆటలకు దూరం

పొందూరు మండలం కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 320 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఇక్కడి మైదానం పనికిరాని మొక్కలతో అధ్వానంగా మారింది. పదో తరగతి వరకు ఆటల్లో సత్తా చాటిన క్రీడాకారులు సాధన చేయడానికి అవకాశం లేదని ఆవేదన చెందుతున్నారు. సైకిళ్లు నిలపడానికి వీలు లేని పరిస్థితి నెలకొందని.. సర్పాలు ఆవరణలోకి వస్తున్నాయని అధ్యాపకులు తెలిపారు. ఈ విషయమై ప్రిన్సిపల్ సునీతను 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు

కుట్లు.. అల్లికలతో సరి..!

యంత్రాల కోసం ఎదురుచూపులు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి వివిధ పథకాలు అమలు చేస్తోంది. చదువుతో సంబంధం లేకుండా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో అతివలు స్వయం ఉపాధి పొందడానికి వీలుగా 3 నెలల పాటు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చింది. కోర్సు పూర్తయ్యాక యంత్రం, శిక్షణ ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని ప్రకటన చేయడంతో ఔత్సాహికులు ఉత్సాహంగా ముందుకొచ్చారు. తొలి విడతలో చేరిన అభ్యర్థులు 4 నెలలుగా ఎదురుచూస్తున్నా ఫలితం లేకపోయింది.

జిల్లాలో కుట్టు శిక్షణకు ఏర్పాటు చేసిన కేంద్రాలు :	చేరిన మహిళలు :	కోర్సు కాలం :
26	3,640	3 నెలలు

ఇచ్ఛాపురం కేంద్రంలో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు

★ జిల్లావ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 26 కేంద్రాలు ఏర్పాటు చేసి కుట్టు శిక్షణ ఇచ్చారు. ఒక్కో కేంద్రంలో 140 మంది అభ్యర్థులను చేర్చుకున్నారు.

★ ఇచ్ఛాపురం పట్టణ పరిధి సంతపేట వద్ద పుర కల్యాణమండపం ఆవరణలో పట్టణ, మండల మహిళలకు మే 14న శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.

ధ్రువపత్రాలు లేకుండా రుణాలు ఎలా..?

★ శిక్షణ తరగతుల్లో 75 శాతం హాజరు ఉండి.. నైపుణ్యం పొందిన వారికే కుట్టు యంత్రాలు, ధ్రువపత్రాలు, స్వయం ఉపాధికి 50 శాతం రాయితీతో రూ.2 లక్షల వరకు పెట్టుబడి రుణం ఇస్తామని అప్పట్లో ప్రకటించారు.

★ రోజూ రెండు విడతల్లో శిక్షణ ఇచ్చారు. మిషన్ కుట్టడం, వస్త్రాలు కత్తిరించడం, మహిళల అభిరుచికి అనుగుణంగా వినూత్న విధానాల్లో కుట్లు, అల్లికలు నేర్పారు.

★ శిక్షణ పూర్తయినా కుట్టు యంత్రాలు, ధ్రువీకరణ పత్రాలు అందజేయకపోవడంతో వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

★ వివిధ కారణాలతో కొందరు మధ్యలో మానేశారు. 90 శాతం మంది పూర్తి శిక్షణ పొందినట్లు అధికారులు తెలిపారు. ధ్రువపత్రాలు లేకుండా రుణాలు ఎలా వస్తాయని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం..

శిక్షణ పూర్తి చేసుకున్న వారి జాబితాను బీసీ కార్పొరేషన్ ఉన్నతాధికారులకు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అభ్యర్థులకు అందజేస్తాం.

– ఎం.చంద్రశేఖర్‌రావు, సమన్వయకర్త, బీసీ కార్పొరేషన్, శ్రీకాకుళం

మీరూ అవుతారా సివిల్స్ విజేత..?

పేద అభ్యర్థుల శిక్షణకు సన్నాహాలు

న్యూస్‌టుడే, బలగ, పాతశ్రీకాకుళం

సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఐఏఎస్, ఐపీఎస్‌కు ఎంపిక కావాలనుకునే మధ్యతరగతి యువత ఆశలు ఆర్థిక భారం కారణంగా కలగానే మిగిలిపోతున్నాయి. కూటమి ప్రభుత్వం పేద అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించడానికి సన్నాహాలు చేస్తోంది. అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమాధికారిణి ఇ.అనురాధ కోరారు.

వీరే అర్హులు

★ బీసీ, ఎస్సీ, ఎస్టీ వెనకబడిన సామాజికవర్గాల్లో డిగ్రీ ఉత్తీర్ణత పొంది.. తల్లిదండ్రుల ఆదాయం రూ.లక్ష లోపు ఉన్న అభ్యర్థులు శిక్షణ పొందడానికి అర్హులు. ★ ఎంపికైన వారికి విజయవాడ శివారు గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇస్తారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బీసీలకు 66, ఎస్సీలకు 20, ఎస్టీలకు 14 శాతం మేర రిజర్వేషన్ అనుసరించి సీట్లు కేటాయించనున్నారు.

25 వరకు అవకాశం

★ జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 25న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.

★విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నకలు, రెండు ఫొటోలు అందజేయాలి.

ఉచిత వసతి

★ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 30న హాల్‌టికెట్లు జారీచేస్తారు. విశాఖపట్నంలో వచ్చే నెల 5న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారు. 8న ఫలితాలు విడుదల చేసి 9న అర్హుల జాబితా రూపొందిస్తారు.

★ ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను డిసెంబరు 10న విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో పరిశీలిస్తారు. వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు శిక్షణ ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారని జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమాధికారిణి ఇ.అనురాధ తెలిపారు.

ఇసుక గుట్టలు.. అక్రమార్జనకు అడ్డాలు..!

గ్రామ రహదారులే నిల్వ కేంద్రాలు

నిశీధి వేళ జోరుగా తరలింపు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పేదల సొంతింటి కల నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని కొందరు అక్రమార్జనకు మార్గంగా ఎంచుకున్నారు. అధిక ధరలకు ఒప్పందం కుదుర్చుకుని రాత్రి వేళ లారీల్లో గమ్యస్థానాలకు తరలిస్తున్నారు. మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఈ తతంగం తెలిసినా పట్టనట్లు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.

వజ్రపుకొత్తూరు కూడలి సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక

నిల్వ చేస్తున్న ప్రాంతాలివే..

★ ఉద్దానం, తీర ప్రాంతాలైన వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, పలాస, కవిటి మండలాల్లో గ్రామాల సరిహద్దుల్లో ఇసుక పెద్ద ఎత్తున నిల్వ చేస్తున్నారు.

★ వజ్రపుకొత్తూరు, నువ్వలరేవు, కాశీనగర్, అక్కుపల్లి, బైపల్లి, గరుడభద్ర, చీపురుపల్లి, హుకుంపేట, బెండి, పూండి సమీపంలో పెద్దఎత్తున అక్రమంగా నిల్వ చేశారు.

★ సామాన్యులు డాబా ఇల్లు నిర్మించాలంటే వ్యాపారుల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిల్వ కేంద్రాల నుంచి ట్రాక్టరు లోడు తీసుకొస్తే అదనపు భారమవుతోంది.

ఇదీ పరిస్థితి

★ ఇసుక ఉచితమైనప్పటికీ ఇళ్ల నిర్మాణదారులకు అందుబాటులో ఉండటం లేదు.

★ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు రెండు, లేదా మూడు ట్రాక్టర్లతో రప్పించుకుంటున్నారు. ఇదే అదనుగా కొందరు నిల్వ కేంద్రాల నుంచే బినామీ లబ్ధిదారుల పేరిట తరలిస్తున్నారు.

★ గ్రామాల్లో ట్రాక్టర్ లోడు రూ.6 వేలు వరకు విక్రయిస్తుండగా.. ఎత్తుగా తీసుకొస్తే రూ.8 వేలు వసూలు చేస్తున్నారు. లారీతో కావాలంటే రూ.45 వేలకు పైగా అడుగుతున్నారు.

★ నిర్మాణదారు ఇసుక అవసరమని ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుంటే రవాణా ఛార్జీలు చెల్లిస్తే చాలు. ఈ ప్రకారం లారీ లోడుకు రూ.20 వేల లోపే ఖర్చు అవుతుంది.

★ పల్లెల్లోనూ బహుళ అంతస్తుల నిర్మాణాలు ఊపందుకున్నాయి. పదుల సంఖ్యలో సాగుతుండటంతో ఇసుకకు గిరాకీ పెరిగింది.

కేసులు నమోదు చేస్తాం..

గ్రామ పరిసరాల్లో ఇసుక అక్రమంగా నిల్వ చేస్తే కేసులు నమోదు చేస్తాం. వాహనాలను సీజ్ చేస్తాం. వీఆర్వోలతో నిఘా పెట్టి నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం.

– సీతారామయ్య, తహసీల్దారు, వజ్రపుకొత్తూరు మండలం

దయచేసి వినండి.. లిఫ్ట్ పని చేయదండి

పలాస రైలు నిలయంలో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ పని చేయకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వృద్ధులు, బాలింతలు కాలిబాట వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. చంటి పిల్లల తల్లిదండ్రులు సామగ్రితో మెట్లు ఎక్కుతూ అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి లిఫ్ట్‌కు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పలాస

జాబ్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఈ నెల 22న జాబ్ కార్డులకు అర్హులైన వారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా నీటిపారుదల శాఖ సంచాలకుడు సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

(c) eenadu

గంగమ్మా.. కరుణించమ్మా

పోలాకి మండల పరిధిలోని మత్స్యకార గ్రామం గుప్పిడిపేటలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సముద్రం ఒడ్డున మహిళలు కలశాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకుడు సూరాడ రాజారావు మాట్లాడుతూ.. వేట నిషేధ సమయంలో మత్స్యకారులు, చిరు వ్యాపారులకు భరోసా కల్పించాలని కోరారు. సముద్రంలో వేట సమయంలో మరణించిన వారికి రూ.20 లక్షల ప్రమాద బీమా, ప్రభుత్వ ఉద్యోగం, వేట పరికరాలపై 60 శాతం రాయితీ ఇవ్వాలన్నారు. మాజీ సర్పంచి ఎర్రయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

సత్యసాయికి 108 వంటకాల నివేదన

సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో భాగంగా టెక్కలి రోటరీనగర్-2 లోని శాంతిసుధ మందిరంలో శుక్రవారం బాబాకు 108 రకాల పిండివంటలతో మహానైవేద్యాన్ని సమర్పించారు. ప్రత్యేక పూజలు, భజనలు చేపట్టారు. పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

అండర్-23లో 'ఆంధ్ర' విజయం

గెలుపొందిన జట్టు, నిర్వాహకులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అండర్- 23 క్రికెట్ పోటీల్లో ఆంధ్ర జట్టు 58 పరుగుల తేడాతో ఒడిశాపై విజయం సాధించింది. శుక్రవారం బరోడాలో జరిగిన మ్యాచ్‌లో తొలుత ఆంధ్ర జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ 103, ఎం.హేమంత్‌రెడ్డి 65, కె.ఎస్.ఎన్.రాజు 57 పరుగులతో సత్తా చాటారు. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఒడిశా జట్టు 47 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులో టి.ముండే 50 పరుగులు చేశాడు. ఆంధ్ర బౌలర్ టి.సాయిశ్రావణ్ 3 వికెట్లు తీశాడు.

ప్రశాంతి నిలయానికి ప్రత్యేక రైలు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి ప్రశాంతి నిలయానికి ప్రత్యేక రైలును శుక్రవారం సత్యసాయి బాబా భక్తులు ప్రారంభించారు. బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా ఉత్తరాంధ్ర భక్తుల సౌకర్యార్థం దీన్ని ఏర్పాటు చేశారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

శ్రీకాకుళంరోడ్ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక రైలును ప్రారంభిస్తున్న సత్యసాయి భక్తులు

దివ్యాంగుల సమస్యలకు సత్వర పరిష్కారం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి యంత్రాంగం సత్వరమే చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. జడ్పీ సమావేశ మందిరంలో శుక్రవారం దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. వైకల్యాన్ని నిర్ధారించే సమయంలో వైద్యులు తక్కువగా నమోదు చేస్తున్నారని, దీంతో సంక్షేమ పథకాలకు దూరమవుతున్నామని పలువురు కలెక్టర్‌కు వివరించారు. అంధత్వం ఉందని గతంలో వైద్యులు ధ్రువీకరించినా పింఛను ఆపేశారంటూ రణస్థలం మండలానికి చెందిన కాంతమ్మ ఫిర్యాదు చేశారు. మొత్తం 11 మంది వినతులు అందజేశారు. జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సహాయ కలెక్టరు పృథ్వీరాజ్, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకురాలు బి.శైలజ ఉన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్

వ్యాపార అభివృద్ధిలో పరస్పర భాగస్వాములవుదాం

బలగ(శ్రీకాకుళం), పాత శ్రీకాకుళం, న్యూస్‌టుడే: వ్యాపార అభివృద్ధిలో పరస్పర భాగస్వాములవుదామని బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్(బీఎన్ఐ) గ్రూప్ అధ్యక్షుడు జాన్ మాడుగల పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో బీఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ మాడుగుల మాట్లాడుతూ.. వ్యాపార ప్రపంచంలో పోటీని ఎదుర్కోవడానికి పలు సూచనలు చేశారు. బీఎన్ఐ గ్రూప్ ఉపాధ్యక్షుడు డోకి ఢిల్లీశ్వరరావు, సెక్రటరీ వి.రాజేశ్, పలువురు వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

బీఎన్ఐ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు జాన్ మాడుగుల

పాఠశాల లాగిన్‌తోనే కండోనేషన్ ఫీజు చెల్లింపు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పది పరీక్షలకు వయస్సు చాలని విద్యార్థులు కండోనేషన్ ఫీజు పాఠశాల లాగిన్ ద్వారా చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవిబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు https: ose.ap.gov.in వెబ్‌సైట్‌లో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలన్నారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 30 తేదీలోగా పరీక్ష రుసుం చెల్లించుకోవచ్చని చెప్పారు.

మౌనం వీడండి.. ముందుకు రండి

మహిళా ఉద్యోగులకు షీ బాక్స్‌తో రక్షణ

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మహిళల రక్షణ కోసం షీ బాక్స్ పేరిట ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయనున్నారు. పని ప్రదేశాల్లో వీటిని పెట్టేందుకు సఖి వన్‌స్టాప్ కేంద్రం కార్యాచరణ మొదలుపెట్టింది. జిల్లాలో ప్రాథమికంగా 2,120 కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు అవసరమవుతుందని అధికారులు గుర్తించారు. పురోగతిపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఇతర సిబ్బందితో ఈ ఏడాది సెప్టెంబర్ 1న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమీక్ష నిర్వహించారు. ఈనెల 19న శ్రీకాకుళం అంబేడ్కర్ ఆడిటోరియంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అధ్యక్షతన దీనిపై సమావేశం నిర్వహించారు.

పోష్ యాక్ట్, ఐసీసీ కమిటీల ఏర్పాటుపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సభ్యులు వీరే..

జిల్లా కమిటీలో మహిళా సమస్యలపై అవగాహన ఉండే సీనియర్ మహిళా న్యాయవాది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణితో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీల్లో ఆయా సంస్థ యజమాని ఛైర్మన్‌గా, ఇద్దరు మహిళా ఉద్యోగులు సభ్యులుగా ఉండాలి ఇద్దరు లేకుంటే కనీసం ఒకరైనా ఉండాలనే నిబంధన ఉంది. లైంగిక వేధింపులపై అవగాహన, రక్షణ కల్పించే వ్యక్తి, స్వచ్ఛంద సంస్థ సభ్యులను ఇందులో చేర్చాల్సి ఉంటుంది. వారి పూర్తి వివరాలు, కార్యాలయ సమాచారం, చరవాణి నంబర్లు వన్‌స్టాప్ కేంద్రానికి అందిస్తే వివరాలను షీ బాక్స్ సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. కమిటీ ఏర్పాటు వివరాలను **schmessklm@gmail.com** మెయిల్ ఐడీకు పంపించవచ్చు.

కమిటీల ఏర్పాటు

పని ప్రదేశాల్లో మహిళలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో పోష్ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. గుర్తించిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పది మందికి పైగా ఉద్యోగులుంటే (ఒక మహిళ ఉన్నా) కచ్చితంగా కమిటీ ఉండాల్సిందే. ఇప్పటి వరకు జిల్లాలో 365 కమిటీలను ఏర్పాటుచేసి వివరాలను షీ బాక్స్ సైట్‌లో వివరాలు పొందుపరిచినట్లు అధికారులు చెబుతున్నారు.

60 రోజుల్లో న్యాయం

పనిచేసే చోట ఇష్టానికి విరుద్ధంగా తోటివారు ప్రవర్తించినా వేధింపులతో సమానమే. అవసరం లేకపోయినా తాకేందుకు ప్రయత్నించడం, అశ్లీల, అసభ్యకరమైన మాటలు, చేష్టలు, ఇబ్బందికరంగా ప్రవర్తించడం వంటి వాటిపై షీ బాక్స్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదును జిల్లా కమిటీ దృష్టికి అంతర్గత కమిటీ ద్వారా తెలియజేయాలి. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన షీ బాక్స్ వెబ్‌సైట్ ద్వారా బాధిత మహిళా ఉద్యోగులు ఫిర్యాదు చేయవచ్చు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను 15 రోజులకు ఒకసారి చూడాలి. సమస్యకు పరిష్కారం లభించకపోతే జిల్లా కమిటీ దృష్టికి తీసుకొస్తే 60 రోజుల్లో కచ్చితంగా బాధితులకు న్యాయం జరిగేందుకు చర్యలు తీసుకుంటారు.

వివరాలు గోప్యం

పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులు వేధింపులకు గురైతే మౌనంగా ఉండాల్సిన పని లేదు. ఫిర్యాదు చేస్తే సమస్య తీవ్రతను బట్టి చర్యలు తీసుకుంటాం. వివరాలు గోప్యంగా ఉంచుతాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. – హిమబిందు, కేంద్ర అధికారిణి, సఖి వన్‌స్టాప్ సెంటర్

మందుబాబుకు 10 రోజుల జైలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని దమ్మల వీధికి చెందిన పుక్కళ్ల జ్ఞానేశ్వరరావు ఈనెల 11న మద్యం తాగి ఎన్టీఆర్ నగర్, కంపోస్టు కాలనీ పరిసరాల్లో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం శుక్రవారం అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి కె.శివరామకృష్ణ 10 రోజుల జైలు శిక్ష విధించారు. మరో కేసులో మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపిన నగరంలోని జబ్బా వీధికి చెందిన వారణాసి ప్రశాంత్‌కు జడ్జి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎ.సుధాకరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజినీరు కార్యాలయ సమావేశ మందిరంలో ఈ ఎన్నిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు నవోదయ, డిప్లమో ఇంజినీర్ల సంఘ ఉపాధ్యక్షుడు రమేష్ పర్యవేక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.సూర్యకుమారి, ఉపాధ్యక్షుడిగా టి.పవన్‌కుమార్ నియమితులయ్యారు.

నూతనంగా ఎన్నికైన సభ్యులు

స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఆసుపత్రిలో చేరిక

హిరమండలం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలతో పలువురు ఆసుపత్రుల్లో చేరారు. మండలంలోని అక్కరాపల్లికి చెందిన గృహిణి గోళ్ల అలివేలు, మేజర్ పంచాయతీ మెండవీధికి చెందిన విద్యార్థి లిఖిత, అంబావల్లికి చెందిన తొమ్మిది నెలల శిశువు సరియాపల్లి గోవర్ధన్, సుభలయలోని సూర్యభగవాన్ రెండు రోజులుగా వ్యాధి లక్షణాలతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికుమార్ తెలిపారు.

చికిత్స పొందుతున్న గోళ్ల అలివేలు, లిఖిత

మరో 3 తాత్కాలిక తనిఖీ కేంద్రాల ఏర్పాటు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో వాహనాల రాకపోకలపై నిఘా పెంచాలని పాతపట్నం ఆబ్కారీ సీఐ కె.కృష్ణారావు సూచించారు. వసుంధర వద్ద తనిఖీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. జిల్లాలో గొర్లెపాడు, కోరంజిభద్ర, చీపి ప్రాంతాల్లో 3 తాత్కాలిక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

కట్టుకున్నవాడే కడతేర్చాడా..?

పుష్పలత (పాత చిత్రం)

సంతబొమ్మాళి, నందిగాం, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం నౌపడలో ఈ నెల 20న గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో భర్తనే ఆమెను హత్యచేసినట్లు పోలీసులకు బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. నందిగాం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన దాసరి పుష్పలత(34)కు టెక్కలి మండలం కొండభీంపురం గ్రామానికి చెందిన దాసరి బాలకృష్ణతో 12 ఏళ్ల కిందట వివాహమైంది. ఆరు నెలలుగా భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో వేరువేరుగా ఉంటున్నారు. ఈ విషయమై పలు మార్లు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగింది. ఈ క్రమంలో తన కుమార్తెను అల్లుడు హత్యచేసినట్లు తండ్రి మల్లేష్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు బాలకృష్ణ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. పుష్పలతకు ఇద్దరు కుమార్తెలున్నారు. నిందితుడిని పట్టుకుని పూర్తి వివరాలు వెల్లడిస్తామని నౌపడ ఎస్సై నారాయణస్వామి తెలిపారు.

మద్యం అనుకుని గడ్డిమందు తాగేశాడు!

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

బూర్జ, న్యూస్‌టుడే: మద్యం అనుకుని గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన బూర్జ మండలంలోని గుత్తావిల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఎస్.అప్పయ్య(76) గురువారం మద్యం అనుకుని గడ్డి మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కుమారుడు వెంకట్రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవళ్లిక తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: బప్పడాం గ్రామానికి చెందిన పేడాడ శ్రీధర్ (41) అనే యువకుడు గురువారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సరుబుజ్జిలి పోలీసుల కథనం మేరకు.. తనతో పాటు తన తల్లికి సంఘంలో గౌరవం దక్కడం లేదని మనస్తాపానికి గురై మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో స్నేహితుడితో గొడవపడి గాయం చేసిన ఘటనలో జైలుకెళ్లి బెయిల్‌పై బయటకొచ్చాడు. ఇతనిపై పలు నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.హైమావతి తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన మహిళ అరెస్టు

పాతపట్నం, న్యూస్‌టుడే: ముగ్గురు నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.4.50 లక్షలు వసూలు చేసిన మహిళను అరెస్ట్ చేసినట్లు పాతపట్నం ఎస్సై కె.మధుసూదనరావు తెలిపారు. పాతపట్నం సహారా వీధిలో నివాసం ఉంటున్న గుంపు మణి (ఒడిశా రాష్ట్రం ఉప్పలాడ స్వగ్రామం) ఒడిశా రాష్ట్రం గుమ్మ బ్లాక్ పరిధి జొన్న గ్రామానికి చెందిన గంట ప్రదీప్, నీలపు ఈశ్వర్‌రావు, కురుమోజు లక్షణరావులకు వ్యవసాయశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించినట్లు బాధితులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

JOBS

Wanted Marketing executive (Male) Qua: Any Degree, Exp. Preferable. Location: Srikakulam, Cont: V.Dental Hospital, Srikakulam ☏ 9948186831.

REAL ESTATE

PLOT FOR SALE

Global IT Economy Future City Bhogapuram, VMRDA & RERA Approved Open Plots for sale. Cont: 8639765271.

WANTED

A Multi Core Service Oriented Organisation Requires Dynamic, Result Oriented AREA MANAGERS - M/F 40+

Prefer : Retired / VRS/ Public / Private Sector, Educated Housewives also. Boarding & Lodging + Salary + Incentives as per norms.

C.V.SATYANARAYANA District Forest Officer, Rtd./ DGM Seethammadhara, Vizag 94411 23957 70936 59282

COMMERCIAL SPACE FOR SALE

గమనిక

SECURITY GUARDS

LEASE/ RENT

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

వేతనం అందక.. వేదన వీడక..!

మూడేళ్లుగా లస్కర్లకు తప్పని ఇబ్బందులు

వంశధార కాలువలో గుర్రపు డెక్క తొలగిస్తున్న లస్కర్లు

– న్యూస్‌టుడే, నరసన్నపేట

వంశధార ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న లస్కర్లను వేతన కష్టాలు వెంటాడుతున్నాయి. మూడేళ్లుగా జీతాలు అందక పోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. కాలువలను పరిశీలించి సాగునీరు సక్రమంగా అందించేందుకు వీరి సేవలను ఏటా నాలుగు నెలల పాటు వినియోగించుకుంటారు. జిల్లాలో మూడు సంవత్సరాల నుంచి వేతనాలు అందకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. నరసన్నపేట డివిజన్‌లో 69, టెక్కలిలో 30 మంది లస్కర్లను 2023లో నియమించారు. వీరికి నెలకు రూ.10 వేల వంతున ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.40 వేలు చొప్పున ఇవ్వాలి. నరసన్నపేట డివిజన్‌లోని సిబ్బందికి 2017-18 సంవత్సరం జీతాలు ఇప్పటి వరకు వేయలేదు. ఉన్నతాధికారులు స్పందించి తమకు వేతన బకాయిలు ఇప్పించాలని, కనీసం పొరుగు సేవల సిబ్బందిగానైనా గుర్తించాలని వారంతా కోరుతున్నారు. 'గతేడాది వేతనాల చెల్లింపునకు నిధులు మంజూరైనా సాంకేతిక కారణాలతో చెల్లింపు జరగలేదు. త్వరలో చెల్లిస్తాం' అని ఈఈ మురళీ మోహనరావు తెలిపారు.

ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ చేయాలి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు నేతలపై జరిగిన ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ చేయాలని అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ డిమాండు చేశారు. బాతుపురంలో శుక్రవారం నిర్వహించిన మావోయిస్టు నేత మెట్టూరు జోగారావు అలియాస్ టెక్ శంకర్ అంత్యక్రియల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హిడ్మా, జోగారావులను పట్టుకొని కాల్చి చంపినట్లు అనుమానాలున్నాయన్నారు. మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, అజాద్, చెల్లూరి నారాయణ మొదట రోజు చనిపోయారని, తర్వాత లేదని చెబుతున్నారన్నారు. వీరికి ప్రాణహాని ఉందని, వారిని కోర్టులో హాజరు పరచాలని డిమాండు చేశారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అమరుల బంధుమిత్రుల సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ

26న రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో ఈనెల 26న జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పొందూరు చంద్రరావు, పోలాకి ప్రసాదరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దిల్లీ సరిహద్దుల్లో ప్రారంభమైన చారిత్రాత్మక రైతు పోరాటం ఐదేళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడలు స్నేహానికి ప్రతీక

మందస, న్యూస్‌టుడే: క్రీడలు స్నేహానికి ప్రతీకని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వీటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ఆటగాళ్లకు పాఠశాల విద్యార్థులు క్రీడా పతాకాలతో స్వాగతం పలికారు. తొలిరోజు పది జిల్లాల జట్లు పోటీల్లో తలపడ్డాయని న్యాయ నిర్ణేత, పీఈటీల జిల్లా సంఘం అధ్యక్షుడు పి.తవిటయ్య తెలిపారు. 19 జిల్లాల నుంచి 200కు పైగా బాలబాలికలు వచ్చారని ప్రధానోపాధ్యాయుడు బి.సుందర్‌సోలమన్ తెలిపారు.



పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీష, నిర్వాహకులు

గంజాయితో ఇద్దరి అరెస్టు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: సులువుగా సొమ్ము సంపాదించేందుకు గంజాయి వ్యాపారంలోకి దిగిన ఆటోవాలా శుక్రవారం పోలీసులకు చిక్కాడు. ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఇచ్ఛాపురం సమీపంలోని ఒడిశా గ్రామం ఆర్.సుమండి (సువాని)కి చెందిన ఎ.బాబూజీ సుబుద్ధి బతుకు తెరువుకు బ్రహ్మపురలో ఆటో నడుపుతూ, కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అక్కడ గంజాయి వ్యాపారి అలోక్ ధఫాల్ పరిచయం కావడంతో గంజాయి సరఫరా బాట పట్టాడు. అలోక్ ఇచ్చిన గంజాయిని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో ఉంటున్న వ్యాపారి తిప్పేస్వామికి ఇస్తుండేవాడు. ప్రతిసారి అధిక మొత్తంలో నగదు ఇచ్చేవారు. దీంతో తిప్పేస్వామి అడిగినప్పుడల్లా బాబూజీ ఇచ్ఛాపురం మీదుగా సరకు తరలిస్తున్నాడు. ఇదే తరహాలో శుక్రవారం కె.సుమండి చెందిన మిధున బెహరాతో కలిసి ఏడు కిలోల గంజాయితో ద్విచక్రవాహనంపై ఇచ్ఛాపురం చేరుకున్నాడు. రైల్వేస్టేషన్ వెనక గాంధీనగర్ వైపు సరకుతో వారు ఉండగా, పట్టణ ఎస్సై ముకుందరావు అనుమానంతో తనిఖీ చేశారు. వారిద్దరినీ అరెస్టు చేసి, వారి నుంచి గంజాయితోపాటు రెండు చరవాణులు, ద్విచక్రవాహనాన్ని స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చిన్నంనాయుడు

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

అస్మిత అథ్లెటిక్స్ లీగ్ 28కు వాయిదా

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఈనెల 23న శ్రీకాకుళం కోడిరామ్మూర్తి క్రీడా మైదానంలో జరగనున్న అస్మిత అథ్లెటిక్ పోటీలు (బాలికలు) 28వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.మధుసూదన్, సాంబమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. భారత అథ్లెటిక్ ఫెడరేషన్, ఖేలో ఇండియా సంయుక్త సౌజన్యంతో అండర్-14, 16 విభాగాల్లో వీటిని నిర్వహించనున్నారు. అండర్- 14లో పాల్గొనే క్రీడాకారిణిలు 21-12-2011 నుంచి 20-12-2013 మధ్య జన్మించి ఉండాలని పేర్కొన్నారు. 21-12-2009 నుంచి 20-12-2011 మధ్య జన్మించిన క్రీడాకారిణిలు అండర్-16 విభాగంలో పాల్గొనేందుకు అర్హులని స్పష్టం చేశారు. ఆసక్తి గల వారు ఆధార్ కార్డుతో ఉదయం 8 గంటలకు క్రీడా మైదానంలో హాజరు కావాలన్నారు. వివరాలకు 94415 70361, 85002 71575 నంబర్లను సంప్రదించాలన్నారు.

చిరంజీవిపై పీడీ చట్టం అమలు రద్దు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలానికి చెందిన చిరంజీవిపై పీడీ చట్టం అమలును నిలుపుదల చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జీవో విడుదల చేశారు. ఆయనపై 14 సివిల్, క్రిమినల్ కేసులు ఉండటంతో పీడీ చట్టాన్ని అమలు చేస్తూ గత నెల 15న అరెస్టు చేశారు. కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈమేరకు విశాఖ కేంద్ర కారాగారం సూపరింటెండెంట్‌తో పాటు కలెక్టర్‌కు ఉత్తర్వులు ఇచ్చింది.

పదో తరగతి విద్యార్థులకు ష్యూర్ పాస్ మెటీరియల్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పదో తరగతిలో ఆంగ్లం సబ్జెక్టుకు సంబంధించి ఆంగ్ల ఉపాధ్యాయుడు పైడి కాశీ విశ్వనాథరావు తయారు చేసిన ష్యూర్ సక్సెస్ మెటీరియల్, ఇంగ్లీషు టీచర్ హ్యాండ్ బుక్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు శుక్రవారం విడుదల చేశారు. జిల్లాలోని ఆంగ్ల ఉపాధ్యాయులు రాబోవు వందరోజుల ప్రణాళికలో భాగంగా దీన్ని ఉపయోగించుకుని ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని డీఈవో సూచించారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఎ.సంజీవరావు, ఏడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంగ్ల మెటీరియల్ విడుదల చేస్తున్న డీఈవో రవిబాబు, ఇతరులు

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

హరిపురం.. సమస్యలకు నిలయం

మందస మండలం హరిపురం సమస్యలకు నిలయంగా మారింది. వీధుల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. కాలువల్లో మురుగు కదలడం లేదు. సిమెంటు పలకలు లేకపోవడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోకి వెళ్లే రహదారి పక్కన పరిస్థితి మరింత దారుణంగా మారింది. పెద్దవీధి శివారులో మురుగు పోయేందుకు అయ్యప్ప నగర్‌కు వెళ్లే రహదారి అడ్డుగా ఉండటంతో వాడుక నీరు నిలిచి ఆ ప్రాంతం మురుగు కూపాన్ని తలపిస్తోంది. సొండి వీధి, తాటిపాకల వీధిలోనూ అదే పరిస్థితి. ఆసుపత్రి, ఆలయాలకు వెళ్లే దారి పక్కనే చెత్తకు నిప్పు పెడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులు పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. సాయి కాలనీలో కనీస వసతులు లేవు. సీసీ రహదారులు, కాలువలు నిర్మించలేదు. రక్షిత నీటి పథకం ట్యాంకు శిథిలావస్థలో ఉండటంతో పైకెక్కి ట్యాంకు శుభ్రం చేయడం లేదు. దీంతో ఆ నీరు తాగి ప్రజలు తరచూ అస్వస్థతకు గురవుతున్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వీధులు, కాలువలు శుభ్రం చేయిస్తామని సర్పంచి జె.పురుషోత్తం తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

దేశభక్తిని చాటుతూ సైకిల్ యాత్ర

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ, ఆపరేషన్ సిందూర్‌లో సైనికుల పోరాటాన్ని చాటిచెప్పేలా సాహస సైకిలు యాత్ర చేస్తున్న **దీపక్ శర్మ** శుక్రవారం ఇచ్ఛాపురం చేరుకున్నారు. ఈ యాత్రను హర్యానా రాష్ట్రం పానిపట్‌లో మే 25న ప్రారంభించి ఇప్పటికి 7,650 కిలోమీటర్లు పర్యటించానని, ఒడిశాలో పూరీ జగన్నాథుడు, ఆపై బద్రినాథ్ దర్శనంతో ముగిస్తానని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ధనుష్‌రంగా, ఉలాల శ్యామ్, మోహన్, రాజారెడ్డి, శ్రీను సాహస యాత్రికుడిని సన్మానించారు.

న్యాయ విచారణకు డిమాండ్

కాశీబుగ్గలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

కాశీబుగ్గ, పలాస, న్యూస్‌టుడే: మారేడుమిల్లి ఏజెన్సీలో జరిగిన ఎదురుకాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. పలాస న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పోలీసులు అరెస్టు చేసిన మావోయిస్ట్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ ప్రజలను వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండు చేశారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వి.మాధవరావు, సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు కె.మోహనరావు, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకుడు రామారావు, అమరవీరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర నాయకుడు జి.కోదండరావు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.దానేష్, వీరస్వామి, కృష్ణవేణి, గణపతి పాల్గొన్నారు.

వంట గ్యాస్ వినియోగంపై అవగాహన

మందస, న్యూస్‌టుడే: మందస మండలం పితాతొలి, ఉమాగిరిలో ఆదిత్య కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరాలను నిర్వహిస్తున్నారు. రెండు గ్రామాల్లో ప్రజా ప్రయోజనార్థం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్యాస్ బండ నుంచి మంట వచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శిబిరాలను అంబేడ్కర్ విశ్వవిద్యాలయం సమన్వయకర్త డి.వనజ సందర్శించారు.

వెలవెలబోతున్న కుంబరినౌగాం సచివాలయం

ఇన్‌ఛార్జుల పాలన ఇంకెన్నాళ్లో..

న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

పరిపాలనను వికేంద్రీకరించి గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. దీంతో కొన్ని సచివాలయాల పరిధిలో సేవలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పించడంతో చిట్టచివరి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సిబ్బంది కొరత నెలకొంది. దీంతో ఉన్నతాధికారులు ఇన్‌ఛార్జులను నియమించారు. వారు ఎక్కడా పూర్తి స్థాయి సేవలందించలేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నియోజకవర్గ వివరాలు

మండలం	సచివాలయాలు	ఇన్‌ఛార్జులతో కొనసాగుతున్నవి	సిబ్బంది. (విధుల్లో ఉన్నవారు)
కంచిలి	22	03	164
కవిటి	22	01	149
సోంపేట	24	03	79
ఇచ్ఛాపురం	16	03	106

నియోజకవర్గంలోని సచివాలయాల్లో సిబ్బంది కొరత విషయంపై ఇదివరకే కలెక్టర్‌తో మాట్లాడాను. మరోసారి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతాం.
– బెందాళం అశోక్, ప్రభుత్వ విప్

ఇదీ పరిస్థితి...

కంచిలి మండల కేంద్రానికి సుదూరంలో ఉన్న కుంబరినౌగాం సచివాలయంలో వీఆర్వో, ఇంజినీరింగ్ సహాయకుడు, జూనియర్ లైన్‌మెన్ మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులున్నారు. పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ సహాయకుడు, సంక్షేమ సహాయకుడు పోస్టులకు ఇన్‌ఛార్జులే ఉన్నారు. పంచాయతీ పరిధిలో 17 చిన్నచిన్న గ్రామాలుండగా 2 వేలకు పైగా జనాభా ఉన్నారు. వివిధ పనులపై సచివాలయానికి వచ్చినప్పుడు ఎవరూ అందుబాటులో ఉండటం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముండల, బూరగాం సచివాలయాల్లో ఇదే దుస్థితి.

★ సోంపేట మండలంలోని జింకిభద్ర, మాకన్నపురం, సిరిమామిడి సచివాలయాల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి, బిర్లంగి, మండపల్లి సచివాలయాల్లో ఇన్‌ఛార్జుల పాలనే నడుస్తోంది. దీంతో పూర్తి స్థాయి సేవలందక ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

?: ఇచ్ఛాపురం పట్టణంలో కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. **- వి.మహేంద్రకుమార్, ఇచ్ఛాపురం** ● కుక్కల సమస్యపై ఉన్నతాధికారులకు నివేదించాం. వాటి సంతతి పెరగకుండా చర్యలు తీసుకుంటాం. **- పి.ఉపేంద్రకుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం**

గుంత పూడ్చారు

స్పందనకు వందనం

టి.బరంపురం సమీపంలోని రోడ్డు భారీ గుంతలతో ప్రమాదకరంగా మారింది. దీంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి ఆర్అండ్‌బీ శాఖ ఏఈ విక్రమ్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బంది మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

నియంత్రికల్లో సామగ్రి చోరీ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మాణిక్యపురంలో పొలాల్లో రైతులకు విద్యుత్తును అందించే రెండు నియంత్రికల్లో(ట్రాన్స్‌ఫార్మర్లు)ని సామగ్రిని దుండగులు దొంగిలించారు. దీనిపై రైతులు విద్యుత్తు శాఖాధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు వచ్చి పరిశీలించారు. నియంత్రికల్లో ఉన్న రాగి, ఇతర విలువైన సామగ్రి తీసుకుపోయారని, దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడతామన్నారు. రైతులకు నూతన నియంత్రికలు అందజేస్తామని కవిటి ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

మొక్కలు కప్పేశాయి..

సూదికొండకు వెళ్లే రోటరీనగర్ ప్రాంతంలో కాలువలు మొక్కలు కప్పేయడంతో మురుగునీరు ముందుకు వెళ్లడం లేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినాయక గుడి నుంచి ఆర్టీవో ఆఫీసు వరకు కాలువలు శుభ్రం చేయాలని కోరుతున్నారు. సిబ్బందితో కాలువలపై మొక్కలు తొలగించి మురుగునీరు వెళ్లేలా చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

కలప మాటున ప్రమాదం

వెంకిగేటు నుంచి పూండి వైపు వెళ్లే రహదారి పక్కన భారీగా కలప నిల్వలున్నాయి. వీటి సమీపంలో కొందరు ఇటుకల బట్టీలు నిర్వహిస్తుండటంతో పెను ప్రమాదం పొంచి ఉంది. ఇటుకలు కాల్చేందుకు బట్టీ నిర్వాహకులు పరిసర గ్రామాల తోటల నుంచి కలపను సేకరించి పోగు చేస్తుండటంతో ఈ పరిస్థితి నెలకొంది. పరిశీలించి కలపను అక్కడి నుంచి తరలించే విధంగా చొరవ తీసుకుంటామని తహసీల్దార్ సీతారామయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

దారిలా.. నడిచేదెలా?

ఇచ్ఛాపురం పుర పరిధి 4వ వార్డు కండ్ర కాలనీ ప్రజలు అసౌకర్యాల నడుమ జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ రహదారి లేక వీధులకు మాత్రమే రోడ్లు వేశారు. మరికొన్ని చోట్ల మట్టి రోడ్డు కూడా లేకపోవడంతో, విషకీటకాలతో కూడిన పొదల నడుమ రాకపోకలు సాగిస్తున్నారు. కాలువలు లేవు. దీంతో స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. సమస్యను పరిశీలించి, ప్రతిపాదనలు చేస్తామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

శిథిలావస్థలో సామాజిక భవనం

బొరివంకలో సామాజిక భవనం శిథిలావస్థకు చేరింది. అక్కడే అంగన్‌వాడీ భవనం కూడా ఉంది. చిన్నారులు నిత్యం ఆ భవనం చుట్టూ తిరుగుతూ ఆడుతుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే శిథిల భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో త్రినాథ్ వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కదలని మురుగు.. వదలని దుర్వాసన

ఇచ్ఛాపురం పుర పరిధి 23వ వార్డు తారకేశ్వరవీధికి వెళ్లే మార్గంలో రహదారి పక్కనే కాలువ నిర్మించలేదు. దీంతో వర్షం పడినప్పుడు రోడ్డు మీదుగా వచ్చిన నీరంతా ఇక్కడే నిలిచిపోతోంది. కాలువ లేకపోవడం, పాత కాలువ ఎత్తులో ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్యపై పుర ఎంఎస్ఐ పి.ఉపేంద్రకుమార్ స్పందిస్తూ మురుగు నీరు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రాజీ కేసుల పరిష్కారానికి చొరవ చూపాలి

సమావేశంలో పాల్గొన్న అదనపు జిల్లా జడ్జి కోరీలాలు, సీనియర్, జూనియర్ జడ్జిలు, న్యాయవాదులు

సోంపేట, న్యూస్‌టుడే: రాజీ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు చొరవ చూపాలని సోంపేట ఆరో అదనపు జిల్లా జడ్జి కె.కోరీలాలు సూచించారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. డిసెంబరు 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేసేందుకు కక్షిదారులతో మాట్లాడాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాసరావు, బార్ అధ్యక్షుడు జి.ఎస్.ఎస్. వైరెడ్డి, న్యాయవాదులు కె.వెంకటేశ్వరరావు, ఎం.సర్వేశ్వరరావు, నాయక్, కె.ప్రకాష్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఉద్దానం గోపీనాథపురంలో జరిగిన అయ్యప్పస్వామి పడి, అంబలం పూజలో ఆమె పాల్గొన్నారు. అన్న ప్రసాదం స్వీకరించారు. గురుస్వాములు రాజారావు, దశరథ, రాజేష్, వాసు, గిరి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు/గ్రామీణం

అలరించిన నృత్య ప్రదర్శన

పలాస సత్యసాయి సేవాసమితిలో శతవర్ష జయంతి మహోత్సవం నిర్వహించారు. సేవాసమితి ఆవరణలో విభూతి అభిషేకం చేశారు. రాత్రి బాలవికాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు నాటికలు, నృత్యాలతో అలరించారు. కన్వీనర్ ఎ.బి.రమణారావు, బాలవికాస్ గురువులు స్వరూప, రాధ, ఉష, అరుణ, విమల, అనిత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

ఆలస్యంగా నాట్లు వేసిన పొలాల్లో యాజమాన్య చర్యలు

సోంపేట, న్యూస్‌టుడే: ఈప్రాంతంలో నాట్లు ఆలస్యంగా వేయడంతోపాటు రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో కంకి బయటకు రావడం ఆలస్యం కావడమే కాకుండా దిగుబడులపైనా ప్రభావం చూపే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో సోంపేట ఏవో బి.సత్యనారాయణమూర్తి శుక్రవారం పలాసపురం, బెంకిలి, జింకిభద్ర, బారువ తదితర పంచాయతీల్లో పంటపొలాలను పరిశీలించి రైతులు చేపట్టాల్సిన యాజమాన్య చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సమస్యను అధిగమించేందుకు పోషకాలను సాధారణ మోతాదు కంటే ఎక్కువ వినియోగించాలి. వెంటనే పొటాష్, భాస్వరం, సల్ఫర్లతో ఏదో ఒకటి పిచికారీ చేస్తే మొత్తం కంకులు బయటకు వస్తాయి. కంకులో గింజలు గట్టి పడేవరకు పొలంలో నీరు ఉండాలి. ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ లేదా ఎకరాకు 10 ట్యాంకుల పొటాష్ లేదా ఇదే అమ్మోనియా, నైట్రేటులో ఏదో ఒకటి పిచికారీ చేయాలి. ఈ దశలో పంటను తెగుళ్లు ఆశించకుండా ప్రొపికొనాజోల్ ఒక మిల్లీ లీటరుకు లీటరు నీళ్లు కలిపి పిచికారీ చేస్తే సమస్యలు తలెత్తవని సూచించారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు తమ్మారావు

కవిటి/గ్రామీణం, న్యూస్‌టుడే: మత్స్యకారుల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారమవుతాయని మత్స్యకార జిల్లా అధ్యక్షుడు బడే తమ్మారావు అన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కవిటిలో మత్స్యకార ఐక్యవేదిక భవనం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉదయం కవిటిలోని కొత్తపాలెం సముద్రతీరంలో మహిళలు గంగమ్మ తల్లికి పూజలు చేపట్టారు. సముద్ర జలాలను కలుషితం తీసుకుంటున్న భవనం వద్ద గంగమ్మ తల్లికి అభిషేకాలు నిర్వహించారు. ● ప్రభుత్వం మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో భృతిని పెంచాలని, రాయితీపై వలలు, బోట్లు అందజేయాలని కోరారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం

రెంటికోటలో చెత్త వేరు చేయడంపై శిక్షణ పొందుతున్న గ్రీన్ అంబాసిడర్లు

కవిటి గ్రామీణం, పలాస గ్రామీణం, వజ్రపుకొత్తూరు/గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని జిల్లా డీఎల్‌పీవో ఐవీ రమణ, కవిటి, పలాస ఎంపీడీవోలు ఎల్.త్రినాథ్, వసంత్ కుమార్ అన్నారు. శుక్రవారం కవిటి, పలాస మండలం రెంటికోట, వజ్రపుకొత్తూరు మండలంలోని దేవునల్తాడ పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్'పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి చెత్తను ఎలా వేరు చేయాలి, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వినియోగంపై అవగాహన కల్పించారు. ఏవో శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు వరప్రసాద్, వైకుంఠరావు, తిరుమల రావు, సర్పంచి వరదరాజులు, రిసోర్సు పర్సన్ ఆనందరావు, పంచాయతీ అభివృద్ధి అధికారులు సద్గుణ, సుధాకర్, రవి, ఆశ, మీనా, ఖగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించండి

టిడ్కో గృహ సముదాయాలను పరిశీలిస్తున్న పుర కమిషనర్ శ్రీనివాసులు

పలాస: సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపించాలని పలాస-కాశీబుగ్గ పుర కమిషనర్ ఎ.శ్రీనివాసులు అన్నారు. పుర పరిధిలోని టిడ్కో, జగనన్నకాలనీ, సూదికొండ సచివాలయాన్ని శుక్రవారం పరిశీలించారు. టిడ్కో గృహాల వద్ద మౌలిక సదుపాయాల కల్పన చేపట్టాలని డీఈఈ బి.శ్రీహరికి సూచించారు. జగనన్న కాలనీ ప్రాంతంలో రోడ్లు, కాలువలు వంటి సౌకర్యాలను పరిశీలించారు. సూదికొండ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగులంతా సమయపాలన పాటించాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆర్ఐ అమర్‌నాథ్, డీపీవో రవికుమార్, టిడ్కో టీఎల్‌సీ జగన్, సామాజిక కార్యకర్త మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

దిగుబడి పెంచే కొత్త వంగడాలపై అవగాహన

మట్టి ఆరోగ్య పత్రాలతో రైతులు, అధికారులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కొత్త వంగడాల వినియోగం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చని, ఆ దిశగా చిన్నకారు రైతులు అవగాహన [illegible] పెంచుకోవాలని ఏవో అజయ్‌కుమార్ అన్నారు. బెల్లుపడ ప్రధాన మండపం వద్ద ఆత్మ సౌజన్య పంటసాగు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ ప్రతినిధులు, అభ్యుదయ రైతులు గిన్ని చిన్నారెడ్డి, రెయ్యి జానకిరామ్‌రెడ్డి, నీటి సంఘ అధ్యక్షుడు ధనంజయరెడ్డి, తిరుపతిరెడ్డి తమ అనుభవాలను వివరించారు. కొత్త వంగడాలతో సాగు చేసిన చిన్నారెడ్డి పంట భూమిని సందర్శించారు. అనంతరం మట్టి ఆరోగ్య పత్రాలు అందించారు.

అధిక ఫీజులడిగితే ఫిర్యాదు చేయండి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్ష ఫీజు నిమిత్తం పాఠశాలకు రూ. 125 మాత్రమే చెల్లించాలని ఎంఈవో శ్రీనివాసరావు అన్నారు. ఒకవేళ విద్యార్థి వయసు 14 సంవత్సరాల లోపు ఉంటే వాళ్లు అదనంగా రూ.300 కట్టాలని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అంత కన్నా ఎక్కువ డబ్బులు అడిగితే ఎంఈవో కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థి పూర్తి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, చరవాణి నంబరు, అపార్ ఐడీ వివరాలు పాఠశాలలకు వెళ్లి సరిచూసుకోవాలని సూచించారు.

'దేవుడి పేరిట భూ ఆక్రమణ'

మందస: దేవుడి పేరిట మందస ప్రభుత్వ జూనియర్ కళాశాలను చిన జీయరుస్వామి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కె.మోహనరావు ఆరోపించారు. కళాశాలను శుక్రవారం సందర్శించి మాట్లాడుతూ మందస జమీందారులు వారి ఆస్తిలో కొంత భాగం కళాశాలకు ఇచ్చారని, దీన్ని కాజేసేందుకు జీయరుస్వామి కోర్టు నోటీసులు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయం ముందున్న భూములు సాగు చేస్తున్న పేద రైతులకు నోటీసులివ్వడం అన్యాయమన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

విద్యార్థులు, నిరుద్యోగ యువతీయువకుల కోసం అన్ని రకాల పోటీ పుస్తకాలు, పురాణ, ఇతిహాసాలు, బొమ్మల కథలు తదితర వేల పుస్తకాల నిలయం గ్రంథాలయం. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఇచ్ఛాపురంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖా గ్రంథాలయాల్లో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

➤ ఇచ్ఛాపురం పుస్తక భాండాగారం జిల్లాలో పురాతన గ్రంథాలయాల్లో ఒకటి. ఇక్కడ రామాయణ, భారత, భాగవత గ్రంథాలు, మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తల జీవిత విశేషాలు తదితర అంశాలతో కూడిన పుస్తకాలున్నాయి. నిరుద్యోగులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలు కూడా అన్ని రకాల ప్రచురణ కర్తలవి ఇక్కడ లభ్యం. ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసే యువతకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విలువైన 200కు పైగా పోటీ పరీక్షల పుస్తకాలు సమకూర్చారు.

➤ ఈ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు వినియోగించుకుని, ఇప్పటి వరకు ఇచ్ఛాపురంలో 22 మంది ఉద్యోగాలు పొందడం విశేషం. వివిధ సందర్భాలను పురస్కరించుకుని విజ్ఞాన పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో ప్రత్యేక విజ్ఞాన శిబిరాలు ఏర్పాటు చేసి ఆటలు, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు.

విజ్ఞాన భాండాగారం..
యువతకు ప్రోత్సాహ కేంద్రం

ఇక్కడే చదివి.. ఉద్యోగం సాధించా

ఇచ్ఛాపురం శాఖాగ్రంథాలయంలో నిత్యం విజ్ఞాన, పోటీపరీక్షల పుస్తకాలు చదివేవాడిని. అవసరమైన అన్ని రకాల పుస్తకాలు తెప్పిస్తున్నారు. వాటితో డీఎస్సీ పరీక్ష రాసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొందా. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే, మంచి భవిష్యత్తు ఉంటుంది.
– మధు, ఉపాధ్యాయుడు, ఇచ్ఛాపురం

కథలు చదువుతున్న పిల్లలు

Government of Andhra Pradesh
Endowments Department
E-PROCUREMENT TENDER NOTICE
2nd CALL

Reconstruction of Mandapam to Sri Chakraperumalla Swamy Temple at Bejjiputtuga (V), Kaviti (M), Srikakulam District. NIT No. P/COE/986/2025, Dt. 18.08.2025. For further details log onto website https://tender.apeprocurement.gov.in For further details contact Ph. 8897518275.

TRUSTEE
Sri Chakraperumalla Swamy Temple,
Bejjiputtuga (V), Kaviti (M), Srikakulam District.

పోటీ పరీక్షలకు సోంపేటలో కోచింగ్ & ఫ్రీ హాస్టల్

▪ ఇంటర్, B.Tech, ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థులకు రైల్వే, డిఫెన్స్, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (SSC) ఇతర కేంద్ర మరియు రాష్ట్రస్థాయి ఉద్యోగ పరీక్షలకు సోంపేటలోని నర్గీత కాంపిటేటివ్ క్లాసెస్ నందు జాబ్ వచ్చే వరకు కోచింగ్ ఇవ్వడంతో పాటు సిలబస్ పూర్తయ్యే వరకు ఉచిత హాస్టల్ వసతి, భోజన సదుపాయాలు ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ సంగీత గారు తెలిపారు.

▪ పదో తరగతి అర్హతతోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించేలా SSC-GD కానిస్టేబుల్, SSC-MTS పరీక్షలకు అభ్యర్థులను సన్నద్ధం చేయడం జరుగుతుంది. ఇటీవలే విడుదలైన RRB-NTPC ఉద్యోగాలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు.

▪ AP DSC, నవోదయ విద్యాలయాలు మరియు కేంద్రీయ విద్యాలయాలు (NVS & KVS) విడుదల చేసిన 15000 ఉద్యోగాలకు కూడా కోచింగ్ బ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి.

▪ సబ్జెక్టులో నిష్ణాతులైన అధ్యాపకులచే కోచింగ్, డైలీ టెస్ట్‌లు, మోడల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తూ ఉచిత హాస్టల్, గ్రౌండ్ ప్రాక్టీస్ ఇవ్వనున్నట్లు నర్గీత సంస్థ డైరెక్టర్ తెలిపారు.

ఈ బ్యాచులకు అడ్మిషన్లు **నవంబర్ 22,23,24 తేదీలలో** ఇవ్వబడును.

అడ్మిషన్లకు సంప్రదించండి: 9938583230

గురుకుల పాఠశాలల పరిశీలన

కంచిలి, మందస: కంచిలి, మందస బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలను ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ పీఎంజే బాబు, డైరెక్టర్ శ్రీరాములు, కార్యనిర్వహణ అధికారి సునీల్, జిల్లా గురుకుల పాఠశాలల సామాన్య అధికారిని యశోదలక్ష్మి పరిశీలించారు. శుక్రవారం కంచిలి గురుకుల పాఠశాలను సందర్శించి పిన్సిపల్ శ్రీనివాస్‌ను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఉద్దానం సుజల స్రవంతి ప్రాజెక్ట్ ద్వారా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, విద్యుత్తు, నీటి సరఫరా పనులు పరిశీలించారు.

క్విజ్ విజేతలకు అభినందన.. కవిటి గ్రామీణం: పలాస సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో బార్లపుట్టుగ పాఠశాల విద్యార్థులు నాలుగో స్థానంలో నిలిచారు. ఈ మేరకు విజేతలు యు.నందు, ఎం.లిఖిత, టి.సాహితి, టి.కౌశిక్ యాదవ్‌లను ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామ పెద్దలు శుక్రవారం అభినందించారు.

సేవలతోనే గుర్తింపు

ఉపాధ్యాయులకు వారు చేసిన సేవలే గుర్తింపుని స్తాయని మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు, రత్తకన్న ప్రధానోపాధ్యాయుడు డి.దేవరాజు అన్నారు. తేలుకుంచి మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు బి.గోవిందరావు, ఉపాధ్యాయులు శివుడు, రాజ్యలక్ష్మి, సాయిరాం, రమణలను పాఠశాల సిబ్బంది శుక్రవారం సత్కరించారు. ఎంపీటీసీ సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కొత్త రైల్వేస్టేషన్‌కు ప్రతిపాదనలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం పాత కొజ్జిరియా(గుడ్డిపద్ర) వద్ద కొత్త రైల్వేస్టేషన్ నిర్మాణం చేసి పాసింజర్ రైళ్లు నిలుపదలకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళో తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఒడిశా ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన్ సామంతరాయ్‌ల సిఫార్సు మేరకు పాత కొజ్జిరియా వద్ద ఈస్ట్‌కోస్ట్ రైల్వే అధికారులు కొత్త స్టేషన్ పాసింజర్ హాల్టు, ప్లాట్‌ఫాం నిర్మాణానికి ప్రతిపాదనలు చేయగా.. ఖుర్దా డివిజన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ అజయ్ కుమార్, ఏఈ మహంతి అంచనాలు వేశారు. దీంతో ఆంధ్రా, ఒడిశా సరిహద్దు గ్రామాలకు రైలు సౌకర్యం కలుగుతుందని శ్రీనివాస్ రౌళో తెలిపారు. సర్పంచి నీలవేణి, పద్మనాభం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

వజ్రపుకొత్తూరు గ్రామీణం: గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని తహసీల్దార్ సీతారామయ్య అన్నారు. హైదరాబాద్‌కు చెందిన రిలైబుల్ ట్రస్ట్ సభ్యులు స్థానిక అభ్యుదయ సేవాసమితి నేతృత్వంలో దేవునల్తాడలో ఉద్దానం ప్రాంతాలకు చెందిన 400 మంది కిడ్నీ బాధితులు, పేదలకు రూ.6 లక్షల విలువైన నిత్యావసర సరకుల కిట్లు, చీరలు, దుప్పట్లు శుక్రవారం పంపిణీ చేశారు.

జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: విద్యార్థులంతా జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు గంగమ్మ, లత కోరారు. కాశీబుగ్గ సాయికాలనీ, తాళభద్ర పాఠశాలల్లో శుక్రవారం కిశోర వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

వంతెన దాటే వరకు.. వణుకే

హిరమండలంలోని ఎంఎల్‌పురం కాలనీ సమీపంలోని జర్జంగి, పిండ్రువాడ రహదారిలో వంతెనర కుడి ప్రధాన కాలువ వంతెన దాటాలంటే ప్రజలు వణుకుతున్నారు. వారధి శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోనని భయాందోళన చెందుతున్నారు. కొత్త వంతెన నిర్మించాలని కోరుతున్నారు. గొట్టాబ్యారేజీ సబ్‌డివిజన్ డీఈఈ బి.సావిత్రి మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదించామని, నిధులు మంజూరైతే సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

ఘనంగా సత్యసాయి వ్రతాలు

సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా స్థానిక బొడ్డవలస సత్యసాయి పెద్దమందిరంలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. సత్యసాయి మందిరం కన్వీనరు వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వ్రతాలు చేపట్టారు.
– న్యూస్‌టుడే, నరసన్నపేట

సాధన చేసి.. ప్రతిభ చూపి..

టెక్కలి సమీపంలోని ఆల్మాజెన్ పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చదువుతో పాటు ఇతర అంశాల్లోనూ పట్టు సాధించాలని పాఠశాల ప్రిన్సిపల్ శోభ మిశ్రో సూచించారు. పోటీల్లో పదో తరగతి విద్యార్థులు పి.యశ్వంత్, ఆర్.హేమశ్రీ, టి.కార్తిక్ వరుస మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

చి(చె)త్తశుద్ధి కరవు..!

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, సారవకోట, జలుమూరు

● కేంద్రాల్లో కానరాని సంపద సృష్టి
● గ్రామాల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి చెత్త నుంచి సంపద సృష్టించాలన్న ఉద్దేశంతో అప్పటి తెదేపా ప్రభుత్వం పంచాయతీ కేంద్రాల్లో చెత్త నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆతర్వాత వచ్చిన వైకాపా సర్కారు వీటిని గాలికి వదిలేయడంతో అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో ఎక్కడికక్కడే చెత్త దర్శనమిస్తోంది.

★ నరసన్నపేట మండలంలో సంపద కేంద్రాలు పలు పంచాయతీల్లో ఉన్నప్పటికీ నిర్వహణ లోపంతో సేకరించిన చెత్తను రహదారులు, చెరువు కట్టల వద్ద నిల్వ చేస్తున్నారు. దీంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. లుకలాం, కంబకాయ తదితర పంచాయతీల్లో నిర్మాణాలు పూర్తి కాలేదు. ఉర్లాంలో స్థలం లేక నిర్మించకపోవడంతో సేకరించిన చెత్త గ్రామానికి ఆనుకుని ఉన్న రక్షిత నీటి పథకం ట్యాంకు దగ్గర పడేసి నిప్పుతో కాల్చడంతో వచ్చే పొగతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు.

వాండ్రాయిలో నిరుపయోగంగా సంపద కేంద్రం

★ సారవకోట మండల కేంద్రంతోపాటు చిన్నగుజ్జువాడల్లో స్థానికులు రహదారి పక్కనే చెత్త వేస్తుండటంతో రాకపోకలు సాగించే వారికి సైతం అవస్థలు తప్పడం లేదు. అలుదు, బుడితి, గొర్రిబంద గ్రామాల్లో సేకరించిన చెత్తను కుప్పలుగా వేసి నిప్పు పెడుతున్నారు.

★ జలుమూరు మండలంలో శ్రీముఖలింగం, అల్లాడ, కూర్మనాథపురం, తలతరియ లింగాలపాడు తదితర గ్రామాల్లో రహదారులపైనే చెత్త పడేస్తున్నారు. పోలాకి మండలంలో ఇదే పరిస్థితి నెలకుంది.

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలాలు	పంచాయతీలు	కేంద్రాలు	లేనివి
నరసన్నపేట	34	30	04
సారవకోట	35	28	07
జలుమూరు	40	33	07
పోలాకి	31	21	10

కార్యదర్శులను ఆదేశించాం..: రహదారిపై చెత్తను నిల్వచేయొద్దని కార్యదర్శులకు ఇప్పటికే ఆదేశించాం. చెత్తను తరలించే చర్యలు చేపడతాం. చెత్త సంపద కేంద్రాలు లేని పంచాయతీలను గుర్తించి అధికారులకు నివేదిస్తాం.
- నరసన్నపేట, జలుమూరు, సారవకోట, ఈవోపీఆర్డీలు, ఏ.రమేష్, ఎల్.అప్పన్న, పి.ఉమామహేశ్వరరావు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

?: **సమస్య:** పీఎన్‌కాలనీలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.
- మద్ది కృష్ణారావు, స్థానికుడు

● **సమాధానం:** ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.
- చింతాడ సన్యాసి, ఈవో, కోటబొమ్మాళి
– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

మల్లన్న హుండీ ఆదాయం రూ.45,01,628

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : కార్తికమాసం సందర్భంగా ఈఏడాది రావివలసలోని ఎండల మల్లికార్జునస్వామి శివక్షేత్రం ఆదాయం పెరిగినట్లు దేవాదాయశాఖ ఈవో గురునాథరావు తెలిపారు. నెల రోజులపాటు టికెట్ల అమ్మకం, హుండీలు, ప్రసాద విక్రయం, ఇతర ఆదాయం మొత్తం కలిపి రూ. 45,01,628 సమకూరిందన్నారు. గతేడాది రూ. 30,30,042 ఆదాయం రాగా ఈ ఏడు అదనంగా రూ. 14,71,586 పెరిగినట్లు పేర్కొన్నారు.

సాంకేతిక విద్యపై అవగాహన అవసరం

విద్యార్థులు సాంకేతిక విద్య పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ప్రిన్సిపల్ పైల జగన్మోహనరావు అన్నారు. శుక్రవారం పాతపట్నంలోని కిరణ్మయి జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రభా పాటవ పోటీలను నిర్వహించారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు అన్న అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో బి.సాయి చరణ్(ద్వితీయ హెచ్‌ఈసీ), జి.సాజన్యశ్రీ (ద్వితీయ బైపీసీ), కె.మమ్నిత(ప్రథమ బైపీసీ) వరుస మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపల్, అధ్యాపకులు జి.రమేష్, ఎస్.రవి, బి.కృష్ణారావు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు.
– న్యూస్‌టుడే, పాతపట్నం

అంగన్‌వాడీ కేంద్రాల విలీనం ఆపాలి

హిరమండలం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేసే ప్రక్రియ ఆపాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రసాద్ అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం సభ్యులతో కలిసి హిరమండలంలో వారు మాట్లాడారు. సీఐటీయూ నాయకుడు తేజేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

గోడప్రతులు ప్రదర్శిస్తున్న అంగన్‌వాడీ, కార్మిక సంఘాల నాయకులు

అప్రమత్తతతోనే నేరాల కట్టడి

అవగాహన కల్పిస్తున్న సీఐ చింతాడ ప్రసాద్, ఎస్సై వెంకటేశ్

కొత్తూరు, న్యూస్‌టుడే: అప్రమత్తతతోనే సైబర్ నేరాల కట్టడి సాధ్యపడుతుందని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్, ఎస్‌ఐ వెంకటేశ్ అన్నారు. మండలంలోని గూనభద్ర గ్రామంలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను వివిధ అంశాలపై అప్రమత్తం చేశారు. సర్పంచి వాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చర్మ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోండి

నరసన్నపేట, న్యూస్‌టుడే: చర్మ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విశాఖపట్నానికి చెందిన ప్రముఖ చర్మవ్యాధి నిపుణుడు ఆషా షేక్ అన్నారు. స్థానిక ఇందిరానగర్‌లో పద్మావతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలోని ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో చర్మ వ్యాధులపై అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గా ప్రసాద్, వైద్యాధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజీయే సత్వర మార్గం

పాతపట్నం, న్యూస్‌టుడే: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు రాజీ సరైన మార్గం అని పాతపట్నం సివిల్ కోర్టు జడ్జి ఎం.రోషిణి అన్నారు. వచ్చేనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం పాతపట్నంలో పోలీస్, ఎక్సైజ్ అధికారులతో సమీక్షించారు.

జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షిస్తున్న జడ్జి రోషిణి

వృథా పట్టదా..?

కొత్తపేట- కోటబొమ్మాళి రహదారిపై గత కొన్ని రోజులుగా తాగునీరు లీకేజీ అవుతోంది. కొత్తమ్మతల్లి ఆలయం సమీపంలో రోజూ ఇలా నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని గ్రామీణ నీటిసరఫరా విభాగం జేఈ గౌతమి పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

భారీ లారీల రాకపోకలతో ఇక్కట్లు

వాణిజ్య కేంద్రమైన కొత్తూరు మీదుగా భారీ గ్రానైట్ లారీలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో అధిక బరువుతో వెళ్లే వాహనాల కారణంగా రోడ్లు ఛిద్రమవుతున్నాయని, కల్వర్టులు కుంగిపోతున్నాయని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి వాటిని నియంత్రించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎస్సై వెంకటేశ్ వద్ద ప్రస్తావించగా భారీ వాహనాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

నిర్మించి రెండేళ్లు..

ఎల్ఎన్‌పేట మండలం ఎంబరాం రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు పూర్తయి రెండేళ్లు కావొస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో పాత సచివాలయంలోని ఇరుకు గదిలో ఉద్యోగులు, సిబ్బంది విధులు నిర్వహించాల్సి దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై ఏవో కిరణ్‌వాణి వద్ద ప్రస్తావించగా ఇంజినీరింగ్ అధికారులు ఇంకా అప్పగించలేదని పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ట్యాపులు అమర్చండి..

పాతపట్నం మేజరు పంచాయతీ పరిధిలోని అచ్యుతాపురం మహేంద్రనగర్‌లో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్ల కిందట ఆయా వీధుల్లో తాగునీటి సరఫరా చేసేందుకు పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసి ట్యాపులు అమర్చకపోవడంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

విద్యుత్తు తీగలతో ప్రమాదం

హిరమండలం మండలంలోని కల్లట గ్రామం సమీపంలో పంట పొలాల్లో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నాయి. వరి పంటను వాహనాలపై తెచ్చే సమయంలో తీగలు తగిలి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై హిరమండలం విద్యుత్తు ఉపకేంద్రం ఇన్‌ఛార్జి ఏఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, హిరమండలం

భూ సమస్య పరిష్కరించాలని వినతి

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట మండలం చిన్నకిట్టాలపాడు పంచాయతీ పొప్పంగి గ్రామకంఠంలో నెలకొన్న భూ సమస్యను పరిష్కరించి, గృహాలు నిర్మించుకోవడానికి వీలు కల్పించాలని కోరుతూ స్థానిక గిరిజనులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి వినతిపత్రం సమర్పించారు. కత్తిరివానిపేటలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు సారవకోట పీఏసీఎస్ అధ్యక్షుడు సురవరపు తిరుపతిరావు తెలిపారు.

విజేతలకు బహుమతులు

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యా బోధన జరగాలని ఎంపీపీ దొర సావిత్రమ్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.చక్రపతి అన్నారు. పాతపట్నం మండలం లాబర గ్రామీణ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.
–న్యూస్‌టుడే, పాతపట్నం

వేరుశనగలో యాజమాన్య పద్ధతిపై సూచన

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి): చిట్టివలసలో రైతులకు వేరుశనగపంటపై ఎరువులు, కలుపు నివారణ యాజమాన్య పద్ధతులను కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్.కిరణ్‌కుమార్ వివరించారు. అపరాలు, వేరుశనగ, మొక్కజొన్న పంటలపై టెక్కలి సహాయసంచాలకుడు జగన్‌మోహన్‌రావు పలు సూచనలు చేశారు. శ్రీకాకుళం, కోటబొమ్మాళి ఏవోలు సురేష్, గోవిందరావు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జరిమానా

టెక్కలి పట్టణం: మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరి నిందితులకు టెక్కలి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ యు.మాధురి శుక్రవారం చెరో రూ. 10 వేలు జరిమానా విధించినట్లు టెక్కలి సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. జీడిపేటకు చెందిన పసుపురెడ్డి నరేష్, పెద్దసానకు చెందిన అట్టాడ నాగరాజు మద్యం తాగి బండి నడిపిన కేసులో పట్టుబడగా కోర్టులో హాజరుపరిచామన్నారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

నరసన్నపేట,న్యూస్‌టుడే: గతంలో మాదిరిగా నియోజకవర్గ స్థాయిలోనే సబ్జెక్టు టీచర్ల సమావేశాలు నిర్వహించాలని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి బి.కేశవరావు కోరారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నరసన్నపేట, పెద్దపేట, కరగాం, కంబకాయ తదితర గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు.

గురుకులాల్లో వసతులపై ప్రత్యేక దృష్టి

టెక్కలి పట్టణం(నందిగాం), న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఏపీ విద్యాసంక్షేమ మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ పీఎంజే బాబు తెలిపారు. నందిగాంలోని గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి నాబార్డు నిధులతో నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. జిల్లా కోఆర్డినేటర్ వై.యశోదలక్ష్మి, డీఈ శ్రీనివాస్, ప్రిన్సిపల్ మంజుల ఉన్నారు.

నైపుణ్యాలతోనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

మెళియాపుట్టి: విద్యార్థి దశ నుంచే వ్యక్తిత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ మిశ్ర, ఉపాధ్యాయులు అన్నారు. నడసంద్ర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మానవ, కృత్రిమ మేధాల మధ్య వ్యత్యాసాలను వివరించారు.

తెదేపా నేత మృతికి సంతాపం

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట పట్టణానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు త్రిపురాన వెంకటరావు (70) శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, మాజీ సర్పంచి పుచ్చల విశ్వేశ్వరరావు, తెదేపా నాయకులు సంతాపం వ్యక్తంచేశారు.

ఒత్తిడిలేని విద్యాబోధన జరగాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థులకు ఒత్తిడి లేని బోధన జరగాలని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో అధ్యాపకులకు ఒత్తిడిలేని విద్యాబోధనపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ శాంతి కుమార్, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యమ నాయకుడికి నివాళి

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని నౌతళ గ్రామానికి చెందిన ఆదివాసీ ఉద్యమ నాయకుడు జన్ని దండాసి ఈ నెల 10న మృతిచెందారు. ఆయన మృతికి నివాళిగా గ్రామంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి, జలుమూరు తహసీల్దార్ జన్ని రామారావు, హిరమండలం ఉపతహసీల్దార్ ప్రసాద్ పాల్గొని నివాళులర్పించారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

పోలాకి, న్యూస్‌టుడే: మండలంలోని కింజరాపు వానిపేట ప్రాథమిక పాఠశాల అదనపు భవనానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శంకుస్థాపన చేశారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన, కళింగ కార్పొరేషన్ అధ్యక్షుడు కృష్ణన్నాయుడు, సర్పంచి సుమంగళి, ఎంపీడీవో రవికుమార్, తహసీల్దార్ శ్రీనివాసరావు, సమగ్రశిక్ష ఇంజినీరింగ్ అధికారి రమానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎదురు చూపులు

– న్యూస్‌టుడే, పాతపట్నం

విద్యార్థుల్లో సేవా భావం కల్పించేదుకు, భావితరాల వారికి ఆదర్శంగా నిలిచేందుకు ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ క్రాఫ్స్) ఎంతగానో దోహదపడుతుంది. అలాంటి ఎన్‌సీసీ యూనిట్ పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లేకపోవడంతో విద్యార్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. తమ ఉత్తమ భవిష్యత్తుకు మార్గం చూపేలా యూనిట్‌ను కళాశాలకు కేటాయించాలని కోరుతున్నారు.

◆ పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ఏర్పాటై సుమారు పదేళ్ల అవుతోంది. కేవలం ఆర్ట్స్ గ్రూపులతో ప్రారంభమైన కళాశాలలో నేడు ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మేథ్స్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్ వంటి గ్రూపులతో గ్రామీణ, వెనకబడిన విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తోంది. సుమారు 465 మంది బాలబాలికలు ఉన్న ఈ కళాశాలకు అన్ని రకాల వసతులు ఉన్నాయి. దీనికి తోడు భవిష్యత్తుకు ఉత్తమ బాటలో నడిపించేందుకు ఎన్‌సీసీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తే మరింత మేలు చేకూరుతుందని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థులు

◆ ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదించిన ఫలితం లేకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. ప్రధానంగా డిగ్రీలో ఎన్‌సీసీ చేస్తున్న విద్యార్థులు ఉన్నత విద్యలో మెరిట్‌ను పొందవచ్చు. ఉద్యోగ అవకాశాలు సాధించడంలో కూడా గుర్తింపు ఉంటున్న నేపథ్యంలో ఎన్‌సీసీ ప్రాధాన్యతను గుర్తిస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు శాతం కూడా మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

ఉన్నతాధికారులకు నివేదించాం..: ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎన్‌సీసీ అవసరం. కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు ఎన్‌సీసీ కోరుతున్న సమయంలో పలుమార్లు ఉన్నతాధికారులకు నివేదించాం. మంజూరు చేస్తే స్థానిక విద్యార్థులకు మేలు చేకూరుతుంది.
- కొండాల చక్రపతి, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాతపట్నం

శుభ్రతతోనే పల్లె ప్రగతి

పోలాకి: సంతలక్ష్మీపురంలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు, మెళియాపుట్టి, కోటబొమ్మాళి, పోలాకి, సారవకోట, హిరమండలం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్లెల్లో పరిశుభ్రత, పచ్చదనం కల్పించడమే గ్రీన్ అంబాసిడర్ల కర్తవ్యం కావాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా మండలస్థాయిలో హరితరాయబారులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించి, సంపద కేంద్రాల్లో వేర్వేరుగా ఉంచాలన్నారు. పంచాయతీకి ఆదాయం సమకూర్చేలా చర్యలు చేపట్టాలన్న అంశంపై వివరించారు. మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పోలాకి, హిరమండలం, జలుమూరు, న్యూస్‌టుడే: పోలాకి మండలం వెదుళ్లవలస పీఏసీఎస్ వద్ద శుక్రవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి పి.చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు బైరి భాస్కరరావు, తహసీల్దార్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ★ ధాన్యం కొనుగోలుచేయడంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే తెలియజేయాలని ఏవో బి.సంధ్య అన్నారు. చొర్లంగి రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ★ జలుమూరు మండలం అల్లాడ పీఏసీఎస్ వద్ద అధ్యక్షుడు వెలమల చంద్రభూషణరావు, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

నాడు అధ్వానంగా.. నేడు అద్దంలా



టెక్కలిలో భవానీనగర్- అయ్యప్పనగర్ రహదారి గోర్జిగా ఉన్న ఈ ప్రాంతం ఆక్రమణలతో బక్కచిక్కిపోయింది. గత ప్రభుత్వ హయాంలో ఈ మార్గాన్ని అభివృద్ధి చేస్తామంటూ వైకాపా నేతల మాటలు తప్ప చేసిందేమీలేదు. ప్రస్తుతం మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో కొత్తరూపును సంతరించుకుంది. టెక్కలి పాతజాతీయ రహదారి- జాతీయ రహదారి బైపాస్‌లను అనుసంధానిస్తూ రూ. 2.20 కోట్లతో 40 అడుగుల వెడల్పుతో దీన్ని విస్తరించారు. శనివారం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

వైకాపా రాష్ట్ర కళింగ విభాగం అధ్యక్షుడిగా నియామకం

ఆరంగి మురళిని అభినందిస్తున్న మాజీ సీఎం జగన్, కృష్ణదాస్

నరసన్నపేట, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర కళింగ విభాగం అధ్యక్షుడిగా నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం తాడేపల్లిలో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆయనకు నియామక పత్రం అందజేసి అభినందించారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

పరిసరాల శుభ్రత సమష్టి బాధ్యత

శ్రీకాకుళం గ్రామీణం: పరిసరాల శుభ్రత సమష్టి బాధ్యతని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అలికాంలో శుక్రవారం నిర్వహించిన 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్'లో పాల్గొన్నారు. అనంతరం బైరివానిపేటలో నైరా కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి సుధాకర్, జోగినాయుడు, ఎంపీడీవో ప్రకాష్ ఉన్నారు.

భళా బాల..

ఆమదాలవలస పట్టణం మెట్టక్కివలస పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' పై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో ఎన్.చిద్విలాస్ (10వ తరగతి), డి.చరణ్ జిత్ (7వ తరగతి), రాజేశ్వరి బెహర (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు వడ్డాది గోపికృష్ణ, ఉపాధ్యాయులు ఎం.శ్యామలరావు, టి.గౌరీశ్వరరావు, జె.రాజారావు, వి.శ్రీధర్, కర్నెని జనార్దనరావు, తమ్మినేని సూర్యనారాయణ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

ఈనాడు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని వికాస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులు ఎం.స్నేహ, బి.దేవవర్షిణి, వి.లాస్యప్రియ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. విద్యార్థులకు డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ నిర్మల బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

పరిశ్రమ ఏర్పాటుతో భూగర్భజలాలు అడుగంటుతాయి

పంచాయతీ కార్యదర్శితో చర్చిస్తున్న గ్రామస్థులు

రణస్థలం, న్యూస్‌టుడే: నగరపాలెం సమీపంలో ఏర్పాటు చేస్తున్న బెవరేజ్ పానీయాల పరిశ్రమ ఏర్పాటును రద్దు చేయాలని పీజీఆర్ఎస్‌కు ఈనెల 17న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి జీవన్ పరిశ్రమకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. గ్రామానికి చెందిన పెద్దలతో మాట్లాడి, వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. పానీయాల పరిశ్రమ అయినందున భూగర్భ జలాలు అడుగంటుతాయని, వ్యవసాయ బోర్లు పనిచేయవని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి పంపుతామని కార్యదర్శి తెలిపారు.

తెరపై ఈనాడు

● మారుతి: మఫ్టీ పోలీస్ ● కిన్నెర : పాంచ్ మినార్ ● కీర్తన: కాంత ● కీర్తిక: ది గర్ల్‌ఫ్రెండ్ ● ఎస్‌వీసీ(రామలక్ష్మణ): ప్రేమంటే ● సూర్యమహల్: రాజు వెడ్స్ రాంబాయి ● సన్‌మ్యాక్స్ : 12ఏ రైల్వే కాలనీ ● సరస్వతి : సిసు– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

గతుకుల దారిలో అవస్థల ప్రయాణం

న్యూస్‌టుడే, గార

గత వైకాపా పాలకులు చూపిన వివక్ష కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు గోతులతో అధ్వానంగా తయారయ్యాయి. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గోతుల్లో నీరు చేరడంతో వాటిని దాటేందుకు ప్రజలు సాహసం చేయాల్సి వస్తోంది.

ఛిద్రమైన ఎస్.మత్స్యలేశం రహదారి

మామూలు రోజుల్లో వాహనాలు వెళ్లేటప్పుడు దూళి కమ్ముకొని పాదచారులు నడిచేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

● సీఎస్పీ రహదారి నుంచి కొత్తూరు-సైరిగాం వరకు సుమారు కిలోమీటరున్నర రహదారి అడుగుకో గుంత ఏర్పడి ప్రయాణానికి ఏమాత్రం అనువుగా లేదు. శ్రీకూర్మం నుంచి ఎస్.మత్స్యలేశం వెళ్లే దారి పూర్తిగా ఛిద్రమైంది. దీంతో ఒళ్లు హూనమవుతోందని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు.

● ఈ విషయమై పీఆర్ఏఈ మహంతి వద్ద ప్రస్తావించగా శ్రీకూర్మం-మత్స్యలేశం, కొత్తూరు-సైరిగాం రహదారులు అభివృద్ధికి రూ.1.4 కోట్లతో పంపిన ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో ఉందన్నారు. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో తొలగిన అడ్డంకులు

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు గ్రామ కంఠంలోని 163 సర్వే నంబరులోని సుమారు 64.48 ఎకరాలను ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో 22 సి నుంచి తొలగించడంతో రిజిస్ట్రేషన్‌కు అడ్డంకులు తొలగాయని తెదేపా పట్టణ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగనాయకులు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 'గత ఆరేళ్లుగా ప్రజలు, వ్యాపారులు చేతిలో భూములు, స్థలాలున్నా 22సీలో చేర్చడంతో విక్రయించే స్థితిలో లేక ఇబ్బందులు పడ్డారు. ఈ సర్వే నంబరులోని భూమి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో గ్రామస్థులు అవస్థలు పడ్డారు. గతంలో బాధితులు వైకాపా ప్రభుత్వ నాయకులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యను ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవతో సమస్య పరిష్కారమైంది' అని అన్నారు. రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ క్రీడపై మక్కువ పెరుగుతోంది

మాట్లాడుతున్న ఎన్‌వైకే డీడీ వెంకట్ ఉజ్వల్

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా విద్యార్థులు సాఫ్ట్‌బాల్ క్రీడపై మక్కువ పెంచుకుంటున్నారని నెహ్రూ యువ కేంద్రం డీడీ వెంకట్ ఉజ్వల్ అన్నారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సాఫ్ట్‌బాల్ దినోత్సవాన్ని శ్రీకాకుళం ఎస్‌జీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సూర శ్రీనివాసరావు, కన్వీనర్ వెంకటరమణ, పాఠశాల క్రీడల కార్యదర్శి బి.వి.రమణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: పట్టణంలోని పారిశ్రామిక వాడలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం.

- రమేష్, స్థానికుడు..

● దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

?: కల్లాల్లో ధాన్యాన్ని నిల్వ చేశాం. త్వరలో అల్పపీడనం ప్రభావం ఉండే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని, తక్షణమే కొనుగోలు ప్రారంభించేలా చూడాలి.

- శ్రీకూర్మం గ్రామస్థులు

● ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాం. అన్నదాతలకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. - డి.పద్మావతి, ఏవో, గార – న్యూస్‌టుడే, గార

ప్రకటన

నేను అనగా ఎడ్ల చక్రవర్తి, తండ్రి లేటు రామకృష్ణ చాణిక్య టవర్స్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం నివాసిని. తే.20.11.2025ది అనగా గురువారం ఉదయం 9.00 గం॥ల సమయంలో నేను శ్రీకాకుళంలో నుండి ఆమదాలవలస వచ్చుటకు గాను బస్సు ఎక్కి ఆమదాలవలస మెయిన్ రోడ్ వద్ద చూడగా నా యొక్క డాక్యుమెంట్ నెం.8745/2025 విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్-డి, పెందుర్తి మండలం, సౌభాగ్యరాయపురం రెవిన్యూ గ్రామం, ఆరోగ్య నగర్ కాలనీ, సర్వే నెం.38, ప్లాట్ నెం.15-A, విస్తీర్ణం 200 చదరపు గజాలు (167.226 Sq. మీటర్లు) గల ఇండ్ల ఖాళీ స్థలం యొక్క లింక్ డాక్యుమెంట్ నెం.1599/2006 ఒరిజినల్ మార్గమధ్యలో పోయినది. కావున, సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియపరచగలరు.

సెల్ నెం: 90147 15397

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
OS: 1/2020
BETWEEN:
Hanumanthu Krishna Rao.. ....Plaintiff/వాది
AND
Bharatam Kantha Rao and others ... Dependents/ప్రతివాదులు
To
D5 : Shivani properties Killipalam Panchayat, Srikakulam town, Srikakulam district rep. by its Managing Partner, Perla Ramesh son of gunnaraju aged 54 years R/at Door No: 8-7-7 Perlavari Street, Srikakulam town and District.... 5th Dependant.

NOTICE

పై నెంబర్లో Plaintiff/వాది Specific performance of Agreement of Sale దావా దాఖలు చేయగా సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది : 04.12.2025 నాటికి వాయిదా అయి ఉన్నది. కావున ఇందు విషయమై మీకు గల ఆక్షేపణలు పై తేదీన పైకోర్టులో ఉదయం 10:30 గంటలకు స్వయంగా గానీ లాయరు గారి ద్వారా గా గాని హాజరై తెలియపరచుకొనవలెను లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షయందు Ex parte తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శిష్టు రమేష్, పిటిషనర్ తరపు న్యాయవాది
ఫ్లాట్ నెం.103, శ్రీ అపార్ట్‌మెంట్, సానా వీధి, శ్రీకాకుళం
సెల్ : 9391391212, 8121612012

ఎక్కడి చెత్త అక్కడే

గార మండలం కళింగపట్నం పంచాయతీ నగరాలపేటలో మురుగు కాలువల్లోని చెత్తను ఇటీవల తొలగించి, పక్కనే వేశారు. పది రోజులు గడుస్తున్నా వీటిని తరలించక పోవడంతో మరలా కాలువల్లోకి చేరుతున్న పరిస్థితి. సంబంధిత అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి చల్ల ప్రవీణ్‌కుమార్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

– న్యూస్‌టుడే, గార (కళింగపట్నం)

మొక్కల్లో విద్యుత్తు తీగలు

పొందూరు పట్టణంలో రామ్మోహనరావు నగర్ కాలనీలో వసతి గృహం పక్క వీధిలో ఉన్న విద్యుత్తు స్తంభం పైకి తీగ మొక్కలు అల్లుకున్నాయి. సరఫరా సమస్యలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ఇదేనా స్వచ్ఛత..?

పొందూరు మండలం కనిమెట్టలో సచివాలయ వెనకభాగంలో మురుగు నీరు నిల్వ ఉండిపోతుంది. సచివాలయం వద్ద పరిశుభ్రత ఇలాగుంటే ఇక గ్రామంలో పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మురుగు నిల్వతో దుర్వాసన భరించలేక పోతున్నామని వాపోతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి మురుగును తొలగించే చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

కదలని మురుగు..

ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీ బింగుపేటలో ఇళ్ల మధ్యలో మురుగునీరు నిత్యం ప్రవహిస్తూ నిల్వ ఉండిపోతోంది. దుర్వాసనతో పాటు దోమలు పేరుకుపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినా పరిష్కారం కావటం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కె.వేణుగోపాలరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

కారులో మంటలు

రణస్థలం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై వరిశాం కూడలి వద్ద విశాఖ వెళ్తున్న కారు ఉదయం 11 గంటల సమయంలో ఇంజిన్ వేడెక్కి ముందు భాగం కాలిపోయింది. కారులో డ్రైవరు ఒక్కరే ఉన్నారు. అప్రమత్తమై కారును నిలిపేయడంతో ప్రమాదం తప్పింది.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

రణస్థలం, న్యూస్‌టుడే: జేఆర్‌పురంలోని కళాశాలలు, ఉన్నత పాఠశాలల వద్ద ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలతో హల్‌చల్ చేస్తున్న వారిని శుక్రవారం పట్టుకొని పోలీస్‌స్టేషనులో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆకతాయి చేష్టలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

ప్రజాదర్బారుతో సమస్యల పరిష్కారం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ప్రజాదర్బారులో సమస్యలు పరిష్కారమవుతాయని తెదేపా పట్టణ అధ్యక్షులు సంపతిరావు మురళి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బారులో నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

వైద్యవిద్య ప్రైవేటుపరం తగదు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బలహీన వర్గాలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చిన వైద్య కళాశాలలను ప్రవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం తగదని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ అన్నారు. పొందూరు మండలంలో శుక్రవారం కోటిపల్లి, పెనుబర్తి, గోరింట తదితర గ్రామాలలో చేపట్టిన రచ్చబండ కార్యక్రమంలో వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు.

హామీలు తుంగలో తొక్కారు

గార (శ్రీకూర్మం): అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా పెట్టుబడి సాయంగా రూ.20వేలు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కిందని వైకాపా రైతు విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, గార ఎంపీపీ గొండు రఘురాం అన్నారు. శ్రీకూర్మం కూడలిలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదాత సుఖీభవ లెక్కల్లో మతలబు ఏంటో పాలకులు చెప్పాలని డిమాండ్ చేశారు.

సెల్‌టవరు నిర్మించొద్దు

రణస్థలం, న్యూస్‌టుడే: జేఆర్‌పురం వెంకటేశ్వర కాలనీలో జనావాసాల మధ్య ఏర్పాటు చేస్తున్న సెల్‌టవరు వేరే చోటుకు మార్చాలని కాలనీ వాసులు శుక్రవారం ఉప తహసీల్దారు డి.మూర్తికి వినతిపత్రం అందించారు. జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని తక్షణమే మార్చాలని కోరారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: యువత ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని నెహ్రూ యువ కేంద్రం డీడీ వెంకట్ ఉజ్వల్ అన్నారు. జిల్లా ఉపాధి కల్పన కేంద్రం ఆధ్వర్యంలో ఎన్‌వైకే కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 125 మంది అభ్యర్థులు పాల్గొనగా... రెండు సంస్థల్లో 31 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంసీసీ అధికారులు, సిక్కోల్ సోలార్ ఎనర్జీ సర్వీసెస్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

విద్యావంతులకు అవకాశమివ్వాలని డిమాండ్

రణస్థలం, న్యూస్‌టుడే: ఏపీ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా దళిత విద్యావేత్తకు అవకాశం కల్పించాలంటూ ఎచ్చెర్ల నియోజకవర్గ తెదేపా ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల ప్రకటించిన సభ్యుల పేర్లలో నియోజకవర్గానికి చెందిన ఆదినారాయణ పేరు ఉందని ఆయనను తొలగించి విద్యావంతులకు అవకాశమివ్వాలని కోరారు. పార్టీకి రాజీనామా చేసిన వ్యక్తికి పదవి ఎలా కట్టబెడతారని వారు ప్రశ్నించారు. నియోజకవర్గ, మండల అధ్యక్షులు సవరయ్య, వెంకటరమణ, సంతోష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ వేదిక

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ వేదికగా నిలుస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళంలోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

లావేరు, న్యూస్‌టుడే: లావేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి బేస్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ టి.స్వర్ణలత తెలిపారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు సాయికుమార్, నిఖిల్, మనోజ్, గుణశేఖర్, పవన్, అప్పన్న ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు యు.మనోజ్, ఎస్.సాయి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

అగ్నిప్రమాదం

బూర్జ: పెద్దపేట వద్ద శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎకరా చెరకు పంట కాలినట్లు పాలకొండ అగ్నిమాపక ఎస్సై సర్వేశ్వరరావు తెలిపారు. పక్క పొలంలో వరి పంట వ్యర్థాలకు పెట్టిన నిప్పు గాలుల ప్రభావంతో చెరకు పంటకు వ్యాపించింది. ఆస్తి నష్టం సుమారు రూ.లక్షన్నర ఉంటుందని అంచనా.

భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యం ఉండాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థులు భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యం ఏర్పరచుకుని ముందుకు వెళ్లాలని ఎస్ఎస్ఆర్ డిగ్రీ, పీజీ, బీ.ఈడీ కళాశాలల డైరెక్టర్ ప్రతాప్ అన్నారు. శుక్రవారం కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగత వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాల్లో స్థిర పడాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులంతా కలిసి వేసిన నృత్యాలు ఉర్రూతలూగించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

లక్ష దీపారాధన: సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం నగరం బ్యాంకర్స్ కాలనీ సాయి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష దీపారాధన నిర్వహించారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాల ప్రారంభం

శ్రీకాకుళం సాంస్కృతికం: నగరంలోని పలు దేవాలయాల్లో శుక్రవారం సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. గుడివీధిలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అర్చకులు పెంట కిరణ్, శ్రీనివాస శర్మ పాల్గొన్నారు. ఈనెల 27 తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పాతశ్రీకాకుళం నక్కవీధి ఉమాజఠలేశ్వరాలయంలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మహేష్ తెలిపారు.

భద్రమహంకాళి విగ్రహ పునఃప్రతిష్ఠ

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని ఇల్లీసుపురంలో భద్రమహంకాళి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దర్మపురి గౌరీ శంకరశాస్త్రి బృందం ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో శాసన సభ్యుడు గొండు శంకర్, సంతోష్, ప్రతినిధులు పాల్గొన్నారు.

(c) eenadu

కృతికా.. క్షమించమ్మా..!

- అనారోగ్య సమస్యల బారిన బిడ్డ
- తట్టుకోలేక చిన్నారి సహా తల్లి ఆత్మహత్య

ఆ పాపకేం తెలుసు..
అనారోగ్య రక్కసి
తనని ఆవహించిందని..
ఎంతో కాలం బతకనని..
అన్నీ తెలిసిన తల్లి
బాధతో కుంగిపోతోందని..
చిట్టి తల్లిని తలచుకొని..
కొన్ని రోజులుగా తిండి..
నిద్రకు దూరమైందని..

ఎప్పటిలాగే
తల్లి భుజాన ఎత్తుకుంటే..
ఆ బిడ్డ బోసినవ్వులు
చిందించింది.
అర్ధరాత్రి చీకట్లో వెళ్తుంటే
అయోమయంగా చూసింది..
గుండెల నిండా బాధతో
అమ్మ అడుగులు వేస్తుంటే..
చిన్నారి మాత్రం గర్వంగా
చూస్తూ ముందుకెళ్తోంది..

కానీ ఒక్కసారిగా..
కృతికా క్షమించమ్మా
అంటూ తల్లి మాట
వినిపించింది..
చల్లని నీటిలో మునిగి
వణికిపోయింది..
క్షణాల్లోనే ఊపిరాడక
ఉక్కిరిబిక్కిరైంది..
అమ్మా.. అమ్మా అంటూ..
తల్లితో పాటు ప్రాణాలు
వదిలేసింది..

ఆదిలక్ష్మి

ఈ హృదయ విదారక ఘటన చౌడేపల్లి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి. వెంగళపల్లెకు చెందిన నరసింహులు కుమార్తె ఆదిలక్ష్మి(37) సోమల మండలం ఆవులపల్లె సచివాలయంలో ఏఎన్ఎంగా చేసేవారు. మూడేళ్ల క్రితం మదనపల్లె ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గాజులవారిపల్లె గ్రామస్థుడు గంగధార్‌తో వివాహమైంది. వీరికి తొమ్మిది నెలల క్రితం కృతిక జన్మించింది. పుట్టుకతోనే చిన్నారికి అనారోగ్య సమస్యలు తలెత్తాయి. నరాల బలహీనత, బరువు పెరగకపోవడంతో పలు ఆసుపత్రులకు తల్లిదండ్రులు తీసుకెళ్లారు. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో తల్లి ఆదిలక్ష్మి నిత్యం మదనపడుతూ మనస్తాపానికి గురైంది. గురువారం రాత్రి బిడ్డతో కలిసి గ్రామ సమీపంలోని చెక్‌డ్యామ్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆదిలక్ష్మి మూడ్రోజులుగా చెక్‌డ్యామ్ వైపు వెళ్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఎందుకు వెళ్తుందో తెలియక ఎవరూ పట్టించుకోలేదు.
– న్యూస్‌టుడే, చౌడేపల్లి

అప్లికేషన్ డెవలపర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ కేంద్రంలో అప్లికేషన్ డెవలపర్ శిక్షణకు ఈ నెల 28వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ చంద్రమౌళి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. వివరాలకు 63009 54441 నంబరులో సంప్రదించాలని సూచించారు.

శ్రీవారి సన్నిధిలో రాష్ట్రపతి ముర్ము

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అధికారులు, అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు రాష్ట్రపతికి శ్రీవారి చిత్రపటాన్ని అందించారు. – ఈనాడు, తిరుపతి

జిల్లాలో సిట్ ప్రకంపనలు

వైకాపా హయాంలోని కుంభకోణాలతో దెబ్బతిన్న ప్రతిష్ఠ

తిరుమలలోని సీసీ కెమెరా కేంద్రాన్ని పరిశీలించడానికి వస్తున్న సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యనార్ (పాత చిత్రం)

ఈనాడు–తిరుపతి: ఆధ్యాత్మిక క్షేత్రాలతో ప్రశాంతంగా కనిపించే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక పలు వివాదాలు తలెత్తాయి. జగన్ బాబాయి వైవీ సుబ్బారెడ్డి తితిదే ఛైర్మన్‌గా ఉన్న సమయంలో తిరుమల లడ్డూ, ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరా అయింది. పరకామణిలో చోరీ చేసిన రవికుమార్ అనే వ్యక్తిని దాతగా చూపి అతని ఆస్తులు తితిదేకు రాయించి కేసు రాజీ చేసిన వ్యవహారం వివాదాస్పదమైంది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణంలోనూ వైకాపా నేతలు మిథున్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మోహిత్‌రెడ్డి ప్రమేయం ఉందని తేలడంతో జిల్లా ప్రతిష్ఠ మంటగలిసింది.

పరకామణిలో దొంగ దొరికినా వదిలేసి..

భక్తులు స్వామికి సమర్పించే కానుకలను పరకామణిలో లెక్కిస్తుంటారు. ఈ విధులు నిర్వర్తించే ఉద్యోగి రవికుమార్ రూ.72 వేల విలువైన విదేశీ కరెన్సీని 2023 ఏప్రిల్ 29న దొంగిలించారు. నాటి ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సెప్టెంబరు 9న అనూహ్యంగా ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తే కేసు ఉపసంహరించుకోవడం చర్చనీయాంశమైంది. దొంగను వదిలేసి రూ.14 కోట్ల విలువైన అతని ఆస్తులను తితిదేకు రాసిచ్చారని బోర్డులో తీర్మానం చేశారు. సిట్ విచారిస్తున్న ఈ కేసులో ఈ నెల 6న అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మాజీ ఏవీఎస్వో 13న హత్యకు గురయ్యారని ప్రాథమికంగా నిర్ధారించారు.

కల్తీ నెయ్యితో తలవంపులు

వైకాపా చేతికి పాలనా పగ్గాలు వచ్చిన తర్వాత వైవీ సుబ్బారెడ్డిని తితిదే ఛైర్మన్‌గా నియమించారు. 2019కు ముందు కఠినతరంగా ఉన్న నెయ్యి టెండర్ నిబంధనలను సరళతరం చేశారు. దీంతో అనామక కంపెనీలూ తిరుమలకు నెయ్యి సరఫరా చేయవచ్చని భావించాయి. ఉత్తరాఖండ్‌లోని భోలేబాబా ఓరోగానిక్ డెయిరీ ఇలానే ప్రవేశించింది. 2022 ఆగస్టులోనే మూడు డెయిరీలు కల్తీ నెయ్యి తితిదేకు పంపిస్తున్నాయని తేలినా వాటిని వైవీ సుబ్బారెడ్డి పక్కన పెట్టలేదు. ఐదేళ్లలో రూ.251.53 కోట్ల విలువైన 68 లక్షల కిలోల నకిలీ నెయ్యి భోలేబాబా సంస్థ తిరుమలకు సరఫరా చేసింది. ఇందులో ఇద్దరు తితిదే ఉద్యోగులకూ ప్రమేయం ఉందని విచారణలో తేలింది. ఈ అంశంతో రాష్ట్రానికి తలవంపులు వచ్చినట్టయింది.

మద్యం విధానానికి రూపకల్పన ఇక్కడే..

జగన్ హయాంలో మద్యం పాలసీని జిల్లాకే చెందిన వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి, ఆ పార్టీలోని మరో కీలక నేత విజయసాయిరెడ్డి, మరికొందరు రూపొందించినట్లు సిట్ విచారణలో స్పష్టమైంది. అడిగిన కమీషన్ చెల్లించేందుకు అంగీకరించిన కంపెనీలకే ఎంపీ మిథున్‌రెడ్డి ఆర్డర్లు ఇచ్చారని నిగ్గు తేల్చారు. నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ఆయన తన గుప్పిట్లోకి తీసుకున్నారని విచారణలో వెల్లడైంది. మద్యం ముడుపులతో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన కుటుంబసభ్యులు కొనుగోలు చేసిన రూ.63.72 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేశారు. వైకాపా హయాంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకే చెందిన నారాయణస్వామి ఉండటం గమనార్హం.

అల్పపీడనంతో అప్రమత్తం

కంట్రోల్ రూంల ఏర్పాటు

గూడూరు గ్రామీణం: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం దృష్ట్యా ముందస్తుగా గూడూరు డివిజన్‌లోని సబ్ కలెక్టర్ కార్యాలయంతో పాటు మిగిలిన 8 మండల రెవెన్యూ కార్యాలయాల్లో శుక్రవారం కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గూడూరు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 25 వరకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు.

కేంద్రం	ఫోన్ నంబరు
గూడూరు సబ్ కలెక్టరేట్	08624-252807
తహసీల్దార్ ఆఫీస్	08624-299155
చిల్లకూరు	08624-299029
కోట	9701227914
వాకాడు	08624-221024
చిట్టమూరు	9666091789
బాలాయపల్లి	7036005230
డక్కిలి	9963474104
వెంకటగిరి	08625-295044

కమలమ్మ మైసూర్‌పాకా.. మజాకా

కమలమ్మ మైసూరుపాకు పేరు వినగానే నోరూరిపోతుంది. రాజుల కాలం నుంచి ఈ మైసూరుపాకుకు ఎనలేని ఖ్యాతి. కమలమ్మ అనే మహిళ తొలుత ఈ మైసూరుపాకును తయారు చేయడంతో నేటికీ ఆమె పేరుతోనే విక్రయాలు సాగుతున్నాయి. వెంకటగిరి పోలేరమ్మ ఆలయం సమీపంలో వందల సంవత్సరాల కిందట ఆమె ఈ తీపి పదార్థం తయారు చేసి విక్రయించేవారు. ప్రముఖులు మొదలు కొని, విదేశాల్లోని వారు సైతం ప్రత్యేకంగా తయారు చేయించుకొని తీసుకెళ్తుంటారు. ప్రధానంగా జీడిపప్పు, చక్కెరను మెత్తగా చేసి, నెయ్యి పోసి సన్నటి మంటపై ఈ ప్రక్రియ చేస్తారు. జీడిపప్పుతో తయారు చేయడం వల్ల అద్భుతమైన రుచి వస్తోంది. – న్యూస్‌టుడే, వెంకటగిరి

అభయంకరి

తిరుచానూరు, న్యూస్‌టుడే: అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి గజవాహన సేవ వైభవంగా జరిగింది. అమ్మవారు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన గజవాహనంపై ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తీసుకొచ్చిన లక్ష్మీ కాసు లహారాన్ని ధరించి తిరువీధుల్లో ధగధగలాడారు. ఉదయం పల్లకీ వాహనంపై అమ్మవారు మోహినీ రూపంలో దర్శనమిచ్చారు. మధ్యాహ్నం అమ్మవారికి స్నపన తిరుమంజనం జరిగింది. వసంతోత్సవం నేత్రపర్వంగా సాగింది.

నేటి సేవలు
శనివారం ఉదయం 8.00 గంటలకు: సర్వభూపాల వాహనం
సాయంత్రం 4.20: స్వర్ణ రథోత్సవం
రాత్రి 7.00: గరుడ వాహనసేవ

అవసరాలు గుర్తించి.. ఆత్మస్థైర్యం పెంపొందించి

జిల్లాలో ఏడు ఆటిజం కేంద్రాల ఏర్పాటు

భవిత కేంద్రంలో చిన్నారికి ఫిజియోథెరపీ అందిస్తున్న వైద్యులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు అండగా నిలుస్తూ.. వారిలో భావ వ్యక్తీకరణ, సామాజిక నైపుణ్యాలు పెంపొందించడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. చిన్నారులకు తగిన చికిత్స, తర్ఫీదు అందించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. జిల్లాలో ఏడు కేంద్రాలను అధికారులు గుర్తించారు. వాటిలో తిరుపతి మంగళం, పుత్తూరు, శ్రీకాళహస్తి, పిచ్చాటూరు, తడ, గూడూరు, వెంకటగిరి ప్రాంతాల్లోని పీఎంశ్రీ పాఠశాలల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

ఒక్కో కేంద్రానికి రూ.27 లక్షలు

ఒక్కో కేంద్రం నిర్వహణ, భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.27 లక్షలు మంజూరు చేసింది. భవనాలు లేని చోట కొత్తవి నిర్మిస్తారు. ప్రస్తుతం ఉన్న భవిత కేంద్రాల్లోనే ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

కౌన్సెలింగ్ ఇలా..

కేంద్రానికి వచ్చే ఆటిజం విద్యార్థులకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, సైకాలజీ నిపుణులతో ప్రత్యేక బోధన ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. ఇందుకు ఇద్దరు ప్రత్యేక ఉపాధ్యాయులతో (ఐఈఆర్‌టీ) పాటు సైకాలజిస్టు, ఫిజియో, స్పీచ్ థెరపిస్టులను నియమిస్తారు.

జిల్లాలో భవిత కేంద్రాలు– 34 | విభిన్న ప్రతిభావంతులు– 3850 | ఆటిజం బాధిత విద్యార్థులు– 85

కాంబోడియాలో శిక్షణ.. ఇక్కడ భక్షణ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పంథాలు ఎంచుకుంటూ అమాయకులను మోసం చేస్తూనే ఉన్నారు. రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. కాంబోడియాలో శిక్షణ తీసుకొని.. ఇక్కడ వల విసురుతున్నారు. మ్యూల్ ఖాతాల్లోకి దోచిన సొమ్ము మళ్లించి తప్పించుకుంటున్నారు.

అలాంటి వారిపైనే దృష్టి

విశ్రాంత ఉద్యోగులు, పిల్లలు విదేశాల్లో ఉన్న వారిపైనే సైబర్ నేరగాళ్లు దృష్టి పెడుతున్నారు. కాంబోడియాలో శిక్షణ పొంది వచ్చిన వారు దేశంలోని వివిధ శాఖల నుంచి ఇలాంటి వారి వివరాలు, ఆర్థిక స్థితిని తెలుసుకొని వల విసురుతున్నారు. వారి ఖాతాల నుంచి మ్యూల్ ఖాతాలకు జమ చేసి.. అక్కడ నుంచి ఆన్‌లైన్ గేమింగ్ ఆటలో గెలిచిన వారికి ఈ డబ్బును జమ చేస్తున్నారు. ఆన్‌లైన్ గేమింగ్ డిపాజిట్ సొమ్మును సైబర్ నేరగాళ్లు చైనా నుంచి దర్జాగా తీసుకుంటున్నారు.



పాటించాల్సిన జాగ్రత్తలు
- రిజిస్టర్ కాని సంస్థల్లో పెట్టుబడులు పెట్టకూడదు.
- డిజిటల్ అరెస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండవు
- చరవాణులు, టెలిగ్రామ్‌లో వచ్చే లింకులు, ఏపీకే ఫైళ్లు ఓపెన్ చేయవద్దు.
- పొరపాటున మీ వ్యక్తిగత సమాచారంతో లింకును ఓపెన్ చేస్తే వెంటనే ఇంటర్నెట్‌ను ఆఫ్ చేయాలి.
- లింకుల ద్వారా వస్తువులు కొనుగోలు చేయకూడదు.

ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు
సైబర్ టోల్ ఫ్రీ: 1930
అత్యవసర నంబరు: 112
వాట్సప్: 80999 99977

2025లో నమోదైన సైబర్ నేరాలు
- కేసులు: 160
- ఫ్రీజ్ చేసిన సొమ్ము: రూ.2.74 కోట్లు
- అరెస్టైన వారు: 39 మంది

ఉద్యోగం పేరుతో వల

కాల్ సెంటర్‌లో ఉద్యోగం, మంచి జీతం అని తెలుగు యువతకు ఎర వేసి కాంబోడియా దేశానికి రప్పిస్తున్నారు. వారితోనే తెలుగు ప్రజలను బుట్టలో వేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన కోటిబాబు ఇలాగే శిక్షణ తీసుకొని తిరిగొచ్చారు. గుర్తు తెలియని, చనిపోయిన వారి (మ్యూల్ ఖాతాలు) పేరిట కరెంటు ఖాతాలు తెరిచి.. ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కాంబోడియాలో నేరగాళ్లకు కొట్టేసిన సొమ్మును పంపిస్తున్నారు. ప్రతి లావాదేవీపై కమిషన్ తీసుకుంటున్నట్లు ఇటీవల తిరుపతి పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆరు నెలల కిందట విశాఖకు చెందిన ఓ వ్యక్తి కాంబోడియా నుంచి విజయవాడకు వచ్చి.. తమ్ముడు, వారి స్నేహితులతో కలిసి తిరుపతికి చెందిన ఓ ఉపాధ్యాయుడిని డిజిటల్ అరెస్టు పేరిట బెదిరించి రూ.కోట్లు కాజేశారు. తరువాత కీలక నిందితుడు మినహా అతడి సోదరులు అరెస్టయ్యారు.

చూసొద్దాం చంద్రగిరి కోట

విజయనగర రాజుల పరిపాలనలో నాలుగో రాజధానిగా చంద్రగిరి రాయలవారికోట విరాజిల్లింది. అప్పట్లో శ్రీకృష్ణదేవ రాయలు తిరుమల శ్రీవారి సందర్శనార్థం రాయలవారి కోటను విడిది చేసుకుంటూ శ్రీవారి మెట్టుమార్గంలో ఏడు పర్యాయాలు నడచివెళ్లి మొక్కులు తీర్చుకున్నారని చరిత్ర చెబుతోంది. ఈ కోటను 1640లో నిర్మించారు. అర్ధ చంద్రాకారంలో కొండ అడుగు భాగంలో దీన్ని నిర్మించడంతో చంద్రగిరి దుర్గం అని పిలిచేవారు. దీన్ని మరింత అభివృద్ధి చేస్తే తిరుమలకు వచ్చే భక్తులకు మరో సందర్శన ప్రాంతంగా మిగులుతుంది. 2018 జూన్‌లో రాజమహల్ దర్బార్ హాల్‌పై పిడుగుపడటంతో అద్భుత రూపవాణి మూగబోయింది. దీనికి మరమ్మతులు చేయాలి. – న్యూస్‌టుడే, చంద్రగిరి

ఈ-నారీ.. లెక్కల్లో ఆరితేరి

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది.. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఇతర రుణాలు మంజూరు చేసి ఆర్థిక తోడ్పాటునందిస్తోంది.. ఈ క్రమంలో సంఘాల లెక్కలను సరి చూసేందుకు ఈ-నారీ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది.. ఎంపికైన మహిళలకు బ్యాంకింగ్, రికార్డుల నిర్వహణ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు. గ్రామాల్లో వెలుగు సంఘాలను ఇకపై ఈ-నారీగా ఎంపికైన వారు పర్యవేక్షిస్తారు. ● పది సంఘాలకు ఒకరిని ఎంపిక చేసి గౌరవ వేతనం ఇవ్వనున్నారు. పది సంఘాల బాధ్యతలు నిర్వర్తిస్తారు. ● సభ్యులు పొదుపు చేసేలా, రుణ వాయిదాలు సక్రమంగా చెల్లించడం, రికార్డులు నిర్వహిస్తారు. ఈ నారీగా ఎంపిక కావాలంటే పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

- జిల్లాలో మండలాలు : 33
- గ్రామైక్య సంఘాలు : 1,279
- పొదుపు సంఘాలు: 33,072
- సభ్యులు : 3,23,577
- ఈ నారీల నియామక లక్ష్యం: 3307

సర్వదర్శనానికి 10 గంటలు



తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. గురువారం శ్రీవారిని 66,839 మంది దర్శించుకున్నారు. రూ.4.61 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

104FM Tirupati — 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సంకల్ప్ దీక్షబూనుదాం

ఇంటర్‌లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యం

ప్రత్యేక తరగతుల్లో చంద్రగిరి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రతివిద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యంగా.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 'సంకల్ప్' దీక్ష చేపట్టారు. అందుకు తగ్గట్లుగా అధ్యాపకులు అధిక సమయం వెచ్చించి శ్రమిస్తున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. అన్ని కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వందరోజుల కార్యాచరణను పక్కాగా అమలుచేస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే సిలబస్ దాదాపుగా పూర్తిచేశారు. ప్రైవేట్ కళాశాలల్లోనూ వందశాతం ఉత్తీర్ణత సాధించేలా సూచనలు చేస్తున్నామని, సంకల్ప్‌తో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఆర్ఐవో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

- అధ్యాపకులు ప్రతి రోజూ సాయంత్రం కళాశాల ముగిసిన తర్వాత గంట నుంచి రెండుగంటల పాటు విద్యార్థులకు పునశ్చరణ, సందేహాల నివృత్తి, మంచి మార్కులు సాధించేందుకు ఎలా చదవాలో అవగాహన కల్పిస్తున్నారు.
- నిత్యం స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులు ఎందులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ప్రగతి సాధించేలా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు.
- విద్యార్థులను ఏ, బీ, సీ, డీ విభాగాలుగా విభజించి చివరి రెండు గ్రేడుల్లో ఉన్నవారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

● జిల్లాలోని కళాశాలలు : ప్రభుత్వ 76, ప్రైవేటు 184 ● విద్యార్థులు ప్రథమ 30,704, ద్వితీయ 33,620

పురాతన బావికి పూర్వకళ

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి శుక్రవారపు తోటలో ఉన్న వందల ఏళ్ల నాటి బావి ఇది. ఆ రోజుల్లో అమ్మవారి అభిషేకానికి, భక్తులకు ఇచ్చే తీర్థంగా ఈ నీటినే ఉపయోగించే వారు. తరువాత బావి ఎండిపోవడంతో.. కొన్నాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. పునర్నిర్మాణం చేపట్టి పూర్వ వైభవం తీసుకొచ్చారు. ఇప్పుడు 365 రోజులూ నిండుకుండలా ఉంటుంది. అమ్మవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో బావికి రంగులు వేయడంతో కొత్త కళ సంతరించుకుంది. శుక్రవారపు తోటలో మొక్కలకు ఈ నీటినే వినియోగిస్తున్నారు. – ఈనాడు, తిరుపతి

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాల కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాల కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', మాల కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబర్ 2025, శనివారం) రేపు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

మేనకూరు పారిశ్రామికవాడ అభివృద్ధికి

ప్రణాళికలేవీ

కనీస వసతులు కరవు

మేనకూరు పంచాయతీలో ఆక్రమణకు గురైన ప్రాంతంలో అపరిశుభ్రత

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మేనకూరు పంచాయతీ పరిధిలోని సెజ్‌లో కంపెనీల నుంచి ఏడాదికి రూ.50 లక్షలు వరకు పన్ను రూపంలో రాబడి వస్తోంది. ఇందులో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది, వాటర్ వర్క్స్, వాహనాల నిర్వహణ, ఇతర సిబ్బందికి నెలకు రూ.2 లక్షలకు పైనే చెల్లిస్తున్నారు. ఈ నగదును అవసరమైన పనులకు వినియోగించాల్సి ఉంది. ఏపీఐఐసీ అధికారులు వసూలు చేసే పన్నులో 8 శాతం లైబ్రరీ సెస్సుకు కేటాయించి, మిగిలిన 92 శాతంలో సగం పంచాయతీకి, మరో సగం ఏపీఐఐసీకి చెందుతోంది. పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్యం పడకేసింది.

ప్రభుత్వ భవనాలకు స్థలాల కొరత

ఇక్కడ నైపుణ్య కేంద్రాలు, ఆసుపత్రులు, పోలీసు స్టేషన్ వంటి వసతుల కల్పనకు ప్రభుత్వ భూముల కొరత ఏర్పడింది. మేనకూరు నుంచి వెంకటగిరి వెళ్లే ర.భ. రహదారి పక్కన సెజ్ ప్రహరీ ఆనుకొని ఉండే 12 ఎకరాల భూములను గుత్తేదారుల అవసరాలకు కేటాయించారు.

మేనకూరు పరిసర గ్రామాల్లో శ్మశాన వాటికలకు భూమి కొరత ఉంది. కాలువల గట్లు ఇతర ఖాళీ స్థలాల్లో మృతదేహాలను పూడ్చుతున్నారు. శ్మశాన వాటికలు లేకుండా ఏపీఐఐసీ అధికారులు భూములను స్వాధీనం చేసుకున్నారు.

వివరాలిలా..

గ్రామ పంచాయతీ : మేనకూరు
జనాభా : 8 వేలు
ఇళ్లు : 2 వేలు
నజరా గ్రామాలు : వద్దిగుంట కండ్రిగ, కోనేటిరాజుపాళెం, ఎర్రపశెట్టికండ్రిగ, పాళెంపాడు, గిరిజన, ఎస్సీ, బీసీ కాలనీలు
రాబడి : రూ.50లక్షలు
కంపెనీలు : 50వరకూ
సేకరించిన భూములు : 4200 ఎకరాలు

ఆక్రమణల సంగతేంటి

పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ పక్కన గిరిజనుల కోసం గతంలో కేటాయించిన నాలుగు ఎకరాలకు పైగా ప్రభుత్వ స్థలాలను వైకాపా హయాంలో ఆక్రమించి ఇళ్లు కట్టి అద్దెలకు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం దీనిపై చర్యలు చేపట్టలేదు. రూ.కోట్లు విలువజేసే ప్రభుత్వ భూముల్లోని ఆక్రమణలను నేటికీ తొలగించలేదు. రెవెన్యూ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది. ఇక్కడి కంపెనీల అభివృద్ధి పేరుతో సాగునీటి చెరువులను ధ్వంసం చేసి మట్టి, గ్రావెల్, ఇసుక తరలిస్తున్నారు. పక్కనే మామిడికాలువలో మట్టి తరలింపులు, ఆక్రమణలతో దాని స్వరూపమే మారిపోయింది. రహదారులు, నివాసాలు, ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలుగా పేరుకుంటోంది. పంచాయతీ అభివృద్ధిపై ఎంపీడీవో సురేష్‌బాబుతో మాట్లాడగా గ్రామంలోని చెత్తతో సంపద తయారీ చేస్తున్నామని, తాగునీటి, రహదారుల వసతి కల్పిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రపతికి ఘనవీడ్కోలు

రాష్ట్రపతి ముర్ముకు కలంకారి చిత్రపటం అందజేస్తున్న హోంమంత్రి అనిత

రేణిగుంట, న్యూస్‌టుడే: భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రేణిగుంట విమానాశ్రయంలో ఘనవీడ్కోలు లభించింది. తిరుచానూరు, తిరుమల పర్యటన ముగించుకుని శుక్రవారం ఆమె రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్లారు. రాష్ట్రపతికి ప్రభుత్వం తరఫున హోంమంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డీఐజీ షిమోషి బాజ్‌పాయి, ఎస్పీ సుబ్బరాయుడు, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే ఎ.శ్రీనివాసులు తదితరులు వీడ్కోలు పలికారు.

శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి.. **తిరుమల, న్యూస్‌టుడే:** శ్రీవారిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం దర్శించుకున్నారు. ఉదయం బ్రేక్‌లో ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. **తిరుచానూరు, న్యూస్‌టుడే:** శ్రీపద్మావతీ అమ్మవారిని హోంమంత్రి అనిత, నందమూరి రామకృష్ణ దర్శించుకున్నారు.

'క్యూఎస్'లో వీఐటీకి 7వ ర్యాంకు

చెన్నై(వడపళని), న్యూస్‌టుడే: 'క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్'లో 2026 సంవత్సరానికి వేలూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీఐటీ)కి దేశవ్యాప్తంగా 7వ ర్యాంకు, అంతర్జాతీయంగా 352వ ర్యాంకు లభించింది. పర్యావరణ ప్రభావ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా 194వ స్థానంలో నిలిచి ప్రత్యేకత చాటుకుందని వర్సిటీ ప్రకటన విడుదల చేసింది. సస్టెయినబిలిటీని పరిగణనలోకి తీసుకుని ర్యాంకులను విడుదల చేసిందని వీఐటీ కులపతి డాక్టర్ జి.విశ్వనాథన్ పేర్కొన్నారు. సోషల్ ఇంపాక్ట్, గవర్నెన్స్, పర్యావరణ ప్రభావంలో వర్సిటీ అత్యంత ప్రతిభను కనబరుస్తోందని ఆయన అన్నారు. 2025లో అంతర్జాతీయ స్థాయిలో 396వ స్థానంలో ఉండగా 2026లో 352వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

డాడ్ పరిశోధన రాయబారిగా మరియప్పన్

నియామకపత్రం అందుకుంటున్న ప్రొఫెసర్ మరియప్పన్

ఏర్పేడు, న్యూస్‌టుడే: జర్మనీ అకడమిక్ ఎక్స్ఛేంజ్ సర్వీస్ (డీఏఏడీ) పరిశోధన రాయబారిగా తిరుపతి ఐఐటీలోని గణితం, గణాంకాల విభాగ ప్రొఫెసర్ పంచాక్షరి మరియప్పన్ రెండోసారి ఎంపికయ్యారు. ఇండో జర్మనీ విద్య, పరిశోధనల్లో సహకారం బలోపేతం, జర్మనీలో అవకాశాలపై విద్యార్థులు, ఆచార్యులకు మార్గనిర్దేశం చేశారు. అంతర్జాతీయ పరిశోధనపై చైతన్యం కల్పించడంతో దిల్లీలో డాడ్ సంస్థ ప్రతినిధులు నియామక పత్రం అందజేశారు.

సాంకేతిక శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి ఒప్పందం

ఒప్పంద పత్రాలు చూపుతున్న డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, ప్రతినిధులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో అధునాతన ఉత్పత్తుల తయారీకి అవసరమైన 4.0 సాంకేతిక నైపుణ్యాలు పెంచుకునేలా తిరుపతి ఐఐటీతో విశాఖపట్నంకు చెందిన సీఈఎంఎస్ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థ ప్రతినిధులు గురువారం తిరుపతి ఐఐటీలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. సంయుక్తంగా పనిచేసి సత్ఫలితాల సాధనకు కృషి చేస్తామని ఐఐటీ డైరెక్టర్ శుక్రవారం తెలిపారు.

అమ్మవారే దారి 'చూపు'

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం పల్లకీ సేవ జరిగింది. మోహిని అవతారంలో ఉన్న అమ్మవారిని నవజీవన్ అంధుల పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు దర్శించుకున్నారు. వీరిలో కొందరికి పాక్షికంగా, మరికొందరికి పూర్తిగా చూపులేదు. **-ఈనాడు, తిరుపతి**

ఈ అవ్వను పట్టించుకోరా..!

తమిళనాడులోని పాండియంబాకానికి చెందిన చందామరైను పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆటోలో తీసుకొచ్చి వదిలేశారు. ఆమె కాలికి పెద్ద గాయమై ఉండటంతో నడవలేని స్థితిలో ఉంది. ఆర్టీసీ డిపో మేనేజరు మహేంద్ర మానవతా దృక్పథంతో 108లో ఆమెను వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో చలి తీవ్రత అధికంగా ఆమెను అనాథ ఆశ్రమాల నిర్వాహకులు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
–న్యూస్‌టుడే, పుత్తూరు

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ రన్నరప్‌గా చిత్తూరు

బాలుర విభాగంలో రన్నర్స్‌గా నిలిచిన ఉమ్మడి చిత్తూరు జట్టు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతలుగా విశాఖపట్నం, అనంతపురం జిల్లా జట్లు నిలిచాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడగా చిత్తూరు జట్టు రన్నర్స్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. విజేతలకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈఓ లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు.

అండర్ 14 బాలికల ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టు..

ఈ సందర్భంగా అండర్-14 బాలికల ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు. వీరిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి గానవి, నిఖిల, మోక్షరెడ్డి, స్టాండ్‌బై అమీమా ఉన్నారు.

బేస్‌బాల్ పోటీలకు..

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్-14, 17 బేస్‌బాల్ పోటీలకు బాలబాలికల ఎంపిక కార్యక్రమం శుక్రవారం తిరుపతి అర్బన్ మండలం మంగళంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండు విభాగాలకు సంబంధించి ఒక్కో జట్టుకు 16 మందిని ఎంపిక చేశారు.

ఎంపికైన విద్యార్థులతో పీడీలు, నిర్వాహకులు

ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

మహిళా శక్తిని చాటి చెప్పాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: మహిళలు స్వయం శక్తితో ప్రగతి సాధిస్తూ సత్తా చాటాలని సీఎం చంద్రబాబు సతీమణి ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం శాంతిపురం మండలం నడింపల్లెలో ఏర్పాటు చేసిన మహిళలతో ముఖాముఖి సభలో ఆమె ప్రసంగించారు. కుప్పం నియోజకవర్గంలో మహిళల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వంతో పాటు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చేయూత అందిస్తున్నామని తెలిపారు.

ఆర్టీసీ బస్సులో ముచ్చటిస్తూ..

శివపురంలోని స్వగృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరణ అనంతరం.. ఆర్టీసీ బస్సులో తుమ్మిశి పెద్ద చెరువు వరకు ప్రయాణించిన భువనేశ్వరి మహిళలతో ముచ్చటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కుటుంబాల ఆర్థికాభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. గడ్డూరు వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, పీఎంకే ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురూ వెంటనే విధుల్లో చేరండి: డీఈవో

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎటువంటి సమాచారం మేరకు విధులకు గైర్హాజరవుతున్నారని, వారు వెంటనే విధులకు హాజరు కావాలని డీఈవో కేవీఎన్ కుమార్ శుక్రవారం తెలిపారు. లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఓజిలిలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.సుమన కుమారి, దొరవారిసత్రం మండలం కల్లూరులోని జడ్పీ ఉన్నత పాఠశాల గణితం ఉపాధ్యాయుడు ఎ.విశ్వనాథం, శ్రీకాళహస్తి మండలం కేవీమిట్ట ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.మధు విధులకు హాజరు కావాలని చెప్పారు.

EENADU Classifieds

BUILDING CONSTRUCTION

Hotel Building Plans Statutory Approvals Consultant Required for a high raise in 50 cents. Cont: 92824 05555

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఖాళీసైట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర:9703050098,7893233230.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి-కరకంబాడి-కడప NH సమీపంలో,తుడా అప్రూవ్డ్ ఓపెన్‌ప్లాట్ సేల్. శ్రీకర గార్డెన్స్, ప్లాట్ నెం. 54 (55x31 అ॥) తూర్పుముఖం, 40 Ftరోడ్. 97014 63029.

LEASE/ RENT

GENERAL

తిరుపతి, చెర్లోపల్లి వద్ద HP పెట్రోల్ బంక్ ఎదురుగా 45x55 కొలతలు గల గోడౌన్ అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 94400 78441, 97097 97972.

CONSULTANCY

GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

TO LET

తిరుపతి- జైనగర్‌లో బ్లిస్ హోటల్ వెనుక 60 అంకణముల 36x60 వేణి విశ్వవిహార్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ రెండు 2BHK బెడ్‌రూమ్స్ మిగిలిన 3 ఫ్లోర్‌లో విశాలమైన 23 అటాచ్ బాత్రూమ్స్‌తో రూమ్స్, పార్కింగ్‌తో హోమ్ స్టే, ఉమెన్స్ హాస్టల్‌కు తదితర వాటికి అద్దెకు కలదు. Cont: 99895 68666.

JOBS

SLN MARKETING Pvt. Ltd. Nagari Branch. Require Marketing Managers (6) (M/F) 15,000/- to 20,000/-. Cont: ✆ 95152 02700.

Gkey IT సొల్యూషన్ PVT Ltdలో పనిచేయుటకు Tele callers: 2No's కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ బేసిక్ కంప్యూటర్‌నాలెడ్జ్. లీలామహల్ సర్కిల్, తిరుపతి ✆9963830776

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ, తిరుపతి బ్రాంచ్ కొరకు. ✆ 98666 33988.

MGB బజాజ్ షోరూం తిరుపతి నందు టీంలీడర్స్ (M), వరదాయపాళెం, పుత్తూరు, నగరి నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M)-6, టెలికాలర్ (F)-3 కావలెను జీతం: 12K-15K. ✆ 9154993869, 9246777877.

ACCOUNTING

Wanted Showroom incharge/Accounts incharge, Retired Person for store Incharge for Harsha Car Accessories Tirupati, more then 4years Exp in managing team. send resume to: harshaaccessorieshr@gmail.com, WhatsApp: 7330775454.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శ్రమజీవుల కుటుంబాల్లో వెలుగులు

ఆర్థిక భరోసా కల్పిస్తూ చర్యలు

పుత్తూరులో వ్యర్థాలు తొలగిస్తున్న కార్మికులు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల చిరుద్యోగుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపింది.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చాలీచాలని వేతనాలతో కార్మికులు చాలా ఇబ్బందులు పడ్డారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని పలుమార్లు రోడ్డెక్కారు.. అయినా ప్రయోజనం లేకపోయింది.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వీరి సేవలు గుర్తించి వేతనాల పెంపుతో పాటు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేలా చర్యలు చేపట్టడం గమనార్హం.

వినతులు బుట్టదాఖలు..

2019లో అప్పటి వైకాపా ప్రభుత్వం కార్మికులను ఆప్కాస్ పరిధిలోకి చేర్చింది. వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరం చేసింది. పలు నిబంధనల కారణంగా ప్రభుత్వాలు అందించే ఆర్థిక ప్రయోజనాలు వీరి దూరమయ్యాయి.

ఇవీ ప్రయోజనాలు..

- కార్మికులు, చిరుద్యోగులు దురదృష్టవశాత్తూ చనిపోతే రూ.2 లక్షల సాయం అందుతుంది.
- వారి పిల్లలు చదువుకునేందుకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఇద్దరికి రూ.8 లక్షలు ఇవ్వనుంది.
- ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.20 లక్షల పరిహారం ఇస్తుంది.
- రూ.4లక్షల వరకు రుణ సాయం అందేలా చర్యలు తీసుకుంటారు.

ఒక్కో ఉద్యోగికి గతంలో రూ.15 వేలు జీతం ఇచ్చేవారు. ఇందులో మినహాయింపులు పోను రూ.13,074 మాత్రమే వచ్చేది. కొవిడ్ సమయంలో ప్రజారోగ్య కార్మికులకు అదనంగా రూ.6వేలు పెంచి ఇచ్చారు. తమకు వేతనాలు పెంచాలని సాంకేతిక, సాంకేతికేతర ఉద్యోగులు కోరినా నాటి ప్రభుత్వం వారి వినతులు బుట్టదాఖలు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక సాంకేతిక ఉద్యోగులకు ఈ ఏడాది ఆగస్టు నుంచి రూ.3 వేలు, సాంకేతికేతర ఉద్యోగులకు రూ.3500 వేతనం పెంచింది. యాక్సిస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకుని శూన్య ఖాతాలు ప్రారంభించింది. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకుంది. ఫలితంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 4,500 మందికి ప్రయోజనం చేకూరనుంది.

మాక్ అసెంబ్లీ పోటీలకు ఎనిమిది మంది

ఎంపికైన విద్యార్థులతో డీఈవో కేవీఎన్ కుమార్

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: అమరావతిలో ఈ నెల 26న జరగనున్న మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి జిల్లా నుంచి నియోజకవర్గాల వారీగా ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని శుక్రవారం డీఈవో కేవీఎన్ కుమార్ అభినందించారు. అల్లూరి చిన్మయిశ్రీ(చంద్రగిరి), పి.సాగర్ కుమార్(గూడూరు), ఎన్‌ఎంసీ మేరీ(సత్యవేడు), సామ హిమజ(శ్రీకాళహస్తి), కావలి పల్లవి (సూళ్లూరుపేట), బొబ్బిలి భావ్యశ్రీ(తిరుపతి), మేఘన(వెంకటగిరి), కె.వెంకట దినకర్(వెంకటగిరి) ఎంపికైన వారిలో ఉన్నారు.

నలుగురిపై పీడీ యాక్టు

ఈనాడు- తిరుపతి: జిల్లాలో గంజాయి, హత్యాయత్నం, చోరీ కేసుల్లో నిందితులైన నలుగురిపై పీడీ యాక్టు ప్రయోగిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన పరంధామయ్య (58)పై రెండో పట్టణ స్టేషన్‌లో గంజాయి కొనుగోలు, విక్రయం, తరలింపు, నిల్వకు సంబంధించి ఏడు కేసులు నమోదయ్యాయి. పదేపదే పట్టుబడినా వ్యవహారశైలి మార్చుకోకపోవడంతో పీడీ యాక్టు పెట్టారు. సూళ్లూరుపేట పట్టణానికి చెందిన ప్రసన్నకుమార్ (32)పై దొంగతనం, హత్యాయత్నం, గంజాయి కేసులు ఉండటంతో ఇతనిపైనా పీడీ యాక్టు ప్రయోగించారు. గూడూరు మండలం చవటపాళేనికి చెందిన షేక్ కాలేషా (31), గూడూరు అరుంధతిపాళెం గ్రామానికి చెందిన కనుపూరు శ్రీహరి (38)పైనా పలు కేసులు నమోదు కావడంతో పీడీ యాక్టు పెట్టారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

భాస్కర్ (పాతచిత్రం)

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి రాయల చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం వెలుగు చూసింది. స్థానికులు చెరువులో తేలియాడుతున్న మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. శవపరీక్షల నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. మృతుడు తిరుపతి కొర్లగుంట సమీపంలోని మారుతినగర్‌కు చెందిన భాస్కర్(45) గుర్తించారు. తిలక్ రోడ్డులోని ఓ మెడికల్ దుకాణంలో మెడిసిన్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య, కుమార్తె ఉన్నారు.

బెంగళూరు దోపిడీలో చిత్తపార అన్నదమ్ముళ్లు

- నగదుతో స్వగ్రామానికి వచ్చి పరారీ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: బెంగళూరు సౌత్ ఎండ్ కూడలిలో బుధవారం నగదు తీసుకెళ్తున్న ఓ బ్యాంకు వ్యాను నుంచి జరిగిన రూ.7.11 కోట్ల దోపిడీలో గుడిపాల మండలంలోని చిత్తపార గ్రామానికి చెందిన అన్నదమ్ముల పాత్ర వెలుగుచూసింది. ఈ ఘటనలో ఉన్న ఆరుగురిలో ఇద్దరిని ఈ గ్రామస్థులుగా నిర్ధారించి బెంగళూరు పోలీసులు శుక్రవారం సాయంత్రం చిత్తపారలో విచారించారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి రామదాసుకు రవి, రాకేష్ కుమారులు. వారు బెంగళూరులో స్థిరపడ్డారు. కొద్దికాలం క్రితం రామదాసు భార్య మృతి చెందడంతో స్వగ్రామానికి వచ్చేశారు. రవి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, అక్కడే విధుల నుంచి తొలగించిన ఓ కానిస్టేబుల్‌తో పరిచయం ఏర్పడింది. బ్యాంకు నగదు దోపిడీకి సలహా ఇవ్వడంతో రవి, అతడి తమ్ముడు రాకేష్.. దోపిడీకి పాల్పడినట్లు సమాచారం. కాజేసిన నగదు పెట్టెలను యూపీ రిజిస్ట్రేషన్ వాహనంలో స్వగ్రామానికి తెచ్చినట్లు కర్ణాటక పోలీసులు గుర్తించి ఇక్కడకు వచ్చారు. ఈ విషయం తెలియడంతో నిందితులు వాహనాన్ని వదిలేసి ఉడాయించినట్లు సమాచారం. తెచ్చిన నాలుగు నగదు పెట్టెల్లో రెండింటిని పగలగొట్టి నగదు తీసుకుని చిత్తపార నుంచి పల్లూరు వెళ్లే అటవీ మార్గంలోని కల్వర్టు వద్ద ఖాళీ పెట్టెలు పడేసి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి తండ్రి రామదాసును సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. చిత్తూరు వేలిముద్రల నిపుణులు, పోలీసు జాగిలం కార్లు వెళ్లిన మార్గాల్లో సోదాలు చేశారు.

సిగ్నల్ ఉండదనే..

భారీ దోపిడీకి పాల్పడిన నిందితులు చిత్తపార అటవీ ప్రాంతంలో సిగ్నళ్లు రావనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. చిత్తపార నుంచి వేలూరు, గుడియాత్తం, పలమనేరు, చిత్తూరుకు వెళ్లే మార్గాలు కలవడంతో పారిపోయేందుకు వీలుగా ఉంటుందని ఈ గ్రామాన్ని ఎంచుకున్నట్లు తెలిసింది. నిందితులు మరో వాహనంలో ఈ గ్రామం నుంచి వేలూరు వైపు వెళ్లినట్లు పోలీసులు సీసీపుటేజీ ఆధారంగా గుర్తించారు.

కూర్మానిపల్లిలో రూ.5 కోట్లు స్వాధీనం!

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: బెంగళూరు చోరీ కేసులో భాగంగా కర్ణాటక పోలీసులు కుప్పం మండలం కూర్మానిపల్లిలో శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన విశ్రాంత సైనికోద్యోగి నాగరాజు కుమారుడు నవీన్ ఇంట్లో భద్రపరిచిన రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

రేపు మలయాళస్వామి విగ్రహ ప్రతిష్ఠ

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: శ్రీవ్యాసాశ్రమం శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీతారామపురం గ్రామ పరిధి వెంకటగిరి కాలనీలో మహర్షి సద్గురు మలయాళ స్వామి కాంస్య విగ్రహాన్ని ఆదివారం ప్రతిష్ఠించనున్నట్లు శ్రీవ్యాసాశ్రమం పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

ఓబీసీ మహిళా రిజర్వేషన్ ప్రకటించాలి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా కులగణన చేసి ఓబీసీ మహిళా రిజర్వేషన్‌ను ప్రకటించి అమలు చేయాలని ఏపీ బీసీ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి (నగరం): దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మురళీనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో ఆ సేవా సమితి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. నాయకులు సుబేంద్ర, రవి, సుధాకర్, శ్రీనివాసులు, హేమకుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య: ఇస్కాన్ సమీపంలోని ఎస్టీ కాలనీ మీదుగా వెళ్లే కాలువ చెత్తమయంగా మారింది. దుర్వాసన వస్తోంది. దోమలు ఎక్కువయ్యాయి. **- బాలశంకర్, అన్నారావు కూడలి**

సమస్య: పద్మావతి పార్కు, పడమటి వైపు ప్రహరీ అనుకుని చెత్త కుప్ప ఎక్కువగా వేస్తున్నారు. వాటిని కుక్కలు, పశువులు చిందరవందర చేస్తున్నాయి. **- దిలీప్, బైరాగి పట్టెడ**

సమాధానం: కలువ శుభ్రం చేయిస్తాం. చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. **- యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక**

పాకాల, న్యూస్‌టుడే: సమస్య: కె.వడ్డేపల్లిలో వెలసిన శ్రీచెన్నకేశవస్వామి ఆలయానికి 54 ఎకరాల విలువైన భూములున్నాయి. దేవాదాయ శాఖ అధికారుల పట్టించుకోకపోవడంతో ఆ భూమిని కొందరు ఆక్రమించుకుని దుకాణాలు నిర్మించుకుని నడుపుతున్నారు. **-రమేష్, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి**

సమాధానం: రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-యువరాణి, ఆలయ కార్యనిర్వహణాధికారి**

విజేతలతో పాఠశాల ఇన్‌ఛార్జి శ్రీలత, ఉపాధ్యాయులు

సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకుని రాణించాలని రత్నం కిషోర్స్ హైస్కూల్ ప్రిన్సిపల్ టి.పురుషోత్తమరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శివజ్యోతి నగర్‌లోని పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు- ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. విజేతలుగా నిలిచిన ఎ.జ్యోషిత(ప్రథమ), ఎన్.ధాత్రిశ్రీ(ద్వితీయ), డి.హేతీశ్వర్(తృతీయ)కి పాఠశాల ఇన్‌ఛార్జి కె.శ్రీలతతో కలిసి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

అధికారుల్లేక.. పనులు జరగక

ఆర్‌ఐలు, వీఆర్వోల కొరత.. పౌర సేవలకు ఇబ్బందులు

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల కొరత పట్టి పీడిస్తోంది. కార్యాలయంలో సరిపడా అధికారులు లేకపోవడంతో పౌరసేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చదువు, ఉద్యోగం దరఖాస్తులకు కుల, ఆదాయం, ఆస్తుల రిజిస్ట్రేషన్ తదితర అవసరాలకు కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు అవసరం. వీటిని రెవెన్యూ శాఖ ద్వారా తహసీల్దార్ జారీ చేస్తారు. సాధారణంగా సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటేనే.. వాటిని పొందడానికి దరఖాస్తుదారులు నానా తంటాలు పడాల్సి ఉంటుంది. కానీ కార్యాలయంలో అధికారులే లేకపోతే దరఖాస్తుదారులు ఎదుర్కొనే అవస్థలు వర్ణనాతీతం. తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఈ పరిస్థితే నెలకొంది. క్షేత్రస్థాయిలో

పనిచేయాల్సిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్‌ఐ)లు, గ్రేడ్-2 వీఆర్వోలు లేకపోవడంతో పనిభారం మొత్తం తహసీల్దార్, ఉప తహసీల్దార్‌పై పడుతోంది.

ఇతరత్రా పనుల్లో నిమగ్నం

తహసీల్దార్ కార్యాలయంలో ఇద్దరు ఆర్‌ఐలు ఉండాల్సి ఉండగా ఒక ఆర్‌ఐను నియమించారు. ఆయన కూడా డిప్యుటేషన్‌పై చంద్రగిరి ఎమ్మెల్యే నాని వద్ద విధులు నిర్వహిస్తున్నారు. అలాగే 107 మంది వార్డు సచివాలయ గ్రేడ్- 2 వీఆర్వోలు ఉండగా, ప్రస్తుతం 85 మంది మాత్రమే ఉన్నారు. మిగిలినవారు నగరపాలిక, కలెక్టరేట్ కార్యాలయంలో డిప్యుటేషన్‌పై పనిచేస్తూ నిమగ్నమయ్యారు.

కుప్పలుగా అర్జీలు

కుల, ఆదాయం, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలకు సంబంధించిన దరఖాస్తులు ఒకరోజుకు 700-1000 వరకు వస్తుంటాయి. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి అధికారులు లేకపోవడంతో కార్యాలయంలో కుప్పలుగా పేరుకుపోతున్నాయి. తహసీల్దార్‌కు ప్రోటోకాల్ విధులు, ఉప తహసీల్దార్‌కు పైఆర్డర్లలో రెవెన్యూ కేసులు ఉన్నందున సకాలంలో జారీ చేయలేని పరిస్థితి. నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు అందక దరఖాస్తుల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, తిరుపతి ఆర్డీవో స్పందించి పౌర సేవలకు ఇబ్బందులు లేకుండా అధికారులను నియమించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: నగరపాలక పరిధిలోని మాల వ్యాజీ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అవస్థలపై శుక్రవారం 'ఈనాడు'లో 'మురికికూపంలోనే చదువులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన నగరపాలక కమిషనర్ మౌర్య శనివారం పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. రూ.9.90 లక్షల నిధులు మంజూరు చేశామని, పనులు కూడా ప్రారంభించినట్లు చెప్పారు. అంతకు ముందు అర్బన్ మండల విద్యాశాఖాధికారి బాలాజీ కూడా పాఠశాలను సందర్శించారు.

పాఠశాలను పరిశీలిస్తున్న కమిషనర్ మౌర్య

తారురోడ్డు నిర్మాణం

ఈనాడు, తిరుపతి: మొంథా తుపాను కారణంగా తనపల్లి క్రాస్ వద్ద రహదారి గుంతలమయమైన దుస్థితిపై అక్టోబరు 29న ఈనాడులో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వాహనదారులు హాయిగా వెళ్లేలా తారురోడ్డు నిర్మించారు.

▸ తిరుచానూరు: పల్లకీ సేవలో మోహిని అవతారంలో అమ్మవారు ▸ లక్ష్మీకాసుల హారం

గజవాహన సేవలో ప్రముఖులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారికి శుక్రవారం రాత్రి జరిగిన గజవాహన సేవలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి, జేఈవో వీరబ్రహ్మం, కలెక్టర్ డా.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పాలక మండలి సభ్యులు పనబాక లక్ష్మి, భానుప్రకాష్‌రెడ్డి, సుచిత్ర ఎల్లా, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కదిలింది.. పద్మాంబ పల్లకీ..

పంచమీ తీర్థానికి కట్టుదిట్టమైన భద్రత

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి పంచమీతీర్థానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోనున్నట్లు అదనపు డీజీపీ మధుసూదన్‌రెడ్డి, అనంతపురం రేంజ్ డీఐజీ షేమూషీ, ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం అమ్మవారి పద్మసరోవరాన్ని అధికారులు పరిశీలించి పంచమీతీర్థం భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. భక్తుల భద్రత కోసం 2 వేల మంది పోలీసులు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఏర్పాట్లపై చర్చిస్తున్న ఉన్నతాధికారులు

ఎమ్మెల్యే నాని పట్టువస్త్రాల సమర్పణ.. తిరుచానూరు: బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీపద్మావతీ అమ్మవారికి శుక్రవారం రాత్రి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధారెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు.

వైకాపా ఇన్‌ఛార్జి కూడా.. అమ్మవారికి చంద్రగిరి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. తుమ్మలగుంట నుంచి పట్టువస్త్రాలతో కాలినడకన తిరుచానూరు చేరుకున్నారు.

18 వేల టోకెన్ల జారీ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి సంబంధించి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు శుక్రవారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం వేకువజామున 3 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

బాల్య వివాహాల నియంత్రణకు కృషి

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సుహాసిని తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజావేదికలో 32 వినతులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: నగరంలోని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసంలో శుక్రవారం జరిగిన ప్రజావేదిక కార్యక్రమానికి 32 వినతులొచ్చాయి. ప్రజల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. సకాలంలో వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. నాయకులు చినబాబు, రుద్రకోటి సదాశివం, బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్‌యాదవ్, మన్నెం శ్రీనివాసులు, ఆముదాల తులసీరామ్, బ్యాంకు శాంతమ్మ, రేవతి పాల్గొన్నారు.

'మా భూమిని వైకాపా నాయకులు ఆక్రమించారు'

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా మద్దికెర మండలంలో ఉన్న తమ భూమిని వైకాపా నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తిరుపతికి చెందిన అరుణకుమారి విలపించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. 'మద్దికెర మండలం గురుజుల గ్రామ రెవెన్యూ పరిధిలో నా భర్త చెన్నకేశవులు పేరుపై మూడున్నర ఎకరాల స్థలం ఉంది. ఆయన మరణానంతరం భూమిని నా పేరుపైకి మార్చుకునేందుకు వెళ్తే రెవెన్యూ అధికారులు సరిగా స్పందించడం లేద'ని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్య పరిష్కరించి, తన భూమిని స్వాధీనపరచాలని కోరారు.

విలపిస్తున్న అరుణకుమారి

అప్రమత్తంగా ఉండాలి

పాకాల, న్యూస్‌టుడే: అల్పపీడనం నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు సంతోష్‌సాయి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమస్యలపై కంట్రోల్ రూం నంబరు 99492712100కు సమాచారమివ్వాలని ప్రజలను కోరారు.

ఆటో కార్మికులకు సమగ్ర చట్టం ఉండాలి

పాకాల, న్యూస్‌టుడే: ఆటో కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం తీసుకొచ్చి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జయచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం పాకాలలో నిర్వహించిన ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యుడు మధుసూదన్ రావు, ఆటో కార్మికుల సంఘం జిల్లా ప్రతినిధి మురళీ, నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు బీరువాల తాళాలు అందజేస్తున్న ఎంఈవో బాబీ, పూర్వ విద్యార్థులు

పాఠశాలకు పూర్వ విద్యార్థుల కానుక

పాకాల, న్యూస్‌టుడే: దామలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.20 వేల విలువగల రెండు బీరువాలను ఎంఈవో బాబ్జీ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయురాలు సుమతమ్మకు శుక్రవారం అందజేశారు. పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు బహుమతులను అందజేయనున్నట్లు వారు తెలిపారు. పూర్వ విద్యార్థులు చెంగల్రాయులు, విశ్వప్రసాద్, మధుసూదన్, విజయ్‌కుమార్, హేమచంద్రనాయుడు, ఆయూబ్, సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వృథా అరికడతారా?

దుర్గసముద్రం గ్రామంలో వీధుల్లో పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేశారు. వీటికి బిరడాలు లేకపోవడంతో నీరు వృథాగా రోడ్డుమీద పారుతోంది. వీధులు పాచి పట్టి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దోమలు బెడద ఎక్కువైంది. పంచాయతీ అధికారులు స్పందించి కుళాయిలకు బిరడాలు బిగించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తిరుపతి(గ్రామీణం)**

తుప్పు వదిలిస్తారా?

సార్వత్రిక ఎన్నికల సమయంలో పలు కేసుల్లో పోలీసులకు పట్టుబడిన రూ.లక్షల విలువైన వాహనాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తుప్పుపడుతున్నాయి. కేసులు పరిష్కారం కాకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్నాయి. కార్లు, ఆటోలను ముళ్లచెట్లు, తీగలు అల్లుకున్నాయి. **-న్యూస్‌టుడే, చంద్రగిరి**

In The Court of the I™ Additional Junior Civil Judge Tirupati
OS No. 174/2024
State Bank of India, PB Branch, Tirupati rep., by its Chief Manager, office at Tirupati. ...Plaintiff
V/s
A.Ramesh Babu ...Defendant
SUMMONS TO DEFENDANT
A.Ramesh Babu s/o A. Ramaiah, R/o Door No.23-10-71/2, Lavanya Apartment, Royal Nagar, Tirupati
Please take summons that the above suit filed by the plaintiff for recovery of loan amount against Defendant and the matter is posted to 17.12.2025 for your appearance either in person or through your counsel at about 10.30 a.m. in the above court. In the event of your absence, the matter will be decided exparte.
Date of hearing 17.12.2025
K.RAMESH BABU
ADVOCATE, TIRUPATI

బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారిని ఇంటికి పెద్ద కుమారుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఐదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

శ్రీమిట్టగంగమ్మకు విశేష పూజలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రధాన దేవాలయాల్లో కొలువున్న స్వామి, అమ్మవార్లకు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా శ్రీమూలస్థానమ్మ, శ్రీమిట్టగంగమ్మ దేవాలయాల్లో అమ్మవారికి, సపరివార దేవతామూర్తులకు అభిషేకం, అలంకరణలు చేపట్టారు.

ఘనంగా ఉయ్యాలోత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమనోన్మణి అమ్మవారికి ప్రత్యేక ఉయ్యాలోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో రాత్రి ప్రాకారోత్సవం చేపట్టారు.

ఉన్నత ర్యాంకు సాధనకు సమష్టి కృషి

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎంతో ఘన చరిత్ర కలిగిన ఎస్వీ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో ఉన్నతమైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్వీయూ వీసీ తాతా నరసింగరావు పేర్కొన్నారు. శుక్రవారం వర్సిటీ సెనేట్ హాల్లో ఆచార్యులతో సమావేశం నిర్వహించారు. యూనివర్సిటీలో పరీక్షలు ముగిసిన వెంటనే ఫలితాల వెల్లడిలో జాప్యాన్ని నిరోధించాలని, రానున్న సెమిస్టర్ల ఫలితాలను రెండు నెలల వ్యవధిలో వెల్లడించే చర్యలు తీసుకోవాలని వీసీ చెప్పారు. రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఆచార్య చెంగ్రాయుడు, డీన్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీసీ నర్సింగరావు

వర్షపాతం నమోదు కేంద్రాల పరిశీలన

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: కుప్పంబాదూరు, నడవలూరు సబ్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న వర్షపాత నమోదు కేంద్రాలను కేంద్ర వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి కృషి భవన్, దిల్లీ సంయుక్త కార్యదర్శి ముక్తానంద్ అగర్వాల్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అధికారులు వేణుగోపాల్, రాజశేఖర్, చంద్రకళ పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ సేవ.. పల్లెల్లో మార్పునకు తోవ

గ్రామస్థులతో వ్యవసాయ వర్సిటీ విద్యార్థుల మమేకం

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: ఎప్పుడూ పుస్తకాలు, తరగతి గదులు, స్నేహితులతో గడిపే ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ, ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు.. జాతీయ సేవా పథకంలో భాగంగా పల్లెబాట పట్టారు. వివిధ అంశాలపై ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ డాక్టర్ సబిత, ఏడీ నాగమణి ఆధ్వర్యంలో అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు అడపారెడ్డిపల్లి గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన

అడపారెడ్డిపల్లిలోని ప్రజలకు ఇంటి వద్దే కూరగాయలు, ఆకుకూరలు పండించే విధానంపై అవగాహన కల్పించాం. ఇంట్లోని వృథానీటిని రోడ్లపై వదిలేయకుండా ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలంలో కూరగాయలు, ఆకుకూరలు నాటుకుని, వాటికి నీటిని మళ్లించమని అవగాహన కల్పించాం. ఇంటికి సరిపడా కూరగాయలు బయట కొనుగోలు చేయకుండా ఇంటి వద్దే పండించే విధంగా చూసుకోవాలని చెప్పాం. **- నీరజ, హర్షిత, దివ్య, భవ్య**

సేంద్రియ సాగుపై..

గ్రామంలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి సేంద్రియ, సంప్రదాయ పద్ధతుల్లో పంటలు పండించడంపై అవగాహన కల్పించాం. ఇంటి వద్దే వేపాకు కషాయం, జీవామృతం, తయారు చేసుకుని చీడపీడలు నివారించవచ్చని చేసి చూపించాం. రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడితే భూసారం కోల్పోతుందని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించాం. **-ఫాహిమ, మేఘన, హర్షియ**

స్వచ్ఛత.. ఆరోగ్య భద్రత

గ్రామీణ ప్రాంత ప్రజలు రోజువారి తమ పనుల్లో నిమగ్నమై ఆరోగ్యంపై పెద్దగా శ్రద్ధ చూపించరు. వీరికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని సూచించాం. ఇళ్ల సమీపంలో మురుగు నిల్వ చేరకుండా చూసుకోవాలని తెలియజేశాం. పరిసరాలు శుభ్రం చేశాం. పశువైద్య శిబిరం నిర్వహించి పాడి వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాం. **- సాయిబిందు, చందన, పుష్ప**

ప్లాస్టిక్ నిర్మూలనపై..

ప్లాస్టిక్ వాడకం వల్ల భూతాపం పెరిగిపోతోందని, భూమి సారం కోల్పోయి పంట దిగుబడి తగ్గిపోతుందని వివరించాం. సకాలంలో వర్షాలు పడవని తెలియజేశాం. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించాం. మార్కెట్‌కు వెళ్లేటప్పుడు గుడ్డ సంచి తీసుకెళ్లాలని తెలిపాం. వారిలో అవగాహన తీసుకొచ్చాం. **- మనోజ్, మోహన్, కాంతి**

అన్న మందలించాడని చెల్లెలు ఆత్మహత్యాయత్నం

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ఓ బాలిక(15) ఆత్మహత్యకు యత్నించింది. ఓ యువకుడితో చెల్లెలు ప్రేమలో ఉందన్న విషయాన్ని గ్రహించిన సోదరుడు మందలించాడు. మనస్తాపానికి గురైన బాలిక ఫ్యాన్‌కి ఉరేసుకుంది. అదే సమయంలో బయటకు వెళ్లిన కుటుంబ సభ్యులు ఇంటికి రాగా గమనించి బాలికను కిందకు దించారు. అపస్మారక స్థితిలో ఉండటంతో రుయా ఆసుపత్రికి తరలించారు.

ఇద్దరు స్మగ్లర్లకు జైలుశిక్ష

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో మండలంలోని మైలావాండ్లపల్లికి చెందిన శ్రీనివాసులు, జయచంద్రకు తిరుపతిలోని ఎర్రచందనం కోర్టు ఏడాది జైలుశిక్ష, రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై రాఘవేంద్ర శుక్రవారం తెలిపారు.

రాళ్లు రువ్వి వ్యక్తి విధ్వంసం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: స్థానిక మధురానగర్‌లో ఓ మానసిక రోగి విధ్వంసం సృష్టించాడు. శుక్రవారం వేకువజామున రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉన్న కారు అద్దాలు ధ్వంసం చేశాడు. మూసేసిన దుకాణాలు, ఇళ్లపైకి రాళ్లు రువ్వాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలిపిరి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా. . తమిళనాడు రాష్ట్రం తిరుత్తణికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అనంతరం కుటుంబ సభ్యులను పిలిచి అప్పగించినట్లు ఎస్‌ఐ లోకేష్ తెలిపారు.

వాహనదారులకు జరిమానా

తిరుపతి(లీగల్): తిరుమలలో ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో పలువురు నిందితులకు శుక్రవారం తిరుమల క్యాంపు కోర్టు రూ.21 వేలు జరిమానా విధించింది.

మహారాజశ్రీ కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 184/2018
O.S. No. 36/2001
పాటూరు నిర్మల ... పిటిషనర్ / వాది
Vs.
1) ఇందూరు కృష్ణవేణమ్మ
2) మేడా కామేశ్వరమ్మ ... రెస్పాండెంట్లు / ప్రతివాదులు
To:
R1 - ఇందూరు కృష్ణవేణమ్మ, W/o. రమణారెడ్డి, పద్మావతినగర్, వెస్ట్ రైల్వేస్టేషన్ సమీపంలో, తిరుపతి నగరం, తిరుపతి జిల్లా అనువారికి
అడ్వకేట్ కమీషనర్ వి. హరీష్ ఇచ్చు నోటీసు
పై నెంబరు, దావాలో పిటిషనర్ / వాది దాఖలు చేసిన ఫైనల్ డిక్రీ పిటిషన్, పార్టిషన్ కొరకు మరియు Mesne Profits కొరకు పై కోర్టు వారి ఎదుట దాఖలు చేసిన పిటిషన్లలో పై కోర్టువారు నన్ను అడ్వకేట్ కమీషనర్‌గా నియమించినందున కోర్టు వారు ఇచ్చిన కమీషన్ వారెంట్ ప్రకారం ప్రిలిమినరీ డిక్రీ దాఖలా SPSR నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం మండలం, బుచ్చిరెడ్డిపాళెంలోని ఇళ్లు మరియు పవ్వేరు గ్రామంలోని Ac. 5-97 సెంట్లు మాగాణి భూమిని 3 భాగాలుగా విభజించి వాదికి ఒక భాగం అలాట్ చేయుటకు తేదీ: 6-12-2025న నేను మండల సర్వేయర్ సహాయంతో చేయుటకు నిర్ణయించినాను. పై దావా 01-12-2025న వాయిదా ఉన్నది. నేను 06-12-2025న వారెంట్ ఎగ్జిక్యూషన్‌కి గడువు నిర్ణయించినాను. కావున మీరు ఆ దినం తప్పక ప్రిలిమినరీ డిక్రీ షెడ్యూల్ ఆస్తుల యందు హాజరై, నేను కమీషన్ వారెంట్ అమలుచేయుటకు సహకరించవలెనని కోరుచున్నాను. అట్లు మీరు రానియెడల మీకు విభాగము చేయుట సమ్మతమేనని భావించి మీ పరోక్షమున ఆస్తులు కొలతలు వేసి విభాగము చేయునని ఇందుమూలముగా తెలియజేయుచున్నాను.
ఇట్లు: వి. హరీష్
అడ్వకేట్ కమీషనర్, కోవూరు, నెల్లూరు జిల్లా.

(c) eenadu

శ్రీకాళహస్తి
•శ్రీకాళహస్తి • సత్యవేడు

సమస్యలకు సత్వర పరిష్కారం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారాన్ని చూపుతామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఊరందూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో ప్రజల నుంచి శుక్రవారం వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు.

ప్రభుత్వ ఉత్తర్వులు అందజేత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏఎంసీ ఛైర్మన్‌గా చెంచయ్యనాయుడు నియామకంపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తెదేపా కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సెల్వకుమారి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా చెంచయ్యనాయుడుకు నేతలు విజయకుమార్, కృష్ణయాదవ్, కామేష్‌యాదవ్, జగన్నాథంనాయుడు, నాగరాజునాయుడు, హరి, సిద్ధులయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

కనుల పండువగా ఊంజల్ సేవ

నారాయణవనంలోని పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకాలు చేశారు. సాయంత్రం పద్మావతి దేవిని అలంకరించి ఊయలలో ఊరేగించారు. ఆలయాధికారి నాగరాజు, అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, భక్తులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నారాయణవనం

మినీ ఆడిటోరియం ప్రారంభం

ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే, దాతలు

నారాయణవనం, న్యూస్‌టుడే: నారాయణవనం బాలికోన్నత పాఠశాలలో లక్కీ ఫర్ యు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో నిర్మించిన మినీ ఆడిటోరియంను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, దాతలు సాయిరాం, త్రిపుర శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల విద్యాభివృద్ధికి, పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు పరిశ్రమలు, దాతలు ముందుకు రావాలని కోరారు. లక్కీ ఫర్ ఎక్జిమ్ పరిశ్రమల ఛైర్మన్ సాయిరాం మాట్లాడుతూ.. చదువుతో సామాజిక, ఆర్థిక ప్రగతి సాధ్యమన్నారు. ఇంటర్మీడియట్, పది ఫలితాల్లో మండల టాపర్లకు రూ.లక్ష, పాఠశాల స్థాయిలో మొదటి ముగ్గురికి రూ.75 వేలు, రూ.50 వేలు, రూ.25 వేలతో పాటు తర్వాత అయిదు స్థానాల్లో నిలిచిన వారికి రూ.10 వేలు చొప్పున ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

ఏటికి ఎదురీత.. ఏటా వ్యధ

వానొస్తే జల దిగ్బంధంలో పల్లెలు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: వానొచ్చినా.. వరదొచ్చినా.. పలు గ్రామాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. జల దిగ్బంధంలో చిక్కుకొని పలువురు అవస్థలు పడుతున్నారు. అత్యవసర వైద్య చికిత్సలకు సైతం దూరం అవుతున్నారు. చిన్నచిన్న కల్వర్టులు, కాజ్‌వేలు నిర్మించి సమస్యల నుంచి గట్టెక్కించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటికే పరిమితం..

రెండు రోజులు వర్షం కురిస్తే వరదయ్యపాళెం మండలంలోని సీఎల్‌ఎన్‌పల్లి సమీపంలో పాముల కాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మండల కేంద్రం నుంచి సంతవేలూరు మార్గంలో రాకపోకలు సాగించే పది గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటారు. సీఎల్‌ఎన్‌పల్లి పంచాయతీ అరికసేను వద్ద గతేడాది వరదలకు కల్వర్టు కొట్టుకుపోయింది. అప్పటి నుంచి వర్షం వస్తే గ్రామస్థులు ఇళ్లకే పరిమితం అవుతున్నారు.

గతేడాది వరదలకు పాడైన అరికసేను కల్వర్టు

ఈ గ్రామాల్లో సమస్యలు..

● వర్షం పడినా, వరదలు వచ్చినా వరదయ్యపాళెం మండలంలోని పాండూరు పంచాయతీ వెంకటేశ్వర ఎస్టీ కాలనీ ముంపునకు గురవుతోంది. మధ్యలో అరుణానది (రాళ్ల వాగు) ప్రవాహంతో బయటకు రాలేకపోతున్నారు. అత్యవసర సమయాల్లో వైద్యం అందక ప్రాణాలు పోతున్నాయి. ● నాగలాపురం- వెంకటాపురం మార్గం మధ్యలో గొడ్డేరు కాలువ ఉద్ధృతికి రాకపోకలు స్తంభిస్తాయి. ● బీఎన్‌కండ్రిగ మండలం కంచనపుత్తూరు, ఆళత్తూరు, పుత్తేరి మార్గాల్లో పంట కాలువలు పొంగితే రాకపోకలు నిలిచిపోతాయి. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ● కారణి, సిద్ధేశ్వరపురపురం ఎస్టీ కాలనీల్లో మార్గాల్లోనూ ఇదే సమస్య. ● కేవీబీపురం, నారాయణవనం మండలాల్లోనూ పలు గ్రామాల్లో ఇలాంటి సమస్యలే ఉన్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

? సత్యవేడు మండలంలోని మల్లవారిపాళెం వెస్ట్‌లోని వీధుల్లో దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. **- హంసమ్మ** ● వారం రోజుల్లో బాగు చేస్తాం. **- నీరజ, సర్పంచి** – న్యూస్‌టుడే, సత్యవేడు

? శ్రీకాళహస్తిలోని దక్షిణ కైలాసనగర్‌లో సిమెంటు రోడ్లు, కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలంలో బురదమయంగా మారుతోంది. **- చంద్ర** ● రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. **- భవానీప్రసాద్, కమిషనర్** – న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

? నాగలాపురం మండలంలోని గొల్లవారికండ్రిగలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో అంధకారం అలముకుంటోంది. **- చిన్నబ్బ** ● వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **- పళణి, సర్పంచి** – న్యూస్‌టుడే, నాగలాపురం

? బీఎన్‌కండ్రిగ పంచాయతీ ఈబీసీ కాలనీలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడంలేదు. **- వినోద్** ● పరిశీలించి వెలగని దీపాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తాం.
- పెంచలయ్య, కార్యదర్శి – న్యూస్‌టుడే, బీఎన్‌కండ్రిగ

కాలువలు శుభ్రం

స్పందనకు వందనం

నారాయణవనం, న్యూస్‌టుడే: పాలమంగళం ఎస్టీ కాలనీలో కాలువల నిర్వహణ సక్రమంగా లేదని 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. సర్పంచి సాయిరవి, కార్యదర్శి ఆనంద్ స్పందించి కాలువలు శుభ్రం చేయించారు.

ప్రతిభ చూపారు.. ప్రశంసలు పొందారు

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై పలువురు విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులు బాలాజీ, రేణుశ్రీ, చేరిస్ విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు మునిరత్నంనాయుడు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

వరద బాధితులకు అండగా ఉంటాం

మండల స్థాయి అధికారుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఆర్డీవో భానుప్రకాశ్

కేవీబీ పురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండితో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ద్వారా అన్నివిధాలా ఆదుకుంటామని శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కళత్తూరు, పాతపాలెం, ఎస్ఎల్ పురం గ్రామాల్లో పర్యటించి బాధితులకు చేపట్టిన సహాయ చర్యలపై ఆరా తీశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల మెరుగుకు మరింత చొరవ చూపాలని ఎంపీడీవో మాలతికి సూచించారు. తహసీల్దారు రోశయ్య, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

రేణిగుంట, న్యూస్‌టుడే: తుపాను హెచ్చరికల నేపథ్యంలో రేణిగుంట తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా, అత్యవసర పరిస్థితులు ఎదురైనా 90100 46456కు ఫోన్ చేయాలని సూచించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

నారాయణవనం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. తహసీల్దారు కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్ నిర్వహించారు. పలు ప్రాంతాల ప్రజలు అర్జీలు అందజేశారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు కె.సుమన్‌కుమార్, డీడీఈవో మహేశ్వరరావు, ఎంపీడీవో అరుణ, డీటీ భానుచంద్, ఎంఈవో జనార్దనరావు, హెచ్ఎం మనోహరి పాల్గొన్నారు.

ఉల్లాసం.. స్వాగతోత్సవం

నృత్యం చేస్తున్న విద్యార్థిని

శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నూతన విద్యార్థినుల స్వాగతోత్సవం ఆనందంగా సాగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజశేఖర్, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థినులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. **- న్యూస్‌టుడే, తొట్టంబేడు**

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఏర్పేడు పాఠశాల విద్యార్థులు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు బీఎన్‌కండ్రిగ, నెలవాయి ఉన్నత పాఠశాలల విద్యార్థులు విమల్, తులసి ఎంపికైనట్లు ఎంఈవో మునిసుబ్రమణ్యం శుక్రవారం తెలిపారు. దుర్గసముద్రంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీల్లో సత్తా చాటారన్నారు. విద్యార్థులను హెచ్ఎంలు రమణయ్య, హరిప్రియ, పీడీలు మస్తానయ్య, హరిబాబు అభినందించారు. * **ఏర్పేడు, న్యూస్‌టుడే:** మండలంలోని పాపానాయుడుపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. తిరుపతిలో జరిగిన అండర్14 జిల్లాస్థాయి పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు యామిని, ధనుష్ 45 కిలోల విభాగంలో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.

విద్యార్థులకు బహుమతులు

రేణిగుంట: గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఎంఈవో రంగనాథయ్య సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా రేణిగుంటలో పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదర్శ పాఠశాల హెచ్ఎం దేవసేనతో కలిసి ఎంఈవో బహుమతులు ఇచ్చారు.

పరిసరాల శుభ్రత పాటించండి

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), సత్యవేడు, వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని ఈటీసీ ప్రిన్సిపల్ విద్యారమ తెలిపారు. ఎల్ఎస్‌డీజీ థీమ్-5లో భాగంగా 'పర్యావరణ పరిరక్షణ- పచ్చదనం పెంపొందించడం'పై శ్రీకాళహస్తి మండలంలోని ఎగువవీధి పంచాయతీలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. పరిశుభ్రత కార్యక్రమాలతో పాటు మొక్కలు నాటించారు. ఎంపీడీవో పెంచల్‌శ్యామ్, డిప్యూటీ ఎంపీడీవో పద్మజ తదితరులు పాల్గొన్నారు. *సత్యవేడు మండలంలోని ఎన్ఆర్ అగ్రహారంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమాలు జరిగాయి. వీధుల్లో పనికిరాని మొక్కలు, వ్యర్థాలు తొలగించారు. * వరదయ్యపాళెం మండలంలో డీఎల్‌డీవో జాలిరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో వీధులు శుభ్రం చేశారు.

ఆన్‌లైన్లో జీవన ధ్రువపత్రాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: రైల్వే శాఖ పింఛనుదారుల జీవన ధ్రువీకరణ పత్రాలు శెట్టిపల్లి ఎస్బీఐ బ్రాంచిలో అప్‌లోడ్ చేసినట్లు పింఛనుదారుల సంఘం డివిజనల్ అధ్యక్షుడు జయంత్‌కుమార్ తెలిపారు. గుంతకల్లు డివిజనల్ సీవోఎస్ మాబు, రేణిగుంట వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ చెంచురెడ్డి తదితరులు శుక్రవారం స్థానిక బ్యాంకులో సమావేశమై వివరాలు తెలియజేశారు. బ్యాంకు చీఫ్ మేనేజర్ నాగార్జున, రేణిగుంట బ్రాంచి ఛైర్మన్ అసన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పడి వృద్ధుడి మృతి

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: కాలువలో పడి వృద్ధుడు మృతిచెందిన ఘటన శ్రీకాళహస్తి మండలంలో జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. నారాయణపురం గ్రామానికి చెందిన జయరామయ్య (70) గురువారం ఆవులను మేపేందుకు ఈదుల కాలువ సమీపానికి వెళ్లారు. సాయంత్రం ఆవులు గట్టు వద్ద ఉండగా, జయరామయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ కోసం డ్రోన్ సాయంతో వెతికారు. కాలువలో గ్రామస్థులు గాలించగా మృతదేహం లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

షెడ్లులేక.. భక్తులకు ఇక్కట్లు

సుదూర ప్రాంతాల నుంచి శ్రీకాళహస్తి క్షేత్ర సందర్శనకు వచ్చే అయ్యప్ప భక్తులకు అవస్థలు తప్పడం లేదు. ఆలయం సమీపంలోని శివసదన్ ప్రాంగణంలో బస్సులు నిలుపుతారు. భక్తులు దర్శనాలకు వెళ్లి వచ్చేలోపు ఆహార పదార్థాల తయారీకి అవస్థలు తప్పడం లేదు. తాత్కాలిక షెడ్లు నిర్మించాలని హిందూ ధార్మిక మండలి సమన్వయకర్త రమేష్‌బాబు కోరారు. – న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

అధ్వానం.. తూకివాకం మార్గం

రేణిగుంట నుంచి తూకివాకం వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. సుమారు 10 ఏళ్ల క్రితం నిర్మించి నిర్వహణ చేపట్టకపోవడంతో పాడైంది. ఈ మార్గంలో రోజూ విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగిస్తారు. ఇసుక ట్రాక్టర్లు ఎక్కువగా వెళ్తుంటాయి. ప్రస్తుతం పాడైన రోడ్డు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రేణిగుంట

కట్టారు.. విస్మరించారు..!

నాగలాపురం మండలం వేంబాకంలో పశువుల దాహార్తి తీర్చడానికి చేపట్టిన నీటి తొట్టె పనులు అసంపూర్తిగా వదిలేశారు. తొట్టెకు తాగునీటి పైపు లైను అనుసంధానం చేసినా, అడుగు భాగంలో గచ్చు వేయకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో పశువులు నీటికి ఇబ్బందులు పడుతున్నాయి. అధికారులు స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని పాడి రైతులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నాగలాపురం

ఆసుపత్రిలో పురిటి బిడ్డ మృతి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: పురిటిబిడ్డ మృతి చెందిన ఘటన శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం చోటుచేసుకుంది. తడకు చెందిన ఓ మహిళ మొదటి కాన్పు నిమిత్తం శ్రీకాళహస్తి జానుల్లా వీధిలోని పుట్టింటికి వచ్చింది. నెలలు నిండటంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం ఉదయం సాధారణ కాన్పు సాధ్యం కాకపోవడంతో వైద్యులు సిజేరియన్ చేసి (మగ) శిశువును బయటకు తీశారు. పుట్టిన కాసేపటికే బిడ్డకు గుండె, శ్వాస సంబంధిత సమస్యలు రావడంతో వైద్యులు తిరుపతికి సిఫార్సు చేశారు. 108 వాహనంలో తరలించే ప్రయత్నంలో ఉండగానే బిడ్డ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గర్భంలో శిశువు మలాన్ని తిన్నట్లు గుర్తించి, తప్పని స్థితిలో సిజేరియన్ చేయాల్సి వచ్చిందన్నారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తిచేసి శిశువును బయటకు తీసిన కాసేపటికి మృతి చెందినట్లు చెప్పారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంజీఎం ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎంజీఎం ఆసుపత్రి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్త్రీ సంబంధిత ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. రుతుక్రమం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన శుభ్రత గురించి విద్యార్థినులకు వివరించారు. స్త్రీ వైద్య నిపుణురాలు లక్ష్మీప్రసన్న, డా.ఉమామహేశ్వర్, రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు డా.మయూర్, కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: హోటళ్లలో వేడి భోజనం, అల్పాహారం అందించే సమయంలో ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దని ఎంపీడీవో వెంకటరత్నమ్మ సూచించారు. యోగా గురువు సురేష్‌నాయుడుతో కలిసి హోటళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అరిటాకుల్లో భోజనాలు వడ్డిస్తున్న హోటళ్ల నిర్వాహకులను సత్కరించారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: మండలంలోని అప్పంబట్టు వద్ద సత్యవేడు నుంచి తిరుపతి వెళ్తున్న ఆర్టీసీ బస్సును టిప్పర్ వెనుక నుంచి ఢీకొంది. బస్టాప్ వద్ద ప్రయాణికులు దిగుతున్న సమయంలో ప్రమాదం జరగడంతో ఆలపాకానికి చెందిన సుజాతకు గాయాలయ్యాయి. బస్సు వెనుక భాగం దెబ్బతింది. క్షతగాత్రురాలిని నగరి వైద్యశాలకు తరలించారు.

అసంపూర్తి పనులు.. తప్పని అవస్థలు

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గ్రామ, వార్డు సచివాలయాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలు అసంపూర్తిగా నిలిచాయి. గత ప్రభుత్వం భవనాల నిర్మాణాలకు పూజలు చేసి పనులు చేయకుండా వదిలేసింది. దీంతో ఇప్పటికీ ఉద్యోగులు, ప్రజలకు సమస్యలు వెంటాడుతున్నాయి.

రేణిగుంటలో అసంపూర్తిగా సచివాలయం నిర్మాణం

మండలాల్లో ఇదీ పరిస్థితి..
సచివాలయాలు భవనాల్లేనివి
ఆరోగ్య కేంద్రాలు భవనాల్లేనివి

శ్రీకాళహస్తి	తొట్టంబేడు	రేణిగుంట	ఏర్పేడు
22- 14	16- 10	22- 16	19- 08
22- 19	14- 14	21- 17	19- 16

సౌకర్యాలు కరవు..

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 69 సచివాలయాలకు గాను కేవలం 21 చోట్ల మాత్రమే శాశ్వత భవనాలున్నాయి. మరో 48 చోట్ల అసంపూర్తి పనులే దర్శనమిస్తున్నాయి. శాశ్వత భవనాల్లేక తాగునీరు, మరుగుదొడ్లు లేకుండాపోయాయి. దీంతో సచివాలయ ఉద్యోగులు సమీప ఇళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వసతుల లేమి పేరుతో ఎక్కువ మంది ఉద్యోగులు కార్యాలయాల్లో ఉండటం లేదని పలువురు చెబుతున్నారు. ప్రభుత్వం అప్పగించిన ముఖ్యమైన పనులు, ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పర్యటన సమయాల్లో కుర్చీల్లో కనిపిస్తున్నారు.

దూరప్రాంతాలకు వెళ్లాల్సిందే..

గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు 66 ఉండగా 10 చోట్ల మాత్రమే సొంత భవనాల్లో సేవలు అందిస్తున్నారు. మరో 56 చోట్ల సమస్యలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో భవనాలు నిర్మాణ దశలో ఉండిపోయాయి. మరికొన్ని చోట్ల అసలు ప్రారంభమే కాలేదు. దీంతో గ్రామీణ ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. పేదలకు చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు గురైనా దూర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో గ్రామీణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ప్రణాళిక లోపం.. తప్పని కష్టం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున భరద్వాజ తీర్థంలో కార్తిక వనభోజన కార్యక్రమాన్ని జరిపారు. ప్రణాళిక లోపంతో పాటు భారీ వర్షం కారణంగా భోజనాలు చేసేందుకు ఆలయ ఉద్యోగులు, సిబ్బంది పెద్దగా హాజరుకాలేకపోయారు. అప్పటికప్పుడు నిర్ణయం తీసుకుని అమలు చేయడంతో చాలావరకు ఆహార పదార్థాలు మిగిలిపోయాయి. మిగిలిన అన్నం తదితరాలను భరద్వాజ తీర్థానికి వెళ్లే మార్గం పక్కన పడేయడంతో పలువురు భక్తులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

'తీరు మార్చుకోని జగన్‌రెడ్డి'

శ్రీకాళహస్తి: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి న్యాయస్థానానికి వెళ్లే సమయంలోనూ ఆయన తీరు మార్చుకోకపోవడం శోచనీయమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వింత గొర్రె పిల్ల జననం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని సిద్ధాపురానికి చెందిన భాస్కర్ ఇంట్లో గొర్రెకు వింత పిల్ల జన్మించింది. శుక్రవారం గర్భంతో ఉన్న గొర్రెను పశు వైద్యశాలకు తీసుకెళ్లగా వైద్యురాలు శస్త్రచికిత్స చేశారు. రూపు రేఖలు లేని 12 కిలోల పిల్లను బయటకు తీశారు. జన్యులోపాలతో జన్మించిందని వైద్యురాలు చెప్పారు.

తక్కువ ధరకు వస్తువులు ఇప్పిస్తానని మోసం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేటకు చెందిన ఓ యువకుడు శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డులోని ఓ ఎలక్ట్రానిక్స్ సంస్థలో తక్కువ ధరలకు సెల్‌ఫోన్లు, టీవీలు ఇప్పిస్తానని రూ.2.50 లక్షలు వసూలు చేయడంతో బాధితులు సంస్థ వారికి సమాచారం చేరవేశారు. యువకుడు కొన్ని నెలలుగా సంస్థలో పనిచేస్తూ పలువురి నుంచి ఈ తరహా మోసానికి పాల్పడినట్లుగా శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు రాలేదు.

బహిరంగ ప్రకటన

బహిరంగ ప్రకటన

గ్రామాల్లో రోడ్ల బాగుకు కృషి

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌రెడ్డి

నాగలాపురం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు, నాయకులకు తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కె.శంకర్‌రెడ్డి సూచించారు. నాగలాపురంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలో రోడ్లు బాగు చేస్తామన్నారు. భూ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించాలన్నారు. పలువురి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలాజీరెడ్డి, ఎంపీటీసీ ప్రేమ, పల్లికొండేశ్వరాలయ ఛైర్మన్ పద్మనాభరాజు నాయకులు పాల్గొన్నారు.

భరద్వాజ తీర్థంలో కార్తిక సందడి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజ తీర్థంలో కార్తిక సందడి నెలకొంది. శుక్రవారం కార్తిక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి కార్యక్రమం ప్రారంభించారు. డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్‌రెడ్డి, ఏఈవో హేమమాలిని, సూపరింటెండెంట్ రవి, ట్రస్టు బోర్డు సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న ఈవో బాపిరెడ్డి దంపతులు

నిత్య పఠనంతో విజ్ఞానం సొంతం

ప్రశంసాపత్రాలు చూపుతున్న విద్యార్థులు, చిత్రంలో ఉపాధ్యాయులు

నాగలాపురం, న్యూస్‌టుడే: పుస్తకాలు నిత్యం చదవడంతో విజ్ఞానం సొంతం అవుతుందని ఎంఈవో బాబయ్య తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నాగలాపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు పత్రికలు, పుస్తకాలు చదవాలన్నారు. ఆటలు, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి హరిప్రసాద్, హెచ్ఎం కస్తూరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమన్నారాయణ అమ్మవారికి ప్రత్యేక ఉయ్యాలోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో రాత్రి ప్రాకారోత్సవం చేపట్టారు. – న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

వీధి వ్యాపారులకు నమూనా చెక్కు అందజేస్తున్న కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లా

చెక్కుల పంపిణీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పురపాలిక కార్యాలయంలో శుక్రవారం 371 మంది వీధి వ్యాపారులకు రూ.64.33 లక్షల విలువజేసే నగదు చెక్కులను కమిషనర్ ఎస్కే.ఫజులుల్లా పంపిణీ చేశారు. పీఎం స్వానిధి సంకల్ప అభియాన్ గురించి మెప్మా సీఎంఎమ్ సురేంద్ర పేర్కొన్నారు. బ్యాంకు మేనేజర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

27 నుంచి సీపీఐ శిక్షణ తరగతులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: సీపీఐ ఆధ్వర్యంలో 27 నుంచి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంచలయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ రెండు రోజులు పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. 27న బాలాయపల్లి మండలం హస్తకావేరి గ్రామంలో, 28న డక్కిలిలో శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గ కార్యదర్శి బాలకృష్ణయ్య, నేతలు శివకుమార్, మునికృష్ణారెడ్డి, సాయి, మునీంద్ర పాల్గొన్నారు.

బీటీఏ అధ్యక్షుడిగా హుస్సేన్‌బాబు

బీటీఏ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హుస్సేన్‌బాబు, సతీష్

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండల బీటీఏ అధ్యక్షుడిగా తిరునామల్లి హుస్సేన్ బాబు, ప్రధాన కార్యదర్శిగా సత్యవేటి సతీష్‌లు శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శేషయ్య, ఎ.శేఖర్‌బాబులు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

తడ, న్యూస్‌టుడే: మండలంలోని వేనాడులో గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. స్థానిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, గ్రంథాలయ ఇన్‌ఛార్జి కల్యాణి పాల్గొన్నారు.

సముద్రంలో ఎగసిపడుతున్న అలలు

కోట,న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా సముద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి. కొత్తపట్నం, గోవిందపల్లిపాలెం శ్రీనివాస సత్రం, యమదిన్నెపాలెం, వావిల్లదొరువు తీర గ్రామాల్లో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉంది. అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

సాఫీ ప్రయాణానికి శ్రీకారం

❖ రూ.7.77 కోట్లతో రోడ్లకు శాశ్వత మరమ్మతులు

నాయుడుపేట, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట నియోజకవర్గంలో అయిదేళ్ల వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన ప్రధాన ర.భ శాఖ రోడ్లను రూ.7.77 కోట్లతో త్వరలో శాశ్వత మరమ్మతులు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

పనులు జరిగేవి ఇక్కడే

డివిజన్ పరిధిలోని ప్రధాన జిల్లా రహదారులను రూ.7.77 కోట్లతో మరమ్మతులు చేయనున్నారు. పనులకు త్వరలో టెండర్లు పిలిచి మార్చి ఆఖరి నాటికి గుంతలు లేని రోడ్లు అభివృద్ధి చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జీజీ-ఎన్ఆర్, యాక సిరి- వేమగుంట పాళెం, నెల్లబల్లి- పుల్లూరు, కొణతనేరి- కోనేటిరాజుపాళెం, మామిళ్లపాడు- మంగానెల్లూరు, రాజానగరం- కోనేటిరాజుపాళెం, మామిళ్లపాడు- మంగానెల్లూరు, ఎంసీరోడ్డు- బంగారంపేట, వయా రోసనూరు, అటాక- కారికాడు, ఎన్‌డీరోడ్డు- సింగనలు త్తూరు, సూళ్లూరుపేట- ఎన్‌డీరోడ్డు, ఓజిలి-గొల్లపల్లి, ఓజిలి- దరఖాస్తు, ఎంసీరోడ్డు- కటోపల్లి, వయా పూలతోట, పునబాక శిరసనంబేడు, శిరసనంబేడు రాజుపాళెం-మోదుగులపాళెం ప్రధాన రోడ్లు అన్నీ కూడా శాశ్వతంగా మరమ్మతులు చేయనున్నారు. సాంకేతిక పరిశీలన అనంతరం టెండర్లు పిలిచే అవకాశం ఉందని డీఈ పరమేశ్వరి తెలిపారు.

అద్దంలా మెరుస్తున్న చిలమానుచేను- అర్మేనుపాడు రోడ్డు

వివరాలిలా..
నియోజకవర్గం: సూళ్లూరుపేట
మరమ్మతులు చేసే రోడ్లు: 14
మొత్తం దూరం కి.మీ: 63.30
అంచనా విలువ: రూ 7.77 కోట్లు
గ్రామాల సంఖ్య: 21

రాకపోకలకు అంతరాయం లేకుండా

వైకాపా ప్రభుత్వంలో చెరువులు, ప్రభుత్వ భూములు, నదులు, వాగుల్లో ఉన్న గ్రావెల్, ఇసుక, మట్టి, కంకర భారీగా తరలించిన తెలిసిందే. భారీ లారీలు గ్రామీణ రోడ్లపై దూసుకెళ్లడంతో రహదారులు దెబ్బతిన్నాయి. వైకాపా రోడ్ల నిర్వహణకు నిధులు మంజూరు చేయకపోవడంతో మరింత ధ్వంసం అయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట వాహనాలు సాఫీగా తిరగడానికి తాత్కాలికంగా రోడ్లపై భారీ గుంతలను పూడ్చి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం: 10 AM TO 1 PM

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: గూడూరు రెండో పట్టణంలోని జనార్దన్‌పేట వద్ద రోడ్డుపై వేసిన చెత్తాచెదారాల నుంచి దుర్వాసన వస్తోంది. – పరమేశ్, గూడూరు
సమాధానం: చెత్తను సిబ్బందితో వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్
డక్కిలి, న్యూస్‌టుడే: సమస్య: పలుగోడు గిరిజనవాడ వీధిలో రోడ్డు అధ్వానంగా ఉన్నాయి. – రమణయ్య, గ్రామస్థుడు
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – రవీంద్రబాబు, డక్కిలి ఎంపీడీవో

ముఖద్వారానికి మరమ్మతులు

స్పందనకు వందనం

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలపై మేమున్నాం మీకు తోడుగాలో ప్రచురితమైన వాటికి అధికారులు స్పందించి పరిష్కరించారు. నాయుడుపేట బస్టాండులో ముఖద్వారానికి మరమ్మతులు చేశారు. గాంధీ మందిరం సమీపంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారికి మరమ్మతులు చేయించారు. తిమ్మాజీకండ్రిగ సమీపంలో ర.భ శాఖ రోడ్డుపై భారీ గుంతలను పూడ్చారు. చిగురుపాడు గ్రామంలో తాగు నీటి పైపులైన్‌కు సర్పంచ్ మరమ్మతులు చేయించారు. చిగురుపాడు పొర్లుకట్టలపై గాడులు పూడ్చారు. కాపులూరు గ్రామంలో ప్రయాణికుల నిలయం శుభ్రం చేశారు. పెళ్లకూరు మండలం యలకారు కండ్రిగ రోడ్డుపై నీరు నిల్వకుండా చేశారు. పెన్నేపల్లి, చావాలి ప్రాంతాల్లో జాతీయ రహదారిపై దీపాలు వెలిగేలా చేశారు. పండ్లూరు నుంచి ఓజిలికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేని సత్కరిస్తున్న నాయకులు, అధికారులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం శుక్రవారం ప్రారంభించి, ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ రెవెన్యూలో ఎక్కువ సమస్యలు ఉన్నాయని, అధికారులు అర్జీల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. ఎంపీడీవో మధుసూదన్‌రావు, తహసీల్దార్ ప్రసాద్, కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

విజేతలతో ఉపాధ్యాయులు

ప్రతిభ చూపి.. బహుమతి పొంది

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు రెండో పట్టణంలోని వీవీఆర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విజేతలుగా జి.మోన్యతేజ, ఆర్. యుక్తిక, పి.శ్రీమేఘన నిలిచారు. కరస్పాండెంట్ ఎన్.బాలకృష్ణం రాజు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు.

భోజన నిర్వాహకురాలిపై ఎమ్మెల్యే ఆగ్రహం

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు సమస్యను వివరిస్తున్న విద్యార్థులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: నదీతీర పాఠశాలలోని మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు తమకు సక్రమంగా భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు వివరించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పలువురు విద్యార్థులు భోజనం సక్రమంగా పెట్టడం లేదని అడిగితే తిడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దాంతో పాఠశాలకు వెళ్లి పరిశీలించగా చెడిపోయిన కోడిగుడ్లు దుర్వాసన వెదజల్లడంతో ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీనిపై ఎమ్మెల్యే రామకృష్ణ జిల్లా విద్యాశాఖాధికారికి సమాచారం అందించారు. ఎంపీపీ తనూజారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, నేతలు పాల్గొన్నారు.

బ్యారేజీ నుంచి దిగువకు ప్రవహిస్తున్న నీరు

బ్యారేజీలో పెరిగిన వరద

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీలో శుక్రవారం ఉదయం వరద ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దాంతో అధికారులు రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలేశారు. బ్యారేజీకి 4 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా మొత్తాన్ని కిందకు వదిలేశారు. 8.5 మీటర్ల ఎత్తులో నీటి మట్టం ఉంచారు. ప్రవాహం మరింత పెరిగితే మరికొన్ని గేట్లు ఎత్తేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఏఈ శ్రీనివాసరావు చెప్పారు.

ఉన్నత పాఠశాలలో పచ్చదనం

కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ రఘునాయుడు, ఇండోఫిల్ ప్రతినిధులు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: చెంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఇండోఫిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ కర్ణమ రఘునాయుడు, సర్పంచి పి.ధర్మయ్య, ఇండోఫిల్ కంపెనీ ప్రతినిధి అశోక్‌కుమార్, స్థానిక నాయకులు ఒబ్బు వెంకటరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్థిక భరోసా

సూళ్లూరుపేట గ్రామీణం: తమ్మినేని పల్లి గ్రామానికి చెందిన వేలూరు యుగంధర్ ఆగస్టు 28 వ తేదీ తడ కండ్రిగ వద్ద ద్విచక్రవాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. అతని భార్య వేలూరు లక్ష్మీకి రూ.2 లక్షల చెక్కును శుక్రవారం కెనరా బ్యాంకు మేనేజర్ శివ ప్రసాద్ అందజేశారు. వెలుగు ఏపీఎం ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

స్వచ్ఛ పంచాయతీలపై శిక్షణ

న్యూస్‌టుడే బృందం: పల్లెలను స్వచ్ఛతకు ప్రతిరూపంగా, స్వచ్ఛ పంచాయతీలుగా మలచేందుకు పలు ప్రాంతాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హరిత రాయబారులు, ఏఎన్ఎంలు, పారిశుద్ధ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మేనకూరు పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ ఎంపీడీవో శర్మ పేర్కొన్నారు. * గూడూరు మండలం మంగళపూరులో పరిసరాల శుభ్రతపై డిప్యూటీ ఎంపీడీవో మోహన్ అవగాహన కల్పించారు. * పెళ్లకూరు మండలం తాళ్వావాయిపాడు, వాకాడు మండలం కొక్కుపాడులో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాలు జరిగాయి. చిట్టమూరు మండలం ఎల్లసిర ఎగువ గిరిజన కాలనీలో థీమ్-5 లో భాగంగా పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన కల్పించారు. ✦ కొండూరు ఎస్టీ కాలనీలో చెత్త బుట్టలు పంపిణీ చేశారు.

నాయుడుపేట మండలం మేనకూరులో చెత్త తొలగిస్తున్న అధికారులు, సిబ్బంది

కిటికీలకు తలుపులేవీ

అక్కంపేట ఆదర్శ పాఠశాలలో కొన్ని తరగతి గదుల కిటికీలకు తలుపులు ఊడిపోయాయి. కొన్ని కిటికీలకు ఒకటి, మరికొన్నింటికి రెండు తలుపులు లేవు. వర్షం వస్తే గదుల్లోకి నీరు వస్తోంది. దాంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులకు నిధులు కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, తడ

కూలడానికి సిద్ధం

సూళ్లూరుపేట ఆర్టీసీ బస్ డిపో సమీపంలో కోటపోలూరు గ్రామంలో విద్యుత్తు స్తంభం పక్కకు వాలిపోయింది. తీగలు కిందకు జారిపోయి ప్రమాదకరంగా మారింది. పెద్దగా గాలు వీస్తే విద్యుత్తు స్తంభం పడిపోయే అవకాశం ఉంది. దీంతో రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

పనులు సాగక.. అవసరాలు తీరక

నాయుడుపేట మండలం కాపులూరు ఉన్నత పాఠశాల ఆవరణలో అసంపూర్తి నిర్మాణాలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో రూ.40 లక్షలతో రెండో విడత నాడు-నేడులో భాగంగా అదనపు గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కింద భాగంలో మాత్రమే రెండు గదులు పూర్తి చేసి తర్వాత పనులు అర్ధాంతరంగా ఆపేశారు. విద్యాశాఖ అధికారులు సరిపడా గదుల ఏర్పాటుపై శ్రద్ధ చూపాల్సి ఉంది.– న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

గుంతలమయం.... ప్రయాణం కష్టం

మండలంలోని సోమంతమల్లం గ్రామం నుంచి సూళ్లూరుపేటకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. గతుకుల రోడ్డుకు అతుకులు కూడా వేయకపోవడంతో మరింత అధ్వానంగా తయారైంది. వర్షాల వల్ల గుంతలు పెద్దవి కావడంతో చోదకులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

నివారణ ఇలా.. ఏర్పరిచారిలా

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ పరిధిలోని రహదారుల మలుపుల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద అద్దాలు ఏర్పాటు చేశారు. ఇక్కడి ఏపీఐఐసీ కార్యాలయానికి వెళ్లే రోడ్డు మలుపులో ప్రధాన రహదారి అంచున అద్దాలు అమర్చారు. సెజ్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగడంతో కూడలిలో అమర్చారు. వాహనాలు నిత్యం పగలూ రాత్రి తిరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

తక్కువ ధరకు వస్తువులు ఇప్పిస్తానని నగదు వసూలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేటకు చెందిన ఓ యువకుడు శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డులోని ఓ ఎలక్ట్రానిక్స్ సంస్థలో తక్కువ ధరలకు సెల్‌ఫోన్లు, టీవీలు ఇప్పిస్తానని రూ.2.50 లక్షలు వసూలు చేయడంతో బాధితులు సంస్థ వారికి సమాచారం చేరవేశారు. యువకుడు కొన్ని నెలలుగా సంస్థలో పనిచేస్తూ పలువురి నుంచి ఈ తరహా మోసానికి పాల్పడినట్లుగా శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు రాలేదు.

ప్రపంచ మత్స్యకార దినోత్సవం

వాకాడు, న్యూస్‌టుడే: ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని తూపిలిపాలెం సముద్రం ఒడ్డున షిప్పింగ్ కమ్యూనిటీ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ మత్స్యకారులతో కలసి గంగమ్మ తల్లికి పూజలు చేశారు. సముద్రంలో వేట సమయంలో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారులకు నివాళులు అర్పించారు. సంస్థ ప్రతినిధి జైపాల్, మత్స్యకార నాయకులు సుబ్రహ్మణ్యం, గోవిందు, పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న తహసీల్దార్, మత్స్యకారులు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

చిల్లకూరు, న్యూస్‌టుడే: స్థానిక డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులం విద్యార్థులు 25 మంది ఎస్‌జీఎఫ్ అండర్-14, 17, 19 క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపల్ అనిల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. వివిధ విభాగాల్లో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. **గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హకీ క్రీడా పోటీల్లో పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మాధవిలక్ష్మీ తెలిపారు. అండర్-14 హకీ బాలికల విభాగంలో మౌనిక, భూమి జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె చెప్పారు.

ఆశ్రమానికి వితరణ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మేరీ వృద్ధాశ్రమానికి స్థానిక డీఎస్పీ చెంచుబాబు రూ.10వేలు విలువైన ఇనుప కమ్మి అందించారు. నిర్వాహకులు సునీతాబెన్నీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కులపై పోటీలు

కోట,న్యూస్‌టుడే: గూడలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాలల హక్కులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. సూపర్‌వైజర్ కవిత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **నాయుడుపేట పట్టణం:** నాయుడుపేట ఎల్ఏ సాగరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారత రాజ్యాంగ వేడుకలు జరిపారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు జరిపి బహుమతులు ఇచ్చారు. హెచ్ఎం మీనాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికల మినీ గురుకుల పాఠశాలలో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బి.శ్యామ్ యాదవ్ దాతృత్వంతో విద్యార్థినులకు ఉచిత వైద్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ కిరణ్మయి, ప్రతినిధులు రాజశేఖర్, రమణమ్మ, కల్పన, రాజేశ్వరి పాల్గొన్నారు. **చిల్లకూరు, న్యూస్‌టుడే:** స్థానిక ప్రాథమిక పాఠశాలలో నెల్లూరు నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

మధురెడ్డి మృతిపై పలువురి సంతాపం

నాయుడుపేట: తెలుగు యువత జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జలదంకి మధురెడ్డి భౌతికకాయన్ని పలువురు రాజకీయ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, నెలవల సుబ్రహ్మణ్యం, ఎన్‌డీసీసీబీ మాజీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, నాయకులు నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

వెంకటగిరి: సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా శుక్రవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మునులాలాపేటలో పేదలకు దుప్పట్లు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

✦ఆరుగురికి గాయాలు

బస్సును పైకి తీస్తున్న క్రేన్

పెళ్లకూరు, న్యూస్‌టుడే: దొడ్లవారిమిట్ట సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తాపడిన ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు విజయవాడ నుంచి బెంగుళూరుకు 21 మంది ప్రయాణికులతో అతివేగంగా వెళ్తున్న బస్సు మార్గ మధ్యలో ఒక్కసారిగా బోల్తా పడింది. ప్రమాదంలో బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, వేలూరుకు చెందిన శ్రీనివాసులు, గుంటూరుకు చెందిన టి.మల్లేశ్వరి ఎం.అంజమ్మ, షణ్ముకనాథ్, ఈశ్వరరావులకు స్వల్పంగా గాయాలయ్యాయి. స్థానికులు వీరిని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్సై నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాంతీయ ఆసుపత్రిలో పురిటిబిడ్డ మృతి

క్రైం కార్నర్

తొట్టంబేడు, న్యూస్‌టుడే: పురిటిబిడ్డ మృతి చెందిన ఘటన శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం చోటుచేసుకుంది. తడకు చెందిన ఓ మహిళ మొదటి కాన్పు నిమిత్తం శ్రీకాళహస్తిలోని జానుల్లా వీధిలో ఉంటున్న పుట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో మహిళకు నెలలు నిండటంతో కుటుంబీకులు గురువారం ప్రాంతీయ ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం ఉదయం సాధారణ కాన్పు సాధ్యం కాకపోవడంతో వైద్యులు సిజేరియన్ చేసి (మగ) శిశువును బయటకు తీశారు. పుట్టిన కాసేపటికే బిడ్డకు గుండె, శ్వాస సంబంధిత సమస్యలు రావడంతో వైద్యులు తిరుపతికి సిఫార్సు చేశారు. 108 వాహనంలో తరలించే ప్రయత్నంలో ఉండగానే బిడ్డ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయమై ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గర్భంలో శిశువు మలాన్ని తిన్నట్లు గుర్తించి, తప్పని స్థితిలో సిజేరియన్ చేయాల్సి వచ్చిందన్నారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తిచేసి శిశువును బయటకు తీసిన కాసేపటికి మృతి చెందినట్లు చెప్పారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

తడ, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో తమిళనాడుకు చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి పూడిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండలంలోని పూడి గ్రామం వద్ద ఏకే స్టీలు దుకాణంలో తమిళనాడు పరిధిలోని విల్లుపురానికి చెందిన జె.చంద్రశేఖరన్(46) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు భార్యకు ఫోన్ చేసి చెప్పి, ఉరేసుకుని మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మరణానంతర పరీక్షల అనంతరం కేసు నమోదు చేసి మృతదేహాన్ని శుక్రవారం బంధువులకు అప్పగించినట్లు ఎస్సై కొండపనాయుడు తెలిపారు.

LOSS OF PASSPORT
I, AYUDHALA VENKATA SUBBAIAH, S/o.RAMA PRASAD Residing at D.No-17-18, Chakalipeta, Venkatagiri Town, Tirupati District, A.P. Pin-524132, I Have Loss my Passport Bering No-Z3071150 Issued on 30-03-2015 and Date of Expiry on 29-03-2025, on 27-10-2025 While Iam Traveling From MRO Centre to my Home by taking Xerox Copies.
If anyone found please
Contact My Ph No: 97013 12783

పగటి వెలుగులు.. పర్యవేక్షణకు తిలోదకాలు

డక్కిలి, న్యూస్‌టుడే: రాత్రిపూట వీధుల్లో వెలుతురు కోసం ఏర్పాటు చేసిన ఎల్ఈడీ దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. ఉదయం ఆరు గంటలకు వెలగకుండా నిలువరించే ప్రక్రియకు పంచాయతీ అధికారులు తిలోదకాలు ఇవ్వడం వల్ల అటు విద్యుత్తు వృథాతో పాటు ఇటు పరికరాలు తొందరగా పాడవుతున్నాయి. డక్కిలి మండలంలో అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

నిర్వహణ కొరవడి

జాతీయ రహదారి- 565 వెంకటగిరి నుంచి రాపూరు వెళ్లే మార్గంలో మిట్టపాళెం, వడ్డిపల్లి, నాగులపాడు కూడలి, పలుగోడు ఇలా అనేక గ్రామాల్లో పగలంతా వెలుగులు జిమ్ముతూనే ఉన్నాయి. ఇక్కడ విద్యుత్తు దీపాల నిర్వహణ కొరవడింది. పంచాయతీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా నిరంతరం వెలుగుల వల్ల వాటి పనితీరు, మన్నికపై ప్రభావం పడనుంది.

నిధుల కొరతతో

గత తెదేపా ప్రభుత్వం ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసి గ్రామాల్లో వెలుగులు తీసుకువచ్చింది. కొన్నిచోట్ల ఎల్టీ లైన్లల్లో మూడు కండక్టర్లు అందుబాటులో లేకపోవడం, మరోవైపు సాంకేతికపరంగా ఆపేలా తగిన పరికరాలు అమర్చకపోవడం వంటి పనులు వివిధ దశల్లో ఆగిపోయాయి. తర్వాత గద్దెనెక్కిన వైకాపా ఐదేళ్ల పాలనలో వీటిని పట్టించుకున్న పాపాన పోలేదు. సచివాలయ వ్యవస్థ వచ్చాక పర్యవేక్షించి పరిష్కార చర్యలు చేపట్టాల్సిన సిబ్బందికి దిశానిర్దేశం చేసే వారే కరవయ్యారు. పంచాయతీల్లో నిధుల కొరతతో మొత్తానికి మండలంలోని ఎక్కువ గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

◆ పల్లెల్లో ఇదీ పరిస్థితి


నాగవోలు కూడలిలో స్తంభానికి రెండు దీపాలు

శాశ్వత చర్యలు

గ్రామాల్లో ప్రస్తుతం త్రిఫేజ్ లైన్లకు సంబంధించి స్తంభాలు నాటే పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయ్యాక నియంత్రికల వద్దే వీధి దీపాలను ఆపేలా తగిన సాంకేతిక పరికరాలను అమర్చేందుకు శాశ్వత చర్యలు తీసుకుంటాం. - రవీంద్రబాబు, డక్కిలి ఎంపీడీవో

ఈనాడు
విశాఖపట్నం
శనివారం 22 నవంబరు 2025 సిటీ 7

డబ్బులు పోసి.. గేట్లు మూసేసి..

విశాఖ నగరంలో కొన్ని చోట్ల నిధులను ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారు. ప్రయోజనకర రీతిలో మాత్రం పనులు చేయడంలేదు. అందుకు బీచ్ రోడ్డులోని చిన్నపిల్లల పార్కే ఉదాహరణ. 'సీఐఐ భాగస్వామ్య సదస్సు' నేపథ్యంలో పార్కు లోపల అందంగా పచ్చిక పరిచారు. మొక్కలు నాటారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇంత చేసినా లోపలికి ఎవరూ వెళ్లే అవకాశం లేకుండా గేటు మూసేశారు. బీచ్ వైపు పడిపోయిన గోడను కట్టకుండా గ్రీన్‌మ్యాట్ అడ్డుగా ఉంచి చేతులు దులిపేసుకున్నారు. –ఈనాడు,విశాఖపట్నం.

అడిగినా ఇవ్వరు.. చెప్పినా వినరు

దూర విద్యా కేంద్రంలో ధ్రువీకరణ పత్రాలకు అష్టకష్టాలు

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం

కొమ్మాదికి చెందిన మహిళ ఏయూ దూర విద్యా కేంద్రంలో ఎంఏ ఆంగ్లం కోర్సు పూర్తి చేశారు. మార్కులజాబితా, ఒరిజినల్ ధ్రువపత్రం కోసం రెండు వారాలుగా ఆ కేంద్రం చుట్టూ తిరుగుతున్నారు. సిబ్బంది రేపుమాపు అంటూ తిప్పి పంపేస్తున్నారు. కొన్ని కీలక నోటిఫికేషన్లు రావడంతో దరఖాస్తు చేసుకోవడానికి గడువు అయిపోతున్న నేపథ్యంలో ఆమె ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

» గాజువాకకు చెందిన రమేష్ బీకాం కోర్సుకు దరఖాస్తు చేశారు. ఐడీ కార్డు, మెటీరియల్ కోసం దూర విద్యా కేంద్రానికి పలుమార్లు తిరిగారు. ఐడీ కార్డు వివరాలు మెయిల్‌కు వస్తాయన్న కనీస వివరాలపై ఎవరూ సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం.

ఏయూ దూర విద్యా కేంద్రంలో పరిస్థితి ఇష్టారాజ్యంగా ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు అందులోని విభాగాల చుట్టూ తిరగడమే సరిపోతోంది. ఎవరికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటున్నారు. మార్కు జాబితాలు, ఓడీల కోసం కార్యాలయంలో అడిగితే ఇంటి చిరునామాకు పంపిచేశామని చెబుతున్నారు. ఒకవేళ వెనక్కి వచ్చినవి చేతికివ్వాల్సి ఉన్నా జాప్యం చేస్తున్నారు. కొందరు విద్యార్థులు రెండు, మూడు వారాలుగా ప్రదక్షిణ చేస్తున్నారు. సరైన సమాచారం ఇవ్వడంలేదనే విమర్శలొస్తున్నాయి.

★ చోడవరానికి చెందిన యువకుడు జర్నలిజం కోర్సులో ఈ ఏడాది చేరాడు. మెటీరియల్ సంబంధిత సమాచారం లేదు. అతని మెయిల్‌కు సగం సబ్జెక్టుల పీడీఎఫ్‌లే వచ్చాయి.

సమాచారం ఏదీ

యూజీ, పీజీ కోర్సుల్లో చేరిన వారికి మెటీరియల్ పంపిణీకి సంబంధించి సరైన సమాచారం ఇవ్వడం లేదు. పుస్తకాల పంపిణీ కూడా సరిగా జరగడం లేదనే ఆరోపణలున్నాయి.

'ధ్రువపత్రాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు గతంలో కంటే ఇప్పుడు సకాలంలో అందిస్తున్నాం. ఎవరికైనా జాప్యమైతే నా దృష్టికి తీసుకురావొచ్చు. వెంటనే వారికి అందేలా చర్యలు తీసుకుంటా' అని ఏయూ దూర విద్యా కేంద్రం సంచాలకులు **ఆచార్య డి.ఎ.నాయుడు** పేర్కొన్నారు.

మెకానికల్ @ అక్రమాలమయం!

జీవీఎంసీ కౌన్సిల్‌లో కార్పొరేటర్ల ధ్వజం

మాట్లాడుతున్న మేయర్ పీలా

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో 132 అంశాలపై చర్చ జరిపి, 131 అంశాలకు ఆమోదం తెలిపారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్ పాల్గొన్నారు.

★ జీవీఎంసీ మెకానికల్ విభాగంలో అవినీతి అధికమైందని కార్పొరేటర్లు కోరారు. 'రాశి' సంస్థ కాంట్రాక్ట్ రద్దు, అపరాధ రుసుము రూ.56 లక్షల వసూలు వ్యవహారంపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. తాజాగా కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు 'రాశి'కి దక్కేలా మెకానికల్ ఇంజినీరింగ్ అధికారులు వక్రం తిప్పుతున్నారని కూటమి కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. కౌన్సిల్ సమావేశం ఉన్నా... మెకానికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్‌కు సెలవు ఎందుకు ఇచ్చారని వైకాపా ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు ప్రశ్నించారు.

'రాశి'కి విధించిన జరిమానా వసూలు చేస్తామని, టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరిగేలా చూస్తామని కమిషనర్ **కేతన్ గార్గ్** పేర్కొన్నారు. రెల్లివీధి పేరు మార్పు అంశాన్ని మేయర్ రద్దు చేశారు.

చెత్త సేకరించే కాంట్రాక్టు వాహనాలతో సరఫరా చేసే కాంట్రాక్ట్ సంస్థ దుర్గా కన్సల్టెన్సీని 9 నెలల కిందటే రద్దు చేసినా, ఇప్పటి వరకు ఎందుకు కొనసాగించారని కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఆ సంస్థ కాంట్రాక్ట్ రద్దు చేశామని కమిషనర్ బదులిచ్చారు.

స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలని, సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని వైకాపా కార్పొరేటర్లు ప్లకార్డులు ప్రదర్శించారు. సిమెంట్ పరిశ్రమను గాజువాక ఎమ్మెల్యే వ్యతిరేకించారని, ఎట్టి పరిస్థితుల్లోనూ పరిశ్రమ ఏర్పాటు కాదని తెదేపా కార్పొరేటర్లు పేర్కొన్నారు.

➤ నగరంలో వీధి దీపాల నిర్వహణ సరిగా లేదని కార్పొరేటర్ బొమ్మిడి రమణ పేర్కొన్నారు. నిర్వాహకులకు నోటీసులు జారీచేశామని, మరోసారి హెచ్చరిస్తామని అధికారులు తెలిపారు.

➤ ముడసర్లోవలో స్థలాన్ని ఆక్రమించి నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ప్రత్యామ్నాయంగా 250 గజాల చొప్పున ఇంటి స్థలం ఇచ్చే ప్రతిపాదనను వైకాపా కార్పొరేటర్లు వ్యతిరేకించారు.

➤ నగరంలో రహదారుల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడాన్ని సీపీఎం ఫ్లోర్ లీడర్ గంగారావు తప్పుపట్టారు. యాదవ సామాజిక భవనానికి పెదగదిలిలో స్థలం కేటాయించడాన్ని పలువురు కార్పొరేటర్లు స్వాగతించగా, గతంలో కేటాయించిన స్థలం ఉంచుతారా..? రద్దు చేస్తారా..? అని భాజపా ఫ్లోర్ లీడర్ గంకల కవిత ప్రశ్నించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు కళింగ వైశ్య అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

★ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కళింగ వైశ్య అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, నవంబరు 22న), రేపు (ఆదివారం, నవంబరు 23న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్స్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

వెలుగుల వేడుక

పోలి పాడ్యమి నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున సింహాద్రి అప్పన్న స్వామి వరాహ పుష్కరిణి వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. –న్యూస్‌టుడే, సింహాచలం

ఆచార్యా.. రూ.500 కోట్లు సాధ్యమేనా..?

★ ఇప్పటికి రూ.కోటి కూడా సేకరించలేదు
★ ముందుకు రాని పూర్వవిద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు మరో ఐదు నెలలు మాత్రమే ఉంది. 2026 ఏప్రిల్ 26న జరిగే ఆ వేడుకలకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉండగా, ఆదిశగా కార్యక్రమాలు వేగవంతం కాలేదు. ఈ ఏడాది ఏప్రిల్ 26న ప్రారంభ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శతాబ్ది ఉత్సవాల పైలాన్ నిర్మాణానికి, మిగిలిన కార్యక్రమాలకు కనీసం రూ.500కోట్లు సేకరిస్తామని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ ప్రకటించారు. ఈ ఏడాదిలో కొత్త భవనాలు నిర్మిస్తామని చెప్పారు. అయితే ఇప్పటి వరకు రూ.కోటి కూడా సమకూరలేదు.

స్పష్టతేదీ... » ఏటా డిసెంబరులో నిర్వహించే పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి దేశంలో పేరెన్నికగన్న పారిశ్రామిక దిగ్గజాలను తీసుకొచ్చేవారు. ఈ బాధ్యతను ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం (అలుమ్ని) వ్యవస్థాపకులు గ్రంధి మల్లికార్జునరావు తీసుకునేవారు. గతంలో రతన్‌టాటా వంటి వారిని తీసుకొచ్చారు. ఈ ఏడాది రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని తీసుకొస్తానని ఆయన చెప్పగా, దానిపై స్పష్టత రాకపోవడంపైనా అనుమానాలు కలుగుతున్నాయి.

స్పందించని పూర్వ విద్యార్థులు.. ఏయూకి మూల స్తంభాలుగా నిలుస్తున్న పూర్వవిద్యార్థులు ముఖం చాటేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈనెల 16న పూర్వ విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి చాలా తక్కువ మంది హాజరుకావడం చర్చనీయాంశమైంది.

ఈ నేపథ్యంలో వీసీ గతంలో ప్రకటించినట్లు పూర్వ విద్యార్థుల నుంచి రూ.500కోట్ల సేకరణ సాధ్యమేనా అనే సందేహం నెలకొంది.

వారు పట్టించుకోనందునే

మూడేళ్ల ముందుగానే శతాబ్ది వేడుకల నిర్వహణ రూట్ మ్యాప్ తయారై ఉండాలని, తన కంటే ముందున్న వీసీలు దీని గురించి పట్టించుకోలేదని పలుమార్లు వీసీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి దానిపై సమగ్రత రాలేదని సమాచారం. ఇప్పటికైనా వర్సిటీ పాలకులు శతాబ్ది ఉత్సవాల ముగింపును ఘనంగా నిర్వహించడానికి పూర్వ వీసీలు, పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలనే సూచనలు వస్తున్నాయి.

సాధనకు ఇదో 'మార్గం'

నగరంలో ఎంతో మంది క్రీడాకారులు స్కేటింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. కానీ, రింక్‌లు అందుబాటులో లేవు. దీంతో పలువురు బాలలు పెద్దలతో వచ్చి నాయుడుతోట - వేపగుంట - గోశాల బీఆర్టీఎస్ 'మధ్య దారి'లో ప్రతిరోజు వేకువ జామున సాధన చేస్తున్నారు. ఆ సమయంలో అటుగా వాహనాలు రాకుండా పోలీసులు స్టాపర్లు ఏర్పాటు చేస్తున్నారు. –న్యూస్‌టుడే, పెందుర్తి

పోటీల్లో నెగ్గాం... అసెంబ్లీలో అడుగుపెడతాం!

విద్యార్థులకు అరుదైన అవకాశం

–న్యూస్‌టుడే, విశాలాక్షినగర్, బృందం

జిల్లా నుంచి ఏడుగురు విద్యార్థులకు అరుదైన అవకాశం దక్కింది. ఈ నెల 26న అమరావతిలో నిర్వహించే 'మాక్ అసెంబ్లీ'లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. రాజ్యాంగ సంబంధిత అంశాలపై వివిధ దశల్లో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభతో సత్తా చాటారు. ఒక్కో నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే తరహాలో పాల్గొని మాట్లాడేందుకు సన్నద్ధమవుతున్నారు. వీరంతా అసెంబ్లీలో కూర్చొనే అవకాశం కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో వారేమన్నారంటే...

రాకేష్ పాత్రో (దక్షిణం)

» **తరగతి :** 9 (ఎంజీఎం ఉన్నత పాఠశాల, డాబాగార్డెన్స్)

» పోటీ ఉందనగానే ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయించి ముఖ్యమైన అంశాలపై పట్టు సాధించా. హెచ్ఎం నాగభూషణం, సాంఘికశాస్త్రం ఉపాధ్యాయురాలు ఎం.ఉమాగాంధీ చక్కటి ప్రోత్సాహం అందించారు. మా ఎమ్మెల్యే తరువాత అసెంబ్లీలో కూర్చొనే అవకాశం నాకే రావడం ఎంతో సంతోషంగా ఉంది. అక్కడి కార్యక్రమాల్లోనూ ఉత్సాహంగా పాల్గొంటా.

డీపీకేవీ నాగసతీష్ (పశ్చిమం)

» **తరగతి:** 9 (మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల)

» నాన్న చనిపోయారు. అమ్మ దుర్గ కూలి పనులకు వెళ్తోంది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించే పోటీలో గెలుపొందిన వారిని అసెంబ్లీకి తీసుకెళ్తారని మా ప్రధానోపాధ్యాయులు లంక అరుణకుమారి చెప్పారు. ఇందుకు ఎలా సన్నద్ధమవ్వాలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వరలక్ష్మి సూచించారు.

ఎస్. దుర్గా రవికుమార్ (భీమిలి)

» **తరగతి:** 10 (జ్యోతిబా పులే బీసీ గురుకుల పాఠశాల)

» క్విజ్, వ్యాసరచన, జనరల్ అవేర్‌నెస్ కోసం పాఠశాల గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకున్నాను. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఉపయోగపడింది. రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రావడం అద్భుతమైనది. ఎంతో ఆనందంగా ఉంది. సింహాచలం గురుకులంలో చదవడం వల్లనే ఇది సాధ్యమైంది. నమూనా అసెంబ్లీలోనూ రాణించి మా గురుకులం సత్తా చాటేందుకు ప్రయత్నిస్తా.

వి. హర్షవర్ధన్ (ఉత్తరం)

» **తరగతి:** పది (జీవీఎంసీ ఉన్నత పాఠశాల, ఎన్‌జీజీఓఎస్‌కాలనీ, 26వ వార్డు)

» నాన్న ప్రకాశరావు సెక్యూరిటీ గార్డు అమ్మ పద్మావతి గృహిణి. ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి పరీక్షపై అవగాహన కల్పించారు. రోజూ గంటన్నర నుంచి రెండు గంటల పాటు సాధన చేశా. నియోజకవర్గ స్థాయిలో విజేతగా నిలిచినందున అసెంబ్లీని చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా.

కె.యోగి

» **తరగతి:** 9 (కృష్ణాపురం గురుకుల పాఠశాల)

» వ్యాస రచన, క్విజ్‌లో రాణించాను. పాఠశాల ప్రిన్సిపల్ వి.రత్నవల్లి, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాధన చేశాను. అసెంబ్లీని సందర్శించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది.

వై.రుషి (గాజువాక)

» **తరగతి :** 8 (పాఠశాల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నడుపూరు)

» మాది పెదగంట్యాడ. నాన్న మధు ప్రైవేటు పనులు చేస్తుంటారు. ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్ చొరవతో ప్రత్యేకంగా కొన్ని అంశాలపై దృష్టి సారించా. రాష్ట్రంలో ఎక్కువ మంది 9, 10 తరగతులకు చెందిన వారే అర్హత సాధించారు. 8వ తరగతి విద్యార్థులు కేవలం 9 మంది ఉన్నారు. అందులో నేను ఒకడిని.

ఎస్.లికేశ్ (పెందుర్తి)

» **తరగతి:** 10 (జ్యోతిబా పులే గురుకుల పాఠశాల, పెదనరవ)

» పోటీ విషయమై సోషల్ ఉపాధ్యాయుడు సింహాద్రి సతీశ్, ప్రిన్సిపల్ రూప అందరికీ చెప్పి సన్నద్ధతపైనా వివరించారు. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాను. రాజ్యాంగం గురించి తెలుసుకున్నా. ఇప్పటివరకు ఇలాంటి ఆలోచన ఏ ప్రభుత్వం చేయలేదు. ఈ కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తే బాగుంటుంది.

ముత్యాల్లాంటి రాతకు...బహుమతి!!

మధురవాడ, న్యూస్‌టుడే: ప్రస్తుత తరంలో పిల్లలు, యువత క్రమక్రమంగా దస్తూరికి దూరమవుతున్నారు. అధిక శాతం మంది సామాజిక మాధ్యమాలపై ఆధారపడుతూ సమాచారం పంపడం, తెలుసుకోవడం చేస్తున్నారు. విద్యాలయాల్లో సైతం డిజిటలైజేషన్ కనిపిస్తోంది. ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లతో ఆన్‌లైన్ విధానాల ద్వారా ఉపాధ్యాయులు తరగతులు బోధిస్తున్నారు. ఈ క్రమంలో దస్తూరి (రాత) మరుగున పడకుండా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో తపాలాశాఖ చేతిరాత పోటీలకు శ్రీకారం చుట్టింది. 'ధాయి ఆఖర్' లేఖ పేరుతో రాష్ట్ర (సర్కిల్), జాతీయ స్థాయి పోటీలకు ఆహ్వానం పలుకుతోంది.

★ **పౌరులందరికీ అవకాశం..:** 18 ఏళ్ల లోపు, 18 ఏళ్లు పైబడిన విభాగాల్లో దేశ పౌరులందరికీ లేఖ రచనా పోటీలు నిర్వహించి ఉత్తమ రచనలకు బహుమతులు అందిస్తారు. లేఖతో పాటు వయసు ధ్రువీకరణ పత్రం జత చేయాల్సి ఉంటుంది. 'లెటర్ టు మై రోల్ మోడల్' అనే అంశంపై తెలుగు లేదా హిందీ, ఆంగ్ల భాషల్లో స్వదస్తూరితో లేఖ రాయాలి. ఇన్‌లాండ్ లెటర్‌లో 500 పదాలు, లేదా ఎన్వలప్ ఏ-4 సైజ్ లెటర్‌లో 1000 పదాలకు మించకుండా ఉండాలి.

నగదు బహుమతులిలా..: రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ.25 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు.. జాతీయ స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ.50 వేలు, రూ.25 వేలు, రూ.10 వేలు నగదు బహుమతులు అందిస్తారు.

★ **దరఖాస్తు ఇలా పంపాలి..:** స్వదస్తూరితో రాసిన లేఖలను డిసెంబర్ 8వ తేదీ లోగా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్, విశాఖ డివిజన్, విశాఖ-530001 చిరునామాకు పంపాలి. ఇన్‌లాండ్ కవర్, ఎన్వలప్‌పై 'ఎంట్రీ ఫర్ ధాయి ఆఖర్ 2025-26' అని రాసి స్పీడ్ పోస్టులో వేయాలి.

VISWANADHA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
AFFILIATED TO JNTU - GURAJADA - VIZIANAGARAM, APPROVED BY PCI, NEW DELHI, NAAC 'A'
Mindhivanipalem (V), Sontyam (P), Anandapuram (M), Visakhapatnam (Dist) -531173. E-mail : principalvnip20@gmail.com

ADMISSION NOTIFICATION FOR 1st B.PHARMACY / PHARM-D UNDER CATEGORY - B NRI / NON NRI SEATS - 2025-26

Applications are invited from eligible candidates for admission into 1st year B.Pharmacy/ Pharm-D under Category - B (NRI / Non NRI) for the academic year 2025 - 26.

COURSE	INTAKE	CAT – B SEATS
B. PHARMACY	100	30
PHARM D	30	09

ELIGIBILITY: Candidate should have passed the qualifying examination with not less than 50% Marks in aggregate or in the Group subjects. Last date for submission of filled in applications to the college on or before 23.11.2025. The admissions shall be made as per the guidelines. Few seats are left vacant under SPOT ADMISSIONS.

For Details Contact: 9440895977 / 9985407591 / 9866532186
- PRINCIPAL

పని 'పట్టే' వ్యూహం!

కుక్కల నియంత్రణపై జీవీఎంసీ దృష్టి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కల్ని నియంత్రించాలని, బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఎక్కువ మంది జన సంచారం ఉండే ప్రాంతాల్లో శునకాలు కనిపించకూడదని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆయాచోట్ల తిరుగుతున్న కుక్కల్ని రెండు వారాల్లోపు షెల్టర్లకు తరలించాలని పేర్కొంది. దీంతో మహా విశాఖ నగర పాలక సంస్థ అధికారులు అప్రమత్తమయ్యారు.

» నగరంలో వీధి కుక్కలు : **1.80 లక్షలు (సుమారు)**
» ఏటా జీవీఎంసీ చేస్తున్న కు.ని. శస్త్రచికిత్సలు : **10 వేలు**
» సుప్రీం కోర్టు సూచించిన ప్రాంతాల్లో కుక్కలు : **20 వేలకు పైనే..**

ఇదీ పరిస్థితి..:

➤ విశాఖలో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు తరచూ మనుషులపై దాడులు చేయడంతో పాటు, ద్విచక్ర వాహనాల చోదకుల్ని వెంబడిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ➤ జీవీఎంసీ పరిధిలో నాలుగు చోట్ల కు.ని.శస్త్రచికిత్సలు చేసే కేంద్రాలు ఉన్నాయి. సిబ్బంది తీసుకొచ్చే శునకాలకు పశువైద్యులు శస్త్రచికిత్సలు పూర్తి చేసి, మూడు రోజుల పాటు పర్యవేక్షణలో ఉంచి బయటకు విడిచిపెడుతుంటారు.

➤ నగరంలో చాలా మంది తమ ఇళ్లలో పెంచుకుంటున్న శునకాలకు జీవీఎంసీ నుంచి లైసెన్సులు తీసుకోవడం లేదు. యాంటీ రేబిస్ టీకాలను సకాలంలో వేయించకుండా, చుట్టు పక్కల నివాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

కమిషనర్ ఉత్తర్వులు: కుక్కల నియంత్రణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జిల్లా విద్యాశాఖాధికారికి, రైల్వే, ఆర్టీసీ అధికారులకు తెలియజేయాలని **కమిషనర్ కేతన్‌గార్గ్** ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లోకి కుక్కలు రాకుండా చర్యలు చేపట్టాలని, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, ప్రజారోగ్యం సిబ్బంది పర్యవేక్షించాలన్నారు.

12న ఎన్జీఓ సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీఓ సంఘం విశాఖ నగర కమిటీ ఎన్నికను డిసెంబరు 12న కలెక్టరేట్ ఆవరణలోని ఎన్జీఓ హోమ్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షులు కె. ఈశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

★ డిసెంబరు 5న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామపత్రాల స్వీకరణ ఉంటుందన్నారు. ఎన్నికల అధికారిగా ఏవీఎస్ఎస్వీ. సుబ్రహ్మణ్యం, సహాయ ఎన్నికల అధికారిగా పి. అప్పలరాజు, పరిశీలకులుగా ఏవీ. సత్యనాగమణి వ్యవహరిస్తారన్నారు.

(c) eenadu

కనకమహాలక్ష్మి అమ్మవారు

జ్యోతి వెలిగిస్తున్న దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు, చిత్రంలో ఈఓ శోభారాణి, తదితరులు

మార్గశిర మాసోత్సవాలు ప్రారంభం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం మార్గశిర మాసోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు, వేదపండితుల సమక్షంలో ఉదయం 8.45 గంటలకు విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నెల రోజుల పాటు కొనసాగే ఉత్సవాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేశామని, భక్తులు సహకరించాలని కోరారు. త్రికాల సమయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. ఆలయ అనివేటి మండపంలో లక్ష్మీహోమం, వేదపారాయణం, కుంకుమ పూజలకు శ్రీకారం చుట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ శోభారాణి, ఏఈఓలు రాజేంద్రకుమార్, ఆనంద్‌కుమార్, ఈఈ రమణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలి పాడ్యమి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: కార్తికమాసం ముగిసిన నేపథ్యంలో పోలి పాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న స్వామి వరాహ పుష్కరిణి దివ్యతేజ ప్రకాశంతో వెలిగిపోయింది. వేలాదిగా తరలి వచ్చిన భక్త జనం పుష్కరిణి జలాల్లో దీపాలు విడిచిపెట్టి కార్తిక దామోదరుడిని మనసారా స్మరించుకున్నారు. వరాహ పుష్కరిణి వద్ద శుక్రవారం వేకువజామున పోలి పాడ్యమి వేడుక వైభవోపేతంగా జరిగింది. సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో చెరువు వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. గోపాలపట్నం సీఐ ఎల్.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐలు అప్పలనాయుడు, రామారావు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులు కలశం కూడలి నుంచి పుష్కరిణి రహదారిలో వాహనాలను నియంత్రించారు. భక్తుల రాకతో పుష్కరిణి పరిసరాలు జన సందోహంగా మారాయి.

పుష్కరిణి వద్ద భక్తుల కోలాహలం

సమస్యలు పరిష్కరించి.. అభివృద్ధికి ఊతమివ్వండి..!

జీవీఎంసీ కౌన్సిల్‌లో గళమెత్తిన కార్పొరేటర్లు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగర పరిధిలోని పలు వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కార్పొరేటర్లు విన్నవించారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు.

సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు

★ దువ్వాడ రైల్వేస్టేషన్‌కు అనుసంధాన రహదారులు నిర్మించాలని... లేళ్ల కోటేశ్వరరావు (86వ వార్డు కార్పొరేటర్), నగరంలో యూజీడీ, కాలువల నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని.. బీశెట్టి వసంత (33), అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని.. చెన్నా జానకిరామ్(37), పురమిత్ర యాప్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని సేనాపతి వసంత(97) కోరారు.

★ ఆర్సెలార్ మిత్తల్ పరిశ్రమకు విస్కో ద్వారా వస్తున్న నీటిలో 45 శాతం ఇచ్చేలా ప్రతిపాదించడం సరికాదని.. గంగారావు(78), కే-1, కే-2లో సమస్యల్ని పరిష్కరించాలని.. ముత్తంశెట్టి ప్రియాంక(6), ఎంవీవీ, ఎంకే ప్రాజెక్టు అవినీతిపై విచారణ పూర్తి చేసి, చర్యలు చేపట్టాలని.. బొండా జగన్నాథం(87), గాజువాకలో ఆశీలు వసూలు చేస్తున్న గుత్తేదారు, సహకరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని.. గంధం శ్రీనివాసరావు(76) అన్నారు.

★ భీమిలి నాలుగు మండలాలను జీవీఎంసీలో విలీనానికి ప్రతిపాదించడం సరికాదని.. ఏడుకొండలరావు (4), తెదేపా కార్పొరేటర్లకే ఎక్కువ నిధులు ఇస్తున్నారని.. కందుల నాగరాజు (32) అన్నారు.

★ శివశక్తినగర్ రహదారికి టీడీఆర్‌లు ఇవ్వాలని, నగరంపాలెం, బక్కన్నపాలెం రహదారులు పూర్తి చేయాలని.. మొల్లి హేమలత(5), కొండవాలులో సౌర దీపాలు ఏర్పాటు చేయాలని.. అక్కరమాని రోహిణి(12), ముడసర్లోవ పార్కు చుట్టూ రక్షణ గోడ నిర్మించి, పార్కులో మౌలిక వసతులు కల్పించాలని... కెల్ల సునీత(13), కేఆర్ఎం కాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని మొల్లి లక్ష్మి(16), పీఎఫ్, ఈఎస్ఐ నిధులు మహిళా సంఘాల నుంచి వసూలు చేసి, కార్మికులకు చెల్లించాలని రాపర్తి కన్నా(93) కోరారు.

అండర్-23లో 'ఆంధ్ర' విజయం

గెలుపొందిన జట్టు క్రీడాకారులు, నిర్వాహకులు

ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ (103 పరుగులు)

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : అండర్-23 క్రికెట్ పోటీల్లో ఆంధ్ర జట్టు 58 పరుగుల తేడాతో ఒడిశా జట్టుపై విజయం సాధించింది. శుక్రవారం బరోడాలో జరిగిన మ్యాచ్‌లో తొలుత ఆంధ్ర జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ 103 (4×6, 6×6), ఎం.హేమంత్‌రెడ్డి 65, కె.ఎస్.ఎన్.రాజు 57 పరుగులతో సత్తా చాటారు. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఒడిశా జట్టు 47 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులో టి.ముండే 50 పరుగులు చేశాడు. ఆంధ్ర బౌలర్ టి.సాయిశ్రావణ్ 3 వికెట్లు తీశాడు.

నిరాడంబరంగా ఐఏఎస్ అధికారుల వివాహం

యువ ఐఏఎస్‌లు తిరుమణి శ్రీపూజ, ఆదిత్యవర్మ

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం, అనకాపల్లి: జీవితంలో ఒక్కసారి చేసుకునే వివాహ వేడుక. కలకాలం గుర్తుండిపోవాలంటూ రూ.కోట్లు ఖర్చు చేస్తున్న నేటిరోజుల్లో ఐఏఎస్ అధికారులు నిరాడంబరంగా వివాహం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పీవో, ఇన్‌ఛార్జి జేసీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తిరుమణి శ్రీపూజ, మేఘాలయ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఆదిత్యవర్మ కుటుంబీకులు, అత్యంత సన్నిహితుల మధ్య వివాహం చేసుకున్నారు. శుక్రవారం విశాఖపట్నంలోని సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకున్నారు.

పారదర్శకంగా భూ సర్వే ప్రక్రియ

మాట్లాడుతున్న ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, చిత్రంలో ఎమ్మెల్యేలు, అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు సమగ్ర ప్రణాళికతో కూడిన కార్యాచరణ సిద్ధం చేసి.. క్షేత్రస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర శాసన సభ పిటిషన్ల కమిటీ ఛైర్మన్, ఉప సభాపతి కె.రఘురామకృష్ణరాజు ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో రెవెన్యూ, సర్వేశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి భూ సంబంధిత సమస్యలు, రీసర్వే, ఇతరత్రా అంశాలపై ఆరా తీశారు. సర్వే ప్రక్రియ, అభ్యంతరాల స్వీకరణ పారదర్శకంగా ఉండాలన్నారు. సంచార మేజిస్ట్రేట్ బృందాలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ... భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో సవరణలు చేయాలని, 22ఏ జాబితాలో చేర్చిన జిరాయితీ భూములను పునఃపరిశీలించాలని కోరారు. అలాగే ఉక్కు ఆర్ కార్డు కలిగిన వారికి ప్రయోజనం చేకూర్చాలని, విమల విద్యాలయం నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. విద్యాలయం విషయమై కేంద్ర మంత్రితో చర్చించేందుకు డిసెంబరు 2న దిల్లీకి రావాలని గాజువాక ఎమ్మెల్యే పల్లాకు కమిటీ ఛైర్మన్ రామకృష్ణంరాజు సూచించారు. ఏపీఐఐసీ లేఅవుట్, కూర్మన్నపాలెం బస్‌స్టాండ్ స్థలం సమస్యపై పల్లా ప్రస్తావించారు. సర్వేశాఖ సంచాలకులు కూర్మనాథ్, కలెక్టర్ హరేంధిరప్రసాద్, శాసనసభ ఉప కార్యదర్శి రాజ్‌కుమార్, జేసీ మయూర్‌అశోక్, ఆర్డీఓలు సుధాసాగర్, సంగీత్ మాథుర్ తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
DISTRICT OFFICE: VISAKHAPATNAM
EMPLOYMENT NOTIFICATION

No.P.Admn/LPG Mechanics Recruitment/2025 Date: 22.11.2025

Applications are invited to engage the services of **Two (02) LPG Mechanics on Outsourcing basis** at APSCSCL LPG outlet, Seethammadhara, Visakhapatnam to attend installation work, Connecting appliances to Cylinders / refills and pressure regulators and other works as per the agreement with LPG.

Sl. No.	POST	No. of Posts	ELIGIBILITY CRITERIA
1	LPG Mechanic	2	✦ Should have passed 10th class / Matriculation / ITI (Fitter) EXPERIENCE: 1. Minimum 3-5 years of experience in LPG installation, maintenance, and repair. 2. Experience with various LPG brands and models. 3. Knowledge of Safety protocols and troubleshooting techniques

✦ AGE LIMIT:

S.No	Post	Age Limit Min.	Age Limit Max.
1	LPG Mechanic	21	40

REMUNERATION:
The consolidated monthly remuneration is Rs. 18,500/- (Rupees eighteen thousand five hundred only)

Applicants should apply in the prescribed format as per the notification by enclosing relevant attested copies of certificates and send applications by Register Post or in person **from 22.11.2025 10.30 AM to 29.11.2025 on or before 05.00 PM** on all working days to the address of District Civil Supplies Manager office, Andhra Pradesh State Civil Supplies Corporation, D.No 11-09-18, Daspalla layout, Visakhapatnam district

Contact Nos: **District Civil Supplies Manager 7702003550, Assistant Manager (General) - 9963479146.**

CONDITIONS:
1. Filled application forms should reach Andhra Pradesh State Civil Supplies Corporation Limited, D.No 11-09-18, Daspalla layout, Visakhapatnam with attested Xerox copies in support of qualification, Date of Birth and Residence on **or before 29.11.2025 at 5.00 PM** on all working days in sealed cover duly mentioning the name of the post applied for on the cover.
2. This recruitment is purely on outsourcing basis. The applicants can't have any right to claim for continuance in the post and the selected candidates may be terminated without giving any notice, even in the middle of the service.
3. The selection will be confirmed on the production of all requisite original documents otherwise his candidature will not be considered.

Sd/- **K.MAYUR ASHOK**
Joint Collector & EOED, APSCSCL : Visakhapatnam

కిడ్నీ వ్యాధుల మూలాలపై సమగ్ర అధ్యయనం

మాట్లాడుతున్న ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ విశ్రాంత ఉప కులపతి డాక్టర్ టి.రవిరాజు, చిత్రంలో వైద్యాధికారులు కృష్ణవేణి, జి.ప్రసాద్, సంధ్యాదేవి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులకు కారణమైన మూలాలను గుర్తించేందుకు సమగ్ర అధ్యయనం చేయనున్నట్లు సీకేడీయూ (క్రానిక్ కిడ్నీ డిసీజెస్ అన్ నోన్ ఎడియాలజీ) ప్రాజెక్టు మెంటార్, మూత్రపిండాల వ్యాధుల వైద్య నిపుణులు, ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ పూర్వ ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు తెలిపారు. శుక్రవారం ఆంధ్ర వైద్య కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) కిడ్నీ వ్యాధులపై సమగ్ర అధ్యయనం కోసం రూ.6.20 కోట్ల విలువ చేసే ప్రాజెక్టును కేజీహెచ్‌కు మంజూరు చేసింది. మూడేళ్ల వ్యవధిలో సర్వే పూర్తి చేయాల్సి ఉంటుంది. వ్యాధి మూలాల ఆధారంగా మూడు రకాల ఔషధాలు అందిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి. క్షేత్రస్థాయిలో సేకరించిన నమూనాలకు కేజీహెచ్‌లో పరీక్షలు నిర్వహిస్తాం. పరీక్షల నిర్వహణకు వీలుగా రూ.కోటి విలువతో అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ల్యాబ్‌ను కేజీహెచ్‌లో ఏర్పాటు చేస్తాం. అధ్యయన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తాం" అని రవిరాజు అన్నారు. సమావేశంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

నగర ఎస్సైలకు బదిలీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సైలను బదిలీ చేస్తూ సీపీ శంఖబ్రతబాగ్చీ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. దువ్వాడ శాంతి భద్రతల ఎస్సై ఎల్.శ్రీనివాసరావును దువ్వాడ క్రైం విభాగానికి, త్రీటౌన్‌లో శాంతి భద్రతల విభాగం ఎస్సై ఎస్.సంతోష్‌కుమార్‌ను ద్వారకాస్టేషన్ శాంతి భద్రతల విభాగానికి, ద్వారక స్టేషన్ క్రైం ఎస్సై ఎస్.రాజును త్రీటౌన్ శాంతి భద్రతల విభాగానికి, ద్వారకాస్టేషన్ శాంతి భద్రతల ఎస్సై ధర్మేంద్రను దువ్వాడ శాంతి భద్రతల విభాగానికి బదిలీ చేశారు.

పసికందు హత్యపై దర్యాప్తు ముమ్మరం

మాధవధార, న్యూస్‌టుడే: పసికందు శరీర భాగాలు ముక్కలు ముక్కలుగా నరికేసి కాలువలో పడేసిన కేసులో కంచరపాలెం పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపడుతున్నారు. సంఘటన జరిగిన ప్రాంతం కొండవాలు కావడంతో కొండపై ఎవరైనా అనుమానితులు సంచరిస్తున్నారా, కొండ వెనుక నుంచి బయట వ్యక్తులు వస్తున్నారా తెలుసుకోవడానికి శుక్రవారం డ్రోన్ కెమెరా ద్వారా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. కొండ పైభాగాన కొన్ని ఇళ్లు ఖాళీగా ఉండటంతో అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రస్తుతం ఆ ఇళ్లల్లో ఎవరూ ఉండటం లేదు. బయట వ్యక్తులు వాటిని స్థావరాలుగా చేసుకొని ఈ దారుణానికి పాల్పడ్డారేమోనని పోలీసులు విచారణ చేస్తున్నారు. ఆ ఇళ్లలో రక్త నమూనాలు ఏమైనా ఉన్నాయా లేదా అని పరిశీలిస్తున్నారు. జాతీయ రహదారి కెమెరాల్లో రికార్డయిన అనుమానితులను ఒక్కొక్కరిని విచారిస్తున్నారు. ఆరోజు అర్ధరాత్రి 1 గంట నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు అటుగా రాకపోకలు సాగించే వారిని కెమెరాల ద్వారా గుర్తించి విచారణ చేస్తున్నారు.

ఇద్దరు యువకుల ప్రేమ'యుద్ధం'..

యువతి సమక్షంలో పరస్పర దాడులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ యువతిని ప్రేమించిన ఇద్దరు యువకులు ఆమె సమక్షంలోనే పరస్పరం దాడులు చేసుకున్న ఘటన ఇది. మూడో పట్టణ పోలీసులు తెలిసిన వివరాలిలా ఉన్నాయి.. విజయనగరం జిల్లా భోగాపురం ప్రాంతానికి చెందిన ఓ యువతిని అదే ప్రాంతానికి చెందిన సిరిగుడి చైతన్య (21), విశాఖకు చెందిన సూర్య కార్తికేయన్ (22) కొంత కాలంగా ప్రేమిస్తున్నారు. యువతి సిరిపురం ప్రాంతంలో ప్రైవేటుగా ఉద్యోగం చేస్తోంది. ఆమె కోసం ప్రేమికులిద్దరు తరచూ గొడవలు పడుతున్నారు. వారి మధ్య రాజీ కుదర్చాలని శుక్రవారం ఉదయం సిరిపురం ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఇద్దరిని సమావేశ పరిచింది. అయితే గొడవ సద్దుమణగకపోగా ఇంకా పెరిగింది.. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ప్రారంభించారు. ఈ క్రమంలో చైతన్య కత్తితో కార్తికేయన్‌ను పొడవడానికి ప్రయత్నించాడు. తోపులాటలో కత్తి కార్తికేయన్ మోచేయి, మణికట్టు వద్ద తగిలి గాయాలయ్యాయి. దీంతో యువతి భయపడిపోయి మూడో పట్టణ పోలీసులకు సమాచారం అందించింది. సీఐ పైడయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ బాష కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. కార్తికేయన్ బీటెక్ పూర్తి చేసి గేట్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. తమిళనాడుకు చెందిన ఈ యువకుడు కుటుంబంతో కలిసి సిరిపురంలో నివాసం ఉంటున్నాడు. చైతన్య డిగ్రీ పూర్తి చేశాడు.

'విస్కో డీఈఈ'గా మాధవరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖపట్నం పరిశ్రమల నీటి సరఫరా సంస్థ(విస్కో)లో ఉప కార్యనిర్వాహక ఇంజినీర్‌గా ఏడాది పాటు విధులు నిర్వహించేందుకు కేవీ మాధవరావును అనుమతిస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎలమంచిలి మున్సిపాలిటీలో డీఈఈగా విధులు నిర్వహిస్తూ, ప్రస్తుతం సెలవులో ఉన్న మాధవరావుకు నూతన బాధ్యతలు అప్పగించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	105	103
లైవ్	132	123
డ్రెస్డ్	191	216
స్కిన్‌లెస్	218	226

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
Caravan Sales: Suitable for Farm House, Resorts & Staying Purpose. Price: 13 Lacs. ✆ 7675950509, 9885884213.

BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.
శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER
BOYS HOSTEL FOR LEASE IMMEDIATELY FULLY FURNISHED 5FLOORS with STRENGTH Near GITAM University Opp: Silver OAK School YENDADA VIZAG ✆ 9010396396, 9390461426

BUILDING CONSTRUCTION
TDR AP & TELANGANA BONDS BUY & SELL LAXMAN ✆ 9989908899 9030178636

FINANCIAL SERVICES
ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

PEOPLE CARE
OLD AGE HOME
శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022
ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, ఫ్లైవే బస్టాప్ దగ్గర. 7794948777.
గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సీ వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫీజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086.

REAL ESTATE
GENERAL
వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911.

మీ ప్లాట్స్‌ను అమ్మాలనుకుంటున్నారా అయితే ఈ రోజే సంప్రదించండి. DTCP & VUDA అప్రూవల్ ప్లాట్స్ మాత్రమే. డైరెక్ట్ కస్టమర్స్ మాత్రమే. ✆ 9885848582.

FLAT FOR SALE
GAJUWAKA
Gajuwaka & Aganampudi Flat for Sale 2BHK East & West Facings Contact Phone Number: 9392478947, 9100682263.
MVP COLONY
2300 SFt. Flat for Sale 3BHK East Facing @ Lawsonsbay Colony Visakhapatnam Contact Phone Number: 7382836588, 7396583399.
FLATS FOR SALE READY TO OCCUPY MVP COLONY 3 BHK each Flr. single Flat 2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG 9000922731 9866122731
MADDILAPALEM
Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.
PENDURTHI
1080 Sft. with Car Park, 2 B/R Luxury Flat, Sarada Peetam Back side, Pendurthy Police Station Down. 9866811112, 9642211112.
పెందుర్తి శారదాపీఠం దగ్గరలో 1080 Sft, W/F, 4th ఫ్లోర్, 2 BHK Flat & పెందుర్తి మెయిన్‌రోడ్, 5th ఫ్లోర్, 930 Sft, S/F, 2 BHK Flat (సింగిల్ ఫ్లాట్ 32 లక్షలు) అమ్మకానికి కలవు. ✆ 70755 53377.
SEETHAMMADHARA
East Facing 3BHK 5th floor fully furnished 2000 Sft, car parking & all amenities. Near Alluri Statue. Contact Ph: 8639774647
SUJATHANAGAR
3 BHK, 6yrs Old E/F 1350 sft. wood work, 100ft Road, 2 BHK, 1060 Sft. Grills 2Y old Sujathanagar ✆ 7997274447, 8639168165.
Just Pay 5L Own your Flat 2BHK 1000Sft. E/N facing 2yrs old F-Ceiling Lift CarPark Nr DAV School Sujathanagar.7075566399
GENERAL
2BHK 1125 Sft East & West Facing Flats for sale at Pineapalle Colony Arilova, with Car park. ✆ 9866909622, 7396663627.
A brand new 2 BHK flat in Endada for sale. Ready to Occupy. Owner Contact: Phone Number 7893503632.

HOUSE FOR SALE
ATCHYUTAPURAM
121Sq.Yds. Cellar+G+1 Building for sale. North-East Facing. Exclnt Vastu - Prime Location Assured Rental. A.G.M.T. ✆ 9885824528.
GAJUWAKA
Gajuwaka B.C.Road 2 BHK &3 BHK Best Rental Income Property 300 Sq.Yd. 4 Cr, S+G+2 House for Sale. ✆ 9392478947, 9100682263.

GENERAL
పెందుర్తి- దొగ్గవానిపాలెం E/F 147చ॥గ॥ గ్రౌండ్ 2 BHK+ పైన ఓపెన్ సెల్లార్, 2 ఫ్లోర్స్ GVMC ప్లాన్ అప్రూవల్‌తో ఇల్లు అమ్మకం. ✆ 8125222119.

PLOT FOR SALE
ANANDAPURAM
Google Data Center @Tarluvada (IT-HUB) Premium Plots 40&60 Ft Roads Meni-Rest & Swimming pool, Bank Loan. ✆ 8309646918.
ANAKAPALLI
Google Data సెంటర్‌కి దగ్గర నీలకుండీలు శొంఠ్యాంలో VMRDA/ RERA అప్రూవ్డ్ Open Plots సేల్. బ్యాంకు లోన్ సౌకర్యం. Contact Ph: 9949375838.
ATCHYUTAPURAM
Vizag Economical Zone Atchutapuram - Yelamanchili 200 Ft Approching Rd. Commercial Plots Sale. VMRDA. ✆ 8639765271.
DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact Phone Number: 9923879631.
BEACH ROAD
VUDA Approved 167 Sq.Yds. Near INS Kalinga Beach Road to 500 Mts. 30/50 Developed Area. ✆ 9949717045.
BHOGAPURAM
Highway Facing Thalluri Township & CMR Gold- Field N/E Corner & N/F, E/F 200, 267, 400, 533 Sq.yds Bank Loan Avl. ✆ 8309646918.
VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ ఐనాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంక్‌లోన్ ఫెసిలిటితో సేల్ Contact Phone Number: 7995105369.
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్ సదుపాయంతో VUDA అప్రూవల్ ప్లాట్లు అమ్మకం. ✆ 8686997700.
KOTHAVALASA
కోహినూర్ హిల్స్ లేఅవుట్ కొత్తవలసలో 1200 గ॥ ప్లాటు (90x120) అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కొరకు డెవలప్మెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తిగల బిల్డర్స్ సంప్ర॥ 8885611779.
NADకి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని ఆనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.
కొత్తవలసకి అతిచేరువలో ప్లాంటేషన్ సదుపాయంతో, రాయపూర్ హైవేకి దగ్గరలో ప్లాట్ అమ్మకమునకు కలవు. సంప్రదించండి. ✆ 9951611123.
KURMANNAPALEM
స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్‌కి 1KM దూరంలో ఉన్న దేశపాత్రునిపాలెంలో 900గ. స్థలం మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్ అమ్మకం. 9849551282, 9963632244.
PENDURTHI
వేపగుంటకి 5KM, పెందుర్తికి 3KM పినగాడి పంచాయితీలో నార్త్, ఈస్ట్, సౌత్ ఫేసింగ్ బిట్లు 40ft,100ft రోడ్స్. Contact: 9704441006, 7661061837.
TAGARAPUVALASA
Thagarapuvalasa Y Jn, NH facing plots Ready to construct useful for duplex, hostel, commercial etc. ✆ 9992273747.
GENERAL
VMRDA Approved Plots for Sale. Spot Registration Nr. Bhogapuram, Anandapuram, Bheemili, Kothavalasa. Contact Ph: 8333747577.
విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుపక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.
VMRDA ప్లాట్లు. తగరపువలస, దాకమర్రి, అచ్యుతాపురం. Google డేటా సెంటర్ చేరువలో. Please Contact Phone Number: 9246657272.
రణస్థలం మెయిన్‌రోడ్‌లో విజయలక్ష్మీనగర్ లేఔట్‌లో 239 చ॥గ॥, 40 అ॥ రోడ్డు, 2 రోడ్ల కార్నర్, ప్లాట్ నెంబర్-69 (గజం 9,000) అమ్మకానికి కలదు. Contact Cell: 70755 53377.
81 చ॥గజాలు ఉడా అప్రూవ్డ్, ఇంటి స్థలము 11 లక్షలు అమ్మకమునకు కలదు. సింహాచలంకి 6KM దూరంలో దబ్బంద గ్రామం Cont: 8759199999.

TO LET
COMMERCIAL
BEACH ROAD
TO-LET COMMERCIAL SPACE 3500SFT 1st & 5th Floor Near Sai Baba Park East Point Colony-Vizag 9848193359
MADHURAWADA
TO-LET COMMERCIAL BUILDING Banks, Clinics and Schools any purpose. Ready to Occupy 3Road Corner P.M. Palem Last Bus Stop Sai Priya Double Road 7569615383 9848147534

JOBS
WANTED MARKETING MANAGER for an HOSPITAL at MADHURAWADA, Visakhapatnam. Qualification: Any Degree with min. exp. of 2 years in Hospital. CHANDRA MOULI ✆ 9492452491
Wanted *Project Manager *Accountant (F) *Logistics Faculty *IT Faculty *English & Soft Skills Faculty @ Srikalash Rushikonda. ✆ 8464848488.
Need Teaching Staff and Principal for ITI Anakapalli and Atchuthapuram. Salary: 15K/ 25K. Contact: 7032015042.
3S Solutions: Required Marketing Executives for Solar Company. Please Contact Phone Number: 70754 41639.
Wanted Female Telecallers Qualification any Degree, Age Limit: 25 to 45 years (Must be Married) Salary upto: 14000/-. Working Location: Master Minds College, Gajuwaka Vizag. Contact Phone Number: 92487 13330.
A well STD 34 yrs Company Requires MRKT Personnel M/F Age above 30 years. Fully/ Part time. 10th, Inter, Degree, PG & Retired EMP, Housewives. Earn 40K, 60K, 80K, per Unit sale. Gajuwaka(O). Cont Phone: 9346516388.
Wanted Telecallers and Managers for Reputed Company, M/F, Work at Anakapalli & Vizag. Salary 10 to 15 K. Ph: 7893465656.
ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 8309738469.
WALK-IN-INTERVIEW A multi crore org. No.1 position in AP & TG as per job calender Fin. Year 2025-26, 2nd Half appoint below positions in Vizag Region & Branches. ❖REGIONAL MANAGERS: 5 POSTS Qlf: Retd. Grade-1 officers for State / Central in any Dept. Yearly Package: 20 Lakhs (Salary + Allowances) ❖CHIEF ADMINISTRATIVE OFFICERS: 15 POSTS Qlf: Working / Retd. in any Public / Pvt. Co's Yearly Package: 12 Lakhs (Salary + Allowances) NOTE: (1) Appoint immediately after selections (2) Training period: 1 Month (3) Attend with full Bio-Data (4) Interviews @ Office Premises Interviews on 22nd & 23rd Nov. 2025 Con: M.B.N. SATYANARAYANA DOCTORS COLONY, VSP PH: 9573222999
అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ సేల్ చేయుటకు డిజిటల్ మార్కెటింగ్ అనుభవం కలవారు (M/F) ఎగ్జిక్యూటివ్స్ మరియు టెలికాలర్ (F) కావలెను. మంచి జీతం. ఫోన్: 7075566399.
డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.
Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు,ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. Contact: 9989765615, 9912208283.
ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు కస్టమర్ రిలేషన్ మేనేజర్స్ కావలెను. VRS, LIC, Bankers, HouseWives ప్రాధాన్యత. నెలకు 50K to 90K వరకు సంపాదన. Contact Phone Number: 8333811444, 7093346128.
ప్రముఖ వాటర్ బోటిల్ ఇండస్ట్రీ యొక్క వాటర్ బోటిల్స్‌ను మార్కెటింగ్ చేయుటకు 2 వీలర్ కలిగిన స్త్రీ / పురుషులు కావలెను. Cont: 9849123546.
షర్ట్స్, జీన్స్ & T. షర్ట్స్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను 2 వీలర్ ఉన్నవారికి ప్రాధాన్యం కలదు. జీతం + కమీషన్ ఇవ్వబడును. Contact: 7386521199.
FACULTY/ TEACHERS
Wanted Pre-Primary, Primary Teachers, Ayas, Scavengers (Contract Basis) Sri Raghavendra School, Srinagar, GWK. ✆ 7095646444.
స్కూల్ టీచర్స్ & హెల్పింగ్ టీచర్స్ 20 నుండి 45 వయసున్న స్త్రీలు అర్జెంటుగా సంప్రదించండి. జీతం 15వేలు-25వేలు గాజువాక/ కూర్మన్నపాలెం. ✆8096767935.
SECURITY GUARDS
సెక్యూరిటి గార్డ్స్ (Male) కావలెను. అచ్యుతాపురం, APIIC ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేయడానికి డ్యూటి 12 గంటలు. Contact Phone Number: 9100988771.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 **ప్రేమంటే** (మార్నింగ్, ఫస్ట్ షో), **12ఎ రైల్వేకాలనీ** (మ్యాట్నీ, సెకెండ్ షో) స్క్రీన్-2 - **రాజు వెడ్స్ రాంబాయి**

అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీసాలు స్వాధీనం

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి రాతిచెరువు జేఎన్ఎన్ యూఆర్ఎం కాలనీలో శుక్రవారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సీఐ కె.వి. సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై స్వామినాయుడు, సిబ్బంది కాలనీలో తనిఖీలు చేపట్టారు. ముగ్గురు రౌడీషీటర్ల ఇళ్లతో పాటు దుకాణాల్లో సోదాలు చేశారు. ఆ మేరకు అక్రమంగా మద్యం సీసాలు నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అతడి వద్ద నుంచి 21 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎలాంటి ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిళ్లు, ఒక కారు సీజ్ చేసినట్లు సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు.

23న సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలు

సబ్బవరం, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలు ఈనెల 23న సబ్బవరం సాయినగర్ కాలనీలో జరుగుతాయని సబ్బవరం సత్యసాయి భక్తబృందం సభ్యులు తెలిపారు. జిల్లా సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు ముఖ్యాతిథిగా హాజరవుతారన్నారు. ఉదయం 5 గంటల నుంచి సత్యసాయి బృందం ఆధ్వర్యంలో సుప్రభాతం, నగర సంకీర్తన, భజనలు జరుగుతాయన్నారు. ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరై అఖండ జ్యోతి వెలిగిస్తారన్నారు. అనంతరం సత్యసాయి వ్రతాలు, అన్న సమారాధన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6గంటల నుంచి పల్లకి ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: ప్రహ్లాదపురం సింహాద్రినగర్‌లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – **సూర్యారావు** ✓: వీధి దీపాలకు మరమ్మతులు చేస్తాం. – **హరిబహదూర్, ఏఈ, జోన్–8.**

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం గొర్లెవానిపాలెంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా తిరుగుతూ దాడి చేస్తుండటంతో భయాందోళన తప్పడం లేదు. – **శ్రీను, స్థానికులు.** ✓: వాహనాన్ని పంపించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. – **మురళీధర్ పట్నాయక్, ఈవోపీఆర్డీ, పరవాడ**

?: సబ్బవరం మండలం నారపాడు శివారు బల్లిపాలెంలో వ్యర్థాలను రోడ్డుపక్కన పారబోస్తున్నారు. ఈగలు, దోమలు వృద్ధి చెంది కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. – **జి. శ్రీను, బల్లిపాలెం.** ✓: పరిశీలించి వ్యర్థాలను తొలగించేలా చూస్తాం. – **వై.వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, సబ్బవరం**

?: సబ్బవరం జోడుగుళ్ల సమీపంలో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వ్యాపిస్తోంది. – **ఎస్.గంగునాయుడు, పెదనాయుడుపాలెం.** ✓: వెంటనే సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. – **డి.ప్రసాదరావు, సబ్బవరం సర్పంచి**

పేరుకే పెద్ద కాలనీ.. సౌకర్యాలు శూన్యం..!

అగ్రిల్యాబ్‌కు వెళ్లే మార్గం ఇలా..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో సాయినగర్ అతి పెద్ద కాలనీ. ఇక్కడ సుమారు 6వేల జనాభా, 3వేల ఇళ్లు ఉన్నాయి. ఇంత పెద్ద కాలనీలో సరైన సౌకర్యాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కాలువలు లేకపోవడంతో స్థానికులు ఇళ్ల ముందు గుంతలు తవ్వుకుని వాటిల్లోకి వాడుక నీటిని పంపుతున్నారు. రహదార్లు రాళ్లు తేలి ఉండటంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ సుమారు 1000మంది విద్యార్థులు ఉన్నా ప్రాథమిక పాఠశాల లేదు. సబ్బవరంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ దాటుకుంటూ సుమారు 2కి.మీ. నడవాల్సి ఉంటుంది. దీంతో తల్లిదండ్రులు పిల్లలను సమీప ప్రైవేటు విద్యా సంస్థల్లో రూ.వేలల్లో ఫీజులు చెల్లించి చదివిస్తున్నారు. తాగునీటి సదుపాయం కూడా అంతంత మాత్రమే. ఒకరోజు నీరు ఇస్తే మరునాడు రావడం లేదు. వచ్చిన నీరు కూడా రంగుమారి ఉండటంతో తాగడానికి పనికి రావడం లేదు. దీంతో కాలనీవాసులు బోర్లు తీయించుకోవడమో లేదా శుద్ధి జలం కొనుక్కోవడమో చేస్తున్నారు. వీరికి అందుబాటులో మార్కెట్ కూడా లేదు. ఏ వస్తువు కావలసి వచ్చినా సబ్బవరం మెయిన్ రోడ్డుపైకి రావాల్సి వస్తోంది. గతంలో ఇక్కడ మార్కెట్ యార్డ్ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించారు. ఆ స్థలం ఆక్రమణల పాలైపోయింది. శ్మశానం కూడా లేకపోవడంతో ఎవరైనా చనిపోతే సుమారు 2కి.మీ. మోసుకుని సబ్బవరం శ్మశానానికి తీసుకు వెళ్లాల్సి వస్తోంది. సమస్యలను పరిష్కరించాలని అధికారులు, నేతలకు పలుమార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీ ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా స్పందించి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

ప్రధాన వీధిలో నిలిచిన మురుగు

రూ.16లక్షలు వెచ్చించి..మూలన పెట్టి..!

దర్పణం

పరవాడలోని సామాజిక మరుగుదొడ్లు

పరవాడ, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ పరవాడ సంతబయలు సమీపంలో నిర్మించిన సామాజిక మరుగుదొడ్లు ఏడాదికాలంగా మూతపడి ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.16.50లక్షలు వెచ్చించి 2021లో వీటిని నిర్మించారు. నిర్వహణను మూడేళ్లపాటు ఎన్టీపీసీ సంస్థ చూసుకుంది. 2024 సెప్టెంబరులో నిర్వహణ బాధ్యతలను గ్రామపంచాయతీకి అప్పగించారు. వీటి నిర్వహణకు పంచాయతీలో నిధులు లేవని చెప్పి మూసివేశారు. దీంతో ఏడాది కాలంగా నిరుపయోగంగా మారాయని, పట్టించుకునేవారు కరవయ్యారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పరవాడ పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇక్కడ రోజువారీ, అదే విధంగా ప్రతి మంగళవారం వారపు సంత జరుగుతుంది. సంతకు వచ్చేవారితో పాటు పరిసరగ్రామాల ప్రజలు అత్యవసరమైతే అవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు ఇకనైనా స్పందించి సామాజిక మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

యువతకు ఉపాధి.. కాలుష్య నివారణే లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పన, కాలుష్యం నివారణే లక్ష్యంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పని చేస్తున్నారని కూటమి నాయకులు పంచకర్ల ప్రసాద్, పైలా జగన్నాథరావు, కన్నూరు వెంకటరమణ, చింతకాయల ముత్యాలు, బొద్దపు శ్రీనివాసరావు అన్నారు. పరవాడ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 'మన పల్లెకు ...మన ఎమ్మెల్యే' కార్యమంలో భాగంగా ఇటీవల ఎమ్మెల్యే పంచకర్ల 7 పంచాయతీల్లో పర్యటించి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారన్నారు. ఫార్మాసిటీ, ఎన్టీపీసీ, హిందుజా పవర్‌ప్లాంట్‌ల కాలుష్య సమస్యను పరిష్కరించాలని, పరిశ్రమల్లో ఉపాధి కల్పించాలని పెద్దఎత్తున వినతిపత్రాలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఫార్మాసిటీ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారన్నారు. ఉపాధి, ఫార్మా కాలుష్య సమస్యపై చర్చించడానికి వచ్చే నెల 6న ఎమ్మెల్యే పంచకర్ల, ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్‌తో ఫార్మాసిటీలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మోటూరు సన్యాసినాయుడు, నగిరెడ్డి చిన్నారావు, వియ్యపు చిన్న, కూండ్రపు సోమునాయుడు, శివకృష్ణ, నర్సింగరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు రమేశ్‌బాబు, జగన్నాథరావు తదితరులు

ఎట్టకేలకు రహదారి నిర్మాణం

స్పందనకు వందనం

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి నిర్మాణం ఎట్టకేలకు పూర్తి చేశారు. నిర్మాణంలో జాప్యం నేపథ్యంలో ఈ నెల 8న 'ఈనాడు'లో 'కంకర దారులు.. అవస్థలెన్నో..!' శీర్షికతో ప్రచురితమైన కథనానికి వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత స్పందించారు. అధికారులు, గుత్తేదారులతో చర్చించి రహదారి నిర్మాణాన్ని ఎట్టకేలకు పూర్తి చేశారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

పుస్తెలతాడు చోరీ కేసులో నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ మల్లికార్జునరావు

పరవాడ, న్యూస్‌టుడే: మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడును తెంచుకుని పరారైన ఇద్దరు నిందితుల్లో ఒకరిని పరవాడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ మల్లికార్జునరావు కేసు వివరాలను వెల్లడించారు. ఈఏడాది ఆగస్టు 16వ తేదీ రాత్రి 10గంటల సమయంలో లంకెలపాలెం గ్రామానికి చెందిన విరోతి కన్నమ్మ ఆమె భర్త గంగరాజు ఇంటికి నడిచి వెళ్తుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి కన్నమ్మ మెడలో ఉన్న 2.5తులాల బంగారు పుస్తెలతాడును తెంచుకుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పరవాడ పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు నిందితులను గుర్తించారు. ఈ కేసులో ఒక నిందితుడు బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేటకు చెందిన గొర్లె అప్పారావు(21)ని శుక్రవారం మధ్యాహ్నం గొర్లెవానిపాలెం వద్ద అరెస్టు చేసి బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించడంతో అనకాపల్లి సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో మరో నిందితుడు మంత్రిపాలెం గ్రామానికి చెందిన పాత నేరస్థుడు మిరిగెడ్డి శ్రీను అలియాస్ డుబాయి శ్రీను కోసం గాలిస్తున్నామని సీఐ తెలిపారు. కేసును ఛేదించిన హెచ్‌సీ సాయి, పీసీలు జీవీఎస్ నాయుడు, కిషోర్‌లను అభినందించారు.

విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మూడు చక్రాల మోటారు వాహనాలు అవసరమైన విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత తెలిపారు. 18-45ఏళ్లలోపు వయసు, 70 శాతం దివ్యాంగత్వం, వార్షిక ఆదాయం రూ.3 లక్షలలోపు ఉండాలన్నారు. ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉపన్యాసం ఇచ్చి.. బహుమతి తెచ్చుకొని..

ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ప్రసంగిస్తున్న ఎస్.వి.వి.పి పాఠశాల విద్యార్థిని, విజేతలతో ప్రిన్సిపల్ బి.హేమచంద్రరావు, ఉపాధ్యాయులు ఎ.శ్రీదేవి, కన్నబాబు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట సమీప ఆర్అండ్ వెంకటాపురంలోని ఎస్.వి.వి.పి ఆంగ్ల మాధ్యమం, వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఎస్.వి.వి.పి. పాఠశాలలో జరిగిన పోటీల్లో పి. గాయత్రి గ్రీష్మ(8వ తరగతి), సింధు(10వ తరగతి), ఎం. సూర్యప్రకాశ్(9వ తరగతి) విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ బి. హేమచంద్రరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, కన్నబాబు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. వేపగుంట జెడ్పీ పాఠశాలలో జరిగిన పోటీల్లో టి.రాధాకుమారి(9వ తరగతి), కె.భార్గవ(10వ తరగతి), వై.జ్యోతి(9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సింహాచలం నాయుడు, ఉపాధ్యాయులు వెంకటరావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

వేపగుంట జెడ్పీ పాఠశాలలో ప్రసంగిస్తున్న విద్యార్థి, విజేతలతో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సింహాచలం నాయుడు, ఉపాధ్యాయుడు వెంకటరావు

చెత్త సేకరణపై క్లాప్ మిత్రలకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని క్లాప్‌మిత్రలకు శుక్రవారం గుల్లేపల్లిలో క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు శిక్షణ కొనసాగింది. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, ముందుగానే నిండిన కాలువల్లో పూడిక తీయడం నేర్పించారు. గ్రామ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు తదితర 90మందికి డీఆర్పీలు శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ బోళం సూర్యకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో క్లాప్ మిత్రల పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలన్నారు. కార్యదర్శులు గ్రామాలను శుభ్రంగా ఉంచేలా బాధ్యతలు తీసుకోవాలన్నారు. సేకరించిన తడి, పొడి చెత్తను వేరుచేసి క్లాప్‌మిత్రలకు అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో పి.పద్మజ, సర్పంచి బండారు మంగ, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు

దేవస్థానం కమిటీ సభ్యులకు అభినందన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని లింగాలతిరుగుడు దేవస్థానం నూతన కమిటీ నియామకం ఇటీవల జరిగింది. కమిటీ ఛైర్మన్ దొడ్డి రామ వెంకట సత్యనారాయణ, సభ్యులు దాడి శివ సత్యనారాయణ, రాపేటి శ్రీనివాసరావు, నాగిరెడ్డి సన్యాసినాయుడు, వల్లభ జోస్యుల సీతారామమూర్తి, గ్రామ సర్పంచి దాడి కన్నమనాయుడు, తదితరులు శుక్రవారం పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీని మొగలిపురంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గండి బాబ్జీ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

గండి బాబ్జీతో లింగాలతిరుగుడు దేవస్థానం కమిటీ సభ్యులు

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

పాపయ్యరాజుపాలెం(పెందుర్తి), న్యూస్‌టుడే: స్వచ్ఛతను ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని ఎన్ఎస్ఎస్ పీవో జి.మంజుల పేర్కొన్నారు. పెందుర్తికి చెందిన ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పాపయ్యరాజుపాలెంలో శుక్రవారం నిర్వహించిన శిబిరంలో విద్యార్థులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. కాలనీవాసులకు శుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు.

మాజీ సర్పంచి మృతి

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: 79వ వార్డు దేశపాత్రునిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి **అమరపిన్ని జోగినాయుడు** (76) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, తదితరులు జోగినాయుడి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మహిళ అదృశ్యం

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళ అదృశ్యమైన సంఘటన హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అవినాష్ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నంలో నివాసం ఉండే **ముప్వ శిల్ప** (34) సీతారాంనగర్‌లోని బంధువుల ఇంటికి ఈనెల 19న తండ్రితో కలిసి వచ్చింది. ఆమె 15ఏళ్లుగా బైపోలార్ డిప్రెషన్ అనే మానసిక వ్యాధితో బాధపడుతుంది. శుక్రవారం ఉదయం ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆధ్యాత్మికం

సంప్రదాయబద్ధంగా పోలి పాడ్యమి పూజలు

పినగాడి చోడేశ్వర స్వామి ఆలయంలో దీపారాధన

శ్రమశక్తినగర్ పోర్టు కల్యాణ మండపంలో అన్నసమారాధన

పెందుర్తి, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు నేపథ్యంలో శుక్రవారం పోలి పాడ్యమి పర్వదినాన్ని భక్త జనం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్తిక దామోదరుడిని స్మరించుకుంటూ తటాకాల్లో దీపాలు విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పెందుర్తి మండలంలోని పినగాడి చోడేశ్వర స్వామి, సరిపల్లి స్వయంభూ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాల్లోని చెరువుల వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబాలతో సహా తరలివచ్చారు. వేకువజాము నుంచే పరమేశ్వరుడికి పూజలు చేసి ధ్వజస్తంభాల వద్ద దీపారాధన చేశారు. అరటి డొప్పల్లో దీపాలు వెలిగించి చెరువులో విడిచిపెట్టి కార్తిక మాస వ్రతాన్ని ముగించారు. పురోహితులకు దీప, సాలగ్రామ, స్వయంపాక దానాలు చేశారు. జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కొలనులో భక్తులు దీపాలు విడిచిపెట్టారు.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట సమీప వరలక్ష్మీనగర్ కొండపైగల శిర్డీసాయి మందిరంలో భక్తులు దీపారాధన చేశారు. ఓంకారం, స్వస్తిక్, శివలింగాకారాల్లో దీపాలు వెలిగించి పూజలు చేశారు. మందిరం ఛైర్మన్ శివరాం ప్రసాద్, కార్యదర్శి వి.నారాయణరావు, కోశాధికారి కె.రామకోటేశ్వరరావు పర్యవేక్షణలో భక్తులు దీపాలు వెలిగించారు.

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్ పోర్టు కాలనీలో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన చేశారు. కాలనీ అసోసియేషన్ కల్యాణ మండపం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తొలుత కమిటీ సభ్యులు పార్వతీ పరమేశ్వరులకు పూజలు చేశారు. కాలనీ మహిళలు పాల్గొని అన్నప్రసాదం వడ్డించారు. పెందుర్తిలోని నూకాంబిక ఆలయ ప్రాంగణంలో నెల రోజుల పాటు జరిపిన అన్నదానం ముగిసింది.

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట శివాలయం మెట్టపైగల భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ధర్మకర్త గంట్ల దేముడు, అర్చకులు అందుకూరి సోమేశ్వరశర్మ సారథ్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని కమిటీ సభ్యులు అందజేశారు. మహిళలే అన్నప్రసాద వితరణలో పాల్గొని సేవలందించారు.

పరవాడ, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి సందర్భంగా పరవాడ మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకటలాడాయి. అప్పికొండ సోమేశ్వరస్వామి, తాడి, దేశపాత్రునిపాలెం, ఫార్మాసిటీ, భరణికం తదితర శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీపారాధన చేశారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఉదయాన్నే చెరువులకు చేరుకుని అరటి దొప్పలపై దీపాలను వెలిగించి నీటిలో విడిచిపెట్టారు. కలపాకలో తీర్చిదిద్దిన శివలింగం ఆకట్టుకుంది.

కలపాకలో తీర్చిదిద్దిన శివలింగం

శ్రీనివాసుడికి వైభవంగా తిరుమంజన సేవ

తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చక స్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో కలియుగ దైవానికి అభిషేకం చేశారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూప దీప సేవల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

కమనీయం.. దుర్గామల్లేశ్వరుల పరిణయోత్సవం

దుర్గామల్లేశ్వరులు

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురంలో కొలువైన కనకదుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం దుర్గామల్లేశ్వరుల కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపారు. అర్చకులు ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ పరిణయ వేడుకను జరిపించారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ అర్ధనారీశ్వర అలంకరణలో భక్తులను అనుగ్రహించారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

వేపగుంట, న్యూస్‌టుడే: అటల్ టింకరింగ్ ల్యాబ్‌లతో విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రయోజనాలు కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ఎన్.ప్రేమకుమార్ సూచించారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్షా విభాగాల ఆధ్వర్యంలో వేపగుంట జెడ్పీ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో డీఈవో పాల్గొన్నారు. మూడు రోజులపాటు ఏయే ప్రాజెక్టులపై ప్రయోగాలు చేశారనే విషయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సైన్స్ అధికారి పి.రాజారావు మాట్లాడుతూ మూడు రోజులు ఏడు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొని పలు ప్రాజెక్టులపై శిక్షణ పొందారన్నారు. శిక్షకులుగా ఎన్ఆర్ టెక్నాలజీ ప్రతినిధి ఎన్.రాజేశ్, ఎన్.రమేశ్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల వివరాలను తెలుసుకుంటున్న డీఈవో ఎన్.ప్రేమకుమార్

భయపెడుతున్న గుంతలు

ఫోకస్

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి రత్నగిరినగర్‌లోని థీమ్ పార్కుకు వెళ్లే మార్గంలోని గుంతలు కాలనీవాసులను భయపెడుతున్నాయి. ఇక్కడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పార్కుకు వెళ్లే రహదారిలో గతంలో యూజీడీ పనుల కోసం గోతులు తవ్వారు. వాటిని సక్రమంగా పూడ్చకపోవడంతో గుంతలుగా మారాయి. పార్కుకు నిత్యం పిల్లలు, పెద్దలు, వృద్ధులు వస్తుంటారు. గోతుల్లో పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు.

రత్నగిరినగర్ పార్కు ఎదురుగా రహదారిపై భారీ గుంత

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలి

మాట్లాడుతున్న విశాఖ జిల్లా డీఎల్‌డీవో ఉషారాణి

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని విశాఖ జిల్లా పంచాయతీ రాజ్ డివిజనల్ అభివృద్ధి అధికారిణి ఉషారాణి సిబ్బందిని ఆదేశించారు. పెందుర్తి మండలం పినగాడిలో శుక్రవారం ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రీన్ అంబాసిడర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఘన వ్యర్థాల నిర్వహణలో పాటిస్తున్న అంశాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం అమలు చేయాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, మండల పరిధిలోని గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

వేపగుంట, న్యూస్‌టుడే: జీవీఎంసీ 94వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో నివాసితులకు మంచినీటి సరఫరా సక్రమంగా లేదని, రోడ్లు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటరు బల్ల శ్రీనివాసరావు కౌన్సిల్‌లో సమస్యలను లేవనెత్తారు. దీనికి కమిషనర్, మేయర్ సమ్మతించారని కార్పొరేటరు తెలిపారు. దీనిపై వెంటనే ఓ లేఖను కమిషనర్‌కు అందజేయగా ఆమోదం తెలిపారన్నారు. సుమారు రూ.4 కోట్లతో వార్డులో పలు పనులకు ఆమోదం లభించిందని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విశాఖ సత్తా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలుర ఫుట్‌బాల్ పోటీల విజేతగా విశాఖపట్నం జట్టు నిలిచింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడ్డాయి. విశాఖపట్నం జట్టు 2 - 0 తేడాతో ఘన విజయం సాధించింది. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈఓ లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు.

బాలుర విభాగంలో విజేతగా నిలిచిన విశాఖపట్నం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నిర్వాహకులు

శ్రీ భవాని షాపింగ్ మాల్
శ్రీ భవాని జ్యూయలరీ SBJ

WE ARE HIRING!

FOR SHOPPING MALL	FOR JEWELLERY
SALES EXECUTIVES -20 (10 MALE + 10 FEMALE) with 2 Years Experience	SALES EXECUTIVES -8 with 2-5 Years Experience in Jewellery
CASHIER - 4 with Min.2 years Experience	MARKETING EXECUTIVES - 5 with 2-3 Years Exp. in any Field
HOUSE KEEPING - 4	APPRAISER -1 with Min. 5 Years Experience
DRIVER - 1 with Min 5 Years Experience	ACCOUNTANT - 2 with Tally and Min. 2 Years Exp. of Accounting

FRESHERS CAN ALSO APPLY

Walk in Interview on 22-11-2025 from 10:00 AM onwards

RK FUNCTION HALL, SUJATHA NAGAR VISAKHAPATNAM

CHANDU: 8555058575 ASHOK: 9441921562

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- మఫ్టీ పోలీస్
రాములమ్మ- 12 ఏ రైల్వే కాలనీ
తాతా- ప్రేమంటే
సప్తగిరి- రాజు వెడ్స్ రాంబాయి

జాతరగట్టుపై అన్నసమారాధన

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతరగట్టుపై వెలిసిన దుర్గాలమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలిపాడ్యమి పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పీఎంపాలేనికి చెందిన మురళీకృష్ణ కుటుంబసభ్యుల ఆర్థిక సహకారంతో ప్రసాద వితరణ చేపట్టారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు వరలక్ష్మి, వెంకటరమణ వరలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో 700 మందికి పైగా అయ్యప్పదీక్షస్వాములకు, భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ?: వృక్షా కళాశాల (పీఎంపాలెం) సంబంధిత వాడుక నీరు బయటకు వదిలేస్తున్నారు. – కాలనీవాసులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. – సాయికుమార్, వార్డు ఇన్‌స్పెక్టర్

?: రామాలయం (బక్కన్నపాలెం) కాలువను ఆక్రమించి నిర్మాణ పనులు చేపడుతుండటంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది. – బక్కన్నపాలెం వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: గాయత్రీనగర్ (పీఎంపాలెం) పార్కు అభివృద్ధి కోసం నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. – గాయత్రీనగర్ వాసులు ✓: త్వరలో పనులు ప్రారంభిస్తాం. – కోమలి, వార్డు ఏఈ

?: మిథిలాపురి వుడా కాలనీ (మధురవాడ)లో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా ఉన్న రోడ్డులో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. – లక్ష్మణరావు, స్థానికుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: అన్నంరాజు నగర్(కొమ్మాది)లో రోడ్లు గతుకులమయంగా ఉన్నాయి. – లేఅవుట్ వాసులు ✓: త్వరలో తారురోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

?: 5వ వార్డు పరిధి కొత్తపాలెంలో రహదారులు బురదమయంగా ఉన్నాయి. – కొత్తపాలెం గ్రామ ప్రజలు ✓: త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – కనక మహాలక్ష్మి, జోన్–2 కమిషనర్

?: గాంధీనగర్ (పీఎంపాలెం)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – కాలనీవాసి ✓: వీధి కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

స్పందనకు వందనం

పరిసరాల శుభ్రత

ఎండాడ, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డు (సాగర్‌నగర్) నుంచి రుషికొండ వరకు ఫుట్‌పాత్‌పై వ్యర్థాలు పేరుకుపోవడంతో పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైంది. స్పందించిన వార్డు ఇన్‌స్పెక్టర్ రవి తమ సిబ్బందితో శుభ్రత పనులు చేపట్టారు.

సెంట్రల్ లైటింగ్ సమస్యకు పరిష్కారం

ఎండాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 8వ వార్డు గొల్ల ఎండాడలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కూడలిలో సెంట్రల్ లైటింగ్ సమస్యను పరిష్కరించారు. విద్యుత్తు దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడటంపై 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వార్డు వీధిలైట్ల విభాగం ఏఈ సాయిరాం తమ సిబ్బందితో మరమ్మతులు చేపట్టారు.

అడుగడుగునా గరళమే..!

మధురవాడ, న్యూస్‌టుడే

ప్రజలకు పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కాలుష్యకారకంగా మారుతోంది. నివాసాల మధ్య ఏ చోట చూసినా మురుగు కాలువల్లో పైపులైన్లు దర్శనమిస్తున్నాయి. పూడిక తొలగించక కాలువలు పొంగితే కొన్ని చోట్ల పైపులు కాస్త వ్యర్థపు నీటిలో మునుగుతున్నాయి. ఫలితంగా కాలనీవాసులు నీటి కాలుష్యంపై భయాందోళన చెందుతున్నారు. గతంలో పలుమార్లు తాగునీటి కాలుష్యమైన ఘటనలు ఇక్కడ చోటు చేసుకున్నాయి. అధికారులు స్పందించి ముందస్తుగా చర్యలు తీసుకుంటే నీటి కాలుష్యం, తద్వారా వచ్చే సమస్యల నుంచి ప్రజలకు ఉపశమనం కలుగుతుంది.

మధురవాడ పరిధి వాంబే కాలనీలో జీప్లస్ టూ తరహాలో 127 బ్లాకుల్లో 3,800 నివాసాలు ఉన్నాయి. దాదాపు 20 ఏళ్ల క్రితం కట్టిన ఈ నివాసాల్లో 15 వేల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. సంబంధిత కాలనీలో

వాంబే కాలనీలో నివాస బ్లాకుల మధ్య కాలువల్లో తాగునీటి పైపులు

ఏ బ్లాకు వద్ద చూసినా రోడ్ల పక్కన, మురుగునీటి కాలువల్లో తాగునీటి సరఫరా పైపులైన్లు కనిపిస్తున్నాయి. పలుచోట్ల దెబ్బతిని మురుగునీరు పైపుల్లోకి ప్రవేశించి కలుషితమవుతున్నాయి. నీటి సరఫరా సిబ్బంది ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నా ప్రజలకు నీటి కాలుష్యం తప్పడం లేదు. ఇళ్లకు చెందిన కుళాయిలు కావడంతో ఒక్కోసారి తాగునీరు రంగు మారి రావడం, తప్పక వాటినే వడకట్టి వినియోగించుకుంటున్నామని ప్రజలు వాపోతున్నారు. అలాగే శ్మశానవాటిక సమీపంలోని కొన్ని బ్లాకుల్లో నివసించే ప్రజలు నీటి సరఫరా లేక నిత్యం అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..: వాంబే కాలనీలో నెలకొన్న పైపులైన్లు, నీటి సమస్యలపై ఆయా విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తాం. ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి కాలువల్లో పైపులైన్లు లేకుండా చూస్తాం. – కె.కనకమహాలక్ష్మి (జోన్–2, జెడ్సీ)

బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ

క్రీడాకారులను అభినందిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రిన్సిపల్ తదితరులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెంలోని ఆళ్వార్‌దాస్ విద్యా సంస్థల్లో ఒకటైన సాంకేతిక విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఇటీవల ఏయూ వేదికగా జరిగిన ఇంటర్ కళాశాలల బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ చాటి పలు పతకాలు కైవసం చేసుకున్నట్లు వ్యాయామ విభాగం సంచాలకులు సురేష్, కిరణ్, రోహందాస్, వెంకటకుమార్ తెలిపారు. విద్యార్థులు డి.సందీప్, ఎందినేష్ (స్వర్ణం), లెండెల్, డి. సాయిసంపత్ (కాంస్యం) పతకాలు సాధించారన్నారు. బంగారు పతకాలు దక్కించుకున్న ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందినట్లు పేర్కొన్నారు. విజేతలను కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాహుల్ ఆళ్వార్‌దాస్, టెక్నికల్ క్యాంపస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మధుభట్, ఏసీప డైరెక్టర్ వి. శివరాంప్రసాద్, తదితరులు అభినందించారు.

స్కూటీపై వెళ్తున్న వీఆర్వోపై దౌర్జన్యం!

జేవీఅగ్రహారం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి తహసీల్దారు కార్యాలయంలో విధులు ముగించుకుని రుషికొండలోని తన ఇంటికి స్కూటీపై వెళ్తున్న అమనాం వీఆర్వో వి.ప్రసాద్‌పై గుర్తు తెలియని యువకులు బీచ్‌రోడ్డులోని ఎర్రమట్టిదిబ్బలకు సమీపంలో శుక్రవారం రాత్రి దౌర్జన్యానికి యత్నించారు. రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో పల్సర్ బైక్‌పై వచ్చిన ఆ ముగ్గురు జగ్గారావుతోట మలుపు దాటగానే స్కూటీని అడ్డగించి వీఆర్వోను నిర్మానుష్య ప్రాంతంలోకి బలవంతంగా లాక్కెళ్లేందుకు ప్రయత్నించగా ఆయన ప్రాణభయంతో కేకలు వేశారు. అదే సమయంలో వెనకాల కారులో వస్తున్న ఉప తహసీల్దారు ప్రసాద్, అన్నవరం వీఆర్వో వెంకటేశ్‌లు వెళ్లడంతో దుండగులు వీఆర్వోను వదిలిపెట్టి బైక్‌పై పారిపోయారు. దీనిపై ఉప తహసీల్దారు వెంటనే భీమిలి పోలీసుస్టేషన్‌కి ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు బాధితుడు చెప్పారు.

'యువతను పారిశ్రామికవేత్తలుగా చేస్తున్నాం'

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన అవకాశాలను కల్పిస్తున్నాయని విశాఖ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు అన్నారు. తగరపువలసలోని ఎంఎస్ఎంఈ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉత్తరాంధ్ర ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఎంఎస్ఎంఈ ఛైర్మన్ దేవరాజు, ఇతర ప్రతినిధులు గోపాలకృష్ణదాస్, జామి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా రహదారి

ఆనందపురం, న్యూస్‌టుడే: గిడిజాల నుంచి ముచ్చర్ల గ్రామానికి వెళ్లే తారురోడ్డు లక్ష్మీదేవి పేట వద్ద బురదమయంగా మారింది. ఇక్కడ సరైన కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని వాడుకనీటితో పాటు కొళాయిల నీరు రోడ్డుపైకి రావడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

లక్ష్మీదేవిపేట వద్ద రోడ్డు ఇలా..

దాతల తోడ్పాటుతో దేవాలయం పునర్నిర్మాణం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో జీర్ణావస్థకు చేరిన అయ్యప్పస్వామి దేవాలయన్ని దాతల సహకారంతో పునర్నిర్మాణం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చర్యలు తీసుకుంటున్నామని భీమిలి అయ్యప్పస్వామి ట్రస్ట్ అధ్యక్షుడు సురవరపు మాధవ శర్మ, ప్రధాన కార్యదర్శి ముసునూరి సూర్యశ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు అఖిల భారత అయ్యప్పధర్మ ప్రచార (ఏబీఏపీ) సభ అధ్యక్షుడు కె.అయ్యప్పదాస్ శుక్రవారం భీమిలిలోని అయ్యప్ప దేవాలయాన్ని సందర్శించారు. సాగర తీరంలో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయం శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణానికి నిర్ణయించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఏటా అయ్యప్ప దీక్షాపరులకు వీరంతా సేవ అయ్యప్ప సేవా సంఘం తరఫున చేస్తున్న అన్నప్రసాద వితరణ గురించి వివరించారు. నిర్వాహకులు కె.జగన్నాథం, జి. పార్వతీశం, ఎం.నర్సింగరావు, కె. ఎర్రినాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏబీఏపీ అధ్యక్షుడు కె.అయ్యప్పదాస్

కమనీయం నరహరి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం సింహగిరిపై కమనీయంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి ఉత్సవ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా అయ్యప్పస్వామి అంబలం పూజ

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్‌లో కళింగ సంక్షేమ సేవా సంఘం మధురవాడ జోన్ అధ్యక్షులు బగాది లక్ష్మణరావు సారథ్యంలో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వామి అంబలం పూజ వైభవంగా జరిగింది. అయ్యప్ప, వినాయకుడు, కుమారస్వామి, మహాలక్ష్మి, సరస్వతి అమ్మవార్ల చిత్రపటాలతో భారీ మండపం నిర్మించారు. అర్చకులు నవీన్, గురుస్వామి కూనర మణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ఆకట్టుకున్న దీపాలంకరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని భ్రమరాంబిక చోడేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి శివలింగం ఆకృతిలో ఏర్పాటు చేసిన దీపాలంకరణ ఆకట్టుకుంది. దేవాలయ నిర్వాహకులు దీపపు ప్రమిదలను ఏర్పాటు చేసి కనుల పండువగా తీర్చిదిద్దారు.

శివలింగం ఆకృతిలో..

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చేపలతిమ్మాపురం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం చేపలుప్పాడ, చేపల తిమ్మాపురం మత్స్యకార గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు హాజరై మాట్లాడారు. ముందుగా చేపలుప్పాడ పరిధి పెద ఉప్పాడ గ్రామంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.1.39 కోట్ల నిధులతో నిర్మించనున్న మల్టీ పర్పస్ షెల్టర్ సెంటర్ పనులకు మత్స్యశాఖ రాష్ట్ర కమిషనరు రామ శంకర్‌నాయక్, విశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డా.పి. లక్ష్మణరావులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం చేపల తిమ్మాపురంలో జరిగిన అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ పీఎంఎంఎస్‌వై కింద రూ. 21,65,800 నిధులతో 40% రాయితీపై 25 అవుట్ బోట్ మోటారు ఇంజిన్లను, రూ.14.80 లక్షల విలువైన 80 జీపీఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం) సెట్లను పూర్తి ఉచితంగా, సీవీడ్ యూనిట్ కల్చర్‌పై 60% రాయితీ సొమ్ము రూ.1.20 లక్షలను అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. దశలవారీగా మత్స్యకార గ్రామాల్లో అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. మత్స్యకార గ్రామాల్లో చేపట్టే ప్రతి ప్రాజెక్టులోనూ వారిని భాగస్వాములుగా చేసి పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించనున్నామన్నారు. అనంతరం మత్స్యశాఖ కమిషనరు రామ్‌శంకర్‌నాయక్, జేడీ లక్ష్మణరావు, తదితరులు పెద మంగమారిపేట తీరంలోని సీవీడ్ ప్రాజెక్టును పరిశీలించి స్థానిక మత్స్యకారులతో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో తహసీల్దారు రామారావు, జోనల్ కమిషనరు అయ్యప్ప నాయుడు, తెదేపా వార్డు అధ్యక్షులు పాసి నర్సింగరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బోర బంగార రెడ్డి, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.



చేపల తిమ్మాపురంలో మత్స్యకారులకు ఇంజిన్లు, జీపీఎస్ సెట్లను అందిస్తున్న ఎమ్మెల్యే గంటా, చిత్రంలో మత్స్యశాఖ కమిషనరు రామ్ శంకర్‌నాయక్, జేడీ లక్ష్మణరావు, తదితరులు

భీమిలి తీరంలో 'సాగర్‌కవచ్'

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి తీరంలో సాగర్‌కవచ్ మాక్ డ్రిల్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రుషికొండ మెరైన్ స్టేషన్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మురళీకృష్ణ తీర ప్రాంతాల్లో జరిగే అసాంఘిక శక్తుల కదలికలు ఎలా గుర్తించాలో స్థానిక మత్స్యకారులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు, బోట్లు కనిపిస్తే వెంటనే తీరగస్తీ దళానికి సమాచారం ఇవ్వాలన్నారు. సముద్ర దొంగలు, ఉగ్రవాదులు వస్తే వారి నుంచి ఎలా రక్షణ పొందాలో వివరించారు. కార్యక్రమంలో మెరైన్ పోలీసు స్టేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

కొండవాలు ప్రాంత ప్రజలకు మంచినీరు అందించండి

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు పరిధిలో కొండవాలు ప్రాంతాల్లో కుళాయిలు ఏర్పాటు చేసి మంచి నీటి సరఫరా చేయాలని కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్‌లో కమిషనర్ కేతన్‌గార్గ్‌కు పలు సమస్యలపై తన గళాన్ని వినిపించారు. 6వ వార్డులో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పలు సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్‌కు వినతిపత్రాలను అందించారు. కొమ్మాది ఎస్సీకాలనీలో సర్వేసంఖ్య 159/1లో మూడు దశాబ్దాలుగా నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇంటిపట్టాలు పంపిణీ చేయాలని, అమరావతి, కె-2,కె-3 కాలనీలకు ఇంటి పన్నులు వేయాలని, తాగునీరు అందించాలని, బ్లాకుల మధ్య శుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. రేవళ్లపాలెం, బక్కన్నపాలెం, కొమ్మాది గ్రామాల రైతులకు సినీపరిశ్రమ నిర్మించిన మేము సైతం గృహాలు కేటాయించాలని కోరారు.

• **ప్రజాప్రతినిధులకు సత్కారం**

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి మూడో వార్డుకు కొత్తగా ఎన్నికైన తెదేపా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మూడో వార్డు తెదేపా అధ్యక్షుడు గొలగాని నరేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు ఆధ్వర్యంలో సభ్యులు రెండో వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి, రాష్ట్ర నాగవంశం సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు దంపతులను. . మూడో వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు దంపతులను సత్కరించారు. అలాగే రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్లగా నియమితులైన అప్పికొండ అనంత్‌కుమార్, గాడు సన్యాసినాయుడులను సత్కరించారు. భీమిలిలో తెదేపాను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ప్రజాసమస్యలను కలసికట్టుగా ఎమ్మెల్యే తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు.

• **రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**

కొమ్మాది, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటరావు తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవన్‌దీక్షిత్, కిరణ్‌కుమార్, అభినాష్, తనూజ, లీలఅక్షయ, పూజితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వీరంతా ఏలూరు జిల్లాలో ఈ నెల 22, 23 తేదీల్లో జరగనున్న పోటీల్లో తలపడనున్నారని పేర్కొన్నారు. పీడీ లలిత్‌కుమార్, పాషా, ఎస్. శ్రీను, శ్రీలక్ష్మి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ గుదే అచ్యుత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బోధనతో మెరుగైన ఫలితాలు

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అత్యధిక పదోతరగతి విద్యార్థులు కలిగిన చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికతో బోధన చేపట్టాలని విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్ సూచించారు. శుక్రవారం పాఠశాలలో పదోతరగతి బోధించే ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత ఏడాది ఆశించిన స్థాయిలో పది ఫలితాలు రాలేదని, ఈ స్తారైనా ఉత్తమ ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులంతా దత్తత తీసుకుని ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. డిసెంబరు 6వ తేదీ నుంచి 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేశామని, దాని ప్రకారం బోధన చేపట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న ఆర్జేడీ విజయభాస్కర్

ఘనంగా స్వాగతోత్సవం

మాట్లాడుతున్న జనరల్ మేనేజర్ జిత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల బీబీఏ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన విద్యార్థులను స్వాగతిస్తూ జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీటీపీఎల్ (విశాఖపట్నం) హెచ్ ఆర్ విభాగం సీనియర్ జనరల్ మేనేజర్ ఎంసీ జిత విచ్చేశారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే నైపుణ్యాలపై దృష్టి సారించాలన్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, సీనియర్ ప్రొఫెసర్ ఎస్.రజిని మాట్లాడుతూ జీవీపీ విద్యా సంస్థల ప్రగతిని వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతస్థానాల్లో స్థిరపడటానికి కచ్చితంగా పాటించాల్సిన విధానాలను తెలియజేశారు. యువత సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

వైద్య రంగంలో ఫార్మాసిస్ట్‌ల పాత్ర కీలకం

అవగాహన ర్యాలీలో విద్యార్థులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం శ్రీనివాసరావు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం జాతీయ ఫార్మసీ వారోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కిమ్స్ ఆసుపత్రి ఆర్థో సర్జన్ డాక్టర్ వసంతబాబు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య విభాగంలో ఫార్మాసిస్ట్‌ల పాత్ర ఎంతో ప్రధానమన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, ముగ్గులు, క్విజ్, రీల్స్ కంటెంట్ తదితర పోటీలతో పాటు ఫార్మాసిస్ట్‌ల ప్రాధాన్యతపై నాటకం, అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరంలో వెల్‌నెస్ శిక్షకులు ఎన్. అరుణ్, శ్రీరామఅర్జున్ తదితరులు ఆరోగ్య సంరక్షణ, జాగ్రత్తలపై సూచనలిచ్చారు. పోటీల విజేతలకు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, ఆచార్య ఎం.బి.వెంకటపతిరాజు తదితరులు బహుమతులు అందించారు.

ప్రత్యేక రిజర్వేషన్‌తోనే మత్స్యకారుల ప్రగతి

పేదలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేస్తున్న చొక్కా భాస్కరరావు, తదితరులు

చేపలుప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: ప్రత్యేక రిజర్వేషన్‌తోనే మత్స్యకారుల ప్రగతి సాధ్యమని ఉత్తరాంధ్ర మత్స్యకారుల అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు చొక్కా భాస్కరరావు అన్నారు. భీమిలి మండలం చేపలుప్పాడ చొక్కవానిపాలెంలో సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. మత్స్యకారులను దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో మాదిరిగా ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. మత్స్యకార కార్పొరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ పేర్ల విజయచందర్ మాట్లాడుతూ మత్స్యకారులంతా ఐక్యంగా ఉంటూ తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ప్రొఫెసర్ మూర్తి, విశ్రాంత ప్రొఫెసర్ సూరప్పడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి, మత్స్యకార నేత గంటా నూకరాజు, జీవీఎంసీ నాల్గోవార్డు అధ్యక్షులు పాసి నర్సింగరావు, భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు దోని నాగరాజు, తదితరులు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలన్నారు. భీమిలిలో ఫిషింగ్ హార్బర్, ప్రధాన గ్రామాల్లో మినీజెట్టీలను నిర్మించాలన్నారు. అనంతరం రెండు వేల మంది పేద మత్స్యకారులకు దుప్పట్లు, చీరలు ఉచితంగా అందించారు. వేల మందికి అన్నదానం చేశారు. మత్స్యకారరుల జీవన స్థితిగతులను తెలియజేస్తూ చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్పొరేటర్లు దౌలపల్లి కొండబాబు, గంటా అప్పలకొండ, మత్స్యకార నాయకులు వాసుపల్లి ఎల్లారావు, దౌలపల్లి దాసు, కారి అప్పారావు, చొక్కా చిన పాపయ్య, చీకటి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణపై అవగాహన

ప్రొ-వీసీ డాక్టర్ గీతాంజలి తదితరులతో తెల్లకోట్లు ధరించిన విద్యార్థులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దంత సంరక్షణకు సంబంధించి నోటి ఆరోగ్యం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందని గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి పేర్కొన్నారు. గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రిలో దంత వైద్యవిద్యను అభ్యసించడానికి (2025-26) విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందిన నూతన విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన 'వైట్‌కోట్ ధారణ' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. నోటి ఆరోగ్యానికి గుండె జబ్బులు, మానసిక ఒత్తిళ్లు, మధుమేహం, జీర్ణవ్యవస్థ సమస్యలకు సంబంధం ఉన్నట్లు పలు పరిశోధనల్లో తేలిందన్నారు. వైద్యవృత్తిలోకి ప్రవేశించేవారు నిరంతర విద్యార్థిగా విలువలకు ప్రాధాన్యత ఇచ్చి రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.నరసింహరావు సూచించారు. డాక్టర్ రాజామూర్తి, పలు విభాగాధిపతులు, వైద్యులు పద్మిని, స్వరూప్ చాంద్, కల్యాణ్, మనీష్‌కుమార్, సాహితి, రవితేజ మాట్లాడారు. విద్యార్థులకు తెల్లకోట్లు అందజేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు మోటార్లు సిద్ధం

మధురవాడ, న్యూస్‌టుడే: సరైన నీటి సదుపాయం లేక ఎప్పటికప్పుడు మొక్కలు చనిపోతుండటంతో జీవీఎంసీ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా జోన్-2 పరిధి బీచ్‌రోడ్డులో విభాజకంపై కొత్తగా నీటి మోటార్లు అమర్చారు. రామానాయుడు స్టూడియోతో పాటు పెద రుషికొండ, గీతం కళాశాల, రాడిసన్‌బ్లూరిసార్ట్స్ తదితర నాలుగు చోట్ల భూగర్భ బోర్లు వేసి మోటార్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. సుమారు 1.5 కిలోమీటర్లకు ఒక మోటారు, మధ్యలో పైపులైన్లు జీవీఎంసీ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా రోజూ మొక్కలకు నీటి సరఫరా చేసి పచ్చదనం పెంపుదలకు చర్యలు చేపడుతున్నారు.

బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన నీటి మోటారు

చురుగ్గా చంద్రంపాలెం క్రీడా మైదానం పనులు

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం ఉన్నత పాఠశాల క్రీడామైదానం రూపురేఖలు మారుతున్నాయి. చిన్నపాటి వర్షం వస్తే చెరువును తలపించే ఈ మైదానంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పలుమార్లు మైదాన దుస్థితిపై 'ఈనాడు'లో ప్రచురించిన కథనాలకు యంత్రాంగం ప్రత్యేక చొరవతీసుకుంది. దివీస్ సంస్థ ఆర్థిక సహకారంతో మైదాన అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. తొలిదశలో రూ.40 లక్షల నిధులతో సాంకేతిక పద్ధతులతో మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. వర్షపునీరు నిల్వ లేకుండా చుట్టూ కాలువలు సైతం ఏర్పాటు చేస్తున్నారు. మైదానంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న బాస్కెట్‌బాల్ కోర్టును సైతం తొలగిస్తున్నారు. మైదానం నిర్మాణంలో ఆ కోర్టు కొంత ఇబ్బందిగా ఉందని, పూర్తిస్థాయిలో అభివృద్ధి కాగానే మళ్లీ బాస్కెట్‌బాల్ కోర్టును నిర్మిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. డిసెంబరు చివరి నాటికి అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురానున్నట్లు దివీస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

జేసీబీతో చదును పనులు

గర్జించే పులి.. ఎగిరే చేప

ఆకట్టుకుంటున్న జంతువుల ఆకృతులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సమీప బీచ్‌రోడ్డులోని ప్రభుత్వ అంధబాలికల ఆశ్రమపాఠశాల ప్రాంగణంలో పలు జంతువుల నమూనాలు ఆకర్షిస్తున్నాయి. దాదాపు 33 సంవత్సరాల క్రితం స్థానిక పాఠశాలలో ప్రభుత్వ అనుమతితో కొందరు దాతలు ఫైబర్, ఇనుప చువ్వలు తదితర ప్లాస్టిక్ సామగ్రితో వీటిని ఆహ్లాదకరంగా రూపొందించి ఏర్పాటు చేశారు. దశాబ్దాల క్రితం నాటివి కావడంతో దెబ్బతిని కళావిహీనంగా మారడంతో చాలా ఏళ్లుగా మూలకు చేరాయి. పాఠశాల ప్రిన్సిపల్ డి. విజయ చొరవతో ఇటీవల వీటికి మరమ్మతులు చేపట్టి పలు రంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పులి, ఏనుగు, గుర్రం, తాబేలు, చేప, చెముల పిల్లి వంటి జంతువుల ఆకృతులు ఆకట్టుకునేలా ప్రాంగణంలో ఉంచారు. ఆహ్లాదకర వాతావరణంలో కనిపిస్తున్న ఈ దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి.

పేదలకు నిత్యావసరాల వితరణ

మధురవాడ, న్యూస్‌టుడే: ఏడో వార్డు మిథిలాపురి వుడా కాలనీలో నరసింహ కన్‌స్ట్రక్షన్ అధినేత పోతిన నరసింహానాయుడు పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పలువురు పేదలకు బియ్యం, నిత్యావసర సరకుల పంపిణీ, వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు, పండ్లు అందజేశారు. మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాల్లోని అనాథ, వృద్ధాశ్రమాల్లో మధ్యాహ్న భోజనం, అయ్యప్ప పీఠాల్లో స్వాములకు భిక్ష అందించారు. కార్యక్రమంలో నాయకులు పిళ్లా వెంకట్రావు, వాండ్రాసి చిన్న శ్రీను, ఎం.వెంకట్రావు, హ్యాండ్స్‌టు హెల్ప్ నిర్వాహకులు చిన్ని వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

సత్యసాయి విద్యార్థుల సేవా కార్యక్రమాలు

దుప్పట్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎంవీపీకాలనీలోని సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు శుక్రవారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ మానసిక ఆసుపత్రి, నిరాశ్రయుల ఆశ్రమం, అమ్మ ఓల్డేజ్ హోం, పలు అనాథాశ్రమాల్లోని వృద్ధులకు చీరలు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: రామలక్ష్మి ఎస్టేట్ నుంచి పెదవాల్తేరుకు వెళ్లే రహదారి ఇరుగ్గా మారింది. ఉదయం, సాయంత్రం వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. గతంలో రహదారిని 60 అడుగుల మేర విస్తరించాలని ప్రతిపాదించారు. 20ఏళ్లుగా ఈ సమస్య ఉన్నా పట్టించుకోవడం లేదు. – రవి, పెదవాల్తేరు. ✓: త్వరలో రహదారిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – శివప్రసాద్, జోన్-3 జోనల్ కమిషనర్

విశాలాక్షినగర్. న్యూస్‌టుడే : ?: పదో వార్డు రవీంద్రనగర్, శాంతినగర్‌లలో రోజువిడిచి రోజు కుళాయిలు ఇస్తున్నారు. అదీ ఒక సమయం అంటూ ఉండటం లేదు. – గవర పద్మ, స్థానికులు ✓: మీ ప్రాంతాల్లోని కుళాయిలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

ఇందిరానగర్, (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పాతడెయిరీఫారం కూడలి నుంచి గ్రామీణ తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. – వైకుంఠం, ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ ఉద్యోగి ✓: వీధి దీపాలను పరిశీలిస్తాం. అవసరమైతే కొత్తవాటిని ఏర్పాటు చేస్తాం. – రామ్‌శంకర్, పర్యవేక్షకుడు, వీధి దీపాల విభాగం

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు దుర్గాబజార్, న్యూ అంబేడ్కర్‌నగర్ ప్రాంతాల్లోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నిలిచిపోయింది. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. – ఎం. రమణి, న్యూ అంబేడ్కర్‌కాలనీ, ✓: సిమెంటు పనులు జరుగుతున్న కారణంగా కాలువల్లో అడ్డు పెట్టారు. పనులు పూర్తయిన తరువాత తొలగిస్తాం. – ఆర్.రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 16వ వార్డు కేఆర్‌ఎంకాలనీ పార్కు సమీపంలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూరిబాబు స్పందించారు. సిబ్బంది చేత కాలువల్లో పూడిక తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పాత డెయిరీఫారం కూడలి నుంచి రవీంద్రనగర్ వరకు ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వీధి దీపాల పర్యవేక్షకుడు రామ్‌శంకర్ స్పందించారు. సిబ్బందితో మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

రింక్‌లో రివ్వున.. పతకాలు మెడలోన..!

స్కేటింగ్‌లో నగర విద్యార్థుల ప్రతిభ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

నగర విద్యార్థులు స్కేటింగ్ క్రీడలో దూసుకుపోతున్నారు. ఒక పక్క చదువుకుంటూ మరోపక్క క్రీడా సాధన చేస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా పాల్గొంటూ సత్తా చాటుతున్నారు. అలా రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరుకున్నారు. అక్కడా పట్టువదలకుండా ప్రత్యర్థులను అధిగమించి పతకాలు సాధిస్తున్నారు. శిక్షకుల తర్ఫీదు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విజయాలు సాధిస్తున్నామని చెబుతున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక: ఏడో తరగతి చదువుతున్నా. తండ్రి ప్రభుత్వ ఉద్యోగి, తల్లి గృహిణి. 2022 నుంచి స్కేటింగ్ నేర్చుకుంటున్నా. కోచ్‌లు సింహాద్రి, మనోజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నా. ఇప్పటి వరకు వివిధ పోటీల్లో రజతం 2, కాంస్యం 4 పతకాలు కైవసం చేసుకున్నా. ఇటీవల విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యా. ఈ పోటీల్లో స్వర్ణ పతకం సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా. – సూర్య యశస్విని, ఎంవీపీకాలనీ

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని..: ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నా. నాన్న ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నారు. అమ్మ గృహిణి. రోలర్ స్కేటింగ్ క్రీడలో 2022 నుంచి శిక్షణ తీసుకుంటున్నా. ఇప్పటి వరకు వివిధ పోటీల్లో సుమారు 15 పతకాలు సాధించా. చెన్నైలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కాంస్యం, కోయంబత్తూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారం, రజతం కైవసం చేసుకున్నా. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించాలని లక్ష్యం పెట్టుకున్నా. – ముఖైర, శివాజీపాలెం

నాలుగో తరగతి నుంచి శిక్షణ: ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్నా. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగులు. నాలుగో తరగతి నుంచి స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్నా. ఇటీవల విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలతో పాటు కోయంబత్తూరులో జరిగిన జాతీయ ఛాంపియన్ షిప్ పోటీల్లో రజత పతకాలు సాధించా. అంతర్జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్నా. – బిల్లింగి యశస్విని, వెంకోజీపాలెం

నిత్య సాధనతోనే విజయం: ఐదో తరగతి చదువుతున్నా. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండు బంగారం, ఐదు రజత పతకాలు సాధించా. ఇటీవల విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో విజేతగా నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యా. నిత్య సాధనతోనే ఈ విజయం సాధ్యమైంది. జాతీయస్థాయిలో కూడా రాణించి పతకం గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఆ దిశగా ఇప్పటికే తర్ఫీదు పొందుతున్నా. – జస్మిత, హెచ్‌బీకాలనీ

గడువులోపు రహదార్లు పూర్తి కావాలి: కమిషనర్

చిప్పాడ రహదారి ప్లాన్‌ను పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, అధికారులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానమయ్యే రహదార్లను త్వరితగతిన పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయా రహదార్లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 3.83 కి.మీ. నేరెళ్లవలస-తాళ్లవలస, 1.67 కి.మీ. శివశక్తినగర్-హరిత ప్రాజెక్టు, 6.32 కి.మీ. చిప్పాడ-పోలిపల్లి రహదారుల పనులను పరిశీలించారు. నాణ్యతలో రాజీపడకుండా గడువు లోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు పూర్తయ్యే నాటికి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, ప్రణాళిక అధికారిణి శిల్ప, పర్యవేక్షక ఇంజినీరు మధుసూదనరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ రామరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ రవిశంకర్ పాల్గొన్నారు.

దత్తత ప్రక్రియ వేగవంతమయ్యేలా చర్యలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: దత్తత ప్రక్రియపై అవగాహన అవసరమని సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (సీఏఆర్‌ఏ) సీఈవో భావన సక్సేనా తెలిపారు. సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం దత్తత తీసుకోవడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భావన సక్సేనా మాట్లాడుతూ దత్తత తీసుకొనే దంపతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేగవంతంగా ప్రక్రియ జరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మిషన్ వాత్సల్య పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు ఉంటే సీఏఆర్‌ఏ దృష్టికి తీసుకురావాలన్నారు. మహిళ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఏపీ ఛైల్డ్ వెల్ఫేర్ విభాగం జాయింట్ డైరెక్టర్లు శిరీష, కేవీ రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న భావన సక్సేనా

నేటి నుంచి స్విమ్మింగ్ పోటీలు

విశాఖక్రీడలు: రాష్ట్రస్థాయి ఆక్వా స్విమ్మింగ్ పోటీలు శనివారం నుంచి బీచ్‌రోడ్డులోని ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతాయని ఏపీ స్విమ్మింగ్ సంఘం కార్యదర్శి మోహన్ వెంకట్రామ్ తెలిపారు. 16 జిల్లాల నుంచి 270 మంది క్రీడాకారులు తలపడతారన్నారు.

23న ఒడిశా గవర్నర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఒడిశా గవర్నర్ కె.హరిబాబు 23న విశాఖ రానున్నారు. ఉదయం 8.20 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి దసపల్లా హిల్స్‌లోని స్వగృహానికి చేరుకుంటారు. 10.30 గంటలకు వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. 24న ఉదయం 11 గంటలకు విమానంలో భువనేశ్వర్‌కు బయలుదేరుతారు.

CHANGE OF NAME

I, **KANCHUMURTHY VIJAYKUMAR**, S/O KANCHUMURTHY RAMA RAO (New name) previously called **KANCHUMURTHY VIJAYAKUMAR** resident of D. NO. 54-2-73/30, Ambedkar Colony, Isukathota At, Visakhapatnam, Andhra Pradesh 530022, now changed my name from **KANCHUMURTHY VIJAYAKUMAR** (Old name) to **KANCHUMURTHY VIJAYKUMAR** (New name). Henceforth, I will be called as **KANCHUMURTHY VIJAYKUMAR** for all purposes.

ఉపన్యసిస్తున్న తోటగరువు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి

విజేతలతో తోటగరువు జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు

ఉపన్యాసంతో మెప్పించి.. బహుమతులు గెలుచుకుని..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలల విద్యార్థులకు 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పదోవార్డు ఆదర్శనగర్ కీర్తి ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. విజేతలైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి బహుమతులందించారు.

★ **తోటగరువు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..** జరిగిన పోటీల్లో కె. మౌనిక ప్రథమ (పదోతరగతి) కె. యామిని ద్వితీయ (పదోతరగతి), జి. శ్రీను తృతీయ(ఎనిమిదో తరగతి) స్థానాల్లో నిలిచారు. వీరికి ఉపాధ్యాయులు రామకృష్ణ, అనూరాధ బహుమతులు అందజేశారు.

★ కీర్తి ఆంగ్లమాధ్యమ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ఆర్. ధనుష్ ప్రథమ(ఎనిమిదో తరగతి), కె గీతిక ద్వితీయ (తొమ్మిదోతరగతి) డి. ఉజ్వల తృతీయ (పదోతరగతి) స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు జి. ప్రసాద్, ఉపాధ్యాయులు పి.లావణ్య, పి.బంగారుతల్లి బహుమతులు అందజేశారు.

ఉపన్యసిస్తున్న కీర్తి ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థి

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు

విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మూడు చక్రాల మోటారు వాహనాలు అవసరమైన విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత ఒక ప్రకటనలో తెలిపారు. 18-45ఏళ్లలోపు వయసు, సదరం ధ్రువపత్రంలో 70 శాతం దివ్యాంగత్వం, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలలోపు ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటంతోపాటు గతంలో మోటారు వాహనాలు పొంది ఉండకూడదు. ఉద్యోగాలు చేస్తూ వేతనాలు పొందుతున్న దివ్యాంగులు వేతన ధ్రువపత్రాన్ని దరఖాస్తుతో పాటు జతచేయాలి. ఈనెల 25 లోపు ఆన్‌లైన్లో దరఖాస్తు చేయాలని సూచించారు.

రేపటి నుంచి కళాభారతిలో సంగీత కచేరీలు

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్ తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో ఈనెల 23 నుంచి 29 వరకు విశాఖ మ్యూజిక్ అకాడమీ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ కార్యదర్శి చంద్రశేఖర్ వీరఘంట తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వార్షికోత్సవానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం సంగీత కచేరీలు జరుగుతాయన్నారు. ఈనెల 24న చెన్నైకి చెందిన వీవీ సుబ్రహ్మణ్యంకు సంగీత కళాసాగర పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ

ఆరిలోవ, న్యూస్‌టుడే: స్థానిక బీసీ కాలనీ కొండపై అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని శుక్రవారం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సందర్శించారు. బాధితులు ఈశ్వరరావు లక్ష్మి దంపతులకు ఓదార్చి నష్టపరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కూటమి నాయకులు జి.సత్యం, ఎ.సన్యాసిరావు, వై.సురేష్, పోలారావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులోని 8 తులాల బంగారం, 12 తులాల వెండి చోరీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ మహిళ బ్యాగులో 8 తులాల బంగారం, 12 తులాల వెండి పట్టీలు, ఏటీఎం కార్డు ద్వారా రూ.10వేల నగదు చోరీ జరిగింది. ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కవానిపాలెం ప్రాంతానికి చెందిన బి.లీలావతి ఈనెల 18న నిడదవోలులో ఉంటున్న మేనమామ ఇంటికి వెళ్లారు. 19వ తేదీ రాత్రి రాజమహేంద్రవరం నుంచి బస్సులో బయలుదేరి 20వ తేదీ ఉదయం 9.45 గంటలకు విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. ఇంటికి వెళ్లి హ్యాండ్ బ్యాగును పరిశీలించగా అందులో 8 తులాల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి పట్టీలు, ఏటీఎం కార్డు కనిపించలేదు. ఏటీఎం కార్డు నుంచి రూ.10వేల నగదు డ్రా చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు ఎంవీపీ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి

ఆరిలోవ, న్యూస్‌టుడే: పోలి పాడ్యమి సందర్భంగా శుక్రవారం నియోజకవర్గంలోని శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారు జామున భక్తులు దీపారాధనలు చేశారు. పెదగదిలి శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనులో భక్తులు అరటి దొప్పల్లో దీపాలు వెలిగించి వదిలారు. ఆరిలోవ సెక్టార్-5లోని ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. ముస్తఫాకాలనీలోని మల్లేశ్వర స్వామి ఆలయం, కైలాస్‌నగర్‌లోని గౌరీశంకర ఆలయం, పైనాపిల్‌కాలనీలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాల్లో పోలిపాడ్యమి పూజలు నిర్వహించారు.

వెంకోజీపాలెం శ్రీగౌరీజ్ఞానలింగేశ్వర ఆలయంలో..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వెంకోజీపాలెంలో శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వరాలయం, మద్దిలపాలెం ఉమామహేశ్వర పంచాయతన ఆలయం, ఇసుకతోట, పీతలవానిపాలెం, ఎంవీపీకాలనీ సెక్టార్-6 శివాలయాల్లో భక్తులు దీపారాధనలు చేశారు.

పెదగదిలి శివాలయం వద్ద కొలనులో దీపాలు వదులుతున్న భక్తులు

ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డులో పనిచేస్తున్న పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికులకు జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ఏకరూప దుస్తులను సమకూర్చింది. శుక్రవారం వార్డు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో తెదేపా నాయకులు పల్లా ఉమారాణి, ముగడ వాసు కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కె.శ్రీను, పల్లా బాబు, ఎన్.కొండలరావు, రవి, జగ్గారావు పాల్గొన్నారు.

తెలుగు భాష అజరామరం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వాన వేడుకలు ఘనంగా జరిగాయి. విభాగాధిపతి ఆచార్య జె.అప్పారావు అధ్యక్షత వహించారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగు భాష అజరామరం అన్నారు. భాషను కాపాడుతూ తెలుగు సంస్కృతి, విలువలను కాపాడాలన్నారు. ఏయూ స్టాటస్టిక్స్ విభాగాధిపతి ఆచార్య మునిస్వామి మాట్లాడుతూ జ్ఞానం సంపాదించిన మనిషికి విలువ ఉంటుందన్నారు. విభాగ ఆచార్యులు, పరిశోధక, స్నాతకోత్తర విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య నరసింహారావు

ఆచార్య బి.ఆర్.రావు సేవలు మరువలేనివి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు, రాజ్యసభ మాజీ సభ్యులు, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ భౌతికశాస్త్ర నిపుణులు బర్రి రామచంద్రరావు(బి.ఆర్.రావు) 103వ జయంతిని ఏయూ భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, విభాగాధిపతి ఆచార్య సమత, ఆచార్య ఎస్.వి.సుధాకర్, తదితరులు పాల్గొని బి.ఆర్.రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన భౌతిక శాస్త్రానికి, ఏయూకు అందించిన సేవలను కొనియాడారు.

ఆచార్య బి.ఆర్.రావు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఏయూ సమాచారం

మత్స్య దినోత్సవం సందర్భంగా కార్యశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్స్ విభాగం, అవంతి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సంయుక్తంగా ఒకరోజు కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైశాఖి బయో మెరైన్ సంస్థ ఎండీ ఎన్.ఎం.కె. రవికుమార్ పాల్గొన్నారు. విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు, ఆచార్య పి.ఏడుకొండలు, ఆచార్య ఎ.కె.రెడ్డి, డాక్టర్ కె.ఫణి ప్రకాష్, తదితరులు హాజరయ్యారు.

(c) eenadu

1 నుంచి ఉచితంగా అల్పాహారం

మాట్లాడుతున్న సంస్థ అధ్యక్షుడు అప్పారావు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం కృష్ణా థియేటర్ సమీపంలోని స్వామి వివేకానంద సేవా సంస్థ ఆవరణలో డిసెంబరు 1 నుంచి మాలధారణ భక్తులకు ఉచితంగా అల్పాహారం అందజేస్తామని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అల్పాహారంతో పాటు రోజూ ఒక రూపాయికే రాగిజావ పంపిణీ చేస్తామన్నారు. సంస్థ సభ్యులు అప్పలకొండ, సోంబాబు, కృష్ణ, రెడ్డిస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

స్వయం ఉపాధిలో రాణించాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మహిళలు కుట్టు మిషన్ల సద్వినియోగం చేసుకుని, స్వయం ఉపాధిలో రాణించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పాతనగరంలోని పాండురంగాపురంలో 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చేతుల మీదుగా 60 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు, 300 మందికి మంచినీటి క్యాన్లు, దుప్పట్లు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ. రెహమాన్, డిప్యూటీ మేయర్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందుకున్న మహిళలతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, జగదాంబకూడలి ?: జీవీఎంసీ 31వ వార్డు రెల్లివీధి వినాయకుడి గుడి వద్ద విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. –రాంబాబు, స్థానికుడు ✓:పరిశీలించి, దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. –అన్నంనాయుడు, ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-8 వర్మ కాంప్లెక్సు సమీపంలోని 32ఏ/7 నెంబరు విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధిదీపం వెలగడం లేదు. – శ్రీనివాసరావు ✓: వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – అర్చన, వీధిదీపాల ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: సమస్య: జీవీఎంసీ 51వ వార్డు వుడాకాలనీ ప్రధాన రహదారిలోని కాలువలు వ్యర్థాలతో నిండి మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. – పి.రామరాజు ✓: సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

మురుగు సమస్యకు పరిష్కారం

న్యూస్‌టుడే, జగదాంబకూడలి

జీవీఎంసీ 37వ వార్డు జాలారిపేట రామాలయం సమీప భూగర్భడ్రైనేజీ నుంచి మురుగు లీకవుతుండడంతో తీవ్ర దుర్వాసన వచ్చేది. ఈ సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి శుభ్రత పనులు చేపట్టారు.

ఇటు మొక్కలు.. అటు దిమ్మెలు..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం నాలుగు రోడ్ల కూడలి నుంచి అక్కయ్యపాలెం చిన్నూరు మసీదు వరకు సుమారు కిలోమీటరు మేర రహదారిని 80 అడుగులకు విస్తరించారు. ఒకవైపు రహదారి మధ్యలో డివైడర్లు నిర్మించి అందులో మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తుంటే మరో వైపు సిమెంటు దిమ్మెలను ఉంచి వదిలేశారు. అధికారులు ఇక్కడో కలా.. అక్కడొకలా.. వ్యవహరించడంపై పలువురు ప్రయాణికులు, స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ విధంగా పనులు చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాటిచెట్లపాలెం నుంచి మహారాణిపార్లర్ వరకు మొక్కలతో చూపరులకు కనువిందు చేస్తున్న రోడ్డు.. చిన్నూరు మసీదు వెనకాల నుంచి మహారాణిపార్లర్ కూడలి వరకు బోసిపోయి కళావిహీనంగా దర్శనమిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డివైడర్లు నిర్మించి మొక్కలు పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నూరు మసీదు వెనకాల 80 అడుగుల రోడ్డులో..

మహారాణిపార్లర్ నుంచి తాటిచెట్లపాలెం కూడలి వరకు..

ఈత పోటీల విజేతలకు అభినందనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఇటీవల నిర్వహించిన 25వ జాతీయ పారా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చూపిన విశాఖ జిల్లా క్రీడాకారులను శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అభినందించారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు రవి, సాహిల్, ప్రతీక్, నిధి, పూర్ణచంద్రరావు, సాయినిఖిల్ పలు విభాగాల్లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ కవిత, విశాఖ జిల్లా పారా క్రీడల గౌరవ అధ్యక్షులు శీతల్‌మదన్, రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి, సభ్యురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కలెక్టర్ హరేంధిరప్రసాద్, సంఘం ప్రతినిధులు

'పీఎం సూర్యఘర్'తో విద్యుత్తు భారం తగ్గుదల

మాధవధార, న్యూస్‌టుడే: పీఎం సూర్యఘర్ పథకం ద్వారా గృహ యజమానులు సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్తు బిల్లుల భారం తగ్గించుకోవచ్చునని ఈపీడీసీఎల్ ఏఈ జి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలోని మాధవధార, విద్యానగర్, మాధవనగర్, కళింగనగర్, 60 అడుగుల రహదారి, బిర్లా కూడలి పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఇంటింటికీ వెళ్లి గృహ యజమానులకు అవగాహన కల్పించారు. ఒక కిలోవాట్ సౌర ఫలకాలకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు రూ.78 వేలు రాయితీగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కూడా కల్పిస్తారన్నారు.

గృహ యజమానికి అవగాహన కల్పిస్తున్న ఏఈ వెంకటేశ్వరరావు

కనకమహాలక్ష్మికి 'మార్గశిర' శోభ

దర్శనాలకు క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

ఆలయ ఈఓ శోభారాణికి పట్టువస్త్రాలు అందజేస్తున్న తితిదే అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో తొలిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. ఆలయ అనివేటి మండపంలో పూజాధికాలు, హోమం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తితిదే తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె తీసుకొచ్చి ఆలయ ఈఓ శోభారాణికి అందజేశారు. అనంతరం వాటిని అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాదాల వితరణ కేంద్రాన్ని మెయిన్‌రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేయగా, ఈఓ శోభారాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈఓలు ఆనంద్‌కుమార్, రాజేంద్రకుమార్, నర్సింహరాజు, ఈఈ సీహెచ్‌వీ.రమణ, ఏఈ రామరాజు తదితరులు పాల్గొన్నారు. నెల రోజుల పాటు భక్తులకు ఇక్కడే అన్నదానం చేయనున్నారు.

నేడు శ్రీసత్యసాయి బాలవికాస్ దినోత్సవం

మురళీనగర్, న్యూస్‌టుడే: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవంలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు సత్యసాయి దివ్య వ్రతం సత్యసాయి భజన మండలి మాధవధార సమితి ఆధ్వర్యంలో సెక్టార్-8 శ్రీసత్యసాయి వరాహలక్ష్మీ నృసింహ క్షేత్రంలో నిర్వహించనున్నట్లు కన్వీనర్ పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు సత్యసాయి యూనివర్శిటీ పూర్వవిద్యార్థి కార్తిక్ ఆధ్యాత్మిక దివ్య ఉపన్యాసం ఉంటుందన్నారు. యువజన దినోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక సుందరకాండ పారాయణం చేశారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సాయినామ సంకీర్తన చేశారు.

పారాయణం చేస్తున్న మహిళలు

23న ఒడిశా గవర్నర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఒడిశా గవర్నర్ కె.హరిబాబు 23న విశాఖ రానున్నారు. ఆ రోజు ఉదయం 8.20 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి దసపల్లా హిల్స్‌లోని స్వగృహానికి చేరుకుంటారు. 10.30 గంటలకు వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. 24న ఉదయం 11 గంటలకు విమానంలో భువనేశ్వర్‌కు బయలుదేరుతారు.

అ వీ ఇ వీ

● **నూతన నియామకం**

అల్లిపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ దక్షిణం జోన్ రెవెన్యూ అధికారిగా **టీఎస్ఎన్.రాజు** నియమితులయ్యారు. ఇన్నాళ్లు జోన్-5 సూపరింటెండెంట్‌గా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

● **నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం**

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : కంచరపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో చేపట్టే నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జ్ఞానాపురం పరిసరాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

బిర్లా కూడలి ప్రాంతాల్లో..

మురళీనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు బిర్లా కూడలి సమీప ప్రాంతాల్లో సరఫరా ఉండదని అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీవాసులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

● **అంతర జిల్లాల ఈత పోటీల్లో ప్రతిభ**

మురళీనగర్, న్యూస్‌టుడే: విజయవాడలో ఈనెల 16న జరిగిన అంతర జిల్లాల ఈత పోటీల్లో మురళీనగర్ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు కైవసం చేసుకున్నారు. 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో పి.తక్షిత్‌రెడ్డి వెండి, ఫ్రీస్టైల్‌లో కేతన్‌మెహర్‌కు కాంస్యం వచ్చినట్లు కోచ్ రామారావు పేర్కొన్నారు. ఈనెల 22, 23 తేదీల్లో జరగనున్న సౌత్‌జోన్ అంతర రాష్ట్ర పోటీలకు హాజరవుతున్న క్రీడాకారులు ఎస్.ప్రేమ్ కుమార్, పియూష్‌నాయుడు, సంజయ్, సౌరవ్, యశ్వంతరెడ్డి, వెన్నెల వర్షిణి, ఎస్.బెహరాలను వైశాఖి స్పోర్ట్స్ పార్కు అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు అభినందనలు తెలిపారు.

● **నేటి నుంచి ఉచిత ధ్యాన తరగతులు**

మురళీనగర్, న్యూస్‌టుడే: మురళీనగర్ సెక్టార్-11 జీవీఎంసీ ఉన్నత పాఠశాల సమీపంలోని రేణుక రెసిడెన్సీలో శనివారం నుంచి సోమవారం వరకు ఉచిత ధ్యాన తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీరామచంద్రమిషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 7 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4:30 నుంచి 7 గంటల వరకు జరిగే ఈ తరగతుల్లో 15 ఏళ్లు నిండిన వారందరూ హాజరుకావచ్చునని పేర్కొన్నారు.

● **బాధితులకు పరిహారం అందజేత**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నుంచి మంజూరైన సాయాన్ని శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందించారు. విజయనగరం జిల్లాకు చెందిన బి.రామకృష్ణ కుటుంబానికి రూ.2 లక్షలు, గాజువాకకు చెందిన జి.నాగేశ్వరరావు, మురళీమోహన్, సీతమ్మధారకు చెందిన పి.సత్యనారాయణ కుటుంబాలకు రూ.50 వేల చొప్పున అందజేశారు.

● **నేటి నుంచి ఆక్వా స్విమ్మింగ్ పోటీలు**

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి ఆక్వా స్విమ్మింగ్ పోటీలు శనివారం నుంచి రెండు రోజుల పాటు బీచ్‌రోడ్డులోని ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతాయని ఏపీ స్విమ్మింగ్ సంఘం కార్యదర్శి మోహన్ వెంకట్రామ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 16 జిల్లాల నుంచి 270 మంది క్రీడాకారులు హాజరై... గ్రూపు-1, -2, -3 విభాగాల్లో తలపడతారన్నారు.

దామోదరుడిని స్మరించి.. దీపాలు వెలిగించి..

మాధవధార, న్యూస్‌టుడే: కార్తిక మాసం ముగింపు, పోలి పాడ్యమి సందర్భంగా శుక్రవారం మాధవధార, మర్రిపాలెంలో వెలసిన మల్లికార్జున స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన కొలనుల్లో భక్తులు కార్తిక దీపాలను వదిలి కార్తిక దీక్షలను ముగించారు. తెల్లవారుజాము 3 గంటల నుంచి పవిత్ర జలధార వద్ద స్నానమాచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అరటి దొప్పల్లో దీపాలు వదిలారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక ఉమారామలింగేశ్వర ఆలయం ప్రాంగణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కోనేరులో మహిళలు దీపాలు వదిలారు.

మురళీనగర్ ఉమా రామలింగేశ్వర ఆలయంలోని కోనేరులో దీపాలు వదులుతున్న మహిళలు

ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 14వ వార్డు గణేష్‌నగర్‌లోని త్రిముఖ విఘ్నేశ్వర పంచాయతన ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహిళలు కోనేరులో దీపాలు వదిలిపెట్టారు. ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

మాధవధార కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద, గణేశ్‌నగర్‌లోని పంచాయతన దేవాలయంలో..

యాంటీబయోటిక్స్ అనర్థాలపై అవగాహన

సీతంపేట, న్యూస్‌టుడే: విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు పేర్కొన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది శుక్రవారం నిర్వహించిన యాంటీ మైక్రోబియల్ రెసిస్టన్స్ ర్యాలీని ఆయన జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 24 తేదీ వరకు అవగాహన వారోత్సవాలు ప్రతి ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్స్ నోడల్ అధికారి డా.బాలాజీ, డా.జగదీశ్, బి.నాగేశ్వరరావు, డా.ఎ.హారిక, సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మాటూరికి గెద్దాడ బ్రహ్మయ్య మెమోరియల్ అవార్డు

సీతంపేట, న్యూస్‌టుడే: సామాజిక, సాహితీవేత్త డాక్టర్ మాటూరి శ్రీనివాస్‌కు కాకినాడకు చెందిన గెద్దాడ బ్రహ్మయ్య మెమోరియల్ ట్రస్ట్ 15వ సాహితీ పురస్కారం శుక్రవారం అందించారు. విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి.రమణమూర్తి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మేలు చేసే రచనలు మాటూరి రాశారని వక్తలు పేర్కొన్నారు. బండి సత్యనారాయణ అధ్యక్షతన జరిగి కార్యక్రమంలో మేడా మస్తాన్ రెడ్డి, సూర్యారావు, గెద్దాడ కస్తూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చేపలరేవులో 'సాగర్ కవచ్' విన్యాసాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కోస్టుగార్డు, రాష్ట్ర తీర భద్రత ఆపరేషన్ సెంటర్, స్థానిక పోలీసులు, నేవీ, మత్స్యశాఖ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం 'సాగర్ కవచ్' పేరిట చేపలరేవు డ్రైడాక్ ప్రాంతంలో భద్రత విన్యాసాలు నిర్వహించారు. ఉగ్రవాదుల చొరబాటును ముందుగానే పసిగట్టడం, పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేయడం వంటి విన్యాసాలు ప్రదర్శించారు. విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్‌జెట్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేపలరేవు డ్రైడాక్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

చురుగ్గా భూగర్భ విద్యుత్తు పనులు

సెక్టార్-8 ఎగువ ప్రాంతంలో జీవీఎంసీ వాటర్ ట్యాంకు పక్కనే నిర్మిస్తున్న విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు అవసరమయ్యే 33 కేవీ భూగర్భ విద్యుత్తు కేబుల్ అమరిక పనులు చురుగ్గా సాగుతున్నాయి. వర్మ కాంప్లెక్సు నుంచి సబ్‌స్టేషన్ వరకు రహదారికి ఇరువైపులా లోతైన గోతులు తవ్వారు. త్వరితగతిన పనులు పూర్తి చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.
– న్యూస్‌టుడే, మురళీనగర్

వేధింపులు భరించలేక.. భర్త గొంతు నొక్కి చంపేసిన భార్య

మాధవధార, న్యూస్‌టుడే: భర్త తాగి తనను నిత్యం చిత్రహింసలకు గురిచేసి వేధిస్తుండటంతో తట్టుకోలేక భార్య గొంతు నులిమి చంపేసింది. అయితే... అతను ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించే ప్రయత్నం చేసి దొరికిపోయింది. '104 జ్యోతినగర్‌లో జరిగిన ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివి. పిట్ట మురళి(27) ఆటో డ్రైవర్. గతంలో ఓ మహిళతో వివాహం జరగగా ఆమె ఇతన్ని విడిచి వెళ్లిపోయింది. తర్వాత భారతి అనే మహిళను ప్రేమించి 2021లో వివాహం చేసుకున్నాడు. మురళి మద్యానికి బానిసై తన ఆటోను తాకట్టు పెట్టి, వచ్చిన డబ్బులతో మద్యం తాగుతూ ఉండేవాడు. భారతిని ప్రతి రోజు మానసికంగా, శారీరకంగా చిత్రహింసలకు గురి చేస్తూ ఉండేవాడు. పనికి వెళ్లి డబ్బులు తీసుకురావాలని వేధిస్తూ ఉండేవాడు. ఈనెల 18న సాయంత్రం మురళి మద్యం తాగి ఇంటికొచ్చి నిద్రించాడు. భారతి అదే అదునుగా మురళి గొంతు నొక్కి ఊపిరి ఆగిపోయేలా చేసింది. మురళియే ఉరేసుకుని మృతి చెందినట్లు అతని బంధువులు, స్నేహితులకు ఫోన్ చేసి నమ్మించింది. ఉరేసుకున్న వ్యక్తిని ఈమె ఒక్కరే కిందికి ఎలా దించిందనే అనుమానంతో పటు మెడపై ఎటువంటి ఆనవాలు లేకపోవడంతో మురళి సోదరి ఝాన్సీ తన వదినే చంపేసిందని ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తులో తానే చంపినట్లు భారతి అంగీకరించింది. ఆమెపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వి.శంకర్ నారాయణ తెలియజేశారు.

పి.మురళి (పాతచిత్రం)

మెటలర్జీ విద్యార్థుల వీడ్కోలు వేడుక

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెటలర్జీ బ్రాంచి చివరి ఏడాది విద్యార్థుల వీడ్కోలు వేడుక శుక్రవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కె.శివరామప్రసాద్ మాట్లాడుతూ మెటలర్జీ విద్యార్థులకు ఉన్న ఉద్యోగ, వ్యాపార అవకాశాలను వివరించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, మెటలర్జీ విభాగాధిపతి కె.రత్నకుమార్, విభాగాధిపతులు పి.ఎం.భాషా, ఎం.నారాయణ, స్టూడెంట్స్ సలహాదారు ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న శివరామప్రసాద్, కె.రత్నకుమార్ తదితరులు

ప్రత్యేక రైళ్ల గడువు పొడిగింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల గడువు పొడిగిస్తున్నట్టు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. * హైదరాబాద్- భువనేశ్వర్ న్యూ (07165/66) : డిసెంబరు 2 నుంచి జనవరి 27 వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 9.05 గంటలకు దువ్వాడ చేరుతుంది. అక్కడ 9.07 గంటలకు బయలుదేరి భువనేశ్వర్ న్యూ స్టేషన్‌కు వెళ్తుంది. తిరుగు ప్రయాణంలో డిసెంబరు 13 నుంచి జనవరి 28 వరకు ప్రతి బుధవారం రాత్రి 10.30 గంటలకు భువనేశ్వర్ న్యూలో బయలుదేరి మర్నాడు ఉదయం 7.35 గంటలకు దువ్వాడ చేరుతుంది. అక్కడ 7.37 గంటలకు బయలుదేరి హైదరాబాద్ వెళ్తుంది.

పేద ముస్లిం యువతీయువకుడికి వివాహం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీలో సింకా గ్రాండ్ మండపంలో శుక్రవారం రాత్రి నిరుపేదలైన ఓ ముస్లిం యువతి, యువకుడికి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు తమ సొంత ఖర్చుతో ఘనంగా వివాహం జరిపించారు. కమిటీ అధ్యక్షుడు హైదర్ ఆలీ సింకా, గౌరవ అధ్యక్షుడు మునీర్ ఖాన్ ఉపాధ్యక్షుడు అబ్బాస్ హుస్సేన్, కార్యదర్శి అమీర్ ఖాన్, సంఘం ప్రతినిధులు ఎస్.కె. అహ్మద్, ఎస్.కె.మునీర్, మెహబూబ్ ఆలీఖాన్, మెహబూబ్ షరీఫ్ పాల్గొన్నారు.

'లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలి'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే లేబర్ కోడ్స్ అమలును తక్షణమే ఉపసంహరించుకోవాలని సిటూ(సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కేఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను వ్యతిరేకిస్తూ శుక్రవారం రాత్రి జగదాంబకూడలిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎన్నో పోరాటాలతో కార్మికులు సాధించుకున్న హక్కుల్ని కేంద్రం కాలరాస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ. కుమార్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ పి.మణి, నాయకులు బి.జగన్, సుబ్బారావు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలిలో నిరసన తెలుపుతున్న సిటూ నాయకులు

23న రన్ ఫర్ అంబేడ్కర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న బీచ్ రోడ్డులోని కాళీ మాత విగ్రహం నుంచి వైఎంసీఏ వరకు రన్ ఫర్ అంబేడ్కర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవి సిద్ధార్థ తెలిపారు. విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వైజాగ్ బీచ్ రోడ్డులో రన్ ఫర్ అంబేడ్కర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజు ఉదయం 6 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సంఘీభావం తెలుపుతున్న భీమ్ సేన కార్యకర్తలు

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెదేపా దక్షిణం ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ అన్నారు. శుక్రవారం 36వ వార్డు తెదేపా మహిళా నాయకురాలు కేదారి లక్ష్మి ఆధ్వర్యంలో బురుజుపేటలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వార్డు తెదేపా కార్యాలయాన్ని సుధాకర్ ప్రారంభించారు.

వినతులు స్వీకరిస్తున్న తెదేపా దక్షిణం ఇన్‌ఛార్జి సుధాకర్

ఉత్తమ సేవలకు గుర్తింపు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేస్తున్న పి.కె.జయలక్ష్మి భారత్ తరఫున మూడు అంతర్జాతీయ సదస్సుల్లో ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జయలక్ష్మిని సత్కరించారు. అధ్యాపకులు సిస్టర్ మేరీ, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

జయలక్ష్మిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
సులభంగా... సంతోషంగా
FREE SEMINAR
NOVEMBER 22nd SATURDAY 7 PM
NOVEMBER 23rd 11 AM 3 PM SUNDAY 7 PM
ELEGANT HOTEL
Opp. 7 Hills Hospital, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam.
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

(c) eenadu

మాట్లాడుతున్న సుప్రియా చౌదరి

వ్యాపార విజయంలో మెలకువలు కీలకం

సింధియా, న్యూస్‌టుడే: వ్యాపార రంగంలో రాణింపు సజావుగా కొనసాగాలంటే కచ్చితంగా బ్రాండ్ స్టోరీ టెల్లింగ్ పాత్ర ఎంతో కీలకమని స్ట్రింజర్ నేచర్ సౌత్ ఇండియా మేనేజర్ కొత్త సుప్రియా చౌదరి అన్నారు. శుక్రవారం సెయింట్ ఆన్స్ కాలేజీ సదస్సులో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగించారు. వ్యక్తి లేదా సంస్థ విజయంలో విజయం సాధించాలంటే కథ రూపంలో అనుభవ పాఠాన్ని బోధించారు. కాలేజ్ ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమకుమారి అధ్యక్షతన సుప్రియ చౌదరిని జాతీయ సేవా పథకం అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి ఉక్కు, పార్మానిటీ పునరావాస కాలనీల్లో శుక్రవారం నగర సంకీర్తన నిర్వహించారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా పెదమడక శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు కాలనీల్లో పర్యటించి, భజనలు చేశారు. కమిటీ ప్రతినిధులు అప్పలనాయుడు, గజేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

'పాత'... దుకాణాలు మూత..!

శిథిలావస్థకు చేరిన వాణిజ్య సముదాయం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ కూడలిలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన వాణిజ్య సముదాయం శిథిలావస్థకు చేరుకుంది. భవనం పైకప్పు పెచ్చులూడుతోంది. గోడలు బీటలు వారి కొద్దిపాటి వర్షానికే నీరంతా లీకవుతుండడంతో దుకాణదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ సముదాయాన్ని పునరుద్ధరించాలంటూ పలుమార్లు అధికారులకు వినతులు అందించినా... నేటికీ మోక్షం కలగలేదు. కూలేందుకు సిద్ధంగా ఉన్న సముదాయంలోని దుకాణాల్లో వ్యాపారాలు సాగక ఒక్కొక్కటీ మూత పడుతున్నాయి.

ఇదీ పరిస్థితి...: ★ బీసీరోడ్డు పెదగంట్యాడ కూడలిలో నిరుద్యోగ ఎస్సీ యువకులకు ఉపాధి కల్పించే చర్యల్లో భాగంగా 32 దుకాణాలు నిర్మించారు. వాటిని వార్షిక అద్దె ప్రాతిపదికన అర్హులకు కేటాయించారు.

పెదగంట్యాడ కూడలిలో భవనం దుస్థితి

★ దుకాణాలు దక్కించుకున్న వారంతా వివిధ వ్యాపారాలు చేస్తూ, ఇన్నాళ్లు నెట్టుకొచ్చారు. పదేళ్ల కిందటే భవనం పట్టుతప్పి శిథిలావస్థకు చేరింది. గోడలు బీటలు వారి, పైపెచ్చులు ఊడి పడుతుంటే.. వ్యాపారులు గుండెలు అరచేత్తో పట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు.

★ సరైన నిర్వహణ లేకపోవడంతో కొన్ని దుకాణాలు మూతపడ్డాయి. ఇదే అదునుగా కొందరు బినామీలు కొన్ని దుకాణాలను తమ అధీనంలోకి తీసుకున్నారు.

★ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు కన్నెత్తయినా చూడడం లేదని, డిమాండ్ ఉన్న మార్కెట్ కూడలిలో దుకాణ సముదాయం ఉన్నా... ప్రయోజనం లేకుండా పోతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నూతన నిర్మాణానికి చర్యలు

పెదగంట్యాడ కూడలిలోని పాత షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో మల్టీస్టోరేడ్ వాణిజ్య సముదాయం నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం. ఎస్సీ యువతకు మెరుగైన ఉపాధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఈ అంశంపై అధికారులతో చర్చించి, నిధులు మంజూరుకు కృషి చేస్తాం. –పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే

కార్మికులకు దుస్తుల పంపిణీ

సింధియా (శ్రీహరి నగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 58వ వార్డు శానిటరీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు వార్డు తెదేపా అధ్యక్షులు కొరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ చేశారు. ప్రజలతో పాటు కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపన్యాసాలు..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీచైతన్య కళాశాల ప్రతినిధులు... భాస్కర్ విద్యానికేతన్‌లో...

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక సమతానగర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో, పట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్‌లో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు.

★ 'కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు..' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం (స్పీచ్) పోటీల్లో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన తన్వీర్‌తేజ, శివసాయి, జాగృతికి కళాశాల ఏజీఎమ్ మురళీకృష్ణ, జోనల్ ప్రిన్సిపల్ సురేశ్, ప్రిన్సిపల్ శేషు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

★ 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం (స్పీచ్) పోటీల్లో విద్యానికేతన్ బాలలు మాట్లాడారు. ప్రతిభ చూపిన గౌతమ్, జయశ్రీ, శృతికి పాఠశాల డైరెక్టర్ భాస్కరరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, పెదగంట్యాడ

సమస్య: బీసీరోడ్డు సీతారాంనగర్, 76వ వార్డు నడుపూరు ఉక్కు నిర్వాసిత కాలనీల్లో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. పూడికలు పేరుకుపోయి మురుగు ముందుకెళ్లడం లేదు. –పరశురామ్, బీసీరోడ్డు, –గోవిందరాజు, నడుపూరు **సమాధానం:** సిబ్బందితో శుభ్రత పనులు చేయిస్తాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

కాలువలో వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక మెహర్‌నగర్ రోడ్డు పక్క కాలువలో వ్యర్థాలు తొలగించారు. ఇక్కడి సమస్యపై శుక్రవారం 'ఈనాడు'లో 'ఉడ్చిన చెత్త కాలువలో..' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన జోన్-6 ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్ తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు.

విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యం

బీసీరోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే : విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందిస్తే, వారి భవిష్యత్తు బంగారు బాటలో పయనిస్తుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాజువాక కాకతీయ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా సాంస్కృతిక వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లల ఎదుగుదలకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. పాఠశాల నిర్వాహకులు రవికుమార్, ప్రణీత్, శ్రావణ్ షిప్పింగ్ అధినేత సాంబశివరావు, దసపల్లా గ్రూపు అధినేత రాఘవేంద్రరావు, పాఠశాల ప్రిన్సిపల్ పీవీ.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును సత్కరిస్తున్న ప్రతినిధులు

నిరసన ర్యాలీలో పాల్గొన్న పోరాట కమిటీ సభ్యులు

'సిమెంట్ కంపెనీ ఏర్పాటు చేయొద్దు'

గాజువాక, న్యూస్‌టుడే : అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో పెదగంట్యాడలో సిమెంట్ కంపెనీ ఏర్పాటు చేయొద్దని అఖిలపక్ష కార్మిక కమిటీ, పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పెదగంట్యా, గాజువాకలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక నివాసితులకు తీవ్ర నష్టం చేకూర్చే కంపెనీ ఏర్పాటు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి, తగిన న్యాయం చేయాలని కోరారు.

పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట

మల్కాపురం, న్యూస్‌టుడే: వార్డుల్లో నివాసముంటున్న ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చునని మల్కాపురం మలేరియా ఇన్‌స్పెక్టరు రవికుమార్ అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లో వార్డు శానిటేషన్ అధికారి నవరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే - డ్రైడేపై ప్రజలకు అవగాహన కల్పించారు. శానిటేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మలేరియా ఇన్‌స్పెక్టర్ రవికుమార్

● శివ పార్వతుల కల్యాణం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : సమతానగర్ శిర్డీసాయి శాంతిధామంతో కార్తిక మాసం ముగింపు సందర్భంగా శుక్రవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ సత్యంబాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

● అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఈనెల 15 నుంచి 17 వరకు భూటాన్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో గాజువాకకు చెందిన విశ్రాంత ఉక్కు ఉద్యోగి **మర్ల భాస్కరరావు** ప్రతిభ చూపి, రజత పతకం సాధించారు. శుక్రవారం పలువురు క్రీడాకారులు, కోచ్‌లు కలిసి భాస్కరరావును గాజువాకలో అభినందించారు.

జాబ్‌మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు

సింధియా, న్యూస్‌టుడే: ఏపీ యువతకు త్రైమాసిక జాబ్ మేళాల నిర్వహణతో ఉపాధి పర్వం మొదలైందని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. శుక్రవారం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 61వ వార్డు మరిడిమాంబ కల్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విజన్-2020 పేరిట సీఎం చంద్రబాబు ఉమ్మడి ఏపీలో హైదరాబాద్‌ను సాఫ్ట్‌వేర్ రంగానికి ఊతమివ్వగా ఇప్పుడు వైజాగ్‌కు గూగుల్‌ను తెస్తూ లక్ష్య సాధకుడిగా ఘనత సాధిస్తున్నారని చెప్పారు. ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పనా శాఖల సమాచారంతో పలు పరిశ్రమల యాజమాన్యాలను సమన్వయం చేసుకుంటూ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకోసారి జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఫార్మా, ఆటో మొబైల్, వస్తు తయారీ సంస్థల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన పలు స్టాళ్లను, అభ్యర్థుల ఎంపిక తీరును స్వయంగా పరిశీలించారు. కార్పొరేటర్ గల్లా చిన్నా, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలు సంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. మేళా ముగింపులో 319 మందికి పశ్చిమ నియోజకవర్గ తెదేపా యువ నాయకులు మౌర్యసింహా చేతులమీదుగా నియామకపత్రాలను అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

అన్నసమారాధన

గోపాలపట్నం (ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే: పోలి పాడ్యమి సందర్భంగా శుక్రవారం జీవీఎంసీ 92వ వార్డు నందమూరినగర్‌లో ఉమారామలింగేశ్వర ఆలయంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా పశ్చిమ జనసేన నాయకులు బెహరా భాస్కరరావు పాల్గొని అన్నసంతర్పణ ప్రారంభించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : విద్యుత్తు నిర్వహణ పనుల కారణంగా శనివారం పెదగంట్యాడ సబ్‌స్టేషన్ పరిధిలో పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-2 ఈఈ నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిద్ధేశ్వరం, వెంపల్లినగర్, సమతానగర్, టీజీఆర్.నగర్, పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ప్రాంతంలో సరఫరా ఉండదన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: శ్రీహరిపురం పరిధి జవహర్‌నగర్ ఫీడరు పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆపరేషన్ జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇందిరాకాలనీ, బర్మా కాలనీ, వీటీ కాలేజీ రోడ్డు, జనతాకాలనీ, పవనపుత్ర నగర్, జవహార్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు.

కరాస, న్యూస్‌టుడే: జ్ఞానాపురంలో ఉన్న 33-11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో పలుచోట్ల శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ డివిజన్, జోన్-2, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బీకే నాయుడు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పైడిమాంబకాలనీ, జ్ఞానాపురం, కాన్వెంట్‌కూడలి, భారత ఆహార గిడ్డంగుల సంస్థ (ఎఫ్‌సీఐ) ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

● భక్తిశ్రద్ధలతో పాడ్యమి పూజలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : కార్తిక మాసం ముగింపు సందర్భంగా శుక్రవారం పాడ్యమి పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున మహిళలు తుంగ్లాం కోనేరు, నాతయ్యపాలెం కృష్ణ మహంతి చెరువు, షీలానగర్ దాసరి పైడిమాంబ ఆలయ మార్గంలోని సెలయేరు వద్ద అరటి దొప్పలపై దీపాలు వెలిగించి, నీటిలో వదిలారు.

నడుపూరు(పెదగంట్యాడ), న్యూస్‌టుడే : నడుపూరు సంకటమోచన గణపతి ఆలయంలోనూ దీపాలు వెలగించారు.

● జీవీఎంసీ కమిషనర్‌కు వినతులు

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ ఆధ్వర్యంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కి వినతిపత్రం శుక్రవారం అందజేశారు. కొత్తపాలెం ప్రధాన రహదారిని ఆనుకుని నిర్మిస్తున్న ప్రధానకాలువ పూర్తి నిర్మాణానికి సహకరించాలని కోరారు. వార్డులో రెండుచోట్ల జరుగుతున్న పార్కుల అభివృద్ధికి, విద్యుద్దీపాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 68వ వార్డులోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ గుడివాడ అనూష కోరారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు వినతి అందించారు.

ఎంవోయూ పత్రాలను చూపుతున్న కమాండర్ (రిటైర్డ్) గోపీకృష్ణ, డాక్టర్ సత్యనారాయణ

సెమ్స్‌తో వ్యూహాత్మక ఒప్పందం

సింధియా, న్యూస్‌టుడే: ఆధునిక తయారీ పరిశ్రమల్లో సాంకేతిక టెక్నాలజీ 4.0 అమలు కోసం తిరుపతి ఐఐటీ, విశాఖపట్నంకు చెందిన 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ అండ్ మారిటైం షిప్‌బిల్డింగ్-సెమ్స్' మధ్య వ్యూహాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. ఇటీవల తిరుపతిలో రెండు సంస్థల ప్రతినిధులు ప్రత్యేక సమావేశం జరిపారు. ఈ సందర్భంగా సంయుక్తంగా వస్తు ఉత్పత్తి, తయారీ పరిశ్రమల్లో 4.0 సాంకేతిక పరిజ్ఞానం అమలు జరపడంపై ఎంవోయూ పత్రాలను ఇచ్చిపుచ్చుకున్నారు. సెమ్స్ అధికారి కమాండర్ (రిటైర్డ్) గోపీకృష్ణ శివ్వం, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, డాక్టర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి

మల్కాపురం, న్యూస్‌టుడే: రానున్న వార్షిక పరీక్షల్లో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతంతో పాటు అత్యున్నతంగా మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమకుమార్ అన్నారు. మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు ఆయన స్వయంగా వడ్డించారు. భోజన నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్షించారు. పిల్లలకు పాఠ్యాంశాల బోధన, బోధన విధానం, విద్యార్థుల క్రమశిక్షణ వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. మండల ఎడ్యుకేషన్ అధికారి వెంకటరావు, ప్రధానోపాధ్యాయురాలు లంక అరుణకుమారి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

పది విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పరీక్షిస్తున్న డీఈవో ప్రేమకుమార్, ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి

ఏపీ తీర రక్షణకు 'సాగర కవచ్' విన్యాసాలు

సింధియా, న్యూస్‌టుడే: ఏపీ తీర రక్షణ కోసం గత రెండు రోజులుగా కొనసాగుతున్న 'సాగర్ కవచ్' విన్యాసాలు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ముగిశాయి. ఏటా రెండు పర్యాయాలు రాష్ట్ర తీర ప్రాంతాల్లో పౌరులకు అవగాహన కల్పించేందుకు విన్యాసాలు నిర్వహిస్తుంటారు. జాతి వ్యతిరేక శక్తుల నుంచి తలెత్తే ఎలాంటి ముప్పును అయినా ఎదుర్కొనేలా ఈ విన్యాసాలు సాగినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారతీయ తీరగస్తీ దళం డీఐజీ రాజేష్‌మిట్టల్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విన్యాసాల్లో పాల్గొన్న పలు సంస్థల భద్రత అధికారులు

అగనంపూడి, : దువ్వాడ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం జీఆర్పీ పోలీసులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. దిల్లీ బాంబు పేలుళ్ల ఘటన నేపథ్యంలో సిబ్బందిని, ప్రయాణికులను అప్రమత్తం చేసేలా విన్యాసాలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న రైల్వే పోలీసులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

మాదిగ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 నవంబరు 2025 శనివారం), రేపు (23 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

కాసేపు బయటే ఉందాం బ్రో..

విజయనగరంలోని అయ్యకోనేరులో పెద్దఎత్తున నీటి తాబేళ్లు దర్శనమిస్తున్నాయి. ఉదయం సూర్యోదయం సమయంలో ఎండకు ఇలా కాసేపు బయటే కనిపిస్తాయి. వాటిని చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపుతున్నారు. ఇక్కడే ఉండే పెలికాన్ పక్షులు, నీటికాకులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం



అద్భుతం.. అమ్మ చెప్పినట్లే



న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కొందరు ఒక్కసారి వింటే ఇట్టే పట్టేస్తారు.. మరికొందరు బొమ్మను తాకితే దాని పేరేంటో చెప్పేస్తారు.. ఇంకొందరు సైగలతోనే చదివేస్తారు.. వాయిస్తూ శబ్దాలను గ్రహిస్తారు.. పరుగెడుతూ దూరాన్ని లెక్కగడతారు.. ఆటలాడుతూ.. పాటలు పాడుతూ.. రోజంతా ఒకటే సందడి.. కేవలం చదవే కాదండోయ్.. నచ్చిన భోజనం.. కావాల్సినన్ని సౌకర్యాలు.. ఇవన్నీ ఎక్కడనుకుంటున్నారా.. విజయనగరంలోని ఫూల్‌బాగ్ కాలనీలో ఉన్న అంధులు, బధిరుల పాఠశాలల్లో కనిపిస్తున్న దృశ్యాలివి. ఏడాది పొడవునా వీటిల్లో ప్రవేశాలకు అవకాశం ఉంది.

ఇవీ ప్రత్యేకం

● సువిశాల ఆట మైదానం ● ఉచిత వసతి సదుపాయం, భోజనం, దుస్తులు ● బ్రెయిలీ విధానంలో కంప్యూటర్ల వినియోగం ● ఐఎఫ్‌పీ ప్యానెల్స్, వివిధ రకాల థెరపీ విద్య ● భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు ● అన్నిచోట్లా రెయిలింగ్‌లు ● ప్రత్యేక మెనూ ● పోటీ పరీక్షలకు తర్ఫీదు ● పింఛను సదుపాయం ● తల్లికి వందనం ● ఇతర పథకాల అమలు ● సంగీతం, డ్యాన్స్ పోటీల నిర్వహణ.

చేరాలంటే..

● ఆరు నుంచి 14 ఏళ్ల లోపు వయసు
● సదరం ధ్రువపత్రం తప్పనిసరి
● లోపం 40 శాతం దాటి ఉండాలి
● ఏ పాఠశాల నుంచైనా రావొచ్చు
● ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం
● బ్యాంకు పాస్ పుస్తకం ● పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు అవసరం.

బొమ్మలతో పిల్లల సాధన

పాతికేళ్లుగా..

గజపతులు అయిదెకరాల స్థలాన్ని కేటాయించారు. 2000 సంవత్సరం నుంచి ఇక్కడ రెండు పాఠశాలలు కొనసాగుతున్నాయి. ప్రాంతంతో సంబంధం లేకుండా ఎవరైనా చదువుకునేందుకు అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు పిల్లలున్నారు. అప్‌గ్రెడేషన్ కోసం ఇటీవల ప్రతిపాదించారు. ఈ రెండు విద్యాలయాలతో పాటు సమీపంలోని పాఠశాల అభివృద్ధికి ఇప్పటికే రూ.85.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. అదనపు తరగతి గదులు, చిన్నపాటి మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నడకదారులు, వంటగది బాగు.. తదితర పనులు జరగనున్నాయి.

ఉల్లాసంగా..

'అంధులు, బధిరుల పాఠశాలల్లో 65 మంది చొప్పున చేరేందుకు అవకాశం ఉంది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా బోధన సాగుతుంది. ఎప్పుడైనా చేరేందుకు వీలుంటుంది. అంధులు, మూగ, చెవిటి విద్యార్థులు సులువుగా నేర్చుకునేందుకు పరికరాలు, బొమ్మలున్నాయి. ప్రస్తుతం 75 మంది ఉన్నారని' ప్రిన్సిపాళ్లు ఎం.మహేశ్వర రెడ్డి, ఆర్.భారతి తెలిపారు.

పొద్దుగుంకగానే.. పొందిగ్గా సేవలు

– న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

అమ్మో ఆస్పత్రికా అని మంగమ్మ గాబరా గాబరాగా బయలుదేరిపోయింది. పాత రిపోర్టులు, మందులు, ఓ నీళ్ల సీసాతో సిద్ధమైపోయింది. గంట నుంచి పక్కింటి తాయారు కోసం ఎదురు చూస్తోంది. కానీ ఆమె ఎంతకీ రాలేదు. ఏం ఎంతకీ ఇల్లు కదలవని నిలదీసేందుకు వెళ్లింది మంగమ్మ. అప్పటికి గానీ ఆమెకు విషయం అర్థం కాలేదు. మనం వెళ్లేది రాత్రి వైద్యానికని చెప్పగానే అవాక్కైంది. ఇంతకీ ఈ ఆసుపత్రి ఎక్కడనుకుంటున్నారా.. అదేనండీ విజయనగరంలోని ఫైలేరియా ప్రాంగణంలో బోద వ్యాధిగ్రస్తుల కోసం ప్రారంభించారు. ఇక్కడ పొద్దుగుంకితేనే సేవలు అందిస్తారు.

ఆసుపత్రిలో రోగులకు అవగాహన కల్పిస్తున్న అధికారి

ఎందుకంటే..

ఉమ్మడి జిల్లాలో బోద వ్యాధి తీవ్రత ఎక్కువ. ప్రస్తుతం 1000 మందికిపైగా బాధితులున్నారు. ఒక్క విజయనగరంలోనే 500లకు పైగా కేసులున్నాయి. బలిజిపేట మండలంలో 307 మంది మందులు వాడుతున్నారు. 50 ఏళ్ల నుంచి ఈ వ్యాధి ముప్పు పొంచి ఉంది. దీంతో గతంలో విజయనగరానికి అర్బన్ ప్రాజెక్టు మంజూరైంది. తాజాగా మూడురోజులుగా సమీపంలో ఏర్పాటు చేశారు. కొన్నాళ్ల తరువాత మూసేస్తారని మార్చారు.

ఏం చేస్తారంటే..

● ఎప్పటికప్పుడు డీఈసీ మాత్రలు మింగిస్తారు. క్రమం తప్పకుండా తగిన వ్యాయామం చేయిస్తారు.
● శరీర భాగాలను శుభ్రం చేసుకోవడం, పాదాలను ఎత్తిపెట్టడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు
● రక్త నమూనాలు సేకరించి, గంటల వ్యవధిలోనే వ్యాధిని నిర్ధారిస్తారు
● ప్రస్తుతం ముగ్గురు హెల్త్ అసిస్టెంట్లు, మరో ముగ్గురు సూపర్‌వైజర్లు, ఒక ఫీల్డ్ వర్కర్ ఉన్నారని ఫైలేరియా నియంత్రణాధికారిణి మణి తెలిపారు.

వ్యాప్తి ఇలా..

● మురుగులో గుడ్డు పెట్టి వృద్ధి చెందే ఆడ క్యూలెక్స్ దోమ ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాధి సోకుతుంది. ● 12 రోజుల్లోపు ఎంత మందిని కుడితే వారందరికీ వ్యాప్తి చెందుతుంది.
● ఇవి ఎక్కువగా రాత్రి వేళల్లో తిరుగుతుంటాయి. దీంతో సర్వేలు జరిగినా, చికిత్స అందించాల్సిన వచ్చినా.. ఈ సమయంలోనే నిర్వహిస్తారు.
● నగరంలోని ఆసుపత్రిని వారానికి రెండుసార్లు(మంగళవారం, శుక్రవారం) తెరుస్తారు. 30 నుంచి 50 వరకు ఓపీ నమోదవుతోంది. రెండు జిల్లాలతో పాటు విశాఖ, శ్రీకాకుళం నుంచి బాధితులు వస్తుంటారు.

గుట్టుగా కాదు.. గట్టిగానే తరలింపు!!

న్యూస్‌టుడే, బొబ్బిలి

జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. రాత్రి, పగలు అని తేడా లేకుండా అక్రమార్కులు తరలించేస్తున్నారు. ఇటీవల కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఆర్డీవో రామ్మోహనరావు క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో పలు ట్రాక్టర్లు వారి కంటపడడం, ఈమేరకు అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం చూస్తే ఏ మేరకు సాగుతుందో అర్థమవుతోంది. చంపావతి, వేగావతి, ఏడొంపుల గెడ్డ, సువర్ణముఖి నదుల వద్ద నిత్యం ఈ తంతు సాగుతోంది. దాదాపు అన్ని చోట్లా ఇదే పరిస్థితి ఉన్నా చర్యలు కానరావడం లేదు.

పారాది రేవు నుంచి తరలిస్తుండగా అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్లు

రోజుకో ధర..

సాధారణంగా ట్రాక్టరు ఇసుక ధర రూ.1400 నుంచి రూ.1700 వరకు ఉండేది. ఇప్పుడు రూ.2,400 నుంచి రూ.3 వరకు విక్రయిస్తున్నారు. బొబ్బిలి పట్టణం, రామభద్రపురం, తెర్లాం, సీతానగరం ప్రాంతాలకు పెద్దఎత్తున తరలిస్తున్నారు. నాలుగు రోజుల కిందట జిల్లా అధికారులు ఆయా

యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు

ప్రాంతాల్లో పర్యటించారు. భారీగా ట్రాక్టర్లు కనిపించడంతో ఆర్ఐ, వీఆర్వోలకు నోటీసులు అందించారు. కొన్ని వాహనాలను సీజ్ చేశారు. అయినప్పటికీ పరిస్థితి మారలేదు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని తహసీల్దారు శ్రీను తెలిపారు.

బొబ్బిలి నియోజకవర్గం మీదుగా వేగావతి, ఏడొంపులగెడ్డ, పలు వాగులు సాగుతున్నాయి. వీటిల్లో నిల్వలెక్కువ. ఇటీవల వరదలకు భారీగా ఇసుక చేరింది. రామభద్రపురం మండలం కొట్టక్కి, రొంపల్లి, పాతరేగ, బొబ్బిలి మండలంలోని పెంట, పారాది, అలజంగి, బాడంగి

రాత్రయితే చాలు..

మండలం పాల్తేరు, గొల్లాది తదితర ప్రాంతాల్లో రోజూ అక్రమార్కులు కనిపిస్తున్నారు. పగటి వేళల్లో పోగులు వేసి, రాత్రయితే తరలిస్తున్నారు. తెర్లాం మండలంలోని కుసుమూరులో అధికారిక రీచ్ ఉన్నప్పటికీ అక్కడ ఇసుక అందుబాటులో లేకపోవడం గమనార్హం.

చీకట్లు పోవాలి.. చింత తీరాలి..!

పోలిపాడ్యమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు జరిగాయి. నదులు, చెరువులు, కోనేర్లలో మహిళా భక్తులు దీపాలను వదిలారు. నెల్లిమర్ల సమీపంలోని చంపావతి ఒడ్డున వేలమంది మొక్కులు చెల్లించారు. విజయనగరంలోని మూడుకోవెళ్ల, రామలింగేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో రద్దీ కనిపించింది.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్, నెల్లిమర్ల

నెల్లిమర్లలోని చంపావతి నది తీరంలో దీపాలు వదులుతున్న భక్తులు

విజయనగరంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద దీపాలతో యువతి

మడ అడవిలా.. మనసు దోచేలా

చుట్టూ విశాలమైన నగరం. మధ్యలో దాదాపు 100 ఎకరాల మేర చెరువు.. మధ్యలో మడ అడవులను తలపించేలా పెరిగిన చెట్లు.. విజయనగరం జిల్లా కేంద్రంలోని పెద్దచెరువు అందాలివి. 17వ శతాబ్దంలో కోట నిర్మాణంలో భాగంగా దీన్ని తవ్వారు. కాలక్రమేనా తాగునీటికి ఉపయోగపడింది. గతంలో మురుగు శుద్ధి ప్లాంటు నిర్మాణంలో భాగంగా భారీ గుంతలు తీశారు. పనులు మధ్యలో ఆగిపోవడంతో గట్లపై ఇలా భారీగా చెట్లు పెరిగాయి. పైనుంచి చూస్తే ఇలా కనువిందు చేస్తోంది.

– ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్



ప్రతి బొట్టు.. మొక్కకు చేరేలా..!

– న్యూస్‌టుడే, రాజాం

సూక్ష్మ సేద్యానికి ఆధునిక హంగులు

'సూక్ష్మ' సేద్యం పథకాన్ని రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆధునికతను జోడించి అమలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు రాయితీని ప్రకటించింది. తక్కువ నీరు, పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా వారిని ముందుకు తీసుకెళ్లనుంది. అయిదెకరాల్లోపు భూములున్న ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీతో పరికరాలు ఇవ్వనుంది. వీటిని చరవాణితో నిర్వహించుకునేలా సాంకేతికతను జోడించింది. వీటికి సైతం సబ్సిడీ దక్కనుంది. దరఖాస్తు చేసుకుంటే సిబ్బంది సర్వే చేసి మంజూరు చేయనున్నారు.

చరవాణితో..

ఇప్పటికే ఆటోమేషన్ ప్రక్రియను తీసుకొచ్చారు. పొలంలోని పరికరాలను చరవాణి నుంచే ఆన్, ఆఫ్ చేసుకోవచ్చు. హెక్టారుకు రూ.40 వేల రాయితీ ఇస్తారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు 55%, ఇతర వర్గాలకు 45% రాయితీ దక్కుతుంది. వీటితో వైర్‌లెస్ స్టార్టర్లు, వాల్వ్(ఆన్/ఆఫ్) ఇతర సెన్సార్లను కొనుక్కోవచ్చని పథకం పీడీ లక్ష్మీనారాయణ తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో ఏపీఎంఐపీ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు.

ఈ ఏడాది.. (ఎకరాల్లో)

లక్ష్యం: 8 వేలు
ఇంత వరకు అనుమతి: 1891
పరికరాల సరఫరా: 550
రైతులు: 624

ఇవి ఉండాలి..

◆ బ్యాంకు పాస్ పుస్తకం, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్, 1బీ, ఎఫ్ఎంబీ స్కెచ్ నకలు
◆ సొంత భూమిలో మోటారు, విద్యుత్తు సౌకర్యం
◆ బావి ఉంటే ఆయిల్ ఇంజిన్ తప్పనిసరి

వీటికి అనుకూలం..

బిందుసేద్యం: పశుగ్రాసం, మామిడి, జీడీ, కొబ్బరి, పూల తోటలు, ఉల్లి, ఆయిల్‌పామ్, అరటి, బొప్పాయి, జామ, చెరకు, కూరగాయలు, సపోటా, పత్తి, మిరప, మొక్కజొన్న, మల్బరీ

తుంపర సేద్యం: అపరాలు, ఆకుకూరలు, వేరుసెనగ, నువ్వులు

ఇదిగో రాయితీ..(శాతాల్లో)

◆ అయిదెకరాల లోపు ఎస్సీ, ఎస్టీ వర్గాల రైతులకు: 100 ◆ చిన్న, సన్నకారు: 90 ◆ 5- 10 ఎకరాల్లోపు: 70 ◆ 10 ఎకరాలకు పైబడి: 50 ◆ తుంపర్ల సేద్యమైతే అందరికీ: 50 శాతం

ప్రయోజనాలివీ..

◆ తక్కువ నీటితో సాగు
◆ పంట ఉత్పాదకత, ఉత్పత్తి, నాణ్యత పెంపు
◆ భూగర్భ జలాల పరిరక్షణ ◆ విద్యుత్తు ఆదా
◆ తగ్గనున్న సాగు, కూలీలు, ఇతర ఖర్చులు
◆ సాగులోకి ఇసుక భూములు, చదునుగా లేని నేలలు
◆ మొక్కల వేళ్లకు నేరుగా పోషకాలు, ఎరువుల చేరిక

నెత్తిన పెట్టుకునేంత ఇష్టం మరి!!

సాధారణంగా నీళ్ల ట్యాంకులను ఇటుకలు లేదా కాంక్రీటు మిశ్రమంతో గుడ్రంగా, చతురస్రాకారంగా నిర్మిస్తారు. కొందరు పీవీసీవి పెట్టుకుంటారు.. విజయనగరంలో మాత్రం కొందరు తమకు ఇష్టమైన కట్టడాలు, జంతువుల రూపంలో ఏర్పాటు చేసుకున్నారు. నగరపాలిక పరిధిలోని పుచ్చలవీధిలో డైనోసర్‌లా.. ఓరుగంటివారి వీధిలో గంటస్తంభంలా తీర్చిదిద్దారు. మూడులాంతర్లు, చేపలు, పడవ, కోట, కలువ పువ్వు తదితర రూపాల్లోనూ కనిపిస్తున్నాయి. ఇంటిపై ఇలా పెట్టుకున్నారంటే అవంటే ఎంత ఇష్టమో మరి అనుకుంటున్నారు చూపరులు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

ఓరుగంటివారి వీధిలో గంటస్తంభంలా నీళ్ల ట్యాంకు



పుచ్చలవీధిలో డైనోసర్‌లా..

సివిల్స్ ఎంతో మంది యువత కల.. సమాజ సేవ, పేదలకు న్యాయం చేయాలనుకున్న వారికి చక్కటి మార్గం. అందుకే లక్షలాది మంది ఈ పరీక్ష రాసేందుకు సిద్ధమవుతుంటారు. సంబంధిత శిక్షణ ఖర్చుతో కూడుకున్నది కావడంతో చాలామంది వెనకడుగు వేస్తారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఉచిత తుర్ఫీదుకు అవకాశం కల్పిస్తోంది.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, మయూరికూడలి

ఖర్చు లేకుండానే కలెక్టరవుదామా..

ఉమ్మడి జిల్లాలో ఏటా 20 వేల మంది విద్యార్థులు వివిధ డిగ్రీ కోర్సులు పూర్తి చేస్తున్నారు. వీరిలో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన యువత 70 శాతం మంది ఉంటున్నారు. చాలా మందికి సివిల్స్ రాయాలన్న ఆసక్తి ఉన్నా ఆర్థిక కారణాలతో అటువైపు దృష్టి సారించడం లేదు. ఇలాంటి వారు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవచ్చు.

ఉచిత శిక్షణకు అవకాశం

30న అర్హత పరీక్ష..

★ ఈనెల 26లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి
★ కుల ధ్రువీకరణ పత్రాలతో ఏపీస్టడీసర్కిల్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి
★ అనంతరం అర్హత పరీక్ష ఉంటుంది
★ ఈనెల 30న అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహిస్తారు
★ అర్హత సాధిస్తే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలోని అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో డిసెంబరు 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి
★ 2025- 26 సంవత్సరానికి 240 మందికి అవకాశం కల్పించనున్నారు

సందేహాలుంటే..?

ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకునేందుకు 94933 43866, 96035 57333, 98668 86844ను సంప్రదించవచ్చు. ఉమ్మడి జిల్లాలోని బీసీ, ఎస్సీ సంక్షేమాధికారుల కార్యాలయాలకు సైతం రావొచ్చని సాధికారత అధికారులు అప్పన్న, జ్యోతిశ్రీ తెలిపారు.

ఇల్లు కావాలా?



ఇల్లు కావాలంటే నేరుగా సచివాలయానికి వెళితే మంజూరు చేస్తారని చెప్పారు గృహనిర్మాణ శాఖ జిల్లా అధికారి మురళీమోహన్. శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన ఫోన్‌ఇన్‌ను 60 మందికిపైగా సంప్రదించగా చరవాణిలో వారికి సమాధానమిచ్చారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

8లో

24 నుంచి అన్నదాతల సర్వే

విజయనగరం అర్బన్: జిల్లాలో ఈనెల 24 నుంచి రైతు సర్వే నిర్వహించనున్నారు. ఇంటింటికీ వెళ్లి సమాచారాన్ని సేకరించనున్నారు. ఎంత పొలం ఉంది? ఏ పంట సాగు చేస్తున్నారు? దిగుబడులు? అవసరాలేంటి? తదితర వివరాలను యాప్‌లో నమోదు చేస్తారు. జిల్లాలో 3.55 లక్షల మంది రైతులున్నారు. ఆరు రోజుల పాటు సర్వే ప్రక్రియ సాగనుంది. ఇందుకోసం రెండు వేల మంది సిబ్బంది అవసరమని అంచనా వేశారు. గ్రామాల వారీగా శనివారం నాటికి బృందాలుగా ఏర్పాటు చేస్తారు. ఈమేరకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలకు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి శుక్రవారం ఆదేశాలిచ్చారు.

గ్లాసు పట్టి.. గేరు మార్చి

● మద్యం మత్తులో చోదకం
● చిక్కితే జరిమానా, వారం జైలు

☛ మద్యం తాగి ఆటో నడుపుతూ జామి పోలీసులకు పట్టుబడిన వేపాడ మండలం ముకుందపురం గ్రామానికి చెందిన ఆటో చోదకుడికి ఏడు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఈనెల 17న ఎస్.కోట కోర్టు తీర్పునిచ్చింది.

☛ మత్తులో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని శివరామరాజుపేట కూడలి వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచగా.. వారం జైలు శిక్ష పడింది.

వీరిద్దరే కాదు.. ఉమ్మడి జిల్లాలో గత 10 రోజుల్లోనే 25 మందికిపైగా పట్టుబడ్డారు. మద్యం, గంజాయి ఇతర వ్యసనాల బారినపడి చోదకంలో చిందేస్తున్నారు. కొందరు అతివేగంగా వెళ్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. పోలీసులు హెచ్చరిస్తున్నా.. జరిమానాలు వేస్తున్నా మారడం లేదు. దీంతో కోర్టులే శిక్షలు విధిస్తున్నాయి. వారం పాటు జైలుకు పంపిస్తున్నాయి. ఇప్పటికే డ్రైవింగ్ లైసెన్సు రద్దు, రూ.10 వేల చలానా అమలవుతోంది.

– న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

గత రెండేళ్లలో..

సంవత్సరం	2024	2025 (అక్టోబరు వరకు)
కేసులు	5,853	4,036
జరిమానా	రూ.1.17 కోట్లు	రూ.70.13 లక్షలు

ఆ వయసువారే..

రెండు జిల్లాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మద్యం మత్తు కారణంగానే ఎక్కువగా చోటుచేసుకుంటున్నట్లు పోలీసు శాఖ చెబుతోంది. 30 శాతం ఈ తరహా ఘటనలు నమోదవుతున్నాయని, ఎదురుగా వచ్చే వారిని ఢీకొంటున్నారని చెబుతున్నారు. నిందితుల్లో 16 నుంచి 45 ఏళ్ల వయసు గలవారు ఉన్నట్లు పేర్కొంటున్నారు.

★ విజయనగరంలోని అశోక్ నగర్ సమీపంలో మద్యం మత్తులో కారు నడుపుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తి పాదచారుడ్ని ఢీకొట్టాడు. దీంతో బాధితుడికి రెండు కాళ్లూ విరిగిపోయాయి. అతడికి అయిదుగురు సంతానం. ఇంటిపెద్ద మంచాన పడడంతో వారు బోరుమన్నారు.

★ జమ్ము నారాయణపురం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను బైక్ మీద వెళ్తున్న యువకుడు ఢీకొట్టాడు. తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. మద్యం తాగి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కాసేపటికే మరణించాడు.

ప్రమాదాల బారిన..

★ రామారాయుడు రోడ్డులో ఆరు నెలల కిందట 20 ఏళ్ల యువకుడు, 17 ఏళ్ల బాలుడు మత్తులో స్పోర్ట్స్ బైక్‌పై రయ్‌మంటూ దూసుకెళ్లి.. డివైడర్‌ను ఢీకొన్నారు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

కఠిన చర్యలు..:

'డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. జరిమానాలతో పాటు లైసెన్సులను సస్పెండ్ చేస్తున్నాం. పట్టుబడితే జైలు శిక్ష సైతం తప్పదని హెచ్చరిస్తున్నాం. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నాం' అని ఎస్పీ దామోదర్ తెలిపారు.

(c) eenadu

సొంతింటి కల సాకారం చేసుకోండి

'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో గృహనిర్మాణశాఖాధికారి మురళీమోహన్

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

విజయనగరం అర్బన్, ఉడాకాలనీ, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణానికి ఆశ పడిన చాలా మందికి నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సొంతిల్లు కట్టుకునేందుకు అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. శుక్రవారం వారంతా 'ఈనాడు ఫోన్‌ఇన్' కార్యక్రమం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా గృహనిర్మాణశాఖాధికారి జి. మురళీమోహన్ వారి సందేహాలను నివృత్తి చేశారు.

సమస్య: స్థలంతో ఇల్లు కావాలని మూడు సార్లు దరఖాస్తు చేశాను. ఎటువంటి స్టేటస్ లేదు. ఏమి చేయాలి?

అధికారి: సచివాలయానికెళితే తెలుస్తుంది. ఆధార్, జాయింట్ ఆధార్, బ్యాంకుఖాతా పట్టుకుని వెళ్లి ఇంజినీరింగ్ సహాయకుడికి చెప్పండి.

- రమేష్, గూడెం గ్రామం, గుర్ల మండలం

?: గుంకలాంలో స్థలమిచ్చారు. మూడో ఐచ్ఛికం ఎంచుకున్నాను. ఎప్పుడు కడతారు? **- ఎస్.సూర్య ధనలక్ష్మి, లంకవీధి, విజయనగరం**

●: గత ప్రభుత్వంలో గుత్తేదారునికి ఇచ్చాం. వారు కట్టలేదు. ముఖ్యమంత్రి స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. వేరే గుత్తేదారునికిచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చిన వెంటనే సమాచారమిస్తాం.

స్థలముంది.. ఇల్లిస్తారా?

?: సొంత స్థలముంది. స్థలంలో ఇల్లు కట్టుకోవాలంటే ఏమి చేయాలి? కమ్మలిళ్లు పడిపోయింది? ఎవరిని కలవాలి? **- రవికుమార్, తెర్లాం, - బి.నర్శింహనాయుడు, సంగంవలస, - సీహెచ్.గోవింద, ముంజేరు - డి.జ్యోతి, అలమండ, - పార్వతమ్మ, బురదపాడు, గంట్యాడ మండలం, - సారిక వెంకటరావు, డెంకాడ, - సన్యాసిరావు, రయింద్రాం, బొండపల్లి మండలం, - వెంకటరమణ, దుడ్డికల్లు, గుమ్మలక్ష్మీపురం**

అధికారి: సచివాలయానికెళితే ఇంజినీరింగ్ అసిస్టెంట్ మీ స్థలానికి ఫొటో తీస్తారు. దరఖాస్తు చేయడానికి జాబ్ కార్డు ఉండాలి. లేకపోతే వచ్చిన వెంటనే వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 30వరకే అవకాశముంది.

?: 25 ఏళ్లుగా ఇక్కడ ఇళ్లు కట్టుకుని ఉంటున్నాం. పట్టాలు లేవు. గత ప్రభుత్వం విద్యుత్తు కల్పించి సరిపెట్టింది. ఈ ప్రభుత్వమైనా పట్టాలిచ్చి ఆదుకోవాలి? ఇల్లు మంజూరైనా. పట్టా మాత్రం ఇప్పటికీ ఇవ్వలేదు. ఏం చేయాలి? **-రమణ, నారాయణరావు, శ్యామలరావు, రామృకృష్ణానగర్, విజయనగరం - పైడిరాజు, బుచ్చన్నకోనేరు, విజయనగరం**

●: రెవెన్యూ అధికారి వద్ద పెండింగ్‌లో ఉంది. ఆర్డీవో ఇప్పటికే రెండు సార్లు స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్‌కి లేఖ రాశాం. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాలి. రెవెన్యూ అధికారులను కలవండి.

ఫోన్‌ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారి, డీఈలు ఎం.సత్యనారాయణ, రంగారావు, ఏఈలు వెంకటరావు, విజయకాంత్, రఘు

ఆవాస్ ప్లస్ వర్తిస్తుందా?

?: పునాదులు వేశాం. పైకప్పు వరకు నిర్మాణాలు చేశాం. ఆవాస్ ప్లస్ పథకంలో ఇల్లు మంజూరవుతుందా? ఇందిరమ్మ పథకంలో ఇళ్లు ఇచ్చారు. పునాదులు కట్టాం. ఒక బిల్లు వచ్చింది. **- ఎం.పైడిరాజు, జి.అగ్రహారం, చీపురుపల్లి - గంటా గంగమ్మ, రావివలస, పార్వతీపురం మన్యం జిల్లా**

●: శ్లాబ్ వేయకపోతే అవకాశముంది. సచివాలయానికి వెళితే ఇంజినీరింగ్ సహాయకుడు వచ్చి మీ ఇంటి ఫొటో తీస్తారు. ఆధార్, బ్యాంకుఖాతా, జాబ్‌కార్డు పట్టుకెళితే మంజూరు కోసం పెడతారు. పునాదుల వరకు వచ్చిన బిల్లు మొత్తాన్ని డీడీ తీసి జమచేస్తే కొత్త ఇంటికొచ్చే రుణం వర్తిస్తుంది. ఏఈని సంప్రదించండి.

?: ఇల్లు కోసం దరఖాస్తు చేస్తే, నవరత్నాలు పథకంలో స్థలం, ఇల్లు మంజూరైనట్లు వస్తోంది? గత ప్రభుత్వంలో పట్టా మంజూరైనా ఇవ్వలేదు? కొత్తగా దరఖాస్తు తీసుకోవడం లేదు? **- కర్రి వెంకటరమణ, మంగళ వీధి, విజయనగరం, - చిన్నారావు, కొత్తవలస**

●: పట్టా ఇచ్చినట్లు ఆన్‌లైన్‌లో ఉంది. వీఎన్ఆర్ నంబరు వస్తే మీకు పట్టా వచ్చినట్లే. వీఆర్వో దగ్గర ఉండొచ్చు. లేదంటే సోమవారం పీజీఆర్ఎస్‌కు రండి.

పట్టా ఇచ్చారు.. స్థలం చూపలేదు

?: మా సోదరికి జమ్ము ప్రాంతంలో పట్టా ఇచ్చారు. స్థలం చూపించలేదు. సచివాలయాలనికి వెళితే ఇల్లు ఇచ్చినట్లు చూపుతుంది. స్థలమిచ్చినా కట్టుకోవడానికి డీపీఆర్ అవ్వలేదని చెబుతున్నారు. **- సురేష్, విజయనగరం - శేషుకుమార్, విజయనగరం**

●: తహసీల్దారు దగ్గరకెళ్లి తెలుసుకొండి. కొత్త డీపీఆర్‌లో పెట్టుకోండి. ముందు డిమాండ్ సర్వేలో నమోదు చేసుకొండి.

నాణ్యతతోనే సంపత్తికి మద్దతు

న్యూస్‌టుడే- రాజాం

జిల్లా పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లేడ రాజాంలో తెరిచారు. దీనికి అనుబంధంగా రామభద్రపురం జిన్నింగ్ మిల్లులో పత్తి సేకరించేలా ఏర్పాట్లు చేశారు. భారత పత్తి సంస్థ (సీసీఐ) నుంచి పూర్తి మద్దతు ధర క్వింటాకు రూ.8,110 దక్కాలంటే రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నాణ్యతపై దృష్టి పెట్టాలి.

దత్తిరాజేరు మండలంలో ఒక రైతు 80 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశారు. కాయలు పేలిన సమయంలోనే వర్షాలతో నాణ్యత పడిపోయింది. పంటను విక్రయించేందుకు రాజాం కొనుగోలు కేంద్రానికి కొంత మచ్చుగా తీసుకొచ్చారు. దీన్ని పరిశీలించిన కొనుగోలు చేయలేమని తేల్చి చెప్పేశారు. చాలా ఎక్కువ శాతం తేమ ఉండడం.. నలుపు, ఎరుపు కాయలతో నాణ్యత కోల్పోవడంతో నిస్సహాయత వ్యక్తమైంది. ... రాజాం ప్రాంతంలో ఒక రైతు 53.10 క్వింటాళ్ల పత్తిని తీసుకొచ్చారు. ఒక శాతం తేమ ఎక్కువగా ఉన్నా.. క్వింటా రూ.7,955కి కొనుగోలు చేశారు.

ఇవీ ప్రమాణాలు

● తేమ శాతం 8 శాతం ఉంటే పూర్తి మద్దతు ధర వస్తుంది. ● ఆపై ఉంటే ధర తగ్గుతుంది. ఇదీ 12 శాతం వరకే పరిగణనలోనికి తీసుకుంటారు. ● 12 శాతానికి మించితే తీసుకోరు. ● బోల్స్ పూర్తిగా ఎండినవి, చెత్త, ఆకులు, తక్కువ బరువు బోల్స్ తొలగించి శుభ్రం చేసిన పత్తిని తీసుకురావాలి. ● రంగు మారిన, నల్లటి, గులాబీ బోల్స్, ఫంగస్ పట్టిన పత్తిని తీసుకోరు. ● నాణ్యత తేల్చిన తరువాత మద్దతు ధర నిర్ణయిస్తారు. ● కొనుగోలు చేశాక రైతులకు రశీదు ఇస్తారు. ● నేరుగా రైతు బ్యాంకు ఖాతాకు నిధులు జమ చేస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి..

రైతులు దళారులను ఆశ్రయించొద్దు. కొనుగోలు కేంద్రంలో పత్తి విక్రయించి లాభాలు పొందాలి. పత్తిలో నాణ్యత ప్రమాణాలు దెబ్బతినకుండా చూసుకోవాలి. - రవికిరణ్, ఏడీ, మార్కెటింగ్‌శాఖ

● జిల్లాలో పత్తి సాగైన మండలాలు: 15 ● విస్తీర్ణం: 6,234 ఎకరాలు ● దిగుబడి అంచనా: 52,980 క్వింటాళ్లు

అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలి

ఎల్.కోట, వేపాడ, ఎస్.కోట: గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టి ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఎల్.కోట మండలం ...రంలో రూ.14.95 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, వేపాడ మండలంలోని ముకుందపురంలో గెడ్డపై రూ.30 లక్షలతో నిర్మించిన కల్వర్టు ప్రారంభోత్సవాలు, కరకవలసలో రూ.32 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే లలిత కుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నాయకులు రామ్‌ప్రసాద్, డీసీసీబీ ఛైర్మన్ గొంప కృష్ణ, సర్పంచి రామలక్ష్మి, పీఆర్ డీఈఈ స్వామినాయుడు, ఐసీడీఎస్ పీవో ఉమాదేవి పాల్గొన్నారు. ● ఎస్.కోట మండలం శివరామరాజుపేట రహదారి, ఎంఆర్సీ భవనం, ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహానికి శంకుస్థాపన చేశారు.

ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహానికి శంకుస్థాపన పూజలు చేస్తున్న ఎంపీ శ్రీభరత్

అవయవదానంతో మరో ఇద్దరికి పునర్జన్మ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేసి మరో ఇద్దరికి ప్రాణం పోసి ఆదర్శంగా నిలిచిన సంఘటన విజయనగరంలో చోటుచేసుకుంది. పుట్టెడు దుఃఖంలోనూ ఆ కుటుంబ సభ్యులు చూపిన ఔదార్యాన్ని పలువురు అభినందించారు. వైద్యులు వివరాల ప్రకారం.. కేఎల్‌పురానికి చెందిన ఆదినారాయణ(56) ఈనెల 19న బ్రెయిన్ స్ట్రోక్‌తో తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. 'హెమరేజ్ స్ట్రోక్‌'తో బ్రెయిన్ డెడ్ అయినా అతని అవయవాలు పనిచేస్తున్నాయి. వైద్యులు తిరుమల ప్రసాద్, న్యూరోఫిజీషియన్ రెడ్డి సుధీర్‌నాయుడు బాధిత కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. భార్య పైడిరాజు, కుమార్తె అన్నపూర్ణ, కుమారులు గోరీశంకర్, ప్రసాద్ అంగీకరించారు. శుక్రవారం ఆసుపత్రిలో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి మృతుడి కార్నియాలు, కిడ్నీలను తీసి అంబులెన్స్ ద్వారా తరలించారు. దీంతో ఇద్దరికి పునర్జన్మ కలిగిందని వైద్యులు తెలిపారు. వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు నివాళి అర్పిస్తూ నినాదాలు చేశారు.

అంబులెన్స్‌లో ఆదినారాయణ అవయవాల తరలింపు

దేదీప్యం!

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో పోలి పాడ్యమి సందర్భంగా ఆలయ అర్చకుడు వేమకోటి సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి, స్వామిని దర్శించుకున్నారు.

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండలం పాల్తేరులో వేగావతి నది ఒడ్డున శుక్రవారం రాత్రి గంగా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అఖండ జ్యోతిని దర్శించుకున్నారు. శివ నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. ఏటా పోలిపాడ్యమి రోజున పార్వతీమల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

అక్కున చేర్చుకో.. అమ్మానాన్న పిలుపు అందుకో..

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అనాథల కోసం ఉందిగా పీఎం కేర్

దత్తతపై అవగాహన కల్పిస్తున్న పిల్లల సంరక్షణ యూనిట్ అధికారులు

అనారోగ్య సమస్యలు.. ప్రమాదాల కారణాలతో బిడ్డలు దూరమై.. చాలా మంది అమ్మా, నాన్న పిలుపునకు నోచుకోవడం లేదు. పిల్లల్లేక.. మనోవేదనకు గురవుతున్న వారికి పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకునే అవకాశం కల్పిస్తోంది ప్రభుత్వం. చాలామందికి దత్తత ప్రక్రియపై అవగాహన లేక మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించి కేసుల్లో చిక్కుకుంటున్నారు. అలాంటి వారి కోసం బాలల శిశు సంరక్షణ, మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'ప్రత్యేక అవసరాలు గల పిల్లల దత్తత'పై జాతీయ అవగాహన మాసాన్ని పండగలా నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

అవగాహన కార్యక్రమాలు ఇలా..

దత్తత మాసోత్సవాలు ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమయ్యాయి. ● ఒకటో తేదీన దత్తత అంశాలపై సమీక్ష. ● 2 నుంచి 4వ తేదీ వరకు దీని ప్రయోజనాలపై అయిదు నిమిషాల షార్టు వీడియోలు రూపొందించడం. ● 6 నుంచి 10 వరకు పిల్లలను గుర్తించడానికి అధికారులు శిశు సంరక్షణ కేంద్రాల సందర్శన. ● 11 నుంచి 13 వరకు ఆ పిల్లలకు కౌన్సెలింగ్, వారి వివరాలను కేరింగ్ పోర్టల్‌లో నమోదు. ● 14న జిల్లాస్థాయిలో బాలల దినోత్సవాల నిర్వహణ. ● 15 నుంచి 19 వరకు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఎంఎస్‌కే, పర్యవేక్షకులు, ఎన్‌జీవోలకు అవగాహన. ● 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాల్లో ప్రత్యేకావసరాల పిల్లల దత్తత, చట్టాలపై అవగాహన కల్పించడం. ● 21న క్రెడిల్ బేబీ రిసెప్షన్ కేంద్రాలు, పాయింట్లపై అవగాహన కల్పించడం. ● 22, 23ల్లో సీసీఐ పిల్లలకు చట్టపరమైన దత్తత, పాస్టర్ కేర్, పాస్టర్ దత్తత ప్రయోజనాలపై కౌన్సెలింగ్. ● 24న దత్తత తీసుకోవాలనుకునే తల్లిదండ్రులు, అధికారులకు చట్టంపై వివరించడం. ● 29, 30ల్లో దత్తతపై అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృత ప్రచారం.

॥ ప్రాజెక్టుల పరిధిలో..

జిల్లాలోని 11 ప్రాజెక్టు పరిధిలో ఉన్న సీడీపీవోల సమక్షంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఎన్‌జీవో సంస్థలు, శిశు సంరక్షణ, అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంఎస్‌కే కార్యాలయాల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు, స్వయం సహాయక బృందాల సభ్యుల మధ్య చట్టపరంగా ఎలా దత్తత తీసుకోవాలో చెబుతున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, పోలీసు స్టేషన్, బస్టాండుల్లో సిబ్బందికి కూడా వివరిస్తున్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నారు.

ఆసక్తి చూపుతున్నారు.

జాతీయ దత్తత కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలను సందర్శించినపుడు ప్రజలు సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. పిల్లల్లేని తల్లిదండ్రులు చట్టాలపై వింటున్నారు. అవగాహన కార్యక్రమాలకు విశేషస్పందన వస్తోంది. ఆసక్తి ఉన్నవారు ప్రభుత్వ అధికారులను సంప్రదించాలి. **- బీహెచ్.లక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి, విజయనగరం**

వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న డీపీటీవో వరలక్ష్మి తదితరులు

అయ్యన్నపేట న్యూస్‌టుడే: విజయనగరం నుంచి వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారిణి జి.వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం విజయనగరంలో సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. పూర్తి సౌకర్యాలు కలిగిన సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు బయలుదేరి.. సోమవారం ఉదయం 5 గంటలకు తిరిగి నగరానికి చేరకుంటుందన్నారు. టిక్కెట్ ధర రూ.1970గా నిర్ణయించామని, వివరాలకు 99592 25620, 73829 24103ను సంప్రదించాలన్నారు. డిపో ప్రబంధకుడు జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రబంధకురాలు కె. సుమిత్రి తదితరులు పాల్గొన్నారు.

'ఆ ప్రాజెక్ట్ గిరిపుత్రులకు అవరోధం'

ఈనాడు, పార్వతీపురం మన్యం: మక్కువ మండలం దుగ్గేరు పరిధిలో చింతా గ్రీన్ ఎనర్జీ కంపెనీకి 2000 మెగావాట్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతి వెనక్కి తీసుకోవాలని పూర్వ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి ఈఏఎస్ శర్మ డిమాండు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు శుక్రవారం రాసిన లేఖను విడుదల చేశారు. పీసా, అటవీ హక్కుల చట్టాలకు విరుద్ధమని, గిరిజనుల సంక్షేమానికి అవరోధమన్నారు. పనసభద్ర పంచాయతీకి పీసా చట్టం వర్తిస్తుందన్నారు. సుప్రీంకోర్టు సమత కేసులో తీర్పు ప్రకారం వనరులు ప్రైవేటు కంపెనీలకు ఇవ్వకూడదన్నారు.

ట్రాక్టర్, బైకు ఢీ: మహిళ మృతి

జగదాంబ (పాత చిత్రం)

రాజాం, న్యూస్‌టుడే: ఇసుక ట్రాక్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన రాజాం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఎంజేవలసకు చెందిన కొయ్యాన జగదాంబ(44) స్వయం శక్తి నిర్వాహకురాలు. బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు శుక్రవారం రాజాంలోని ఒక బ్యాంకుకు వచ్చి తిరిగెళ్తుండగా తమ గ్రామానికి చెందిన, అదే బ్యాంకులో పనిచేస్తున్న రామారావు ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరడంతో ఈమె లిఫ్ట్ అడిగి ఎక్కారు. పెనుబాక వద్ద వెనుక నుంచి వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీకొంది. ఆమె ఘటనాస్థలిలోనే మృతిచెందారు. రామారావుకు తీవ్ర గాయాలవడంతో రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమెకు భర్త లక్ష్మీనారాయణ, ముగ్గురు పిల్లలు. వారిలో ఒకరు దివ్యాంగుడు. ఇంటికి వచ్చేస్తున్నానని చెప్పిన నిమిషాల్లోనే విగత జీవిగా పడి ఉన్న భార్యను చూసి భర్త రోదించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. సీఐ కె.అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి?

విజయనగరం పట్టణం: రింగ్‌రోడ్‌లో ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. దీని వెనుక ప్రేమ వ్యవహారం కారణమని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఎలాంటి పోలీసు కేసు నమోదు కాలేదు.

పాము కాటుకు రైతు మృతి

జామి, న్యూస్‌టుడే: పాముకాటుతో రైతు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై వీరజనార్దన్ వివరాల మేరకు.. జామి గ్రామానికి చెందిన గొర్లె ఎర్నాయుడు(40) శుక్రవారం గొర్లె వారి కళాలు వద్ద వరి పనలు మోపులు కడుతుండగా పాము కాటువేసింది. అపస్మారకస్థితిలోకి వెళ్లిపోవడంతో జామి పీహెచ్‌సీకి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య నారితల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బాలింత మరణంపై దర్యాప్తు

వివరాలు సేకరిస్తున్న డీసీహెచ్ఎస్, ఐసీడీఎస్ పీడీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని పెదదేవాంగులవీధికి చెందిన బాలింత కరగాన పావని ఈ ఏడాది జూన్‌లో చికిత్స పొందుతూ మృతిచెందడంపై డీసీహెచ్ఎస్ పద్మశ్రీ, ఐసీడీఎస్ పీడీ విమలారాణి శుక్రవారం విచారణ చేపట్టారు. పావని మేలో ప్రసవించారు. బిడ్డ 3.750 కిలోల బరువుతో పుట్టింది. ప్రసవం తర్వాత ఆమె అనారోగ్యానికి గురవ్వడంతో స్థానిక సీహెచ్‌సీలో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. ఏ కారణంతో మరణించిందనే విషయంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించారు. ఇందిరమ్మకాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యాధికారి సాయికుమార్‌తో మాట్లాడారు. పెద దేవాంగులవీధి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం సక్రమంగా ఇచ్చారా.. లేదా. . అన్నది దస్త్రాలు పరిశీలించారు. పీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలు తాళలేక ఆత్మహత్య

అప్పారావు (పాతచిత్రం)

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై వి.బాలాజీరావు వివరాల మేరకు.. రంగరాయపురం సమీప మార్లాపల్లికి చెందిన బత్తిన అప్పారావు (59) గత కొన్నాళ్లుగా పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బాధ భరించలేక శుక్రవారం రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కిరండోల్ నుంచి విశాఖ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఆయనకు భార్య రమణమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం తరలించామని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేర పూరిత హత్యగా కేసు నమోదు

మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

గరివిడి, న్యూస్‌టుడే: అతి వేగం.. నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైన వ్యాన్ డ్రైవర్ పి.మహేష్‌పై సెక్షన్ 105 బీఎన్ఎస్ (హత్యకు సమానం కాని నేరపూరిత హత్య) కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు తెలిపారు. ఈ నెల 19న రాజాం పట్టణానికి చెందిన జమ్మన వెంకటరమణ, సిరుగుడు హరీష్ ద్విచక్ర వాహనంపై చీపురుపల్లి వస్తుండగా బీజే పాలెం సమీపంలో వ్యాన్ బలంగా ఢీకొనడంతో వెంకటరమణ మృతి చెందగా హరీష్ గాయపడ్డాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ మహేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చీపురుపల్లి సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావు ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	123	216	226

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

REAL ESTATE

PLOT FOR SALE

Global IT Economy Future City Bhogapuram. VMRDA & RERA Approved Open Plots for sale. Cont: 8639765271.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

High Way facing 261Sq.Y site (VMRDA approved) Akshaya Nagar in Nelivada Vill., Bondapalli Mdl, VZM for sale ✆ 9676743732.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

VZM నీళ్ళట్యాంక్ & MIMS ఊటగెడ్డ దగ్గర 200 గజముల Bits '2' కలవు. Contact: 7416816888.

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ సైట్ ఫర్ సేల్ వీరఘట్టం-నడుకూరు మధ్యలో స్టేట్ హైవేకి ఆనుకొని తూర్పు పడమరలకు 28 అడుగులు, ఉత్తర దక్షిణలకు 105 అడుగులు గల కమర్షియల్ సైట్ అమ్మకమునకు కలదు. సం: 9441072840, 7569401085.

TO LET

COMMERCIAL

Ground floor 3600 Sft building near MR College suitable for clinics, Hospitals and Office spaces Ph:9000773333.

JOBS

Wanted Telecallers & Managers for Reputed Company, M/F. Work at Kottavalasa & Chipurupalli, Sal: 10 to 15K. ✆ 7893465656.

లలిత హోండా 2 వీలర్ షోరూమ్స్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. * బ్రాంచ్ మేనేజర్స్ - కొత్తూరు, పాలకొండ * కంప్యూటర్ ఆపరేటర్(M) - శ్రీకాకుళం బ్రాంచ్‌ల కొరకు ✆9492770556, 8498884111.

SECURITY GUARDS

కాకినాడ ఏరియాలో ఒంటిమామిడి ప్రాంతం ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం భోజనం+ వసతి కలదు. డ్యూటీ: 8 గం॥ జీతం: 18,500/- 26 రో॥ ✆ 8374164245, 7893197794.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఉడా కాలనీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నగర సంకీర్తన, అనంతరం నవజీవన సొసైటీలో పేద విద్యార్థులకు వస్త్రాలు అందజేశారు. బొబ్బాదిపేటలో సూర్యనగర్‌లో ఉన్న సంకల్ప మందిరంలో సామూహిక వ్రతాలు చేశారు. సాయంత్రం బాల వికాస్ విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

మాతృశిశు మరణాలపై ఏం చేస్తున్నారు?

వైద్యారోగ్యశాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో మాతృ, శిశు మరణాలపై కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎంపీసీడీఎస్ఆర్ కమిటీ సమావేశంలో ఆయన వైద్యఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ అధికారులతో సమీక్షించారు. కొన్ని మరణాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం ఉందన్నారు. వీటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మరణాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

పక్షి ప్రమాద రహితంగా విమానాశ్రయం

భోగాపురం విమానాశ్రయాన్ని పక్షి ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. తన ఛాంబర్లో నిర్వహించిన ఏరోడ్రోమ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ పర్యావరణ భద్రత, నిర్వహణలో ఆదర్శంగా ఉండాలన్నారు. ● అనంతరం మిషన్ వాత్సల్య కమిటీ సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉన్న పాఠశాలల్లో ఇప్పటివరకు 350 మంది విద్యార్థులు బడి మానేశారని, వారి వివరాలు సేకరించాలని డీఈవో యు. మాణిక్యం నాయుడికి ఆదేశించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్ సమక్షంలో పిల్లలు లేని దంపతులకు ఒక శిశువును అధికారికంగా దత్తత స్వీకారం చేశారు. ● గ్రామాల్లో ఓడీఎఫ్ ప్లస్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేసి, పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

చెడును తొక్కేద్దాం.. ఆరోగ్యం కాపాడుకుందాం

సైకిల్ యాత్రలో సీఐ షణ్ముఖరావు, ఎస్సై ప్రసాదరావు తదితరులు

కొత్తవలస, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని, వాటికి దూరంగా ఉండాలని డీఎస్పీ గోవిందరావు అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు 'అభ్యుదయం' పేరుతో పోలీసులు చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం జిల్లాకు చేరుకుంది. శుక్రవారం కొత్తవలసలో సీఐ షణ్ముఖరావుతో కలిసి డీఎస్పీ ప్రారంభించారు. కోలాటం, తీన్‌మార్, డీజేతో కొనసాగింది. పదిరోజుల క్రితం పాయకరావుపేటలో హోంమంత్రి అనిత ఈ యాత్రను ప్రారంభించారన్నారు. దీనిద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. 25 రోజుల పాటు 650 కిలోమీటర్లు ఈ యాత్ర చేస్తున్నట్లు యాత్రికులు చెప్పారు. ఎస్సైలు ప్రసాదరావు, జోగారావు, ఎంఈవో-2 జి. శ్రీదేవి, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? రామభద్రపురం ఎస్సీ కాలనీలో కాలువల్లో మురుగు పేరుకుపోయింది. - **స్థానికులు** ★ తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. **- సూరిబాబు, ఈవో** – రామభద్రపురం

? రాజాం పట్టణం పరిధి కొత్తవలసలో చీపురుపల్లి- మారేడుబాక పీఆర్ రహదారి పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. దుర్వాసన భరించలేకపోతున్నాం. - **స్థానికులు** ★ చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – రాజాం పట్టణం

? రాజాం పట్టణంలోని డొంకలమిల్లు వద్ద పొనుగుటివలసకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన మురుగు నీరు నిల్వ ఉంటోంది. దుర్వాసన వస్తోంది. దోమలతో ఇబ్బంది పడుతున్నాం. - **స్థానికులు** ★ పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం. **- ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – రాజాం పట్టణం

? సిరిపురం రైతుసేవా కేంద్రంలో పశువుల మందులు లేవు. ఇబ్బందులు పడుతున్నాం. **- రైతులు** ★ పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం. **- ఆర్.కృష్ణ, ఏడీ** – గంట్యాడ గ్రామీణం

? బైరెడ్డిపేట నుంచి అప్పాపురం వెళ్లే దారిలో గెడ్డ ఉండడంతో పంటలు తరలించడానికి ఇబ్బంది పడుతున్నాం. కల్వర్టు నిర్మించాలి. **- స్థానికులు** ★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. **- ఐ.సురేష్, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

మందుల కొరతపై ఫిర్యాదు చేయొచ్చు

బొబ్బిలి, న్యూస్‌టుడే: జిల్లాలోని సామాజిక ఆసుపత్రుల్లో మందుల కొరత ఉంటే ఫిర్యాదు చేయొచ్చని డీసీహెచ్‌ఎస్ పద్మశ్రీ అన్నారు. శుక్రవారం బొబ్బిలి పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ విమలారాణితో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని మందులు పుష్కలంగా ఉన్నాయని, ఎక్కడైనా సమస్య ఎదురైతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయొచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో) ★టమాటా: 65 ★వంకాయలు: 70/80 ★దొండ: 60 ★బీర: 62 ★బెండ: 65 ★కాకర: 60 ★చిక్కుడు: 60 ★ఆనపకాయ (ఒకటి): 25 ★అరటి (జత): 20 ★మునగ: 70 ★ఉల్లి: 30 ★బంగాళదుంపలు: 30 ★అల్లం: 80 ★వెల్లుల్లి: 80 ★పచ్చిమిర్చి: 70 ★క్యాబేజీ: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

●ఎస్వీసీ సీతారామా: 12 ఏ రైల్వేకాలనీ ●ఎస్వీసీ సీతారామా మినీ: **కొదమ సింహం, పాంచ్‌మినార్** ●ఎస్వీసీ అప్సర: **ప్రేమంటే.** – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలిలో.. ●లక్ష్మీ: **మఫ్టీ పోలీస్** ●వాసవి: **రాజు వెడ్స్ రాంబాయి** ●టీబీఆర్ : **12 ఏ రైల్వే కాలనీ, ప్రేమంటే** – న్యూస్‌టుడే, బొబ్బిలి

❖ చీపురుపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 507 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయినులు ఉన్నారు. కానీ మైదానం లేదు. దీంతో బాలికలకు వ్యాయామ విద్య అందని ద్రాక్షలా మారింది.

❖ గరివిడి మండలం కొండలక్ష్మీపురం, దేవాడ ఉన్నత బడుల్లో ఆట స్థలం లేదు. కొండలక్ష్మీపురంలో బాలికలు టెన్నికాయిట్‌లో అద్భుతంగా రాణిస్తున్నా.. ఆడేందుకు స్థలం లేక రోజూ 3 కి.మీ దూరం వచ్చి చీపురుపల్లి అగ్నిమాపక దళ కేంద్రం ఆవరణలో శిక్షణ పొందుతున్నారు.

❖ చీపురుపల్లి మండలం పీకే పాలవలసలో 260 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయిదు ఎకరాల వరకు స్థలం మైదానానికి కేటాయించాలని పలుమార్లు వినతులు ఇచ్చినా మోక్షం లభించలేదు.

ఆటలా.. అగచాట్లే..!

ప్రభుత్వ పాఠశాలల్లో మైదానాల్లేక ఇక్కట్లు

న్యూస్‌టుడే– గరివిడి, చీపురుపల్లి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తూ.. పతకాలు సాధిస్తున్నారు. కానీ వారిని ప్రోత్సహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు. ప్రధానంగా మైదానాల కొరత వేధిస్తోంది. చీపురుపల్లి నియోజకవర్గంలో కొన్ని బడుల్లో ఆట స్థలాలే లేవు. మరికొన్ని చోట్ల ఉన్నా అభివృద్ధికి నోచుకోవడంలేదు. దీంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు.

తమ పాఠశాలలో మైదానం లేక చీపురుపల్లి అగ్నిమాపక దళ కేంద్రం స్థలంలో సాధన చేస్తున్న కొండలక్ష్మీపురం బాలికలు

మండలం	ఉన్నత పాఠశాలలు	మైదానాలున్నవి	లేనివి
చీపురుపల్లి	08	04	04
గరివిడి	14	09	05
గుర్ల	13	11	02
మెరకముడిదాం	07	04	03

మిగతా చోట్ల ఇదీ పరిస్థితి..

❖ గరివిడి మండలం అర్తమూరు యూపీ స్కూల్‌కు 4 సెంట్లు, కె.పాలవలస, కుమరాం యూపీ స్కూళ్లకు 5 సెంట్ల చొప్పున ఆట స్థలాలున్నా.. సాధనకు సరిపోక వినియోగించడం లేదు. ❖ చీపురుపల్లి మండలంలో రామాంజనేయ కాలనీ, దేవరాపొదిలాం, గుర్ల మండలం కొండగండ్రేడులో మైదానాలు పూర్తిగా లేవు. జి.అగ్రహారం, పర్ల, రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలల్లోనూ అదే దుస్థితి. ❖ గుర్ల మండలం జమ్ము ప్రాథమికోన్నత బడికి కేవలం 5 సెంట్ల స్థలమే కేటాయించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ❖ మెరకముడిదాం మండలంలో బిళ్లలవలస, బైరిపురం, గరుగుబిల్లి ఉన్నత.. గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం, గుర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో స్థలాలు లేవు.

ప్రతిపాదనలు పంపుతాం..

క్రీడా మైదానాలు అవసరమైన.. ఆట స్థలాలు అభివృద్ధి చేయాల్సిన పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకుంటాం. మండల విద్యాశాఖ అధికారులతో చర్చించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. – కె.వెంకటరమణ, ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఈవో, చీపురుపల్లి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ సేధుమాధవన్

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు జేసీ సేధుమాధవన్ పేర్కొన్నారు. శుక్రవారం బొబ్బిలి మండలం మెట్టవలస రైతు సేవా కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లాలో 382 కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 10 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, తేమ 17 శాతానికి మించి ఉండకూడదని సూచించారు. ఏవో శ్యామ్‌సుందర్, తహసీల్దారు శ్రీను, సీఎస్ డీటీ సాయికృష్ణకుమార్ ఉన్నారు. ★ **రామభద్రపురం:** రొంపల్లి రైతు సేవా కేంద్రాన్ని జేసీ సందర్శించారు. ధాన్యం కొనుగోలు చేసే సిబ్బందితో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, గోనె సంచులు సరఫరా చేయాలని సిబ్బందికి చెప్పారు. తహసీల్దారు రఫీజాన్, ఏవో అమరా శివ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కళా

చీపురుపల్లి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. వినతులు స్వీకరించారు. నాలుగు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

వాగ్ధాటి.. మేమే మేటి

రాజాం పట్టణంలోని సన్ పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభ పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో ప్రతిభ కనబర్చారు. ఎస్.ఉమాప్రియ (9వ తరగతి), కె.దీపిక (10వ తరగతి), కె.వర్షిత (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ వై.భారతి, ఉపాధ్యాయులు ఎం.వినోద్‌కుమార్, పి.ఉషారాణి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం

ఉపన్యసించారు.. బహుమతి పొందారు

గజపతినగరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభ పాటవ పోటీలు" జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం" అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చారు. జి.నిహారిక (7వ తరగతి) ఎ.జాహ్నవి (9వ తరగతి), కె.మౌనిక (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. హెచ్‌ఎం సీహెచ్.రమేష్‌కుమార్ తదితరులు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

శత శాతం ఫలితాలు సాధించాలి

హాజరైన పాఠశాల సహాయకులు

గజపతినగరం, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు సహాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు విజయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం గజపతినగరం ఆర్‌సీఎం పాఠశాలలో గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ మండలాల ఉపాధ్యాయులతో మాట్లాడారు. డిప్యూటీ డీఈవో మోహనరావు, ఎంఈవోలు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి.. బొబ్బిలి: పురపాలక పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కమిషనర్ రామలక్ష్మి కోరారు. శుక్రవారం సాయంత్రం ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. వార్డు కార్యదర్శులు ఎప్పటికప్పుడు వార్డుల్లో పర్యవేక్షించాలన్నారు. డీఈ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

వినతిపత్రం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు, జోన్-I సమన్వయకర్త శ్రీనివాసులురెడ్డి

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. అర్బన్ సంఘం నిధులు రూ. 26.90 లక్షలతో వాసవీ నగర్‌లో కాలువల నిర్మాణాలకు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్, 'కార్యకర్తే అధినేత' కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు ఛైర్మన్, తెదేపా జోన్-1 సమన్వయకర్త శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. 90 వినతులు స్వీకరించారు. నాయకులు కొల్ల అప్పలనాయుడు, గురవాన నారాయణరావు, బొత్స వాసుదేవరావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వసతుల కరవు.. సమస్యల నెలవు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని కొండంపేట ప్రాంతంలో మౌలిక వసతుల లేమి వెంటాడుతోంది. కొండంపేట నుంచి బుచ్చెంపేటకు వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమైంది. భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీన్ని పట్టణానికి వలయ రహదారిగా తీర్చిదిద్దుతామని చాలా కాలంగా చెబుతున్నా.. కార్యరూపం దాల్చడంలేదు. గడిముడిదం, అమరాం, దోసరి, ఆగూరు, బాలకవలస, మునకలవలస, కొర్లవలస తదితర గ్రామాల ప్రజలు బొబ్బిలి రహదారికి చేరుకునేందుకు ఇది దగ్గర మార్గం. [illegible] కోనేరు దుర్గంధంగా మారింది. వృద్ధులు పేరుకుపోయాయి. శివాలయం, అయ్యప్పస్వామి ఆలయం వద్ద చెరువు గుర్రపుడెక్కతో నిండింది. అమ్మవారికాలనీలోని ఆరు, ఏడు వీధులకు సీసీ రహదారులు, కాలువలు మంజూరు చేసినట్టు అధికారులు ప్రకటించినా.. పనులు ప్రారంభించలేదు. ఏడో లైనులో కాలువ లేకపోవడంతో రోడ్డు పైనే మురుగు పేరుకుపోయింది. ఆదర్శనగర్‌లో రహదారులు నిర్మించాల్సి ఉంది. పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయం వెనుక ప్రాంతం నుంచి కొండంపేటకు వెళ్లే మార్గాన్ని సీసీ రోడ్డుగా మార్చాలని కోరుతున్నారు. ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడతామని పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు చెప్పారు.

కొండంపేట- బుచ్చెంపేట రహదారి దుస్థితి..

అమ్మవారి కాలనీ ఏడో లైనులో నిల్వ ఉన్న మురుగు

'మొక్కజొన్న కొనుగోలులో విఫలం'

మాట్లాడుతున్న బొత్స

గరివిడి, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో పండిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. గరివిడిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ వైకాపా నేతలతో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారుల బారినపడి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే 80 శాతం పంటను విక్రయించారని మిగిలిన పంటను కొనుగోలు చేసేందుకైనా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వరి రైతులకు ఆ దుస్థితి రాకుండా చూడాలన్నారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెదేపా శ్రేణులకు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు సూచించారు. మెరకముడిదాం మండలం కొత్తకర్ర గ్రామానికి చెందిన బూర్లె రాము నాయుడు, రవితో పాటు పలు కుటుంబాలు వైకాపాను వీడి ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం తెదేపాలో చేరారు. వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. ఐక్యంగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. నాయకులు రామ్‌మల్లిక్‌నాయుడు, సన్యాసినాయుడు, మోతీలాల్‌నాయుడు, తాడ్డి చందు, కెంగువ ధనుంజయ్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని మహిళల వినతి

రాజాం, న్యూస్‌టుడే: తమను బ్యాంకు రుణాల పేరుతో వేధిస్తున్నారని పురపాలిక పరిధి పొనుగుటివలస గ్రామానికి చెందిన స్వయం శక్తి సంఘాల మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు వినతిపత్రం అందించారు. తమకు తెలియకుండా తమ పేరున బ్యాంకులో రుణాలు తీసుకున్నారని, ఇప్పుడు వేధిస్తున్నారన్నారు. చర్యలు తీసుకోవాలని కోరారు.

చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎస్పీ రాఘవులు

రాజాం, న్యూస్‌టుడే: చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు అన్నారు. శిరస్త్రాణంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం రాజాం పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. పోలిపల్లి పైడితల్లి ఆలయం నుంచి జీఎంఆర్ఐటీ వరకు.. తిరిగి అంబేడ్కర్ కూడలి వరకు కొనసాగింది.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలం కెల్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ సత్యనారాయణ తెలిపారు. అండర్-14లో జ్ఞానదీపిక, అక్షర, కుసుమాంజలి, దీక్షిత, కుమారస్వామి, సందీప్.. అండర్-17లో లక్ష్మణరావు, కార్తిక్, రమ్య, సుకన్య, కావ్య, అండర్-19లో భార్గవి, తేజ, కార్తిక్, ధనుష్ ప్రతిభ చూపారన్నారు. వీరిని హెచ్‌ఎం లీలాకుమారి అభినందించారు. ❖ గరికివలస ఉన్నత పాఠశాల విద్యార్థులు ధనలక్ష్మి, పూజిత రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైయ్యారని పీడీ మల్లికార్జునరావు తెలిపారు. హెచ్‌ఎం శ్రీదేవి, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు అభినందించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: గర్భాం రహదారి కూడలి వద్ద శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీలో పాతబగ్గాం గ్రామానికి చెందిన కొలుసు అప్పన్న, పాచిపెంట మండలం మాతుమూరు గ్రామానికి చెందిన బుగ్గ చిన్న, బొబ్బిలి మండలం రాజుపేట గ్రామానికి చెందిన పెంట రఘు మద్యం తాగి వాహనాలు నడుపుతూ దొరికారని ఎస్సై జయంతి తెలిపారు. వారిని గజపతినగరం కోర్టులో హాజరుపర్చగా.. ఒక్కొక్కరికీ వారం సాధారణ జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్ తీర్పు ఇచ్చారన్నారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

బొండపల్లి, న్యూస్‌టుడే: బొండపల్లి మండలంలో ఇటీవల జరిగిన ద్విచక్రవాహనాల దొంగతనం కేసులో నిందితుడు పడాల జనార్దన్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ జి.భవ్యరెడ్డి చెప్పారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మరో వ్యక్తి సందీప్‌ను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. రెండు స్కూటీలు సహా మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీఐ జీఏవీ రమణ, ఎస్సై మహేష్ ఉన్నారు.

రామాలయంలో హుండీ చోరీ

బొండపల్లి, న్యూస్‌టుడే: గొల్లుపాలెం రామాలయంలో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలో హుండీని దొంగలించారు. అందులో సుమారు రూ.50 వేల నగదుతో పాటు బంగారు, వెండి నాణేలు ఉన్నాయి. అదే రోజు రాత్రి గ్రామానికి చెందిన వర్రి సూరికల్లంలో సైకిల్ కూడా అపహరించారు. కేసు నమోదు చేశామని ఎస్సై మహేష్ తెలిపారు.

పురుగుమందు తాగి వృద్ధురాలి మృతి

రామభద్రపురం: పురుగుమందు తాగి వృద్ధురాలు మృతిచెందిన ఘటన రామభద్రపురం మండలంలో చోటుచేసుకుంది. పాతరేగ గ్రామానికి చెందిన ఇల్లా అప్పయ్యమ్మ (70)కు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. వారు వివాహితులు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో అప్పయ్యమ్మ పురుగుమందు తాగారు. చుట్టుపక్కలవారు చూసి బాడంగి సీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఏఎస్సై అప్పారావు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల పరిశుభ్రతే ధ్యేయం

వీధులను శుభ్రం చేస్తున్న అధికారులు, స్థానికులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మహిళా సంఘాల సభ్యులు, యువత భాగస్వాములు కావాలని స్వచ్ఛభారత్ జిల్లా సమన్వయకర్త రమణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం కృష్ణాపురంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించారు. గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడానికి సర్పంచులు, కార్యదర్శులు, పొదుపు సంఘాల సభ్యులకు ప్రభుత్వం శిక్షణ ఇస్తోందన్నారు. ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూములకు అన్నదాత సుఖీభవ

చీపురుపల్లి: చీపురుపల్లి జి.అగ్రహారం పరిధిలోని ఇనాం భూముల రైతులకు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాన్ని వర్తింపజేయడంతో ఎమ్మెల్యే కళా వెంకటరావును శుక్రవారం సత్కరించారు. తొలుత పథకం వర్తింపజేయకపోవడంతో రైతులు సమస్యను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఆయన జిల్లా అధికారులతో మాట్లాడడంతో సాంకేతిక సమస్యలున్న వారికి తప్ప మిగిలిన వారందరికీ రెండో విడత సొమ్ము జమైంది.

సమస్యల పరిష్కారానికి వినతి

మెంటాడ: తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని హరిత రాయబారులు శుక్రవారం ఎంపీడీవో సుదర్శనరావుకు వినతిపత్రం అందజేశారు. బకాయి జీతాలు చెల్లించాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనాన్ని పెంచాలని కోరారు.

సత్యసాయి భక్తుల ర్యాలీ

తెర్లాం: సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెర్లాం మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం డి.గదబవలస నుంచి సోమిదవలస మీదుగా ర్యాలీ చేపట్టారు.

50 శాతం రాయితీపై పశుదాణా

రామభద్రపురం: మండల కేంద్రంలోని పశువైద్య కార్యాలయంలో రైతులకు 50 శాతం రాయితీపై పశుదాణా పంపిణీ చేశారు. 50 కిలోల బస్తా ధర రూ.1,110 కాగా.. రాయితీపై రూ.555కు వస్తుందని పశువైద్యాధికారి అప్పలనాయుడు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

రాజాం గ్రామీణం: పాలిథిన్ వినియోగాన్ని తగ్గించి.. పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని విజయ కోదండరామ ఆశ్రమం అధ్యక్షుడు టీటీవీ రమణమూర్తి అన్నారు. కంచరాం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం అనంతకుమార్, ఉపాధ్యాయులు మదన్ మోహన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఉపకరణాల అందజేత

బొబ్బిలి: రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో 40 మంది విద్యార్థులకు అవసరమైన రూ.10వేల విలువైన పరికరాలు అందజేశారు. రోటరీ కార్యదర్శి శివకాంత్ వీటిని సమకూర్చారు.

వ్యాపారులు నిబంధనలు పాటించాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: బంగారం క్రయవిక్రయాల్లో వ్యాపారులు నిబంధనలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తుల నుంచి నగలు కొనుగోలు చేయకూడదని డీఎస్పీ ఎస్.రాఘవులు సూచించారు. చీపురుపల్లి పట్టణంలోని బంగారం వ్యాపారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. దుకాణం లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, సెక్యూరిటీ గార్డును నియమించాలన్నారు. చోరీలు, మోసపూరిత లావాదేవీల నియంత్రణకు సహకరించాలని సూచించారు. సీఐ జి.శంకరరావు, ఎస్సై ఎల్.దామోదరరావు పాల్గొన్నారు.

విజయనగరంలో ఎస్ఎఫ్ఐ మహాసభలు.. గజపతినగరం: విజయనగరంలో ఈనెల 27, 28 తేదీల్లో జరగనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని మండల కమిటీ నాయకులు పి.గౌరి, ఎస్.సోమేష్ అన్నారు. శుక్రవారం గజపతినగరంలో గోడప్రతులు ఆవిష్కరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సంఘం పోరాటం చేస్తోందన్నారు.

శిథిల భవనం.. భయం భయం

రాజాం పట్టణం నడిబొడ్డున కోర్టు దగ్గరలో ఉన్న పాత వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయ భవనం ప్రమాదకరంగా మారింది. 15 ఏళ్ల క్రితం శిథిలావస్థకు చేరడంతో దీన్ని వదిలేశారు. కార్యాలయాన్ని మార్కెట్ యార్డులోని ఓ భవనంలోకి మార్చారు. అప్పటి నుంచి దీన్ని కూల్చనూ లేదు. కొత్తది నిర్మించనూ లేదు. మొక్కలు చెట్లుగా మారి భయంకరంగా తయారైంది. ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విషయం వ్యవసాయశాఖ ఏడీ చంద్రరావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

మట్టి దారి.. అధ్వానంగా మారి

సంతకవిటి మండలం గోవిందపురం- సురవరం గ్రామాలను కలిపే రహదారి దారుణంగా ఉంది. ఇరు గ్రామాలను కలపడంతో పాటు మండల కేంద్రమైన సంతకవిటికి దగ్గర దారి. మట్టి మార్గాన్ని శాశ్వత రహదారిగా మార్చాలని ఎన్నిసార్లు విన్నవిస్తున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. రూ.1.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని ఏఈ రియాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్యం

గంట్యాడ మండలంలోని సచివాలయాల పరిధిలో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. సిరిపురంలో పునాది స్థాయిలో ఉండగా.. పెదవేమలి, పెంటశ్రీరాంపురం గ్రామాల్లో గోతులు తీసి వదిలేశారు. సంబంధిత అధికారులు స్పందించి, నిర్మాణాలు పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పీఆర్ ఏఈ కృష్ణమూర్తి ప్రస్తావించగా.. నిర్మాణాలు పూర్తి చేయడానికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

దుమ్ము రేగుతోందని నిరసన

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి- గర్భాం రహదారి పూర్తిగా శిథిలమవడంతో వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము రేగి ఇబ్బందులు పడుతున్నామని గరివిడిలో వ్యాపారులు, నివాసితులు శుక్రవారం రోడ్డుపైకి వచ్చారు. కొద్దిసేపు వాహనాలను ఆపి నిరసన తెలిపారు. పనులు చేపట్టాలని డిమాండు చేశారు. నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని ఆర్‌అండ్‌బీ ఏఈ జార్జివెస్లీ తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభించేంత వరకు నీటితో తడపాలని స్థానికులు కోరారు.

నిరసన తెలుపుతున్న స్థానికులు

అధికారులకు అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

బాడంగి, న్యూస్‌టుడే: లైంగిక వేధింపులకు గురైన బాలల మనసు నొప్పించకుండా, జాగ్రత్తగా మాట్లాడాలని జిల్లా నోడల్ అధికారి డా.దీప్‌చంద్ అన్నారు. శుక్రవారం బాడంగి మండల పరిషత్తు కార్యాలయంలో పలు విభాగాల అధికారులకు అవగాహన కల్పించారు. పిల్లల మానసిక పరిస్థితిపై ప్రభావం పడకుండా పరిష్కారం చూపాలన్నారు. దీనిపై శాఖల వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై మాట్లాడారు. ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

గ్రంథాలయంలో సదుపాయాలు కల్పించాలి

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో రీడింగ్ హాల్ సామర్థ్యాన్ని పెంచాలని కలెక్టరు ఎస్.రామసుందర్ రెడ్డికి ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.రమేష్ శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలో వందలాది మంది యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, వారికి సరిపడా సదుపాయాలు కల్పించాలన్నారు. అధికారులు స్పందించి రీడింగ్ రూంలను ఏర్పాటుచేయాలని కోరారు.

రైతు సమస్యలా.. ఫోన్ చేయండి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట మండలంలో వ్యవసాయానికి సంబంధించి ఏమైనా సమస్యలున్నాయా? వరి కోతలు, నూర్పులు, అపరాల సాగు, తెగుళ్లు, ధాన్యం విక్రయాలు, అన్నదాత-సుఖీభవ మంజూరులో ఇబ్బందులున్నాయా? సమస్యలను మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఫోన్ చేయడమే..

★ తేదీ: 22.11.25 (శనివారం)
★ సమయం : ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య
★ చేయాల్సిన ఫోన్ నెంబరు : 83310 56300

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

విజయనగరంలోని ఆదిత్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఎస్.కె.గౌష్య కౌషర్ (తొమ్మిదో తరగతి), ఎస్.కె.జియా ఫాతిమా (తొమ్మిదో తరగతి), కె.లక్ష్మీగణేష్ నర్సింహన్ (తొమ్మిదో తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ ఎ.యు.వి.ఎస్.నాయుడు, ప్రధానోపాధ్యాయిని బి.కళ్యాణి, ఉపాధ్యాయులు కె.బాలాజీ, ఎం.పరమేష్ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

పురమిత్రతో సమస్యలకు చెక్

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

రాష్ట్ర వ్యాప్తంగా నగర ప్రజలకు సమస్యల పరిష్కారానికి సేవలు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీనికోసం పురమిత్ర యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై అవగాహన కల్పించి, అందరూ వినియోగించేలా చూడాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో విజయనగరం నగర పాలక సంస్థలో కమిషనర్ ఆదేశంతో యుద్ధప్రాతిపదికన కార్యదర్శులు విజయనగరంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ యాప్ ద్వారా ముఖ్యంగా వివిధ రకాల పన్నుల చెల్లింపులు, పలు సేవలతో పాటు గ్రీవెన్స్ (సమస్యలు) తెలియజేసే సదుపాయం ఉంది. వాటిని నిర్దేశిత గడువులోగా సిటిజన్ చార్టర్ ప్రకారం పరిష్కరించాల్సి ఉంటుంది. దీంతో ప్రజలకు మేలు చేకూరనుంది.

నవంబరు 19 నాటికి నగరంలో ఇలా..

★ డౌన్‌లోడ్ చేసుకున్న వారు	20,693
★ వచ్చిన సమస్యలు	1741
★ పరిష్కరించినవి	1671
★ ఓపెన్‌లో ఉన్నవి	70
★ తెరవని సమస్యలు	11

పురమిత్ర యాప్ లోగో

ప్రచారం చేస్తాం..

పురమిత్ర యాప్‌పైన విస్తృత ప్రచారం కల్పిస్తున్నాం. నగరవాసులందరూ దీన్ని డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పిస్తాం. అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. సచివాలయ కార్యదర్శులకు లక్ష్యాలను విధించి ప్రక్రియ పూర్తి చేయిస్తున్నాం.

– పి.నల్లనయ్య, కమిషనరు, నగర పాలక సంస్థ

ఇవిగో సేవలు..

యాప్ ద్వారా పారిశుద్ధ్య, ప్రజారోగ్య విభాగానికి చెందిన సమస్యలు, నీటి సరఫరా, పట్టణ ప్రణాళికా విభాగానికి చెందినవి, ఇంజినీరింగ్, వీధి దీపాలు, రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కరించుకోవచ్చు. ముందుగా చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో 122 రకాల పుర సేవలు అందబాటులో ఉన్నాయి. మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు. ఫిర్యాదుతో పాటు ఫొటోలను కూడా అప్‌లోడ్ చేయొచ్చు. దరఖాస్తు చేసిన వాటి పరిష్కార స్థితిని తెలుసుకునేందుకు ట్రాకింగ్ కూడా ఉంటుంది. ఆస్తిపన్ను, నీటి ఛార్జీలు, ట్రేడ్ లైసెన్సులు, మ్యుటేషన్, దుకాణాలు, అగ్రిమెంట్ ఫీజులు, చెల్లించవచ్చు. అయితే దీనిపై అవగాహన లేక ప్రజలు పూర్తిగా వినియోగించుకోవడం లేదు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)	
విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

? గుంకలాంలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ, విజయనగరం** – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

తెరపై ఈనాడు

★ ఎస్వీఎస్: **పాంచ్ మినార్** ★ శ్రీకృష్ణ : **రాజు వెడ్స్ రాంబాయి** ★ ఆదిత్య : **కె.ర్యాంప్** ★ లీలామహల్ : **ప్రేమంటే** ★ రంజనీ స్క్రీన్-1 : **12ఎ రైల్వే కాలనీ, కొదమ సింహం** ★ శివరంజనీ స్క్రీన్-2: **ప్రేమంటే** ★ హిమగిరి: **12ఎ రైల్వే కాలనీ** ★ సప్తగిరి: **శిశు, మఫ్టీ పోలీస్**

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

నేడు ప్రజాదర్బార్

బాబామెట్ట: తెదేపా జిల్లా కార్యాలయంలో శనివారం మంత్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమస్యలపై వినతిపత్రాలు అందించవచ్చన్నారు.

శివారు.. రహదారుల బేజారు

నగరంలో శివారు ప్రాంతాలు, కాలనీలు, విస్తరిస్తున్న, విలీన పంచాయతీల పరిధిలో నేటికీ మట్టి దారులే దిక్కవుతున్నాయి. వర్షాలు పడితే బురదగా మారి రాకపోకలు సాగించలేని పరిస్థితి. ఏటా నగర పాలక సంస్థ రూ.కోట్లలో నిధులు ఖర్చు చేస్తున్నా శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు సమకూరడం లేదు. కణపాక కాలనీ, శాంతి, క్రాంతి కాలనీల్లో రహదారులు వేయాల్సి ఉంది. నిధుల లభ్యత మేరకు ప్రాధాన్యత క్రమంలో రహదారుల నిర్మాణం చేపడుతున్నామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

చురుగ్గా పైడితల్లి ఆలయ విస్తరణ

చదురుగుడి వద్ద జరుగుతున్న పనులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరం పైడితల్లి అమ్మవారి చదురుగుడి విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. గత 12 రోజులుగా బాలాలయం నుంచి తల్లి దర్శనాలు అందుబాటులోకి రాగా ఈ విస్తరణ పనులు ఆరంభించారు. ప్రభుత్వం ఈ పనులకు రూ.1.80 కోట్లు నిధులు మంజూరు చేయగా గత నెలలో ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతిరాజు, పాలక మండలి సభ్యులు శంకుస్థాపన చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి తిరిగి చదురుగుడి నుంచి తల్లి దర్శనాలు కల్పిస్తామని ఈవో శిరీష తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ మినిస్టీరియల్ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జడ్పీ ప్రాంగణంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా జి.వి.రత్నకుమార్, ఉపాధ్యక్షుడిగా కె.వెంకటరావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.శోభ, కార్యనిర్వాహక కార్యదర్శి డి.వి.ఎ.ఎస్.రాజు, కోశాధికారిగా వై.కృష్ణవేణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పీఆర్ ఇంజినీరింగ్ మినిస్టీరియల్ సిబ్బంది రాష్ట్ర అధ్యక్షుడు నవోదయ, పీఆర్ డిప్లొమా ఇంజినీరింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.దుర్గాప్రసాద్, అప్పారావు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

ఎన్నికైన కార్యవర్గం సభ్యులు

అసెంబ్లీకి గంగుబూడి విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గంగుబూడి ఉన్నత పాఠశాలకు చెందిన వాసుపల్లి మనోజ్ అసెంబ్లీకి వెళ్లనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు శారదాదేవి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి ఈ అవకాశం పొందాడన్నారు. ఈ నెల 23 నాటికి అమరావతి చేరుకోవాలని ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. దీనికోసం ప్రతి నియోజకవర్గం నుంచి ఒకరిని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పించి తీసుకుని వెళ్తుందన్నారు. అసెంబ్లీలో పాల్గొని మాట్లాడే అవకాశం కల్పిస్తారన్నారు. శుక్రవారం విద్యార్థిని అభినందించారు.

రుణాల సద్వినియోగంతో అభివృద్ధి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు లింకేజీ రుణాలతో స్వయంసమృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ, వెలుగు పథక సంచాలకుడు శ్రీనివాస్‌పాణి అన్నారు. శుక్రవారం విజయనగరం మండలం [illegible] సెర్ప్ ఏపీ ప్రాజెక్టు సమన్వయకర్తలు శోభ, వరప్రసాద్, డీపీఎంలు చిరంజీవి, రామ్మోహన్, వైదేహి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

పుస్తకాలు అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే

కొత్తవలస, న్యూస్‌టుడే: విద్యార్థులు స్వశక్తితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీ శ్రీభరత్ అన్నారు. ప్రగతి విద్యా సంస్థల విద్యార్థులతో బలిఘట్టంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే లలితకుమారి, ప్రగతి విద్యా సంస్థల డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, ఛైర్మన్ వి.రమాదేవి, ప్రిన్సిపల్ డా.ఎం.సుధాకర్‌బాబు పాల్గొన్నారు. ★ **ఎల్.కోట:** సత్యసాయి శత జయంతి సందర్భంగా మల్లివీడుకు చెందిన బి.సన్యాసిరావు సమకూర్చిన దుప్పట్లను పేదలకు అందజేశారు. ★ **ఎస్.కోట:** పట్టణంలోని శాఖా గ్రంథాలయానికి డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ సమకూర్చిన రూ.10 వేల విలువైన పుస్తకాలను గ్రంథాలయాధికారి డి.శ్రీధర్‌కు అందజేశారు.

ఆధ్యాత్మిక శోభ

రింగురోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయ పుష్కరిణిలో తెప్పలు వదులుతున్న మహిళలు

కార్తికమాసం పోలిపాడ్యమి పర్వదినాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించుకున్నారు. మూడుకోవెళ్లు, రామలింగేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాలతోపాటు రింగురోడ్డు, బాలాజీనగర్, తితిదే, శివాలయంవీధి ఆలయాలు కిటకిటలాడాయి. వేకువజాము నుంచే మహిళలు తులసి, రావి చెట్ల వద్ద పూజలు చేశారు. నదులు, పుష్కరిణిలో దీపాలు వెలిగించి తెప్పలు వదిలారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్, నెల్లిమర్ల, జామి, కొత్తవలస

నెల్లిమర్ల చంపావతి నది వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పట్టించుకోక.. పట్టు వదిలేశాయి..!

నెల్లిమర్ల నగర పంచాయతీలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, భవన నిర్మాణాలు కొన్నేళ్లుగా నిరుపయోగంగా వదిలేయడంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. చిన్న మరమ్మతులు చేస్తే, వీటిని వినియోగించే వెసులుబాటు ఉన్నా యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా వృథాగా మారుతున్నాయి. ఆర్టీసీ సముదాయం, తహసీల్దారు కార్యాలయ భవనం, గృహాలు, తుపాను రక్షిత భవనాలు ఇలా ఉన్నాయి. రాత్రయితే చాలు మద్యం, గంజాయి తాగేందుకు అడ్డాగా మార్చుకున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల వారు భయాందోళన చెందుతున్నారు. ★ పట్టణంలో సచివాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వాటిని ఇందులో నిర్వహిస్తే నగర పంచాయతీకి నెలకు రూ.64 వేలు మిగులుతుంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాగుకు చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ ప్రబంధకుడు జయరాం తెలిపారు. –న్యూస్‌టుడే, నెల్లిమర్ల

నిరుపయోగంగా ప్రభుత్వ భవనం

ఈత పోటీలకు ఎంపికైన విద్యార్థులు

క్రీడాకారులకు అభినందన

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 22, 23 తేదీల్లో జరగనున్న సబ్ జూనియర్, జూనియర్ రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి వేణుగోపాలరావు, జి.ఆదిలింగం, ఎల్.శ్రీను, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయ జంబోరీకి పయనం

విజయనగరం విద్యావిభాగం: లఖ్‌నవూలో ఈ నెల 23 నుంచి 30 వరకు జరగనున్న 19వ జాతీయ జంబోరి కార్యక్రమానికి జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు, 27 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ హాజరవుతున్నారు. శుక్రవారం వీరంతా పయనమయ్యారు.

పన్నుల వసూలుతో నగరాభివృద్ధికి తోడ్పడాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పన్ను వసూళ్లను వేగవంతం చేసి, నగరాభివృద్ధికి తోడ్పడాలని రెవెన్యూ కార్యదర్శులకు నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. కమిషనరు మాట్లాడారు. సహాయ కమిషనరు కె.అప్పలరాజు, ఆర్వో శ్రీనివాసరావు, ఆర్ఐలు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 44, 45 సచివాలయాలను తనిఖీ చేశారు. కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు, వ్యాక్సినేషన్ చేయిస్తున్నట్లు చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనరు నల్లనయ్య

ఏళ్లుగా ఏలుతున్నాయి..!

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

నగరంలోని 5వ డివిజన్ పరిధిలోని బాబామెట్ట ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాల్లేక, సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వుడా, హౌసింగ్ బోర్డు అభివృద్ధి చేసిన లేఅవుట్ కావడంతో అన్ని వర్గాల ప్రజలూ నివాసం ఉంటున్నారు. బాబామెట్ట ద్వారకానగర్ ఒకటో లైను నుంచి ఎనిమిది వరకు రోడ్డు పక్కన కాలువల్లేక వాడుక, మురుగు రోడ్డుపైకే చేరుతోంది. కల్వర్టులూ లేవు. వర్షాలకు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి రెండు ఉద్యానాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఎస్‌బీఐ, ఫంక్షన్ హాలు దారుల్లో వేగ నియంత్రికల్లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాణిజ్య భవనాల వద్ద పార్కింగ్ స్థలం లేక వాహనాలు రోడ్డుపైనే నిలిపేస్తున్నారు. అంగన్‌వాడీ భవనం అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారు. పలుచోట్ల ఐరన్ విద్యుత్తు స్తంభాలు వంగి ప్రమాదకరంగా ఉన్నాయి. నిధుల లభ్యత మేరకు కాలువలు, కల్వర్టులు, రోడ్లు నిర్మిస్తామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

బాబామెట్ట ద్వారకానగర్ ప్రధాన రోడ్డులో కాలువల్లేక మురుగు తిష్ట

పోలీసుల అదుపులో నిందితుడు

కొత్తవలస: మంగళపాలెం కూడలిలో ఉన్న హనుమాన్ ఆలయంలో చోరీకి సంబంధించి అనుమానితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. పెందుర్తికి చెందిన ఆయన్ని సీసీ కెమెరా ఆధారంగా పట్టుకుని, విచారిస్తున్నట్లు భోగట్టా.

డ్రంకన్ డ్రైవ్‌లో వారం జైలు

లక్కవరపుకోట: మద్యం తాగి వాహనం నడుపుతూ రంగరాయపురానికి చెందిన రామారావు పట్టుబడినట్లు ఎస్సై నవీన్ పడాల్ శుక్రవారం తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేసి శుక్రవారం కొత్తవలస న్యాయస్థానంలో హాజరపర్చగా, న్యాయమూర్తి విజయచందర్ ఏడు రోజులు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారన్నారు.

నియామకం

నెల్లిమర్ల: గో సంరక్షణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా ఎం.వెంకట మాధవిలత నియామకమయ్యారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఆర్.సత్యనారాయణ, జిల్లా నాయకులు టి.పైడిరాజు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కంటోన్మెంట్: శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర ప్రాంతాల కాలనీల్లో భజన మందిరాల నిర్మాణానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యవర్గం ఎన్నిక

అయ్యన్నపేట: జిల్లా ఖోఖో సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఛైర్ పర్సన్‌గా పెనుమజ్జి విజయలక్ష్మి, అధ్యక్షుడిగా కమలనాభరావు, కార్యదర్శిగా కె.గోపాలరావు, కోశాధికారిగా ఎస్‌హెచ్.ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.మల్లికార్జునరావు, గౌరవాధ్యక్షుడిగా పి.చిన్నంనాయుడు ఎన్నికయ్యారు. పరిశీలకులుగా సీహెచ్.నాగభూషణం, ఎ.శ్రీనివాసరావు, సీహెచ్.వేణుగోపాలరావు, ఎన్నికల అధికారిగా ఎ.మోహనరావు వ్యవహరించారు.

పాఠశాలలకు నమూనాల అందజేత

విద్యావిభాగం: అటల్ టింకరింగ్ ల్యాబ్‌లకు సంబంధించి అయ్యప్పనగర్ ఆదర్శపాఠశాలలో మూడు రోజులుగా నిర్వహించిన కార్యశాల శుక్రవారంతో ముగిసింది. 35 ల్యాబ్‌లకు చెందిన హెచ్‌ఎంలు, ప్రధానాచార్యులు, ఇన్‌ఛార్జులు హాజరై 160 నమూనాలను రూపొందించారు. డీఈవో యు.మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష ఏపీసీ ఎ.రామారావు, యునిసెఫ్ ప్రతినిధి సుదర్శన్, జిల్లా సైన్స్ సమన్వయాధికారి రాజేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

సంక్షేమ పథకాల అమలుపై దృష్టి

భోగాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే లోకం మాధవి చెప్పారు. శుక్రవారం వెలగపూడిలో దివ్యాంగులు, వృద్ధులు, స్త్రీ, శిశు సంక్షేమంపై నిర్వహించిన అసెంబ్లీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు.

కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ

కమిషనరును ఆహ్వానిస్తున్న జయరాం

నెల్లిమర్ల, కొత్తవలస, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నూతన కమిషనరుగా ఎస్.జనార్దనరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖపట్నం నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా చేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇన్‌ఛార్జి కమిషనరు టి.జయరాం స్వాగతం పలికారు. కొత్తవలస తహసీల్దారుగా సునీత అదనపు బాధ్యతలు స్వీకరించారు. ముందు తహసీల్దారు పి.అప్పలరాజును సస్పెండ్ చేయడంతో ఈమెను నియమించారు.

ప్రాంగణ ఎంపికల్లో జేఎన్‌టీయూ విద్యార్థుల ప్రతిభ

ఎంపికైన విద్యార్థులతో ఉపకులపతి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు జయరాజ్ స్టీల్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన మెటలర్జికల్ విభాగం విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ నెల 14న నిర్వహించిన ఎంపికల్లో పది మందికి అవకాశాలు లభించినట్లు ఉప కులపతి డా.వి.వి.సుబ్బారావు తెలిపారు. శుక్రవారం వారిని అభినందించారు. ★ సీతం ఇంజినీరింగ్ కళాశాల గణితశాస్త్ర పరిశోధనా విభాగానికి జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం గుర్తింపును ప్రకటించింది. అధ్యాపకుల పరిశోధనలకు గుర్తింపు పత్రాన్ని కళాశాల డీన్ జి.వి.ప్రసూనకు అందజేశారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

విద్యార్థులతో హెచ్‌ఎం సీతారామయ్య, డైరెక్టర్ రవీంద్రనాథ్

జామి, న్యూస్‌టుడే: మండలంలోని విజినిగిరి రామా స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ విద్యార్థులు యోగా పోటీల్లో సత్తాచాటారు. ఈ నెల 18న బొబ్బిలిలో జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ పోటీల్లో అండర్-14లో కె.లోకేష్, ఇ.దివినేష్, ఆర్.సూర్యవరుణ్, కె.యోగితాశ్రీ, అండర్ 17- పి.దుర్గసత్యసాయి, బి.జశ్వంత్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి 25 వరకు బాపట్లలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. కోచ్ సన్యాసిరావు, పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పి.రవీంద్రనాథ్, హెచ్‌ఎం డి.సీతారామయ్య అభినందించారు.

రహదారి ఆక్రమణ ఫిర్యాదుపై దర్యాప్తు

విచారిస్తున్న ఏసీపీ హరిబాబు, సర్వేయరు సింహాచలం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్వీఎన్ నగర్‌లో 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆక్రమణలపై పట్టణ ప్రణాళికా విభాగం సహాయక సిటీ ప్లానర్ హరిబాబు, సర్వేయరు సింహాచలం, టీపీఎస్ అనిత శుక్రవారం దర్యాప్తు చేశారు. వైకాపా హయాంలో 400 అడుగుల మేర ఆక్రమణకు గురైందని సీఎంవోకు నగరానికి చెందిన సోమేశ్వరరావు ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. 1987 మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించగా, 2021 ప్లాన్‌లో రోడ్డును తొలగించారని ఏసీపీ తెలిపారు. నివేదికను కమిషనరు ద్వారా సీఎంవోకు అందిస్తామన్నారు.

అండర్-23లో 'ఆంధ్ర' విజయం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : అండర్-23 క్రికెట్ పోటీల్లో ఆంధ్ర జట్టు 58 పరుగుల తేడాతో ఒడిశా జట్టుపై విజయం సాధించింది. శుక్రవారం బరోడాలో జరిగిన మ్యాచ్‌లో తొలుత ఆంధ్ర జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ 103 (4×6, 6×6), ఎం.హేమంత్‌రెడ్డి 65, కె.ఎస్.ఎన్.రాజు 57 పరుగులతో సత్తా చాటారు. రెండో బ్యాటింగ్‌కు దిగిన ఒడిశా జట్టు 47 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులో టి.ముండే 50 పరుగులు చేశాడు. ఆంధ్ర బౌలర్ టి.సాయిశ్రావణ్ 3 వికెట్లు తీశాడు.

గెలుపొందిన జట్టు క్రీడాకారులు, నిర్వాహకులు

(c) eenadu

బస్సు ప్రయాణంలో అవస్థలా?

ఈనాడు ఫోన్ ఇన్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: మీ ప్రాంతానికి ఆర్టీసీ బస్సులు సకాలంలో రావడం లేదా? అసలు బస్సు సౌకర్యమే లేదా.. రద్దీ వేళల్లో ప్రయాణానికి ఇబ్బందులు న్నాయా? ఉచిత ప్రయాణం సౌకర్యం తంగా ఉందా.. ఇలా ఇతరత్రా సమస్యలను జిల్లా ప్రజా రవాణాధికారి దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఇక్కడ పేర్కొన్న చరవాణి నంబరుకు నిర్ణీత సమయంలో ఫోన్ చేయడమే. సమస్యలతో పాటు సలహాలు, సూచనలు జిల్లా అధికారికి తెలపవచ్చు.

నేడు జిల్లా ప్రజారవాణాధికారితో ఫోన్ ఇన్

తేదీ: 22-11-25 (శనివారం)	సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య	చరవాణి నంబరు 99592 25479

రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు

మహాదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన అధిక వర్షాలు ఖరీఫ్ వరి పంట దిగుబడులపై ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ దశలో పంటను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం నుంచి గింజలో తేమ శాతాన్ని తగ్గించడం.. ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించడం తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. సకాలంలో రబీ సాగుకు సమాయత్తమవడం.. నారుమడి నుంచి నాట్ల దశ వరకూ అనువైన విత్తనాల ఎంపిక, నీరు, ఎరువులు, కలుపు యాజమాన్య పద్ధతులు తదితర సందేహాలను నివృత్తి చేసుకోవాలనుకుంటున్నారా.. ఇందుకు 'ఈనాడు' క్షేత్రస్థాయికే వ్యవసాయ నిపుణుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

తేదీ: 22.11.25
ఉదయం 9 గంటలకు

ఎవరు: కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు, ఉండి ఏడీఏ కె.ప్రతాప్

ప్రదేశం: మహాదేవపట్నం సత్రం - వంతెనకు మధ్య రహదారికి ఆనుకొని, గొట్టుముక్కల భాస్కరవర్మ వ్యవసాయ క్షేత్రం

నేడు ఉపాధి గ్రామసభలు

ఈనాడు డిజిటల్, భీమవరం: ఉపాధి హామీ పథకంలో క్రియాశీలకంగా లేని జాబ్‌కార్డుల తొలగింపు, చేర్పులు, అభ్యంతరాలపై జిల్లాలోని అన్ని పంచాయతీల్లో శనివారం ఉదయం 10 గంటలకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. డ్వామా పీడీ అప్పారావు అధ్యక్షతన జరిగే ఈ సభల్లో ఉపాధి హామీ పనుల్లో తొలగించిన కార్డులకు కారణాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు పని కోసం శ్రామికుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు.

సచివాలయ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ ప్రారంభం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామ/ వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లాల బదిలీ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో 1,140 సచివాలయాలుండగా.. 8,721 మంది పని చేస్తున్నారు. అంతర్ జిల్లాల బదిలీలకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో.. భార్యాభర్తలు ఒకే చోటకు వెళ్లొచ్చు. ఈ విధానంలో ప్రస్తుతం 500 మంది బదిలీ అయ్యే అవకాశముంది. వీరిలో 194 మంది మహిళా పోలీసులు, 38 మంది వార్డు ప్రణాళిక కార్యదర్శులు, 171 మంది ఇంజినీరింగ్, 82 మంది సంక్షేమ, 11 మంది మత్స్య, ఇద్దరేసి వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ సహాయకులున్నారు. ఈ నెల 30 నాటికి బదిలీల ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితా ప్రకటించనున్నారు.

అడిగితే.. ఆరోగ్యం

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే

వ్యవస్థీకృత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా కల్పిస్తున్నా కొన్ని సంస్థలు కార్మిక రాజ్య బీమాకు దూరంగా ఉండటం, నమోదు చేసుకోకపోవడంతో పూర్తి ఫలాలు అందడం లేదు. జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి లేక కొందరు.. నమోదు కాక మరికొందరు ఏదైనా ప్రమాదం జరిగినా, అనారోగ్యం తలెత్తినా ఆర్థికంగా కుదేలవుతున్నారు.

ఇది పరిస్థితి: జిల్లాలో చిన్నవి, పెద్దవి కలిపి 39వేల యూనిట్ల వరకు ఉన్నాయి. వాటిలో 1.79లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నా ఆ స్థాయిలో ఈఎస్ఐలో నమోదు లేదు. నిబంధనల ప్రకారం జిల్లాలో 50వేల మంది కార్మికులు నమోదై ఉంటే ఆసుపత్రి నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొస్తాయి. గత అయిదేళ్లు కార్మికుల నమోదు మాట దేవుడెరుగు ప్రోత్సాహకాలు లేకపోవడంతో ఉన్న పరిశ్రమలు సైతం మూతపడ్డాయి.

యాజమాన్యాలకు అవగాహన కల్పిస్తున్న ఈఎస్ఐ ప్రతినిధులు

చెల్లించేందుకు విముఖత

ఏదైనా సంస్థ, పరిశ్రమలో కనీసం పది మంది కార్మికులుండి, వారిలో నెలకు రూ.21వేల జీతం కంటే తక్కువ ఉన్న వారంతా ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు. వారి పేరున ఆయా సంస్థలు ఇచ్చే వేతనంపై యజమాని వాటా 3.25శాతం, కార్మికుడి వాటా 0.75శాతం జమ చేయాలి. కానీ చాలా సంస్థలు ముందుకు రాకపోవడంతో కార్మికులు ఆర్థికంగా, వైద్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏంటి ఉపయోగం

ఈఎస్ఐలో నమోదైన కార్మికులు అస్వస్థతకు గురైనప్పుడు, కార్మికురాలు ప్రసవించినప్పుడు, ఉద్యోగ సంబంధమైన ప్రమాదాలకు గురైనా, మరణించినా, ఇతర కారణాలతో పనికి వెళ్లలేని క్రమంలో ఆర్థిక సహాయంతోపాటు ఆయా కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పిస్తోంది.

ఏళ్లు గడుస్తున్నా అంతే.. నమోదుకు చర్యలు

కూటమి చొరవ: కార్మికుల ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం అయిదు నెలలుగా ఈఎస్ఐ ద్వారా స్కీం ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్, ఎంప్లాయిస్ (ఈఎస్పీఆర్ఈఈ) ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. రంగాల వారీగా ఆయా యాజమాన్యాలకు అవగాహన కల్పిస్తూ ఈ ఏడాది డిసెంబరు 31లోగా నిబంధనల ప్రకారం కార్మికులను నమోదు చేయాలని సూచిస్తుంది.

సూక్ష్మ, చిన్నతరహా, మధ్య, పెద్ద కంపెనీల్లో పనిచేస్తున్న వారు	1,79,874
మొత్తం యూనిట్లు	39,591
డిస్పెన్సరీలు	4

డిస్పెన్సరీ	నమోదైన కార్మికులు
భీమవరం	27,000
తాడేపల్లిగూడెం	2,500
తణుకు	15,246
వేండ్ర	350

ప్రథమ చికిత్సతో సరి

వేండ్ర, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకుల్లో ఈఎస్ఐ డిస్పెన్సరీలున్నాయి. ఏళ్ల తరబడి ఆ స్థాయిలోనే ఉండిపోవడంతో ప్రాథమిక చికిత్స మినహా అత్యవసర, గుండె, ఆర్థోపెడిక్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు రాజమహేంద్రవరం ఈఎస్ఐ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు.

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **బ్రాహ్మణ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 నవంబరు 2025, శనివారం), రేపు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.** వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పోషకాహారం.. మరింత రుచికరం!

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్న కూటమి సర్కారు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలులో మరో కీలక నిర్ణయం తీసుకుంది. వంట ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించి నిర్వాహకులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచడం, బడి మానేసే విద్యార్థుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో పిల్లలకు ఇప్పటికే సన్న బియ్యం అన్నం వడ్డిస్తున్నారు. ఆహారాన్ని మరింత రుచికరంగా విద్యార్థులకు అందించాలనే యోచనతో మరి కొన్ని మార్పులు చేస్తోంది. ఈ క్రమంలో నిత్యావసర సరకుల ధరల ప్రభావం ఆహారం నాణ్యతపై పడకూడదనే ఉద్దేశంతో వంట ఛార్జీలు పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుతం వంట ఏజెన్సీల నిర్వాహకులకు ఒక్కొక్కరికి నెలకు రూ.3 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నారు. దీనిని కొనసాగిస్తూనే ధరల పెంపును అమలు చేయనుంది. సన్న బియ్యం, గుడ్లు, రాగిపిండి, చిక్కీలను ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. మిగిలిన సరకులను నిర్వాహకులు సమకూర్చుకోవాలి. ఈ నిర్ణయంపై వంట ఏజెన్సీల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ఒక్కో విద్యార్థి చెల్లించే సొమ్ము (రోజుకు రూపాయల్లో)

తరగతులు	ప్రస్తుతం	పెంపు తర్వాత
1-5	5.45	6.19
6-8	8.17	9.29
9-ఇంటర్	8.17	9.29

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

నరసాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్ అన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని నరసాపురంలో శుక్రవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రులు మాట్లాడారు. మత్స్యకార గ్రామాల్లో సామాజిక భవనాల నిర్మాణానికి, మత్స్యకార సహకార సంఘాలకు నిధులు విడుదలయ్యేలా చూస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. నల్లీక్రీక్‌ను ప్రక్షాళన చేయిస్తామని రామానాయుడు తెలిపారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ 100 మంది మత్స్యకారులకు రామకృష్ణ మిషన్ ద్వారా పడవలు, వలలు అందించనున్నామన్నారు. మత్స్యకార కుటుంబాల్లో పిల్లలను ఉన్నత విద్యావంతులను చేయాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రభుత్వం రాయితీపై అందించిన వేట సామగ్రి, ఆటోలు, ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు పంపిణీ చేశారు. మంత్రి, విప్‌లను సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. శ్రీనివాసవర్మకు మత్స్యకార సంఘ నాయకులు పదికిలోల పండుగప్ప చేపను బహూకరించారు. మత్స్యకార, వడ్డెర కార్పొరేషన్ల ఛైర్మన్లు కొల్లు పెద్దిరాజు, ఘంటశాల వెంకటలక్ష్మి, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, మత్స్యశాఖ సహాయసంచాలకుడు ఎల్ఎల్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, చిత్రంలో మంత్రి నిమ్మల, కలెక్టర్ నాగరాణి

రైలు దాటాలి.. గేటు దాటెళ్లాలి

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో రైలు గేటుపడితే చాలు 165 జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే ప్రయాణికులకు ప్రత్యక్ష నరకం కనిపిస్తోంది. ఒక్కోసారి ఎక్కువ సేపు ఇరువైపులా కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. ఆ సమయంలో చిన్నారులు, వృద్ధులు, మహిళలు పడే అవస్థలు వర్ణనాతీతం. రైల్వే పైవంతెన (ఆర్వోబీ) అందుబాటులోకి వస్తే తప్ప ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలకు విముక్తి లభించే పరిస్థితి లేదు.

విజయవాడ - భీమవరం మధ్య రోజూ 25కు పైగా రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. డబ్లింగ్ లైన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత గూడ్స్ సంఖ్య పెరిగింది. ఒక్కోసారి ఇరువైపులా లైన్లపై రెండు రైళ్లు వెళ్లే వరకు గేటు తీయడం లేదు. దీంతో విజయవాడ, గుడివాడ, ఏలూరు, కైకలూరు, ఆకివీడు నుంచి గణపవరం, తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు, నరసాపురం, కత్తిపూడి వైపు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆకివీడు మార్గంలో రైల్వే గేటు వద్ద నిలిచిన వాహనాలు

అప్పటి వరకు ఇబ్బందులే.. గతేడాది వరకు ఆర్వోబీ పనులు నిలిచిపోయాయి. ఈ ఏడాది ప్రారంభంలో కొత్త గుత్తేదారుడికి పనులు అప్పగించారు. 11 నెలలుగా వేగంగా నిర్మాణం జరుగుతోంది. పూర్తి చేసేందుకు గడువు 2026 మార్చి. మిగిలిన పనులన్నీ ఆలోపు పూర్తి చేయనున్నామని అధికారులు చెబుతున్నారు.

ఈ-నారీ.. జవాబు దారి

జిల్లాలో సంఘాలు	గ్రామ సమాఖ్యలు	ఈ-నారీలు
30,093	897	3,093

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లో ఈ-నారీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. సంఘాల్లో పారదర్శకత, మహిళలకు జీవనోపాధుల కల్పన, ఆర్థిక అక్షరాస్యత తదితర అంశాలపై ఈ వ్యవస్థ అవగాహన కల్పిస్తుంది.

ఎంపికలకు హాజరైన మహిళలు

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లో ఈ-నారీల ఎంపికలు జరిగాయి. 10 సంఘాలకు ఒకరిని నియమించారు. వీరు చేయాల్సిన పనులపై త్వరలో శిక్షణ ఇస్తారు.

ఇవీ విధులు

✦ స్వయం సహాయక సంఘాల్లో అవకతవకలను అరికట్టేందుకు ప్రభుత్వం 'మన డబ్బులు- మన లెక్కలు' పేరుతో యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ✦ దీని ద్వారా సభ్యులు తమ సంఘంలోని పొదుపు, రుణాలు, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ✦ స్త్రీనిధి, ఉన్నతి రుణాలు ఎవరు తీసుకున్నారు. చెల్లింపులు ఎలా చేస్తున్నారో యాప్‌లో కనిపిస్తాయి. వీటితో పాటు సభ్యులు తమ వ్యక్తిగత పొదుపు, రుణ చెల్లింపుల వివరాలను తెలుసుకోవచ్చు. అవసరమైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ✦ ఈ యాప్‌పై ఈ-నారీలకు అవగాహన కల్పిస్తారు. వీరు సంఘాల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. సభ్యురాలు తీసుకున్న రుణం సకాలంలో చెల్లించేలా ప్రోత్సహిస్తారు. ✦ కొత్తగా జీవనోపాధులు పొందాలనుకునే వారికి ఏఏ పథకాల ద్వారా రుణాలు అందుబాటులో ఉన్నాయో వివరిస్తారు. ✦ ఈ-నారీ వ్యవస్థ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత గౌరవ వేతనం ఇవ్వనున్నారు.

ఎంపిక ప్రక్రియ పూర్తి

జిల్లావ్యాప్తంగా ఈ-నారీల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. ఇప్పటికే వారికి మండలాల వారీగా శిక్షణ ఇవ్వనున్నాం. ఇది అందుబాటులోకి వస్తే స్వయం సహాయక సంఘాల్లో పారదర్శకత పెరుగుతుంది. అలాగే కొత్తగా జీవనోపాధులు చేసుకునే వారికి ప్రోత్సాహం లభిస్తుంది.

- ఎంఎస్ఎస్. వేణుగోపాల్, డీఆర్డీఏ పీడీ

ఎవరెస్టంత.. ఆత్మవిశ్వాసం

దివ్యాంగ విద్యార్థులకు సాహస పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల్లో ఆత్మస్థైర్యం నింపేలా కూటమి ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తోంది. ఇందులో సత్తా చాటితే ఎవరెస్ట్ శిఖరం అధిరోహించేందుకు తీసుకెళ్తారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అడ్వంచర్ స్పోర్ట్స్ పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సహిత విద్య జిల్లా సమన్వయకర్త టి.శ్రీనివాసు తెలిపారు.

ఎంపిక పోటీలో విద్యార్థి

- జిల్లాలో భవిత కేంద్రాలు- 19
- విభిన్న ప్రతిభావంతులు- 2700

వినికిడి లోపం, దివ్యాంగులు, ఎంఆర్ విభాగాల విద్యార్థులకు సాహస పోటీలు నిర్వహిస్తారు. ఈ నెల 24 నుంచి డిసెంబరు 2 వరకు జోనల్‌స్థాయి పోటీలు జరుగుతాయి. 15 నుంచి 18 ఏళ్ల లోపు విద్యార్థులను ఎంపిక చేస్తారు. అక్కడ ప్రతిభ చూపిన వారిలో జిల్లా నుంచి 52 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపిస్తారు. ఎవరెస్టు బేస్ క్యాంపు యాత్రగా నిర్వహించే ఈ పోటీల్లో 5 వేల అడుగుల ఎత్తు వరకు పర్వతాలను అధిరోహించడానికి అనుమతిస్తారు. సత్తా చాటే క్రీడాకారులకు పురస్కారాలు, బహుమతులు ఇస్తారు.

తూడు చావడానికా.. ప్రజల్ని చంపడానికా!

ఆకివీడు, న్యూస్‌టుడే: జిల్లాలోని డెల్టా ప్రాంతంలో లక్షల మంది ప్రజలు, రైతులు సాగు, తాగునీటి అవసరాలు తీరాలంటే కాలువల ద్వారా వచ్చే గోదావరి జలాలే ఆధారం. కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకంగా గుర్రపుడెక్క, తూడు పెరుగుతోంది. వాటిని యంత్రాలు, కూలీలతో గట్టుపైకి తొలగించాల్సి ఉంది. కానీ పలు చోట్ల వాటి నిర్మూలన కోసం నిబంధనలకు విరుద్ధంగా కలుపు మందు గుట్టుచప్పుడు కాకుండా చల్లుతున్నారు. దీంతో కాలువల్లో నీరు కలుషితమవుతోంది. గుర్రపుడెక్క, తూడు ఎండిపోయి కుళ్లిపోయిన అనంతరం దుర్వాసన వెదజల్లుతోంది.

వెంకయ్యవయ్యేరులో ఎండిపోయిన గుర్రపుడెక్క, తూడు

● ఆకివీడు మండల పరిధిలో సుమారు 20 కిలోమీటర్ల పొడవునా ఉన్న మేజర్ కాలువ వెంకయ్య వయ్యేరులో గుర్రపుడెక్క, తూడు నిర్మూలనకు కలుపు మందు చల్లించారు. ప్రస్తుతం కాలువలో అవి ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ నీటిని మంచినీటి చెరువులకు నింపుకొనేదెలా, సాగు ఇతర అవసరాలకు వినియోగించేదెలా అని ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని జల వనరుల శాఖ డీఈ సత్యనారాయణమూర్తి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా కాలువల్లో కలుపు మందు చల్లారనే విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు.

దారి చూపే క్యూఆర్ కోడ్

హాల్ టిక్కెట్‌పై ముద్రణతో విద్యార్థులకు ప్రయోజనం

జిల్లాలో పరీక్ష కేంద్రాలు	విద్యార్థులు
133	24,000

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

నూజివీడు, చింతలపూడి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ఇక పరీక్ష కేంద్రాలను సులువుగా గుర్తించి సకాలంలో చేరుకోవచ్చు. కూటమి ప్రభుత్వం చేస్తున్న విద్యా సంస్కరణల్లో భాగంగా హాల్ టికెట్‌పై క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తోంది. ఇప్పటి వరకు పరీక్షల ముందు కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో వెతుకులాటతో ఇబ్బందులు ఎదురయ్యేవి. జంబ్లింగ్ విధానంతో ఏ సెంటర్ కేటాయిస్తారో తెలియని పరిస్థితి. దీనికితోడు ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది. సాంకేతికత సాయంతో విద్యార్థుల హాల్ టిక్కెట్లపై పరీక్ష కేంద్రం లొకేషన్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ముద్రించడం ద్వారా పరీక్ష కేంద్రానికి చేరుకునేందుకు ఇబ్బందులు ఉండవని డీఈవో ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

రాజగోపుర శిఖర ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల క్షేత్ర పాలకుడు భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో నూతన రాజగోపుర శిఖర ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం గోపూజ, యాగశాల ప్రవేశం, దీక్షాధారణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, మూర్తి హోమం, మూల మంత్ర హోమాలు, ధ్వజారోహణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

శిఖర కలశాలకు పూజలు చేస్తున్న పండితులు

దేదీప్యం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక పోలి పాడ్యమి సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దన స్వామి ఆలయం ఎదుట ఉన్న చంద్ర పుష్కరిణిలో శుక్రవారం తెల్లవారుజామున మహిళలు దీపాలు వదిలి పూజలు చేశారు. ఆలయంలో స్వామివార్లను దర్శించుకున్నారు.

నాన్నా.. అమ్మ, చెల్లెళ్లను బాగా చూస్కో 8లో

ఆచూకీ లేకున్నా.. ఉపాధి..!

ఎన్ఆర్ఈజీఎస్‌లో 64 వేల మంది కార్డుల రద్దు

ఈనాడు డిజిటల్, భీమవరం, పెంటపాడు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో చోటు చేసుకుంటున్న అక్రమాలను సరిచేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూనే ఉన్నాయి. పని చేసే ప్రతి శ్రామికుడికి ఈకేవైసీ తప్పనిసరి చేయడంతో జిల్లాలోని అసలు చిట్టా బయటపడుతోంది. మృతులు, ఇతరత్రా 64 వేల మంది ఆచూకీ లేకపోవడంతో వారి కార్డులను రద్దు చేశారు. మరో 48 వేల మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది.

✦ భీమవరం గ్రామీణ ప్రాంతంలో మొత్తం రూ.10లక్షల విలువ చేసే పనులు జరగ్గా రూ.8లక్షలకు సరైన వివరాలు లేకపోవడంతో రికవరీ చేశారు. పోడూరు మండలంలో అక్రమాలు వెలుగు చూసినా సిబ్బంది పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ సభ్యులు గగ్గోలు పెట్టగా సుమారు రూ.4 లక్షలు రికవరీ చేశారు.

పెంటపాడులో ఉపాధి పనులు చేస్తున్న శ్రామికులు

వైకాపా సానుభూతిపరులకు..

నిరుపేదలకు ఏడాదిలో కనీసం వంద రోజులు పనులు చూపించడం ద్వారా ఆయా కుటుంబాలకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. దీనిలో కూడా కొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పార్టీ సానుభూతిపరులకు ఉపాధి హామీ కూలి చెల్లించారనే వాదనలు ఉన్నాయి. సామాజిక తనిఖీల్లోనూ అవి బయట పడకుండా కొంత మంది సిబ్బంది జాగ్రత్త పడ్డారు. ఇటీవల మెంటేపూడిలో చనిపోయిన వ్యక్తులు పనిచేసినట్లు హాజరు వేసి రూ.12వేలు చెల్లించినట్లు గుర్తించారు.

➠ కొంతమంది క్షేత్ర సహాయకులు శ్రామికులు హాజరు కాకపోయినా వచ్చినట్లు, పని జరగకపోయినా జరిగినట్లు రాసేసుకుని ప్రభుత్వ సొమ్ము జేబుల్లో నింపుకొంటున్నారు. ఆచంట, పెంటపాడు, పాలకోడేరు, గణపవరం తదితర మండలాల్లో సామాజిక తనిఖీల్లో రూ.78లక్షల వరకు పక్కదారి పట్టినట్లు గుర్తించి, రికవరీ చేస్తున్నారు. 20 మండలాల్లోనూ మూడేళ్లలో 110 మంది క్షేత్ర సహాయకులు సస్పెండ్ అయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

➠ క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నాం. వంద శాతం ఈకేవైసీ అయ్యేలా చూస్తాం. చేయించుకోని వారి జాబ్ కార్డులు తొలగిస్తామని డ్వామా పీడీ అప్పారావు తెలిపారు.

మొత్తం జాబ్‌కార్డులు	- 1,59,256
శ్రామికులు	- 2,54,005
ఆధార్ సీడింగ్	- 2,51,838
ఈకేవైసీ చేసింది	- 2,03,098
తొలగించింది	- 64,159

SRI VASAVI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI, New Delhi & Affiliated to Andhra University, Vizag)
Pedatadepalli, TADEPALLIGUDEM-534 101. W.G. Dist. (A.P.) INDIA
Ph.Nos.: 94913 52334, 94400 72334 Web: www.svips.ac.in

APEAPCET & APPGECET SPOT & CAT 'B' ADMNS. NOTIFICATION FOR B.PHARM. & M.PHARM. PROGRAMMES (2025-26)

A few leftover/dropout seats in **B.Pharm.** and **M.Pharm. (Pharmaceutics / Pharmaceutical Analysis)** are available for institutional spot admissions and also under Category 'B' Admissions of **APEAPCET / APPGECET-2025.**

Candidates who have not taken admission in where so far can attend for institutional Spot Admns./Category 'B' Admns. along with all original certificates and necessary fees on or before **24-11-2025.** Admissions will be made as per the rules and guidelines given by the Convenor, APEAPCET, APPGECET-2025 and APSCHE.

Ch.V.V.Subba Rao, B.Sc., Secretary & Correspondent

(c) eenadu

అక్రమం.. ఇలా చేస్తే.. సక్రమం

బీపీఎస్‌తో భవనాల క్రమబద్ధీకరణ

చింతలపూడి, న్యూస్‌టుడే: పట్టణాల్లో అనుమతుల్లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు వందల్లో ఉన్నాయి. మూడు నోటీసులిచ్చి వాటిని కూల్చే అధికారం పురపాలక సంఘాలకు ఉన్నా.. లాలూచీ వ్యవహారాలు, ముడుపులతో ఇప్పటివరకు ముసుగేస్తూ వచ్చారు. ఆ ముసుగు తొలగిపోయే సమయం వచ్చేసింది. భవనాల క్రమబద్ధీకరణ పథకం(బీపీఎస్)తో సక్రమం చేసుకుంటే నిశ్చింతగా ఉండవచ్చు.

వేలల్లో అక్రమ నిర్మాణాలు.. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి లాంటి పట్టణాల్లో వేలల్లో అక్రమంగా నిర్మించిన భవంతులున్నాయని పట్టణ ప్రణాళిక అధికారులు లెక్క తేల్చారు. అనుమతులు లేకుండా నిర్మించినవి కొన్ని ఉంటే.. ప్లాన్ ఒకలా తీసుకుని మరోలా నిర్మించినవి మరికొన్ని ఉన్నాయి. ఇవన్నీ బీపీఎస్ పరిధిలోకి వస్తాయి. బీపీఎస్‌ను సక్రమంగా అమలు చేస్తే ఒక్కో మున్సిపాలిటీకి స్థాయిని బట్టి రూ.2కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వర్తింపు ఇలా.. 1985 జనవరి ఒకటి నుంచి 2025 ఆగస్టు 31వ తేదీ మధ్య నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తిస్తుంది. అక్రమంగా నిర్మించిన భవనాలెన్ని ఉన్నాయో గుర్తించి నోటీసులు ఇవ్వాలని పురపాలక శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.

వీటికి వెసులుబాటు.. నిబంధనలకు లోబడి 60 గజాలలోపు నిర్మించుకున్న ఇళ్లకు బీపీఎస్ నుంచి వెసులుబాటు కల్పించారు. ★ భవంతుల క్రమబద్ధీకరణకు రిజిస్టర్ సేల్ డీడ్ నకలు, ఈసీ, మార్కెట్ విలువను ధ్రువీకరించే పత్రం, స్ట్రక్చర్ ఇంజినీర్ నుంచి భవన నాణ్యత పత్రం, ఎనగ్జర్-4 పత్రం అవసరం. దరఖాస్తు సమయంలో రుసుముగా రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుంది. ★ 1997 డిసెంబరు 12వ తేదీలోపు నిర్మాణాలకు 25 శాతం ఫీజు రుసుం తగ్గింపు ఉంటుంది. మురికివాడల్లో నిర్మాణాలకు 50 శాతం తగ్గింపు వర్తిస్తుంది.

సద్వినియోగం చేసుకోండి..

'బీపీఎస్‌ను పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత రుసుములు చెల్లించాల్సి ఉంటుంది' అని మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు తెలిపారు.

క్రీడల్లో ముమ్మందుకు..

పాఠశాలలకు 67 రకాల ఆట వస్తువులతో కిట్లు

మండవల్లి, న్యూస్‌టుడే

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపి వారిలో ప్రతిభను వెలికితీసేలా ప్రభుత్వం క్రీడా సామగ్రిని అందించనుంది. గత ప్రభుత్వ హయాంలో 'ఆడుదాం ఆంధ్ర' పేరిట రూ.కోట్లు ఖర్చు చేసినా ఒక్క పాఠశాలకు కనీసం క్రీడా సామగ్రిని అందించలేకపోయారు. మరోపక్క రెండేళ్లకు పైగా చాలా ఉన్నత పాఠశాలల్లో పీడీలు లేకపోవడంతో క్రీడా సాధనకు అవకాశం లేకుండాపోయింది. దీంతో ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్యాయం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ఉమ్మడి జిల్లాలో 121 పీడీ పోస్టులకు భర్తీ చేశారు. ప్రస్తుతం 67 రకాల క్రీడా సామగ్రితో కలిపి కిట్లను అందించనున్నారు.

పరికరాలు ఇవీ.. విలువిద్య, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బేస్ బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, రగ్బీ, సెపక్‌తక్రా, సాఫ్ట్‌బాల్, టెన్నికాయిట్, వాలీబాల్, నెట్‌బాల్ ఫెన్సింగ్ లాంటివి మొత్తం 67 క్రీడల సామగ్రి ఈ కిట్‌లో ఉన్నాయి. వీటిలో ఆయా విద్యార్థుల అభిరుచి ప్రకారం క్రీడలను ఎంపిక చేసుకోవడం రాణించేందుకు అవకాశం ఏర్పడనుంది.

కైకలూరులో టెన్నిస్ ఆడుతున్న విద్యార్థులు

జిల్లాలో పాఠశాలలు ఇలా..

యూపీ పాఠశాలలు:	79
ఉన్నత:	254
హైస్కూల్:	37
6-10 తరగతి విద్యార్థులు:	71799

నేరుగా క్లస్టర్ పాఠశాలలకు.. ప్రభుత్వం అందించే కిట్లు నేరుగా రాష్ట్ర కార్యాలయం నుంచి జిల్లాలోని 111 క్లస్టర్ పాఠశాలలకు అందిస్తారు. అక్కడ నుంచి క్లస్టర్ పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత, ఇంటర్మీడియట్ తరగతులున్న సీనియర్ సెకండరీ పాఠశాలకు అందించనున్నారు. క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు, స్కూల్‌గేమ్స్ జిల్లా ఛైర్మన్, కార్యదర్శి పర్యవేక్షణలో ఇది జరుగుతుంది.

త్వరలో పంపిణీ

క్లస్టర్ పాఠశాలలకు నాణ్యమైన క్రీడా పరికరాలను ప్రభుత్వం త్వరలో అందించనున్నారు. ఆయా క్లస్టర్‌లోని పాఠశాలల సంఖ్యను బట్టి వీటిని నేరుగా అందిస్తారు. క్రీడలను ప్రోత్సహించేందుకు అందిస్తున్న ఈ కిట్లను విద్యార్థులు, ఆడించే ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి.

- కుర్రెళ్ల పంకజ్ కుమార్, ఏపీడీ, ఏలూరు

నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పథకం ద్వారా వాహనాల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.ముక్కంటి తెలిపారు. జిల్లాకు మొత్తం 4 నాలుగు వాహనాలు మంజూరు కాగా, అయిదుగురు బృందంగా ఏర్పడిన వారికి వాహనం మంజూరు చేస్తామన్నారు. ఔత్సాహికులు దరఖాస్తుతోపాటు రేషన్, ఆధార్, కుల, సఫాయి కర్మచారి ధ్రువపత్రాలు జత చేసి.. ఈ నెల 27 లోపు ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

13న జాతీయ లోక్‌అదాలత్

మాట్లాడుతున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి లక్ష్మీనారాయణ, పాల్గొన్న న్యాయమూర్తులు

భీమవరం పట్టణం, ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరంలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబరు 13న నిర్వహిస్తామని న్యాయమూర్తి బి.లక్ష్మీనారాయణ తెలిపారు. భారత రాజ్యాంగం గొప్పతనం భావి భారత పౌరులైన విద్యార్థులు తెలుసుకునేందుకు ఈ నెల 26న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. భీమవరంలోని న్యాయస్థాన సముదాయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం-సామాజిక బాధ్యత అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని చెప్పారు. సమావేశంలో సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు, ఒకటో అదనపు సివిల్ జడ్జి పి.హనీష, రెండో అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్.జ్యోతి పాల్గొన్నారు.

పవన్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ద్వారకాతిరుమల, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో ఈ నెల 24న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్, జేసీ అభిషేక్ గౌడ, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికార యంత్రాంగంతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. మ్యాజిక్ డ్రెయిన్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణం, యజ్ఞశాల, హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖలు, దేవాలయ అధికారులతో అక్కడే సమావేశం నిర్వహించారు. బారికేడ్లు, ఐరన్ మెష్‌లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి రావడం పెద్ద చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగుతారని, ఐఎస్ జగన్నాథపురంలో మ్యాజిక్ డ్రెయిన్, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని చెప్పారు. కార్యక్రమాలను ప్రజలు తిలకించేందుకు కొండ దిగువన ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పవన్ కల్యాణ్ పర్యటన సజావుగా సాగేలా పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ అధికారులకు సూచించారు. సివిల్, ఏఆర్, ట్రాఫిక్ విభాగాలు డ్రోన్ కెమెరా సిబ్బందితో నిఘా కట్టుదిట్టంగా ఉండాలని ఆదేశించారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ వెట్రి సెల్వి, ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఇతర అధికారులు

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని డీన్ (ఏపీ నిట్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్) వి.సందీప్ తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రంథాలయ ఛైర్మన్, ఆచార్యులు కార్తికేయ శర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో మేధోశక్తి పెరుగుతుందని, విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయాన్ని గ్రంథాలయానికి కేటాయించాలని సూచించారు. డీన్ అకడమిక్ ఎన్.జయరాం, డీన్(విద్యార్థుల జీవన ప్రగతి, పూర్వ విద్యార్థులు, అంతర్జాతీయ సంబంధాలు) వీరేశ్‌కుమార్ మాట్లాడుతూ గ్రంథ పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన లభిస్తుందని తెలిపారు. అనంతరం బుక్ రివ్యూ కాంపిటీషన్, బుక్ ట్రెజర్ హంట్, పోస్టర్ ప్రజంటేషన్ ఆన్ లైబ్రరీ టీం వంటి పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు హార్ష్ మిశ్రా, సౌరబ్ సింగ్, యశ్విని రెడ్డి, శ్రీకరి, దీక్షిత, మన్మథలకు బహుమతులు, జ్ఞాపికలతో పాటు ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సహాయ లైబ్రేరియన్ కమల మహంతి, సూపరింటెండెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపిక, ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఏపీనిట్ డీన్‌లు, అధ్యాపకులు

APSRTC పల్లె వెలుగు

టెండరు ప్రకటన

విజయవాడ జోన్-2 పరిధిలో గల 7 జిల్లాలలోని 27 ఖాళీ స్థలములు 15 సంవత్సరాల కాల వ్యవధిలో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలువబడినవి. (1) Schedule Download : Start Date & Time : 22.11.2025, 10:30 hrs, End Date & Time : 08.12.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 09.12.2025, 10:30 hrs to 14:00 hrs, & Tenders Opening Time (Off-line): 15:00 hrs, at Executive Director's Office, Vijayawada, (3) ప్రీ బిడ్ మీటింగ్ తేది. 27-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం నందు, తేది.28-11-2025న ఉ॥10.30 గం॥లకు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయం, ఏలూరు నందు మరియు తేది.29-11-2025న ఉ॥10.30 గం॥లకు మెయిన్ కాన్ఫరెన్స్ హాలు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు నిర్వహించబడును. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(10)/OS-15 Zone- II/2025-26, తేది:20.11.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్-II, విజయవాడ.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

దిగువ వారికి

ఋణగ్రహీత / హామీదారుల వివరములు:

1) యావనమంద వెంకట రమాదేవి, భర్త: లక్ష్మీ భాస్కరరాజు, కోకోనట్ బిజినెస్, డి.నెం. 3-215, దుర్గమ్మ టెంపుల్ దగ్గర, గుడిమూల ఖండ్రిక-533251, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) యావనమంద లక్ష్మీ భాస్కరరాజు, తండ్రి: వెంకటరాజు, కోకోనట్ బిజినెస్, డి.నెం. 3-215, దుర్గమ్మ టెంపుల్ దగ్గర, గుడిమూల ఖండ్రిక-533251, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) కలిదిండి వెంకట రామరాజు, తండ్రి: సూర్యనారాయణ రాజు, కోకోనట్ బిజినెస్, డి.నెం. 5-76, రాజుల రామాలయం దగ్గర, శృంగవృక్షం-534243, పాలకొండేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

[illegible]

Ref : Loan Agreement No.RAZOLTF1903210003

[illegible]

షెడ్యూల్ ఆస్తి వివరములు

RAZOLTF1903210003 [illegible]

[illegible]

తేది: 18.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కాకినాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అయ్యప్పలూ.. వైద్యం అత్యవసరమైతే..!

శబరిమల వెళ్లే భక్తులకు సూచనలు

చాట్రాయి, న్యూస్‌టుడే: దీక్షలో ఉన్న స్వాములు అత్యధిక శాతం రైళ్లలోనే శబరిమల వెళ్తుంటారు. నవంబరు 16న కేరళలో అయ్యప్ప ఆలయంలో స్వామి దర్శనం మొదలైంది. దీక్షల్లో హడావుడిగా వెళ్లే స్వాములకు ఏదైనా అనారోగ్యం తలెత్తినా.. అత్యవసర వైద్యం అవసరమైనా వెంటనే అందేలా 'రైల్వే' టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఆ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇస్తే తర్వాత స్టేషన్‌లో రైల్వే వైద్యులు అప్రమత్తమై వైద్య సేవలందిస్తారు.



ప్రయాణంలో ఇలా..

★ అస్వస్థతకు గురైతే సహచర ప్రయాణికులు, కుటుంబ సభ్యులు సహకారంతో ఆ బోగీ నుంచే ప్రాథమిక వైద్యం పొందవచ్చు. ★ చరవాణిలో 139 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోను చేసి సమాచారం ఇస్తే వైద్య సాయం పొందవచ్చు. ★ టికెట్ కలెక్టర్, ఆర్పీఎఫ్, రైల్వే సిబ్బందికి తెలియ చేసినా వారి ద్వారా వెంటనే రైల్వే ఆసుపత్రి సిబ్బంది స్పందిస్తారు. ★ తక్షణం ప్రథమ చికిత్స పెట్టె ద్వారా వైద్య సేవలందించి అవసరమైన మందులతో చికిత్స అందిస్తారు.

జ్వరాలు.. జలుబుపై అప్రమత్తంగా ఉండాలి..

వైరస్‌లపై సామాజిక మాధ్యమాల్లో వస్తోన్న ప్రచారాల నేపథ్యంలో దీక్షలో శబరి వెళ్లే స్వాముల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి. చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి విజయ లక్ష్మి పలు సూచనలు చేశారు. జ్వరం, తలనొప్పి, జలుబు వాతావరణ మార్పులతో వస్తుంటాయన్నారు. వీటి నివారణకు అవసరమైన మందులను తమ వెంట తీసుకు వెళ్లడం ఉత్తమమని, గ్యాస్, మధుమేహం, రక్తపోటు మందులు వాడే వ్యక్తులు వాటిని వెంట తీసుకెళ్లాలన్నారు. మాస్క్ ధరించి ప్రయాణం చేస్తూ.. వెచ్చని నీటిని తాగాలన్నారు. సామూహిక స్నానాల విషయంలో అప్రమత్తతంగా ఉండాలన్నారు.

రాములోరికి వెండి హారతులు

ఈవో దామోదర్‌రావుకు వెండి హారతులు అందిస్తున్న దాతలు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పూజల్లో ఉపయోగించేందుకు వేర్వేరు ప్రాంతాలకు చెందిన దాతలు వెండి హారతులను శుక్రవారం ఈవో దామోదర్‌రావుకు అందించారు. భీమవరానికి చెందిన నాగవెంకట సుబ్బా సురేశ్‌వర్మ 790 గ్రాముల కుంభ హారతి సమర్పించారు. వైజాగ్‌కు చెందిన సాయి అఖిల్ ఒక కిలో 470 గ్రాముల ద్వాదశ హారతిని ఇచ్చారు. తాడేపల్లిగూడేనికి చెందిన పృథ్వీరాజు ఒక కిలో 15 గ్రాముల ద్వయ హారతిని అందించారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దాతలు సమర్పించిన మూడు రకాల వెండి హారతుల విలువ రూ.4.5 లక్షలు. దాతలు ప్రధాన ఆలయంలోని ధ్రువమూర్తులతో పాటు అనుబంధంగా ఉన్న ఆంజనేయుణ్ని లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించుకుని వైదిక పెద్దల ఆశీర్వచనం అందుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

24లోగా స్మార్ట్ రైస్‌కార్డులు తీసుకోవాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఆగస్టులో ప్రభుత్వం జిల్లాకు 5,51,332 స్మార్ట్ రైస్ కార్డులు మంజూరు చేసిందని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వాటిలో ఇప్పటి వరకు 5,21,395 కార్డులు పంపిణీ చేశామని, ఇంకా 29,937 తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఉన్నాయన్నారు. లబ్ధిదారులు ఈ నెల 24 సాయంత్రంలోపు వాటిని తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వానికి అప్పగిస్తామని చెప్పారు.

ఆర్టీసీలో నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్

పెట్రోలు బంకు నిధుల స్వాహాపై చర్యలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో నలుగురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. ఏలూరు గ్యారేజీ ఆవరణలోని పెట్రోలు బంకులో నిధులను కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు పలు దఫాలుగా విచారణ చేపట్టి.. ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదిక అందజేశారు. దాని ఆధారంగా నలుగురు ఉద్యోగులను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు డీపీటీవో షేక్ షబ్బం తెలిపారు. అసిస్టెంట్ డిపో క్లర్క్(ఏడీసీ) బాలరాజు, సీనియర్ సహాయకులు (ఫైనాన్స్) ఎంఎస్ రావు, సుందరరావు, అసిస్టెంట్ ఇంజినీరు (మెకానికల్) ప్రేమ్‌కుమార్‌లను సస్పెండ్ చేసినట్లు ఆమె వెల్లడించారు.

మిగతా వారి సంగతేమిటి?

పెట్రోలు బంకు వ్యాపారానికి సంబంధించి సుమారు రూ.80 లక్షలపైగా సొమ్ము పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. విజిలెన్స్ అధికారుల విచారణలో దాదాపు 14 మంది ప్రమేయం ఉందంటూ ప్రచారం సాగింది. కానీ నలుగురిని మాత్రమే సస్పెండ్ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. మిగతా వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని డీపీటీవో వద్ద ప్రస్తావించగా.. విచారణ ఇంకా పూర్తికాలేదని, తదుపరి నివేదిక ఆధారంగా చర్యలుంటాయని వెల్లడించారు.

నాన్నా.. అమ్మ, చెల్లెళ్లను బాగా చూస్కో

కావ్య బలవన్మరణంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని పొడపాటి కావ్య (15) ఆత్మహత్యకు సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్ విద్యార్థులు, ఉపాధ్యాయులతోపాటు అదే పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న కావ్య సోదరి వద్ద నుంచి వివరాలు సేకరించారు. తరగతి గదిలో ఉన్న సీసీ కెమెరాలో కావ్య ఆత్మహత్యకు పాల్పడగా నమోదైన దృశ్యాలను పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లు తరగతి గదితోపాటు, పాఠశాల ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలోనే కావ్య పుస్తకాల సంచిలో ఆత్మహత్య లేఖను పోలీసులు గుర్తించారు.

విద్యార్థినుల బ్యాగులు తనిఖీ చేస్తున్న పోలీసులు

అందులో 'నాన్నా.. క్షమించు, అమ్మను బాగా చూసుకో..చెల్లెళ్లు బంగారం..బాగా చదివించు.. టీచర్లు బంగారం..ఎవరినీ ఏమీ అనొద్దు..ఉంటా మరీ..' అని కావ్య రాసినట్లు తెలిసింది.

తన తల్లి ఉషారాణి డయాలసిస్ రోగి కావడంతో ఆరోగ్యం సరిగా ఉండదని.. దీంతో తాను చదువుపై సరిగా దృష్టి సారించలేకపోతున్నానని.. తోటి విద్యార్థులతో పలుమార్లు కావ్య చెప్పినట్లు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు చెబుతున్నారు. మరోవైపు తల్లి అనారోగ్యం కారణంగానే మనస్తాపానికి గురై కావ్య ఆత్మహత్యకు పాల్పడిందా..? లేక మరేదైనా కారణముందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే తన కుమార్తె కావ్య మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, పాఠశాల సిబ్బంది ఏదో దాస్తున్నారని, సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కావ్య తండ్రి గంగాధరరావు జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేశారు.

క్యాన్సర్‌ను గుర్తిస్తే ముందే వైద్యం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే సరైన వైద్యం అందించవచ్చని డీఎంహెచ్‌వో జి.గీతాబాయి అన్నారు. భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్‌సీడీ 4.0లో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని, క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. క్యాన్సర్ గురించి. . తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని సూచించారు. వైద్యులు అబ్దుల్ హమీద్, శివరంజని, ప్రవీణ్, కె.ఎం.ఆర్ కిశోర్, సుభాష్, భారతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గీతాబాయి, పాల్గొన్న అధికారులు

రెడ్డియ్యా.. మీసం అదిరిందయ్య

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం అచ్చియ్యపాలేనికి చెందిన బొందల రెడ్డియ్య అనే పొగాకు రైతు తన పొడవాటి మీసాలతో అబ్బురపరుస్తున్నారు. 1982 నుంచి హాబీగా మీసాలను పెంచుతూ మీసాల రెడ్డియ్యగా గుర్తింపు తెచ్చుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, పలువురు ప్రముఖులు ప్రశంసించడం మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. గతంలో మూడడుగుల పొడవు ఉండే మీసాలు.. ఊడిపోతూ ఇప్పుడు సుమారు రెండున్నర అడుగులకు తగ్గాయన్నారు.

ప్రత్యేకాధికారుల పాలన పొడిగింపు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో కొన్నేళ్లుగా ఎన్నికలు జరగని పట్టణాల్లో ప్రత్యేకాధికారుల పాలనను మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, తణుకులో నవంబరు 6 నుంచి వచ్చే ఏడాది మే 5 వరకు పొడిగించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతలుగా విశాఖపట్నం, అనంతపురం జిల్లా జట్లు నిలిచాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడ్డాయి. విశాఖపట్నం జట్టు 2 - 0 తేడాతో ఘన విజయం సాధించి విజేతగా నిలిచింది. చిత్తూరు జట్టు రన్నర్స్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. బాలికల విభాగంలో అనంతపురం జట్టు కడప జట్టుపై 2 - 0 గోల్స్‌తో విజయం సాధించి విన్నర్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. రన్నర్స్‌గా కడప జట్టు నిలిచింది. బాల బాలికల విభాగంలో మూడో స్థానంలో పశ్చిమగోదావరి జట్లు నిలిచాయి. విజేతలకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈవో లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు.

మూడో స్థానంలో పశ్చిమగోదావరి బాలికల జట్టు

జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణం 31వ వార్డులో కలుపు నివారణ మందు తాగి మహిళ మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లో ఉంటున్న బి.అపర్ణ (36) మూడు రోజుల కిందట భీమవరంలోని తన తండ్రి సత్యనారాయణ దగ్గరకు వచ్చారు. మానసిక వేదనతో జీవితంపై విరక్తి చెందిన ఆమె గురువారం సాయంత్రం స్నానాల గదిలోకి వెళ్లి కలుపు మందు తాగారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు గమనించి సత్యనారాయణకు చెప్పగా.. ఆమెను చికిత్స కోసం భీమవరంలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం విజయవాడలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఎన్.భూషణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AGRI BUSINESS

ప.గో. జిల్లా భీమవరానికి 12 కి.మి. దూరంలో 10 1/2 చెరువు, 6 ఎకరములు వరిభూమి విడివిడిగా అమ్మకం. Cont: 92477 76006.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 7095718191.

JOBS

Wanted Marketing Executive: Male 15-20K, Store Manager: M/F 10-15K, Sales Persons M/F 8-10K. Resume Send Whatsapp: 95050 66887.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లో పర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 - 29000. వ: 18-35. ✆: 7730958410.

లక్ష్మీ మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

హిందుస్థాన్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ ఏలూరు నందు పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్(Male) కావలెను. జీ:15k+Incentive. ✆ 95021 07544.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.45 పైII
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం
●భీమవరం ●ఉండి

ఉత్తమ ఫలితాలకు కృషి చేయండి

పెదకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల చదువు, క్రీడల్లో సత్ఫలితాలు సాధించేలా కృషి చేయాలని డీఈవో నారాయణ సూచించారు. శుక్రవారం పెదకాపవరం ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ, బోధన తీరుపై విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఎంఈవో-2 సీతారామయ్య, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఉన్నారు.

విద్యార్థితో మాట్లాడుతున్న డీఈవో నారాయణ

సత్యసాయి మార్గం మహోన్నతం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సత్యసాయి చూపిన మార్గం మహోన్నతమైందని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకటసత్యనారాయణ అన్నారు. ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం సత్యసాయి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆనంద ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సత్యసాయి, స్వామి జ్ఞానానంద జయంతి వేడుక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సత్యసాయిబాబా చిత్రపటానికి హారతి ఇచ్చి జ్ఞానానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ మాజీ అధ్యక్షుడు కె.సత్యనారాయణరాజు ఉన్నారు.

బాబా చిత్రపటానికి హారతి ఇస్తున్న సత్యనారాయణ, నిర్వాహకులు

ప్రభుత్వం దృష్టికి రజకుల సమస్యలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రజకుల ఐక్యతను చాటేలా ఏటా వన మహోత్సవం నిర్వహించడం అభినందనీయమని రజక కార్పొరేషన్ సభ్యుడు ఉప్పులూరి చంద్రశేఖర్ అన్నారు. వేండ్రం చెరువు కమిటీ, ఆదిలక్ష్మి రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధనను సంఘ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కార్పొరేషన్ సభ్యుడు చంద్రశేఖర్, సంఘ ప్రతినిధులకు సత్కారం

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: కొణితివాడ ఉపకేంద్రానికి భీమవరం 132 కేవీ కేంద్రం నుంచి కొత్త లైను ఏర్పాటు చేయనుండటంతో శనివారం కొణితివాడ, పాలమూరు ఇండస్ట్రియల్ ఫీడర్‌లతో పాటు కొణితివాడ, నేలపోగుల, ఉత్తరవాహిని గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: జక్కరం ఉప కేంద్రం పరిధిలో 11 కేవీ నూతన లైన్ల ఏర్పాటు, వార్షిక మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎల్.ఎన్.పురం, గాంధీనగరం, జక్కరం, బొండాడ, బొండాడపేట, వాండ్రం గ్రామాలు, సీసలి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సరఫరా ఉండదని ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

చినకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: చినకాపవరం ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెదకాపవరం, చినకాపవరం, గుమ్ములూరు, తరటావ, ఆరేడు, క్రొవ్విడి, పాములపర్రులలో సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

చెత్త నుంచి సంపద సృష్టించండి

కలిసిపూడి (ఉండి), న్యూస్‌టుడే: పల్లెల్లో సేకరిస్తున్న చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారు చేయాలని డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి ఆదేశించారు. కలిసిపూడిలో స్వచ్ఛ గ్రామం.. హరిత గ్రామం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచి కేశవయ్య జానక శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు డి.రామలింగేశ్వరరావు, గ్రామాభివృద్ధి అధికారి వి.అప్పారావు మాట్లాడుతూ అన్ని గ్రామాల నుంచి వచ్చిన గ్రామాభివృద్ధి అధికారులు, సీఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులతో బృందాలుగా ఏర్పాటు చేసి తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు.

మాట్లాడుతున్న డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి

స్టిక్ పడితే గెలుపే
హాకీలో రాణిస్తున్న విద్యార్థులు

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: రెండుసార్లు జిల్లా స్థాయి స్పోర్ట్స్ అఫ్ ఎక్సలెన్సీ అవార్డులు సొంతం చేసుకున్న శృంగవృక్షం ఉన్నత పాఠశాల చిన్నారులు మూడోసారి అవార్డును కైవసం చేసుకుని హ్యాట్రిక్ కొట్టాలని జోరుతో ఉన్నారు. ఇటీవల హాకీ, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, నెట్‌బాల్, ఖోఖోలో 23 మంది విజేతలుగా నిలిచి ఈ నెల 23 నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్కడ సత్తా చాటేందుకు కఠోర సాధన చేస్తున్నారు. ముఖ్యంగా హాకీ అండర్-14, 17 విభాగాల్లో 17 మంది బాల బాలికలు ఉమ్మడి జిల్లా బాలుర, బాలికల జట్ల తరఫున చిత్తూరు జిల్లా చంద్రగిరిలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు 'న్యూస్‌టుడే'తో ముచ్చటించారు.

గతంలో హాకీలో అండర్-14 విభాగంలో మదనపల్లి, నక్కపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడాను. రెండు సార్లు ఆడిన అనుభవంతో పాటు పీడీల సలహాలు, సూచనలతో మరింతగా సాధన చేస్తున్నా. ఈ సారి కూడా జట్టును విజయపథంలో నడిపిస్తా. - జి.నేహాల్‌బంగారు, బాబు, 9వ తరగతి

తొలిసారి జిల్లా జట్టు తరఫున రాష్ట్రస్థాయి హాకీ అండర్-14 పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. అక్కడ రాణించాలనే పట్టుదలతో పీడీల సూచనలతో మెలకువలు నేర్చుకుంటున్నా. జిల్లా జట్టును విజేతగా నిలుపుతా. - కె.జెస్సిక, 8వ తరగతి

గతేడాది అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన హాకీ అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడా. మా పీడీ సూచనలు, సలహాలు పాటించి జిల్లాను మూడో స్థానంలో నిలబెట్టా. చంద్రగిరిలో సత్తా చాటేందుకు మరిన్ని మెలకువలు నేర్చుకుంటున్నా. జట్టును ప్రథమ స్థానంలో నిలుపుతా. - సీహెచ్ శ్యామ్‌గణేష్, 9వ తరగతి

హాకీపై ఉన్న మక్కువతో పాఠశాలలో చేరిన నాటి నుంచి సాధన మొదలు పెట్టా. మండల, జోనల్ స్థాయిలో ప్రతిభ చాటడంతో జిల్లా జట్టుకు ఎంపికయ్యా. విజయమే లక్ష్యంగా నిత్యం కష్టపడుతున్నా. అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటతా. - యు.అని, 6వ తరగతి

గతేడాది హాకీ అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడి జిల్లా జట్టును విజయపథంలో నడిపించా. ఇప్పుడు అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయికి హాకీ, బేస్‌బాల్‌కు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రెండింట్లో విజయం సాధించేందుకు నిత్యం సాధన చేస్తున్నా. - ఏ.విఘ్నేష్, 10వ తరగతి

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? రెస్ట్‌హౌస్ రోడ్డు కూడళ్లలో చెత్త వేస్తున్నారు. దాన్ని వెంటనే తీయించాలి. - రాము, స్థానికుడు
✔ చెత్తను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాను. - ఎ.రాంబాబు, సహాయ కమిషనర్
? ఆరో వార్డు బొక్కావారిపాలెంలో కుళాయి నీరు రావడం లేదు. ట్యాంకరు ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. - పవన్, విద్యార్థి
✔ వెంటనే పరిశీలించి కుళాయి నీరు వచ్చేలా చూస్తాను. - పి.త్రినాథరావు, ఎం.ఇ

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే
? కొమరాడ పంట కాలువలో చెత్త పేరుకుపోయి అధ్వానంగా ఉంది. దానిని తొలగించాలి. - సత్యనారాయణ
✔ చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - ప్రసాదరాజు, ఇరిగేషన్ ఏఈ

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? పాలకోడేరు చినపేటలో చర్చి వద్ద డ్రెయిన్‌లో చెత్త, వ్యర్థాలు తొలగించడం లేదు. దీంతో మురుగంతా నిలిచిపోతోంది. - చంద్రావతి, చినపేట
? చెత్త, వ్యర్థాలను తొలగిస్తాం. - బి.గోపి, పంచాయతీ కార్యదర్శి

స్పందనకు వందనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: బలుసుమూడిలో చెత్త గుట్టలను, శ్రీరామపురం నుంచి బలుసుమూడి వైపు ఉన్న ప్రధాన డ్రెయిన్‌లోని చెత్త, వ్యర్థాలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు పర్యవేక్షణలో తొలగించారు. సమస్యపై ఇటీవల వార్త వచ్చింది.

★ భీమవరం పురపాలక సంఘం కార్యాలయం పక్కన వేసిన చెత్తను కమిషనర్ రామచంద్రారెడ్డి శుక్రవారం పరిశీలించారు. 'ఇదేనా స్వచ్ఛత' శీర్షికన ఈనాడులో శుక్రవారం వార్త ప్రచురితం కాగా స్పందించి వెంటనే శుభ్రం చేయించారు.

ఉండి, న్యూస్‌టుడే: ఉండి ప్రధాన పంట కాలువ గట్ల దుస్థితిపై మేమున్నాం.. మీకు తోడుగాలో శుక్రవారం ప్రచురితమైన వార్తకు జల వనరుల శాఖ ఏఈ ఫణిశంకర్ స్పందించారు. ఉండి నుంచి ఎన్నార్పీఅగ్రహారం వరకు ప్రధాన పంట కాలువ వెంబడి ఇరువైపులా బలహీనపడిన గట్లను గుర్తించారు. వేసవిలో వీటి సంరక్షణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నామని చెప్పారు.

ప్రతి శుక్రవారం అర్జీల స్వీకరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం అర్జీలను స్వీకరిస్తానని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఆయన కార్యాలయంలో శుక్రవారం వినతులు తీసుకున్నారు. భీమవరం నుంచి యనమదుర్రు మీదుగా కాళీపట్నం వెళ్లే మార్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని యనమదుర్రుకు చెందిన ఎం.రాంబాబు కోరారు. వీరవాసరం మండలం బొబ్బనపల్లిలో ఫిల్టర్‌బెడ్లు పాడైపోయాయని ఎం.జగన్మోహన్, మల్లుల చింతన్న, తోలేరు పంచాయతీ పరిధిలో 40 ఏళ్ల క్రితం నాటి విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్ కోరారు. పట్టణంలోని 26వ వార్డులో తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలని వి.రామయ్య అర్జీ ఇవ్వగా వీరవాసరంలోని మార్కెట్‌లో షెడ్డులను నిర్మించి పంచాయతీకి ఆదాయం, వ్యాపారులకు సౌకర్యం కల్పించేలా చూడాలని నక్కెళ్ల శివరామకృష్ణ విన్నవించారు.

వినతిపత్రం తీసుకుంటున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ఓ దారి చూపారు

ఉండి, న్యూస్‌టుడే: ఏడు దశాబ్దాల నుంచి ఉండిలో నెలకొన్న ప్రధాన సమస్యకు ఎట్టకేలకు విముక్తి లభించింది. కాపులపేటలో గతంలో బహిరంగ మల మూత్ర విసర్జన కోసం కేటాయించిన స్థలాన్ని నిరుపయోగంగా వదిలేశారు. ఆ ప్రాంతం ముళ్ల కంచెలు, చెత్తాచెదారంతో నిండిపోయింది. ఇక్కడ సామాజిక భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదన రెండు దశాబ్దాల కిందట నుంచి ఉంది. ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణరాజు ఆదేశాలతో 100 మీటర్ల పరిధిలోని కాపులపేట-సీతారాంపేట మధ్య నూతన మార్గం ఏర్పాటుకు పంచాయతీ పాలకవర్గం ముందుకొచ్చింది. సర్పంచి కమతం సౌజన్య, తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ తదితరులు పొక్లెయిన్‌తో ముళ్ల కంచెల తొలగింపు తర్వాత నూతన మార్గం ఏర్పాటుకు చదును చేయించారు. కాపులపేట మలుపులో సీసీ డ్రెయిన్‌పై భారీ వాహనాల రాకపోకలు వీలుగా కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు.

కల్వర్టు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

విజేతలతో ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన అండర్ 17, 19 బాలబాలికల రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో తోలేరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గెడ్డం కిశోర్‌కుమార్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పూడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేక సంతోష్, వీరవల్లి లావణ్యలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ 17 బాలబాలికల నెట్‌బాల్ పోటీల్లో వాసంశెట్టి ఇందూజ, వీరవల్లి లావణ్య, జక్కంశెట్టి భవ్యశ్రీ ప్రథమం, కడలి దుర్గాగణేష్, మేక సంతోష్ ద్వితీయ స్థానం పొందారన్నారు. ఏలూరులో జరిగిన అండర్ 19 నెట్‌బాల్ బాలికల విభాగంలో గోల్ అటాకర్‌గా వేంద్ర రమ్యశ్రీ ద్వితీయ స్థానం పొందినట్లు చెప్పారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని సర్పంచి వేంద్ర లీలావెంకటకృష్ణ, ఉప సర్పంచి భోగిరెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

సెలవు రోజుల్లో మినహాయించాలి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వం ప్రకటించిన 100 రోజుల కార్యాచరణను సెలవు రోజుల్లో మినహాయించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు చలం, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు కోరారు.

రూ.10 లక్షలతో రోడ్డు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం పారిశుద్ధ్య కార్మికుల కాలనీలో ఎట్టకేలకు రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. సర్పంచి చికిలే మంగతాయారు ఇటీవల ఈ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం ఆమె పనులను ప్రారంభించారు.

సచివాలయాలకు ప్రత్యేక అధికారులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సచివాలయాల్లో సర్వేలు, ఇతర సేవల పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా భీమవరంలోని 40 సచివాలయాలకు పర్యవేక్షణ అధికారిగా సహాయ కమిషనర్ ఎ.రాంబాబుకు తాత్కాలికంగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.

దరఖాస్తు గడువు పెంచాలని వినతి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే మూడు చక్రాల పెట్రోల్ వాహనాలకు దరఖాస్తుల స్వీకరణ గడువును డిసెంబరు నెలాఖరుకు పెంచాలని వికలాంగుల సంక్షేమ సంఘం విసాన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అల్లాడి నటరాజు కోరారు. సదరం ధ్రువపత్రాలు, ఆదాయ, కుల, డ్రైవింగ్ లైసెన్సు పత్రాలను జత చేసేందుకు సమయం పడుతున్నందున గడువు ఇవ్వాలన్నారు.

రేపు పాలకొల్లులో సదస్సు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈ నెల 23న పాలకొల్లులో సదస్సు నిర్వహిస్తున్నట్లు మెడికల్ కళాశాలల జిల్లా పరిరక్షణ కమిటీ నాయకులు యర్రా అజయ్‌కుమార్, టి.ప్రసాద్, కె.క్రాంతిబాబు తెలిపారు. తొలుత రాష్ట్ర పరిరక్షణ బృందం పాలకొల్లు మెడికల్ కళాశాలను సందర్శిస్తుందని పేర్కొన్నారు.

ఇది వీరవాసరం పీర్లకోడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు. 2024 వేసవిలో ఈ చెరువులో వ్యర్థాలు పేరుకుపోవడంతో రూ.2.50 లక్షలు పెట్టి తొలగించారు. 2025 వేసవి నాటికి మళ్లీ పేరుకుపోయాయి. అవి కుళ్లి ప్రజలకు సరఫరా చేసే నీరు దుర్వాసన రావడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటి వరకు వాటిని తొలగించలేదు.

గతేడాది వేసవికి ముందు భీమవరం గ్రామీణ మండలం గూట్లపాడు, గొల్లవానితిప్ప, పెదగరువు, కొత్తపూసలమూరు తదితర గ్రామాల్లో తాగునీటి చెరువుల నిర్వహణ సరిగా లేకపోవడంతో వేసవిలో ఆయా గ్రామాల ప్రజలకు శుభ్రమైన నీరు అందలేదు.

అప్రమత్తం కాకుంటే.. అనారోగ్యమే
అధ్వానంగా తాగునీటి చెరువులు

వీరవాసరం, న్యూస్‌టుడే : పల్లెల్లో చెరువుల నిర్వహణ దయనీయంగా ఉంది. తాగునీరు స్వచ్ఛంగా లేదని ప్రజలు ప్రశ్నించినప్పుడు మాత్రమే అధికారులు, పాలకులు దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు. మండల కేంద్రం వీరవాసరంలోని పీర్లకోడు, ఎల్లమ్మ తాగునీటి చెరువుల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇదే మండలంలోని బాలేపల్లి, మత్స్యపురి, బొబ్బనపల్లి, పెర్కిపాలెంలో మరింత శుభ్రం చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఆయా చెరువుల్లో అక్కడక్కడా నాచు, వ్యర్థాలు కనిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేయకుంటే వేసవి నాటికి సమస్య తీవ్రమయ్యే అవకాశం ఉందని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ముందస్తు సూచనలు చేశారు.

పూడిపోయిన వీరవాసరం తూర్పు తాగునీటి చెరువు అవుట్‌లెట్ బోదె

మండలాలు: వీరవాసరం, భీమవరం
పంచాయతీలు: 48
జనాభా: 1.25 లక్షలు
చెరువులు: 47

ఇవీ సమస్యలు.. చెరువు గట్ల వెంబడి ఆక్రమణలు, ఇన్‌లెట్, అవుట్‌లెట్ బోదెలు అధ్వానంగా ఉండటం, పంట కాలువల్లోకి ఆక్వా చెరువుల వ్యర్థాలను విడిచిపెట్టడం పెద్ద సమస్యగా మారింది. పంట కాలువలో కలుస్తున్న ఆక్వా మురుగు నీటిని చెరువులకు మళ్లించడంతో కొన్ని రోజులకే పసరెక్కుతుంది.

ముందస్తు సూచనలు చేశా.. వీరవాసరం పీర్లకోడు, ఎల్లమ్మ చెరువుల్లో వ్యర్థాల తొలగింపు పనులు పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించాం. వీటితో పాటు భీమవరం గ్రామీణ మండలంలోని చెరువుల నిర్వహణ పనులు పూర్తి చేయించాలని ఆయా గ్రామాల కార్యదర్శులకు తెలిపా. నాచు ఎక్కువగా పెరుగుతున్న వాటిల్లో గడ్డి చేప వేసుకోవాలి. - ఎం.కనకారావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, భీమవరం

స్వచ్ఛ హరిత గ్రామంగా పెదకాపవరం

పెదకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: స్వచ్ఛ హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు పెదకాపవరాన్ని ఎంపిక చేశారు. శుక్రవారం గ్రామంలో తడి, పొడి చెత్త, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డీపీవో రామనాథ్‌రెడ్డి, డీఎల్‌పీవో దోసిరెడ్డి, ఎంపీడీవో బాబూరావు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, సర్పంచి బేబీస్నేతు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ జయలక్ష్మి

పాలకోడేరు, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో వి.రెడ్డియ్య కోరారు. క్లీన్, గ్రీన్ కార్యక్రమంలో భాగంగా వేంద్ర అగ్రహారంలో అధికారులు తడి, పొడి చెత్త సేకరణ, వర్మీకంపోస్టు తయారీపై అవగాహన కల్పించారు. ఈవోపీఆర్డీ రామప్రసాద్, కార్యదర్శులు గోపి, కోదండరామయ్య, సుజాత పాల్గొన్నారు.

నెట్‌బాల్‌లో పతకాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 15, 16 తేదీల్లో ధర్మాజీగూడెంలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో భీమవరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు పి.అఖిల్, ఎన్.గంగాభవాని పతకాలు సాధించారని ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్‌రెడ్డి తెలిపారు. వారిని ఏవో సీహెచ్ రామారావు, అధ్యాపకులు అభినందించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, ఏవో రామారావు

వేలపు ప్రకటన

మహా రాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జ్ కోర్టు (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E. P. No: 5/2019 in O. S. No: 191/2016
D.Hr / వాది : బురదా శ్రీనివాసు.
J.Dr / ప్రతివాది : గంగుల సోమశేఖర్
ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట, కోర్టు వారు నిర్ణయించిన షరతుల ప్రకారం ది. వి :28-11-2025 వ సం. రం ఉదయం 10.30 గం. ల లగాయతు వేలము వేయబడును. కావలసిన వారు పై కోర్టు వారి ఎదుట స్వయంగా పాల్గొని పాడుకోవాలసిందిగా తెలియజేయడమైనది.
షెడ్యూల్ : An extent of 858 Sq. Yards of pacca House, Do.No: 5-99 in R.S.No:626 of Mogallau Village, Palakoderu Mandal, Bhimavaram Sub Registry, W.G.Dist.
Asper D.Hr : 5,00,000/-
Amin Value : 44,00,000/-
Bhimavaram, Dt: 20-11-2025
SANINENI SIREESHA ADVOCATE FOR DHR. Ph No. : 6305294944

తేనెటీగల పెంపకంపై శిక్షణ

ఉండి, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంపై కేవీకే ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు తెలిపారు. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరిలో 25 మంది చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 99896 23823 నంబరుకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

నెలాఖరు వరకు ప్రచార ఉద్యమం

ఆకివీడు, న్యూస్‌టుడే: జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ నెల 21 నుంచి 30 వరకు 'పొరుగు వారి హక్కులు' అనే అంశంపై ప్రచార ఉద్యమం చేపట్టామని సంస్థ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షహజాద్ తెలిపారు. నైతిక విలువలు పెంపొందించి ఒక ఆదర్శ సమాజాన్ని నిర్మించే ప్రయత్నం జమాతే ఇస్లామి హింద్ చేస్తుందని వివరించారు.

అవి ఇవి అన్నీ

రైతులకు రీసర్వే సమాచారం

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో భూ రీ-సర్వే తీరును సర్వే శాఖ ఏఈ కె.జాషువ శుక్రవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కె.నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రీ-సర్వే సమయంలో రైతులందరికీ సమాచారం అందించాలని ఆయన సూచించారు. మండల సర్వేయర్ రత్నవళి, వీఆర్వోలు బాబా, మేరీ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి లబ్ధిపై విచారణ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో ఓ ప్రైవేటు పాఠశాల నిర్వాహకుడు ఏడాదికి కేవలం రూ.1.75 లక్షలు మాత్రమే ఆదాయం వస్తుందని తప్పుడు ఆదాయ ధ్రువపత్రం సమర్పించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10 లక్షలు లబ్ధి పొందారని అజ్జమూరుకు చెందిన లక్ష్మీవరప్రసాద్ స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై శుక్రవారం భీమవరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి విచారణ చేపట్టారు.

నేడు ప్రారంభోత్సవం.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం ఆర్టీసీ కొత్త బస్‌స్టేషనులో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను శనివారం ప్రారంభిస్తున్నట్లు డీఎం వేణు తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ నాగరాణి హాజరవుతారని పేర్కొన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

కాళ్ల (భీమవరం గునుపూడి) న్యూస్‌టుడే: జక్కరం గ్రామానికి చెందిన ధనలక్ష్మి తన భర్త నాగభూషణం కనిపించడం లేదని శుక్రవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

చేపల చెరువు నందు చేపలు పెంపకము చేసుకొను లైసెన్సు హక్కునకు టెండరు -కమ్ - బహిరంగ వేలంపాట ప్రకటన

ప.గో.జిల్లా., ఉండి మండలం, కలిగొట్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తములో ఉండి యున్న దిగువ గ్రామం తాలూకు దిగువ సుదహరించిన భూమిని హెచ్చుపాటదారుడు తన స్వంత ఖర్చున చేపల చెరువుగా మార్చుకుని, చేపలు పెంచుకొని లైసెన్స్ కాలపరిమితి అనంతరము చేపల చెరువుగానే దేవస్థానం వారికి అప్పగించు పద్ధతిన G.O.Ms.No.866 రెవెన్యూ ఎండోమెంట్స్ (డిపార్టుమెంట్), తేది: 08-08-2003 మరియు G.O.Ms.No.426 (రెవెన్యూ ఎండోమెంట్స్-1) డిపార్టుమెంట్, తేది: 9.11.2015 అనుసరించి భూమిని స్వాధీన పరచిన తేది నుండి 5 సంవత్సరముల కాలము చేపలు పెంపకము చేసుకొను లైసెన్సు హక్కు పొందుటకు తేది. 6.12.2025 తేది శనివారం ఉదయం గం.11.00 లకు శ్రీ స్వామి వారి ఆలయం వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే టెండరు కమ్- బహిరంగ వేలం పాట నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ. నెం.	భూమి ఉన్న గ్రామము	రీ.సర్వే నెం.	విస్తీర్ణం య.సెం.	ప్రథమ ధరావత్తు రూ.
1.	కలిగొట్ల	11/1	5.10	రూ. 2,00,000/-
		12/1	4.55	
		13	5.39	
		14/1	0.67	
		14/3	5.53	
		మొత్తం :	21.24	

ముఖ్య షరతులు : 1) హెచ్చుపాటదారుడు పాట పూర్తి అయిన వెంటనే ఒక సంవత్సరము శిస్తు మొత్తము దేవస్థానం వార్కి చెల్లించు నిర్ణయం. 2) మిగిలిన పాట షరతులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను.
గ్రామం : కలిగొట్ల, తేది : 21.11.2025 ఇట్లు /- కార్యనిర్వహణాధికారి, సెల్ నెం.: 90329 26466

నా వంక కాస్త చూడరూ!

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని బుధవారం మార్కెట్‌లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడిచే శౌచాలయం ఇది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్నా దీన్ని నిర్వహణను పట్టించుకునేవారు లేరు. లోపలికి ప్రవేశించే మార్గం కూడా దారుణంగా ఉంది. సమస్య పరిష్కారానికి పుర అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బొండాడ కాలువ.. సమస్యల వెల్లువ

ఉండి, న్యూస్‌టుడే: బొండాడ ప్రధాన కాలువలో మురుగునీటి పారుదల వ్యవస్థకు పలుచోట్ల అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్రధానంగా డ్రెయిన్‌పై వివిధ వంతెనలు, ఉండిలో వారధి వద్ద మేటవేస్తున్న తూడు, వ్యర్థాలు మురుగునీరు సాఫీగా ముందుకెళ్లకుండా చేస్తున్నాయి. ఎగువనున్న మధ్య, సూక్ష్మ తరహా వాగుల్లోంచి తూడు, గుర్రపుడెక్క కాలువలోకి కొట్టుకొస్తున్నాయి. వాటితో పాటు థర్మాకోల్ వ్యర్థాలు, జంతువుల కళేబరాలు కూడా చేరుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోంది. ఉండి వారధిపై ఇరువైపులా ఉండే రెయిలింగ్స్ చాలావరకూ దెబ్బతిన్నాయి. రాత్రి పూట రాకపోకలు సాగించే వాహనదారులు ఆదమరిచి ముందుకెళ్తే డ్రెయిన్‌లోకి జారిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో ఉండి అక్విడెక్టుకు దిగువన మురుగునీరు సాఫీగా ప్రవహించేందుకు వీలుగా మట్టి, వ్యర్థాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంపై మురుగునీటి పారుదల శాఖ ఏఈ జయప్రకాశ్ స్పందిస్తూ వీలైనంత త్వరలో తూడును తొలగిస్తామని తెలిపారు.

ఉండి అక్విడెక్టు వద్ద దెబ్బతిన్న రెయిలింగ్

స్వదేశాగమన శుభాకాంక్షలు
చి॥ మైథిలి తారా గూడూరి, భీమవరం
అమెరికాలో జన్మించి నేడు స్వదేశానికి విచ్చేయుచున్న మా ముద్దుల మనుమరాలు చి॥ మైథిలి తారాకు
స్వాగతం.. నీ రాకతో మా ఇల్లు ఆనందంలో నిండి పోయింది.
తాతయ్య: G.R.S. కపిలేశ్వరరావు, కాంట్రాక్టర్ - నాయనమ్మ: G. మహాలక్ష్మికుమారి
మేనత్త: సుష్మ గూడూరి (Software Engineer, Hyd.)

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

నిబంధనలు పాటించాల్సిందే..

మొగల్తూరు, న్యూస్‌టుడే: నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని సంయుక్త కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మొగల్తూరులోని సినిమా హాలులో శుక్రవారం ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా థియేటర్ యాజమాన్యానికి, సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. అగ్నిమాపక పరికరాలు, సిలిండర్ల సంఖ్య పెంచాలన్నారు. తహసీల్దారు కె.రాజకిశోర్, ఆర్ఐ ఎం.నిరంజన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా హాలులో సిబ్బందికి సూచనలిస్తున్న జేసీ

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పాలకొల్లు మార్కెట్, పాలకొల్లు గ్రామీణ, యలమంచిలి, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నిమిత్తం పాలకొల్లు మార్కెట్ యార్డు, ఇలపకుర్రు ఉపకేంద్రాలపరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. పాలకొల్లు పట్టణ పరిధిలో అచ్చుగట్లపాలెం, చిత్రాయ చెరువుగట్టు, కోర్టు ప్రాంతం, బ్యాంకుకాలనీ, దేవుని తోట ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు. ★ ఆగర్తిపాలెం, లంకలకోడేరు ఉపకేంద్రాల పరిధిలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని డీఈఈ బి.సురేశ్‌కుమార్ తెలిపారు.

పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: పెనుగొండ, సిద్ధాంతం ఉపకేంద్రాల పరిధిలో వడలి, దొంగరావిపాలెం గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.మధుకుమార్ తెలిపారు.

పోలి పాడ్యమి సందర్భంగా నరసాపురంలోని వశిష్ఠ గోదావరి తీరంలో శుక్రవారం తెల్లవారుజామున భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అరటి డొప్పల్లో దీపాలు వెలిగించి గోదారమ్మకు సమర్పించారు. తీరమంతా ఆధ్యాత్మిక కాంతులతో ఇలా మెరిసిపోయింది. - న్యూస్‌టుడే, నరసాపురం పట్టణం

ఆచంట, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఆచంటలోని ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహిళలు పూజలు చేసి స్థానిక రామగుండం చెరువులో దీపాలు వదిలారు. వశిష్ఠ గోదావరి తీరంలోని పెదమల్లం, కోడేరు, భీమలాపురం, కరుగోరుమిల్లి, సిద్ధాంతం రేవుల్లో మహిళలు పోలి పాడ్యమి పూజలు చేసి నదిలో దీపాలు వదిలారు.

ఆచంట: రామగుండం చెరువులో దీపాలు వదులుతున్న మహిళలు

దాటాలంటే దడే..!

ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని కల్వర్టులు

పెనుమంట్ర, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రధాన రహదారుల్లో పంట, మురుగు కాలువలపై ఉన్న పలు కల్వర్టులు కొన్నేళ్ల కిందటే శిథిల స్థితికి చేరినా పట్టించుకున్న దాఖలాలు లేవు. కొత్త నిర్మాణాల సంగతి పక్కన పెడితే పాత వాటికి కనీస మరమ్మతులు చేయించకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్‌బీ, జలవనరుల శాఖల అధికారులు వీటిపై దృష్టి సారించకపోవడంతో ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు.

పెనుమంట్ర మండలం మాముడూరు గ్రామ పరిధిలో చిట్టమట్లగరువు మార్గంలో పంట కాలువపై ఉన్న ఈ కల్వర్టు రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. ఒక వైపు రహదారి సైతం కోతకు గురైంది.

అన్ని చోట్లా ఇదే పరిస్థితి..

➤ ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల పరిధిలో పలు గ్రామాల్లో శిథిల కల్వర్టులు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల బస్సులు, ఆటోలతో పాటు ఆక్వా ఉత్పత్తుల రవాణా వాహనాలు వీటి మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. కొన్ని చోట్ల రక్షణ గోడలు లేకపోవడం, కల్వర్టుల సమీపాన రహదారులు కూడా సక్రమంగా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

➤ **పెనుగొండ:** ములపర్రు, దేవ, వడలి గ్రామాల్లో కల్వర్టులు దెబ్బతినడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

➤ **పెనుమంట్ర:** వెలగలవారిపాలెం రోడ్డులో కల్వర్టు శిథిలమైంది. ఇక్కడ రక్షణ గోడలు కూడా లేకపోవడతో రాత్రి వేళ వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు.

➤ **పాలకొల్లు:** పెదగరువు మార్గంలో కల్వర్టుకు రెండు వైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. అగర్తిపాలెంలో పంట కాలువపై ఉన్న కల్వర్టు శిథిలమై ఇనుప చువ్వలు బయటకొచ్చాయి.

నరసాపురం- మత్స్యపురి- భీమవరం ప్రధాన మార్గంలో కె.బేతపూడి వద్ద తోక్కోడు మురుగు కాలువపై కల్వర్టు ఇలా శిథిలావస్థకు చేరి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. నిత్యం ఈ మార్గంలో వందలాది భారీ వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తుంటాయి. దీని వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని స్థానికులు భయపడుతున్నారు. వేములదీవి పడమరలో మైనవానిలంక సముద్ర పాయ వద్ద కల్వర్టు సైతం దెబ్బతింది.

ఉన్నతాధికారులకు నివేదించాం: గ్రామాల్లో శిథిలమైన కల్వర్టులను ఇప్పటికే గుర్తించామని, వాటి పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించామని ఆర్ అండ్‌బీ ఏఈ యశ్వంత్, పంచాయతీరాజ్ ఏఈ ఆశోక్, జలవనరుల శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉన్నతాధికారులు సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం : 80085 74504	ఆచంట : 90631 44737
పాలకొల్లు : 80085 74510	పెనుగొండ : 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర : 91212 29087

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ బస్టాండ్ వద్ద డ్రెయిన్ పూడిపోయి మురుగు రహదారిపైకి చేరుతోంది. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - ఎం.నాగేశ్వరరావు, పెనుగొండ

✔ చర్యలు తీసుకుంటాం. -సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని గుడావారి వీధిలో డ్రెయిన్లలో వ్యర్థాలను తొలగించడం లేదు. దీంతో మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - చరణ్

✔ డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నరసాపురం, న్యూస్‌టుడే: ? పార్కురోడ్డు పాఠశాల సమీపాన చెత్తను తరలించడంలేదు. విద్యార్థులు, ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. - వనమయ్య, నరసాపురం

✔ చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటాం.- పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? నాగదేవత ఆలయం సమీపాన తాగునీటి పైపులైను వాల్వులు మరమ్మతులకు గురై శుద్ధి జలాలు వృథాగా పోతున్నాయి. - వీరాంజనేయులు

✔ మరమ్మతులు చేయిస్తాం. - మోహనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

మాట్లాడుతున్న న్యాయమూర్తి వాసంతి, పాల్గొన్న న్యాయవాదులు

లోక్‌అదాలత్‌తో సమన్యాయం

నరసాపురం, న్యూస్‌టుడే: న్యాయస్థానాల్లో వచ్చే నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, పదో అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి సూచించారు. పట్టణంలోని న్యాయస్థాన సమావేశ మందిరంలో న్యాయవాదులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సమన్యాయం అందుతుందన్నారు. నిత్యం న్యాయస్థానం ఆవరణలో నిర్వహించే మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సీనియర్ సివిల్‌జడ్జి జి.గంగరాజు, బార్ అసోసియేషన్ అసోసియేషన్ కార్యదర్శి వి.సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, కోశాధికారి పి.శ్రీనివాస్, పాలకొల్లు బార్ అసోసియేషన్ కార్యదర్శి చక్రవర్తి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకుల నియామకానికి దరఖాస్తులు

పోడూరు, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టులో అంగన్‌వాడీ సహాయకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారిణి ఎం.ఉమ శుక్రవారం తెలిపారు. పాలకొల్లు అర్బన్, పెదమామిడిపల్లి, ఉల్లంపర్రు, పూలపల్లి, అరుంధతీపేట, ఇలపకుర్రు, చించినాడలలో నియామకాలకు స్థానికులైన వివాహితులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

క్షీరారామంలో అభిషేకాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామిని పుష్పాలు, రుద్రాక్షలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్తికమాసంలో ప్రసాదాలు, అభిషేకాలు, ఇతర సేవా టిక్కెట్ల ద్వారా రూ.38.65 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో ముచ్చర్ల శ్రీనివాస్ తెలిపారు.

శివ భక్తుల నగర సంకీర్తన

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం గ్రామంలో 48 రోజుల దీక్ష పూర్తి చేసిన శివ మాలధారణ భక్తులు శుక్రవారం హరహర మహాదేవ.. శంభో శంకర నామస్మరణలతో నగర సంకీర్తన నిర్వహించారు. వీరంతా శనివారం శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరతారని గురుస్వామి సూర్యనారాయణ తెలిపారు.

కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి నిమ్మల

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తెదేపా పాలకొల్లు పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక లయన్స్ సామాజిక భవనంలో శుక్రవారం జరిగింది. తొలుత పాలకొల్లు బ్రాడీపేట నుంచి పురవీధుల్లో నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్టీ శ్రేణులంతా గడగడపకు తీసుకువెళ్లాలన్నారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా గండేటి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా వల్లభు శ్రీనివాసరావు తదితరులతో మంత్రి నిమ్మల ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, నాయకులు పెచ్చెట్టి బాబు, కర్నేన గౌరునాయుడు, రోజారమణి, మహమ్మద్ జానీ, మండాది అవినాష్, ధనాని సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య వృద్ధితో ఉజ్వల భవిత

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాలను పెంపొందించుకొంటే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని అధ్యాపకులు పేర్కొన్నారు. నరసాపురం పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. జి. సత్యశ్రీ ప్రియ (సీనియర్ బైపీసీ), ఎం. దర్శిని (జూనియర్ బైపీసీ), యు. తనుశ్రీ (జూనియర్ బైపీసీ)లు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ డి.రాజు, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.



నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: శ్రీ గౌతమి ఆంగ్ల మధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు పాల్గొని మాట్లాడారు. సీహెచ్. జయశ్రీ (పదో తరగతి), జి. ధనలక్ష్మి (పదో తరగతి), ఈ. కీర్తన (తొమ్మిదో తరగతి)లు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు లెనిన్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించండి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మత్స్య దినోత్సవాన్ని పెదమైనవానిలంకలో శుక్రవారం నిర్వహించారు. ఏపీ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి మత్స్య సంపద పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.

క్రమశిక్షణతో లక్ష్య సాధన

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే లక్ష్యాన్ని చేరుకోగలరని దేవ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్య ప్రియరామ్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పోటీల్లో భాగంగా ఈ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కోడెల్లి సరిత ఆచంట నియోజకవర్గ విద్యార్థి ఎమ్మెల్యేగా ఎన్నికైంది. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సరితను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా చైతన్యంతో సైబర్ నేరాల కట్టడి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ప్రజా చైతన్యంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని రిజర్వ్ బ్యాంకు హెచ్‌ఆర్ విభాగం అధికారి నాగరాజు తెలిపారు. పాలకొల్లు డీఎన్నార్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రిజర్వ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ గ్రూప్ బి స్థాయి ఉద్యోగాల్లో మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తోందని, ఏటా జూన్- డిసెంబర్ నెలల మధ్య వీటికి సంబంధించిన ప్రకటనలు విడుదలవుతాయని పేర్కొన్నారు.

29న ఎల్ఐసీ ఉద్యోగుల మహాసభ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఎల్ఐసీ ఉద్యోగుల మహాసభ (రాజమహేంద్రవరం డివిజన్)ను పాలకొల్లులో ఈ నెల 29న నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ కోరారు. స్థానిక ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మహాసభ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, నూతన పింఛను విధానం రద్దు చేయాలని కోరారు.

దరి చేరని వైద్య సేవలు!

వడలి (పెనుగొండ), న్యూస్‌టుడే: గ్రామీణులకు వైద్య సేవలు చేరువ చేస్తామంటూ గత ప్రభుత్వం వడలి గ్రామానికి ఆరోగ్య కేంద్రాన్ని డలికి మంజూరు చేసింది. నాలుగున్నరేళ్ల కిందట చేపట్టిన భవన నిర్మాణం.. నిధుల లేమితో అసంపూర్తిగా మిగిలింది. ప్రస్తుతం ఈ భవన ప్రాంగణంలో పిచ్చిమొక్కలు పెరిగి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. మరోపక్క వైరల్ జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందుబాటులో లేకపోవటంతో స్థానికులు పెనుగొండ, సిద్ధాంతం, తణుకు తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ అంశంపై పంచాయతీరాజ్ ఏఈ యు.నవీన్ స్పందిస్తూ ఎన్‌హెచ్‌ఎం గ్రాంటు ద్వారా రూ.12 లక్షలు మంజూరయ్యాయని.. త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

దారి.. దారుణంగా మారి!

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం ఉల్లంపర్రు పరిధి క్షీరారామనగర్ నుంచి పట్టణానికి వెళ్లే సీసీ రహదారి ఇలా నిలువునా పగుళ్లు తీసి అధ్వానంగా మారింది. ఈ ప్రాంతంలో ప్రైవేటు లేఅవుట్ల పూడికకు నిమిత్తం మట్టి లారీలు రాకపోకలు సాగించడం వల్లే రోడ్డు ఇలా మారిందని.. రాత్రివేళ ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి మరమ్మతులకు చర్యలు చేపడతామని పంచాయతీరాజ్ డీఈ కె.స్వామి తెలిపారు.

జోరుగా వరి మాసూళ్లు!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వాతావరణం అనుకూలించడంతో డెల్టాలో వరి మాసూళ్లు వేగంగా జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో రైతులు యంత్రాలు, కూలీలతో కోతలు పూర్తి చేయించారు. మాసూళ్లు చేసిన ధాన్యాన్ని రహదారుల వెంబడి, కాలువ గట్లపై ఆరబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

నరసాపురం, యలమంచిలి, మొగల్తూరు మండలాల్లో 21 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏడీఏ పీవీవీఎస్ ప్రసాద్ తెలిపారు. ధాన్యంలో తేమ 17 శాతానికి లోపు ఉంటే ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. నరసాపురం మండలంలో 15,400, మొగల్తూరు మండలంలో 1,446, యలమంచిలి మండలంలో 13,340 మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

నరసాపురం: రహదారిపై ధాన్యం ఆరబోత

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఉండిలోని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త ఆర్.బిందుప్రవీణ పేర్కొన్నారు. మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం దత్తత గ్రామమైన చినమల్లంలో రైతులకు రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త పీవీ రమేశ్‌బాబు మాట్లాడుతూ వరి కోతల తరువాత దుబ్బులను తగులబెట్టకుండా డీకంపోజర్లను పిచికారీ చేయడం వల్ల ఎకరాకు 25 కిలోల వరకు పొటాష్ సమకూరి నేల సారం పెరుగుతుందన్నారు.

చినమల్లం: రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పుస్తక పఠనంతో వికాసం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పుస్తక పఠనం విజ్ఞానంతో పాటు మనోవికాసానికి దోహదపడుతుందని ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చరవాణులు, సామాజిక మాధ్యమాలతో సమయం వృథా చేసుకోకుండా పుస్తకాలు చదివితే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం

మాట్లాడుతున్న డీఎల్పీవో జ్యోతిర్మయి

మొగల్తూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎల్పీవో ఐ.జ్యోతిర్మయి, డీఎల్‌డీవో రాణి సూచించారు. రామన్నపాలెంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. హరిత రాయబారులు, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషిచేయాలని సూచించారు.

పోడూరు, న్యూస్‌టుడే: మినిమించిలిపాడు గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పడాల నాగిరెడ్డి పేర్కొన్నారు. సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామంగా ఎంపిక చేసిన సందర్భంగా శుక్రవారం మినిమించిలిపాడులో నిర్వహించిన అవగాహన ప్రదర్శనను సర్పంచి రామన వీర్రాజు ప్రారంభించారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్త నవరసపురం గ్రామంలో చెత్తను తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు.

వినతులు స్వీకరిస్తున్న కొవ్వలి తదితరులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఆ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్‌నాయుడు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగలోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ వీరవల్లి రాంబాబు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించుకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు ధ్యానం విక్రయించుకొనేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మెలకువలు పాటిస్తే ఆక్వా సాగు లాభదాయకం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: యాజమాన్య పద్ధతులు, మెలకువలు పాటిస్తే ఆక్వా సాగు లాభదాయకంగా ఉంటుందని ఏపీ ఆక్వా విశ్వవిద్యాలయానికి చెందిన ఆ రంగ నిపుణుడు ఎ.శ్రీనివాస్ పేర్కొన్నారు. 'ఆక్వా సాగు- వ్యాధుల యాజమాన్యం' అంశంపై లక్ష్మణేశ్వరంలోని మత్స్య కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆక్వా సాగు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. మరో ఆక్వా రంగ నిపుణుడు ఎ.చంద్రశేఖరరావు మాట్లాడుతూ నీటి నాణ్యత, బయోసెక్యూరిటీ చర్యలు, రొయ్యల వృద్ధిపై పర్యవేక్షణ తదితర అంశాలను చిత్రాల ద్వారా ఆక్వా రైతులకు వివరించారు. శిక్షణలో పాల్గొన్న రైతులకు ధ్రువపత్రాలు అందజేశారు.

వినూత్నం.. విజ్ఞానదాయకం!

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కొప్పర్రు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉప్పుగంటి రాజశ్రీ సమకూర్చిన, దాతల నుంచి సేకరించిన అమూల్యమైన పుస్తకాలను ఈ ప్రదర్శనలో విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. పుస్తకాల జాబితాను విద్యార్థులకు అందించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

అవగాహన వచ్చింది.. పాఠశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ప్రయోజనకరంగా ఉంది. ప్రముఖ రచయితలు, వారి రచనలపై అవగాహన ఏర్పడింది. ఎన్నో గొప్ప పుస్తకాల కోసం తెలుసుకొనే అవకాశం లభించింది. చదవాలనే ఆసక్తి ఏర్పడింది. - ఎం.దుర్గాభవాని, విద్యార్థిని



విద్యార్థులకు ఉపయుక్తంగా.. చిన్ననాటి పుస్తకాలంటే ఎంతో ఇష్టం. నిత్యం పుస్తక పఠనానికి సమయం కేటాయిస్తా. నేను ఎక్కడికి వెళ్లినా పుస్తకాలు కొనుగోలు చేస్తా. ఏటా విజయవాడలో ఏర్పాటు చేసే ప్రదర్శనకు హాజరై పుస్తకాలు కొనుగోలు చేస్తుంటా. దీంతో పాటు దాతలు ఇచ్చిన పుస్తకాలను తీసుకుని భద్రపరుస్తున్నా. ఇవన్నీ విద్యార్థులకు ఉపయోపడాలనే యోచనతో ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నా. - ఉప్పు రాజశ్రీ, ఉపాధ్యాయిని

దూడలకు అందాల పోటీలు

యలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్థక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యలమంచిలి మండలం కాంబొట్లపాలెంలో లేగ, పెయ్యి దూడల అందాల పోటీలను శుక్రవారం నిర్వహించారు. మూడు దూడలను ఎంపిక చేసి వాటి యజమానులకు బహుమతులు అందించారు. అనంతరం 54 పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

అందుబాటులోకి అత్యవసర వాహనాలు!

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి గ్రామానికి స్థానిక దాత తాళ్లూరి శ్రీనివాస్ (బుజ్జి) సమకూర్చిన అంబులెన్స్, కైలాసరథం వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. గ్రామ దేవత మూలస్థానేశ్వరి దేవి ఆలయం వద్ద శుక్రవారం పూజలు నిర్వహించిన అనంతరం ఆయా వాహనాలను దాత ప్రారంభించారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు అత్యవసర సమయాల్లో ఈ వాహనాలను వినియోగించుకోవచ్చని దాత స్పష్టం చేశారు.

అర్చక స్వాముల వనసమారాధన

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండల ఆదిశైవ, ద్రావిడ, బ్రాహ్మణ, అర్చక కుటుంబాల ఆత్మీయ వన సమారాధన మినిమించిలిపాడులో శుక్రవారం జరిగింది. తొలుత కొత్తలంక సురేశ్ శర్మ, కృష్ణారావు (సాయి) ఆధ్వర్యంలో ఉసిరిచెట్టు వద్ద కార్తిక దామోదరునికి పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అర్చక స్వాములు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

పేదలకు న్యాయం చేయాలి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పేదలకు న్యాయం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుళ్లకు చెందిన చిట్టిమణి నరసింహరాజు అనే దివ్యాంగుడు తనకు అర్హత ఉన్నా పింఛను రూ.15 వేలు రావడంలేదని శుక్రవారం విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ఎమ్మెల్యే వెంటనే డీసీహెచ్‌ఎస్ సూర్యనారాయణకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. నరసింహరాజు పూర్తిగా వికలాంగుడైనప్పటికీ సదరంలో వైకల్య శాతం తక్కువ నమోదయ్యిందన్నారు. సూపరింటెండెంట్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని డీసీహెచ్‌ఎస్ సూర్యనారాయణ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం మహలక్ష్మినగర్ ఒకటో రోడ్డులో మురుగుబోదె చెరువుని తలపిస్తుండటంతో పందులకు ఆవాసంగా మారింది. - శ్రీకాంత్, స్థానికుడు

✔ మురుగుబోదె పూడిక తీయించి నీరు నిల్వ లేకుండా ఉండేలా చర్యలు చేపడతాం. - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? తాడేపల్లిగూడెం యాగర్లపల్లి శివారు ఆరోగ్యకేంద్ర రోడ్డులో వీధి దీపాలు వెలగక స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. - సత్యనారాయణ, స్థానికుడు

✔ వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు చేపడతాం. - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

ఆలయ ప్రాంగణంలో వేసిన ముగ్గు

వణికిస్తున్న వసతి గృహాలు

అవస్థలు పడుతున్న విద్యార్థులు

ఇదీ పరిస్థితి

తణుకు, న్యూస్‌టుడే

తలుపులు లేని గదులు.. చెక్కలు లేని కిటికీలు.. చెమ్మగిల్లుతున్న గోడలు.. పెచ్చులూడుతున్న శ్లాబ్‌లు.. అధ్వాన పరిసరాలు వెరసి శీతాకాలం చలిగాలులు ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులను వణికిస్తున్నాయి. తణుకు పట్టణంలోని పలు వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఫలితంగా విద్యార్థులు చలిగాలులకు ఇబ్బందులు పడుతున్నారు.

☛ పైడిపర్రులో సాంఘిక సంక్షేమ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఒకే భవనంలో రెండు వసతి గృహాలు నిర్వహిస్తున్నారు. ఒకదానిలో 25, రెండో వసతిగృహంలో 27 మంది వసతి పొందుతున్నారు. అక్కడ పలు తలుపులు పుచ్చుపట్టి పాడైపోవడంతో వాటిని తీసేశారు. కొత్తవి ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు చలిగాలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుప్పట్లను అడ్డు పెట్టుకుని నిద్రించాల్సి వస్తోంది. మరొక గదిలో కిటికీ అద్దాలు పగిలిపోయాయి. మంచాలు లేక నేలపైనే నిద్రిస్తున్నారు.

☛ తణుకు వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో విద్యార్థులు నేలపైనే పడుకోవాల్సిన దుస్థితి. ప్రస్తుతం వీస్తున్న శీతల పవనాలకు గజ గజ వణికిపోతున్నామని చిన్నారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సుమారు 50 మంది వరకు విద్యార్థులు ఉండగా.. వారిలో సగంమందికి దుప్పట్లు, దాపలు ఇవ్వకపోవడంతో వాటిని ఇంటి నుంచి తెచ్చుకున్నారు.

☛ ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహం కాలువ పక్కనే ఉండటంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. కొన్ని మంచాలకు మాత్రమే దోమతెరలు ఉన్నాయి. గదిలో ఒక్క ఫ్యాన్ మాత్రమే ఉండటంతో పైన పడుకున్న వారికి మాత్రమే గాలి తగులుతుంది.

↑ స్థానిక వెనుకబడిన తరగతుల పాఠశాల బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో గోడలు, శ్లాబు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సుమారు 25 మంది వరకు చిన్నారులు వసతి పొందుతున్నారు.

నీటి నిల్వలతో దోమల వ్యాప్తి

అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వరరావు

తణుకు, న్యూస్‌టుడే: డ్రై డే కార్యక్రమంలో దోమల పుట్టుకకు చెక్ పెట్టవచ్చని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక సొసైటీ రోడ్డు, ఇందిరమ్మకాలనీలో నిర్వహించిన కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వల ద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. కార్యక్రమంలో ఫైలేరియా కంట్రోల్ యూనిట్ సూపర్‌వైజర్ కె.సత్యనారాయణ, ఎ.ఎన్.ఎం పద్మావతి, రూప్సి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

17 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ఇరగవరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం సేకరణకు మండలంలోని 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వ్యవసాయాధికారి వై.రామచంద్రరావు శుక్రవారం తెలిపారు. రైతులు 17 శాతం తేమ మించకుండా, మట్టి బెడ్డలు, తాలుగింజలు తొలగించి ధాన్యం విక్రయిస్తే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని వివరించారు.

కుష్టుపై అవగాహన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: శరీరంపై స్పర్శ లేని, రాగి రంగు మచ్చలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అత్తిలి పీహెచ్‌సీ వైద్యురాలు నాగరాణి తెలిపారు. అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఈనెలాఖరు వరకు ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సకాలంలో గుర్తించి మందులు వాడితే వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు.

నేత్ర పర్వంగా పోలి స్వర్గం

అలంకరణలో రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పోలి పాడ్యమిని పురస్కరించుకుని శుక్రవారం అత్తిలి గ్రామంలో రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయ ప్రాంగణంలో పోలి స్వర్గానికి వెళ్లే ఘట్టాన్ని రంగులు, రకరకాల పుష్పాలతో నేత్రపర్వంగా ముగ్గను తీర్చిదిద్దారు. వేణుగోపాల స్వామిని ఆలయ అర్చకులు సత్యనారాయణాచార్యులు, సూర్యతేజ రకరకాల పుష్పాలు, తులసి మాలలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

అమ్మవార్లకు విశేష పూజలు

బలుసులమ్మ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ పురదేవత బలుసులు అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ప్రదీప్‌శర్మ అందజేసిన తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదాలు స్వీకరించారు. ★ తాడేపల్లిగూడెం పట్టణం ఏపీ నిట్ సమీపంలోని కొండాలమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రతి ఇంటికీ గోదావరి జలాలు

దువ్వ: భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

తణుకు గ్రామీణం, తణుకు, న్యూస్‌టుడే: తణుకు నియోజకవర్గ ప్రజలకు గోదావరి జలాలు పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ అన్నారు. ధవళేశ్వరం నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీటిని తరలించేందుకు రూపొందించిన రూ.54 కోట్ల ప్రాజెక్టుకు తణుకు మండలం దువ్వలో శుక్రవారం భూమి పూజ చేసి మాట్లాడారు. తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో మొత్తం 48 గ్రామాలకు ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 154 కిలోమీటర్ల మేర పైపులైన్లు నిర్మించడంతోపాటు ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ★ తణుకు మండలం దువ్వలో రూ.43 లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలసి వీధులను శుభ్రం చేశారు. దువ్వను స్వచ్ఛ గ్రామంగా తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి కార్యక్రమాలు ఆదర్శనీయం.. సత్యసాయి సేవా సమితి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తణుకు జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 2017లో మొట్టమొదటి సారిగా నిత్యాన్నదాన వితరణ సేవా కేంద్రాన్ని ప్రారంభించి నిరంతరాయంగా కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సత్యసేవా సమితి సభ్యులను రాధాకృష్ణ అభినందించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బేబీ కిట్లు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

ఇరగవరం, న్యూస్‌టుడే: క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఇరగవరంలో శుక్రవారం వీధుల్లో చెత్త తొలగింపు కార్యక్రమం చేపట్టారు. పొడి, తడి చెత్తలు వేర్వేరుగా ఎలా సేకరించాలనే విషయమై ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు అవగాహన కల్పించారు. ఇంటింటా సేకరించిన చెత్త నుంచి సంపద తయారు చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాలతో కూటమి నాయకులు అనుమాజీపాలెం, చినరాముని చెరువు, వేండ్రవారిపాలెం ప్రాంతాల్లో వీధులు శుభ్రం చేశారు. అనంతరం అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సీఆర్పీలు, ఎంఆర్పీలు పాల్గొన్నారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి గ్రామంలో శుక్రవారం గ్రామ అభివృద్ధి అధికారులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని అన్ని వీధులను, రహదారులను చీపుర్లతో శుభ్రపరిచారు. మురుగు సక్రమంగా పారేలా చెత్తా, చెదారాన్ని తీసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, మండలంలోని 18 గ్రామాల అభివృద్ధి అధికారులు, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ రాజేశ్, ఉపాధ్యాయులు

ప్రసంగించారు.. బహుమతులు గెలిచారు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం కొండయ్య చెరువు వద్ద బ్లోసమ్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్' అనే అంశంపై ఉపన్యాసం పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సూర్య, తన్వీమేరి, హేమంత్ కుమార్‌లకు ప్రిన్సిపల్ రాజేశ్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

★ 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం కడకట్లలోని కోడే వెంకట్రావు పురపాలకోన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన కె.నిరంజన్, ఎమ్.కీర్తి సాయి దుర్గ, కె.జె.ఎం.భాగ్యంలకు ప్రధానోపాధ్యాయుడు ఈవీ కృష్ణారావు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

గెలుపొందినవారితో ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, ఉపాధ్యాయులు

నేడు క్లస్టర్ సమావేశాలు

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఉపాధ్యాయులతో శనివారం క్లస్టర్ సమావేశాలు నిర్వహిస్తామని మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. తూర్పువిప్పర్రు, ఏలేటిపాడు, రేలంగి క్లస్టర్లలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు, ఇరగవరం క్లస్టర్‌లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతోపాటు ఉన్నత పాఠశాలలకు చెందిన స్కూల్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు.

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : మండల పరిధిలోని రామన్నగూడెంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ సర్వేని జిల్లా పారామెడికల్ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మణ్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : తాడేపల్లిగూడెం లయన్స్ క్లబ్ సభ్యుడు మదన్మోహన్ అగర్వాల్ కుమార్తె పెళ్లి రోజు సందర్భంగా మానసిక వికలాంగుల వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు శుక్రవారం మధ్యాహ్నం భోజనాలు, దుప్పట్లు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తణుకు, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణ, తేతలి, ఇరగవరం, అత్తిలి మండలం కొమ్మర విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలోని ఆంధ్రా సుగర్స్, నరేంద్ర కూడలి, రాష్ట్రపతి రోడ్డు, హౌసింగ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, మదర్ థెరిసా, పెరవలి హైవే, దొడ్ల డైరీ పార్లర్ ప్రాంతాలతో పాటు తణుకు మండలంలోని తేతలి, పైడిపర్రు, అత్తిలి మండలంలో కొమ్మర, ఈడూరు, స్కిన్నెరపురం, కంచుమర్రు, బల్లిపాడు, వరిఘేడు, తిరుపతిపురం, గుమ్మంపాడు, ఇరగవరం మండలంలోని అన్ని గ్రామాలకు సరఫరా ఉండదని తెలిపారు.

రామన్నగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని శనివారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఈఈ కె.నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. గణేష్‌నగర్, గాంధీబొమ్మ సెంటర్, కొండాలమ్మ గుడి ఏరియా, వానపల్లిగూడెం, మిలటరీ కాలనీ, గవర్నమెంట్ ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల ఏరియాలు, మహాలక్ష్మీనగర్, సత్యవతి నగర్, టీటీడీ కల్యాణమండపం రోడ్డు, పీఅండ్ టీ కాలనీ, గుణ్ణం పంక్షన్ హాలు ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. ★ తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డు కాలనీలోని విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ కె.నరసింహమూర్తి తెలిపారు. నల్లజర్ల రోడ్డు, టీచర్స్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

చదువుతోపాటు నైతిక విలువలు అవసరం

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సత్యనారాయణ

మీనవల్లూరు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం మీనవల్లూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులను జిల్లా అదనపు పథక సంచాలకుడు, సహాయ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ అధికారి సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో ఆశీర్వాదం, మండల విద్యాధికారి-1 శీనివాస్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.పి.రాజ్‌కుమార్, సీఆర్‌పీ వాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయిబాబా కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలోని డీఎస్ చెరువు వద్ద సత్యసాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో నాలుగో రోజు శుక్రవారం సుమార్ 23 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సాయంత్రం బ్రహ్మశ్రీ నోరి నారాయణ మూర్తి ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. కార్యక్రమంలో తోట తిరుపతి, ఆకుల రాము, సూర్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఉరుకులు.. పరుగులు

కోత దశలో ఉన్న పంట

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వాతావరణంలో మార్పులతో అన్నదాత పంటను కాపాడుకునేందుకు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి అధిక వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తుపానుతో తీవ్రంగా నష్టపోయిన అన్నదాత మళ్లీ వాతావరణంలో మార్పులు వస్తుండటంతో గుండెల్లో గుబులు రేగుతోంది. చేతికొచ్చిన పంట ఏమవుతుందోనని దిగులు చెందుతున్నారు.

42 వేల ఎకరాల్లో... వ్యవసాయాధికారి రాజేష్ తణుకు నియోజకవర్గం పరిధిలో 42 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఇప్పటికి రెండుసార్లు పంట నీటమునిగింది. మొంథా తుపాను ప్రభావంతో పంటకు రకరకాల తెగుళ్లు సోకడంతో రైతులు సస్యరక్షణ మందులు పిచికారీ చేశారు. ఇప్పటి వరకు 10 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయి. ప్రస్తుతం స్వల్పకాలిక రకాలైన స్వర్ణ, సంపతి స్వర్ణ తదితరాలు కోతకు సిద్ధంగా ఉన్నాయి. మళ్లీ వర్షాలు పడితే అష్టకష్టాలు పడి కాపాడుకున్న పంటను నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళనలో ఉన్నారు.

మండలం	ఎకరాలు	రైతులు
అత్తిలి	15018	9010
ఇరగవరం	13904	7262
తణుకు	12507	7020

టార్పాలిన్ల కోసం నిరీక్షణ.. నియోజకవర్గంలో 23,282 మంది రైతులు వరిసాగు చేస్తున్నారు. అన్నదాతలకు 15,800 టార్పాలిన్లు అవసరమవుతాయని ప్రాథమికంగా వ్యవసాయాధికారులు అంచనా వేశారు. త్వరితగతిన పంపిణీ చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

ప్రతిభావంతులకు మానవత ప్రోత్సాహం

బహుమతులు అందుకున్న విజేతలతో సంస్థ సభ్యులు

తణుకు, గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతిభ ఉన్న విద్యార్థులను మానవత సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సంస్థ జిల్లా అధ్యక్షుడు కె.వెంకట సూర్యనారాయణ పేర్కొన్నారు. మానవత జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ ఆధ్వర్యంలో పైడిపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమతీ శతకంలోని పద్యాలపై మండలస్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మండపాక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.వర్షిత, ఎస్.సింధు ప్రియ, ప్రథమ, ద్వితీయ స్థానాలు, కొమరవరం జడ్పీ పాఠశాల విద్యార్థిని బి.శైలు తృతీయ స్థానం సాధించారు. పలువురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలకు తణుకు మండల ఛైర్‌పర్సన్ కటారి శారదాదేవి ఆర్థిక సహకారంతో బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విస్తరణ మరియు అభివృద్ధి కమిటీ కన్వీనర్ కోడూరి రాధాపుష్పావతి, జిల్లా శాంతి ర్యాలీ ఛైర్మన్ గమిని రాంబాబు, జిల్లా కన్వీనర్ వి.సతీష్‌బాబు, జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ డైరెక్టర్ ఆనాల ఆదినారాయణ, రాజమహేంద్ర శాఖ చీఫ్ అడ్వైజర్ రుద్రమదేవి పాల్గొన్నారు.

గ్రామాలు హరిత వనాల్లా మారాలి

రామన్నగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడి గ్రామాలు హరిత వనాల్లా మారాలని ఎంపీడీవో వి.చంద్ర శేఖర్ సూచించారు. తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో 10 వార్డులో చేయాల్సిన పనులపై మండల విస్తరణ అధికారి ఎం.వెంకటేశు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం రహదారుల్లో మొలిచిన పిచ్చిమొక్కలు, మురుగు బోదెలు, అంతర్గత రహదారుల్లో చెత్తను తొలగించారు. ఇంటింటికీ చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెదేపా గ్రామ అధ్యక్షుడు మద్దిపాటి రవితేజ, జనసేన గ్రామ అధ్యక్షుడు బి.నాగరాజు, తెదేపా సీనియర్ నాయకుడు మద్దిపాటి ధర్మేంద్ర, గ్రేడ్ వన్ కార్యదర్శులు ఆర్వీ బ్రహ్మం, టి.రవిచంద్ర, బి.ఫణికుమార్ పాల్గొన్నారు.

విదేశీ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

తణుకు, న్యూస్‌టుడే: విదేశీ, డిఫెన్స్, ఇతర రాష్ట్రాల మద్యం కలిగి ఉన్న వ్యక్తిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు తణుకు ఎక్సైజ్ సీఐ సత్తి మణికంఠరెడ్డి తెలిపారు. గురువారం రాత్రి ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో పట్టణంలోని టి.వేమవరం రోడ్డులో నివాసముంటున్న సకినాల వెంకట దుర్గ తాతేశ్వరరావును అరెస్టు చేసి అతని నుంచి 3 విదేశీ, 3 డిఫెన్స్, 2 తెలంగాణ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తాతేశ్వరరావు పండ్లు, ఫైనాన్స్ వ్యాపారాలు చేస్తూ హైదరాబాదు నుంచి మద్యం సీసాలు తీసుకొచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నాడని సీఐ మణికంఠరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు బి.లక్ష్మి, ఆర్.మధుబాబు, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు గంగాధర్, కనకదుర్గ పాల్గొన్నారు.

నడిరోడ్డుపై పుట్టినరోజు వేడుకలు

15 మందిపై కేసు

తణుకు, న్యూస్‌టుడే: పుట్టిన రోజు వేడుకల పేరిట శుక్రవారం రాత్రి స్థానిక వెంకటేశ్వర థియేటర్ కూడలి వద్ద కొంతమంది యువకులు బాణసంచా కాలుస్తూ, తారాజువ్వలు వేస్తూ హంగామా చేశారు. వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణ సీఐ ఎన్.కొండయ్య ఆధ్వర్యంలో పదిహేను మంది యువకులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు. పుట్టిన రోజు వేడుకల పేరిట రద్దీగా ఉండే రహదారులు, ప్రధాన కూడళ్ల వద్ద వ్యాపారులు, పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలగజేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలి

భాగ్యలక్ష్మిపేట (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం భాగ్యలక్ష్మిపేటలోని కార్యాలయంలో శుక్రవారం వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి ఏపీభవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ వినతులు స్వీకరించారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర డైరెక్టర్ పద్మనాభుని మురళి, నాయకులు పాల్గొన్నారు.

బాలికల అథ్లెటిక్స్ లీగ్ పోటీలు

విజేతలతో సంఘ నాయకులు, వ్యాయామోపాధ్యాయులు

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: అస్మిత అండర్ 14, 17 బాలికల అథ్లెటిక్స్ లీగ్ - 2025ను తణుకు జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి బాబూరావు సంకు సూర్యనారాయణ తెలిపారు. అథ్లెటిక్స్ అండర్ 14 బాలికల పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి, అండర్ 17 పోటీలను సంఘ అధ్యక్షుడు సి.హెచ్.సత్యనారాయణ ప్రారంభించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి 250 మంది క్రీడాకారులు పాల్గొనగా 33 మంది విజేతలయ్యారు. వారందరికీ ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.ఎం.నాగరాజ్యం, వి.రజని, ఎం.విజయదుర్గా, కె.స్వరూప, అనీల్, వంశీయ ఎస్ శ్రావణి పోటీలను పర్యవేక్షించారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు చంద్రశేఖర్ ఎంపిక

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం మోదుగగుంట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు బడుగు చంద్రశేఖర్ శుక్రవారం విజయవాడలో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రథమ స్థానం పొందడంతో పాటు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ని పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

తణుకు, న్యూస్‌టుడే: ప్రతి విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీవోఏ) ద్వారా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని డీఆర్‌డీఏ (ఇన్‌స్టిట్యూట్ బిల్డింగ్) డీపీఎం డి.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలో తణుకు, తాడేపల్లిగూడెం, ఆచంట, నరసాపురం మండలాల్లోని వీవోఏ, ఏపీలకు 2025-26 వార్షిక ప్రణాళికలు, మాడ్యూల్‌పై ఈ నెల 17 నుంచి నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పారిశుద్ధ్యం, ఉపాధి, జీవనోపాధి, మార్కెటింగ్, సామర్థ్యాల పెంపు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తణుకు ఇన్‌ఛార్జి ఏపీఎం జి.లక్ష్మి, తాడేపల్లిగూడెం, ఆచంట, నరసాపురం, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

జీవనోపాధి మెరుగుకు తోడ్పాటు

దాణా అందిస్తున్న నాయకులు, అధికారులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మహిళల జీవనోపాధి మెరుగుపరిచే విధంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు పెరటికోళ్లను అందజేస్తోందని అత్తిలి ఏపీఎం అహ్మద్ తెలిపారు. అత్తిలి మండల సమాఖ్య భవనంలో శుక్రవారం స్వయం సహాయక సంఘాలకు చెందిన 120 మంది మహిళలకు రూ.6 లక్షల విలువైన పెరటి కోళ్లను అందించారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామీణ మహిళలకు పీఎంఈజీపీ ద్వారా 35 శాతం రాయితీ ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్యనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు పోలిశెట్టి చందు, ఏఎంసీ ఛైర్మన్ ప్రసాద్, తెదేపా గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, డీసీ ఛైర్మన్ సురేష్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

కులాలకు అతీతంగా హిందూ సమ్మేళనం

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి మొదటి సమావేశాన్ని గురువారం శశి ఇంజినీరింగ్ కళాశాలలో ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ కార్య కారిణి సభ్యుడు ఓలేటి సత్యనారాయణ, గోదావరి విభాగ సంఘచాలక్ మంతెన రామచంద్రరాజు, ఆంధ్రప్రాంత సహసంఘచాలక్ సుంకవల్లి రామకృష్ణ, సమితి కార్యదర్శి ముత్తారామారావు, కోశాధికారి పేరూరి బాలకాశయ్య మాట్లాడుతూ ఈ నెల 28న ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో రెండో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కులాలకు అతీతంగా హిందూ సమ్మేళనాన్ని డిసెంబరు 1న తాడేపల్లిగూడెం ఎన్‌కే గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలు కులాలకు చెందిన పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా సురేశ్

తణుకు, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా తనను నియమిస్తూ వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు తణుకు పట్టణానికి చెందిన పొట్ల సురేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, డీజే.సుధాకర్‌బాబు, జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

(c) eenadu

శంకరయ్యా..
అంటకాగితే అంతేనయ్యా!

ఈనాడు, కడప : పులివెందుల అంటేనే రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్న ప్రాంతం.. అక్కడ ఏ పోలీసు అధికారైనా వైఎస్ కుటుంబానికి జీ హుజూర్ అనాల్సిందే. అధికారంలో ఉన్నా.. లేకపోయినా వారు చెప్పినట్లు నడవాల్సిందే. కానీ పదేళ్ల కిందట వైఎస్ కుటుంబానికే ఎదురొడ్డి నిలిచిన సీఐ శంకరయ్య.. రక్షణ కోసం నలుగురు గన్‌మెన్లతో భద్రత పెంచుకున్న వ్యక్తి.. ఇప్పుడు ఆ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి చెడ్డపేరు తెచ్చుకోవడమే కాకుండా.. సర్వీసు నుంచి వైదొలగాల్సిన పరిస్థితి వచ్చింది. వివేకా హత్య తర్వాత సీఐ శంకరయ్య వ్యవహారశైలి మారిపోయింది. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకే లీగల్ నోటీసు పంపేలా మార్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశించడంతో నేడు ఉద్యోగమే దూరమైంది.

● 2011-12లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పులివెందుల సీఐగా శంకరయ్య విధులు నిర్వహిస్తున్నారు. వైకాపాకు చెందిన రహంతుల్లా అనే కార్యకర్త.. ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఎదురు తిరిగాడనే కారణంతో అతన్ని స్టేషన్‌కు పిలిపించి శంకరయ్య తనదైన శైలిలో బుద్ధి చెప్పారు. ఈ విషయం అప్పట్లో జగన్ వరకు వెళ్లింది.. పెద్ద ఎత్తున కార్యకర్తలతో పులివెందుల పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి పార్టీ కార్యకర్తలతో ధర్నాకు దిగారు. ఏ మాత్రం జంకని సీఐ జగన్‌తో సహా 500 వైకాపా కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు. ఆ ఘటన తర్వాత సీఐకి పులివెందులలో ముప్పు ఉందనే ఉద్దేశంతో గన్‌మెన్లతో భద్రత కల్పించారు. సీఐ ఎక్కడికి వెళ్లినా నలుగురు భద్రతా సిబ్బంది రక్షణగా ఉండేవారు. ఈ పరిణామం అప్పట్లో రాష్ట్రంలో సంచలనంగా మారింది. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదే సీఐ పూర్తిగా మారిపోయారు. 2019 ఆరంభంలోనే రెండోసారి పులివెందుల సీఐగా విధుల్లో చేరారు. 2019 మార్చి 15న వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. ఈ ఘటనపై రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదనే అభియోగాలు ఎదుర్కొన్నారు. హత్య జరిగిందని తెలిసినా దాచిపెట్టే ప్రయత్నంలో భాగస్వామ్యులయ్యారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ పరిణామాల క్రమంలో ఉద్యోగాన్ని సైతం పోగొట్టుకున్నారు.

అనధికారిక నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామ పంచాయతీల అనుమతి లేకుండా నిర్మించిన అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్‌పర్సన్, వైఎస్సార్ కడప జిల్లా జేసీ అదితి సింగ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 12న జీవో జారీ చేసిందన్నారు. 120 రోజుల లోగా www.bps.ap.gov.in లో లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో అనధికారికంగా వేసిన లేఅవుట్లు, నిర్మించిన భవన నిర్మాణదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



పెట్టుబడులకు మణిహారం కడప

అమెరికా అనుబంధ సంస్థతో ఒప్పందం చేసుకుంటున్న కలెక్టర్ శ్రీధర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్నో వనరులున్నాయని పెట్టుబడులకు అనుకూలమని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అమెరికా అనుబంధ సంస్థ మాక్స్‌వెల్ బయోసైన్సెస్ ప్రతినిధి డాక్టర్ చేతన్ టమహంకర్‌తో పులివెందులలోని ఏపీ కార్ల్ సీఈవో శ్రీనివాస ప్రసాద్ కలెక్టర్ సమక్షంలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బెంగళూరు విమానాశ్రయానికి బెంగళూరు దగ్గరలో ఉన్న నేపథ్యంలో విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ఎక్కువగా అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీ కార్ల్ శాస్త్రవేత్త శివప్రసాద్, అడ్మిన్ లక్ష్మీప్రసాద్ తదితరులున్నారు.

వివాదాస్పదంగా మారిన భూమిని చదును చేస్తున్న యంత్రం

◆ యంత్రాలతో యథేచ్ఛగా పనులు
◆ అక్రమార్కుల కన్ను.. కబ్జాలకు దన్ను

డీకేటీ.. రూ.కోట్ల భూములు లూటీ

సిద్దవటం, న్యూస్‌టుడే : కడప నగరానికి కూతవేటు దూరంలో ఉన్న సిద్దవటం మండల పరిసరాల్లోని భూముల విలువ రూ.కోట్లల్లోనే ధర పలుకుతోంది. ప్రభుత్వ భూమి అయినా, డీకేటీ అయినా ఇక్కడ ఖాళీగా కన్పిస్తే చాలు అక్రమార్కుల కన్ను పడుతోంది. వాటిని కాజేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎలాగైనా దక్కించుకోవాలని పావులు కదుపుతున్నారు. కాసులకు కక్కుర్తి పడి సిబ్బంది వారికి సహకరిస్తుండడంతో రాత్రికి రాత్రే భూమి చదును చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. వీటిపై ఫిర్యాదులొస్తే హెచ్చరిక ఫలకాలు ఏర్పాటు చేయడం, కొన్నాళ్లకు మళ్లీ కబ్జాలు పరిపాటిగా మారింది. ఇలా భూముల కోసం అక్రమార్కులు పోటీ పడుతుండడంతో దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతున్నాయి. సిద్దవటం మండలంలోని టక్కోలులో చర్చనీయాంశమైన ఉదంతం ఇది.

● కడప నగరానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి 1998లో టక్కోలు రెవెన్యూ గ్రామంలోని సర్వే సంఖ్య 343/2లో సుమారు 4.50 ఎకరాల ప్రభుత్వ భూమికి డీకేటీ పట్టా పొందారు. వంక పోరంబోకుగా ఉన్న ఆ భూమిని తాను పనిచేస్తున్న శాఖలోని మరో ఉద్యోగికి విక్రయించారు. దీనిపై స్థానిక నాయకుడి కన్ను పడింది. ఎలాగైనా కాజేయాలని తనకున్న పలుకుబడితో 2015లో అది ప్రభుత్వ భూమి అని పత్రాలను రద్దు చేయాలంటూ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అధికారులు సంబంధిత పట్టాదారునికి నోటీసులు జారీ చేశారు. సమాధానం లేకపోవడంతో భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి రంగంలోకి దిగారు. రాత్రికి రాత్రే మామిడి మొక్కలు నాటారు. సమాచారం తెలుసుకున్న అధికారులు నిబంధనలకు విరుద్ధంగా మొక్కలు నాటారని అప్పట్లో వాటిని తొలగించి హెచ్చరిక ఫలకం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇది వివాదస్పదంగా ఉండేది. రెండు రోజుల కిందట ఆ భూవివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. కడపకు చెందిన మరో వ్యక్తి దీనిని కొనుగోలు చేసినట్లు తెలుస్తుండగా గురువారం యంత్రంతో ఆ భూమి చదును చేసే పనులు ప్రారంభించారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది భూమి వద్దకు వెళ్లి పనులు అడ్డుకునే ప్రయత్నం చేసి పూర్తి కాకుండానే వెనుదిరిగి వచ్చారు.

వివాదాస్పద భూమిపై విచారణ

టక్కోలు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి కడపకు చెందిన ఓ వ్యక్తి పేరిట ఉంది. కొన్నేళ్ల కిందట ఆయన డీకేటీ పట్టా పొందినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ భూమిని యంత్రంతో చదును చేస్తుండడంతో అడ్డుకునే ప్రయత్నం చేశాం. ఆ భూమిపై పూర్తి వివరాలు సేకరించేందుకు విచారణ చేపట్టాం. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకుంటాం.
- తిరుమలబాబు, తహసీల్దారు, సిద్దవటం

ఊడలమర్రి.. 600 ఏళ్ల మర్రి

కడప శివారులోని వాటర్‌గండి సమీపంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అడుగు పెట్టగానే అతిపెద్ద ఊడలమర్రి రారమ్మని ఆహ్వానిస్తుంది. ఆరేడు తరాలను చూసిన ఈ తరువు వయసు ఆరు శతాబ్దాలని అర్చకులు చెబుతున్నారు. ఆవరణలో దాదాపు 50 మీటర్ల చుట్టుకొలతతో ఊడలు విస్తరించి ఉండగా చెట్టు మొదలు కన్పించకుండా ఊడలు పాతుకుపోయాయి. గతంలో పలుమార్లు చెట్టు విస్తరించకుండా శాఖలు కత్తిరించడంతో విస్తరించాల్సిన వట వృక్షం కాస్త చిన్నబోయింది. శివయ్య దర్శనానికి వచ్చే భక్తులు ఆసక్తిగా చెట్టు వివరాలు తెలుసుకుంటారని ఆలయ అర్చకులు రోశయ్య తెలిపారు. - ఈనాడు, కడప

గండి.. ఆదాయం దండి

చక్రాయపేట, న్యూస్‌టుడే: గండి వీరాంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని సహాయ కమిషనర్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. 84 రోజులకు దేవస్థానానికి రూ. 25,07,015 నగదు, 0.7 మిల్లీ గ్రాముల బంగారం, 800 గ్రాముల వెండి, అన్నదాన హుండీ ద్వారా రూ. 66,247లు భక్తులు సమర్పించినట్లు ఈవో తెలిపారు.

శిల్పం చెప్పే సీతా కల్యాణం

పక్క చిత్రంలోని శిల్పం చూశారా.. ఎత్తైన పీటపై నిలబడి వరుడి నెత్తిన తలంబ్రాలు పోస్తున్న వధువు, అనంతరం వరుడు తలంబ్రాలు పోసి, తాళి కట్టే ఘట్టం ఏం చెబుతోందో తెలుసా.. జగదానంద కారకుడు, జానకి ప్రాణ నాయకుడైన శ్రీరాముడి పెళ్లితంతును తెలిపే సీతా కల్యాణ ఘట్టాలివి. ఒంటిమిట్ట కోదండ రామయ్య కోవెలలో భక్తులకు కనువిందు చేసే ఇలాంటి గాథలు అనేకం ఆలయంలో ఉన్నాయి. వచ్చామా.. స్వామిని దర్శించుకున్నామా..? వెళ్లిపోయామా? అన్నట్లు కాకుండా కొందరు ఆ శిల్ప సౌందర్యాన్ని తిలకిస్తూ నాటి రామాయణ గాథలను కనులారా వీక్షించి ఆధ్యాత్మిక దివ్యానుభూతిని పొందుతున్నారు. తరాలు మారినా, కాలం కరిగినా వారి పరిణయ క్రతువును కళ్లకు కట్టే ఆ శిల్పం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

రామాలయం సరిహద్దుల గుర్తింపు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయం దర్శనానికి వస్తున్న భక్తులకు విడిది వసతి కల్పించాలని తితిదే వంద గదులను చేపట్టాలని గత నెల 28న రూ.37 కోట్లు పరిపాలన అనుమతినిచ్చింది. ఈ నేపథ్యంలో సివిల్ విభాగం ఎం.నాగరాజు, ఏఈ కె.అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో మూడు ప్రదేశాల్లో పడదగిన లోతు గుంతలు తవ్వించారు. సేకరించిన మట్టిని చెన్నై ఐఐటీ ప్రయోగశాలకు పంపుతున్నట్లు ఏఈ తెలిపారు. కళ్యాణ వేదికకు ఎదురుగా సర్వే సంఖ్య 1519లో 1.45 ఎకరాల స్థలం ఖాళీగా ఉండటంతో అక్కడ యాత్రికులు బస చేయడానికి అనువుగా ఉంటుందని సర్వేయర్లతో కొలతలు తీయించారు. కొంత ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. తితిదే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ నిర్మాణాలను త్వరలో తొలగిస్తామని వివరించారు.

అల్లంత ఎత్తున.. ఆకాశ హర్మ్యాన

సముద్రమట్టానికి 4,312 అడుగుల ఎత్తు.. మేఘాలను తాకుతున్నట్లు గిరి సొగసులు.. దుప్పటిలా కప్పేసిన మంచు.. వణికించే చలి.. మాటలకందని ఇలాంటి అనుభూతులను వింటుంటే కళ్లెదుట కళ్లముందు కన్పిస్తుంది. ఏ ఊటీలోనో ఉన్నామనిపిస్తుంది. కానీ ఈ ప్రకృతి అందాలన్నీ ఆంధ్రా ఊటీగా పేరొందిన హార్సిలీహిల్స్‌వి. తిరుమల కొండ 3,600 అడుగుల ఎత్తులో ఉండగా ఆ విషయాన్ని గుర్తు చేసేలా ఘాట్ రోడ్‌లో శ్రీవారి పాదాలు, గరుడ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి మరింత ఎత్తుకు వెళ్తేగానీ ఇక్కడి అందాలను ఆస్వాదించలేం.
- న్యూస్‌టుడే, బి.కొత్తకోట

స్వచ్ఛంగా పనులు.. హర్షించరా జనులు

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం

దువ్వూరు మండలం గుడిపాడులో అధికారులు, కార్మికుల ర్యాలీ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ నెల 21న వినూత్న ప్రత్యేక కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో శుక్రవారం జరిగింది. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో భాగంగా థీమ్-5 అయిన పరిశుభ్రత-పచ్చదనం కలిగిన గ్రామ పంచాయతీపై కూటమి ప్రభుత్వం ఒకరోజు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే..! అందులో భాగంగా జిల్లాలో హరిత రాయబారులకు ఒకరోజు సామర్థ్య పెంపుదల శిక్షణ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. జడ్పీ సీఈవో ఓబులమ్మ ముద్దనూరు గ్రామ పంచాయతీలో పాల్గొన్నారు. ఆమె వెంట జమ్మలమడుగు డీఎల్‌పీవో నూర్జహాన్, మండల ఉప అభివృద్ధి అధికారి వీరభద్రుడు, ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతం అయ్యేలా చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో హరిత రాయబారులు జిల్లావ్యాప్తంగా పాల్గొని ఆయా గ్రామాలను శుభ్రం చేశారు. వీధుల్లో నుంచి చెత్త తొలగించడం, మురుగు కాలువల శుభ్రత, తడి.. పొడి చెత్తలను వేరుచేయడంతో పాటు మరిన్ని కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలను నెలలో ఒకటి, రెండుసార్లు అయిన ఎంపిక చేసిన గ్రామాల్లో చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

దారి చూపే నేస్తం.. స్కాన్ చేస్తే దిశానిర్దేశం

కడప విద్య, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొచ్చింది. విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సులువుగా వెళ్లడానికి చర్యలు చేపట్టింది. పదో తరగతి విద్యార్థుల సౌకర్యార్థం హాల్ టికెట్టుపై క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తోంది. ఇప్పటి వరకు విద్యార్థులు ఇంటి నుంచి బయలుదేరి, పట్టణానికి చేరుకొని అక్కడి పరీక్షా కేంద్రాన్ని గుర్తించడం కష్టంగా ఉండేది. విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. హాల్ టికెట్టుపై క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల విద్యార్థుల ఇబ్బందులకు తెరపడనుంది. ఎలాంటి అడ్డంకులు, జాప్యం లేకుండా కేంద్రానికి చేరుకోవచ్చు.

● పరీక్ష కేంద్రాల కేటాయింపులో జంబ్లింగ్ పద్ధతి ఎప్పటి నుంచో అమల్లో ఉంది. ఈ పద్ధతి వల్ల పట్టణ ప్రాంతాల్లో పరీక్షలు రాయాల్సిన విద్యార్థులు కేంద్రాన్ని గుర్తించి, వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. కాపీయింగ్ నిరోధానికి ఇది మంచి పద్ధతి అయినప్పటికీ సమీప ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణ ప్రాంతంలో చాలా పరీక్ష కేంద్రాలు ఉంటాయి. తమకు కేటాయించిన కేంద్రం ఏదో తెలియక ఇబ్బందులు పడేవారు. మదనపల్లె పట్టణంలో 18 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. ఏ కేంద్రానికి కేటాయించారో తెలియక ఇబ్బందులు పడుతుంటారు.

● పదో తరగతి పరీక్షలంటే విద్యార్థులకు తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. వారి తల్లిదండ్రుల సైతం ఆందోళన చెందుతారు. పరీక్షల మొదటి రోజున కేంద్రానికి చేరుకోవడం చాలామందికి సవాలుగా మారుతోంది. పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి విద్యార్థులు పడే కష్టాలు వర్ణనాతీతం. ఇబ్బందులను నివారించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని జిల్లా విద్యాధికారి షంషుద్దీన్ తెలిపారు.

జిల్లాలో ఇలా..
మండలాలు : 36
ఉన్నత పాఠశాలలు 586
పదో తరగతి విద్యార్థులు: 27,800
పరీక్ష కేంద్రాలు : 161

అడుగుకో స్తంభం.. కరెంటోళ్లకో దండం!

జనావాసాల్లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు వేయండి మహాప్రభో అని వేడుకున్నా స్పందించని కరెంటోళ్లు అక్కడ ఓ ఉపకేంద్రాన్నే సృష్టించారు. మానవ మాత్రులెవరూ లేని కాలనీలో ఎటు చేసినా స్తంభాలు వేశారు.. వీధి దీపాలు వెలిగించారు.. వాడవాడలా మొండిగోడలు, ఆపై చీకిచెట్లతో నిండిన కాలనీ రాత్రిళ్లు జిగేల్ జిగేల్ మంటూ మెరుస్తోంది. కడప శివారు నానాపల్లిలో కనిపించే ఈ దృశ్యాన్ని చూసిన వారంతా ముక్కున వేలేసుకుంటుంటున్నారు. అడుగుకో స్తంభం చూసిన వారంతా కరెంటోళ్లకో దండమంటున్నారు. **- ఈనాడు, కడప**

రెక్కలు ముక్కలు.. బిల్లులకు చుక్కలు

జిల్లాలో ఉపాధి బకాయిలు రూ.13 కోట్లు

కడప, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ. 257.84 కోట్లు వెచ్చించారు. వేతనాలకు రూ. 168.39 కోట్లు, సామగ్రికి రూ. 74.71 కోట్లు, పరిపాలన అవసరాల నిమిత్తం రూ. 15.73 కోట్లు ఖర్చు చేశారు. ఆగస్టు 18 నుంచి సన్న, చిన్నకారు రైతులు, కూలీలకు వేతనాలను విడుదల చేయలేదు. మూడు నెలలుగా పైసా చేతికి రాలేదు. జిల్లావ్యాప్తంగా చూస్తే రూ. 13 కోట్లు రావాల్సి ఉంది. ఈ ఏడాది జులై చివరి వారం నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఖరీఫ్ సీజను పనులు ఉండడంతో కూలీల సంఖ్య కూడా జిల్లాలో పది వేలకు లోపే ఉండేది. కలెక్టరు కూలీల సంఖ్యను పెంచాలని రెండు వారాలుగా చెబుతుండడంతో నేడు ఆ సంఖ్య 25 వేలకు చేరుకొంది. సకాలంలో అందాల్సిన బిల్లులు నెలల తరబడి అందడం లేదని ఆందోళన చెందుతున్నారు.

త్వరలో వస్తాయి

జిల్లాలో శ్రమజీవులకు మూడు నెలలుగా వేతనాలు రావాల్సిన మాట వాస్తవమే. అదే విధంగా మినీ గోకులాలు, సిమెంటు రహదారుల నిర్మాణం, పండ్ల తోటలు సాగు చేసుకున్న రైతులకుగాను సామగ్రి విభాగంలో నిధులు రావాల్సి ఉంది. ఇప్పటికే బిల్లులను అప్‌లోడ్ చేశాం. త్వరలో బిల్లులు విడుదల చేయనున్నారు. వేతనాలు కూడా రానున్నాయి.
- ఆదిశేషారెడ్డి, జిల్లా పథక సంచాలకులు

ఉపాధి పథకం అమలు సమాచారం

జిల్లాలో 2,24,850 కుటుంబాలకు జాబ్‌కార్డులు ఇచ్చారు. అందులో 1,48,937 కుటుంబాలు (వ్యక్తిగతంగా 2,47,897 మంది) పని చూపాలని అధికారులను అడిగారు. అందులో 1,34,559 కుటుంబాలు (వ్యక్తిగతంగా 2,11,596 మందికి) పనులు కల్పించారు.

మాట్లాడుతున్న లెజిస్లేటివ్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్, చిత్రంలో కలెక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్, కమిటీ సభ్యులు

జిల్లా నివేదికను అసెంబ్లీకి సమర్పిస్తాం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను అవసరాలకు వినియోగించకుండా పక్కదారి పట్టించారు. పర్యాటక శాఖ నుంచి వచ్చిన నిధులను పులివెందులలో 'అడా'కు తరలించారు. నిధుల ఖర్చుపై ఆరా తీస్తే పక్కదారి పట్టినట్లు తేలింది. వీటన్నింటిపై పూర్తిస్థాయి నివేదికను అసెంబ్లీకి అందించి తగు చర్యలు తీసుకునేలా చూస్తామని అసెంబ్లీ పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ ఛైర్మన్ రవికుమార్ అన్నారు. కడప కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత అయిదేళ్ల కాలంలో పాడా నిధులపై కూలంకుషంగా పరిశీలించామన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఎన్నో అభ్యంతరాలున్నాయన్నారు. వైవీయూ, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు ఏటా తగ్గుతున్నాయన్నారు. వీటిపై పూర్తిస్థాయిలో నివేదికను అసెంబ్లీకి సమర్పిస్తామని తెలిపారు. అంతకుముందు కలెక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్, కమిటీ సభ్యులతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధరను గెలవలేక.. పంట వదల్లేక!

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో మామిడి తరువాత ప్రధాన ఉద్యాన పంట అరటి. ఏడాది మొత్తం పండించే పంట ప్రస్తుతం ధరలు లేక డీలా పడుతోంది. శ్రావణ మాసంలో టన్ను రూ. 16 నుంచి రూ. 20 వేల వరకు ధరలు పలికిన జీ9 రకం (పచ్చ అరటి) - కార్తిక మాసం చివరికి రూ. 4 నుంచి రూ. 6 వేల మధ్యకు చేరింది. దీంతో ప్రస్తుతం పంట ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని చెబుతున్నారు.

వ్యాపారి కొనేది కిలో రూ.4కు
బహిరంగ విపణిలో విక్రయం రూ.40

● ఉమ్మడి జిల్లా పరిధిలో 20 వేల హెక్టార్లలో అరటి సాగు చేస్తుండగా రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలో ప్రతి ఏటా 10,500 నుంచి 12 వేల ఎకరాల్లో సాగుబడి ఉంటుంది. ఎక్కువగా సాగు చేసే జీ9 టిష్యూ కల్చర్ రకం ప్రస్తుతం ధరలు పతనం కావడంతో రైతులకు నష్టాలను మిగుల్చుతోంది. మిగతా రకాలకు మోస్తరు ధర.

● జీ9 రకం ధరలు పూర్తిగా పతనమవగా సుగంధాలు టన్ను రూ. 8 వేలు, అమృతపాణి రకం రూ. 16 వేల నుంచి రూ. 20 వేల మధ్య పలుకుతున్నాయి. అవి తక్కువ విస్తీర్ణంలో సాగవడం, ప్రస్తుతం ఎక్కడా దిగుబడి లేకపోవడంతో ఓ మాదిరి ధరలు పలుకుతున్నాయని రైతులు చెబుతున్నారు.

● మార్కెట్లో ఏ రకం అరటి పండైనా డజను రూ. 50 నుంచి నాణ్యతను బట్టి రూ. 70 వరకు పలుకుతున్నాయి. రైతు వద్ద మాత్రం కిలో రూ. 4 నుంచి రూ. 6కే కొంటున్నారు. వినియోగదారుల పైనా భారం పడుతోంది.

పెరిగిన సాగు విస్తీర్ణం

జిల్లా, మండలాల పరిధిలో ఈ ఏడాది అరటి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. కొందరు మామిడి తోటలు కొట్టివేసి అరటిని సాగు చేయడం ప్రారంభించారు. అంతేగాక కోడూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, అనంతపురం వంటి ప్రాంతాల నుంచి ఒకేసారి దిగుబడులు మార్కెట్లకు చేరుతున్నాయి. సరఫరా పెరిగితే డిమాండ్ తగ్గుతుంది. దానికి అనుగుణంగా ధరలు పతనమవుతాయి. చలి, తేమ వాతావరణం వల్ల కాయలు త్వరగా ముదరడం, పక్వానికి రావడం జరుగుతుంది. వర్షాలు కురుస్తుండడంతో అరటి నాణ్యత కొంతమేర తగ్గుతుంది. ఈ కారణాల వల్ల ప్రస్తుతం అరటి ధరలు దిగజారుతున్నాయి. జనవరి తరువాత మళ్లీ పుంజుకునే అవకాశం ఉంటుంది.
- ఎం.వెంకట భాస్కర్, ఉద్యాన శాఖ అధికారి, రైల్వేకోడూరు

విపణిలో డజను పండ్లు రూ. 50 నుంచి రూ.70

తోటల వద్ద కొనే అరటి కిలో రూ.4 నుంచి రూ.6 మాత్రమే

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోను మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయం, ఆలంఖాన్‌పల్లె, కడప.
కడప : 99899 97626

(c) eenadu

రాజీపడేలా అవగాహన కల్పించండి

మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయలక్ష్మి

సిద్దవటం, న్యూస్‌టుడే : కేసులు కొనసాగడంతో కలిగే నష్టాలపై ఇరువర్గాల వారికి అవగాహన కల్పించి రాజీపడేలా కృషి చేయాలని సిద్దవటం కోర్టు జడ్జి విజయలక్ష్మి సూచించారు. సిద్దవటంలోని న్యాయస్థానంలో శుక్రవారం పలు కేసుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. అన్నదమ్ములు, దంపతులు ఇతరుల కేసులు నడుస్తుంటే వాటి వల్ల కలిగే ఇబ్బందులు, నష్టాలను వారికి వివరించాలన్నారు. ఒంటిమిట్ట సీఐ నరసింహారాజు, సిద్దవటం, అట్లూరు, ఒంటిమిట్ట ఎస్సైలు, న్యాయస్థానం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సిద్దవటంలోని పెన్నానది ఒడ్డున ఉన్న శ్రీకామాక్షి సిద్దవటేశ్వరస్వామి కోవెలను ఆమె తన కుటుంబ సభ్యులతో సందర్శించి పూజలు నిర్వహించారు.

మానవత్వం చూపించాలి

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న జమాతే సేవా సంఘం నాయకులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఆధునిక ప్రపంచంలో మానవత్వం కనుమరుగవుతోందని.. తద్వారా ఒకరికి ఒకరూ అండగా నిలువలేక పోతున్నారని జమాతే ఇస్లామి హింద్ కేంద్ర ప్రతినిధి మౌలానా ఇందాదుల్లా హుస్సేని ఆవేదన వ్యక్తం చేశారు. కడప నగరం బెల్లంమండి వీధిలోని మదరసాలో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో పొరుగు వారి హక్కుల గోడ పత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో పురోగతిని సాధించిన మనిషి, ప్రశాంతమైన సాధికారిత జీవితాన్ని పొందుతూ... మన తోటి పొరుగు వారికి కూడా సాయపడేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో జమాతే సేవ సంఘం అధ్యక్షుడు రహమతుల్లా, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

ఉపాధికి నిచ్చెన

- కోటిరెడ్డి మహిళా కళాశాలలో విద్యార్థినులకు సాగు పాఠాలు
- సర్టిఫికెట్ కోర్సుగా తర్ఫీదు ఇస్తున్న అధ్యాపకులు

చదువుతో పాటు వివిధ అంశాలపై పట్టు సాధించేలా.. స్వయం ఉపాధిపై దృష్టి సారించేలా చేయాలన్న లక్ష్యంతో నగరంలోని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో (ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్) పలువురు విద్యార్థినులకు పుట్ట గొడుగుల పెంపకంపై శిక్షణ ఇస్తున్నారు. ప్రధానంగా బోటనీ విభాగంలో విద్యార్థినులకు పుట్టగొడుగుల పెంపకంపై సర్టిఫికెట్ కోర్సుగా ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నామని అధ్యాపకులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, కడప విద్య**

వెలుతురు లేని గదిలో పాల పుట్టగొడుగుల తయారీలో విద్యార్థినులు

తయారీ ఎలాగంటే..

పుట్ట గొడుగుల పెంపకం కోసం వరిగడ్డి, గోధుమగడ్డి, అరటి ఆకులను వినియోగించవచ్చు. అందుబాటులో ఉన్న వరిగడ్డిని సేకరించిన తరువాత దాన్ని చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించాలి. వాటిని వేడినీటిలో బాగా ఉడకపెట్టడం ద్వారా లేదా కెమికల్ ట్రీట్‌మెంట్ ద్వారా సూక్ష్మజీవ రహితం చేయాలి. అనంతరం చెత్తను ఒక ప్లాస్టిక్ షీట్‌పైన నీడలో ఆరబెట్టాలి. మిల్కీ మష్రూమ్ అయితే మిల్కీ మష్రూమ్ విత్తనాన్ని లేదా ఆయిస్టర్ అయితే ఆయిస్టర్ విత్తనాన్ని ఉపయోగించి బెడ్స్ తయారు చేయాలి. ఈ బెడ్స్‌ను వెలుతురు లేని గదిలో 20 నుంచి 25 రోజుల వరకు ఉంచితే అందులో తెల్లటి మైసిలియం పెరుగుతుంది. ఆ బెడ్స్‌ను మట్టిని ఉపయోగించి కేసింగ్ చేయాలి. ఈ దశ మిల్కీ మష్రూమ్‌కు ఉంటుంది. ఆయిస్టర్ మష్రూమ్‌కి ఉండదు. కేసింగ్ చేసిన బెడ్స్‌ను వెలుతురున్న గదిలో ఉంచితే 15 నుంచి 20 రోజులలో పుట్టగొడుగులు చిన్న పరిమాణంలో గల పిన్ హెడ్స్ రూపంలో కనిపిస్తాయి. తర్వాత రెండు, మూడు రోజుల్లో పుట్టగొడుగులను హార్వెస్ట్ చేయవచ్చు. వీటి పెంపకానికి రూ.10 వేలలోపే పెట్టుబడి సరిపోతుంది. ఒక కేజీ విత్తనానికి దాదాపు ఆయిదు కేజీల వరకు పుట్టగొడుగులు పొందవచ్చు.

ఇష్టంతో నేర్చుకున్నాం

పుట్ట గొడుగులు ఎలా పెంచాలన్న విషయాన్ని పూర్తి స్థాయిలో తెలుసుకున్నాం. కళాశాలలో తయారు చేసిన పుట్టగొడుగులను ఇప్పటికే ఓ మారు మా ప్రిన్సిపల్‌కి అందించాం. ఇంకా రానున్నాయి. స్వయంగా ఉపాధి పొందేందుకు ఉపయోగపడేలా కళాశాలలో ఇలాంటి శిక్షణ తీసుకోవడం సంతోషంగా ఉంది. **- జాహ్నవి, బీఎస్సీ బోటనీ, మూడో సంవత్సరం విద్యార్థిని**

తక్కువ ఖర్చుతో స్వయం ఉపాధి

స్వయం ఉపాధి చూసుకోవాలనుకున్నప్పుడు అతి తక్కువ ఖర్చుతో ఉపాధి దొరికేలా పుట్ట గొడుగుల పెంపకం శిక్షణ ఉపయోగపడనుందని నమ్ముతున్నాం. ఎందుకంటే తక్కువ ఖర్చుతో చేసుకోగలిగిన పని కావడమే అందుకు కారణం. చదువుతో పాటు కళాశాలలో ఇలాంటి శిక్షణలు మాకు దొరికిన అవకాశంగా భావిస్తున్నాం. శిక్షణలో మరిన్ని మెలకువలు నేర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటాం. **- సాయి, బీఎస్సీ బోటనీ, మూడో సంవత్సరం విద్యార్థిని**

కుటీర పరిశ్రమగా ప్రారంభించవచ్చు

కళాశాలలో నాలుగేళ్లుగా సర్టిఫికెట్ కోర్సుగా పుట్ట గొడుగుల పెంపకాన్ని విద్యార్థినులకు నేర్పిస్తున్నాం. ఆయిస్టర్, మిల్కీ మష్రూమ్ పెంపకం గురించి ఇక్కడ శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థినులు వారు చదువు పూర్తయిన తరువాత వారి ఇంటి వద్ద కేవలం ఒక్క గది ఉంటే తద్వారా పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రారంభించవచ్చు. అవసరమైతే మేమే వెళ్లి నేర్పించగలం. దీన్ని కుటీర పరిశ్రమగా ఆరంభిస్తే విద్యార్థులకు బ్యాంకు ద్వారా రుణం కూడా లభిస్తుంది. **- డాక్టర్ సుబ్రహ్మణ్యం, బోటనీ విభాగాధిపతి, కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల**

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబసభ్యులు నేడు (శనివారం, నవంబర్ 22న), రేపు (ఆదివారం, నవంబర్ 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

• వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

శిశు గృహానికి చిన్నారి అప్పగింత

బాలల సంరక్షణలో ఉన్న చిన్నారి

అరవిందనగర్ (కడప): కడప ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ నెల 17వ తేదీ గుర్తు తెలియని వ్యక్తులు ఓ చిన్నారి (17 నెలలు) వదిలేసి వెళ్లగా స్థానికుల సమాచారంతో చిన్నచౌకులోని కారుణ్య ఫౌండేషన్ వారు అక్కున చేర్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది శుక్రవారం అక్కడికి వెళ్లి చిన్నారిని శిశు గృహానికి తీసుకొచ్చారు. బిడ్డను పొందాలంటే తమను సంప్రదించాలని డీసీపీవో సుభాష్ యాదవ్ సూచించారు.

వ్యాయామోపాధ్యాయుడి సస్పెన్షన్

కడప (క్రీడలు, విద్య), న్యూస్‌టుడే: గోపవరం మండలం పూసలపాడు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్‌ను సస్పెండ్ చేస్తూ డీఈవో షంషుద్దీన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8న పూసలపాడు ఉన్నత పాఠశాల నిర్వహణ సమయంలో తన ద్విచక్ర వాహన తాళాన్ని అదే పాఠశాలలో 7, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఇవ్వడంతో.. వారు వాహనాన్ని తోలడంతో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే ఓ ప్రైవేట్ భూమిలో ఆట స్థలం ఏర్పాటు చేయడాన్ని తప్పుగా పరిగణించామని అందులో పేర్కొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌పై విచారణ

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో గతంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన నాగార్జునపై అధికారులు విచారణ చేపట్టారు. ప్రొద్దుటూరు నుంచి శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరానికి బదిలీపై వెళ్లిన తర్వాత ఆయనపై క్రిమినల్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా డీసీహెచ్ఎస్ పద్మాంజలిదేవి బృందం నాగార్జున విధులు నిర్వర్తించిన ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు ఆసుపత్రిలో సూపరింటెండెంట్ సుజాతతో కలిసి ఆయన వివరాలపై ఆరా తీశారు. సర్వీసు రికార్డు పరిశీలించారు.

పొంగిన కాలువలు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరంలోని శుక్రవారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి మురుగు కాల్వలు పొంగిపొర్లాయి. దీంతో పలు ప్రాంతాల్లో నడిచేందుకు వీలులేకుండా పోవడంతో పారిశుద్ధ్య కార్మికులు స్పందించారు. వర్షంలో సైతం కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి నీటిని కాలువల్లోనే ప్రవహించేలా చేశారు. నగరంలోని కో ఆపరేటివ్ కాలనీలోని సాయికృష్ణ పాఠశాల సమీపంలో పని చేస్తున్న చిత్రమిది.

కాలువలో వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు

కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని దీక్ష

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : జిల్లా ఆర్టీసీ అధికారి చివరకు కోర్టు ఉత్తర్వులు కూడా అమలు చేయడం లేదని ఆర్టీసీ ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి సుధాకర్ మండిపడ్డారు. ఆర్టీసీ ఆర్ఎం వైఖరిని ఖండిస్తూ ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ఆర్ఎం కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఆర్ఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిమ్స్‌కు నాసిరకమైన పేపర్ రోల్స్ ఇవ్వడంతో కండక్టర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీనియార్టీ ప్రకారం డిపోల్లో ఓడీలు తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎన్ఎంయూ నాయకులు సుబ్బారావు, శ్రీనివాసులున్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల విజేతలు విశాఖ, అనంత జట్లు

రన్నర్స్‌గా నిలిచిన కడప బాలికల జట్టు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఎస్‌జీఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతలుగా విశాఖపట్నం, అనంతపురం జిల్లా జట్లు నిలిచాయి. మదనపల్లెలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం జట్టు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు తలపడ్డాయి. విశాఖపట్నం జట్టు 2 - 0 తేడాతో ఘన విజయం సాధించి విజేతగా నిలిచింది. చిత్తూరు జట్టు రన్నర్స్ టైటిల్‌తో సరిపెట్టుకుంది. బాలికల విభాగంలో అనంతపురం జట్టు కడప జట్టుపై 2 - 0 గోల్స్‌తో విజయం సాధించి విన్నర్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. రన్నర్స్‌గా కడప జట్టు నిలిచింది. బాల బాలికల విభాగంలో మూడో స్థానంలో పశ్చిమగోదావరి జట్లు నిలిచాయి. విజేతలకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, డీవైఈఓ లోకేశ్వర్‌రెడ్డి ట్రోఫీ, మెడల్స్ అందజేశారు. విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తి చాటాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోటీల పరిశీలకుడు పాల్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజు, శారద, ఝాన్సీరాణి, కార్యనిర్వాహక కార్యదర్శి మురళీధర్, క్రీడా భారతి జిల్లా కార్యదర్శి నరేశ్‌బాబు, గ్రీన్ వ్యాలీ పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ 14 బాలికల రాష్ట్ర జట్టు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె గ్రీన్‌వ్యాలీ పాఠశాలలో అండర్-14 బాలికల ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టును శుక్రవారం ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజు, శారద, ఫుట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల పరిశీలకుడు పాల్, కార్యనిర్వాహక కార్యదర్శి మురళీధర్ ఎంపిక చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి మదనపల్లెకు విచ్చేసిన ఫుట్‌బాల్ క్రీడాకారుల్లో నైపుణ్యం కలిగిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. వీరు త్వరలో జరిగే జాతీయ స్థాయి అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు.. లోహిత, చందన, విష్ణుప్రణవి, షర్మిల, అమృత (అనంతపురం), గానవి, నిఖిల, మోక్షరెడ్డి (చిత్తూరు), మైథిలి, శ్రీలత, ఈశ్వరమ్మ (కడప), నైమా, రిషిత (పశ్చిమ గోదావరి), మాహీఫిర్దోస్ (నెల్లూరు), అశ్విని (తూర్పుగోదావరి), లాస్య (విశాఖపట్నం), రోహిణి (శ్రీకాకుళం), వర్షితరెడ్డి (కడప), స్టాండ్‌బైలుగా జ్ఞానపరమేశ్వరి (విజయనగరం), లోకేశ్వరి (అనంతపురం), దుర్గా (గుంటూరు), అవంతి (కడప), తనుశ్రీ (అనంతపురం), అమీమా (చిత్తూరు) ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు అన్సర్, కిరణ్, దిలీప్, మహేంద్ర, రమేశ్‌బాబు, ఉమాదేవి, వరలక్ష్మీ, భారతి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ఎంపికలో క్రీనీడ

- రాష్ట్ర స్థాయి పోటీలకు అనర్హులు
- ఎంపికల నిర్వహణపై విమర్శలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడల నిర్వహణ.. ఎంపికల తీరు విమర్శలకు తావిస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభమైన స్కూల్ గేమ్స్ ఎంపికల్లో అర్హులతో పాటు పలువురు అనర్హులకు చోటు దక్కిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా స్థాయి ఈత పోటీల్లో ఎంపికైన ఓ విద్యార్థి ఇటీవల పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సరిగా ఈత కొట్టడం రాక మునిగిపోతుంటే నిర్వాహకులు వెంటనే బయటకు తీసి రక్షించారు. దీంతో అరకొరగా ఈత వచ్చేవారిని కూడా రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎందుకు ఎంపిక చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జిల్లాస్థాయి వాలీబాల్ ఎంపికల్లో బాలురు

కొరవడిన పర్యవేక్షణ..

పాఠశాల క్రీడల నిర్వహణకు సంబంధించి 2025-27కు గాను ఎస్‌జీఎఫ్ సెక్రటరీలను నియమించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇద్దరిని నియమించారు. అందులో ఒకరిని ఆర్గనైజింగ్, మరొకరిని అడ్మిన్ సెక్రటరీలుగా కొనసాగేలా ఉత్తర్వులిచ్చారు. ఈ నియామకం ఆలస్యం కావడంతో ఎంపికైన కార్యదర్శులు స్కూల్ గేమ్స్‌ను జిల్లాలో హడావిడిగా నిర్వహించాల్సి వచ్చింది. దానికి తోడు వర్షాల వల్ల అనేకసార్లు నిర్ణయించిన క్రీడా షెడ్యూలు వాయిదా పడుతూ వచ్చింది. ఒక ప్రక్క రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ సమీపిస్తుండడంతో ఒక్కో రోజు అయిదారు క్రీడాంశాల్లో కూడా ఎంపికలను చేపట్టారు. దీంతో ఎంపికల్లో ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు పర్యవేక్షణ కొరవడింది. ఇదే అదనుగా భావించిన పలువురు సెలెక్షన్ కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు అనర్హులను సైతం ఎంపికల్లో చోటు దక్కేలా ప్రయత్నాలు చేసి చాలా వరకు సఫలీకృతులయ్యారనే విమర్శలు వస్తున్నాయి.

వాలీబాల్ ఎంపికల్లోనూ అదే తీరు

ఇటీవల జగతి స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ ఎంపికలు ముగిసి ఎస్‌జీఎఫ్ సెక్రటరీల చేతికి ఎంపిక జాబితా వచ్చిన తర్వాత కూడా పలువురు క్రీడా ప్రముఖులకు చెందిన పాఠశాలల బాలబాలికలకు చోటు కల్పించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయాన్ని గ్రహించిన ఒక మహిళా వ్యాయామ ఉపాధ్యాయులు సెలెక్షన్ కమిటీ సభ్యులను ప్రశ్నించడంతో ఈ విషయం బయటకు వచ్చింది. మొత్తం మీద పాఠశాల క్రీడల్లో అక్రమాలను అడ్డుకుని ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేయాల్సి ఉంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అనర్హులను, ఆ ఎంపికలను చేపట్టిన సెలెక్షన్ కమిటీ సభ్యులపై కూడా చర్యలు తీసుకుంటేనే ఇలాంటి పునరావృతం ఉంటాయని క్రీడాభిమానులు కోరుతున్నారు.

యోగా పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు ఎంపికైన విద్యార్థులతో రిజిస్ట్రార్, డైరెక్టర్, తదితరులు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి యోగాసనాల పోటీలకు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల కడపలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ వారు నిర్వహించిన పోటీలకు జిల్లాకు చెందిన 350 మంది విద్యార్థులు హాజరయ్యారు. అండర్-17, 19 విభాగంలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న 10 మంది విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 23 నుంచి 25 వరకు బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జేయూకేటీ రిజిస్ట్రార్ సంద్ర అమరేంద్రకుమార్, డైరెక్టర్ కుమారస్వామిగుప్తా వారిని అభినందించారు. కార్యక్రమంలో ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్‌కైలాస్, సీవోఈ అరుణ్‌కుమార్, ఆర్థిక అధికారి రమేష్, డీఎస్‌డబ్ల్యూ వెంకటేష్, యోగా అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జంబోరికి ఎంపిక

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు లఖ్‌నవూలో జరగనున్న జాతీయ స్థాయి జంబోరి పెండ్లిమర్రి కేజీబీవీ నుంచి ఎనిమిది మంది విద్యార్థినులు ఎంపికైనట్లు ఎస్వో సరస్వతీ, పీడీ సంతోషి కుమారి తెలిపారు. దేశ వ్యాప్తంగా 25 వేల మంది బాల సైనికులు పాల్గొనే ఈ శిబిరంలో వీరికి చోటు దక్కడంపై జీసీడీవో ఆరోగ్య మేరీ, ఎంఈవోలు సుజాత, గంగాధర్ నాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపికైన విద్యార్థినులతో జీసీడీవో, ఎంఈవోలు

26న కర్షకుల వ్యతిరేక విధానాలపై ఆందోళనలు

మాట్లాడుతున్న వామపక్ష కార్మిక సంఘాల నేతలు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు సన్నద్ధమవుతున్నట్లు వామపక్ష కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. కడపలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు అన్వేష్, దస్తగిరిరెడ్డి తదితరులు మాట్లాడుతూ దేశంలోని ప్రజల ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళనలు చేస్తున్నామన్నారు. తాము చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. నాయకులు సుబ్రమణ్యం, బాదుల్లా, మద్దిలేటి పాల్గొన్నారు.

EENADU e Classifieds

REAL ESTATE

CONSULTANCY

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

NIT కేరళలో EEE B.Tech చదువుతున్న నడవలేని విద్యార్థినిని (PWD) చూసుకొనుటకు B.Tech చదువుకొని 35 సం॥లోపు వయస్సు ఉన్న ఒంటరి మహిళలు కావలెను. భోజనం, వసతి కల్పించి జీతం ఇవ్వబడును. Cell: 9866432259.

FACULTY/ TEACHERS

కడప పట్టణంలో ప్రముఖ స్కూల్ నందు నర్సరీ నుండి UKG వరకు బోధించుటకు 5 & 10 సం॥ అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. Cell : 6281155858, 9966149515.

JOBS

Amaravathi Software, Kadapa. Job Offer For Any B.Tech, M.Tech, MBA. Interview Date: 23-11-2025, Time: 9 AM - 5 PM, Cont: 9849720149.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్

5 లైన్ల ప్రకటన

రూ॥ 350/- మాత్రమే

Contact:

KDP: 9989997626 8008514248

PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

అప్పుల బాధతో కూలీ బలవన్మరణం

పులివెందుల, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఉరేసుకుని మృతి చెందిన సంఘటన పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం నరసప్పగారిపల్లెకు చెందిన నాగేష్ (39) చంద్రగిరికి చెందిన రమణమ్మను కొన్నేళ్ల కిందట వివాహం చేసుకున్నారు. వీరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఏడాదిన్నర నుంచి చంద్రగిరిలో ఉంటున్నారు. ఇటీవల మద్యానికి బానిసయ్యారు. దీనికి తోడు పనులు లేకపోవడంతో పలువురి వద్ద అప్పులు చేశారు. అవి తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురై శుక్రవారం ఉదయం కట్టెలకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లారు. నల్లపురెడ్డిపల్లె సమీపంలో ఓ చెట్టుకు ఉరేసుకున్నారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పులివెందుల పట్టణ సీఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ విష్ణునారాయణలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కడుపు నొప్పి తాళలేక వృద్ధుడి ఆత్మహత్య

కొండాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓబన్నపేట ఆర్అండ్ఆర్ కాలనీలో కల్లూరు ఓబుల్‌రెడ్డి (71) ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై ప్రతాప్‌రెడ్డి వివరాల మేరకు ఓబుల్‌రెడ్డి కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతూ ఉండేవారు. ఈ క్రమంలో నొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

జమ్మలమడుగు గ్రామీణ: జమ్మలమడుగు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిలోని ధర్మాపురం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు మైలవరం మండలం పెద్దకొమ్మెర్ల గ్రామానికి చెందిన నాగేష్, జమ్మలమడుగు మండలం కన్నెలూరు గ్రామానికి చెందిన ప్రసాద్‌రెడ్డిలు ద్విచక్రవాహనంపై ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగుకు వస్తుండగా ధర్మాపురం వద్ద వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. ప్రమాదంలో నాగేష్, ప్రసాద్‌రెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గుర్తించి వెనుక వస్తున్న లారీ నిలిపారు. ఈ క్రమంలో జమ్మలమడుగు-ప్రొద్దుటూరు బస్సు లారీని వెనుక నుంచి ఢీకొంది. బస్సులో ప్రయాణిస్తున్న వీరయ్య, సింగరయ్య, మణి, జయరాముడు తీవ్రంగా గాయపడ్డారు. వారిని జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం జయరాముడు, నాగేష్, ప్రసాద్‌రెడ్డిలను ప్రొద్దుటూరుకు తరలించారు.

క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్

- రూ.10.56 లక్షల నగదు స్వాధీనం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న కేసులో ఇద్దరు ప్రధాన నిందితులను ప్రొద్దుటూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.10.56 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం డీఎస్పీ భావన వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య అలియాస్ వీర శంకర్, కాశినాయన మండలం నాయునిపల్లికి చెందిన అల్ల చంద్రచూడమేశ్వరరెడ్డి బెంగళూరులో పీజీ హాస్టల్ నిర్వహిస్తున్నారు. సుమారు ఏడాది నుంచి రాయల్‌బుక్365.కామ్‌ అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఈ నెల 5న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. లోతుగా విచారించడంతో వీరి పాత్ర బయట పడింది. దీంతో నిఘా ఉంచి పరారీలో ఉన్న ప్రధాన నిందితులను అరెస్టు చేశారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ భావన, చిత్రంలో సీఐ సదాశివయ్య, సిబ్బంది

ప్రతి రోజూ లావాదేవీలు

బెట్టింగ్ కార్యకలాపాలకు సంబంధించిన అక్రమ డబ్బు లావాదేవీల కోసం కరెంట్ ఖాతాలు కావాలని తెలిసిన వ్యక్తులను నమ్మించారు. తమ అనుచరుల కమీషన్ ఇచ్చి వారి ద్వారా పదుల సంఖ్యలో బ్యాంక్ ఖాతాలు తెరిచారు. బ్యాంక్ పాస్ పుస్తకాలు వారి దగ్గరే ఉంచుకుని వాటి ద్వారా ప్రతిరోజూ రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు బెట్టింగ్‌కు సంబంధించిన లావాదేవీలు సాగించారు. హైదరాబాద్, గుంటూరు ప్రాంతాలకు చెందిన మరికొందరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కేసులో ప్రతిభ చూపిన రెండో పట్టణ రూరల్ సీఐ సదాశివయ్య, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

శుభకార్యానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

- కారు బోల్తా పడడంతో వృద్ధురాలి మృతి, ముగ్గురికి గాయాలు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు జాతీయ రహదారిలోని గుంతపల్లె బైపాస్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి కారు బోల్తా పడిన ఘటనలో వృద్ధురాలు మృతి చెందగా ముగ్గురు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. బెంగళూరులో నివసిస్తున్న నెల్లూరు జిల్లా కందుకూరు మండలం మాల్యాద్రిపల్లెకు చెందిన సిరిగిరి లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, వినోద్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీ మారి, కుమారితో కలిసి నెల్లూరు జిల్లా కందుకూరులో బంధువుల ఇంటిలో జరిగే శుభకార్యంలో పాల్గొనేందుకు శుక్రవారం మధ్యాహ్నం కారులో బయలుదేరారు. బద్వేలు జాతీయ రహదారిలోని గుంతపల్లి బైపాస్ రోడ్డు వద్ద కుక్క అడ్డు రావడంతో దానిని తప్పించే క్రమంలో అదుపు తప్పి కారు బోల్తా పడింది. ప్రమాదంలో పెద్ద లక్ష్మమ్మ (85) అక్కడికక్కడే మృతిచెందగా సిరిగిరి మాల్యాద్రి రెడ్డి, ఆయన భార్య వాణి, కుమారి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గాయపడిన వారిని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు బద్వేలు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

కొండాపురంలో రైళ్లు నిలపాలని వినతి

రైల్వే ఎస్ఎం గురుప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

కొండాపురం: కొండాపురం రైలు నిలయంలో అన్ని రైళ్లను నిలపాలని కోరుతూ ఎస్ఎం గురుప్రసాద్‌కు స్థానిక రైల్వే కమిటీ సభ్యులు శ్రీరామిరెడ్డి, మనోహర్‌బాబు, సుబ్బారావు, నాగేష్, సాయికుమార్ వినతిపత్రం శుక్రవారం అందజేశారు. కొవిడ్‌కు ముందు నిలుపుదల చేసే అన్ని రైళ్లకు స్టాపింగ్ సదుపాయం కల్పించాలన్నారు. చిత్తూరు-కాచిగూడ, చెన్నై-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరారు. కులశేఖర్, ప్రసాద్, వెంకటకృష్ణయ్య, కనకరాజు, రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలకలో అనుమతులు లేని నిర్మాణాలను పురపాలక అధికారులు గుర్తించి శుక్రవారం యంత్రాలతో తొలగించారు. అక్రమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని లేకపోతే నిర్మాణాలను కూల్చేస్తామని తెలిపారు.

అనుమతులు లేని నిర్మాణాన్ని కూల్చివేస్తున్న యంత్రం

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఖాజీపేట: విజేతలతో వెంకటేశ్వర జూనియర్ కళాశాల హెచ్ఎం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు

విద్యార్థులతో రెయిన్‌బో హైస్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి

ఖాజీపేట, న్యూస్‌టుడే : ఖాజీపేట మండలంలోని రెయిన్‌బో ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వారు ఉపన్యసించారు. తొమ్మిదో తరగతికి చెందిన ఎల్.ప్రనూష రెడ్డి, టి.నిత్య నందిని, టి.మహబూబ్ బాషా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు సుహాసిని బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

● ఖాజీపేట మండలంలోని రవీంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై విద్యార్థులు ఉపన్యసించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు పి.సుచిత్ర, యు.విశాల్, టి.విజయ్ కుమార్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు హెచ్ఎం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామలక్ష్మి, పార్వతీ బాయ్, మహేశ్వరరెడ్డి, రెహానా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

● ఖాజీపేట మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పులు అనే అంశంపై వారు ఉపన్యసించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఎస్.నిఖిల, ఎస్.ప్రసన్న కుమారి, పి.యామిని సంధ్య మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు హెచ్ఎం విజయ నరసింహ, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

ఖాజీపేట: విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఆదర్శ పాఠశాల హెచ్ఎం విజయ నరసింహ, ఉపాధ్యాయులు

మైదుకూరు: బహుమతులు అందుకున్న వారితో వేదవ్యాస హైస్కూల్ ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, రమణ, సుబహాన్

మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని వేదవ్యాస హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై వారు ఉపన్యసించారు. వై.వెంకటపల్లవి, జి.మహిత, బీపీ నరసింహ విజేతగా నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ బి.రామిరెడ్డి, ఉపాధ్యాయులు జె.సుబ్బరాయుడు, ఎం.వి.రమణ, బి.సుబహాన్‌లు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

వరి... ఆశలు చెదిరి

గిట్టుబాటు ధర లేక రైతులకు నష్టాలు

రాజుపాళెం, న్యూస్‌టుడే: రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన వరిపంట కోత దశకు చేరుకుంది. అయితే వారికి గిట్టుబాటు ధర లభించకపోవడంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. క్వింటాకు ప్రభుత్వం నుంచి రూ.2,389 మద్దతు ధర ఉన్నా అన్నదాతల నుంచి తక్కువ ధరకే వ్యాపారులు విక్రయిస్తున్నారు.

● కుందూ పరివాహక ప్రాంతాలైన పెద్దముడియం, రాజుపాళెం, దువ్వూరు, ప్రొద్దుటూరు, చాపాడు మండలాల్లో దాదాపు 15 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. పెట్టుబడి వ్యయం పెరగడంతో ఎకరాకు రూ.40 వేలు ఖర్చు అయింది. ఎకరాకు 30 బస్తాలు మాత్రమే దిగుబడులు వస్తున్నాయి. బస్తా (77 కేజీలు) ధర రూ.1,300 నుంచి రూ.1,400 ఉండటంతో రైతులకు రాబడి లేదు. ఇక కౌలుకు తీసుకున్న వారికి నష్టాలు వస్తున్నాయి.

ప్రభుత్వమే ఆదుకోవాలి

ఆరు ఎకరాల్లో వరి పంట సాగు చేశాను. దిగుబడులు ఎకరాకు 26 నుంచి 30 బస్తాలు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. బస్తా రూ.1,350 ధర ఉంటే గిట్టుబాటు ధర లభించదు. రైతులకు కనీసం బస్తా రూ.1,700 నుంచి రూ.1,800 ఉంటే గిట్టుబాటు అవుతోంది. మద్దతు ధర వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- ప్రసాదురెడ్డి, రైతు, తొండలదిన్నె

రైతులను ఆదుకోవాలని వినతి

రాజుపాళెం, న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాజుపాళెం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సత్తి సరోజ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీఖాన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

కలసపాడు, న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కలసపాడులో విలేకరులతో మాట్లాడారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు.

ప్రజాదర్బార్ కార్యాలయం ప్రారంభం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన నుంచి పుట్టిన ప్రజాదర్బార్ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చక్కటి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కొనియాడారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక కార్యాలయం-స్వర్ణాంధ్ర 2047 నూతన భవనాన్ని తెదేపా ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డితో కలిసి ప్రారంభించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సోమవారం ఎంపీడీవో, తహసీల్దారు, ఆర్డీవో కార్యాలయాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు వినతిపత్రం అందజేసేవారని చెప్పారు. ప్రస్తుతం అధికారులతోపాటు స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో ఉంటారని వివరించారు. సమస్యలు ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకొస్తే పరిశీలించి నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరిస్తారన్నారు. ఆర్డీవో ప్రతి గురువారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు కార్యాలయంలో ఉంటారని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డీఎల్‌డీవో రామాంజనేయులు, ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా, తహసీల్దారు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, పీ-4 కమిటీ ఛైర్మన్ ఎంఎల్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, చిత్రంలో తెదేపా ఇన్‌ఛార్జి భూపేశ్‌రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: ప్రొద్దుటూరు పట్టణం ఆర్టీసీ బస్టాండు నుంచి మైదుకూరు రోడ్డు పెట్రోలు బంకు వరకు గుంతలున్నాయి. దుమ్ముతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. **- రవి, గోల్డ్‌బజారు**

✓: ఈ ప్రాంతంలో గుంతలు పూడ్చి దుమ్ము రాకుండా చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మీనరసింహులు, ఆర్‌అండ్‌బీ డీఈ**

?: ప్రొద్దుటూరు సెయింట్‌జోసెఫ్ పాఠశాల వెనుక ఉన్న వెంకటాద్రి నగర్‌లో రోడ్లు, కాలువలు లేవు. వర్షాకాలంలో నీరు నిలుస్తోంది. **- మధుసూదన్‌రావు, ప్రైవేటు ఉద్యోగి**

✓: కొద్ది నెలల కిందట మురుగు కాలువలను నిర్మించాం. ఉపాధి హామీ పథకం కింద రోడ్డు నిర్మాణాలు చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం. **- అఫ్సానా, గ్రామపంచాయతీ కార్యదర్శి, గోపవరం , - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం**

?: వెలవలి గ్రామంలోని సీసీ రోడ్డుపై చెత్త పేరుకుపోవడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. దోమలకు నిలయంగా మారడంతో వ్యాధులు వ్యాపిస్తున్నాయి. **- బాషా, వెలవలి**

✓: చెత్తాచెదారం తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

?: కొర్రపాడు ఇందిరమ్మ కాలనీ వద్ద వీధి దీపాలు వెలగకపోవడంతో అంధకారం నెలకొంది. విషపురుగులు సంచరిస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. **- మహ్మమద్ బాషా, కొర్రపాడు**

✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

?: వెంగళాయపల్లెలోని కాలువలో పూడిక తీయకపోవడంతో మురుగు పారడం లేదు. **- కిరణ్‌బాబు, గ్రామస్థుడు**

✓: మురుగు పారేందుకు చర్యలు తీసుకుంటాం.

(పై ప్రశ్నలకు రాజుపాళెం డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ సమాధానమిచ్చారు) - న్యూస్‌టుడే, రాజుపాళెం

?: స్థానిక ముద్దనూరు రోడ్డులో నీటి ట్యాంకు వీధి మొదట్లో కాలువలు లేవు. వర్షాకాలంలో నీరు నిలిచి నడిచేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- రాజేష్, వ్యాపారి, జమ్మలమడుగు**

✓: భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టనున్నాం. ఇందులో భాగంగా దిగువపట్నం వెళ్లే దారిలో కాలువలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. **- వెంకటరామిరెడ్డి, పురపాలక సంఘం కమిషనర్, - న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బద్వేలులో కనకదుర్గమ్మ

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణంలోని అమ్మవారి ఆలయాల్లో మార్గశిర మాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు.

జమ్మలమడుగు గ్రామీణ : కన్యతీర్థంలోని బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పురోహితులు హరిహరనాథశర్మ అమ్మవారికి ప్రత్యేకాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలగించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కన్యతీర్థంలో బాలా త్రిపుర సుందరీదేవి

ఆత్మహత్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఆత్మహత్య రహిత సమాజం ఏర్పడాలని ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆత్మహత్యలతో జరిగే అనర్థాలను వివరించారు. మహిళల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

మాట్లాడుతున్న సీఐ విశ్వనాథ్‌రెడ్డి

విద్యార్థులకు మాక్ పోలింగ్

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడెంచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. శుక్రవారం పాఠశాలను ఎంఈవోలు చంద్రశేఖర్, రమేష్ సందర్శించి మాక్ పోలింగ్‌ను పరిశీలించారు.

యువతే దేశానికి విలువైన ఆస్తి

జమ్మలమడుగు: యువత దేశానికి విలువైన ఆస్తి అని వారికున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక న్యాక్ సెంటర్‌లో జాబ్‌మేళా ప్రారంభించారు. మున్సిపల్ కమిషనరు వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు

నమస్తే పథకంపై అవగాహన

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: రోడ్లపై పడేసిన పాత సామాన్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే వారిని గుర్తించాల్సిన బాధ్యత మెప్మా సిబ్బందిపై ఉందని సహాయక కమిషనర్ కొండయ్య అన్నారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో నమస్తే పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం నమస్తే పథకం కింద రోడ్లపై ప్లాస్టిక్, పాతసామాన్లు సేకరించే వ్యక్తులను గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వీరందరికీ గుర్తింపు కార్డులతో పాటు పిల్లల చదువు, పోషణ తదితర అంశాలపై వారి కుటుంబానికి అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా నవజీవని ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ మారుతిప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ ఈశ్వరయ్య మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంవో మహాలక్ష్మీ, అధికారులు, కార్యదర్శులు, ఆర్పీలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

బ్రహ్మంగారిమఠం, మైదుకూరు, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మంది బాధితులకు రూ.3,75,200 సీఎం సహాయనిధి చెక్కులను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు.


సీఎంఆర్ఎఫ్ పత్రాలు అందుకున్న బాధితులతో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

కొండాపురం: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను తెదేపా సీనియర్ నాయకుడు, చౌటిపల్లె మాజీ సర్పంచి రామలింగేశ్వరరెడ్డి బాధిత కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. చౌటిపల్లె గ్రామానికి చెందిన శివమ్మకు రూ.21,054, తలారి మణిక్యంరాజుకు రూ.51,084 విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా బూత్ కమిటీ కన్వీనర్ రామసుబ్బయ్య, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరం మండలం చిన్నకొమెర్ల గ్రామ సమీపంలోని ఓ సిమెంటు పరిశ్రమతో దుగ్గనపల్లె, నవాబుపేట గ్రామవాసులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని ఆ గ్రామాల్లో వారు పర్యటించారు. బాధిత రైతులు సమస్యలను పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఎగువ రామాపురంలో విషాదఛాయలు

శ్రీను (పాత చిత్రం)

కలసపాడు, న్యూస్‌టుడే: ఉపాధి కోసం వెళ్లి విగతజీవిగా మారిన యువకుడి మృతదేహం శుక్రవారం కలసపాడు మండలం ఎగువరామాపురానికి చేరుకుంది. గ్రామానికి చెందిన నాలి శ్రీను(28) పదో తరగతి వరకు చదివి బతుకుదెరువు కోసం రెండు నెలల కిందట తెలంగాణ రాష్ట్రం వెళ్లి టిప్పరు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం కొడంగల్ సమీపంలోని దౌల్తాబాద్ వద్ద టిప్పరు పక్కన పెట్టి దిగుతుండగా మరో టిప్పరు వచ్చి ఢీకొనడంతో మృతి చెందాడు. శ్రీను మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి

ఎస్టీయూ ప్రధాన కార్యదర్శికి సత్కారం

పాలకొండయ్యను సత్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

మైదుకూరు, న్యూస్‌టుడే : ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కూశెట్టి పాలకొండయ్యను శుక్రవారం మైదుకూరులో ఘనంగా సత్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాలకొండయ్యకు సంఘ ప్రతినిధులు, సభ్యులు శాలువా కప్పి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎంఈవో పద్మలత, సంఘ నాయకులు రామమోహన్, చంద్రశేఖర్, వెంకటేశ్వర రాజు, రమణయ్య, సూర్యనారాయణరెడ్డి, సురేష్, మల్లేశ్వర రెడ్డి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులోని ఎస్సీసీఆర్ వేడుకల మందిరం వెనుక భాగంలో విద్యుత్తు స్తంభాన్ని తీగజాతి మొక్క అల్లుకుపోయింది. అలాగే వదిలేస్తే తీగలను చుట్టేసే అవకాశం ఉంది. స్తంభం దిగువ పొదల్లా పిచ్చిమొక్కలు పెరిగాయి. మేత కోసం వెళ్లే పశువులతోపాటు పశు కాపర్లు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. స్తంభాన్ని చుట్టేసిన మొక్కను తొలగించి ప్రమాదాన్ని నివారించాల్సి ఉంది. ఈ విషయమై ఏఈ రామభద్రయ్యను వివరణ కోరగా సిబ్బందిని పంపి తీగజాతి మొక్కను తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, మైదుకూరు

గ్రామాల్లో స్వచ్ఛత పనులు

రాజుపాలెం: టంగుటూరులో ర్యాలీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కొండాపురం: లావనూరు పంచాయతీలో

ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అధికారులు, కార్మికులు స్వచ్ఛత పనులు చేపట్టారు. కొత్తపేట(ఖాజీపేట), టంగుటూరు(రాజుపాళెం), ఎస్.వెంకటాపురం(అట్లూరు), వేపరాల(మైలవరం), లావనూరు(కొండాపురం), అనంతరాజపురం(బద్వేలు) గుడిపాడు (దువ్వూరు) తదితర ప్రాంతాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు క్లస్టర్ బృందం

బద్వేలు మండలం అనంతరాజపురంలో

ఖాజీపేట : కొత్తపేట గ్రామంలో

రహదారులు ఛిద్రం.. ప్రయాణం నరకం

రామచంద్రాపురం-వెదురూరు తారు రహదారి దుస్థితి

చాపాడు, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారులు రూపు మార్చేందుకు ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుపెట్టి తారురోడ్లు ఏర్పాటు చేస్తే రెండేళ్లకే ఛిద్రమవుతున్నాయి. చాపాడు మండలం రామచంద్రాపురం నుంచి వెదురూరుకు 6.71 కి.మీ. దూరం ఉంది. ఇక్కడ వేసిన తారురోడ్డు దెబ్బతినడంతో రాకపోకలు సాగించాలంటే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

● చాపాడు-నక్కలదిన్నెకు ఆర్‌అండ్‌బీ కింద 4 కి.మీ. రహదారి రూ.2.5 కోట్లతో తారువేసినా ప్రస్తుతం గుంతలు ఏర్పడ్డాయి. అల్లాడుపల్లె దేవళాలు-ఖాజీపేట మండలం ఏటూరుకు 11 కి.మీ. దూరానికి ఆర్‌అండ్‌బీ కింద రూ.4 కోట్లతో వేసిన రోడ్డు కుంగిపోతోంది. ఆనందాశ్రమం-మొర్రాయిపల్లె రహదారికి రూ.25 లక్షలతో మరమ్మతులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి వినియోగించే భారీ వాహనాలు పల్లె రహదారులపై రాకపోకలు సాగించడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఇళ్లముందు భారీ వాహనాలతో చిన్నారులకు ప్రమాదం పొంచి ఉందని, నివాస గృహాల్లోకి దుమ్ము చేరి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అల్లాడుపల్లె వాసులు పలుమార్లు లారీలను నిలిపి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఆర్‌అండ్‌బీ ఈఈ రామాంజనేయులును వివరణ కోరగా 70 టన్నుల బరువున్న వాహనాలు వెళ్లడంతోనే రోడ్లు దెబ్బతిన్నాయని, పోలీసుల సాయంతో పల్లె రహదారులపై కాకుండా వారు ఏర్పాటు చేసుకున్న మార్గంలోనే తిరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పుట్టిన రోజు

మైదుకూరు, చాపాడు, దువ్వూరు, బి.మఠం, న్యూస్‌టుడే: మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం నియోజకవర్గం వ్యాప్తంగా తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. దువ్వూరు మండల తెదేపా కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కోశారు. మైదుకూరు పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుడు దాసరిబాబు, ఏఎంసీ, సహకార సంఘం ఛైర్మన్లు ఏపీ రవీంద్ర, పాశం మారుతి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. చాపాడు మండలం పల్లవోలు కాశినాయన వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలను తెదేపా నాయకులు నాగరాజు, నాయబ్‌రసూల్, సుదర్శన్, లక్ష్మీనారాయణ, హరి అందజేశారు. బి.మఠం మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

దువ్వూరులో కేకు కోసి తినిపించుకుంటున్న తెదేపా నాయకులు

అన్నలూరులో వైద్య శిబిరం

మైదుకూరు, న్యూస్‌టుడే : అన్నలూరులో తిరుపతి వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రాథమిక వైద్యశాల డాక్టర్ వి.సుధ, దంత వైద్యుడు మధుసూదనరెడ్డి, వైద్య సిబ్బంది ప్రజలకు సేవలు అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జ్యోత్స్న, కోఆర్డినేటర్ ఎన్.వాణి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ మనోజ్‌రెడ్డి

[illegible], న్యూస్‌టుడే: నగర సేవల్లో జాప్యం చేయకుండా పారిశుద్ధ్యం మెరుగు పరచాలని నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. నగరంలోని చెన్నూరు బస్టాండ్, కాగితాలపేట, జడ్పీ సమీపంలోని అన్న క్యాంటీన్‌తో పాటు పలు ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. చెన్నూరు బస్టాండ్ సమీపంలోని రహదారులు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. కాగితాలపేట రహదారులను పరిశీలించారు. అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు రుచికరమైన భోజనం అందించాలన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

స్థానికులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నాగరాజు

సిద్దవటం, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను అందరూ తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్‌వో నాగరాజు సూచించారు. సిద్దవటం మండలం మాధవరం-1 పరిధిలోని పార్వతీపురంలో జరిగిన డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఇంటింటా తిరిగి శుభ్రతపై స్థానికులకు సూచనలు చేశారు. దోమలు వ్యాప్తి చెందకుండా మురుగు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి వేళలో దోమతెరలు తప్పకుండా వినియోగించాలని చెప్పారు. అనంతరం కుష్ఠు బాధితుల సర్వేను పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
కడప : 8008573428, 8688701384
పులివెందుల: 8008573466, 8008573474
కమలాపురం : 8008573475

?: మండలంలోని జె.కొత్తపల్లెలో మురుగు నీటి కాలువలో వ్యర్థాలు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. తద్వారా దోమల బెడద అధికమైంది. - సుబ్బరాయుడు, జె.కొత్తపల్లె.

✓: జె.కొత్తపల్లెలోని మురుగు కాల్వల్లో ఉన్న చెత్తచెదారాన్ని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - కుళాయిబాబు, ఎంపీడీవో, సీకేదిన్నె - న్యూస్‌టుడే, చింతకొమ్మదిన్నె

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి

మూడో వార్డులో పారిశుద్ధ్య పనులు చేస్తున్న సిబ్బంది

వల్లూరు, న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవిస్తారని ప్రతి ఒక్కరూ పంచాయతీలకు చెత్తను అందించి సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి చెప్పారు. వల్లూరులోని సంపద తయారీ కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీలు, హరితరాయబారులు, సచివాలయాలు, పొదుపు సంఘాల సభ్యులకు పరిశుభ్రత పద్ధతిపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. డీపీవో మాట్లాడుతూ.. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. తడి పొడి చెత్తను విడివిడిగా అందించాలని స్థానికులకు అవగాహన కల్పించారు. డివిజనల్ అభివృద్ధి అధికారి మైథిలీ, ఎంపీడీవో రఘురామ్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుదాం

హరితరాయబారులకు సూచనలిస్తున్న అధికారులు

కమలాపురం, న్యూస్‌టుడే: పచ్చదనం, పరిశుభ్రత, ఇతర అంశాల్లో పెద్దచెప్పలిని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని డీఎల్‌పీవో విజయభాస్కర్ అన్నారు. ఎంపీడీవో కెజియా ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అధికారులు శుక్రవారం ఆ గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చదనం, పరిశుభ్రతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పచ్చదనం మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. దశలవారీగా అన్ని గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో పోలీసు అధికారులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. కడప ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న బి.నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ మేరకు పోలీసు వితరణ నిధి నుంచి రూ.2.5 లక్షల చెక్కును శుక్రవారం ఎస్పీ మృతుడి భార్య రమాదేవికి అందజేశారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు దూలం సురేష్ తదితరులున్నారు.

క్లస్టర్ సమావేశాల రద్దుకు వినతి

కడప విద్య : ఉపాధ్యాయులకు ప్రతి నెలా నిర్వహిస్తున్న క్లస్టర్ సమావేశాలు రద్దు చేసి వాటిని ఆన్‌లైన్ విధానంలో పాఠశాలలోనే జరిగేలా ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. ఇప్పటి వరకు క్లస్టర్ సమావేశాలు శనివారం మధ్యాహ్నం నుంచి నిర్వహించేవారని ప్రస్తుతం ఎస్జీటీలకు క్లస్టర్ పాఠశాలలో, పాఠశాల సహాయకులకు మండల కేంద్రంలో జరపాలని అధికారులు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఇప్పటికే బోధనేతర పనులు పని ఒత్తిడి కారణంగా ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతుండగా క్లస్టర్ సమావేశాల పేరిట వారిని ఉదయం వరకూ పాఠశాలలో పనిచేసి మధ్యాహ్నం సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ ఒత్తిడి తేవడం ఏంటని ప్రశ్నించారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-45, క్యాబేజి-30, క్యారెట్-70, బీన్స్-45, బీట్‌రూట్-50, కీర-30, దోస-40, దొండకాయలు-50, ముల్లంగి-40, అల్లం-60, 80, కాలీఫ్లవర్-50, క్యాప్సికం-70, టమాట-24, 28, మిరపకాయలు 40, వంకాయలు-35, బెండకాయలు-40, బీర-48, కాకర- 50, మటిక్కాయ-45, చిక్కుడు-60, అలసందకాయలు-50, అనపకాయలు-65, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

శిల్పారామం.. ఆహ్లాదానికి విరామం

బోసిపోతున్న నృత్య ప్రదర్శన వేదిక

ఖాళీగా దర్శనమిస్తున్న ప్రేక్షకులు గ్యాలరీ

పులివెందుల, న్యూస్‌టుడే: వారాంతపు రోజుల్లో ప్రజలకు వినోదాన్ని అందించి వారి మానసికోల్లాసానికి తోడ్పాటునందించే శిల్పారామంలో వినోదం కరవైంది. పులివెందులలో కోట్లాది రూపాయలతో నిర్మించిన శిల్పారామం కేవలం సందర్శకులకు మాత్రమే ఉపయోగపడుతోంది.. కానీ ఆహ్లాదం పంచడంలో విఫలమవుతోంది. కొన్ని నెలలుగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. దీంతో పులివెందుల, ఇతర చుట్టుపక్కల మండలాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ● ప్రతి ఆదివారం, సెలవు దినాల్లో ఇక్కడ వివిధ రకాల పాటలకు విద్యార్థులు, కళాకారులు నృత్య ప్రదర్శనలు ఇచ్చేవారు. వాటిని చూసి ప్రజలు కూడా కాసేపు సేద తీరుతూ మానసికోల్లాసం పొందేవారు. మరీ చిన్నారులు తమదైన శైలిలో ఆనందంగా కేరింతలు కొడుతూ సంబరాలు చేసుకునేవారు. ప్రభుత్వం నుంచి నిధులు లేకనో, దాతలు ముందుకురాకనో ఏమోగానీ ఆటపాటలు కరువయ్యాయి. దీంతో శిల్పారామం కళతప్పింది.

వినియోగంలోకి తేవాలి : శిల్పారామంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు ప్రతి ఆదివారం కుటుంబ సమేతంగా వెళ్లే వాళ్లం. కొన్ని రోజులుగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. నిర్వాహకులు వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.
- వాసుదేవ, పులివెందుల

ప్రభుత్వం చొరవ తీసుకోవాలి : గతంలో సెలవులు వచ్చాయంటే శిల్పారామంలో ఆటపాటలు ఉండేవి. దీంతో కుటుంబ సభ్యులతో సరదాగా వెళ్లి కళాకారులు చేసే ప్రదర్శనలు తిలకించే వాళ్లం. ప్రస్తుతం శిల్పారామంలో అవి లేకపోవడంతో నిరుత్సాహంతో ఉన్నాం. ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే ప్రారంభించాలి.
- సునీత, ఉద్యోగి, పులివెందుల

త్వరలోనే పునఃప్రారంభిస్తాం : నిధుల సమస్యతో శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించలేకపోయాం. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. దాతల సహకారం కూడా కోరుతున్నాం. వీలైనంత త్వరగా తిరిగి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటాం.
- విశ్వనాథరెడ్డి, పరిపాలనాధికారి, శిల్పారామం, పులివెందుల

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మత్స్యశాఖ అధికారి నాగయ్య

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి అధికారి నాగయ్య, మత్స్య సహకార సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు రాంప్రసాద్ అన్నారు. మండలంలోని సోమశిల ముంపు గ్రామం కుడమలూరులో జాలర్లు నూతనంగా ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎఫ్‌పీవో కార్యాలయాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ ఎం.వెంకటసుబ్బయ్య, ఎఫ్‌డీవోలు కిరణ్‌కుమార్, బాలరాజు, తెదేపా నేతలు పాల్గొన్నారు.

ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల బారి నుంచి కాపాడండి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజానీకం పేదరికాన్ని అసరాగా చేసుకుని వారిని నిలువునా మోసం చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి డిమాండు చేశారు. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ వల్ల మోసపోయిన ఒకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు శుక్రవారం ఆర్సీపీ నాయకులు రిమ్స్‌కు వెళ్లి అతన్ని పరామర్శించారు.

ఉపన్యసించారు.. సత్తా చాటారు

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కరస్పాండెంట్ ఎలియాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ సావిత్రి, ఉపాధ్యాయులు

విద్యార్థులతో హెచ్‌ఎం షేక్ ముబీన్ రెహానా, ఉపాధ్యాయులు

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం శంకరాపురంలోని శ్రీశాంతినికేతన్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం (స్పీచ్) పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో పి.సనఅఫ్రిన్ (9వ తరగతి), ఏ.హేమశ్రీ (8వ తరగతి), ఎస్.శ్వేత (10వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ ఎలియాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ సావిత్రి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. **కడప విద్య :** నగరంలోని నగరపాలక ప్రధాన ఉన్నత పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం (స్పీచ్) పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో జి.కృపస్వకేష్ (10వ తరగతి), డి.కార్తీక్ (8వ తరగతి), వి.సునంద (8వ తరగతి) నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని షేక్ ముబీన్ రెహానా, ఉపాధ్యాయులు సుభాషిణి, సరిత, సిద్ధారెడ్డి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఎమ్మెల్యే ఆదిపై విమర్శలు సరికాదు

మాట్లాడుతున్న బీటెక్ రవి చిత్రంలో నాయకులు

పులివెందుల, న్యూస్‌టుడే: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిని విమర్శించే అధికారం వైకాపా నేతలకు లేదని పులివెందుల నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బీటెక్ రవి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆదినారాయణరెడ్డి ఇంటికి వెళ్లాలంటే బీటెక్ రవిని దాటుకుని వెళ్లాలన్నారు. వివేకా హత్యకేసులో సంబంధంలేని ఆదినారాయణరెడ్డిపై నిందలు వేయడం ఎంత వరకు సమంజసమన్నారు. గతంలో ఎస్పీగా పని చేసిన అన్బురాజన్ వివేకా హత్య కేసులో ఎంపీతో పాటు కసనూరుకు చెందిన పరమేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులను బాధ్యులను చేయాలని ఆయనకు స్పష్టమైన ఆదేశాలు అందాయని తనతో చెప్పారన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, విద్యామౌలిక వసతుల రాష్ట్ర డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, హజ్‌కమిటీ రాష్ట్ర డైరెక్టర్ మహబూబ్‌బాషా, నాయకులు షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

గొడ్డలి పోటును గుండెపోటని చెప్పిన వ్యక్తి సౌమ్యుడా? : పులివెందుల : గొడ్డలిపోటును గుండెపోటు అని చెప్పిన ఎంపీ అవినాష్‌రెడ్డి సౌమ్యుడా అని ఏపీమార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి ప్రశ్నించారు. పులివెందులలో శుక్రవారం ఆయన మాట్లాడారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. భాజపా సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అర్ధనారీశ్వర అలంకారంలో వైద్యనాథేశ్వరస్వామి.. మాచిరెడ్డిపల్లెలో కల్యాణ క్రతువులో పాల్గొన్న ఎమ్మెల్యే చైతన్యరెడ్డి కుటుంబ సభ్యులు.. వేంపల్లెలో అమ్మవారి పల్లకీ మోస్తున్న ఆర్యవైశ్యులు

వల్లూరు, న్యూస్‌టుడే: పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరిలో వెలసిన శ్రీకామాక్షి సమేత వైద్యనాథేశ్వరస్వామికి కార్తిక మాసం చివరి రోజు సందర్భంగా శుక్రవారం అన్నాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. పురోహితులు వేదమంత్రాలతో అన్నాన్ని స్వామికి సమర్పిస్తూ అభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అన్నంతో అర్ధనారీశ్వరుడిగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. కామాక్షిదేవికి కుంకుమార్చనలు చేశారు. **వల్లూరు :** మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లెలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి స్వగృహంలో శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవ మూర్తులనుపట్టువస్త్రాలతో అలంకరించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం అన్నదానం చేశారు.
వేంపల్లె : వేంపల్లెలో శుక్రవారం రాత్రి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ప్రాకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మెయిన్‌బజారులోని అమ్మవారిశాలలోని అమ్మవారికి అర్చకుడు ఇంద్రకంటి ప్రసాదశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఆర్యవైశ్యులు తమ భుజాలపై మోస్తూ ప్రాకారోత్సవం నిర్వహించారు.

క్లాప్ మిత్రలదే కీలకపాత్ర

వేంపల్లె, న్యూస్‌టుడే: గ్రామ సీమల శుభ్రతలో క్లాప్‌మిత్రలదే కీలకపాత్ర అని శ్రీకాళహస్తి విస్తరణ కేంద్రం నిర్వాహకురాలు సరళాదేవి, కడప డీపీఆర్సీ ప్రాజెక్టు సమన్వయకర్త రమణారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం కింద ప్రత్యేకంగా వేంపల్లె పంచాయతీని ఎంపిక చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద క్లాప్‌మిత్రలు, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల్లో వారితో పరిశుభ్రత కార్యక్రమాలు చేయించారు. ఎంపీడీవో కులాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్‌రెడ్డి, గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీబీఐ ప్రత్యేక కోర్టు వద్ద రచ్చ చేయడం తగదు

వేంపల్లె, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టు వద్ద గురువారం మాజీ సీఎం జగన్ అనుచరులు రచ్చ చేయడం సరి కాదని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు వ్యక్తిగతంగా హాజరయ్యే క్రమంలో జగన్ జన సమీకరణ చేసి బలప్రదర్శన చేయడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్‌కు జ్ఞానోదయం కలగాలని తులసిరెడ్డి ఆకాంక్షించారు.

పులివెందులలో పట్టపగలే చోరీ

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని వైఎస్ రాజారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న మునిప్రసాద్ ఇంట్లో శుక్రవారం పట్టపగలే దొంగలు చొరబడి 35 గ్రాములు బంగారు నగలు, రూ.లక్ష నగదు, వెండి వస్తువులు దోచుకెళ్లారు. లింగాల మండలం లోపట్నూతలలోని పొలం పనులకు వెళ్లి తిరిగి వచ్చేసరికి దుండగులు చోరీకి పాల్పడ్డారని బాధితుడు మునిప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రైతులకు రుణాలు అందించండి

సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

కమలాపురం, న్యూస్‌టుడే: రైతులకు పంట రుణాలతో పాటు బంగారు రుణాలు అందజేసి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. మండలంలోని చదిపిరాళ్లలో శుక్రవారం నూతన వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయాన్ని డీసీసీబీ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. చదిపిరాళ్లతో పాటు గొల్లపల్లె, సి.గోప్లాపురం, రామచంద్రాపురం, జంగంపల్లె గ్రామాల్లో రైతులు ఎక్కువగా ఉన్నారని.. వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే విద్యుత్ అదాలత్

మాట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి

పులివెందుల, న్యూస్‌టుడే: వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకే విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఛైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి అన్నారు. పులివెందులలో విద్యుత్తు సమస్యలపై శుక్రవారం నిర్వహించిన అదాలత్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఒక్క సమస్య మాత్రమే రావడం గమనార్హం.

వేడుకగా సత్యసాయి జయంతి

అరవిందనగర్(కడప) : కడప నగరంలోని ఎస్బీఐ కాలనీలోని పుట్టపర్తి సాయిబాబా ఆలయంలో బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాసా కోదండరాం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాయలసీమలో సత్యసాయి జన్మించడం ఇక్కడి ప్రజలు చేసుకున్న పుణ్యఫలమన్నారు. ఆర్కే సంస్థప్రతినిధి కరీముల్లా, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

పోలీసుల కవాతును పరిశీలిస్తున్న డీఎస్పీ మురళి

వేంపల్లె, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని పులివెందుల డీఎస్పీ బుక్కే మురళి సూచించారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం ఉదయం ఆర్కే వ్యాలీ, వేంపల్లె సర్కిల్ సీఐ, ఎస్ఐ, పోలీసులకు పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే స్థానిక ఎన్నికలు అందరికీ కీలకమన్నారు. స్టేషన్ల పరిధిలోని పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వేంపల్లె, ఆర్కే వ్యాలీ సీఐలు నరసింహులు, ఉలసయ్య, ఎస్ఐలు పాల్గొన్నారు.

అక్షర దోషం.. అర్థంలో అపార్థం

మండల పరిధిలోని పాపఘ్ని నదిపై ఇటీవల నిర్మించిన వంతెన పక్కన గ్రామం పేరుతో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులో అక్షర దోషం ఉంది. పెద్దపుత్త గ్రామానికి దారిని చూపుతూ బోర్డును ఏర్పాటు చేశారు. అయితే బోర్డుపై పెద్దపుత్త బదులుగా పెద్దపూత అని రాశారు. కొత్త వ్యక్తులు సూచిక బోర్డును చూసి ఊరి పేరు మార్చారా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గ్రామం పేరు సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వల్లూరు

దారి ధ్వంసం.. ప్రయాణం నరకం

పులివెందుల మండలం మోట్నూతలపల్లెకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దీంతో ప్రయాణించేటప్పుడు నిత్యం ఎవరో ఒకరు కిందపడి గాయాలపాలవుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల నుంచి 13 కి.మీటర్ల దూరంలో ఉన్న మోట్నూతలపల్లెకి నిర్మించిన మార్గంలో మలుపులు అధికంగా ఉన్నాయి. అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. - పులివెందుల, న్యూస్‌టుడే

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి నా క్లయింట్ కడప జిల్లా, చౌటపల్లి గ్రామం వాస్తవ్యులైన శ్రీమతి సుధ సూర్యకళ, భర్త సుధ రామ్మోహన్‌రెడ్డి గారి తరఫున తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి యొక్క సంపూర్ణ యజమాని మరియు అతని స్వాధీనానుభవంలో వున్నది. సదరు స్థిరాస్తికి సంబంధించిన దీనికి సంబంధించిన సబ్ లింక్ డాక్యుమెంట్ 1412/2021 తేదీ: 29-06-2021 క్లయింట్ సదరు పత్రంతో తన ముద్దనూరు వద్ద నున్న జిరాక్స్ సెంటరు నుండి తన ఇంటికి వెళుతుండగా జారిపోయినది. సదరు విషయమై తేదీ. 27.10.2025న ముద్దనూరు పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసు వారు తేదీ : 20.11.2025 ఎంఎల్‌ఐ012500586076గా నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్‌ని జారీచేసి ఉన్నారు. సదరు 1412/2021 డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల లేదా ఎవరైనా అధికారులు కొనుగొనిన యెడల దిగువ తెలియజేసిన చిరునామాకు తెలియజేయగలరు. ఇకపై ఎవరైనా దారిపోయిన పత్రాన్ని దుర్వినియోగం చేసినా లేక యాజమాన్యాన్ని క్లెయిమ్ చేసినా నా క్లయింట్ బాధ్యులు కారు. సదరు పొలము పై ఎలాంటి క్రయ విక్రయాలు, అగ్రిమెంట్లు లేదా తనఖాలు చేసిన యెడల చట్టరీత్యా నాకు క్లయింటు వర్తించదు. వారిపై నా క్లయింట్ తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

ఈ నోటీసు ద్వారా నా క్లయింట్ శ్రీమతి సుధ సూర్యకళ, భర్త సుధ రామ్మోహన్‌రెడ్డి రుణం పొందడానికి లింక్ డాక్యుమెంట్లు నెం.1412/2021 యొక్క సర్టిఫైడ్ కాపీలను పొందాలను కుంటున్నారు. దీనికి అభ్యంతరాలు ఉన్న ఎవరైనా క్రింద పేర్కొన్న చిరునామాకు 7 రోజుల్లోపు తమ వ్రాతపూర్వక అభ్యంతరాలను సమర్పించవచ్చు.

షెడ్యూలు : కడప జిల్లా, ముద్దనూరు సబ్ జిల్లా, ముద్దనూరు మండలం, ముద్దనూరు పంచాయితీ ఉప్పలూరు గ్రామం, ఖాతా నెంబరు 5068, సర్వే నెంబరు 452లోని 5.81 ఎకరాల పొలం. ఈ విక్రయ పొలం చెక్కుబంది వివరం. **తూర్పు:** రోడ్డు, **పడమర:** కురుకూటి సుబ్బమ్మ గారి భూమి, **ఉత్తరం :** కురుకూటి వివేకానంద దాసు గారి భూమి, **దక్షిణం :** వంక.

మల్లు వెంకటచలమారెడ్డి, అడ్వకేట్, D.No.18-1-637-B1, 3వ అంతస్తు, కో-ఆపరేటివ్ బ్యాంక్ బిల్డింగ్, భవానినగర్, తిరుపతి Pin Code- 517501, Cell: 94419 47553